ఖుర్‌ఆన్ అవగాహనం

78. అన్ నబా - 114. అన్ నాస్

సంపుటం - 10

تفہیم القرآن

مولانا سیّد ابوالاعلیٰ مودودیؒ

(۷۸) النّبا — (۱۱۴) النّاس

(Telugu Version)

ఖుర్‌ఆన్ అవగాహనం

అన్ నబా - అన్ నాస్

(10వ సంపుటం)

తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్

మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది (రహ్మతుల్లాహ్ అలైహ్)

తెలుగు రూపం : ఎస్.ఎమ్. మలిక్

TRUST

తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ (రిజిష్టర్డు)

సందేశభవనం, లక్కడ్‌కోట్, ఛత్తాబజార్, హైదరాబాద్ - 500 002.

Website: www.teluguislamiclit.org

QUR'AAN AVAGAAHANAM (Volume-X)
Tafheemul Qur'aan (Telugu Volume-X)
(Chapter 78 An Naba - 114 An Naas)
TIP Series No. 87

Urdu Rendering : **Maulana Sayyid Abul A'la Maududi**

Telugu Version : **S.M. Mallick**

All Rights Reserved with Publishers

First Edition : November, 2001

Second Revised Edition : September, 2012

Copies : 2000

Hadya : Rs.200-00

ISBN : 81 - 86826 - 86 - 6

Published by : **Telugu Islamic Publications Trust (Regd.)**
Sandesha Bhavanam,
Lakkadkot, Chatta Bazar,
Hyderabad-500 002. India.
Phone: 24564583, Fax : +91 +40 24576237
E-mail : tiphyderabad@rediffmail.com
www. teluguislamiclit.org

Typeset by : **Geeturai Graphics**
Lakkadkot, Hyderabad-2.

Printed at : : **Cosmic Printers**
Lakkadkot, Hyderabad-2.

విషయ సూచిక

మా మాట		....	viii
ఖుర్‌ఆన్ అవగాహనం		....	ix
'తఫ్‌హీమ్'తో నా అనుభవం		....	xi
సంఖ్య	సూరా పేరు		పేజి నెం.
78.	అన్ నబా	....	1
79.	అన్ నాజిఆత్	....	14
80.	అబస	....	25
81.	అత్ తక్వీర్	....	33
82.	అల్ ఇన్‌ఫితార్	....	40
83.	అల్ ముతఫ్ఫిఫీన్	....	45
84.	అల్ ఇన్‌షికాక్	....	51
85.	అల్ బురూజ్	....	56
86.	అత్ తారిక్	....	62
87.	అల్ ఆలా	....	68
88.	అల్ గాషియహ్	....	76
89.	అల్ ఫజ్ర్	....	80
90.	అల్ బలద్	....	89
91.	అష్ షమ్స్	....	98
92.	అల్ లైల్	....	106
93.	అజ్ జుహా	....	113
94.	అలమ్ నష్రహ్	....	120

95.	అత్ తీన్	....	126
96.	అల్ అలక్	....	132
97.	అల్ కద్ర్	....	139
98.	అల్ బయ్యినహ్	....	144
99.	అజ్ జిల్జాల్	....	150
100.	అల్ ఆదియాత్	....	159
101.	అల్ కారిఅహ్	....	163
102.	అత్ తకాసుర్	....	166
103.	అల్ అస్ర్	....	172
104.	అల్ హుమజహ్	....	178
105.	అల్ ఫీల్	....	182
106.	కురైష్	....	191
107.	అల్ మాఊన్	....	196
108.	అల్ కౌసర్	....	203
109.	అల్ కాఫిరూన్	....	213
110.	అన్ నస్ర్	....	222
111.	అల్ లహబ్	....	227
112.	అల్ ఇఖ్లాస్	....	234
113.	అల్ ఫలక్	....	245
114.	అన్ నాస్	....	262
	విషయ అనుక్రమణిక (Index of Subjects)	....	269

పాఠకులకు సూచన

- దివ్యఖుర్‌ఆన్‌ని సూరాల (అధ్యాయాల) వారీగా విభజించడంతోపాటు, నెల రోజుల్లో పారాయణం చేయటానికి అనువుగా దాదాపు సమానమయిన 30 భాగాలు (జుజ్‌లు)గా కూడా విభజించడం జరిగింది. సంబంధిత భాగం సంఖ్య పేజీ క్రింది భాగాన ఎడమ ప్రక్కగా సూచించడం జరిగింది.

- సూరాలను ఆయత్‌లతోపాటు 'రుకూ'లుగా కూడా విభజించడం జరిగింది. అరబీ మూలంలో ఆయత్‌ల నెంబర్లు ఆయత్ ముగిసిన తరువాత వృత్తంలో (١٩) సూచించడం జరిగింది. అలాగే రుకూల సంఖ్యల అరబీ మూలం ఉన్న చోట మార్జిన్‌లో ఇలా ع١٩ సూచించడం జరిగింది.

- మూలానువాదంలో మౌలానా మౌదూది విషయాన్నిబట్టి విభజించిన పేరాగ్రాఫ్‌ల క్రమాన్ని పాటించడం జరిగింది.

- మూలానువాదంలో ప్రారంభంలో ఉన్న అంకెలు సంబంధిత పేరాలోని ఆయత్‌ల నెంబర్లు.

- 'రుకూ' ముగిసిన చోట మూలానువాదంలో సంబంధిత నెంబరు ఇలా (ع²) సూచించడం జరిగింది.

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

మా మాట

మౌలానా సయ్యద్ అబుల్ ఆలా మౌదూదీ (రహ్మతుల్లా అలైహ్) అనగానే తూర్పు పడమరలనక, ఉత్తర దక్షిణాలనక ముస్లిములు నివసించే ప్రతి సమాజంలో ఒక యుగ నిర్మాతగా వినుతికెక్కిన వ్యక్తిత్వం ప్రత్యక్షమవుతుంది. ఆయన ఆధునిక యుగానికి అర్పించిన కానుకల్లో ఒకటి ఖండాంతరాలుగా వ్యాపించిన ఇస్లామీయ ఉద్యమం, రెండవది యుగగళంతో ధ్వని కలిపిన అపూర్వమైన ధార్మిక సాహిత్యం! మతం, ధర్మం, కాలం చెల్లిన అంశాలని కొట్టిపారేసిన వైజ్ఞానిక, సాంకేతిక యుగంలో ధర్మాన్ని మించిన సైంటిఫిక్ విషయం మరొకటి లేదని ఛాలెంజి చేసి నిలబడిన యుగపురుషుడాయన. ధార్మిక చింతనా పథంలో ఒక బాటను, ఒక ఉరవడిని, ఒక మజిలీని, ఒక గమ్యాన్ని చూపెట్టగలిగిన ధీశాలి ఆయన. ఆధునిక సశాస్త్రీయ చింతనకు సమతుల్యమయిన రీతిలో ధార్మిక పరిభాషను మలచిన భాషా స్రష్ట ఆయన. ఆయన నేటి మనిషికి ఖుర్ఆన్‌ని బోధపరచడానికి తనవంతు బాధ్యతగా చేసిన కృషియే **తఫ్‌హీముల్ ఖుర్ఆన్.** కేవలం మూల గ్రంథం అనువాదం కూడా మౌలానా మౌదూదీ భాషలో, భాష్యంతో అందజేయాలని లోగడ **దివ్యఖుర్ఆన్-అనువాదం, సంక్షిప్త వ్యాఖ్యానం** అనే పేరుతో ఖుర్ఆన్ అనువాదాన్ని ఆంధ్ర ప్రజలకు సరళమయిన వ్యావహారిక భాషలో అందజేశాము. తెలుగు ప్రజలు దాన్ని ఎంతో ఆదరంతో, గౌరవంతో తమ స్వంతం చేసుకున్నారు. ఇంతవరకు పూర్తి అనువాద ప్రతులు దాదాపు 25 వేలు, ప్రజలకు అందించగలిగామంటే తెలుగు ప్రజలు అందజేసిన అపూర్వమయిన ఆదరమే దానికి కారణం. దైవం వారికి దాని ద్వారా జీవితంలో నిత్యసత్య సన్మార్గం కానగలిగే భాగ్యాన్ని ప్రసాదించాలని వేడుకుంటున్నాము.

ఇప్పుడు **తఫ్‌హీముల్ ఖుర్ఆన్**ని తెలుగు భాషలో అందజేస్తూ మేము అనుభవిస్తున్న ఆనందానికి అవధుల్లేవంటే అతిశయోక్తికాదు. **తఫ్‌హీమ్**ని యథాతథంగా అర్థంచేసుకునే సదవకాశం తెలుగు సోదరులకు కల్పించాలని ఎప్పుడో అనుకున్నప్పటికీ – ఆ మహత్కార్యం కొరకు కావలసిన ఇతర అనేక అంశాలకన్నా సమయం కూడా చాలా గొప్ప అంశమే. 1987 మేలో ప్రారంభించిన గీటురాయి మాస పత్రికలో **తఫ్‌హీమ్** అనువాదాన్ని ప్రచురించడం మొదలెట్టాము. అది ఇప్పుడు 'గీటురాయి' వారపత్రికలో కొనసాగుతోంది. సాధారణంగా సమాజుల్లో చదువుకునే సూరాలు, ఖుర్ఆన్ 30వ భాగంలోని చిన్న చిన్న సూరాలే. ఈ మధ్యన వాటికి సంబంధించిన **తఫ్‌హీమ్**ని ముందు తీసుకువస్తే బావుంటుందని వచ్చిన ప్రతిపాదనను అట్టే ఆమోదించాము. ఫలితంగా 30వ భాగం **(పరయె అమ్మ యత్‌సా అలూన్)** మీ చేతుల్లో ఉంది.

దీని ప్రతి దశలోనూ తోడ్పడిన ప్రతి ఒక్కరికి దైవం సకల విధాలా సౌలభ్యాలు, సౌకర్యాలు చేకూర్చాలని కోరుకుంటున్నాము.

6.6.2001 **– ప్రకాశకులు**

ఖుర్‌ఆన్ అవగాహనం

'తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్'కు మౌలానా మౌదూదీ ఒక భూమిక వ్రాశారు. అది ఖుర్‌ఆన్ అవగాహనా పథంలో మార్గనిర్దేశన చేస్తుంది. ఆ వ్యాసాన్ని ప్రత్యేకంగా పుస్తక రూపంలో కూడా ప్రచురించారు. తెలుగులో 'ఖుర్‌ఆన్ అవగాహనకు మూలసూత్రాలు' అన్న పేరుతో ఆ చిరుపుస్తకం ప్రచురించబడింది. ఆ చిరు పుస్తకానికి ఖుర్‌ఆన్ పరిచయ సాహిత్యంలో ఓ ప్రత్యేకత ఉంది. ఖుర్‌ఆన్‌ని అర్థం చేసుకోదలచిన వారు దాన్ని తప్పక చదివితీరవసిందే. అది ఖుర్‌ఆన్ అదగాహనా మార్గాన్ని సుగమం చేస్తుంది. **తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్** (ఖుర్‌ఆన్ అవగాహనం) తొలి సంపుటిలో అది తప్పక ప్రచురించబడుతుంది. కాని ప్రస్తుతం ఈ 'ఖుర్‌ఆన్ అవగాహనం, చివరిభాగం' చదివే వారికి కూడా కొంతయినా సౌలభ్యం చేకూరాలన్న దృష్టితో అందులోని ముఖ్యాంశాలను కొన్నింటిని క్రింద పొందుపరుస్తున్నాము. పూర్తి ప్రయోజనానికి ఆ చిరుపుస్తకమే సరయిన సమాధానమని మరువరాదు.

1. ఖుర్‌ఆన్ ఇతివృత్తం లేదా 'ప్రధాన విషయం' **మానవుడు.**
2. ఖుర్‌ఆన్‌లోని 'చర్చనీయాంశం' మానవ సాఫల్యానికి అవలంబించవలసిన **నిజవైఖరి** ఏమిటీ అన్నది.
3. ఖుర్‌ఆన్ ఉద్దేశ్యం లేదా 'నిజ ఆశయం' మానవ సాఫల్యానికి అవసరమయిన నిజ వైఖరి వైపునకు **ఆహ్వానించడం.**

ఖుర్‌ఆన్ అవగాహన విషయంలో సదా గుర్తుంచుకోవలసిన ఈ మూడు విషయాలు మౌలికమయినవి. ఖుర్‌ఆన్ దేన్ని చర్చించినా – చరిత్ర, విజ్ఞాన శాస్త్రం, భూగోళం, ఖగోళం, మానవ మనస్తత్వ శాస్త్రం – దేన్ని చర్చించినా అది ఈ మూడు అంశాల – ప్రధాన విషయం, చర్చనీయాంశం, ఆశయం – చుట్టే పరిభ్రమిస్తుంది.

దివ్యఖుర్‌ఆన్ ఒకేసారి వ్రాసి అందజేసిన గ్రంథం కాదు. అది ఒక ఉద్యమ–సంస్మరణా ప్రధానమయిన ఉద్యమ – ప్రస్థానానికి మార్గబోధనగా ఆ ఉద్యమం సాగిన కాలమంతా – 23 ఏళ్ళు – అవతరిస్తూ వచ్చిన గ్రంథం. ఆ ఉద్యమం ఎన్ని మలుపులు, దశలూ దాటుతూ సాగిందో ఆయా సన్నివేశాలకు తగిన విధంగా మార్గం చూపడానికి అవతరించిన గ్రంథం. అందువల్ల ఇది ఒక రచనలా, సంకలనంలా కనిపించదు.

ఈ ఉద్యమాన్ని దైవం తన దాసుడు, సందేశహరుడు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) చేత మక్కా పుణ్యపురిలో ప్రారంభించాడు. దాని సందేశం ప్రారంభించడానికి అవసరమయిన నిర్దేశనలే ప్రారంభంలో అందజేయబడ్డాయి. అవి ముఖ్యంగా మూడు విషయాల ఆధారంగా సాగాయి:

1. దైవప్రవక్త తాను ఈ మహోన్నత ఉద్యమ రథసారథ్యానికిగాను స్వయంగా ఏ శిక్షణ పొందాలి, ఎలా సన్నద్ధమవ్వాలి, ఎలా పని చేయాలి అన్నది.
2. ప్రపంచానికీ – మనిషికీ సంబంధించిన అసలు వాస్తవికతను విశదపరచడం, అపార్థాలను తొలగించడం.
3 నిజ వైఖరి వైపునకు ఆహ్వానం, మానవ సాఫల్యం ఇమిడి ఉన్న దైవ మార్గదర్శకత్వం, నైతికప్రాతిపదికల వివరణ.

ప్రారంభంలో ఈ సందేశాలు సాహితీలతా కుంజాల్లా, మధుర వచనాలుగా అవతరించాయి. విశ్వసత్యాలను స్థానిక వాస్తవాల నేపథ్యంలో బోధపరిచే ప్రయత్నం జరిగింది. **ఇది తొలిదశ.** దాదాపు నాలుగయిదు ఏళ్ళపాటు

కొనసాగింది. ఫలితంగా (1) కొందరు సజ్జనులు సందేశాన్ని స్వీకరించి సంఘటితమవడానికి ముందుకు వచ్చారు. (2) చాలా మంది అజ్ఞానం, మూఢత్వం కారణంగా వ్యతిరేకతకు సమాయత్తమయ్యారు. (3) మక్కా పౌలిమేరలు దాటి సందేశం చుట్టుపట్ల జోరుగా వినిపించసాగింది.

ఆ తరువాత రెండవ దశ ప్రారంభమయింది. ఇది అత్యంత కఠినమయిన ప్రాణాంతకమయిన దశ. దాదాపు ఎనిమిది, తొమ్మిదేళ్ళు సాగింది. మక్కాలోనేకాక చుట్టుపట్లనున్న మూఢ ప్రజలు సయితం వ్యతిరేకతకు ఉద్యుక్తులయ్యారు. పరిస్థితుల అననుకూలత కారణంగా విశ్వాసులు మక్కా వదలి హబష (అబిసీనియా)కు రెండుసార్లు హిజ్రత్ (వలస) వెళ్ళవలసి వచ్చింది. మూడేళ్ళపాటు మక్కావాసులు ముస్లిములను సంఘబహిష్కరణ చేశారు (వెలివేశారు). ఈ సుదీర్ఘ కాలంలో దైవం తన సందేశహరుడు (స) అతని సహచరులయిన విశ్వాసుల కోసం పంపించిన ప్రసంగ పాఠాలు మహోధృతమయినవి.

ఈ రెండవ దశ స్వయంగా అనేక మజిలీలలో సాగింది. ప్రతి మజిలీలోనూ సందేశం మరింత పటిష్ఠ మయింది. ఇలా రెండు దశలలో ఉద్యమం సాగుతూ మక్కాలో పదమూడేళ్ళు గడిచాయి. **ఇది మక్కా కాలంగా,** అక్కడ అవతరించిన సూరాలు **మక్కీసూరాలుగా** నిర్వచింపబడతాయి.

ఆ తరువాత మదీనా పవిత్రనగరిలోఉద్యమానికి మంచి కేంద్రం ప్రాప్తమయింది. అక్కడికి దైవప్రవక్త (స), ఆయన సహచరులు వలసపోయి తమ కార్యకలాపాలను ప్రశాంతంగా మొత్తం అరేబియాలో వ్యాపింప జేయడం సుసాధ్యమయింది. ఇలా ఈ సందేశం **మూడవ దశలో** ప్రవేశించింది.

మూడవ దశలో పరిస్థితుల స్వరూపమే మారిపోయింది. ఇస్లామీయ సమాజం సంఘటితమయి ఒక ఇస్లామీయ రాజ్యస్థాపనలో విజయం సాధించింది. అక్కడ సంఘర్షణలు చతుర్ముఖంగా సాగాయి. విశ్వాసులు స్వయంగా తాము సుశిక్షితులవుతూ ఉండటంతోపాటు తమ ఇంటి వారిని, తోటి ముస్లిమ్ సమాజాన్నీ సంస్కరించుకోవడం కూడా అవసరమయింది; అదే సమయంలో అంతర్గతంగా విద్రోహులు, **'మునాఫికులు'** (ద్వంద్వనీతిపరులు, కపట ముస్లిములు) ఎదురయ్యారు; బయటి శత్రువులయితే ఉండనే ఉన్నారు. సందేశ బోధనతోపాటు అప్పుడప్పుడు సాయుధ సంఘర్షణలు కూడా జరిగాయి. ఒక సంపూర్ణ రాజ్యానికి ఎన్నెన్ని రంగాల్లో – కుటుంబ, సమాజ, ఆర్థిక, వాణిజ్య, న్యాయ, విద్య, రాజకీయ– శాసనాలు అవసరమవుతాయో ఆ సమస్త రంగాల్లో శాసనాలు, నియమాలు నీతులు, విధానాలు, అన్నీ ఇస్లామీయ మౌలికాంశాల కనుగుణమయిన రీతిలో అందజేయబడ్డాయి. ఖుర్ఆన్ వీటన్నింటికీ సాక్షీభూతమయి నిలువడమే కాక మార్గదర్శకత్వమూ వహించింది, శాశ్వత శాసనాలు నియమాలూ చేసి ఇచ్చింది. దీన్ని **మదనీ కాలమని**, ఈ కాలంలో అవతరించిన సూరాలను **మదనీ సూరాలని** నిర్వచిస్తారు.

ఇదీ మక్కీ మదనీ సూరాల నేపథ్యం. సూరాల ప్రవేశికల్లో వచ్చే ప్రస్తావనలన్నీ ఈ అంశాల ఆధారంగానే పేర్కొనబడ్డాయి. వీటిని దృష్టిలో ఉంచుకుంటే ఆయా సూరాల పూర్వరంగాన్ని అర్థం చేసుకోవడం సులువవుతుంది. ఇంతకుముందే చెప్పినట్లు **"ఖుర్ఆన్ అవగాహనకు మూలసూత్రాలు"** అనే చిరుపుస్తకాన్ని ఆకళింపు చేసుకుంటూ చదివితే మళ్ళీ ఎలాంటి ఇబ్బందీ కలగదు, ఇన్షాఅల్లాహ్.

ఖుర్ఆన్ అవగాహనా పథాన్ని దైవం మనందరికీ సులభతరం చేయాలని మనసారా కోరుకుంటున్నాను.

6.6.2001 **ఎస్.ఎమ్.మలిక్**

'తఫ్‌హీమ్'తో నా అనుభవం

మద్రాసులో 'పురుసైవాక్కం' మస్జిద్. 1963 జనవరి నెల. ఆదివారం గనక ఆఫీసుకు వెళ్ళలేదు. ఏదో 'ఇజ్తిమా' అంటే మస్జిద్‌లో కూర్చున్నాను. ఒక మౌలానా గారు ఖుర్‌ఆన్ పాఠం చెప్పారు. బాగానే అనిపించింది. ఒక యువకుడు అయిదు నిమిషాలు మాట్లాడాడు. ఏమిటో అనిపించింది. దుఆ తరువాత అందరూ లేచారు. ఆ మాట్లాడిన యువకుడు (పేరు అబ్దుర్రజ్జాక్ అని తరువాత తెలిసింది) నా వద్దకు వచ్చి చెయ్యి పట్టుకుని ఆప్యాయంగా నిమిరాడు. సమవయస్కులం గనక చిరునవ్వుల మార్పిడి జరుపుకున్నాము; అలానే నన్ను తోడ్కొని మస్జిద్ ఇమామ్ గారి రూమ్ వద్దకు తీసుకువెళ్ళాడు. అక్కడ ఒక చిన్నపాటి చెక్క అల్మారాలో పుస్తకాలున్నాయి.

"ఏదయినా పుస్తకం మీరే తీసుకుంటారా, నేనివ్వనా?" అడిగాడు అతను.

జవాబుగా చెయ్యిచాచి ఒక పుస్తకం తీశాను. పేరు చూడలేదు తెరిచాను. ఏదో నవలలో నేరేషన్‌లా ఉంది. నిలబడే చదవసాగాను.

'అదే తీసుకుంటారా?' అవునని తలూపాను.

'ఏదీ?' అంటూ పుస్తకం నా చేతిలోనుంచి తీసుకుని అట్టచూశాడు. నేనూ అప్పుడే చూశాను. **'సూరయే నూర్'** అని ఉంది. దానిపైన **'తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్'** అని ఉంది. అబ్దుర్రజ్జాక్ నా ముఖంకేసి వింతగా చూశాడు. ఏమనుకున్నాడో, నవ్వి, 'సరే మీ పేర ఈ పుస్తకం వ్రాస్తున్నాను' అని తన రిజిష్టర్‌లో పుస్తకం పేరు, నా పేరూ, తేదీ నమోదు చేసుకున్నాడు.

అలా పరిచయమయింది తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్ నాకు. రూమ్‌కు తీసుకువెళ్లి చదవడం మొదలెట్టాను. అరబీ మూలం చదవలేదు. అది **'నూర్'** సూరా (24వ అధ్యాయం). కేవలం ఉర్దూ అనువాదం, పాద సూచికలు చదవసాగాను. అది చదువుతూ ఉంటే నేను 14 వందల ఏళ్ళ క్రితం నాటి అరేబియా ఎడారుల్లో విహరిస్తున్న అనుభూతి కలిగింది. 'ఇబ్నె సఫీ' డిటెక్టివ్ నవలలు (ఉర్దూ) ఎంత ఆసక్తితో, ఎంత తదాత్మీయతతో చదువుతానో ఆ పుస్తకాన్ని అంతకన్నా అధికమయిన తన్మయత్వంతో చదువుతున్నాను.

'ఏం భాయ్, ఎంత సేపటి నుంచి కేక వేస్తున్నాను. నిద్రపోయారా, అజాన్ కూడా వినిపించలేదా?' ఎదురుగా నిలబడి అడుగుతున్నాడు రూమ్ మేట్ సయ్యద్ సుధీర్.

'అజానా?' టైం చూసుకున్నాను 1-15, 'లేవవలసిందేనా పుస్తకం చదివి నమాజ్ చేసుకోలేమా?' ప్రాధేయపూర్వకంగా నవ్వుతూ అడిగాను.

'లేవండి, లేవండి, ఇంకా భోజనాలకు వెళ్ళాలి' అంటూ చెయ్యిపట్టి లాగాడు సుధీర్.

నమాజ్‌లో నిలబడ్డా, భోజనాలు చేస్తున్నా నా ఆలోచనలన్నీ నూర్ సూరా వ్యాఖ్యానంలోనే తిరుగాడుతున్నాయి. ఆ శైలి అలా ఆకుట్టుకుంది. 'ఇబ్నె సఫీ' డిటెక్టివ్ నవలల పిచ్చోణ్ణి మొట్టమొదటగా అంతగా కట్టిపడేసిన శైలి **'తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్'**ది. భోజనాల నుండి వచ్చీ రాగానే మళ్ళీ ఆ పుస్తకం పట్టుకున్నాను.

అసర్ అజాన్‌కు ముందే ముగించాను. తృప్తి కలగలేదు. మళ్లీ చదవాలని అనుకున్నాను. ఇది 'ఇబ్నె సఫీ' నవల కాదు. ఖుర్‌ఆన్ వ్యాఖ్యానం! అలా ఆలోచిస్తూ ఉంటే గుర్తుకు వచ్చింది, అసలు దీని రచయిత ఎవరా అని? గబగబా రూమ్‌లోకి వెళ్లి పుస్తకం తెరచి చూశాను. **'సయ్యిద్ అబుల్ అలా మౌదూది'**. పేరు కొత్తగా, వింతగా అనిపించింది. ఇదేం పేరురా బాబూ! అనుకున్నాను.

రాత్రి మళ్లీ మొదలెట్టాను **'నూర్'** సూరా.

'ఇక నిద్రపోవాలి. లైటు ఆర్పి మీరూ పడుకోండి' అన్నాడు సుధీర్. టైమ్ చూసుకున్నాను. 11.30. చేసేదిలేక పుస్తకం మూసేసి పక్కకు తిరిగాను. లైటు తానే ఆర్పాడు సుధీర్. కాని నాకూ నిద్రకూ దోస్తీ కుదర లేదు. ఆలోచనలన్నీ **'అబుల్ అలా'** గురించే. ఆయన నాలాగే సన్నగా ఉంటాడు. ఎర్రగా ఉంటాడు. మహా అయితే 30 ఏళ్ళుంటాయి. (నాకు అప్పుడు 22 ఏళ్ళు). నల్లని సన్నని గడ్డం. గోల్డెన్ ఫ్రేమ్ కళ్ళజోడు. (నాకు కళ్ళజోడు అప్పట్లో లేదు). తలకు టోపీ ఉంటుందా? ఊహుఁ. నాలాగే టోపీ లేకుండానే ఉంటాడు. మరి బట్టలో? నాలాగే తెల్లటి ప్యాంటు, తెల్లనిదే బుష్ షర్టు! కాళ్లకు మాత్రం షూస్. (నాకు చెప్పులే). ఇలా అబుల్ అలా చిత్రపటం ఊహల క్యాన్వాస్ మీద గీసుకుంటూనే నిద్రపోయాను. మళ్ళీ అజాన్ పిలుపునకే లేచాను. రాత్రంతా నిద్రలేదేమో బద్ధకంగా ఉంది. అయిష్టంగానే లేచాను, నమాజ్ చేసుకుని మామూలుగా 'కాకా టీ కడై' (టీషాపు) కి వెళ్లకుండా, ఫ్రెండ్స్ పట్టుకునే ముందే రూమ్‌కు చేరుకున్నాను – అదే **నూర్** సూరా!

'తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్' (తో నా ఈ 'ఎన్‌కౌంటర్'. విహరించడానికి బ్రతుకంతటికీ సరిపడే జ్ఞాపకాల 'ఊటి'!

★★★

మస్జిద్‌లోని అల్మారా లైబ్రరీలో నేను చెయ్యి చాచి యాదృచ్ఛికంగా కాదు, దైవికంగా పట్టుకున్న ఆ పుస్తకం నా బ్రతుకులో పుట త్రిప్పి కొత్త అధ్యాయానికి తొలిపలుకు వ్రాసింది. మలుపు తిరుగుతున్న వయసుకు దిశానిర్దేశన చేసింది. దారులు వెదుక్కుంటున్న మనస్సుకు రాచబాట చూపింది. పొందు ఎరుగని పయనానికి గమ్యం చూపింది. దేని మీద ఆనని చూపునకు కుదురయిన గురి చూపింది. ఆ రోజు ఆ చెయ్యి అలా ఆ పుస్తకం మీద పడకపోతే ఆ మలిక్ నేడు ఈ మలిక్‌గా కానవచ్చేవాడు కాదేమో! అది నా బ్రతుకులోని మహోజ్వలమయిన, మహోన్నతమయిన, మహోత్కృష్టమయిన, మహిమాన్వితమయిన, మహత్తర విప్లవోద్దీపన ఘడియ, మహా మహోపకారి ఘడియ!!

అప్పటి వరకు మత గ్రంథాలంటే నుడికట్టులాంటి శైలి, నిఘంటు ప్రధానమయిన వచనం, బాష్యం చెప్పనిదే అర్థంకాని భాష అన్న భావన నాకు చిన్నప్పటి నుంచి స్థిరపడిన అభిప్రాయం. అందునా ఖుర్‌ఆన్ వ్యాఖ్యానం తొలిసారిగా చూసింది అదే. అనువాదాలు చూసినా అవీ అర్థమయ్యేవి కావు. కాని **'తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్'** అలాంటి సాంప్రదాయికమయిన వ్యాఖ్యాన గ్రంథం కాదు. అది వ్యాఖ్యాన గ్రంథాల్లో దాని శైలి రీత్యా, భాష దృష్ట్యా, భావ సమర్పణ దృష్ట్యా, విషయ ప్రదర్శనా విధానంలో, పఠితతో అది చేసే సహప్రయాణ

పంథాననుసరించి, దాని సశాస్త్రీయ విషయ ప్రవేశం రీత్యా, దాని ఉపగమనం దృష్ట్యా అది హృదయాలను ఆకట్టుకునే పద్ధతి రీత్యా – సకల విధాలా అది వ్యాఖ్యాన గ్రంథాల్లో అనుపమయినది, అనన్యమయినది, ఆధునిక వ్యాఖ్యాన గ్రంథాల్లో సాటిలేనిది. అంతేకాదు అది ప్రాచీన వ్యాఖ్యాన గ్రంథాలను వడపోసి వాటిని గురించి చేసిన ఆరోగ్యకరమయిన సమీక్షల ద్వారా, వాటివల్ల ప్రయోజనం పొందే శిక్షణ గరిపిన ప్రత్యేక రీతి ద్వారా, ఏ విషయాన్నయినా ఖుర్‌ఆన్ నేర్పే సహేతుకమయిన, సమంజసమయిన, సహజమయిన విధానంలో క్షుణ్ణంగా విశ్లేషించే, అవగతం చేసుకునే పంథా ద్వారా అదొక కొత్తదారి ఏర్పరచింది. దాన్ని సక్రమంగా అనుసరిస్తే మనిషి ప్రపంచంలోని ఏ విషయాన్నయినా దాని నిజపూర్వరంగంలో ఆకళింపు చేసుకోగలిగే స్థాయికి ఎదగగలడు. **'తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్'** కలిగించే అనేక ప్రయోజనాల్లో ఇదొకటి. మరో విశేషమేమిటంటే 'తఫ్‌హీమ్' ఆధునిక వ్యాఖ్యాన గ్రంథమయినా దాన్ని ప్రాచీన వ్యాఖ్యాన గ్రంథాల సారమని కూడా ఒక విధంగా అభివర్ణించవచ్చు. ఏ ఏ అంశాలను, ఏ ఏ కోణాల్లో **మౌలానా మౌదూదీ** తన ప్రాచీనులతో విభేదించారో క్షుణ్ణంగా చర్చించి, తన వాదనకు గల నిదర్శనాలను, ఆధారాలను సయితం అరమరికలు లేకుండా, అయితే ఎంతో వినయపూర్వకంగా, గౌరవప్రదంగా ముందుంచారు. అలాగే ప్రాచీన మత గ్రంథాలు ముఖ్యంగా దైవిక గ్రంథాలనబడే వాటిలోని విషయాలనేకం అధ్యయనం చేసి చారిత్రక వాస్తవాల సమక్షంలో నిలువగలిగే వాటిని మనస్ఫూర్తిగా అంగీకరిస్తూనే దైవిక వచనాల్లో స్వార్థప్రియులయిన ధార్మిక శాస్త్రవేత్తలు చేసిన ప్రక్షిప్తాలను, మార్పులు చేర్పులను ఆయన గట్టిగా పూర్తి ఆధారాలతో ఎత్తి చూపగలిగారు. నేడు దైవిక గ్రంథాలని (మానవ రచనలని కాదు) చెప్పబడేవాటిలో దైవిక వచనాలను, మానవ కల్పిత నిరాధార రచనలను వేరుచేసి పరిశీలించగలిగే పటిమ తన పఠితలలో ప్రవర్ధమానం చేశారాయన. అయితే ధార్మిక గ్రంథజ్ఞానం, ఆయా గ్రంథాల శైలి, విభిన్న చారిత్రక సత్యాల అవగాహన, అన్నింటికంటే ముఖ్యంగా ఆయా గ్రంథాల మూల భాషా పరిచయం లేనిదే దైవగ్రంథాల అనుశీలన అసాధ్యమని, అలాంటి దుస్సాహసానికి పాల్పడటం ఇహపరాల రీత్యా ప్రమాదకరమని కూడా హెచ్చరించారు.

ఇక్కడ మరో ఆధ్యాత్మిక అనుభవాన్ని ఉటంకించడంలో తప్పులేదేమో అన్న భావంతో ఓ మాట వ్రాస్తున్నాను. మద్రాసులో ఉన్న కాలంలో (1963–68)లో నేను తొలిసారిగా 'తఫ్‌హీమ్'ని అధ్యయనం చేసినప్పుడు దాన్ని ఇంగ్లీషులో అనువదిస్తే దాని పేరు 'Towards understanding the Quran' అని ఉండాలని కోరుకున్నాను. కాని అప్పటికే అలాంటి పేరుతో (Towards understanding Islam) మరోపుస్తముంది. అయినా అలా ఉంటే బావుండేదని మాటిమాటికీ అనుకునేవాడ్ని. కాని అప్పట్లో దాన్ని ఎవరికయినా వ్రాయాలన్న ఆలోచన, ధైర్యం కలగలేదు. తరువాత ఇప్పుడు **తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్**ని కొత్తగా చేసిన అనువాదానికి అదే పేరు పెట్టడం చూసి నా ఆనందానికి అంతేలేదు! అదొక అధ్యాత్మిక అనుభూతి అనుకుంటూ మురిసిపోతుంటాను!!

ఒక్కమాటలో, నా స్వల్పమయిన బుద్ధి, నా అల్పమయిన జ్ఞానం, నా కొద్దిపాటి అనుభవం ప్రకారం, **తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్** లాంటి గ్రంథం ఖుర్‌ఆన్ అవగాహనా మార్గంలో కనీసం రాబోయే వందేళ్ళ వరకు ఏకైక మార్గదీపమయి శోభిల్లుతుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఇలాంటి భవిష్యవాణి చేయడం సబబో

కాదో, తగునో తగదో, కాని నా మనసులోని మాట నేను దాని అనువాదకునిగా చెప్పకుండా ఉండలేకపోతున్నాను. తప్పయితే దైవమూ మన్నించాలి, పెద్దలూ క్షమించాలి.

★★★

'తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్'కు అనువాదమయిన 'ఖుర్‌ఆన్ అవగాహనం' గురించి రెండు ముక్కలు. దీని అనువాదానికి నేను అన్ని విధాలా తగినవాణ్ణి కానని మనస్ఫూర్తిగా అప్పుడూ ప్రకటించాను ఇప్పుడూ అంగీకరిస్తున్నాను. కాని పెద్దలు, అతి ముఖ్యంగా అప్పటి **తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్** అధ్యక్షులు మౌలానా అబ్దుల్ అజీజ్ (ప్రస్తుత జమాఅతె ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షులు), అప్పటి ఉపాధ్యక్షులు హాఫిజ్ అన్వారుల్లా మహ్మూద్ నాపై నమ్మకముంచి, ధైర్యం పలికి, ప్రోత్సహించి అనువాదానికి పూనుకోమని గట్టిగా చెప్పారు. నేనేమిటో అన్న విషయం మరొకరికన్నా నాకే బాగా తెలుసు కాబట్టి భయం వెంటాడుతున్నా పెద్దల దీవెనలతో, ధైర్యం కూడగట్టుకుని, నా మోక్షానికి ఇదే మార్గమవుతుందేమోనన్న సన్నని ఆశతో – తొలి అడుగు వేశాను. ఇదే అంతిమ అనువాదం కాదు కదా, ఇంకా ఎందరో వచ్చి ఎన్నో అనువాదాలు చేయగలరు, అలాంటప్పుడు అధైర్యపడక, దైవంపైన భారం మోపి ప్రారంభించమని మనస్సును కుదుటపరచి ముందుకు కదిలాను. సాగిన కొద్దీ కొత్త తలుపులు తెరచుకున్నాయి, పెద్ద తెరువులు ముందుకు ఆహ్వానించాయి. ధైర్యంగా సాగాను. దైవ సహాయం నిరంతరం మనో నేత్రాలకే కాదు చర్మచక్షువులకూ దర్శనమిచ్చింది. దైవానికి వేనవేల ధన్యవాదాలు.

మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూదీ (రహ్మతుల్లా అలైహి) **తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్** కొరకు తానుచేసిన దివ్యఖుర్‌ఆన్ అనువాదాన్ని 'అనువాదం' అని పేర్కొనలేదు. దాన్ని అయన ఉర్దూలో 'తర్జుమాని' (Interpretation) 'అర్థాన్వయం' అన్నారు. ఆ తర్జుమానినే కొన్ని స్వల్పమయిన మార్పులతో, చేర్పులతో చాలా సంక్షిప్తమయిన టీకాతో **'తర్జుమయె ఖుర్‌ఆన్ మజీద్'** అనే పేరుతో ఒకే సంపుటంలో మౌలానా ఆదేశం మేరకే ప్రచురించారు. ఆ ఉద్గ్రంథాన్నే మిత్రులు, అగ్రజులు శ్రీ షేఖ్ హమీదుల్లా షరీఫ్ ఆంధ్రీకరించారు. **'దివ్యఖుర్‌ఆన్** – అనువాదం, సంక్షిప్త వ్యాఖ్యానం' పేరుతో అది ప్రచురించబడింది. మూల గ్రంథానికి 'అర్థాన్వయం' ఒక్కటే గనక తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్ వ్యాఖ్యానాన్ని తెలుగులో అనువదించేవారు షరీఫ్ గారి అనువాదాన్ని వాడుకోవచ్చు గదా అన్న అభిప్రాయం సహజంగా వస్తుంది. నేను అలా చేయలేకపోయాను. దానికి కొన్ని సాంకేతిక కారణాలున్నాయి. అవి ఏకరవుపెట్టే తరుణం ఇది కాదు. 'తఫ్‌హీమ్' మొదటి సంపుటానికి వ్రాసే పీఠికలో అవసరమనుకుంటే దాన్ని ఇన్షాఅల్లాహ్ ప్రస్తావిస్తాను. ప్రస్తుతం ఇక్కడ మరో కారణం పేర్కొనడం అవసరమని భావిస్తున్నాను. అప్పుడే మరో అనువాదం ఎందుకు అవసరమయింది? అన్న ప్రశ్నకు, మరెవరు తృప్తి చెందకపోయినా కనీసం నాకు తృప్తికరమనిపించిన కారణం తెలిపినా నా బాధ్యత తీరిపోతుంది.

'తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్'కు మౌలానా మౌదూదీ (రహ్మ) వ్రాసిన పీఠిక చాలా విలువయింది. అది ఇన్షాఅల్లాహ్ మొదటి సంపుటంలో తప్పక జత చేయబడుతుంది. ఇక్కడ అందులో పేర్కొన్న కొన్ని అంశాలు ఉటంకించడం భావ్యమని తలుస్తున్నాను. శబ్దానువాదంలో గల అంతర్గతమయిన లోటుపాట్లను పేర్కొంటూ ఆయన ఇలా అంటారు: "..... అందులో వచనంలోని ఉరవడి, భావపటిమ, భావగర్భత, వచన ప్రభావం

లుప్తమవుతాయి..... దాన్ని చదివి చదువరి ఆత్మ తన్మయత్వం చెందదు, దేహం రోమాంచితమవదు, కళ్ళ నుండి అశ్రువులు రాలవు, ఆంతర్యంలో భావోద్దీపన తుఫాను రేపదు, బుద్ధినీ ఆలోచననూ వశపచుకుని ఏదయినా హృదయాంతరాళాల్లోకి దిగబడి పోతోందా అన్న అనుభూతి ఎన్నడూ కలగదు.... నిజానికి ఖుర్‌ఆన్ అనుపమ ప్రభావంలో దాని పరిశుద్ధ బోధనలు, దాని ఉన్నత ప్రమాణభూయిష్టమయిన చర్చనీయాంశాల పాత్ర ఎంత ఘనమయినదో దాని సాహితీ ప్రకర్ష భూమిక కూడా అంతే ఉద్దండమయినది. అది కఠిన శిలా హృదయుల్ని సయితం మైనం వలె కరిగించివేసింది, అది ఉరుముల గర్జన అయి అరేబియా నేలనంతటినీ కుదిపివేసింది, దాని ప్రచండ ప్రభావ శక్తిని దాని బద్ధ శత్రువులు సయితం అంగీకరించేవారు, మంత్ర ప్రభావశీలమయిన దాని వచనాలు విన్నంతనే హృదయాలు వివశమయిపోతాయని భయపడేవారు....."

'దివ్యఖుర్‌ఆన్' తన వచన భాషను 'అరబియె ముబీన్' (ప్రకాశమానమయిన అరబీ) అని అంటుంది. దాన్ని దృష్టిలో ఉంచుకుని మౌలానా మరోచోట – "భావప్రకటనా శైలిలో అనువాదగుణం కానరాకూడదని, 'అరబీయె ముబీన్'ని అర్థాన్వయంలో 'ఉర్దూయె ముబీన్' (ప్రకాశమానమయిన ఉర్దూ)"గా మలిచే ప్రయత్నం చేశానని అంటారు. నేను మౌలానా గారి ఈ పంక్తుల్ని దృష్టిలోఉంచుకుని 'వెలిగే తెలుగు'లోకి మలచగలిగానని మాత్రం దావా చేయలేను కాని అధ్యాత్మికతా జగత్తులో తదాత్మ్యం చెంది ఆ పథాన నడవడానికి శాయశక్తులా కృషి చేశానని మటుకు వినయపూర్వకంగా ఈ రెండు ముక్కలు సమర్పించుకుంటున్నాను.

'తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్'ని దాదాపు సగం దాటిపోయాను. ఈ మహాపయనంలో ఎందరో మిత్రులు ఎంతో ఉదారంగా అడుగడుగునా తోడ్పడ్డారు. ముఖ్యంగా ప్రస్తుతం ప్రింటవుతున్న 30వ భాగం (సూరాలు 78–114)ని దివ్యఖుర్‌ఆన్ అనువాదకులు, వక్తలు, మిత్రులు ప్రేమమయులు శ్రీ షేఖ్ హమీదుల్లా షరీఫ్‌గారు, అలాగే దాని ముడిప్రతిని మిత్రులు అనురాగశీలురు, ఆత్మీయులు శ్రీ దేవిప్రియ ఎంతో శ్రద్ధతో చదివి సలహా లనిచ్చారు. అందరికీ కృతజ్ఞతలు. అంతేకాక, డి.టి.పి., ప్రాసెసింగ్, ప్రింటింగ్ తదితర దశల్లో తోడ్పడిన శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ కరీమ్‌ఖాన్, శ్రీ డి.టి.ఆర్ స్వామి, గీటురాయి సంపాదక సహచరులు అబ్దుల్ వాహెద్ అందరూ అనేక విధాలుగా తోడ్పడ్డారు, అందరికీ కృతజ్ఞతలు. దైవం వారికి మంచి ప్రతిఫలాన్ని ప్రసాదించాలని ఆకాంక్ష! ముఖ్యంగా తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ సంస్థకి ప్రస్తుత అధ్యక్షులు సయ్యిద్ అబ్దుల్ బాసిత్ అన్వర్ గారికీ, డైరెక్టర్ శ్రీ అబ్బాదుల్లా గారికీ దైవం సకల విధాల సద్ఫలితాన్ని అనుగ్రహించాలని కోరుకుంటున్నాను.

1.6.2001 **ఎస్.ఎమ్.మలిక్**

78. అన్ నబా - 114. అన్ నాస్

٧٨ - النَّبَا - ١١٤ - النّاس

ప్రవేశిక

78. అన్ నబా

పేరు : రెండవ ఆయత్ عَمَّ يَتَسَآءَلُوْنَ **"అనిన్నబయిల్ అజీమ్"** లోని **'అన్ నబా'** అనే పదాన్ని ఈ సూరా పేరుగా నిర్ణయించడం జరిగింది. ఇది కేవలం పేరు మటుకే కాదు, ఈ సూరాలోని విషయాల శీర్షిక కూడా. ఎందువల్లనంటే **'నబా'** అంటే ప్రళయానికి సంబంధించిన 'సమాచారం' అని ఉద్దేశ్యం. సూరాలో చర్చ యావత్తూ దీని గురించే జరిగింది.

అవతరణ కాలం: మేము **ముర్సలాత్** సూరాలో వివరించినట్టు **'కియామ'** సూరా మొదలుకుని **'నాజిఆత్'** సూరా వరకు అన్ని సూరాల చర్చనీయాంశం పరస్పరం పోలి ఉంది. ఇవన్నీ మక్కాలో, ప్రారంభకాలంలో అవతరించినట్లు ద్యోతకమవుతోంది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం: ఇందులోనూ **ముర్సలాత్** సూరాలో ప్రస్తావించిన విషయాలే ఉన్నాయి. అంటే ప్రళయం (కియామత్), పరలోకాల ధృవీకరణ, వాటిని విశ్వసించడం లేదా విశ్వసించకపోవడం వల్ల ఉత్పన్నమయ్యే పర్యవసానాలను గురించి హెచ్చరిక.

పవిత్ర మక్కాలో తొలి రోజుల్లో దైవసందేశహరులు (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ఇస్లామ్ ప్రచారం ప్రారంభించినప్పుడు ప్రతి పదికగా మూడు అంశాలు పేర్కొనడం జరిగింది. ఒకటి, దైవత్వంలో అల్లాహ్‌కు ఇతరులెవరూ సహవర్తులు కారు. రెండు, మహనీయ ముహమ్మద్ (స) ని దైవం తన సందేశహరునిగా నియమించాడు. మూడు, ఈ లోకం ఒక రోజున అంతమయి పోతుంది; ఆ తరువాత మరో వ్యవస్థ ఉనికిలోకి వస్తుంది. అందులో ఆది నుండి అంతం వరకు పుట్టి గిట్టిన మానవుల నందరినీ తిరిగి బ్రతికించి ఇహలోకపు శరీరంతోటే ఎలబెట్టడం జరుగుతుంది. అప్పుడు వారి విశ్వాసాలు, ఆచరణల పరిశీలన జరుగుతుంది. ఈ పరిశీలనలో సజ్జనులయిన విశ్వాసులుగా రూఢమయినవారు శాశ్వతంగా స్వర్గంలోకి ప్రవేశిస్తారు. పోతే, తిరస్కారులు, పాపాత్ములయినవారు శాశ్వతంగా నరకంలోకి పోతారు.

ఈ మూడు అంశాల్లో మొదటిది మక్కావాసులకు ఎంత మాత్రం గిట్టనిదే అయివా వారు అల్లాహ్ ఉనికిని కాదనే వారు కారు. ఆయనే పరమోన్నత ప్రభువని, సృష్టికర్త అని, పోషణ కర్త అని కూడా నమ్మేవారు. ఇంకా తాము ఆరాధ్యులుగా భావించే శక్తులన్నీ అల్లాహ్ సృష్టించినవే అని కూడా ఒప్పుకునేవారు. ఇకపోతే ఏవాదమల్లా ఒకే విషయంలో మిగిలేది. అంటే దేవుని గుణగణాలు, అధికారాలు, దైవత్వంలో ఆ శక్తులకు భాగస్వామ్యం ఉందా లేదా అన్న విషయంలో.

రెండవ అంశాన్ని మక్కావాసులు అంగీకరించడానికి సిద్ధంగా లేరు. కాని ఒక విషయాన్ని ఒప్పుకోకపోవడం వారికి సాధ్యం కాలేదు. దైవదౌత్య ప్రకటనకు పూర్వం ఆ మహనీయుడు నలభయ్యేళ్ల జీవితం వారి మధ్యనే గడిపారు. అందులో ఆయన్ని అబద్ధం పలికేవానిగా, మోసం చేసేవానిగా, స్వార్థం కొరకు అక్రమాలకు పాల్పడే వానిగా వారెన్నడూ చూడలేదు. దీనికి భిన్నంగా వారే ఆయన విచేతనను, బుద్ధికుశలతను, శాంతిప్రియతను, నైతిక ఉన్నతిని మనఃపూర్వకంగా కొనియాడేవారు. అందువల్ల ఎన్ని సాకులు, ఎన్నెన్ని అపనిందలు కల్పించినా ఆ మహనీయుడు అన్ని వ్యవహారాల్లోనూ నిజాయితీపరుడేగాని కేవలం దైవదౌత్యం విషయంలోనే (దైవం మన్నించుగాక) అబద్ధం పలుకుతున్నాడని ఇతరుల్ని నమ్మించడం అలా ఉంచి మక్కా వాసులకు స్వయంగా తాము నమ్మడం కూడా కష్టసాధ్యమయిపోయింది.

ఈ విధంగా మక్కావాసులను తొలి రెండు విషయాలు అంతగా వేధించేవి కావు. వారికి మింగుడు పడనిది మూడవ అంశమే. ఇది వారి ముందుకు వచ్చినప్పుడు వారు అన్నింటికంటే ఎక్కువగా దీనినే అపహాస్య చేశారు. దీన్ని గురించే మరీ

సంభ్రమాశ్చర్యాలు ప్రకటించారు. ఇది పూర్తిగా నిర్హేతుకమని, అసంభవమని భావించి దీన్ని నమ్మడమే కాదు, ఊహించడం కూడా అసాధ్యమని ఎన్నత ప్రచారం మొదలెట్టారు.

అయితే వారిని ఇస్లామ్ మార్గంలోకి తేవడానికి పరలోక విశ్వాసం వారి అంతర్యాల్లో పాదుకునేలా చెయ్యడం అనివార్యం. ఈ విశ్వాసం లేనిదే సత్యాసత్యాలను గురించి వారి ఆలోచనలో గంభీరత చోటుచేసుకోవడం, వారిలో మంచి చెడుల ప్రమాణాలు మారడం, వారు ప్రపంచ ప్రియత్వాన్ని వదలి ఇస్లామ్ నడిపించగోరే మార్గాన అడుగువెయ్యడం సాధ్యమయ్యేది కాదు. ఈ కారణంగా మక్కాలో ప్రారంభదశలో అవతరించిన సూరాలలో పరలోక విశ్వాసం మనసుల్లో కుదురుకునేలా చెయ్యడానికే అత్యధిక ప్రాధాన్యత లభించింది. దానికి ఆధారాలూ, నిదర్శనాలూ చూపిన తీరులోనే దేవుని ఏకత్వపు (తౌహీద్) భావన కూడా దానంతట అదే మనోగతమవుతుంది. మధ్యలో అప్పుడప్పుడు దైవప్రవక్త (స) ధర్మ నియతిని గురించి, దివ్యఖుర్‌ఆన్ సత్యతను గురించి ఆధారాలు కూడా క్లుప్తంగా వచ్చాయి.

ఆనాటి సూరాలలో పరలోకానికి సంబంధించిన చర్చ ఇలా మాటిమాటికి రావడానికి కారణమేమిటో బాగా అర్థం చేసుకున్న తరువాత ఇక ఈ సూరాలోని చర్చనీయాంశాలపైన ఒకసారి దృష్టి సారించండి. ఇందులో ప్రప్రథమంగా, ప్రళయవార్తను విన్న తరువాత మక్కా నగరం పీది పీదిలో, ప్రతి బజారులో, మక్కా వాసులు నలుగురు కలిసే ప్రతి చోటా జరుగుతూ ఉన్న చర్చలు, గుసగుసలను గురించి ప్రస్తావించడం జరిగింది. దీని తరువాత తిరస్కరించే వారిని ఇలా ప్రశ్నించడం జరిగింది: మేము మీ కొరకు పరచిపెట్టిన ఈ భూమి మీకు కనిపించడం లేదా? మేము భూమిపై పాతిన ఎత్తయిన ఈ పర్వతాలు మీకు అగుపడటం లేదా? మేము మిమ్మల్ని స్త్రీ పురుషుల జంటలుగా సృష్టించిన వాస్తవం మీరు పరిశీలించుకోరా? మీ నిద్రనే చూసుకోండి; కొన్ని గంటలు శ్రమించిన తరువాత మరి కొన్ని గంటలు విశ్రమించడం తప్పనిసరిగా చేశాము. ఈ విధంగా ప్రపంచంలో పని చేస్తూ ఉండే స్థోమత మీకు ప్రసాదించాము. రేయింబవళ్ళ రాకపోకల్ని మీరు గమనించడం లేదా, మీ అవసరం నిమిత్తం మేము వాటిని నియమబద్ధంగా నడుపుతున్నాము. మీపైన వెలకొన్న ఆకాశాల పటిష్ఠమయిన వ్యవస్థను మీరు చూడటం లేదా? వెలుతురును, వేడిమినీ ప్రసాదించే సూర్యుడు మీకు కనిపించడం లేదా? మేఘాలు కురిపించే వానలు మీకు కనిపించా? వాటి ద్వారా ధాన్యాలు, కూరగాయలు, పచ్చని తోటలు పండుతున్నాయి. ఈ విషయాలన్నింటి వల్ల మీకు తెలిసేదేమిటీ? వీటిని సృజించిన సర్వశక్తి మాన్యుడయిన ప్రభువు ప్రళయాన్ని సృష్టించి పరలోకాన్ని వెలికొలపలేకపోతాడా? ఈ సమస్త ప్రపంచ కర్మాగారంలో క్రియాశీలంగా కనిపిస్తున్న ఎనేచనా కౌశల్యం చూస్తే మీకు ఏమి బోధపడుతోంది? ఈ కర్మాగారంలోని ఒక్కొక్క అంశం, ఒక్కొక్క క్రియ లక్ష్య రహితమే కాని, కర్మాగారం అంతా కలసి లక్ష్యరహితమయినదా? ఈ కర్మాగారంలో మనిషిని పర్యవేక్షణాధికారి (Foreman)గా నియమించి అతనికి ఎన్నత అధికారాలనివ్వడం జరిగింది గాని అతను తన విధి నిర్వహించి ఇక్కడి నుంచి వెళ్ళినప్పుడు అతన్ని ఇట్టే వదలివెయ్యడమా? సరియిన విధి నిర్వహణకు పెంపూ పారితోషికమూ లేకుండా లేదా విధిని సరిగ్గా నిర్వహించకపోయినందుకు విచారణా లేకుండా, శిక్షా లేకుండా వదలి వెయ్యడమా? ఇంతకన్నా అర్థరహితమయిన ఆలోచన మరొకటి ఏముంటుంది?

ఈ ఆధారాలు, నిదర్శనాలు చూపిన తరువాత గట్టిగా ఇలా ప్రకటించడం జరిగింది: తీర్పుదినం ఎప్పుడేహంగా దాని నిర్ణీత కాలానికి తప్పక వచ్చి తీరుతుంది. శంఖం పూరించడమే ఆలస్యం, ఇప్పుడు మీకు తెలుపుతున్నదంతా మీ ముందుకు వచ్చేస్తుంది. ఇప్పుడు మీరు అంగీకరించినా, అంగీకరించకపోయినా మీరు మరణించిన తరువాత ఎక్కడ, ఏ స్థితిలో ఉన్నా ఆ సమయాన, లెక్కలు చూపుకోవడానికి గుంపులు గుంపులుగా లేచి వస్తారు. నేటి మీ తిరస్కారం దీన్ని జరగకుండా ఆపజాలదు.

ఆ తరువాత 21 నుండి 30వ ఆయత్ వరకు ఇలా తెలుపడం జరిగింది : ఎవరయితే (ప్రళయదినం జరిగే) లెక్కల పరిశీలనను నమ్మడం లేదో, ఎవరయితే మా ఆయత్‌లను ఖండిస్తున్నారో వారి ఒక్కొక్క చేష్ట లెక్కగట్టి మా వద్ద పొందుపరచి ఉంది. వారి అంతు తేల్చడానికి నరకం మాటు కాసి సిద్ధంగా ఉంది. అక్కడ వారు చేసిన దానికి పూర్తి ప్రతిఫలం లభిస్తుంది.

ఆ పైన 31 నుండి 36వ ఆయత్ వరకు, తమ్ము తాము బాధ్యతాయుతులుగా, జవాబుదారులుగా భావించి ప్రపంచంలోనే తమ

పరలోకాన్ని చక్కదిద్దుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్న వారికి అత్యుత్తమ ప్రతిఫలం లభించే సూచన ఇవ్వడం జరిగింది. ఇంకా సేవల ప్రతిఫలంతోపాటు వారికి పుష్కల పారితోషికమూ ఇచ్చే హామీ ఇవ్వడం జరిగింది.

చివరన దేవుని న్యాయస్థలి దృశ్యాన్ని అభివర్ణించడం జరిగింది. అక్కడ ఎవరైనా హాని చేసి తన అనుయాయుల్ని రక్షించుకునే మాట అలా ఉంచి, అనుమతి లేకుండా ఎవ్వరూ నోరయినా ఎప్పలేరు. అనుమతి కూడా ఒక షరతుకు లోబడి లభిస్తుంది. ఎవరి ఎషయంలో సిఫారసు చేయడానికి అనుజ్ఞ లభిస్తుందో వారి ఎషయంలోనే సిఫారసు చెయ్యాలి, సిఫారసులో అసందర్భపు మాటలు పలుకరాదు. ప్రపంచంలో సత్యవచనాన్ని స్వీకరించి కూడా తప్పు చేసిన వారి ఎషయంలో మాత్రమే సిఫారసు చేసే అనుమతి లభిస్తుంది. దైవధిక్కారులయినవారు, సత్యతిరస్కారులయిన వారు ఎలాంటి సిఫారసుకు అర్హులు కారు.

ప్రసంగాన్ని ఈ హెచ్చరికతో ముగించడం జరిగింది: ఏ దినం వస్తుందని తెలుపడం జరుగుతున్నదో ఆ దినం రావడం తథ్యం. అది ఎంతో దూరం ఉందని భావించకండి, అతి సమీపంలోనే ఉంది. ఇక ఇష్టమయినవారు దాన్ని నమ్మి తమ ప్రభు మార్గాన్ని అవలంబించవచ్చు. అయితే ఈ హెచ్చరిక ఎన్న తరువాత కూడా తిరస్కరించిన వారు తాము చేసినదంతా ఆ దినాన చూసుకుంటారు. వారు పశ్చాత్తాపంతో కుమిలి కుమిలి "అయ్యో! మేము ప్రపంచంలో పుట్టకపోతే బావుండేదే" అని ఎలపిస్తారు. ఇదీ నేడు ముగ్ధులయి మురిసిపోతున్న ఈ ప్రపంచం పట్ల ఆనాడు వారి భావన!

ఆయాతాలు ۴۰ (۷۸) سُوْرَةُ النَّبَإِ مَكِّيَّةٌ (۸۰) రుకూఆతాలు ۲

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

عَمَّ يَتَسَآءَلُوْنَ ۝ عَنِ النَّبَإِ الْعَظِيْمِ ۝ الَّذِيْ هُمْ فِيْهِ مُخْتَلِفُوْنَ ۝ كَلَّا سَيَعْلَمُوْنَ ۝ ثُمَّ كَلَّا سَيَعْلَمُوْنَ ۝

40 ఆయత్‌లు | 78. అన్ నబా | మక్కా అవతరణ | 2 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 5 వీరు విచారణ చేస్తున్నది ఏ విషయాన్ని గురించి? ఆ మహా వార్తను గురించేనా? వీరు రకరకాలుగా గుసగుసలాడుకుంటున్నది ఆ విషయాన్ని గురించేనా?[1] వీల్లేదు,[2] అనతికాలంలోనే వీరు తెలుసుకుంటారు. అవును, ముమ్మాటికీ వీల్లేదు, అతి త్వరలోనే వీరు తెలుసుకుంటారు.[3]

1. 'మహావార్త' అంటే ప్రళయం, పరలోకానికి సంబంధించిన వార్త అని భావం. దీనిని మక్కావాసులు కళ్ళప్పగించి వినేవారు. నలుగురు కలసిన ప్రతి చోటా దీన్ని గురించి పలు రకాలుగా గుసగుసలాడుకునేవారు. విచారణ అంటే ఈ గుసగుసలన్నదే ఉద్దేశం. కొందరు కలుసుకుని మాట్లాడుకునేటప్పుడు ఇలా అనుకునేవారు : ఏమండి మీరు ఈ చోద్యం విన్నారా? చచ్చిన తరువాత మనిషి తిరిగి బ్రతుకుతాడట?! కుళ్ళి, కృశించి, పిండి పిండయిపోయిన ఎముకలు తిరిగి ప్రాణం పోసుకోవడం నమ్మదగ్గ విషయమేనా? పోయిన తరాలూ, రాబోయే తరాలూ అన్నీ లేచి గుమికూడడం మింగుడుపడే మాటేనా? సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు అన్నీ కళ కోల్పోయి, ఈ సుస్థిర ప్రపంచ వ్యవస్థ అంతా తల్లక్రిందులవడం జరిగే పనేనా? ఈయనగారు నిన్నమొన్నటిదాకా బాగానే ఉన్నాడు. బుద్ధిగల మనిషే. ఈవేళ ఈయనకేమయిపోయింది ఇలాంటి చిత్రమయిన కల్లబొల్లి కబుర్లు వినిపిస్తున్నాడు? ఈ స్వర్గ నరకాల సమాచారాలు మునుపెక్కడున్నాయో, ఈయన నోటి ద్వారా ముందెన్నడూ మనం వినలేదే? ఇవన్నీ అకస్మాత్తుగా ఎక్కణ్ణుంచి పుట్టుకు వచ్చాయి. ఈయనేమో వింతయిన వర్ణనలతో వాటిని చిత్రించి వినిపిస్తున్నాడు.

هُمْ فِيْهِ مُخْتَلِفُوْنَ 'హుమ్ ఫీహి ముఖ్తలిఫూన్' అన్న దానికి ఒక అర్థమేమో, "వీరు దాని విషయంలో పలు రకాలుగా గుసగుసలాడుకుంటున్నారు" అన్నది. రెండవ అర్థం, "ప్రపంచం అంతాన్ని గురించిన విశ్వాసం పట్ల వీరికి ఏకాభిప్రాయంలేదు, దాన్ని గురించి వీరి మధ్య విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి." వీరిలో కొందరు క్రైస్తవ విశ్వాసాల ప్రభావంతో మరణానంతర జీవితాన్ని సమ్మేవారు. కాని ఆ మరో జీవితం ఆత్మపరమయిందే కాని శారీరకమయింది కాదని భావించేవారు. కొందరు పరలోకాన్ని పూర్తిగా తిరస్కరించకపోయినా అది సంభవమో కాదో అన్న సందేహం వారికి ఉండేది. దివ్యఖుర్‌ఆన్ – ఈ అభిప్రాయం గల వారి మాటనే ఉటంకించింది. "మాకు ఊహామాత్రంగా ఆ భావం ఉంది, నమ్మకం మటుకు లేదు" (అల్ జాసియా : 32). "ఉన్నదంతా మన ఇహలోక జీవితమే, మరణించిన తరువాత లేపబడటం అన్నది కల్ల" (అల్ అన్‌ఆమ్ : 29) అని కొందరు స్పష్టంగానే చెప్పేవారు. వారిలో కొందరు నాస్తికులు. వారు ఇలా అనేవారు : "జీవితం అన్నది మన ఈ ప్రాపంచిక జీవితమే. ఇక్కడే మనం పుట్టినా, గిట్టినా, మనల్ని అంతమొందించేది కాల భ్రమణమే తప్ప మరేదీ కాదు" (అల్ జాసియా : 24). కొందరు నాస్తికులు కాకపోయినా మరో జీవితం అసాధ్యమని పలికేవారు. వారి ప్రకారం మరణించిన వారిని బ్రతికించడమన్నది దేవుని శక్తికి మించిన పనే. "శిథిలమయిపోయిన ఈ ఎముకల్ని ఎవరు బ్రతికిస్తారు?" (యాసీన్ : 78) అని వారు అడిగేవారు. ఈ

اَلَمْ نَجْعَلِ الْاَرْضَ مِهٰدًا ۙ وَّالْجِبَالَ اَوْتَادًا ۙ وَّخَلَقْنٰكُمْ اَزْوَاجًا ۙ وَّجَعَلْنَا نَوْمَكُمْ سُبَاتًا ۙ
وَّجَعَلْنَا الَّيْلَ لِبَاسًا ۙ وَّجَعَلْنَا النَّهَارَ مَعَاشًا ۙ وَّبَنَيْنَا فَوْقَكُمْ سَبْعًا شِدَادًا ۙ وَّجَعَلْنَا سِرَاجًا
وَّهَّاجًا ۙ وَّاَنْزَلْنَا مِنَ الْمُعْصِرٰتِ مَآءً ثَجَّاجًا ۙ لِّنُخْرِجَ بِهٖ حَبًّا وَّنَبَاتًا ۙ وَّجَنّٰتٍ اَلْفَافًا ۝

6 - 16 ఇది యదార్థం కాదా–మేము భూమిని నిలువ నేలగా చేశాము;[4] కొండల్ని మేకుల్లా నాటాము;[5] మిమ్మల్ని (స్త్రీ–పురుషుల) జంటలు జంటలుగా పుట్టించాము;[6] మీ నిద్రను విశ్రాంతిదాయకంగా చేశాము;[7] రాత్రిని ఆచ్ఛాదనగా చేశాము; పగటిని ఆర్జన కాలంగా మలిచాము;[8] మీపైన ఏడు పటిష్టమయిన ఆకాశాలను నిర్మించాము;[9] అత్యంత ప్రకాశమానమయిన ఒక మండే దీపాన్ని సృజించాము.[10] ధాన్యాలు, కూరగాయలు, గుబురు తోటలు పెంచాలని మేఘాల ద్వారా ఎడతెగకుండా వర్షాలు కురిపించాము.[11]

విషయం గురించి వారికి సరయిన జ్ఞానం లేదని, వారు కేవలం ఊహా బాణాలు వదలుతున్నారని వారి ఈ విభిన్న అభిప్రాయాలే నిరూపిస్తున్నాయి. 'జ్ఞానం' అంటూ ఉన్నట్లయితే అందరూ ఒకే మాట మీద నిలబడేవారు. (మరిన్ని వివరాలకు చూడండి: ఖుర్ఆన్ అవగాహనం, సం.8, జారియాత్ : పాద సూచిక 6)

2. అంటే పరలోకం గురించి వీరు చేసే కల్పనలన్నీ తప్పు. వీరు అనుకుంటున్నది ఎంత మాత్రం సరికాదు.

3. అంటే వీరు గుసగుసలాడుకుంటున్న విషయం యదార్థ రూపం దాల్చి ప్రత్యక్షమయ్యే కాలం ఎంతో దూరంలేదు. ప్రవక్త తమకు అందజేసిన నమాచారమే నిజమయింది, తాము ఊహాకల్పనల ద్వారా చెబుతున్న మాటల్లోనే యదార్థం ఏదీలేదు అని అప్పుడు వారికి తెలిసిపోతుంది.

4. భూమిని మానవునికై నివాసయోగ్యమయిన ప్రశాంత స్థలంగా చెయ్యడంలో ఉన్న వివేచన, సృజనల మహత్తును గురించి ఖుర్ఆన్ అవగాహనంలో పలుచోట్ల వివరంగా తెలుపడం జరిగింది. ఉదాహరణకు చూడండి : ఖుర్ఆన్ అవగాహనం, సం.5, అన్ నమ్ల్ : పాదసూచికలు–73, 74, 81; సం. 7, యాసీన్: పాదసూచిక–29; మూ'మిన్ : పాదసూచికలు–9, 91; అజ్జుఖ్రుఫ్ : పాదసూచిక7; జాసియా: 7; సం.8, కాఫ్ : పాదసూచి–18)

5. పృథ్వి మీద పర్వతాలు సృష్టించడంలో గల వివేచన గురించి చూడండి : ఖుర్ఆన్ అవగాహనం సం.4 అన్ నహ్ల్ పాదసూచి–12; సం.5, అన్ నమ్ల్ : పా.సూ–74; సం.9, అల్‌ముర్సలాత్ : పాదసూచి–15.

6. మానవుల్ని స్త్రీ పురుషుల జంటలుగా పుట్టించడంలో గల మహత్తరమయిన వివేచనాజ్యోతుల వివరాలకై చూడండి: ఖుర్ఆన్ అవగాహనం, సం.5, అల్ ఫుర్‌కాన్ : పాదసూచి–69; సం.6, అర్‌రూమ్ : పాదసూచికలు–28–30; సం.7, యాసీన్: పాద సూచి–31; షూరా: పాదసూచి–77; అజ్జుఖ్రుఫ్: పాదసూచి–12; సం.9, అల్‌కియామ: పాదసూచి–25.

7. మానవుణ్ణి ప్రపంచంలో పని చెయ్యగల యోగ్యునిగా రూపొందించేందుకు ఎంతో వివేచనతో దైవం అతని నైజంలో నిద్రా ప్రవృత్తిని సృజించాడు. దాని రీత్యా అతను కొన్ని గంటలు పరిశ్రమించిన తరువాత కొన్ని గంటలు విశ్రమించడం అనివార్యమవుతుంది. వివరణకై చూడండి : ఖుర్ఆన్ అవగాహనం, సం.6, అర్‌రూమ్ : పాదసూచి–33.

8. అంటే, రాత్రిని చీకటిగా చేశాడు, తద్వారా వెలుతురుకు దూరంగా ఉంటూ సులువుగా నిద్ర సుఖాన్ని అనుభవించేందుకు.మీరు సౌకర్యంగా ఉపాధి సముపార్జనకై కృషి చేసుకునేందుకుగాను పగటిని ప్రకాశవంతం చేశాడు. క్రమం తప్పని రేయింబవళ్ళ భ్రమణం వల్ల ప్రపంచంలో అసంఖ్యాకమయిన ప్రయోజనాలు ఒనగూడుతున్నాయి. అయితే కేవలం ఈ ఒక్క ప్రయోజనాన్ని సూచించింది ఇలా తెలుపడానికే: ఇదంతా లక్ష్యరహితంగానో యాదృచ్ఛికంగానో జరగడం లేదు. దీని వెనక ఓ గొప్ప వివేచన ఉంది. అది మీ ప్రయోజనంతోనే గట్టిగా ముడివడి

إِنَّ يَوْمَ الْفَصْلِ كَانَ مِيقَاتًا ﴿١٧﴾ يَوْمَ يُنفَخُ فِي الصُّورِ فَتَأْتُونَ أَفْوَاجًا ﴿١٨﴾
وَفُتِحَتِ السَّمَاءُ فَكَانَتْ أَبْوَابًا ﴿١٩﴾ وَسُيِّرَتِ الْجِبَالُ فَكَانَتْ سَرَابًا ﴿٢٠﴾

17 - 20 నిస్సందేహంగా తీర్పుదినం నిర్దిష్టమయింది. శంఖాన్ని పూరించిన రోజున మీరు గుంపులు గుంపులుగా బయల్దేరి వస్తారు;[12] ఆకాశాన్ని తెరచివెయ్యడం జరుగుతుంది, తుదకు అది ద్వారాలు ద్వారాలుగా అయిపోతుంది. పర్వతాలు విచలితమవుతాయి, కడకు అవి ఎండమావులయిపోతాయి.[13]

ఉంది. మీ శరీర నిర్మాణం ప్రకారం దానికి ప్రశాంతత కావాలి, అది విశ్రమించడం అవసరం. అది చీకటిలో, రాత్రిలో లభిస్తుంది. మీ శరీరానికి ఉపాధి అవసరం. దాని సముపార్జనకు వెలుతురు కావాలి. అది పగటి పూట లభిస్తుంది. మీ అవసరాలకనుగుణంగానే జరిగింది ఈ ఏర్పాటు. ఇది ఓ వివేచనాపరుడి వివేకం లేకుండా సంభవం కాలేదని ఈ ఏర్పాటు స్వయంగా సాక్ష్యం వలుకుతోంది. (మరిన్ని వివరణలకై చూడండి ఖుర్‌ఆన్ అవగాహనం, సం.3 యూనుస్:పాదసూచి-65; సం.7 యాసీన్, పాదసూచి-32; మూ'మిన్: పాదసూచి-85; అజ్జుఖ్‌రుఫ్ : పాదసూచి-4)

9. 'పటిష్ఠమయిన' అనే పద ప్రయోగాన్ని ఇలా అర్థం చేసుకోవాలి : వాటి సరిహద్దులు ఎంతో సుస్థిరంగా ఉన్నాయి. వాటిలో ఏ మాత్రం మార్పు, వ్యత్యాసం జరగవు, ఈ సరిహద్దుల్ని దాటి అంతరిక్షంలోని అసంఖ్యాకమయిన నక్షత్రాలు, గ్రహాలూ పరస్పరం ఢీకొనడమూ జరగదు, మీ భూమిపైన పడటమూ జరగదు. (మరిన్ని వివరాలకై చూడండి, ఖుర్‌ఆన్ అవగాహనం, సం.1, అల్ బకర:పాదసూచి-34; సం.4, అర్‌రాద్ పాదసూచి-2; అల్ హిజ్ర్ : పాదసూచికలు 8-12; సం.5, అల్ మూ'మినూన్: పాదసూచి-15; సం.6, లుక్మాన్:పాదసూచి-13; సం.7, యాసీన్ : పాదసూచి-37; అస్సాఫ్ఫాత్ : పాదసూచికలు 5,6; అల్ మూ'మిన్; పాదసూచి-90; సం.8, కాఫ్:పాదసూచికలు 7,8)

10. సూర్యుడని భావం. మూలంలో **"వహ్హాజ్"** అన్న పదం ఉంది. దీనికి అత్యంత తాపభరితమయిందనీ, అత్యంత ప్రకాశవంతమయిందనీ అర్థం. అందువల్ల అనువాదంలో మేము రెండు అర్థాలూ వ్రాశాము. ఈ క్లుప్తమయిన వాక్యంలో మహోన్నత ప్రభువు అల్లాహ్ శక్తియుక్తుల మహత్తర చిహ్నాన్ని సూచించడం జరిగింది. దాని వ్యాసం భూగోళం వ్యాసం కన్నా 109 రెట్లు అధికం, దాని ఘనపరిమాణం భూమి ఘనపరిమాణం కన్నా 3 లక్షల 33 వేల రెట్లు అధికం. దాని ఉష్ణోగ్రత ఒక కోటి నలభయి లక్షల డిగ్రీల సెంటీగ్రేడు. భూగోళానికి 9 కోట్ల 30 లక్షల మైళ్ళ దూరాన ఉన్న సూర్యుని కాంతి ఎంత తీక్షణమయిందంటే మనిషి తన కంటితో నేరుగా దాన్ని చూడటానికి ప్రయత్నిస్తే తన దృష్టినే కోల్పోగలడు. దాని వేడిమి ఎంత తీవ్రమయిందంటే భూమిలో కొన్ని ప్రాంతాల్లో దాని తాపం వల్ల ఉష్ణోగ్రత 77.5 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు చేరుతుంది. భూమిని సూర్యునికి సరయిన దూరాన నెలకొలపడం కేవలం అల్లాహ్ మహిమాన్విత వివేచన మూలంగానే సాధ్యమయింది. ఇది దానికి చాలా సమీపాన ఉండి అత్యంత ఉష్ణోపేతమవడమూ లేదు, దానికి మరీ దూరమయి అత్యంత శీతలమవడమూ లేదు. ఈ కారణంగానే ఇక్కడ మానవాళి, జంతుజాలం, వృక్షరాశి అన్నీ ప్రతకగలుగుతున్నాయి. సూర్యుడి నుండి అనంతమయిన శక్తి నిధులు వెలువడి భూమిని చేరుతున్నాయి. ఇవి మన మనుగడకు కారణభూతమయ్యాయి. సూర్యుని మూలంగానే మన పంటలు పండుతున్నాయి. జీవరాశులన్నింటికీ ఆహారం సరఫరా అవుతోంది. దాని వేడిమి సముద్ర జలాలను మరిగించి ఆవిర్లుగా లేవదీసుకుపోతోంది. అవి గాలి ద్వారా భూమండలాన అనేక చోట్ల వ్యాపించి వర్షం రూపేణ కురుస్తాయి. ఈ సూర్యునిలోనే అల్లాహ్ అమోఘమయిన అగ్ని గుండాన్ని మండించాడు. అది కోటాను కోట్ల ఏళ్ళ తరబడి వెలుగును, వేడిమినీ, రకరకాల కిరణాలను సూర్యమండలమంతటా ప్రసరింపజేస్తోంది.

11. భూమి మీద వానలు కురిసే ఏర్పాటు వెనక, చెట్లు చేమలూ మొలిచే తీరు వెనక పరమ ప్రభువయిన అల్లాహ్ సృష్టి మహిమ, వివేచనా గరిమల ఆశ్చర్యజనకమయిన మహత్యాలు దాగి

ఉన్నాయి. వాటిని గురించి విశదమయిన వివరాలకు ఖుర్‌ఆన్ అపగాహనం : సం.4, అన్ నహ్ల్, పాదసూచి-53; సం.5, అల్ మూ'మినూన్ : పాదసూచి-17; సం.7, అష్ షుఅరా: పాదసూచి-5; సం.6, అర్ రూమ్ పాదసూచి-35; ఫాతిర్ : పాదసూచి-19; సం.7, యాసీన్ పాదసూచి-29; అల్ మూ'మిన్: పాదసూచి-20; అజ్ జుఖ్‌రుఫ్ : పాదసూచికలు-10, 11; సం.8, అల్ వాకియ: పాదసూచికలు 28-30.

ప్రస్తుత ఆయత్‌లలో అనేక నిదర్శనాలను, సాక్ష్యాధారాలను చూపి ప్రళయాన్ని, పరలోకాన్ని తిరస్కరించే వారిని సంబోధించి ఇలా చెప్పడం జరిగింది: మీరు కళ్ళు తెరిచి భూమిని, పర్వతాలను, స్వయంగా మీ పుట్టుకను, మీ నిద్రను, జాగ్రదావస్థను, రేయింబవళ్ళ రాకపోకల్ని చూడండి, క్రమబద్ధమయిన ఈ విశ్వ వ్యవస్థను, నీలి గగనంపై మెరిసే సూర్యుడ్ని, మేఘాల నుండి కురిసే వానను, తద్వారా మొలకెత్తే వృక్షరాశిని గమనించండి, రెండు విషయాలు కొట్ట వచ్చినట్టు కానవస్తాయి. ఒకటి, ఇదంతా అత్యంత ప్రచండ శక్తి లేనిదే ఉనికిలోకీ రాదు, ఇంత నియమ బద్ధంగా నడవనూ జాలదు. రెండు, వీటిలో ప్రతిదానిలోనూ అంతర్లీనమయిన ఓ మహా వివేచన కార్యోపేతమయి ఉంది. సృష్టిలో ఏ చర్యా ఉద్దేశ్యరహితంగా జరగడంలేదు. ఈ మహా సముదాయాన్నంతటినీ సృష్టించగలిగిన శక్తికి దీనిని నాశనం చేసి తిరిగి మరో రూపంలో సృష్టించడం శక్యం కాదని వివేక హీనుడు మాత్రమే భావించగలడు. అలాగే, ఏ పరమ వివేచనా మూర్తి అయితే ఈ విశ్వంలో ఏ చర్యనీ లక్ష్యరహితం, ఉద్దేశ్య శూన్యం చెయ్యలేదో ఆయన తన లోకంలో మానవునికి, బుద్ధీవివేకాలు, మంచీ చెడుల విచక్షణా జ్ఞానం, విధేయతావిధేయతల స్వేచ్ఛ, తన సృష్టిరాశిలో అసంఖ్యాకమయిన వాటిని వినియోగించుకునే అధికారాలను లక్ష్యశూన్యంగానే ఇచ్చి వేశాడా? మనిషి ఆయన ప్రసాదించిన వదార్థాలను సవ్యంగా వినియోగించినా అవసవ్యంగా వినియోగించినా దానికి ఎలాంటి పర్యవసానం ఉండదా? ఒకడు మంచి పనులే చేస్తూ మరణించినా మట్టిలో కలిసి అంతమయిపోవలసిందే, అలాగే చెడ్డ పనులు చేస్తూ చనిపోయినా మట్టిలో కలిసిసమసిపోవలసిందే, మంచి వాడికి అతని మంచితనానికీ ప్రతిఫలం, చెడ్డవానికి అతని చెడుగుకూ దండన ప్రాప్తం కావా? - ఇలా ఒక బుద్ధిహీనుడయిన వాడే అనగలడు. మరణానంతర జీవితం, ప్రళయం, పరలోకాలను ప్రబోధించడానికి ఈ ఆధారాలు, నిదర్శనాలే పలుచోట్ల దివ్యఖుర్‌ఆన్‌లో వివరించబడ్డాయి. ఉదాహరణకు ఖుర్‌ఆన్ అపగాహనం, సం.4, అర్‌రా'ద్ పాదసూచి-7; సం.5, అల్ హజ్జ్, పాదసూచి-9; సం.6, అర్ రూమ్, పాదసూచి-6; సబా: పాదసూచికలు-10-12; సం.7, అస్ సాఫ్ఫాత్ : పాదసూచికలు 8-9.

12. అంటే చివరి శంఖారావం అన్నమాట. అది వెలువడగానే మరణించిన మానవులంతా ఒక్కసారిగా సజీవులయి నిలుస్తారు. 'మీరు' అంటే ఆ కాలంలోని సంబోధిత ప్రజలు మాత్రమే కాదు, సృష్ట్యాది నుండి ప్రళయ దినం వరకు పుట్టిన మానవులందరూ అని భావం. (వివరాలకు చూడండి, ఖుర్‌ఆన్ అపగాహనం, సం.4, ఇబ్రాహీమ్: పాదసూచి-57; సం.5, అల్ హజ్జ్: పాదసూచి-1; సం.7, యాసీన్ : పాదసూచికలు-46, 47; అజ్ జుమర్ : పాదసూచి-79)

13. ఇక్కడ ఓ విషయం గుర్తుంచుకోవాలి. ఇక్కడ కూడా ఖుర్‌ఆన్‌లోని అనేక ఇతర సందర్భాల్లో మాదిరిగా ప్రళయానికి సంబంధించిన విభిన్న దశల్ని ఒకేసారి ప్రస్తావించడం జరిగింది. మొదట అంతిమ శంఖారావం జరిగినప్పుడు సంభవించే పరిస్థితులు పేర్కొనబడ్డాయి. ఆ తరువాతి రెండు ఆయత్‌లలో రెండవ శంఖారావం సమయాన ముందుకు వచ్చే పరిస్థితుల్ని పేర్కొనడం జరిగింది. దీని వివరణ మేము ఖుర్‌ఆన్ అపగాహనం, సం.9, అల్ హాక్కా: పాదసూచి-10లో చేశాము. "ఆకాశం తెరచివెయ్య బడుతుంది" అంటే ఖగోళంలో ఏ నిర్బంధం, ఏ ప్రతిబంధకం ఉండదు, అన్ని వైపులా అన్ని రకాలా వివత్తులు ముంచుకు వస్తుంటాయి. అంటే అవి రావడానికి అన్ని ద్వారాలు తెరచి వేసినట్లు, వాటిని నిరోధించేందుకు ఏ ద్వారమూ మూసిలేనట్లు ద్యోతకమవుతుందన్నమాట. అచర పర్వతాలు చరిస్తాయని, ఎండమావులయి పోతాయని అన్నదానికి భావం, చూస్తూ ఉండగానే పర్వతాలు తమ స్థానం నుండి పెకిలించబడి ఇనుక రేణువులయి ఎగురుతాయి; ఒకప్పుడు పర్వతాలున్న చోటనే నువిశాలమయిన ఇనుక మైదానాలు తప్ప మరేమీ కానరాని విధంగా చెల్లా చెదరయిపోతాయి అని. ఈ స్థితిని తాహా సూరాలో ఇలా అభివర్ణించడం జరిగింది: "వీరు నిన్ను, 'ఆ రోజున ఈ కొండలు ఏమయిపోతాయ'ని అడుగుతున్నారు, వారికి చెప్పు, నా ప్రభువు వాటిని ధూళిగా చేసి

إِنَّ جَهَنَّمَ كَانَتْ مِرْصَادًا ﴿٢١﴾ لِّلطَّاغِينَ مَآبًا ﴿٢٢﴾ لَّابِثِينَ فِيهَا أَحْقَابًا ﴿٢٣﴾
لَّا يَذُوقُونَ فِيهَا بَرْدًا وَلَا شَرَابًا ﴿٢٤﴾ إِلَّا حَمِيمًا وَغَسَّاقًا ﴿٢٥﴾ جَزَاءً وِفَاقًا ﴿٢٦﴾

21 – 30 వాస్తవానికి నరకం ఒక మాటు,[14] ధిక్కారుల బస. అందులో వారు యుగాల తరబడి పడి ఉంటారు.[15] అందులో ఎలాంటి చల్లదనాన్నీ, మరెటువంటి పానీయాన్నీ వారు చవిచూడరు, ఏదయినా దొరికితే అది కేవలం వేడినీరు, గాయాల కడుగు మాత్రమే[16] – (వారి చేష్టలకు) పూర్తి ప్రతిఫలం.

ఎగురజేస్తాడని, భూమిని చదనవు మైదానంగా మార్చివేస్తాడని, అందులో మీకు ఒక్క ముడి అయినా ఒక్క మడత అయినా కానరాదని చెప్పు." (ఖుర్‌ఆన్ అవగాహనం సం.4, తాహా : 105 – 107 పాదసూచి–83)

14. 'మాటు' అని వేటను పట్టుకోవడానికి ఏర్పరిచే రహస్య స్థలాన్ని అంటారు. వేట గమనించకుండా వచ్చి అకస్మాత్తుగా అందులో పడిపోతుంది. నరకానికి ఈ పదం ప్రయోగించడానికి కారణం, దేవుని తిరస్కారులు, ఆయన పట్ల నిర్భీతితో, ఆయన సామ్రాజ్యం తమకు స్వేచ్ఛా క్షేత్రమని భావిస్తూ, తమని ఇక్కడ పట్టుకునే ప్రమాదమేదీ లేదని పట్టపగ్గాలు లేనట్టు ప్రవర్తిస్తున్నారు. కాని నరకం వారి కొరకు రహస్యంగా ఉన్న ఒక మాటు గొయ్యి లాంటిది. అందులో వారు అకస్మాత్తుగా పడిపోతారు. ఒకసారి అందులో పడితే మళ్ళీ లేవలేరు.

15. మూలంలో أَحْقَاب **'అహ్‌కాబ్'** అన్న పదం ఉంది. అంటే ఒకదాని తరువాత మరొకటి వెంటవెంటనే వచ్చే సుదీర్ఘ కాలాలని, ఒక కాల పరిమాణం ముగియగానే మరో కాల పరిమాణం ప్రారంభమయ్యే నిరంతర యుగాలని అర్థం. ఈ పదం కారణంగా కొందరు ఇలా తర్కించడానికి ప్రయత్నించారు: 'స్వర్గ జీవిత మయితే శాశ్వతమయిందే కాని నరకం శాశ్వతం కాదు. ఎందు వల్లనంటే ఈ కాల పరిమాణాలు ఎంత సుదీర్ఘమయిన వయినా – కాల పరిమాణం అన్న పద ప్రయోగం జరిగింది గనక దాని ఉద్దేశ్యం – అవి పరిమితమయినవే తప్ప అంతం కానివి మటుకు కావనీ అవి ఎప్పటికయినా అంతమయ్యేవే అని తేలుతుంది.' కాని ఈ తర్కం రెండు కారణాలుగా తప్పయినది. ఒకటి, అరబీ నిఘంటువు ప్రకారం **హుకబ్** అన్న పదంలోనే, ఒక **హుకబ్** తరువాత మరొక **హుకబ్** ఉంటుందన్న భావం ఇమిడి ఉంది. అందువల్ల **అహ్‌కాబ్** అంటే ఒకదాని తరువాత వెనువెంటనే వచ్చే యుగాలని, ఏ యుగమయినా అంతమయి దాని వెనుక మరో యుగం రాకుండా ఉండని కాల పరిమాణాలని అర్థం. రెండు, ఏ విషయంలోసయినా సరే, ఖుర్‌ఆన్‌లోని ఒక ఆయత్‌ని పట్టుకుని, ఆ విషయానికి ఖుర్‌ఆన్ ఇతర చోట్ల ఇచ్చే వివరణలకు వ్యతిరేకార్థాన్ని ఆపాదించడం సూత్రప్రాయంగా తప్పు. దివ్య ఖుర్‌ఆన్‌లో 34చోట్ల నరక వాసులకై خُلُود **'ఖులూద్'**(శాశ్వతత) ఉన్నట్లు పేర్కొనడం జరిగింది. మూడు చోట్ల అయితే కేవలం خُلُود **ఖులూద్** (శాశ్వతత) మటుకే కాదు ابدا **అబద** (అనంతమయిన నిత్యత) అని కూడా చేర్చడం జరిగింది. ఒకచోట స్పష్టంగా – "వారు నరకం నుండి బయట పడాలని ఎంతగానో కోరుకుంటారు కాని వారు ఎన్నటికీ బయటపడలేరు. వారికి స్థిరంగా నిలిచే శిక్ష ప్రాప్తమవుతుంది." (అల్ మాఇద : 37) మరోచోట, "వారు అదే స్థితిలో భూమ్యాకాశాలున్నంత కాలం సదా ఉంటారు – నీ ప్రభువు మరో విధంగా అనుకుంటే తప్ప." ఇదే మాటను స్వర్గవాసులను గురించి కూడా చెప్పడం జరిగింది: "స్వర్గంలో వారు భూమ్యాకాశాలున్నంత కాలం సదా ఉంటారు – నీ ప్రభువు మరో విధంగా అనుకోనంతవరకు" (హూద్ : 107, 108). ఈ వివరణల తరువాత **అహ్‌కాబ్** అన్న పదం ఆధారంగా నరకంలో దైవధిక్కారుల నివాసం నిత్యమయింది కాదని, ఎప్పటికయినా ముగుస్తుందని అనడానికి ఆస్కారమేముంటుంది?

16. మూలంలో غَسَّاق **గస్సాక్** అన్న పదం ప్రయోగించడం జరిగింది. దానికి చీము, నెత్తురు, నెత్తుటి కడుగు, తీవ్రమయిన యాతన కారణంగా కళ్ళ నుండి, చర్మం నుండి దేహం నుండి స్రవించే ద్రవం అన్న అర్థం వస్తుంది. ఈ మాటకు ఘాటయిన దుర్వాసన, కుళ్ళిన పదార్థం అని కూడా అర్థం ఉంది.

إِنَّهُمْ كَانُوا لَا يَرْجُونَ حِسَابًا ۝ وَكَذَّبُوا بِآيَاتِنَا كِذَّابًا ۝ وَكُلَّ شَيْءٍ أَحْصَيْنَاهُ
كِتَابًا ۝ فَذُوقُوا فَلَن نَّزِيدَكُمْ إِلَّا عَذَابًا ۝ ع ۝ إِنَّ لِلْمُتَّقِينَ مَفَازًا ۝ حَدَائِقَ وَأَعْنَابًا ۝
وَكَوَاعِبَ أَتْرَابًا ۝ وَكَأْسًا دِهَاقًا ۝ لَا يَسْمَعُونَ فِيهَا لَغْوًا وَلَا كِذَّابًا ۝ جَزَاءً مِّن رَّبِّكَ
عَطَاءً حِسَابًا ۝ رَّبِّ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَا بَيْنَهُمَا الرَّحْمَٰنِ لَا يَمْلِكُونَ مِنْهُ خِطَابًا ۝

ఎలాంటి లెక్క (చూడటాన్నీ) వారు ఎదురుచూడలేదు. మా వచనాలను వారు పూర్తిగా తిరస్కరించారు,[17] మరి వాస్తవమేమిటంటే, ప్రతి విషయాన్నీ మేము లెక్కకట్టి వ్రాసిపెట్టాము.[18] ఇక చవి చూడండి, యాతన తప్ప మరి దేన్నీ మేము మీకు పెంచము. ع1

31 - 37 నిస్సందేహంగా దైవభీతిగల వారికి[19] సాఫల్యస్థానమొకటి ఉంది – తోటలు, ద్రాక్ష, నవనవలాడే సమ వయస్సుగల యువతులు,[20] నిండి పొరిలే మధుపాత్రలు; అక్కడ ఎలాంటి వ్యర్థ ప్రేలాపన, అసత్య ప్రేలాపన వారు వినరు.[21] ఇదీ నీ ప్రభువు ప్రసాదించే ప్రతిఫలమూ పుష్కల బహుమానమున్నూ.[22] భూమ్యాకాశాలకు, ఆ రెంటి మధ్యనున్న సమస్తానికీ ఆయన స్వామి, అపార కృపాశీలుడు; ఆయన ఎదుట పలుకగల సాహసం ఎవ్వరికీ లేదు.[23]

17. వారు నరకంలోని భయంకర యాతనకు అర్హులవడానికి ఇదీ మూల కారణం: ఒకటి, వారు ప్రపంచంలో జీవితం గడిపేటప్పుడు, తాము దైవం సమక్షంలో హాజరయి తమ ఆచరణలకు లెక్క చూపవలసిన సమయం ఎప్పటికీ రాబోదని భావిస్తూ జీవించారు. రెండు, వారికి ధర్మమార్గం చూపడానికి అల్లాహ్ తన సందేశహరుల ద్వారా పంపిన ఆయత్‌లను నమ్మడానికి వారు పూర్తిగా నిరాకరించారు, వాటిని అబద్ధాలని త్రోసిపుచ్చారు.

18. వారి మాటలు, చేతలు, వారి కదలిక మెదలికలు, చివరికి వారి సంకల్పాలు, ఆలోచనలు, ఉద్దేశ్యాలు సయితం మేము పూర్తిగా నమోదు చేసి సిద్ధపరుస్తూ ఉన్నాము. అందులో ఏ ఒక్క విషయమూ వదలలేదు. వాస్తవం ఇదయితే ఆ మూఢులు ఇదేమీ పట్టించుకోకుండా ఏదేదో ఊహించుకుని కూర్చున్నారు. తాము ఏదో గుడ్డి రాజ్యంలో జీవిస్తున్నామని, ఇష్టమయిన దాన్ని, కోరుకున్న విధంగా చేయవచ్చని, దాన్ని ప్రశ్నించేవాడు ఎవడూ లేడనీ భ్రమలోపడ్డారు.

19. ఇక్కడ దైవభీతి గలవారన్న పదాన్ని, దైవానికి లెక్క చెప్పుకోవలసి వస్తుందని ఆశించని వారికి, అల్లాహ్ వచనాలను తిరస్కరించిన వారికి ప్రతిగా ప్రయోగించడం జరిగింది. అందువల్ల ఈ పదాన్ని తప్పనిసరిగా, అల్లాహ్ వచనాలను నమ్మి, తాము తమ చర్యలన్నింటికీ జవాబు చెప్పుకోవలసి ఉందన్న భావంతో ప్రపంచంలో జీవితం గడిపిన వారినుద్దేశించి ప్రయోగించడం జరిగింది.

20. దీనికి భావం – వారు సమ వయస్కులనీ కావచ్చు. వారు తమ జతగాళ్ళకు సమవయస్కులని కూడా కావచ్చు. సాద్: 52లోను, వాకియా–37లోనూ దీని ప్రస్తావన ఉంది.

21. దివ్యఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల ఈ విషయాన్ని స్వర్గంలో లభించే గొప్ప వరంగా పరిగణించడం జరిగింది. మనిషి వీనులు అక్కడ అసభ్యమూ, అబద్ధమూ, అశుద్ధమూ అయిన మాటలు వినకుండా సురక్షితమయి ఉంటాయి. అక్కడ వ్యర్థమయిన మాటలు, అర్థంలేని కబుర్లకు తావు ఉండదు. ఎవ్వరూ అబద్ధాలు పలుకరు, ఎవ్వరినీ అబద్ధాలాడినట్లు ఆరోపించరు. ప్రపంచంలోని తిట్లు, తెగడాలు, అపనిందలు, అపవాదులు, అసత్యారోపణల చూచాయలు కూడా అక్కడ కానరావు. (వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం, సం.4, మర్యం : పాదసూచి–38; సం.8, వాకియా: పాదసూచికలు13, 14 చూడండి)

يَوْمَ يَقُومُ الرُّوحُ وَالْمَلَائِكَةُ صَفًّا ۖ لَّا يَتَكَلَّمُونَ إِلَّا مَنْ أَذِنَ لَهُ الرَّحْمَٰنُ وَقَالَ صَوَابًا ﴿٣٨﴾
ذَٰلِكَ الْيَوْمُ الْحَقُّ ۖ فَمَن شَاءَ اتَّخَذَ إِلَىٰ رَبِّهِ مَآبًا ﴿٣٩﴾ إِنَّا أَنذَرْنَاكُمْ عَذَابًا
قَرِيبًا ۳ يَوْمَ يَنظُرُ الْمَرْءُ مَا قَدَّمَتْ يَدَاهُ وَيَقُولُ الْكَافِرُ يَا لَيْتَنِي كُنتُ تُرَابًا ﴿٤٠﴾ ع ٢

38 - 39 ఏ రోజునయితే ఆత్మ,[24] దైవదూతలు వరుసతీరి నిల్చుంటారో ఆ రోజున, రహ్మాన్ (కృపామయుడు) ఆనతి ఇచ్చిన వారూ, సవ్యమయిన మాట పలికేవారూ తప్ప మరెవ్వరూ పలుకలేరు.[25] ఆ దినం తథ్యం. ఇక ఇష్టమయినవారు తమ ప్రభువు వైపునకు మరలే మార్గం అవలంబించవచ్చు.

40 అతి సమీపానికి వచ్చేసిన ఆ విపత్తును గురించి మేము మిమ్మల్ని భయపెట్టాము.[26] ఆ రోజున మనిషి, తన చేతులు ముందస్తుగా పంపించుకున్నదంతా చూసుకుంటాడు; తిరస్కారి, 'నా పాడుగాను, నేను మట్టినయి ఉంటే ఎంత బావుండేది'[27] అని ఆక్రందన చేస్తాడు. ع ٢

22. ప్రతిఫలంతోపాటు పుష్కలంగా బహుమానం ఇచ్చే ప్రస్తావనకు అర్థం ఏమిటంటే, తమ సదాచరణ కారణంగా వారు అర్హులయిన ప్రతిఫలం మటుకే వారికి ఇవ్వడం జరగదు, అదనంగా బహుమానం, చాలినంత బహుమానం కూడా ఇవ్వడం జరుగుతుండన్నమాట. దీనికి భిన్నంగా నరకవాసుల విషయంలో కేవలం, వారికి వారి చేష్టలకు పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుందని మటుకే చెప్పడం జరిగింది. అంటే వారి నేరాలకు తక్కువ శిక్షనో లేదా ఎక్కువ శిక్షనో విధించడం జరగదన్న మాట. ఈ విషయాన్ని దివ్యఖుర్ఆన్‌లో అనేక చోట్ల విశదంగా చెప్పడం జరిగింది. ఉదాహరణకు యూనుస్ : 26, 27; అన్నమ్ల్ : 89, 90; అల్ కసస్:84; సబా: 33-38; మూ'మిన్ : 40.

23. అంటే ప్రళయం తరువాత హష్ర్ మైదానంలో ఏర్పడే దైవ నదన వాతావరణంలోని భయమూ గాంభీర్యాలూ ఎలా ఉంటాయంటే, దైవం సమక్షంలో తమకు తాముగా నోరు మెదిపే సాహసం భువి వాసులలోనూ దివి వాసులలోనూ ఎవ్వరూ చెయ్యలేరు, న్యాయస్థాన కార్యాల్లో జోక్యం చేసుకునే సాహసం కూడా చెయ్యలేరు.

24. వ్యాఖ్యాతలు అనేక మంది 'ఆత్మ' అంటే ఉద్దేశ్యం జిబ్రీల్ (అలైహిస్సలామ్) అని అంటారు. అయనకు దైవ సన్నిధిలో గల ప్రత్యేక ఉన్నత స్థానం కారణంగా దైవదూతలందరిలోనూ ప్రత్యేకంగా అయన ప్రస్తావన జరిగింది. (వివరాలకు ఖుర్ఆన్ అవగాహనం, సం. 9, మఆరిజ్ : పాదసూచి-3)

25. పలకడం అంటే సిఫారసు చెయ్యడం అని అర్థం. అది రెండు షరతుల ఆధారంగానే సాధ్యం. ఒకటి, ఏ వ్యక్తికి, ఏ పాపిని గురించి సిఫారసు చేసే అనుమతి దైవం వద్ద నుండి లభిస్తుందో ఆ వ్యక్తి మాత్రమే ఆ పాపి విషయంలో మటుకే సిఫారసు చెయ్యగలడు. రెండు, సిఫారసు చేసే వ్యక్తి సముచితమయిన, సవ్యమయిన మాట పలకాలి. అనుచితమయిన సిఫారసు చెయ్యరాదు. ఎవరి విషయంలో సిఫారసు చేస్తున్నాడో అతను ప్రపంచంలో కనీసం సత్యవచనాన్ని అంగీకరించిన వ్యక్తి అయి ఉండాలి. అంటే అతను కేవలం పాపి తప్ప తిరస్కారి కారాదు. (వివరాలకు ఖుర్ఆన్ అవగాహనం, సం. 1, అల్ బకర: పాదసూచి-281; సం. 3, యూనుస్ : పాదసూచి-5; హూద్: పాదసూచి-106; సం. 4, మర్యం: పాదసూచి-52; తాహా: పాదసూచికలు-85, 86; అల్ అన్బియా : పాదసూచి-27; సం. 6, సబా: పాదసూచికలు-40, 41; సం. 7, అల్ మూ'మిన్: పాదసూచి-32; అజ్ జుఖ్రుఫ్ : పాదసూచి 68; సం. 8, అన్ నజ్మ్ : పాదసూచి-21; సం. 9, అల్ ముద్దస్సిర్ : పాద సూచి-36)

26. స్థూలంగా చూస్తే ఒక ఊహ కలగవచ్చు: ఎవరినుద్దేశించి

ఈ మాట పలకడం జరిగిందో వారు చనిపోయి ఇప్పుడు 1400 ఏళ్ళు గడిచాయి. ప్రళయం ఎప్పుడు, ఎన్ని వందల, ఎన్ని వేల, ఎన్ని లక్షల సంవత్సరాల తరువాత వస్తుందోనని ఇప్పటికీ చెప్పలేము. అలాంటప్పుడు, ఇక్కడ భయపెట్టే ఆ శిక్ష దగ్గర పడిందన్న మాట ఏ భావంలో చెబుతున్నట్లు? సూరా ప్రారంభంలో 'త్వరలోనే వారికి తెలిసిపోతుంద'ని ఎలా చెప్పినట్లు? దీనికి సమాధానం ఇది : మనిషికి కాల స్మరణ అతను ప్రపంచంలో దేశ కాల పరిధుల్లో శారీరక జీవితం గడుపుతున్నంత వరకే ఉంటుంది. మృత్యువు తరువాత కేవలం ఆత్మ మటుకే మిగిలి ఉన్న స్థితిలో, కాల స్మరణ ఏ మాత్రముండదు. అందువల్ల ప్రళయ దినాన మనిషి తిరిగి బ్రతికి లేచినప్పుడు, తనను ఇప్పుడిప్పుడే నిద్ర నుండి లేపినట్లు అతనికి అనిపిస్తుంది. అతనికి, తాను వేల లక్షల సంవత్సరాల తరువాత తిరిగి బ్రతికి లేచానన్న స్మరణ ఏ మాత్రం ఉండదు. (వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం, సం. 4, అన్ నమ్ల్ :పాదసూచి-26; బనీ ఇస్రాయీల్ : పాదసూచి 56; తాహా : పాదసూచి-80; సం. 7, యాసీన్ : పాదసూచి 48)

27. అంటే 'ప్రపంచంలో పుట్టకుండానే ఉంటే, లేదా చచ్చి మట్టిలో కలసిపోయిన తరువాత తిరిగి బ్రతికి లేచే ప్రసక్తే లేకపోయి ఉంటే ఎంత బావుండేది' అని అర్థం.

ప్రవేశిక

79. అన్ నాజిఆత్

పేరు : ప్రారంభ పదం وَالنّٰزِعٰتِ **వన్నాజిఆత్** నుండి గ్రహించినది.

అవతరణ కాలం : హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ ఉల్లేఖనం ప్రకారం ఈ సూరా, **సబ సూరా** عَمَّ يَتَسَآءَلُوْنَ తరువాత అవతరించింది. దీని విషయక్రమం ద్వారా కూడా ఇది ప్రారంభ కాలంలో అవతరించిన సూరాల్లోనిదే అని అర్థమవుతోంది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : దీని ప్రధాన విషయం ప్రళయం, మరణానంతర జీవితాల ధృవీకరణ. దానితోపాటు దైవప్రవక్తను కాదని తిరస్కరించడం వల్ల కలిగే పర్యవసాన మేమిటో చెప్పి హెచ్చరించడం కూడా.

ప్రసంగ ప్రారంభంలో మరణ సమయాన ప్రాణం తీసే, దైవాదేశాలను జాగు చెయ్యకుండా అమలుపరిచే, దైవాజ్ఞానుసారం విశ్వ వ్యవస్థనంతటినీ నడిపే దైవదూతల సాక్షిగా ప్రళయం తప్పకుండా సంభవిస్తుందని, మరణానంతరం మరో జీవితం వచ్చి తీరుతుందని గట్టి నమ్మకం కలిగించడం జరిగింది. ఏ దైవదూతల చేత నేడు ప్రాణాలు తీయించడం జరుగుతుందో వారిచేత మళ్ళీ ప్రాణాలు పోయించడమూ సాధ్యమే. నేడు దైవాదేశాలను జాగు చెయ్యకుండా పాలిస్తూ, విశ్వవ్యవస్థను నడుపుతున్న ఆ దైవ దూతలే రేపు దైవం ఆజ్ఞానుసారమే ఈ విశ్వ వ్యవస్థను ఛిన్నాభిన్నం చెయ్యగలరు. ఓ రోజున మరో వ్యవస్థను స్థాపించనూ గలరు.

ఆ తరువాత జనులకు ఇలా బోధించడం జరిగింది : మీరు ఎంతమాత్రం సాధ్యం కాదని భావిస్తున్న ఈ పని పరమ ప్రభువుకు ఏ మాత్రం కష్టమయిన పనికాదు. దానికి పెద్ద ఏర్పాట్లు కూడా అవసరం లేదు. ఒక్క కుదుపే ఈ విశ్వ వ్యవస్థను అతలాకుతలం చేసివేస్తుంది. మరో కుదుపు చాలు, అకస్మాత్తుగా మరో ప్రపంచంలో మిమ్మల్ని మీరు సజీవంగా చూసుకోవడానికి. దీన్ని నిరాకరించిన వారే ఆ సమయంలో భయం వల్ల వణుకుతుంటారు. తాము అసాధ్యమని భావించినదంతా తమ కళ్ళ ముందే సంభవిస్తూ ఉంటే భయవిహ్వల నేత్రాలతో చూస్తూ ఉంటారు.

ఆ తరువాత మూసా (అలైహిస్సలామ్), ఫిర్‌ఔన్ల గాథ క్లుప్తంగా ప్రస్తావించడం జరిగింది. దైవ సందేశహరుణ్ణి తిరస్కరించే, అతని మార్గదర్శకత్వాన్ని, నాయకత్వాన్ని నిరాకరించే, కుయుక్తులతో అతన్ని ఓడించే ప్రయత్నాలు చేసి ఫిర్‌ఔన్ ఎటువంటి పర్యవసానాన్ని ఎదుర్కొన్నాడో తెలిపి జనుల్ని హెచ్చరించడం జరిగింది. దీని నుండి గుణపాఠం గ్రహించి తమ వైఖరిని మాను కోకపోతే అలాంటి పరిణామాన్నే వారూ చవిచూడవలసి ఉంటుందని ఆ హెచ్చరిక.

ఆ తరువాత 27వ ఆయత్ నుండి 33వ ఆయత్ వరకు పరలోకం, మరణానంతర జీవితాలకు సంబంధించిన ఆధారాలున్నాయి. ఈ సందర్భంలో తిరస్కారుల్ని ముందు ఇలా అడగటం జరిగింది : మిమ్మల్ని మళ్ళీ పుట్టించడం కఠినమయిన పనా లేదా ఊర్ధ్వ లోకాల్లో అసంఖ్యాకమయిన నక్షత్రాలు, గ్రహాలతో విస్తరించి ఉన్న ఈ సువిశాల విశ్వాన్ని సృష్టించడమా? ఈ సృష్టికార్యం కష్టం కాజాలని దైవానికి మిమ్మల్ని మరోసారి పుట్టించడం ఎందుకు సాధ్యం కాదు. కేవలం ఒక్క వాక్యంలో పరలోకం సంభవమే నసడానికి నోరు కట్టిపడవేసే ఎదురులేని ఈ తర్కాన్ని ముందుంచిన తరువాత భూమి, భూమిలో నివసించే మానవులు, జంతువుల జీవికకుగాను పొందుపరచిన వస్తుసామగ్రి వైపునకు దృష్టిని మళ్ళించడం జరిగింది. ఈ వస్తు సామగ్రిలోని ప్రతిదీ ఎంతో విజ్ఞతతో, ఒక లక్ష్య సాధనకు సృజించబడిందని అది స్వయంగానే సాక్ష్యం పలుకుతోంది. ఈ సూచన చేసి, మనిషి

ఆలోచించుకుని ఒక అభిప్రాయానికి వచ్చేలా ఒక ప్రశ్నను మనిషి ముందుంచడం జరిగింది. అత్యంత ఎవేచనతో కూడుకున్న ఈ వ్యవస్థలో మానవుని లాంటి సృష్టికి అధికారాలు, బాధ్యతలు, అప్పజెప్పి లెక్క అడగటం ఎవేకవంతమయిన ఎషయమా లేదా మనిషి భుఎలో అన్ని ఎధాల పనులూ చేసి, మరణించి మట్టిలో చిరకాలానికి సమసిపోవడం, అతన్ని లెక్కే అడగకపోవడం, తనకు ఇచ్చిన అధికారాలను ఎలా ఎనియోగించాడో, బాధ్యతల్ని ఎలా నెరవేర్చాడో ఎచారించకుండా వదలివేయడం ఎవేకవంతమయిన ఎధానమా? ఈ ప్రశ్నను కూలంకషంగా చర్చించడానికి బదులు 34 నుండి 41 వరకున్న వచనాల్లో, పరలోకం ఏర్పడినప్పుడు మనిషికి ఎదురయ్యే శాశ్వత, అనంత భవిష్యత్తుకు ఆధారాలేమిటో తెలుపడం జరిగింది. ప్రపంచంలో దాస్య పరిధిని ఉల్లంఘించి, దైవం పట్ల ధిక్కార వైఖరిని అవలంబించి, ప్రాపంచిక ప్రయోజనాలు, రుచులనే తన లక్ష్యాలుగా ఎంచుకున్నదెవరు? లేదా తన ప్రభు సమక్షంలో హాజరు కావలసి ఉంటుందని భయపడి మనసు కోరిన అధర్మ కాంక్షల పరిపూర్తిని మానుకున్నదెవరు అన్నవే ఆ ఆధారాలు.

పైన చర్చించకుండా వదలివేసిన ప్రశ్నకు సరయిన సమాధానం ఇందులోనే ఉంది. మొండిపట్టు, మంకు వైఖరిని వదలి నిజాయితీగా ఆలోచించే ప్రతి వ్యక్తికీ ఇది బోధపడే ఎషయమే. అధికారాలు బాధ్యతలు అప్పగించి మనిషిని ప్రపంచంలోకి పంపిన దాని హేతుబద్ధమయిన, తర్కబద్ధమయిన, ఏతిబద్ధమయిన పర్యవసానం ఇది. దీని రీత్యా పైన పేర్కొన్న ఆధారాల వెలుగులో అతన్ని ప్రశ్నించి లెక్క అడగటం, తదనుగుణంగా అతనికి బహుమానమివ్వడమో లేదా శిక్ష ఎధించడమో అవసరం.

చివరన మక్కా తిరస్కారులు, ఆ ప్రళయం వచ్చేదెప్పుడు అని వేసిన ప్రశ్నకు బదులు ఇవ్వడం జరిగింది. వారు మాటి మాటికీ ప్రవక్తను ఈ ప్రశ్న అడిగేవారు. సమాధానంగా ఇలా చెప్పడం జరిగింది. ఆ సమయం వచ్చే జ్ఞానం దైవానికి తప్ప మరెవరికీ లేదు; ప్రవక్త బాధ్యత ఆ సమయం తప్పక రానున్నదని హెచ్చరించడం మాత్రమే; ఎవరయినా సరే దాని రాకకు భయపడి తన వైఖరిని సరిదిద్దుకోవచ్చు లేదా నిర్భీతితో కళ్ళంలేని గుర్రంలా సాగిపోవచ్చు. ఆ సమయం ఆసన్నమయినప్పుడు ఈ ప్రపంచ జీవితమంటే పడి చచ్చేవారు, దీన్నే సర్వస్వం అని భావించేవారు, తాము ప్రపంచంలో కేవలం ఒక ఘడియ కాలం గడిపామని అనుకుంటారు. ఆ రోజున ఈ స్వల్పకాలిక జీవితం కొరకు ఏ ఎధంగా తమ చిరకాలపు భవిష్యత్తును పాడుచేసుకున్నారో వారికి బోధపడుతుంది.

ايَاتها ٤٦ (٧٩) سُوْرَةُ النّٰزِعٰتِ مَكِّيَّةٌ (٨١) رکوعاتها ٢

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالنّٰزِعٰتِ غَرْقًا ۝١ وَّالنّٰشِطٰتِ نَشْطًا ۝٢ وَّالسّٰبِحٰتِ سَبْحًا ۝٣

فَالسّٰبِقٰتِ سَبْقًا ۝٤ فَالْمُدَبِّرٰتِ اَمْرًا ۝٥ يَوْمَ تَرْجُفُ الرَّاجِفَةُ ۝٦

46 ఆయత్‌లు | 79. అన్ నాజిఆత్ | మక్కా అవతరణ | 2 రుకూలు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 9 ఒట్టు, మునిగి లాగే వారి మీద, నెమ్మదిగా తీసుకుపోయేవారి మీద, వేగంగా తేలియాడుతూ (విశ్వంలో) తిరిగేవారి మీద, (ఆజ్ఞాపాలనకై) పోటీపడే వారి మీద, ఇంకా (దైవాదేశాల కనుగుణంగా) వ్యవహారాలు నిర్వహిస్తున్న వారి మీద.[1] ఏ రోజుసయితే ప్రకంపనాల కుదుపు కదిలించివేస్తుందో,

1. ఇక్కడ అయిదు లక్షణాలు గల అస్తిత్వాల మీద ప్రమాణం చేసి చెప్పదలచిన మాట ఏమిటో విశదపరచలేదు కాని తరువాత ప్రస్తావించిన విషయ క్రమం ద్వారా ప్రళయం తప్పక వస్తుందని, మరణించిన మనుషులనందరినీ తిరిగి తప్పక బ్రతికించి లేపడం జరుగుతుందని ఈ ప్రమాణం చేసి మరీ చెప్పినట్టు రూఢీ అవుతోంది. ఈ అయిదు లక్షణాలు ఏ అస్తిత్వాలకు సంబంధించినవో కూడా తెలుపలేదు. కాని ప్రవక్త సహచరులు, తరువాతి అనుచరులు అనేకమంది, చాలా మంది వ్యాఖ్యాతలు ఆ లక్షణాలు దైవదూతలవని నుడివారు. హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్‌ఊద్, హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్, మస్రూక్, సయీద్ బిన్ జుబైర్, అబూ సాలెహ్, అబుజుహా, సుద్దీ ప్రభృతులు 'ముంచిగిలాగేవారు', 'నెమ్మదిగా తీసుకుపోయేవారు' అన్నదానికి మరణ సమయంలో మానవుని ప్రాణాన్ని అతని శరీరం లోతుల్లోకి దిగి నరసరం నుండి లాగి తీసే దైవదూతలని అర్థం చెప్పారు. 'వేగంగా తేలియాడుతూ తిరిగేవారు'ంటే, హజ్రత్ అలి, హజ్రత్ ఇబ్ను మస్‌ఊద్, ముజాహిద్, సయీద్ బిన్ జుబైర్, అబూ సాలెహ్ తదితరులు, దైవాదేశాల పాలన కొరకు గాలిలో తేలియాడుతున్నట్లు వేగంగా తిరుగాడే దైవదూతలని భావించారు. ఇదే అర్థాన్ని 'పోటీ పడేవారు' అన్నదానికి, హజ్రత్ అలి, ముజాహిద్, మస్రూక్, అబూ సాలెహ్, హసన్ బస్రి మున్నగువారు తెలిపారు. పోటీ పడటమంటే దైవాదేశ సంకేతం అందగానే దాన్ని నిర్వర్తించడానికి వారిలోని ప్రతి ఒక్కరూ వరుగులు తీస్తారని అర్థం. 'వ్యవహారాలను నిర్వహిస్తున్నవారు' అన్న దానికి కూడా దైవదూతలే అని అర్థం. హజ్రత్ అలి, ముజాహిద్, అతా, అబూ సాలెహ్, హసన్ బస్రి, కతాదా, రబీ'బిన్ అనస్, సుద్దీ ప్రభృతులు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మరోమాటలో చెప్పాలంటే వీరు విశ్వ సామ్రాజ్యంలోని కార్యకర్తలు. వీరి చేతుల మీదుగానే విశ్వ వ్యవహారాలన్నీ దైవాదేశాల కనుగుణంగా సాగుతున్నాయి. ఈ ఆయత్‌లకు ఈ అర్థాన్ని ప్రవక్త మహనీయులు (స) తెలిపినట్లు రూఢమయిన ఏ హదీసులో లేకపోయినప్పటికీ కొందరు అగ్రగణ్యులయిన ప్రవక్త సహచరులు, సహచరుల శిష్యులయిన కొందరు అనుచరులు ఈ భావాన్ని వివరించినప్పుడు ఈ జ్ఞానాన్ని వారు ప్రవక్త మహనీయుని ద్వారానే గ్రహించి ఉంటారని అనుకోవచ్చు.

పోతే, ప్రళయం సంభవించడాన్నీ, మరణానంతర జీవితాన్నీ తెలుపడానికి ఈ దైవదూతల మీద ప్రమాణం చేయవలసిన హేతువేమయి ఉంటుంది? అన్నదొక ప్రశ్న. వాస్తవానికి

تَتْبَعُهَا الرَّادِفَةُ ۝٧ قُلُوْبٌ يَّوْمَئِذٍ وَّاجِفَةٌ ۝٨ اَبْصَارُهَا خَاشِعَةٌ ۝٩
يَقُوْلُوْنَ ءَاِنَّا لَمَرْدُوْدُوْنَ فِى الْحَافِرَةِ ۝١٠ ءَاِذَا كُنَّا عِظَامًا نَّخِرَةً ۝١١ قَالُوْا
تِلْكَ اِذًا كَرَّةٌ خَاسِرَةٌ ۝١٢ فَاِنَّمَا هِىَ زَجْرَةٌ وَّاحِدَةٌ ۝١٣ فَاِذَا هُمْ بِالسَّاهِرَةِ ۝١٤

దాని వెనుకే మరో కుదుపు తాకుతుందో[2] ఆ రోజున కొన్ని గుండెలు భయంతో కంపిస్తుంటాయి,[3] వాళ్ళ చూపులు చెదిరిపోయి ఉంటాయి.

10 – 14 వీరంటున్నారు – "మమ్మల్ని నిజంగా మరలించి వెనక్కి తీసుకురావడం జరుగుతుందా? అదీ మేము నిస్సారమయి కృశించిన ఎముకలయిన తరువాతా?" అని. "ఇలా తిరిగి రావడమన్నది ఎంతో నష్టంలో పడవేస్తుంది!" అనీ అంటున్నారు.[4] నిజానికి జరిగేది కేవలం ఇంతే – ఒక గట్టి గద్దింపు; అకస్మాత్తుగా వీరు బహిరంగ మైదానంలోకి వచ్చి పడతారు.[5]

దైవదూతలు కూడా అగోచర శక్తులే. వీరిని ఉపయోగించి, వీరి సాక్ష్యంతో, వీరి ఆధారంగా రూఢీ వరచదలచిన విషయమూ అగోచరమయినదే. అలాంటప్పుడు ఒక అగోచర విషయానికి మరో అగోచర విషయాన్ని సాక్ష్యంగా నిలబెట్టడంలోగల ఉద్దేశ్యం ఏమిటి? మా దృష్టిలో దీనికి ఒక కారణం, నిజం దైవానికి ఎరుక, అరబ్బులు దైవదూతల ఉనికిని నిరాకరించకపోవడం. స్వయంగా వారే ఒప్పుకుంటారు, మరణ సమయంలో మనిషి ప్రాణాన్ని దైవదూతలే తీస్తారని. దైవదూతలు అత్యంత వేగంగా సంచరించగలరని కూడా వారు నమ్మేవారు. భూమి నుండి ఆకాశాల వరకు ఎక్కడికయినా క్షణాల్లో చేరగలరని, ఆదేశించిన వనిని క్షణం కూడా జాగు చెయ్యకుండా నిర్వర్తిస్తారని అనుకునేవారు. దైవదూతలు దైవాదేశానికి బద్ధులన్న విషయాన్నీ వారు అంగీకరించేవారు. దైవాజ్ఞ ప్రకారమే విశ్వ వ్యవస్థను నడుపుతున్నారని, వారికి ఎలాంటి స్వేచ్ఛా ప్రతిపత్తిగాని, తమ ఇష్టానుసారం చేసే అధికారంగానీ లేదని కూడా ఒప్పుకునేవారు. అజ్ఞానం చేత వారు దైవదూతల్ని దేవుని కుమార్తెలని భావించడమే కాక వారిని దైవాలుగా పూజించేవారు కూడా. కాని అసలు అధికారాలు వారి చేతుల్లో ఉన్నాయన్నది మటుకు వారి విశ్వాసం కాదు. అందువల్ల, ప్రళయం సంభవించడానికీ మరణానంతర జీవితానికీ పైన పేర్కొన్న వారి లక్షణాలను ఆధారంగా తీసుకోవ దానికి మూలం ఇది : ఏ దైవం ఆదేశానుసారం దైవదూతలు మీ ప్రాణాలు తీస్తారో, ఆయన ఆదేశానుసారమే వారు తిరిగి ప్రాణమూ పోయగలరు. ఏ దైవం ఆదేశాలకనుగుణంగా వారు విశ్వ వ్యవస్థను నడుపుతున్నారో ఆయన ఆజ్ఞానుసారమే, ఆజ్ఞ అయినప్పుడు ఈ విశ్వాన్ని చిన్నాభిన్నమూ చెయ్యగలరు, మరో ప్రపంచాన్ని నిర్మించనూగలరు. ఆయన ఆజ్ఞాపాలనలో వారు ఇసుమంతయినా అలసత్వంగాని, క్షణమయినా ఆలస్యంగాని చెయ్యజాలరు.

2. తొలి కుదుపు అంటే భూమిని, అందులోని ప్రతి వస్తువునూ సర్వనాశనం చేసే కుదుపు అన్నమాట. రెండవ కుదుపు అంటే దాని తరువాత మృతులందరూ బ్రతికి భూమి నుండి వెలుపలికి వచ్చే కుదుపు అన్నమాట. ఇదే పరిస్థితిని జుమర్ సూరాలో ఇలా వ్యక్తం చెయ్యడం జరిగింది : "శంఖం ఊదినప్పుడు భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ చచ్చిపడిపోతాయి – అల్లాహ్ (సజీవంగా ఉంచ) తలచినవి తప్ప. తిరిగి మరో శంఖం ఊదినప్పుడు అకస్మాత్తుగా వారంతా లేచి చూడటం మొదలెడతారు" (ఆయత్ : 68).

3. 'కొన్ని గుండెలు' అన్న పదాలు ప్రయోగించడానికి కారణం, దివ్యఖుర్‌ఆన్ ప్రకారం కేవలం తిరస్కారులు, పాపాత్ములు, ద్వంద్వ నీతిపరులనే ప్రళయదినాన భయాందోళనలు ఆవహిస్తాయి. సదాచారులయిన విశ్వాసులు ఆ భయాందోళన నుండి సురక్షితంగా ఉంటారు. అన్బియా సూరాలో వారిని గురించి ఇలా ప్రస్తావించడం జరిగింది:"ఆ అత్యంత అందోళనకరమయిన

هَلْ اَتٰىكَ حَدِيْثُ مُوْسٰى ۝ اِذْ نَادٰىهُ رَبُّهٗ بِالْوَادِ الْمُقَدَّسِ طُوًى ۝ اِذْهَبْ اِلٰى فِرْعَوْنَ اِنَّهٗ
طَغٰى ۝ فَقُلْ هَلْ لَّكَ اِلٰٓى اَنْ تَزَكّٰى ۝ وَاَهْدِيَكَ اِلٰى رَبِّكَ فَتَخْشٰى ۝ فَاَرٰىهُ الْاٰيَةَ الْكُبْرٰى ۝

15 - 20 నీకు[6] మూసా గాథ అందిందా? అప్పుడు అతని ప్రభువు అతన్ని పవిత్ర 'తువా' లోయ[7] లోకి పిలిచాడు. (ఇలా పురమాయించాడు) "ఫిర్‌ఔన్ వద్దకు వెళ్ళు. అతను ధిక్కరించి మితిమీరిపోయాడు, అతనికి చెప్పు, 'పరిశుద్ధుడవు అవడానికి నీవు సిద్ధమేనా? నీ ప్రభువు వైపునకు నేను నీకు మార్గం చూపుతాను – (ఆయన) భయం నీలో కలగటానికి."[8] తరువాత మూసా (ఫిర్‌ఔన్ వద్దకు వెళ్ళి) అతనికి పెద్ద నిదర్శనం[9] చూపాడు.

సమయం వారిని ఏ మాత్రం వ్యాకులపరచదు. దైవదూతలు ఎదురు వచ్చి వారిని తీసుకుపోతూ స్వాగతం పలుకుతారు – 'మీకు వాగ్దానం చేసిన దినం ఇదే' అని." (ఆయత్ : 103)

4. అవును, అలాగే జరుగుతుందని వారికి సమాధానంగా చెప్పినప్పుడు వారు వేళాకోళంగా ఇలా అనుకునేవారు – "అమ్మ బాబోయ్, నిజంగానే మనం మరణానంతరం మళ్ళీ బ్రతికి వచ్చినట్లయితే ఇక చచ్చినట్లే, ఆ తరువాత మన గతి అధోగతే!"

5. అంటే వారు ఇది జరిగేపని కాదని ఎగతాళి చేస్తున్నారు. వాస్తవానికి అల్లాహ్‌కు అదేమంత కష్టమయిన పని కాదు. దీన్ని సాధించడానికి విస్తృతమయిన ఏర్పాట్లు చెయ్యనవసరమూ లేదు. దీనికి కేవలం ఒక్కసారి గద్దించడమో, మందలించడమో చాలు, వెంటనే నీ ధూళి లేదా బూడిద ఎక్కడపడి ఉన్నా అన్ని వైపుల నుండి ఒక చోటికి చేరిపోతుంది. నీవు అకస్మాత్తుగా బ్రతికి నిలబడతావు. ఈ మరలడాన్ని నష్టదాయకమయిన మరలడం అని భావించి నీవు ఎంతగా దూరమవ్వాలని వారయ్యే ప్రయత్నం చేసినా అది జరిగే తీరుతుంది. నీవు తిరస్కరించినంత మాత్రాన లేదా పలాయనమయినంత మాత్రాన లేదా దాన్ని ఎగతాళి చేసినంత మాత్రాన అది ఆగదు.

6. మక్కా తిరస్కారులు ప్రళయాన్నీ, పరలోకాన్నీ ఒప్పుకోక పోవడం, దాన్ని అవహేళన చెయ్యడం ఏదో సిద్ధాంతాన్ని, తత్వాన్ని కాదనడం కాదు, అది నిజానికి దైవ సందేశహరుణ్ణి నిరాకరించడం. వారు చేసే కుట్రలు, కుతంత్రాలు, సాధారణ వ్యక్తికి సంబంధించినవి కావు, దైవ సందేశహరుని సందేశాన్ని వమ్ము చెయ్యడానికి ఉద్దేశించినవి. అందువల్ల పరలోక సంభవానికి సంబంధించిన మరిన్ని ఆధారాలు చూపే ముందు వారికి హజ్రత్ మూసా, ఫిర్‌ఔన్‌ల గాథను వినిపించడం జరుగుతోంది. తద్వారా వారు దైవదౌత్యంతో తలపడటం, సందేశహరుణ్ణి పంపిన దైవాన్ని ఎదిరించి తల బిరుసుతనం చూపడం వల్ల కలిగే పర్యవసానం ఏమిటో తెలుసుకుని జాగరూకులవ్వాలన్నది ఉద్దేశ్యం.

7. 'తువా' పవిత్ర లోయ అన్న దానికి సర్వసాధారణంగా వ్యాఖ్యాతలు 'తువా అన్న పేరుగల లోయ' అని అర్థం చెప్పారు. కాని ఇది కాక మరి రెండు అర్థాలు కూడా చెప్పారు. ఒకటి, 'రెండు సార్లు పవిత్రం చెయ్యబడ్డ లోయ' అన్నది. ఎందుకంటే హజ్రత్ మూసాను తొలిసారిగా అల్లాహ్ సంబోధించినప్పుడు తొలిసారి పవిత్రం చెయ్యబడ్డది. మహనీయ మూసా బనీ ఇస్రాయీల్‌ని ఈజిప్ట్ నుండి ఈ లోయలోకి తీసుకువచ్చినప్పుడు దానికి మరొకసారి పవిత్రత సిద్ధించింది. 'పవిత్ర లోయలో రాత్రివేళ.....' అనేది రెండవ అర్థం. అరబీ నుడికారం ప్రకారం, جَاءَ بَعْدُ طُوًى 'జాఅ బాద తువా' అంటే 'అతను నా పద్దకు కాస్త రాత్రి గడచిన తరువాత వచ్చాడు' అని అర్థం.

8. ఇక్కడ కొన్ని విషయాలు బాగా అర్థం చేసుకోవాలి:

(1) మహనీయ మూసా (అలైహిస్సలామ్)ను దైవప్రవక్తగా నియమిస్తున్నప్పుడు ఆయనకూ దైవానికీ మధ్య జరిగిన సంభాషణను దివ్యఖుర్‌ఆన్‌లో సందర్భానుసారంగా ఒక్కోచోట క్లుప్తంగాను మరోచోట వివరంగాను ప్రస్తావించడం జరిగింది. ఇక్కడ క్లుప్తంగా చెబితే సరిపోతుంది గనక ఆ సంభాషణ సారాంశాన్ని ప్రస్తావించడం జరిగింది. తాహా సూరా:9-48; షుఅరా: 10-17; నమ్ల్:7-12; కసస్:29-35లలో దాని వివరాలున్నాయి.

(2) ఇక్కడ ప్రస్తావించిన 'ఫిర్‌ఔన్ ధిక్కార' మంటే దైవదాస్య పరిధిని ఉల్లంఘించి, సృష్టికర్తనీ, సృష్టినీ రెంటినీ ఎదిరించి ధిక్కారం ప్రదర్శించడం అని భావం. దైవానికి ప్రతిగా అతను చూపిన ధిక్కారం అతను తన ప్రజల్ని సమీకరించి 'నేను మీ సర్వోన్నత ప్రభువును' అని ప్రకటించుకోవడం. సృష్టికి ఎదురుగా అతని ధిక్కార మేమిటంటే, అతను తన రాజ్యంలోని పౌరుల్ని విభిన్న వర్గాలుగా, మూకలుగా విభజించాడు. బలహీన వర్గాల పైన ఘోరమైన అత్యాచారాలు జరిపాడు, తన జాతినం తటినీ మూఢులుగా చేసి వారిని తన బానిసలుగా చేసుకున్నాడు. (ఉదాహరణకు చూడండి కసస్: 14; జుఖ్‌రుఫ్ :54)

(3) హజ్రత్ మూసాకు, "మీరిద్దరు (సోదరులు హజ్రత్ మూసా (అ), హజ్రత్ హారూన్ (అ) అతనితో మృదువుగా మాట్లాడండి. బహుశా అతను హితవును స్వీకరించ వచ్చు, దైవానికి భయపడవచ్చు" (తాహా : 44) అని బోధించడం జరిగింది. ఆ మృదుభాషకు సమూనా ఈ ఆయత్‌లలో కానవస్తుంది. తద్వారా దారి తప్పిన మనిషిని ప్రచారకుడు సన్మార్గం వైపునకు పిలిచేటప్పుడు ఎలాంటి విజ్ఞత కనబరచాలో బోధపడుతుంది. ఇతర దృష్టాంతాలు తాహా : 49-52; షుఅరా:23-28; కసస్: 37లలో కానవస్తాయి. దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ప్రచార విజ్ఞతను బోధించిన ఆయత్‌లలోని కొన్ని ఆయత్‌లు ఇవి.

(4) కొందరు భావించేలా, హజ్రత్ మూసాని కేవలం బనీ ఇస్రాయీల్ విడుదల కోసమే ఫిర్‌ఔన్ వద్దకు పంపలేదు. ఆయన ప్రభవించడానికి తొలి లక్ష్యం ఫిర్‌ఔన్‌కు, అతని జాతికి సన్మార్గాన్ని చూపడం. రెండవ లక్ష్యం, వారు ఒకవేళ సన్మార్గాన్ని స్వీకరించకపోతే బనీ ఇస్రాయీల్ (నిజానికి అదొక ముస్లిం జాతి)ని అతని బానిసత్వం నుండి విడుదల చేయించి ఈజిప్ట్‌నుండి తీసుకుపోవడం. ఈ విషయం ఈ ఆయత్‌లల్లోనూ వ్యక్తమవుతోంది. ఇందులో బనీ ఇస్రాయీల్ విడుదలకు సంబంధించిన ప్రస్తావనే లేదు. దీనికి భిన్నంగా ఫిర్‌ఔన్ సమక్షంలో సత్య సందేశాన్ని అందజేసే ఆజ్ఞ మాత్రమే హజ్రత్ మూసాకు ఇవ్వడం జరిగింది. దీనికి తోడుగా హజ్రత్ మూసా (అలైహిస్సలామ్) ఇస్లామ్ సందేశ ప్రచారం చేస్తూనే బనీ ఇస్రాయీల్ విడుదలను కోరిన సందర్భాల అధ్యయనం వల్లనూ ఈ విషయం రుజువవుతోంది. ఉదాహరణకు చూడండి, అల్ అరాఫ్: 104, 105; తాహా: 47-52; షుఅరా : 16-17; 23-28 (ఇంకా వివరాల కోసం ఖుర్‌ఆన్ అవగాహనం నం.3: యూనుస్ : పాదసూచిక - 74)

(5) ఇక్కడ تَزَكّٰى **'పరిశుద్ధతను గ్రహించు'** అన్న దానికి అర్థం, విశ్వాసాలు, నైతికత, ఆచరణల పరిశుద్ధతను గ్రహించడం అని. మరో మాటలో చెప్పాలంటే ఇస్లామ్‌ను స్వీకరించాలని భావం. ఇబ్ను జైద్ ప్రకారం, ఖుర్‌ఆన్‌లో تَزَكّٰى **తజక్కీ** అన్న పదం పచ్చిన చోటల్లా దాని ఉద్దేశ్యం ఇస్లాం స్వీకరించడమే. దృష్టాంతాలుగా ఆయన ఖుర్‌ఆన్‌లోని మూడు ఆయత్‌లను పేర్కొంటారు: وَذٰلِكَ جَزٰٓؤُا مَنْ تَزَكّٰى **'ఇది పరిశుద్ధతను గ్రహించిన (అంటే ఇస్లాం స్వీకరించిన) వాని ప్రతిఫలం.'** وَمَا يُدْرِيْكَ لَعَلَّهٗ يَزَّكّٰٓى **"బహుశా అతను పరిశుద్ధతను గ్రహి స్తాడో (ఇస్లాం స్వీకరిస్తాడో) ఏమో మీకేమెరుక?"** وَمَا عَلَيْكَ اَلَّا يَزَّكّٰى **"అతను పరిశుద్ధతను గ్రహించక (ఇస్లాం స్వీకరించక) పోతే అందులో నీ బాధ్యత ఏముందని?"** (ఇబ్ను జరీర్)

(6) "నీ ప్రభువు వైపునకు నేను నీకు మార్గం చూపుతాను- (ఆయన) భయం నీలో కలగడానికి" అన్న దానికి భావమేమిటంటే, నీవు నీ ప్రభువును గుర్తించినపుడు, నీవు ఆయన దాసుడవని, సర్వ స్వతంత్రుడవు కావని తెలుసుకున్నప్పుడు తప్పనిసరిగా నీ హృదయంలో ఆయన పట్ల భయం చోటు చేసుకుంటుంది. ప్రపంచంలో మనిషి వైఖరి సరయినదిగా రూపొందటానికి ఆధారభూతమయింది కేవలం ఒక్క దైవభీతి మాత్రమే. దైవ జ్ఞానం, ఆయన భీతి లేకుండా ఎలాంటి పరిశుద్ధత నయినా ఊహించడం అసాధ్యం.

9. 'పెద్ద నిదర్శనం' అంటే చేతికర్ర కొండచిలువ అయిపోవడం అన్నమాట. దీని ప్రస్తావన దివ్యఖుర్‌ఆన్‌లో పలుచోట్ల వచ్చింది.

فَكَذَّبَ وَعَصٰى ۝ ثُمَّ اَدْبَرَ يَسْعٰى ۝ فَحَشَرَ فَنَادٰى ۝ فَقَالَ اَنَا رَبُّكُمُ الْاَعْلٰى ۝
فَاَخَذَهُ اللّٰهُ نَكَالَ الْاٰخِرَةِ وَالْاُوْلٰى ۝ اِنَّ فِىْ ذٰلِكَ لَعِبْرَةً لِّمَنْ يَّخْشٰى ۝ ع ١

21 - 26 అయినా అతను తిరస్కరించాడు, అంగీకరించలేదు. తరువాత ఎత్తుగడలు వెయ్యడానికి మరలివెళ్ళాడు.[10] జనాన్ని పోగుచేసి ఇలా ఎలుగెత్తి చాటాడు, "నేనే మీ మహోన్నత ప్రభువును."[11] చివరికి అల్లాహ్ అతన్ని పరలోకంలోనూ ప్రపంచంలోనూ శిక్షించేందుకు పట్టుకున్నాడు. నిజానికి ఇందులో భయపడే[12] ప్రతి వ్యక్తికీ గొప్ప గుణపాఠముంది. (ع ١)

ప్రాణంలేని ఒక కర్ర అందరూ చూస్తూ ఉండగానే బహిరంగంగా కొండచిలువ అయిపోవడం, మంత్రగాళ్ళు దానికి ప్రతిగా కర్రలు త్రాళ్ళతో చేసి చూపిన కృత్రిమ కొండచిలువలు అన్నింటినీ అది మింగివెయ్యడం, దాన్ని హజ్రత్ మూసా చేతిలోకి తీసుకోగానే అది తిరిగి చేతి కర్ర అయిపోవడం – ఇంతకన్నా పెద్ద నిదర్శనం మరేది కాగలదు? హజ్రత్ మూసా (అ)ను పంపిన శక్తి విశ్వ ప్రభువు అల్లాహ్‌యే అనడానికి ఇది ప్రస్ఫుటమయిన సంకేతం.

10. దీని వివరాలు దివ్యఖుర్‌ఆన్‌లో ఇతర చోట్ల ఇలా ఉన్నాయి: అతను యావత్తు ఈజిప్ట్‌లోని ప్రవీణులయిన మంత్రగాళ్ళ సందరినీ పిలువనంపాడు. ఒక బహిరంగ సభలో ప్రజలందరి సమక్షంలో వారిచేత కర్రలనూ, త్రాళ్ళనూ, పాములుగా, కొండచిలువలుగా చేయించి చూపాడు. మూసా (అలైహిస్సలామ్) దైవప్రవక్త కాదు, కేవలం ఒక మాంత్రికుడు మాత్రమే అనీ, ఆయన చూపెడుతున్న కర్రను కొండ చిలువగా మార్చే అద్భుతాన్ని ఇతర మాంత్రికులు సయితం చూపెట్టగలరని తద్వారా రుజువు చెయ్యాలని ఫిర్‌ఔన్ ప్రయత్నించాడు. కాని అతని ఈ కుట్ర బెడిసికొట్టింది. చివరికి మంత్రగాళ్ళు ఓడిపోయి మూసా (అలైహిస్సలామ్) ప్రదర్శించింది మాయాజాలం కాదని దైవ ప్రేరితమయిన మహత్యమనీ అంగీకరించారు.

11. ఫిర్‌ఔన్ చేసే ఈ దావా ప్రస్తావన దివ్యఖుర్‌ఆన్‌లో పలుచోట్ల ఉంది. ఒక సందర్భంలో అతను మూసాతో, "ఒకవేళ నీవు నన్ను తప్ప మరెవరినయినా దైవంగా ప్రకటించినట్లయితే నేను నిన్ను కారాగారంలో పడవేస్తాను" (షుఅరా : 29) అని అన్నాడు. మరో సందర్భంలో అతను తన దర్బారులో ప్రజల్ని సంబోధించి, "జాతి నాయకులారా, నేను తప్ప మీకు మరో దేవుడు కూడా ఉన్నట్లు నేనెరుగను" (కసస్:38) అని పలికాడు. ఈ మాటలు చెప్పిన ఫిర్‌ఔన్ ఉద్దేశ్యం, తానే విశ్వ సృష్టికర్తననీ, తానే ప్రపంచాన్ని సృజించాడు అని ఎంత మాత్రం కాదు, కాజాలదు కూడా. అతను దేవుని ఉనికిని నిరాకరించినవాడని, తానే జగతికి ప్రభువునని వాదించేవాడని కూడా దాని అర్థం కాదు. తానే మత పరిభాషలో ప్రజలకు ఆరాధ్యుడనని ప్రకటించుకునే వాడని కూడా అర్థం కాదు. ఖుర్‌ఆన్‌లోనే, మతానికి సంబంధించినంత వరకు ఫిర్‌ఔన్ ఇతర దేవతల్ని పూజించేవాడనడానికి సాక్ష్యాధారాలున్నాయి. అతని ఆస్థానంలోని పెద్దలు ఒక సందర్భంలో అతన్ని సంబోధించి, "నీవు మూసాను, అతని జాతిని ఇట్టే వదలి పెడతావా – దేశంలో అల్లకల్లోలం సృష్టించడానికి, నిన్నూ నీ ఆరాధ్య దైవాల ఆరాధనను మానుకోవడానికి?" అని ప్రశ్నిస్తారు. (ఆరాఫ్ : 127) ఖుర్‌ఆన్ ఫిర్‌ఔన్ పలికిన ఈ మాటల్ని కూడా పేర్కొన్నది: "ఒకవేళ మూసా దైవం పంపినవాడే అయినట్లయితే అతనికి బంగారు కంకణాలు ఎందుకు అవతరించలేదు, లేదా అతనితో పాటు దైవదూతలు బంట్రోతులుగా ఎందుకు రాలేదు" (జుఖ్‌రుఫ్: 53). కనుక తేలిందేమిటంటే అతను వాస్తవంగా మత పరిభాషలో కాదు, రాజకీయ పరిభాషలో తన్ను తాను اَنَا رَبُّكُمُ الْاَعْلٰى దైవమని, సర్వోన్నత ప్రభువని ప్రకటించుకునేవాడు. అతని భావమేమిటంటే నేను సర్వసత్తాక స్వామిని, నా రాజ్యంలో నాకు తప్ప మరెవరికీ ఆజ్ఞల్ని ఇచ్చే, అధికారం చెలాయించే హక్కు లేదు. నాపైన ఆదేశాలు జారీ చేసే మరే ఉన్నత శక్తీలేదు. (వివరాలకు చూడండి ఖుర్‌ఆన్ అవగాహనం: సం.3, ఆరాఫ్ : పాదసూచి. 85; సం.4, తాహా: పాదసూచి-21; సం.5, షుఅరా: పాదసూచికలు 24-26; సం.6, కసస్ : పాదసూచికలు 52, 53; సం.7, జుఖ్‌రుఫ్ : పాదసూచి. 49)

ءَاَنْتُمْ اَشَدُّ خَلْقًا اَمِ السَّمَآءُ ؕ بَنٰىهَا ۝٢٧ رَفَعَ سَمْكَهَا فَسَوّٰىهَا ۝٢٨ وَاَغْطَشَ لَيْلَهَا وَاَخْرَجَ ضُحٰىهَا ۝٢٩
وَالْاَرْضَ بَعْدَ ذٰلِكَ دَحٰىهَا ۝٣٠ اَخْرَجَ مِنْهَا مَآءَهَا وَمَرْعٰىهَا ۝٣١ وَالْجِبَالَ اَرْسٰىهَا ۝٣٢ مَتَاعًا لَّكُمْ وَلِاَنْعَامِكُمْ ۝٣٣

27 - 33 మిమ్మల్ని[13] సృష్టించడం ఎక్కువ కఠినమయిన పనా లేదా ఆకాశాన్ని సృష్టించడమా?[14] అల్లాహ్ దాన్ని నిర్మించాడు, దాని కప్పును చాలా ఎత్తుగా లేపాడు, దాన్ని సంతులితంగా నిలబెట్టాడు. దాని రేయిని కప్పాడు, దాని పగటిని వెలికి తీశాడు.[15] ఆ తరువాత ఆయన నేలను పరిచాడు.[16] అందులో నుంచి దాని నీటినీ, మేతనూ వెలికి తీశాడు,[17] అందులో కొండల్ని పాతాడు, మీకున్నూ మీ పశువులకున్నూ జీవన భృతిగా.[18]

12. అంటే, దైవ సందేశహరుణ్ణి అసత్యపరచి తిరస్కరించడం వల్ల ఫిర్‌ఔన్ ఎదుర్కొన్న ఆ దుష్పరిణామానికి భయపడాలి అని అర్థం.

13. ఇక ప్రళయమూ, మరణానంతర జీవితమూ సాధ్యమేనని, ఇవి వివేచన, విజ్ఞతల హేతుబద్ధమయిన పరిణామాలేనని ఆధారాలు చూపబడుతున్నాయి.

14. 'సృష్టించడం' అంటే మానవుల పునఃసృష్టి అని భావం. ఆకాశం అంటే ఊర్ధ్వ లోకాలన్నీ అని భావం. ఊర్ధ్వ జగతిలోనే లెక్కలేనన్ని గ్రహాలు, నక్షత్రాలు, అగణ్యమయిన సౌర కుటుంబాలు, అసంఖ్యాకమయిన పాలవెల్లులు ఉన్నాయి. దీని భావమేమిటంటే, మరణం సంభవించిన తరువాత మళ్ళీ బ్రతికించడాన్ని మీరు అసాధ్య విషయంగా భావిస్తున్నారు, అందువల్లనే మాటిమాటికీ, మా ఎముకలు కూడా క్రుళ్ళి కృశించి పోయిన తరువాత, మా శరీరంలోని అణువణువూ చెల్లాచెదరయి పోయిన తరువాత మళ్ళీ వాటిని ఒకచోట చేర్చి ఆ శరీరంలో ప్రాణం పొయ్యడం ఎలా సంభవం అవుతుందని అడుగుతున్నారు. అయితే మీరెప్పుడయినా ఒక విషయాన్ని గురించి ఆలోచించారా? ఈ మహత్తర విశ్వాన్ని సృజించడం కఠినతరమయిన కార్యమా లేదా ఒకసారి పుట్టించిన మిమ్మల్ని మరోసారి అదే రూపంలో పుట్టించడం కష్టమా? అది కష్టతర మయిన పనే, కాని దైవానికి ఈ పని కష్టసాధ్యమెందుకవుతుంది?

మరణానంతర జీవితం విషయంలోనూ ఈ నిదర్శనాన్నే దివ్యఖుర్‌ఆన్‌లో అనేక సందర్భాలలో పేర్కొనడం జరిగింది. ఉదాహరణకు, యాసీన్ : 81లో, "ఆకాశాలను, భూమిని సృష్టించిన దైవానికి వీళ్ళ వంటి వారిని (మళ్ళీ) సృష్టించే సామర్థ్యం లేదా? ఎందుకు లేదు, ఆయనయితే మహాశక్తి సంపన్నుడయిన స్రష్ట, సృష్టిక్రియ ఆయనకు బాగా తెలుసు." మూ'మిన్: 57లో, "నిస్సందేహంగా ఆకాశాలను, భూమిని సృష్టించడం మానవుల్ని సృష్టించడం కన్నా గొప్ప కార్యం. కాని చాలా మంది గ్రహించ లేరు."

15. రేయింబవళ్ళను ఆకాశంతో జోడించడం జరిగింది. ఎందువల్లనంటే ఆకాశంలోని సూర్యుడు అస్తమిస్తేనే రాత్రి ఆవరిస్తుంది, ఆ సూర్యుడు ఉదయిస్తేనే వగలు ఏర్పడుతుంది. రాత్రి 'కప్పివేస్తుంది' అనే పద ప్రయోగంలో గల భావం, సూర్యాస్త మయం తరువాత భూమిపైన చీకటి దుప్పటిలా పరచుకోవడాన్ని సూచిస్తుంది.

16. 'ఆ తరువాత నేలను పరిచాడు' అన్న దానికి, ఆకాశాన్ని సృష్టించిన తరువాత దేవుడు భూమిని పుట్టించాడని అర్థం కాదు. అదో భావప్రకటనా విధానం. మనం కూడా ఒక విషయాన్ని ప్రస్తావించి, 'ఆ తరువాత గమనార్హమయిన విషయం ఏమిటంటే.....' అని చెబుతాము. దాని ఉద్దేశ్యం, ఆ రెండు ఘటనల మధ్య క్రమాన్ని తెలుపడం కాదు. మొదట అది జరిగింది. తరువాత ఇది జరిగింది అని కాదు. అసలు ఉద్దేశ్యం, ఒకదాని తరువాత మరొక దాని వైపునకు దృష్టి మళ్ళించడం. వాస్తవానికి ఆ రెండు విషయాలూ ఒకే సందర్భంలోనివి కావచ్చు. ఈ శైలికి దృష్టాంతాలు ఖుర్‌ఆన్‌లోనే అనేకమున్నాయి. 'కలమ్' సూరాలో عُتُلٍّۭ بَعْدَ ذٰلِكَ زَنِيمٍ 'దౌర్జన్యపరుడు, ఆ తరువాత దుష్ట స్వభావి' అని ఉంది. అతడు ముందు దౌర్జన్యపరుడయ్యాడు, ఆ తరువాత దుష్ట స్వభావిగా మారాడు అని దీని అర్థం కాదు. 'అతడు దౌర్జన్యపరుడు పైగా దుష్ట స్వభావి కూడా' అని భావం.

فَاِذَا جَآءَتِ الطَّآمَّةُ الْكُبْرٰى ﴿٣٤﴾ يَوْمَ يَتَذَكَّرُ الْاِنْسَانُ مَا سَعٰى ﴿٣٥﴾ وَبُرِّزَتِ الْجَحِيْمُ لِمَنْ يَّرٰى ﴿٣٦﴾

34 - 41 పిదప మహా వినాశం సంభవించినప్పుడు,[19] మానవుడు తాను చేసినదంతా జ్ఞాపకం చేసుకునే రోజున[20] చూసే ప్రతివాని ముందు నరకం ప్రత్యక్షమవుతుంది.

అలాగే 'బలద్' సూరాలో فَكُّ رَقَبَةٍ (ఫక్కు రకబ) 'బానిసల్ని విడుదల చెయ్యాలి' 'తరువాత విశ్వసించిన వాడవ్వాలి.' దీనికి కూడా భావం, ముందతను సదాచారాలు చెయ్యాలి తరువాత విశ్వసించాలని ఎంతమాత్రం కాదు. 'అతడు ఆ మంచి పనులు చెయ్యడంతోపాటు విశ్వసించిన వాడయి ఉండాలి' అని భావం. మరో విషయం కూడా ఇక్కడ అర్థం చేసుకోవడం అవసరం. ఖుర్‌ఆన్‌లో ఒక్కోచోట భూమి సృష్టిని ముందు పేర్కొని ఆకాశాల పుట్టుకను తరువాత పేర్కొనడం జరిగింది. ఉదాహరణకు బకరా : 29; మరోచోట ఆకాశం సృష్టిని ముందు ప్రస్తావించి భూమి పుట్టుకను తరువాత ప్రస్తావించడం జరిగింది. ఉదాహరణకు ప్రస్తుత ఆయత్‌లను చూడవచ్చు. నిజానికి ఇది వ్యతిరేకార్థం ఎంతమాత్రం కాదు. ఈ సందర్భాలన్నింటిలో, ముందు ఏది సృష్టించాడో, వెనక దేన్ని సృష్టించాడో తెలుపడం ముఖ్యోద్దేశ్యం కాదు. వాస్తవానికి సందర్భానుసారం, దేవుని సృష్టి సామర్థ్యపు పరిపూర్ణ నైపుణిని ప్రకటించవలసిన చోట ఆకాశాలను తొలుత ప్రస్తావించి భూమిని తరువాత ప్రస్తావించడం జరిగింది. మరో సందర్భంలో, మానవులకు భువిలో ప్రాప్తమయిన వరప్రసాదాలను గురించి గుర్తు చేసే అవసరం కలిగినప్పుడు భూమి ప్రస్తావనకు ఆకాశాల కన్నా ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. (వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం : సం.7, హా మీమ్ అస్ సజ్‌దహ్ పాదసూచికలు 13, 14)

17. 'మేత' అన్న దానికి భావం ఇక్కడ కేవలం పశువుల మేత అని కాదు. మానవులకు, జంతువులకూ ఉభయులకూ ఆహారంగా పనికి వచ్చే వృక్షరాసి అని అర్థం. رَتْع మేత, మేయడం అన్న పదాలు సర్వ సాధారణంగా పశువులు మేయడానికే ప్రయోగించినా కొన్ని చోట్ల మానవుల కొరకు కూడా ప్రయోగించడం కద్దు. ఉదాహరణకు యూసుఫ్ : 12లో హజ్రత్ యూసుఫ్ సోదరులు తమ పితృశ్రీతో اَرْسِلْهُ مَعَنَا غَدًا يَّرْتَعْ وَيَلْعَبْ **'మీరు యూసుఫ్‌ను రేపు మాతోపాటు పంపండి. అతడు ఏదో కాస్త తింటాడు, తిరుగుతాడు, ఉల్లాసంగా ఆటాడుకుంటాడు'** అని అంటారు. ఇక్కడ పిల్లవాని విషయంలో يَرْتَعْ తింటాడు అన్న పదం అడవిలో పండ్లు ఫలాలు కోసుకు తినడం అనే భావంలో ప్రయోగించడం జరిగింది.

18. ఈ ఆయత్‌లలో ప్రళయం, మరణానంతర జీవితాలకు రెండు విధాల ఆధారాలున్నాయి. ఒకటి, ఈ సువిశాల మహోన్నత విశ్వాన్ని అత్యంత విచిత్రమయిన సంతులనంతోను, ఈ భూమిని ఇన్నిన్ని రకాల వస్తు సామగ్రితోను సృష్టించిన దేవుని సృష్టి సామర్థ్యానికి అవి ఏ మాత్రం అసాధ్యమయినవి కావు. రెండు, ఈ విశ్వంలోను, భూమిలోను ప్రస్ఫుటంగా కానవస్తున్న దేవుని పరిణత వివేచనా నిదర్శనాలు, ఇక్కడ ఏ కార్యమూ ఉద్దేశ్య రహితంగా, లక్ష్యహీనంగా జరగటం లేదన్న ఆధారాన్ని చూపుతున్నాయి. ఊర్ధ్వలోకాల్లో విహరించే లెక్కలేనన్ని నక్షత్రాలు, గ్రహాలు, పాలపుంతల మధ్య నెలకొని ఉన్న సంతులనం, ఇదంతా ఆషామాషీగా ఏర్పడలేదని, ఓ నిర్దిష్ట పథకం దీని వెనుక పనిచేస్తోందని సాక్ష్యమిస్తోంది. ఇలా నియమానుసారం రేయింబవళ్ళు రాకపోకలు, భూమిని నివాసయోగ్యంగా చెయ్యడానికి వెనక అత్యంత విచేచనతో స్థాపించిన వ్యవస్థ ఉందని సాక్ష్యమిస్తున్నాయి. స్వయంగా ఈ భూమిపైనే 24 గంటల్లోనే రేయింబవళ్ళు తారుమారయ్యే భూభాగాలున్నాయి, ఎంతో నిడువయిన రాత్రిళ్ళు, మరెంతో దీర్ఘమయిన పగళ్లూ ఏర్పడే భూభాగాలూ ఉన్నాయి. భూ జనాభాలోని అత్యధిక భాగం మొదటి కోవకు చెందిన ప్రాంతాల్లో నివసిస్తోంది. రేయింబళ్ళు దీర్ఘమయిన కొద్దీ అక్కడ జీవితం కఠినతరమవుతూ పోతుంది. జనాభా పల్చబడుతూ ఉంటుంది. చివరికి ఆరు నెల్ల పగలు, ఆరు నెల్ల రేయి ఉండే ప్రాంతాలు ఏ మాత్రం నివాసయోగ్యంగా లేవు. ఈ రెండు విభిన్న సమూహాలను ఈ భూమిపైనే చూపి దైవం, రేయింబవళ్ళ రాకపోకల ఈ నియమబద్ధమయిన ఏర్పాటు ఏదో యాదృచ్ఛికంగా జరగలేదనడానికి, నిజానికి భూమిని నివాసయోగ్యంగా చేసేందుకు ఎంతో వివేచనతో, సరయిన

فَاَمَّا مَنْ طَغٰى ۙ وَاٰثَرَ الْحَيٰوةَ الدُّنْيَا ۙ فَاِنَّ الْجَحِيْمَ هِىَ الْمَاْوٰى ؕ وَاَمَّا مَنْ خَافَ مَقَامَ رَبِّهٖ
وَنَهَى النَّفْسَ عَنِ الْهَوٰى ۙ فَاِنَّ الْجَنَّةَ هِىَ الْمَاْوٰى ؕ يَسْـَٔلُوْنَكَ عَنِ السَّاعَةِ اَيَّانَ مُرْسٰىهَا ؕ

ధిక్కరించినవానికీ, ప్రాపంచిక జీవితానికే ప్రాధాన్యతనిచ్చినవానికీ సరకమే నివాసస్థలం. తన ప్రభువు సమక్షంలో నిలబడటం పట్ల భయపడినవానికీ, ఆంతర్యాన్ని దుష్టవాంఛలనుండి నిగ్రహించిన వానికీ నివాస స్థలం స్వర్గం.[21]

42 - 46 వీరు నిన్ను అడుగుతున్నారు, 'అయితే ఆ ఘడియ ఎప్పుడు వస్తుందీ?' అని.[22]

అంచనాల ప్రకారం దీనిని ఏర్పరచడం జరిగిందనడానికి సాక్ష్యాధారాలను ముందుంచాడు. అలాగే భూమిని నివాస యోగ్యంగా పరచడం, మనుషులకు, జంతువులకు త్రాగడానికీ, వచ్చిక మొలవడానికీ యోగ్యమయిన నీటిని సృజించడం, ఇందులో కొండల్ని పర్వతాలను నెలకొల్పడం, మనిషికి, సకల జీవరాశులకు జీవికనిచ్చే సమస్త వస్తువుల్ని సృష్టించడం– ఇవన్నీ యాదృచ్ఛిక సంఘటనలో, ఆటాడుకునేవాని లక్ష్యరహితమయిన పనులో కావు అనడానికి నుస్పష్టమయిన సంకేతాలు. వీటిలోని ప్రతి పనీ ఒక మహోన్నత, వివేక సంపన్నవిజ్ఞాన సరోవరమయిన శక్తి ఉత్తమ లక్ష్యసాధనకు చేసినదే. అలాంటప్పుడు వివేకవంతమయినదేది? పరలోకం సంభవించడమా లేదా సంభవించక పోవడమా? ఇది బుద్ధిగల ప్రతి వ్యక్తీ ఆలోచించ వలసిన విషయం. ఇదంతా చూస్తూ కూడా పరలోకం సంభవించదనే వ్యక్తి చెబుతున్నదేమిటి? ఇక్కడ జరిగే ప్రతి విషయం వివేచనాభరితమయిందీ, లక్ష్య విహితమయిందే కాని భూమి మీద మానవుణ్ణి బుద్ధిమంతునిగా, అధికారయుతునిగా పుట్టించడం మటుకు లక్ష్యరహితమూ, వివేచనా శూన్యమూ అని అంటున్నాడన్నమాట. ధరణిలో మనిషికి విస్తృత అధికారాలిచ్చి, మంచి పనులయినా చెడ్డ పనులయినా చేసే అవకాశాలనయితే కల్పించ వలసిందే కాని అతని కార్యకలాపాలను గురించి అతన్ని ఎన్నడూ అడగరాదన్న మాట. ఇంతకన్నా లక్ష్యశూన్యమయిన మాట, వివేకరహితమయిన మాట మరొకటి ఉందా?

19. అంటే ప్రళయం అన్నమాట. దానికి اَلطَّآمَّةُ الْكُبْرٰى **తామ్మతుల్ కుబ్రా** అనే పదాల ప్రయోగం జరిగింది. **తామ్మ** అంటేనే అన్నిటా వ్యాపించే పెద్ద ప్రమాదం అని అర్థం. పైగా దానికి 'కుబ్రా' (మహా) అనే మాట కూడా జోడించటం జరిగింది. దాని తీవ్రతను, ప్రచండతను తెలుపడానికి కేవలం **తామ్మ** అన్న పదం చాలదని ఇది తెలియజేస్తోంది.

20. అంటే మనిషి, తనకు ఏ దినం గురించి ప్రపంచంలో సమాచారం అందిందో ఆ లెక్కలు చూసే దినం వచ్చిందని గ్రహించగానే కర్మపత్రం చేతుల్లోకి రాకముందే ప్రపంచంలో తానుచేసి వచ్చిన చేష్టలన్నీ ఒక్కొక్కటే అతనికి జ్ఞాపకం రావడం మొదలవుతాయి. కొందరికి ఇలాంటి అనుభవం ప్రపంచంలోనే కలుగుతుంది. మృత్యువు అతి చేరువలో కనిపించేటటువంటి ప్రమాదంలో అకస్మాత్తుగా మనిషి చిక్కుకున్నట్లయితే అతనికి తన జీవితమంతా ఒక ఫిల్ములా ఝుహా చక్షువులలో ఒక్కసారిగా సాక్షాత్కరిస్తుంది.

21. పరలోకంలో జరిగే అసలు తీర్పు ఏ విషయానికి సంబంధించిందో ఇక్కడ స్పష్టంగా తెలుపడం జరిగింది. ప్రపంచ జీవితంలో మనిషి అనుసరించే ఒక వైఖరేమో – దైవదాస్య పరిధుల్ని అతిక్రమించి దైవానికి ప్రతిగా ధిక్కారానికి ఒడిగట్టడం, ఇహలోకపు ప్రయోజనాలూ రుచులే తనకు అవసరమనీ – అవి ఏ విధంగా ప్రాప్తించినాసరే అని నిర్ణయించుకోవడం. మరో వైఖరి ఇక్కడ జీవితం గడుపుతూ మనిషి, తాను ఓ రోజున తన ప్రభువు సమక్షాన హాజరు కావలసి ఉందన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మెలగడం; ఇక్కడ తాను మనసుకు లొంగి ఏదన్నా అధర్మ ప్రయోజనం పొందినా లేదా ఏదయినా అక్రమ రుచులు ఆస్వాదించినా తన ప్రభువుకు ఏమని జవాబు చెప్పుకోగలను అన్న స్పృహతో మనసుకోరే దుష్ట కాంక్షల పరివూర్తికి పాల్పడకుండా ఉండడం. పరలోకంలో జరగబోయే తీర్పు, మనిషి ఈ రెండు వైఖరుల్లో ఏ వైఖరిని అవలంబించాడు అన్న విషయం ఆధారంగానే జరుగుతుంది. మొదటి వైఖరిని అవలంబించినట్లయితే

فِيْمَ اَنْتَ مِنْ ذِكْرٰىهَا ۝ اِلٰى رَبِّكَ مُنْتَهٰىهَا ۝ اِنَّمَآ اَنْتَ مُنْذِرُ
مَنْ يَّخْشٰىهَا ۝ كَاَنَّهُمْ يَوْمَ يَرَوْنَهَا لَمْ يَلْبَثُوْٓا اِلَّا عَشِيَّةً اَوْ ضُحٰىهَا ۝ ع ٢

కాని ఆ సమయం గురించి చెప్పడంతో నీకున్న సంబంధమేమిటీ? దాని అంతిమ జ్ఞానం అల్లాహ్‌కే చెందుతుంది. నీవు, దాని గురించి భయపడే వారిని, కేవలం హెచ్చరించే వాడివి మాత్రమే.[23] వీరు దాన్ని చూసిన రోజున (తాము ప్రపంచంలో లేదా మరణావస్థలో) కడజాము వరకో లేదా తాలిజాము వరకో గడపినట్లు భావిస్తారు.[24] ع 2

అతని శాశ్వత నివాసం నరకం. రెండవ వైఖరి నవలంబించి నట్లయితే అతని శాశ్వత నివాసం స్వర్గం.

22. మక్కా తిరస్కారులు ప్రవక్త మహనీయుడ్ణి (స) ఈ ప్రశ్న మాటిమాటికీ అడిగేవారు. దీని ఉద్దేశ్యం, ప్రళయం వచ్చే సమయం, తేదీ తెలుసుకోవడం కాదు, దానిని పరిహసించడం. (వివరాలకు చూడండి, ఖుర్‌ఆన్ అవగాహనం, సం.9, ముల్క్: పాదసూచి 35)

23. దీనికీ మేము ముల్క్ సూరా పాదసూచి 36లో వివరణ ఇచ్చాము. పోతే, 'నీవు దాని గురించి భయపడేవారిని, కేవలం హెచ్చరించేవాడివి మాత్రమే' అన్న దానికి అర్థం, భయపడని వారిని హెచ్చరించడం నీ బాధ్యత కాదు అని కాదు. ఉద్దేశ్య మేమిటంటే నీ హెచ్చరిక వల్ల ప్రయోజనం కేవలం ప్రళయదినం రాకను గురించి భయపడే వ్యక్తికి మాత్రమే కలుగుతుంది అని.

24. ఈ విషయం ఇంతకు పూర్వం ఖుర్‌ఆన్‌లో పలుచోట్ల వచ్చింది. మేము దానికి వివరణ కూడా ఇచ్చాము. చూడండి ఖుర్‌ఆన్ అవగాహనం : సం.3 యూనుస్: పాదసూచిక 53; సం.4 బనీ ఇస్రాయీల్ : పాదసూచి 56; తాహా: పాదసూచి 80; సం.5, అల్ మూ'మినూన్: పాదసూచి 101; సం.6, అర్ రూమ్: పాదసూచికలు 81, 82; సం.7, యాసీన్ : పాదసూచి 48; ఇంకా ఈ విషయం అహ్‌కాఫ్ సూరా 35వ ఆయత్‌లోనూ వచ్చింది. అంతకు ముందు అనేక చోట్ల వివరణ ఇవ్వడం చేత అహ్‌కాఫ్‌లో దానికి వివరణ వ్రాయలేదు.

ప్రవేశిక

80. అబస

పేరు: సూరాలోని తొలి మాట عَبَسَ 'అబస' నే ఈ సూరా పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం : ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతలు, హదీసు పండితులు ఈ సూరా అవతరణకు గల కారణాన్ని ఏకాభిప్రాయంతో ఈ విధంగా తెలిపారు : ఒకసారి దైవ సందేశహరుల (స) సన్నిధిలో మక్కా పుర అగ్రనాయకులు కొందరు కూర్చుని ఉన్నారు. వారిని ఇస్లామ్ స్వీకరించేందుకు ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నారు కారుణ్యమూర్తి (స). ఇది జరుగుతుండగా అంధులయిన ఇబ్ను ఉమ్మ్ మక్తూమ్ ప్రవక్త వద్దకు వచ్చారు. ఆయన ప్రవక్తను ఇస్లామ్ గురించి ఏదో అడగదలిచారు. ప్రవక్త మహనీయులకు ఆయన ఇలా మధ్యలో ఆటంకపరచడం నచ్చలేదు. ప్రవక్త (స), ఆయన పట్ల కాస్త నిర్లక్ష్యం చూపారు. అప్పుడు ఈ సూరా అవతరించింది. ఈ చారిత్రక సంఘటన వల్ల ఈ సూరా అవతరణ కాలాన్ని సునాయాసంగా నిర్ణయించవచ్చు.

(1) హజ్రత్ ఇబ్ను ఉమ్మ్ మక్తూమ్ తొల్దొలి కాలంలో ఇస్లాం స్వీకరించినవారన్నది రూఢీ అయిన విషయమే. హాఫిజ్ ఇబ్ను హజర్, హాఫిజ్ ఇబ్ను కసీర్ ఉభయులూ 'ఈయన మక్కాలో చాలా ముందుగానే ఇస్లామ్ స్వీకరించినవారు' అని వివరించారు.

(2) ఈ సంఘటనను ప్రస్తావించిన హదీసు ఉల్లేఖనాల్లో కొన్నింటి ప్రకారం ఆయన అప్పటికే ఇస్లామ్ స్వీకరించారనీ మరి కొన్నింటి ప్రకారం ఆయన ఇస్లామ్ వైపునకు మొగ్గారనీ, సత్యాన్వేషణ క్రమంలోనే ప్రవక్త మహనీయుని వద్దకు వచ్చారని తెలుస్తోంది. హజ్రత్ అయిషా ఉల్లేఖనంలో ఆయన వచ్చి يَارَسُولَ اللهِ أَرْشِدْنِي 'దైవప్రవక్తా నాకు రుజుమార్గం చూపండి' అని అడిగారని ఉంది. (తిర్మిజి - హాకిమ్, ఇబ్ను హిబ్బాన్, ఇబ్ను జరీర్, అబూయా'ల). హజ్రత్ అబ్దుల్లా ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనం ప్రకారం ఆయన వచ్చి ఓ ఖుర్‌ఆన్ ఆయత్‌కు భావం అడిగి ప్రవక్తతో ఇలా అన్నారు: يَارَسُولَ اللهِ عَلِّمْنِي مِمَّا عَلَّمَكَ اللهُ **'దైవప్రవక్తా మీకు దైవం బోధించిన ధర్మజ్ఞానాన్ని నాకూ బోధించండి'** (ఇబ్ను జరీర్, ఇబ్ను అబూహాతిమ్). ఆయన మహనీయ ముహమ్మద్‌ను దైవ సందేశహరుడిగా, ఖుర్‌ఆన్‌ని దైవగ్రంథంగా అంగీకరించారన్న విషయం పీటివల్ల ద్యోతకమవుతోంది. మరో వైపున ఇబ్ను జైద్ 3వ ఆయత్‌లోని لَعَلَّهُ يَزَّكَّىٰ **'అతను సంస్కరించుకుంటాడేమో'** అనే పదాలకు భావం لَعَلَّهُ يَتَطَهَّرُ **'బహుశా అతను ఇస్లాం స్వీకరిస్తాడేమో'** అని చెప్పారు (ఇబ్ను జరీర్). ఖుర్‌ఆన్‌లోని, 'నీకేం తెలుసు, బహుశా అతను సంస్కరించుకుంటాడేమో, లేదా ప్రబోధన పట్ల శ్రద్ధ చూపుతాడేమో, హితవు పలకడం అతనికి ప్రయోజనకరమవుతుందేమో!' అనే, 'స్వయంగా ఏ వద్దకు పరుగెత్తుకు వచ్చినవాడినీ, భయపడేవాడినీ, నిర్లక్ష్యం చేస్తావు' అనే వచనాల ద్వారా, ఆ సమయంలో ఉమ్మ్ మక్తూమ్‌లో సత్య పిపాస తీవ్రతరమయి, ప్రవక్త మహనీయుడే మార్గదర్శనానికి కేంద్రమని, తన పిపాస అక్కడే తీరుతుందని ఆశతో ప్రవక్త సన్నిధిలో హాజరయ్యారని తెలుస్తోంది. అతనికి బోధిస్తే ప్రయోజనం కలుగుతుందనే అంశం వల్ల ఆయన మానసిక స్థితి వ్యక్తమవుతోంది.

(3) ప్రవక్త మహనీయుని ఆ కూటమిలో అప్పుడు కూర్చున్న వారి పేర్లు ఎవిన్న ఉల్లేఖనాల్లో ఉన్నాయి. ఆ పట్టికలో ఉత్బా, షైబా, అబూ జహల్, ఉమయ్య బిన్ ఖలఫ్, ఉబై బిన్ ఖలఫ్ లాంటి అనాటి ప్రముఖ ఇస్లామ్

ఎరోధుల పేర్లున్నాయి. దీనివల్ల తెలిసేదేమిటంటే, ప్రవక్త మహనీయుని వద్దకు ఆ వ్యక్తుల రాకపోకలు ఇంకా కొనసాగుతున్న కాలంలో ఈ సంఘటన జరిగింది. సంఘర్షణ పెరిగి ఆయన వద్దకు వారి రాకపోకలు, సమావేశాలు అప్పటికింకా ఆగిపోలేదు. ఈ అంశాలన్నీ పరిశిలిస్తే ఈ సూరా మక్కా ప్రారంభ దశలో అవతరించిన సూరాల్లోనిదని రుజువు అవుతోంది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం: సూరా ప్రారంభమయిన తీరును స్థూలంగా చూస్తే అంధ వ్యక్తిని ఉపేక్షించడం, పుర ప్రముఖుల పట్ల శ్రద్ధ చూపడం కారణంగా మహనీయ ముహమ్మద్ (స) పైన అల్లాహ్ ఆగ్రహం చూపినట్లు తెలుస్తుంది. కాని మొత్తం మీద సూరా ఆసాంతం పరిశిలిస్తే వాస్తవానికి ఆ ఆగ్రహం కురైష్ తిరస్కారుల నాయకుల పైనేనని బోధపడుతోంది. వారు అహంభావం, మంకుతనం, సత్యం పట్ల ఉపేక్ష కారణంగా దైవ సందేశహరులు (స) చేసే సత్య ప్రచారాన్ని హీనంగా తిరస్కరిస్తున్నందువల్లనే వారిపై ఈ ఆగ్రహం. ఈ సందర్భాన్ని ఉపయోగించుకుని దైవ ప్రవక్తకు సత్యప్రచారంలో అనుసరించవలసిన సరయిన పద్ధతిని బోధించడంతోపాటు దౌత్యకార్య ప్రారంభ దశలో ఆయన అవలంబిస్తున్న పద్ధతిలో లోపాన్ని ఎత్తి చూపడం జరిగింది. ఆయన అంధవ్యక్తి పట్ల చూపిన ఉపేక్షకు కురైష్ నాయకుల పట్ల చూపిన శ్రద్ధకు కారణం, పెద్ద మనుషుల్ని గౌరవించడం, అంధ వ్యక్తిని అల్పునిగా భావించడం కాదు. ఆయన (దైవం మన్నించుగాక) ఇలాంటి కుసంస్కారి కావడం చేతనే అల్లాహ్ ఆయన్ని ఎలదీశాడన్నదీ వాస్తవం కాదు. వ్యవహారం ఏమిటంటే, ఒక సందేశదాత సందేశ ప్రచార కార్యాన్ని ప్రారంభించినప్పుడు సహజంగానే జాతిలోని ప్రభావశీలురయిన వ్యక్తులు తన సందేశాన్ని స్వీకరించాలని కోరుకుంటాడు. ఆ తరువాత సందేశ ప్రచారం సులువవుతుందన్నది అతని ఆశ. సామాన్య ప్రజలు, సమాజంలో పలుకుబడిలేనివారు, ఏకలాంగులు, బలహీనుల్లో సందేశం వ్యాప్తి చెందినా దాని వల్ల సందేశ వ్యాప్తి దృష్ట్యా పెద్ద వ్యత్యాసం సంభవించదు. దాదాపు ఇలాంటి వైఖరినే మహనీయ ముహమ్మద్ (స) ప్రారంభంలో అవలంబించారు. దానికి మూల ప్రేరణ చిత్తశుద్ధి, సందేశోన్నతి ఆకాంక్షలే తప్ప పెద్దల పట్ల గౌరవం, చిన్నల పట్ల అగౌరవ భావం ఎంత మాత్రం కాదు. అయితే అల్లాహ్ ఎవరంగా ఇలా బోధించాడు: ఇస్లామీయ సందేశానికి ఇది సరయిన పంథా కాదు. ఈ సందేశ ఏకైకత దృష్ట్యా సత్యాన్వేషి అయిన ప్రతి వ్యక్తికీ ఇందులో ప్రాముఖ్యముంది, అతను ఎంత బలహీనుడు, ప్రభావశూన్యుడు, అంగ ఏకలుడూ అయినప్పటికీ ఇలాంటి వ్యక్తికే ప్రాముఖ్యం. సత్యం పట్ల నిరాదరణ, ఉపేక్షాభావం చూపే ఏ వ్యక్తి అయినా ముఖ్యం కాడు. సంఘంలో అతను ఎంతటి పలుకుబడి ఉన్న వాడయినా ఎంత పెద్ద స్థానం గలవాడయినా అతనికి ప్రాముఖ్యం లేదు. అందువల్ల మీరు ఇస్లామ్ బోధనల్ని బహిరంగంగా ఎలుగెత్తి ఎనిపించండి, కాని ఎవరయితే సత్య స్వీకారానికి అనుకూలంగా ఉంటారో వారి పట్ల మీరు శ్రద్ధ చూపవలసి ఉంటుంది. పెద్దలమని ఎగ్రవిగుతూ తమకు మీ అవసరం ఉండదని, మీకే వారి అవసరముంటుందని భావించే పొగరుమోతులకు సందేశాన్ని ఎనిపించడం మీ సందేశ ఔన్నత్యాన్ని కించపరచడమవుతుంది.

ఇదీ సూరా ప్రారంభం నుండి 16వ ఆయత్ వరకు ఉన్న విషయం. ఆ తరువాత 17వ ఆయత్ నుండి దైవప్రవక్త సందేశాన్ని తిరస్కరిస్తున్న వారి మీదికి ఈ ఆగ్రహం నేరుగా మరలుతుంది. ఇందులో మొదట, వారు తమ సృష్టికర్త, అన్నదాత, ప్రభువుకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరి పట్ల అధిక్షేపించడం జరిగింది. చివరన తమ ఈ వైఖరికి వారు ప్రళయం నాడు ఎలాంటి భయానక పరిణామాన్ని ఎదుర్కోనున్నారో హెచ్చరించడం జరిగింది.

ايَاتها ٤٢ | سُوْرَةُ عَبَسَ مَكِّيَّةٌ (٨٠) (٢٤) | رکوعاتها ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

عَبَسَ وَتَوَلّٰٓى ۝١ اَنْ جَآءَهُ الْاَعْمٰى ۝٢ وَمَا يُدْرِيْكَ لَعَلَّهٗ يَزَّكّٰٓى ۝٣ اَوْ يَذَّكَّرُ فَتَنْفَعَهُ
الذِّكْرٰى ۝٤ اَمَّا مَنِ اسْتَغْنٰى ۝٥ فَاَنْتَ لَهٗ تَصَدّٰى ۝٦ وَمَا عَلَيْكَ اَلَّا يَزَّكّٰى ۝٧

42 ఆయత్‌లు | 80. అబస | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 16 ముఖం చిట్లించుకోవడం, అలక్ష్యం చెయ్యడం, కేవలం ఆ గుడ్డివాడు తన దగ్గరికి వచ్చి నందుకే.[1] నీకేం తెలుసు బహుశా అతను సంస్కరించుకుంటాడేమో, లేదా ప్రబోధన పట్ల శ్రద్ధ చూపుతాడేమో, హితవు పలకడం అతనికి ప్రయోజనకరమవుతుందేమో! అలక్ష్యం చేసే వాని పట్ల నీవు శ్రద్ధ చూపుతావు, నిజానికి అతను సంస్కరించుకోకపోతే ఆ బాధ్యత నీకేముందనీ?

1. ఈ తొలి వాక్యంలోని భావప్రకటనా విధానం వింతయిన స్ఫూర్తిని కలిగిస్తుంది. తరువాతి వాక్యాల్లో నేరుగా దైవ సందేశ హరులను సంబోధించడం వల్ల, అనహనం, ఉపేక్షా వైఖరి దైవప్రవక్త (స) చేతనే సంభవించాయన్న విషయం అర్థమవుతూ ఉన్నప్పటికీ మాటను ప్రారంభించిన తీరును చూస్తే ఈ చేష్ట ప్రవక్త చేత కాక మరెవరిచేతనో జరిగిందన్నట్లు అనిపిస్తుంది. ఈ శైలి ద్వారా అత్యంత సూక్ష్మంగా, ఈ పని తాను చెయ్యవలసి నటువంటిది కాదన్న విషయాన్ని దైవ సందేశహరుల (స)కు స్ఫురించేలా చెయ్యడం జరిగింది. ఇంకా మీ అత్యున్నత నైతిక స్వభావాన్ని ఎరిగిన వారెవరయినా దాన్ని చూసినట్లయితే ఈ వైఖరి నవలంబిస్తున్నది మీరు కారు మరెవరోనని అనుకునేవారు అని కూడా గుర్తు చెయ్యడం జరిగింది.

ఇక్కడ ప్రస్తావించిన అంధ వ్యక్తి మేము ప్రవేశికలో తెలిపినట్లు ప్రసిద్ధ సహచరులు హజ్రత్ ఇబ్నె ఉమ్మె మక్తూమ్ (ర). హాఫిజ్ ఇబ్ను అబ్దుల్ బర్ర్ తన రచన 'అల్ ఇస్తిఆబ్' లోను, హాఫిజ్ ఇబ్ను హజర్ తన గ్రంథం 'అల్ ఇసాబ'లోను ఈయన హజ్రత్ ఖదీజా అత్త కొడుకు అని, ఈయన తల్లి, హజ్రత్ ఖదీజా తండ్రి ఖువైలిద్, సోదరీ సోదరులని పేర్కొన్నారు. దైవ సందేశహరులతో ఈయన బంధుత్వం తెలిసిన తరువాత ప్రవక్త మహనీయులు(స) ఈయన్ని బీదవాడని కానీ అధముడని కానీ ఉపేక్షించి, పెద్ద మనుషుల పట్ల శ్రద్ధ చూపారన్న అనుమానానికి తావేలేదు. ఈయన ప్రవక్తకు వరుసకు బావ మరిది, గొప్ప ఇంటి వ్యక్తి. అయన ఆ వైఖరి నవలంబించడానికి అనామకుడేమీ కాదు. అసలు కారణం **اَعْمٰى** 'గ్రుడ్డివాడు' అన్న పదం ద్వారా బోధ పడుతోంది. ప్రవక్త ఉపేక్షకు కారణంగా దీన్ని స్వయంగా అల్లాహ్ పేర్కొన్నాడు. అప్పుడు ప్రవక్త భావించిందేమిటంటే తానిప్పుడు సన్మార్గానికి తీసుకురావాలని ప్రయత్నిస్తున్న వారిలో ఏ ఒక్కరు సన్మార్గాన్ని గ్రహించినా అది ఇస్లామ్ శక్తిమంతమవడానికి ఎంతో దోహదపడగలదు. దానికి భిన్నంగా ఇబ్ను మక్తూమ్ అంధ వ్యక్తి

وَأَمَّا مَنْ جَاءَكَ يَسْعَىٰ ۝٨ وَهُوَ يَخْشَىٰ ۝٩ فَأَنْتَ عَنْهُ تَلَهَّىٰ ۝١٠ كَلَّا إِنَّهَا تَذْكِرَةٌ ۝١١ فَمَنْ شَاءَ
ذَكَرَهُ ۝١٢ فِي صُحُفٍ مُكَرَّمَةٍ ۝١٣ مَرْفُوعَةٍ مُطَهَّرَةٍ ۝١٤ بِأَيْدِي سَفَرَةٍ ۝١٥ كِرَامٍ بَرَرَةٍ ۝١٦

స్వయంగా నీ వద్దకు పరుగెత్తుకు వచ్చేవాడిని, భయపడేవాడినీ నిర్లక్ష్యం చేస్తావు.[2] అలా కాదు,[3] ఇది ఒక ప్రబోధన.[4] ఇష్టమయిన వారు దీన్ని స్వీకరించవచ్చు. ఇది పత్రాలలో గ్రంథస్థమయి ఉంది–ఆ పత్రాలు ఆదరణీయమయినవి, మహోన్నతమయినవి, పరిశుద్ధమయినవి,[5] అవి గౌరవనీయులు, సద్వర్తనులయిన లేఖకుల[6] చేతుల్లో ఉంటాయి.[7]

ఈ నాయకుల్లో ఎవరయినా ముస్లిమయితే కలిగినంత ప్రయోజనం, ఈయన లోపం కారణంగా ముస్లిమయినా ఆ ప్రయోజనం కలగదు. అందువల్ల ఈయన ఈ సందర్భంలో వచ్చి జోక్యం కల్పించుకోవలసింది కాదు. ఈయన తెలుసుకోదలచిందే మయినా ఉంటే తరువాత ఎప్పుడయినా తెలుసుకుని ఉండవచ్చు.

2. దైవ సందేశహరులు ధర్మప్రచార విషయంలో ఆ సందర్భాన ఉపేక్షించిన అంశం ఇదే. దీన్ని బోధపరచడానికే అల్లాహ్ తొలుత, ఇబ్ను మక్తూమ్ పట్ల ఆయన వైఖరిని ఎత్తి చూపాడు. ఆ తరువాత సత్యసందేశ దాత దృష్టిలో ఏ అంశం ముఖ్యమయి ఉండాలో ఏది ముఖ్యం కారాదో కూడా ఆయనకు తెలిపాడు. స్థూలంగా చూసినా ఒక వ్యక్తి సత్యాన్వేషి అని అవగతమవుతోంది. తాను మిథ్యావాదాన్ని అనుసరించడం మూలంగా దైవాగ్రహానికి గురవుతానేమోనని అతను భయపడుతున్నాడు. అందువల్ల సన్మార్గ జ్ఞానాన్ని పొందడానికి తానే స్వయంగా వస్తున్నాడు. మరో వ్యక్తిలో సత్య పిపాస ఏ మాత్రమూ లేనట్టు అతని వైఖరి వల్లనే స్పష్టంగా వ్యక్తమవుతోంది. పైగా తనకు దాని అపేక్ష లేనట్టు, తనకు సన్మార్గం చూపే అవసరమే లేదన్నట్టు ప్రవర్తిస్తున్నాడు. ఈ రెండు రకాల మనుషుల్లో చూడవలసింది, ఎవరి వల్ల ధర్మ వ్యాప్తికి ప్రయోజనం కలుగుతుందో లేదా ఎవరి మూలాన ధర్మ పురోగతికి పెద్ద లాభం కలగదో అన్న అంశం కాదు. ఎవరు సన్మార్గాన్ని స్వీకరించి సంస్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాడో, ఎవరు ఈ అమూల్య సంపదకు విలువనివ్వనివాడో అన్నది.

మొదటి కోవకు చెందిన వ్యక్తి గుడ్డివాడయినా, కుంటివాడయినా, అవిటివాడయినా, వలుకుబడిలేని అభాగ్యుడయినా, అతను ధర్మపురోగతికి గొప్ప సేవ చేసే యోగ్యతలేనివాడుగా కనిపించినా ఎట్టి పరిస్థితిలోనూ సత్య సందేశ దాత దృష్టిలో అతనే విలువయిన వాడు. అతని పట్లనే శ్రద్ధ చూపాలి. ఈ ధర్మ సందేశంలోని అసలు ఉద్దేశ్యం దైవదాసులయిన మానవుల సంస్కరణ. ధర్మబోధ చేసినట్లయితే ఆ వ్యక్తి సంస్కరణను స్వీకరించేలా కనిపిస్తున్నాడు. రెండవ కోవకు చెందిన వ్యక్తి సమాజంలో ఎంతటి పలుకుబడి ఉన్నవాడయినప్పటికీ సందేశ దాత అతని వెంట పడవలసిన అవసరంలేదు. అతను సంస్కరించుకోదలచలేదని అతని వైఖరి వల్ల స్పష్టంగా వ్యక్తమవుతూనే ఉంది. అందువల్ల అతన్ని సంస్కరించే ప్రయత్నాల్లో కాల వ్యయం వ్యర్థం. అతను సంస్కరించు కోకపోతే అతనే నష్టపోతాడు. అది ధర్మసందేశ దాత బాధ్యత కాదు.

3. అంటే ఇలా ఎన్నటికీ చెయ్యకు. దైవాన్ని విస్మరించి, ప్రాపంచిక వైభవాన్ని చూసుకుని ఉబ్బిపొయ్యే జనులకు అనవసర ప్రాముఖ్యాన్ని ఇవ్వకు. ఇస్లామ్ బోధనలు, వైముఖ్యం చూపే వారికి పట్టుపట్టి అందజెయ్యవలసినవి కావు. ఈ పొగరుమోతులను ఇస్లామ్ వైపునకు మరల్చడానికి నీవు ప్రయత్నించే తీరును చూసి ఇందులో నీ స్వార్థం ఏదో ఉందనీ, వారు స్వీకరిస్తేనే నీ సందేశం వ్యాప్తి చెందుతుంది లేకపోతే నిష్ఫలమవుతుందనీ వారు అపోహకు లోనయ్యే విధంగా నీవు ప్రవర్తించరాదు. ఇది నీ స్థాయికి తగని విధానం. వీరు ఎంతగా సత్యం పట్ల, ధర్మంపట్ల నిరపేక్షకులుగా ప్రవర్తిస్తున్నారో సత్యం కూడా వారి పట్ల అంత గానే నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తుంది.

4. అంటే ఖుర్ఆన్.

5. అంటే సకల విధాల కలుషితాల నుండి పరిశుద్ధమయినవి. వీటిలో స్వచ్ఛమయిన సత్య ధర్మబోధనలున్నాయి. ఏ విధమయిన మిథ్యాభావాలు, దుష్ట ఆలోచనలు, సిద్ధాంతాలు వీటిలోకి దారి చేసుకోజాలవు, ప్రపంచంలోని ఇతర మత గ్రంథాలను ఏ మాలిన్యాలతో కలుషితం చేయడం జరిగిందో అవి చూచాయగానూ వీటికి సోకలేదు. మానవ కల్పనలకూ, పైశాచిక సంశయా

قُتِلَ الْاِنْسَانُ مَآ اَكْفَرَهٗ ﴿١٧﴾ مِنْ اَيِّ شَيْءٍ خَلَقَهٗ ﴿١٨﴾ مِنْ نُّطْفَةٍ ؕ خَلَقَهٗ
فَقَدَّرَهٗ ﴿١٩﴾ ثُمَّ السَّبِيْلَ يَسَّرَهٗ ﴿٢٠﴾ ثُمَّ اَمَاتَهٗ فَاَقْبَرَهٗ ﴿٢١﴾ ثُمَّ اِذَا شَآءَ اَنْشَرَهٗ ﴿٢٢﴾

17 - 21 [8]మనిషి[9] నాశనంగాను, ఎంతటి కఠోర సత్య తిరస్కారి![10] ఏ పదార్థంతో అల్లాహ్ ఇతన్ని సృష్టించాడు? ఒక్క వీర్య బిందువుతో.[11] అల్లాహ్ ఇతన్ని పుట్టించాడు, ఇతని భాగ్యాన్ని నిర్ణయించాడు,[12] తరువాత ఇతని జీవన మార్గాన్ని సుగమం చేశాడు,[13] తరువాత మృత్యువునిచ్చాడు, సమాధికి చేర్చాడు.[14]

22 - 32 తిరిగి తాను కోరినప్పుడు ఆయన మనిషిని మళ్ళీ లేపి నిలబెడతాడు.[15]

లకు, అన్నింటికీ ఇవి అతీతంగా, పరిశుద్ధంగా, భద్రంగా ఉన్నాయి.

6. అంటే దైవదూతలు; వారు ఖుర్‌ఆన్ పత్రాలను నేరుగా అల్లాహ్ ఆదేశానుసారం వ్రాస్తూ ఉన్నవారు. వాటిని భద్రపరుస్తున్నవారు. దైవసందేశహరునికి యథాతథంగా అందజేస్తూ ఉన్నవారు. వారిని గురించి రెండు పదాల ప్రయోగం జరిగింది. ఒకటి كِرَام 'కిరామ్' అంటే ఆదరణీయులు; రెండు بَارَر 'బార్ర్' అంటే సద్వర్తనులు. మొదటి పదానికి ఉద్దేశ్యం, వారు చాలా గౌరవ నీయులు, నమ్మి అప్పగించిన దానిలో అణుమాత్రమయినా ద్రోహం జరగటం వారిలాంటి అత్యున్నత శక్తుల వల్ల కానేరదు. రెండవ పదం ద్వారా చెప్పదలచుకున్నది, ఈ పత్రాలను వ్రాయడం, వాటిని భద్రపరచడం, ప్రవక్తకు చేరవెయ్యడం ఇత్యాదిగా అప్పగించిన బాధ్యతల్ని వారు నమ్మకంతో నెరవేరు స్తున్నారు అన్నది.

7. ఈ ఆయత్ వచ్చిన పూర్వోత్తర విషయపరంపరను పరిశీలిస్తే దివ్యఖుర్‌ఆన్‌ని ఈ విధంగా అభివర్ణించడం కేవలం దాని మహత్తును తెలుపడానికి మాత్రమే కాదు. దీని సందేశం పట్ల అసహ్యంతో వైముఖ్యం చూపుతున్న అహంభావులందరికీ అతి స్పష్టంగా హెచ్చరించడమే అసలు ఉద్దేశ్యం: ఈ గ్రంథం మీ సన్నిధిలో సమర్పించి తమరు దీనిని స్వీకరించి తమరి ఆదరణను అనుగ్రహించాలని వేడుకోవలసిన ఆవశ్యకత ఎంతమాత్రం లేదు. ఇది ఎంతో ఉన్నతమయింది, ఇలాంటి వాటికి అతీతమయింది. దీనికి మీ అవసరం లేదు; మీకే దీని అవసరం ఉంది. మీరు మీ మేలును కోరుకునేవారే అయితే మీ బుర్రల్లో కూర్చున్న పొగరు పిశాచాన్ని తొలిగించి బుద్ధిగా దీని సందేశానికి తల ఒగ్గండి. లేకపోతే, మీరెంతగా దాని పట్ల అలక్ష్య భావాన్ని ప్రదర్శిస్తారో అది అంతకన్నా ఎక్కువగానే మిమ్మల్ని ఉపేక్షిస్తుంది. మీరు దాన్ని అల్పంగా చూసినంత మాత్రాన దాని మహత్తు ఏ మాత్రం తరగదు. కాని మీ పెద్దరికపు పొగరుమోతుతనం మటుకు మట్టిపాలయ్యేలా చెయ్యడం జరుగుతుంది.

8. ఇక్కడి నుండి ఆగ్రహం నేరుగా, సత్యం పట్ల ఉపేక్షాభావాన్ని చూపుతున్న తిరస్కారుల వైపునకు మరలింది. ఇంతకు పూర్వం నూరా ప్రారంభం నుండి 16వ ఆయత్ వరకు ప్రవక్త మహనీయుల్ని (స) సంబోధిస్తూ తిరస్కారులపైన పరోక్షంగా ఆగ్రహించడం జరిగింది. అక్కడ మాట తీరు ఇలా ఉండింది: ప్రవక్తా, ఒక సత్యాన్వేషిని కాదని మీరు ఎవరి పట్ల శ్రద్ధ చూపు తున్నారు? వీరు సత్య సందేశం దృష్ట్యా ఎంతమాత్రం విలువలేని వారు. మీలాంటి మహనీయుడయిన ప్రవక్త నుండి దివ్యఖుర్‌ఆన్ లాంటి మహిమాన్విత గ్రంథాన్ని గ్రహించే యోగ్యత వీరికి ఎంత మాత్రం లేదు.

9. దివ్యఖుర్‌ఆన్‌లో ఇలాంటి సందర్భాలన్నింటా మానవుడు లేదా మనిషి అంటే మానవాళిలోని ఒక్కొక్క వ్యక్తి అని అర్థం కాదు. మనుషుల్లో ఎవరి అవలక్షణాలను ఖండించవలసి ఉంటుందో వారినే ఉద్దేశించి చెప్పడం జరుగుతుంది. 'మానవుడ'న్న పదం ఒక్కో సందర్భంలో, మానవాళిలోని చాలా మందిలో ఆ అవగుణాలు కనిపించడం వల్ల ప్రయోగించడం జరుగుతుంది. ఇంకో సందర్భంలో, కొందరిని ప్రత్యేకించి నిర్దిష్టంగా అధిక్షేపించి నట్లయితే వారిలో మంకుతనం చోటు చేసుకునే అవకాశం ఉన్నందువల్ల కూడా ప్రయోగించడం జరుగుతుంది. ఈ కారణాల వల్ల ఎవరినీ వేలు పెట్టి చూపకుండా హితోపదేశాన్ని సర్వ సామాన్యంగా ప్రకటించడమే మరింత ప్రభావవంతంగా ఉంటుంది. (వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం, సం.7,

హా మీమ్ అస్ సజ్‌దహ్ : పాదసూచి 65; అష్ షూరా: పాదసూచిక 75)

10. మరో భావం, అతన్ని తిరస్కారానికి పురికొలిపిందేమిటీ? అని కూడా కావచ్చు. మరో మాటలో చెప్పాలంటే, ఏ బలాన్ని చూసుకుని ఇతను తిరస్కరిస్తున్నాడు అని అర్థం. తిరస్కారం లేదా 'కుఫ్ర్' అనే మాటకు ఇక్కడ భావం, సత్యాన్ని తిరస్కరించడంతోపాటు తన మహోపకారి చేసిన మేళ్ళ పట్ల కృతఘ్నత అనీ, తన కర్త, పాలకుడు, స్వామి పట్ల తిరుగుబాటు వైఖరి అని కూడా వస్తుంది.

11. అంటే అతను మొదట తన వాస్తవికత ఏమిటో కాస్త గమనించాలి, తాను ఏ పదార్థం ద్వారా ఉనికిలోకి వచ్చాడు? ఎక్కడ పెరిగాడు? ప్రపంచంలోకి ఏ మార్గాన ప్రవేశించాడు? ఎలాంటి అశక్తతా స్థితిలో భూమి మీద అతని జీవితం ప్రారంభమయింది? తన ఈ మూల వాస్తవికతను విస్మరించి, సర్వం నేనే, నేను తప్ప మరేదీ లేదు అన్న అపోహకు ఎలా లోనయ్యాడు. తన సృష్టికర్తను ఎదిరించాలన్న దురూహ అతని మస్తిష్కంలోకి ఎలా దూరింది? (వివరాలకు చూడండి యాసీన్ : 77, 78)

12. అంటే ఇంకా అతను మాతృగర్భాన ఉన్నప్పుడే అతన్ని గురించి అన్ని నిర్ణయాలూ జరిగాయి. అతని లింగమేమిటీ? రంగు ఏది? ఎత్తు ఎంత? శరీర దారుఢ్యం ఏ మాత్రం ఉండాలి? అవయవాలు ఏ మేరకు సవ్యంగా సంపూర్ణంగా, ఎంత వరకు లోపభూయిష్ఠమయి ఉండాలి? అతని రూపురేఖలు, ధ్వని ఎలా ఉండాలి? శారీరక శక్తి ఎంత, మానసిక సామర్థ్యాలెన్ని? ఏ భూభాగంలో, ఏ కుటుంబంలో, ఎలాంటి పరిస్థితుల్లో, ఎలాంటి వాతావరణంలో పుట్టి, పెరిగి శిక్షణ పొంది ఎలా రూపొంది పైకి వస్తాడు?అతని వ్యక్తిత్వ నిర్మాణంలో అనువంశిక ప్రభావాలు, వాతావరణ ప్రభావాలు, స్వయంగా అతని స్వీయ ప్రభావం ఏది, ఏ మేరకు ఏర్పడుతుంది? అతను ఐహిక జీవితంలో ఏ పాత్రను నిర్వహిస్తాడు, ప్రపంచంలో పని చేసేందుకు ఎంత సమయం దొరుకుతుంది అన్న అంశాలన్నీ నిర్ణయమవుతాయి. ఈ నిర్ణయ బంధనాల నుండి అతను ఎంత మాత్రం కదలలేడు. వాటిలో ఏ మాత్రం మార్పూ చేర్పూ చెయ్యలేడు. అయితే అతని సాహసం ఎంత విచిత్రమయింది? ఏ ప్రభువు చేసిన అదృష్ట నిర్ణయాల సమక్షంలో అతను ఇంతగా అశక్తుడో ఆయననే ఎదిరించి తిరస్కరిస్తున్నాడే?!

13. అతను వినియోగించుకోవడానికి ప్రపంచంలో సకల సదుపాయాలూ, వనరులూ ఉన్నాయి. సృష్టికర్త అతని శారీరక, మానసిక శక్తులన్నింటినీ వినియోగించుకునేందుకుగాను భువిలో ఈ వస్తు సామగ్రిని సిద్ధపరచకపోతే, ఈ అవకాశాలన్నీ కల్పించి ఉండకపోతే ఈ శక్తులన్నీ వ్యర్థమయిపోయేవి. పైగా సృష్టికర్త అతనికి, మంచీ లేదా చెడు, కృతజ్ఞత లేదా కృతఘ్నత, ఆజ్ఞాపాలనం లేదా ఆజ్ఞోల్లంఘనం – వీటిలో దేన్నయినాసరే ఎన్నుకుని అవలంబించే అవకాశాన్ని ఇచ్చాడు. అతని ఎదుట రెండు మార్గాలు తెరచి ఉంచాడు; రెంటినీ సుగమం చేశాడు. అతను ఏ దారిలో వెళ్ళగోరితే ఆ దారిలో వెళ్ళవచ్చు.

14. అంటే తన పుట్టుక, తన అదృష్ట నిర్ణయాల విషయంలోనే కాదు తన మృత్యువు విషయంలోనూ అతను తన కర్త సమక్షంలో పూర్తిగా అశక్తుడు. తన ఇష్టంతో పుట్టనూలేదు తన ఇష్టంతో గిట్టనూలేదు, తన మరణాన్ని ఒక్క క్షణం కూడా దాటవెయ్యనూ లేదు. ఎప్పుడు, ఎక్కడ ఎలా మరణించాలని నిర్ణయమయి ఉందో అప్పుడే అక్కడే ఆ స్థితిలోనే అతను మరణించి తీరుతాడు. ఎలాంటి గోరీ అతనికి నిర్ణయమయి ఉందో అలాంటి గోరీయే అతనికి ప్రాప్తిస్తుంది – అది భూగర్భమయినా, సముద్రపు లోతయినా, అగ్ని గుండమయినా, లేదా క్రూర మృగం కడుపయినా అందులోకే అతను చేరవలసి ఉంటుంది. మనిషి మాత్రమే కాదు ప్రపంచం మొత్తం కలసి కూడా ఒక వ్యక్తి విషయంలో దైవం చేసిన ఈ నిర్ణయాన్ని మార్చజాలదు.

15. అంటే, సృష్టికర్త అతన్ని మరణం తరువాత మళ్ళీ బ్రతికించి లేపదలచినప్పుడు అతను లేవనని మొరాయించలేడు. పుట్టించినపుడు అతన్ని అడిగి పుట్టించలేదు. నీవు పుట్టదలిచావా లేదా అని సలహా అడగలేదు. ఒకవేళ అతను తిరస్కరించినా పుట్టి తీరేవాడే. అలాగే ఇప్పుడు మళ్ళీ జరిగే పుట్టుకలో కూడా అస్వతంత్రుడే. చనిపోయి తిరిగి లేవడానికయినా మానుకోవడానికయినా అతని ఇష్టాయిష్టాలతో ప్రమేయముండదు. సృష్టికర్త సమక్షంలో ఈ విషయంలోనూ అతను పూర్తిగా వివశుడే, తాను కోరినప్పుడు ఆయన ఎప్పుడయినా అతన్ని లేపి నిలబెడతాడు, అతను ఇష్టపడినా పడకపోయినా లేచి తీరవలసిందే.

كَلَّا لَمَّا يَقْضِ مَآ أَمَرَهُۥ ﴿٢٣﴾ فَلْيَنظُرِ ٱلْإِنسَٰنُ إِلَىٰ طَعَامِهِۦٓ ﴿٢٤﴾ أَنَّا صَبَبْنَا ٱلْمَآءَ صَبًّا ﴿٢٥﴾
ثُمَّ شَقَقْنَا ٱلْأَرْضَ شَقًّا ﴿٢٦﴾ فَأَنۢبَتْنَا فِيهَا حَبًّا ﴿٢٧﴾ وَعِنَبًا وَقَضْبًا ﴿٢٨﴾ وَزَيْتُونًا
وَنَخْلًا ﴿٢٩﴾ وَحَدَآئِقَ غُلْبًا ﴿٣٠﴾ وَفَٰكِهَةً وَأَبًّا ﴿٣١﴾ مَّتَٰعًا لَّكُمْ وَلِأَنْعَٰمِكُمْ ﴿٣٢﴾

కానేకాదు, ఇతను అల్లాహ్ తనకు ఆదేశించిన విధిని నిర్వర్తించలేదు.[16] మనిషి కాస్త తన ఆహారాన్ని గమనించాలి.[17] మేము నీళ్ళు బాగా పారించాము,[18] నేలను విచిత్రంగా చీల్చాము,[19] అందులో ధాన్యాలు, ద్రాక్ష, కూరగాయలు, జైతూన్, ఖర్జూరాలు, దట్టమయిన తోటలు, రకరకాల పండ్లు, మేతలు పండించాము – మీకూ, మీ పశువులకూ ఆహారంగా.[20]

16. 'ఆదేశం' అన్న దానికి దైవం, సహజ బోధన రూపంలో ప్రతి మానవునిలో పొందుపరచిన ఆదేశం అనీ, మనిషి ఉనికీ, భూమి మొదలు ఆకాశం పరకు విశ్వంలోని అణువణువూ నూచిస్తున్న ఆదేశం అనీ, సర్వకాలాల్లోనూ దైవం తన ప్రవక్తల ద్వారా, తన గ్రంథాల ద్వారా పంపి ఆయా కాలాల్లోని సజ్జన సంస్కర్తల ద్వారా వ్యాపింపజేసిన ఆదేశం అనీ అర్థం. (వివరాలకు ఖుర్ఆన్ అవగాహనం నం.9, అద్ దవ్రా పాదసూచి 5) ఈ సందర్భంలో ఈ విషయాన్ని ప్రస్తావించడంలో గల అంతరార్థం ఏమిటంటే, ఏ యదార్థాలనయితే పై ఆయత్‌లలో తెలుపడం జరిగిందో వాటి రీత్యా మనిషి విధిగా తన సృష్టికర్తకు విధేయుడయి మెలగవలసి ఉంటుంది. కాని మనిషి దానికి భిన్నంగా అవిధేయత మార్గాన్ని అవలంబించాడు. దానుదుగా సృష్టించబడి తన కర్తవ్యాన్ని నిర్వహించలేదు.

17. అంటే ఏ ఆహారాన్నయితే తాను అతి సామాన్యమయిందిగా భావిస్తున్నాడో దాన్ని గురించి కాస్త గమనించాలి. ఇది అసలు ఎలా ఉత్పన్నమవుతుంది, దైవం దానికి సాధనాలను సృజించక పోతే మనిషి స్వయంగా ఈ ఆహారాన్ని భూమి నుండి పుట్టించ గలిగే వాడా?

18. అంటే వర్షం అన్నమాట. సూర్యరశ్మి వల్ల అపరిమితమయిన పరిమాణంలో నీరు సముద్రాల నుండి ఆవిరిగా మారి పైకి వెళ్ళుతుంది. ఫలితంగా దట్టమయిన మేఘాలు ఏర్పడతాయి. గాలులు వాటిని మోసుకుని భూమిపైన విభిన్న భాగాల్లో విస్తరింప జేస్తాయి. ఆ తరువాత గగన తలంలోని చల్లదనం వల్ల ఆ ఆవిర్లు మళ్ళీ నీళ్ళ రూపు దాల్చి అన్ని ప్రాంతాల్లో లెక్క ప్రకారం కురుస్తాయి. ఆ నీరు నేరుగా భూమిపైనా కురుస్తుంది, భూ గర్భంలో బావులు, ఊటల రూపమూ దాలుస్తుంది. కాలువలు, వాగులు, మహానదులుగానూ ప్రవహిస్తుంది. వర్షాలపైన మంచు రూపంలో ఘనీభవించి, తిరిగి కరిగి, వర్షాకాలం కాని ఇతర రుతువుల్లో నయితం నదుల్లో ప్రవహిస్తుంది. ఈ ఏర్పాట్లన్నీ స్వయంగా మనిషి చేసుకున్నాడా? సృష్టికర్త అతని ఆహారం సరఫరా కొరకు ఈ ఏర్పాట్లు చేసి ఉండకపోతే మానవుడు భూమిపైన బ్రతకగలిగేవాడా?

19. 'నేలను చీల్చడం' అంటే, మనిషి భూమిలో నాటే విత్తనాలూ, లేదా గాలుల ద్వారా, పక్షుల ద్వారా లేదా మరే విధంగానయినా భూమిలోకి చేరిన విత్తనాలు, కాయల టెంకలు, మొలకెత్తి బయటికి వచ్చేలా భూమిని చీల్చడం అని అర్థం. మనిషి చేసేదల్లా నేలను త్రవ్వడం, నాగలి దున్నడం, దైవం సృష్టించిన విత్తనాలను అందులో నాటడం మటుకే. ఇంతకుమించి మనిషి ఏమీ చెయ్యలేదు. దీని తరువాత చేసేదంతా దైవమే. ఆయనే అసంఖ్యాక విధాల వృక్ష జాతి విత్తనాలను పుట్టించాడు. విత్తనాలు భూమిలోకి చేరి, చీలగా, ప్రతి విత్తనంలో నుంచి అదే జాతికి చెందిన వృక్షరాసి మొలకెత్తే లక్షణాన్నీ ఆయనే వాటిలో సృజించాడు. భూమి నీటితో కలసి, విత్తనాలను చీల్చి, ఏ చెట్టుకు కావలసిన ఆహారాన్ని దానికి అందించి, దాన్ని పెంపొందించే సామర్థ్యాన్నీ ఆయనే భూమిలో పుట్టించాడు. ఈ లక్షణాలతో విత్తనాన్నీ, ఈ శక్తి సామర్థ్యాలతో భూ ఉపరితలాన్నీ దైవం సృష్టించి ఉండకపోతే మానవుడు ఎలాంటి ఆహారాన్నయినా పొందగలిగేవాడా?

20. అంటే మీ కోసమే కాదు, మీకు మాంసం, క్రొవ్వు,

فَإِذَا جَاءَتِ الصَّاخَّةُ ﴿٣٣﴾ يَوْمَ يَفِرُّ الْمَرْءُ مِنْ أَخِيهِ ﴿٣٤﴾ وَأُمِّهِ وَأَبِيهِ ﴿٣٥﴾
وَصَاحِبَتِهِ وَبَنِيهِ ﴿٣٦﴾ لِكُلِّ امْرِئٍ مِّنْهُمْ يَوْمَئِذٍ شَأْنٌ يُغْنِيهِ ﴿٣٧﴾
وُجُوهٌ يَوْمَئِذٍ مُّسْفِرَةٌ ﴿٣٨﴾ ضَاحِكَةٌ مُّسْتَبْشِرَةٌ ﴿٣٩﴾ وَوُجُوهٌ يَوْمَئِذٍ
عَلَيْهَا غَبَرَةٌ ﴿٤٠﴾ تَرْهَقُهَا قَتَرَةٌ ﴿٤١﴾ أُولَٰئِكَ هُمُ الْكَفَرَةُ الْفَجَرَةُ ﴿٤٢﴾ ع ١

33 - 42 కడకు చెవులు దిమ్మెక్కిపోయే ఆ శబ్దం ఉవ్వెత్తున లేచినప్పుడు[21] – ఆ రోజున మనిషి తన సోదరుడు, తన తల్లి, తన తండ్రి, తన భార్య, తన సంతానానికి సయితం దూరంగా పరుగెడుతాడు.[22] వీరిలోని ప్రతి ఒక్కరికీ, ఆ రోజు ఆసన్నమయినప్పుడు, తన గురించి తప్ప మరెవరిని గురించిన స్పృహా ఉండదు.[23] కొన్ని ముఖాలు ఆ రోజున మెరుస్తూ ఉంటాయి, దరహాసాలతో, ఆనందోత్సాహాలతో కళకళ లాడుతుంటాయి. మరికొన్ని ముఖాలు ఆ రోజున దుమ్ము కొట్టుకుని ఉంటాయి, మసిబారి ఉంటాయి, వీరే తిరస్కారులు, మహాపాపులు. ع ١

పాలు, మీగడలాంటి అనేక ఆహార పదార్థాలను ఇచ్చే, మీ జీవనోపాధికి అగణ్యమయిన ఇతర సేవలూ అందజేసే పశువుల కోసం కూడా. ఇదంతా దేనికీ? మీరు ఈ వస్తు సామగ్రినంతా వినియోగించుకుని ప్రయోజనం పొంది, ఆ దైవం ఇచ్చిన దాని ఆధారంగానే జీవిస్తూ ఆయన్నే తిరస్కరించాలనా?

21. అంటే చివరి శంఖారావం అన్నమాట. ఆ ప్రళయ దుందుభి మ్రోగగానే మరణించిన మానవులంతా బ్రతికిలేస్తారు.

22. దీనిని పోలిన విషయమే మఆరిజ్: 10–14లోనూ వచ్చింది. పరుగెత్తడం అంటే తనకు ప్రపంచంలో అత్యంత ప్రేమపాత్రులయిన ఆత్మీయులు ఆపదలో చిక్కుకుపోవడం చూసి వారిని ఆదుకోవడానికి పరిగెత్తే బదులు తనను సహాయానికై పిలుస్తారేమోనని అతను వారి నుండి తప్పించుకు పారిపోతాడు అని అర్థం. మరొక అర్థం ఇదీ కావచ్చు: ప్రపంచంలో దైవభీతి లేకుండా, పరలోకాన్ని విస్మరించి, ఏ విధంగానయితే వీరు ఒకరి కొరకు మరొకరు పాపంలో పడ్డారో, ఒకరినొకరు దారి తప్పించారో, అదే విధంగా, దాని దుష్పరిణామాలు ముందుకు రావడం గమనించి వీరిలోని ప్రతి ఒక్కరు, వారు తమ మార్గ విహీనతకు, పాప కార్యాలకు తమపై బాధ్యత మోపుతారేమోనని ఒకరి నుండి మరొకరు దూరంగా పారిపోతారు. ఆనాడు సోదరునికి సోదరునితో, సంతానానికి తల్లిదండ్రులతో, తల్లిదండ్రులకు సంతానంతో, భర్తకు భార్యతో, భార్యకు భర్తతో ప్రమాద సంశయం కలుగుతుంది. ఈ దరిద్రులు ఇప్పుడు మాకు వ్యతిరేకంగా సాక్షులుగా మారనున్నారని ప్రతి ఒక్కరు భయ పడతారు.

23. హదీసుల్లో వివిన్న క్రమాల ద్వారా, ప్రమాణాల ద్వారా అందిన ఒక ఉల్లేఖనం కానవస్తుంది. అందులో ప్రవక్త మహా నీయులు(స): "ప్రళయ దినాన అందరూ ఒక్కపోగయినా ఆచ్ఛాదన లేకుండా నగ్నంగా లేపబడతారు" అని చెప్పినప్పుడు ఆయన సతీమణుల్లో ఒకరు (ఒక ఉల్లేఖనం ప్రకారం హఫ్సత్ ఆయిషా (ర), మరొకదాని ప్రకారం హఫ్సత్ సౌదా (ర), ఇంకొక దాని ప్రకారం ఒక మహిళ) కంగారుగా, 'దైవప్రవక్తా, ఆనాడు మా గోపనీయ అవయవాలు అందరి ముందు బయటపడ తాయా?' అని ప్రశ్నించారు. అప్పుడు దైవసందేశహరులు (స) ఈ ఆయత్‌నే పఠించి, "ఆ రోజున ఎవరికీ మరొకరి వైపు చూసే స్పృహ కూడా ఉండదు" అని పలికారు. (నసాయి, తిర్మిజి, ఇబ్ను అబీ హాతిమ్, ఇబ్ను జరీర్, తబ్రాని, ఇబ్ను మర్దూయ, బైహకీ, హాకిమ్)

ప్రవేశిక

81. అత్ తక్వీర్

పేరు: మొట్టమొదటి ఆయత్‌లోని పదం **ఉష్షిఅత్ కువ్విరత్** నుండి పరిగ్రహించినది. కువ్విరత్ అన్నది తక్వీర్‌కు భూత కాలక్రియ. అర్థం, చుట్టివెయ్యబడినది అని. తక్వీర్ అని పేరు పెట్టడంలో గల ఉద్దేశ్యం 'చుట్టడాన్ని' ప్రస్తావించిన సూరా కావడం.

అవతరణ కాలం: ఇందులోని ఏషయం, శైలిని బట్టి ఇది మక్కాపుణ్యపురిలో ప్రారంభ దశలో అవతరించిన సూరా అని స్పష్టంగా తెలుస్తోంది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : ఇందులో రెండు ప్రధానాంశాలున్నాయి. ఒకటి పరలోకం, రెండవది దైవదౌత్యం.

తొలి ఆరు ఆయత్‌లలో ప్రళయానికి తొలి దశను గురించి చర్చించడం జరిగింది. అప్పుడు సూర్యగోళం కాంతి ఏహీనమయిపోతుంది. నక్షత్రాలు చెల్లాచెదరయిపోతాయి. కొండలు భూమి నుండి వేరయి, ఎగిరి, ఎచ్చెస్తమయిపోతాయి. జనం తమ ప్రీతిపాత్రమయిన వాటి పట్ల కూడా స్పృహ కోల్పోతారు. ఆటవిక మృగాలు మతిచలించినట్లు ఒకేచోట గుమికూడుతాయి. సముద్రాలు రగులుకుంటాయి. ఆ తరువాతి ఏడు ఆయత్‌లలో రెండవ దశ ప్రస్తావన ఉంది. అప్పుడు ఆత్మలూ శరీరాల పునస్సమాగమం జరుగుతుంది. ఆచరణా పత్రాలు ఎప్పుతారు. వేరాల ఏచారణ జరుగుతుంది. ఆకాశంలోని తెరలు తొలిగిపోతాయి. స్వర్గం నరకం అన్నీ కళ్ల ముందు ప్రత్యక్షమవుతాయి. ఈ పరలోక వర్ణనను చూపి, అప్పుడు ప్రతి వ్యక్తి తాను వెంట తీసుకు వచ్చినదేమిటో తెలుసుకుంటాడని చెప్పి మనిషిని ఆలోచించుకునేలా చేయడం జరిగింది.

ఆ తరువాత దైవదౌత్యం చర్చకు వచ్చింది. మక్కావాసులకు ఇలా చెప్పడం జరిగింది : ముహమ్మద్ (స) మీ ముందుంచుతున్న ఏషయాలు ఏచ్చివాడి ఆలోచనలు కావు. లేదా షైతాన్ ప్రేరేపించిన భ్రమలు కావు. దైవం పంపిన ఒక ఆదరణీయుడూ, సమున్నతుడూ, ఏశ్వసనీయుడూ అయిన సందేశహరుని ద్వారా అందిన సందేశం. ఆయనను మహనీయ ముహమ్మద్ (స) ప్రమ్ముట మయిన ఆకాశపు అంచుల్లో, పగటి వెలుగులో, స్వయంగా తన కళ్లతో చూశారు. ఈ బోధనకు ఏముఖులయి, ఇంతకూ మీరు ఎక్కడికని వెడతారు?

ఆయాతుహా ٢٩ (٨١) سُوْرَةُ التَّكْوِيْرِ مَكِّيَّةٌ (٧) రుకూఆతుహా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

إِذَا الشَّمْسُ كُوِّرَتْ ۝١ وَإِذَا النُّجُومُ انكَدَرَتْ ۝٢ وَإِذَا الْجِبَالُ سُيِّرَتْ ۝٣ وَإِذَا الْعِشَارُ
عُطِّلَتْ ۝٤ وَإِذَا الْوُحُوشُ حُشِرَتْ ۝٥ وَإِذَا الْبِحَارُ سُجِّرَتْ ۝٦ وَإِذَا النُّفُوسُ زُوِّجَتْ ۝٧

29 ఆయత్‌లు | 81. అత్ తక్వీర్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 7 సూర్యుడు చుట్టివెయ్యబడినప్పుడు[1], నక్షత్రాలు విచ్ఛిన్నమయిపోయినప్పుడు,[2] పర్వతాలు విచలితమయినప్పుడు,[3] పది నెలల నూడి ఒంటెల్ని వాటి మానాన వదలివేసినప్పుడు,[4] క్రూరమృగా లన్నింటినీ ఒకేచోట మందగా చేర్చినప్పుడు,[5] సముద్రాలు మండినప్పుడు,[6] ఆత్మలు[7] (శరీరాలతో) ఏకమయినప్పుడు.[8]

1. సూర్యుడు కాంతి విహీనమయిపోతుందనడానికి ఇది అనుపమ ఉపమానం. అరబీ భాషలో తక్వీర్ అంటే చుట్టడం అని అర్థం. తలపాగ కట్టడాన్ని *تکویرالعمامہ* 'పాగ చుట్టడం' అనే పదాలు వాడుతారు. పాగ నిడివిగా ఉంటుంది, దాన్ని తలచుట్టూ చుడతారు. దీన్ని పురస్కరించుకునే సూర్యుణ్ణుండి వెలువడే కాంతి ప్రపంచమంతటా వ్యాపిస్తుంది గనక దాన్ని పాగతో పోల్చి, పరచి ఉన్న ఈ పాగను ప్రళయదినాన సూర్యుని చుట్టూ చుట్టివెయ్యడం జరుగుతుందని అంటే దాని కాంతి వ్యాపించడం ఆగిపోతుందని తెలుపడం జరిగింది.

2. అంటే వాటిని తమ తమ స్థానాన, తమ తమ కక్ష్యల్లో కట్టిపెట్టిన గురుత్వాకర్షణ బంధనాలు విడిపోతాయి. ఫలితంగా నక్షత్రాలు, గ్రహాలు విశ్వాంతరాళంలో ఛిన్నాభిన్నమయిపోతాయి. పైగా ఇక్కడ వాడిన *انکدار* 'ఇన్‌కిదార్' అన్న పదంలో చీకటి అన్న భావం కూడా ఇమిడి ఉండటం మూలాన అవి కేవలం చెల్లాచెదరయిపోవడమే కాక కాంతి విహీనం కూడా అయిపోతాయని తెలుస్తోంది.

3. మరో విధంగా చెప్పాలంటే, కొండలు బరువు కలిగి, స్థిరంగా నిలిచి ఉండటానికి మూల కారణమయిన భూమ్యాకర్షణ శక్తి కూడా అంతమయి పోతుందన్నమాట. కనుక అదే లేనప్పుడు కొండలన్నీ తమ స్థానాలను వదలి భారహీనమయి, మేఘాలు గాలిలో తేలియాడినట్లు, నేలపై తారాడతాయి.

4. ప్రళయం నాటి తీవ్రతను బోధపరచడానికి ఇది బాగా అతికే శైలి. నేటి బస్సులూ, ట్రక్కులూ ఉనికిలోకి రాక ముందు అరబ్బులకు, ఈనడానికి సిద్ధంగా ఉన్న ఒంటె కన్నా విలువయిన వస్తువు మరొకటిలేదు. ఆ స్థితిలో దాన్ని కాపాడుకుంటూ దాని బాగోగులు జాగ్రత్తగా చూసుకునేవారు. అది దారి తప్పిపోకుండా, ఎవరూ దాన్ని దారి మళ్ళించి దొంగలించకుండా, లేదా మరే విధంగానయినా అది నష్టపోకుండా జాగ్రత్తపడేవారు. ఇలాంటి ఒంటెల వట్ల జనం ఏమరుపాటుకు గురవడమంటే ఆ సంద ర్భంలో జనాలపై ఏదో కఠినమయిన విపత్తు దాపురించిం దన్నమాటే. అందుకే వారికి అత్యంత ప్రీతిపాత్రమయిన దాని రక్షణ కూడా ఆ సమయంలో స్పృహకు రాదు.

5. ప్రపంచంలో ఏవయినా విపత్కర పరిస్థితులు ఆసన్నమయి నప్పుడు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రకరకాల

وَإِذَا الْمَوْءُدَةُ سُئِلَتْ ۝٨ بِأَيِّ ذَنْۢبٍ قُتِلَتْ ۝٩ وَإِذَا الصُّحُفُ نُشِرَتْ ۝١٠ وَإِذَا السَّمَآءُ
كُشِطَتْ ۝١١ وَإِذَا الْجَحِيمُ سُعِّرَتْ ۝١٢ وَإِذَا الْجَنَّةُ أُزْلِفَتْ ۝١٣ عَلِمَتْ نَفْسٌ مَّآ أَحْضَرَتْ ۝١٤

8 – 14 సజీవంగా పూడ్చిన పాపను, తనను ఏ నేరానికి చంపినట్లని అడిగినప్పుడు,[9] ఆచరణ పత్రాలు తెరచినప్పుడు, ఆకాశపు తెర తొలగించినప్పుడు,[10] నరకాన్ని మండించినప్పుడు, స్వర్గాన్ని సమీపానికి తీసుకు వచ్చినప్పుడు,[11] అప్పుడు ప్రతి వ్యక్తికీ తెలిసి వస్తుంది, తాను ఏమి తీసుకువచ్చాడో.

జంతువులన్నీ పరుగుపరుగున వచ్చి ఒకేచోట గుమికూడుతాయి. ఆ సమయాన పాము కాటు వెయ్యదు, పెద్ద పులీ చంపదు.

6. మూలంలో سُجِّرَتْ సుజ్జిరత్ అన్న పద ప్రయోగం జరిగింది. ఇది తస్జీర్ అన్న పదానికి అకర్మక భూతకాల క్రియ. అరబీలో తస్జీర్ అంటే తన్నూరు లేదా రొట్టెలు కాచే పెద్ద కుంపటి (Baking Oven) లో మంట మండించడం. స్థూలంగా చూస్తే ప్రళయదినాన సముద్రాల్లో మంటలు మండటమన్న మాట కాస్త విచిత్రంగానే అనిపించవచ్చు. కాని నీటిని గురించిన వాస్తవం మన దృష్టిలో ఉన్నట్లయితే ఇది ఏ మాత్రం వింత అనిపించదు. ఇది పరమ ప్రభువు దైవం సృష్టిలోని మహాత్మ్యమే. ఆయన ఆక్సిజన్, హైడ్రోజన్ అనే రెండు వాయు పదార్థాలను సృజించాడు. ఆక్సిజన్ మంటలు మండించేదయితే హైడ్రోజన్ మండేది; ఈ రెంటినీ కలిపి ఆయన నీటిని ద్రవపదార్థంగా సృజించాడు. మరి నీరేమో మంటల్ని చల్లారుస్తుంది. ఆయన సృష్టి క్రియలో ఒక సంజ్ఞ అయితే చాలు నీటి మిశ్రమంలోని నిర్మాణం మారిపోతుంది. అప్పుడు రెండు వాయు పదార్థాలూ పరస్పరం వేరయి మండించడం, మండటం అనే తమ మౌలిక క్రియలో నిమగ్నమయి పోతాయి.

7. ఇక్కడి నుంచి ప్రళయానికి రెండవ దశ ప్రస్తావన ప్రారంభమవుతుంది.

8. మానవులు మరణానికి ముందు ప్రపంచంలో ఏ విధంగా ఆత్మ శరీరాలతోపాటు సజీవంగా ఉండేవారో అదే విధంగా సరికొత్తగా వారు ప్రతికింపబడతారు.

9. ఈ ఆయత్ భావ ప్రకటనా శైలిలో అత్యంత తీవ్రతరమయిన ఆగ్రహావేశ అభివ్యక్తి కానవస్తుంది. ఇంతకన్నా తీవ్రతరమయిన ఆగ్రహావేశ వ్యక్తీకరణను ఊహించలేము. తమ చిన్నారిని సజీవంగా పూడ్చిపెట్టే తల్లిదండ్రులు దైవం దృష్టిలో ఎంత ఏవగించుకోదగ్గ వారంటే, వారిని సంబోధించి, ఈ అమాయకురాలిని ఎందుకు హతమార్చారని అడగటం కూడా జరగదు. వారి నుండి దృష్టి మరల్చుకొని ఏ పాపమూ ఎరుగని ఆ పసిపాప వైపునకు మరలి, "పాపా, నిన్ను ఏ పాపం చేసినందుకు చంపారు?" అని అడగటం జరుగుతుంది. అప్పుడు ఆ పాప తన దీన గాథను వినిపిస్తుంది. దుర్మార్గులయిన తన తల్లిదండ్రులు తన పట్ల ఎలా దౌర్జన్యం జరిపారో, ఎలా సజీవంగా పూడ్చిపెట్టారో చెబుతుంది. ఇదికాక ఈ క్లుప్తమయిన ఆయత్‌లో రెండు చాలా పెద్ద విషయాలను సంక్షిప్తంగా ఇమడ్చడం జరిగింది. అవి మాటల అభివ్యక్తిని బట్టికాక సందర్భం ద్వారా వ్యక్తమవుతున్నాయి. ఒకటి, అరబ్బులు, తమ అజ్ఞానం తమని నైతిక పతనపు ఏ అగాధాల్లోకి తోసి వేసిందో గ్రహించేలా చెయ్యడం జరిగింది. వారు తమ సంతానాన్నే చేతులారా సజీవంగా సమాధి చేస్తున్నారు. అంతేకాక వారు ఆ మూఢత్వంలోనే పడి ఉంటామని పట్టువదుతున్నారు. రోగగ్రస్తమయిన తమ సమాజంలో మహనీయ ముహమ్మద్ (స) చేపట్టిన సంస్కరణను స్వీకరించడానికి సిద్ధంగా లేరు. రెండు, ఇందులో పరలోకం ఆవశ్యకతను విశదపరచే ఓ స్పష్టమయిన ఆధారం కూడా ఉంది. పసిపాపను బ్రతికుండగా పూడ్చి పెట్టిన ఘోరానికి ఎక్కడో ఒకచోట విచారణ అంటూ జరగాలి కదా. ఈ దౌర్జన్యానికి పాల్పడిన దుర్మార్గులను నిలదీసే సమయమంటూ ఒకటి రావాలి కదా. ఖననమయిపోయిన ఆ పాప మొరాలకించే వాడెవడూ ప్రపంచంలో లేకపొయ్యాడు. మూఢ సమాజం ఈ చర్యను పూర్తిగా న్యాయంగానే పరిగణించింది. తల్లిదండ్రులూ దానికి సిగ్గువడలేదు. కుటుంబంలోనూ వారిని అధిక్షేపించేవారు లేకపొయ్యారు. సమాజంలో పట్టించుకునేవాడే లేడు. అలాంటప్పుడు దేవుని ఈ సృష్టిలో ఈ ఘోరమయిన అత్యాచారాన్ని అడిగే అవసరమే లేదా?

అరేబియాలో స్త్రీ శిశువుల్ని సజీవంగా పూడ్చి పెట్టే కిరాతక ఆచారం ప్రాచీన కాలంలో వివిన్న కారణాల వల్ల ప్రచారం పొందింది.

(1) ఆర్థికమయిన ఇబ్బందులు. ఆ కారణంగా తినేవారు తక్కువగా ఉండాలని, సంతానాన్ని పోషించే భారం తగ్గాలని జనులు భావించేవారు. కొడుకులయితే సంపాదనలో తరువాత తమకు తోడ్పడతారని వారిని పోషించేవారు. కాని కూతుళ్ళయితే వారిని యుక్త వయస్సు వరకు పోషించి, పెద్ద చేసి పెళ్ళి చేసి పరాయి ఇంటికి ఇవ్వవలసి ఉంటుంది, అందువల్ల వారిని హతమార్చేవారు.

(2) సర్వసామాన్యమయిపోయిన సామాజిక అశాంతి. దీని కారణంగా ఎంత మంది కొడుకులుంటే అంతే తోడ్పాటు అందజేస్తారని భావించేవారు. తెగల పోరాటాల సమయాల్లో కూతుళ్ళను సంరక్షించడం అదనపు సమస్యగా మారేది. పోరాటంలో వారు ఏ మాత్రం సహాయపడలేరు.

(3) ఈ అశాంతి మూలంగా మరో ప్రమాదమూ ఉండేది. ప్రత్యర్థి తెగలు పరస్పరం మెరుపుదాడులు జరుపుకున్నప్పుడు చేజిక్కిన యువతుల్ని ఎత్తుకెళ్ళి వారిని బానిసలుగా చేసుకోవడమో లేదా అమ్ముకోవడమో జరిగేది. ఈ కారణాల వల్ల అరబ్బుల్లో ఈ పద్ధతి ప్రబలిపోయింది. ఒక్కొక్కసారి ప్రసవ సమయంలో సమీపంలోనే ఒక గుంత త్రవ్వి పెట్టేవారు – ఆడపిల్ల పుడితే అక్కడికక్కడే దాన్ని పూడ్చివెయ్యడానికి. ఒక్కొక్కసారి తల్లి ఒప్పుకోకపోతే లేదా కుటుంబంలో ఎవరయినా అడ్డుపడితే, తండ్రి అయిష్టంగానే దాన్ని పోషించి కొంత కాలం తరువాత ఎడారిలోకి తీసుకువెళ్ళి సజీవంగా పూడ్చిపెట్టేవాడు.

ఈ సందర్భంలో కనబరిచే కాఠిన్యాన్ని అభివర్ణించే ఒక ఉదంతాన్ని స్వయంగా ఒక వ్యక్తి ప్రవక్త మహనీయుల(స)కు వినిపించాడు. 'దారిమీ' సంకలనం చేసిన 'సునన్'లో, తొలి అధ్యాయంలోనే ఈ హదీసు ఉంది : ఒక వ్యక్తి ప్రవక్త మహనీయునికి తన అజ్ఞాన కాలపు గాథను ఇలా వినిపించాడు, "నాకు ఒక కూతురుండేది. నేనంటే దానికి ఎంతో ప్రేమ. నేను పిలువగానే ఉరకలు వేస్తూ చెంగుచెంగున వచ్చేది. ఒకరోజున నేను దాన్ని పిలిచి నాతోపాటు తీసుకుని బయల్దేరాను. దారిలో ఒక బావి కనిపించింది. నేను పాప చెయ్యి పట్టుకొని ఆ బావిలోకి తోసివేశాను. చివరగా నాకు వినిపించిన మాటలు, 'అయ్యో నాన్న, అయ్యో నాన్న' అన్నవి." ఈ గాథ విని దైవప్రవక్త (స) శోకించసాగారు. అశ్రువులు ధారగా రాలసాగాయి. అక్కడున్న వారిలో ఒకరు, ఆ వ్యక్తితో, 'ఏమిటయ్యా, దైవప్రవక్తకు బాధ కలిగించావు' అన్నాడు. దానికి ప్రవక్త మహనీయులు (స), 'అతన్ని ఆపకండి, అతను ఆవేదన చెందుతున్న విషయాన్ని గురించి అడగనివ్వండి' అంటూ ఆయన ఆ వ్యక్తిని, 'నీ గాథను మళ్ళీ వినిపించు' అని కోరారు. అతను తిరిగి వినిపించాడు. అది విని ఆయన ఎంతగానో రోదించారు. ఆయన గడ్డం కన్నీటితో తడిసిపోయింది. ఆ తరువాత ఆయన (స) ఇలా బోధించారు: 'అజ్ఞాన కాలంలో జరిగిందేదో జరిగిపోయింది. అల్లాహ్ దాన్ని మన్నించివేశాడు. ఇక సరికొత్తగా నీ జీవితాన్ని ప్రారంభించు.'

అరబ్బులు, అత్యంత అమానుషమయిన ఈ చర్య దౌష్ట్యాన్ని గ్రహించేవారు కాదని అనుకోలేము. ఒక సమాజం ఎంత దిగజారిపోయినా ఇలాంటి అత్యాచారం పట్ల నిర్లిప్తంగా ఉండజాలదు. అందువల్లనే దివ్యఖుర్‌ఆన్‌లో ఈ చర్యను ఖండిస్తూ పెద్ద ఉపన్యాసం చెయ్యలేదు. వళ్ళు గగుర్పొడిచేలా, సజీవంగా పూడ్చిన పాపను 'నిన్ను ఏ తప్పు కారణంగా చంపడం జరిగింది?' అని అడిగే సమయం రానున్నది అని తెలిపి పదలివెయ్యడం జరిగింది. అజ్ఞాన కాలంలోనూ అనేక మందికి ఈ దురాచార మంటే ఏవగింపు కలిగేదని అరేబియా చరిత్ర తెలుపుతోంది. 'తబ్రానీ'లో ఒక ఉల్లేఖనం ప్రకారం, కవి 'ఫరజ్‌దక్' తాత 'సాసఅ బిన్ నాజియ్య అల్ ముజాషియ' ఒకసారి ప్రవక్త మహనీయుల (స)ను 'దైవప్రవక్తా, నేను అజ్ఞాన కాలంలో కొన్ని మంచి పనులూ చేశాను. అందులో ఒకటి, 360 మంది స్త్రీ శిశువుల్ని సజీవ ఖననం నుండి రక్షించాను. ప్రతిపాప ప్రాణానికి రెండేసి ఒంటెలు పరిహారంగా ఇచ్చాను. నాకు దాని పుణ్యఫలం ప్రాప్తిస్తుందా?' అని అడగ్గా, దానికి ప్రవక్త మహనీయులు (స) ఇలా పలికారు, "ఆఁ నీకు దాని ప్రతిఫలం లభించింది, అల్లాహ్ నీకు ఇస్లామ్ వరప్రసాదాన్ని అనుగ్రహించాడు."

వాస్తవానికి ఇస్లామ్ ప్రసాదించిన శుభాలలో ఇదొక మహాశుభం.

فَلَآ أُقْسِمُ بِالْخُنَّسِ ﴿١٥﴾ الْجَوَارِ الْكُنَّسِ ﴿١٦﴾ وَاللَّيْلِ إِذَا عَسْعَسَ ﴿١٧﴾ وَالصُّبْحِ إِذَا تَنَفَّسَ ﴿١٨﴾

15 - 23 కాదు,[12] కాగా నేను ప్రమాణం చేస్తున్నాను - మరలే, మరుగయిపొయ్యే నక్షత్రాల మీద, శెలవు తీసుకునే రాత్రి మీద, శ్వాస పీల్చుకునే ఉదయం మీద,[13]

ఇస్లామ్ కేవలం, అత్యంత దయాశూన్యమయిన అరబ్బుల ఈ దురాచారాన్ని అంతమొందించడమే కాక, అడపిల్ల పుట్టుక ఒక దుస్సంఘటన, ఒక విపత్తు, దాన్ని అయిష్టంగానే భరించ వలసి ఉంటుందనే భావననే రూపుమాపింది. దీనికి ప్రతిగా ఇస్లామ్ బోధనల ప్రకారం, కూతుళ్ళను పోషించడం, వారికి విద్యా బుద్ధులు నేర్పించడం, వారు మంచి గృహిణులయ్యేలా, యోగ్యులుగా తీర్చిదిద్దడం ఎంతో పుణ్యప్రదమయిన కార్యం. దైవసందేశహరులు (స) ఆడ కూతుళ్ళ విషయంలో జనుల సామాన్య భావనను మార్చిన విధానం, అనేక హదీసుల్లో ఉంది. ఉదాహరణగా మేము ప్రవక్త బోధనల్ని కొన్నింటిని ఇక్కడ పొందు పరుస్తున్నాము:

ఈ ఆడపిల్లల పుట్టుక కారణంగా పరీక్షకు గురి అయి వారి పట్ల ఉత్తమ రీతిలో ప్రవర్తించే వ్యక్తికి ఈ పిల్లలు నరకాగ్ని నుండి రక్షణ కల్పిస్తారు. (బుఖారి, ముస్లిమ్)

'ఇద్దరు కూతుళ్ళను యుక్త వయస్సు వరకు పోషించే వ్యక్తి ప్రళయ దినాన నాతోపాటు ఇలా వస్తాడు' అంటూ ఆయన తన రెండు వ్రేళ్ళను దగ్గర చేర్చి చూపారు. (ముస్లిమ్)

ఒక వ్యక్తి ముగ్గురు కూతుళ్ళను లేదా చెల్లెండ్లను పోషించి, వారికి ఉత్తమ రీతిలో శిక్షణ గరిపి, వారి పట్ల వాత్సల్యం చూపి, వారికి తన సహకారం అవసరం లేనంతగా తీర్చిదిద్దినట్లయితే అతనికి అల్లాహ్ స్వర్గం విధిగా అనుగ్రహిస్తాడు. (ఇది విన్న) ఓ వ్యక్తి, 'దైవప్రవక్త (కూతుళ్ళు) ఇద్దరయితే?' అని అడగ్గా దానికి ఆయన 'ఇద్దరున్నా సరే' అని బదులిచ్చారు. ఈ హదీసు ఉల్లేఖన కర్త ఇబ్ను అబ్బాస్ (ర) ప్రకారం, అప్పుడు ఒక్క కూతురును గురించి అడిగినా ఆయన (స) ఇదే సమాధానం ఇచ్చి ఉండేవారు. (షర్హుస్సున్నహ్)

తనకు పుట్టిన కూతురును సజీవంగా పూడ్చిపెట్టక, హీనంగా చూడక, కొడుకుకు కూతురుపై ప్రాధాన్యతనివ్వక వ్యవహరిస్తే అల్లాహ్ అతనికి స్వర్గంలో ప్రవేశం కల్పిస్తాడు. (అబూదావూద్)

ముగ్గురు కూతుళ్ళు కలిగిన వ్యక్తి, వారిని సహనంతో భరించి వారికి తన స్తోమత మేరకు మంచి బట్టలు పెడితే వారు, అతన్ని నరకం నుండి రక్షించే కవచమవుతారు. (బుఖారి - అల్ అదబుల్ ముఫ్రద్; ఇబ్నుమాజ)

ఒక ముస్లిమ్ వ్యక్తికి ఇద్దరు కూతుళ్ళు కలిగి, అతను వారిని ఉత్తమ రీతిలో పెంచినట్లయితే వారు అతనికి స్వర్గ ప్రవేశం కల్పిస్తారు. (బుఖారి-అల్ అదబుల్ ముఫ్రద్)

దైవ సందేశహరులు (స) సురాకా బిన్ జూషమ్‌ని, "నీకు అన్నింటి కంటే గొప్ప సత్కార్యం ఏదో తెలుపనా?" అని అడగ్గా అతను, "తప్పక సెలవియ్యండి, దైవ ప్రవక్తా" అని అర్థించాడు. అప్పుడు ఆయన ఇలా ఉపదేశించారు, "నీ కూతురు (విడాకులు పొంది లేదా విధవరాలయి) నీ వద్దకు మరలి రాగా ఆవిడకు సంపాదించి పెట్టేవాడు నీవు తప్ప మరొకడు లేని పరిస్థితి." (ఇబ్నుమాజ, బుఖారి- అల్ అదబుల్ ముఫ్రద్)

ఈ బోధనల కారణంగానే కూతుళ్ళ విషయంలో జనుల దృక్పథంలో మార్పు వచ్చింది. దృక్కోణపు ఈ మార్పు ఒక్క అరబ్బుల్లోనే కాదు, ప్రపంచంలో ఇస్లామ్ వరప్రసాదాన్ని పొందిన జాతులన్నింటిలోనూ సంభవించింది.

10. అంటే నేడు మరుగన పడి ఉన్నదంతా బహిర్గతమయి పోతుంది. ఇప్పుడు కేవలం అంతరిక్షంలో మేఘాలు, ధూళి, సూర్యచంద్ర, నక్షత్రాలు మటుకే కానవస్తున్నాయి. కాని అప్పుడు దేవుని దైవత్వమంతా తన నిజ స్వరూపంలో అందరి ముందు ఆవిష్కృతమవుతుంది.

11. అంటే పునరుత్థాన దినాన జనుల వ్యవహారాల విచారణ జరుగుతున్న సమయంలో మలమల మండుతున్న నరకాగ్ని కూడా అందరికీ అగుపిస్తూ ఉంటుంది. అలాగే స్వర్గం కూడా సకల వరప్రసాద సంశోభితమయి దర్శనమిస్తూ ఉంటుంది. తద్వారా దుష్టులు, తాము దేన్ని కోల్పోయి ఎక్కడికి పోనున్నారో తెలుసుకోగా, శిష్టులు, తాము దేన్ని తప్పించుకుని ఏ సౌభాగ్యాలను ఆస్వాదించబోనున్నారో తెలుసుకుంటారు.

إِنَّهُ لَقَوْلُ رَسُولٍ كَرِيمٍ ﴿١٩﴾ ذِي قُوَّةٍ عِندَ ذِي الْعَرْشِ مَكِينٍ ﴿٢٠﴾ مُّطَاعٍ
ثَمَّ أَمِينٍ ﴿٢١﴾ وَمَا صَاحِبُكُم بِمَجْنُونٍ ﴿٢٢﴾ وَلَقَدْ رَآهُ بِالْأُفُقِ الْمُبِينِ ﴿٢٣﴾

ఇది వాస్తవానికి ఓ మహనీయుడయిన సందేశవాహకుని వాక్కు.[14] ఆయన మహాబలశాలి,[15] విశ్వ అధికారాసనాధీశుని సన్నిధిలో (అతనికి) ఉన్నత స్థానం ఉంది, అక్కడ అతని ఆజ్ఞాపాలన జరుగుతుంది,[16] అతను విశ్వసనీయుడు.[17] ఇంకా (మక్కా వాసులారా), మీ మిత్రుడు[18] ఉన్మాది కాడు, ఆయన ఆ సందేశవాహకుని ప్రకాశమానమయిన దిఙ్మండలాన చూశాడు.[19]

12. ఖుర్‌ఆన్ తెలిపే ఈ విషయాలన్నీ ఏదో పిచ్చివాడి వాగుడని, లేదా షైతాన్ కల్పించిన భ్రమ అని మీరు ఊహించడం సరయినది కాదు.

13. ప్రమాణం ఏ విషయం గురించి చేశారో ఆ తరువాతి వచనాల్లో వివరించడం జరిగింది. ఈ ప్రమాణానికి భావం, మహనీయ ముహమ్మద్ (స) రాత్రి చీకటిలో ఏదో కల కనలేదు; నక్షత్రాలు మాయమయి, రేయి నిష్క్రమించి, తూర్పు తెల్లవారి నవ్వుడు తేటయిన ఆకాశపుటంచుల్లో ఆయన దైవదూతను చూశారు; అందువల్ల ఆయన చెప్పేదంతా ఆయన ప్రత్యక్ష పరిశీలన ఆధారంగా సర్వేంద్రియ సంపూర్ణ స్పృహలో, పగటి వెలుగులో కలిగిన అనుభవంతోనే చెబుతున్నారు అన్నది.

14. ఇక్కడ మహనీయ సందేశవాహకుడు رسول كريم రసూలిన్ కరీమ్ అన్నదానికి వహీ తీసుకు వచ్చే దైవదూత అని భావం. ఆ మాటే తరువాత ఆయత్‌ల ద్వారా విశదంగా తెలుస్తోంది. ఖుర్‌ఆన్, సందేశవాహకుని వాక్కు అంటే ఇది ఆ దైవదూత సొంత రచన అని అర్థం కాదు. 'సందేశవాహకుని వాక్కు' అన్న పదాలే, ఇవి, ఇతన్ని సందేశవాహకునిగా పంపిన వారి మాటలు అని స్పష్టం చేస్తున్నాయి. 'అల్ హాక్క' సూరా 40వ ఆయత్‌లో ఇదే విధంగా దివ్యఖుర్‌ఆన్‌ని ముహమ్మద్ (స) వాక్కు అని చెప్పడం జరిగింది. అక్కడా దానికి, ఇది దైవప్రవక్త స్వయంగా రచించారని ఉద్దేశ్యం కాదు. దానికి బదులు 'రసూలిన్ కరీమ్' వాక్కులు అన్న పదాలు ప్రయోగించి, ఈ సందేశాన్ని ప్రవక్త (స) దేవుని సందేశహరునిగానే అందజేస్తున్నారు గాని అబ్దుల్లా తనయుడు ముహమ్మద్‌గా కాదు అని విశదపరచడం జరిగింది. ఈ రెండు సందర్భాలలోనూ 'వాక్కు' దైవదూతకు, ముహమ్మద్ (స)కు సంబంధించిందిగా చెప్పడానికి కారణం, దైవసందేశం, మహనీయ ముహమ్మద్ (స) సమక్షంలో దాన్ని మోసుకువచ్చే దైవదూత నోటి ద్వారాను, ప్రజల ముందు ప్రవక్త మహనీయుల నోటి ద్వారాను అందజెయ్యడమే. (ఇంకా వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం, సం.9, అల్ హాక్క : పాదసూచిక 22)

15. 'నజ్మ్' సూరా 4,5 ఆయత్‌లలో ఇదే విషయం ఇలా ఉంది: إِنْ هُوَ إِلَّا وَحْيٌ يُوحَىٰ عَلَّمَهُ شَدِيدُ الْقُوَىٰ "ఇది ఒక వహీ. ఇది ఇతనికి అవతరిస్తోంది. ఇతనికి ప్రచండ శక్తులుగలవాడు బోధిస్తు న్నాడు." వాస్తవంగా, జిబ్రయీల్ (అ)లోని ప్రచండ శక్తులు, ఆయనలోని మహత్తర బలాలు అన్న దాని భావం సందేహాస్పద విషయాల్లో ఒకటి. ఇంతకు దీని ద్వారా ఆయన తన అసాధారణ శక్తుల వల్ల దైవదూతల్లోకెల్లా ప్రత్యేకమయిన వారని తేటతెల్ల మవుతోంది. హదీసు గ్రంథం ముస్లిమ్, కితాబుల్ ఈమాన్‌లో హజ్రత్ ఆయిషా (ర) దైవసందేశహరులు ఇలా చెప్పినట్లు ఉల్లేఖిస్తు న్నారు: "నేను జిబ్రయీల్ (అ) ని ఆయన నిజస్వరూపంలో రెండుసార్లు చూశాను. ఆయన మహత్తర వ్యక్తిత్వం భూమ్యా కాశాల మధ్య వాతావరణాన్నంతా ఆవరించింది." అలాగే హదీసు గ్రంథాలు బుఖారి, తిర్మిజి, ముస్నద్ అహ్మద్‌లలో హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్‌ఊద్ ఉల్లేఖనం ప్రకారం: 'దైవ సందేశహరులు (స) జిబ్రయీల్‌ని సంపూర్ణ ప్రాభవం రూపంతో, ఆరువందల రెక్కలు ధరించి ఉండగా చూశారు.' దీని ద్వారా ఆయన ప్రచండ శక్తిని కొంత వరకు అంచనా వెయ్యవచ్చు.

16. అంటే ఆయన దైవదూతల ఉన్నత అధికారి. దైవదూత లందరూ ఆయన ఆజ్ఞానుసారం పని చేస్తుంటారు.

17. అంటే ఆయన సొంతంగా ఏదయినా మాట కల్పించి దేవుని వహీలా చెప్పేవాడు కాడు. దైవం చెప్పిన దాన్ని యథాతథంగా అందజేసే విశ్వసనీయుడు.

وَمَا هُوَ عَلَى الْغَيْبِ بِضَنِينٍ ﴿٢٤﴾ وَمَا هُوَ بِقَوْلِ شَيْطَانٍ رَّجِيمٍ ﴿٢٥﴾ فَأَيْنَ تَذْهَبُونَ ﴿٢٦﴾ إِنْ هُوَ إِلَّا ذِكْرٌ
لِّلْعَالَمِينَ ﴿٢٧﴾ لِمَن شَاءَ مِنكُمْ أَن يَسْتَقِيمَ ﴿٢٨﴾ وَمَا تَشَاءُونَ إِلَّا أَن يَشَاءَ اللَّهُ رَبُّ الْعَالَمِينَ ﴿٢٩﴾ ع ١

24 - 29 ఆయన ఈ అగోచర (జ్ఞానాన్ని జనులకు చేరవేసే) వ్యవహారంలో పిసినారి కాడు.[20] ఇది శాపగ్రస్తుడయిన షైతాన్ వాక్కు కాదు.[21] మరి మీరు ఎటు వెడుతున్నారు? ఇది సమస్త లోకవాసులకు ఒక ప్రబోధన – మీలో ప్రతి ఒక్కరికీ, రుజుమార్గాన నడవదలచిన ప్రతి వాడికీ.[22] మరి మీరు కోరినంత మాత్రాన ఏమీకాదు – నిఖిల జగతి ప్రభువు అల్లాహ్ కోరసంతపరకు.[23] ع ١

18. మిత్రుడు అంటే దైవ సందేశహరులు (స) అని ఉద్దేశ్యం. ఆయన్ని మక్కావాసుల 'మిత్రుడు' అని చెప్పి వాస్తవానికి, ఒక నిజాన్ని వారికి గుర్తు చెయ్యడం జరిగింది. ఆయన వారికి క్రొత్త వ్యక్తి కాదు, వారి జాతికి చెందినవాడు, స్వపర్గీయుడు; వారి మధ్యనే ఆయన జీవితమంతా గడిచింది. ఆయన ఎంతటి వివేకవంతుడో, జ్ఞాన సంపన్నుడో వారి నగరంలోని చిన్నపిల్ల వానికి సయితం తెలుసు. అలాంటి వ్యక్తిని తెలిసి తెలిసీ మతి చలించినవాడు అనడానికి వారు కాస్తయినా సిగ్గుపడవలసింది. (మరిన్ని వివరాలకు ఖుర్ఆన్ అవగాహనం, సం.8, అన్ నజ్మ్ : పాదసూచికలు 2,3)

19. అన్ నజ్మ్ సూరా 7–9 ఆయత్‌లలో దైవసందేశహరుని(స) ఈ పరిశీలనను మరింత వివరంగా పేర్కొనడం జరిగింది. (వివరాలకు ఖుర్ఆన్ అవగాహనం సం.8, అన్ నజ్మ్ : పాదసూచికలు –7,8)

20. అంటే దైవప్రవక్త (స) ఏ మాటనూ మీకు తెలువకుండా దాచిపెట్టరు. అల్లాహ్ ఆయనకు వివరించిన అగోచర విషయాల జ్ఞానాన్ని ఎలాంటి హెచ్చుతగ్గుల్లేకుండా ఆయన మీకు అంద జేస్తారు – ఆ విషయం అల్లాహ్ ఉనికికి, ఆయన గుణగణాలకు సంబంధించిందయినా లేదా దైవదూతలు, మరణానంతర జీవితం, ప్రళయం, పరలోకం, స్వర్గం, నరకాలకు సంబంధించిన దయినా – అంతా మీకు తెలుపుతారు.

21. అంటే ఒక షైతాన్ వచ్చి మహనీయ ముహమ్మద్ (స) చెవిలో ఈ మాటలు ఊది వెడతాడన్న మీ ఊహ తప్పు. మానవుడ్ని, బహుదైవారాధన, విగ్రహారాధన, భౌతికారాధన, నాస్తికతల మార్గాన్నుంచి తప్పించి దైవభక్తి, ఏకేశ్వరోపాసనలను బోధించడం షైతాన్ పనులెలా అవుతాయి? కళ్ళంలేని గుర్రంగా జీవించడానికి బదులు బాధ్యతాభావం, దైవం సమక్షంలో జవాబు చెప్పుకోవలసి ఉందన్న భావాలతో జీవించమని మానవునికి బోధించడం షైతాన్ పనేనా? మూఢాచారాలు, దౌర్జన్యాలు, దుర్వర్తన, నీతి బాహ్యతల్ని మాన్పించి పరిశుద్ధ జీవితం, భయభక్తులు, న్యాయం ఉత్తమ నైతిక వర్తనల వైపునకు మార్గం చూపడం షైతాన్ పనులా? (ఇంకా వివరాలకు చూడండి: ఖుర్ఆన్ అవగాహనం, సం.5, అష్ షుఅరా : 210–212, 221–223; పాదసూచికలు : 130–133; 140, 141)

22. మరో రకంగా చెప్పాలంటే, ఈ బోధనలయితే మానవాళి అంతటికీ ఉద్దేశించినవే కాని వీటి ద్వారా ప్రయోజనం పొంద గలగడం అన్నది కేవలం సన్మార్గం అవలంబించగోరే వారికే సాధ్యం. దీని ద్వారా ప్రయోజనం పొందడానికి మొదటి షరతు, మనిషి సత్యార్థి, సన్మార్గాభిలాషి కావడం.

23. ఇదే విషయం దీనికి పూర్వం అల్ ముద్దస్సిర్ సూరా : 56లోను, అద్ దహ్ర్ సూరా : 30లోనూ వచ్చింది. వివరణకు ఖుర్ఆన్ అవగాహనం : సం.9, అల్ ముద్దస్సిర్ : పాదసూచిక 41 చూడండి.

ప్రవేశిక

82. అల్ ఇన్‌ఫితార్

పేరు: తొలి ఆయత్‌లోని పదం إِنفَطَرَتْ **ఇన్‌ఫతరత్** నుండి పరిగ్రహించింది. ఇన్‌ఫితార్ అన్నది ధాతువు. అంటే చిరిగిపోవడం అని అర్థం. ఆకాశం చీలిపోవడాన్ని ప్రస్తావించిన సూరా అన్నదే ఈ పేరు ఉద్దేశ్యం.

అవతరణ కాలం: ఈ సూరాలోని అంశాలు, తక్వీర్ సూరాలోని ఎషయాలు ఒకదానికొకటి పోలి ఉన్నాయి. దీనివల్ల ఈ రెండు సూరాలు దాదాపు ఒకే కాలంలో అవతరించి ఉంటాయని తెలుస్తోంది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం: దీని ప్రధాన ఎషయం పరలోకం. ముస్నద్ అహ్మద్, తిర్మిజి, ఇబ్నుల్ మున్ధిర్, తబ్రాని, హాకిమ్, ఇబ్ను మర్దూయ ఉల్లేఖనాల ప్రకారం, దైవ సందేశహరులు (స) ఇలా సెలవిచ్చినట్లు హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ తెలిపారు:

مَنْ سَرَّهٗ اَنْ يَّنْظُرَ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ كَاَنَّهٗ رَاْىَ عَيْنٍ
فَلْيَقْرَاْ اِذَا الشَّمْسُ كُوِّرَتْ وَاِذَا السَّمَآءُ انْشَقَّتْ

"ప్రళయదినాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూడదలచినవారు తక్వీర్ సూరా, ఇన్షిఖాక్ సూరాలు చదవాలి."

ఇందులో మొట్టమొదట ప్రళయ దిన చిత్రణ ఉంది. అది సంభవించినప్పుడు ప్రతి వ్యక్తి ఎదుటికి అతడు చేసిన చేష్టలన్నీ వస్తాయన్న ఎషయం తెలుపడం జరిగింది. ఆ తరువాత మనిషిని జాగృతం చేస్తూ నీకు ఉనికిని ప్రసాదించిన ప్రభువు, నీకు సమస్త జీవరాశుల్లో ఉత్తమమయిన శరీరం, అవయవ సౌష్ఠవం అనుగ్రహించిన స్వామి ఎషయంలో నీవు ఎలా పొరబడ్డావు? ఆయన కేవలం కరుణ జూపేవాడే కాని న్యాయం చేసేవాడు కాడని ఎలా అనుకున్నావు? ఆయన న్యాయశీలత పట్ల నిర్భయంగా మెలగడం అనేది ఆయన కరుణకు అర్థం కాదే? అని అడగటం జరిగింది. ఆ తరువాత మనిషికి హెచ్చరిక ఉంది: 'నీవు ఎలాంటి భ్రమలోనూ పడబోకు, ఏ కర్మల లెక్క మొత్తం సిద్ధమవుతోంది. అత్యంత ఎశ్వసనీయులయిన లేఖకులు అనునిత్యం నీ కదలికలు నమోదు చేస్తూ ఉన్నారు.' చివరన, ప్రతిఫల దినం నిస్సందేహంగా వెలకొనబోతోందని, అందులో సద్వర్తనులకు స్వర్గసుఖాలు, దుర్వర్తనులకు నరక శిక్ష ప్రాప్తిస్తాయని ఆ రోజున ఎవరూ ఎవరికీ ఉపకరించరని, నిర్ణయాధికారాలు పూర్తిగా అల్లాహ్ అధీనంలోనే ఉంటాయని మరీ గట్టిగా చెప్పడం జరిగింది.

ఆయాతుహా ١٩ (٨٢) سُوْرَةُ الْاِنْفِطَارِ مَكِّيَّةٌ (٨٢) రుకూఆత్

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِذَا السَّمَآءُ انْفَطَرَتْ ۝١ وَاِذَا الْكَوَاكِبُ انْتَثَرَتْ ۝٢ وَاِذَا الْبِحَارُ فُجِّرَتْ ۝٣

وَاِذَا الْقُبُوْرُ بُعْثِرَتْ ۝٤ عَلِمَتْ نَفْسٌ مَّا قَدَّمَتْ وَاَخَّرَتْ ۝٥

19 ఆయత్‌లు	82. అల్ ఇన్‌ఫితార్	మక్కా అవతరణ	1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 5 ఆకాశం చీలిపోయినప్పుడు, నక్షత్రాలు చెదిరిపోయినప్పుడు, సముద్రాలను చీల్చివేసినప్పుడు,[1] సమాధుల్ని తెరచివేసినప్పుడు[2] – అప్పుడు ప్రతి వ్యక్తికీ తాను ముందూ వెనుకా చేసిన నిర్వాకమేమిటో తెలిసిపోతుంది.[3]

1. తక్వీర్ సూరాలో, సముద్రాల్లో మంటలు రేగుతాయని ఉంది. ఇక్కడేమో సముద్రాలు చీలిపోతాయని వచ్చింది. రెండు ఆయత్‌లను సమన్వయపరిస్తే, ఖుర్‌ఆన్ ప్రకారం, ప్రళయదినాన అత్యంత తీవ్రమయిన భూకంపం వస్తుందని, అది ఒక ప్రాంతానికి పరిమితమయి ఉండదని, భూమి యావత్తు కుదుపులకు గురవుతుందని గుర్తుంచుకుంటే, సముద్రాలు చీలి వాటిలో మంటలు చెలరేగడం ఎలా సంభవిస్తుందో మనకు బోధపడగలదు. తొలుత ఆ మహా భూకంపం వల్ల సముద్రాల అడుగు చీలిపోతుంది. సముద్రాల నీరు దాని అంతర్భాగాల్లోకి దిగిపోనారంభిస్తుంది. లోన సతతం అత్యంత ప్రచండ వేడితో లావా సలసల కాగుతూ ఉంటుంది. ఆ లావా సమీపానికి చేరగానే నీరు దాని మూల పదార్థాల్లోకి విడిపోతుంది. వాటిలో ఒకటి మండించే ఆక్సిజన్, రెండవది మండే హైడ్రోజన్, ఇలా విడిపోవడం, జ్వాలలు రేగడం అన్నది నిరంతర ప్రతిచర్య (Chain reaction)గా మొదలవుతుంది. ఫలితంగా సముద్రాలన్నింటిలో మంటలు రేగుతాయి. ఇది మా ఙహ. నిజ జ్ఞానమయితే అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికీ లేదు.

2. మొదటి మూడు ఆయత్‌లలో ప్రళయానికి సంబంధించిన తొలి ఘట్టాల ప్రస్తావన ఉంది. ఇక ఈ ఆయత్‌లో రెండవ ఘట్టం అభివర్ణన వచ్చింది. సమాధులు తెరచుకోవడం అంటే మనుషులు తిరిగి బ్రతకడం అని అర్థం.

3. మూలంలో పదాలు : مَاقَدَّمَتْ وَاَخَّرَتْ **"ముందు చేసింది, తరువాత చేసింది"** ఈ పదాలకు అనేక భావాలు సాధ్యం. ఇక్కడ అవన్నీ వర్తిస్తాయి.

(1) మనిషి సదాచరణ లేదా దురాచరణ చేసి తాను వెళ్ళే ముందు పంపించింది مَا قَدَّمَتْ **'మా కద్దమత్'** చెయ్యకుండా మానుకున్నది مَا اَخَّرَتْ **మా అఖ్ఖరత్.** ఈ భావంలో ఇవి ఇంగ్లీషు పదాలు Commission, Omissionకు దాదాపు సమానార్థకాలు.

(2) మొదట చేసింది مَا قَدَّمَتْ **మా కద్దమత్** తరువాత చేసింది مَا اَخَّرَتْ **మా అఖ్ఖరత్** అంటే మనిషి కర్మల పత్రం పూర్తిగా, క్రమబద్ధంగా, తేదీల వారీగా అతని ముందుకు వచ్చేస్తుందన్నమాట.

يٰٓاَيُّهَا الْاِنْسَانُ مَا غَرَّكَ بِرَبِّكَ الْكَرِيْمِ ۙ الَّذِيْ خَلَقَكَ فَسَوّٰىكَ
فَعَدَلَكَ ۙ فِيْٓ اَيِّ صُوْرَةٍ مَّا شَآءَ رَكَّبَكَ ۭ كَلَّا بَلْ تُكَذِّبُوْنَ بِالدِّيْنِ ۙ

6 - 12 మానవుడా, నిన్ను మహోదరణీయుడు, ఉదార స్వభావుడయిన నీ ప్రభువు విషయంలో ఏమరుపాటుకు గురిచేసిందేమిటి? ఆయన నిన్ను పుట్టించాడు, నఖశిఖ పర్యంతం తీర్చిదిద్దాడు, నిన్ను సముచితంగా మలిచాడు, తాను కోరిన రూపంలో నిన్ను అమర్చి రూపొందించాడు.[4] అది కాదు,[5] వాస్తవానికి మీరు పరిణామఫలాన్ని కాదని తిరస్కరిస్తున్నారు.[6]

(3) మనిషి తన జీవితంలో చేసిన మంచీ చెడు కర్మలు مَا قَدَّمَتْ 'మా కద్దమత్' అనీ, మానవ సమాజంలో అతను వదలిన ఆ ఆచరణల అవశేషాలూ, పర్యవసానాలూ, مَا اَخَّرَتْ మా అఖ్ఖరత్ అని అర్థం.

4. భావం: ఒకటి, నీవు ఆ కారుణ్య ప్రభువు చేసిన మహోపకారాలు, కృపా ప్రదానాలు పొందినందుకు ఆ మేళ్ళ విలువను అంగీకరించి ఆయనకు కృతజ్ఞుడవయి, ఆయనకు విధేయుడయి ఉండవలసింది, ఆయన అవిధేయత పట్ల నీకు లజ్జ కలగవలసింది. కాని దానికి బదులు నీవు మోసంలో పడిపోయావు. నేడు నీవు ఉన్న స్థితి ఏదయినా అది స్వయగా నీవే సాధించావని అనుకుంటున్నావు. నీకు ఈ ఉనికినీ, స్థితినీ ప్రసాదించినవాని ఉపకారాన్ని గుర్తించాలన్న భావం నీకెన్నడూ కలగలేదు. రెండు, నీ ప్రభువు ఉదారత వల్లనే ప్రపంచంలో నీవు కోరినదల్లా చేయగలుగుతున్నావు. నీవు ఏదయినా తప్పు చేయగానే, వెంటనే ఆయన నిన్ను వక్షవాతానికి గురి చెయ్యడమో, నీ కళ్ళు పోయేలా చెయ్యడమో, నీపై పిడుగులు కురిపించడమో జరగటం లేదు. నీవు ఈ ఉదారతను బలహీనతగా భావించావు. నీవు దేవుని పరిపాలనలో న్యాయాన్యాయాలు లేవనే వంచనకు గురయ్యావు.

5. అంటే ఇలా మోసపోవడానికి ఎలాంటి సమంజసమయిన కారణం లేదు. నీ ఉనికే చెబుతోంది నీవు స్వతహాగా ఉనికిలోకి రాలేదని. నీ తల్లిదండ్రులూ నిన్ను రూపొందించలేదు. వంచభూతాలూ వాటంతట అవే యాదృచ్ఛికంగా కలవడం చేతనూ నీవు పుట్టలేదు. కాదు, ఓ మహా వివేచనాపరుడు, శక్తిమంతుడయిన దైవం నిన్ను ఈ పరిపూర్ణ మానవాకారంలో నిర్మించాడు. నీవు అన్నిరకాల జంతువుల్ని చూస్తున్నావు. వాటిని పోల్చి చూస్తే ఉత్తమమయిన నీ రూపం, నీలోని మహత్తర శక్తులు ప్రత్యేకంగా కనబడతాయి. వీటిని చూసి కృతజ్ఞతా భారంతో నీ తల వంగిపోవలసింది, ఆ ఉదార ప్రభువుకు వ్యతిరేకంగా ఆజ్ఞోల్లంఘనకు నీవు ఎన్నడూ సాహసించకుండా ఉండవలసింది. నీకు బాగా తెలుసు, నీ ప్రభువు కేవలం కరుణామయుడు, ఉదార స్వభావుడే కాదు ప్రచండ శక్తిశాలి, ఆగ్రహోదగ్రుడు కూడా అని. ఆయన కల్పించిన ఒక భూకంపమో, తుఫానో, ఉప్పెనో, వరదో వచ్చినప్పుడు నీవు చేసిన ఉపాయాలన్నీ ఆయన సమక్షంలో నీరుగారిపోతాయి. నీకు బాగా తెలుసు, నీ ప్రభువు అవజ్ఞుడూ, అజ్ఞానీ కాడనీ, ఆయన విజ్ఞుడూ, వివేచనాపరుడూ అనీ. విజ్ఞత, వివేచనలకు అనివార్య పర్యవసానం ఏమిటీ? ఒకరికి బుద్ధినిచ్చినప్పుడు అతని ఆచరణలకు అతన్ని బాధ్యుడుగా కూడా ఎంచాలి. ఒకరికి అధికారాలు ఇచ్చినప్పుడు అతను ఆ అధికారాలను ఎలా వినియోగించాడో విచారణ జరిపి లెక్క రాబట్టాలి. ఒకరికి మంచిని చెయ్యడానికయినా, చెడుకు పాల్పడడానికయినా శక్తినిచ్చినప్పుడు, మంచి చేసినందుకు సత్ఫలితాన్నీ, చెడు చేసిన దానికి శిక్షను ఇవ్వాలి. ఈ యదార్థాలన్నీ నీ కళ్ళ యెదుట పట్టపగలులా ప్రస్ఫుటంగా ఉన్నాయి. అందువల్ల నీవు నీ ఉదార ప్రభువు విషయంలో ఏమరుపాటుకు గురవడానికి సహేతుకమయిన ఏ కారణాన్నీ చూపలేవు. నీవు ఒకరికి అధికారివయినప్పుడు నీ క్రింది ఉద్యోగి నీ

وَاِنَّ عَلَيْكُمْ لَحٰفِظِيْنَ ۝١٠ كِرَامًا كَاتِبِيْنَ ۝١١ يَعْلَمُوْنَ مَا تَفْعَلُوْنَ ۝١٢ اِنَّ
الْاَبْرَارَ لَفِيْ نَعِيْمٍ ۝١٣ وَّاِنَّ الْفُجَّارَ لَفِيْ جَحِيْمٍ ۝١٤ يَّصْلَوْنَهَا يَوْمَ
الدِّيْنِ ۝١٥ وَمَا هُمْ عَنْهَا بِغَآئِبِيْنَ ۝١٦ وَمَآ اَدْرٰىكَ مَا يَوْمُ الدِّيْنِ ۝١٧ ثُمَّ مَآ
اَدْرٰىكَ مَا يَوْمُ الدِّيْنِ ۝١٨ يَوْمَ لَا تَمْلِكُ نَفْسٌ لِّنَفْسٍ شَيْـًٔا ۭ وَالْاَمْرُ يَوْمَئِذٍ لِّلّٰهِ ۝١٩

నిజమేమిటంటే మిమ్మల్ని కనిపెట్టుకుని ఉండేవారు నియుక్తులయి ఉన్నారు – వారు గౌరవనీయులయిన లేఖకులు, మీరు చేసే ప్రతి దాన్నీ ఎరిగినవారు.[7]

13 – 19 నిస్సందేహంగా సద్వర్తనులు సుఖాలలో తేలియాడుతుంటారు, దుర్వర్తనులు నరకంలోకి పోతారు. ప్రతిఫల దినాన వారందులో ప్రవేశిస్తారు, ఇక ఎన్నటికీ దాన్ని తప్పించుకుని మాయమవలేరు. ప్రతిఫల దినం అంటే ఏమిటో మీకేం తెలుసు? అవును, మీకేం తెలుసు ఆ ప్రతిఫల దినాన్ని గురించి? ఆ దినం ఎటువంటిదంటే, ఆ రోజున ఏ వ్యక్తి కొరకు ఏమి చెయ్యాలన్నా ఎవ్వరి తరమూ కాదు.[8] నిర్ణయాధికారం ఆనాడు సంపూర్ణంగా దేవుని అధీనంలోనే ఉంటుంది. ع ١

ఉదారతను, దయార్ద్రతను బలహీనతగా భావించి నీకే ఎసరు పెట్టగోరితే నీవు అతన్ని పరమ నీచుడుగా భావిస్తావు. ఇది స్వయంగా నీ ప్రకృతి ఇచ్చే సాక్ష్యం. స్వామి ఉదారతను ఆసరాగా చేసుకుని, అయన సమక్షంలో దానుడు సాహసం చూపరాదు; తాను ఏది చేసినా తనను ఎవ్వరూ ఏమీ చెయ్యలేరని అపోహ పడరాదు.

6. వాస్తవానికి మిమ్మల్ని పంచించింది సహేతుకమయిన ఆధారం కాదు. అది కేవలం మీ తెలివి తక్కువ అభిప్రాయం, ఈ ప్రపంచ 'ఆచరణాలయం' తరువాత 'ప్రతిఫలాలయం' లేదని మీరు అనుకుంటున్నారు. ఈ నిరాధారమయిన తప్పుడు ఊహ మిమ్మల్ని దైవం పట్ల ఏమరుపాటుకు గురిచేసింది. ఆయన చేసే న్యాయం పట్ల భయం లేకుండా చేసింది. నైతిక నడవడిలో మిమ్మల్ని బాధ్యతా రహితులుగా చేసింది.

7. మీరు ప్రతిఫలాలయాన్ని తిరస్కరించినా, అది అబద్ధమని కొట్టిపారేసినా, దాన్ని అపహసించినా యదార్థం మారదు. వాస్తవం ఏమిటంటే మీ ప్రభువు మిమ్మల్ని కళ్ళంలేని గుర్రంలా వదలిపెట్టలేదు. ఆయన మీలోని ఒక్కొక్క వ్యక్తికీ అత్యంత నిజాయితీపరులయిన కాపలాదారుల్ని నియమించాడు. వారు ఎలాంటి పక్షపాతం లేకుండా మీరు చేసిన మంచీ చెడులన్నింటినీ నమోదు చేసిపెడుతున్నారు. మీరు చేసే ఏ పనీ వారికి గోప్యంగా లేదు. చీకటిలో, ఒంటరిగా, కారడవుల్లో, మీరు చేసేది సృష్టిలో దేనికీ కానరాదని మీకు పూర్తిగా నమ్మకమున్న చోట మీరేదయినా చేసినప్పటికీ అది వారికి తెలియనిది కాదు. ఈ కావలా కాసే దైవదూతలకు అల్లాహ్ كِرَامًا كَاتِبِيْنَ **కిరామన్ కాతిబీన్** అన్న పదాలు ప్రయోగించాడు. అంటే ఎంతో గౌరవనీయులయిన, ఆదరణీయులయిన లేఖకులు. వారికి ఎవరి పట్లనూ వ్యక్తిగతంగా ప్రేమా లేదు, ద్వేషమూ లేదు. ఒకరి తప్పుల పట్ల చూపోపు వహించి మరొకరికి అన్యాయం చేసి వ్యతిరేక నివేదిక వ్రాసి పెట్టేవారు కారు. నమ్మక ద్రోహులూ కారు; తమ విధిని నిర్వహించకుండా తప్పుడు సమాచారం బనాయించరు. అవినీతిపరులూ కారు; ఏదో ఇచ్చిపుచ్చుకుని ఒకరికి అనుకూలంగాను మరొకరికి ప్రతికూలంగానూ అబద్ధపు

రిపోర్టులు వ్రాయరు. వీరు ఇలాంటి నకల నైతిక బలహీనతలకు అతీతులయినవారు. ఉన్నతమయినవారు. అందువల్ల నద్వర్తనులూ దుర్వర్తనులూ ఉభయులూ నిశ్చింతగా ఉండ వచ్చు. ప్రతి ఒక్కరి మంచి పని ఎలాంటి హెచ్చుతగ్గు లేకుండా నమోదవుతుంది. చేయని చెడుకు ఎవ్వరినీ బాధ్యునిగా వ్రాయడం జరగదు. ఆ తరువాత ఆ దైవదూతల మరో లక్షణాన్ని తెలుపడం జరిగింది. మీరు చేసేదంతా వారికి తెలుసు. అంటే వారి స్థితి ప్రపంచంలోని సి.ఐ.డి., నిఘా సంస్థ (Intelligence Agency)ల వంటిది కాదు. ఈ సంస్థలు ఎంత కృషి చేసినా ఎన్నో విషయాలు తెలుసుకోలేకపోతాయి. కాని వారికి ప్రతి ఒక్కరి ఆచరణ గురించి పూర్తిగా తెలుసు. ఎల్లెడలా, సర్వావస్థల్లో, ప్రతి వ్యక్తినీ వారు అంటిపెట్టుకుని ఉంటారు. తనని గమనిస్తున్నారని అతనికి తెలియకుండా వారు మనిషి వెంటనే ఉంటారు. వారికి ఏ వ్యక్తి, ఏ సంకల్పంతో, ఏ పని చేశాడో కూడా తెలిసిపోతుంది. అందువల్ల వారు తయారుచేసిన చిట్టా సంపూర్ణమయింది. అందులో ఏ మాటా నమోదవకుండా ఉండదు. దీన్ని గురించి కహ్ఫ్ సూరా 49వ ఆయత్‌ని చూడండి : ప్రళయ దినాన అపరాధులు, తమ ముందుంచిన కర్మపత్రంలో తాము చేసిన ఏ చిన్న మాటనయినా పెద్ద విషయాన్నయినా వ్రాయకుండా వదలలేదని గమనించి, తాము చేసినదంతా యథాతథంగా తమ ముందుకు రావటాన్నీ చూసి వారు ఆశ్చర్యచకితులవుతారు.

8. అంటే చేసిన దానికి పరిణామాలను అనుభవించకుండా అక్కడ ఆపడం ఎవరి తరమూ కాదు. అక్కడ పలుకుబడి గలవాడో లేదా ప్రభావశాలియో లేదా అల్లాహ్‌కు ప్రియమయినవాడో లేచి 'ఫలాన వ్యక్తి నా ఆప్తుడు, నాతో సంబంధమున్నవాడు, అతను ప్రపంచంలో ఎన్ని చెడు కార్యాలు చేసి వచ్చినా అతన్ని రక్షించవలసిందే' అంటూ దైవ న్యాయస్థానంలో మొండిగా హఠయోగం చేసి కూర్చోవడం ఎంతమాత్రం కుదరదు.

ప్రవేశిక

83. అల్ ముతఫ్ఫిఫీన్

పేరు: తొలి ఆయత్ وَيْلٌ لِّلْمُطَفِّفِيْنَ 'వైలుల్లిల్ ముతఫ్ఫిఫీన్' నుంచి గ్రహించిన మాట.

అవతరణ కాలం: దీని శైలి, చర్చనీయాంశాలను బట్టి, ఇది పవిత్ర మక్కాలోని ప్రారంభదశలో అవతరించినట్టు తెలుస్తోంది. అప్పుడు మక్కా ప్రజల అంతర్యాల్లో పరలోక విశ్వాసాన్ని పాదుకొల్పడానికి ఒకదాని తరువాత మరొకటిగా సూరాలు అవతరిస్తూ ఉన్నాయి. ఈ సూరా అవతరణ కాలంలో మక్కా వాసులు పురవీధుల్లో, బజారుల్లో నలుగురు కూడిన ప్రతిచోటా ముస్లిములను చూసి కూతలు కూయడం, వారిని అవమానించడం, కించపరచడం మొదలెట్టారు. కాని ఇంకా హింసా దౌర్జన్యాల పర్వం ప్రారంభం కాలేదు. కొందరు వ్యాఖ్యాతలు ఈ సూరాను మదీనాలో అవతరించిందిగా పేర్కొన్నారు. ఈ అపోహకు కారణం హజ్రత్ ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనం. దాని ప్రకారం మహనీయ ముహమ్మద్ (స) మదీనా తరలి వచ్చినప్పుడు ఇక్కడి ప్రజల్లో తూనికలూ కొలతల్లో మోసగించే వ్యాధి బాగా ప్రబలి ఉండింది. తరువాత అల్లాహ్, **వైలుల్లిల్ ముతఫ్ఫిఫీన్** సూరాను అవతరింపజేశాడు. ప్రజలు సరిగ్గా కొలవడం తూయడం మొదలెట్టారు. (నసాయి, ఇబ్ను మాజ, ఇబ్ను మర్దూయ, ఇబ్ను జరీర్, బైహకి - షు'బిల్ ఈమాన్) కాని మేము పూర్వం అద్దద్రా సూరా ప్రవేశికలో తెలిపినట్లు, ప్రవక్త సహచరులు, వారి అనుచరులు కూడా, సాధారణంగా ఒక ఆయత్ గురించి ప్రస్తావించేటప్పుడు అది ఏ వ్యవహారానికి వర్తిస్తుందో ఆ సందర్భంలోనే అవతరించినట్లు చెబుతారు. ఇంతకూ ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనం వల్ల రుజువయ్యే విషయం ఏమిటంటే, హిజ్రత్ తరువాత ప్రవక్త మహనీయులు (స), మదీనా ప్రజల్లో ఈ దురలవాటు బాగా ప్రబలి ఉండటం గమనించి, దైవాజ్ఞానుసారం ఈ సూరాను వారికి వినిపించారు. ఆ తరువాత మదీనా ప్రజల వ్యవహారాలు చక్కబడ్డాయి.

ప్రధాన విషయం, చర్చనీయాంశం: ఈ సూరా ప్రధాన విషయం కూడా పరలోకమే. మొదటి ఆరు ఆయత్‌లలో, వ్యాపారుల్లో ఎరివిగా ప్రబలి ఉన్న సర్వ సాధారణమయిన అవినీతిని ఎత్తి చూపడం జరిగింది. వారు ఇతరుల నుండి తీసుకునేటప్పుడు పూర్తిగా కొలచి లేదా తూచి తీసుకునేవారు, ఇతరులకు ఇచ్చేటప్పుడు మటుకు తూనికల్లో కొలతల్లో ప్రతి ఒక్కరికీ ఎంతో కొంత నష్టం కలిగించేవారు. సమాజంలోని అసంఖ్యాక రుగ్మతల్లో ఎవరూ కాదనలేని దౌష్ట్యమున్న ఈ రోగాన్ని ఉదాహరణగా పేర్కొని ఇది పరలోకం పట్ల ఉపేక్షాభావం వల్ల ఉద్భవించిన తప్పనిసరి పరిణామమని తెలుపడం జరిగింది. ఒకరోజున దైవం సమక్షంలో హాజరయి రవ్వంతదానికీ లెక్క చూపవలసి ఉందన్న భావన జనుల్లో జాగృతం కానంత వరకు వారు దైనందిన వ్యవహారాల్లో పూర్తి నిజాయితీని అవలంబించ గలగడం అసాధ్యం. ఎవరయినా నిజాయితీని 'మంచి పాలసీ'గా భావించి చిన్న చిన్న వ్యవహారాల్లో నిజాయితీని ప్రదర్శించినా, అవినీతే 'ప్రయోజనకరమయిన పాలసీ'గా రుజువయ్యే సందర్భాలలో నిజాయితీని ఎంతమాత్రం అవలంబించలేడు. మనిషిలో నిజమయిన, స్థిరమయిన నిజాయితీ పుట్టాలంటే కేవలం దైవభీతి, పరలోక విశ్వాసం ద్వారానే సాధ్యం. ఇలాంటి సందర్భంలో నిజాయితి 'పాలసీ' కాదు, 'విధి' గా రూపొందుతుంది. మనిషి దాన్ని స్థిరంగా అవలంబించడం లేదా అవలంబించకపోవడం అన్నది ప్రపంచంలో కలిగే లాభనష్టాలపై ఆధారపడదు.

ఈ విధంగా నైతికతతో పరలోక విశ్వాసానికి గల సంబంధాన్ని

అత్యంత ప్రభావవంతంగా, మనోజ్ఞంగా ఎత్తిచూపిన తరువాత 7వ ఆయత్ నుండి 17వ ఆయత్ వరకు దుర్వర్తనుల కర్మపత్రాలను నేర వృత్తిగల వారి రిజిష్టరు (Black List)లో మొదటనే పొందుపరచడం జరుగుతోందన్న విషయంతోపాటు, పరలోకంలో వీరు తీవ్ర ఎనాళ్ళని చవిచూడవలసి ఉంటుందనే హెచ్చరిక ఉంది. ఆ తరువాత 18 నుండి 28వ ఆయత్ వరకు సద్వర్తనులకు లభించే ఉత్తమ పరిణామాల వివరణ ఉంది. వారి కర్మపత్రాలు ఉన్నత స్థానాల సజ్జనుల రిజిష్టరులో నమోదవుతున్నాయని, దానికి కాపలాగా సన్నిహిత దైవదూతలు నియమితులయి ఉన్నారని తెలుపడం జరిగింది.

చివరలో విశ్వాసులకు ఓదార్పు ఉంది. దానితోపాటు తిరస్కారులను హెచ్చరించడమూ జరిగింది. నేడు వీరు విశ్వసించే వారిని కించపరుస్తున్నారు, వీరే ప్రళయదినాన తమ ఈ వైఖరికి తీవ్ర మయిన దుష్పరిణామాన్ని యెదుర్కోబోతున్నారు. ఈ అపరాధుల దుర్దశ చూసి విశ్వాసులు, తమకు ఆ దుస్థితి తప్పినందుకు సంతసిస్తారు.

ఆయాతుహా ٣٦ (٨٣) سُوْرَةُ الْمُطَفِّفِيْنَ مَكِّيَّةٌ (٨٦) రుకూఆహా ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَيْلٌ لِّلْمُطَفِّفِيْنَ ۝١ الَّذِيْنَ اِذَا اكْتَالُوْا عَلَى النَّاسِ يَسْتَوْفُوْنَ ۝٢
وَاِذَا كَالُوْهُمْ اَوْ وَّزَنُوْهُمْ يُخْسِرُوْنَ ۝٣ اَلَا يَظُنُّ اُولٰٓئِكَ اَنَّهُمْ
مَّبْعُوْثُوْنَ ۝٤ لِيَوْمٍ عَظِيْمٍ ۝٥ يَّوْمَ يَقُوْمُ النَّاسُ لِرَبِّ الْعٰلَمِيْنَ ۝٦

36 ఆయత్‌లు | 83. అల్ ముతఫ్ఫిఫీన్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 6 దండె కొట్టే వారికి[1] వినాశం తప్పదు. వారు ఇతరుల నుండి తీసుకునేదయితే పూర్తిగానే తీసుకుంటారు, కాని వారికి కొలచి లేదా తూచి ఇవ్వలసి వస్తే నష్టం కలగజేస్తారు.[2] ఒక మహాదినాన[3] వీరిని లేపి తీసుకురావటం జరుగుతుందని వీరికి తెలియదా? ఆ రోజున జనులందరూ విశ్వప్రభువు సమక్షంలో నిలబడి ఉంటారు.

---

1. మూలంలో مُطَفِّفِيْن **ముతఫ్ఫిఫీన్** అనే పద ప్రయోగం ఉంది. అది تَطْفِيْف **తత్‌ఫీఫ్** అన్న ధాతువు నుండి ఉద్భవించిన పదం. అరబీ భాషలో **తత్‌ఫీఫ్** అన్న పదం చాలా అల్పమయిన, నీచమయిన విషయానికి వాడుతారు. పరిభాషలో **తత్‌ఫీఫ్** అంటే తూనికల్లోను, కొలతల్లోను, అక్రమమయిన తరుగుదల అని అర్థం. ఎందుకంటే ఈ పని చేసే వ్యక్తి ఒక పస్తుపు తూచి లేదా కొలచి ఇచ్చే టప్పుడు పెద్ద పరిమాణంలో కాజేయలేడు. చెయ్యివాటం చూపి ప్రతి కొనుగోలుదారుని వాటా నుంచి కొంచెం కొంచెం కాజేస్తూ ఉంటాడు. కొనేవానికి పాపం, అమ్మే వాడు ఎంత మోసం చేశాడో, ఎంత నష్టం కలిగించాడో అర్థమే కాదు.

2. దివ్యఖుర్‌ఆన్‌లో పలు చోట్ల తూనికలూ కొలతల్లో తరుగు చెయ్యడాన్ని కఠినంగా అధిక్షేపించడం జరిగింది. సరిగ్గా కొలవాలని, తూయాలని గట్టి తాకీదు చెయ్యడమూ జరిగింది. అన్ ఆమ్ సూరాలో, "కొలతల్లో, తూనికల్లో సంపూర్ణ న్యాయాన్ని పాటించండి, మేము ప్రతి వ్యక్తిపైన అతను మోయగలిగినంత బాధ్యతా భారాన్నే మోపుతాము." (ఆయత్ 152) అని ఉంది. బనీ ఇస్రాయీల్ సూరాలో, "కొలమానంతో ఇచ్చేటప్పుడు పూర్తిగా నింపి ఇవ్వండి, తూచేటప్పుడు సక్రమమయిన తక్కెడతో తూయండి" అని సెలవియ్యడం జరిగింది (ఆయత్ 25). రహ్మాన్ సూరాలో ఇలా తాకీదు ఉంది :"తరాజుల్లో అక్రమానికి పాల్పడకండి. సరిగ్గా, న్యాయంగా తూయండి. తరాజులో దండె కొట్టకండి." (ఆయత్ 8, 9). షుయైబ్ జాతిపై దైవశిక్ష అవతరించడానికి కారణమయింది ఈ అపరాధమే. ఆ జాతిలో కొలత, తూనికల్లో తరుగు చేసే రోగం సర్వత్రా వ్యాపించింది. తరువాత హజ్రత్ షుయైబ్ నిరంతరంగా హితబోధ చేసినప్పటికీ ఆ జాతి ఆ అపరాధం చేయడం మానలేదు.

3. ప్రళయ దినాన్ని మహాదినం అనడానికి కారణం,

كَلَّآ اِنَّ كِتٰبَ الْفُجَّارِ لَفِىْ سِجِّيْنٍ ۝ وَمَآ اَدْرٰىكَ مَا سِجِّيْنٌ ۝ كِتٰبٌ مَّرْقُوْمٌ ۝
وَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ ۝ الَّذِيْنَ يُكَذِّبُوْنَ بِيَوْمِ الدِّيْنِ ۝ وَمَا يُكَذِّبُ بِهٖٓ
اِلَّا كُلُّ مُعْتَدٍ اَثِيْمٍ ۝ اِذَا تُتْلٰى عَلَيْهِ اٰيٰتُنَا قَالَ اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ ۝ كَلَّا بَلْ ۜ
رَانَ عَلٰى قُلُوْبِهِمْ مَّا كَانُوْا يَكْسِبُوْنَ ۝ كَلَّآ اِنَّهُمْ عَنْ رَّبِّهِمْ يَوْمَئِذٍ لَّمَحْجُوْبُوْنَ ۝
ثُمَّ اِنَّهُمْ لَصَالُوا الْجَحِيْمِ ۝ ثُمَّ يُقَالُ هٰذَا الَّذِىْ كُنْتُمْ بِهٖ تُكَذِّبُوْنَ ۝

7 అదేమీ కాదు,[4] నిస్సందేహంగా దుష్టుల ఆచరణ అంతా కారాగారం చిట్టాలో నమోదయి ఉంది.[5]

8 – 17 ఆ కారాగారం చిట్టా అంటే ఏమిటో నీకేమయినా తెలుసా? అదొక వ్రాసిన పుస్తకం. ఆ రోజును, అబద్ధమని తృణీకరించే వారికి వినాశం తప్పదు. వారు ప్రతిఫల దినాన్ని అబద్ధమని త్రోసిపుచ్చే వారు. హద్దులు మీరే దుర్వర్తనుడే తప్ప మరెవరూ దాన్ని త్రోసిపుచ్చడు. అతనికి మా వచనాలను వినిపించినప్పుడు,[6] ఇవి పాతకాలపు కథలు అని అంటాడు. అది కాదు, నిజానికి వీరి గుండెలకు వీరు చేసుకున్న చెడుగుల త్రుప్పు పట్టుకుంది.[7] వీల్లేదు, నిజానికి వీరు, ఆ రోజున తమ ప్రభు దర్శనానికి నోచుకోరు.[8] ఆపైన వీరు నరకంలో పడిపోతారు. అప్పుడు, 'మీరు తిరస్కరిస్తూ ఉన్నది దీనినే' అని వీరితో చెప్పడం జరుగుతుంది.

ఆనాడు మానవులూ జిన్నులూ అందరి కర్మల లెక్కలు దైవన్యాయ సన్నిధిలో ఒకేసారి పరిశీలించడం జరుగుతుంది. శిక్ష లేదా సత్ఫలితాన్నిచ్చే ముఖ్యమయిన నిర్ణయాలు జరుగుతాయి.

4. అంటే ప్రపంచంలో ఈ అపరాధాలు చేసిన తరువాత తమను అలాగే వదలివేస్తారని, తాము ఎప్పటికయినా తమ దైవం సమక్షంలో సమాధానం చెప్పుకునే ఘడియ రాదని వీరు అనుకోవడం తప్పు అని అర్థం.

5. మూలంలో 'సిజ్జీన్' అనే పదం ఉంది. ఇది 'సిజ్న్' (జైలు, ఖైదు) అన్న ధాతువు నుండి ఉద్భవించింది. అయితే ఆ తరువాత దాని విశదీకరణను బట్టి తెలిసేదేమిటంటే ఆ పదం 'చిట్టా' (రిజిష్టర్)ను ఉద్దేశించింది. అందులో శిక్షార్హులయిన వారి కర్మలు వ్రాస్తారు.

6. అంటే ప్రతిఫల దినానికి సంబంధించిన సమాచారాన్ని తెలియజేసే ఆయత్‌లు అని అర్థం.

7. అంటే పరలోకంలో లభించే శిక్షను కాని బహూకరణను కాని కట్టుకథగా ఎంచడానికి సహేతుకమయిన కారణమేదీ లేదు. అయితే ఏ కారణం చేత వీరు దాన్ని కట్టుకథ అంటున్నారు? వీరి హృదయాలకు పట్టిన పాపాల త్రుప్పు కారణంగానే వీరు ఇదంతా కల్పన అనుకుంటున్నారు. అందువల్లనే ఆసాంతం సహేతుకం, సమంజసం అయిన మాట వారికి కట్టుకథగా అనిపిస్తోంది. ఈ త్రుప్పును దైవసందేశహరులు ఇలా విశదీకరించారు. దైవదాసుడు ఒక పాపం చేసినప్పుడు అతని హృదయానికి ఒక నల్లని మచ్చ ఏర్పడుతుంది. అతను పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలినట్లయితే ఆ మచ్చ మానిపోతుంది. అలాకాక అతను పాపాలకు పాల్పడుతూ ఉంటే అది హృదయాన్నంతటినీ ఆక్రమించుకుంటుంది. (ముస్నద్ అహ్మద్, తిర్మిజి, నసాయి, ఇబ్ను మాజ, ఇబ్నుజరీర్, హాకిమ్, ఇబ్ను అబీ హాతిమ్, ఇబ్ను హిబ్బాన్ తదితరుల ఉల్లేఖనాలు)

كَلَّآ إِنَّ كِتٰبَ الْأَبْرَارِ لَفِيْ عِلِّيِّيْنَ ۝١٨ وَمَآ أَدْرٰىكَ مَا عِلِّيُّوْنَ ۝١٩ كِتٰبٌ
مَّرْقُوْمٌ ۝٢٠ يَّشْهَدُهُ الْمُقَرَّبُوْنَ ۝٢١ إِنَّ الْأَبْرَارَ لَفِيْ نَعِيْمٍ ۝٢٢ عَلَى الْأَرَآئِكِ
يَنْظُرُوْنَ ۝٢٣ تَعْرِفُ فِيْ وُجُوْهِهِمْ نَضْرَةَ النَّعِيْمِ ۝٢٤ يُسْقَوْنَ
مِنْ رَّحِيْقٍ مَّخْتُوْمٍ ۝٢٥ خِتٰمُهٗ مِسْكٌ وَفِيْ ذٰلِكَ فَلْيَتَنَافَسِ
الْمُتَنَافِسُوْنَ ۝٢٦ وَمِزَاجُهٗ مِنْ تَسْنِيْمٍ ۝٢٧ عَيْنًا يَّشْرَبُ بِهَا الْمُقَرَّبُوْنَ ۝٢٨

18 - 26 అలా కాదు,[9] నిస్సందేహంగా సజ్జనుల ఆచరణల చిట్టా మహోన్నతులయిన వారి వద్ద ఉంది. ఆ మహోన్నతుల చిట్టా అంటే ఏమిటో మీకేమయినా తెలుసా? వ్రాసిన ఒక పుస్తకం. దాన్ని సన్నిహితులయిన దైవదూతలు కనిపెట్టుకుని ఉంటారు. నిస్సందేహంగా సజ్జనులయిన వారు సుఖంగా ఉంటారు. ఎత్తయిన ఆసనాలపైన కూర్చుని దర్శిస్తూ ఉంటారు. వారి ముఖాలపైన ఆనంద కళ ఇట్టే పసిగట్టగలవు. వారికి ఎంతో నాణ్యమయిన సీలు వేసిన మధువును త్రాగనిస్తారు. దానికి కస్తూరి సీలు వేసి ఉంటుంది.[10] పోటీపడి అగ్రగాములు కాదలచినవారు దీన్ని పొందడానికి పోటీపడే ప్రయత్నాలు చేయాలి.

27 - 28 ఆ మధువులో తస్నీమ్[11] మిశ్రమమయి ఉంటుంది. ఇదొక చెలమ. సన్నిహితులయిన వారు దీని నీటితోపాటే మధువును సేవిస్తారు.

---

8. అంటే, సజ్జనులయిన భాగ్యవంతులకు ప్రాప్తమయ్యే దైవదర్శన గౌరవ పురస్కారానికి వీరు నోచుకోరు అని అర్థం. (వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం, సం.9, అల్ కియామ : పాదసూచి – 17)

9. అంటే శిక్ష, బహుమానాల ప్రాప్తి అసంభవమని వీరు తలచడం తప్పు అని అర్థం.

10. మూలంలోని పదాలు خِتٰمُهٗ مِسْكٌ ఖితాముహూ మిస్కున్ అనే మాటలకు ఒక భావం ఆ మధువు నిలువ చేసిన పాత్రలకు, మట్టి లేదా మైనం మూతలు వేసే బదులు కస్తూరి మూత వేసి సీలుచేసి ఉంటుంది. ఈ అర్థాన్ని బట్టి అది అత్యుత్తమ రకానికి చెందిన మధువు అనీ, సెలయేళ్ళల్లో పారే మధువు కన్నా ఎంతో శుద్ధమయినదీ నాణ్యమయినదీ అని, దాన్ని స్వర్గంలోని సేవకులు కస్తూరి సీలువేసి ఉన్న పాత్రల్లో తీసుకు వచ్చి స్వర్గవాసులకు అందిస్తారని ఈ ఆయత్ భావం. మరో అర్థం ప్రకారం ఆ మధువు, త్రాగేవారి కంఠంలోకి దిగగానే వారికి కస్తూరి పరిమళం వస్తుంది. ఇది ప్రపంచంలోని మద్యానికి పూర్తిగా భిన్నమయింది. ప్రపంచంలో మద్యం సీసాల మూత తీయగానే ఘాటైన దుర్వాసన ముక్కును బద్దలు కొడుతుంది. త్రాగుతున్నప్పుడు కూడా దుర్గంధం వస్తూనే ఉంటుంది. అది గొంతు నుంచి దిగుతున్నప్పుడు దాని కుళ్ళు వాసన నసాళానికి తాకుతుంది. ఈ కారణంగా వెగటు, వికారం త్రాగేవారి ముఖాలలో కనిపిస్తాయి.

11. తస్నీమ్ అంటే ఔన్నత్యం అని అర్థం. ఒక సేలయేరును తస్నీమ్ అని అంటే, అది ఎగువ నుంచి దిగువకు ప్రవహించేదని అర్థం.

إِنَّ الَّذِينَ أَجْرَمُوا كَانُوا مِنَ الَّذِينَ آمَنُوا يَضْحَكُونَ ﴿٢٩﴾ وَإِذَا مَرُّوا بِهِمْ يَتَغَامَزُونَ ﴿٣٠﴾
وَإِذَا انقَلَبُوا إِلَىٰ أَهْلِهِمُ انقَلَبُوا فَكِهِينَ ﴿٣١﴾ وَإِذَا رَأَوْهُمْ قَالُوا إِنَّ هَٰؤُلَاءِ
لَضَالُّونَ ﴿٣٢﴾ وَمَا أُرْسِلُوا عَلَيْهِمْ حَافِظِينَ ﴿٣٣﴾ فَالْيَوْمَ الَّذِينَ آمَنُوا مِنَ الْكُفَّارِ
يَضْحَكُونَ ﴿٣٤﴾ عَلَى الْأَرَائِكِ يَنظُرُونَ ﴿٣٥﴾ هَلْ ثُوِّبَ الْكُفَّارُ مَا كَانُوا يَفْعَلُونَ ﴿٣٦﴾ ع ١

29 - 36 ప్రపంచంలో అపరాధులయిన వారు విశ్వసించిన వారి పట్ల అవహేళన చేసేవారు. వారున్న వైపుగా వెళ్ళినట్లయితే కన్ను కొట్టి, సైగలు చేసుకునే వారు. తమ ఇండ్లకు మరలినప్పుడు నవ్వులాడుకుంటూ మరలేవారు.[12] వారిని చూసినప్పుడు, 'వీరు మతి చలించినవారు'[13]అని అనేవారు. నిజానికి విశ్వాసులపైన వీరిని కాపలాదారులుగా నియమించి పంపడం జరగలేదు.[14] నేడు విశ్వసించిన వారు తిరస్కారుల్ని చూసి నవ్వుకుంటున్నారు. ఆసనాలపైన కూర్చుని వారికి పట్టిన గతిని తిలకిస్తున్నారు. తిరస్కారులకు, వారు చేస్తూ ఉండిన చేష్టల ప్రతిఫలం ఇలా దొరికిందిగా.[15] ع ١

12. అంటే వారు తిరిగి వచ్చేటప్పుడు, 'ఈ రోజు భలే తమాషాగా సాగింది. ఫలానా ముస్లిమ్‌ని నేను ఆట పట్టించాను. అతనిపై భలే విసుర్లు విసిరాను. బాగా ఆనందించాము. అతనికి నలుగురిలో బాగా నగుబాటయింది' అనుకుంటూ వస్తారు.

13. 'వీరికి అసలు బుద్ధి తక్కువ. వీరు కోరి ప్రపంచ ప్రయోజనాలకు, రుచులకు దూరమయ్యారు. సకల ప్రమాదాలను, అష్టకష్టాలను కొనితెచ్చుకున్నారు. ఎందుకు? ముహమ్మద్ (స) వీళ్లను పరలోకం అనే స్వర్గనరకాల చక్రబంధంలో పడేశాడు. మరణించిన తరువాత స్వర్గం లభిస్తుందన్న వాగ్దానానికి నిరాధారమయిన ఆశతో కళ్ళ ముందర ఉన్న దాన్ని వదలుకుంటున్నారు. మరో ప్రపంచంలో నరకముందని అక్కడి శిక్షవట్ల భయపెట్టినందుకు భ్రమకు లోనయి, నేడు ప్రాప్తమవుతున్న కష్టాలను భరిస్తున్నారు.'

14. ఈ చిన్న వాక్యంలో ఎగతాళి చేసే వారికి ఎంతో గుణపాఠం గరిపే హెచ్చరిక ఉంది. భావమేమిటంటే, ముస్లిములు విశ్వసించినదంతా కాస్సేపు అబద్ధమే అనుకున్నా వారివల్ల మీకు (తిరస్కారులకు) నష్టమేమీ లేదు కదా? వారు సత్యమని నమ్మినదాని ఆధారంగా వారంతట వారు ఒక ప్రత్యేక జీవన వైఖరి నవలంబిస్తున్నారు. మిమ్మల్ని పట్టించుకోని వారితో గిల్లికజ్జాలు పెట్టుకునేందుకు, మీకు ఏ నష్టమూ కలిగించని వారికి అనవసరంగా మీరు కష్టం కలిగించేందుకు, దేవుడే మయినా మిమ్మల్ని సిపాయిలుగా పంపాడా??

15. ఇది సున్నితమయిన వ్యంగోక్తి. తిరస్కారులు పుణ్యకార్యంగా భావించి ముస్లిములను వేధించేవారు. వారి ఊహలకు భిన్నంగా విశ్వాసులు స్వర్గంలో హాయిగా కూర్చొని నరకంలోని ఈ తిరస్కారుల దుస్థితి చూసి, తిరస్కారులకు తగిన ప్రతిఫలమే లభించింది అని అనుకుంటారు. అదే విషయాన్ని ఇక్కడ ప్రస్తావించడం జరిగింది.

ప్రవేశిక

84. అల్ ఇన్‌షికాక్

పేరు: తొలి ఆయత్‌లోని اِنْشَقَّتْ ఇన్‌షక్కత్ అన్న పదం నుండి గ్రహించినది. **ఇన్షికాక్** అన్న మూలానికి చిరిగిపోవడం, చిట్లిపోవడం అని అర్థం. ఆకాశం చిట్లిపోయే ప్రస్తావన ఉన్న సూరా అని సూచించడానికి ఈ పేరు పెట్టారు.

అవతరణ కాలం: ఇది కూడా మక్కా కాలపు ప్రారంభ దశలో అవతరించిన సూరాల్లోనిదే. ఇందులోని ఎషయాలను బట్టి అప్పటికి ఇంకా ముస్లిములపైన దౌర్జన్యకాండ మొదలవలేదు. కాని ఖుర్‌ఆన్ సందేశాన్ని మక్కాలో బహిరంగంగా ఖండిస్తున్నారు. ఎప్పటికయినా ప్రళయం సంభవిస్తుందన్న మాటనూ, తాము తమ ప్రభు సమక్షంలో జవాబు చెప్పుకోడానికి హాజరు కావలసి వస్తుందని నమ్మడానికీ మక్కావాసులు నిరాకరిస్తున్నారు.

ప్రధాన విషయం, చర్చనీయాంశం: దీని ప్రధాన ఎషయం ప్రళయం, పరలోకం.

1-5 ప్రళయ స్థితిని ఎవరించడమే కాక అది తథ్యమని, ధర్మబద్ధమని ఆధారాలు చూపడం జరిగింది. ప్రళయం వాడు సంభవించే ఉదంతాలలో భాగంగా ఆకాశం చిట్లిపోతుందని, భూమి సమతల మైదానంగా మారిపోతుందని, భూగర్భంలో ఉన్నదంతా (అంటే మృత మానవుల అవశేషాలు, వారి ఆచరణల సాక్ష్యాధారాలు) వెలికి తీసివేసి అది బయటపడవేస్తుందని, ఆ తరువాత అందులో ఏమీ మిగలదని తెలుపడం జరిగింది. భూమ్యాకాశాలు దేవుని సృష్టితాలే కాబట్టి అవి అలా ఆయన చెయ్యాలని ఇచ్చే ఆదేశాన్ని కాదనలేవు. అదే వాటి ధర్మం అని పై ఉదంతాలకు ఆధారంగా పేర్కొనడం జరిగింది.

6 - 19 మనిషికి స్పృహ ఉన్నా లేకపోయినా ఎట్టి పరిస్థితిలోనూ అతను తన ప్రభు సమక్షంలో హాజరయ్యే దిశగా ఇష్టంగానో, అయిష్టంగానో సాగిపోతున్నాడు. ఆ తరువాత మానవులంతా రెండు భాగాలుగా ఎడిపోతారు. ఒక వర్గం వారికి కర్మల పత్రాన్ని కుడి చేతికి ఇవ్వడం జరుగుతుంది. వారు కఠిన ఎచారణ లేకుండా క్షమాపణకు నోచుకుంటారు. రెండవ వర్గం వారికి కర్మల పత్రం వారి వీపు వెనకగా ఇస్తారు. తమకు చావు వస్తే బావుంటుందని వారు అనుకుంటారు. కాని చావురాదు. వారిని నరకంలో పడవేస్తారు. వారికి సంభవించే ఈ పరిణామానికి కారణం, తాము ఏ నాటికయినా దైవం సమక్షంలో జవాబు చెప్పుకోవడానికి హాజరు కానవసరం లేదనే అపోహలో పడి ప్రపంచంలో నిర్భయంగా గడపడం. వాస్తవానికి వారి ప్రభువు వారు చేసేదంతా గమనిస్తూనే ఉన్నాడు. జవాబు చెప్పుకోకుండా వారిని వదలివెయ్యడానికి కారణమే లేదు. ఏ ఎధంగా సూర్యాస్తమయం తరువాత అరుణకాంతులు ఉద్భవిస్తాయో, ఏ ఎధంగా పగటి వెనక రేయి అవతరిస్తుందో, అప్పుడు ఏ ఎధంగా మనుషులు, జంతువులు తమ తమ నివాసాలకు మరలుతారో, నెల రాజు ఎలా వెలవంక నుండి పూర్ణబింబంగా మారుతాడో - ఇదంతా జరగడం ఏ ఎధంగానయితే తథ్యమో అదే ఎధంగా వారు ప్రపంచ జీవితానంతరం పరలోకపు సద్ఫలిత దుష్ఫలితాలను దశల వారీగా చేరుతారనడంలో సందేహం లేదు.

చివరిలో ఖుర్‌ఆన్ ఎని దైవం ఎదుట తలవంచడానికి బదులు దాని సత్యతను తిరస్కరిస్తున్న తిరస్కారులకు బాధాకరమయిన శిక్ష లభించే వార్తను అందించడంతో పాటు ఎశ్వసించి సదాచార పరాయణులయిన వారికి ఎనలేని సద్ఫలితాల శుభవార్త ఎనిపించడమూ జరిగింది.

ركوعها ١ | سُوْرَةُ الْاِنْشِقَاقِ مَكِّيَّةٌ (٨٣) (٨٤) | اياتها ٢٥

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِذَا السَّمَآءُ انْشَقَّتْ ۙ﴿١﴾ وَاَذِنَتْ لِرَبِّهَا وَحُقَّتْ ۙ﴿٢﴾ وَاِذَا الْاَرْضُ مُدَّتْ ۙ﴿٣﴾ وَاَلْقَتْ مَا فِيْهَا وَ
تَخَلَّتْ ۙ﴿٤﴾ وَاَذِنَتْ لِرَبِّهَا وَحُقَّتْ ۙ﴿٥﴾ يٰۤاَيُّهَا الْاِنْسَانُ اِنَّكَ كَادِحٌ اِلٰى رَبِّكَ كَدْحًا فَمُلٰقِيْهِ ۚ﴿٦﴾

25 ఆయత్‌లు | 84. అల్ ఇన్‌షిఖాక్ | మక్కా అవతరణ | 1 రూకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 15 ఆకాశం చీలిపోయినప్పుడు, అది తన ప్రభువు ఆదేశపాలన చేసినప్పుడు[1] – ఇదే (ప్రభువు ఆదేశపాలనే) దాని ధర్మం కూడా–నేలను పరచివేసినపుడు,[2] అందులో ఉన్నదంతా బయటికి పారవేసి, అది ఖాళీ అయిపోయినప్పుడు.[3] అది తన ప్రభువు ఆజ్ఞాపాలన చేసినప్పుడు[4] – దానికి ఇదే (ప్రభువాజ్ఞాపాలనే) ధర్మం కూడా– మానవుడా, నీవు నెమ్మది నెమ్మదిగా నీ ప్రభువు దిశగానే సాగిపోతున్నావు,[5] ఆయన్ని కలుపబోతున్నావు.

1. మూలంలో, اَذِنَتْ لِرَبِّهَا 'అది తన ప్రభువు ఆజ్ఞను వింటుంది' అన్న పదాలు ఉన్నాయి. కాని అరబీ నుడికారం రీత్యా سَمِعَتْ 'అతను మాట విన్నాడు' అంటే కేవలం ఆదేశం విన్నాడని అర్థం కాదు. అతను ఆదేశాన్ని విని ఆజ్ఞాబద్ధుడయిన వానిలా దాన్ని పాలించాడని, ఏ మాత్రం దాన్ని జవదాటలేదని అర్థం వస్తుంది.

2. భూమిని పరచడం అంటే, సముద్రాలు, నదీనదాలు అన్నింటినీ పూడ్చివేయడం, పర్వతాల్ని పిండిపిండి చేసి పరచివేయడం, మెట్టపల్లాలన్నీ సమం చేసి భూమిని సమతల మైదానంలా మార్చివెయ్యడం అని భావం. 'తాహా' సూరాలో ఈ విషయాన్ని ఇలా అభివర్ణించడం జరిగింది: 'అల్లాహ్ దాన్ని ఒక సమతల మైదానంలా చేస్తాడు. అందులో మీరు ఎటువంటి ముడతనయినా మడతనయినా కానలేరు' (ఆయత్‌లు 106, 107). హాకిం తన కృతి ముస్తద్‌రక్‌లో శ్రేష్ఠమయిన ప్రమాణంతో, హాఫిజ్ జాబిర్ బిన్ అబ్దుల్లా ప్రస్తావించినట్లు దైవప్రవక్త (స) చెప్పిన ఈ సూక్తిని ఉటంకించారు:

"ప్రళయ దినాన భూమిని తివాచీలా పరచివెయ్యడం జరుగుతుంది. అప్పటికీ మానవులకు దాని మీద కాలు మోపే స్థలం మటుకే దొరుకుతుంది." ఈ మాటను అర్థం చేసుకునేందుకు ఒక వాస్తవం దృష్టిలో ఉండాలి. ఆ రోజున సృష్టి మొదలు ప్రళయం వరకు పుట్టిన మానవులసందరినీ ఒకేసారి బ్రతికించి దైవ న్యాయస్థానంలో హాజరుపరుస్తారు, అంతటి మహా జన సమూహాన్ని సమావేశపరచడానికి సముద్రాలను, నదుల్ని, పర్వతాలను, అడవుల్ని, మెట్టపల్లాలను సమం చేసి భూమండలాన్నంతటినీ ఒక సమతల మైదానంగా మార్చడం అనివార్యం. అప్పుడే మానవాళి అంతటికీ నిలబడే చోటయినా దొరుకుతుంది.

3. భావమేమిటంటే చనిపోయి, భూమి లోపల ఉన్న మానవుల సందరినీ అది బయటికి తీసి పడవేస్తుంది. అలాగే వారు చేసిన కర్మల సాక్ష్యాధారాలతో సహా అందులో ఉన్నవన్నీ పూర్తిగా బయటపడతాయి. ఏ వస్తువు అందులో దాగి, అణిగి ఉండిపోదు.

4. ఈ సంఘటనలన్నీ జరిగినప్పుడు ఏమవుతుందో విశద పరచలేదు. ఎందువల్లనంటే ఆ తరువాత వచ్చే విషయం దాన్ని ఎలాగూ వ్యక్తపరుస్తోంది: మానవుడా, నీవు నీ ప్రభువు వద్దకు సాగిపోతున్నావు. ఆయన సమక్షంలో హాజరు కాబోతున్నావు.

فَاَمَّا مَنْ اُوْتِیَ كِتٰبَهٗ بِیَمِیْنِهٖ ۙ فَسَوْفَ یُحَاسَبُ حِسَابًا یَّسِیْرًا ۙ وَّیَنْقَلِبُ اِلٰۤی اَهْلِهٖ
مَسْرُوْرًا ؕ وَاَمَّا مَنْ اُوْتِیَ كِتٰبَهٗ وَرَآءَ ظَهْرِهٖ ۙ فَسَوْفَ یَدْعُوْا ثُبُوْرًا ۙ وَّیَصْلٰی سَعِیْرًا ؕ
اِنَّهٗ كَانَ فِیْۤ اَهْلِهٖ مَسْرُوْرًا ؕ اِنَّهٗ ظَنَّ اَنْ لَّنْ یَّحُوْرَ ؕ بَلٰۤی ۚ اِنَّ رَبَّهٗ كَانَ بِهٖ بَصِیْرًا ؕ

తరువాత ఎవరి ఆచరణల పత్రం అతని కుడి చెయ్యికి అందుతుందో అతని లెక్క తేలికగా చూడటం జరుగుతుంది.[6] అతను తన వారి వద్దకు ఆనందంతో మరలిపోతాడు.[7] పోతే, ఎవరి ఆచరణల పత్రం అతని వీపు వెనకగా ఇవ్వబడుతుందో[8] అతను చావునే కోరుకుంటాడు. మండే అగ్నిలో పడిపోతాడు. అతను తన ఇంటిల్లిపాదితో విలాసమయంగా గడిపేవాడు;[9] తనకిక మరలవలసి లేదని తలపోశాడు – అదెలా సాధ్యం, అతని ప్రభువు అతని చేష్టలు చూస్తూనే ఉన్నాడు.[10]

నీ కర్మలపత్రం నీకు ఇస్తారు. నీ కర్మల పత్రం ప్రకారం నీకు బహుమానమో శిక్షో ప్రాప్తం కాబోతోంది.

5. నీవు ప్రపంచంలో చేస్తున్న కృషి, ప్రయత్నాలు, కార్యకలాపాలు ఇదంతా కేవలం ప్రపంచ జీవితం వరకు మాత్రమేనని, ప్రపంచ ప్రయోజనాల కొరకు మటుకేనని అనుకుంటున్నావు. కాని వాస్తవానికి నీవు అచేతనంగానో, సచేతనంగానో కదలి వెళుతున్నది నీ ప్రభువు వద్దకే. చివరికి నీవు అక్కడికే చేరవలసి ఉంది.

6. అంటే అతన్ని కఠినంగా లెక్క అడగటం జరగదు. అతన్ని నీవు ఫలానా పనులు ఎందుకు చేశావు? వాటికి నీ సంజాయిషీ ఏమిటి అని అడగటం జరగదు. అతను చేసిన మంచి పనులతో పాటు అతను చేసిన చెడులు కూడా అతని కర్మపత్రంలో తప్పక ఉంటాయి. కాని అతను చేసిన సత్కార్యాల బరువు చెడులకన్నా అధికమయినదిగా ఉండటం వల్ల అతని దోషాల పట్ల మెతకదనం వహించి అతన్ని క్షమించడం జరుగుతుంది. దివ్యఖుర్‌ఆన్‌లో దుష్కర్మలు చేసిన వారి లెక్కలు కఠినంగా చూడటానికి سُوْءُ الْحِسَابِ **'చెడ్డగా లెక్క చూడటం'** అన్న పదాల ప్రయోగముంది (అర్ రాద్ : 18). సత్కార్యాలాచరించిన వారి పట్ల, "వారి సత్కార్యాలను మేము స్వీకరించి, వారి చెడుగులను మన్నించి వేస్తాము" (అల్ అహ్‌కాఫ్: 16) అనడం జరిగింది. ప్రవనందేశహరులు (స) దీని వివరణగా సెలవిచ్చిన దాన్ని ఇమామ్ అహ్మద్, బుఖారి, ముస్లిమ్, తిర్మిజి, నసాయి, అబూదావూద్, హాకిమ్, ఇబ్నుజరీర్, అబ్దుల్లా బిన్ హుమైద్, ఇబ్ను మర్దూయ ప్రభృతులు విభిన్న పదాలలో హజ్రత్ ఆయిషా ఉల్లేఖించినట్లు పేర్కొన్నారు. ఒక ఉల్లేఖనంలో ప్రవక్త మహనీయులు (స), 'ఎవరి లెక్కలయితే చూడటం జరుగుతుందో, అతను చచ్చినట్లే' అన్నారు. దానికి హజ్రత్ ఆయిషా (ర), 'దైవప్రవక్తా, అల్లాహ్, ఎవరి కర్మపత్రం కుడిచెయ్యిలో పెడతాడో అతని లెక్క తేలికగా చూడటం జరుగుతుందని సెలవియ్యలేదా?' అని అడిగారు. అప్పుడు ప్రవక్త (స) సమాధానంగా 'ఇది కేవలం కర్మల విషయం. కాని ఎవరినయితే అడగటం జరుగుతుందో అతను చస్తాడన్నమాట' అని సెలవిచ్చారు. మరో ఉల్లేఖనంలో ఒకసారి దైవప్రవక్త (స) నమాజ్‌లో 'దేవా, నా లెక్క తేలిగ్గా చూడు' అని వేడుకోవడం తాను విన్నట్లు హజ్రత్ ఆయిషా (ర) చెప్పారు. ఆయన సలామ్ పలికి నమాజ్ ముగించిన తరువాత నేను దానికి అర్థమడిగాను. ఆయన ఇలా సెలవిచ్చారు: "తేలికగా లెక్క చూడటమంటే, దానుని కర్మపత్రం చూసి అతన్ని మన్నించడం అన్నమాట. ఆయిషా, ఆ రోజున ఎవరి లెక్కల విచారణ జరుగుతుందో అతని వినాశం తప్పదనుకో."

7. 'తనవారు' అంటే, అతని భార్యాపిల్లలు, బంధువర్గం, సహచరులు అని అర్థం. వారు కూడా తనలాగే మన్నింపు పొందినవారయి ఉంటారు.

8. **'అల్ హాక్క'** సూరాలో 'ఎవరి కర్మల పత్రం అతని ఎడమ చేతికి దొరుకుతుందో' అని ఉంది. ఇక్కడ 'అతని వీపు వెనక వైపుగా ఇస్తారు' అని ఉంది. బహుశా అప్పటి యదార్థ రూపం ప్రకారం, ఆ వ్యక్తి తనకు కర్మపత్రం కుడి చేతికే లభించే విషయంలో తొలి నుంచే నిస్పృహకు లోనయి ఉంటాడు. ఎందు

فَلَآ أُقْسِمُ بِالشَّفَقِ ﴿١٦﴾ وَالَّيْلِ وَمَا وَسَقَ ﴿١٧﴾ وَالْقَمَرِ إِذَا اتَّسَقَ ﴿١٨﴾ لَتَرْكَبُنَّ طَبَقًا عَن طَبَقٍ ﴿١٩﴾ فَمَا
لَهُمْ لَا يُؤْمِنُونَ ﴿٢٠﴾ وَإِذَا قُرِئَ عَلَيْهِمُ الْقُرْآنُ لَا يَسْجُدُونَ ﴿٢١﴾ بَلِ الَّذِينَ كَفَرُوا يُكَذِّبُونَ ﴿٢٢﴾

16 – 25 కాదు, నేను ప్రమాణం చేస్తున్నాను – సంధ్యారుణిమ మీద, రేయి మీద, అది ప్రోగుచేసుకునే దాని మీద, నిండు చంద్రుడయ్యే వెన్నెల రేడు మీద – మీరు తప్పనిసరిగా ఒక స్థితి నుండి మరొక స్థితికి దశల వారీగా సాగిపోవలసిందే.[11] అయితే వీరికేమయింది, విశ్వసించరు; ఖుర్‌ఆన్ వారి ముందు చదివినపుడు సజ్దా చెయ్యరు?[12] పైగా ఈ తిరస్కారులు అబద్ధమని త్రోసిపుచ్చుతున్నారు.

కంటే అతనికి తన చేష్టలు బాగా తెలుసు. తన కర్మల పత్రం ఎడమ చేతిలో అందుతుందని అతనికి గట్టి నమ్మకం కలుగుతుంది. అయితే యావత్తు సృష్టి సమక్షంలో ఎడమ చేతికి కర్మపత్రం తీసుకోవడం అతనికి సిగ్గు అనిపిస్తుంది. అందువల్ల అతను తన ఎడమ చెయ్యి వెనక్కి పెట్టుకుంటాడు. కాని ఈ ఉపాయం వల్ల అతను తన చిట్టా చేతికి తీసుకోకుండా తప్పించుకోలేడు. ఎట్టి పరిస్థితిలోనూ దాన్ని అతని చేతిలోపెట్టడం తప్పదు– అతను చెయ్యిచాచి తీసుకున్నా లేదా చేతిని వీపు వెనక దాచుకున్నా.

9. అంటే అతని స్థితి సాధుగుణ సంపన్నులయిన దేవుని దాసుల స్థితికి భిన్నంగా ఉండేది. వారిని గురించి అత్ తూర్ సూరా (ఆయత్ : 26) లో ఇలా వర్ణించడం జరిగింది: వారు తమ ఇండ్లల్లో దైవానికి భయపడి జీవితం గడిపేవారు. అంటే తాము భార్యా పిల్లల వ్యామోహంలోపడి, వారి ప్రపంచాన్ని తీర్చిదిద్ద దానికిగాను తమ పరలోకాన్ని సర్వనాశనం చేసుకోవడం లేదు కదా అన్న భయం వారిని సతతం పీడిస్తూ ఉండేది. దీనికి భిన్నంగా ఈ వ్యక్తి తన ఇంట్లో నిశ్చింతగా సుఖభోగాలు అనుభవిస్తూ తన భార్యా పిల్లలు విలాసవంతమయిన జీవితం గడిపేలా చేసేవాడు – దానికి ఎన్ని అధర్మ సంపాదనలు, అక్రమ సంపాదనలు చెయ్యవలసి వచ్చినా, ఎందరి హక్కులు కొల్లగొట్టి ఈ విలాసాలను సంపాయించవలసి వచ్చినా, ఈ రుచులు మరగడానికి దైవం విధించిన ఎన్ని హద్దుల్ని కాలరాయవలసి వచ్చినా అతను భీతరు చేసేవాడు కాదు.

10. అంటే అతను చేస్తున్న చేష్టల్ని వద్దించుకోకుండా వదలి వెయ్యడం, తన సమక్షాన పిలిపించి విచారించకపోవడం అన్నది దేవుని న్యాయశీలతకు, ఆయన వివేచనా విజ్ఞతలకు విరుద్ధమయినది.

11. అంటే మీరు ఒకే స్థితిలో ఉండరు. యవ్వనం నుండి వృద్ధాప్యం, వృద్ధాప్యం నుండి మృత్యువు, మృత్యువు నుండి బర్జఖ్, బర్జఖ్ నుండి పునర్జీవనం, పునర్జీవనం నుండి హాష్ర్ (పునరుత్థాన) మైదానం, తరువాత లెక్కల (పాపపుణ్యాల) విచారణ, ఆ తరువాత శిక్షా సుభిక్షల అనేక దశల్ని మీరు తప్పనిసరిగా దాటవలసి ఉంది. దీనికి మూడు విషయాల ప్రమాణాలను చూపడం జరిగింది. సూర్యాస్తమయం తరువాత దిఙ్మండలంలో అరుణిమ వ్యాపించడం, పగటి తరువాత రేయిచీకటి ఆవరించడం, ఆ సమయాన ధరిత్రిలో వ్యాపించిన మానవులు, జంతురాశి తమ తమ స్థావరాలకు వచ్చి చేరడం, చంద్రుడు నెలవంక స్థాయినుంచి క్రమానుగతంగా పెరిగి పూర్ణబింబంగా రూపొందడం – ఇవన్నీ బహిరంగంగా సాక్ష్యమిచ్చే కొన్ని విషయాలు. ఇవి, మానవుడు నివసించే ఈ విశ్వంలో ఎక్కడా స్తబ్ధత అన్నది లేదని, ఒక నిరంతర పరివర్తన, అంచెలంచెలుగా మార్పు, ఎల్లెడలా కానవస్తుందని చాటుతున్నాయి. కనుక చివరి శ్వాసతోనే ఈ వ్యవహారమంతా ముగుస్తుందని తిరస్కారులు భావించడం సరికాదు.

12. అంటే వారి హృదయంలో దైవభీతి జనించదు, వారు ఆయన ముందు తలవంచరు. ఈ ఆయత్ పఠించినప్పుడు ప్రవక్త మహనీయులు (స) సజ్దా చేసినట్లుగా నిరూపణ ఉంది. ఇమామ్ మాలిక్, ముస్లిమ్, నసాయి ప్రభృతులు ప్రస్తావించిన ఉల్లేఖనంలో హజ్రత్ అబూ హురైరా (ర) నమాజ్‌లో ఈ సూరా చదివి ఈ ఆయత్ వచ్చినప్పుడు సజ్దా చేశారని తెలిపారు. ఇంకా దైవప్రవక్త కూడా ఈ ఆయత్ చదివి సజ్దా చేసినట్లు అబూ హురైరా చెప్పారు.

وَاللّٰهُ اَعْلَمُ بِمَا يُوْعُوْنَ ﴿٢٣﴾ فَبَشِّرْهُمْ بِعَذَابٍ اَلِيْمٍ ﴿٢٤﴾ اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا

وَعَمِلُوا الصّٰلِحٰتِ لَهُمْ اَجْرٌ غَيْرُ مَمْنُوْنٍ ﴿٢٥﴾

ع ٢١

నిజానికి వీరు (తమ ఆచరణ పత్రంలో) కూడబెడుతున్న వాటిని అల్లాహ్ బాగా ఎరుగు.[13] కాబట్టి వారికి వ్యధాభరితమయిన యాతన శుభవార్తనివ్వు. అయితే విశ్వసించిన వారికి, సత్క్రియలు చేసిన వారికి ఎన్నడూ ముగియని ప్రతిఫలం లభిస్తుంది. (ع ٢١)

బుఖారి, ముస్లిమ్, అబూదావూద్, నసాయి ఉల్లేఖనంలో అబూ రాఫె తెలిపినట్లు ఇలా ఉంది: హజ్రత్ అబూ హురైరా ఇషా నమాజ్‌లో ఈ సూరా పఠించారు, సజ్దా చేశారు. నేను కారణం అడగ్గా ఆయన, 'నేను అబుల్ కాసిం (మహనీయ ముహమ్మద్-స) వెనక నమాజ్ చేశాను. దైవప్రవక్త ఈ ఆయత్ చదివి సజ్దా చేశారు. అందువల్ల నేను తుది శ్వాస వరకూ ఈ ఆయత్ పఠిస్తే సజ్దా చేస్తూ ఉంటాను' అని అన్నారు. ముస్లిమ్, అబూ దావూద్, తిర్మిజి, నసాయి, ఇబ్నుమాజ తదితరులు మరో ఉల్లేఖనాన్ని ప్రస్తావించారు. అందులో హజ్రత్ అబూ హురైరా ఇలా అన్నారు: "మేము దైవ ప్రవక్త (స) వెనుక ఈ సూరాలోను, **ఇక్రా బిస్మి రబ్బిక**..... సూరాలోను సజ్దా చేశాము."

13. మరో భావం ఏమిటంటే వీరు తమ అంతర్యాల్లో తిరస్కారం, వైషమ్యం, సత్య విరోధం, దుష్ట సంకల్పాల మాలిన్యాన్ని నింపుకు పెట్టుకున్నారు. అల్లాహ్‌కు ఇది బాగా తెలుసు.

ప్రవేశిక

85. అల్ బురూజ్

పేరు: తొలి ఆయతలోని **'అల్ బురూజ్'** అనే పదాన్నే దీని పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం: ఇందులోని ఎషయాన్ని బట్టి మక్కాలో ఈ సూరా అవతరించిన కాలంలో ముస్లిముల మీద హింసా దౌర్జన్యాలు పతాకస్థాయిలో కొనసాగుతున్నాయి. మక్కా తిరస్కారులు ముస్లిములను తీవ్రాతి తీవ్రమయిన యాతనలకు గురిచేసి, వారు ఎశ్వాసాన్ని వదలుకునేలా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : దీని ప్రధాన ఎషయం, ఎశ్వసించే వారిపైన తిరస్కారులు జరుపుతున్న హింసా దౌర్జన్యాల వల్ల కలిగే దుష్పరిణామాన్ని గురించి వారిని హెచ్చరించడం. అటు ఎశ్వసించిన వారిని ఓదార్చి, వారు ఈ దౌర్జన్యాల మధ్య స్థిరంగా నిలబడితే వారి ఈ స్థయిర్యానికి అత్యుత్తమ ప్రతిఫలం లభిస్తుందని, అల్లాహ్ ఈ దౌర్జన్యకారులపైన ప్రతీకారాన్ని తీర్చుకుంటాడని హామీనివ్వడం.

ఈ సందర్భంలో తొలుత **అస్‌హాబుల్ ఉఖ్‌దూద్** (గుండం వారి) గాధను ఎనిపించడం జరిగింది. వారు ఎశ్వసించిన వారిని అగ్ని గుండంలో ఎసిరి కాల్చివేశారు. ఈ గాధ రూపంలో కొన్ని ఎషయాలు ఇటు ఎశ్వాసులకు, అటు తిరస్కారులకు కూడా గుర్తుండేలా చెయ్యడం జరిగింది. ఒకటి, గుండం వారు ఏ ఎధంగా దేవుని అఖాపానికి, ఆయన శిక్షకు అర్హులయ్యారో అదే ఎధంగా మక్కా సర్దారులు సయితం శిక్షకు పాత్రులవుతున్నారు. రెండు, ఎశ్వసించిన వారు ఆవాడు అగ్ని గుండంలో పడి ప్రాణాలు త్యజించడానికయినా అంగీకరించి, ఎశ్వాసాన్ని వదలుకోడానికి నిరాకరించినట్లే నేడు కూడా ఎశ్వాసులు కఠినాతి కఠినమయిన యాతనలనయినా భరించాలే తప్ప ఎశ్వాస మార్గాన్నుండి తప్పుకోరాదు. మూడు, ఏ దైవాన్ని నమ్మడం పట్ల తిరస్కారులు ఆగ్రహిస్తున్నారో, ఏ దైవాన్ని గురించి ఎశ్వాసులు పట్టుపడుతూ ఉన్నారో ఆ దైవం అందరిపైనా అధిక్యత గలవాడు, భూమ్యాకాశాల సామ్రాజ్యానికి స్వామి. ఎవరి ప్రమేయమూలేని స్వాతంత్రుడు. ఇరు వర్గాల స్థితిగతుల్ని పరిశిలిస్తున్నాడు. అందువల్ల తిరస్కారులు తమ తిరస్కారానికి పొందే నరక శిక్ష మాత్రమే కాక తాము చేస్తున్న దౌర్జన్యకాండకు కూడా శిక్షగా మంట చురకలు భరించవలసి ఉంటుంది. ఈ ఎషయాలు నిర్ధారితమయిపొయ్యాయి. అదే ఎధంగా ఎశ్వసించి సత్కార్యాలు చేసే వారు స్వర్గానికి చేరడం కూడా తథ్యం. ఇదే మహా సాఫల్యం. తరువాత తిరస్కారుల్ని హెచ్చరించడం జరిగింది. దేవుని పట్టు బలీయమయినది. ఒకవేళ మీరు, మీ కూటమి బలం చూసుకొని ధీమాగా ఉన్నట్లయితే, గుర్తుంచుకోండి మీ కన్నా పెద్ద కూటాలు ఫిరౌన్ వద్ద, సమూద్ జాతి వద్ద ఉండేవి. వారి మహా సైన్యాలు ఎలా అంతరించాయో అర్థం చేసుకుని గుణపాఠం గ్రహించండి. దేవుని శక్తి, అధికారం మిమ్మల్ని చుట్టుముట్టి ఉంది. మీరు దాని వలయాన్ని ఛేదించుకు బయటపడలేరు. మీరు అబద్ధమని త్రోసిపుచ్చేందుకే ఒడిగట్టిన ఖుర్‌ఆన్ ఎషయానికి వస్తే, దాని ప్రతి మాట అఖండమయినది. అది ఆరక్షిత ఫలకాంకితమయి ఉంది. ఆ ఫలకాన గ్రంథస్థమయి ఉంది. అది ఎవరు మార్చినా మారనిది.

ايا تها ٢٢ (٨٥) سُوْرَةُ الْبُرُوْجِ مَكِّيَّةٌ (٢٧) رکوعها ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالسَّمَآءِ ذَاتِ الْبُرُوْجِ ۝١ وَالْيَوْمِ الْمَوْعُوْدِ ۝٢ وَشَاهِدٍ وَّمَشْهُوْدٍ ۝٣ قُتِلَ اَصْحٰبُ الْاُخْدُوْدِ ۝٤ النَّارِ
ذَاتِ الْوَقُوْدِ ۝٥ اِذْهُمْ عَلَيْهَا قُعُوْدٌ ۝٦ وَّهُمْ عَلٰى مَا يَفْعَلُوْنَ بِالْمُؤْمِنِيْنَ شُهُوْدٌ ۝٧ وَمَا نَقَمُوْا مِنْهُمْ
اِلَّآ اَنْ يُّؤْمِنُوْا بِاللّٰهِ الْعَزِيْزِ الْحَمِيْدِ ۝٨ الَّذِىْ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىْءٍ شَهِيْدٌ ۝٩

22 ఆయత్‌లు | 85. అల్ బురూజ్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 9 ఒట్టు, గట్టి కోటలున్న నింగి మీద,[1] వస్తుందని మాటిచ్చిన దినం మీద,[2] చూసే వాని మీద, (అతను) చూసే వస్తువు మీద[3]– గుండం వారు గండంలో పడ్డారు. అందులో కణకణ మండే ఇంధనపు మంట. అప్పుడు వారు గుండం అంచులపైన కూర్చుని తాము విశ్వసించినవారి పట్ల చేస్తున్నదేమిటో చూస్తూ ఉన్నారు.[4] ఆ విశ్వసించిన వారి పట్ల వారి శత్రుత్వానికి మూలం మరేమీ కాదు – వారు, శక్తిమాన్యుడు, స్వయాన తానే స్తవనీయుడు అయిన అల్లాహ్‌ను విశ్వసించారు. ఆయన భూమ్యాకాశాల సామ్రాజ్య స్వామి. ఆయన సర్వం చూస్తూ ఉన్నాడు.[5]

1. మూలంలోని వదాలు ذَاتِ الْبُرُوْجِ 'జాతిల్ బురూజ్' 'బురుజులున్న ఆకాశం' అన్నవి. ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతలు కొందరు వీటిని ప్రాచీన ఖగోళశాస్త్రం ప్రకారం ఆకాశంలోని 12 రాశులని పేర్కొన్నారు. ఇబ్ను అబ్బాస్, ముజాహిద్, కతాద, హసన్ బస్రి, జహ్హాక్, సుద్దీ ప్రభృతుల ప్రకారం, ఆకాశంలో ఉన్న బృహత్తర తారలు, నక్షత్రాలు అని భావం.

2. అంటే ప్రళయదినం.

3. 'చూసేవాడు, అతను చూసే వస్తువు' అనే మాటల పట్ల వ్యాఖ్యాతలు అనేక అభిప్రాయాలు వెలిబుచ్చారు. మా దృష్టిలో సందర్భానుసారం సరిపోయే మాట, చూసేవాడు అంటే ప్రళయ దినాన హాజరయ్యే ప్రతి వ్యక్తి అని అర్థం. అతను చూసేది అంటే ప్రళయం అని అర్థం. దాని భయానక రూపాన్నీ, స్థితినీ చూడగలిగే వారందరూ చూస్తారు. ఇది, ముజాహిద్, ఇక్రిమ, జహ్హాక్, ఇబ్ను సుజైహ్ తదితర వ్యాఖ్యాతల అభిప్రాయం.

4. 'గుండం వారు' అంటే పెద్ద పెద్ద గుంటలు తీసి, వాటిలో నిప్పు మండించి, విశ్వసించేవారిని ఆ అగ్ని గుండాలలోకి తోసి, వారు ఆ మంటలో మసి అవుతూ ఉంటే వినోదంగా చూసి ఆనందించిన వారన్నమాట. 'గండంలో పడ్డారు' అంటే వారిపై దేవుని అభిశాపం కురిసింది, వారు దైవశిక్షకు పాత్రులయ్యారు అని అర్థం. ఈ విషయానికి మూడు నిదర్శనాలను సాక్ష్యంగా చూపడం జరిగింది. ఒకటి, బురుజుల ఆకాశం; రెండు, వాగ్దానం చేసిన ప్రళయదినం; మూడు, ప్రళయదినాన కనిపించే భయానక దృశ్యాలు; వాటిని తిలకించే సృష్టి యావత్తూ. విశ్వంలోని మహోన్నత నక్షత్రాలు, గ్రహాలను పరిపాలిస్తున్న పరమ సాధికార శక్తి పట్టునుండి కడు అల్పమయిన, హీనమయిన జీవి మానవుడు ఎక్కడికి తప్పించుకుపోగలడు? – పోలేడు– అని మొదటి సాక్ష్యం

వల్ల తేలుతుంది. రెండవ సాక్ష్యానికి మూలం వారు చెయ్య దలచుకున్న హింసా దౌర్జన్యాలు చేశారు కాని తీర్పు దినం ఒకటి తప్పక రానున్నది, దాని గురించి మానవులకు ముందే హెచ్చరించడమూ జరిగింది, ఆ దినాన బాధితుడయిన ప్రతి వ్యక్తి మొర ఆలకించడం జరుగుతుంది, ప్రతి అత్యాచారిని పట్టుకోవడమూ జరుగుతుంది అనే విషయం. మూడవ విషయాన్ని సాక్ష్యంగా నిలబెట్టడానికి కారణం, ఏ విధంగా ఆ దుర్మార్గులు, ఆ వివశులయిన విశ్వాసులు అగ్ని గుండాలకు ఆహుతి అవుతూ ఉంటే తమాషా చూశారో అదే విధంగా ప్రళయదినాన ఆ దుర్మార్గులకు జరిగే శాస్తిని యావత్తు సృష్టి కళ్ళారా చూస్తుంది అనే యదార్థం.

అగ్ని గుండాలలో విశ్వాసులను పడవేసిన సంఘటనలు అనేకం ఉల్లేఖనాల్లో వచ్చాయి. ఇలాంటి హింసాకాండ ప్రపంచంలో అనేకమార్లు జరిగినట్లు ఆ ఉల్లేఖనాల ద్వారా తెలుస్తోంది.

వాటిలోని ఒక ఉదంతాన్ని దైవప్రవక్త (స) తెలుపగా హజ్రత్ సుహైబ్ రూమి (ర) ఉల్లేఖించారు : ఒక రాజ దర్బారులో ఒక మాంత్రికుడు ఉండేవాడు. అతను వృద్ధాప్యం సమీపించినప్పుడు, తన మంత్ర విద్యను నేర్పుకునేందుకు ఎవడయినా ఒక కుర్రవాడ్ని నియమించమని రాజును కోరాడు. అలాగే రాజు ఒక కుర్రవాడ్ని నియమించాడు. ఆ కుర్రవాడు మాంత్రికుని వద్దకు వస్తూ పోతూ దారిలో ఒక సన్యాసిని కూడా కలుసుకుంటూ ఉండేవాడు. (బహుశా ఆ సన్యాసి ఏసుక్రీస్తు అనుయాయి అయి ఉంటాడు) సన్యాసి మాటలకు ప్రభావితుడయి ఆ బాలుడు ఇస్లామ్ స్వీకరించాడు. చివరికి అతని సుశిక్షణ వల్ల మహిమాన్వితుడయి పోయ్యాడు. అతను గ్రుడ్డి వాళ్ళకు చూపునివ్వడం, కుష్ఠ రోగుల్ని నయం చెయ్యడం మొదలెట్టాడు. రాజుకు, ఆ పిల్లవాడు ఏకేశ్వరోపాసకుడయి ఒకే దైవాన్ని విశ్వసించాడని తెలిసినంతనే మొదట అతను ఆ సన్యాసిని చంపించాడు. తరువాత ఆ కుర్రవాడ్ని చంపించాలని చూశాడు. ఏ ప్రయత్నమూ ఫలించలేదు. ఏ ఆయుధమూ అతన్ని సంహరించలేకపోయింది. చివరికి ఆ కుర్రవాడు రాజుతో 'నీవు నన్ను చంపాలనే అనుకుంటే ఒక ప్రజా సమూహం సమక్షంలో بِاسْمِ رَبِّ الْغُلَامِ **"ఈ కుర్రవాని ప్రభువు పేరిట"** అంటూ నాపైకి బాణం వదలు. నేను చనిపోతాను' అని చెప్పాడు. రాజు అలాగే చేశాడు. ఆ కుర్రవాడు చనిపోయాడు. దాని మీదట అక్కడున్న ప్రజలంతా "మేము ఈ కుర్రవాని ప్రభువును విశ్వసిస్తున్నాము" అని ఎలుగెత్తి పలికారు. రాజు అనుచరులు రాజుతో, "ఇప్పుడు, మీరు కూడదనుకున్నదే జరిగింది. జనులు మీ మతాన్ని వదలేసి ఆ కుర్రవాని మతాన్ని స్వీకరించారు" అని వాపోయారు.

రాజు పరిస్థితిని గమనించి అగ్రహోదగ్రుడయ్యాడు. అతను రోడ్ల వెంట గుంటలు త్రవ్వించాడు. వాటిలో నిప్పు నింపాడు. నిజ విశ్వాసాన్ని వదలడానికి ఇష్టపడని వారినందరినీ ఆ మంటల్లో పడవేయించాడు. (అహ్మద్, ముస్లిమ్, నసాయి, తిర్మిజి, ఇబ్ను జరీర్, అబ్దుర్రజ్జాక్, ఇబ్ను అబీ షైబా, తబ్రాని, అబ్ద్ బిన్ హుమైద్).

రెండవ ఉదంతం హజ్రత్ అలీ (ర) ఉల్లేఖించారు: ఈరాన్ రాజు ఒకతను సారాయి త్రాగి మత్తులో తన సొంత సోదరితో వ్యభిచారానికి పాల్పడ్డాడు. తరువాత ఇద్దరి మధ్య అక్రమ సంబంధం పటిష్ఠమయిపోయింది. మాట బయటికి పొక్కగానే రాజు బహిరంగ ప్రకటన చేయించి 'దైవం సోదరితో పెళ్ళిని ధర్మ సమ్మతం చేశాడ'ని చాటింపు వేయించాడు. జనులు దాన్ని ఒప్పుకోలేదు. అప్పుడు అతను రకరకాలుగా జనుల్ని పీడించి ప్రజలు దాన్ని ఒప్పుకునేందుకు బలవంతపెట్టసాగాడు. చివరికి అగ్నిగుండాలు ఏర్పరచి తన చాటింపును వ్యతిరేకించే ప్రతి వ్యక్తిని అందులో పడవేయించాడు. హజ్రత్ అలి (ర) ప్రకారం, ఆనాటి నుంచే జొరాస్ట్రియన్‌లలో నిషిద్ధ బంధువుల మధ్య పెళ్ళిళ్ళ విధానం సామాన్యమయింది. (ఇబ్ను జరీర్)

మూడవ ఉదంతం ఇబ్ను అబ్బాస్, బహుశా ఇస్రాయీలీయుల కథనాల నుండి గ్రహించి, ఉల్లేఖించారు. బాబిలోనియా ప్రజలు ఇస్రాయీలీయులను మూసా ధర్మానికి విముఖులయ్యేందుకు ఒత్తిడి తెచ్చారు. వినకపోతే అగ్ని గుండాలు ఏర్పాటు చేసి, తమ మాటను తిరస్కరించిన వారినందరినీ వాటిలో పడవేయించారు. (ఇబ్ను జరీర్, అబ్ద్ బిన్ హుమైద్)

అన్నింటికన్నా ప్రసిద్ధమయిన ఉదంతం 'నజ్రాన్'కు చెందింది. దీన్ని ఇబ్ను హిష్షామ్, తబరీ, ఇబ్ను ఖల్దూన్, ము'జముల్ బుల్దాన్ కర్త తదితర ఇస్లామీయ చరిత్రకారులు వివరించారు. క్లుప్తంగా ఆ గాథ ఇది: హిమ్యర్ (యమన్) రాజు తుబాన్ అసద్ అబూకరిబ్ ఒకసారి యస్రిబ్ వెళ్ళాడు. అక్కడ యూదుల ప్రభావంతో యూదు మతాన్ని స్వీకరించాడు. బనీ కురైజా తెగకు చెందిన ఇద్దరు పండితుల్ని తన వెంట యమన్‌కు తీసుకువెళ్ళాడు. అక్కడ అతను

భారీ ఎత్తున యూదు మతాన్ని ప్రచారం చేశాడు. అతని కుమారుడు జూనువాస్ అతని తరువాత గద్దెనెక్కాడు. అతను దక్షిణ అరేబియాలో క్రైస్తవుల స్థావరమయిన నజ్రాన్‌పై దండెత్తాడు. అక్కడ క్రైస్తవ మతాన్ని అంతమొందించి అక్కడి ప్రజల్ని యూదు మతం అవలంబించేందుకు బలవంత పెట్టాలన్నది అతని ఉద్దేశ్యం. (ఇబ్ను హిష్షామ్ ప్రకారం వాళ్ళు ఏసుక్రీస్తు బోధించిన నిజ ధర్మాన్ని అనుసరించేవారు.) నజ్రాన్ చేరిన తరువాత అతను అక్కడి ప్రజలను యూదు మతం అవలంబించమని ఆహ్వానించాడు. కాని వారు దాన్ని తిరస్కరించారు. ఆపైన అతను అనేకమందిని అగ్ని గుండాలలో పడవేసి కాల్చివేశాడు. అనేకమందిని సంహరించాడు. మొత్తం మీద 20 వేల మంది అప్పుడు హతులయ్యారు. నజ్రాన్ ప్రజల్లోని ఒక వ్యక్తి దవస్ జూసలబాన్ అనేవాడు పారిపొయ్యాడు. ఒక ఉల్లేఖనం ప్రకారం అతను రోము రాజు సీజరు వద్దకు, మరో ఉల్లేఖనం ప్రకారం అబిసీనియా రాజు నజాషి వద్దకు పోయి ఈ అత్యాచారం గురించి ఫిర్యాదు చేశాడు. తొలి ఉల్లేఖనం రీత్యా సీజరు అబిసీనియా రాజుకు వ్రాశాడు. రెండవ దాని ప్రకారం నజాషి సీజరు నౌకా బలాన్ని సహాయంగా పంపవలసి నదిగా కోరాడు. ఏమయినప్పటికీ చివరికి అబిసీనియా సేన 70 వేల బలగంతో అర్యాత్ అనే సేనాని నాయకత్వంలో యమన్‌పై దాడి చేసింది. జూనవాస్ హతమయ్యాడు. యూదు ప్రభుత్వమూ అంతమయింది. యమన్ అబిసీనియా క్రైస్తవ సామ్రాజ్యంలో ఒక భాగమయిపోయింది.

ఇస్లామీయ చరిత్రకారుల వివరణలు, ఇతర చారిత్రక ఆధారాల ద్వారా ధ్రువపడటమే కాక వాటి ద్వారా అనేక ఇతర వివరాలు కూడా ప్రాప్తమవుతున్నాయి. యమన్‌ను తొట్టతొలి క్రైస్తవ అబిసీనియనులు క్రీ.శ. 340లో స్వాధీనపరచుకున్నారు. వారి రాజ్యం క్రీ.శ. 378 వరకు సాగింది. ఆ కాలంలోనే క్రైస్తవ మిషనరీలు యమన్‌లోకి ప్రవేశించాయి. ఆ సమీప కాలంలోనే ఒక క్రైస్తవ భక్తుడు, యోధుడు, మహితాత్ముడయిన పర్యాటకుడు ఫైమ్యూన్ (Faymiyun) అనేవాడు నజ్రాన్ చేరుకున్నాడు. అతను అక్కడి ప్రజలకు విగ్రహారాధనలో గల చెడుగును బోధించాడు. అతని ప్రచార ప్రబోధాల వల్ల నజ్రాన్ వాసులు క్రైస్తవులయ్యారు. వాళ్ళ వ్యవస్థ ముగ్గురు సర్దారుల ఆధారంగా సాగేది. ఒకడు 'సయ్యిద్', ఇతను తెగల నాయకునిలా పెద్ద సర్దారు. విదేశీ వ్యవహారాలు, ఒప్పందాలు, సైన్యానికి నాయకత్వం అతని అధీనంలో ఉండేవి. రెండవవాడు 'ఆకిబ్', ఇతను దేశ వ్యవహారాలను చూసుకునేవాడు. మూడవవాడు 'ఉస్‌కుఫ్' (బిషప్), ఇతను మత గురువు. దక్షిణ అరేబియాలో నజ్రాన్‌కు ఎంతో ప్రాముఖ్యముండేది. అది పెద్ద వాణిజ్య, పారిశ్రామిక కేంద్రం. టసర్ (Tussur), తోలు, ఆయుధాల పరిశ్రమలు ఇక్కడుండేవి. ప్రసిద్ధ యమన్ కవచం ఇక్కడే తయారయ్యేది. ఈ కారణంగా కేవలం మతపరంగానే కాక రాజకీయ, ఆర్థిక కారణాల రీత్యా కూడా జూనువాస్ ఆ ప్రముఖ ప్రాంతంపై దాడి జరిపాడు. రోమను Syriac చరిత్రకారులు అరితాస్ (Arethas) అని పిలిచే నజ్రాన్ నయ్యిద్ 'హారిసా'ను హతమార్చాడు. అతని భార్య రోమా కళ్ళ ముందరే ఆమె కుమార్తెలిద్దరిని చంపివేశాడు. ఆమెను వాళ్ళ రక్తం తాగమని బలవంత పెట్టాడు. ఆ తరువాత ఆమెను నయితం సంహరించాడు. ఉస్‌కుఫ్ (బిషప్) పాల్ (Paul) అస్తికల్ని సమాధి నుండి వెలికి తీయించి కాల్పించాడు. అగ్ని గుండాల్లో స్త్రీలూ పురుషులు, బాలలూ వృద్ధులు, పాదరీలూ, సన్యాసులు అందరినీ పడవేయించాడు. మొత్తం హతుల సంఖ్య 20 నుండి 40 వేల వరకు ఉంటుందని అంటారు. ఈ సంఘటన క్రీ.శ. 523 అక్టోబరులో సంభవించింది. చివరికి 525లో అబిసీనియనులు యమన్‌పై దాడి జరిపి జూనువాస్‌ని, అతని హిమ్యరీ రాజ్యాన్నీ అంతమొందించారు. 'హిస్నెగురాబ్' అనే శిలా శాసనం దీనిని ధ్రువీకరించింది. ఈ శాసనం అధునిక పురావస్తు పరిశోధకులకు యమన్‌లో లభించింది.

క్రీ.శ. ఆరవ శతాబ్దికి చెందిన అనేక క్రైస్తవ రచనల్లో ఈ 'గుండాలవారి' ఉదంతం వివరాలున్నాయి. ఈ రచనలలో కొన్ని ఆ సంఘటనలు జరిగినప్పటి ప్రత్యక్ష సాక్షుల కథనాలు విని వ్రాసినవి. వీటిలోని మూడు గ్రంథాల రచయితలు ఆ సంఘటనకు సమకాలీనులు. ఒకతను ప్రోకోపీవస్, రెండవతను కాస్మోస్ ఇన్డికో ప్లూస్టిస్ (Cosmos Indicopleustis). ఇతను నజాషీ రాజు 'ఎలిస్ బో ఆస్' (Elesboan) ఆజ్ఞానుసారం ఆ కాలంలో బెత్లిమోస్ గ్రీకు గ్రంథాలను అనువదించాడు. ఇతను అబిసీనియా కోస్తా పట్టణమయిన అదోలిస్ (Adolis)లో నివసించేవాడు. మూడవతను యూహన్నస్ మలాలా (Johannes Malala). తరువాతి చరిత్రకారుల అనేకమంది ఇతని వ్రాతల నుంచే ఈ

إِنَّ الَّذِينَ فَتَنُوا الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ ثُمَّ لَمْ يَتُوبُوا فَلَهُمْ عَذَابُ
جَهَنَّمَ وَلَهُمْ عَذَابُ الْحَرِيقِ ۝ إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
لَهُمْ جَنَّاتٌ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ ۚ ذَٰلِكَ الْفَوْزُ الْكَبِيرُ ۝

10 - 11 విశ్వసించిన పురుషులూ స్త్రీలపైన దౌర్జన్యకాండ జరిపి, ఆ తరువాత దాని పట్ల పశ్చాత్తాపం చెందని వారికి నిస్సందేహంగా నరకయాతనా ఉంది, కాల్చే శిక్షా పడుతుంది.[6] విశ్వసించి సదాచరణ చేసిన వారి కొరకు నిస్సందేహంగా స్వర్గంలోని ఉద్యాన వనాలున్నాయి, వాటి దిగువన కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. ఇదే మహాసాఫల్యం.

ఉదంతాలను సంగ్రహించారు. ఇతని తరువాత యూహన్నన్ ఇఫ్‌సూస్ (Johannes Ephesus) (మరణం క్రీ.శ. 585) అనే చరిత్రకారుడు తన చర్చి చరిత్రలో నజ్రాన్ క్రైస్తవులకు పెట్టిన యాతనా గాధను పేర్కొన్నాడు. ఆ ఉదంతం సమకాలీన ఉల్లేఖకుడు బిషప్ సైమన్ (Simeon) వ్రాసిన ఒక ఉత్తరం నుండి అతను దాన్ని సంగ్రహించాడు. దైర్ జబ్లాకు చెందిన ఎబ్బాట్‌వాన్ గాబులా (Abbot van Gabula) అనే అసామికి సైమన్ వ్రాసిన ఉత్తరమది. సైమన్ ఆ వివరాలను యమన్ వాసులు స్వయంగా చూసి చెప్పగా విని ఆ ఉత్తరంలో వ్రాశాడు. ఈ ఉత్తరాన్ని క్రీ.శ. 1881లో రోములోను, 1890లో క్రైస్తవ అమరగతుల వివరాల సందర్భంలోనూ ప్రచురించారు. యాకోబు వర్ధానికి చెందిన Patriarch Dionysius, Zachariah Mitylene కూడా తమ సిరియాక్ (Syriac) చారిత్రక గ్రంథాల్లో ఈ ఉదంతాన్ని పేర్కొన్నారు. యాకోబు సరూజి వ్రాసిన గ్రంథం 'నజ్రాన్ క్రైస్తవులు'లో కూడా దీని ప్రస్తావన ఉంది. Edessan కు చెందిన బిషప్ Pulus నజ్రాన్‌లో వధించబడిన వారిపై ఒక శోకగీతం వ్రాశాడు. అది నేటికీ దొరుకుతుంది. సిరియాక్ భాషలో వ్రాసిన గ్రంథం అల్‌హిమ్ యరియాన్ (Book of the Himyarites) ప్రచురణ 1924లో లండన్‌లో జరిగింది. అది ముస్లిం చరిత్రకారుల కథనాన్ని ధ్రువపరుస్తోంది. బ్రిటిష్ మ్యూజియంలో ఆ కాలానికి, దాని సమీప కాలానికి చెందిన అబిసీనియన్ వ్రాతప్రతులున్నాయి. అవి కూడా ఈ గాధను ధ్రువపరుస్తున్నాయి. ఫిలబి తన యాత్రా విశేషాలు Arabian Highlandsలో, 'నజ్రాన్ ప్రజల్లో గుండాల వాళ్ళ ఉదంతం సంభవించిన స్థలం నేటికీ ప్రసిద్ధంగా ఉంది' అని వ్రాశాడు. ఉమ్ము ఖర్కు దగ్గర ఒక పెద్ద బండరాయిపై చెక్కిన కొన్ని బొమ్మలు నేటికీ కనిపిస్తాయి. ఇంకా నజ్రాన్ కాబా ఉన్న చోటు కూడా నేటికీ నజ్రాన్ వాసులకు బాగా తెలుసు.

అబిసీనియా క్రైస్తవులు నజ్రాన్‌ను వశపరచుకున్న తరువాత అక్కడ కాబా రూపంలో ఒక కట్టడం నిర్మించారు. మక్కాలోని కాబాస్థానే దానికి కేంద్రీయత కల్పించాలని అనుకున్నారు. దాని బిషప్‌లు తలపాగలు ధరించేవారు. దాన్ని 'పరిశుద్ధ గృహం' (హరమ్)గా ప్రకటించారు. రోమన్ సామ్రాజ్యం కూడా ఆ కాబా కోసం ధన సహాయం చేసేది. ఈ నజ్రాన్ కాబాకు చెందిన పాదిరీలే తమ సయ్యిద్, ఆకిబ్, బిషప్‌ల నాయకత్వాన దైవ సందేశహరులు మహనీయ ముహమ్మద్ (స) సన్నిధిలోకి వచ్చి చర్చా ప్రదర్శనకు పూనుకున్నారు. ఆ సందర్భంలోనే ప్రసిద్ధ 'ముబాహిలా' ఉదంతం జరిగింది. దాని ప్రస్తావన ఆలి ఇమ్రాన్ సూరా 61వ ఆయత్‌లో ఉంది. (వివరాలకు చూడండి ఖుర్‌ఆన్ అవగాహనం, సం.1, ఆలి ఇమ్రాన్ : పాదసూచికలు 29, 55)

5. ఈ ఆయత్‌లలో అల్లాహ్ గుణగణాల ప్రస్తావన ఉంది. ఆ గుణాల కారణంగా విశ్వసించదానికి తగినవాడు ఆయనే. ఆయన్ని విశ్వసించినందుకు ఆగ్రహించే వారే దుర్మార్గులు.

6. నరకయాతనను కాక కాల్చివేసే శిక్షను వేరుగా ప్రస్తావించడానికి కారణం, గుండాల వారు బాధితుల్ని అగ్ని గుండాల్లో వేసి సజీవ దహనం చేయడం. బహుశా వారిని నరకంలో కాల్చే

إِنَّ بَطْشَ رَبِّكَ لَشَدِيدٌ ﴿١٢﴾ إِنَّهُ هُوَ يُبْدِئُ وَيُعِيدُ ﴿١٣﴾ وَهُوَ الْغَفُورُ الْوَدُودُ ﴿١٤﴾ ذُو الْعَرْشِ
الْمَجِيدُ ﴿١٥﴾ فَعَّالٌ لِّمَا يُرِيدُ ﴿١٦﴾ هَلْ أَتَاكَ حَدِيثُ الْجُنُودِ ﴿١٧﴾ فِرْعَوْنَ وَثَمُودَ ﴿١٨﴾ بَلِ الَّذِينَ
كَفَرُوا فِي تَكْذِيبٍ ﴿١٩﴾ وَاللَّهُ مِن وَرَائِهِم مُّحِيطٌ ﴿٢٠﴾ بَلْ هُوَ قُرْآنٌ مَّجِيدٌ ﴿٢١﴾ فِي لَوْحٍ مَّحْفُوظٍ ﴿٢٢﴾ ع ١

12 – 22 వాస్తవానికి నీ ప్రభువు పట్టు చాలా గట్టిది. ఆయనే తొలిసారి పుట్టించేవాడు, ఆయనే మళి సారీ పుట్టిస్తాడు. ఆయన మన్నించేవాడు, ప్రేమించేవాడు, విశ్వ అధికారాసనాధీశుడు, మహా మహిమాన్వి తుడు, తాను అనుకున్నది చేసివేసేవాడు.[7] నీకు సైన్యాల సమాచారం అందిందా? ఫిర్‌ఔన్, సమూద్ (సైన్యాల) సమాచారం?[8] కాని తిరస్కరించిన వారు అబద్ధమని త్రోసి పుచ్చడంలోనే నిమగ్నులయి ఉన్నారు. నిజానికి అల్లాహ్ వారిని చుట్టుముట్టి ఉన్నాడు. (వారు త్రోసిపుచ్చినంత మాత్రాన ఈ ఖుర్‌ఆన్‌కేమీకాదు) వాస్తవంగా ఈ ఖుర్‌ఆన్ మహోన్నతమయింది, సురక్షితమైన ఫలకంలో (ముద్రితమయి) ఉంది.[9] ع ١

ఈ అగ్ని నరకాగ్నికి భిన్నమయింది, నరకాగ్ని కన్నా ఎంతో తీవ్రమయింది.

7. 'మన్నించేవాడు' అనడం ద్వారా అపరాధాలను విరమించుకొని పశ్చాత్తాప పడిన వారు ఆయన కారుణ్యచ్ఛాయల్లో ఆశ్రయం పొందగలరన్న ఆశ కల్పించడం జరిగింది. 'ప్రేమించేవాడు' అనడం ద్వారా, సృష్టిని యాతనకు గురి చేసేందుకు ఆయనకు తన సృష్టితో వైరమేమీ లేదు, తాను సృష్టించిన వారిని ఆయన ఎంతో ప్రేమిస్తాడు, సృష్టి తన పొగరుమోతుతనాన్ని విరమించు కోకపోతేనే ఆయన శిక్షిస్తాడు అని తెలుపడం జరిగింది. 'విశ్వ అధికారాసనాధీశుడు' అనడం ద్వారా మనిషిని జాగృతం చెయ్యడం జరిగింది – విశ్వసామ్రాజ్యానికి సామ్రాట్టు ఆయనే అని, ఆయన పట్ల విద్రోహం ప్రకటించేవారు ఆయన పట్టు నుండి తప్పించుకుని పారిపోలేరని చెప్పడం జరిగింది. 'మహా మహిమాన్వితుడు' అనడం వలన మనిషిని అతని నీచత్వం గురించి హెచ్చరించడం జరిగింది. ఇందులో అతను (మనిషి) ఇంతటి మహత్తర శక్తి సమక్షంలో దౌష్ట్యానికి, దుస్సాహసానికి ఒడిగట్టలేడని హెచ్చరిక ఉంది. చివరగా ప్రస్తావించిన గుణం, ఆయన 'అనుకున్నది చేసివేసేవాడు' అన్నది. అంటే విశ్వం అంతటిలో అల్లాహ్ సంకల్పాన్ని అడ్డుకోవడం ఎవరితరమూ కాదు అని అర్థం.

8. తమ బలోపేతమయిన సైనిక సముదాయాల ప్రభావేశంలో దేవుని ధరణి మీద విద్రోహానికి పాల్పడుతున్న వారిని ఇక్కడ సంబోధించి తమ సముదాయాల శక్తిని చూసుకుని ఇలాంటి విద్రోహానికి ఒడిగట్టిన వారు ఎలాంటి దుర్గతికి గురయ్యారో మీకు తెలుసా? అని ప్రశ్నించడం జరిగింది.

9. భావమేమిటంటే, ఈ ఖుర్‌ఆన్‌లో ఉన్నది చెరపడానికి సాధ్యం కానిది, జవదాటడానికి వీలులేనిది, ఎలాంటి మార్పులకూ చేర్పులకూ తావులేని దేవుని ఆరక్షిత ఫలకంలో ముద్రితమయి ఉన్నది. ఇందులో వ్రాసిన ప్రతి మాట జరిగి తీరుతుంది. ప్రపంచ మంతా కలసి దాన్ని రూపుమాపదలచినా సాధ్యం కాదు.

ప్రవేశిక

86. అత్ తారిక్

పేరు : తొలి ఆయత్‌లోని పదం అత్తారిక్‌నే ఈ సూరా పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం : దీని భావ ప్రకటనా విధానమయితే మక్కా కాలపు తొలి రోజుల్లో అవతరించిన సూరాల వలె కనిపిస్తోంది. కాని ఇది, ఖుర్‌ఆన్‌ని మహనీయ ముహమ్మద్ (స) అందజేసే సందేశాన్ని మక్కా తిరస్కారులు కించపరచడానికి రకరకాల ఎత్తులు వేస్తున్న రోజుల్లో అవతరించింది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : ఇందులో రెండు విషయాల చర్చ ఉంది. ఒకటి మరణానంతరం మనిషి దైవం సమక్షంలో హాజరుకావలసి ఉందనేది. రెండవది, ఈ ఖుర్‌ఆన్ ఒక తిరుగులేని నిర్ణయాత్మకమయిన వచనం, దీన్ని తిరస్కారుల ఏ ఎత్తుగడలూ, ఏ కుయత్నాలూ లొంగదీయజాలవు.

మొదట, విశ్వంలోని ఏ వస్తువూ ఒక సర్వవ్యాప్త శక్తి కనిపెట్టుకు నిలుపనిదే తన స్థానంలో స్థిరంగా మనజాలదనడానికి గగన వీధిలోని నక్షత్రాలను సాక్ష్యంగా చూపడం జరిగింది. తరువాత మనిషి దృష్టిని అతని వ్యక్తిత్వ నిర్మాణం మీదికి మళ్ళించడం జరిగింది. ఏ విధంగా ఒక ఇంద్రియ బిందువు ద్వారా అతని ఉనికి సాధ్యమయిందో, ఎలా ఒక సజీవ సాకార మానవుణ్ణి రూపొందించడం జరిగిందో ఆలోచించుకోవాలని ప్రేరేపించడం జరిగింది. తరువాత ఇలా తెలుపడం జరిగింది : మానవుణ్ణి ఈ విధంగా రూపొందించిన దైవమే నిస్సందేహంగా మరోసారీ అతన్ని పుట్టించగలడు. మానవుని సకల రహస్యాలు, ప్రపంచంలో తెరమరుగయినవన్నీ పరిశీలించడమే ఈ పునర్జీవనంలోని ఉద్దేశ్యం. ఆ సమయాన మనిషి చేసిన కర్మల పర్యవసానాన్ని అనుభవించకుండా తప్పించుకోవడం అతని వల్ల సాధ్యం కాదు, ఎవరో వచ్చి అతనికి ఈ విషయంలో తోడ్పటమూ జరగదు.

చివరిలో తెలిపిన విషయం : ఆకాశాన్నుండి వర్షం కురియటం, భూమి నుండి చెట్లు మొలవటం, పంటలు పండటం ఏ విధంగానయితే అసామాన్య విషయాలు కావో, అత్యంత గంభీర విషయాలో అదే విధంగా ఖుర్‌ఆన్‌లో తెలిపిన సత్యాలు కూడా కాలక్షేపానికి కబుర్లవంటివి కావు, స్థిరమయిన, జవదాటనలవికాని మాటలు. తిరస్కారులు, తమ ఎత్తుగడలు ఖుర్‌ఆన్ సందేశాన్ని విఫలం చేస్తాయని అనుకుంటున్నారు. కాని అల్లాహ్ అసమానమయిన యుక్తిపరుడని వారికి తెలియదు. ఆయన యుక్తి ముందు తిరస్కారుల పన్నాగాలన్నీ ఇట్టే నీరుగారి పోతాయి. చివరి వాక్యంలో దైవ సందేశహరుల (స) కు ఓదార్పు మాటలు చెప్పడంతోపాటు తిరస్కారులను అవ్యాపదేశంగా హెచ్చరించడం జరిగింది: మీరు ఒకింత సహనం వహించండి, కొంతకాలం తిరస్కారుల్ని తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించనివ్వండి. అచిర కాలంలోనే వారికి తెలిసిపోతుంది, వారి ఎత్తుగడలు పారి ఖుర్‌ఆన్ కృషిని ఫలించకుండా చేస్తాయో లేదా వారు ఖుర్‌ఆన్‌ని కించపరచాలని కోరుకుంటున్నది కాస్తా బెడిసికొట్టి ఖుర్‌ఆన్ స్వయంగానే ఆధిక్యతను సాధిస్తుందో.

ఆయాతుహా ١٧ | سُوْرَةُ الطَّارِقِ مَكِّيَّةٌ (٨٦) (٣٦) | రకూఅహా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالسَّمَآءِ وَالطَّارِقِ ۝١ وَمَآ اَدْرٰىكَ مَا الطَّارِقُ ۝٢ النَّجْمُ الثَّاقِبُ ۝٣ اِنْ كُلُّ نَفْسٍ
لَّمَّا عَلَيْهَا حَافِظٌ ۝٤ فَلْيَنْظُرِ الْاِنْسَانُ مِمَّ خُلِقَ ۝٥ خُلِقَ مِنْ مَّآءٍ دَافِقٍ ۝٦ يَّخْرُجُ
مِنْۢ بَيْنِ الصُّلْبِ وَالتَّرَآئِبِ ۝٧ اِنَّهٗ عَلٰى رَجْعِهٖ لَقَادِرٌ ۝٨ يَوْمَ تُبْلَى السَّرَآئِرُ ۝٩

17 ఆయత్‌లు | 86. అత్ తారిక్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 17 ఆకాశం సాక్షిగా, రాత్రిపూట కనిపించే దాని సాక్షిగా– రాత్రి పూట కనిపించేది ఏమిటో మీకేం తెలుసు? – ప్రకాశమానమయిన నక్షత్రం – కనిపెట్టుకుని ఉండేవాడు లేని ఏ ప్రాణీ లేదు.[1] పోతే, మనిషి కాస్త పరిశీలించుకోవాలి, తాను దేని వలన పుట్టాడో;[2] వెన్ను, రొమ్ము ఎముకల మధ్య నుండి వెలువడే ఒక ఉబికిపడే ద్రవం వలన పుట్టాడు.[3] నిస్సందేహంగా ఆయన (సృష్టికర్త) అతన్ని మరొకసారి పుట్టించడానికీ సమర్థుడే.[4] ఏ రోజున దాగిన రహస్యాల విచారణ జరుగుతుందో,[5]

1. 'కనిపెట్టుకుని ఉండేవాడు' అంటే దైవం అని ఉద్దేశ్యం. ఆయన భువన భాండవాల్లోని సమస్త సృష్టిరాశిని చిన్న, పెద్ద అన్న తారతమ్యం లేకుండా అన్నింటినీ కనిపెట్టుకుని ఉన్నాడు, రక్షిస్తున్నాడు. ఆయన ఉనికిని కల్పించడం చేతనే ఏదయినా ఉనికిలోకి వచ్చింది. ఆయన మనడానికి అవకాశమిచ్చినందునే ఏదయినా మనగలుగుతోంది. ఆయన నిలుపడం వల్లనే ప్రతిదీ తన స్థానాన నిలకడగా ఉంది. ప్రతి వస్తువు అవసరాలను తీర్చేందుకు, దాన్ని ఒక నిర్ణీత కాలం వరకు కాపాడేందుకు ఆయన బాధ్యత వహించాడు. ఈ విషయానికి గాను ఆకాశాన్నీ, రాత్రిపూట చీకటిలో ప్రత్యక్షమయ్యే ప్రతి నక్షత్రాన్నీ, గ్రహాన్నీ సాక్షిగా పేర్కొనడం జరిగింది. اَلنَّجْمُ الثَّاقِبُ అన్నజ్మున్నాకిబ్ 'ప్రకాశమానమయిన నక్షత్రం' అనే పదం ఏకవచనమే అయినా దాని ఉద్దేశం ఒక్క నక్షత్రం అని కాదు, నక్షత్రరాశి అన్నది). ఈ ప్రమాణానికి లేదా సాక్ష్యానికి అర్థం ఏమిటంటే, రాత్రిపూట ఆకాశంలో ప్రకాశిస్తూ కనిపించే అసంఖ్యాకమయిన తారలలో, గ్రహాలలో ప్రతి ఒక్కటీ తన ఉనికి ద్వారా సాక్ష్యమిస్తోంది – దాన్ని సృష్టించి, దానికి వెలుగునిచ్చి, అంతరిక్షంలో వ్రేలాడ వదలిన వాడెవడో ఉన్నాడు; ఆయన దాన్ని కాపాడుతూ కనిపెట్టుకుని ఉన్నాడు; ఫలితంగా అది దాని స్థానాన్నుండి పడదు, అసంఖ్యాకమయిన నక్షత్రాల భ్రమణంలో అది దేనితోనూ ఢీకొనదు, మరొకటి ఏదీ దీనితోనూ ఢీకొనదు.

2. ఊర్ధ్వ లోకాలను పరిశీలించమని గుర్తు చేసిన తరువాత మనిషి ఇక స్వయంగా తన వ్యక్తిత్వాన్ని పరిశీలించుకోవాలని పిలుపునివ్వడం జరుగుతోంది. మనిషి ఎలా పుట్టాడు? తండ్రి శరీరంలో నుండి వెలువడే కోటాను కోట్ల సూక్ష్మక్రిములల్లోని ఒక క్రిమినీ, తల్లి గర్భంలో ఉత్పన్నమయ్యే అసంఖ్యాక అండాల్లోని ఒక అండాన్నీ ఎన్నుకుని రెంటినీ ఒకానొక సమయాన జత చెయ్యగ, తద్వారా ఒక కొత్త మానవుని పిండం మాతృగర్భంలో

فَمَا لَهٗ مِنْ قُوَّةٍ وَّلَا نَاصِرٍ ۝ وَالسَّمَآءِ ذَاتِ الرَّجْعِ ۝ وَالْاَرْضِ ذَاتِ الصَّدْعِ ۝ اِنَّهٗ لَقَوْلٌ فَصْلٌ ۝
وَّمَا هُوَ بِالْهَزْلِ ۝ اِنَّهُمْ يَكِيْدُوْنَ كَيْدًا ۝ وَّاَكِيْدُ كَيْدًا ۝ فَمَهِّلِ الْكٰفِرِيْنَ اَمْهِلْهُمْ رُوَيْدًا ۝ ع ١

ఆ సమయాన మానవునికి తన స్వంత శక్తి అంటూ ఉండదు, అతనికి సహాయపడేవాడు కూడా ఎవడూ దొరకడు. వర్షం కురిపించే ఆకాశం సాక్షిగా,[6] (చెట్లు మొలకెత్తేటప్పుడు) పులకించే భూమి సాక్షిగా, ఇది ఒక నిర్దిష్టమయిన మాట, నవ్వులాట కాదు.[7] వీరు ఏవో కుయుక్తులు పన్నుతున్నారు.[8] నేనూ ఒక యుక్తి పన్నుతున్నాను.[9] అందుపల్ల పదలివెయ్యి, ప్రవక్తా, ఈ తిరస్కారుల్ని పట్టించుకోకుండా కాస్సేపటికి వారి మానాన వారిని పదలివెయ్యి.[10] ع ١

రూపుదాల్చుతుంది. ఇదంతా చేసేదెవరు? తల్లి, గర్భం దాల్చినప్పటి నుండి గర్భంలో అంచెలంచెలుగా ఆ పిండాన్ని పోషించి దానిని ఒక సజీవ శిశువుగా పుట్టేలా పెంపొందించే దెవరు? మాతృ గర్భంలోనే దాని శరీర నిర్మాణం, దాని శారీరక, మానసిక శక్తి సామర్థ్యాలను సముచితంగా నిర్ధారించేదెవరు? ఆ తరువాత పుట్టినది మొదలు గిట్టే ఘడియ వరకు ఆ మనిషిని నిరంతరం కనిపెట్టుకుని ఉండేదెవరు? అతన్ని వ్యాధుల నుండి, దుర్ఘటనల నుండి కాపాడతాడు. రకరకాల విపత్తుల నుండి రక్షిస్తాడు. అతని జీవిక కోసం ఎనలేని మార్గాలు అందజేస్తాడు. అతనికి ప్రపంచంలో కొనసాగేందుకు అడుగడుగునా అనేక అవకాశాలు కలుగజేస్తాడు. ఆ అవకాశాలను మనిషి స్వయంగా కల్పించుకోవడం అలా ఉంచి, ఎన్నో అవకాశాల స్పృహ కూడా అతనికి ఉండదు. ఆ దైవం రచించిన పథకం, ఏర్పరచిన పర్యవేక్షణ లేకుండానే ఇదంతా జరుగుతోందా?

3. మూలంలో صُلْب సుల్బ్, తరాయిబ్ అన్న పదాల ప్రయోగం జరిగింది. **సుల్బ్** అంటే వెన్నెముక. **తరాయిబ్** అంటే ప్రక్కటెముకలు. స్త్రీ పురుషులుభయుల్లోని జన్యు పదార్థం వెన్ను, రొమ్ముల మధ్యనున్న దేహభాగం నుండి వెలువడుతుంది. గనక మనిషి వెన్ను, రొమ్ముల మధ్య నుండి వెలువడే ద్రవంతో పుడుతాడని సెలవివ్వడం జరిగింది. కాళ్ళూ చేతులు తెగిపోయినప్పటికీ ఈ పదార్థం ఉత్పన్నమవుతుంది. ఇది మనిషి శరీరం మొత్తం నుండి వెలువడుతుందనడం సరయినది కాదు. వాస్తవంగా శరీరంలోని ప్రధానాంగాలు దీని మూల స్థానాలు. అవన్నీ మనిషి మొండెంలోనే వున్నాయి. మెదడును గురించి ప్రత్యేక ప్రస్తావన లేకపోవడానికి కారణం వెన్నుపాము మెదడుకు చెందిన భాగం కావడమే. దీని మూలంగానే శరీరానికి మెదడుతో సంబంధం ఏర్పడుతుంది. (చివరన అనుబంధం కూడా చూడండి.)

4. అంటే మనిషిని పుట్టించి, గర్భధారణ మొదలు మరణించే వరకు అతన్ని కనిపెట్టుకుని ఉండటం ఆయనకు ఎలా సాధ్యమో అలాగే మరణం తరువాత కూడా ఆయనే మనిషికి మళ్లీ ఉనికినిప్పగలడు అనడానికి కూడా ఇదే ప్రబల నిదర్శనం. ఆయన మొదటి విషయానికి సమర్థుడయితే, మానవుడు ప్రపంచంలో సజీవంగా మనగలగడానికి ఆ సామర్థ్యమే మూలమయితే, ఆయన రెండవ విషయానికి (పునర్జీవనానికి) సమర్థుడు కాదనడానికి సమంజసమయిన ఆధారం ఏది? ఈ సామర్థ్యాన్ని తిరస్కరించాలంటే మనిషిని పుట్టించింది దైవమే అన్న విశ్వాసాన్నీ సమూలంగా తిరస్కరించవలసి ఉంటుంది. దీన్ని తిరస్కరించిన వాడు ఏమి చెప్పినా ఆశ్చర్యంలేదు. అతని బుద్ధి వక్రత అతనిచేత ఎలాంటి వాదననయినా చేయించవచ్చు. ప్రపంచంలోని వున్తకాలన్నీ ఒకానొక ఆకస్మిక సంఘటన మూలంగా అచ్చయ్యాయని, ప్రపంచంలోని మహానగరాలన్నీ అకస్మాత్తుగా ఉనికిలోకి వచ్చాయని, భూమి హఠాత్తుగా యేర్పడి తరువాత కర్మాగారాలు నిర్మాణమయి స్వయంగా నడుస్తున్నాయని అతను వాదించినా ఆశ్చర్యంలేదు. వాస్తవం ఏమిటంటే మనిషి పుట్టుక, అతని శరీర నిర్మాణం, అతనిలో శక్తులూ, సామర్థ్యాలూ జనించడం, అతను ఒక సజీవ మూర్తిగా మనగలగటం – ఇదంతా మనిషి ప్రపంచంలో నిర్వహించిన, నిర్వహిస్తున్న సమస్త కార్యకలాపాలకన్నా ఎంతో సంక్లిష్టమయిన ప్రక్రియ. ఇంతటి చిక్కు ప్రక్రియ, ఇంత వివేకవంతంగా, సముచితంగా, సువ్యవస్థగా కేవలం ఒక యాదృచ్ఛిక ఘటన ద్వారా సంభవించిందంటే నమ్మే

మానసిక రోగి, మరే విషయాన్నయినా, ఆకస్మిక సంఘటన అని వాదించి కొట్టిపారేయడా?

5. దాగిన రహస్యాలు అంటే ప్రపంచంలో రహస్యంగానే మిగిలి పోయిన మానవ కర్మలు. ఇంకా, ప్రపంచంలో బాహ్యరూపంలో ముందుకు వచ్చినా వాటి వెనుకవున్న సంకల్పాలు, ఉద్దేశ్యాలు, కోరికలు, వాటి అంతరంగ ప్రేరణలు ఇత్యాదివి జనుల ముందుకు రాని అసలు వ్యవహారాలు. ప్రళయ దినాన ఇవన్నీ విస్పష్టంగా ముందుకు వస్తాయి. కేవలం ఏ వ్యక్తి ఏమేమి చేశాడన్నదే కాక ఏ కారణంగా, ఏ ఉద్దేశ్యంతో, ఏ సంకల్పంతో, దేన్ని సాధించాలని చేశాడు అనేది సయితం శోధించడం జరుగుతుంది. అలాగే ఒక వ్యక్తి చేసిన ఒక క్రియ ప్రభావాలు లోకంలో ఏ యే రూపాల్లో, ఎక్కడెక్కడి వరకు చేరాయి, ఎంతకాలం ప్రభావం చూపాయి అన్న అంశం కూడా ప్రపంచానికి గోప్యంగానే ఉండిపోయింది. కడకు ఆచరించిన వ్యక్తికి కూడా తెలియకుండా పోయింది. ఈ రహస్యం కూడా ప్రళయం నాడే ముందుకు వస్తుంది. అప్పుడు సవివరంగా పరిశీలించి, ఏ వ్యక్తి ప్రపంచంలో నాటిన విత్తనానికి ఫలాలు ఏ యే రూపాల్లో ఎంత కాలంలో కోతకు వచ్చాయో, ఎవరెవరు దాన్ని కోశారో విచారణ జరుగుతుంది.

6. ఆకాశానికి ذَاتِ الرَّجْعِ **'జాతిర్రజ్ఇ'** అన్న పదాలు వచ్చాయి. **'రజ్అ'** అన్న పదానికి శాబ్దిక అర్థం 'మరలడం' అని. కాని అరబీ నుడికారంలో ఈ పదాన్ని అనువర్తనంగా 'వర్షం' అన్న అర్థంలోనూ వాడతారు. ఎందుకంటే వర్షం ఒకేసారి కురిసి ఊరుకోదు. వర్ష రుతువులోనూ, అకాలంగానూ మరలి మరలి వచ్చి అప్పుడప్పుడు కురుస్తూనే ఉంటుంది. వర్షాన్ని **'రజ్అ'** అనడానికి, మరో కారణం కూడా ఉంది, భూతలాన సముద్రాల నీరు ఆవిరయి పైకెగసిపోయి, తరువాత మరలి భూమిపైనే వర్షిస్తుంది.

7. అంటే ఆకాశాన్నుండి వానలు కురియటం, భూమి చిట్లి వృక్షరాశి అందులో నుంచి వెలియటం సవ్వలాట కాక గంభీర సత్యమయినట్లే ఖుర్ఆన్ అందజేస్తున్న సమాచారం-మనిషి తిరిగి తన దైవం వైపునకు మరలవలసి ఉందన్న సమాచారం కూడా వేళాకోళం కాదు, అది నిక్కచ్చయిన మాట, గంభీర సత్యం, మీరజాలని సత్యవాక్కు, అది జరిగి తీరుతుంది.

8. అంటే ఈ తిరస్కారులు ఖుర్ఆన్ పిలుపును వమ్ముజేసేందుకు రకరకాల కుయుక్తులు పన్నుతున్నారు. తమ ఓడుళ్ళతో ఈ దీపాన్ని ఆర్పివెయ్యాలని అనుకుంటున్నారు. ప్రజలలో అన్ని రకాల అనుమానాలను రేకెత్తిస్తున్నారు. దీని సందేశకుని మీద ఒకదానిని మించిన మరొక అపవాదు వేస్తూ పోతున్నారు. తద్వారా ప్రపంచంలో ఆయన మాట చెల్లరాదని, ఆయన తరిమివేయాలని యత్నిస్తున్న తిరస్కారం, అజ్ఞానాల తిమిరం అలాగే అలుముకుని ఉండాలని కోరుకుంటున్నారు.

9. అంటే నేను, వీరి ఎత్తుగడ ఏదీ పారకుండా ఉపాయాలు చేస్తున్నాను. వీరంతా చివరికి ఎదురుదెబ్బ తినక తప్పదు. వీరు ఆర్పివెయ్యాలని శతవిధాలా ప్రయత్నిస్తున్న కాంతి విస్తరించి తీరుతుంది.

10. అంటే వీరికి కాస్త గడువు నివ్వు, వీరు చెయ్యదలచుకున్న దేమిటో చేసి చూసుకోనివ్వు, అచిరకాలంలోనే వారి కర్మల ఫలితం వారి ముందుకు వచ్చేస్తుంది. నా ఉపాయాల ముందు వారి కుయుక్తులు ఎంతగా ఫలించాయో వారికీ తెలిసిపోతుంది.

అనుబంధం

(అత్ తారిక్ సూరా : పాద సూచిక 3కు)

తారిక్ సూరా 6, 7వ ఆయత్‌ల వివరణగా 3వ పాద సూచిలో మేము వ్రాసిన దాన్ని చూసి ఒక డాక్టరుగారు ఇలా వ్రాశారు:

"మీరు వ్రాసిన వివరణ నేను పలుమార్లు పరిశీలనగా చదివాను, నాకు బోధపడలేదు. ఆచరణాత్మకంగా పరిశీలిస్తే ఈ ధాతువు వృషణాల్లో (Testicles) వుడుతుంది. చాలా సన్నని నాళాల ద్వారా పెద్ద నాళాలకు అక్కడి నుండి పొత్తి కడుపు అంచున తుంటి ఎముకకు సమాంతరంగా ఒక నాళం (Inguinal canal) గుండా పోయి దగ్గరలోనే ఒక గ్రంధిలో ప్రవేశిస్తుంది. దాన్ని ప్రోస్టేట్ (Prostate) అంటారు. అక్కడి నుండి ఒక ద్రవాన్ని తోడుగా తీసుకుని అది స్ఖలనమవుతుంది. ప్రక్కటెముక, వెన్నుముక మధ్యన అది వెళ్ళడం అంటే నేను అర్థం చేసుకోలేకపోయాను. ఇంతకు దాన్ని అదుపు చేసే నాడీమండలం (Nervous system) ప్రక్కటెముక, వెన్నుముక మధ్యన పలలా విస్తరించి ఉంటుంది. అదీ ఒక ప్రత్యేక స్థాయి వరకే. దాన్ని అదుపు చేసే ఒక గ్రంధి మెదడులో ఉంటుంది. అక్కడ స్రవించే ఒక ద్రవం దాన్ని కంట్రోలు చేస్తుంది. కాని ఇక్కడ ప్రశ్న దాని స్థలనానికి సంబంధించింది. (అది ఒక నాళం ద్వారానే జరుగుతుంది). దీని పూర్తి వివరణ, వ్యాఖ్యానం ఏమిటో దయచేసి నాకు విశదంగా వ్రాయండి. నేను మీకు శ్రమ కలిగించ దానికి కారణం, (దానికి నన్ను మన్నించకోరుతున్నాను) మీరు శాస్త్రీయ జ్ఞానం పట్ల సమ్మకమున్నవారు కావడమే."

దీనికి సమాధానంగా మేము 'తర్జుమానుల్ ఖుర్‌ఆన్' నవంబరు 1971 సంచికలో ఇలా వ్రాశాము :

మీరు డాక్టరు గనక బాగా అర్థం చేసుకుంటారని నమ్ముతున్నాము. శరీరంలోని విభిన్న భాగాల కార్య నిర్వహణలు (Functions) వేర్వేరయినవి. కాని ఏ భాగమూ స్వయంగా ఒంటరిగా ఏ చర్యసూ జరప జాలదు. ఇతర అవయవాల సహకారం (Co-ordination)తో దాని పనులు నిర్వహించ గలుగుతుంది. రేతస్సు తయారయ్యే చోటు నిస్సందేహంగా వృషణాలే. అక్కడి నుండి ఒక ప్రత్యేక మార్గం గుండానే దాని స్థలనమూ జరుగుతుంది. కాని జీర్ణాశయం, కాలేయం, ఉపిరితిత్తులు, గుండె, మెదడు, మూత్ర పిండాలు వాటి పనులు సరిగ్గా నిర్వహించకపోతే ఈ రేతస్సు తయారయి స్థలనం జరిగే వ్యవస్థ స్వయంగా పని చేయగలదా? అలాగే ఉదాహరణగా చూడండి: మూత్రం మూత్ర పిండాలలో తయారవుతుంది. ఒక గొట్టం ద్వారా మూత్రకోశంలోకి చేరుతుంది. అక్కడి నుండి మూత్రనాళం ద్వారా బయటికి విసర్జింప బడుతుంది. అయితే ఇదంతా దేని మూలంగా జరుగుతుంది? రక్తం తయారుచేసి, దాన్ని శరీరం మొత్తాన ప్రవహింపజేసి మూత్రపిండాల వరకు చేరవేసే అవయవాలు వాటి పని నిర్వహించకపోతే కేవలం మూత్రపిండం రక్తంలో నుంచి, మూత్రం అనబడే విభిన్న పదార్థాలను విడదీసి మూత్రకోశంలోకి పంపగలుగుతుందా? అందువల్లనే దివ్యఖుర్‌ఆన్‌లో, ఈ పదార్థం (రేతస్సు) వెన్నెముక, ప్రక్కటెముకలలో నుండి వెలువడుతుంది అనలేదు. దానికి బదులు, 'ఈ రెంటి మధ్యనుండే శరీర భాగం నుండి ఈ పదార్థం వెలువడుతుంది' అనడం జరిగింది. దీనివల్ల రేతస్సు తయారయ్యే, దాన్ని వెలువరించే ప్రత్యేక యంత్రాంగం (Machanism) ఉందనే, దాన్ని శరీరంలోని కొన్ని ప్రత్యేక విభాగాలు నిర్వహిస్తాయనే విషయాన్ని ఇది కాదనడం లేదు. దీనివల్ల తెలిసేదేమిటంటే

ఈ నిర్వహణా యంత్రాంగం స్వతహాగా ఆచరించగల సత్తా గలది కాదు. ఇది దాని పని నిర్వహించడానికి, పక్కటెముకలు, వెన్నెముక మధ్య అల్లాహ్ ఏర్పరచిన అవయవాల వ్యవస్థ చేసే మొత్తం నిర్వహణ పైన ఆధారపడి ఉంది. అందువల్లనే నేను పూర్తి శరీరం ఇందులో పాలుపంచుకోదు అని విశదపరిచాను. ఎందుకంటే, కాళ్ళూ చేతులు తెగిపోయినా ఈ వ్యవస్థ పని చేస్తూనే ఉంటుంది. అయితే పక్కటెముకలు, వెన్నెముక మధ్యన ఉన్న ప్రముఖ అవయవాల్లో ఏదొక్కటి లేకపోయినా ఈ వ్యవస్థ దాని పని కొనసాగించలేదు.

ఈ ప్రశ్న, సమాధానాలు (తర్జుమానుల్ ఖుర్ఆన్ పత్రికలో) చదివిన తరువాత రెండు విభిన్న ప్రాంతాల నుండి ఇద్దరు డాక్టర్లు మాకు అందజేసిన వైద్యపరమయిన విషయాలు దిగువన పొందుపరుస్తున్నాము :

పిండోత్పత్తి శాస్త్రం (Embryology) ప్రకారం, పిండం (Foetus)లో వృషణాలు (Testes), అంటే వీర్య కణాలు ఉత్పత్తి చేసే గ్రంధులు, వెన్నెముక, ప్రక్క టెముకల మధ్యన మూత్రపిండాల దగ్గర ఉంటాయి. అక్కడి నుండి అవి మెల్లిమెల్లిగా వృషణ కోశాల్లోకి దిగిపోతాయి. ఈ ప్రక్రియ జననానికి పూర్వం, కొన్ని సందర్భాలలో జననానికి తదుపరి జరుగుతుంది. అయినప్పటికీ వాటికి సంబంధించిన, నాడీ మండలం రక్తనాళాల కేంద్రం నిత్యం అక్కడే అంటే వెన్నెముక, ప్రక్కటెముకల మధ్యనే ఉంటుంది. ఇంకా చెప్పాలంటే వాటి రక్తనాళం (Artery) వీపుకు దగ్గర బృహద్ధమని (Aorta) నుండి వెడలుతుంది, మొత్తం కడుపును చుట్టి వచ్చి వాటికి రక్తం సరఫరా చేస్తుంది. ఈ విధంగా చూస్తే వృషణాలు వీపులోని భాగమే. అవి అధిక శరీర ఉష్ణోగ్రతను భరించవు గనుక వృషణ కోశాల లోకి పంపివేయబడతాయి. ఇంతేకాక వీర్యం ఉత్పత్తి చేసేవి వృషణాలే అయినప్పటికీ అది వీర్యకోశంలో ప్రోగవు తుంది. కాని దాని విడుదలకు ప్రేరక కేంద్రం వెన్నెముక, ప్రక్కటెముకల మధ్యనే ఉంటుంది. మెదడు నుండి నాడీ తరంగం ఈ కేంద్రానికి చేరినప్పుడు ఈ కేంద్రం ప్రేరణ (Trigeraction) వల్ల వీర్యకోశం కుంచించుకుంటుంది. దీనితో ఎగిరే ద్రవం పిచ్చికారిలా వెడలుతుంది. అందువల్ల ఖుర్ఆన్ చెప్పింది, సరిగ్గా వైద్యశాస్త్రంలో జరిగిన ఆధునిక పరిశోధనల కనుగుణంగా ఉంది.

ప్రవేశిక

87. అల్ ఆలా

పేరు : తొలి ఆయత్ سَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى లోని **సబ్బిహిస్మ రబ్బికల్ అ'లా** లోని **అ'లా** పదమే ఈ సూరా నామధ్యేయం.

అవతరణ కాలం : ఇందులో ప్రస్తావించిన అంశాన్ని బట్టి కూడా ఇది అతి ప్రారంభకాలంలో అవతరించిన సూరా అని తెలుస్తోంది. పైగా 6వ ఆయత్‌లోని, **"మేము నీ చేత చదివిస్తాము, ఆ తరువాత నీవు అనలు మరచిపోవు"** అన్న వాక్యాలు కూడా, ఈ సూరా అవతరించిన కాలం నాటికి ప్రవక్త మహనీయుల(స)కు ఇంకా 'వహీ'ని పరిగ్రహించే అభ్యాసం సరిగ్గా కాలేదని, వహీ అవతరణ సమయంలో తాను దాని పదాలు మరిచిపోతానేమో నన్న సంశయం ప్రవక్త మహనీయులకు కలిగేదని చాటి చెబుతున్నాయి.

ఈ ఆయత్‌తోపాటు తాహా సూరాలోని 114వ ఆయత్, కియామా సూరాలోని 16-19వ ఆయత్‌లు కలిపి చదివినట్లయితే, ఈ మూడు ఆయత్‌ల శైలిని, సమయం, సందర్భాన్ని పరిశీలించినట్లయితే సంఘటనల కూర్పు ఇలా అనిపిస్తోంది. మొదట ఈ సూరాలో దైవప్రవక్త (స)కు అభయవాక్కులు తెలుపడం జరిగింది: 'మీరు చింతించకండి, మేము ఈ వచనాలను మీ చేత చదివిస్తాము; మీరు వాటిని ఎన్నటికీ మరువలేరు.' ఆ తరువాత కొంత కాలానికి మరో సందర్భంలో కియామా సూరా అవతరిస్తున్నప్పుడు ప్రవక్త మహనీయులు (స) అసంకల్పితంగా వహీ వచనాలను అప్పటికప్పుడే ఒప్పజెప్పసాగారు. అక్కడ ఇలా ఉంది: 'ప్రవక్తా, వహీని త్వరగా కంఠస్థం చేసుకోవడానికి నోరాడించకు. దాన్ని కంఠస్థం చేయించడం, చదివించడం మా బాధ్యత. కనుక మేము దాన్ని చదువుతున్నప్పుడు నీవు దాని పఠనాన్ని బాగా విను. ఆ తరువాత దాని అర్థాన్ని తెలియపరచడం కూడా మా బాధ్యతే.' చివరగా తాహా సూరా అవతరణా సమయంలో ప్రవక్త మహనీయులకు సహజమయిన సంశయం కలిగింది - ఈ 113 ఆయత్‌లు నిరంతరాయంగా అవతరించాయి, వీటిలో ఏదయినా నా మనో ఫలకం నుండి జారిపోతుందో ఏమో అని. ఫలితంగా ఆయన దాన్ని కంఠస్థం చేసుకోవడానికి ఉద్యుక్తులయ్యారు. అప్పుడు ఇలా పలకడం జరిగింది : "ఖుర్‌ఆన్ పఠనంలో తొందరపడకు, నీకు వహీ అవతరింపజేయడం పూర్తయ్యేవరకు, (ఆ ప్రయత్నం చెయ్యకు)." ఆ తరువాత మరెప్పుడూ దైవప్రవక్తకు ఇలా సంశయమే కలుగలేదు. ఎందువల్లనంటే ఈ మూడు చోట్ల తప్ప మరే చోట కూడా ఖుర్‌ఆన్‌లో ఈ వ్యవహారాన్ని సూచనప్రాయంగా నయినా తెలుపలేదు.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : ఈ చిన్న సూరాలో మూడు విషయాలున్నాయి. 1. దేవుని ఏకత్వం; 2. దైవప్రవక్త (స)కు నిర్దేశాలు; 3. పరలోకం.

తొలి ఆయత్‌లో తౌహీద్ (దేవుని ఏకత్వం) బోధనను సంక్షిప్తంగా ఒక్క వాక్యం ద్వారానే అల్లాహ్ నామ పరిశుద్ధతను సంకీర్తించాలి అని చెప్పడం జరిగింది. అంటే ఎలాంటి లోపభూయిష్టమయిన, దోషభూయిష్టమయిన, బలహీనతకు ప్రతీక అయిన పేరుతోను, సృష్టిలోని ఏ రూపంతోనూ పోలికగల ఏ పేరుతోనూ ఆయన్ని స్మరించరాదు. ఎందుచేతనంటే ప్రపంచంలో పుట్టిన తప్పుడు విశ్వాసాలన్నింటికీ మూలం దైవానికి సంబంధించిన ఏదో ఒక తప్పుడు భావనే; ఆ భావనే ఆ పరిశుద్ధ అస్తిత్వానికి తప్పుడు పేరుగా రూపొందింది. కనుక విశ్వాస సంస్కరణ కొరకు, ఘనత గల ఆ పరమోన్నత ప్రభువు అల్లాహ్‌ను కేవలం ఆయనకు యోగ్యమయిన, సముచితమయిన, సుందరశ్రేష్ఠమయిన పేర్లతోనే స్మరించాలి, స్తుతించాలి.

ఆ తరువాతి మూడు ఆయత్‌లలో, మీ ప్రభువు నామ పరిశుద్ధతనే సంకీర్తించాలి అనే ఆదేశమివ్వడం జరుగుతోంది. ఆయన విశ్వంలోని సకల వస్తువుల్ని సృజించాడు; వాటిలో సమతుల్యాన్ని వెలకొలిపాడు; వాటి ఎదుల్ని నిర్ణయించాడు; వాటి సృష్టికి కారణ

మయిన కార్యసాధనకు మార్గమూ సూచించాడు. మీరు మీ కళ్ళతోనే ఆయన సృష్టి మహిమను తిలకిస్తూ ఉంటారు - ఆయన నేలపై వృక్షరాశిని పుట్టించడంతో పాటు వాటిని గడ్డివరకల్లా మాడ్చివేస్తాడు కూడా; ఆయన తప్ప మరెవరికీ వసంతాన్ని తెచ్చే సామర్థ్యమూ లేదు, గ్రీష్మాన్ని ఆపే శక్తీలేదు.

తరువాతి రెండు ఆయత్‌లలో దైవ సందేశహరుల (స)ను ఇలా సంబోధించడం జరిగింది. ఏకు అవతరిస్తున్న ఈ ఖుర్‌ఆన్ యథాతథంగా, ఏ మాటకు ఆ మాట ఏకు ఎలా కంఠస్థం అవుతుందో అన్న విషయాన్ని గురించి నీవు చింతించనవసరంలేదు. దీన్ని నీ మనసులో భద్రపరచడం మా బాధ్యత. అది భద్రంగా ఉండేది నీ వ్యక్తిగత ప్రతిభ ఫలితంగా కాదు, మా అనుగ్రహం వల్ల. మేము అనుకుంటే దాన్ని ఎన్నటికీ మరిపింపజెయ్యగలము.

తరువాత దైవ సందేశహరుల్ని సంబోధించి ఇలా సెలవియ్యటం జరిగింది. ప్రతి ఒక్కరినీ సన్మార్గానికి రప్పించే బాధ్యత నీకు అప్పగించలేదు. నీ కర్తవ్యం కేవలం సత్య ప్రచారం చెయ్యడం మాత్రమే, ప్రచారానికి అతి సాధారణమయిన పద్ధతి, హితవును ఎని స్వీకరించడానికి సిద్ధంగా వున్న వారికి హితవు గరపడం; దానికి సిద్ధంగా లేని వారి వెంట పడనక్కరలేదు. మార్గ ఏహీనత వల్ల కలిగే దుష్పరిణామాలకు భయపడే వారు సత్యవాక్కు ఎని స్వీకరిస్తారు. ఎనడానికీ, స్వీకరించడానికీ వెనకాడే దౌర్భాగ్యుడు తనకు కలిగే దుష్పరిణామాన్ని స్వయంగానే చూసుకుంటాడు.

చివరన, సాఫల్యం, మోక్షం ప్రాప్తమయ్యేదెవరికో సూచించడం జరిగింది. ఎశ్వాసాల్లో, నైతికతలో, ఆచరణలో పరిశుద్ధతను అవలంబించే వారికి, తమ ప్రభువు నామస్మరణ చేస్తూ నమాజ్ చేసే వారికి మటుకే సాఫల్యం ప్రాప్తమవుతుంది. కాని జనం సతతం ప్రాపంచిక లాభాలు, సుఖభోగాలు, రుచుల కొరకే పరితపిస్తుంటారు. వాస్తవంగా మనిషికి చింతన, తపన అంటూ ఉంటే అది పరలోకానికి సంబంధించినదే కావాలి. ఎందుకంటే ప్రపంచం నశ్వరమయింది, పరలోకం శాశ్వతమయింది. ప్రపంచ భోగవిలాసాల కన్నా పరలోకంలోని వరప్రసాదాలు, సౌభాగ్యాలు ఎంతో గొప్పవి. ఈ యదార్థాన్ని ప్రకటించేది కేవలం ఖుర్‌ఆన్ మటుకే కాదు, హజ్రత్ ఇబ్రాహీమ్, మహనీయ మూసా అందజేసిన దివ్యగ్రంథాలలోనూ మానవుణ్ణి ఈ యదార్థాలను గురించే జాగృతం చెయ్యడం జరిగింది.

ఆయాతుహా ١٩ | (٨٧) سُوْرَةُ الْاَعْلٰى مَكِّيَّةٌ (٨) | రుకూఅహా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

سَبِّحِ اسْمَ رَبِّكَ الْاَعْلَى ۝١ الَّذِيْ خَلَقَ فَسَوّٰى ۝٢ وَالَّذِيْ قَدَّرَ فَهَدٰى ۝٣

19 ఆయత్‌లు | 87. అల్ ఆలా | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 5 ప్రవక్తా, మహోన్నతుడయిన నీ ప్రభువు నామ సంకీర్తనం చెయ్యి.[1] ఆయన సృష్టించాడు, సంతులనం నెలకొలిపాడు.[2] ఆయన 'విధి' నిర్ణయం చేశాడు,[3] ఆ తరువాత దారి చూపాడు.[4]

1. దీనికి శాబ్దిక అనువాదం, 'మహోన్నతుడయిన నీ ప్రభువు నామాన్ని పరిశుద్ధపరచు' అని చెయ్యవలసి ఉంటుంది. దీనికి అనేక అర్థాలు సాధ్యం. అపన్నీ ఇక్కడ ఉద్దేశించినవే. 1) అల్లాహ్‌ను ఆయనకు తగిన పేర్లతోనే స్మరించాలి. అర్థం, భావం రీత్యా ఆ మహోన్నత స్వామికి తగని పేర్లను ఉపయోగించరాదు. లోపాన్ని, అమర్యాదను, ఆయనకు సహవర్తుల్నీ సూచించే పేర్లను లేదా ఆయన అస్తిత్వం పట్ల, గుణాల పట్ల, చర్యల పట్ల తప్పుడు నమ్మకానికి ప్రతిబింబాలయిన పేర్లను ఆయన సంస్మరణకు ప్రయోగించరాదు. ఈ సందర్భంలో సురక్షిత మయిన పద్ధతి, స్వయంగా దైవం దివ్యఖుర్‌ఆన్‌లో సూచించిన పేర్లను ఉపయోగించడం, ఇతర భాషల్లోనయితే వాటి సరయిన అనువాదాలను ప్రయోగించడం. 2) అల్లాహ్‌కు సృష్టితాల వంటి పేర్లను, లేదా సృష్టితాలకు అల్లాహ్ పేర్ల వంటి పేర్లను ప్రయోగించకూడదు. అల్లాహ్‌కే ప్రత్యేకం కాని కొన్ని గుణాత్మకమయిన పేర్లను, మానవులకు ప్రయోగించడంలో తప్పులేకపోయినా ఆ పేర్లను మానవులకు ప్రయోగించేటప్పుడు అల్లాహ్‌కు ప్రయోగించే విధంగా ప్రయోగించకుండా జాగ్రత్తపడాలి. ఉదాహరణకు: రఫీఖ్, రహీమ్, కరీమ్, నమి, బసీర్ మొదలైన పేర్లు. 3) అల్లాహ్ పేరును గౌరవ మర్యాదలతో పలకాలి. ఆయన మర్యాదకు భంగం కలిగే విధంగా, భంగం కలిగే పరిస్థితుల్లో పలకరాదు. ఉదాహరణకు, వేళాకోళాలలో, మరుగు స్థలాలలో, పాప కార్యం చేస్తున్నప్పుడు, లేదా దైవనామం విని ఎగతాళి చేసే వ్యక్తుల సమక్షంలో పలకరాదు; వ్యర్థమయిన, అనర్థదాయకమయిన పనుల్లో మునిగి ఉండి ఆయన ప్రస్తావనను పరిహాసంగా కొట్టి పారేసే అవకాశమున్న సందర్భాలలో లేదా వినేవాడు ఆ ప్రస్తావన పట్ల అయిష్టత, అసహనం చూపగలడన్న సందేహమున్న సందర్భాలలో ఆయన పరిశుద్ధ నామాన్ని పలకరాదు. ఇమామ్ మాలిక్ జీవిత విశేషాల్లో ఒక అంశం ఏమిటంటే, ఆయన్ని ఏదయినా అర్థించినప్పుడు తాను ఇవ్వలేని స్థితిలో ఉన్నట్లయితే, సామాన్యంగా జనులు చెప్పే రీతిలో అల్లాహ్ ఇస్తాడు అని చెప్పేవారు కాదు. మరోవిధంగా తన అశక్తతను వ్యక్తం చేసి అర్థించే వానిని సాగనంపేవారు. జనులు దానికి కారణం అడిగితే ఆయన, "అర్థికి ఏమీ ఇవ్వలేని స్థితిలో అశక్తత తెలిపితే అతనిలో తప్పకుండా అసహనం పుడుతుంది. దైవనామాన్ని మనిషి అయిష్టతతో వినడం నేను ఇష్టపడను" అని చెప్పారు.

హజ్రత్ ఉక్బా బిన్ ఆమిర్ జుహ్నీ ఉల్లేఖించిన హదీసు ప్రకారం, నజ్దాలో **'సుబ్‌హానరబ్బియల్ ఆలా'** పఠించే ఆదేశం దైవ సందేశహరులు (స) ఈ ఆయత్ ఆధారంగానే ఇచ్చారు. అలాగే రుకూలో **'సుబ్‌హాన రబ్బియల్ అజీమ్'** పఠించే విధానాన్ని కూడా ప్రవక్త మహనీయులు, **'వాకిఆ'** సూరా చివరి ఆయత్ **'ఫ సబ్బిహ్ బిస్మి రబ్బికల్ అజీమ్'** ఆధారంగానే నిర్దేశించారు (ముస్నద్ అహ్మద్, అబూ దావూద్, ఇబ్ను మాజా, ఇబ్ను హిబ్బాన్, హాకిమ్, ఇబ్నుల్ మున్ఝిర్).

وَالَّذِيْٓ اَخْرَجَ الْمَرْعٰى ۝ فَجَعَلَهٗ غُثَاۗءً اَحْوٰى ۝ سَنُقْرِئُكَ فَلَا تَنْسٰٓى ۝
اِلَّا مَا شَاۗءَ اللّٰهُ ۭ اِنَّهٗ يَعْلَمُ الْجَهْرَ وَمَا يَخْفٰى ۝ وَنُيَسِّرُكَ لِلْيُسْرٰى ۝

ఆయన పచ్చికను మొలపించాడు,[5] దాన్ని నల్లని చెత్తగా చేసివేశాడు.[6]

6 - 7 మేము నీ చేత చదివిస్తాము, ఆ తరువాత నీవసలు మరచిపోవు[7] – అల్లాహ్ కోరిన దాన్ని తప్ప.[8] ఆయన బహిర్గతమయిన దాన్నీ ఎరుగు, గుప్తమై ఉన్నదాన్నీ ఎరుగు.[9]

8 - 13 మేము నీకు అతి సులువయిన పద్ధతి(ని అనుసరించే) సౌలభ్యాన్నిస్తాము.

2. అంటే ఆయన భూమి నుండి ఆకాశాల వరకు విశ్వంలోని ప్రతి వస్తువును సృష్టించాడు. దేన్ని సృష్టించినా సక్రమంగా నజావుగా చేశాడు; దాని సంతులనాన్ని సమతూకాన్ని సవ్యంగా ఏర్పరిచాడు. ప్రతి వస్తువును, అంతకన్నా ఉత్తమమయిన రూపంలో ఊహించడానికి వీలులేని విధంగా నిర్మించాడు. ఇదే విషయాన్ని సజ్దా సూరాలో ఇలా ప్రవచించడం జరిగింది. اَلَّذِيْٓ اَحْسَنَ كُلَّ شَيْءٍ خَلَقَهٗ **అల్లజీ అహ్సనకుల్ల షయ్యిన్ ఖలకహూ** "చేసిన ప్రతి వస్తువును చక్కగానే చేసినవాడు (దేవుడు)" (ఆయత్-7). ఇలాగే ప్రపంచంలోని సకల వస్తువులు సముచితంగా, సంతులితంగా ఉనికిలోకి రావడం, వీటి కర్త ఒక వివేచనా పరుడయిన నిర్మాత అనడానికి ప్రస్ఫుట తార్కాణం. యాదృచ్ఛిక సంఘటన వల్లనో లేదా అనేక కర్తల సృష్టి క్రియ వల్లనో విశ్వంలోని ఈ అసంఖ్యాక పదార్థాల సృజన జరిగి ఉంటే, ఈ సకల పదార్థాల కలయిక వల్ల విశ్వంలో వెల్లివిరిసిన ఈ పొందిక, అందచందాలు కానవచ్చేవి కావు.

3. అంటే ప్రతి వస్తువును పుట్టించే మునుపే ఆయన అన్నీ నిర్ణయించాడు – ప్రపంచంలో దాని ఉపయోగం ఏమిటీ, ఆ పనికి అది ఎంత పరిమాణంలో ఉండాలి, దాని రూపు ఎలా ఉండాలి, దాని గుణగణాలెలా ఉండాలి, దాని స్థానం ఎక్కడుండాలి, దాని మనుగడ, నిలకడ, దాని కార్యనిర్వహణకు ఏమేమి అవకాశాలు, సాధనాలు సమకూర్చాలి, అది ఎప్పుడు ఉనికిలోకి రావాలి, ఎప్పటి వరకు తన వంతు పని చేసి ఎప్పుడు ఎలా అంతమయిపోవాలి – ఈ యావత్తు పథకానికి ఒక సమగ్ర మయిన పేరే 'విధి'. ఈ విధి అన్నది అల్లాహ్ విశ్వంలోని ప్రతి వస్తువుకు, యావద్ విశ్వానికిగాను నిర్ణయించాడు. దీని అర్థం ఏమిటంటే ముందే తయారయిన ప్రణాళిక లేకుండా ఈ సృష్టి ఇట్టే కాలక్షేపంగా రూపొందలేదు. దీనికి సృష్టికర్త దృష్టిలో ఒక ప్రణాళిక ముందే ఉండింది. అంతా ఆ ప్రణాళిక ప్రకారమే జరుగుతోంది. (మరిన్ని వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం సం. 4, అల్ హిజ్ర్, పాదసూచికలు 13, 14; సం. 5, అల్ ఫుర్‌కాన్ : పాదసూచి 8; సం. 8, అల్ కమర్ : పాదసూచి 25; సం. 10, అబస : పాదసూచి 12)

4. అంటే ఏ వస్తువూ ఆయన కేవలం సృష్టించి వదలిపెట్టలేదు. ఏ వస్తువును దేని కొరకు పుట్టించాడో దాన్ని నెరవేర్చే పద్ధతి కూడా తెలిపాడు. మరో మాటలో చెప్పాలంటే ఆయన కేవలం సృష్టికర్తే కాదు, మార్గనిర్దేశకుడు కూడా. తాను ఏ వస్తువును ఏ రూపంలో సృష్టించాడో దానికి తగినటువంటి మార్గం, దానికి సముచితమయిన రీతిలో చూపడం ఆయన తన బాధ్యతగా పెట్టుకున్నాడు. ఒక విధమయిన మార్గనిర్దేశన భూమికి, సూర్య చంద్రాది గ్రహాలకు, నక్షత్రాలకు ఇవ్వడం జరిగింది. అవన్నీ దానికనుగుణంగా సంచరిస్తూ తమ తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నాయి. మరోవిధమయిన మార్గం నీరు, గాలి, వెలుగులకు పర్వతాలు మొదలుకుని ఖనిజాల వరకు అనేక జడ పదార్థాలకు చూపాడు. దానికనుగుణంగానే అవన్నీ తమ సేవలసందజేస్తున్నాయి. మరో విధమయిన మార్గనిర్దేశన వృక్షరాశికి ఇచ్చాడు. దాన్ని అనుసరించి అవి భూమిలో తమ వ్రేళ్ళను విస్తరింపజేసి నేల పొరల్ని చీల్చుకుని బయటికి మొలుస్తాయి. అల్లాహ్ వాటి కొరకు ఆహారాన్ని ఎక్కడెక్కడ పొందుపరిచాడో అక్కడి నుండి దాన్ని సేకరిస్తాయి. మ్రాను, కొమ్మలు, రెమ్మలు, పువ్వులు, పళ్లు పుట్టి పెరుగుతాయి. తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తాయి. మరో

విధమయిన నిర్దేశన నేలపైన, నీటిలోవల, నింగిలోన బ్రతికే రకరకాల జీవాలకు ప్రాప్తమవుతుంది. ఒక్కొక్క దాని జీవితంలో, దాని కార్యకలాపాల్లో ఆశ్చర్యకరమయిన ప్రదర్శనలు బాహాటంగా వ్యక్తమవుతుంటాయి. విభిన్న ప్రాణులకు ఏదో అజ్ఞాత జ్ఞానం ప్రాప్తమయి ఉందనీ, అది మానవుని వంచేంద్రియాలకే కాక అతని సాంకేతిక సాధనాలకు కూడా అంతుపట్టని జ్ఞానమనీ, ఒక నాస్తికుడు కూడా గత్యంతరంలేక ఒప్పుకుంటాడు.

పోతే, మానవునికి రెండు భిన్న విధాల మార్గ నిర్దేశాలు లభిస్తాయి. అవి రెండు వేర్వేరు మానవ స్థితులకు సంబంధించినవి. ఒక నిర్దేశన, ఒక ప్రాణిగా అతని జీవితానికి సంబంధించింది. దాని ద్వారానే ప్రతి శిశువు పుట్టగానే పాలు త్రాగడం నేర్చుకుంటుంది. దాని ప్రకారమే మానవుని కన్ను, ముక్కు, చెవి, గుండె, మెదడు, ఙపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం, జీర్ణాశయం, ప్రేగులు, నాడీ మండలం, సరాలు, రక్తనాళాలు సర్వం వాటి వాటి బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉంటాయి. మనిషికి ఆ 'నిర్దేశన' అందే స్పృహ కూడా ఉండదు, అతని సంకల్పం ఆ అవయవాల కార్యకలాపాలలో జోక్యం చేసుకోజాలదు. ఈ నిర్దేశన కనుగుణంగానే మనిషిలో బాల్యం, యౌవ్వనం, వృద్ధాప్యం లాంటి మార్పులు శారీరకంగా, మానసికంగా సంభవిస్తుంటాయి. ఈ మార్పులు మనిషి సంకల్పానికి, ఇష్టానికి, అతని స్పృహకు లోబడి జరగవు, ఆ మార్గనిర్దేశన ప్రకారం జరుగుతూ ఉంటాయి. రెండవ నిర్దేశన మానవుని బుద్ధి, వివేచన, చేతనలకు లోబడిన జీవితానికి సంబంధించినది. ఇది మనిషి అచేతనావస్థ, అసంకల్పిత జీవితానికి ఇచ్చే నిర్దేశనకు పూర్తిగా భిన్నమయింది. ఎందువల్ల నంటే ఈ జీవన రంగంలో మనిషికి ఒక విధమయిన అధికారం ఇవ్వడం జరిగింది. అందువల్ల అధికారంలేని జీవన రంగానికి ఇచ్చిన ఆ మార్గనిర్దేశన ఈ రంగానికి సరిపోదు. ఈ రెండవ కోవకు చెందిన మార్గదర్శకత్వం పట్ల వైముఖ్యం చూపడానికి మనిషి ఎన్ని సాకులు వెదికినా, ఎన్ని వాదనలు చేసినా ఒకటి మాత్రం ఆలోచించవలసిన విషయమే. ఈ విశ్వ వ్యవస్థలోని ప్రతి వస్తువుకు దాని రూపం, స్థానం రీత్యా దాని మార్గనిర్దేశనకు ఏర్పాట్లు చేసిన సృష్టికర్త, మనిషి ప్రపంచంలో తన అధికారంతో వ్యవహరించడానికి నిర్ణయమయితే చేశాడు కాని ఆ అధికారాన్ని వినియోగించే సరైన విధానం ఏదో, తప్పుడు విధానం ఏదో తెలిపే ఏర్పాటు మాత్రం చెయ్యలేదంటే ఎలా సమ్మడం? (వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం :సం. 4, అన్ నహ్ల్ : పాదసూచికలు 9, 10, 14, 56; తాహా పాదసూచి – 23; సం. 8, అర్రహ్మాన్: పాదసూచికలు : 2,3; సం. 9, అద్ దహ్ర్ : పాదసూచి 5)

5. మూలంలో مَرْعیٰ **మర్‌ఆ** అనే పదం ప్రయోగించబడింది. ఇది పశుగ్రాసానికి వాడే మాట. కాని ప్రస్తుత సందర్భం, పూర్వాపరాలు చూస్తే ఇక్కడ మేత మాత్రమే కాదు, నేల మీద పెరిగే అన్ని రకాల వృక్షరాశి అన్న అర్థం ద్యోతకమవుతుంది.

6. ఆయన కేవలం వసంతాన్ని తెచ్చేవాడే కాదు గ్రీష్మాన్నీ తీసుకువస్తాడు. మీ కళ్ళు ఆయన సృష్టి చేసే రెండు విధాల మహిమల్నీ చూస్తున్నాయి. ఒక వైపున ఆయన పచ్చని పచ్చికల్ని, వృక్ష రాశిని పుట్టిస్తాడు. వాటి తాజాదనం, నిండుదనం, పచ్చదనం చూసి హృదయం ఆనందంతో పరవశిస్తుంది. మరో వైపున ఆ పచ్చదనాన్నే ఎండజేసి రసవిహీనంగా నల్లగా మాడ్చి చెత్త చేసి వేస్తాడు. దాన్ని గాలులు ఎగరేసుకుపోతుంటాయి. వరదలు వస్తే విలువలేని గడ్డి పోచల్లా కొట్టుకుపోతాయి. అందువల్ల ఇక్కడ ఎవ్వరూ ఎలాంటి అపోహకు లోనయ్యే వీలులేదు. వారు ప్రపంచంలో కేవలం వసంతాలనే చూస్తామని, గ్రీష్మాన్ని ఎదుర్కోవడం జరగదని భావించరాదు. ఈ విషయాన్నే దివ్యఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల మరో విధంగా ప్రస్తావించడం జరిగింది. ఉదాహరణకు చూడండి: యూనుస్ : 24; అల్ కహ్ఫ్ : 45; అల్ హదీద్ : 20.

7. హాజ్రత్ సఅద్ బిన్ అబీ వక్కాస్ ద్వారా హాకిమ్, హాజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ ద్వారా ఇబ్ను మర్దూయ ఉల్లేఖించిన హదీసుల ప్రకారం ప్రవక్త మహనీయులు (స) ఖుర్‌ఆన్ పదాలను మరచిపోయే భయంతో మాటిమాటికీ వల్లించేవారు. ముజాహిద్, కల్బీల ప్రకారం జిబ్రీల్ వహీ వినిపించి ముగించక పూర్వమే, మరచిపోతానేమో అన్న భయంతో ప్రారంభ వచనాలను వల్లించేందుకు దైవప్రవక్త (స) ప్రయత్నించేవారు. ఈ కారణంగా అల్లాహ్ ప్రవక్త మహనీయులకు అభయమిచ్చాడు. వహీ అవతరణ సమయంలో మీరు శాంతంగా వింటూ ఉండాలి. దాన్ని మీచేత పఠింపజేయడం మా పని. అది శాశ్వతంగా మీకు కంఠస్థం అయిపోతుంది. అందులో ఏ పదమయినా మరచిపోతానేమో నన్న సంశయం మీకు ఏ మాత్రమూ అవసరంలేదు. దైవ సందేశహరులకు వహీని గ్రహించే విధానాన్ని నేర్పిన మూడవ సందర్భం ఇది. ఇంతకు పూర్వం రెండు సందర్భాలు

فَذَكِّرْ إِنْ نَّفَعَتِ الذِّكْرٰى ۝٩ سَيَذَّكَّرُ مَنْ يَّخْشٰى ۝١٠ وَ يَتَجَنَّبُهَا الْاَشْقَى ۝١١
الَّذِيْ يَصْلَى النَّارَ الْكُبْرٰى ۝١٢ ثُمَّ لَا يَمُوْتُ فِيْهَا وَلَا يَحْيٰى ۝١٣

కనుక నీవు హితవు గరపు – హితవు ప్రయోజనకరమయితే.[10] ఏ వ్యక్తి భయపడతాడో అతను హితవును స్వీకరిస్తాడు.[11] దానికి దూరమయ్యేవాడు అత్యంత దౌర్భాగ్యుడు. అతను మహాగ్నిలోకి పోతాడు. అందులో అతను చావనూ లేడు, బ్రతకనూ లేడు.[12]

తాహా: 114; కియామ : 16-19 వచనాల్లో వచ్చాయి. ఈ ఆయత్ ద్వారా తెలిసేదేమిటంటే, ఖుర్‌ఆన్ మహిమోపేతంగా దైవప్రవక్త (స)కు అవతరించినట్లే మహిమోపేతంగానే దాని ఒక్కొక్క పదాన్ని ఆయన మనోఫలకంపైన ముద్రించడమూ జరిగింది. అందులోని ఏ ఒక్క మాటనూ ఆయన మరిచిపోకుండా ఉండేందుకు, లేదా దాని ఒక పదానికి బదులు సమానార్థక మయిన మరో పదాన్ని ఆయన పలికేందుకు అస్కారం లేకుండా జాగ్రత్త వహించడం జరిగింది.

8. ఈ వాక్యానికి రెండు అర్థాలు సాధ్యం. ఒకటి, ఖుర్‌ఆన్ మొత్తమూ అందులోని ఒక్కొక్క పదమూ, ఆయన స్మృతి ఫలకం మీద శిలాక్షరాల్లా నిలిచిపోవడం ఆయన శక్తి సామర్థ్యాల గొప్పదనం కాదు, అది కేవలం అల్లాహ్ అనుగ్రహం, ఆయన ప్రదానం చేసిన సద్బుద్ధి ఫలం. అల్లాహ్ కోరితే దాన్ని మరపింప జేయగలడు. ఈ విషయాన్ని ఖుర్‌ఆన్‌లో మరోచోట ఇలా చెప్పడం జరిగింది: وَلَئِنْ شِئْنَا لَنَذْهَبَنَّ بِالَّذِيْٓ اَوْحَيْنَآ اِلَيْكَ **"వహీ ద్వారా మేము నీకు ప్రసాదించినదంతా మేము కోరితే (నీ నుండి) పరిహరించి తిరిగి వశపరచుకోగలము"** (బనీ ఇస్రాయీల్ : 86). మరో అర్థం ఏమిటంటే – ఎప్పుడయినా తాత్కాలికంగా ఆయనకు మరపు కలగడం, ఆయన ఏదయినా ఆయత్‌ని లేదా ఏ పదాన్ని ఎప్పుడయినా మరచిపోవడం, దేవుని ఈ వాగ్దానానికి మినహాయింపులు కావచ్చు. ఆయన శాశ్వతంగా ఖుర్‌ఆన్‌లోని ఏ పదాన్నీ మరచిపోరు అన్నది ఆ వాగ్దానం. ఈ అర్థాన్ని సహీహ్ బుఖారిలోని ఒక ఉల్లేఖనం సమర్థిస్తుంది: ఒకసారి ప్రాతఃకాలపు నమాజ్ చేయిస్తూ ప్రవక్త మహనీయులు (స) ఖుర్‌ఆన్ పఠనంలో ఒక ఆయత్ పదిలేశారు. నమాజ్ తరువాత హజ్రత్ ఉబయ్ బిన్ కఅబ్, 'ఈ ఆయత్ రద్దయినదా?' అని అడిగారు. దానికి ప్రవక్త మహనీయులు (స), 'లేదు, నేను మరచాను' అని బదులిచ్చారు.

9. స్థూలంగా చూస్తే ఇవి సాధారణ పదాలే. అల్లాహ్ ప్రతిదీ తెలిసినవాడు, అది వ్యక్తమయినదయినా, గుప్తమయినదయినా ఎరిగినవాడు అన్నది సాధారణ భావం. కాని సందర్భాన్ని బట్టి పరిశీలిస్తే ఇలా ప్రకటించినదానికి భావం మరో విధంగా స్ఫురిస్తోంది. అంటే, నీవు (ప్రవక్త) జిబ్రీల్ (అలైహిస్సలామ్)తో కలిసి ఖుర్‌ఆన్ చదవడం అల్లాహ్‌కు తెలుసు, మరచిపోతానన్న భయంతో నీవు ఇలా చేస్తున్నావన్న విషయమూ ఆయనకు తెలుసు. అందువల్ల అభయమివ్వడం జరిగింది. నీవు ఖుర్‌ఆన్‌ని ఇక ఎన్నటికీ మరువలేవు.

10. వ్యాఖ్యాతలు సాధారణంగా ఈ రెండు వాక్యాలను వేర్వేరని భావించారు. మొదటి వాక్యానికి వారు గ్రహించిన భావం, 'మేము నీకు అతి సులువయిన షరీఅత్‌ని ప్రసాదిస్తున్నాము, దాన్ని అమలుపరచడం ఎంతో తేలిక' అన్నది; రెండవ వాక్యానికి 'ఉపదేశించడం ప్రయోజనకరమయితే ఉపదేశించు' అన్నది. కాని మా దృష్టిలో **'ఫజక్కిర్'** అన్న పదం రెండు వాక్యాలను కలుపుతుంది. రెండవ వాక్యంలోని విషయం తొలి వాక్యంపై ప్రభావం వేస్తుంది. అందువల్ల మేము ఈ వాక్యాలకు ఈ భావాన్ని గ్రహించాము, 'ప్రవక్తా, ధర్మ ప్రచార విషయంలో మేము నిన్ను ఎలాంటి ఇబ్బందికి గురి చెయ్యదలచలేదు. నీవు చెవిటి వారికి వినిపించాలని, గ్రుడ్డివారికి దారి చూపించాలని నిర్బంధించడం లేదు. ఒక సులువయిన పద్ధతి అందజేస్తున్నాము. విని హితవు గ్రహించేందుకు, ప్రయోజనం పొందేందుకు సిద్ధంగా ఉన్నారని అనిపిస్తే వారికి హితోపదేశం చెయ్యి. పోతే, ప్రయో జనం పొందడానికి సిద్ధంగా ఉన్నవారెవరో, సిద్ధంగా లేనివారెవరో తెలుసుకోవడం సర్వసామాన్య ప్రచారం ద్వారా సాధ్యమవుతుంది. అందువల్ల సాధారణ ప్రచారమయితే కొనసాగుతూ ఉండాలి. ఈ ప్రచార సందర్భంలో, ప్రయోజనం పొంది సన్మార్గాన్ని

قَدْ اَفْلَحَ مَنْ تَزَكّٰى ﴿١٤﴾ وَ ذَكَرَ اسْمَ رَبِّهٖ فَصَلّٰى ﴿١٥﴾ بَلْ تُؤْثِرُوْنَ الْحَيٰوةَ الدُّنْيَا ﴿١٦﴾
وَالْاٰخِرَةُ خَيْرٌ وَّاَبْقٰى ﴿١٧﴾ اِنَّ هٰذَا لَفِي الصُّحُفِ الْاُوْلٰى ﴿١٨﴾ صُحُفِ اِبْرٰهِيْمَ وَمُوْسٰى ﴿١٩﴾ ع ۱۲

14 - 19 సాఫల్యం పొందినట్లే – పరిశుద్ధతను అవలంబించినవాడు,[13] తన ప్రభు నామసంస్మరణ చేసినవాడు,[14] నమాజ్ చేసినవాడున్నూ.[15] కాని మీరు ప్రపంచ జీవితానికే ప్రాధాన్యమిస్తారు.[16] నిజానికి పరలోకం ఉత్తమమయినది, చిరకాలం ఉండేదీను.[17] ఈ మాటే పూర్వ గ్రంథాలలోనూ ఉంది, ఇబ్రాహీమ్, మూసాల గ్రంథాలలోనూ ఉంది.[18] ع ۱

అవలంబించగల వారిని అన్వేషించడం నీ బాధ్యత. ఇలాంటి వారే నీ శ్రద్ధకు అర్హులయిన వారు. వీరికి బోధించడం, శిక్షణ గరపడం పట్ల నీవు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. హితవు గ్రహించరని అనుభవపూర్వకంగా తెలిసిపోయిన వారి వెంటపడి బోధించ నవసరంలేదు. ఇది, దాదాపుగా 'అబస' సూరా: 5-12లో వివరించిన విషయమే. అందులో, 'అలక్ష్యం చేసే వాని పట్ల నీవు శ్రద్ధ చూపుతావు, నిజానికి అతను సంస్కరించు కోకపోతే ఆ బాధ్యత నీకు ఏముందని? స్వయంగా నీ వద్దకు పరుగెత్తుకు వచ్చేవాడిని, భయపడేవాడిని నిర్లక్ష్యం చేస్తావు. వీల్లేదు, ఇది ఒక ప్రబోధన. ఇష్టమయిన వారు దీన్ని స్వీకరించవచ్చు' అని ఉంది.

11. ఏ వ్యక్తి అంతర్యంలో దైవభీతి ఏర్పడి, దుష్పరిణామం పట్ల భయం చోటు చేసుకుంటుందో అతనికే తాను అపమార్గాన్ని అనుసరిస్తున్నానేమో అన్న చింత కలుగుతుంది. సన్మార్గం, అపమార్గాల వ్యత్యాసాన్నీ, విజయం, సాఫల్యాల శుభప్రదమయిన మార్గాన్నీ చూపే దైవదానుని హితవును అలాంటి వ్యక్తియే శ్రద్ధగా ఆలకిస్తాడు.

12. అంటే యాతన నుండి విముక్తి పొందేందుకు చావూ రాదని, జీవిత మాధుర్యాన్ని గ్రోలేందుకు అనువయిన జీవితమూ ప్రాప్తం కాదని భావం. ఈ శిక్ష, దైవం, దైవప్రవక్తల హితోపదేశాలను స్వీకరించని వారికి, మరణించే వరకూ తిరస్కార వైఖరిని, బహుదైవారాధనా విధానాన్ని, లేదా నాస్తికత భావాన్ని మొండిపట్టుతో విడవని వారికి ప్రాప్తిస్తుంది. పోతే, అంతర్యంలో సరయిన విశ్వాసం కలిగి ఉన్నప్పటికీ దుష్కర్మల కారణంగా నరకంలోకి పోయే వారి విషయంలో హదీసులు ఇలా తెలుపుతున్నాయి. వారు తమ శిక్షను అనుభవించిన మీదట వారికి మరణం ప్రాప్తిస్తుంది. తరువాత వారిపట్ల చేసే సిఫారసును స్వీకరించి వారి కాలిన కళేబరాలను తెచ్చి స్వర్గం కాలువ గట్టుపై పడవెయ్యటం జరుగుతుంది. స్వర్గవాసులు దైవాదేశం మేరకు, ఆ కళేబరాల మీద నీరు చల్లుతారు. అప్పుడు, వర్షం కురిసినప్పుడు నేల మీద వృక్షరాసి మొలకెత్తినట్లు, కళేబరాలు బ్రతికి లేస్తాయి. ఈ విషయం ప్రవక్త మహనీయులు (స) తెలిపినట్లు 'ముస్లిమ్', అబూ సయీద్ ఖుద్రీ ద్వారాను 'బజ్జాజ్' హజ్రత్ అబూ హురైరా (ర) ద్వారాను ఉల్లేఖించారు.

13. పరిశుద్ధత అంటే తిరస్కారం, బహుదైవారాధనల్ని వదలి నిజ విశ్వాసాన్ని స్వీకరించడం; దుర్వర్తన వదలి సద్వర్తనను అలవరచుకోవడం; దుష్కర్మల్ని వదలి సత్కర్మలు ఆచరించడం అని అర్థం. సాఫల్యం అంటే ప్రాపంచిక సుఖసంపదలు కావు, ప్రాపంచిక సఫలత ప్రాప్తం అయినా కాకపోయినా నిజమయిన పారలౌకిక సాఫల్యం అని అర్థం. వివరాలకు ఖుర్ఆన్ అవగాహనం : సం.3, యూనుస్ : పాదసూచి 23; సం.5, అల్ మూ'మినూన్ : పాదసూచికలు 1, 11, 50; సం.6, లుక్మాన్ : పాదసూచి 4.

14. సంస్మరణ అంటే హృదయంలోనూ , నోటితోనూ దైవాన్ని స్మరించడం అని భావం. రెండూ దైవ సంస్మరణ కిందికే వస్తాయి.

15. అంటే కేవలం స్మరించి ఊరుకోలేదు, సక్రమంగా నమాజ్ పాటించాడు. తద్వారా తాను దైవంగా నమ్ముతున్న శక్తి విధేయతను క్రియా రూపంలో పాటించడానికి తాను సిద్ధంగా

ఉన్నానని నిరూపించుకున్నాడు; ఆయన్ని సదా సక్రమంగా సంస్మరించే నియమం ఏర్పరచుకున్నట్లు కూడా నిరూపించుకున్నాడన్నమాట. ఈ ఆయత్‌లో క్రమంగా రెండు విషయాల ప్రస్తావన ఉంది. మొదట అల్లాహ్‌ను స్మరించడం, తరువాత నమాజ్ చెయ్యడం. దీని కనుగుణంగానే **'అల్లాహు అక్బర్'** అంటూ నమాజ్ ప్రారంభించాలన్న నియమం ఏర్పడింది. దైవప్రవక్త (స) నియమించిన నమాజ్ విధానంలోని అంశాలన్నీ దివ్యఖుర్‌ఆన్‌లోని సూచనల ఆధారంగా ఏర్పడినవే అనడానికి ఇదీ ఒక నిరూపణ. దైవగ్రంథంలోని ఈ సూచనలను సమీకరించి సమగ్రమయిన నమాజ్ రూపాన్ని ఏర్పరచడం ఒక్క దైవప్రవక్తకు తప్ప మరొకరికి సాధ్యమయ్యే పని కాదు.

16. అంటే మీ ఆలోచనలు, అందోళనలు కేవలం ప్రపంచం, అందులో లభించే సౌలభ్యాలు, సౌకర్యాలు, విలాసాలు, ప్రయోజనాలు, రుచుల వరకే పరిమితం. ఇక్కడ ప్రాప్తమయ్యేదాన్నే నిజమయిన లాభం, ప్రయోజనం అని మీరు భావిస్తున్నారు, ఇక్కడ ప్రాప్తం కాని వాటినే నిజమయిన నష్టంగా మీరు పరిగణిస్తున్నారు.

17. అంటే, ప్రపంచానికి సదృశంగా పరలోకానికి రెండు విధాలా ప్రాధాన్యం ఉంది. ఒకటి, అక్కడ లభించే విశ్రాంతి, విలాసాలు, రుచులు, ప్రపంచంలోని సకల సౌలభ్యాలూ విలాసాల కన్నా ఎన్నో రెట్లు గొప్పవి. రెండవది ఈ ప్రపంచం నశ్వరమయింది, పరలోకం శాశ్వతమయింది.

18. ఖుర్‌ఆన్‌లో హజ్రత్ ఇబ్రాహీమ్, హజ్రత్ మూసా మహనీయుల గ్రంథాల బోధనల్ని ప్రస్తావించిన రెండవ సందర్భం ఇది. దీనికి పూర్వం అన్నజ్మ్ సూరాలోని 36, 37 ఆయత్‌లలో ఒక ప్రస్తావన వచ్చింది.

ప్రవేశిక

88. అల్ గాషియహ్

పేరు : తొలి ఆయత్‌లోని పదం 'అల్ గాషియహ్' ఈ సూరా పేరుగా నిర్ణయమయింది.

అవతరణ కాలం: సూరాలోని విషయం, ఈ సూరా కూడా ప్రారంభకాలంలో అవతరించిన సూరాల్లానిదేనని సూచిస్తోంది. అయితే దీని అవతరణ కాలంలో ప్రవక్త మహనీయులు (స) సామాన్య ప్రచారం ప్రారంభించారు. మక్కావాసులు సాధారణంగా దాన్ని ఎని కూడా ఉపేక్షిస్తూనే ఉన్నారు.

ప్రధాన విషయం, చర్చనీయాంశం: దీని ప్రధాన విషయాన్ని అర్థం చేసుకునేందుకు ఒక విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. ప్రారంభకాలంలో ప్రవక్త మహనీయులు (స) తన ప్రచారం, రెండు అంశాలను బోధపరచడానికే కేంద్రీకరించారు. ఒకటి తౌహీద్ (ఏకేశ్వరవాదం), రెండవది పరలోకం. మక్కావాసులు ఈ రెండు విషయాలనూ అంగీకరించడానికి నిరాకరిస్తున్నారు. ఈ నేపథ్యాన్ని అర్థం చేసుకున్న తరువాత ఇక ఈ సూరా చర్చనీయాంశాన్ని, భావ ప్రకటనా శైలిని పరిశీలించండి.

ఇందులో ప్రప్రథమంగా ప్రమత్తులుగా ఉన్న ప్రజల్ని మేల్కొల్పే ఉద్దేశ్యంతో ఆకస్మాత్తుగా వారి ముందుకు ఈ ప్రశ్నను తీసుకు రావడం జరిగింది - 'ఏశ్వాస్తంతా కబళించే ఆపద ఆసన్నమయ్యే సమయాన్ని గురించి మీకేమయినా తెలుసా?' ఈ ప్రశ్నకు వెను వెంటనే, రానున్న ప్రళయదిన వివరాలు తెలుపడం జరిగింది. అప్పుడు మానవాళి ఎభజన రెండు వర్గాలుగా జరిగి, ఆ రెండు వర్గాలు ఎఱిన్న పరిణామాలను ఎదుర్కుంటాయి. ఒక వర్గం నరకానికి పోతుంది; ఈ వర్గం అనుభవించే యాతనల వివరాలు వచ్చాయి. రెండవది ఉన్నత స్వర్గాలకు ప్రస్థానం చేసే వర్గం; దీనికి లభించే వరప్రసాదాల వివరణ కూడా ఉంది.

ఈ విధంగా జనుల్ని జాగృతపరచిన తరువాత ఒక్కసారిగా విషయం మారిపోతుంది. ఒక ప్రశ్న ముందుకు వస్తుంది: ఖుర్‌ఆన్ బోధించే ఏకేశ్వరవాదనను, పరలోక సమాచారాన్ని ఎని అసహ్యంగా ముఖం తిప్పుకునే ఈ జనులు తమకు అనువిత్యం ఎదురయ్యే నిదర్శనాలను గమనించరా? అరేబియా ఎడారుల్లో వీరి నిత్య జీవనానికి ఆధారభూతమయిన ఒంటెలు ఖచ్చితంగా ఎడారి జీవితానికి అవసరమయిన ప్రత్యేక లక్షణాలు గల జంతువులుగా ఎలా రూపొందాయో వీరు ఎప్పుడయినా ఆలోచించారా? వీరు ప్రయాణాలు చేస్తున్నప్పుడు కనిపించే ఆకాశం, కొండలు, భూమి - ఈ మూడింటిని గమనించినా చాలునే- ఈ ఆకాశం మనపైన ఎలా ఆవరించి ఉంది? ఈ కొండలు భూమి మీద ఎలా నిలబడ్డాయి? ఈ భూమి ఇంత విశాలంగా ఎలా పరచుకుంది? ఇదంతా ఒక సర్వాధికార శక్తి, ఒక వివేచనా పరుడయిన స్రష్ట పనితనం లేకుండానే ఉనికిలోకి వచ్చిందా? ఒక సృష్టికర్త ఎంతో వివేకంతో, ఎంతో దక్షతతో వీటిని సృజించాడన్నది వీరు ఒప్పుకుంటే, వీటి సృజనలో మరొక భాగస్వామి లేడని వీరు అంగీకరిస్తే, ఆయన ఒక్కడినే ప్రభువుగా అంగీకరించేందుకు వీరు ఎందుకు నిరాకరిస్తున్నారు? దైవం వీటినన్నింటినీ సృజించడానికి సమర్థుడే అని వారు ఒప్పుకుంటే, ఆ దైవమే ప్రళయాన్ని సృష్టించగల సమర్థుడనీ, మృతుల్ని తిరిగి బ్రతికించగల సామర్థ్యం కలవాడనీ, ఆయన స్వర్గనరకాలను కూడా సృజించగలడనీ నమ్మడానికి ఏ సహేతుకమయిన కారణం వల్ల వెనుకాడుతున్నారు?

ఈ క్లుప్తమయిన సమంజస తర్కంతో మాటను బోధపరచిన తరువాత సంబోధనను తిరస్కారుల నుండి దైవప్రవక్త (స) వైపునకు మరలించడం జరిగింది. ఆయన్ని సంబోధించి ఇలా పలకడం జరుగుతోంది: వీరు నమ్మకపోతే పోనివ్వు, వీరి చేత ఒప్పించి తీరాలని నిన్ను వారిపై నియంతగా నియమించడం జరగలేదు. నీ పని బోధించడమే, నీవు బోధిస్తూనే ఉండు. చివరికి వారు మా వద్దకే రావలసినవారు. అప్పుడు మేము వారి లెక్కలు పూర్తిగా చూసుకుంటాము. నమ్మని వారిని కఠినంగా శిక్షిస్తాము.

ఆయాతుహా ٢٦ (٨٨) سُوْرَةُ الْغَاشِيَةِ مَكِّيَّةٌ (٦٨) రుకూఆతుహా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

هَلْ اَتٰىكَ حَدِيْثُ الْغَاشِيَةِ ۝١ وُجُوْهٌ يَّوْمَئِذٍ خَاشِعَةٌ ۝٢ عَامِلَةٌ نَّاصِبَةٌ ۝٣ تَصْلٰى نَارًا
حَامِيَةً ۝٤ تُسْقٰى مِنْ عَيْنٍ اٰنِيَةٍ ۝٥ لَيْسَ لَهُمْ طَعَامٌ اِلَّا مِنْ ضَرِيْعٍ ۝٦ لَّا يُسْمِنُ وَلَا
يُغْنِيْ مِنْ جُوْعٍ ۝٧ وُجُوْهٌ يَّوْمَئِذٍ نَّاعِمَةٌ ۝٨ لِّسَعْيِهَا رَاضِيَةٌ ۝٩ فِيْ جَنَّةٍ عَالِيَةٍ ۝١٠

26 ఆయత్‌లు | 88. అల్ గాషియ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1-16 అంతటా ఆవరించే విపత్తు సమాచారం నీకు అందిందా?[1] ఆ రోజున కొన్ని ముఖాలు[2] భయంతో విహ్వలించి ఉంటాయి. కఠిన శ్రమకు లోనయి ఉంటాయి. అలసిపోతుంటాయి, తీవ్ర జ్వాలల్లో మాడి పోతుంటాయి. త్రాగేందుకు మరిగే చెలమ నీరు వారికి ఇవ్వడం జరుగుతుంది. ఎండిన ముళ్ళ గడ్డి తప్ప మరేదీ వారికి తినేందుకు దొరకదు.[3] అది బలుపూనివ్వదు, ఆకలీ తీర్చదు. ఆ రోజున కొన్నిముఖాలు కళ కళలాడుతుంటాయి. తాము చేసిన కృషికి సంతసిస్తుంటాయి.[4] ఉన్నత స్థాయి స్వర్గంలో ఉంటాయి.

1. అంటే ప్రళయం అని భావం. అంటే జగతి మొత్తాన్ని ఆవహించే ఆపద అన్నమాట. ఈ సందర్భంలో మొత్తం మీద పరలోక వ్యవస్థను సమగ్రంగా ప్రస్తావించడం జరుగుతోందన్న విషయం గుర్తుంచుకోవాలి. విశ్వ వ్యవస్థ ఛిన్నాభిన్నమవడం మొదలుకుని మానవులందరిని తిరిగి లేపడం, పరమ ప్రభువు అల్లాహ్ న్యాయస్థానం నుండి ఐహామానమో శిక్షో పొందడం వరకు సకల దశలూ ఇందులో ఉన్నాయి.

2. 'ముఖాలు' అన్న పదాన్ని ఇక్కడ వ్యక్తులు అనే భావంలో ప్రయోగించడం జరిగింది. మానవుని శరీరంలో ప్రముఖంగా వ్యక్తమయ్యే అతని ముఖం ద్వారానే అతనిని గుర్తించడం జరుగుతుంది. మానవునిపై కలిగే సద్భావమయినా దుష్ట భావమయినా దాని వ్యక్తీకరణ కూడా అతని ముఖం ద్వారానే జరుగుతుంది. అందువల్ల 'కొందరు వ్యక్తులు' అనడానికి బదులు 'కొన్ని ముఖాలు' అనడం జరిగింది.

3. దివ్యఖుర్‌ఆన్‌లో ఒక్కోచోట, నరకవాసులకు తినడానికి **'జక్కూమ్'** ఇస్తారని, మరొకచోట వారికి **'గిస్లీన్'** (గాయాల కడుగు) తప్ప మరో ఆహారం దొరకదని ఉంది. ఇక్కడేమో వారికి తినడానికి ఎండిన ముళ్ళ గడ్డి తప్ప మరేమీ ప్రాప్తం కాదని ఉంది. ఈ ప్రకటనల్లో వాస్తవానికి ఎలాంటి వైరుధ్యం లేదు. దీని భావం, నరకంలో అనేక తరగతులుంటాయని, వాటిలో విభిన్న విధాల నేరస్తులు తమ నేరాలకనుగుణంగా ఉంటారని, వారికి విభిన్నమయిన శిక్షలు విధించడం జరుగుతుందని కావచ్చు. లేదా వారు **జక్కూమ్**ను తప్పించుకోదలిస్తే గిస్లీన్, దాన్నీ తప్పించుకోదలిస్తే ముళ్ళగడ్డి తప్ప మరేమీ పొందలేరని కూడా కావచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే వారికి అక్కడ ఎట్టి పరిస్థితిలోనూ రుచికరమయిన ఆహారం లభించదు.

4. అంటే ప్రపంచంలో వారు చేసి పచ్చిన కృషి, సత్క్రియలకు అత్యుత్తమ ఫలితాలను పరలోకంలో చూసుకుని ఆనందిస్తారు.

لَّا تَسْمَعُ فِيهَا لَاغِيَةً ﴿١١﴾ فِيهَا عَيْنٌ جَارِيَةٌ ﴿١٢﴾ فِيهَا سُرُرٌ مَّرْفُوعَةٌ ﴿١٣﴾ وَأَكْوَابٌ مَّوْضُوعَةٌ ﴿١٤﴾
وَنَمَارِقُ مَصْفُوفَةٌ ﴿١٥﴾ وَزَرَابِيُّ مَبْثُوثَةٌ ﴿١٦﴾ أَفَلَا يَنظُرُونَ إِلَى الْإِبِلِ كَيْفَ خُلِقَتْ ﴿١٧﴾
وَإِلَى السَّمَاءِ كَيْفَ رُفِعَتْ ﴿١٨﴾ وَإِلَى الْجِبَالِ كَيْفَ نُصِبَتْ ﴿١٩﴾ وَإِلَى الْأَرْضِ كَيْفَ سُطِحَتْ ﴿٢٠﴾

(వారు) ఏ వ్యర్థప్రలాపనా అక్కడ వినరు.[5] అక్కడ చెలమలు పారుతుంటాయి. అందులో ఉన్నత ఆసనాలు ఉంటాయి. మధుపాత్రలు పేర్చి ఉంటాయి.[6] ఒరుగుదిండ్ల వరుసలు తీర్చి ఉంటాయి. నాణ్యమయిన నేలపరుపులు పరచి ఉంటాయి.

17 – 20 (ఈ జనం నమ్మలేక) పోతే, వీరు చూడటం లేదా – ఒంటెలు ఎలా పుట్టాయో, ఆకాశం ఎలా ఎత్తుగా లేపి ఉందో, కొండలు ఎలా గట్టిగా నిలిపి ఉన్నాయో, నేల ఎలా పరచి ఉందో?[7]

ప్రపంచంలో తాము విశ్వాసం, సదాచారం, భయభక్తులతో నిష్ఠాగరిష్ఠ జీవితం గడపడం, తమ ఆంతర్యంలో లేచిన కోరికల విషయంలో చేసిన త్యాగాలు, ధార్మిక విధుల నిర్వహణలో అనుభవించిన కష్టాలు, దైవాజ్ఞాపాలనలో ఎదుర్కొన్న ఆపదలు, పాపాలను తప్పించుకు మనలుకునేందుకు భరించిన నష్టాలు, తమ్ము తాము దూరం చేసుకున్న అనేక లాభాలు, రుచులు– ఇదంతా వాస్తవానికి ఎంతో లాభదాయకమయిన 'బేరం' అన్న సంతృప్తి వారికి కలుగుతుంది.

5. స్వర్గంలో లభించే మహా వరప్రసాదాల్నింటిలో గొప్ప వరప్రసాదంగా దీన్ని దివ్యఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల ప్రస్తావించటం జరిగింది. (వివరణ కొరకు ఖుర్‌ఆన్ అవగాహనం సం. 4, మర్యమ్ : పాదసూచి 38; సం. 8, అత్ తూర్ : పాదసూచి 18; అల్ వాకిఅహ్ : పాదసూచి 13; సం. 10, అన్ నబా: పాదసూచి : 21)

6. అంటే నిత్యం పానపాత్రలు నిండుగా వారి ఎదుట ఉంటాయి. వారు కోరి తెప్పించుకునే అవసరం కూడా కలగదన్న మాట.

7. అంటే వీరు వరలోకానికి సంబంధించిన ఈ మాటలన్నీ విని, ఇంతకూ ఇదంతా ఎలా సాధ్యం అని అడుగుతారు. అయితే వీరు తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని పరికించి ఎన్నడూ ఆలోచించలేదా? ఈ ఒంటెలు ఎలా ఉనికిలోకి వచ్చాయి? ఈ ఆకాశం అందనంత ఎత్తున ఎలా ఏర్పడింది? ఈ పర్వతాలు ఎలా నిలబడ్డాయి? ఈ భూమి ఎలా పరచుకుంది? ఈ ప్రకృతి అంతా నిర్మాణం కాగలిగితే, నిర్మాణమయి వారి కళ్ళెదుట కనబడుతూ ఉంటే, ఆయన పూనుకుంటే ప్రళయం మాత్రం ఎందుకు రాజాలదు? వరలోకంలో మరో ప్రపంచం ఎందుకు ఏర్పడదు? స్వర్గనరకాలు ఎందుకు సాధ్యం కావు? ప్రపంచంలో కళ్ళు తెరవగానే కనిపించేవి కనిపిస్తున్నాయి గనక వాటి ఉనికి సంభవమేగాని పరిశీలనలో లేనివి, అనుభవంలోకి రానివి ఇక మీదట రూపొందడం అసంభవమని జంకుగొంకు లేకుండా నిర్ణయించేవాడు వివేక శూన్యుడు, బాధ్యతా రహితుడే కాగలడు. అతనికి బుద్ధి అంటూ ఉన్నట్లయితే అతను ఆలోచించాలి – ఇప్పుడు ఉన్నదంతా ఎలా ఉనికిలోకి వచ్చింది? అరేబియా ఎడారుల్లో నివసించే మనుషుల అవసరాలకు తగిన ప్రత్యేకతలు కలిగిన జంతువుగా ఒంటె ఎలా పుట్టింది? ఈ ఆకాశం ఎలా రూపొందింది – జీవరాశులు శ్వాసించేందుకు అవసరమయిన గాలి ప్రపంచంలో నిండి ఉంది; దీనిలోని మేఘాలు నీళ్ళు మోసుకువస్తాయి; సూర్యుడు పగటిపూట వేడిమినీ, వెలుగునూ అందజేస్తాడు; చంద్రుడూ నక్షత్రాలూ రాత్రిలో మెరుస్తూ ఉంటాయి? ఈ భూమి ఎలా పరచుకుంది – ఇందులో మానవుడు జీవించడానికి, నివసించడానికి సదుపాయాలున్నాయి; ఇందులోని ఉత్పత్తుల వల్ల మానవ అవసరాలన్నీ నెరవేరుతాయి; ఇందులోని బావులూ, ఊటలపైనే మానవ జీవితం ఆధారపడి ఉంది, భూతలంపైకి ఈ పర్వతాలు ఎలా ఉబికి వచ్చాయి?

فَذَكِّرْ ۖ إِنَّمَا أَنتَ مُذَكِّرٌ ﴿٢١﴾ لَّسْتَ عَلَيْهِم بِمُصَيْطِرٍ ﴿٢٢﴾ إِلَّا مَن تَوَلَّىٰ وَكَفَرَ ﴿٢٣﴾
فَيُعَذِّبُهُ اللَّهُ الْعَذَابَ الْأَكْبَرَ ﴿٢٤﴾ إِنَّ إِلَيْنَا إِيَابَهُمْ ﴿٢٥﴾ ثُمَّ إِنَّ عَلَيْنَا حِسَابَهُم ﴿٢٦﴾

21 - 26 సరే (ప్రవక్తా), హితవు గరుపుతూ ఉండు, నీవు కేవలం హితవు గరిపే వాడివి మాత్రమే. వీరిని బలవంతం చేసే వాడివి కావు.[8] ఇంతకూ విముఖుడయ్యేవాడికి, తిరస్కరించే వాడికి అల్లాహ్ పెద్ద శిక్ష విధించబోతున్నాడు. వీరు మా వైపుసకే మరలవలసిన వారు, అప్పుడు వీరి లెక్క చూడటం మా పంతు. (ع۱)

రంగురంగుల మన్ను, రాళ్ళు, రకరకాల ఖనిజాలు మోసుకుని ఎలా నిల్చున్నాయి? ఇదంతా ఒక సర్వశక్తిమాన్యుడయిన వివేకి, సృజనకర్త ప్రావీణ్యం లేకుండానే సంభవమయిందా? ఆలోచించే, అర్థం చేసుకునే మేధ కలవాడెవడయినా ఈ ప్రశ్నకు నకారాత్మక సమాధానమివ్వలేడు.

అతను మొండివాడూ మంకుపట్టుగలవాడూ కాకపోతే వీటిలోనిది ఏ ఒక్కటీ, ఒక బలవత్తర శక్తే యుక్తులు గలవాడు ఏర్పరచకపోతే సాధ్యమయ్యేది కాదని ఒప్పుకుంటాడు. ఒక శక్తిమాన్యుడి ద్వారా ప్రపంచంలోనివన్నీ రూపొందడం సాధ్యమయినట్లయితే ముమ్మందు ఉనికిలోకి వస్తాయనేవన్నీ సాధ్యం కావని అనడానికి ఏ కారణమూ లేదు.

8. అంటే, సహేతుకమయిన ఆధారంతో ఎవరయినా నీ మాట నమ్మకపోతే పోనీ. నమ్మని వారి చేత బలవంతంగా నమ్మింపజేసే బాధ్యత నీకు అప్పగించలేదు. మానవులకు సన్మార్గం, దుర్మార్గం మధ్య గల వ్యత్యాసాన్ని తెలుపడం, తప్పుడు బాటన నడిస్తే ఎదురయ్యే పర్యవసానాన్ని గురించి హెచ్చరించడం మాత్రమే నీ బాధ్యత. నీవు ఈ బాధ్యతను నెరవేరుస్తూ సాగిపో.

ప్రవేశిక

89. అల్ ఫజ్ర్

పేరు : సూరాలోని తొలి పదం وَالْفَجْرِ **వల్ ఫజ్ర్**ని దీని పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం : దీని ఎషయాల పరిశీలనవల్ల, మక్కా పుణ్యపురిలో ఇస్లామ్ స్వీకరించే వారికి ప్రతిగా దౌర్జన్యకాండ అప్పటికే చెలరేగి పోయిందని తెలుస్తోంది. ఈ కారణంగా మక్కా వాసులకు ఆద్, సమూద్, ఫిరౌన్ జాతులు ఎదుర్కొన్న దుష్పరిణామం గురించి హెచ్చరించడం జరిగింది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : దీని ప్రధాన ఎషయం మక్కా వాసులు తిరస్కరిస్తూ ఉన్న పరలోక ప్రతిఫలం, శిక్షల ధృవీకరణ. ఈ లక్ష్యంతో దాన్ని చర్చించిన క్రమంలోనే శ్రద్ధగా పరిశీలించండి.

ప్రప్రథమంగా తెల్లవారుజాము, పదిరాత్రులు, సరి, బేసి (సంఖ్యలు), ఎక్కుమిస్తున్న రేయి - వీటి ప్రమాణంగా శ్రోతల్ని ప్రశ్నించడం జరిగింది: మీరు తిరస్కరిస్తున్నది సత్యమయిందని సాక్ష్యం ఇవ్వడానికి ఇవి సరిపోవా? ముందు రాబోతున్న పాద సూచికల్లో ఈ వాలుగు ఎషయాలకు మేము ఎవరణ ఇచ్చాము. దాని ద్వారా, రేయింబవళ్ళ వ్యవస్థలో ఉన్న క్రమబద్ధతకు ఈ వాలుగు ఎషయాలు ప్రతీకలన్న మాట బోధపడుతుంది. ప్రమాణం చేసి మరీ అడిగిన ఈ ప్రశ్నకు అర్థం, దైవం వెలకొలిపిన ఈ ఎజ్ఞతాపూర్వకమయిన వ్యవస్థను చూసిన తరువాత కూడా ఇంకా సాక్ష్యం అవసరమా? ఈ సువ్యవస్థను స్థాపించిన దైవశక్తికి, పరలోకాన్ని వెలకొలపడం అసాధ్యం కాదని, మానవుని చర్యలను గురించి అతన్ని ప్రశ్నించాలన్న ఎషయం, దేవుని ఎవేచనకు తార్కిక పరిణామమని రుజువు చెయ్యడానికి వీటిని మించిన సాక్ష్యం మరేదయినా అవసరమా? అన్నది.

దీని తరువాత, మానవ చరిత్రను దృష్టాంతంగా తీసుకుని ఉదాహరణకు ఆద్, సమూద్, ఫిరౌన్ జాతుల పరిణామాన్ని సూచించడం జరిగింది. వారు హద్దులు మీరి, భువిలో అల్లకల్లోలాన్ని సృజించినప్పుడు అల్లాహ్ వారిని శిక్షించాడు. ఈ ఎశ్వ వ్యవస్థను అంధ, బధిర శక్తులేవో నడిపించడం లేదనడానికి ఇది సంకేతం. ఈ ప్రపంచం ఎవేకంలేని పాలకుని చేకటి రాజ్యం కాదు. ఎంతో ఎజ్ఞతా ఎవేచనలు గల ప్రభువు దీనిని పరిపాలిస్తున్నాడు. ఆయన ఎజ్ఞత, న్యాయాల అవసరం ప్రపంచ మానవ చరిత్రలో నిరంతరం కానవస్తూనే ఉంటుంది. ఇక్కడ బుద్ధీ, నైతిక స్పృహలతోపాటు తాను ఎనియోగ అధికారాలు కూడా ప్రసాదించిన సృష్టిని, ఆయన లెక్కలడగటం, తదనుగుణంగా వారిని శిక్షించడమో, బహూకరించడమో అనేది ఆయన ఎజ్ఞత, న్యాయశీలతల తప్పనిసరి పరిణామం.

ఆ తరువాత మానవ సమాజంలోని సాధారణ నైతికావస్థ సమీక్ష జరిగింది. అందులో, అందరి కళ్ళ ముందే క్రియా రూపంలో స్పష్టంగా కనిపిస్తున్న ఆనాటి అరేబియా అజ్ఞానావస్థను ప్రత్యేకంగా రెండు కోణాల్లో ఎమర్శించడం జరిగింది. ఒకటి, జనుల భౌతిక వాద దృష్టికోణం. దాని కారణంగా వారు నైతిక ప్రమాణాలను ఉపేక్షించి కేవలం ప్రపంచపు కలిమిని లేదా లేమిని గౌరవ అగౌరవాల ప్రమాణంగా నిర్ణయించుకున్నారు. ఐశ్వర్యం దేవుని బహుమానమూ కాదు, జీవనోపాధిలో కొరత ఎలాంటి శిక్ష కూడా కాదు అనే సత్యాన్ని వారు ఎప్మరించారు. అల్లాహ్ ఈ రెండు అవస్థల్లోనూ మానవుణ్ణి పరీక్షిస్తున్నాడని, కలిమిలోనూ లేమిలోనూ మనిషి అవలంబించే వైఖరిని చూస్తున్నాడని మరచిపోయ్యారు. రెండవది, జనులు తోటి సోదరుల పట్ల అనుసరించే ఈ వైఖరి: తండ్రి చనిపోయి అనాథ అయిన సంతానం అడిగే దిక్కే లేకుండా అధోగతి పాలవుతుంది. నిరుపేదల్ని ఆదుకునేవాడే ఉండడు. ఎవడుబడితే వాడు మృతుని ఆస్తిని కాజేసి కూర్చుంటాడు,

బలహీనులయిన హక్కుదారులకు తొంటి చెయ్యి చూపిస్తాడు. ధనపేరాశ జనంలో పాదుకుపొయింది. ఎంత ధనం లభించినా మనస్సుకు తృప్తిలేదు.

ఈ ఎమర్శ ద్వారా జనులకు ఒక ఎషయాన్ని రూఢీ పరచడం జరిగింది - ప్రపంచ జీవితంలో ఈ వైఖరినవలంబిస్తున్న వారిని నెలదీయనవసరంలేదా?

చివరన ప్రసంగం ఇలా ముగుస్తుంది: ఎచారణ జరుగుతుంది, జరిగి తీరుతుంది. అల్లాహ్ న్యాయస్థానం ఏర్పడిన నాడు జరుగుతుంది. ఆనాటి సద్ఫలితం, దుష్ఫలితాలను తిరస్కరించే వారికి వేడు ఎంత బోధపరచినా ఎంగుడు పడని ఎషయం ఆనాడు సునాయాసంగా అర్థమవుతుంది. కాని అప్పుడు అర్థం చేసుకోవడం నిష్ప్రయోజనం. తిరస్కారి చేతులు నులుముకుంటూ ఉండిపోతాడు - నేను ప్రపంచంలో ఈ రోజు కొరకు ఏదయినా సిద్ధం చేసుకుని ఉంటే ఎంత బాగుండేది అని పరితపిస్తాడు. కాని ఈ పశ్చాత్తాపం అతన్ని దైవశిక్ష నుండి తప్పించజాలదు. అయితే దైవగ్రంథాలు, దేవుని ప్రవక్తలు ప్రబోధించిన సత్యాన్ని ప్రపంచంలో ఎండు హృదయంతో స్వీకరించినవారి పట్ల దైవం ప్రసన్నుడయి ఉంటాడు. వారు కూడా దైవం అనుగ్రహించిన ప్రతిఫలం పట్ల సంతుష్టులయి ఉంటారు. వారు, దేవుని ప్రీతిపాత్రులయిన దాసుల్లో చేరి పొవాలని, స్వర్గంలో ప్రవేశించాలని ఆహ్వానం అందుకుంటారు.

ايا تها ٣٠ (٨٩) سُوْرَةُ الْفَجْرِ مَكِّيَّةٌ (١٠) رکوعها ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالْفَجْرِ ۙ﴿١﴾ وَلَيَالٍ عَشْرٍ ۙ﴿٢﴾ وَّالشَّفْعِ وَالْوَتْرِ ۙ﴿٣﴾ وَالَّيْلِ اِذَا يَسْرِ ۚ﴿٤﴾ هَلْ فِيْ ذٰلِكَ قَسَمٌ لِّذِيْ حِجْرٍ ۗ﴿٥﴾

30 ఆయత్‌లు | 89. అల్ ఫజ్ర్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 5 తెల్లవారుజాము మీద ఒట్టు. పది రాత్రుల మీద ఒట్టు. సరీ బేసీల మీద ఒట్టు. నిష్క్రమించే రాత్రి మీద ఒట్టు. ఇందులో బుద్ధిగల వారికెవరికీ ఏ ప్రమాణమూ లేదా?[1]

1. ఈ వచనాల భావం పట్ల వ్యాఖ్యాతల మధ్య భేదాభిప్రాయముంది. ఒక్క 'బేసి, సరి' అన్న పదాల విషయంలోనే 36 వేర్వేరు అభిప్రాయాలున్నాయి. కొన్ని ఉల్లేఖనాల్లో దైవప్రవక్త (స) కూడా వీటికి టీకా చెప్పినట్లు కానవస్తుంది. కాని వాస్తవానికి ఏ వ్యాఖ్యానమూ ప్రవక్త మహనీయులు (స) చెప్పినట్లు రూఢమవదు. అలా జరిగి ఉంటే, ప్రవక్త సహచరులు, వారి అనుచరులు, తరువాతి వ్యాఖ్యాతలు - ఎవరున్నా దైవప్రవక్త చేసిన వ్యాఖ్యానం తెలుసుకున్న తరువాత, తిరిగి ఆయత్‌ల భావాన్ని నిర్ణయించేందుకు సాహసించేవారు కాదు.

ప్రకటనా విధానాన్ని పరిశీలిస్తే స్పష్టంగా ఒక విషయం ద్యోతకమవుతుంది. ముందు నుంచే ఏదో చర్చ జరుగుతోంది. ఆ చర్చలో ప్రవక్త మహనీయులు (స) ఒక విషయాన్ని తెలుపుతుండగా తిరస్కారులు దాన్ని తిరస్కరిస్తున్నారు. దీని మీదట ప్రవక్తశ్రీ (స) మాటను ధృవీకరిస్తూ 'ఫలానా, ఫలానా విషయాల మీద ఒట్టు' అనడం జరిగింది. అంటే 'ఈ విషయాల మీద ఒట్టు, మహనీయ ముహమ్మద్ (స) చెప్పేదంతా సత్యం, ధర్మం' అని అర్థం. తరువాత ఆ మాట, బుద్ధిమంతుడయిన వ్యక్తికి ఇందులో ప్రమాణం లేదా? అన్న ప్రశ్నతో ముగిసింది. అంటే ఈ ధర్మమయిన మాటకు సాక్ష్యంగా దీని తరువాత కూడా వేరే ఏదయినా ప్రమాణం అవసరమా? బుద్ధి కుశలత గల ఒక వ్యక్తికి మహనీయ ముహమ్మద్ (స) తెలుపుతున్న మాటను అంగీకరించడానికి ఈ ప్రమాణం చాలదా? అని భావం.

పోతే, ఈ నాలుగు విషయాల ప్రమాణం చేసి ధ్రువీకరించిన విషయం ఏమిటీ అన్నదే ప్రశ్న. దీనికి తరువాతి ఆయత్‌లలో చర్చించిన అంశాన్ని మొత్తాన్నీ గమనించవలసి ఉంటుంది. ఆ చర్చ, 'నీవు చూడలేదా, నీ ప్రభువు ఆద్ పట్ల ఎలా వ్యవహరించాడో' అంటూ ప్రారంభమయి సూరా చివరి వరకు సాగుతుంది. దీనివల్ల, ఆ చర్చ, ఈ జీవితం అంతమయిన తరువాత లభించే సద్ఫలితం, దుష్ఫలితాలకు సంబంధించింది అని తెలుస్తోంది. దీన్ని మక్కావాసులు నిరాకరిస్తూ ఉన్నారు. దైవసందేశహరులు (స) దాన్ని ఒప్పించడానికి ప్రచార ప్రబోధాల ద్వారా నిరంతరం కృషి జరుపుతూనే ఉన్నారు. అందులో భాగంగానే ప్రాతఃకాలం, పది రాత్రిళ్ళు, బేసి, సరి (సంఖ్యలు), నిష్క్రమిస్తున్న రేయి మీద ఒట్టు పెట్టుకుని ఈ నాలుగు విషయాలు చాలవా నా మాటను ఒప్పుకోడానికి? బుద్ధిగల మనిషికి మరో ఆధారం కూడా అవసరమా? అని ప్రశ్నించడం జరిగింది.

ఈ ప్రమాణాల సందర్భాన్నీ, అవసరాన్నీ నిర్దిష్టపరచుకున్న తరువాత, వాటిలో ప్రతి ఒక దాని నుండి, ఆ తరువాతి విషయాన్ని నిరూపించే అర్థాన్ని గ్రహించడం తప్పనిసరి అవుతుంది. తొలుత 'ఫజ్ర్' ప్రమాణం వచ్చింది. ఫజ్ర్ అంటే పొద్దుపొడుపు అని అర్థం. అంటే రాత్రి చీకటిలో నుండి పగటి వెలుగు ఓ

اَلَمۡ تَرَ كَيۡفَ فَعَلَ رَبُّكَ بِعَادٍ ۙ إِرَمَ ذَاتِ الۡعِمَادِ ۙ الَّتِيۡ لَمۡ يُخۡلَقۡ مِثۡلُهَا فِي الۡبِلَادِ ۙ

6 - 14 నీవు చూడలేదా,[2] ఎత్తయిన స్తంభాల ఇరమ్‌కు చెందిన ఆద్ పట్ల నీ ప్రభువు ఏ విధంగా ప్రవర్తించాడో?[3] వారిలాంటి జాతి ప్రపంచ దేశాల్లో మరొకటి పుట్టలేదు.[4]

తెల్లచార రూపంలో తూర్పు దిశన వ్యక్తమయ్యే నమయమన్న మాట. తరువాత వచ్చింది 'పదిరాత్రుల' ప్రమాణం. ప్రపంచ నందర్భాన్ని దృష్టిలో పెట్టుకుంటే దానికి, నెలలోని ముప్ఫయి రాత్రిళ్ళల్లో ప్రతి పదిసి రాత్రులు అనే భావం వస్తుంది. తొలి పది రాత్రిళ్ళల్లో నెలవంక సన్నగా గోరువలే ప్రారంభమయి, ప్రతి రేయీ పెరుగుతూ చివరికి నగానికి పైగా కాంతిమంత మవుతుంది. రెండవ పదిరాత్రిళ్ళల్లో రేయి అధికాంశం చంద్రునివల్ల ప్రకాశమానమవుతుంది. చివరి పది రాత్రిళ్ళల్లో చంద్రుడు అతి స్వల్పమయి రేయి అధికాంశం చీకటిమయ మవుతూ ఉంటుంది. చివరికి నెల ముగిసే నమయానికి రాత్రి పూర్తిగా చీకటయిపోతుంది. ఆ తరువాత 'నరి, బేసి (సంఖ్యల) ప్రమాణం' అనడం జరిగింది. 'నరి' అంటే రెండు నరయిన భాగాల్లో విభజించబడే సంఖ్యను అంటారు. ఉదా. 2, 4, 6, 8. బేసి అంటే అలా విభజించవీలుకాని సంఖ్య అన్నమాట. ఉదా. 1,3,5,7. సామాన్య భావంలో చూస్తే దీనికి విశ్వంలోని నకల వస్తువులని అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే ప్రతి వస్తువు ఉంటే జతగానయినా ఉంటుంది లేకపోతే ఒంటరిగానయినా ఉంటుంది. కాని ఇక్కడ రేయింబవళ్ళ ప్రస్తావన జరుగుతుంది కాబట్టి నందర్భానుసారంగా నరి, బేసి అన్న దానికి దినాల మార్పు అని అర్థం. అంటే నెలలోని తేదీలు మారుతూ ఒకటి, రెండుగా, రెండు మూడుగా అవుతూ ఉంటాయి. ప్రతి మార్పూ ఓ కొత్త స్థితిని తీసుకు వస్తుంది. తుదిలో 'నిష్క్రమిస్తున్నప్పటి రేయి ప్రమాణం' అని ఉంది. అంటే సూర్యాస్తమయం తరువాత ప్రపంచాన్ని ఆవరించిన అంధకారం అంతమయి, పొద్దు పొడిచే నమయమన్నమాట.

ఇక ఈ నాలుగింటినీ ఒకసారి కలిపి చూడాలి. వీటి మీద ప్రమాణం చేసి, మహనీయ ముహమ్మద్ (స) అందజేసే నమాచారం, బహుమానం, శిక్షలు సత్యమని ధ్రువపరచడం జరిగింది. ఇవన్నీ, ఒక నర్వశక్తిమాన్యుడయిన ప్రభువు ఈ విశ్వాన్ని పరిపాలిస్తున్నాడన్న యదార్థాన్ని రుజువు చేస్తున్నాయి. ఆ ప్రభువు చేసే ఏ పని అయినా నిరర్థకం, లక్ష్యరహితం, వివేచనా శూన్యం, విజ్ఞతా దూషితం కాదు. ఆయన చేసే ప్రతి పనిలోనూ ఒక వివేచనాభరితమయిన పథకం ప్రస్ఫుటంగా కానవస్తుంది. ఆయన నృష్టిలో నిండు రాత్రి వేళ అకస్మాత్తుగా సూర్యుడు తలపైకి వచ్చి నిలబడటం ఎన్నడూ మీరు చూడరు. ఒకనాడు నెలవంకగా ఉదయించిన చంద్రుడు మరునాడే పున్నమి చంద్రుడిలా కనిపించడమూ జరగదు. లేదా రాత్రి ముగిసే సూచనలే కానరాకుండా చిరస్థాయిగా రాత్రియే నిలిచిపోయే పరిస్థితి కూడా రాదు. కాల పరివర్తన అన్నది నక్రమంగా లేకపోతే మనిషి తేదీల లెక్కే చూసుకోలేడు. నెలలు తెలియవు. తేదీల ప్రారంభమూ అంతమూ ఉండదు. వేసవి కాలం, వర్షాకాలం, చలికాలాల విభజన అంటూ ఏదీ గ్రహించలేడు. విశ్వంలోని అగణ్యమయిన ఇతర పదార్థాలను వదలి మనిషి కేవలం రేయింబవళ్ళ రాకపోకలనే కళ్ళు తెరచి చూసినా, మస్తిష్కానికి ఏ కాస్త శ్రమ కలిగించినా, ఈ అనుపమ క్రమబద్ధత, నియమబద్ధత ఒక పరమశక్తిమాన్యుడయిన ప్రభువు స్థాపించడం వల్ల ఏర్పడిందేనని తెలుసుకోవడంతోపాటు, ఈ ఏర్పాటులో, ఆయన భూమి మీద నృజించిన జీవరాశికి సంబంధించిన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్న విషయం అతని ముందు సాక్షీభూతమయి నిలుస్తుంది. ఇలాంటి విజ్ఞుడు, శేముషీ సంపన్నుడు, శక్తిమంతుడు, సమర్థవంతుడు అయిన స్రష్ట రచించిన ప్రపంచంలో జీవించే ఒక వ్యక్తి పరలోకపు శిక్ష, బహుమానాలను తిరస్కరిస్తున్నాడంటే అతను రెండు అవివేక చేష్టల్లో ఏదో ఒక దానికి తప్పక పాల్పడుతున్నాడన్న మాట. ఆ ప్రభువు శక్తి సామర్థ్యాలను అతను తిరస్కరించి ఆయన, ఈ విశ్వాన్ని అనన్య వ్యవస్థాబద్ధంగా నృష్టించగల సమర్థుడేకాని మనిషిని మరొకసారి బ్రతికించి, విచారణ జరిపి, అతనికి శిక్షనో బహుమానాన్నో ఇచ్చే శక్తి ఆయనకు లేదు అని భావిస్తూ ఉండాలి లేదా ఆయన వివేచనా విజ్ఞతలను శంకించి, ఆయన మనిషికి బుద్ధీ అధికారాలనిచ్చి పుట్టించనైతే పుట్టించాడు కాని తన బుద్ధీ అధికారాలను వినియోగించి మనిషి చేసిన దాన్ని గురించి విచారణ జరపడు, మంచి పనులకు బహుమానమూ చెడ్డ పనులకు శిక్షా ఇవ్వడని అనుకుంటూ ఉండాలి. ఈ రెంటిలో దేన్ని నమ్మినా ఆ వ్యక్తి పరమ మూర్ఖుడే.

2. సద్భలిత దుష్భలితాలను రేయింబవళ్ళ వ్యవస్థ ద్వారా రూఢవరచి అదొక సందేహరహితమయిన యదార్థమన్న విషయాన్ని మానవ చరిత్ర ద్వారా నిరూపించడం జరుగుతోంది. చరిత్రలోని కొన్ని ప్రసిద్ధ జాతుల వైఖరిని, వారి అంతిమ వరిణామాన్ని ప్రస్తావించి చెప్పదలచుకున్నదేమిటంటే, ఈ విశ్వవ్యవస్థ గుడ్డి చెవిటి ప్రకృతి నియమాల ఆధారంగా సాగటం లేదు. ఓ వివేచనా సంపన్నుడయిన దైవం దీన్ని నడిపిస్తున్నాడు. ఆ దైవం వరిపాలనలో, మీరు ప్రకృతి సిద్ధాంతం అని చెప్పే ఆ ఒక్క నియమావళి మాత్రమే లేదు, ఒక నైతిక నియమావళి కూడా ఉంది. దాని అనివార్య వరిణామమే, చర్యలకు ప్రతిచర్య జరగటం, సద్భలితం, దుష్భలితాలు ప్రాప్తమవడం. ఈ నియమావళి ప్రభావాలు అనేకమార్లు ఈ ప్రపంచంలోనూ కానవస్తూ ఉంటాయి. ఇవన్నీ ఈ విశ్వసామ్రాజ్యం ఏ కోవకు చెందిందో ఆలోచించగలిగే వారికి స్పష్టవరుస్తూ ఉంటాయి. ఇక్కడ, వరలోకం పట్ల నిశ్చింతగా, దైవం ఇచ్చే బహుమానమూ శిక్షల పట్ల నిర్భీతితో జీవన వ్యవస్థను నిర్మించుకున్న జాతుల ప్రజలు చివరికి దుష్టులుగా, దౌష్ట్యకారకులుగా రూపొందారు. ఈ మార్గాన నడిచిన జాతి మీద విశ్వప్రభువు అనివార్యమయిన తన శిక్షాఘాతాన్ని వేశాడు.

మానవ చరిత్ర తెలిపే ఈ నిరంతర అనుభవం రెండు విషయాలను స్పష్టంగా రుజువు చేస్తోంది. ఒకటి, వరలోక నిరాకరణను ఎన్నుకున్న మూలంగా ప్రతి జాతి దుర్మార్గానికి గురయింది, కడకు వినాశపు అగాధాల్లో వడిపోయింది. అందువల్ల వరలోకం ఒక యదార్థం. దాన్ని తిరస్కరించడం వల్ల కలిగే వరిణామం – యదార్థాన్ని కాదనడం వల్ల కలిగే వరిణామం వంటిదే. రెండవది, ఆచరణల ఫలితం, ఎప్పటికయినానరే పూర్తిగా సంభవించి తీరుతుంది. ఎందువల్లనంటే కల్లోలపు చివరి హద్దుకు చేరి యాతనల విమూతానికి గురయిన ప్రజలకు శతాబ్దుల పూర్వం, అనేక మంది ఆ కల్లోలపు విత్తనాలు నాటి ప్రపంచం నుంచి నిష్క్రమించారు, వారికి అప్పుడు ఎలాంటి శిక్షా వడలేదు. దైవం చేసే న్యాయం రీత్యా ఒక నాటికి అలాంటి వారందరి విచారణ జరగడం, వారు తమ చేష్టలకు శిక్ష అనుభవించడం తప్పనిసరి. (దివ్యఖుర్ఆన్‌లో వరలోకానికి సంబంధించిన ఈ చారిత్రక, నైతిక నిరూపణ వలుచోట్ల వచ్చింది. ఆయా చోట్ల మేము విశదీకరించాము. ఉదాహరణకు క్రింది ప్రస్తావనల్ని చూడండి: ఖుర్ఆన్ అవగాహనం: సం.2, అల్ ఆరాఫ్ : పాదసూచికలు– 5,6; సం.3 యూనుస్: పాదసూచిక–12; హూద్ : పాద సూచికలు 57, 105, 115; సం.4 ఇబ్రాహీమ్9, సం.5, అన్ నమ్ల్: 66, 86; సం.6, అర్ రూమ్: 8; సబా: 25; సం.7, సాద్ : 29, 30; అల్ మూ'మిన్ : 80; అద్ దుఖాన్: 33, 34; అల్ జాసియహ్: 27, 28; సం.8, కాఫ్ : 17; అజ్ జారియాత్ : 21)

3. 'ఇరమ్‌కు చెందిన ఆద్' అంటే, దివ్యఖుర్ఆన్, అరేబియా చరిత్ర, 'తొలి ఆద్' గా ప్రస్తావించే 'ఆద్' జాతి అన్నమాట. అన్ నజ్మ్ సూరాలో 'ఇంకా ఆయనే తొలి ఆద్‌ని సంహరించాడు' (ఆయత్ 50) అని ఉంది. అంటే హూద్ ప్రవక్త ఆవిర్భవించిన జాతి, దైవశిక్షకు గురయిన జాతి 'ఆద్' అన్నమాట. దీనికి భిన్నంగా దైవశిక్ష నుండి రక్షణ వొంది తరువాత బాగా విస్తరించిన అదే 'ఆద్' జాతి ప్రజల్ని అరేబియా చరిత్రలో 'రెండవ ఆద్' అని అంటారు. తొలి ఆద్ జాతిని ఇరమ్‌కు చెందిన ఆద్ అని అనడానికి కారణం, వీరు నూహ్ (అలైహిస్సలామ్) కుమారుడు సామ్, అతని పుత్రుడు ఇరమ్ ద్వారా వ్యాపించిన సామీయ (Semitic) శాఖకు చెందినవారు. ఈ శాఖ నుండే అనేక ఇతర ఉపశాఖలు చరిత్రలో వినుతికెక్కాయి. వాటిలో ఒకటి 'సమూద్ జాతి.' వీరి ప్రస్తావన కూడా ఖుర్ఆన్‌లో వచ్చింది. ఇతర ఆరామీయ (Aramaeans) జనులు కూడా దీన్నుండి వుట్టినవారే. వీరు ప్రారంభంలో ఉత్తర సిరియా ప్రాంతాల్లో నివసించేవారు. వీరి భాష ఆరామీయ (Aramaic) భాష. ఇది సామీయ శాఖకు చెందిన భాషల్లోకెల్లా చాలా ప్రముఖ స్థానంగల భాష. ఆద్ జాతికి 'ఎత్తయిన స్తంభాల వారు' అన్న వదాలు ప్రయోగించడానికి కారణం వారు వెద్ద వెద్ద ఎత్తయిన కట్టడాలు నిర్మించేవారు. ప్రవంచంలో ఎత్తయిన స్తంభాలపై కట్టడాలు నిర్మించే వద్ధతిని వీరే ప్రారంభించారు. దివ్యఖుర్ఆన్‌లో మరొక చోట వీరి ఈ ప్రత్యేకతను ఇలా వేర్కొనడం జరిగింది: హూద్ హూద్ వారితో ఇలా అన్నారు, 'మీ వద్ధతి ఏమిటీ, ప్రతి ఎత్తయిన ప్రదేశంలో ఓ స్మారక భవనాన్ని వ్యర్థంగా నిర్మిస్తున్నారు; సదా ఇక్కడే ఉండబోతున్నట్లు వెద్ద వెద్ద భవంతులు కడుతున్నారు?' (అష్ షుఅరా:128, 129)

4. అంటే వారు తమ కాలంలో అనువమ జాతి. తమ శక్తి, వైభవ ప్రాభవాల రీత్యా వారికి సాటి రాగల మరే జాతీ ప్రవం

وَثَمُودَ الَّذِينَ جَابُوا الصَّخْرَ بِالْوَادِ ۝٩ وَفِرْعَوْنَ ذِي الْأَوْتَادِ ۝١٠ الَّذِينَ طَغَوْا فِي الْبِلَادِ ۝١١
فَأَكْثَرُوا فِيهَا الْفَسَادَ ۝١٢ فَصَبَّ عَلَيْهِمْ رَبُّكَ سَوْطَ عَذَابٍ ۝١٣ إِنَّ رَبَّكَ لَبِالْمِرْصَادِ ۝١٤
فَأَمَّا الْإِنسَانُ إِذَا مَا ابْتَلَاهُ رَبُّهُ فَأَكْرَمَهُ وَنَعَّمَهُ فَيَقُولُ رَبِّي أَكْرَمَنِ ۝١٥

మరి సమూద్ పట్లనో? వారు లోయలో కొండరాళ్ళను తొలిచేవారు.[5] ఇంకా మేకుల వాడయిన ఫిర్‌ఔన్ పట్లనో?[6] వీరంతా ప్రపంచ దేశాలలో ఎంతో తలబిరుసుతనానికి, అక్రమానికి ఒడిగట్టినవారు. వాటిలో ఎంతో కల్లోలాన్ని రేకెత్తించినవారు. చివరికి నీ ప్రభువు వారిపై యాతన కొరడాను ఝుళిపించాడు. వాస్తవంగా నీ ప్రభువు మాటువేసి పొంచి ఉన్నాడు.[7]

15 - 26 మనిషి పరిస్థితి ఏమిటంటే[8] అతని ప్రభువు అతనికి గౌరవాదరణలను, వరప్రసాదాలను అనుగ్రహించి పరీక్షకు గురిచేసినప్పుడు, నా ప్రభువు నన్ను గౌరవం గలవాడిగా చేశాడు అని అంటాడు.

చంలో లేకపోయింది. ఖుర్‌ఆన్‌లో మరొకచోట వారిని గురించి ఇలా ఉంది: 'మీకు సమృద్ధిగా శరీర దారుఢ్యం ప్రసాదించాడు.' (అల్ ఆరాఫ్ : 69); 'పోతే ఆద్ జాతి వారు ఎలాంటి అధికారం లేకుండానే భువిలో తమ పెద్దరికపు గర్వానికి గురయ్యారు, "మమ్మల్ని మించిన శక్తిమంతుడు ఎవడున్నాడు" అని అన సాగారు.' (హా మీమ్ అస్ సజ్దా : 15); 'మరి మీరు ఎవరి మీద చేయి వేసినా బలాఢ్యులుగానే చేయి వేశారు' (అష్ షుఅరా:130).

5. 'లోయ' అంటే وَادِي الْقُرَىٰ **'కురా లోయ'** అని ఉద్దేశ్యం. అక్కడ ఆ జాతి వారు పర్వతాలను తొలిచి భవనాలు నిర్మించారు. బహుశా ప్రపంచ చరిత్రలో కొండల్ని తొలిచి ఇలా కట్టడాల నిర్మాణాన్ని ప్రారంభించింది ఈ జాతి వారేనేమో! (వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం, సం.3, అల్ ఆరాఫ్ : 57-59; సం.4 అల్ హిజ్ర్ : 45; సం.5 అష్ షుఅరా: 95-99 తత్సంబంధిత చిత్రాలు).

6. ఫిర్‌ఔన్‌కు ذُو الْأَوْتَادِ **'మేకులవాడు'** అనే పదాలు దీనికి పూర్వం, సాద్ : 12 లోనూ ప్రయోగించడం జరిగింది. దీనికి అనేక భావాలు వస్తాయి. అతని సేనను మేకులుగా అభివర్ణించి ఉండవచ్చు. దాని ప్రకారం మేకుల వాడంటే సేనలు గలవాడు అని భావం కావచ్చు. ఎందుకంటే వీరి కారణంగానే, మేకుల వల్ల గుడారం పటిష్ఠంగా నిలబడినట్లు అతని సామ్రాజ్యం స్థిరంగా నిలదొక్కుకోగలిగింది. దీని ఉద్దేశ్యం సేనల ఆధిక్యం కూడా కావచ్చు. అంటే అతని సేనలు ఎక్కడ శిబిరాలు వేసినా అక్కడ నలువైపులా వాళ్ళ గుడారాల మేకులే కనిపించేవని భావం కావచ్చు. మేకులంటే, అతను మానవ శరీరంలో కొట్టించి శిక్షించే మేకులన్న ఉద్దేశ్యమూ కావచ్చు. ఇంకా ఈజిప్ట్‌లోని పిరమిడ్లను మేకులుగా పోల్చి చెప్పడమూ సంభవమే. ఎందుకంటే అవి శతాబ్దులుగా భూమిపై నిలిచి ఉన్న ఫిర్‌ఔన్ వంశీయుల వైభవ ప్రాభవాల అవశేషాలు.

7. దౌర్జన్యపరులూ ఉపద్రవ సృష్టల చేష్టలను కనిపెట్టుకు ఉండటాన్ని, 'మాటువేసి పొంచి' ఉన్నట్లు ఉపమానాలంకారంగా చెప్పడం జరిగింది. 'మాటు' అంటే ఎవరయినా మరొకరి కోసం ఎదురుచూస్తూ, వారు దాపుకు రాగానే వెంటనే వారిపైకి దాడి చెయ్యడానికి దాగి కూర్చునే చోటు అని అర్థం. ఆ వచ్చేవానికి, ఎవరు ఎక్కడ దాక్కొని తన పనిపట్టడానికి పొంచి ఉన్నారో ఏ మాత్రం తెలియదు. ఎదురవబోయే ప్రమాదం పట్ల ప్రమత్తుడయి నిశ్చింతగా పోతే అకస్మాత్తుగా పట్టుబడతాడు. అచ్చంగా ఇదే స్థితి, ప్రపంచంలో కల్లోలాల గాలి దుమారం రేపే దుర్మార్గులకు అల్లాహ్ సమక్షంలో ఎదురవుతుంది. తమ చేష్టల్ని చూస్తూ ఉన్న దేవుడూ ఒకడున్నాడన్న స్పృహ కూడా వారికి ఉండదు. వారు నిర్భయంగా, నిస్సంకోచంగా రోజుకు రోజు మరిన్ని దౌష్ట్యాలు పెంచుకుంటూ పోతూ ఉంటారు. చివరికి అల్లాహ్ వారిని ఇక ముందుకు సాగనివ్వరాదనుకునే హద్దు వచ్చేసినప్పుడు, అకస్మాత్తుగా ఆయన శిక్షా విఘాతం వారిపైన పడుతుంది.

وَاَمَّآ اِذَا مَا ابْتَلٰىهُ فَقَدَرَ عَلَيْهِ رِزْقَهٗ ۙ فَيَقُوْلُ رَبِّيْٓ اَهَانَنِ ۝١٦ كَلَّا بَلْ لَّا تُكْرِمُوْنَ الْيَتِيْمَ ۝١٧
وَلَا تَحٰٓضُّوْنَ عَلٰى طَعَامِ الْمِسْكِيْنِ ۝١٨ وَتَاْكُلُوْنَ التُّرَاثَ اَكْلًا لَّمًّا ۝١٩ وَّتُحِبُّوْنَ الْمَالَ حُبًّا جَمًّا ۝٢٠

అతని జీవన భృతిని అతనికి కష్టతరం చేసి పరీక్షకు గురి చేసినప్పుడు నా ప్రభువు నన్ను అవమాన పరిచాడు అని అంటాడు.[9] ఎంతమాత్రం కాదు,[10] మీరు అనాధ పట్ల గౌరవప్రదంగా ప్రవర్తించరు,[11] నిరుపేదకు అన్నం పెట్టడానికి ఒకరినొకరు పురికొలపరు,[12] వారసత్వపు సొమ్ము అంతా మూటగట్టుకుని స్వాహా చేస్తారు.[13] ధన వ్యామోహం చిక్కులో పడి కొట్టుకుంటున్నారు.[14]

8. ఇక ప్రజల సాధారణ నైతికత స్థితిని విమర్శిస్తూ, ప్రపంచ జీవితంలో ఈ వైఖరిని అవలంబిస్తున్న వారిని విచారించక పోవడానికి, ప్రశ్నించకపోవడానికి అసలు కారణమేముంది? ఇదంతా చేసి మనిషి ప్రపంచం నుంచి నిష్క్రమించినప్పుడు అతనికి ఎలాంటి శిక్ష అయినా ప్రతిఫలమయినా దొరకరాదన్నది, ఏ విధమయిన హేతువు, ఏ విధమయిన నైతికతా నియమం? అని తెలుపడం జరుగుతోంది.

9. మానవుడు కల్పించుకున్న భౌతికవాదపు జీవన సిద్ధాంతం ఇది. ఈ లోకంలో ఇహలోకపు సిరిసంపదలు, అధికారం, అధిపత్యాలనే అతను సర్వస్వంగా భావిస్తున్నాడు. ఇవి ప్రాప్తంకాగానే ఉబ్బిపోతాడు, దేవుడు తన్ను గౌరవనీయుడుగా చేశాడు అని అంటాడు. దొరక్కపోతే దైవం తన్ను దౌర్భాగ్యానికి గురిచేశాడు అని చెబుతాడు. అంటే అతని దృష్టిలో గౌరవప్రతిపత్తులకు ప్రమాణం, ఐశ్వర్యం, హోదా, అధికారాలు మాత్రమే అన్నమాట. వాస్తవానికి అతను అర్థం చేసుకోలేకపోతున్న యదార్థం ఏమిటంటే అల్లాహ్ ఈ ప్రపంచంలో ఎవరికి ఏమి ఇచ్చినా అది కేవలం అతని పరీక్ష నిమిత్తమే. సిరులిచ్చినా శక్తీ అధికారాలనిచ్చినా పరీక్ష నిమిత్తమే; వాటిని పొంది అతను కృతజ్ఞడవుతాడా లేదా కృతఘ్నత కనబరుస్తాడా అన్నదే పరీక్ష. నిరుపేదగా లేమికి గురి చేసినా అదీ పరీక్షే. సహనంతో, సంతుష్టితో, దైవేచ్ఛపట్ల ఆమోదంతో మెలుగుతూ, ధర్మబద్ధమయిన హద్దుల్లోనే కష్టాలను ఎదుర్కొంటాడా లేదా నీతి నిజాయితీల పరిమితులన్నీ అధిగమించడానికి ఉద్యుక్తుడయి, దైవాన్ని నిందించడానికి ఉపక్రమిస్తాడా అన్నదే ఆ పరీక్ష.

10. అంటే ఇది ఆదరణ నిరాదరణల ప్రమాణం ఎంతమాత్రం కాదు. మీరు ఘోరమయిన అపోహకు లోనయి ఉన్నారు. నైతికతల మంచీ చెడుల్ని కాక దీన్ని మీరు ఆదరణ నిరాదరణలకు ప్రమాణంగా భావించడం తప్పు.

11. అంటే వారి తండ్రి సజీవంగా ఉన్నంత పరకు వారి పట్ల మీ ప్రవర్తన వేరుగా ఉంటుంది. వారి తండ్రి మరణించగానే పొరుగువారు, దూరపు బంధువుల మాట అటుంచి బాబాయి, మామ, సొంత అన్న కూడా వారి నుంచి ముఖాన్ని త్రిప్పుకుంటారు.

12. అంటే మీ సమాజంలో నిరుపేదలకు భోజనాలు పెట్టే ప్రస్తావన కూడా ఏదీ వినరాదు. ఎవరూ స్వయంగానూ ఆకలి గొన్నవాడికి భోజనం పెట్టరు, ఆకలి గొన్న వారి కడుపు మంటను చల్లార్చేందుకు జనుల్లోనూ ఒకరినొకరు ప్రోత్సహించుకునే సద్భావనా కానరాదు.

13. అరబ్బుల్లో స్త్రీలకు, బాలలకు వారసత్వపు వాటా ఇవ్వకుండా ఉపేక్షించడం మామూలే. ఈ విషయంలో అప్పటి జనుల ఆలోచనా విధానం ప్రకారం, వారసత్వపు హక్కు కేవలం శత్రువులతో పోరాడి కుటుంబాన్ని రక్షించగల సమర్థులయిన పురుషులకే చెందాలి. పైగా మృతుని వారసుల్లో బలశాలి, ప్రభావశాలి అయినవాడు ఎలాంటి జంకుగొంకు లేకుండా వారసత్వపు ఆస్తినంతా సమీకరించి, తమ వాటాను సాధించుకోగల శక్తి సామర్థ్యాలు లేనివారందరి వాటాను తానే కాజేసేవాడు. హక్కులు, విధులకు వారి దృష్టిలో ఎలాంటి ప్రాముఖ్యం లేదు. తమ విధిగా భావించి నిజాయితీగా, ఎవరి హక్కులు వారికి అందజెయ్యాలన్న ధ్యాస వారికుండేది కాదు.

14. అంటే హలాల్, హరామ్ ధర్మాధర్మాల చింత మీకు లేదు. ఏ విధంగానయినా సరే ధనం సంపాదించాలి. ఎలా వీలయితే

كَلَّآ إِذَا دُكَّتِ الْأَرْضُ دَكًّا دَكًّا ﴿٢١﴾ وَجَآءَ رَبُّكَ وَالْمَلَكُ صَفًّا صَفًّا ﴿٢٢﴾ وَجِايٓءَ يَوْمَئِذٍۭ
بِجَهَنَّمَ ۚ يَوْمَئِذٍ يَتَذَكَّرُ الْإِنسَٰنُ وَأَنَّىٰ لَهُ الذِّكْرَىٰ ﴿٢٣﴾ يَقُولُ يَٰلَيْتَنِى قَدَّمْتُ لِحَيَاتِى ﴿٢٤﴾
فَيَوْمَئِذٍ لَّا يُعَذِّبُ عَذَابَهُۥٓ أَحَدٌ ﴿٢٥﴾ وَلَا يُوثِقُ وَثَاقَهُۥٓ أَحَدٌ ﴿٢٦﴾ يَٰٓأَيَّتُهَا النَّفْسُ
الْمُطْمَئِنَّةُ ﴿٢٧﴾ ارْجِعِىٓ إِلَىٰ رَبِّكِ رَاضِيَةً مَّرْضِيَّةً ﴿٢٨﴾ فَادْخُلِى فِى عِبَٰدِى ﴿٢٩﴾ وَادْخُلِى جَنَّتِى ﴿٣٠﴾

వీల్లేదు,[15] భూమిని ఎడతెరిపి లేకుండా దంచి పిండి పిండి చేసివేసినప్పుడు నీ ప్రభువు ప్రత్యక్షమవుతాడు,[16] దైవదూతలు వరుసలు వరుసలుగా నిల్చుని ఉంటారు. నరకాన్ని ఆ రోజున ముందుకు తేవడం జరుగుతుంది. మనిషికి ఆ రోజున తెలిసి వస్తుంది, ఆ రోజున తెలుసుకోవడం వల్ల ప్రయోజనమేమిటీ?[17] 'అయ్యో, ఈ జీవితానికిగాను నేను ముందుగానే ఏమయినా జాగ్రత్తపడి ఉంటే ఎంత బాగుండేది!' అని చింతిస్తాడు. అయితే ఆ రోజున అల్లాహ్ విధించే యాతన, మరెవడూ విధించలేనటువంటి యాతన, ఇంకా అల్లాహ్ చేసే నిర్బంధం మరెవడూ చేయలేనటువంటి నిర్బంధం.

27 - 30 (మరొక వైపున ఇలా సెలవీయడం జరుగుతుంది) సంతృప్తి చెందిన ఆత్మా,[18] పద నీ ప్రభువు వైపునకు,[19] ఈ స్థితిలో నీవు (నీ సద్పరిణామానికి) సంతోషంగా (నీ ప్రభువు దృష్టిలో) ఇష్టమయినదానివిగా! నా (సదాచారులయిన) దాసులలో చేరిపో, నా స్వర్గంలో ప్రవేశించు. ع

అలా సంపాదించడంలో మీకు ఎలాంటి జంకు ఉండదు. మీకు ఎంత ధనం ప్రాప్తమయినా మీ ఆశా వ్యామోహాల మంట ఎన్నటికీ చల్లారదు.

15. అంటే మీరు భావించేదంతా తప్పు. మీరు ప్రపంచంలో ప్రతికి ఉన్నంత కాలం ఇదంతా చేస్తూ ఉండగా దాన్ని గురించి ప్రశ్నించే సమయం రాకూడదని మీరు తలపోయడం పొరపాటు. ఏ బహుమానం, శిక్షలసయితే మీరు తిరస్కరించి ఈ జీవన పంథాను అవలంబిస్తున్నారో అవి కాల్పనికమయినవి కావు. ఆ తీర్పు జరిగి తీరుతుంది. అది ఎప్పుడు రానున్నదో దాని ప్రస్తావన ముస్ముందు వస్తుంది.

16. మూలంలో جَآءَ رَبُّكَ **'జాఅ రబ్బుక'** అన్న పదాలు వచ్చాయి. వాటి శాబ్దిక అర్థం, "నీ ప్రభువు వస్తాడు" అన్నది. కాని పరమ ప్రభువు అల్లాహ్ ఒక చోటి నుంచి మరో చోటికి మారడం అన్న ప్రశ్నే తలెత్తదు. అందువల్ల దీన్ని ఉపమాన వరంగానే గ్రహించాలి. దీని ద్వారా ఒక ప్రత్యేక భావనను స్ఫురింపజెయ్యడమే దీని ఉద్దేశ్యం. ఆ సమయాన పరమ ప్రభువు అధికారం, ఆయన ప్రభు సత్తా, ఆయన ఉదగ్రతా నిదర్శనాలు ప్రత్యక్షమవుతాయి. అప్పటి గంభీర వాతావరణం ఎలా ఉంటుందంటే, ప్రపంచంలో ఒక చక్రవర్తికి చెందిన సకల సైన్యాలు, రాజదర్బారులోని ప్రముఖులు అందరూ వచ్చి నిల్చున్నప్పటికీ ఆ ప్రత్యేక భయోత్పాత వాతావరణం ఆవహించదు - స్వయంగా చక్రవర్తి తానే రానంతవరకు.

17. మూలంలోని يَوْمَئِذٍ يَتَذَكَّرُ الْإِنسَٰنُ وَأَنَّىٰ لَهُ الذِّكْرَىٰ **'మనిషికి ఆ రోజున తెలిసి వస్తుంది. ఆ రోజున తెలుసుకోవడం వల్ల ప్రయోజనమేమిటీ?'** అన్న పదాలకు రెండు విధాలుగా భావం చెప్పుకోవచ్చు. ఒకటి తాను ప్రపంచంలో చేసిన నిర్వాకమేమిటో ఆనాడు మనిషి గుర్తు చేసుకుంటాడు. దాని మీదట అతనికి పశ్చాత్తాపం కలుగుతుంది. కాని ఆ సమయంలో గుర్తు చేసుకోవడం, పశ్చాత్తాపం చెందడం వల్ల ప్రయోజనం ఏమిటి? రెండవ భావమేమిటంటే - ఆ రోజున మానవుడు తెప్పరిల్లుతాడు. అతనికి సద్బుద్ధి కలుగుతుంది, ఉపదేశం

మనసుకెక్కుతుంది. అతనికి ప్రవక్తలు తెలిపిన విషయమే నిజమయిందన్న సత్యం ద్యోతకమవుతుంది. తాను వారి మాట వినక పెద్ద తప్పు చేశానని తెలుసుకుంటాడు. కాని ఆ అంతిమ సమయాన స్పృహ కలగటం, ఉపదేశాన్ని గ్రహించడం, తన తప్పిదాన్ని అర్థం చేసుకోవడం వల్ల ప్రయోజనం ఏమిటీ?

18. 'సంతృప్తి చెందిన ఆత్మ' అంటే ఎలాంటి సంకోచానికీ, సంశయానికీ తావివ్వకుండా సంతుష్టితో, నెమ్మదిగల మనసుతో ఎలాంటి సహవర్తులు లేని ఒకే దైవమయిన అల్లాహ్‌ను తన ప్రభువుగా, ప్రవక్తలు అందజేసిన సత్యధర్మాన్ని తన ధర్మంగా ఎంచుకున్న మానవుడు అన్నమాట. తనకు అల్లాహ్, ఆయన ప్రవక్త అందజేసిన విశ్వాసాన్ని, ఆదేశాన్ని అతను పూర్తిగా ధర్మమయిందిగా సత్యమయిందిగా అంగీకరించాడు. అల్లాహ్, ఆయన ప్రవక్త మానుకోమన్న దాన్ని అన్యమనస్కంగా కాదు, అది చెడ్డదని గట్టిగా నమ్మి మరీ మానుకున్నాడు. సత్యమార్గాన ఏ త్యాగం అవసరమయినా ఎంత మాత్రం సంశయించకుండా దాన్ని సమర్పించాడు; ఏ విధమయిన కష్టాలు, విపత్తులు, బాధలు ఆ మార్గాన ఎదురయినా వాటిని సంతోషంతో సహించాడు. ఇతర మార్గాలను అనుసరించేవారు ప్రపంచంలో అనుభవించే లాభాలు, ప్రయోజనాలు, రుచులు తనకు దూరమవడం పట్ల అతనికి ఎన్నడూ విచారం కలగలేదు. తాను సత్య ధర్మాన్ని అవలంబించడం వల్ల ఆ చెడులకు దూరంగా భద్రంగా ఉన్నానని సంతృప్తి చెందాడు. ఈ మానసిక, ఆధ్యాత్మిక స్థితినే దివ్య ఖుర్‌ఆన్‌లో మరో చోట شرح صدر 'హృదయ వికాసం'గా పేర్కొనడం జరిగింది. (అల్ అన్ ఆమ్ : 125)

19. ఈ మాట అతనికి మరణ సమయంలోనూ చెప్పడం జరుగుతుంది. ప్రళయదినాన పునరుత్థానం జరిగి అతను హష్ర్ (పునరుత్థాన) మైదానం వైపునకు పోతున్నప్పుడు కూడా చెబుతారు, ఆ తరువాత అల్లాహ్ న్యాయస్థానంలో హాజరయ్యే సందర్భంలోనూ చెప్పడం జరుగుతుంది. తాను అల్లాహ్ కారుణ్యం వైపునకు పోతున్నానని ప్రతి దశలోనూ అతనికి సంతృప్తి కలుగుతుంది.

ప్రవేశిక

90. అల్ బలద్

పేరు : తొలి వచనం لَآ أُقْسِمُ بِهَٰذَا الْبَلَدِ లోని **అల్ బలద్** అనే పదాన్ని ఈ సూరా పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం: దీని విషయం, శైలి మక్కా మహానగరంలో అవతరించిన తొలి సూరాలను పోలి ఉంది. కాని ఇందులోని ఒక సూచన ప్రకారం, మక్కా తిరస్కారులు మహనీయ ముహమ్మద్ (స) పట్ల శత్రుత్వం వహించి ఆయన మీద అన్ని రకాల జులుంను, అత్యాచారాన్ని జరపడం ధర్మమయిందిగా భావిస్తున్న కాలంలో ఇది అవతరించినట్లు తెలుస్తోంది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం: ఈ సూరాలో ఒక పెద్ద విషయాన్ని కొన్ని క్లుప్తమయిన వాక్యాల్లో సంగ్రహపరచడం జరిగింది. ఇది ఖుర్ఆన్‌లోని సంక్షిప్తత, సమగ్రతలకు పరాకాష్ఠ. ఒక పరిపూర్ణ జీవన సిద్ధాంతాన్ని-ఒక ఘనమయిన సంపుటంలో అతికష్టంతో నిర్వచించగల సిద్ధాంతాన్ని- ఈ సూరాలోని చిన్న చిన్న వచనాలలో అత్యంత ప్రభావవంతంగా వివరించడం జరిగింది. దీని ప్రధాన విషయం ప్రపంచంలో మానవుని నిజస్థితిని, మానవునికి ఈ ప్రపంచంతో గల నిజ సంబంధాన్ని బోధించడం. దైవం మానవుని ముందు శుభసౌభాగ్యాల మార్గాన్ని, దౌష్ట్య దౌర్భాగ్యాల మార్గాన్ని- రెంటినీ తెరిచి ఉంచాడని, వాటిని గమనించడానికీ అనుసరించడానికీ అవసరమయిన వనరులు సయితం సమకూర్చాడని, మానవుడు శుభప్రదమయిన మార్గాన్ని అనుసరించి సద్పరిణామానికి చేరడమో లేదా దుష్టమార్గాన్ని అవలంబించి దుష్పరిణామాన్ని అందుకోవడమో ఇక మానవుడు చేసే కృషిపై ఆధారపడి ఉంది అన్న విషయం బోధపరచడం.

ప్రప్రథమంగా మక్కా మహానగరాన్ని, అందులో దైవప్రవక్తకు ఎదురవుతున్న విపత్తుల్ని, సమస్త మానవ సంతతి స్థితినీ ప్రస్తావించి ఒక సత్యాన్ని నిరూపించడం జరిగింది. ఈ ప్రపంచం మానవునికి విశ్రామ స్థలం కాదనడానికి, ఇక్కడ అతను రుచులు జుర్రుకునేందుకు పుట్టలేదనడానికి, అతని పుట్టుకే శ్రమతో కూడుకున్నదనడానికి సాక్ష్యంగా వాటిని పేర్కొనడం జరిగింది. ఈ విషయాన్ని అన్‌నజ్మ్ సూరా, 39వఆయత్ لَيْسَ لِلْإِنسَانِ إِلَّا مَا سَعَىٰ **"మానవునికి తాను కృషి చేసింది తప్ప మరొకటి ప్రాప్తం కాదు"** తోపాటు కలిపి చదువుకుంటే ఈ అంశం పూర్తిగా అవగతమవుతుంది: ఈ ప్రపంచ కర్మాగారంలో మానవుని భవిష్యత్తు అతని స్వయం కృషి, ప్రయత్నం, కష్టం, పరిశ్రమలపైనే ఆధారపడి ఉంది.

ఇక్కడ కేవలం తాను మాత్రమే ఉన్నాడు, తన కార్యకలాపాలను పర్యవేక్షించడానికి, తనను పట్టుకుని విచారించడానికి తనపైన మరో ఉన్నత శక్తి ఏదీ లేదు అనే మానవుని అపోహను తొలగించడం జరిగింది.

ఆపైన నైతికత విషయంలో మానవుని మూఢ భావనల్లో ఒకదాన్ని ఉదాహరణగా తీసుకుని, మనిషి ప్రపంచంలో పెద్దరికానికీ, ఘనతకూ ఎలాంటి తప్పుడు ప్రమాణాలు రూపొందించుకున్నాడో ఎత్తిచూపడం జరిగింది. తన గొప్పదనాన్ని ప్రదర్శించడానికి రాసుల కొద్దీ ధనాన్ని ధారబోసే వ్యక్తి తన దుబారా ఖర్చులకు స్వయం గానూ గర్వపడతాడు, జనం కూడా అతన్ని బాగా మెచ్చుకుంటారు. కాని వాస్తవానికి అతని కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ ఉన్న శక్తి, అతను ఆ ధనాన్ని ఏ పద్ధతుల ద్వారా ఆర్జించాడో, ఏ మార్గాన ఏ సంకల్పంతో, ఏ లక్ష్యంతో ఖర్చుపెట్టాడో గమనిస్తూనే ఉంది.

ఆ తరువాత అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు, మేము మానవునికి జ్ఞానసాధనాలను, ఆలోచించి అర్థం చేసుకునే సామర్థ్యాన్ని

ప్రసాదించాము. అతని ముందు మంచీ చెడుల రెండు మార్గాలనూ తెరచి ఉంచాము. ఒక మార్గం నైతిక పతనాల వైపునకు తీసుకుని పోతుంది. ఆ దారిని అవలంబించడం ఏ మాత్రం కష్టం కాదు, పైగా కాంక్షలకు ఎంతో హాయి లభిస్తుంది. రెండవ మార్గం ఉన్నత నైతిక గమ్యానికి తోడుకుపోతుంది. అది దుర్గమ పర్వత శిఖరం లాంటిది. ఆ దారిలో నడవడానికి మనిషి తన కాంక్షలపై బలమైన అదుపు సాధించవలసి ఉంటుంది. కాని మనిషి బలహీనుడు, కొండ మొనను ఎక్కడానికి బదులు గుంటలోకి దొర్లటానికే ముందుకువస్తాడు.

ఆపైన అల్లాహ్, ఉన్నత స్థానాలను పొందగోరే మనిషి ఎక్కవలసిన ఆ పర్వత శిఖరం ఏమిటో తెలిపాడు. ప్రదర్శనా బుద్ధితో, గర్వంతో చేసే, దృష్టిని ఆకర్షించే ఖర్చులు వదిలేసి, అనాథలు, నిరుపేదల సహాయార్థం మనిషి ధనం ఖర్చు పెట్టాలి; అల్లాహ్‌ను, ఆయన అందజేసిన ధర్మాన్ని విశ్వసించాలి; విశ్వసించేవారితో కలిసి సత్సమాజ నిర్మాణంలో పాల్గొనాలి. ఆ సమాజం, సత్య పథాన ఎదురయ్యే బాధ్యతల్ని సహన స్థయిర్యాలతో నిర్వర్తించేదిగా, తోటి మానవుల పట్ల దయా భావం కనబరిచేదిగా రూపొందాలి. ఈ మార్గానికి పరిణామంగా మనిషి దైవ కారుణ్యానికి అర్హుడవుతాడు. దానికి భిన్నంగా మరో మార్గాన్ని పాటిస్తే పర్యవసానం నరకాగ్ని దాని నుండి బయటపడే ద్వారాలన్నీ మూయబడే ఉన్నాయి!

ايَاتُهَا ٢٠ | سُوْرَةُ الْبَلَدِ مَكِّيَّةٌ (٣٥) (٩٠) | رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

لَآ اُقْسِمُ بِهٰذَا الْبَلَدِ ۙ﴿١﴾ وَاَنْتَ حِلٌّۢ بِهٰذَا الْبَلَدِ ۙ﴿٢﴾ وَوَالِدٍ وَّمَا وَلَدَ ۙ﴿٣﴾ لَقَدْ خَلَقْنَا الْاِنْسَانَ
فِيْ كَبَدٍ ؕ﴿٤﴾ اَيَحْسَبُ اَنْ لَّنْ يَّقْدِرَ عَلَيْهِ اَحَدٌ ۘ﴿٥﴾ يَقُوْلُ اَهْلَكْتُ مَالًا لُّبَدًا ؕ﴿٦﴾

20 ఆయత్‌లు | 90. అల్ బలద్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 20 కాదు,[1] నేను ప్రమాణం చేస్తున్నాను- ఈ నగరం మీద;[2] ఈ నగరంలో (ప్రవక్తా) నీవు (హింసించబడటానికి) ధర్మబద్ధమయిపోయావు.[3] నేను ప్రమాణం చేస్తున్నాను- తండ్రి మీద, అతనికి పుట్టిన సంతానం మీద;[4] వాస్తవానికి మేము మానవుడిని కష్టంలోనే పుట్టించాము.[5] తనను ఎవరూ వశపరచుకోలేరని అతను తలపోస్తున్నాడా?[6] నేను రాసులకొద్దీ సంపదను ధారపోశాను అని అంటాడు.[7]

1. 'కియామ' సూరా, తొలి పాద సూచికలో, ప్రసంగాన్ని 'కాదు' అని ప్రారంభించడం, తరువాత ప్రమాణం చేసి ముందుకు సాగడంలోగల ఉద్దేశ్యం ఏమిటో మేము తెలిపాము. జనులు ఏదో తప్పుడు మాట చెబుతూ ఉన్నారు, దాన్ని ఖండిస్తూ 'కాదు, విషయం మీరు అనేకునేది కాదు. నేను ఫలానా ఫలానా వస్తువుల ప్రమాణం చేసి చెబుతున్నాను, అసలు విషయం ఇది' అని చెప్పడం అన్నమాట. ఏ మాటను ఖండిస్తూ ఈ వచనాలు అవతరించాయన్న ప్రశ్నకు, ఆ తరువాతి విషయం స్వయంగా సమాధానమిస్తుంది. మక్కా తిరస్కారులు ఇలా చెప్పేవారు: మేము అనుసరిస్తున్న జీవన పంథాలో ఎటువంటి చెడుగూ లేదు. ప్రాపంచిక జీవితం ఇంతే - తిను, త్రాగు మజాలు జుర్రుకో, సమయం వస్తే చచ్చిపో, అంతే. కాని, ముహమ్మద్ (స) అనవసరంగా మా ఈ జీవన విధానాన్ని తప్పుగా చిత్రిస్తున్నారు. మమ్మల్ని భయపెడుతున్నారు, ఒకనాడు మేము దీనికి జవాబు చెప్పుకోవలసి ఉంటుందనీ, దీనికి ప్రతిఫలాన్నీ అనుభవించవలసి ఉంటుందనీను. ఇవన్నీ పట్టి మాటలు.

2. అంటే మక్కా నగరం మీద ఒట్టు అన్నమాట. ఇక్కడ ఈ నగరం పైన ప్రమాణం చెయ్యడానికి కారణమేమిటో విడమర్చి చెప్పవలసిన అవసరం లేదు. మక్కావాసులకు తమ నగర పూర్వ రంగం బాగా తెలుసు.

హజ్రత్ ఇబ్రాహీమ్ తన సతీమణిని, పాలుత్రాగే ఒక పసిబాలునితోపాటు, నీటి బొట్టూ గడ్డి పరకా లేని లోయలో, నిశ్శబ్దం తాండవించే ఇక్కడి పర్వతాల నడుమ తీసుకు వచ్చి, నిరాధారంగా వదలిన వైనం, అయన ఒక దైవగృహం నిర్మించి బహుదూరాల వరకు వినేవాడే కానరాని పరిస్థితుల్లో దాని యాత్ర (హజ్)కు పిలుపునిచ్చిన విషయం, చివరికి ఈ నగరం, అరేబియా అంతటికీ కేంద్రమయి, ఒక పవిత్ర స్థలంగా మారి, శాసన మంటూ ఎరుగని అరేబియాలో శతాబ్దుల వరకు అదొక్కటే శాంతీ భద్రతలనిచ్చే నెలవుగా విలసిల్లిన యదార్థం - అన్ని విషయాలూ వారికి తెలుసు.

3. మూలంలోని వదాలు اَنْتَ حِلٌّۢ بِهٰذَا الْبَلَدِ "ఈ నగరంలో నీవు ధర్మబద్ధమయిపోయావు" అన్నవి. వీటికి వ్యాఖ్యాతలు మూడు అర్థాలు తెలిపారు. ఒకటి, నీవు ఈ నగరంలో నివసిస్తున్నావు; నీ నివాసం కారణంగా దీని మహత్తు మరింత

పెరిగింది. రెండు, ఈ నగరం పవిత్ర నగరమే అయినా రానున్న కాలంలో ఇక్కడ యుద్ధం చెయ్యడం, ధర్మవిరోధుల్ని హత మార్చడం తాత్కాలికంగా నీకు ధర్మసమ్మతం (హలాల్) అవుతుంది. మూడు, ఈ నగరంలో అడవి మృగాలను బాధించడ మయినా, చెట్లను కోయడమయినా అరేబియావాసుల దృష్టిలో నిషిద్ధం. ఇక్కడ ప్రతి ఒక్కరికీ భద్రత లభిస్తుంది. కాని ప్రవక్తా, ఇక్కడ నీకు ఎలాంటి భద్రత లేదు. నిన్ను బాధించడం, నిన్ను హతమార్చే పన్నాగాలు పన్నడం, ఇక్కడ ధర్మసమ్మతమయి పోయింది. మూల పదాలలో ఈ మూడు భావాలకూ అవకాశ ముంది. అయితే ఆ తరువాతి విషయాన్ని పరిశీలిస్తే తొలి రెండు అర్థాలకూ ఈ విషయానికీ ఏ మాత్రం పొంతన కుదరదు. మూడవ భావమే ఆ తరువాతి అంశానికి సరిగ్గా అతుకుతుంది.

4. తండ్రి, అతనికి పుట్టే సంతానం అన్న పదాలు ప్రత్యేక ప్రయో గాన్ని బట్టీ, తరువాత వచ్చిన మానవుని ప్రస్తావనను బట్టీ తండ్రి అంటే ఆదమ్ (అలైహిస్సలామ్) కాగలరు. ఆయనకు పుట్టే సంతానమంటే ప్రపంచంలో ఇది వరకు పుట్టిన, నేడున్న, భావిలో రానున్న మానవులందరూ అని భావం.

5. పైన ప్రస్తావించిన ప్రమాణాలు చేసింది ఈ మాటను ధ్రువ పరచడానికే. మనిషిని కష్టంలోనే పుట్టించడం జరిగింది అన్న దానికి భావమేమంటే, మనిషి ప్రపంచంలో ఆనందాలు జుర్రుకోవ దానికి, సుఖభోగాలలో తేలియాడటానికి పుట్టలేదు. అతనికి ఈ ప్రపంచం, కష్టం, శ్రమ, కఠోర పరిస్థితుల్ని అనుభవించే స్థలం. ఏ మానవుడూ ఈ పరిస్థితుల్ని దాటకుండా జీవించలేడు. ఒక దైవదాసుడు (హజ్రత్ ఇబ్రాహీమ్) తన ప్రజాలకు తెగించి ఎంతో కష్టంతోనే ఈ మక్కా నగరాన్ని స్థాపించగలిగాడు, అప్పుడే ఇది సమస్త అరేబియాకు కేంద్రం కాగలిగింది. దీనికి ఈ మక్కా నగరమే సాక్షీభూతం. ఈ మక్కా నగరంలో మహనీయ ముహమ్మద్ (స) ఎదుర్కొంటున్న పరిస్థితులు చాటిచెబుతున్నాయి – ఆయన ఒక లక్ష్యం కొరకు నానా విధాల ఆపదల్ని సహించవలసి వస్తోందని. ఇక్కడ అడవి మృగాలకు భద్రత ఉంది కాని ఆయనకు లేదు. మనిషి జీవితంలో అడుగడుగునా బాధ, శ్రమ, కష్టం, ప్రమాదాలు వంటి దుస్సహమయిన దశల్ని దాటుకు పోవలసి ఉంటుందనడానికి అతని మనుగడ, తల్లి గర్భంలో బిందువు నిలిచి పిండ రూపం దాల్చినప్పటి నుంచి మరణశయ్య పైన చివరి శ్వాస వదిలే వరకు సాక్షీభూతమయి ఉంది. మీరు నేడు మంచి స్థితిలో ఉండే వ్యక్తిని ఈర్ష్యతో చూస్తున్నారు. అతను కూడా తల్లిగర్భాన ఉన్నప్పుడు అనునిత్యం ప్రమాదపు టంచున ఉండేవాడు–అతను మాతృగర్భంలోనే చచ్చిపొయ్యే లేదా తల్లికి గర్భస్రావం జరిగే ప్రమాదముండింది. ప్రసవ సమయంలో అతని జీవన మృత్యువుల మధ్య వెంట్రుక వాసి వ్యత్యాసమే ఉండింది. పుట్టిన తరువాత ఎంత అశక్తుడయి ఉండేవాడు? కనిపెట్టుకుని ఉండేందుకు ఎవరూ లేకపోతే అట్టే పడి ఉంటూ ఏడ్చిఏడ్చి చచ్చిపొయ్యే ఆస్కారమూ ఉండింది. నడవడం మొదలు పెట్టినప్పుడు అడుగడుగునా పడిపొయ్యేవాడు. శైశవం నుంచి యవ్వనం వరకు తిరిగి వృద్ధాప్యం వరకు ఎన్నెన్ని శారీరక మార్పులు అతనిలో సంభవించాయి. ఏ ఒక్క మార్పు కూడా తప్పుడు దిశలో జరిగి ఉంటే అతని ప్రాణాలకే ముప్పు ఏర్పడేది. మనిషి చక్రవర్తి అయినా, నియంత అయినా అతనికి సుఖం లేదు. ఎప్పుడు ఎక్కడ ఎవడు తనపై కుట్ర జరిపి ప్రమాదానికి గురిచేస్తాడో అన్న భయం నిత్యం అతన్ని వెంటాడుతూనే ఉంటుంది. అతను జగదేక విజేత అయినా ఏ క్షణంలో ఏ సేనాధిపతి తిరుగుబాటు చేస్తాడో అన్న ప్రమాదంతో శాంతి లేదు, సుఖం లేదు. అతను తన కాలపు కుబేరుడే అయినా తన సంపదను ఎలా పెంచాలి, ఎలా కాపాడుకోవాలి అన్న చింతలోనే ప్రతినిత్యం మునిగి తేలుతూ ఉంటాడు. అంటే ఏ మనిషి అయినాసరే ఎలాంటి శ్రమకు లోనవకుండా సుఖశాంతుల సౌభాగ్యానికి నోచుకోలేడు. ఎందుకంటే అసలు మనిషి పుట్టుకే కష్టంలో జరిగింది.

6. ఇలాంటి పరిస్థితుల్లో చిక్కుకున్న మనిషి, ప్రపంచంలో తాను ఏది తలిస్తే అదే చెయ్యగలనన్న గర్వంతో తనను పట్టుకునే, అడిగే, తాను తలపంచపలసి వచ్చే ఉన్నత అధికార శక్తి ఏదీ లేదని విర్రవీగుతున్నాడా? వాస్తవంగా వరలోకానికి పూర్వమే, ఈ లోకంలోనే అతను అనునిత్యం గమనిస్తూనే ఉన్నాడు – తన అదృష్టంపైన మరో శక్తి ఏదో అధికారం చెలాయిస్తోందని, దాని నిర్ణయాల ముందు తన ఉపాయాలన్నీ నిష్ప్రయోజనమయి పోతాయని. భూకంపం ఇచ్చే ఒక కుదుపు, గాలి తెచ్చే ఒక పెనుతుఫాను, నదులూ సముద్రాలలో వచ్చే ఒక వరద, ఒక ఉప్పెన – ఇవే చాలు దైవిక శక్తుల సమక్షంలో తాను ఏపాటి బలోపేతుడో తెలుసుకోవడానికి. అకస్మాత్తుగా జరిగే ఒక దుర్ఘటన దేహ దారుఢ్యంగల మనిషిని వికలాంగునిగా, అశక్తునిగా చేసి వేస్తుంది. అదృష్టం ఒక మలుపు తిరిగిందంటే గొప్ప గొప్ప అధికార సంపన్నుల్ని ఆకాశాన్నుండి పాతాళానికి కుదించి

أَيَحْسَبُ أَن لَّمْ يَرَهُ أَحَدٌ ۝٧ أَلَمْ نَجْعَل لَّهُ عَيْنَيْنِ ۝٨ وَلِسَانًا وَشَفَتَيْنِ ۝٩ وَهَدَيْنَاهُ النَّجْدَيْنِ ۝١٠

తనను ఎవరూ చూడటం లేదని అతను అనుకుంటున్నాడా?[8] మేము అతనికి రెండు కళ్ళు, ఒక నోరు, రెండు పెదాలూ ఇవ్వలేదా?[9] స్పష్టమయిన మార్గాలు రెండూ అతనికి చూపెట్టలేదా?[10]

వేస్తుంది. ప్రగతి వికాసాల ఉన్నత శిఖరాలనందుకున్న జాతుల అదృష్టం తలక్రిందులయితే, ప్రపంచంలో తలెత్తి చూడ సాహసించని వారి మధ్యనే నీచంగా హేయంగా పతనమయిపోతాయి. ఇలాంటి ఈ మనిషి మస్తిష్కంలో తనను ఎవరూ అదుపు చెయ్యలేరన్న దురూహ ఎక్కడి నుంచి చొరబడింది?

7. ఇక్కడ أَنفَقْتُ مَالًا لُّبَدًا 'నేను రాసులకొద్దీ ధనాన్ని వెచ్చించాను' అని అనలేదు. أَهْلَكْتُ مَالًا لُّبَدًا 'నేను రాసుల కొద్దీ ధనాన్ని ధారబోశాను' అంటే ధనాన్ని నాశనం చేశాను, ధనాన్ని హరింపజేశాను అని అనడం జరిగింది. ఈ పదాలు పలికేవానికి తన సంపద పట్ల ఉన్న గర్వాన్ని చాటిచెబుతున్నాయి. రాసుల కొద్దీ అతను ధనం వెచ్చించినా అతని యావదాస్తిలో అది ఎంతో అల్పమయింది, అది హరించిపోయినా, ఇతరులకు ధారపోసినా తనకు చింతలేదు. అయితే ఈ ధనం ధారపోసింది ఏ పద్ధులో? ఏదయినా వాస్తవ సత్కార్యం కొరకు కాదు. తరువాతి పదనాలలో వ్యక్తమయినట్లు అది తన సిరిసంపదల ప్రదర్శనకు, తన గర్వం, గొప్పదనాల వ్యక్తీకరణకు చేసిన ఖర్చు. భట్రాజు కవులకు పెద్ద ఎత్తున బహుమానాలివ్వడం; పెళ్ళి పేరంటాల్లో, దినాలు తద్దినాల్లో వందలాది, వేలాది మందికి భోజనాలు పెట్టించడం; జూదంలో కుప్పలు కుప్పలుగా డబ్బు ఓడిపోవడం; జూదంలో గెలిస్తే అనేక ఒంటెలు కోసి మిత్రబృందానికి పెద్ద భోజనాలు, విందులు చెయ్యడం; నంతల్లో ఉత్సవాల్లో పెద్ద మందీ మార్బలంతో పాల్గొనడం; ఇతర సర్దారులతో కలసి తీవీ దర్పాలను ప్రదర్శించడం; సంతోష కార్యాల్లో లెక్కలేనన్ని వంటకాలు చేయించి సామాన్య ప్రకటన ద్వారా సర్వసాధారణ సంతర్పణ ఏర్పరచడం; లేదా తమ గుడారాల వద్ద సంతర్పణ ప్రారంభించి నుదూరాల వరకు తమ ప్రతిష్ఠ పెరిగి ఫలానా శ్రీమంతుని భోజనశాలకు పరిధుల్లేవని జనులు చెప్పుకొనేలా ప్రవర్తించడం. ఇలాంటి ప్రదర్శనా ప్రధానంగా జరిగే ఖర్చులనే అజ్ఞాన కాలంలో దాతృత్వానికీ, విశాల హృదయానికీ ప్రతీకలుగా, పెద్దరికానికి గురుతులుగా భావించేవారు. వీటివల్లనే శ్రీమంతుల పొగడ్తల ధంకా మోగేది. వీటివల్లనే వారి స్తుతిలో కవులు ప్రశంసా కవితలు పాడేవారు, ఆ ఖర్చుల్ని వారు స్వయంగానూ ఇతరుల ముందు సగర్వంగా చాటుకునేవారు.

8. ఈ గర్వపడే వాడికి తెలియదా? పైన దేవుడొకడున్నాడని, తానీ సంపదనంతా ఏ మార్గాల ద్వారా ఆర్జించాడో, ఏ కార్యాలకు వెచ్చిస్తున్నాడో, ఏ సంకల్పంతో, ఏ ఆశయాల కోసం, ఏ లక్ష్య సాధన కొరకు తానీ పనులన్నీ చేస్తున్నాడో ఆయన గమనిస్తున్నాడనీ అతను ఎరుగడా? తన ఈ దుబారా ఖర్చుకు, ఈ మహత్వాకాంక్షకు, గర్వానికీ దైవసన్నిధిలో విలువ లభిస్తుందని భావిస్తున్నాడా? ఈ ప్రపంచం తన కార్యకలాపాలకు మోసపోయినట్లు దైవం కూడా మోసపోతాడని అనుకుంటున్నాడా?

9. అంటే మేము అతనికి విజ్ఞానం, వివేకాల మార్గాలు చూపలేదా? రెండు కళ్ళు అంటే అవి ఆవు కళ్ళో గేదె కళ్లో కావు, మానవ నేత్రాలు. మనిషి తన కళ్ళు తెరచి చూస్తే యదార్థాన్ని తెలిపే, ఉచితానుచితాల తేడా ఎరుకపరిచే చిహ్నాలు ఎల్లెడలా కానవస్తాయి. పెదవులూ నోరూ అంటే కేవలం మాట్లాడే పరికరాలు కావు. వలికే అత్మ అది ఈ పరికరాల వెనక ఉంటూ ఆలోచించే, అర్థం చేసుకునే పని నెరవేరుస్తుంది. వీటినుపయోగించి భావ వ్యక్తీకరణను సాధిస్తుంది.

10. అంటే మేము కేవలం బుద్ధీ వివేకాల శక్తులనిచ్చి తన మార్గమేదో తానే వెదుక్కోవాలని అతన్ని వదిలివెయ్యలేదు. అతనికి మార్గం కూడా జూపాము. అతని ముందు మంచీచెడులు, శిష్ట దుష్ట వ్యవహారాల ఉభయ మార్గాలూ ప్రస్ఫుటంగా ముందుంచాము. తద్వారా అతను బాగా ఆలోచించుకుని వీటిలో ఏది నచ్చితే దాన్ని బాధ్యతతో స్వీకరించే స్వేచ్ఛనిచ్చాము. ఇదే మాటను 'అద్ దహ్ర్' సూరాలోనూ ప్రస్తావించడం జరిగింది. "మేము మానవుణ్ణి ఒక మిశ్రమ బిందువుతో పుట్టించాము– అతన్ని పరీక్షించాలని. దీనిగ్గాను మేము అతనిని వినగలిగే, చూడగలిగే వానిగా చేశాము. మేము అతనికి దారి చూపాము. కృతజ్ఞత

فَلَا اقْتَحَمَ الْعَقَبَةَ ﴿١١﴾ وَمَا أَدْرَاكَ مَا الْعَقَبَةُ ﴿١٢﴾ فَكُّ رَقَبَةٍ ﴿١٣﴾ أَوْ إِطْعَامٌ
فِي يَوْمٍ ذِي مَسْغَبَةٍ ﴿١٤﴾ يَتِيمًا ذَا مَقْرَبَةٍ ﴿١٥﴾ أَوْ مِسْكِينًا ذَا مَتْرَبَةٍ ﴿١٦﴾
ثُمَّ كَانَ مِنَ الَّذِينَ آمَنُوا وَتَوَاصَوْا بِالصَّبْرِ وَتَوَاصَوْا بِالْمَرْحَمَةِ ﴿١٧﴾

కాని అతను దుర్గమ పర్వత శిఖరాన ఎక్కే సాహసం చెయ్యలేదు.[11] నీకేం తెలుసు ఆ దుర్గమ పర్వత శిఖరం ఏమిటో? ఒకని మెడను బానిసత్వం నుండి విముక్తిని కలిగించడం. ఒక దగ్గరి అనాథకో లేదా నేలవాసి అయిన నిరుపేదకో పస్తులున్న రోజున అన్నం పెట్టడం.[12] దీనితోపాటు అతను, విశ్వసించిన వారిలోను,[13] పరస్పరం సహనాన్నీ, (దేవుని సృష్టికి) కరుణనూ బోధించుకునేవారిలోనూ చేరి ఉండాలి.[14]

చూపడమయినా కృతఘ్నుడవడమయినా ఇక అతని ఇష్టం" (అద్ దహ్ర్ : 2,3). వివరాలకు చూడండి ఖుర్‌ఆన్ అవగాహనం, సం.9, అద్ దహ్ర్, పాదసూచికలు 3-5.

11. మూలంలో వచ్చిన పదాలలోని **'ఇక్‌తిహామ్'** అనే ధాతువుకు అర్థం, తనను తాను కఠిన శ్రమకు గురి చేసుకోవడం అని. **'అకబ'** అంటే కొండల్లో పైకెక్కడానికి ఏర్పడిన కష్టసాధ్యమయిన మార్గం అన్నమాట. కాగా ఆయత్ భావమేమిటంటే, మేము అతనికి చూపిన రెండు మార్గాల్లో ఒకటి ఎత్తులకు గొనిపోతుంది కాని కష్టాలతో కూడుకున్నది, నడవ వీలుకానిది. ఆ దారిలో మనిషి తన మనస్సుతోను, దాని కాంక్షలతోను, షైతాన్ చూపే ప్రోత్సాహకాలతోనూ పోరాడి ముందుకు సాగవలసి ఉంటుంది. రెండవది సులువయిన దారి. అది లోతయిన పల్లాలకు గొనిపోతుంది. కాని ఆ పతనానికి చేరడానికి మనిషి ఎటువంటి కష్టమూ పడవలసి ఉండదు. కేవలం తన మనోకాంక్షలకు వేసిన పగ్గాలను వదులు చేస్తే సరిపోతుంది. మనిషి స్వయంగానే లోతుల్లోకి దిగజారిపోతూ ఉంటాడు. మేము ఈ రెండు మార్గాలూ చూపగా మనిషి పతనం వైపునకు పొయ్యే మార్గాన్ని అవలంబించాడు. ఎత్తులకు తీసుకుపోయే కష్టసాధ్యమయిన దారిని వదలివేశాడు.

12. పైన అతని దుబారా ఖర్చుల ప్రస్తావన వచ్చింది. అతను తన గొప్పదనాన్ని చాటుకోవడానికి, ప్రజల ముందు తన గర్వాన్ని ప్రదర్శించడానికి ఆ ఖర్చులు చేస్తాడు. అందువల్ల ఇక్కడ దానికి భిన్నంగా ఏ ఖర్చువల్ల, ధనాన్ని ఏ విధంగా వెచ్చించడం వల్ల మనిషి నైతిక పతనాలలో పడిపోకుండా ఔన్నత్యాలను అధిరోహించగలుగుతాడో తెలుపడం జరుగుతోంది. కాని ఈ విధానంలో మనస్సుకు ప్రియమయిన రుచులు లేవు; దానికి బదులు మనిషి తన కాంక్షలపై అదుపు సాధించి త్యాగభావంతో, విశాల హృదయంతో వ్యవహరించవలసి ఉంటుంది. అలాంటి ఖర్చులు ఇవి: బానిసకు దాస్య విముక్తి కలిగించడం; నిరాధార జీవితం గడిపే వ్యక్తి అప్పుల ఊబిలో చిక్కుకుపోతే అతన్ని విడుదల చేయించడం; ఆకలిగొన్న దగ్గరి (బంధువుకు లేదా పొరుగున ఉండే) అనాథకు లేదా బీదరికం, దారిద్ర్యం వల్ల బాగా చితికిపోయిన అగత్యపరునికి భోజనం (ఉపాధి) ఏర్పాటు చెయ్యడం; ఇలాంటి వారికి సహాయపడితే మనిషికి పేరు ప్రతిష్ఠలు ప్రాప్తం కావు. ఇలాంటి వారికి ఎన్ని భోజనాలు పెట్టినా మనిషి దాతృగుణం, సిరిసంపదల ప్రచారం జరగదు. అవి కావాలంటే ఉన్న వారి కొరకు వైభవోపేతమయిన విందులు ఏర్పాటు చెయ్యాలి. కాని నైతిక ఔన్నత్యాల వైపునకు గొనిపోయే దారి మటుకు దుర్గమమయిన కొండలలో నుంచే పోతుంది.

ఈ ఆయత్‌లలో ప్రస్తావించిన సత్కార్యాల మహత్తును దైవప్రవక్త తన ప్రవచనాల్లో పేర్కొన్నారు. ఉదాహరణకు మెడను విడిపించడం, రుణ విముక్తి కలిగించడం విషయంలో ప్రవక్త మహనీయులు (స) అనేక హదీసుల్లో బోధించారు. హజ్రత్ అబూ హురైరా (ర) ఉల్లేఖించిన ఒక హదీసు ప్రకారం, ప్రవక్త మహనీయులు (స) ఇలా సెలవిచ్చారు, "ఒక బానిసను విడుదల చేయించిన వ్యక్తి అంగాంగాలను, అల్లాహ్, ఆ బానిసకు చెందిన ఒక్కొక్క అంగానికి బదులుగా నరకాగ్ని నుండి కాపాడుతాడు- చెయ్యికి బదులు చెయ్యి, కాళ్ళకు బదులు కాళ్ళు, మర్మాయ

వానికి బదులు మర్మావయవం." (ముస్నద్ అహ్మద్, బుఖారి, ముస్లిమ్, తిర్మిజి, నసాయి) హజ్రత్ అలి బిన్ హుసైన్ (ఇమామ్ జైనుల్ ఆబిదీన్) ఈ హదీసును ఉల్లేఖించిన నఅద్ బిన్ మర్జానిని, 'ఈ హదీసును అబూ హురైరా నోట నీవు స్వయంగా విన్నావా' అని అడిగారు. దానికి ఆయన అవునన్నాడు. దాని మీదట ఇమామ్ జైనుల్ ఆబిదీన్ తన బానిసల్లో విలువయిన బానిసను రప్పించి అప్పటికప్పుడే విడుదల చేశారు. 'ముస్లిం' ఉల్లేఖనం ప్రకారం ఆ బానిస కొరకు వదివేల దిరహములు చెల్లించడానికి జనం సిద్ధంగా ఉన్నారు. ఇమామ్ అబూ హనీఫా, ఇమామ్ షఅబి, బానిసను విడుదల చేయించడం నదకా (దానధర్మాల) కన్నా గొప్ప నత్కార్యమని, అందుకే అల్లాహ్ దాన్ని నదకా ప్రస్తావనకు ముందు ప్రస్తావించాడని ఈ ఆయత్ కారణంగానే అభిప్రాయపడ్డారు.

నిరుపేదలకు సహాయపడటంలోగల మహత్తును గురించి కూడా ప్రవక్త మహనీయులు (స) అనేక హదీసుల్లో ఉపదేశించారు. వాటిలో ఒకటి, హజ్రత్ అబూ హురైరా (ర) ఉల్లేఖించిన ఈ హదీసులో దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: 'వితంతువు, నిరుపేదల సహాయార్థం కృషి సలిపేవాడు దైవ మార్గంలో సంఘర్షణ జరిపేవానితో సమానం.' (హజ్రత్ అబూ హురైరా ఇంకా ఇలా అన్నారు) "నాకు గుర్తున్నంత వరకు ప్రవక్త మహనీయులు ఎడతెరిపి లేకుండా నమాజ్ చేసేవానితో సమానం" అనీ, 'ఎన్నడూ విడవకుండా రోజా (ఉపవాసవ్రతాన్ని) పాటించేవానితో సమానం' అని కూడా అన్నారు." (బుఖారి, ముస్లిమ్)

అనాథల విషయంలోనయితే దైవ సందేశహరులు బోధించిన అసంఖ్యాక ప్రవచనాలున్నాయి. హజ్రత్ సహ్ల్ బిన్ సఅద్ (ర) ఉల్లేఖనం ప్రకారం, 'దైవ సందేశహరులు, "నేనూ, తన బంధువయినా కాకపోయినా ఒక అనాథను పెంచి పోషించే వాడున్నూ స్వర్గంలో ఇలా ఉంటాము" అని అంటూ తన సాక్ష్యపు వేలును మధ్య వ్రేలుసూ ఎత్తి చూపారు. అప్పుడు రెండు వ్రేళ్లూ కొంత ఎడంగా ఉన్నాయి' (బుఖారి). హజ్రత్ అబూ హురైరా ప్రవక్త మహనీయులు (స) చేసిన ఈ ప్రబోధాన్ని ఉల్లేఖించారు: "ముస్లిముల ఇండ్లల్లో అత్యుత్తమమయిన ఇల్లు, ఏదయినా ఉందంటే అది ఒక అనాథ పట్ల సద్వర్తన జరుగుతున్న ఇల్లు. అలాగే దుష్ట గృహం ఏదయినా ఉంటే అది, అనాథ పట్ల దుర్వర్తన జరుగుతున్న గృహం" (ఇబ్ను మాజ, బుఖారి, అల్ అదబుల్ ముఫ్రద్). దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారని హజ్రత్ అబూ ఉమామ (ర) ఉల్లేఖించారు : "ఒక అనాథ బాలుని తల నిమిరిన వారికి, అదీ కేవలం దైవప్రసన్నత కొరకు (మరే స్వార్థమూ లేకుండా) నిమిరిన వారికి, వారు స్పర్శించిన ప్రతి తల వెంట్రుకకు బదులుగా ఒక నత్కార్యం వారి ఆచరణా పత్రంలో వ్రాయడం జరుగుతుంది. ఒక అనాథ బాలుని లేదా బాలికను చేరదీసి వారి పట్ల మంచిగా వ్యవహరించిన వారు నాతోపాటు స్వర్గంలో ఇలా ఉంటారు, అంటూ దైవప్రవక్త తన రెండు వ్రేళ్ళను, కలిపి చూపారు" (ముస్నద్ అహ్మద్, తిర్మిజి). ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త శ్రేష్ఠులు ఒకసారి ఇలా సెలవిచ్చారు: 'ఒక అనాథకు తన అన్న పానీయాలు పంచి ఇచ్చిన వారి కొరకు అల్లాహ్ నిశ్చయంగా స్వర్గాన్ని కేటాయించి పెట్టాడు – అతడు ఏదయినా క్షమార్హం కాని తప్పు చేసి ఉంటే తప్ప' (షరహుస్సున్న). హజ్రత్ అబూ హురైరా ఉల్లేఖనం ప్రకారం ఒక వ్యక్తి ప్రవక్త మహనీయుని సన్నిధికి వచ్చి తన హృదయ కాఠిన్యం గురించి నివేదించుకున్నాడు. దానికి ఆయన(స) "అనాథల తలనిమురు, నిరుపేదకు అన్నం పెట్టు" అని చికిత్స తెలిపారు. (ముస్నద్ అహ్మద్)

13. అంటే ఈ గుణాలతోపాటు మనిషి విశ్వాసి అవడం అవసరం. ఎందుకంటే విశ్వాసంలేని ఏ ఆచరణ కూడా సదాచరణ కాజాలదు, దాన్ని అల్లాహ్ సన్నిధిలో స్వీకరించడమూ జరగదు. దివ్యఖుర్ఆన్‌లో చాలా చోట్ల, విశ్వాసంతోపాటు చేసిన సదాచరణే విలువయినది, మోక్షానికి మార్గం కాతగినది అనే విషయాన్ని విశదపరచడం జరిగింది. ఉదాహరణకు నిసా సూరాలో: 'సదాచరణ చేసినవారు, పురుషులయినా స్త్రీలయినా విశ్వాసులయితే, స్వర్గంలో ప్రవేశిస్తారు' (ఆయత్ 124). నహ్ల్ సూరాలో: "సదాచరణ చేసినవారు, పురుషులయినా స్త్రీలయినా, విశ్వాసులయితే మేము వారికి పరిశుద్ధ జీవితం (గడిపే అవకాశాన్ని) ప్రసాదిస్తాము. ఇలాంటి వారికి వారి ఉత్తమ సదాచరణకు సముచితమయిన ప్రతిఫలాన్ని అనుగ్రహిస్తాము" (ఆయత్ 97). మూ'మిన్ సూరాలో: "సదాచరణ చేసిన వ్యక్తి పురుషుడయినా, స్త్రీఅయినా, ఇటువంటి వారు విశ్వాసులే అయితే స్వర్గంలో ప్రవేశిస్తారు. అక్కడ వారికి అపరిమిత ఉపాధిని ప్రసాదిస్తాము" (ఆయత్ 40). దివ్యఖుర్ఆన్‌ని అధ్యయనం చేసేవారు ఒక విషయాన్ని గమనించగలరు. ఈ గ్రంథంలో

أُولَٰئِكَ أَصْحَابُ الْمَيْمَنَةِ ۝ وَالَّذِينَ كَفَرُوا بِآيَاتِنَا هُمْ أَصْحَابُ الْمَشْأَمَةِ ۝ عَلَيْهِمْ نَارٌ مُؤْصَدَةٌ ۝ ع

ఇలాంటి వారే కుడి ప్రక్కన ఉండేవారు. మా వచనాలను నమ్మ నిరాకరించినవారు ఎడమ ప్రక్కన ఉండేవారు.[15] వారి మీద అగ్ని ఆవరించి ఉంటుంది.[16] (ع١)

సదాచరణకు ప్రతిఫలాన్ని, దాని శుభపరిణామాన్నీ ప్రస్తావించిన ప్రతి చోటా దానితోపాటు 'విశ్వాసం' కూడా ఉండాలన్న షరతు తప్పనిసరిగా కానవస్తుంది. విశ్వాస రహితమయిన సదాచరణను దైవం దృష్టిలో స్వీకారయోగ్యమయినదిగా ఎక్కడా పేర్కొనడం జరగలేదు. దానికి ఏదయినా ప్రతిఫలం లభించగలదన్న ఆశ గొలపడం కూడా జరగలేదు.

ఇక్కడ మరో ముఖ్యాంశాన్ని విస్మరించరాదు. ఈ ఆయత్‌లో 'తరువాత అతను విశ్వసించాడు' అని అనలేదు. 'తరువాత అతను విశ్వసించిన వారిలో చేరి ఉండాలి' అని ఉంది. భావమేమిటంటే కేవలం ఒక వ్యక్తిగా తన స్థానాన తాను విశ్వసించడం మటుకే అభిలషణీయం కాదు. విశ్వసించే ప్రతి వ్యక్తి విశ్వసించిన ఇతరులందరితో కలిసిపోవాలి. అప్పుడు విశ్వసించినవారి సంఘం ఒకటి ఏర్పడుతుంది. విశ్వసించిన ఒక సమాజం ఏర్పడుతుంది. విశ్వాసం కోరే సత్కార్యాల సుస్థాపన అయినా, దౌష్ట్యాల నిర్మూలన అయినా సామూహికంగా సులభ సాధ్యమవుతుంది.

14. ఇవి విశ్వసించిన సమాజంలోని రెండు ప్రత్యేకతలు. వీటిని రెండు క్లుప్తమయిన వాక్యాల్లో పేర్కొనడం జరిగింది. మొదటిది, ఈ సమాజంలోని వారు పరస్పరం సహనాన్ని ఉపదేశించుకోవాలి. రెండవది వారు ఒకరికొకరు కరుణను ప్రబోధించుకోవాలి.

సబ్ర్ లేదా సహనం అన్న పదాన్ని – మేము పలుమార్లు విశదీకరించినట్లు – దివ్యఖుర్‌ఆన్‌లో విస్తృత భావంలో ప్రయోగించడం జరిగింది. దాని దృష్ట్యా విశ్వాసి జీవితం యావత్తు సహిష్ణుతా జీవనం. విశ్వాసమార్గాన కాలిడగానే మనిషి సహనానికి పరీక్ష మొదలవుతుంది. దైవం విధిగా నిర్ణయించిన ఆరాధనల నిర్వహణలో సహనం అవసరం. దైవాదేశాల అనుసరణ, ఆజ్ఞాపాలనలో సహనం అవసరం. దైవం నిషేధించిన వస్తువులకు దూరంగా మెలగటం సహనం లేనిదే సాధ్యం కాదు. దుర్గుణాలను వదలి పరిశుద్ధ గుణగణాలను అలవరచుకోవడానికీ సహనం అవసరమవుతుంది. అడుగడుగునా ఎదురయ్యే పాప ప్రేరకాలను ఎదుర్కోవడం సహనం వల్లనే సాధ్యమవుతుంది. జీవితంలో అనేక సందర్భాలలో దైవాదేశాలను అనుసరిస్తే నష్టాలకు, కష్టాలకు, విపత్తులకు, ఉపేక్షకు లోనవవలసి వస్తుంది; దానికి భిన్నంగా అవిధేయతా మార్గాన్ని అనుసరిస్తే లాభాలు, రుచులు ప్రాప్తమయ్యే సూచనలు కానవస్తాయి. సహన స్థయిర్యాలు లేకపోతే ఈ సందర్భాలన్నింటినీ మనిషి సురక్షితంగా దాటలేడు. అంతేకాదు, విశ్వాస మార్గాన్ని అవలంబించగానే మనిషి తన మనస్సు, దాని కాంక్షలు మొదలుకుని తన భార్యాపిల్లలు, కుటుంబం, సమాజం, దేశం, జాతి, అసంఖ్యాకమయిన జిన్నూ మానవ షైతానుల అవరోధాలను ఎదుర్కోవలసి ఉంటుంది. చివరికి దైవ మార్గాన హిజ్రత్ (వలస వెళ్ళడం) జిహాద్ (నిరంతర కృషి) చెయ్యవలసిన ఘట్టాలూ ఎదురవుతాయి. ఈ పరిస్థితులన్నింటిలో సహిష్ణుతా గుణమే మనిషిని స్థయిర్యంగా నిలుపుతుంది. ఒక్కొక్క విశ్వాసి ఒంటరిగా ఈ తీవ్ర పరీక్షకు లోనయినప్పుడు పరాజయం పాలయ్యే ప్రమాదాన్ని నిత్యం ఎదుర్కొంటూ ఉంటాడు. నెగ్గుకు పోవడం కష్టసాధ్యమయిపోతుంది. దీనికి భిన్నంగా విశ్వసించిన వారి సమాజం ఒకటి నెలకొని దాని ప్రతి సభ్యుడూ సహన శీలుడయి, సభ్యులందరూ ఈ సర్వతోముఖ సహన పరీక్షలో ఒకరినొకరు అదుకుంటూ ఉన్నట్లయితే విజయాలు ఆ సమాజానికి కాలూత్తుతాయి. చెదుకు ఎదురుగా ఒక అభేద్యమయిన శక్తి ఉనికిలోకి వస్తుంది. మానవ సమాజాన్ని సన్మార్గాన నడవడానికి ఒక శక్తిమంతమయిన సేన సిద్ధమవుతుంది.

పోతే, విశ్వ సుజన సమాజానికి ప్రత్యేక ఘనత కరుణ. అది ఒక పాషాణ హృదయం గల, దౌర్జన్యపరమయిన నిర్దయ సమాజం కాదు. అది మానవాళి అంతటికీ కరుణామయమయిన, వాత్సల్య పూరితమయిన, పరస్పర సహానుభూతి, సౌహార్ద్రత నిండిన సమాజం. వ్యక్తిగతంగా ప్రతి విశ్వాసీ దేవుని కారుణ్యానికి ప్రతిరూపం. సాముదాయికంగా కూడా విశ్వాసుల వర్గం దైవ ప్రవక్తకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఆయన గురించి దివ్య

ఖుర్‌ఆన్‌లో وَمَا أَرْسَلْنَاكَ إِلَّا رَحْمَةً لِّلْعَالَمِينَ 'మిమ్మల్ని సకల లోకాలకు మూర్తీభవించిన కారుణ్యంగా మేము పంపాము' (అల్ అన్బియా: 107) అని సెలవియ్యడం జరిగింది. ప్రవక్త మహనీయులు (స) తన అనుచర సమాజంలో ఇతోధికంగా పెంపొందించే ప్రయత్నం చేసిన ఉన్నత నైతిక గుణం ఈ కరుణా గుణమే. ఉదాహరణకు ఆయన వలికిన క్రింది ప్రవచనాలను గమనిస్తే ఆయన దృష్టిలో కరుణా గుణానికి ఉన్న ప్రాముఖ్యం ఏమిటో బోధపడుతుంది. హజ్రత్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ (ర) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త మహనీయులు (స) ఇలా సెలవిచ్చారు:

"మానవులపై కరుణ చూపని వానిని అల్లాహ్ కరుణించడు." (బుఖారి, ముస్లిమ్)

హజ్రత్ అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ ఆస్ (ర) ఒక ఉల్లేఖనంలో దైవప్రవక్త ఇలా సెలవిచ్చారని చెప్పారు:

"కరుణ చూపేవారిని, కరుణామయుడు కరుణిస్తాడు. నేలపై ఉండే వారిని కనికరించండి నింగినుండేవాడు మిమ్ము కనికరిస్తాడు" (అబూదావూద్, తిర్మిజి). ప్రవక్త మహనీయులు (స) ఇలా సెలవిచ్చారని అబూ సయీద్ ఖుద్రి (ర) ఉల్లేఖించారు: "కరుణించని వారిని కరుణించడం జరగదు" (బుఖారి, అల్ అదబుల్ ముఫ్రద్). ఇబ్ను అబ్బాస్(ర) ప్రకారం, దైవసందేశ హరులు ఇలా సెలవిచ్చారు: "మనలోని చిన్న వారిని కనికరించని వాడు, పెద్దవారిని గౌరవించనివాడు మనకు చెందినవాడు కాదు" (తిర్మిజి). ప్రవక్త మహనీయుని ఈ ప్రవచనాన్ని హజ్రత్ అబ్దుల్లా బిన్ అమ్ర్ (ర) ఆధారంతో అబూ దావూద్ ఈ విధంగా ఉల్లేఖించారు: 'మనలోని చిన్నవారిని కనికరించనివాడు, పెద్దల హక్కును గుర్తించనివాడు మనలోనివాడు కాదు' (అబూదావూద్). హజ్రత్ అబూ హురైరా (ర) ఇలా ఉల్లేఖించారు: సత్యవంతులూ, సత్యత ధృవీకృతులూ అయిన అబుల్ కాసిం (ప్రవక్త మహనీయులు) (స) ఇలా ఉపదేశించగా నేను విన్నాను: "దౌర్భాగ్యుని హృదయం నుండే కరుణను హరించి వెయ్యడం జరుగుతుంది" (ముస్నద్ అహ్మద్, తిర్మిజి).

హజ్రత్ అయాజ్ బిన్ హమ్మాద్ ఉల్లేఖనం ప్రకారం మూడు రకాల మనుషులు స్వర్గవాసులని ప్రవక్త మహనీయులు (స) అన్నారు. అందులో ఒకరు, "ప్రతి బంధువు పట్ల, ప్రతి ముస్లిమ్ వ్యక్తి పట్ల కరుణకలవాడు, దయార్ద్ర హృదయం కలవాడు" (ముస్లిమ్). హజ్రత్ నోమాన్ బిన్ బషీర్ ఉల్లేఖనం ప్రకారం దైవ సందేశహరులు (స) ఇలా ప్రబోధించారు: "ప్రేమ, దయ, సానుభూతి విషయంలో విశ్వాసులందరూ ఒకే శరీరంలా వ్యవహరిస్తున్నట్లు నీవు కనుగొంటావు. ఒక్క అవయవానికి ఏదయినా బాధ కలిగితే దాని కారణంగా శరీరం మొత్తం నిద్రలేమికి, జ్వరానికీ గురవుతుంది" (బుఖారి, ముస్లిమ్).

హజ్రత్ అబూ మూసా అష్‌అరి (ర) ప్రకారం, ప్రవక్తశ్రీ (స) ఇలా సెలవిచ్చారు : విశ్వాసి మరో విశ్వాసికి గోడలాంటి వాడు. అందులో ప్రతి (భాగం) ఇటుక మరో ఇటుకను పటిష్ఠం చేస్తుంది." (బుఖారీ, ముస్లిమ్)

హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర) ప్రవక్త మహనీయులు ఇలా సెలవిచ్చినట్లు ఉల్లేఖించారు: 'ముస్లిమ్ మరో ముస్లిమ్‌కు సోదరుడిలాంటివాడు. అతనిపై దౌర్జన్యమూ జరపడు, అతనికి సహాయపడటమూ మానుకోడు. తన సోదరుని ఒక అవసరాన్ని తీర్చడంలో నిమగ్నుడయినవాని అవసరాన్ని తీర్చడంలో అల్లాహ్ నిమగ్నుడవుతాడు. ఒక ముస్లిమ్ సోదరునికి ఏదయినా విపత్తునుండి విముక్తిని కలిగించినవాడ్ని అల్లాహ్, ప్రళయ దినాన సంభవించే విపత్తుల్లో ఒక దాన్నుండి తప్పిస్తాడు. అలాగే ఒక ముస్లిమ్‌లోగల లోపాన్ని కప్పివుచ్చేవాని లోపాలను అల్లాహ్ ప్రళయదినాన కప్పిపుచ్చుతాడు' (బుఖారి, ముస్లిమ్).

దివ్యఖుర్‌ఆన్‌లోని ఈ ఆయత్‌లో విశ్వసించిన తరువాత విశ్వసించిన వారిలో చేరిపోవాలని సదాచార సంపన్నులకు ఇచ్చిన ఆదేశంలోని ఉద్దేశ్యం ఎలాంటి సమాజ నిర్మాణమో ఈ బోధనల వల్ల విశదమవుతుంది.

15. కుడి ఎడమల వివరణ **'వాకిఅ'** సూరా వ్యాఖ్యానంలో చూడండి (ఖుర్‌ఆన్ అవగాహనం సం. 8, వాకిఅ : పాదసూచికలు 5, 6)

16. అంటే, నరకాగ్ని వారిని అన్ని వైపుల నుండీ చుట్టుముట్టగా బయటపడే ఏ మార్గమూ కనిపించదు అని అర్థం.

ప్రవేశిక

91. అష్ షమ్స్

పేరు : తొలి పదం వష్ షమ్స్‌లోని "**అష్షమ్స్**"నే దీని పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం : ఎషయం, శైలినిబట్టి, ఈ సూరా కూడా మక్కా పుణ్యపురిలో, ప్రారంభకాలంలోనే అవతరించినట్లు అవగత మవుతోంది. కాని, దైవసందేశహరుల పట్ల వ్యతిరేకత బాగా ఉధృత మయినప్పుడు జరిగింది దీని అవతరణ.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : దీని ప్రధాన ఎషయం మంచి చెడుల వ్యత్యాసాన్ని బోధించడం. ఈ వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడానికి నిరాకరించి చెడు మార్గాన్ని అవలంబించేందుకే పట్టుపట్టే వారిని, కలిగే దుష్పరిణామాన్ని గురించి భయపెట్టడం.

చర్చనీయాంశం రీత్యా ఈ సూరాలో రెండు భాగాలున్నాయి. మొదటి భాగం సూరా ప్రారంభం నుండి 10వ ఆయత్ వరకు. రెండవ భాగమేమో 11వ ఆయత్‌తో మొదలయి సూరా చివరి వరకు సాగుతుంది. మొదటి భాగంలో మూడు అంశాలు బోధించబడ్డాయి. ఒకటి, సూర్యుడూ చంద్రుడు, పగలూ రేయీ, భూమీ ఆకాశం ఇవన్నీ ఒకదానికొకటి భిన్నంగా తమ ప్రభావం, పరిణామాల దృష్ట్యా పరస్పరం వ్యతిరేకమయినట్లే మంచీ చెడులు కూడా ఒకదానికొకటి భిన్నంగా, తమ ప్రభావం పరిణామాల దృష్ట్యా పరస్పరం వ్యతిరేకంగా ఉన్నాయి. ఈ రెండూ రూపం రీత్యానూ సమం కావు, ఫలితాల దృష్ట్యానూ సమం కావు. రెండవది, మానవ ప్రాణానికి శరీరం, జ్ఞానేంద్రియాలు, మనోమేధాశక్తులు ఇచ్చిన అల్లాహ్, ప్రపంచంలో వారిని పూర్తిగా అజ్ఞానావస్థలో వదల్లేదు. సహజమయిన అంతర్వాణి ద్వారా అతని అంతశ్చేతనలో మంచి చెడుల తేడా, సత్కార్య, దుష్కార్యాలలోని వ్యత్యాసం, శిష్ట, దుష్ట వ్యవహారాల స్పృహ పొందుపరిచాడు. మూడవది, అతనిలో దైవం పొందుపరచిన ఎచక్షణాజ్ఞానం, సంకల్ప బలం, నిర్ణయశక్తుల ఎనియోగంపైనా, తద్వారా అంతర్యంలోని మంచీ చెడు ప్రవృత్తుల్లో అతను దేన్ని అణచివేస్తాడో మరి దేన్ని పెంపొందిస్తాడో అన్న ఎషయంపైనా మానవుని భవిష్యత్తు ఆధారపడి ఉంది. అతను మంచి ప్రవృత్తుల్ని పెంచి చెడ్డవాటి నుండి తన ఆత్మను పరిశుద్ధంగా ఉంచుకుంటే భావిలో సఫలీకృతుడవుతాడు. దీనికి భిన్నంగా అంతరాత్మలోని మంచిని అణచివేసి చెడుగును పెంపొందిస్తే నిష్ఫలుడవుతాడు.

రెండవ భాగంలో సమూద్ జాతి చరిత్రను దృష్టాంతంగా పేర్కొని దైవదౌత్య ప్రాముఖ్యాన్ని బోధించడం జరిగింది. మనిషి ప్రకృతిలో దైవం పొందుపరచిన మంచి చెడుల అంతశ్చేతనా జ్ఞానం ఒక్కటే అతను సన్మార్గాన నడవడానికి సరిపోదు. అందువల్ల దైవసందేశహరుల్ని ప్రపంచంలో ప్రభవింపజెయ్యడం జరిగింది. పైగా ఆ అంతర్వాణిని పూర్తిగా అవగతం చేసుకోలేక, మంచీ చెడుల తప్పుడు తత్వాలు, ప్రమాణాలూ ఏర్పరచుకుంటాడు మనిషి. ఫలితంగా మార్గభ్రమసుడవుతాడు. అందువల్ల ఆ సహజమయిన అంతర్వాణికి సహాయంగా ఎశదమయిన, ప్రస్ఫుటమయిన 'వహీ'ని దైవం దైవసందేశహరులకు ప్రసాదించాడు. తద్వారా జనులకు మంచీ చెడులను ఎపులీకరించి మరీ బోధించాలని దైవం తన సందేశహరులను నిర్దేశించాడు. అటువంటి దైవ సందేశహరులు హజ్రత్ సాలిహ్ (అ)ని సమూద్ జాతి వద్దకు పంపాడు. కాని ఆ జాతి తన దుష్టకాంక్షలలో మునిగి తేలుతూ తలబిరుసుతనంతో ఆయన్ని తిరస్కరించింది. ఆ జాతి కోరిన ఎధంగానే ఆయన తన అద్భుత క్రియ ద్వారా ఒక ఆడ ఒంటెను అందజేశారు. కాని ఆయన హెచ్చరికను సయితం తోసిపుచ్చి ఆ జాతిలోని దుండగీడు ఒకతను ఆ జాతి యావత్తు కోరికపై దాన్ని చంపివేశాడు. చివరికి పర్యవసానంగా ఆ జాతి అంతా సర్వ నాశనం అయింది. సమూద్ జాతికి సంబంధించిన ఈ గాథలో సూరా మొత్తాన ఎక్కడా కురైష్ ప్రజల్ని సంబోధించి, 'మీరు సమూద్ ప్రజల్లా తమ ప్రవక్త మహనీయ ముహమ్మద్ (స)ని తిరస్కరిస్తే సమూద్ చవిచూసిన పరిణామాన్నే ఎదుర్కొంటారు' అని హెచ్చరించడం జరగలేదు. మహనీయ సాలిహ్ (అ)కు వ్యతిరేకంగా సమూద్ జాతిలోని దుష్టులు సృష్టించినటువంటి పరిస్థితులే ఆనాడు మక్కాలో నెలకొని ఉన్నాయి. అందువల్ల, సమూద్ జాతికి సంబంధించిన ఈ చారిత్రక దృష్టాంతం మక్కా వాసుల స్థితికి ఎలా సరిగ్గా అతికినట్టు సరిపోతుందో బోధపరచడానికి ఈ గాథను ఎనిపించడమే సరిపోయింది.

ايَاتُهَا ١٥ (٩١) سُوْرَةُ الشَّمْسِ مَكِّيَّةٌ (٢٦) رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَ الشَّمْسِ وَضُحٰىهَا ۝١ وَالْقَمَرِ اِذَا تَلٰىهَا ۝٢ وَالنَّهَارِ اِذَا جَلّٰىهَا ۝٣

وَالَّيْلِ اِذَا يَغْشٰىهَا ۝٤ وَالسَّمَآءِ وَمَا بَنٰىهَا ۝٥ وَالْاَرْضِ وَمَا طَحٰىهَا ۝٦

15 ఆయత్‌లు | 91. అష్ షమ్స్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 10 సూర్యుడూ, దాని ఎండ[1] మీద ఒట్టు. దాని వెనకాలే వచ్చేటప్పటి చంద్రుని మీద ఒట్టు. దాన్ని (సూర్యుని) ప్రస్ఫుటపరిచేటప్పటి పగటి మీద ఒట్టు. దాన్ని (సూర్యుని) కప్పివేసేటప్పటి[2] రాత్రి మీద ఒట్టు. ఆకాశం మీద, దాన్ని నెలకొలిపిన[3] శక్తి మీద ఒట్టు. భూమి మీద, దాన్ని పరచిన శక్తి మీద ఒట్టు.

1. మూలంలో **'జుహా'** అన్న పదం ప్రయోగించడం జరిగింది. అది, సూర్యకాంతికీ, దాని వేడిమికీ రెంటికీ వర్తిస్తుంది. అరబీ నానుడి ప్రకారం దాని ప్రసిద్ధభావం **చాష్త్**, అంటే బాగా ప్రొద్దు ఎక్కిన తరువాతి సమయం అన్నదే అయినప్పటికీ ప్రొద్దెక్కిన తరువాత సూర్యగోళం కేవలం కాంతిని మాత్రమే కాదు వేడిమినీ ఇస్తుంది. అందువల్ల **'జుహా'** అన్నపదం సూర్యునికి వర్తించినప్పుడు, పూర్తిగా కాంతి అని కానీ లేదా పొద్దుపొడుపువల్ల ప్రారంభమయిన పగలు అని కానీ అర్థం తీసుకుంటే సరిపోదు. ఎండ అన్న భావమే సరిగ్గా దాని అర్థాన్ని ప్రతిబింబిస్తుంది.

2. అంటే రాత్రి రాకవల్ల సూర్యుడు మరుగున పడిపోతాడు. సూర్యప్రకాశం రాత్రి అంతా కనుమరుగయి ఉంటుంది. ఈ స్థితిని **'రేయి సూర్యుని కప్పివేస్తుంది'** అని అభివర్ణించడం జరిగింది. ఎందువల్లనంటే రాత్రి అన్న దానిలో గల వాస్తవ భావం, సూర్యుడు దిఙ్మండలం దిగువకు దిగిపోవడమే. తత్కారణంగానే రేయి ఆవరించిన భూభాగానికి దాని వెలుగు చేరజాలదు. ఈ దశనే రాత్రి అని అంటాము.

3. అంటే పై కప్పులా దాన్ని భూమిపైన నిలబెట్టాడు. ఈ ఆయత్‌లోనూ దీని తరువాతి రెండు ఆయత్‌లలోనూ **'మా'** అన్న పదం ప్రయోగించడం జరిగింది – **'మా బనాహా', 'మా తహాహా', 'మా సవ్వాహా'** అని. ఇందులో ఈ **'మా'** అన్న పదం కారణంగా కొందరు వ్యాఖ్యాతలు ఈ ఆయత్‌లకు, 'ఆకాశం, అది నిలబెట్ట బడటం ఒట్టుగా', 'భూమి, అది పరచబడటం ఒట్టుగా', 'ఆత్మ, దాన్ని చక్కదిద్దటం ఒట్టుగా' అని అర్థం చెబుతారు. కాని ఈ అర్థం సరయినది కాదు. ఎందుకంటే ఈ మూడు వాక్యాల తరువాతి వాక్యం, 'తరువాత దాని దుర్మార్గాన్ని నిష్ఠాపరత్వాన్ని దానికి అంతర్బోధన ద్వారా ఎరుకపరిచింది' అన్నది ఈ వాక్యాల మధ్య సరిగ్గా అతకదు. ఇతర వ్యాఖ్యాతలు ఇక్కడ **'మా'** అన్న పదానికి **'మన్'** అన్న భావం, **'అల్లజీ'** అన్న భావం గ్రహించారు. తద్భలితంగా ఈ వాక్యాలకు భావం, ఆకాశాన్ని నిలబెట్టినవాడు, భూమిని పరచినవాడు, ఆత్మను తీర్చిదిద్దినవాడు అని అర్థం చెబుతారు. మా దృష్టిలో ఈ రెండవ అర్థమే సరయినది. దీనికి ఆక్షేపణగా **'మా'** అన్న పదం అరబీలో నిర్జీవ పదార్థాలు, బుద్ధిలేని సృష్టిరాశికి మాత్రమే ప్రయోగిస్తారనడం కూడా సరయినది కాదు. ఎందుకంటే ఖుర్‌ఆన్‌లోనే దీనికి సంబంధించిన అనేక ఉదాహరణలున్నాయి. وَلَآ اَنْتُمْ عٰبِدُوْنَ مَآ اَعْبُدُ **'నేను ఆరాధించే ఆయన్ని మీరు ఆరాధించబోరు'** (109 : 3)

وَنَفْسٍ وَمَا سَوّٰىهَا ۝٧ فَاَلْهَمَهَا فُجُوْرَهَا وَتَقْوٰىهَا ۝٨ قَدْ اَفْلَحَ مَنْ زَكّٰىهَا ۝٩ وَقَدْ خَابَ مَنْ دَسّٰىهَا ۝١٠

మానవ ఆత్మ మీద, దాన్ని తీర్చిదిద్దిన[4] శక్తి మీద ఒట్టు – ఆ తరువాత దాని దుర్మార్గాన్ని, దాని నిష్ఠాపరత్వాన్ని, (ఆ శక్తి) దానికి అంతర్ ప్రేరణ ద్వారా ఎరుకపరచింది.[5] తన ఆత్మను పరిశుద్ధపరచుకున్నవాడు నిస్సందేహంగా సాఫల్యం పొందాడు, దాన్ని అణగద్రొక్కినవాడు నిష్ఫలుడయ్యాడు.[6]

فَانْكِحُوْا مَا طَابَ لَكُمْ مِّنَ النِّسَآءِ 'స్త్రీలలో మీకు నచ్చిన వారిని పెళ్ళి చేసుకోండి, (అన్ నిసా:3)

وَلَا تَنْكِحُوْا مَا نَكَحَ اٰبَآؤُكُمْ مِّنَ النِّسَآءِ 'మీ తండ్రులు పెళ్ళి చేసుకున్న స్త్రీలను మీరు పెళ్ళాడకండి' (అన్ నిసా : 22).

4. **'తీర్చిదిద్దడం'** అంటే దైవం మనిషికి ప్రసాదించిన శరీరం, దాని పద్ధూ పొడువు రీత్యా, కాళ్ళూ చేతుల పొందిక దృష్ట్యా, మేధో సంపత్తి పరంగా మానవ జీవితానికి ఎంతో అనువయింది. దానికి చూసే, వినే, ముట్టుకునే, రుచిగొనే, వాసన గ్రోలే జ్ఞానేంద్రియాలను ప్రసాదించాడు. అవి తమ ఔచిత్యం, ప్రత్యేకతల మూలంగా మనిషికి అత్యుత్తమ జ్ఞానాధారాలయ్యాయి. అతనికి బుద్ధివివేచనల శక్తినీ, తర్కవితర్క, అనువర్తనల శక్తినీ, యోచన, సంస్మరణశక్తినీ, విచక్షణ నిర్ణాయక శక్తిని, సంకల్పశక్తిని, ఇంకా ఎన్నో మానసిక బౌద్ధిక శక్తి సామర్థ్యాలను ప్రసాదించాడు. వాటి మూలంగా మానవుడు, ప్రపంచంలో తాను చెయ్యవలసిన కార్యాల నిర్వహణకు సమర్థుడు, యోగ్యుడయ్యాడు. ఇదే కాక తీర్చిదిద్దడంలో మరో భావం కూడా ఇమిడి ఉంది. దైవం మానవుణ్ణి జన్మతః పాపిగా, స్వభావసిద్ధంగా దుష్టుడుగా పుట్టించలేదు. అతన్ని సవ్యమయిన, నీతిమంతమయిన, నిజాయితీగల నిర్మల నైజంతో పుట్టించాడు. అతని నైజంలో ఎలాంటి ప్రకృతి సిద్ధమయిన వక్రతను పొందుపరచలేదు. అతను రుజుమార్గాన్ని అవలంబించదలిస్తే అలా చెయ్యలేని విధంగా అతన్ని సృష్టించలేదు. ఇదే విషయం **'రూమ్'** సూరాలో ఈ విధంగా ఉంది: "పరమోన్నత ప్రభువు మానవుల్ని పుట్టించిన ప్రకృతి మీద స్థిరపడండి" (ఆయత్ 30). ఇదే విషయం ప్రవక్త మహనీయులు (స) ఒక హదీసులో ఇలా సెలవిచ్చారు: ప్రతి శిశువూ సహజ గుణం (రుజువర్తనం) తోనే పుడుతుంది. దాని తల్లిదండ్రులు ఆ శిశువును యూదునిగానో, క్రైస్తవునిగానో, అగ్ని ఆరాధకునిగానో మారుస్తారు. ఒక పశువు కడుపు నుండి దూడ ఆపాద మస్తకం ఎలాంటి లోటు లేకుండా సవ్యంగా పుడుతుంది. వాటిలో దేనికయినా చెవి కోసి ఉండటం మీరు ఎన్నడయినా గమనించారా? ఇదీ అంతే" (బుఖారి, ముస్లిమ్). భావమేమిటంటే, దేవుడు ఏ జంతువునూ దాని తల్లి కడుపున చెవులు కోసి పుట్టించడు. బహుదైవారాధకులు దూడ పుట్టిన తరువాత మూఢనమ్మకాల కారణంగా దాని చెవులు కోస్తారు. మరో హదీసులో ప్రవక్త మహనీయులు (స), ఇలా బోధించారు, "నా ప్రభువు ఇలా సెలవిస్తున్నాడు, "నేను నా దాసులసందరినీ **'హనీఫ్'** (సవ్యమయిన ప్రకృతిగలవారు)గా పుట్టించాను, తరువాత షైతాన్ వారిని వారి ధర్మం (సహజ ధర్మం) నుండి తప్పించాడు; నేను వారికి **హలాల్** (ధర్మసమ్మతం)గా నిర్ణయించిన వస్తువుల్ని **హరామ్** (నిషిద్ధమయినవి)గా చేశాడు. నేనెలాంటి నిదర్శనాన్నీ, ధ్రువీకరణనూ ఇచ్చి పంపని వారిని నా సహవర్తులుగా చెయ్యమని ఆదేశించాడు" (ముస్నద్ అహ్మద్, ముస్లిమ్ కూడా దాదాపు ఇలాంటి పదాలలోనే ప్రవక్త మహనీయుల (స) ప్రవచనాన్ని ఉల్లేఖించారు).

5. **'ఇల్హామ్'** అన్న పదం **'లహ్మ్'** అన్న ధాతువు నుండి ఉద్భవించింది. దానికి మ్రింగడం అని అర్థం. **లహమష్షయ్అ బల్ తహమహా** అని అంటే "ఫలానా వ్యక్తి ఆ వస్తువును మ్రింగాడు" అని అర్థం. **అల్ హమ్ తుహుష్షయ్అ** అంటే ఫలాన వస్తువును అతని చేత నేను మ్రింగించాను లేదా అతని గొంతు నుంచి లోనికి దించాను అని అర్థం. ఈ మౌలిక భావం కారణంగానే **'ఇల్హామ్'** అన్న పదాన్ని పారిభాషికంగా, ఏదయినా భావనను, అభిప్రాయాన్నీ, అచేతనావస్థలోనే దైవం మానవుని మనో మస్తిష్కాల్లోకి అవతరింపజెయ్యడం అనే భావంలో ప్రయోగించడం జరుగుతుంది. మానవ ఆత్మకు దాని దౌష్ట్యం,

శిష్టాచారం, నిష్ఠాగరిష్ఠతలను, **'ఇల్హామ్'** చెయ్యడమంటే రెండు అర్థాలు వస్తాయి. ఒకటి, సృష్టికర్త, మంచీ చెడులు – రెండు ప్రవృత్తులనూ అతనిలో నిబిడీకృతం చేశాడు. ప్రతి వ్యక్తీ దీన్ని తన అంతర్యంలో గ్రహిస్తాడు. రెండవది, నైతికంగా ఒక విషయం మంచిది, మరొకటి చెడ్డది, మంచి నడత, మంచి పనులు, చెడు నడత, చెడ్డ పనులు అన్నీ సమానం కావు; దుర్వర్తనం **(ఫుజూర్)** అనహనీయమయింది; రుజువర్తనం, నిష్ఠ, చెడుపనులకు దూరంగా మెలగడం **(తక్వ)** అన్నది అభిలషణీయమయింది అనే భావనల్ని అల్లాహ్ ప్రతి మానవుని అంతశ్చేతనంలో పొందు పరిచాడు. ఈ భావనలు మానవునికి అపరిచితమయినవి కావు. అతని సహజ నైజానికి ఇవన్నీ బాగా తెలుసు. మంచీ చెడుల విచక్షణాజ్ఞానాన్ని సృష్టికర్త మానవునికి పుట్టుకతోనే ప్రసాదించాడు. ఇదే విషయాన్ని **బలద్** సూరాలో ఇలా చెప్పడం జరిగింది: "ఇంకా మేము అతనికి మంచీ చెడుల ఉభయ మార్గాలూ విస్పష్టంగా చూపెట్టాము" (ఆయత్ 10). దీన్నే అద్ దహ్ర్ సూరాలో ఇలా చెప్పడం జరిగింది, "మేము అతనికి మార్గం చూపించాము. ఇక అతని ఇష్టం – కృతజ్ఞుడయి జీవించినా, కృతఘ్నుడయి జీవించినా" (ఆయత్ 3). ఇంకా **'కియామ'** సూరాలో ఈ విషయాన్నే: మనిషి అంతర్యంలో **'నఫ్సుల్లవ్వామ'** (మనస్సాక్షి) ఉందని, మనిషి చెడ్డ పని చేసినప్పుడు అది అతన్ని అధిక్షేపిస్తుందని (ఆయత్ 2); ఇంకా మానవుడు ఎన్ని సాకులు చెప్పినా తానేమిటో అన్న విషయం స్వయంగా ప్రతి వ్యక్తికీ బాగా తెలుసు (ఆయత్‌లు 14–15) అనీ చెప్పడం జరిగింది.

ఇక్కడ మరో విషయం కూడా బాగా అర్థం చేసుకోవాలి. సహజమయిన అంతర్ప్రేరణను అల్లాహ్ ప్రతి జీవికి దాని స్థితి, స్థానాల దృష్ట్యా, దాని రాశి రకాల రీత్యా నిర్ణయించాడు. తాహా సూరాలో సెలవిచ్చినట్లు : 'ఆయన ప్రతి దానికి దాని రూపాన్ని ప్రసాదించి, మార్గాన్ని చూపాడు' (ఆయత్ 50). ఉదాహరణకు జంతువుల్లో ప్రతి దానికీ దాని అవసరాల కనుగుణంగా అంతర్ప్రేరిత జ్ఞానం ఇవ్వడం జరిగింది. దాని మూలంగానే చేపకు ఈదడం, పక్షికి ఎగరడం, తేనెటీగకు తెట్టు పేర్చడం, పిట్టకు గూడు కట్టడం పుట్టుకతోనే అలవడతాయి. మనిషికి కూడా అతని విభిన్న స్థితుల రీత్యా వివిధ కోవలకు చెందిన అంతర్ప్రేరిత జ్ఞానాలు ఇవ్వడం జరిగింది. మనిషికి సంబంధించిన ఒక స్థితి అతను సాధారణ జీవి. ఈ స్థితి రీత్యా అతనికి ప్రసాదించిన అంతర్ జ్ఞానానికి స్పష్టమయిన ఉదాహరణ – శిశువు పుట్టగానే తల్లి పాలిండ్లు చీకడం. ఈ జ్ఞానాన్ని దైవం సహజంగా ప్రసాదించి ఉండకపోతే అతను పుట్టగానే అతనికి ఈ విద్య నేర్పడం మరొకరికి సాధ్యమయ్యేది కాదు.

అతని రెండవ స్థితి ప్రకారం అతను బుద్ధి జీవి. దీనిననుసరించి మనిషికి సృష్టి ఆది నుంచి నిరంతరంగా అల్లాహ్ అంతర్ ప్రేరిత మార్గదర్శకత్వం ఇస్తూనే ఉన్నాడు. దాని మూలంగానే అతను ఒక దాని తరువాత మరొకటి ఆవిష్కరణలు (Discoveries) చేస్తున్నాడు, కొత్త కొత్త విషయాలు కనుగొంటున్నాడు. తద్వారా నాగరికత వృద్ధి చెందుతూ ఉంది. ఈ ఆవిష్కరణలు, కనుగొనడాల చరిత్రను అధ్యయనం చేస్తే వీటిలో కేవలం మానవ ఆలోచన పరిశ్రమల ఫలితంగా రూపొందింది బహుశా ఒక్కటీ లేదన్న సత్యాన్ని ఇట్టే గ్రహించవచ్చు. నిజానికి ప్రతి ఒక్కటీ అయాచితంగా ప్రారంభమయింది. అకస్మాత్తుగా ఒక వ్యక్తి మస్తిష్కంలో ఒక ఆలోచన మెరవడం, దాన్ని ఆధారం చేసుకుని అతను ఒక కొత్త ఆవిష్కరణను సాధించడమో, ఏదయినా నిర్మించడమో జరుగుతూ వచ్చింది.

ఈ రెండు స్థితులు కాక మానవుని మూడవ స్థితి కూడా ఒకటుంది. అది అతని నైతికత్వపు ఉనికి. దీని దృష్ట్యా కూడా దైవం మానవునికి మంచీ చెడుల విచక్షణ, మంచి అన్నది, చెడు అన్నదీ గుర్తించే లక్షణం అంతర్ప్రేరణ ద్వారా అందజేశాడు. ఈ విచక్షణా జ్ఞానం, ఈ అనుభూతి విశ్వజనీనమయిన వాస్తవం. దీని మూలంగానే ప్రపంచంలో ఎన్నడూ, ఏ మానవ సమాజమూ మంచీ చెడుల భావనలు లుప్తమయి మసలేదు. మంచికి సద్ఫలితమూ, చెడుకు శిక్షనూ ఇచ్చే ఏదో ఒక పద్ధతిలేని ఒక వ్యవస్థ అంటూలేని ఏ సమాజమూ మానవ చరిత్రలో కానరాదు. ఇది సమస్త దేశకాలాల్లో సకల సంస్కృతీ నాగరికతల దశల్లో కనబడటం, ఈ విషయం సహజమయిందనడానికి స్పష్టమయిన కారణం. పైగా, ఒక వివేచనాపరుడు, విజ్ఞుడయిన సృష్టికర్త దీన్ని మానవ నైజంలో నిబిడీకృతం చేసి పెట్టడనడానికి కూడా ఇది ప్రబల నిదర్శనం. ఎందువల్లనంటే మనిషి నిర్మాణంలోని భౌతిక మూలపదార్థాల మిశ్రమంలోనూ ప్రపంచ భౌతిక వ్యవస్థ

సాగుతున్న ప్రకృతి ధర్మాలలోనూ ఎక్కడా నైతికతకు అవసర మయిన మూలసాధనం ఏదీ కనిపించదు.

6. పై ఆయత్‌లలో ప్రస్తావించిన వస్తువుల మీద ప్రమాణం చెయ్యడానికి మూలం ఈ విషయమే అని దీని వల్ల తేలుతుంది. ఈ విషయానికి ఆ వస్తువులు ఆధారాలెలా అవుతాయో పరిశీలించాలి. దివ్యఖుర్‌ఆన్‌లో పరమ ప్రభువు అనుసరించిన విధానం ప్రకారం, ఆయన మానవునికి బోధించదలచిన యదార్థాల నిరూపణలుగా కళ్ళ ఎదుటే బట్టబయలుగా కనిపించే కొన్ని వస్తువుల్ని పేర్కొంటాడు. అవి ప్రతి మనిషికీ అతని చుట్టుప్రక్కల ప్రపంచంలోనూ లేదా స్వయంగా అతని వ్యక్తిత్వంలోనూ కానవస్తుంటాయి. ఆ విధానం ప్రకారమే ఇక్కడ రెండేసి వస్తువుల్ని ఒక దానికొకటి ఎదురుబొదురుగా ఉంచి సూచించడం జరిగింది. అవి పరస్పర విరుద్ధమయినవి. అందువల్ల వాటి ఫలితాలు, పరిణామాలు కూడా సమంగా లేకపోవడమే కాదు తప్పనిసరిగా భిన్నమయినవి. ఒక ప్రక్కన సూర్యుడు, రెండో ప్రక్కన చంద్రుడు. సూర్యరశ్మి అత్యంత తీవ్రమయింది. అందులో వేడిమి కూడా ఉంది. దానికెదురుగా చంద్రుడు. దానికి స్వయంగా తనదంటూ వెలుగులేదు. సూర్యుడున్నప్పుడు చంద్రుడు ఆకాశాన ఉన్నప్పటికీ అది కాంతి విహీనమే. సూర్యుడు కనుమరుగయినప్పుడే అది ప్రకాశించేది. అప్పుడు కూడా దాని కాంతి రాత్రిని పగలుగా మార్చేంత తీవ్రమయి ఉండదు. దాని వెలుగులో సూర్యుని వేడిమిలా పని చేసే ఏ గుణమూ ఉండదు. కాని సూర్యునికి పూర్తిగా భిన్నమయిన ప్రభావాలు దానికి కొన్ని ఉన్నాయి. ఇదే విధంగా ఒక ప్రక్కన పగలు మరో ప్రక్కన రాత్రి, రెండూ పరస్పరం విరుద్ధమయినవి. రెండింటి ప్రభావాలు, పర్యవసానాలు ఎంతో భిన్నమయినవి, ఎవరూ వాటిని సమమయినవని అనలేరు. చివరికి అత్యంత బుద్ధిహీనుడయిన మనిషి కూడా రాత్రి అయినా పగలయినా అంతా ఒకటే, భేదమేమీలేదు అని అనలేడు. అదే విధంగా ఒక ప్రక్కన ఆకాశం. సృష్టికర్త దాన్ని ఎంతో ఎత్తుగా సృష్టించాడు. మరో ప్రక్కన భూమి. సృష్టికర్త దాన్ని ఆకాశం క్రింద నేలగా పరిచాడు. రెండూ ఒకే విశ్వవ్యవస్థలో సృష్టి అవసరాల మేరకు సేవలందిస్తున్నప్పటికీ రెంటి పనులు, వాటి ప్రభావాలు, వాటి పరిణామాలలో భూమ్యాకాశాలంతటి వ్యత్యాసముంది. ఈ విశ్వ నిదర్శనాలను ఎత్తి చూపిన తరువాత మానవ వ్యక్తిత్వాన్ని తీసుకుని ఇలా ప్రస్తావించడం జరిగింది: అంగాలు అవయవాలు, ఇంద్రియశక్తులు, మానసిక శక్తుల సముచిత సమ్మిశ్రమంతో మానవుని నిర్మించి, మంచీ చెడుల రెండు ప్రవృత్తుల్నీ, ప్రకృతుల్నీ వాటి ప్రేరకాలనూ-పరస్పరం భిన్నమయిన వాటినీ కర్త అతనిలో పొందుపరిచాడు; అంతర్ జ్ఞానం ద్వారా, ఒకటి పాపభూయిష్ఠమని అది చెడుకు గొనిపోతుందని, రెండవది **'తక్‌వా'** అనీ, అది మంచిని కొని తెస్తుందని ఈ రెంటి భేదాన్ని బోధపరిచాడు. ఇక సూర్యచంద్రులు, రేయింబవళ్ళు, భూమ్యాకాశాలు సమానం కానప్పుడు వాటి ప్రభావాలు, పరిణామాలు పరస్పరం అనివార్యంగా భిన్నమయిన వయినప్పుడు మనిషిలోని పాపమూ, **'తక్‌వా'** రెండూ పరస్పరం విరుద్ధమయినవయినప్పటికీ సమమయినవెలా అవుతాయి? తాను నిర్మించుకున్న తత్వాల రీత్యా మంచీ చెడులకు ఏ ప్రమాణాలు నిర్ణయించుకున్నప్పటికీ మనిషి స్వయంగా ఈ ప్రపంచంలో మంచీ చెడులు సమానమయినవని భావించడు, అంగీకరించడు. అతను మంచిదని భావించిన దాన్ని విలువయినదిగా ప్రశంసనీయమయినదిగా, సద్భలితానికి అర్హమయినదిగా పరిగణిస్తాడు. దీనికి భిన్నంగా, చెడు అని తలచిన దాన్ని గురించి, ఖచ్చితంగా అది గర్హనీయమయినదిగా, అభిశంసనీయమయినదిగా, శిక్షార్హమయినదిగా పరిగణిస్తాడు. కాని అసలు తీర్పు, నిర్ణయం మనిషి చేతుల్లో ఏ మాత్రం లేదు. అది, మనిషి పాపాన్నీ, **'తక్‌వా'**ను మనిషికి అంతర్ ప్రేరణ ద్వారా తెలిపిన సృష్టికర్త చేతుల్లో ఉంది. కర్త దృష్టిలో పాపమయి నదే పాపం. అలాగే కర్త దృష్టిలో **'తక్‌వా'** అనిపించుకునేదే **తక్‌వా** (పుణ్యకరమయినది). కర్త దృష్టిలో ఈ రెంటికీ రెండు వేర్వేరు పరిణామాలు ఏర్పడుతాయి. ఒక దాని పరిణామం ప్రకారం, తన ఆత్మను పరిశుద్ధపరచుకునే వ్యక్తి సాఫల్యాన్ని సాధిస్తాడు. మరొక దాని పరిణామం ప్రకారం తన ఆత్మను అణచివేసినవాడు అసఫలుడవుతాడు.

'తజ్‌కియా' అంటే పరిశుద్ధపరచడం, లేపనెత్తడం, పెంచడం అని అర్థం. ఈ సందర్భంలో దీని భావం, తన ఆత్మను పాప కార్యాల **(ఫుజూర్)** నుండి పరిశుద్ధపరచుకుని, దాన్ని లేపనెత్తి **తక్‌వా** ఔన్నత్యాలకు తీసుకుపోయి, అందులో మంచిని

كَذَّبَتْ ثَمُودُ بِطَغْوٰىهَآ ﴿١١﴾ إِذِ انۢبَعَثَ أَشْقٰىهَا ﴿١٢﴾ فَقَالَ لَهُمْ رَسُولُ اللَّهِ نَاقَةَ
اللَّهِ وَسُقْيٰهَا ﴿١٣﴾ فَكَذَّبُوهُ فَعَقَرُوهَا ۖ فَدَمْدَمَ عَلَيْهِمْ رَبُّهُم بِذَنۢبِهِمْ
فَسَوّٰىهَا ﴿١٤﴾ وَلَا يَخَافُ عُقْبٰهَا ﴿١٥﴾

ع-١

11 - 15 సమూద్ (జాతి)[7] ధిక్కారంతో మొండిగా తిరస్కరించింది.[8] ఆ జాతిలోని అత్యంత కఠినాత్ముడయిన వ్యక్తి ఉగ్రుడయి లేచినప్పుడు దైవ సందేశహరుడు వారిని ఉద్దేశించి, "జాగ్రత్త, అల్లాహ్ ఒంటె విషయంలోనూ (చెయ్యిచేసుకోకండి),[9] అది నీళ్ళు త్రాగే విషయంలోనూ (అడ్డుకోకండి)" అని హెచ్చరించాడు. కాని వాళ్ళు అతని మాటను అబద్ధమని త్రోసిపుచ్చారు, ఒంటెను చంపివేశారు.[10] చివరికి వారి ప్రభువు వారి అపరాధానికి శాస్తిగా, వారిపైన విపత్తు విరుచుకుపడేలా చేసి, వారిసందరినీ ఒకేసారి నేలమట్టం చేశాడు. ఆయనకు (తన ఈ చర్యవల్ల) కలిగే పర్యవసానం గురించి ఏ మాత్రం భయంలేదు.[11] ع١

పెంపొందింపజేసే వ్యక్తి సాఫల్యం పొందుతాడు అని. దీనికి వ్యతిరేకంగా **దస్సాహా** అనే పద ప్రయోగం జరిగింది. దీని ధాతువు **తద్సియ**-కు అణచివేయడం, దాచివెయ్యడం, లేపుకుపోవడం, దారి తప్పించడం అని అర్థం. ప్రస్తుత సందర్భంలో, తన ఆత్మలోని సదాచార ప్రవృత్తుల్ని ప్రేరేపించి పెంచడానికి బదులు వాటిని అణచివేసినవాడు, ఆత్మను దారి తప్పించి చెడు మార్గాల వైపునకు తీసుకుపోయినవాడు, **ఫుజూర్**కు దానిపై ఆధిక్యతనిచ్చి, **తక్వా** దాని క్రింద గోరీలో శవం మరుగు పడిపోయిన విధంగా మరుగుపడిపోయేలా చేసినవాడు అసఫలుడవుతాడు అని విశదమవుతుంది. కొందరు వ్యాఖ్యాతలు ఈ ఆయత్‌కు, ఎవరి ఆత్మను అల్లాహ్ పరిశుద్ధపరిచాడో అతను సాఫల్యం పొందాడు. మరెవరి ఆత్మను అల్లాహ్ అణచివేశాడో అతను అసఫలుడయ్యాడు అని అర్థం చెప్పారు. కాని ఈ భావం భాష రీత్యా ఖుర్‌ఆన్ భావ ప్రకటనా విధానానికి భిన్నమయింది. ఎందుకంటే ఇదే మాటను అల్లాహ్ చెప్పదలిస్తే ఇలా చెప్పేవాడు: 'ఏ ఆత్మను అల్లాహ్ పరిశుద్ధపరిచాడో అది సాఫల్యం పొందింది, మరే ఆత్మను అల్లాహ్ అణచి వేశాడో అది అసఫలమయింది.' పైగా ఇదే విషయానికి సంబంధించిన ఖుర్‌ఆన్‌లోని ఇతర వివరాలకు ఈ వ్యాఖ్యానం విరుద్ధంగా కూడా ఉంది: **అలా** సూరాలో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: 'పరిశుద్ధతను పాటించినవాడు సఫలుడయ్యాడు' (ఆయత్ 14). **అబస** సూరాలో అల్లాహ్ దైవ సందేశహరుడ్ని సంబోధించి ఇలా అన్నాడు: 'అతను పరిశుద్ధతను పాటించకపోతే నీ బాధ్యత ఏమిటీ?' (ఆయత్ 7). ఈ రెండు ఆయత్‌లలోనూ పరిశుద్ధతను పాటించడం మానవుని చేష్టగా నిర్ణయమయింది. అంతేకాక, ప్రపంచంలో మానవుడ్ని పరీక్షించడం జరుగుతోంది అన్న సత్యాన్ని ఖుర్‌ఆన్‌లో మాటిమాటికీ ప్రకటించడం జరిగింది. ఉదాహరణకు **అద్ దహ్ర్** సూరాలో: 'మేము మానవుడ్ని ఒక మిశ్రమ బిందువు ద్వారా సృజించాము, తద్వారా అతన్ని పరీక్షించాలని. అందువల్లనే మేము అతన్ని వినగలిగేవాడుగా చూడగలిగేవాడుగా చేశాము' (ఆయత్ 2) అని ఉంది. **ముల్క్** సూరాలో: 'ఆయన మృత్యువును, జీవితాన్ని ఏర్పరిచాడు - మీలో ఉత్తమ ఆచరణ చేసేవాడెవరో పరీక్షించడానికి' (ఆయత్ 2) అని వచ్చింది. పరీక్షించేవాడు మొదటే ఒక అభ్యర్థిని అణచివేసి మరో అభ్యర్థిని బలపరిస్తే ఇక పరీక్షే నిరర్థకం. అందువల్ల కతాద, ఇక్రిమ, ముజాహిద్, సయీద్ బిన్ జుబైర్ ప్రభృతులు అనుసరించిందే సరయిన వ్యాఖ్యానం. దాని ప్రకారం **జక్కాహా, దస్సాహా** అన్న క్రియల కర్త - మనిషే కాని దైవం కాదు. పోతే ఇబ్ను అబీ హాతిమ్, జువైబిర్ బిన్ సయీద్ ద్వారాను, అయన జహ్హాక్ ద్వారాను, మరి అయన ఇబ్ను అబ్బాస్ ద్వారా విన్నట్లు చెప్పే హదీస్ విషయానికి వస్తే అందులో దైవప్రవక్త

మహనీయ ముహమ్మద్ (స) ఈ ఆయత్ అర్థాన్ని వివరిస్తూ 'అల్లాహ్ పరిశుద్ధపరచిన ఆత్మసాఫల్యం పొందింది' అని చెప్పినట్లు ఉంది. ఈ సూక్తి వాస్తవానికి ప్రవక్త మహనీయులు (స) చెప్పినట్లు నిర్ధారణ కాలేదు. ఇందులోని ఉల్లేఖన కర్తల్లో ఒకడయిన 'జువైబిర్' మత్రూకుల్ హదీస్‌గా పరిగణించబడతాడు. ఇబ్ను అబ్బాస్‌ను జహ్హాక్ కలుసుకున్న దాఖలాలు లేవు. అయితే ఇమామ్ అహ్మద్, ముస్లిమ్, నసాయి, ఇబ్ను ఖైబా, హాజ్రత్ జైద్ బిన్ అర్‌కమ్ ద్వారా ఉల్లేఖించిన హదీస్ మటుకు నిజమయినది. దాని ప్రకారం ప్రవక్త మహనీయులు ఇలా వేడుకునే వారు: 'నా దైవమా, నా ఆత్మకు దాని **తక్వా**ను ప్రసాదించి దాన్ని పరిశుద్ధపరచు, నీవే పరిశుద్ధపరచగల శక్తివి, నీవే దాని సంరక్షకుడివి, తోడు నీడవు.' దాదాపు ఇలాంటి పదాలలోనే ప్రవక్త చేసిన ఈ వేడుకోలును హాజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ ద్వారా తబ్రాని, ఇబ్ను మర్దూయ, ఇబ్నుల్ మున్జిర్ ఉల్లేఖించగా హాజ్రత్ ఆయిషా (ర) తెలిపినట్లు ఇమామ్ అహ్మద్ ఉల్లేఖించారు. దీని భావమేమిటంటే మనిషయితే కేవలం **తక్వా** కావాలని, పరిశుద్ధత కావాలని కోరుకోగలడు. అది అతనికి ప్రాప్తమవడ మంటే ఎటొచ్చీ అది దైవం ప్రసాదించే సద్బుద్ధిపైనే ఆధారపడి ఉంటుంది. ఇదే స్థితి **తద్సియా** విషయంలోనూ సంభవిస్తుంది. దైవం బలవంతాన ఎవరి అంతర్యాన్నీ అణచివెయ్యడు. కాని మనిషి స్వయంగా దానికి ఒడిగడితే అల్లాహ్ **తక్వా**, పరిశుద్ధతల సద్బుద్ధినీ అతన్నుండి దూరం చేస్తాడు; తన అంతర్యాన్ని ఏ మలినాల కుప్పలోనో అణచివేసేందుకు అతన్ని పదలివేస్తాడు.

7. పై ఆయత్‌లలో సూత్రప్రాయంగా తెలిపిన విషయాలనే ఇక్కడ వివరంగా ఒక చారిత్రక ఉదాహరణ ద్వారా బోధించడం జరుగుతోంది. ఇది ఏ విషయానికి ఉదాహరణో, పై విషయంతో దాని సంబంధం ఏమిటో అర్థం చేసుకోవడానికి దివ్యఖుర్‌ఆన్‌లో వచ్చిన ఇతర వివరాల వెలుగులో పైన 7 నుండి 10వ ఆయత్ వరకు చెప్పిన విషయాల్లోని ఈ రెండు మౌలిక వాస్తవాలను బాగా పరిశీలించాలి :

మానవ ఆత్మను సవ్యమయిన, సక్రమమయిన నైజంతో సృష్టించి, అల్లాహ్ దానికి దాని అపరాధాన్ని, దాని నిష్ఠను దానికి అంతర్ ప్రబోధం చేసిన విషయం ఇందులో మొదట విశదీకరించడం జరిగింది. ఖుర్‌ఆన్ ఈ సత్యాన్ని వివరించడంతోపాటు, మనిషికి గల అపరాధం, నిష్ఠల ఈ జ్ఞానం, ప్రతి వ్యక్తీ వివరంగా మార్గదర్శకత్వం గ్రహించడానికి సరిపోదని కూడా విశదపరుస్తుంది. ఖుర్‌ఆన్ ప్రకారం, ఈ అవసరం తీర్చడానికే అల్లాహ్ వహీ ద్వారా తన సందేశహరులకు సవివరమయిన బోధన అందజేశాడు. ఆ బోధనలో అపరాధం అనేది దేనికి పర్యవసిస్తుందో దానికి దూరంగా ఉండాలని బోధించి, నిష్ఠ అంటే ఏమిటో దాన్ని ఎలా సాధించాలో వివరించాడు. మానవుడు వహీ ద్వారా వచ్చే ఈ విశదమయిన మార్గదర్శకత్వాన్ని స్వీకరించకపోతే అతను అటు అపరాధం నుండీ తప్పించుకోలేడు, ఇటు నిష్ఠా మార్గాన్నీ పొందలేడు.

ఈ ఆయత్‌లలో చెప్పిన రెండవ విషయం, సద్భలితమయినా శిక్ష అయినా తప్పనిసరిగా జరిగే పరిణామ ఫలితాలు. ఇవి, అపరాధాన్నో లేదా నిష్ఠనో అవలంబించడం వల్ల ఏర్పడుతాయి. ఆత్మను అపరాధాల **(ఫుజూర్)** నుండి పరిశుద్ధం చేసుకుని నిష్ఠ **(తక్వా)**ను పెంపొందించుకోవడం వల్ల కలిగే పరిణామం సాఫల్యం. అలాగే ఆత్మలోని మంచి లక్షణాలను అణచివేసి దాన్ని అపరాధాల్లో ముంచివెయ్యడం వల్ల కలిగే పరిణామం నిష్ఫలత, నిరాశ, వినాశం.

ఈ మాటను బోధపరచడానికి ఒక చారిత్రక నిదర్శనాన్ని తీసుకుని **'సమూద్'** జాతి ఉదంతాన్ని ఉదాహరణగా ప్రస్తావించడం జరిగింది. ఎందుకంటే సర్వనాశనమయిన గతించిన జాతుల్లో మక్కావాసులకు అత్యంత సమీపంగా ఉండింది ఆ జాతివారే. హిజాజ్‌కు ఉత్తరాన దాని చారిత్రక అవశేషాలు అప్పటికీ ఉన్నాయి. మక్కావాసులు సిరియాకు వాణిజ్య ప్రయాణాలు చేసినప్పుడు సదా వాటి మీదుగా పోయేవారు. అజ్ఞాన యుగపు కావ్యాల్లో ఆ జాతి ప్రస్తావన కనిపించే తీరునుబట్టి, అరబ్బుల్లో సమూద్ జాతి వినాశ గాథలు విరివిగా ప్రచారంలో ఉండేవని తెలుస్తోంది.

8. అంటే వారి మార్గదర్శకత్వానికి పంపబడిన హాజ్రత్ సాలిహ్ (అ) దైవదౌత్యాన్ని సమూద్ ప్రజలు తిరస్కరించారు. వారు తిరస్కరించడానికి కారణం అంతులేని వారి అహంకారం. దాని కారణంగా వారు, తాము మునిగి ఉన్న అపరాధ వంకిలాన్ని

వదలడానికి సిద్ధంగా లేరు. హజ్రత్ సాలిహ్ (అ) పిలుపునిస్తున్న నిష్ఠను స్వీకరించడం వారికి సుతరామూ ఇష్టం లేదు. దీని వివరాలకు, ఆరాఫ్ సూరా 73-76; హూద్ : 61, 62; అష్ షుఅరా: 141-153; నమ్ల్ : 45-49; కమర్ : 23-25 చూడండి.

9. దివ్యఖుర్ఆన్‌లో ఇతర సూరాలలో దీని వివరాలు ఇలా ఉన్నాయి. సమూద్ ప్రజలు హజ్రత్ సాలిహ్ (అ) పైకి సవాలు విసిరారు, నీవు సత్యవంతుడివే అయితే ఏదయినా సూచన (మహత్యం) చూపు అని. దానికి హజ్రత్ సాలిహ్ (అ) అడ ఒంటెను మహత్యంగా వాళ్ళ ముందుంచారు. వారితో ఇది అల్లాహ్ ఒంటె అని, ఇది దాని ఇష్టం వచ్చిన చోటల్లా మేస్తూ తిరుగుతుందని, ఒక దినం త్రాగే నీరంతా కేవలం ఈ ఒంటె కోసమే కేటాయించాలని, మరునటి దినం వాళ్ళ పశువులూ, వాళ్ళూ వాడుకోవాలని అన్నారు. ఇంకా వాళ్ళు దానిపై చెయ్యి చేసుకుంటే కఠిన శిక్ష అవతరిస్తుందని హెచ్చరించారు. దాని మీదట కొన్నాళ్ళ వరకయితే వారు భయపడుతూనే గడిపారు. తరువాత తమలో అందరికన్నా దుర్మార్గుడు, అహంకారి అయిన నాయకుణ్ణి, దాన్ని అంతమొందించమని మొరపెట్టుకున్నారు. అతను ఆ బాధ్యత నెత్తిన వేసుకుని నిలబడ్డాడు. (అల్ ఆరాఫ్ : 73; అష్ షుఅరా:154-156; అల్ కమర్ : 29)

10. అల్ ఆరాఫ్ సూరాలో, ఒంటెను చంపిన తరువాత సమూద్ జనం హజ్రత్ సాలిహ్‌ని 'ఇప్పుడు నీవు మమ్మల్ని భయపెడుతూ ఉన్న ఆ శిక్ష ఏదో తీసుకురా' అని సవాలు విసిరారు అని ఉంది (ఆయత్ 77). హూద్ సూరాలో, హజ్రత్ సాలిహ్ (అ) వారిని ఉద్దేశించి, 'మూడు రోజులు మీరు మీ ఇళ్ళల్లో జల్సాలు జరుపుకోండి, ఆ తరువాత శిక్ష తప్పక వచ్చిపడుతుంది- ఈ హెచ్చరిక అబద్ధమయ్యేది కాదు' అని చెప్పారని ఉంది. (ఆయత్ 65)

11. అంటే అల్లాహ్, ఒకరికి వ్యతిరేకంగా చర్య తీసుకునే ముందు పరిణామాలను గురించి ఒకటికి పదిసార్లు ఆలోచించే ఈ లోకపు రాజులూ, ఏలికల వంటివాడు కాడు. ఆయన అధికారం సర్వోన్నతమయింది. 'సమూద్ జాతి' వారి మద్దతుదారులు ప్రతీకారం తీర్చుకునేందుకు తన మీదికి రాగలిగినంతటి బలవంతులేమోననే సంకోచం ఆయనకు బొత్తిగా లేదు.

ప్రవేశిక

92. అల్ లైల్

పేరు : మొదటి పదం 'వల్లైల్'ని తీసుకుని ఈ సూరా పేరు పెట్టడం జరిగింది.

అవతరణ కాలం : ఈ సూరాలోని విషయం షమ్స్ సూరాతో ఎంతగానో పోలి ఉంది. ఈ రెండు సూరాలు ఒక దానికొకటి వ్యాఖ్యానాలా అనిపిస్తుంది. ఒకే విషయాన్ని షమ్స్ సూరాలో ఒక విధంగా బోధపరిస్తే ఈ సూరాలో మరో విధంగా బోధపరచడం జరిగింది. దీన్నిబట్టి ఈ రెండు సూరాలు దాదాపు ఒకే కాలంలో అవతరించి ఉంటాయని భావించవచ్చు.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : దీని ప్రధాన విషయం, జీవితంలో రెండు విభిన్న మార్గాల వ్యత్యాసం, వాటి పరిణామ ఫలం, పర్యవసానాల తేడాను వివరించడం. చర్చనీయాంశం రీత్యా ఈ సూరా రెండు భాగాల్లో విభక్తమయి ఉంది. మొదటి భాగం తొలి ఆయత్ నుండి 11వ ఆయత్ వరకూ, రెండవ భాగం 12వ ఆయత్ మొదలుకుని చివరి వరకూ ఉంది.

మొదటి భాగంలో తొలుత, మానవాళిలోని వ్యక్తులు, జాతులు, వర్గాలు ప్రపంచంలో చేస్తున్న కృషి, ఆచరణలు, వాటి వైతిక స్వభావం రీత్యా రేయింబవళ్ళ మాదిరిగానే, ఆడమగల మాదిరిగానే తప్పనిసరిగా పరస్పరం భిన్నమయినవి అన్న విషయం తెలుపడం జరిగింది. ఆ తరువాత, ఖుర్‌ఆన్‌లోని చిన్న సూరాల సాధారణ భావప్రకటనా శైలి కనుగుణంగా, మానవ కృషి, ఆచరణల విశాల భాండాగారంలోనుంచి ఒక కోవకు చెందిన మూడు వైతిక ప్రత్యేకతలు, మరో కోవకు చెందిన మూడు వైతిక ప్రత్యేకతలు ఉదాహరణలుగా ఎన్నుకుని ఎత్తి చూపడం జరిగింది. వాటిని ఎన్న తరువాత, ఈ రెంటిలో ఏ కోవకు చెందిన ప్రత్యేకతలు ఏ జీవన విధానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయో, మరే కోవకు చెందిన విశేషాలు వాటికి భిన్నంగా మరే జీవన విధానానికి ప్రతీకలో ప్రతి వ్యక్తి సునాయాసంగా పసిగట్టగలడు. ఈ రెండు విభిన్న మయిన ఉదాహరణలు చిన్న చిన్న అందమయిన వాక్యాల్లో ఆచి తూచి పలికినట్టుగా ముందుకు వస్తాయి. వినగానే మనిషి గుండెల్లో నాటుకుపోతాయి, వాటి మీదే తేలియాడుతూ ఉంటాయి. మొదటి కోవకు చెందిన ప్రత్యేకతలు : మనిషి ధనాన్ని దానం చెయ్యడం, దైవభక్తి, ధర్మనిష్ఠను అవలంబించడం, మంచిని మంచిగానే గుర్తించడం. రెండవ కోవకు చెందిన ప్రత్యేకతలు : మనిషి లోభ గుణానికి లోనవడం, దైవప్రసన్నత అప్రసన్నతల్ని పట్టించుకోకపోవడం, హితబోధను కాదనడం.

ఇది తెలిపిన తరువాత ఇలా బోధించడం జరిగింది : ఈ రెండు వైఖరులు, స్పష్టంగా పరస్పర విరుద్ధమయినవి; వీటి పరిణామాలను బట్టి ఎంత మాత్రం సమానం కావు. నిజానికి ఇవి గుణాత్మకంగా ఎంత విరుద్ధమయినవో ఫలరూపేణా కూడా అంతే విరుద్ధమయినవి. మొదటి వైఖరిని అవలంబించే వ్యక్తి అయినా, సమాజం అయినా, వారి కొరకు, అల్లాహ్ జీవన సన్మార్గాన్ని, సక్రమ మార్గాన్ని సరళతరం చేస్తాడు. తద్వారా వారు సత్కార్యం చెయ్యడం సులువవుతుంది, దుష్కార్యం చెయ్యడం కష్టమవుతుంది. ఇక రెండవ వైఖరిని అవలంబించే వారి కొరకు, జీవన వక్రమార్గాన్ని దుర్మార్గాన్ని అల్లాహ్ సరళతరం చేస్తాడు. చివరికి చెడు పనులు చెయ్యడం వారికి సులభమయి మంచి పనులు చెయ్యడం కష్టమవుతుంది. ఈ ప్రసంగాన్ని ఎంతో ప్రభావవంతమయిన, నేరుగా గుండెల్లో గుచ్చుకునే వాక్యంతో ముగించడం జరిగింది; కడకు మనిషి తన ప్రాణాలనయినా ధారపోయడానికి సిద్ధమయ్యే ఈ ధనరాశులు, మనిషి వెంట అతని గోరీలోకయితే పోవుగదా, మరణానంతరం అవి అతనికి ఎలా ఉపయోగపడుతాయి?

రెండవ భాగంలో కూడా ఇలాగే సంగ్రహంగా మూడు యదార్థాలను వివరించడం జరిగింది. ఒకటి, ఈ ప్రపంచ పరీక్షా స్థలిలో మానవుణ్ణి అల్లాహ్ ఏమీ తెలియని స్థితిలో పడవేయలేదు. జీవితంలోని ఎఱిన్న మార్గాల్లో సరయిన మార్గమేదో మనిషికి తెలిపే భారం ఆయన తన మీద వేసుకున్నాడు. తదనుగుణంగా తన ప్రవక్త, తన గ్రంథం పంపి ఆయన తన ఈ బాధ్యతను నెరవేర్చాడని చెప్పే అవసరం లేదు; ఎందుకంటే ప్రవక్త, ఖుర్ఆన్ రెండూ మార్గం చూపడానికి ప్రత్యక్షంగా కానవస్తున్నాయి. రెండవ యదార్థం ఏమిటంటే, ఇహపరాలు రెంటికీ స్వామి అల్లాహ్యే. ప్రపంచం కోరుకున్నా ఇచ్చేది ఆయనే. పరలోకం కావాలన్నా ఇచ్చేది ఆయనే. ఆయన్ని ఏది కోరాలో నిర్ణయించుకోవలసింది మీరే. మూడవ యదార్థం - దైవసందేశహరుడు, దైవగ్రంథాల ద్వారా తెలిపే మంచిని తిరస్కరించే, సత్యానికి ఎముఖుడయ్యే దౌర్భాగ్యుని కొరకు మండే అగ్ని సిద్ధంగా ఉంది. దైవభక్తి పరాయణుడయిన వ్యక్తి సంపూర్ణ నిస్వార్థతతో కేవలం తన ప్రభువు ప్రసన్నత కొరకు తన ధనాన్ని దైవమార్గంలో ఖర్చుపెడతాడు, తన ప్రభువు ప్రసన్నతకు పాత్రుడవుతాడు. దైవం తన అనుగ్రహంతో అతన్ని ఆనందపరుస్తాడు.

ايَاتُهَا ٢١ سُوۡرَةُ الَّيۡلِ مَكِّيَّةٌ (٩٢) رُكُوۡعُهَا ١

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

وَالَّيۡلِ اِذَا يَغۡشٰى ۙ﴿۱﴾ وَالنَّهَارِ اِذَا تَجَلّٰى ۙ﴿۲﴾ وَمَا خَلَقَ الذَّكَرَ وَالۡاُنۡثٰٓى ۙ﴿۳﴾ اِنَّ سَعۡيَكُمۡ
لَشَتّٰى ؕ﴿۴﴾ فَاَمَّا مَنۡ اَعۡطٰى وَاتَّقٰى ۙ﴿۵﴾ وَصَدَّقَ بِالۡحُسۡنٰى ۙ﴿۶﴾ فَسَنُيَسِّرُهٗ لِلۡيُسۡرٰى ؕ﴿۷﴾

21 ఆయత్‌లు | 92. అల్ లైల్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 11 ఆవరించే నిశీధి మీద ఒట్టు, ప్రకాశించే పగలు మీద ఒట్టు, ఆడ, మగలను సృష్టించిన శక్తి మీద ఒట్టు, నిజానికి మీరు చేసే ప్రయత్నాలన్నీ భిన్నమయినవి.[1] (దైవ మార్గంలో) దానం చేసినవాడు, (దైవ అవిధేయతకు) దూరంగా ఉండేవాడు, మంచిని సత్య మయినదిగా నమ్మేవాడు[2] – ఇతనికి మేము సులువయిన మార్గాన్ని సులభతరం చేస్తాము.[3]

1. రేయింబవళ్ళను, స్త్రీపురుషుల పుట్టుకను సాక్షిగా నిలిపి చెప్పదలచిన అసలు విషయం ఇదే. అంటే, రేయింబవళ్ళు, ఆడా మగా పరస్పరం భిన్నమయినట్లే, వీటిలో ప్రతి రెండి ప్రభావాలూ పర్యవసానాలూ పరస్పరం విరుద్ధమయినట్లే, మీరు ఏ మార్గాలలో, ఏ లక్ష్యాలను సాధించాలని ప్రయత్నిస్తున్నారో ఆ మార్గాలు, ఆ లక్ష్యాలు కూడా స్వరూప స్వభావాల రీత్యా భిన్నమయినవి, తమ పరిణామాల దృష్ట్యా విరుద్ధమయినవి అని భావం. ఆ తరువాతి ఆయత్‌లలో, ఈ ప్రయత్నాలన్నింటినీ స్థూలంగా రెండు విధాలుగా విభజించడం జరుగుతుంది.

2. ఇది మానవ ప్రయత్నాలలో ఒక రకం. ఇందులో మూడు విషయాలు పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ఈ విషయాలను పరిశీలనగా చూసినట్లయితే అవి సకల సద్గుణాల సంగ్రహ రూపాలని తెలుస్తుంది. ఒకటి, మనిషి ధనపిపాసకు లోనవరాదు. దానికి బదులు దైవం తనకు ప్రసాదించినంత మేరకే తన ధనాన్ని, విశాల హృదయంతో అల్లాహ్, ఆయన దాసుల హక్కులు నెరవేర్చ దానికి, సత్కార్యాలకు తోటి మానవుల సహాయార్థం ఖర్చుపెట్టాలి. రెండు, అతని హృదయంలో దైవభీతి స్థానమేర్పరచుకోవాలి, అతను తన నడవడిలో, చేసే పనుల్లో, సాంఘిక జీవితంలో, ఆర్థిక రంగంలో–ఇతర జీవన రంగాలన్నింటిలోనూ దైవాగ్రహానికి దారితీసే పనులకు దూరంగా మెలగాలి. మూడు, అతను మంచిని ధ్రువపరచాలి. మంచి అన్నది చాలా విస్తృతార్థంగల పదం. ఇందులో విశ్వాసాలు, ప్రవర్తన, ఆచరణ– మూడింటిలోని మంచీ చేరి ఉంది. విశ్వాసాలలో మంచిని ధ్రువపరచడమంటే, బహు దైవారాధన, నాస్తికత, దైవతిరస్కారాలను వదలి మనిషి దేవుని ఏకత్వం, పరలోకం, దైవ దౌత్యం సత్యమయినవని నమ్మాలి. ప్రవర్తనలో, ఆచరణలో మంచిని ధ్రువపరచడమంటే మనిషి అసంకల్పితంగా, ఎలాంటి నిర్దిష్ట వ్యవస్థ లేకుండా మంచి పనులు చేయడమన్నది కాదు. మనిషి మంచికీ, సత్క్రియలకు దైవం నిర్ణయించిన వ్యవస్థను సరయినదిగా అంగీకరించాలి; అది సకల సత్కార్యాలను, వాటి సమస్త స్వరూప స్వభావాలతో ఒక వ్యవస్థగా సమీకరిస్తుంది. దాని సమగ్ర నామమే షరీఅత్ – దైవం నిర్ణయించిన ధర్మశాస్త్రం.

3. ఈ విధంగా చేసిన కృషికి ఫలితం ఇది. సులవయిన మార్గమంటే మానవుని నైజానికి అనుగుణ్యమయిన మార్గమని, మనిషిని, ఈ విశ్వాన్నంతటినీ సృజించిన కర్తకు ఇష్టమయిన మార్గమని, ఇందులో మనిషి తన మనస్సాక్షికి వ్యతిరేకంగా

నడవలసిన పనిలేదని భావం. మనిషి తన శరీరం, అంతర్యం, మేధ, బుద్ధివివేకాల శక్తుల్ని బలవంతపెట్టి వాటి ఉనికికి విరుద్ధమయిన పనులు వాటి చేత చేయించడు, ఈ శక్తుల ఉనికికి అనుగుణ్యమయిన పనులనే చేయిస్తాడు. ఇందులో మనిషికి పాపభూయిష్ఠమయిన జీవితంలో అడుగడుగునా ఎదురయ్యే పోరాటం, అంతరాయం, సంఘర్షణలు ఎదురుపడవు. పైగా మానవ సమాజంలో అన్ని వైపులా అతనికి శ్రేయం, శాంతి, గౌరవ మర్యాదలు ప్రాప్తమవుతాయి. అంతేగా మరి, తన సంపదను దేవుని దాసుల మేలుకోసం వినియోగించేవాడు, ప్రతి వ్యక్తితోనూ సవ్యంగా ప్రవర్తించేవాడు, తన జీవితాన్ని నేరాల నుండి, పాప కార్యాల నుండి చెడు నడత నుండి కాపాడుకుని, పరిశుద్ధంగా జీవించేవాడు, తన వ్యవహారాల్లో సూటిగా వ్యవహరించేవాడు, సత్యమే పలికేవాడు, ఎవరికీ మోసం చెయ్యనివాడు, మాట తప్పనివాడు, అపనమ్మకంగా వ్యవహరించనివాడు – ఎవరికయినా ద్రోహం, అన్యాయం, అక్రమం చేస్తాడనే సంశయం ఉండదు. ప్రతి వ్యక్తితోనూ సద్వర్తన కనబరుస్తాడు, అతని స్వభావ శీలాలను వేలెత్తి చూపే ఆస్కారం ఎవరికీ కలగదు – ఇలాంటి వాడు, ఎంతగా చెడిపోయిన సమాజంలో నివసిస్తూ ఉన్నప్పటికీ అతన్ని గౌరవించడం జరుగుతుంది. అతనంటే మనస్సులు తామై ఆకర్షితమవుతాయి. కన్నుల్లో అతని పట్ల ఆదరణా భావాలు తొణికిసలాడతాయి. అతని హృదయమూ, అంతరాత్మ కూడా సంతృప్తిగా ఉంటాయి. అతనికి సమాజంలోనూ హుందా గల స్థానం ప్రాప్తిస్తుంది. దుర్వర్తనుడయిన వ్యక్తికి ఆ స్థానం ఎన్నటికీ రాదు. ఈ మాటనే **నహ్ల్** సూరాలోనూ తెలుపడం జరిగింది: 'రుజువర్తనుడయిన వ్యక్తి – పురుషుడయినా, స్త్రీ అయినా, విశ్వాసి అయినట్లయితే – మేము అతనికి ఉత్తమ జీవితం గడప వీలు కల్పిస్తాము' (ఆయత్ 97). ఈ మాటనే **మర్యమ్** సూరాలో ఇలా వివరించడం జరిగింది: 'విశ్వసించిన వారు, సత్కార్యాలాచరించిన వారు – ఇలాంటి వారి కొరకు కారుణ్య ప్రభువు (ప్రజల్లో) ప్రేమను సృజిస్తాడు' (ఆయత్ 96). వాస్తవానికి ఈ మార్గాన నడిచే మనిషి ప్రపంచం నుంచి పరలోకం వరకు ఆనందమయమయిన జీవితం, తృప్తినిండిన మనుగడ సాగిస్తాడు. ఈ సద్వర్తన వల్ల కలిగే పరిణామాలు తాత్కాలికమయినవీ, ఆ సమయానికే పరిమితమయేవీ కావు. అవి శాశ్వతమయినవి, అనశ్వరమయినవి.

'ఇతనికి మేము సులువయిన మార్గాన్ని సులభతరం చేస్తాము' అని అతన్ని గురించి దైవం సెలవిచ్చాడు. భావమేమిటంటే, అతను 'మంచి'ని ధ్రువీకరించి, ఆ మార్గమే తనకు తగినదని, తనకు చెడు మార్గం తగదని నిర్ణయించుకుని, ఆచరణాత్మకంగా, ధన త్యాగానికి సిద్ధమయి, నిష్కామగరిష్ఠ జీవితాన్ని అవలంబించి తన ధ్రువీకరణ నిజమయిందని రుజువు చేసుకుంటే అల్లాహ్ అతనికి ఆ మార్గాన్ని తప్పక సుగమం చేస్తాడు. అతనికి అపరాధం చెయ్యడం కష్టం, సత్కార్యం చెయ్యడం సులువయిపోతుంది. అధర్మమయిన సొమ్ము అతని ముందుకు వచ్చినప్పుడు అది లాభకరమయినదని తలపోయడు. అది అతనికి ముట్టుకోలేని నివ్వు కడికలా కనిపిస్తుంది. దుష్ట అవకాశాలు ఎదురయినప్పుడు, రుచులు జుర్రుకునే సదవకాశాలని భావించి వాటి వైపునకు గెంతడు, అవి నరక కూపానికి ద్వారాలని తలంచి వాటికి దూరంగా పారిపోతాడు. సమాజ్ అతనికి భారమనిపించదు. వాస్తవంగా సమయం వచ్చినప్పుడు దాన్ని నిర్వర్తించనంత వరకు అతనికి స్థిమితం ఉండదు. జకాత్ చెల్లించేటప్పుడు అతని మనసు నొవ్వదు. తన సొమ్ములో నుంచి జకాత్‌ను తీసి చెల్లించనంత వరకు ఆ సొమ్ము అతనికి అపరిశుద్ధంగా కానవస్తుంది. అంటే అడుగడుగునా అతనికి సన్మార్గాన నడిచే సద్బుద్ధి, దైవ సహకారం ప్రాప్తమవుతాయన్న మాట. పరిస్థితులు అతనికి సానుకూలమవుతాయి. అతనికి సకల విధాలా సహాయమూ లభిస్తుంది.

ఇక్కడ ఒక చిన్న ప్రశ్న. ఈ మార్గాన్నే ఇంతకు పూర్వం **'బలద్'** సూరాలో దుర్గమమయిన కొండ దారిగా పేర్కొనడం జరిగింది. ఇక్కడేమో సరళమయిందిగా వర్ణించబడుతోంది. ఈ రెంటినీ సమన్వయపరచడం ఎలా? సమాధానం : ఈ దారిన నడిచే ముందు మనిషికి ఇది కఠినమయిన కొండ బాటగానే కానవస్తుంది. దాన్ని ఎక్కడానికి అతను తన మనోకాంక్షలతో, ప్రపంచ వ్యామోహపరులయిన తన కుటుంబ సభ్యులతో, తన బంధుగణంతో, మిత్రబృందంతో, తాను నిత్య వ్యవహారాలు జరిపే వారందరితో, వీరందరికంటే అధికంగా షైతాన్‌తో పోరాడవలసి ఉంటుంది. వీరిలోని ప్రతి ఒక్కరూ అవాంతరాలూ అవరోధాలూ సృష్టిస్తుంటారు, ఆ మార్గాన్ని భయానకమయిందిగా చిత్రిస్తారు. కాని మనిషి మంచిని ధ్రువీకరించి ఆ దారిలోనే నడవాలని సంకల్పించుకున్నప్పుడు, తన సొమ్మును దైవ మార్గంలో ఖర్చుపెట్టి, నిష్ఠను అవలంబించి, తన సంకల్పాన్ని ఆచరణ రూపేణ బలపరచుకున్నప్పుడు ఈ కొండ బాటలో పైకెక్కడం అతనికి సులువవుతుంది. నైతిక పతనాల గోతుల్లోకి దొర్లడం అతనికి కఠినమనిపిస్తుంది.

وَ اَمَّا مَنۡۢ بَخِلَ وَاسۡتَغۡنٰى ۙ﴿۸﴾ وَكَذَّبَ بِالۡحُسۡنٰى ۙ﴿۹﴾ فَسَنُيَسِّرُهٗ
لِلۡعُسۡرٰى ؕ﴿۱۰﴾ وَمَا يُغۡنِىۡ عَنۡهُ مَالُهٗۤ اِذَا تَرَدّٰى ؕ﴿۱۱﴾

పిసినారితనం చూపిన వాడు, (తన దైవం పట్ల) ఉపేక్షాభావం కనబరచినవాడు, మంచిని త్రోసిపుచ్చిన వాడు[4] – ఇతని కోసం మేము కష్టతర మార్గానికి పోయే సౌలభ్యం కల్పిస్తాము.[5] అతను అంతమయి సమసిపోయినప్పుడు అతని సొమ్ము అతనికి ఎలా ఉపకరిస్తుంది?[6]

4. ఇది మానవ కృషికి మరో రూపం. ఇందులోని ప్రతి అంశం మొదటి రూపంలోని ప్రతి అంశానికీ భిన్నమయింది. పిసినారితనం అంటే సాధారణంగా చెప్పుకునే పిసినారితనం కాదు. మనిషి ఒక్కొక్క రూపాయి కూడబెట్టి దాన్ని తన కోసమూ ఖర్చుపెట్టకుండా, తన వారి కోసమూ ఖర్చుపెట్టకుండా కనబరిచే పిసినిగొట్టుతనం కాదు. ఇక్కడ పిసినిగొట్టుతనం అంటే దైవ మార్గంలో, సత్కార్యాల్లో, ప్రజాశ్రేయ కార్యాల్లో ధనం ఖర్చు చెయ్యకపోవడం అని అర్థం. ఈ నిర్వచనం ప్రకారం, తనకోసం, తన భోగ విలాసాల కోసం, తన అభిరుచుల పరిపూర్తి కోసం, తన సరదాలు తీర్చుకోవడం కోసం, తన కాలక్షేపాల కోసం మనసారా ధనం ధారబోసి సత్కార్యాల కోసం పైసా కూడా వెలికి తీయని వ్యక్తి పిసినారిగా పరిగణించబడతాడు. ఈ వ్యక్తి ఏ ప్రజాహిత కార్యానికి ఖర్చుపెట్టినప్పటికీ దానికి ప్రతిఫలంగా పేరు ప్రతిష్ఠలు, అధికారుల మెప్పుదల, వారి అండదండలు లేదా మరే విధమయిన ప్రయోజనమయినా లభించే అవకాశం ఉంటేనే ఖర్చుపెడతాడు.

'ఉపేక్షా భావం కనబరచడం' అంటే మనిషి ప్రపంచంలో లభించే భౌతిక ప్రయోజనాలనే తన కృషి, శ్రమ, యత్నాలన్నింటి లక్ష్యంగా చేసుకుని దైవాన్ని పూర్తిగా విస్మరించి, ఆయన ఏ క్రియలకు ఆనందిస్తాడో, ఏ చర్యలకు ఆగ్రహిస్తాడో ఖాతరు చెయ్యకుండా మెలగడం అన్నమాట.

'మంచిని త్రోసిపుచ్చడం' అంటే దాని వివరాలనుబట్టి 'మంచి'ని సత్యమని భావించడానికి వ్యతిరేకం. 'మంచి'ని ధ్రువీకరించడ మంటే ఏమిటో పూర్వం విశదీకరించినందువల్ల ఇక్కడ దాని వివరణ అనవసరం.

5. ఈ బాటను కఠినమయిందనడానికి కారణం ఈ దారిన నడిచేవాడు భౌతిక ప్రయోజనాలు, ప్రాపంచిక రుచులు, బాహ్య పరమయిన విజయాలు లభిస్తాయన్న లాలసలోపడి దీని వైపునకు వచ్చినా అతను అనునిత్యం తన నైజంతో, తన అంతరాత్మతో, విశ్వకర్త నిర్మించిన నియమాలతో, తన చుట్టువట్ల ఉన్న సమాజంతో పోరాడక తప్పని పరిస్థితి ఏర్పడటం. ఆ పరిస్థితుల్లో సత్యసంధత, నీతితత్పరత, విశ్వసనీయత, ఉదాత్తత, సచ్చరిత, సౌశీల్యతల్లాంటి గుణాల పరిధుల్ని అతిక్రమించి అతను తన స్వార్థాన్ని, కాంక్షల్ని తీర్చుకోవడానికి అన్ని విధాలా యత్నిస్తాడు. అతని వ్యక్తిత్వం వల్ల మానవులకు మేలుకు బదులు కీడే కలుగుతుంది. ఇతరుల హక్కుల్ని, మర్యాదల్ని కాలరాస్తూ, అతను స్వయంగా తన దృష్టిలోనూ నీచుడయిపోతాడు, తాను నివసించే సమాజంలో నయితం అడుగడుగునా పోరాడుతూనే ముందుకు సాగవలసి ఉంటుంది. అతను బలహీనుడయితే ఈ వైఖరి కారణంగా నానా శిక్షలు అనుభవించవలసి ఉంటుంది. ధనవంతుడో, బలవంతుడో, పలుకుబడి కలవాడో అయినట్లయితే ప్రపంచం అతని శక్తి ముందు అణిగిమణిగి ఉన్నా ఎవరి హృదయంలోనూ అతని పట్ల శ్రేయోభిలాష, గౌరవం, ప్రేమ భావాలు కలగవు. చివరికి అతని సహచరులు నయితం అతన్ని ఒక దుష్టుడుగానే పరిగణిస్తారు. ఈ వ్యవహారం కేవలం వ్యక్తుల వరకే పరిమితం కాదు. ప్రపంచంలోని గొప్ప గొప్ప బలోపేత జాతులు నయితం నైతికతా పరిధుల్ని అతిక్రమించి తమ శక్తి, సంపదల గర్వంతో విర్రవీగుతూ చెడు పోకడలకు పాల్పడితే ఒకవైపున ప్రపంచమూ వాటి శత్రువయిపోతుంది, మరో వైపున ఆ సమాజంలో నేరాలు, ఆత్మహత్యలు ప్రబలిపోతాయి. మత్తు పదార్థాలు మామూలయిపోతాయి, దుష్టరోగాలు వ్యాపిస్తాయి. కుటుంబ వ్యవస్థ విచ్ఛిత్తి, యువతరం మార్గభ్రష్టత ముందుకు వస్తాయి. వర్గ సంఘర్షణలు, అన్యాయం, అక్రమం, దోపిడి మొదలయినవి సర్వసామాన్యమయిపోతాయి. చివరికి అలాంటి జాతి అత్యున్నత శిఖరాల నుండి పడిపోయినప్పుడు ప్రపంచ

إِنَّ عَلَيْنَا لَلْهُدَىٰ ﴿١٢﴾ وَإِنَّ لَنَا لَلْآخِرَةَ وَالْأُولَىٰ ﴿١٣﴾ فَأَنذَرْتُكُمْ نَارًا تَلَظَّىٰ ﴿١٤﴾

12 - 21 నిస్సందేహంగా మార్గం చూపడం మా బాధ్యత.[7] మరి మేమే వాస్తవంగా, పరలోకానికీ ప్రపంచానికీ స్వాములము.[8] కాగా, నేను మీకు హెచ్చరిక చేసివేశాను–మంటలు క్రక్కే నిప్పును గురించి–

చరిత్రలో తనకు శాపగ్రస్త, దూషిత స్థానం తప్ప మరేమీ మిగుల్చుకోపోడు.

'ఇతని కోసం మేము కష్టతర మార్గానికి పోయే సౌలభ్యం కల్పిస్తాము' అంటే అతనిలోని మంచి మార్గాన పయనించే శక్తిని, సద్బుద్ధిని హరింపజెయ్యడం జరుగుతుంది; చెడు ద్వారాలు తెరచుకుంటాయి, దానికి కావలసిన వనరుల్ని అతనికి సమకూర్చడం జరుగుతుంది. చెడు ఆచరించడం అతనికి సులభతర మవుతుంది. మంచి చెయ్యాలన్న తలంపుతోనే అతని ప్రాణం సంకటంలో పడుతుంది అని భావం. ఈ స్థితినే ఖుర్‌ఆన్‌లో మరోచోట ఈ విధంగా వివరించడం జరిగింది : 'అల్లాహ్ సన్మార్గం చూపదలచిన వారి హృదయాన్ని ఇస్లామ్ కొరకు విప్పారజేస్తాడు. అపమార్గాన పడవెయ్యగోరినవారి గుండెల్ని కుంచింపజేస్తాడు. ఇంకా (ఇస్లామ్ తలంపురాగానే) అతని ప్రాణం ఆకాశానికి ఎగిసిపోయిన (అనుభూతి కలిగేలా) దాన్ని అదిమి వేస్తాడు' (అన్ ఆమ్ : 125). మరో చోట ఇలా సెలవియ్యడం జరిగింది: 'నిస్సందేహంగా నమాజ్ అత్యంత కష్టమయిన పనియే, కాని విధేయతాతత్పరులయిన దాసులకు కాదు' (అల్ బకర: 46). ద్వంద్వ నీతిపరులను గురించి ఇలా ప్రస్తావించడం జరిగింది: 'వారు సమాజ్‌కు వచ్చినా కనమనసలాడుతూ వస్తారు. దైవమార్గంలో ఖర్చుపెట్టినా అయ్యమనస్కంగా ఖర్చుపెడతారు' (అత్ తౌబా:54). ఇంకా, "దైవమార్గంలో ఏమయినా ఖర్చు పెట్టినప్పుడు అది తమపై బలవంతాన రుద్దిన జుర్మానా? అని భావించేవారూ వీరిలో ఉన్నారు" (అత్ తౌబా : 98).

6. మరో విధంగా దీని భావమేమిటంటే – ఒక రోజు అతను ఎలాగూ మరణించవలసి ఉంది. ఇక్కడ భోగవిలాసాల కోసం సమకూర్చుకున్నదంతా అతను ఇక్కడే వదలి వెళ్ళవలసి ఉంది. అతను తన పరలోకం కొరకు ఏదయినా సంపాయించుకుని తీసుకుపోకపోతే ఈ ధనరాశులు అతనికి అక్కడ ఎలా ఉపయోగ పడతాయి? గోరీలోకి తాను ఏ బంగళా, ఏ కారు, ఏ ఆస్తి పాస్తులు, ఏ ధనరాశులూ తీసుకుపోలేదు కదా?

7. అంటే మనిషిని సృష్టించినవాడవడం చేత ఆ పరమ ప్రభువు, తన ఔచితీ విజ్ఞత, తన న్యాయశీలత, తన అపార కరుణా తత్పరతల కారణంగా మనిషిని ఏమీ తెలియని స్థితిలో పడల రాదని, ఆ బాధ్యతను తన మీద వేసుకున్నాడు. మనిషికి రుజుమార్గమేదో, అపమార్గాలేవో, మంచి ఏదో, చెడు ఏదో, ధర్మమేదో, అధర్మమేదో, ఏ వైఖరి వల్ల అతను విధేయుడయిన దాసుడవుతాడో, మరే వైఖరి మూలంగా అవిధేయుడయి పోతాడో వివరించే గురుతర బాధ్యత తానే వహించాడు. ఈ విషయాన్ని 'నహ్ల్' సూరాలో ఇలా బోధించడం జరిగింది: "వక్రమార్గాలెన్నో ఉన్న స్థితిలో రుజుమార్గం చూపడం అల్లాహ్ బాధ్యతే" (అయత్ 9). (వివరణకు చూడండి ఖుర్‌ఆన్ అవగాహనం, సం. 4, అన్ నహ్ల్ : పాదసూచి 9)

8. ఈ వచనానికి అనేక అర్థాలున్నాయి. అన్నీ సరయినవే. 1. ఇహలోకం మొదలుకుని పరలోకం వరకు ఎక్కడా నీవు మా పట్టుకు బయటలేవు. ఎందుకంటే ఆ ఉభయ లోకాలు మాకు చెందినవే. 2. మా స్వామ్యం, ఇహమూ పరమూ రెంటిపైనా ఎట్టి పరిస్థితిలోనూ సుస్థాపితమయి ఉంది – మీరు మేము చూపెట్టిన మార్గాన నడిచినా నడవకపోయినా. అపమార్గాన్ని అవలంబిస్తే మాకేమీ హాని కలిగించలేరు, మీకే నష్టం. మీరు సన్మార్గాన్ని అవలంబిస్తే మాకేమీ ఒరగదు, దాని వల్ల మీకే లాభం. మీ అవిధేయత వల్ల మా సంపద ఏ మాత్రం తరగదు, మీ విధేయత వల్ల అది పెరగనూ పెరగదు. 3. ఉభయ లోకాల స్వాములము మేమే. ఇహం కావాలన్నా మా నుండే మీకు ప్రాప్తమవుతుంది, పరలోక ప్రయోజనం కావాలన్నా దాన్ని అనుగ్రహించే అధికారమూ మా చేతుల్లోనే ఉంది. ఈ విషయాన్నే **'ఆలి ఇమ్రాన్'** సూరా 145వ ఆయత్‌లో ఇలా చెప్పడం జరిగింది: "ప్రపంచ ప్రతిఫల దృష్టితో శ్రమించే వ్యక్తికి మేము ప్రపంచంలోనే ఇచ్చివేస్తాము. పరలోక ప్రతిఫల సంకల్పంతో పనిచేసే వానికి మేము వరలోకంలోనే ప్రసాదిస్తాము." దీన్నే **'షూరా'** సూరా 20వ ఆయత్‌లో ఇలా తెలుపడం జరిగింది: 'పరలోకపు పంటను కోరుకునే వాని పంటను మేము పెరగనిస్తాము. ఇహలోకపు పంట కావాలనుకునే వానికి ప్రపంచంలోనే ఇస్తాము, కాని పరలోకంలో అతని వాటా ఉండదు.' (వివరాలకు చూడండి: ఖుర్‌ఆన్ అవగాహనం, సం. 2, ఆలి ఇమ్రాన్: పాదసూచి 105; సం. 7, షూరా: పాదసూచి 37)

لَا يَصْلٰىهَآ اِلَّا الْاَشْقَى ﴿١٥﴾ الَّذِىْ كَذَّبَ وَتَوَلّٰى ﴿١٦﴾ وَسَيُجَنَّبُهَا الْاَتْقَى ﴿١٧﴾
الَّذِىْ يُؤْتِىْ مَالَهٗ يَتَزَكّٰى ﴿١٨﴾ وَمَا لِاَحَدٍ عِنْدَهٗ مِنْ نِّعْمَةٍ
تُجْزٰٓى ﴿١٩﴾ اِلَّا ابْتِغَآءَ وَجْهِ رَبِّهِ الْاَعْلٰى ﴿٢٠﴾ وَلَسَوْفَ يَرْضٰى ﴿٢١﴾ ع ١

అందులో కాలేవాడు తిరస్కరించి విముఖుడయిన మహా దౌర్భాగ్యుడు తప్ప మరెవడూ కాడు. పరిశుద్ధుడవడానికి తన సొమ్మును ఇచ్చి వేసే అత్యంత నిష్ఠాపరుడిని దానికి దూరంగా ఉంచడం జరుగుతుంది.[9] అతను బదులు చెల్లించడానికి అతనిపై ఏ ఒక్కరి ఉపకారమూ లేదు, అతను కేవలం తన పరమోన్నత ప్రభువు ప్రసన్నతను పొందడానికి మాత్రమే ఈ పని చేస్తాడు.[10] ఆయన (అతనంటే) తప్పక సంతసిస్తాడు.[11] (ع ١)

9. అత్యంత కఠినాత్ముడు తప్ప మరెవడూ ఆ అగ్నిలోకి పోడనీ, అత్యంత నిష్ఠాపరునికి తప్ప మరెవరికీ దాన్నుండి రక్షణ లభించదనీ దీని అర్థం కాదు. రెండు అత్యంత వ్యతిరేకమయిన పాత్రల్ని ఎదురుబొదురుగా నిలిపి వాటి అత్యంత విరుద్ధమయిన ముగింపును ఎత్తిచూపడమే ఇక్కడ అసలు ఉద్దేశ్యం, ఒక వ్యక్తి దైవాన్ని, దైవప్రవక్త బోధనల్నీ తిరస్కరించి విధేయతా మార్గానికి విముఖుడయినవాడు. రెండవ వ్యక్తి విశ్వసించడమే కాక అత్యంత చిత్తశుద్ధితో, ఎలాంటి ప్రదర్శనాబుద్ధి, పేరూ ప్రతిష్ఠల కాంక్ష లేకుండా కేవలం అల్లాహ్ దృష్టిలో పరిశుద్ధ వ్యక్తిగా అలరారాలన్న తపనతో తన ధనాన్ని దైవమార్గంలో ఖర్చుపెట్టేవాడు. ఈ రెండు పాత్రలు అనాడు మక్కా సమాజంలో అందరి ఎదుట కానవస్తున్నాయి. నరకాగ్నిలో రెండవ కోవకు చెందిన శీల స్వభావాలు గల వ్యక్తి కాదు, మొదటి స్వభావం గలవాడే మాడిపోతాడు అనీ, ఆ మంటల నుండి మొదటి స్వరూప స్వభావాలు గలవాడు కాదు, రెండవ శీల స్వభావాలు గలవాడే రక్షణ పొందుతాడు అని ఎవరి పేరూ ఎత్తకుండా తెలుపడం జరిగింది.

10. ఇది ఆ నిష్ఠాపరుడయిన వ్యక్తి చిత్తశుద్ధికి మరింత వివరణ. అతను తన ధనాన్ని ఏ జనుల కొరకు ఖర్చు పెడుతున్నాడో వారు పూర్వం అతనికి ఏ ఉపకారమూ చేయలేదు. అతను వారి రుణం తీర్చుకోడానికో లేదా వారి నుండి మరింత లాభం పొందడానికో వారికి ఈ కానుకలు, బహూకరణలు అందించి ఈ విందులతో సంతోషపెట్టడం లేదు. కాని అతను తన మహోన్నత ప్రభువు ప్రసన్నతను పొందడానికి ఈ జనులకు సహాయపడుతున్నాడు. దీనికి ముందు కూడా వారు తనకు చేసిన ఉపకారమేదీ లేదు. ఇక మీదట కూడా ఏదయినా ఉపకారం వారు చేస్తారని అతను ఆశించడమూ లేదు. దీనికి అత్యుత్తమ ఉదాహరణ హజ్రత్ అబూ బక్ర్ (ర) వ్యక్తిత్వం. మక్కా మహానగరంలో బలహీనులు, అశక్తులయిన బానిస స్త్రీ పురుషులు ఇస్లాం స్వీకరించిన నేరానికి వారి యజమానులు వారిని నిరంతరం హింసలకు గురిజేసేవారు. హజ్రత్ అబూ బక్ర్ (ర) వారి యజమానులకు డబ్బు చెల్లించి వారిని విడుదల చేయించేవారు. ఆ విధంగా వారిని యజమానుల దౌర్జన్యం నుంచి తప్పించేవారు. ఇబ్ను జరీర్, ఇబ్ను అసాకర్ తమ గ్రంథాల్లో ఆమిర్ బిన్ అబ్దుల్లా బిన్ జుబైర్ ఉల్లేఖించిన ఈ ఉల్లేఖనాన్ని ఉటంకించారు: "హజ్రత్ అబూ బక్ర్ (ర) ఈ విధంగా ఆ నిరుపేద బానిస స్త్రీ పురుషుల కొరకు ధనాన్ని ఖర్చుపెట్టడం చూసి ఆయన తండ్రి, 'నాయనా, నేను చూస్తూనే ఉన్నాను, నీవు బలహీనులకు బానిసత్వం నుండి విముక్తిని కల్పిస్తున్నావు. కాని బలవంతులయిన యువకుల విడుదల కోసం ఆ ధనాన్ని వెచ్చించినట్లయితే వారు నీకు బలాన్ని చేకూర్చేవారు' అని చెప్పగా హజ్రత్ అబూ బక్ర్, 'నాన్నా నేను కోరుకునేది అల్లాహ్ ప్రసాదించే ప్రతిఫలాన్ని' అని బదులిచ్చారు."

11. దీనికి రెండు అర్థాలు వర్తిస్తాయి. రెండూ సరయినవే. 1. అల్లాహ్ అతని పట్ల తప్పక ప్రసన్నుడవుతాడు. 2. అతి త్వరలో అతన్ని అల్లాహ్ ఎంతగానో అనుగ్రహిస్తాడు, అది చూసి అతను ఆనందిస్తాడు.

ప్రవేశిక

93. అజ్ జుహా

పేరు : మొదటి పదం **వజ్జుహా** ఈ సూరా పేరుగా నిర్ణయించబడింది.

అవతరణ కాలం : ఇది మక్కా కాలంలోని తొట్టతొలి దినాలలో అవతరించినట్లు ఇందులోని విషయాలు వెల్లడిస్తున్నాయి. ఇతర ఉల్లేఖనాల ద్వారా తెలిసే ఉదంతాల ప్రకారం, కొంతకాలం వహీ అవతరణ నిలిచిపోయింది. ఈ కారణంగా మహనీయ ముహమ్మద్ (స) చాలా ఆందోళన చెందారు. తన వల్ల ఏదయినా తప్పు జరిగి, ప్రభువు తన పట్ల అయిష్టత చెంది, తనను వదిలి వెయ్యలేదుకదా అన్న సంశయం ఆయనను మాటిమాటికీ పీడించసాగింది. వహీ అవతరణా ధారను అయిష్టత కారణంగా ఆపి వెయ్యలేదని, ప్రకాశమానమయిన పగటి తరువాత ప్రశాంతప్రదమయిన రేయి ఆవరించడంలోగల ఔచిత్యమే దీని వెనుక కూడా ఉన్నదని ఆయనకు సంతృప్తి కలిగించడం జరిగింది. అంటే తీక్షణమయిన వహీ కాంతి తనపైన ఎడతెగకుండా పడుతూ ఉంటే తన నాడీ మండలం దాన్ని భరించడం కష్టం. అందువల్ల మధ్యలో ఇలా ఆటవిడుపునిచ్చి తనకు ప్రశాంతి ప్రసాదించడం జరిగిందని తెలుపడం జరిగింది.

ఇలాంటి స్థితి ప్రవక్తకు దైవదౌత్య ప్రారంభకాలంలో ఎదురయ్యేది. అప్పుడు వహీ తీవ్రతను సహించగల నిబ్బరం ఇంకా ఆయనకు పూర్తిగా అలవడలేదు. ఆ కారణంగా మధ్యమధ్యలో ఇలాంటి విరామం అవసరమయ్యేది. దీన్ని మేము ముద్దస్సిర్ సూరా ప్రవేశికలో వివరించాము. ముజ్జమ్మిల్ సూరా 5వ పాదసూచిలోనూ వహీ అవతరణ ఎంత తీవ్రమయిన ప్రభావాన్ని ఆయన నాడీ మండలంపైన వేసేదో కూడా మేము వివరించాము. ప్రవక్త మహనీయులు (స) దాన్ని భరించే శక్తిని సంతరించుకున్న తరువాత సుదీర్ఘమయిన విరామం అవసరం లేకపోయింది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : ప్రధాన విషయం, ప్రవక్త మహనీయులకు ఓదార్పునివ్వడం, వహీ ఆగిపోవడం వల్ల ఆయనకు గలిగిన మనస్తాపాన్ని దూరం చెయ్యడం. ప్రకాశమానమయిన పగలునూ, రాత్రి అందజేసే ప్రశాంతినీ సాక్షిగా పేర్కొని ఆయనను ఊరడించడం జరిగింది; మీ ప్రభువు మిమ్మల్ని ముమ్మాటికీ వదలివెయ్యలేదు, ఆయనకు మీ పట్ల ఆగ్రహం కూడా లేదు అని భరోసా ఇచ్చిన తరువాత ఆయనకు శుభవార్త తెలుపడం జరిగింది - ఇస్లామీయ సందేశపు ఈ ప్రారంభకాలంలో తనకు ఎదురవుతున్న కఠినతర పరిస్థితులు ఇంకా కొన్ని రోజుల వరకే. ఆ తరువాత ఒక్కొక్క దశ వెనుకటి దశకన్నా మెరుగవుతూ ఉంటుంది. మరెంతో కాలం పట్టదు, అల్లాహ్ మీపైన తన దయానుగ్రహాలను మీ సంతోషం మేరకు వర్షింపజేస్తాడు. ఇది ఖుర్ఆన్ చేసిన భవిష్యవాణుల్లో అక్షరాలా రుజువయిన ప్రస్ఫుట భవిష్యవాణి. వాస్తవానికి దీన్ని ప్రకటించినప్పటి పరిస్థితుల్నిబట్టి చూస్తే ఇది నిజమయ్యే సూచనలు బహుదూరాల వరకు కానరావు. ఆనాడు మక్కాలో నిస్సహాయ స్థితిలో ఉన్న ఒక వ్యక్తి మూర్ఖత్వంతో కొట్టుమిట్టాడుతున్న జాతి మొత్తాన్ని ఎదిరించి ఇంతటి అద్భుతమయిన విజయాన్ని సాధించడం ఊహకందని విషయం.

తరువాత అల్లాహ్ తన ప్రేమ పాత్రుడయిన ప్రవక్త (స) ను ఉద్దేశించి, "మేము నిన్ను వదిలివేసి, నీపైన ఆగ్రహించామనే ఆందోళన నీకు ఎలా కలిగింది? మేము నీవు పుట్టిన రోజు నుంచి నీపైన దయచూపుతూనే వచ్చామే! నీవు అనాథగా పుట్టావు, మేము నీ పోషణకు, రక్షణకు అత్యుత్తమమయిన ఏర్పాటు చేశాము. సన్మార్గమేదో నీకు తెలియని స్థితిలో మేము నీకు మార్గం చూపాము. నిరుపేదవయిన నిన్ను మేము సంపన్నుని చేశాము. ఈ విషయాలన్నీ, నీవు తొలి నుంచే మా ప్రేమపాత్రుడవన్న

ఎషయాన్ని. మా దయానుగ్రహాలు ఏ వెంటనే అనవరతం ఉన్నాయనే ఎషయాన్ని స్పష్టంగా తెలుపతున్నాయి" అని చెప్పాడు. ఈ సందర్భంలో తాహా సూరా 37-42 ఆయత్‌లను సయితం దృష్టిలో ఉంచుకోవాలి. వాటిలో హజ్రత్ మూసాను ఫిరౌన్ లాంటి దుర్మార్గునెకెదురుగా పంపుతున్నప్పుడు, అల్లాహ్ ఆయనలోని ఆందోళనను దూరం చెయ్యడానికి, ఆయన పుట్టిన సమయంలో తన కనికరం ఆయనతోపాటు ఎలా తోడుగా ఉండిందో చెబుతూ, నిశ్చింతగా ఉండమనీ, ఈ భయంకర ఉద్యమంలో ఆయన ఒక్కడే లేడని, తన అనుగ్రహం కూడా తోడుగా ఉంటుందని ఆయనకు ఓదార్పునిచ్చాడు.

చివరిలో అల్లాహ్ దైవసందేశహరుల (స)ను సంబోధించి తాను చేసిన ఈ ఉపకారాలకు బదులుగా, తోటి మానవుల ఎడల ఆయన ఎలా ప్రవర్తించాలో, తన వరాలకు ప్రతిగా కృతజ్ఞతలు ఎలా చెల్లించుకోవాలో తెలిపాడు.

ఆయాతుహా ١١ سُوْرَةُ الضُّحٰى مَكِّيَّةٌ (٩٣) (١١) రకూఆతుహా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالضُّحٰى ۝١ وَالَّيْلِ اِذَا سَجٰى ۝٢ مَا وَدَّعَكَ رَبُّكَ وَمَا قَلٰى ۝٣ وَ لَلْاٰخِرَةُ خَيْرٌ لَّكَ
مِنَ الْاُوْلٰى ۝٤ وَلَسَوْفَ يُعْطِيْكَ رَبُّكَ فَتَرْضٰى ۝٥ اَلَمْ يَجِدْكَ يَتِيْمًا فَاٰوٰى ۝٦

11 ఆయత్‌లు | 93. అజ్ జుహా | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 11 బాగా తెల్లబారిన పగటి మీద ఒట్టు.[1] నెమ్మదిగా క్రమ్ముకునే రాత్రి మీద ఒట్టు.[2] (ప్రవక్తా) నీ ప్రభువు నిన్ను వదలనూ లేదు, నీపైన ఆగ్రహమూ చెందలేదు.[3] నిస్సందేహంగా నీ కొరకు తరువాతి కాలం మునుపటి కాలంకన్నా మంచిది.[4] అచిర కాలంలోనే నీ ప్రభువు నీకు ఎంతో ప్రసాదిస్తాడు, దానికి నీవు సంతసిస్తావు.[5] ఆయన నిన్ను అనాథగా చూసి ఆవాసాన్ని కల్పించలేదా?[6]

1. మూలంలోని **'జుహా'** అనే పదానికి రెండు బారల పొద్దు అని అర్థం. కాని ఇక్కడ దీన్ని రాత్రికి వ్యతిరేకార్థంలో ప్రయోగించినందువల్ల దీనికి **'తెల్లబారిన పగలు'** అని అర్థం. దీని ఉదాహరణ ఆరాఫ్ సూరాలోని ఈ ఆయత్‌లు:

اَفَاَمِنَ اَهْلُ الْقُرٰٓى اَنْ يَّاْتِيَهُمْ بَاْسُنَا بَيَاتًا وَّهُمْ نَآئِمُوْنَ
اَوَاَمِنَ اَهْلُ الْقُرٰٓى اَنْ يَّاْتِيَهُمْ بَاْسُنَا ضُحًى وَّهُمْ يَلْعَبُوْنَ

"అయితే జనావాసాల ప్రజలు, రాత్రిళ్లల్లో నిదురిస్తున్నవేళ వారిపై మా పట్టు అకస్మాత్తుగా వచ్చిపడుతుందేమో అన్న విషయం పట్ల ఇప్పుడు నిర్భయులయి పోయారా? లేదా పట్ట పగలు వారు ఆటలాడుకుంటూ ఉన్నప్పుడు అకస్మాత్తుగా మా చెయ్యి వారి మీద పడబోదన్న సంపూర్ణ తృప్తి వారికేమయిన కలిగిందా?" (ఆయత్‌లు 97, 98). ఈ ఆయత్‌లలోనూ **జుహా** అన్న పదం రాత్రికి వ్యతిరేకార్థంలో ప్రయోగించడం చేత ఇక్కడ కూడా **జుహా** అంటే రెండు బారల ప్రొద్దెక్కిన వేళ అని అర్థం కాదు, పగలు అన్న అర్థమే సరయినది.

2. మూలంలో రాత్రిని గురించి **'సజా'** అన్న పదం ప్రయోగించడం జరిగింది. అందులో కేవలం చీకటి అలుముకోవడం ఒక్కటే కాదు, నిశ్శబ్దత, ప్రశాంతత నెలకొంటుదనే భావం కూడా చేరి ఉంది. ముమ్ముందు వివరించబోతున్న విషయానికీ ఈ రాత్రి గుణానికీ గట్టి సంబంధముంది.

3. కొంతకాలం వరకు దైవ సందేశహరులకు వహీ (దైవవాణి) అవతరణ ఆగిపోయినట్టు ఉల్లేఖనాల ద్వారా తెలుస్తోంది. విభిన్న ఉల్లేఖనాలు ఈ కాలాన్ని గురించి విభిన్నంగా పేర్కొంటున్నాయి. ఇబ్ను జురైజ్ 12 రోజులని, కల్బీ 15 రోజులనీ, ఇబ్ను అబ్బాస్ 25 రోజులని, సుద్దీ, ముకాతిల్ 40 రోజులని ఈ విరామ కాలాన్ని పేర్కొన్నారు. ఆ విరామ కాలం సుదీర్ఘమయినందువల్లనే ప్రవక్త మహనీయులను సయితం అది తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. విరోధులు కూడా ఆయనను మాటలతో ఎత్తి పొడవసాగారు. ప్రవక్త మహనీయులకు అవతరించే ప్రతి కొత్త సూరాను ఆయన జనులకు వినిపించేవారు. అందువల్ల చాలా రోజుల వరకు ఆయన కొత్త దైవవాణిని వినిపించకపోగానే విరోధులు, ఈ వాణి వచ్చే మూలం ఏదో నిలిచిపోయిందని తలచారు. జున్దుబ్ బిన్ అబ్దుల్లా అల్ బజలి ఉల్లేఖనం ప్రకారం,

జిబ్రీల్ (అలైహిస్సలామ్) రావడం ఆగిపోయినప్పుడు బహు దైవారాధకులు 'ముహమ్మద్ (స)ను అతని ప్రభువు వదలివేశాడు' అనసాగారు. (ఇబ్ను జరీర్, తబ్రాని – అబ్దుబిన్ హుమైద్, సయీద్ బిన్ మన్సూర్, ఇబ్ను మర్దూయ). మరో ఉల్లేఖనం ప్రకారం, అబూ లహబ్ భార్య, ఉమ్మె జమీల్, వరునకు ప్రవక్త చిన్నమ్మ ఈవిడ ఇల్లు ప్రవక్త ఇంటి సరననే ఉండింది. ఆవిడ ప్రవక్తతో, "నీ షైతాన్ నిన్ను వదిలేసినట్టుంది" అని అన్నది. జొహ్, ఇబ్ను జరీర్, ఇబ్ను అబ్బాస్ ఈ ఉల్లేఖనాన్ని ఉటంకించారు: 'చాలారోజుల వరకు జిబ్రీల్ రాక ఆగిపోయే సరికి ప్రవక్త మహనీయులకు అందోళన కలిగింది. బహుదైవారాధకులు, 'ఇతని ప్రభువుకు ఇతనిపట్ల ఆగ్రహం కలిగింది, ఇతన్ని వదిలివేశాడు' అనేవారు. కతాద, జహ్హాక్ ఉల్లేఖించిన ముర్సల్ ఉల్లేఖనాల్లోనూ దాదాపు ఇలాంటి మాటలే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రవక్త మహనీయులు అనుభవించిన తీవ్రమయిన ఆవేదన, మనస్తాపాలను గురించి కూడా విభిన్న ఉల్లేఖనాలలో ప్రస్తావన వచ్చింది. ఈ ఆవేదనకు కారణముంది, బాహ్యంగానే అయినా తన అనురాగమయుని ఉపేక్షకు గురికావడం, మరోవైపున విశ్వాసం, తిరస్కారాల మధ్య పోరుకు పిలుపు నిచ్చినప్పుడు, ప్రాణ విదారక సంఘర్షణల సుడిగుండంలో తనకు ఒక్కగానొక్క ఆధారమయిన ఆ వహీ ముఖ్యశక్తి సరోవరమే దూరమయినట్లు కనిపించడం, దాని మీద శత్రువుల ఎత్తి పొడుపులు, అంతా కలిసి ప్రవక్త మహనీయులకు తీవ్ర ఆందోళన కలిగించడం సహజం. మాటిమాటికీ ఒక అనుమానం లోలోనే అయన్ని బాధించటం కూడా సంభవమే – తనవల్ల ఏదయినా తప్పు జరిగిందేమో, దానికి ప్రభువు ఆగ్రహం చెందాడేమో, అందువల్లనే సత్యాసత్యాల ఈ పోరాటంలో తనను అయన ఒంటరిగా వదిలేశాడేమో అన్న అనుమానాలు అయన్ని వెంటాడటంలో అసహజత్వమేదీలేదు.

ఇలాంటి పరిస్థితిలోనే ప్రవక్త మహనీయులను ఓదార్చటానికి ఈ సూరా అవతరించింది. ఇందులో పగటి వెలుగు, రాత్రి ప్రశాంతతల సాక్ష్యంగా ప్రవక్త మహనీయులకు, "నీ ప్రభువు నిన్ను వదలనూ లేదు, నీపట్ల ఆగ్రహం చెందనూలేదు" అని చెప్పడం జరిగింది. ఈ మాటకూ ఆ రెండు విషయాల సాక్ష్యానికీ మధ్య గల హేతువేమిటి? పగల్లో వెలుగు కలగటానికీ, రాత్రి చీకటిపడి నెమ్మది నెలకొనడానికి మూలం అల్లాహ్ మనుషుల పట్ల పగలు సంతుష్టుడయి రాత్రి అసంతుష్టుడవటం కాదు. ఈ రెండు స్థితులు ఒక మహత్తర వివేచన, ఔచితిని అనుసరించి సంభవిస్తాయి. అలాగే నీకు ఒక్కోసారి వహీని వంపడం, మరొకసారి ఆపివెయ్యడంలో కూడా వివేచన, ఔచిత్యం ఉన్నాయి. ఈ వివేచనకూ దైవం నీ పట్ల సంతుష్టుడయితే వహీ పంపిస్తాడన దానికీ, పంపించకపోతే అసంతుష్టుడయి ఉన్నాడనడానికీ, లేదా పదలివేశాడనడానికి ఎలాంటి సంబంధంలేదు. అంతేకాక, ఈ విషయంతో ఆ ప్రమాణాలకు గల రెండవ సంబంధం, పగటి వెలుగు మనిషిపై సతతం ప్రభావం వేయడం చేత మనిషి అలసి పోతాడు. కాబట్టి ఒక ప్రత్యేక సమయం వరకు పగటి వెలుగు తరువాత రాత్రి రావడం అవసరం. అందులో మనిషికి విశ్రాంతి, ప్రశాంతత లభిస్తాయి. అదే విధంగా వహీ వెలుగు నీ పైన ఎడతెగకుండా ప్రసరిస్తూ ఉంటే నీ నాడీ మండలం దాన్ని భరించజాలదు. అందువల్ల మధ్య మధ్యలో فَتْرَة ఫత్ర (వహీ అవతరణలో విరామం) కాలాన్ని ఔచిత్యం ఆధారంగా అల్లాహ్ ఏర్పరిచాడు. తద్వారా వహీ అవతరణ వల్ల నీపైన పడే భారం, దాని ప్రభావాలు ఉపశమించి నీకు ప్రశాంతత లభించాలని ఆయన ఉద్దేశ్యం. అంటే వహీ సూర్యోదయం, ప్రకాశమాన మయిన పగలు లాంటిది; **ఫత్ర** కాలం రాత్రిలోని ప్రశాంతత లాంటిది.

4. ఈ శుభవార్తను ప్రవక్త మహనీయుల (స)కు దైవం అందజేసినప్పుడు ఆయనకు తోడుగా ఉండింది పిడికెడు మంది మాత్రమే. జాతి యావత్తు ఆయన్ని వ్యతిరేకిస్తోంది. చూస్తే విజయం లభించే సూచనలు ఏ కోశానా కానరావడంలేదు. ఇస్లాం దీపం మక్కాలోనే మినుకు మినుకుమంటోంది. దాన్ని ఆర్పివెయ్యడానికి అన్ని వైపుల నుంచి తుఫానులు చెలరేగుతున్నాయి. ఆ పరిస్థితుల్లో అల్లాహ్ తన ప్రవక్తతో ఇలా అంటున్నాడు: ప్రారంభంలో ఎదురవుతున్న కష్టాలు చూసి నీవు ఏ మాత్రం అందోళన చెందనక్కరలేదు. రానున్న ఒక్కొక్క కాలం, కడచిన ఒక్కొక్క కాలానికన్నా శ్రేష్ఠతరంగా పరిణమిస్తుంది. నీ శక్తి, నీ గౌరవాదరణలు, నీ వైభవ ప్రాభవాలు, నీ విలువ, ప్రతిష్ఠ క్రమంగా నిరంతరం వృద్ధి చెందుతాయి. నీ పలుకుబడి, పరపతి విస్తృతమవుతాయి. ఈ వాగ్దానం కేవలం ఈ ప్రపంచం వరకే పరిమితం కాదు. ఇందులో మరో వాగ్దానం కూడా ఇమిడి ఉంది– పరలోకంలో నీకు లభించే స్థానం ప్రపంచంలో లభించే స్థానం కన్నా ఎన్నో రెట్లు ఉన్నత

وَوَجَدَكَ ضَآلًّا فَهَدٰى ۝٧ وَوَجَدَكَ عَآئِلًا فَأَغْنٰى ۝٨ فَأَمَّا الْيَتِيمَ

فَلَا تَقْهَرْ ۝٩ وَأَمَّا السَّآئِلَ فَلَا تَنْهَرْ ۝١٠ وَأَمَّا بِنِعْمَةِ رَبِّكَ فَحَدِّثْ ۝١١ ع ١

నిన్ను దారి తెలియని వాడిగా గమనించి సన్మార్గం చూపలేదా?[7] నిన్ను బీదవాడని ఎరిగి సంపన్నుడిగా చేయలేదా?[8] కాగా అనాథ పట్ల కాఠిన్యం ప్రదర్శించకు,[9] అర్థించేవాడిని చీదరించుకోకు,[10] అలాగే నీ ప్రభు వరప్రసాదాన్ని వెల్లడించు.[11] ع١

మయింది. తబ్రాని ఔసత్‌లోనూ, బైహకి దలాయిల్‌లోనూ, ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనాన్ని ఉటంకించారు. దాని ప్రకారం ప్రవక్త మహనీయులు (స) ఇలా సెలవిచ్చారు: "నా తరువాత, నా అనుచర సంఘానికి లభించబోయే విజయాలన్నీ నాకు చూపించడం జరిగింది. అది చూసి నాకు ఎంతో ఆనందం కలిగింది. అప్పుడు అల్లాహ్, పరలోకం నీకు ప్రపంచం కన్నా ఉత్తమమయింది అనే వచనాన్ని అవతరింపజేశాడు."

5. అంటే, అనుగ్రహించడంలో కాస్త ఆలస్యం జరిగితే జరగవచ్చు. కాని నీ ప్రభువు దయానుగ్రహాలు నీపై కురిసి, నీవు సంతుష్టుడవయ్యే రోజు ఎంతో దూరంలో లేదు. ఈ వాగ్దానం నెరవేరి ప్రవక్త మహనీయుని కాలంలోనే నువిశాల అరేబియా రాజ్యమంతా-దక్షిణ తీరాల నుండి ఉత్తరాన రోము సామ్రాజ్యంలో అంతర్భాగమయిన సిరియా, పర్షియా సామ్రాజ్యంలోని ఇరాక్ సరిహద్దుల వరకు, తూర్పున పర్షియా జలసంధి మొదలుకుని పశ్చిమాన ఎర్రసముద్రం వరకు ఆయన పాలనలోకి వచ్చేసింది. అరేబియా చరిత్రలో ప్రప్రథమంగా ఈ భూభాగమంతా ఒకే శాసనం, ఒకే పాలనా వ్యవస్థ క్రింద ఏలుబడి లోకి వచ్చింది. దాన్ని ఎదుర్కొన్న శక్తి ఏదయినా, అది పిండి పిండయి పోయింది. لَآ إِلٰهَ إِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُولُ اللّٰهِ లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదుర్‌రసూలుల్లాహ్ సద్వచనం (కలిమా)తో ఆ దేశమంతా మారుమోగింది. అందులో బహుదైవారాధకులు, గ్రంథవహులు తమ మిథ్యా వచనాల సమున్నతి కోసం చివరి వరకు శాయశక్తులా ప్రయత్నించారు. అప్పుడు విధేయతతో లొంగిపోయింది కేవలం జనుల తలలే కాదు వారి మనస్సులు కూడా వినమ్రమయ్యాయి. వారి విశ్వాసాలలో, నైతికతలో, ఆచరణలో ఒక మహత్తర విప్లవం వెలిసింది. మానవ చరిత్రలో ఇలాంటి ఉదాహరణ మరొకటి ఎన్నడూ కానరాదు. అజ్ఞానం, మూర్ఖత్వంలో కూరుకుపోయిన ఒక జాతి కేవలం 23 ఏళ్ళలో ఇంతగా పరివర్తన చెందడం కనీవినీ ఎరుగని ఘటన. ఆ తరువాత ప్రవక్త మహనీయులు (స) ప్రారంభించిన ఉద్యమం మహోధృతంగా లేచింది. అది ఆసియా, ఆఫ్రికా, యూరపులో ఒక పెద్ద భాగాన్ని ఆక్రమించుకుంది. ప్రపంచంలో నలుమూలలా దాని ప్రభావం వ్యాపించింది. ఇవన్నీ విశ్వప్రభువు తన ప్రవక్తకు ప్రపంచంలో కల్పించిన విజయాలు. ఇక పరలోకంలో ఆయన ఇచ్చే దాని మహత్తును, మహోన్నతిని ఎవరూ అంచనా కూడా వెయ్యలేరు. (ఇంకా చూడండి ఖుర్‌ఆన్ అవగాహనం, సం. 4, తాహా: పాదసూచి 112).

6. అంటే నిన్ను వదిలేసే, నీ పట్ల కోపగించుకునే ప్రశ్న ఎక్కడుంది? నీవు అనాథగా పుట్టినప్పటినుంచే మేము నీ పట్ల దయతో వ్యవహరిస్తున్నామని భావం. ప్రవక్త మహనీయుని తల్లి గర్భం దాల్చిన ఆరు నెలలకే ఆయన తండ్రి గతించారు. ఆయన అనాథగానే ప్రపంచంలో కళ్ళు తెరిచారు. కాని అల్లాహ్ ఆయన్ని ఒక్క రోజు కూడా నిరాధారంగా వదల్లేదు. ఆరు సంవత్సరాల వరకు మాతృమూర్తి ఆయన్ని పోషించారు. ఆమె వాత్సల్యానికి దూరమవగానే ఎనిమిదేళ్ళ ప్రాయం వరకు ఆయన తాతగారు పెంచి పెద్ద చేశారు. ఆయనంటే తాతగారికి అంతులేని ప్రేమ; ఆయనంటే తాతగారికి గర్వం కూడాను. ఆయన, తన ఈ సంతానం ఒక రోజున ప్రపంచంలో ఎంతో పేరు గడిస్తాడు అని గర్వంగా చెప్పుకునేవారు. తాతగారు కూడా మరణించిన తరువాత సొంత బాబాయి 'అబూతాలిబ్' ఆయన పోషణా భారాన్ని తీసుకున్నాడు. ఆయన పట్ల బాబాయి చూపిన ప్రేమ అనన్యమయింది. ఒక తండ్రి కూడా అంతకు మించి ఏమీ చెయ్యలేడు. కడకు దైవదౌత్యాన్ని ప్రకటించిన తరువాత జాతి మొత్తం ఆయనకు శత్రువయిపోయినప్పుడు, పదేళ్ళ వరకు ముస్యందు ఉంటూ ఆదుకున్నది ఈ బాబాయే.

7. మూలంలో ضَآلًّا 'జాల్లస్' అన్న పద ప్రయోగం జరిగింది. ఇది 'జలాలత్' నుండి ఉద్భవించింది. అరబీ భాషలో ఈ పదం అనేక అర్థాల్లో ప్రయోగించబడుతుంది. ఒక అర్థం, మార్గవిహీనత అన్నది. రెండవ అర్థం, మనిషి దారి తెలియక తనకెదురుగాఉన్న అనేక మార్గాల్లో దేన్ని అనుసరించాలో తికమకపడటం. మరో అర్థం, తప్పిపోయినవాడు అని. కాగా అరబీ నానుడిలో ضَلَّ الْمَآءُ فِي اللَّبَنِ 'నీళ్ళు పాలల్లో తప్పి పోయింది' అనంటారు. ఎడారిలో చుట్టుపట్ల మరో చెట్టు లేకుండా ఒంటరిగా నిల్చున్న చెట్టును నయితం అరబీలో 'జాల్ల' అంటారు. వ్యర్థం అనే భావంలో కూడా **ضلال** 'జలాల్'అనే పదాన్ని ప్రయోగిస్తారు. ఉదాహరణకు ఒక వస్తువు అచ్చిరాని, ప్రతికూల వాతావరణంలో వ్యర్థమవడాన్ని **ضلال** 'జలాల్' అంటారు. ఏమరుపాటుకు కూడా అదే పదాన్ని ప్రయోగిస్తారు. దివ్యఖుర్‌ఆన్‌లోనూ దీని ఉదాహరణ ఉంది, لَا يَضِلُّ رَبِّي وَلَا يَنسَى "నా ప్రభువు ఏమరుపాటుకూ గురికాడు, విస్మరణకూ లోనవడు" (తాహా : 52). ఈ విభిన్న అర్థాల్లో మొదటి అర్థం ఇక్కడ అతకదు. ఎందుకంటే, బాల్యం మొదలుకుని దైవదౌత్య బాధ్యతా భారం వహించే వరకు ప్రవక్త జీవన వివరాలు చరిత్రలో నమోదయి ఉన్నాయి. ఆయనలో విగ్రహారాధన, బహుదైవారాధన, నాస్తికత్వం మచ్చుకయినా కానరావు. ఆయన జాతి (కురైష్)లో ప్రాచుర్యంలో ఉన్న అజ్ఞానం, మూఢత్వపు ఆచరణలు, ఆచారాలు, విధానాలను ఆయన తాకినట్టు కూడా దాఖలాలులేవు. అందువల్ల وَوَجَدَكَ ضَآلًّا 'నిన్ను దారి తెలియని వాడుగా చూసి.....' అన్న దానికి అర్థం, అల్లాహ్ ఆయన్ని విశ్వాసం లేదా ఆచరణ రీత్యా మార్గ విహీనుడిగా గమనించాడని ఎంత మాత్రం కాదు. అయితే ఇతర అర్థాలు ఏదోవిధంగా ఇక్కడ ఉద్దేశించబడటమో లేదా ఒక్కొక్క భావంలో మిగతావన్నీ ఉద్దేశించబడి ఉండటమో జరిగి ఉండవచ్చు. దైవదౌత్యానికి పూర్వం కూడా ప్రవక్త మహనీయులు (స) దేవుని అస్తిత్వం, ఆయన ఏకత్వాన్ని నమ్మేవారు. ఆయన జీవితం దోషరహితంగా ఉత్తమ నైతికతా శోభితంగా అలరారేది. కాని ఆయనకు 'సత్యధర్మం' దాని సిద్ధాంతాలు, ఆదేశాలను గురించి తెలియదు. ఖుర్‌ఆన్‌లోనూ దీన్ని ప్రస్తావించడం జరిగింది. مَا كُنتَ تَدْرِي مَا الْكِتَابُ وَلَا الْإِيمَانُ 'గ్రంథం అంటే ఏమిటో, విశ్వాసం అంటే ఏమిటో పూర్వం నీకు తెలియదు' (అష్ షూరా: 52). ఈ ఆయత్‌కు మరో అర్థం కూడా కావచ్చు – ప్రవక్త మహనీయులు ఒక అజ్ఞాన సమాజంలో తప్పిపోయారు, దైవదౌత్యానికి పూర్వం ఒక మార్గదర్శిగా, ఒక నాయకునిగా ఆయన వ్యక్తిత్వం బయట పడలేదు అనే భావం కూడా కావచ్చు. ఇంకా అజ్ఞానపు ఎడారిలో ఆయన ఒక ఒంటరి చెట్టులా నిలబడ్డారు. కాయలు కాసి ఒక తోటకు తోటనే సృజించగల శక్తి ఆ చెట్టుకు ఉంది. కాని దైవ దౌత్యానికి పూర్వం ఈ సామర్థ్యం కానరాలేదు అనే భావమూ కావచ్చు. మరో భావం ప్రకారం, అల్లాహ్ ఆయనకు ప్రసాదించిన అసాధారణ శక్తి సామర్థ్యాలు అజ్ఞానపు ప్రతికూల వాతావరణంలో వ్యర్థమయిపోతున్నాయని కూడా అర్థం కావచ్చు. ఇంకా **ضلال** 'జలాల్' అన్న పదానికి ఎరుకలేమి అన్న అర్థం కూడా ఉంది. అంటే దైవదౌత్యం తరువాత దైవం తనకు ఎరుకపరచిన సత్యాలను, శాస్త్రాలను అంతకు మునుపు ఆయన ఎరుగరు అని భావం. ఈ మాట ఖుర్‌ఆన్‌లోనే మరో చోట వచ్చింది. وَإِن كُنتَ مِن قَبْلِهِ لَمِنَ الْغَافِلِينَ "నీవు ఇతఃపూర్వం ఈ విషయాల పట్ల ఏమీ ఎరుగని వాడివయినప్పటికీ..... " (యూసుఫ్ : 3) ఇంకా బకర : 282; అష్ షురా : 20 చూడండి.

8. ప్రవక్త మహనీయుల (స) కోసం ఆయన తండ్రిగారు వారసత్వపు ఆస్తిగా కేవలం ఒక ఆడ ఒంటెను, ఒక బానిసను మాత్రం వదిలారు. ఈ విధంగా ఆయన జీవితం పేదరికంతో ప్రారంభమయింది. ఆ తరువాత కాలం మారింది. కురైష్ తెగలోని అత్యంత శ్రీమంతురాలయిన మహిళ హజ్రత్ ఖదీజా (ర) ఆయన్ని వ్యాపారంలో తనకు భాగస్వామిగా చేర్చుకున్నారు. ఆ తరువాత ఆమె ఆయనతో వివాహమాడారు. ఆమె వ్యాపారాన్నంతటినీ తనే చూడసాగారు. ఆయన సంపన్నుడయ్యారు. అయితే ఆ సంపద భార్య సొమ్ముపై ఆధారపడ్డది కాదు, పైపెచ్చు భార్య వాణిజ్యాన్ని వృద్ధిచెయ్యడంలో ఆయన కృషి, శక్తిసామర్థ్యాల పాత్ర ఎంతో ఉంది.

9. అంటే నీవు స్వయంగా అనాథగా గడిపావు. అలాంటి పరిస్థితిలో అల్లాహ్ అనుగ్రహించి నిన్ను అత్యుత్తమ రీతిలో ఆదుకున్నాడు. అందువల్ల కృతజ్ఞతగా నీ చేత ఎన్నడూ ఏ అనాథకూ అన్యాయం జరగరాదు, నీ వల్ల ఏ అనాథపైనా అత్యాచారం జరగరాదు.

10. దీనికి రెండర్థాలు తీసుకోవచ్చు. 'అర్థించేవాడు' అంటే సహాయాన్ని ఆశించే అగత్యపరుడు అనే అర్థం తీసుకుంటే, అతనికి సహాయం చెయ్యగలిగితే చెయ్యి లేదా మృదువుగా నీ అశక్తతను తెలియజెయ్యి, అంతేగాని ఎట్టి పరిస్థితిలోనూ అతన్ని చీదరించుకుని పంపకు అని భావం. ఈ అర్థాన్ని గ్రహిస్తే, 'నీవు నిరుపేదవయి ఉన్నప్పుడు ఆయన నిన్ను సంపన్నుడిగా చేశాడు' అని దైవం చేసిన మహోపకారానికి బదులే ఈ నిర్దేశన అని భావించవలసి ఉంటుంది. అలాకాక అర్థించేవాడు అంటే ప్రశ్నించేవాడు, ధర్మసంబంధమయిన ప్రశ్నను అడిగేవాడు, దైవాదేశాన్ని తెలుసుకోగోరేవాడు అని అర్థం తీసుకుంటే, 'అడిగేవాడు ఎంతటి అజ్ఞాని, మోటువాడయినా, ఎంత అసంబద్ధ రీతిలో ప్రశ్నించినా లేదా సమస్యను ముందుంచినా ఎట్టి పరిస్థితిలోనూ ఎంతో ప్రేమతో అతనికి సమాధానమివ్వాలి. అంతేగాని జ్ఞాన సంపదవల్ల విర్రవీగే దుష్ట నైజంగల వారి మాదిరిగా అతన్ని చీదరించుకుని దూరం చేసుకోరాదు' అని భావం. ఈ అర్థానికనుగుణంగా, దైవం చేసిన మరో మహోపకారం – 'నిన్ను దారి తెలియని వాడిగా గమనించి ఆయన సన్మార్గం చూపలేదా?'– అన్న దానికి బదులుగా ఈ నిర్దేశన ఇవ్వబడిందని భావించాలి. హజ్రత్ అబుద్దర్దా, హసన్ బసరి, సుఫ్యాన్ సౌరి ఇంకా ఇతర మహనీయులు ఈ రెండవ అర్థానికే ప్రాధాన్యతనిచ్చారు. ఎందువల్లనంటే వచన క్రమంలో ఈ నిర్దేశన وَوَجَدَكَ ضَآلًّا فَهَدٰى 'నిన్ను దారి తెలియనివానిగా గమనించి సన్మార్గం చూపలేదా' అనే వచనానికి సమంగానే ఉంది.

11. 'వరప్రసాదం' అన్న వదం సర్వవ్యాపకమయింది. దీని ఉద్దేశ్యంలో సకల వరప్రసాదాలూ చేరి ఉన్నాయి. ఇందులో, ఈ సూరా అవతరణ సమయం వరకు తన పరిశుద్ధ ప్రవక్తకు దైవం ప్రసాదించినవన్నీ ఎలాగూ ఉన్నాయి. వీటితోపాటు ఈ సూరాలో చేసిన వాగ్దానాల కనుగుణంగా, ఆ తరువాత కూడా దైవం తన ప్రవక్తకు అందజేసినవి కూడా ఉన్నాయి. ఆ వాగ్దానాలను ఆయన సంపూర్ణంగా నెరవేర్చాడు. ఇక్కడ ఉద్దేశించిన ఆదేశం, 'ప్రవక్తా, దైవం నీకు అందజేసిన ప్రతి వరప్రసాదాన్ని ప్రస్తావించు, దాన్ని వ్యక్తపరచు' అన్నది. వరప్రసాదాల ప్రస్తావన, వ్యక్తీకరణ ఎన్నో రూపాల్లో జరగవచ్చు. ప్రతి వరప్రసాదానికీ దాని ప్రత్యేకత రీత్యా అభివ్యక్తికి ఒక ప్రత్యేక రూపం కావలసి ఉంటుంది. సకల వరప్రసాదాల వ్యక్తీకరణకు ఒక రూపం, నోటితో అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకోవడం, తనకు ప్రాప్తమయిన వరప్రసాదాలన్నీ అల్లాహ్ అనుగ్రహమే తప్ప వీటిలో ఏ ఒక్కటీ తన సొంత నైపుణికి ఫలంగా లభించింది కాదు అన్న వాస్తవాన్ని అంగీకరించడం; దైవదౌత్య వరప్రసాదాన్ని వ్యక్తీకరించడమంటే, ధర్మప్రచారం చేయడం, ధర్మం వైపునకు పిలుపును పరిపూర్ణంగా నిర్వర్తించడం. ఖుర్‌ఆన్ వరప్రసాద వ్యక్తీకరణకు సరయిన మార్గం, దాన్ని ప్రజల్లో ఇతోధికంగా వ్యాపింపజేయడం. దాని బోధనల్ని ప్రజల హృదయాల్లో నాటుకునేలా సుబోధకం చేయడం. సన్మార్గ వరప్రసాదాన్ని వ్యక్తపరచడానికి మార్గం, మార్గం తప్పిన దైవదాసులకు సన్మార్గాన్ని చూపడం. ఈ మహత్కార్య సాధనకు ప్రతిఫలంగా లభించే సకల చేదు, వెగటు ఫలాలను సహనంతో స్వీకరించడం. అనాథగా ఉన్న స్థితిలో ఆదుకుని దైవం చేసిన మహోపకారానికి ప్రతిగా అనాథల పట్ల ఉపకార వైఖరి నవలంబించాలి. అల్లాహ్ నిరుపేదను శ్రీమంతుడుగా చేసిన మహోపకారానికి బదులుగా ఉపేక్షిత దైవదాసులయిన మానవులందరికీ సహాయం చేయాలి. ఇది ఒక సమగ్రమయిన ఆదేశం. తన బహుమానాలను, మహోపకారాలను ప్రస్తావించిన తరువాత ఈ అతి క్లుప్తమయిన వాక్యంలో తన ప్రియప్రవక్తకు అల్లాహ్ ఈ ఆదేశాన్నిచ్చాడు.

ప్రవేశిక

94. అలమ్ నష్రహ్

పేరు : తొలి పదాలే ఈ సూరాకు పేరు.

అవతరణ కాలం : దీని చర్చనీయాంశం 'జుహా' సూరాతో చాలా వరకు పోలి ఉంది. ఈ రెండు సూరాలూ దాదాపు ఒకే కాలంలో, ఒకే మాదిరి పరిస్థితుల్లో అవతరించినట్లు అగుపడుతోంది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర), ఇది మక్కా మహానగరంలో **'వజ్ఞహా'** తరువాత అవతరించిందని అన్నారు.

ప్రధాన విషయం, చర్చనీయాంశం: దీని ఉద్దేశ్యం కూడా దైవసందేశహరులను ఓదార్చడమే. దైవదౌత్యానికి పూర్వం ప్రవక్త మహనీయులు (స) ఇలాంటి పరిస్థితుల్ని ఎన్నడూ ఎదుర్కోలేదు. దైవదౌత్యం తరువాత ఇస్లామీయ సందేశాన్ని ప్రారంభించగానే అకస్మాత్తుగా తనకు ఎదురవుతున్న పరిస్థితులు మునుపెన్నడూ ఆయనెరుగరు. ఇదీ ఆయన జీవితంలో ఒక మహత్తరమయిన ఎప్లవమే. ఆయన ప్రవక్తా బాధ్యతలు స్వీకరించడానికి పూర్వపు జీవితంలో దీన్ని ఎన్నడూ ఊహించలేదు. ఆయన్ని ఎంతో గౌరవాదరణలతో చూసే సమాజం ఇస్లామ్ సందేశ ప్రచారం ప్రారంభించగానే చూస్తూ చూస్తూ తనకు శత్రువయిపోయింది. పూర్వం తనను ఎంతో అభిమానించే, మర్యాదలు చేసే బంధు మిత్రులు, తెగ ప్రజలు, పీఠి వాళ్ళు తనను తూలనాడనారంభించారు. మక్కాలో తన మాట ఎనడానికి కూడా ఎవరూ సిద్ధంగా లేరు. నడుస్తూ ఉంటే దారిన ఎముర్లు ఎసబడుతున్నాయి. అడుగడుగునా తనకు ఇబ్బందులే ఎదురవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్నీ ఇంకా ఎన్నో రెట్లు తీవ్రమయిన పరిస్థితుల్నీ ఎదుర్కొనేందుకు ఆయన క్రమేణ అలవాటుపడినా సందేశ ప్రారంభకాలం ఆయనకు ఎంతో హృదయ ఎదారకంగా తయారయింది. ఈ కారణంగానే ఆయనకు సాంత్వన చేకూర్చడానికి ముందు జుహా సూరా అవతరించింది, తరువాత ఈ సూరా అవతరించింది.

ఇందులో మొదట తాను మూడు ఘనమయిన వరాలు ప్రసాదించిన ఎషయం అల్లాహ్ ఆయనకు తెలిపాడు. ఆ వరాలుండగా నీవు భగ్న హృదయుడవు కావడానికి కారణం లేదని తెలిపాడు. ఆ మూడు వరాలు - ఒకటి, ఆంతర్య ఎకాగ్రం; రెండవది, దైవదౌత్యానికి పూర్వం నడుములు ఎరగ్గొడుతున్న భారాన్ని ఆయన మీది నుంచి దించి వేయడం; మూడవది, ఆయన ప్రస్తావనా ఎప్పుతి, కీర్తి వ్యాప్తి. ఈ మూడవ వరప్రసాదం ఆయనకన్నా అధికంగానే కాదు, ఆయనకు సమానంగా కూడా మరే మనిషికీ ప్రసాదించ లేదు. ఈ మూడు వరప్రసాదాల ఎవరణ, వాటి ఘనత పాదసూచికల్లో వస్తుంది.

ఆ తరువాత ఎశ్వప్రభువు తన దానుడయిన సందేశహరుడిని ఓదార్చి నీవు ఎదుర్కొంటున్న ఈ కష్టకాలం ఎంతో దీర్ఘమయింది కాదు. ఈ ఇబ్బందుల ననుసరించి హాయి గొలిపే కాలం కూడా వెనువెంటనే వస్తోంది. ఈ మాటే జుహా సూరాలో మరో ఎధంగా, 'ప్రతి రాబోయే కాలం గడిచిన కాలం కన్నా సుఖప్రదమయినది, అనతికాలంలోనే నీ ప్రభువు నీకు ప్రసాదించే దానితో నీ మనస్సు ఆనందభరితమవుతుంది' అని వచ్చింది. చివరన ప్రవక్త మహనీయులకు ఎర్దేశన ఉంది. ప్రారంభకాలంలోని ఈ కఠిన్యాలను ఎదుర్కొనే శక్తి నీలో ఒకే ఎషయం వల్ల జనిస్తుంది. ఏ వ్యాపకాల నుండి తీరిక దొరికినప్పుడు ఆరాధనా సాధనలో నిమగ్నమవ్వాలి. అన్నింటికి అతీతుడవయి కేవలం నీ ప్రభువుతో ధ్యాన సంబంధం ఏర్పరచుకో. ఈ ఆదేశాన్నే ముజ్జమ్మిల్ సూరా: 1-9 ఆయత్‌లలో మరింత ఎవరంగా ఇవ్వడం జరిగింది.

ఆయాతుహా ٨ | సూరతుల్ అలమ్ నష్రహ్ مَكِّيَّة (٩٤) (١٢) | రుకూఆతుహా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلَمْ نَشْرَحْ لَكَ صَدْرَكَ ۝١ وَوَضَعْنَا عَنْكَ وِزْرَكَ ۝٢ الَّذِيْٓ اَنْقَضَ
ظَهْرَكَ ۝٣ وَرَفَعْنَا لَكَ ذِكْرَكَ ۝٤ فَاِنَّ مَعَ الْعُسْرِ يُسْرًا ۝٥ اِنَّ مَعَ
الْعُسْرِ يُسْرًا ۝٦ فَاِذَا فَرَغْتَ فَانْصَبْ ۝٧ وَاِلٰى رَبِّكَ فَارْغَبْ ۝٨ ع ١ ١٩

8 ఆయత్‌లు | 94. అలమ్ నష్రహ్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 8 (ప్రవక్తా!) మేము నీ ఆంతర్యాన్ని నీ కోసం విప్పారజేయలేదా?[1] నీ నడుములు విరగ్గొడుతున్న భారాన్ని నీ పై నుంచి దించివేశాము.[2] నీ కోసమని నీ ప్రస్తావనా ఖ్యాతిని పరివ్యాప్తం చేశాము.[3] వాస్తవానికి సదా సంకటంతోపాటు సౌలభ్యమూ ఉంది. నిస్సందేహంగా సంకటంతోపాటు సౌలభ్యమూ ఉంది.[4] కనుక తీరుబడి కలిగినప్పుడు ఆరాధనా సాధన చెయ్యి, ఇంకా నీ ప్రభువు వైపునకే మరలు.[5] (ع١)

1. ఈ ప్రశ్నతో ప్రవచనాన్ని ప్రారంభించడం వల్లనూ ఆ తరువాత చెప్పిన దాని వల్లనూ ఒక విషయం ద్యోతకమవుతోంది. ఆ కాలంలో ఎదురయిన తీవ్రతర కష్టాల కారణంగా దైవ సందేశహరులు(స) ఎంతో ఆందోళన చెందారు. ఆయన ఇస్లామీయ సందేశాన్ని ప్రారంభించగానే తొలి దశలోనే ఈ అపరోధాలూ, కష్టాలూ ఆయనకు ఎదురయ్యాయి. ఈ పరిస్థితుల్లో అల్లాహ్ ఆయన్ని సంబోధించి ఓదార్చుతూ 'ప్రవక్తా మేము నిన్ను ఫలానా ఫలానా విధంగా అనుగ్రహించలేదా? అలాంటప్పుడు తొలి దశలోని ఈ కష్టాలకు నీవింతగా ఆందోళన చెందుతావెందుకు?' అని సెలవిచ్చాడు.

'ఆంతర్యాన్ని విప్పారజెయ్యడం' అన్న పదం దివ్యఖుర్‌ఆన్‌లో వచ్చిన సందర్భాలను పరిశీలించడం వల్ల దీనికి రెండర్థాలున్నట్లు తెలుస్తోంది:

(1) అల్ అన్‌ఆమ్ సూరా 125వ ఆయత్‌లో

فَمَنْ يُّرِدِ اللّٰهُ اَنْ يَّهْدِيَهٗ يَشْرَحْ صَدْرَهٗ لِلْاِسْلَامِ ۚ

"కనుక అల్లాహ్ సన్మార్గం చూప సంకల్పించినవాని ఆంతర్యాన్ని ఇస్లామ్ కొరకు విప్పారజేస్తాడు" అని ఉంది. జుమర్ సూరా 22వ ఆయత్‌లో .....

اَفَمَنْ شَرَحَ اللّٰهُ صَدْرَهٗ لِلْاِسْلَامِ فَهُوَ عَلٰى نُوْرٍ مِّنْ رَّبِّهٖ ۚ

"అయితే ఎవరి ఆంతర్యాన్ని అల్లాహ్ ఇస్లాం కొరకు విప్పారజేశాడో ఇంకా తన ప్రభువు పంపగా అందిన వెలుగులో ఎవడు నడుస్తున్నాడో..... " అని ఉంది. ఈ రెండు చోట్లల్లోనూ 'ఆంతర్యాన్ని విప్పడం' అంటే ఉద్దేశ్యం, మానవుడు, సకల రకాల మానసిక సంశయాలకు, కుశంకలకు దూరమయి ఇస్లామ్ ప్రతిపాదించే మార్గమే ధర్మ మార్గమని, ఇస్లామ్ మానవాళికి అందజేసిన విశ్వాసాలు, నైతిక, సాంస్కృతిక, నాగరిక సూత్రాలు, ఆదేశాలు, ఉపదేశాలు పూర్తిగా సరయినవని మనసారా సంతృప్తి చెందడం అన్నమాట.

(2) అష్ షుఅరా సూరాలో 12, 13వ ఆయత్‌లలో

ప్రస్తావించిన దాని ప్రకారం, పరమోన్నత స్వామి అల్లాహ్, హజ్రత్ మూసా (అ)ను మహత్తరమయిన ప్రవక్తా బాధ్యతలపైన నియమించి ఫిర్‌ఔన్‌ని, అతని గొప్ప సామ్రాజ్యాన్ని ఎదిరించే ఆదేశాలు జారీ చేసినప్పుడు హజ్రత్ మూసా (అ) ఇలా విన్నవించుకున్నారు,

رَبِّ اِنِّیۡۤ اَخَافُ اَنۡ یُّکَذِّبُوۡنِ ۙ﴿۱۲﴾ وَ یَضِیۡقُ صَدۡرِیۡ

"నా ప్రభూ, వారు నన్ను తిరస్కరిస్తారని భయపడుతున్నాను. నా ఆంతర్యం కుంచించుకుంటోంది." తాహా సూరా, 25, 26 ఆయత్‌లలోని ప్రస్తావన ప్రకారం, ఆ సందర్భాన హజ్రత్ మూసా దైవాన్ని ఇలా వేడుకున్నారు: رَبِّ اشۡرَحۡ لِیۡ صَدۡرِیۡ وَ یَسِّرۡ لِیۡۤ اَمۡرِیۡ **'నా ప్రభూ, నా ఆంతర్యాన్ని విప్పారజెయ్యి, నా కర్తవ్యం నాకై సులభతరం చెయ్యి.'** వీటినిబట్టి తెలిసేదేమిటంటే ఇక్కడ 'ఆంతర్యం కుంచించుకుపోవడం' అంటే, ప్రవక్తా కార్యభారాన్ని మోయడానికీ, దుర్భార్గపరమయిన, దౌర్జన్యపరమయిన ఒక అవిశ్వాస శక్తిని ఒంటరిగానే ఎదిరించడానికి సాహసం చాలక పోవడం లాంటి స్థితి అన్నమాట. ఇక 'ఆంతర్యం విప్పారడం' అంటే, మనిషి ధీమంతుడవడం, ఎంత బృహత్కార్యమయినా చేపట్టడానికీ, ఎంత జటిలమయిన కార్యాన్నయినా నెరవేర్చడానికి వెనుకాడక పోవడం, అలాగే దైవదౌత్య మహత్కార్య భారాన్ని నిర్వర్తించే ధైర్య సాహసాలు జనించడం అని అర్థం.

కాస్త లోతుగా పరిశీలిస్తే ఈ ఆయత్‌లో దైవసందేశహరుల (స) 'అంతర్యాన్ని విప్పారజేయడం' అనడంలో ఈ రెండు అర్థాలూ ఉద్దేశించబడ్డాయి. మొదటి అర్థాన్ని బట్టి భావం, ప్రవక్తా బాధ్యతలు స్వీకరించకపూర్వం కూడా దైవసందేశహరులు (స) లోలోనే అరేబియా ముష్రికులు, క్రైస్తవులు, యూదులు, అగ్ని ఆరాధకుల మతాలను అసత్యమయినవిగా భావించేవారు. అరేబియాలోనే దేవుని ఏకత్వాన్ని నమ్మే కొందరు ఏర్పరచుకున్న **'హనీఫియ్యత్'** (ఏకేశ్వర, ఏకోన్ముఖవాదం) పట్ల కూడా అయనకు సంతృప్తిలేదు. అదొక అస్పష్టమయిన విశ్వాసం కావడమే దానికి కారణం. అందులో సన్మార్గానికి సంబంధించిన వివరాలు లేవు. (వివరాలకు చూడండి, ఖుర్‌ఆన్ అవగాహనం, బీసం.6, అస్ నజ్‌దహ్: పాదసూచి 5) తనకు కూడా సన్మార్గం ఏదో తెలియక అయన తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు. దైవదౌత్యాన్ని తనకు ప్రసాదించి దైవం తన ఈ క్షోభను దూరం చేశాడు. తనకు సంపూర్ణంగా మానసిక సంతృప్తిని అందజేసే సన్మార్గాన్ని ప్రసాదించి పరిచాడు. రెండవ అర్థాన్ని బట్టి దీని భావం, దైవదౌత్యాన్ని ప్రసాదించడంతోపాటు అల్లాహ్ ఆ మహత్తర బాధ్యతల నిర్వహణకు అవసరమయిన ధీరత్వం, ధైర్యం, సంకల్పనిరతి, మనోవిశాలతలు కూడా తనకు అనుగ్రహించాడు. తాను తప్ప మరే మానవుని మనస్సులోనూ అమరజాలని జ్ఞాన సంపద తనకు ప్రాప్తమయింది. ఎంతగా విస్తరించిన చెడునయినా తొలగించడానికీ, మానవాళిని సంస్కరించడానికీ యోగ్యమయిన వివేచన తనకు సంప్రాప్తమయింది. అజ్ఞానంలో ప్రగ్గతూ మూర్ఖత్వంలో క్రుళ్ళుతున్న మొండి సమాజంలో ఎలాంటి సాధనా సంపత్తి లేకుండా, వెన్నుదన్నుగా నిలబడే ఏ బయటి శక్తి సహాయం లేకుండా ఇస్లాం ధ్వజవాహకునిగా నిలబడగల సామర్థ్యం తనకు లభించింది. అవరోధాలు, విరోధాల పెద్ద తుఫానును నయితం ఎదిరించగల పటిమ తనకు సొంతమయింది. ఈ మార్గంలో ఎదురయ్యే ఆపదలు, విపత్తులు ఎన్నయినా సహనంతో ఓర్చుకునే బలం తనలో ఏర్పడింది. ఏ శక్తీ తనను తన ఈ వైఖరి నుండి తొలగించలేనంతటి స్థయిర్యం తనలో నెలకొన్నది. 'ఆంతర్యం విప్పారే' ఈ అమూల్య సంపద అల్లాహ్ తనకు ప్రసాదించి ఉండగా ఈ కార్య ప్రారంభ దశలో ఎదురయ్యే బాలారిష్టాల వంటి ఈ కష్టాలను చూసి వ్యాకులపడటం దేనికీ? అన్నది.

కొందరు వ్యాఖ్యాతలు **షరహ్ సద్ర్** (ఆంతర్యం విప్పారజెయ్యడం) అన్న దానికి **'హృదయ పరిచ్ఛేదం'** అన్న భావం **(షక్కున్నద్ర్)** అని గ్రహించారు. తదనుగుణంగా ఈ ఆయత్‌ని హృదయ పరిచ్ఛేదన మహత్యానికి నిరూపణగా పేర్కొన్నారు. ఈ మహత్యం హదీసుల్లో ఉల్లేఖించబడి ఉంది. కాని వాస్తవానికి ఈ మహత్య ప్రామాణికత పూర్తిగా హదీసు ఉల్లేఖనాలపైనే ఆధారపడి ఉంది. ఖుర్‌ఆన్ ద్వారా దాన్ని నిరూపించే ప్రయత్నం సరయినది కాదు. అరబీ భాష రీత్యా షరహ్ సద్ర్ నకు షక్కు సద్ర్ అన్న భావం ఆపాదించడం సాధ్యపడదు. అల్లామా ఆలూసి, **'రూహుల్ ముఆనీ'**లో

حمل الشرح فی الایۃ علی شق الصدر ضعیف عند المحققین

"పరిశోధకుల దృష్టిలో ఈ ఆయత్‌లోని షరహ్ (విప్పారజెయ్యడం) అన్న దాన్ని షక్కు (ఛేదించడం) అన్న భావంలో పరిగ్రహించడం చాలా బలహీనమయిన భావం" అని అన్నారు.

2. వ్యాఖ్యాతల్లో కొందరు దీన్ని వ్యాఖ్యానిస్తూ దైవదౌత్యానికి

పూర్వపు కాలంలో ప్రవక్త మహనీయుల (స) వల్ల కొన్ని పొరపాట్లు జరిగాయని, వాటి బాధవల్ల ఆయన ఎంతో ఆవేదన అనుభవించే వారనీ, అందువల్ల అల్లాహ్ ఈ ఆయత్‌ని అవతరింపజేసి నీవు చేసిన ఆ తప్పుల్ని మేము మన్నించి వేశామని ఆయన్ని సంతృప్త పరిచాడని భావం చెప్పారు. మా దృష్టిలో ఈ భావం గ్రహించడం తప్పు. మొదట మూలంలోని وِزْر 'విజ్ర్' అన్న పదానికి తప్పనిసరిగా 'అపరాధం' అన్నదొక్కటే అర్థం కాదు. దీనికి 'ఘనమయిన భారం' అని కూడా అర్థం ఉంది. అందువల్ల అకారణంగా దీనికి చెడు అర్థాన్నే గ్రహించడం అసమసరం. మరో విషయం, దైవ ప్రవక్త జీవితం దైవదౌత్యానికి పూర్వం కూడా ఎంతో పరిశుద్ధమయింది. ఖుర్‌ఆన్ దాన్ని వ్యతిరేకుల సమక్షంలో ఒక సవాలుగా పెడుతుంది. తిరస్కారుల్ని సంబోధించి ఇలా చెప్పమని దైవప్రవక్తను ఆదేశించడం జరిగింది:

فَقَدْ لَبِثْتُ فِيكُمْ عُمُرًا مِّن قَبْلِهِ

"నేను ఈ ఖుర్‌ఆన్‌ని అందజెయ్యడానికి పూర్వం మీ ముందు ఒక జీవిత కాలాన్ని గడిపాను" (యూనుస్ : 16). దైవప్రవక్త జనులకు తెలియకుండా ఏదయినా అపరాధం చేసేటటువంటి దుశ్చరితులూ (దైవం మన్నించుగాక) కాదు. అలా జరిగి ఉంటే (దైవం మన్నించుగాక) దైవానికి అది తెలియకుండా ఉండేది కాదు. అలాంటప్పుడు ఆయన ఒక వ్యక్తి జనులకు తెలియని ఒక మచ్చతో మసలుతూ ఉంటే, యూనుస్ సూరాలోని పైన పేర్కొన్న ఆయత్‌ని ఆయనచేత, ప్రజలందరి ముందు ఘంటాపథంగా సవాలుగా పలికించేవాడు కాదు.

వాస్తవంగా ఈ ఆయత్‌లోని **"విజ్ర్"** అన్న పదానికి సరయిన అర్థం పెద్ద బరువు అన్నదే. దీని ఉద్దేశ్యం తన జాతి ప్రజల అజ్ఞానం, మూర్ఖత్వం చూస్తూ ఆయన భావుక హృదయం అనుభవిస్తున్న క్షోభ, బాధ, ఆవేదన, ఆందోళనల భారం అన్నమాట. తన కళ్ళ ఎదుటే విగ్రహాలను పూజిస్తున్నారు. బహుదైవారాధన, దానికి సంబంధించిన మూఢనమ్మకాలు, ఆచారాలు పెచ్చరిల్లాయి. నైతికత నమసిపోయి రొంపి తయారయింది. నీతి బాహ్యత అన్ని వైపులా విస్తరించింది. సమాజంలో అన్యాయం, వ్యవహారాల్లో అరాచకత్వం సర్వసామాన్యమయ్యాయి, బలవంతులు చేసే అక్రమాలకు బలహీనులు నలిగిపోతున్నారు. ఆడబిడ్డల్ని సజీవంగా పూడ్చి పెడుతున్నారు. ఒక తెగపై మరో తెగ దాడులు జరిపి దోచుకుంటోంది. కొన్ని సందర్భాలలో పగవల్ల జరిగే పోరాటాలు పండేసి సంవత్సరాలు సాగాయి. పటిష్టమయిన ముఠా వెన్నుదన్నుగా లేనిదే ఎవరి ధన, మాన, ప్రాణాలు సురక్షితం కావు. ఇదంతా చూసి ఆయన కుమిలిపోయేవారు. కాని ఈ చెడును రూపుమాపే మార్గం ఏదీ తనకు తోచేది కాదు. ఈ బాధా భారమే తన నడుము విరగ్గొడుతూ ఉండేది. పరమ ప్రభువయిన అల్లాహ్ జ్ఞానమార్గం చూపి తన మీదనున్న ఈ మహాభారాన్ని దింపివేశాడు. ఆపైన దైవదౌత్య బాధ్యత స్వీకరించిన తరువాత తనకు తెలిసిపోయింది – దేవుని ఏకత్వం, పరలోకం, దైవదౌత్యం –ఈ మూటిని విశ్వసించడమే సన్మార్గానికి మూలమంత్రమని. దీని ద్వారా మానవ జీవితంలోని ప్రతి చెడును నివారించవచ్చు అనీ, జీవితంలోని ప్రతి కోణంలోనూ సంస్కరణా మార్గాన్ని సుగమం చెయ్యవచ్చు అనీ ఆయనకు అర్థమయింది. అల్లాహ్ నెరపిన ఈ మార్గదర్శకత్వం ఆయన మనస్సుపైన ఉన్న భారమంతటినీ తేలిక పరచింది. ఈ మార్గాన తాను ముందుకు సాగి, ఒక్క అరేబియానే కాక సకల మానవాళిని, అరేబియాకు ఈవల, ఆవల ప్రపంచమంతటా ఆవరించిన చెడులన్నింటి నుండి బయటికి తీయగలనన్న ఆత్మ విశ్వాసం, తృప్తి తనకు కలిగాయి.

3. ఈ మాట పలికినవాడు, ఒక ఏకాకి వెంట ప్రేళ్ళ మీద లెక్కించదగిన కొందరు వ్యక్తులు, అదీ కేవలం మక్కా నగరంలో మాత్రమే తోడుగా ఉన్నారు. అలాంటి సందర్భంలో ఆయన ప్రతిష్ఠ ప్రపంచమంతటా ప్రాకగలదని గాని, ఆయనకు ఎనలేని పేరూ ప్రఖ్యాతులు ప్రాప్తమవుతాయని గాని ఏ వ్యక్తీ ఊహించనయినా లేదు. కాని పరమ ప్రభువు ఆ పరిస్థితుల్లో తన సందేశహరునికి ఈ శుభవార్తను వినిపించాడు. అంతేకాదు, ఎంతో అబ్బురంగా దాన్ని ఆయన జీవితకాలంలోనే నెరవేర్చాడు కూడా. మొట్టమొదట ఆయన ప్రతిష్ఠా వ్యాప్తిని ఆయన శత్రుగణం ద్వారానే చేయించాడు. మక్కా తిరస్కారులు ఆయన్ని కించపరచడానికి అనుసరించిన విధానాల్లో ఒకటి, హజ్జ్ కాలంలో జనం అరేబియా నలుమూలల నుండి మక్కా నగరానికి విచ్చేసినప్పుడు తిరస్కారుల బృందాలు ఒక్కొక్క శిబిరానికి వెళ్ళి దైవప్రవక్తను గురించి ఇలా హెచ్చరించేవారు: 'ఇక్కడ ముహమ్మద్ పేరుగల ప్రమాదకరమయిన వ్యక్తి ఒకతను ఉన్నాడు. అతని మాయలో

పడితే తండ్రీ కొడుకుల మధ్య, అన్నదమ్ముల మధ్య, భార్యాభర్తల మధ్య వేర్పాటు పొడసూపుతుంది. అతన్ని కాస్త తప్పించుకు తిరగండి.' ఈ ప్రచారం కేవలం హజ్జ్ కాలంలోనే కాక ఇతర దినాల్లోనూ కాబా దర్శనానికి లేదా వ్యాపార నిమిత్తం వచ్చే జనం మధ్య వారు చేసేవారు. ఈ విధంగా ప్రవక్త మహనీయుడ్ని అప్రతిష్ఠపాలు చేస్తూ ఉన్నప్పటికీ వారి ఈ చర్య ఫలితంగా అరేబియా మారుమూలలకు సయితం ఆయన పేరు చేరి పోయింది. మక్కాలో అజ్ఞాతంగా ఉన్న ఆయన్ని స్వయంగా శత్రువులే దేశమంతటా, తెగలన్నింటికీ పరిచయం చేశారు. ఆ తరువాత ప్రజలు, ఆ వ్యక్తి ఎవరు? అతను చెప్పేదేమిటీ? అతను ఎలాంటి మనిషి? అతని 'మాయ'లో పడుతున్న జనం ఎలాంటివారు? వారిపైన ఆ మాయ ప్రభావం ఎలా ఉంది? అనే విషయాలు తెలుసుకోవాలని ఉత్సాహం చూపడం సహజం. మక్కా తిరస్కారుల దుష్ప్రచారం ప్రబలినంతగానే ప్రజల ఉత్సుకత కూడా పెరగసాగింది. ఫలితంగా ఆయన (స) నైతికత, ఆయన సచ్ఛీలత, ఆయన స్వరూపస్వభావాలు తెలుసుకున్న ప్రజలు, ఖుర్ఆన్ విని, ఆయన అందజేసే బోధనలు అర్థం చేసుకున్న ప్రజలు, ఆయన 'మాయ'కు ప్రభావితులయిన వారి జీవితాలు సాధారణ ప్రజల జీవితాలకు భిన్నంగా ఎలా మారిపోయాయో కనులారా చూసిన ప్రజలు – దుష్ప్రచారాన్ని నద్ప్రచారంగా గ్రహించారు. కడకు హిజ్రత్ కాలం దగ్గర పడినప్పటికి అరేబియాలోని మారుమూల ప్రాంతాలలోనూ కనీసం ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబమయినా ఇస్లామ్ స్వీకరించకుండా ఉన్న తెగ కనిపించని పరిస్థితి ఏర్పడింది. అధమం ఆ తెగలలో కొంతమందయినా దైవసందేశహరుల (స) పట్ల, ఆయన అందజేసే సందేశం పట్ల సానుభూతిపరులు కాకుండా పోలేదు. ఇది దైవప్రవక్త ప్రతిష్ఠా వ్యాప్తిలోని తొలి దశ.

హిజ్రత్ తరువాత రెండవ దశ ప్రారంభమయింది. అందులో ఒక వైపున కపటాచారులు, యూదులు, అరేబియాలోని గొప్ప గొప్ప బహుదైవారాధకులు దైవసందేశహరుడ్ని అప్రతిష్ఠపాలు చెయ్యడంలో నిమగ్నులయి ఉన్నారు. రెండవ వైపున మదీనా మహానగర ఇస్లామీయ రాజ్యం దైవభక్తి, ధర్మనిష్ఠ, వాగ్దానపాలన, నైతిక పరిశుద్ధత, సామాజిక ప్రశాంతత, న్యాయనిబద్ధత, మానవ సమానత, వ్యవహార సరళత, సంపన్నుల దాతృత, అభాగ్యుల రక్షణ ఇత్యాది సులక్షణాల ఆచరణాత్మక ఆదర్శాన్ని జనుల ముందుకు తీసుకువస్తోంది. అది జనుల అంతర్యాలను ఇట్టే ఆకర్షిస్తోంది. ప్రవక్త మహనీయుని పెరుగుతున్న ప్రభావాన్ని యుద్ధం ద్వారా తుదముట్టించాలని విరోధులు ప్రయత్నించారు. కాని ఆయన నేతృత్వంలో రూపుదిద్దుకున్న విశ్వాసుల సముదాయం, క్రమశిక్షణ, శౌర్యం, మరణం పట్ల నిర్భీతి, యుద్ధావస్థలో నైతిక నిబద్ధతల ద్వారా దాని అధిక్యతను నిరూపించుకుంది. ఈ యదార్థాన్ని అరేబియా దేశమంతా ఏకగ్రీవంగా అంగీకరించింది. పదేళ్ళ కాలంలో దైవప్రవక్త ప్రతిష్ఠా వ్యాప్తి జరిగి, ఆయన్ని అప్రతిష్ఠపాలు చెయ్యడానికి విరోధులు శాయశక్తులా ప్రయత్నించిన దేశంలోనే దిక్కుదిక్కున أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَّسُولُ اللهِ **అష్హదు అన్న ముహమ్మదర్రసూలుల్లాహి – ముహమ్మద్ (స) దైవ సందేశహరుడని నేను సాక్ష్యం పలుకుతున్నాను** – అన్న నినాదం మార్మోగసాగింది.

ఆ తరువాత మూడవ దశ సన్మార్గగాములయిన ఖలీఫాల కాలంలో ప్రారంభమయింది. అప్పుడు ఆయన శుభప్రదమయిన నామం భూలోకమంతటా ప్రస్తుతింపబడసాగింది. ఈ ఝరి ఇంకా ప్రవహిస్తూనే ఉంది, పెరుగుతూనే ఉంది. ఇన్షా అల్లాహ్, ప్రళయ దినం వరకు పెరుగుతూనే ఉంటుంది. ప్రపంచంలో ముస్లింల జనావాసమున్న చోట ప్రతి రోజూ అయిదు పూటలా 'అజాన్' పిలుపు ద్వారా ముహమ్మద్ (స) దైవదౌత్య ప్రకటన జరుగుతూనే ఉంది. అలా జరగని స్థలమంటూ నేడు ఎక్కడా లేదు. అలాగే నమాజుల్లో ప్రవక్త మహనీయునికి దరూద్ పఠించనిదే, జుమా ప్రసంగాల్లో ఆయన శుభప్రస్తావన చెయ్యనిదే అవి నెరవేరవు. సంవత్సరంలోని 12 నెలల్లో ఏ ఒక్క దినమూ, అనుదినం 24 గంటలలో ఏ సమయమూ, భూమండలాన ఏదో ఒక చోట ఆ మహనీయుని శుభప్రస్తావన జరగనిదే కాలం ముందుకు సాగదు. ఇది ఖుర్ఆన్ సత్యతకు ప్రస్ఫుటమయిన నిరూపణ. దైవదౌత్య ప్రారంభ కాలంలో, పరమ ప్రభువు وَرَفَعْنَا لَكَ ذِكْرَكَ **వ రఫఅనా లక జిక్రక్ – నీ ప్రస్తావనను మేము విస్తృతంగా వ్యాపింప జేస్తాము** – అని అన్నప్పుడు ఈ 'ప్రతిష్ఠవ్యాప్తి' ఇంత ఘనంగా, ఇంత భారీ ఎత్తున జరుగు

తుందని ఎవరూ అంచనా వెయ్యలేక పోయారు. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి (ర) ఉల్లేఖించిన ఒక హదీసు ప్రకారం ప్రవక్త మహనీయులు (స) ఇలా సెలవిచ్చారు: 'జిబ్రీల్ నా వద్దకు వచ్చి, "నా ప్రభువూ మీ ప్రభువూ మిమ్మల్ని – "నేను నీ ప్రతిష్ఠా విస్తృతి ఏ విధంగా చేశాను?' అని అడుగుతున్నాడు అని అన్నారు. దానికి నేను, 'అల్లాహ్‌కే బాగా తెలుసు' అని పలికాను. అప్పుడు జిబ్రీల్, ఇలా పలికారు, 'నాతోపాటు నీ ప్రస్తావన కూడా జరుగుతుంది' అని అల్లాహ్ సెలవిచ్చాడని అన్నారు." (ఇబ్ను జరీర్, ఇబ్ను అబీహాతిమ్, ముస్నద్ అబూయా'లా, ఇబ్నుల్ మున్జిర్, ఇబ్ను హిబ్బాన్, ఇబ్ను మర్దూయ, అబూ నయీమ్)

ఆ తరువాతి చరిత్ర ఈ మాట అక్షరాలా నెరవేరిందని సాక్ష్యం పలుకుతోంది.

4. ప్రవక్త మహనీయునికి సాంత్వన కలిగించడానికి ఈ మాటను రెండు పర్యాయాలు పలకడం జరిగింది. అంటే, నేడు నీవు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఎంతోకాలం ఉండవు. అచిరకాలం లోనే మంచి రోజులు రాబోతున్నాయి అని భావం. స్థూలంగా చూస్తే 'సంకటంతోపాటు సౌలభ్యమూ ఉంది' అనడం పరస్పర విరుద్ధమయినదిగా గోచరిస్తుంది. ఈ రెండూ ఒకే సమయాన జత కావు. 'సంకటం తరువాత సౌలభ్యం' అనడానికి బదులు, 'సంకటంతోపాటు సౌలభ్యం' అన్న పదాలు ప్రయోగించడంలో గల ఉద్దేశ్యం, సౌలభ్యాల కాలం ఎంతో సమీపంలో ఉంది, అది దానికి తోడుగానే దాదాపు దాని అడుగులో అడుగు వేసుకుంటూ వస్తోందని చెప్పడం.

5. 'తీరుబడి కలగడ' మంటే, తన దైనందిన కార్యకలాపాలను ముగించుకున్న తరువాత అన్నమాట. అవి సందేశప్రచార కార్యాలయినా, ఇస్లామ్ స్వీకరించేవారి బోధనా శిక్షణల కార్యక్రమాలయినా లేదా కుటుంబ వ్యవహారాలయినా, ప్రాపంచిక కార్యకలాపాలయినా ఇటువంటి పనులు ఏవయినా కావచ్చు. ఈ వ్యవహారాల నుండి తీరుబడి కలిగినప్పుడు ఆరాధనా సాధనలో గడపాలి. అన్ని వైపుల నుండి దృష్టిని మరల్చుకుని ఏకోన్ముఖుడవయి కేవలం ప్రభువు వైపునకు మరలాలి అని భావం.

ప్రవేశిక

95. అత్ తీన్

పేరు : అత్ తీన్ అనే సూరా ప్రారంభ పదమే దీని పేరు.

అవతరణ కాలం : కతాదా (ర) ఉటంకించిన దాన్నిబట్టి ఈ సూరా మదీనాలో అవతరించింది. ఇబ్ను అబ్బాస్ (ర) రెండు విధాలుగా చెప్పినట్లు ఉల్లేఖనాలున్నాయి. ఒకదాని ప్రకారం ఇది మక్కాలో అవతరించింది. మరో దాని ప్రకారం ఇది మదీనాలో అవతరించిన సూరా. కాని ధార్మిక పండితులు యావన్మందీ దీన్ని మక్కీ (మక్కాలో అవతరించింది) సూరాగానే పరిగణిస్తారు. ఇది మక్కీ అనడానికి స్పష్టమయిన ఆధారం ఇందులోనే ఉంది. మక్కా నగరాన్ని ప్రస్తావిస్తూ ఇందులో لَا أُقْسِمُ بِهٰذَا الْبَلَدِ 'నెమ్మదికి నెలవయిన ఈ నగరం' అనడం జరిగింది. ఒకవేళ ఇది మదీనాలో అవతరించి ఉన్నట్లయితే మక్కాను 'ఈ నగరం' అనడం సరికాదు. పైగా సూరాలోని విషయ పరిశీలన వల్ల కూడా ఇది మక్కా పుణ్యపురిలోనే ప్రారంభకాలంలో అవతరించిన సూరా అని తెలుస్తోంది. దీని అవతరణ కాలంలో ఇస్లామ్-తిరస్కారాల మధ్య సంఘర్షణ ప్రారంభమయినట్లు ఇందులో ఎలాంటి సంకేతమూ లేదు. ఇందులో మక్కా కాలపు ప్రారంభ సూరాల మాదిరి శైలియే కానవస్తోంది - ఎంతో కుష్ణంగా, మనోజ్ఞంగా పరలోక శిక్ష, బహుమానాలు, అత్యవసరమూ, అతి సమంజసమూ అని బోధించడం జరిగింది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : పరలౌకిక శిక్ష, బహుమానాల ధ్రువీకరణ ఇందులోని ప్రధాన విషయం. మొదట కీర్తిమంతులయిన ప్రవక్తలు ప్రభవించిన స్థలాల ప్రమాణంగా, పరమప్రభువు అల్లాహ్ మానవుణ్ణి అత్యుత్తమ రూపంలో సృష్టించాడు అని చెప్పడం జరిగింది. ఈ యదార్థమే దివ్యఖుర్‌ఆన్‌లో ఇతర చోట్ల ఎన్నో రీతుల్లో ఎవరించబడింది. ఉదాహరణకు ఒకచోట, దైవం మనిషిని భువిలో తన ప్రతినిధిగా ప్రకటించి దైవదూతల్ని అతని ముందు సజ్దా చెయ్యమని ఆదేశించాడు. (అల్ బకర : 30-34; అల్ అన్ ఆమ్ : 165; అల్ ఆరాఫ్ : 11; అల్ హిజ్ర్ : 28, 29; అన్ నమ్ల్ : 62; సాద్ 71-73) మరోచోట, భూమ్యాకాశాలు, పర్వతాలు కూడా మొయ్య శక్యం కానంతటి భారాన్ని దైవం అప్పగించగా మానవుడు భరిస్తున్నాడని చెప్పాడు (అల్ అహ్‌జాబ్ : 72). ఇంకోచోట, మేము ఆదమ్ సంతానానికి గౌరవాన్ని ప్రసాదించాము. మా సృష్టిలో అనేక వాటిపైన అతనికి వైశిష్ట్యనిచ్చాము (బనీ ఇస్రాయీల్ : 70) అని ఉంది. కాని ఇక్కడ ప్రత్యేకంగా ప్రవక్తల ప్రభవన స్థలాల మీద ప్రమాణం చేసి, మానవుణ్ణి అత్యుత్తమ రూపంలో పుట్టించామని చెప్పడంలోగల పరమార్థం, మానవజాతికి ఇంత ఉత్తమమయిన రూపం ప్రసాదించడం జరిగింది, ఇందులో దైవదౌత్యం లాంటి మహోన్నత పదవి నలంకరించిన వారు పుట్టారు, ఇంతకంటే గొప్ప పదవి దేవుని సృష్టిలో మరే చరాచర సృష్టికీ ప్రాప్తం కాలేదు అన్నది.

ఆ తరువాత మానవుల్లో రెండు రకాల వారుంటారని పేర్కొనడం జరిగింది. వారిలో ఒక రకం జనులు ఈ అత్యుత్తమ రూపంలో పుట్టినప్పటికీ చెడు వైపునకు మొగ్గుతారు, నైతికంగా పతనమయి, దిగజారిపోయి తమకంటే నీచమయిన సృష్టి ఏదీ లేని అధమాతి అధమ స్థితికి చేరుకుంటారు. రెండవ రకానికి చెందినవారు విశ్వాసం, సదాచరణల మార్గాన్ని ఎన్నుకుని ఈ పతనానికి దూరంగా, ఉత్తమ రూపంలో తమ పుట్టుకకు సముచితమయిన ఉన్నత స్థానంలో స్థిరంగా ఉంటారు. మానవాళిలో ఈ రెండు రకాల మనుషులున్న విషయం కాదనలేని యదార్థం. మానవ సమాజంలో వీరిని ప్రతి చోటా ప్రతి వేళా చూస్తూనే ఉంటాము.

సూరా చివరన, ఈ వాస్తవాన్ని ఆధారంగా తీసుకుని ఇలా తర్కించడం జరిగింది: మానవుల్లో ఒకదానికొకటి పూర్తిగా పొంతన కుదరని రెండు వేర్వేరు రకాల వారున్నప్పుడు క్రియాఫలంలో

ఖన్నత్వాన్ని ఎలా కాదనగలం? పతనానికి గురయ్యే వారికి శిక్ష, ఉన్నత స్థానాలను అధిరోహించే వారికి ఎలాంటి ప్రతిఫలం దొరక్క పోతే, ఇద్దరి పరిణామ ఫలమూ ఒక్కటే అయితే ఇక దేవుని సామ్రాజ్యంలో ఎలాంటి న్యాయం లేదని అర్థం. వాస్తవానికి మానవ నైజం, సామాన్య బుద్ధిని బట్టి చూసినా ప్రభువయినవాడు న్యాయం చెయ్యాలి. అటువంటప్పుడు సకల పాలకులను మించిన పాలకుడయిన అల్లాహ్ న్యాయం చెయ్యడని భావించడం ఎలా సాధ్యం?

ايَاتُهَا ٨ (٩٥) سُوْرَةُ التِّيْنِ مَكِّيَّةٌ (٢٨) رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالتِّيْنِ وَالزَّيْتُوْنِ ۝١ وَطُوْرِ سِيْنِيْنَ ۝٢ وَهٰذَا الْبَلَدِ الْاَمِيْنِ ۝٣ لَقَدْ خَلَقْنَا الْاِنْسَانَ
فِيْٓ اَحْسَنِ تَقْوِيْمٍ ۝٤ ثُمَّ رَدَدْنٰهُ اَسْفَلَ سٰفِلِيْنَ ۝٥ اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ
فَلَهُمْ اَجْرٌ غَيْرُ مَمْنُوْنٍ ۝٦ فَمَا يُكَذِّبُكَ بَعْدُ بِالدِّيْنِ ۝٧ اَلَيْسَ اللّٰهُ بِاَحْكَمِ الْحٰكِمِيْنَ ۝٨ ع ١

8 ఆయత్‌లు | 95. అత్ తీన్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 8 అంజూర ఫలం, జైతూన్ కాయల మీద ఒట్టు.[1] సినాయ్ కొండ తూర్[2] మీద, నెమ్మదికి నెలవయిన ఈ (మక్కా) నగరం మీద ఒట్టు. మేము మానవుణ్ణి అత్యుత్తమ రూపంలో పుట్టించాము.[3] మేము తిరిగి అతన్ని దిగజార్చి నీచాతినీచునిగా చేశాము.[4] అయితే విశ్వసించిన వారు, సదాచరణ చేస్తూ ఉన్న వారి విషయం వేరు. వీరికి ఎన్నటికీ ఎడతెగని ప్రతిఫలం ఉంది.[5] కాగా (ప్రవక్తా!) ఇక మీదట ప్రతిఫలమూ శిక్షల విషయంలో నిన్ను తిరస్కరించగల వాడెవడు?[6] అల్లాహ్ సమస్త పాలకులను మించిన గొప్ప పాలకుడు కాడా?[7] (ع١)

1. దీని సారాంశం గురించి వ్యాఖ్యాతల మధ్య చాలా భిన్నాభిప్రాయాలున్నాయి. హసన్ బస్రీ, ఇక్రిమ, అతా బిన్ అబీ రబాహ్, జాబిర్ బిన్ జైద్, ముజాహిద్, ఇబ్రాహీమ్ నఖయీ (రహ్మహుముల్లాహ్) ప్రభృతుల ప్రకారం అంజూరం అంటే సామాన్యంగా జనం తినే అంజూరపు పండు అని, జైతూన్ (Olive) అన్నా మనం తీసే మామూలు జైతూన్ అని అర్థం. ఇబ్ను అబీ హాతిమ్, హాకిమ్ (వ్యాఖ్యాతలు), అబ్దుల్లా బిన్ అబ్బాస్ కూడా ఈ అభిప్రాయాన్ని సమర్థిస్తూ చెప్పినట్లు ఒక ఉల్లేఖనం ఉటంకించారు. ఈ వ్యాఖ్యానాన్ని స్వీకరించిన వ్యాఖ్యాతలు అంజూర ఫలం, జైతూన్ కాయల గుణాలు, ప్రయోజనాలు పేర్కొని, ఈ సుగుణాల కారణంగానే అల్లాహ్ ఈ రెండు ఫలాల మీద ప్రమాణం చేశాడని అభిప్రాయపడ్డారు. ఒక సాధారణ అరబీ భాష తెలిసిన వ్యక్తి తీన్, జైతూన్ అన్న పదాలు విని అరబీ భాషలో ప్రసిద్ధమయిన అర్థాన్నే గ్రహిస్తాడు. ఇందులో సందేహం లేదు. కాని రెండు కారణాల వలన ఈ అర్థాన్ని గ్రహించడం సబబుగా తోచదు. ఒకటి, ఆపైన సినాయ్‌లోని తూర్ పర్వతం మీద, మక్కా మహానగరం మీద ప్రమాణం చెయ్యడం జరిగింది. రెండు ఫలాలతోపాటు రెండు నగరాల మీద ప్రమాణం చెయ్యడంలో ఔచిత్యం కానరావడంలేదు. రెండు, ఈ నాలుగింటి మీద ప్రమాణం చేసి వివరించిన విషయాన్ని సినాయ్ తూరు, మక్కా నగరాలు బలపరుస్తున్నాయి కాని ఈ రెండు కాయలు నిదర్శనాలుగా నిలువవు. అల్లాహ్ దివ్యఖుర్‌ఆన్‌లో ఎక్కడ ఏ వస్తువుమీద ప్రమాణం చేసినా దాని మహత్తు దాని ప్రయోజనాల ఆధారంగా ప్రమాణం చెయ్యలేదు. ప్రతి ప్రమాణమూ ప్రమాణం చేసి చెప్పిన విషయాన్ని రూఢీ పరుస్తుంది. అందువల్ల ఈ రెండు ఫలాల ప్రత్యేకతల్ని ప్రమాణానికి కారణాలుగా నిర్ధారించడం సమంజసం కాదు.

కొందరు ఇతర వ్యాఖ్యాతలు తీన్ (అంజూరం) జైతూన్ ఫలాల ప్రస్తావన వెనక కొన్ని ప్రదేశాలు ఉద్దేశించబడ్డాయని అభిప్రాయ పడ్డారు. కలబె అహ్వార్, కతాద, ఇబ్ను జైద్‌ల ప్రకారం తీన్ (అంజూరం) అంటే దెమాస్కస్ అనీ, జైతూన్ అంటే బైతుల్ మక్దిస్ అనీ భావం. ఇబ్ను అబ్బాస్ ఇలా చెప్పినట్లు ఇబ్ను జరీర్, ఇబ్ను అబీ హాతిమ్, ఇబ్ను మర్దూయ ఉల్లేఖించారు : తీన్ అని హజ్రత్ నూహ్ జూదీ కొండపైన నిర్మించిన మస్జిద్‌ని, జైతూన్ అని బైతుల్ మక్దిస్‌ని ఉద్దేశించడం జరిగింది. కాని 'వత్తీని వజ్జైతూని' అన్న పదాలు వినగానే సాధారణ అరబ్ వ్యక్తికి ఈ అర్థాలు తోచవు. ఖుర్‌ఆన్ సంబోధించిన అరబ్బుల్లో తీన్, జైతూన్ అన్నవి ఈ స్థలాల పేర్లుగా ప్రచారంలో కూడా లేవు, పోతే అరేబియా సంప్రదాయం ప్రకారం, ఒక ప్రాంతంలో ఏ ఫలమయినా పుష్కలంగా పండేటట్లయితే ఆ ప్రాంతాన్ని ఆ ఫలం పేరుతో పిలువడం పరిపాటి. ఈ నుడికారం ప్రకారం తీన్, జైతూన్ అంటే తీన్, జైతూన్ ఫలాల తోటలు అత్యధికంగా ఉండే ప్రాంతాలు అని భావం చెప్పుకోవచ్చు. ఈ విధంగా చూస్తే అవి సిరియా, పాలస్తీనా ప్రాంతాలు. ఆ కాలంలో ఈ ప్రాంతాలే అంజూరం, జైతూన్ ఉత్పాదనకు ప్రసిద్ధమయినవి. ఇబ్ను తైమియ, ఇబ్నుల్ కయ్యిమ్, జమఖ్‌షరి, ఆలూసి (రహ్మహుముల్లాహ్) ఈ వ్యాఖ్యానాన్నే స్వీకరించారు. ఇబ్ను జరీర్ కూడా, మొదటి అభిప్రాయానికే ప్రాధాన్యతనిచ్చినా, తీన్, జైతూన్ అంటే ఈ కాయల ఉత్పాదనా ప్రాంతం కూడా కావచ్చని అంగీకరించారు. హాఫిజ్ ఇబ్ను కసీర్ కూడా ఈ వ్యాఖ్యానం పరిశీలనీయమని భావించారు.

2. మూలంలో **'తూరి సీనీన్'** అన్న పదాలున్నాయి. **సీనీన్** అన్నది **సినాయ్** ద్వీపకల్పానికి మరో పేరు. దాన్ని సైనా అని, **సినాయ్** అని, **సీనీన్** అని కూడా అంటారు. స్వయంగా ఖుర్‌ఆన్‌లోనే **తూరిసైనా** అని ఒక చోట ప్రయోగం ఉంది. తూర్ పర్వతమున్న ప్రాంతం **సినాయ్** అని పిలువబడుతోంది గనక మేము అనువాదంలో ఈ ప్రసిద్ధ నామాన్నే పేర్కొన్నాము.

3. ఈ మాటను చెప్పడానికే అంజూరం, జైతూన్ పండే ప్రాంతాల మీద అంటే సిరియా పాలస్తీనాల మీద, తూర్ పర్వత ప్రాంతాల మీద శాంతి నిలయమయిన మక్కా నగరం మీద ప్రమాణం చెయ్యడం జరిగింది. మానవుణ్ణి అత్యుత్తమ రూపంలో పుట్టించడమంటే, అతనికి మరే ప్రాణికీ ఇవ్వనటువంటి ఉన్నత స్థాయి, శరీర నిర్మాణం ప్రసాదించడం జరిగిందని భావం. అతనికి ఆలోచన, అవగాహన, బుద్ధీజ్ఞానాల ఉత్కృష్ట స్థాయి, యోగ్యతలు అనుగ్రహించబడ్డాయి. సృష్టిలో మరి దేనికీ వీటిని అనుగ్రహించలేదు. మానవాళికి ప్రాప్తమయిన ఈ ఘనత, శ్రేష్ఠత దైవప్రవక్తల వ్యక్తిత్వంలో అత్యున్నత స్థాయిలో దర్శనమిస్తుంది. సృష్టికర్త తన సృష్టిలోని దేనినయినా, ప్రవక్తా పదవికి ఎన్నుకోవడం కంటే ఉన్నత స్థానం మరొకటి కాజాలదు. అందువల్ల మానవుడు అత్యుత్తమ రూపంలో పుట్టాడనడానికి సాక్ష్యంగా దేవుని ప్రవక్తలు ఆవిర్భవించిన ప్రదేశాల మీద ప్రమాణం చెయ్యడం జరిగింది. సిరియా, పాలస్తీనా ప్రాంతంలో హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహిస్సలామ్) మొదలుకుని హజ్రత్ ఈసా (అలైహిస్సలామ్) వరకు అనేక మంది ప్రవక్తలు ఆవిర్భవించారు. తూర్ పర్వతం మీదే హజ్రత్ మూసా(అలైహిస్సలామ్)కు ప్రవక్త పదవీ బాధ్యతలు అప్పగించబడ్డాయి. మక్కా నగరం పునాది పడటమే హజ్రత్ ఇబ్రాహీమ్, హజ్రత్ ఇస్మాయీల్ చేతుల మీదుగా జరిగింది. వీరి కారణంగానే అది అరేబియా మొత్తానికి అత్యంత పవిత్రమయిన కేంద్ర నగరంగా రూపొందింది. హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) స్వయంగా, "నా ప్రభూ, దీన్ని ప్రశాంత నగరంగా తీర్చిదిద్దు" అని ప్రార్థించారు (2 : 126). ఈ ప్రార్థన కారణంగానే అరేబియా మొత్తాన వ్యాపించిన అశాంతి అలజడుల మధ్య (ఖుర్‌ఆన్ అవతరణ కాలానికి) గత రెండున్నర వేల సంవత్సరాలుగా ఈ ఒక్క మహా నగరమే నెమ్మది నెలవుగా అలరారుతోంది. కాగా ఇక్కడ ఈ వచనానికి భావం, మేము మానవ జాతిని ఎంతో ఉత్తమమయిన రూపంలో పుట్టించాము ఫలితంగా మానవుల్లో దైవప్రవక్తల వంటి మహోజ్వల బాధ్యతలు నిర్వహించిన వారు జన్మించారు అన్నది.

4. వ్యాఖ్యాతలు సాధారణంగా దీనికి రెండు భావాలు చెప్పారు. ఒకటి, మేము అతన్ని కడు హేయమయిన వయస్సుకు, అంటే వృద్ధాప్యానికి చేర్చగా అతను ఆలోచించే, అర్థం చేసుకునే, ఆచరించే స్థితిలో లేడు. రెండు, మేము అతన్ని నరకంలోని అన్నింటికంటే క్రిందిస్థానంలోకి చేర్చాము. కాని ఈ రెండు భావాలున్నూ ఈ సూరా అవతరించిన ఉద్దేశ్యానికి నిరూపణలు కాజాలవు. సూరా ఉద్దేశ్యం శిక్ష, ప్రతిఫలాలు ధర్మమయినవని

నిరూపించడం. దీనికి, మానవుల్లో కొందరు వృద్ధాప్యం వల్ల అత్యంత బలహీన స్థితికి చేరుతారన్న మాటా ఆధారం కాజాలదు లేదా మానవుల్లో ఒక వర్గం నరకంలో పడవెయ్యబడుతుందన్న మాట కూడా ఆధారం కాజాలదు. మొదటి మాట శిక్ష, ప్రతిఫలాలకు ఆధారం కాకపోవడానికి కారణం, వృద్ధాప్యం అన్నది మంచి వారికీ వస్తుంది, చెడ్డ వారికీ ఎదురవుతుంది. ఈ స్థితికి చేరడమన్నది మనిషి ఆచరణకు శిక్ష కాదు. పోతే, రెండవ మాట పరలోకంలో సంభవించేది. పరలోకంలో శిక్ష, ప్రతిఫలాలు ప్రాప్తమవుతాయని ఒప్పించడానికే ఈ తర్కమంతా జరుపుతున్నప్పుడు దాన్నే ఆధారంగా చూపెట్టడం సమంజసం ఎలా అవుతుంది? అందువల్ల మా దృష్టిలో ఈ ఆయత్‌కు సరయిన అర్థం, అత్యుత్తమ రూపంతో పుట్టిన మానవుడు తన శారీరక, మానసిక శక్తుల్ని చెడు మార్గాన వినియోగించినప్పుడు అల్లాహ్ అతనికి చెడు చేసే బుద్ధినే కలుగజేస్తాడు. పతనమే అతను కోరుకుంటే అతన్ని పతనానికి చివరి అంచుల వరకు చేర్చుతాడు. సృష్టిలో మరేదీ చేరి ఉండని పతన స్థాయికి చేర్చుతాడు. ఇది మానవ సమాజంలో దైనందిన అనుభవంలోకి వచ్చే యదార్థం. దురాశ, పేరాశ, స్వార్థం, దౌష్ట్యం, దురహంకారం, విషయలోలత్వం, మత్తుపదార్థ సేవనం ఇత్యాది వాటికి బానిసలయినవారు నైతికంగా నీచాతినీచులయి పోతారు. ఉదాహరణకు ఒక జాతి మరో జాతి పట్ల వైరం పెంచుకుని గుడ్డిదయిపోతే క్రూరత్వంలో మృగాలను కూడా ఎలా మించిపోతుందో గమనించవచ్చు. మృగమయితే కేవలం తన ఆహారం కోసమే ఏ జంతువునయినా వేటాడుతుంది. సర్వసామాన్య జంతుసంహారం చెయ్యదు. కాని మానవుడు తన తోటి మానవుల సామాన్యసంహారం చెయ్యడానికి జంకడు. మృగం కేవలం తన పంజాని, కోరలను వినియోగిస్తుంది. కాని అత్యుత్తమ రూపంలో పుట్టిన ఈ మానవుడు తన బుద్ధినుపయోగించి తుపాకులు, ఫిరంగులు, ట్యాంకులు, యుద్ధవిమానాలు, అణుబాంబులు, హైడ్రోజన్ బాంబులు, క్షిపణులు ఇంకా అనేక ఆయుధాలు కనిపెట్టి తద్వారా ఒక్క క్షణంలో జనావాసాలకు జనావాసాలనే సర్వనాశనం చేసివేస్తాడు. మృగం కేవలం జంతువును గాయపరుస్తుంది లేదా చంపివేస్తుంది. కాని మానవుడు తనలాంటి మానవులనే సకల యాతనలకు గురిచెయ్యడానికి ఎన్నెన్ని విధాల బాధాకరమయిన శిక్షలు రూపొందిస్తాడో! అలాంటివి ఏ క్రూరమృగానికైనా ఊహా మాత్రంగా కూడా తట్టి ఉండవు. అంతేకాదు మానవుడు తన పగ మంటల్ని చల్లార్చుకోవడానికి ఎంత నైచ్యానికయినా ఒడిగడతాడు. స్త్రీలను వివస్త్రలుచేసి ఊరేగిస్తాడు, పది, ఇరువయ్యేసి మంది తమ కామ దాహానికి ఒక్కొక్క స్త్రీని బలిజేస్తారు. తండ్రులు, సోదరులు, భర్తల సమక్షంలో స్త్రీల మానాన్ని దోచుకుంటారు. సంతానాన్ని తల్లిదండ్రుల సమక్షంలో సంహరిస్తారు. తల్లులు తమ బిడ్డల రక్తం తాగాలని బలవంత పెడతారు. మనుషుల్ని సజీవంగా కాల్చివేస్తారు, సజీవంగా పూడ్చిపెడతారు. ప్రపంచంలోఉన్న క్రూరాతి క్రూర మృగం కూడా మానవుని ఈ కిరాతకానికి సాటిరాదు. ఇలాగే ఇతర దుష్ట లక్షణాలలో దేనివైపునకు మరలినా మానవుడు తన్ను తాను నీచాతి నీచమయిన సృష్టిగా నిరూపించుకుంటాడు. చివరికి మానవునికి అత్యంత పునీతమయిన మత విషయంలోనూ, దిగజారుతూ పోయి చెట్లు, జంతువులు, రాళ్లు రప్పలను పూజించడమే కాక పతనానికి పరాకాష్ఠగా స్త్రీ పురుషుల జననాంగాలను నయితం పూజించడం మొదలెడతాడు. దేవతల ప్రసన్నతను పొందడానికి ఆరాధనాలయాల్లో దేవదాసీలను నియమించి వారితో జరిపే వ్యభిచారం పుణ్యకార్యంగా భావిస్తాడు. తాను ఆరాధ్యులుగా, దేవతలుగా ఎంచేవారిని గురించి అల్లే దేవతా గాథలలో వారికి ఆపాదించే హేయమయిన ఉదంతాలు అధమాతి అధముడయిన మనిషికి కూడా లజ్జాకరమనిపిస్తాయి.

5. మూలంలోని اَسۡفَلَ سٰفِلِيۡنَ **"అస్ఫల సాఫిలీన్"** అన్న పదాలకు 'మనిషి తన బుద్ధిజ్ఞానాలను కోల్పోయే వృద్ధాప్య స్థితి'గా అర్థం చెప్పిన వ్యాఖ్యాతలు ఈ ఆయత్‌ను ఇలా వ్యాఖ్యానిస్తారు: "కాని తమ యవ్వనంలో, ఆరోగ్యంగా ఉన్న స్థితిలో విశ్వాసం గ్రహించి సదాచరణ చేసిన వారికి వృద్ధాప్యంలోనూ ఆ సదాచరణలనే వారి క్రియాపత్రంలో వ్రాయడం జరుగుతుంది. వారు ఈ పుణ్యకార్యాల ప్రకారమే ప్రతిఫలం పొందుతారు. తమ జీవితపు ఈ దశలో వారు ముసుపు చేసిన సత్కార్యాలు చెయ్యకపోయినందున వారి పుణ్యఫలంలో ఏ మాత్రం లోటురాదు." పోతే, 'అస్ఫల సాఫిలీన్'కు చేర్చడమంటే నరకంలోని అత్యంత అధమ స్థాయిలో పడవెయ్యడం అని అర్థం చెప్పేవారు, ఈ ఆయత్‌ని ఇలా వ్యాఖ్యానిస్తారు: "ఈమాన్ (విశ్వాసం) గ్రహించి సదాచరణ చేసే వారికి దీన్నుంచి వినాయింపు ఉంది. వారిని ఈ అధమ స్థానంలో పడవెయ్యడం జరగదు. వారికి ఎన్నటికీ ఎడతెగని పుణ్య ఫలం ప్రాప్తమవుతుంది." కాని శిక్ష ప్రతిఫలం

సత్యమయినవి, ధర్మమయినవి అని చెప్పడానికి ఈ సూరాలో అనుసరించిన తర్కానికి ఈ రెండు అర్థాలు కూడా అతకవు. మా దృష్టిలో ఈ ఆయత్‌కు సరయిన భావం, మానవ సమాజంలో నైతిక పతనానికి గురయినవారు, దిగజారుతూ పోయి నీచాతి నీచ స్థానంలో పడిపోయినట్లే, దైవాన్ని, పరలోకాన్ని, దైవమార్గ నిర్దేశనను విశ్వసించి తమ జీవితాలను సదాచరణల పోతలో మలచుకున్న వారు ఈ పతనానికి గురికాకుండా తప్పించుకున్నారన్న యదార్థమూ మనకు సదా అనుభవంలోకి వస్తూనే ఉంటుంది. ఈ విధంగా వారు అల్లాహ్ సృష్టించిన అత్యుత్తమ రూపంలో స్థిరంగా నిలబడగలిగారు. అందువల్ల వారు ఎన్నటికీ ముగియని ప్రతిఫలానికి అర్హులయ్యారు. అంటే వారి అర్హతకు ఏ మాత్రం తగ్గకుండా, ఎడతెగకుండా సదా లభించే ప్రతిఫల మన్నమాట.

6. దీనికి మరో అనువాదం ఇలా కూడా సాధ్యమే: "కనుక (మానవుడా) ఇక మీదట శిక్ష, ప్రతిఫలాలను నీవు తిరస్కరించడానికి ఆస్కారం కల్పించగలిగేది ఏదీ?" రెండు అర్థాల ప్రకారమూ ఉద్దేశ్యం ఒక్కటే. అంటే అత్యుత్తమ రూపంలో సృష్టించబడిన మానవాళిలోని ఒక వర్గం నైతిక పతనానికి గురయి నీచాతి నీచంగా రూపొందగా మరో వర్గం విశ్వాసం, సదాచరణలను అనుసరించి ఈ అధఃపతనాన్ని తప్పించుకుంటుంది. అత్యుత్తమ రూపంలో మానవుని పుట్టుకను ఉద్దేశించిన ఆ స్థితిలో స్థిరంగా, నిలకడగా ఉంటుంది. మానవ సమాజంలో ఈ వ్యతాస్యం అతి స్పష్టంగా కానవస్తున్నప్పుడు ఇది చూసిన తరువాత, శిక్ష, ప్రతిఫలాలను తిరస్కరించడం ఎలా సాధ్యం? ఈ ఇరు వర్గాల మానవుల పరిణామ ఫలం ఒక్కటే కాగలదని మానవ బుద్ధి అంగీకరిస్తుందా? 'అస్ఫల సాఫిలీన్'లో పడిపోయే వారికి ఎలాంటి శిక్ష విధించకపోవడం, దానిని తప్పించుకుని పరిశుద్ధ జీవితం గడిపే వారికి ఎలాంటి ప్రతిఫలమూ లభించక పోవడం న్యాయమవుతుందా? ఇదే విషయాన్ని దివ్యఖుర్‌ఆన్ మరోచోట ఇలా ప్రశ్నించింది:

أَفَنَجْعَلُ الْمُسْلِمِينَ كَالْمُجْرِمِينَ مَا لَكُمْ كَيْفَ تَحْكُمُونَ

"మేము విధేయులయిన వారిని అపరాధుల్లా భావించాలా? మీకేమయింది, ఎలాంటి తీర్మానాలు చేస్తారు మీరు?" (అల్ కలమ్ : 35, 36) "చెడుల నాచరించేవారు తమను, విశ్వాసులకు, సదాచార పరాయణులకు సమానంగా పరిగణిస్తామని భావిస్తున్నారా? ఉభయుల జీవన మరణాలు ఒక్క మాదిరిగా జరగాలని అనుకుంటున్నారా? చాలా చెడ్డ నిర్ణయాలు చేస్తున్నారు మీరు." (అల్ జాసియా : 21)

7. అంటే, ప్రపంచంలోని చిన్న చిన్న పాలకులు కూడా న్యాయం చెయ్యాలని, నేరస్థులను శిక్షించాలని, మంచి పనులు చేసే వారికి ప్రతిఫలం, బహుమానం ఇవ్వాలని మీరు కోరుకుంటారు, వారలా చేస్తారని మీరు ఆశిస్తారు. అలాంటప్పుడు దైవం గురించి మీరేమనుకుంటున్నారు? ఆయన పాలకులందరికంటే పెద్ద పాలకుడు కాదా? ఆయన్ని మీరు నిజంగా మహాపాలకుడుగానే అంగీకరిస్తే ఆయన న్యాయం చెయ్యడని మీరు ఎలా భావిస్తున్నారు? ఆయన మంచి వారి పట్లనూ, చెడ్డవారి పట్లనూ ఒకేలా ప్రవర్తిస్తాడని మీరు ఆశిస్తున్నారా? సృష్టిలో అత్యంత హేయమయిన పనులు చేసేవారున్నూ, అత్యంత శ్రేష్ఠమయిన పనులు చేసేవారున్నూ ఉభయులూ మరణించి మట్టి అయిపోవడమేనా? ఎవరికీ తమ దౌష్ట్యాలకు దుష్ఫలితం, సత్కార్యాలకు సద్ఫలితం లభించదా?

ఇమామ్ అహ్మద్, తిర్మిజి, అబూ దావూద్, ఇబ్నుల్ మున్జిర్, బైహకీ, హాకిమ్, ఇబ్ను మర్దూయ ప్రభృతులు హజ్రత్ అబూ హురైరా (ర) ద్వారా ఈ ఉల్లేఖనాన్ని ఉటంకించారు: దైవ సందేశహరులు (స) ఇలా సెలవిచ్చారు, "మీరు వత్తీని వజ్ జైతూని" సూరాను పఠిస్తూ 'అలైసల్లాహు బి అహ్కమిల్ హాకిమీన్' "అల్లాహ్ సమస్త పాలకుల్ని మించిన గొప్ప పాలకుడు కాదా?" అనే చివరి ఆయత్‌కు చేరుకున్నప్పుడు,

بَلَىٰ وَأَنَا عَلَىٰ ذَٰلِكَ مِنَ الشَّاهِدِينَ ۝

"బలా వ అనా అలా జాలిక మినష్షాహిదీన్" (నిజమే, నేను దీనికి సాక్ష్యం పలికే వారిలోని వాడను) అని ఉపదేశించారు. మరికొన్ని ఉల్లేఖనాల్లో ప్రవక్త మహనీయులు (స) ఈ ఆయత్ పఠించేటప్పుడు سُبْحَانَكَ فَبَلَىٰ "సుబ్‌హానక ఫబలా" (పరిశుద్ధ డవు నీవు, ఇది నిజం) అని ఉపదేశించారు.

ప్రవేశిక

96. అల్ అలక్

పేరు : రెండవ ఆయత్‌లోని **'అలక్'** అన్న పదాన్ని ఈ సూరా పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం : ఈ సూరాలో రెండు భాగాలున్నాయి. మొదటి భాగం اِقْرَأْ **'చదువు'** నుండి మొదలయి అయిదవ ఆయత్‌లోని పదాలు عَلَّمَ بِالْقَلَمِ **'అతను ఎరుగని దానిని'** అన్న పదాలతో ముగుస్తుంది. రెండవ భాగం كَلَّآ إِنَّ الْإِنسَانَ لَيَطْغَىٰ **'ఎంత మాత్రం కాదు మనిషి తలబిరుసుగా వ్యవహరిస్తాడు'** నుండి మొదలయి సూరా చివరన ముగుస్తుంది. మొదటి భాగం గురించి ముస్లిమ్ పండితుల్లో దాదాపు అగ్రగణ్యులందరూ ఇది దైవ సందేశహరునికి అవతరించిన మొదటి 'వహీ' (దైవవాణి) అన్న విషయంలో ఏకాభిప్రాయం ప్రకటించారు. ఈ విషయంలో హజ్రత్ ఆయిషా (ర) ఉల్లేఖించిన హదీసును అత్యంత ప్రామాణికమయిన హదీసుగా పరిగణిస్తారు. దాన్ని ఇమామ్ అహ్మద్, బుఖారి, ముస్లిమ్ తదితర హదీసు సంకలన కర్తలు ఎఱిన్న ధ్రువీకరణల ద్వారా ఉటంకించారు. ఇందులో హజ్రత్ ఆయిషా (ర), స్వయంగా దైవప్రవక్త (స) ద్వారా ఎని 'వహీ' ప్రారంభమయిన గాథను పూర్తిగా ఎవరించారు. ఇదికాక ఇబ్ను అబ్బాస్, అబూ మూసా అష్‌అరీ ఇంకా సహచరుల ఓ వర్గం (ర) కూడా ప్రవక్త మహనీయులకు అవతరించిన ఖుర్‌ఆన్‌లోని తొలి వచనాలు ఇవేనని ఉల్లేఖించారు. రెండవ భాగం, ఆ తరువాత దైవ సందేశహరులు (స) హరమ్ (కాబా గృహం)లో నమాజ్ చెయ్యడం మొదలెట్టగా అబూ జహల్ ఆయన్ని (స) బెదిరించి నమాజ్ మాన్పించడానికి యత్నించినప్పుడు అవతరించింది.

వహీ ప్రారంభం: హదీసు సంకలనకర్తలు తమ తమ ధ్రువీకరణల ఆధారంగా ఇమామ్ జుహ్రీ ద్వారా, ఆయన హజ్రత్ ఉర్వా బిన్ జుబైర్ (ర) ద్వారా, ఆయన తన పిన్నమ్మ హజ్రత్ ఆయిషా (ర) ద్వారా దీన్ని ఉల్లేఖించారు. ఆమెగారి ప్రకారం, దైవ సందేశహరులకు వహీ అవతరణ నిజమయిన (కొన్ని ఉల్లేఖనాల ప్రకారం మంచి) స్వప్నాల రూపంలో ప్రారంభమయింది. ఆయన కలకంటున్నప్పుడు, తాను పగటి వెలుగులో చూస్తున్నట్లు (నిజంగానే చూస్తున్నట్లు) అనిపించేది. ఆ తరువాత ఆయన ఏకాంతాన్ని కోరుకోసాగారు. ఎన్నో రేయింబవళ్ళు హిరా గుహలోనే గడుపుతూ ఆరాధన చెయ్య సాగారు (హజ్రత్ ఆయిషా 'తహన్నున్' అన్న పదం ప్రయోగించారు. దాన్ని ఇమామ్ జుహ్రీ 'తఅబ్బుద్' (ఆరాధన)గా అర్థం చెప్పారు. ఇది ప్రవక్త (స) చేసిన ఒక విధమయిన ఆరాధనే. ఎందుకంటే అప్పటి వరకు అల్లాహ్ తనకు ఆరాధనా విధానం సూచించలేదు.) భోజన పానీయాలు ఇంటి నుండి తీసుకు వెళ్ళి అక్కడ కొన్ని రోజులు గడిపి ఆయన తిరిగి హజ్రత్ ఖదీజా వద్దకు వచ్చేసేవారు. ఆవిడ మరికొన్ని రోజులకుగాను భోజన సామగ్రి సమకూర్చి పెట్టేవారు. ఒక రోజున ఆయన హిరా గుహలో ఉండగా ఆకస్మాత్తుగా ఆయనకు వహీ అవతరించింది. దైవదూత వచ్చి, 'చదువు' అని ఆయనకు చెప్పాడు. ఆ తరువాత హజ్రత్ ఆయిషా స్వయంగా దైవసందేశహరుల మాటల్ని ఉటంకించారు: "అప్పుడు నేను, 'నేను చదువుకున్న వాణ్ణికాను' అని అన్నాను. దానికి దైవదూత నన్ను పట్టుకుని అదిమాడు, నేను ఆ ఒత్తిడిని తట్టుకోలేక పోయాను. తరువాత అతను నన్ను వదిలేసి మళ్ళీ, 'చదువు' అని అన్నాడు. 'నేను చదువుకున్నవాణ్ణి కాను' అని అన్నాను. అతను రెండవ సారి కూడా నన్ను అదిమాడు. నేను సహించలేక పోయాను. అతను నన్ను వదిలేసి మళ్ళీ 'చదువు' అని అన్నాడు. నేను తిరిగి, 'నేను చదువుకున్నవాణ్ణి కాను' అని బదులిచ్చాను. అతను నన్ను మూడవసారి అదిమాడు. కడకు నాలో సహనం నశ్శగిల్లసాగింది. అప్పుడు అతను నన్ను వదిలేసి 'చదువు, నీ ప్రభువు పేరుతో.....' అని మొదలెట్టి 'మనిషి ఎరుగని దానిని అతనికి బోధించాడు' వరకు పలికాడు." హజ్రత్ ఆయిషా ఇలా చెప్పారు, 'ఆ తరువాత దైవసందేశహరులు (స) వణికిపోతూ అక్కడి నుంచి నేరుగా హజ్రత్ ఖదీజా వద్దకు వచ్చి 'నన్ను కప్పివెయ్యి, నన్ను కప్పివెయ్యి' అని అన్నారు. ఆమె ఆయన్ని దుప్పటితో కప్పివేశారు. ఆ భయం

నుంచి కాస్త తేరుకున్న తరువాత ఆయన, 'ఖదీజా, నాకేమయిందీ?' అని అంటూ జరిగిన గాధనంతా ఆమెకు ఎనిపించి 'నాకు ప్రాణభయం కలుగుతోంది' అని పలికారు. అది ఎని ఆమె ఇలా అన్నారు: "ఎంతమాత్రం వీల్లేదు. మీరు సంతోషించండి. దైవం మీద ఒట్టు, దేవుడు మిమ్మల్ని ఎన్నటికీ పరాభవం పాలుజెయ్యడు. మీరు బంధువుల పట్ల మంచిగా ప్రవర్తిస్తారు. సత్యం పలుకుతారు. (ఒక ఉల్లేఖనంలో 'అప్పగింతలు సక్రమంగా అప్పజెబుతారు' అని కూడా ఉంది) ఆసరా లేనివారి భారం మోస్తారు. ఏరాశ్రయులకు సంపాయించి పెడతారు. అతిథి సత్కారం చేస్తారు. సత్కార్యాల్లో సహకరిస్తారు." ఆ తరువాత ఆమె ప్రవక్త మహనీయుల్ని వెంట పెట్టుకుని 'వరకా బిన్ నౌఫల్' వద్దకు వెళ్ళారు. ఆయన హజ్రత్ ఖదీజాకు బాబాయి కొడుకు. అజ్ఞాన కాలంలో క్రైస్తవుడుగా మారారు. అరబీ, ఇబ్రానీ (Hebrew) భాషల్లో ఇంజీల్ (సువార్తలు) లిఖిత ప్రతులు వ్రాసేవారు. అప్పటికి ఆయన బాగా వృద్ధు డయ్యారు. చూపు కూడా పోయింది. హజ్రత్ ఖదీజా ఆయనకు, 'అన్నయ్యా, ఈయనగారి కథ కాస్త ఎనండి' అని చెప్పగా వరకా దైవప్రవక్తను, 'అబ్బాయి, ఏవేమి చూశావు?' అని అడిగారు. ప్రవక్త మహనీయులు (స) తాము చూసినదంతా వివరించారు. వరకా అప్పుడు ఇలా అన్నారు: 'మూసాకు అల్లాహ్ అవతరింపజేసిన ఆంతరంగికుడు (వహీని తీసుకు వచ్చే దైవదూత) ఇతనే. ఏ దైవదౌత్య కాలంలో నేను బలమున్న యువకుడనై వుంటే ఎంత బాగుండేది! ఏ జాతి ఎన్ను వెళ్ళగొట్టే సమయానికి నేను బ్రతికి ఉంటే ఎంత బావుండేది!' అది ఎని దైవ సందేశహరులు, 'వీరు నన్ను వెళ్ళగొడతారా?' అని అడగ్గా ఆయన ఇలా సమాధానం పలికారు, 'అవును, నీవు తీసుకు వచ్చినటువంటి సందేశం ఎవరు తీసుకు వచ్చినా వారి పట్ల శత్రుత్వం వహించకపోవడమన్నది ఎన్నడూ జరగలేదు. ఒకవేళ నీకు అలా జరిగే రోజుల్లో నేను బ్రతికి ఉంటే శక్తి వంచన లేకుండా తోడ్పడతాను.' కాని ఇది జరిగిన అనతి కాలంలోనే వరకా మృతి చెందారు.

దైవదూత రాకకు ఒక్క క్షణం పూర్వం కూడా మహనీయ ముహమ్మద్ (స)కు, తనను దైవం తన ప్రవక్తగా నియమించనున్నట్లు ఎంతమాత్రం తెలియదని ఈ గాధ నిరూపిస్తోంది. ఆయన ఈ బాధ్యతను కాంక్షించడం, ఆశించడం అలా ఉంచి ఇలాంటి వ్యవహారం ఏదో సంభవించబోతుందన్న అనుమానం కూడా ఆయనకు లేదని ఇది చాటిచెబుతోంది. వహీ అవతరణ, దైవదూత ఇలా తనకు ప్రత్యక్షమవడం, అకస్మాత్తుగా సంభవించిన సంఘటన. దాని తొలి ప్రభావం, సహజంగానే ఏమీ ఎరుగని ఒక సామాన్యుడి జీవితంలో ఇంత పెద్ద ఘటన జరిగినప్పుడు ఎలా ఉంటుందో అలానే ఉంది. ఈ కారణంగానే ఆయన ఇస్లామ్ సందేశం అందజెయ్యడానికి బయల్దేరినప్పుడు మక్కా ప్రజలు సకల విధాల అభ్యంతరాలు, ఆక్షేపణలు లేవనెత్తారు కాని వారిలో ఏ ఒక్కరూ, "మేము ముందే ప్రమాదాన్ని పసిగట్టాము- నీవు ఏదో వాదనను లేవనెత్తనున్నావని, ఏదో దావా జెయ్యబోతున్నావని. కారణం, నీవు చాలా కాలంగా ప్రవక్త అయ్యేందుకు సకల సన్నాహాలూ చేస్తూ వస్తున్నావు" అని నిందించలేకపోయారు.

ఈ గాధ వల్ల తెలిసే మరో విషయం ఏమిటంటే దైవదౌత్యానికి పూర్వం ఆయన జీవితం ఎంతో పరిశుద్ధమయింది, ఆయన స్వభావం ఎంతో ఉన్నతమయింది. హజ్రత్ ఖదీజా (ర) పిన్నవయస్కురాలేమీ కాదు. ఈ సంఘటన జరిగిన నాటికి ఆమె వయసు 55 ఏళ్ళు. గత పదిహేనేళ్ళుగా ఆమె ప్రవక్త మహనీయుని అర్ధాంగి. భర్త లోపాలు భార్య కనుమరుగయి ఉండలేవు. ఈ సుదీర్ఘ దాంపత్య జీవితంలో ఆయన ఒక ఉన్నత శిలసంపన్ను డయిన వ్యక్తి అని గ్రహించగలిగారు. అందువల్లనే హిరా గుహలో సంభవించిన ఘటనను గురించి ప్రవక్త మహనీయులు (స) ఎనిపించినప్పుడు ఆమె ఎలాంటి సంకోచం లేకుండా, నిజంగా దూతయే ఆయన వద్దకు దైవవాణి తీసుకువచ్చాడని అంగీకరించారు. అలాగే 'వరకా బిన్ నౌఫల్ కూడా మక్కాలోని తలపండిన వృద్ధులలో ఒకరు. చిన్నప్పటి నుంచి మహనీయ ముహమ్మద్ (స) జీవితాన్ని పరిశిలిస్తూనే ఉన్నారు. గత పదిహేళ్ల దగ్గరి బంధుత్వం కారణంగా ఆయన పరిస్థితులను మరింత చేరువగా అవగతం చేసుకునే అవకాశం దొరికింది. ఆయన కూడా ఈ సంఘటన ఎనగానే ఇది ఏదో మనో ఎకల్పంగా భావించి కొట్టిపారవేయలేదు. ఎనగానే ప్రత్యక్షమయిన ఆ దూత మూసా (అ)ను కలుసుకున్న ఆంతరంగిక దైవదూతే అన్నారు. అంటే ఆయన దృష్టిలో కూడా, దైవప్రవక్త ఎంతో ఉన్నత వ్యక్తిత్వం గలవారన్నదీ, ఆయన దైవదౌత్యానికి నియుక్తులవడం ఆశ్చర్యకరమయిన విషయమేమీ కాదన్నదీ ద్యోతకమవుతోంది.

రెండవ భాగం అవతరణ సందర్భం: ప్రవక్త మహనీయులు (స) కాబా గృహంలో ఇస్లామీయ ఎధానాన్ని అనుసరించి నమాజ్ చెయ్యడం మొదలెట్టినప్పుడు అబూ జహల్ ప్రవక్తను భయపెట్టి వారించ యత్నించిన సందర్భంలో ఈ సూరా రెండవ భాగం అవతరించింది. దీన్నిబట్టి, ప్రవక్తగా నియుక్తులయిన తరువాత, ప్రజల్లో ఇస్లాం ప్రచారం మొదలెట్టక ముందు ప్రవక్త మహనీయులు అల్లాహ్ తనకు వేర్పిన పద్ధతి ప్రకారం హరమ్ (కాబా గృహం)లో నమాజ్ చెయ్యసాగారు అని తెలుస్తోంది. ఆ ఎధంగా మొదట కురైష్ ప్రజలకు అనుమానం కలిగింది- మహనీయ ముహమ్మద్ (స) ఏదో కొత్త ధర్మాన్ని అనుసరిస్తున్నారని. ఇతరులు ఆ కొత్త ఆరాధనా ఎధానాన్ని ఎభ్రాంతితో చూస్తూ ఉన్నారు కాని అబూ జహల్ మూఢత్వం ఎజ్ఞంఖించింది. ఈ ఎధానాన్నమసరించి హరమ్‌లో ఆరాధన చెయ్యరాదని అతను బెదరించసాగాడు. ఈ సందర్భంలో అనేక హదీసులు హజ్రత్ అబ్దుల్లా ఎన్ అబ్బాస్, హజ్రత్ అబూ హురైరా ప్రభృతులు ఉల్లేఖించనవి ఉన్నాయి. వాటిలో అబూ జహల్ పాగించిన దుండగాల ప్రస్తావన ఉంది.

హజ్రత్ అబూ హురైరా (ర) ఉల్లేఖనం ప్రకారం, అబూ జహల్ కురైష్ ప్రజల్ని, "ముహమ్మద్ (స) తన ముఖాన్ని నేల మీద ఆనించడం మీరు చూశారా?" అని అడగ్గా వారు 'అవును' అని సమాధానం ఇచ్చారు. అప్పుడు అతను ఇలా శపథం బూనాడు: "లాత్, ఉజ్జా (ఎగ్రహా)లపైన ఒట్టు, అతను ఆ ఎధంగా ప్రార్థన చేస్తూ ఉండగా నేను చూసినట్లయితే అతని మెడపైన కాలుపెట్టి అతని ముఖాన్ని నేల మీద రుద్దుతాను." తరువాత అతను ప్రవక్త (స) నమాజ్ చేస్తూ ఉండగా చూసి ఆయన మెడ మీద కాలుపెట్ట డానికని ముందుకుపోయాడు. కాని జనం అతను అకస్మాత్తుగా వెనక్కి తగ్గడం చూశారు. అతను తన ముఖాన్ని దేని నుంచో తప్పించుకోవాలని యత్నిస్తున్నట్లు కనిపించింది. "ఏమయింది?" అని అడగ్గా అతను, 'నాకూ ఆయనకూ మధ్య ఒక అగ్ని గుండం ఏర్పడింది. అతి భయంకరమయినదేదో ఎదురు వచ్చింది. కొన్ని రెక్కలు కూడా కనిపించాయి' అని అన్నాడు. దైవ సందేశహరులు (స) ఆ సందర్భంలో, "అతను నన్ను సమీపించి ఉంటే దైవ దూతలు అతన్ని ముక్కచెక్కలు చేసి పారేసేవారు" అన్నారు. (అహ్మద్, నసాయి, ఇబ్ను జరీర్, ఇబ్ను అబీ హాతిమ్, ఇబ్నుల్ మున్ధిర్, ఇబ్ను మర్దూయ, అబూ నయీమ్, అస్‌ఫహాని, బైహకి)

ఇబ్ను అబ్బాస్ ఇలా ఉల్లేఖించారు: "అబూ జహల్, తాను మహనీయ ముహమ్మద్ (స)ను కాబా వద్ద నమాజ్ చేస్తూ ఉండగా చూసినట్లయితే ఆయన మెడను కాలితో తొక్కి వేస్తానని అన్నాడు. దైవసందేశహరులకు ఈ సమాచారం అందగా ఆయన, "అతను అలా చేస్తే దైవదూతలు బహిరంగంగా వచ్చి అతన్ని బంధిస్తారు" అని అన్నారు. (బుఖారి, తిర్మిజి, నసాయి, ఇబ్ను జరీర్, అబ్దు ర్రజ్జాక్, అబ్ద ఎన్ హుమైద్, ఇబ్నుల్ మున్ధిర్, ఇబ్ను మర్దూయ)

ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనమే మరొకటి : దైవసందేశహరులు (స) కాబాలో ఇబ్రాహీమ్ (అ) ఆరాధించిన స్థానంలో నమాజ్ చేస్తున్నారు. ఆ సమయంలో అబూ జహల్ అటుగా వెళ్ళాడు. అతను ప్రవక్త మహనీయుని సంబోధించి, 'ముహమ్మద్ (స) నేను ఎన్ను వారించలేదా' అని అడిగి బెదిరించసాగాడు. సమాధానంగా ప్రవక్త మహనీయులు అతన్ని గట్టిగా మందలించారు. దానికి అతను, ఇలా అన్నాడు: 'ముహమ్మద్, నీవు ఏ బలం ఆధారంగా నన్ను భయపెడుతున్నావు? దైవం సాక్షి, ఈ లోయలో నన్ను సమర్థించే వారే అందరికన్నా ఎక్కువగా ఉన్నారు.' (అహ్మద్, తిర్మిజి, నసాయి, ఇబ్ను జరీర్, ఇబ్ను అబీ శైబా, ఇబ్నుల్ మున్ధిర్, తబ్రాని, ఇబ్ను మర్దూయ)

ఈ సంఘటనలు జరిగిన తరువాతే ఈ సూరాలోని **"ఎంతమాత్రం కాదు.....** " అనే ఆయత్‌తో ప్రారంభమయిన భాగం అవతరించింది. సహజంగానే ఆ భాగాన్ని ఈ సూరాలోని ఈ స్థానంలోనే పొందుపరచడం అవసరం. ఎందుకంటే తొలి వహీ అవతరించిన తరువాత దైవప్రవక్త మొదటిసారిగా నమాజ్ ద్వారా ఇస్లామ్ వ్యక్తీకరణ చేశారు. తిరస్కారుల్ని ఎదుర్కొనడం కూడా ఈ సంఘటనతోనే ప్రారంభమయింది.

ايَاتُهَا ١٩ سُوْرَةُ الْعَلَقِ مَكِّيَّةٌ (٩٦) (١) رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِقْرَاْ بِاسْمِ رَبِّكَ الَّذِىْ خَلَقَ ۚ﴿١﴾ خَلَقَ الْاِنْسَانَ مِنْ عَلَقٍ ۚ﴿٢﴾ اِقْرَاْ
وَرَبُّكَ الْاَكْرَمُ ۙ﴿٣﴾ الَّذِىْ عَلَّمَ بِالْقَلَمِ ۙ﴿٤﴾ عَلَّمَ الْاِنْسَانَ مَا لَمْ يَعْلَمْ ؕ﴿٥﴾

19 ఆయత్‌లు | 96. అల్ అలక్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 5 చదువు[1] (ప్రవక్తా) నీ ప్రభువు పేరుతో[2] – ఆయనే సృష్టించాడు;[3] కరుడుగట్టిన నెత్తుటి ముద్దతో మానవుణ్ణి పుట్టించాడు.[4] చదువు, నీ ప్రభువు మహా అనుగ్రహశీలి; ఆయన కలం ద్వారా జ్ఞానం ప్రసాదించాడు.[5] మనిషి ఎరుగని దానిని అతనికి బోధించాడు.[6]

1. మేము ప్రవేశికలో చెప్పినట్లు దైవదూత ప్రవక్త (స)కు 'చదువు' అని చెప్పినప్పుడు ప్రవక్త మహనీయులు (స) 'నేను చదువుకున్న వాణ్ణి కాను' అని బదులిచ్చారు. దీన్నిబట్టి, 'వహీ' పదాలను వ్రాత రూపంలో ఆయన ముందుంచి దైవదూత చదవమని కోరి ఉంటాడని తెలుస్తోంది. దైవదూత మాటకు అర్థం, 'నేను పలికినట్టే మీరున్నూ వప్పజెప్పుతూ పోండి' అని అయితే ప్రవక్త మహనీయులు (స) 'నేను చదువుకున్న వాణ్ణి కాను' అని చెప్పవలసి వచ్చేది కాదు.

2. అంటే నీ ప్రభువు పేరు పలికి చదువు, మరో విధంగా చెప్పాలంటే బిస్మిల్లాహ్ అని పలికి చదువు అని అర్థం. ప్రవక్త మహనీయులు (స) వహీ రాకపూర్వం ఒక్క అల్లాహ్‌ను మాత్రమే తన ప్రభువుగా గ్రహించారనీ ఆయన్నే మనస్ఫూర్తిగా నమ్మేవారనీ దీని ద్వారా స్పష్టమవుతోంది. అందువల్ల ఆయన ప్రభువు ఎవరో ప్రత్యేకంగా తెలుపనవసరం లేకుండా పోయింది. అందుకే నీ ప్రభువు పేరు పలికి చదువు అని చెప్పడం జరిగింది.

3. కేవలం 'సృష్టించాడు' అనడం జరిగింది. ఎవరిని సృష్టించాడో చెప్పలేదు. దీని వల్ల సృష్టికర్త అయిన ప్రభువు పేరు చెప్పి చదువు, ఆయన సమస్త విశ్వాన్నీ, విశ్వంలోని ప్రతి దాన్నీ సృష్టించాడు అన్న అర్థం దానంతట అదే బోధపడుతుంది.

4. విశ్వ వ్యవస్థనూ, సాధారణ సృష్టినీ ప్రస్తావించిన తరువాత ప్రత్యేకంగా మానవుని ప్రస్తావన జరిగింది. మానవుణ్ణి అల్లాహ్ ఎలాంటి అల్పస్థితి నుంచి ప్రారంభించి పరిపూర్ణ మానవునిగా తీర్చిదిద్దాడో తెలుపడం జరిగింది. عَلَق అలక్ అన్న పదం **علقه** అలక అన్న పదానికి బహు వచనం. **అలక** అంటే కరుడుగట్టిన నెత్తురు అని అర్థం. స్త్రీ గర్భధారణ తరువాత ప్రారంభంలో కొన్ని దినాల వరకు ఉండే స్థితి ఇది. ఆ తరువాత అది మాంసం (పిండం) రూపాన్ని ధరిస్తుంది. ఆ తరువాత క్రమేణ అందులో మానవాకారం రూపుదిద్దుకోవడం మొదలవుతుంది. (వివరాలకు చూడండి ఖుర్‌ఆన్ అవగాహనం సం.5, అల్‌హజ్జ్ : 5 : పాదసూచికలు 5–7)

5. అంటే ఆయన తన అనుగ్రహాతిశయం వల్లనే ఈ అల్ప స్థాయి నుండి ప్రారంభించి మానవుణ్ణి విజ్ఞాన

كَلَّآ إِنَّ الْإِنسَانَ لَيَطْغَىٰٓ ۝٦ أَن رَّآهُ اسْتَغْنَىٰٓ ۝٧ إِنَّ إِلَىٰ رَبِّكَ الرُّجْعَىٰٓ ۝٨ أَرَءَيْتَ الَّذِى يَنْهَىٰ ۝٩ عَبْدًا إِذَا صَلَّىٰٓ ۝١٠

6 - 19 ఎంత మాత్రం కాదు,[7] మనిషి తలబిరుసుగా వ్యవహరిస్తాడు – తన్ను తాను అన్నీ కలవాడుగా చూసుకుని[8] (మిడిసిపడతాడు). (అయినా) మరలవలసింది నిస్సందేహంగా నీ ప్రభువు వైపునకే.[9] ఒక దైవదాసుడు నమాజ్ ఆచరిస్తూ ఉంటే అతన్ని వారించే వ్యక్తిని నీవు చూశావా?[10]

సంపన్నుడిగా చేశాడు. ఇది సృష్టిరాశికి ప్రాప్తమయిన లక్షణాలలో అత్యున్నత లక్షణం. కేవలం జ్ఞానవంతుడిగా మాత్రమే చెయ్యలేదు, కలం ప్రయోగించి వ్రాసే కళను కూడా అతనికి నేర్పాడు. తద్వారా భారీ ఎత్తున జ్ఞాన వ్యాప్తికీ, జ్ఞాన పురోభివృద్ధికీ, తరతరాల వరకు దాని మనుగడకు, పరిరక్షణకు ఆధారం ఏర్పడింది. ఒకవేళ దైవిక ప్రేరణ వల్ల మానవుడు కలం, లేఖన నైపుణ్యం కలిగి ఉండకపోతే మానవ జ్ఞాన సామర్థ్యం కుంచించుకు పోయేది. అది పెరిగి, పెంపొంది, వ్యాప్తిచెంది, ఒక తరం విజ్ఞానం తరువాతి తరానికి అంది తద్వారా ప్రగతీ వికాసాలు సాధించే అవకాశమే దొరికేది కాదు.

6. అంటే మానవుడు స్వతఃసిద్ధంగా జ్ఞానశూన్యుడు. అతనికి ప్రాప్తమయిన ఏ జ్ఞానమయినా దైవం ద్వారానే ప్రాప్తమయింది. ఏ దశలో మనిషికి ఏ విజ్ఞాన ద్వారాలు తెరువాలని అల్లాహ్ అనుకున్నాడో, అవి తెరుచుకుంటూ పోయాయి. ఆయతుల్ కుర్సీలో ఈ విషయాన్నే ఈ విధంగా తెలుపడం జరిగింది : وَلَا يُحِيطُونَ بِشَيْءٍ مِّنْ عِلْمِهِۦٓ إِلَّا بِمَا شَآءَ “**ఆయన జ్ఞాన పరిధిలో దేన్నీ, స్వయంగా ఆయన కోరుకుంటే తప్ప, జనుల అవగాహనా శక్తి ఏ మాత్రం అందుకోజాలదు.**” (అల్ బకర : 255) మానవుడు శాస్త్రీయ ఆవిష్కరణలుగా భావించే విషయాలు వాస్తవానికి అతని జ్ఞాన పరిధిలో లేవు. ఆ పరమ ప్రభువే తాను కోరినప్పుడు వాటి జ్ఞానాన్ని మానవునికి అనుగ్రహించాడు. ఈ జ్ఞానం తనకు అల్లాహ్ ప్రసాదిస్తున్నాడన్న స్ఫురణ కూడా మానవునికి కలగకుండా ఆయన దాన్ని అందజేస్తున్నాడు.

ఇంత వరకు ప్రవక్త మహనీయుల (స)కు ప్రప్రథమంగా అవతరించిన ఆయత్‌లు వచ్చాయి. హజ్రత్ ఆయిషా (ర) ఉల్లేఖించిన హదీసు ప్రకారం ఈ మొదటి అనుభవం ఎంతో కఠినమయినందున ప్రవక్త (స) అంతకు మించి భరించలేరు. అందువల్ల అప్పుడు వివరించిన విషయాలు కేవలం ఇవి : ‘నీకు తెలిసిన, నీవు నమ్మే ప్రభువు నిన్ను నేరుగా సంబోధిస్తున్నాడు. ఆయన వద్ద నుండి నీకు వహీ అవతరణ ప్రారంభమయింది. నిన్ను ఆయన తన ప్రవక్తగా ఎన్నుకున్నాడు.’ ఇది జరిగిన తరువాత చాలా రోజులకు ముద్దస్సిర్ సూరా ప్రారంభ వచనాలు అవతరిం చాయి. వాటిలో ప్రవక్తగా నియుక్తులయిన తరువాత ఆయన ఇక చెయ్యవలసిన కార్యమేమిటో వివరించడం జరిగింది. (వివరాలకు చూడండి ఖుర్‌ఆన్ అవగాహనం సం. 9, ముద్దస్సిర్ ప్రవేశిక)

7. అంటే, మానవునిపైన ఇంత కటాక్షం చూపిన అనుగ్రహశీలి అయిన ప్రభువుకు ప్రతిగా అతను అజ్ఞానం కారణంగా, తరువాతి ఆయత్‌లలో వివరించిన వైఖరిని అవలంబించడం ఎంత మాత్రం జరగరాదు.

8. అంటే సిరిసంపదలు, గౌరవాదరణలు, ప్రపంచంలో తాను కోరుకున్నవన్నీ తనకు ప్రాప్తమవడాన్ని చూసుకుని అతను కృతజ్ఞుడవడానికి బదులు తలబిరుసుతనానికి ఒడిగడతాడు, దాస్య పరిధుల్ని అతిక్రమిస్తాడు.

9. అతను ప్రపంచంలో ఎన్ని, ఎంతగా సాధించినా, వాటి ఆధారంగా అతను పొగరుమోతుతనానికి, తలబిరుసు తనానికి పాల్పడినా, అతను చివరికి చేరవలసింది ప్రభువు పద్దకే. ఈ పొగరుమోతు వైఖరికి పరిణామం ఏమిటో అప్పుడు గాని అతనికి అర్థం కాదు.

10. దైవదాసుడు అంటే స్వయంగా ప్రవక్త మహనీయులు (స) అనే అర్థం. ప్రవక్త మహనీయుణ్ణి ఈ విధంగా ప్రస్తా వించిన సందర్భాలు దివ్యఖుర్‌ఆన్‌లో అనేకం ఉన్నాయి.

أَرَءَيْتَ إِن كَانَ عَلَى ٱلْهُدَىٰٓ ﴿١١﴾ أَوْ أَمَرَ بِٱلتَّقْوَىٰٓ ﴿١٢﴾ أَرَءَيْتَ إِن كَذَّبَ وَتَوَلَّىٰٓ ﴿١٣﴾ أَلَمْ
يَعْلَم بِأَنَّ ٱللَّهَ يَرَىٰ ﴿١٤﴾ كَلَّا لَئِن لَّمْ يَنتَهِ لَنَسْفَعًۢا بِٱلنَّاصِيَةِ ﴿١٥﴾ نَاصِيَةٍ كَٰذِبَةٍ
خَّاطِئَةٍ ﴿١٦﴾ فَلْيَدْعُ نَادِيَهُۥ ﴿١٧﴾ سَنَدْعُ ٱلزَّبَانِيَةَ ﴿١٨﴾ كَلَّا لَا تُطِعْهُ وَٱسْجُدْ وَٱقْتَرِب ﴿١٩﴾

ఏమంటావు, (ఆ దాసుడు) సన్మార్గాన్ని అవలంబిస్తూ ధర్మనిష్ఠను బోధించేవాడయితేనో? మరేమంటావు, (ఈ వారించే వ్యక్తి సత్యాన్ని) తిరస్కరించి (దానికి) విముఖుడయ్యేవాడయితేనో? అల్లాహ్ చూస్తూనే ఉన్నాడని అతను ఎరుగడా?[11] ఇక వీల్లేదు,[12] అతను మానుకోకపోతే మేము అతని నుదుటి జుట్టు పట్టుకుని ఈడుస్తాము. ఆ నుదురు – అబద్ధాలాడేది, తప్పిదాలు చేసేది.[13] ఇక, అతను పిలుచుకోవచ్చు, తన ముఠా వాళ్ళను,[14] మేమున్నూ యాతన పెట్టే దూతల్ని పిలుస్తాము.[15] వద్దు, అతని మాట వినకు, సజ్దా చెయ్యి, (నీ ప్రభు) సాన్నిహిత్యాన్ని పొందు.[16] ع ١

ఉదాహరణకు
سُبْحَٰنَ ٱلَّذِىٓ أَسْرَىٰ بِعَبْدِهِۦ لَيْلًا مِّنَ ٱلْمَسْجِدِ ٱلْحَرَامِ إِلَى ٱلْمَسْجِدِ ٱلْأَقْصَا
'పరిశుద్ధుడాయన – తన దాసుణ్ణి ఒక రేయి మస్జిదుల్ హరామ్ (కాబా)నుండి మస్జిదుల్ అక్సా (బైతుల్ మక్దిస్)కు తీసుకు వెళ్ళాడు.' (బనీ ఇస్రాయీల్: 1); اَلْحَمْدُ لِلّٰهِ الَّذِىْٓ اَنْزَلَ عَلٰى عَبْدِهِ الْكِتٰبَ **'స్తోత్రం ఆ ప్రభువుకు, ఆయన తన దాసునికి గ్రంథాన్ని అవతరింపజేశాడు'** (అల్ కహ్ఫ్: 1) وَّاَنَّهٗ لَمَّا قَامَ عَبْدُ اللّٰهِ يَدْعُوْهُ كَادُوْا يَكُوْنُوْنَ عَلَيْهِ لِبَدًا **'మరేమంటే, అల్లాహ్ దాసుడు ఆయన్ని వేడుకోవడానికి నిల్చున్నప్పుడు జనం అతనిపై విరుచుకుపడటానికి సన్నద్ధులయ్యారు.'** (అల్ జిన్న్: 19) ఒక ప్రత్యేకమయిన, ప్రేమపూర్వకమయిన రీతిలో వరమ ప్రభువు తన గ్రంథంలో తన సందేశహరుడిని ప్రస్తావిస్తున్నాడని దీనిని బట్టి స్పష్టమవుతోంది. అల్లాహ్ మహనీయ ముహమ్మద్ (స)ని ప్రవక్తగా నియమించిన తరువాత వెంటనే సమాజ్ చేసే పద్ధతిని నేర్పించాడనే విషయం కూడా దీనివల్ల ద్యోతకమవుతోంది. దివ్యఖుర్ఆన్‌లో ప్రవక్తా, నీవు ఈ విధంగా సమాజ్ చెయ్యి అని ఎక్కడా ఆ పద్ధతిని పేర్కొనలేదు. కనుక దైవసందేశహరునికి అవతరించిన వహీ దివ్యఖుర్ఆన్‌లో ఉన్నది మాత్రమే కాదు, ఖుర్ఆన్‌లో గ్రంథస్థంకాని అనేక విషయాలను అయనకు వహీ ద్వారా నేర్పడం జరిగిందనడానికి ఇది ప్రబల నిదర్శనం.

11. ఇక్కడ న్యాయం కోరే ప్రతి వ్యక్తినీ సంబోధించినట్లు ద్యోతకమవుతోంది; సంబోధించి ఇలా ప్రశ్నించడం జరిగింది: ఒక దైవదాసుణ్ణి దైవారాధన చెయ్యకుండా నిరోధించేవాడి చేష్టలు నీవు చూశావా? ఆ దైవదాసుడు సన్మార్గాన ఉన్నవాడయితే, దైవానికి భయపడాలని, చెడు పనులు చెయ్యరాదని అతను జనులను హెచ్చరిస్తున్న వాడయితే, అతని ఆరాధనను నిరోధించేవాడు, సత్యాన్ని తిరస్కరించేవాడూ, దానికి వైముఖ్యం చూపేవాడూ అయితే అతని ఈ చర్య పట్ల నీ అభిప్రాయం ఏమిటి, అతను చేస్తున్న ఈ పని ఎలాంటిది? దైవం సత్కార్యం చేసే వ్యక్తినీ, తిరగబడి సత్యాన్ని తిరస్కరిస్తూ ఉండేవాణ్ణీ చూస్తున్నాడని తెలిస్తే అతను ఈ వైఖరి అవలంబించగలిగేవాడా? దుర్మార్గుని దౌష్ట్యాన్నీ, బాధితుని యాతననూ అల్లాహ్ చూడటమే చాలు, ఆయన తప్పనిసరిగా దుర్మార్గుణ్ణి శిక్షిస్తాడు, బాధితుని మొర వింటాడు.

12. అంటే మహనీయ ముహమ్మద్ (స) నమాజ్ చేస్తే తాను ఆయన మెడను కాలితో నొక్కివేస్తానని బెదిరించే ఆ వ్యక్తి ఎన్నటికీ అలా చెయ్యలేడు అని అర్థం.

13. ఇక్కడ 'నుదురు' అంటే నుదురుగల వ్యక్తి అని భావం.

14. మేము ప్రవేశికలో చెప్పినట్లు అబూ జహల్ బెదిరించినప్పుడు దైవప్రవక్త (స) అతన్ని మందలించారు. ఆ సందర్భంలో అబూ జహల్ దైవప్రవక్తతో 'ముహమ్మద్, నీవు ఏ బలం ఆధారంగా నన్ను భయపెడుతున్నావు. దైవం సాక్షి ఈ లోయలో నన్ను సమర్థించేవారే అందరి కంటే అధికంగా ఉన్నారు' అని అన్నాడు. దానికి సమాధానంగా ఇక్కడ 'తన సమర్థకుల్ని పిలుచుకురమ్మని' అతనికి చెప్పడం జరుగుతోంది.

15. మూలంలో زبانیہ **'జబానియ'** అన్న పద ప్రయోగం ఉంది. 'కతాదా' చేసిన వివరణ ప్రకారం అరబ్బుల నానుడిలో దానికి 'పోలీసు' అని అర్థం. 'జబన్' అంటే అసలు అర్థం 'నెట్టడం' అని. రాజుల వద్ద ఉండే రక్షక భటులు కూడా, రాజు ఆగ్రహించిన వారిని నెట్టి అవతలకి గెంటివెయ్యడానికే నియుక్తులయి ఉంటారు. అల్లాహ్ సెలవిచ్చిన దాని భావం, అతను తన సమర్థకుల్ని పిల్చుకురావాలి, మేము మా 'పోలీసు'లను అంటే 'యాతనాదూతల్ని' పిలుస్తాము. వారు ఇతని విషయాన్నీ, ఇతని సమర్థకుల విషయాన్నీ చూసుకుంటారు.

16. సజ్దా చెయ్యడం అంటే నమాజ్ అని భావం. అంటే 'ప్రవక్తా, నీవు లోగడ నమాజ్ చేస్తున్నట్లే నిర్భయంగా నమాజ్ చేస్తూ ఉండు. తద్వారా నీ ప్రభువు సామీప్యాన్ని సాధించు.' ప్రామాణిక 'ముస్లిమ్' తదితర హదీసు గ్రంథాల్లో హజ్రత్ అబూ హురైరా ఉల్లేఖనం ఉంది: "దైవదాసుడు, తన ప్రభువుకు అత్యంత సమీపాన ఉండటం, సజ్దా స్థితిలో సంభవిస్తుంది." 'ముస్లిమ్'లోనే హజ్రత్ అబూ హురైరా ఉల్లేఖించిన మరో హదీసు ప్రకారం ఈ ఆయత్ పఠించినప్పుడు దైవ సందేశహరులు (స) **'తిలావత్ సజ్దా'** చేసేవారు.

ప్రవేశిక

97. అల్ కద్ర్

పేరు : మొదటి ఆయత్‌లోని القدر "అల్ కద్ర్" అన్న పదమే దీని పేరు.

అవతరణ కాలం : ఇది మక్కీ అనీ, కాదు మదనీ అనీ భేదాభిప్రాయాలున్నాయి. 'అల్ బహ్రుల్ ముహీత్' రచయిత అబూ హయ్యాన్ తన గ్రంథంలో, అత్యధిక పండితుల దృష్టిలో ఇది మదనీ సూరా అని వాదించారు. అలీ ఐన్ అహ్మదుల్ వాహిది తన వ్యాఖ్యాన గ్రంథంలో ఇది మదీనాలో అవతరించిన తొలి సూరా అని అన్నారు. దీనికి భిన్నంగా అల్ మావర్ది ప్రకారం, పండితులనేక మంది దృష్టిలో ఇది మక్కీ సూరా. ఈ మాటనే ఇమామ్ సుయూతి తన గ్రంథం 'ఇత్కాన్'లో వ్రాశారు. ఇబ్ను అబ్బాస్, ఇబ్ను జుబైర్, హజ్రత్ ఆయిషా (ర) ద్వారా గ్రహించి ఇబ్ను మర్దూయ ఉల్లేఖించిన దాని ప్రకారం ఈ సూరా మక్కాలో అవతరించింది. ఈ సూరాలోని విషయాలను పరిశీలించినా ఇది మక్కాలోనే అవతరించి ఉంటుందని తెలుస్తోంది. దీన్ని మేము మున్ముందు విశదపరుస్తాము.

ప్రధాన విషయం, చర్చనీయాంశం: దీని ప్రధాన విషయం మానవాళికి, ఖుర్‌ఆన్ విలువను, ప్రాముఖ్యాన్ని ఎరుకపరచడం. దివ్యఖుర్‌ఆన్‌లోని క్రమం రీత్యా దీన్ని అలక్ సూరా తరువాతి సూరాగా కూర్చడం జరిగింది. అలక్ సూరాలోని తొలి అయిదు వచనాలతో అవతరణ ప్రారంభమయిన దివ్యగ్రంథం గురించి ఈ సూరాలో జనులకు తెలుపడం జరిగింది. ఆ గ్రంథం అవతరించిన ఆ రాత్రి ఎలాంటి భవితను సృష్టించినదో, అది ఎంత ఘనమయిన గ్రంథమో, దాని అవతరణ ఎంత ప్రభావశీలమయినదో దీని ద్వారా ఎరిగించడం జరిగింది.

తొలుత, అల్లాహ్ ఇందులో, 'దీన్ని మేము అవతరింప జేశాము' అని సెలవిచ్చాడు. అంటే ఇది మహనీయ ముహమ్మద్ (స) రచన కాదు, దీన్ని అవతరింపజేసినది మేము (దైవం) అని అర్థం.

ఆ తరువాత, దీని అవతరణ **లైలతుల్ కద్ర్** (ఘనమయిన రాత్రి)లో జరిగింది అని చెప్పడం జరిగింది. లైలతుల్ కద్ర్‌కు రెండు అర్థాలు వర్తిస్తాయి. రెండూ ఇక్కడ ఉద్దేశించబడ్డాయి. ఒకటి, ఈ రాత్రి, సౌభాగ్య దౌర్భాగ్యాల నిర్ణయం జరిగే రాత్రి. మరో విధంగా చెప్పాలంటే, ఇది సాధారణమయిన రాత్రుల్లాంటి రాత్రి కాదు, ఇది అదృష్టాలను మెరుగుపరిచే లేదా వాటికి చెరుపు చేసే రాత్రి. ఇందులో ఈ గ్రంథం అవతరించడం అంటే కేవలం ఒక పుస్తకం వెలువడటం కాదు. ఇది ఒక్క కురైష్‌లనే కాదు, ఒక్క అరేబియాను మాత్రమే కాదు, యావత్ ప్రపంచ భవితవ్యాన్ని మార్చివేస్తుంది. ఈ విషయాన్నే దుఖాన్ సూరాలోనూ చెప్పడం జరిగింది. (ఖుర్‌ఆన్ అవగాహనం సం.7, దుఖాన్ ప్రవేశిక; పాద సూచిక-3) రెండవ అర్థం, ఇది ఎంతో ఘనమయిన, విలువగల, మహత్వపూర్వకమయిన, గౌరవాదరణల రాత్రి. తరువాత దీన్ని వేయి నెలల కన్నా ఉత్తమమయిన రాత్రి అని విశదీకరించడమూ జరిగింది. ఇందులో మక్కా తిరస్కారులకు హెచ్చరిక ఉంది, మహనీయ ముహమ్మద్ (స) అందజేసే ఈ గ్రంథాన్ని మీరు మీ అవివేకం వల్ల తమకు దాపురించిన ఆపదగా భావిస్తు

న్నారు, ఇదెక్కడి పీడ చుట్టుకుందో అని దాన్ని తూల నాడుతున్నారు, నిజానికి దీన్ని అవతరింపజెయ్యాలన్న నిర్ణయం జరిగిన రాత్రి ఎంతో శుభప్రదమయింది. మానవ శ్రేయానికి ఈ ఒకే ఒక్క రాత్రిలో జరిగినంతటి మహత్కార్యం మానవ చరిత్రలోని ఏ వెయ్యి నెలల్లోనూ జరగలేదు. ఈ మాటే దుఖాన్ సూరాలోని 3వ ఆయత్‌లో మరో విధంగా ఉంది. ఆ సూరా ప్రవేశికలో మేము దాన్ని వివరపరిచాము.

చివరిలో, దైవదూతలు, జిబ్రీల్ తమ ప్రభు అనుమతితో ప్రతి ఆదేశాన్నీ తీసుకుని ఈ రాత్రిలోనే దిగివస్తారని వివరించబడింది (దుఖాన్ సూరా 4వ ఆయత్‌లో దీన్ని 'విజ్ఞత నిండిన పని'గా అభివర్ణించడం జరిగింది). సాయంత్రం మొదలుకుని ఉదయం వరకు అది పూర్తిగా శ్రేయోశాంతుల రాత్రి అని పేర్కొనబడింది. అంటే, అందులో ఎలాంటి చెడుగు కలిగే ఆస్కారం లేదు; ఎందుకంటే దైవం తీసుకునే నిర్ణయాలన్నీ అంతిమంగా మానవాళి మేలు కొరకు ఉద్దేశించబడినవే. ఆ నిర్ణయాలలో ఎలాంటి చెరుపూ ఉండదు. ఆయన ఏదయినా జాతిని అంతమొందించాలని నిర్ణయం తీసుకున్నా అది కూడా మానవాళి మేలు కొరకే గాని చెడు కోసం కాదు.

ఆయాతుహా ٥ سُوْرَةُ الْقَدْرِ مَكِّيَّةٌ (٢٥) (٩٧) రుకూఆహా ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِنَّآ اَنْزَلْنٰهُ فِيْ لَيْلَةِ الْقَدْرِ ۝١ وَمَآ اَدْرٰىكَ مَا لَيْلَةُ الْقَدْرِ ۝٢ لَيْلَةُ الْقَدْرِ ۙ خَيْرٌ مِّنْ اَلْفِ شَهْرٍ ۝٣
تَنَزَّلُ الْمَلٰٓئِكَةُ وَالرُّوْحُ فِيْهَا بِاِذْنِ رَبِّهِمْ ۚ مِنْ كُلِّ اَمْرٍ ۝٤ سَلٰمٌ ۛ هِيَ حَتّٰى مَطْلَعِ الْفَجْرِ ۝٥

5 ఆయత్‌లు | 97. అల్ కద్ర్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 5 మేము దీన్ని (ఖుర్‌ఆన్‌ని) ఘనత గల రాత్రి యందు అవతరింపజేశాము.[1] ఘనత గల రాత్రి అంటే ఏమిటో నీకేమయినా తెలుసా? ఘనత గల రాత్రి వేయి నెలలకన్నా శ్రేష్ఠమయినది.[2] దైవదూతలు, ఆత్మ[3] ఇందులో తమ ప్రభు అనుజ్ఞతో ప్రతి ఆదేశాన్ని తీసుకుని దిగివస్తారు.[4] ఆ రాత్రి ఆసాంతం శాంతి మయం – ఉషోదయం వరకు.[5] (ع١)

---

1. మూలంలో اَنْزَلْنٰهُ 'మేము దీన్ని అవతరింపజేశాము' అన్న వదాలున్నాయి. అయితే ముందు ఖుర్‌ఆన్ ప్రస్తావన లేదు. సంకేతం ఖుర్‌ఆన్ వైపునకే కానవస్తోంది. అవతరింపజెయ్యడం అనడమే ఇక్కడ ఉద్దిష్ట వస్తువు 'ఖుర్‌ఆన్' అని నిరూపిస్తోంది. (ఇక్కడ నామవాచకం ప్రయోగించకుండా కేవలం సర్వనామం మాత్రమే ప్రయోగించటం జరిగింది) దివ్యఖుర్‌ఆన్‌లో ఇలాంటి ఉదాహరణలు అనేకమున్నాయి. అంటే ప్రస్తావనా సందర్భాన్ని బట్టి లేదా భావప్రకటనా తీరుని బట్టే సర్వనామం సూచించే దేమిటో వ్యక్తమవుతూ ఉంటే, ఆ అసలు వస్తువు ప్రస్తావన ముందూ వెనక ఎక్కడా లేకపోయినా, సర్వనామ ప్రయోగం మాత్రమే జరుగుతుంది. (వివరాలకు చూడండి, ఖుర్‌ఆన్ అవగాహనం సం.8, అన్ నజ్మ్ : పాదసూచిక–9)

ఇక్కడ, 'ఖుర్‌ఆన్‌ని మేము ఘనతగల రాత్రిన అవతరింపజేశాము' అని ఉంది. బకర సూరాలో 'రమజాన్, ఖుర్‌ఆన్ అవతరించిన నెల' (ఆయత్ :185) అని ఉంది. దీన్నిబట్టి దైవదూత తొలిసారిగా హిరా గుహలో దైవప్రవక్త (స) వద్దకు వహీ తీసుకువచ్చిన ఆ రాత్రి రమజాన్ నెలలోని ఒక రేయి అని తెలుస్తోంది. ఆ రాత్రిని ఇక్కడ ఘనత గల రాత్రి అనడం జరిగింది. దుఖాన్ సూరాలో దీన్ని ముబారక్ (శుభకరమయిన) రేయిగా పేర్కొనడం జరిగింది. 'మేము దాన్ని ఒక శుభకరమయిన రాత్రిలో అవతరింపజేశాము.' (ఆయత్ : 3)

ఆ రాత్రిన ఖుర్‌ఆన్ అవతరింపజెయ్యడమంటే రెండు అర్థాలు కావచ్చు. ఒకటి, ఆ రాత్రి పూర్తి ఖుర్‌ఆన్‌ని వహీ తీసుకువచ్చే దైవదూతలకు అప్పగించగా సంఘటనలు, సందర్భాలనుసరించి 23 ఏళ్ళల్లో కాలానుగుణంగా జిబ్రీల్ (అలైహిస్సలామ్) అల్లాహ్ అనుమతితో దాని ఆయత్‌లు, సూరాలు దైవసందేశహరుల (స)కు అవతరింపజేస్తూ వచ్చారు. ఈ భావాన్ని ఇబ్ను అబ్బాస్ వ్యక్తం చేశారు. (ఇబ్ను జరీర్, ఇబ్నుల్ మున్ధిర్, ఇబ్ను అబీ హాతిమ్, హాకిమ్, ఇబ్ను మర్దూయ, బైహకి). రెండో అర్థం, ఖుర్‌ఆన్ అవతరణ ఈ రాత్రి నుంచి ప్రారంభమయింది అన్నది. ఇది ఇమామ్ షఅబి అభిప్రాయం. ఆయన, పైన పేర్కొన్న ఇబ్ను అబ్బాస్ అభిప్రాయాన్నీ తెలిపినట్లు మరో ఉల్లేఖనం కూడా ఉంది (ఇబ్ను జరీర్). ఇంతకూ రెండు సందర్భాలలోనూ తేలే అర్థం ఒక్కటే – దైవ సందేశహరుల (స)కు ఖుర్‌ఆన్ అవతరణ

ఆ రాత్రే ప్రారంభమయింది, ఆ శుభ రాత్రిలోనే అలక్ సూరాలోని తొలి అయిదు వచనాలు అవతరించాయి.

ఇంతకు ఒక్క విషయం మటుకు వాస్తవం. ప్రవక్త మహనీయులు (స) సందేశ ప్రచార కార్యం జరుపుతున్నప్పుడు, ఒక సంఘటన సందర్భాన లేదా ఒక వ్యవహారంలో నిర్దేశాలు అవసరమయితే, అల్లాహ్ అప్పటికప్పుడు ఖుర్ఆన్ ఆయత్‌లను, సూరాలను రచించి ఇవ్వలేదు. విశ్వసృష్టికి పూర్వమే ఆదిలోనే, అల్లాహ్ వద్ద ఒక పథకం సిద్ధంగా ఉంది. భూమండలాన మానవాళి సృష్టి, అందులో ప్రవక్తల ఆవిర్భావం, ప్రవక్తలకు గ్రంథాలు అవతరింపజెయ్యడం, ప్రవక్తలందరి తరువాత మహనీయ ముహమ్మద్ (స) ప్రభవన, ఆయనకు ఖుర్ఆన్ అవతరణ ఇత్యాది విషయాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఆ పథకంలో ఉన్నాయి. ఘనత గల రాత్రిన జరిగింది కేవలం, ఆ పథకంలోని చివరి అంకంపైన అమలు మొదలెట్టడమే. ఆనాడు పూర్తి ఖుర్ఆన్‌ని వహీ మోసే దైవదూతలకు అప్పజెప్పడం జరిగిందంటే అందులో ఆశ్చర్యకరమయిన విషయం ఏదీలేదు.

قَدْر 'కద్ర్' అన్న పదానికి కొందరు వ్యాఖ్యాతలు تقدیر 'భాగ్యం, భవితవ్యం' అన్న భావం చెప్పారు. అంటే అల్లాహ్ అదృష్ట దురదృష్టాల నిర్ణయాల అమలుకు దైవదూతలకు ఫర్మానాలు అందజేసే రాత్రి అని భావం. దీన్ని దుఖాన్ సూరాలోని 5వ ఆయత్ బలపరుస్తుంది: فِيهَا يُفْرَقُ كُلُّ أَمْرٍ حَكِيمٍ **"ఆ రాత్రిన ప్రతి వ్యవహారానికీ విజ్ఞతతో కూడిన నిర్ణయం చెయ్యబడుతుంది."** దీనికి భిన్నంగా ఇమామ్ జుహ్రి, కద్ర్ అంటే ఘనత, ప్రశస్తత అని అర్థం చెబుతారు. అంటే అది చాలా ఘనత గల రాత్రి అన్న మాట. దీన్ని ఇదే సూరాలోని ఈ పదాలు బలపరుస్తున్నాయి: "ఘనతగల రాత్రి, వెయ్యి నెలల కన్నా ఉత్తమమయినది."

ఇకపోతే, 'ఆ రాత్రి' అంటే ఏ రాత్రి? అన్న ప్రశ్న ఒకటి మిగులుతుంది. ఈ విషయంలో వ్యక్తమయిన భిన్నాభిప్రాయాలు ఒకటో రెండో కాదు. దాదాపు 40 వేర్వేరు అభిప్రాయాలు మనకు లభిస్తాయి. కాని ధర్మవేత్తలలో చాలా మంది రమజాన్ నెల చివరి పది తేదీలలో ఏదో ఒక 'బేసి రాత్రే' ఈ ఘనత గల రాత్రి అని అభిప్రాయపడుతున్నారు. వారిలోనూ అధికంగా 27వ తేదీని పేర్కొంటున్నారు. ఈ విషయంలో ప్రామాణిక మయిన హదీసులు కొన్నింటిని క్రింద పొందువరుస్తున్నాము.

హజ్రత్ అబూ హురైరా (ర) ఉల్లేఖనం ప్రకారం, దైవసందేశహరులు (స) **'లైలతుల్ కద్ర్'** ను గురించి ఇలా సెలవిచ్చారు: అది 27వ లేదా 29వ రాత్రి (అబూ దావూద్, తయాలిసి). మరో ఉల్లేఖనంలో హజ్రత్ అబూ హురైరా, అది రమజాన్ చివరి రాత్రి అని అన్నారు (ముస్నద్ అహ్మద్).

హజ్రత్ ఉబై బిన్ కఅబ్‌ని జిర్ బిన్ హుబైష్, లైలతుల్ కద్ర్‌ని గురించి అడగ్గా ఆయన ప్రమాణం చేసి, ఎలాంటి వినాయింపు లేకుండా అది 27వ రాత్రి అనే అన్నారు (అహ్మద్, ముస్లిమ్, అబూ దావూద్, తిర్మిజి, నసాయి, ఇబ్ను హిబ్బాన్).

హజ్రత్ అబూజర్‌ని దీన్ని గురించి విచారించినప్పుడు ఆయన ఇలా అన్నారు, "హజ్రత్ ఉమర్, హజ్రత్ హుజైఫా, ఇతర సహచరుల (ర)లో అనేక మందికి అది రమజాన్ నెల 27వ రేయి అన్న విషయంలో ఎలాంటి సందేహమూ ఉండేది కాదు" (ఇబ్ను అబీ షైబా).

హజ్రత్ ఉబాద బిన్ సామిత్ ఉల్లేఖనం ప్రకారం, దైవసందేశహరులు (స), "షబె కద్ర్ రమజాన్ చివరి పది రాత్రిళ్ళలోని బేసి రాత్రులు-21, 23, 25, 27, 29వది లేదా చివరి రాత్రి" అని అన్నారు (ముస్నద్ అహ్మద్).

హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ నుడివిన దాని ప్రకారం దైవసందేశహరులు (స) ఇలా సెలవిచ్చారు : "ఆ రాత్రికోసం రమజాన్ చివరి పది రాత్రిళ్ళల్లో అన్వేషించండి - నెల ముగియటానికి 9 రోజులుండగా, 7 రోజులుండగా, అయిదు రోజులుండగా" (బుఖారి). ఇలా అనడం వల్ల ప్రవక్త ఉద్దేశ్యం బేసి రాత్రులు అని పండితులు అనేక మంది భావించారు.

హజ్రత్ అబూ బక్ర్ (ర) ఉల్లేఖనం ప్రకారం: 9 రోజులు, 7 రోజులు, 5 రోజులు, మూడు రోజులు లేదా చివరి రాత్రి మిగిలి ఉండగా. అంటే ఈ తేదీలలో లైలతుల్ కద్ర్‌ని వెదకాలి (తిర్మిజి, నసాయి).

హజ్రత్ ఆయిషా (ర) ఉల్లేఖనం ప్రకారం దైవసందేశహరులు (స) ఇలా సెలవిచ్చారు: షబెకద్ర్‌ని రమజాన్ చివరి పది రాత్రిళ్ళల్లో, బేసి రాత్రిళ్ళల్లో వెదకండి (బుఖారి, ముస్లిమ్, అహ్మద్, తిర్మిజి). హజ్రత్ ఆయిషా, హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్

ఉల్లేఖనాలు కొన్ని ప్రవక్త మహనీయులు (స) జీవిత పర్యంతం రమజాన్ చివరి పది రోజులలో ఈ'తికాఫ్ చేసేవారని కూడా సూచిస్తున్నాయి.

ఈ విషయంలో హజ్రత్ ముఆవియా, హజ్రత్ ఇబ్ను ఉమర్, హజ్రత్ ఇబ్ను అబ్బాస్(ర) తదితర మహనీయుల ఉల్లేఖనాల ఆధారంగా పూర్వపు పండితులు అత్యధికంగా రమజాన్ 27వ రాత్రే లైలతుల్ కద్ర్ అని అభిప్రాయపడ్డారు. దైవం, దైవప్రవక్త (స) ఒక రాత్రిని లైలతుల్ కద్ర్ అని నిర్దిష్టవరచకపోవడానికి బహుశా ఘనత గల రాత్రి ద్వారా ఇతోధికంగా అనుగ్రహం సాధించాలన్న ఉత్సాహంలో జనులు మరిన్ని రాత్రులలో ఆరాధనలు జరపాలన్నది, ఏ ఒక్క రాత్రికో దాన్ని పరిమితం చెయ్యరాదన్నది ఉద్దేశం కాబోలు.

ఇక్కడ మరో ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మక్కా నగరంలో రాత్రి అయినప్పుడు ప్రపంచంలోని పెద్ద భూభాగాన పగలయి ఉంటుంది. అందువల్ల ఆ ప్రాంతపు ప్రజ లైలతుల్ కద్ర్‌ని ఎన్నటికీ పొందలేరే, ఎలా? దానికి సమాధానం ఏమిటంటే అరబీ నానుడి ప్రకారం రేయి అంటే పగలూ రేయీ కలిపి 'రోజు' అని అర్థం (తెలుగులో 'దినం' (పగలు) అంటే పగలూ రేయీ కలిపి రోజు అన్నం అర్థం ఉన్నట్లు). అందువల్ల రమజాన్ నెలలోని ఆ తేదీలలో ఒక తేదీ ప్రపంచంలోని ఏ ప్రాంతంలో తటస్థించినా దాని పగటిపూటకు ముందు రాత్రి అక్కడి వారి కొరకు షబెకద్ర్ కాగలదు.

2. వ్యాఖ్యాతల సర్వసాధారణ అభిప్రాయాన్ని బట్టి, ఈ రాత్రిలో చేసిన సదాచరణ, లైలతుల్ కద్ర్‌ని గణించకుండా, వెయ్యి నెలల్లో చేసిన సదాచరణకన్నా గొప్పదని భావం. ఈ మాట సరయినదే అన్న విషయంలో సందేహంలేదు. దైవ సందేశహరులు (స) ఈ రాత్రి చేసే సదాచరణకు ఎంతో ఘనత గలదని పేర్కొన్నారు. బుఖారి, ముస్లిమ్ గ్రంథాలలో హజ్రత్ అబూ బక్ర్ (ర) ఉల్లేఖనాల ప్రకారం ప్రవక్త మహనీయులు (స)

من قام ليلة القدر ايمانا واحتسابا غفر له ما تقدم من ذنبه

"షబె కద్ర్‌లో పూర్ణ విశ్వాసంతో, దైవం ప్రసాదించే ప్రతిఫలాన్ని ఆశించి ఆరాధనకై నిలబడే వ్యక్తి, చేసిన గత పాపాలన్నీ క్షమించబడతాయి" అని ఉపదేశించారు. అలాగే ముస్నద్ అహ్మద్‌లో హజ్రత్ ఉబాద బిన్ సామిత్ ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: "లైలతుల్ కద్ర్ రమజాన్ చివరి పది రాత్రులలో ఉంది. వాటి పుణ్యఫలం కొరకు ఆరాధనలో నిలబడే వ్యక్తి చేసిన పూర్వాపర అపరాధాలు అల్లాహ్ మన్నించి వేస్తాడు."

కాని ఆయత్‌లోని పదాలు

العمل في ليلة القدر خير من العمل في الف شهر

(షబెకద్ర్‌లో సత్కార్యం చెయ్యడం, వెయ్యి నెలలు సత్కార్యం చెయ్యడం కన్నా ఉత్తమమయింది) అని ధ్వనించడం లేదు. **"లైలతుల్ కద్ర్ వెయ్యి నెలలకన్నా ఉత్తమమయింది"** అని సెలవియ్యడం జరిగింది. వెయ్యి నెలలంటే భావం, 83 సంవత్సరాల, నాలుగు నెలలని కాదు. అరబీలో పెద్ద సంఖ్యను తెలుపడానికి వెయ్యి అన్న పదం వాడేవారు (తెలుగులోనూ ఇలాంటి ప్రయోగం ఉంది). అందువల్ల ఈ ఆయత్ భావాన్ని 'ఈ ఒక రేయిలో మానవాళికి శ్రేయోశుభాల మహోత్కృష్ట కార్యం సిద్ధించింది, ఇంత మహత్తర కార్యం మానవ చరిత్రలో మునుపెన్నడూ జరగలేదు' అని గ్రహించాలి.

3. రూహ్ లేదా ఆత్మ అంటే జిబ్రీల్ (అ) అని భావం. ఆయన శ్రేష్ఠత, ఘనతల మూలంగా ఆయన ప్రస్తావన తతిమ్మా దైవదూతలకు వేరుగా చెయ్యడం జరిగింది.

4. అంటే వారు తమకు తాముగా రారు. తమ ప్రభువు అనుజ్ఞ మేరకు వస్తారు. ప్రతి ఆదేశం అంటే దుఖాన్ సూరా 5వ ఆయత్‌లో ప్రస్తావించినట్లు **'అమ్రిన్ హకీమ్'** (విజ్ఞత నిండిన పని).

5. అంటే సాయంత్రం మొదలుకుని ఉదయం వరకు, ఆ రాత్రి పూర్తిగా శ్రేయోభరితమయిందనీ, ఎలాంటి చెడుగూ, దుష్ట ప్రభావమూ సోకని శుద్ధమయిన రాత్రి అని అర్థం.

ప్రవేశిక

98. అల్ బయ్యినహ్

పేరు : తొలి ఆయత్‌లోని **"అల్ బయ్యినహ్"** అనే పదాన్ని ఈ సూరా పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం : దీన్ని గురించి కూడా ఇది మక్కీ సూరానా లేదా మదనీనా అన్న విషయంలో విభేదాలున్నాయి. కొందరు వ్యాఖ్యాతల ప్రకారం, పండితులందరి (జమ్‌హూర్) దృష్టిలో ఇది మక్కీ సూరా. మరి కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయంలో పండితులందరూ (జమ్‌హూర్) దీన్ని మదనీ సూరాగా పరిగణిస్తారు. ఇబ్నుజ్జుబైర్, అతా బిన్ యసార్ దీన్ని మదనీ అంటారు. ఇబ్ను అబ్బాస్, కతాదా రెండు విధాలుగా వివరించినట్లు ఉల్లేఖనాలున్నాయి. ఒకదాని ప్రకారం ఇది మక్కీ సూరా అయితే మరొకదాని రీత్యా మదనీ. హజ్రత్ ఆయిషా (ర) మాత్రం దీన్ని మక్కీ సూరా అనే అన్నారు. అబూ హయ్యాన్ అనే 'బహ్రుల్ ముహీత్' గ్రంథకర్త, అహ్కాముల్ ఖుర్‌ఆన్ కృతికర్త అయిన అబ్దుల్ ముఇమ్ ఇబ్నుల్ ఫరస్ ఇది మక్కీ అన్న వాదనకే ప్రాధాన్యతనిస్తారు. ఇందులోని చర్చనీయాంశంలో ఇది మక్కీయా లేదా మదనీయా అన్నది స్పష్టంగా తేల్చి చెప్పే ఎలాంటి సూచన కానరాదు.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : ఖుర్‌ఆన్ గ్రంథం కూర్పు రీత్యా దీన్ని అలక్, కద్ర్ సూరాల తరువాత పెట్టడం ఎంతో అర్థవంతమయినది. అలక్ సూరాలో తొలి వహీ ఉల్లేఖించబడింది. కద్ర్ సూరాలో అది ఎప్పుడు అవతరించిందో తెలుపబడింది. ఈ సూరాలో ఈ పవిత్ర గ్రంథం వెంట ఒక సందేశహరుణ్ణి పంపడం ఎందుకు అవసరమయిందో ఆ వివరణ ఉంది.

ప్రారంభంలో సందేశహరుణ్ణి పంపవలసిన అగత్యమేమిటో వివరించబడింది. ప్రపంచ ప్రజలు - గ్రంథవహులయినా, బహుదైవారాధకులయినా తిరస్కార స్థితి నుండి బయట పడాలంటే దైవం ఒక ప్రవక్తను పంపడం ఎంతో అవసరం; ఆ ప్రవక్త ఉనికే అతని దైవదత్తానికి ప్రకాశమానమయిన నిదర్శనంగా అలరారాలి; అతను జనుల సమక్షంలో దైవ గ్రంథాన్ని దాని నిజమయిన, సరయిన రూపంలో అందజెయ్యాలి; ఆ గ్రంథం పూర్వపు దైవగ్రంథాలు కలుషితమయినటువంటి మిథ్యా తత్వాల సకల ప్రక్షిప్తాలకు దూరంగా, పరిశుద్ధ మయినదిగా మనగలగాలి; అది పూర్తిగా సత్యమయిన, సరయిన శిక్షణలతో సంభూషితమయి భాసిల్లాలి. ప్రజల సంస్కరణకు ఇదొక్కటే తప్ప మరో మార్గం లేదనే వాస్తవాన్ని వివరించడం జరిగింది.

ఆ తరువాత గ్రంథవహుల మార్గవిహీనతలను గురించి విశదీకరణ వస్తుంది. వారు ఎన్ని మార్గాలలో దారి తప్పి సంచరించడానికి కారణం, పరమ ప్రభువు వారికి మార్గం చూపకపోవడం కాదు, తమ వద్దకు రుజుమార్గాన్ని వివరించే ప్రస్ఫుటమయిన నిర్దేశన వచ్చిన తరువాతనే వారు దారి తప్పారు. దీన్నిబట్టి, తమ మార్గవిహీనతలకు స్వయంగా వారే బాధ్యులన్న విషయం తేలుతుంది. ఇప్పుడు మళ్ళీ ఈ దైవప్రవక్త (స) ద్వారా విశదమయిన మార్గ నిర్దేశన వచ్చిన తరువాత కూడా జనులు ఒకవేళ దారి తప్పి నడుస్తూనే ఉంటే వారి బరువు బాధ్యత మరింత పెరిగిపోతుంది.

ఈ సందర్భంలో ఇక్కడ తెలిపిన విషయం, దైవం వద్ద నుండి వచ్చిన ప్రవక్తలు, పంపబడిన గ్రంథాలు అందజేసిన ఆదేశం ఒక్కటే - అన్ని విధానాలను వదలి స్వచ్ఛమయిన దైవదాస్య విధానాన్ని అనుసరించాలి, మరొకరి ఆరాధననూ, దాస్యాన్ని,

విధేయతనూ, ఉపాసననూ ఆ విధానంతో జత చెయ్యరాదు. నమాజ్‌ను నుస్థాపించాలి. జకాత్‌ని చెల్లించాలి. ఇదే సదా ఒక్కగానొక్క నిజ ధర్మంగా అలరారింది. దీని ద్వారా కూడా రూఢీ అయ్యే విషయం ఏమిటంటే గ్రంథవహులు ఈ నిజధర్మాన్ని వదిలేసి తమ మతాలలో సరికొత్తగా ప్రవేశపెట్టుకున్నవన్నీ నిరాధారమయిన మిథ్యా విషయాలు; ఇప్పుడు వచ్చిన ఈ దైవ సందేశహరుడు(స) ఆ అసలు నిజధర్మం వైపుకే మరలాలని వారిని ఆహ్వానిస్తున్నాడు.

చివరన సుస్పష్టంగా ఇలా సెలవియ్యడం జరిగింది: ఈ దైవసందేశహరుణ్ణి విశ్వసించడానికి తిరస్కరించే గ్రంథవహులూ, బహుదైవారాధకులూ సృష్టిలో అతి నికృష్టమయిన వారు, వారికి శిక్ష శాశ్వత నరకమే. విశ్వసించి సదాచరణ విధానాన్ని అవలంబించి ప్రపంచంలో దైవానికి భయపడుతూ జీవితం గడిపేవారు సృష్టిలోనే ఉత్తములు. వారి ప్రతిఫలం శాశ్వత స్వర్గ నివాసం. అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడయి ఉంటాడు. వారు కూడా అల్లాహ్ ఎడల సంతుష్టులయి ఉంటారు.

ఆయాతుహా ٨ | سُوْرَةُ الْبَيِّنَةِ مَدَنِيَّةٌ (٩٨) (١٠٠) | రుకూఆహా ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

لَمْ يَكُنِ الَّذِيْنَ كَفَرُوْا مِنْ اَهْلِ الْكِتٰبِ وَ الْمُشْرِكِيْنَ مُنْفَكِّيْنَ حَتّٰى تَاْتِيَهُمُ
الْبَيِّنَةُ ۙ﴿١﴾ رَسُوْلٌ مِّنَ اللّٰهِ يَتْلُوْا صُحُفًا مُّطَهَّرَةً ۙ﴿٢﴾ فِيْهَا كُتُبٌ قَيِّمَةٌ ؕ﴿٣﴾

8 ఆయత్‌లు | 98. అల్ బయ్యినహ్ | మదీనా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 3 గ్రంథవహులలోని, బహుదైవారాధకులలోని[1] తిరస్కారులు,[2] తమ పద్దకు ప్రకాశమానమయిన నిదర్శనం రానంతవరకు[3] (తమ తిరస్కారాన్ని) మానుకునేవారు కారు– (అంటే) అల్లాహ్ వద్ద నుండి వచ్చిన సందేశహరుడు,[4] పూర్తిగా పటిష్టమయిన, సత్యమయిన లేఖనాలున్న పరిశుద్ధ పత్రాలు చదివి వినిపించనంతవరకు.[5]

1. كفر **తిరస్కార** గుణంలో ఉభయులూ సమానమే అయినప్పటికీ వీరిరువురి వర్గాలను వేర్వేరు పేర్లతో ప్రస్తావించడం జరిగింది. గ్రంథవహులంటే పూర్వ ప్రవక్తలు తెచ్చిన గ్రంథాలలో దేన్నయినా నమ్మేవారు – అది ప్రక్షిప్తాలతో కూడినదే అయినా తమ వద్ద ఉన్నవారు అని అర్థం. బహుదైవారాధకులంటే ఏ ప్రవక్తనూ అనుసరించని, ఏ గ్రంథాన్నీ నమ్మనివారని భావం. దివ్యఖుర్‌ఆన్‌లో గ్రంథవహుల బహుదైవారాధనను గురించి అనేక చోట్ల ప్రస్తావన వచ్చినా వారిని గురించి 'ముషిక్కులు' (బహుదైవారాధకులు) అన్న పదాన్ని ఎక్కడా ప్రయోగించలేదు. ఉదాహరణకు క్రైస్తవులను గురించి వేర్కొంటూ అల్లాహ్‌ను వారు ముగ్గురు దేవుళ్ళల్లో ఒక్కడని (అల్ మాయిద : 73) అంటారని; వారు క్రీస్తునే దైవంగా భావిస్తారనీ (అల్ మాఇద : 17); వారు క్రీస్తును దేవుని కుమారునిగా పరిగణిస్తారనీ (అత్ తౌబా: 30) తెలుపడం జరిగింది. అలాగే యూదుల ప్రస్తావనలో వారు ఉజైర్‌ని దేవుని కుమారుడని అంటారని (అత్ తౌబా: 30) చెప్పడం జరిగింది. అయినప్పటికీ వారిని గ్రంథవహులని లేదా గ్రంథం పొందిన వారని, లేదా యూదులు, నసారాలు అన్న పదాలతో ప్రస్తావించడం జరిగింది. ఎందుకంటే వారు వాస్తవానికి దేవుని ఏకత్వపు ధర్మాన్ని విశ్వసించేవారే, అయితే 'షిర్క్' (దైవానికి సహవర్తుల కల్పన)కూ పాల్పడేవారు. దీనికి భిన్నంగా గ్రంథవహులు కానివారిని **'ముష్రిక్‌లు'** (బహుదైవారాధకులు) అన్న పారిభాషిక పదంతో సంబోధించడం జరిగింది. ఎందుకంటే వారు షిర్క్‌నే ధర్మంగా నమ్మేవారు. దేవుని ఏకత్వాన్ని విశ్వసించడానికి ఎంతమాత్రం అంగీకరించేవారు కారు. ఈ రెండు వర్గాలలో ఈ భేదం కేవలం ఒక్క పారిభాషిక పదాల రీత్యానే కాదు, షరీఅత్ ఆదేశాల అనువర్తనంలోనూ పాటించబడుతుంది. గ్రంథవహుల **'జబీహా'** (పశువును ప్రత్యేక విధానంలో కోయడం) విషయంలో, అల్లాహ్ పేరు మీదుగా హలాల్ జంతువును నరయిన రీతిలో జిబహ్ చేసినట్లయితే అది ముస్లిములకు హలాల్‌గా నిర్ణయమయింది. వారి స్త్రీలను పెళ్ళాడే అనుమతి కూడా ముస్లిములకు ఉంది. దీనికి భిన్నంగా బహుదైవారాధకుల జబీహా కూడా హలాల్ కాదు, వారి స్త్రీలతో నికాహ్ చేసుకోవడమూ ధర్మసమ్మతం కాదు.

2. మూలంలో కుఫ్ర్ (తిరస్కారం) అన్న పద ప్రయోగం జరిగింది.

ఆ పదాన్ని అక్కడ దాని విస్తృత అర్థంలో ప్రయోగించడం జరిగింది. అందులో కుఫ్ర్ వైఖరికి సంబంధించిన విభిన్న రూపాలున్నాయి. ఉదాహరణకు ఒకడు అసలు అల్లాహ్‌నే నమ్మడు అనే అర్థంలో కాఫిర్ అవుతాడు. మరొకడు అల్లాహ్‌ని విశ్వసిస్తాడు కాని ఆయనే ఏకైక ఆరాధ్యుడని నమ్మడు. దేవుని దైవత్వంలోనో లేదా దైవగుణాలూ అధికారాల్లోనో ఏదో విధంగా మరొకరిని సహవర్తులుగా పరిగణించి వారిని కూడా ఆరాధిస్తాడు. మరొకడు దేవుని ఏకత్వాన్ని విశ్వసిస్తాడు, కాని దానితోపాటు ఏదో రీతిలో బహుదైవారాధనకూ పాల్పడతాడు. ఒకడు దైవాన్ని విశ్వసిస్తాడు కాని ఆయన పంపిన ప్రవక్తల్ని నమ్మడు, తత్ఫలితంగా ప్రవక్తల ద్వారా అందిన మార్గదర్శకత్వాన్ని స్వీకరించడానికి కూడా అంగీకరించడు. ఒకడు ఒక ప్రవక్తను నమ్ముతాడు, మరో ప్రవక్తను కాదంటాడు. ఇంకొకడు పరలోకాన్ని తిరస్కరిస్తాడు. ఈ విధంగా విభిన్న రూపాల తిరస్కారానికి (కుఫ్ర్‌కు) జనులు లోనయి ఉన్నారు.

ఇక్కడ 'గ్రంథవహులలోని, బహుదైవారాధకులలోని తిరస్కారులు,' అన్న దానికి భావం, వీరిలో మిగిలినవారు కుఫ్ర్‌కు పాల్పడేవారు కారని కాదు. చెప్పవచ్చినదేమిటంటే 'కుఫ్ర్'కు పాల్పడే వారు రెండు వర్గాల వారున్నారు. ఒకటి గ్రంథవహులు, రెండు బహుదైవారాధకులు. ఇక్కడ అరబీ మూలంలో مِنْ మిన్(లోని) అన్న పదం వేరు చేసే అర్థంలో కాక 'చెందిన' అన్న భావంలో ప్రయోగించబడింది. దీని ఉదాహరణలు దివ్య ఖుర్‌ఆన్‌లోనే ఉన్నాయి. ఉదాహరణకు హజ్జ్ సూరా 30వ ఆయత్‌లో

فَاجْتَنِبُوا الرِّجْسَ مِنَ الْأَوْثَانِ

(విగ్రహాలలోని మలినాన్నుండి రక్షించుకోండి) అన్న దానికి, విగ్రహాల మలినం నుండి రక్షించుకోండి అని అర్థం. అంతేకాని విగ్రహాలలో ఏదయినా మలినం ఉంటే దాని నుండి కాపాడుకోండి అని కాదు. అలాగే ప్రస్తావనలోని ఆయత్ భావం కూడా 'కుఫ్ర్ చేసే గ్రంథవహులూ బహుదైవారాధకులు' అని మాత్రమే కాని 'ఈ రెండు వర్గాలలోని కుఫ్ర్ చేసే వారు' అని కాదు.

3. అంటే వారు తమ ఈ తిరస్కార స్థితి నుండి బయట పడటానికి మార్గం ఒక్కటే, ఒక ప్రస్ఫుటమయిన నిదర్శనం వారి ముందుకు వచ్చి తిరస్కారానికి చెందిన ప్రతి ఒక్క రూపం తప్పయినదని, సత్య విరుద్ధమని బోధపరచాలి, సన్మార్గాన్ని విస్పష్టంగా, గట్టి ఆధారాలతో వారి ముందుంచాలి. అయితే ఆ ప్రస్ఫుటమయిన నిదర్శనం వారి ముందు కనిపించగానే వారంతా తిరస్కార వైఖరిని విరమించుకుంటారని అర్థం కాదు. భావమేమిటంటే ఇలాంటి నిదర్శనం లేకపోయినట్లయితే వారు ఈ స్థితి నుండి బయటపడటం అసలే సాధ్యం కాదు. కాని ఆ నిదర్శనం వచ్చిన తరువాత కూడా తిరస్కార వైఖరి మీద స్థిరంగా నిలిచి ఉంటే వారి బాధ్యత ఇక వారిదే. ఆ తరువాత వారు అల్లాహ్ సమక్షంలో, మా మార్గదర్శకత్వానికి ఎటువంటి ఏర్పాటూ చెయ్యలేదని నింద మాత్రం మోపలేరు. ఈ విషయాన్ని దివ్యఖుర్‌ఆన్‌లో పలు సందర్భాలలో విభిన్న రీతుల్లో స్పష్టం చెయ్యడం జరిగింది: నహ్ల్ సూరా 9వ ఆయత్‌లో 'రుజుమార్గం చూపడం అల్లాహ్ బాధ్యత.' అల్ లైల్ సూరా 12వ ఆయత్‌లో 'మార్గం చూపడం మా బాధ్యత.' అన్ నిసా : 163...165లో "(ప్రవక్తా) మేము నూహ్‌కు, అతని తరువాతి ప్రవక్తలకు పంపినట్లే నీకు కూడా వహీ పంపాము.... ఆ ప్రవక్తలు శుభవార్తలు అందజేసేలా హెచ్చరికలు చేసేలా చేశాము. ఈ సందేశహరుల రాక తర్వాత ప్రజలకు అల్లాహ్ ఎదుట ఎలాంటి వాదన మిగలరాదన్నది ఉద్దేశ్యం." అల్ మాఇదా 19లో "గ్రంథవహులారా, మా ఈ సందేశహరుడు మీ వద్దకు వచ్చి, ధర్మానికి సంబంధించిన విస్పష్టమైన బోధనలు మీకు అందజేస్తున్న ఈ సందర్భం, సందేశహరుల రాక నిలిచిపోయి సుదీర్ఘకాలం గడచినటువంటి సందర్భం. తద్వారా మీరు, 'మా వద్దకు శుభవార్తనిచ్చేవాడు కాని, హెచ్చరిక చేసేవాడు కాని ఎవరూ రాలేదు' అని చెప్పకుండా చెయ్యడం జరిగింది. కాగా చూడండి, ఇప్పుడు ఆ శుభవార్తనిచ్చేవాడు, హెచ్చరిక చేసేవాడు వచ్చేశాడు."

4. ఇక్కడ దైవసందేశహరులు మహనీయ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్)నే స్వయంగా ఒక ప్రకాశమానమయిన నిదర్శనంగా పేర్కొనడం జరిగింది. ఎందువల్లనంటే, ఆయన దైవదౌత్యానికి పూర్వపు జీవితం, తరువాతి జీవితం, ఆయన నిరక్షరాస్యుడయి కూడా దివ్యఖుర్‌ఆన్ లాంటి గ్రంథాన్ని అందజెయ్యడం, ఆయన శిక్షణ సహవాసాల ప్రభావంతో విశ్వసించే వారి జీవితాలలో అసాధారణమయిన పరివర్తన చోటు చేసుకోవడం, ఆయన బోధించే సహేతుకమయిన విశ్వాసాలు, పవిత్రమయిన ఆరాధనలు, అత్యున్నతమయిన పరిశుద్ధ నైతిక ప్రమాణాలు, మానవ

وَمَا تَفَرَّقَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ إِلَّا مِن بَعْدِ مَا جَاءَتْهُمُ الْبَيِّنَةُ ۝٤ وَمَا أُمِرُوا إِلَّا لِيَعْبُدُوا
اللَّهَ مُخْلِصِينَ لَهُ الدِّينَ حُنَفَاءَ وَيُقِيمُوا الصَّلَاةَ وَيُؤْتُوا الزَّكَاةَ وَذَٰلِكَ دِينُ الْقَيِّمَةِ ۝٥

4 - 5 పూర్వం గ్రంథం ఇవ్వబడిన వారి వద్దకు (సన్మార్గాన్ని చూపే) స్పష్టమయిన ప్రకటన వచ్చేసిన తరువాతనే వారిలో విభేదాలు పొడసూపాయి.[6] వారికి, తమ ధర్మాన్ని అల్లాహ్ కొరకే ప్రత్యేకించుకుని, పూర్తిగా ఏకోన్ముఖులయి అల్లాహ్ దాస్యం చెయ్యాలని, నమాజ్‌ను సుస్థాపితం చెయ్యాలని, జకాత్ నివ్వాలనీ తప్ప మరో ఆదేశం ఇవ్వడం జరుగలేదు. ఇదే అత్యంత సవ్యమయిన, నిజమయిన ధర్మం.[7]

జీవితానికి అవసరమయిన అత్యుత్తమ సూత్రాలూ ఆదేశాల బోధన, ఆయన మాటలూ చేతల్లోని సంపూర్ణ సమన్వయం, ఎన్ని విధాల అవాంతరాలు వచ్చినా, ఎన్ని రకాల విరోధాలు ఎదురయినా ఆయన ఎంతో పట్టుదలతో తన సందేశ ప్రచారం మీద నిలకడగా ఉండటం - ఇవన్నీ ఆయన దేవుని సందేశ హరుడన దానికి స్పష్టమయిన గుర్తులు.

5. మూలంలో ఉన్న **సుహుఫ్** (ఏక వచనం **సహీఫా**) అన్న పదానికి 'లిఖిత పత్రాలు' అని అర్థం. కాని దివ్యఖుర్‌ఆన్, ఈ పదాన్ని పారిభాషికంగా ప్రవక్తల (అ)కు అవతరించిన గ్రంథాలన్న భావంలో ప్రయోగించింది. పరిశుద్ధమయిన లిఖిత పత్రాలంటే ఆ పత్రాలలో ఎలాంటి మిథ్యాభావం, ఏ విధమయిన మార్గవిహీనత, మార్గభ్రష్టత, నైతిక మాలిన్యం లేవని అర్థం. ఈ పదాల ప్రాముఖ్యం విశదమవటానికి మానవుడు దివ్యఖుర్‌ఆన్‌తోపాటు, బైబిల్ (ఇంకా ఇతర మత గ్రంథాల) ను కూడా అధ్యయనం చెయ్యాలి. అప్పుడతను ఆ గ్రంథాలలో మంచి మాటలతోపాటు, సత్యానికీ, వాస్తవికతకూ, సామాన్య బుద్ధికీ విరుద్ధమయిన విషయాలను, నైతికంగా దిగజారిన విషయాలను కూడా చూడ గలుగుతాడు. అవి చదివిన తరువాత మనిషి ఖుర్‌ఆన్‌ని పరిస్తే ఇది ఎంత పరిశుద్ధమయిన, పవిత్రమయిన గ్రంథమో గ్రహించ గలుగుతాడు.

6. అంటే ఇంతకు పూర్వపు గ్రంథవహులు విభిన్న రీతుల్లో మార్గవిహీనతలకు లోనయి దారి తప్పి అసంఖ్యాకమయిన వర్గాలుగా, ముఠాలుగా ఏర్పడడానికి కారణం, అల్లాహ్ తన వంతుగా వారి మార్గదర్శకత్వానికి ప్రకాశమానమయిన నిదర్శనం పంపడంలో ఏదో లోపం చేశాడన్నది కాదు. దానికి భిన్నంగా వారు ఈ వైఖరిని దైవం వద్ద నుండి మార్గదర్శనం అందిన తరువాతనే అవలంబించారు. అందువల్ల మార్గం చూపే వాదన పరిపూర్తి కావడంచేత వారు, తమ మార్గభ్రష్టతకు తామే బాధ్యులు. అలాగే వారి 'పత్రాలు' పరిశుద్ధంగా లేకపోవడం చేతను, వారి గ్రంథాలలో పూర్తిగా సవ్యమయిన, సరయిన శిక్షణలు లేకపోవడం చేతను అల్లాహ్ ఒక ప్రకాశమానమయిన నిదర్శనం రూపంలో తన ప్రవక్తను ఒకరిని పంపి ఆయన ద్వారా సవ్యమయిన సరయిన బోధనలు గల పరిశుద్ధ పత్రాలు అందజేసి వారికి మరోమారు వాదన పరిపూర్తి చేశాడు. ఇకపై కూడా వారు ఒకవేళ వేరువేరయి ఉన్నట్లయితే అది వారి బాధ్యత. అల్లాహ్ సమక్షంలో వారు తమ భ్రష్టతకు ఎలాంటి వాదననూ చూపలేకపోతారు. ఈ మాటను దివ్యఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల ప్రస్తావించడం జరిగింది. ఉదాహరణకు అల్ బకర : 213, 253; ఆలి ఇమ్రాన్ : 19; అల్ మాఇద : 44-50; యూనుస్: 93; షూరా : 13-15; అల్ జాసియ: 16-18; వీటితోపాటు ఖుర్‌ఆన్ అవగాహనంలో ఈ ఆయత్‌లకు మేము వ్రాసిన పాదసూచికలను నయితం దృష్టిలో ఉంచుకున్నట్లయితే విషయాన్ని అర్థం చేసుకోవడం మరింత సులభతరమవుతుంది.

7. అంటే నేడు మహనీయ ముహమ్మద్ (స) అందజేస్తున్న ధర్మాన్నే గ్రంథవహులకు వారి ప్రవక్తలు బోధించారు, వారి గ్రంథాలు అందజేశాయి. ఆ తరువాత వారు అనుసరించిన మిథ్యా విశ్వాసాలను, కలుషితమయిన ఆచారాలను వేటినీ, వారికి బోధించడం జరగలేదు. ఆ విశ్వాసాలను, ఆ ఆచారాలను అవలంబించడం కారణంగానే వారు విభిన్నమయిన మతాలను కల్పించుకున్నారు. సరయినది, నిజమయినది సదా ఒకే ధర్మం. అందులో నిష్కల్మషంగా కేవలం అల్లాహ్ దాస్యమే చెయ్యాలని, ఆయనతోపాటు మరే ఇతర దాస్యాన్నీ మిళితం చెయ్యరాదని,

إِنَّ الَّذِينَ كَفَرُوا مِنْ أَهْلِ الْكِتَابِ وَالْمُشْرِكِينَ فِي نَارِ جَهَنَّمَ خَالِدِينَ فِيهَا ۚ أُولَٰئِكَ هُمْ شَرُّ الْبَرِيَّةِ ۞
إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ ۙ أُولَٰئِكَ هُمْ خَيْرُ الْبَرِيَّةِ ۞ جَزَاؤُهُمْ عِندَ رَبِّهِمْ جَنَّاتُ عَدْنٍ
تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا أَبَدًا ۖ رَّضِيَ اللَّهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ ۚ ذَٰلِكَ لِمَنْ خَشِيَ رَبَّهُ ۞ ع ٨ ٢٣

6 – 8 గ్రంథప్రజలు, బహుదైవారాధకులలో ఎవరయితే తిరస్కారానికి పాల్పడ్డారో[8] వారు నిస్సందేహంగా నరకాగ్ని పాలవుతారు. ఎల్లప్పుడూ అందులోనే ఉంటారు. వీరు సృష్టిలో అత్యంత నికృష్టమయిన వారు.[9] విశ్వాసం స్వీకరించినవారు, సదాచరణ పాటించినవారు, విశ్వసనీయంగా సృష్టిలో అత్యుత్తమయిన వారు.[10] వారి ప్రతిఫలం వారి ప్రభువు వద్ద చిరకాల నివేశన స్వర్గాలు. వాటి దిగువన కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. వారు సదా అక్కడే శాశ్వత నివాసముంటారు. అల్లాహ్ వారి ఎడల ప్రసన్నుడయ్యాడు. వారున్నూ అల్లాహ్ ఎడల సంతుష్టులయ్యారు. ఇవీ తన ప్రభువు పట్ల భయభక్తులు కలిగి మెలిగిన వానికి లభించేవి.[11] ع١

మనిషి అన్ని వైపుల నుండి మరలి ఏకోన్ముఖుడయి ఒక్క అల్లాహ్ ఆరాధకుడు, ఆయన ఆజ్ఞాపాలకుడు మాత్రమే కావాలని, సమాజ్‌ను నుస్థాపితం చెయ్యాలని, జకాత్‌ని ఇవ్వాలని బోధించడం జరిగింది. (మరిన్ని వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం సం.3, అల్ ఆరాఫ్ : పాదసూచి 19; యూనుస్ : పాదసూచికలు-108, 109; సం.6, అర్ రూమ్ : పాదసూచికలు 43-47; సం.7, అజ్ జుమర్ పాదసూచికలు 3,4)

ఈ ఆయత్‌లో **'దీనుల్ కయ్యిమహ్'** అన్న పదాలు వచ్చాయి. వాటిని కొందరు వ్యాఖ్యాతలు **'దీనుల్ మిల్లతుల్ కయ్యిమహ్'** అంటే 'సన్మార్గగాములయిన సముదాయపు ధర్మం' అన్న భావం చెప్పారు. మరి కొందరేమో ఈ పద బంధాన్ని విశేషణ, విశేష్యాలుగా పరిగణించారు. కయ్యిమహ్‌లోని 'హ్' కారాన్ని 'అల్లామహ్', 'ఫహ్హామహ్'లో మాదిరిగా అతిశయవాచకంగా గ్రహించారు. వీరి దృష్టిలో ఈ పదాలకు సరయిన అర్థం మేము అనువాదంలో పరిగ్రహించినదే.

8. ఇక్కడ 'తిరస్కారం' అన్న దానికి అర్థం, ముహమ్మద్ (స) ను విశ్వసించడానికి నిరాకరించడమే. ఆయన ఉనికే ఓ ప్రకాశమానమయిన నిదర్శనమయినప్పుడు, ఆయన అత్యంత సవ్యమయిన వ్రాతలు గల పత్రాలు వారికి వినిపిస్తున్నప్పుడు బహుదైవారాధకులూ, గ్రంథప్రజలూ ప్రవక్త ఆవిర్భావం తరువాత కూడా ఆయన్ని విశ్వసించకపోతే వారి పరిణామం కూడా ఆ తరువాత ప్రస్తావించినదే కాగలదు.

9. అంటే దేవుని సృష్టిలో వారికన్నా హీనమయిన సృష్టి మరొకటి లేదు. కడకు జంతువులకన్నా దిగజారిపోయినవారు వారు. ఎందుకంటే జంతువులకు బుద్ధివివేకాలు, అధికారాలు లేవు. వీరు బుద్ధీ, అధికారాలు ఉండీ సత్యానికి విముఖులవుతున్నారు.

10. అంటే వారు దేవుని సృష్టిలో కడకు దైవదూతలకన్నా వైశిష్ట్య, శ్రేష్ఠత గలవారు. ఎందుకంటే దైవదూతలకు ఆజ్ఞల్ని ఉల్లంఘించే అధికారం లేదు. కాని వీరు ఆ అధికారమున్నప్పటికీ ఆజ్ఞాపాలననే పాటిస్తారు.

11. మరో విధంగా చెప్పాలంటే, దైవానికి భయపడనివాడుగా, ఆయన పట్ల దుస్సాహసం చూపేవాడుగా, జంకుగొంకు లేనివాడుగా మసలుకోకుండా జీవిస్తూ ఉండే వ్యక్తికీ, దైవం సమక్షంలో తాను పట్టుబడే పనేదయినా ప్రపంచంలో చేస్తానేమో సని అడుగడుగునా భయపడుతూ జీవితం గడిపే వ్యక్తికీ ఈ ప్రతిఫలం లభిస్తుందన్నమాట.

ప్రవేశిక

99. అజ్ జిల్‌జాల్

పేరు : తొలి ఆయత్‌లోని పదం زِلْزَالَهَا **"జిల్ జాలహా"** నుండి గ్రహించబడింది.

అవతరణ కాలం : ఇది అవతరించింది మక్కాలోనా, మదీనాలోనా అన్న ఎషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. ఇబ్ను మస్‌ఊద్, అతా, జాబిర్, ముజాహిద్ ప్రభృతులు దీన్ని మక్కీ సూరా అని అంటారు. ఇబ్ను అబ్బాస్ కూడా ఈ అభిప్రాయాన్ని బలపరచినట్టు ఒక ఉల్లేఖనం ఉంది. దీనికి భిన్నంగా కతాదా, ముకాతిల్ దీన్ని మదనీ సూరాగా పేర్కొంటున్నారు. ఇబ్ను అబ్బాస్ కూడా దీన్ని మదనీ అన్నట్టు మరో ఉల్లేఖనం ఉంది. ఇది మదనీ సూరా అనడానికి హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ ఉల్లేఖనాన్ని ఆధారంగా చూపుతారు. దాన్ని ఆయన చెప్పగా ఎని ఇబ్ను అబూ హాతిమ్ ఉల్లేఖించారు. దాని ప్రకారం,

فَمَنْ يَّعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَّرَهٗ
وَمَنْ يَّعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ شَرًّا يَّرَهٗ

వమఁయ్ యామల్..... షర్ఁయ్యరహ్ అన్న ఆయత్ అవతరించినప్పుడు నేను దైవ సందేశహరుణ్ణి (స), 'ప్రవక్తా నేను నా ఆచరణను చూడబోతున్నానా' అని ప్రశ్నించగా ఆయన అవునని అన్నారు. 'మరి పెద్ద పెద్ద పాపాలో?' అని నేను మళ్ళీ అడిగాను. దానికీ ఆయన అవునని బదులిచ్చారు. నేను మళ్ళీ 'చిన్న చిన్న పొరపాట్లు కూడానా?' అని ఎన్నఎంచుకున్నాను. దానికీ ఆయన అవునని చెప్పారు. 'అయితే ఇక నా పని అయిపోయినట్లే' అని నేను వాపోయాను. అప్పుడు ఆ మహనీయులు (స) ఇలా సెలవిచ్చారు: 'సంబరాలు చేసుకో అబూ సయీద్, ప్రతి సత్కార్యమూ అలాంటి పది సత్కార్యాలకు సమానమయింది.' ఈ హదీసు ఆధారంగా ఇది మదనీ సూరా అని తర్కిస్తారు. కారణం హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ మదీనా వాసులు. ఆయన ఉహద్ పోరాటం తరువాతనే ప్రాజ్ఞ వయస్కులయ్యారు. అందువల్ల ఆయన చెప్పినట్లు ఈ సూరా ఆయన సమక్షంలో అవతరించి ఉన్నట్లయితే ఇది మదనీ సూరాయే. కాని ప్రవక్త సహచరులు లేదా వారి అనుచరులు ఆయత్‌ల, సూరాల అవతరణ కాలం ఎషయంలో అవలంబించే ఎధానాన్ని (దయ్రా సూరా ప్రవేశిక చూడండి) అనుసరించి ఏ సహచరుడయినా ఫలానా ఆయత్ ఫలానా సమయంలో అవతరించింది అని అంటే నిర్ధారితంగా అది అప్పుడే అవతరించిందని అర్థం కాదు. హజ్రత్ అబూ సయీద్ తనకు ప్రాజ్ఞత వచ్చిన తరువాత తొలిసారిగా ప్రవక్త నోట ఆ సూరా ఎని ఉంటారు. దాని చివరి భాగం ఎని భయంతో ప్రవక్తను పైనుదాహరించిన ప్రశ్నలు అడిగి ఉంటారు. ఆ తరువాత ఆ సంఘటనను ఉటంకించినప్పుడు 'ఆ ఆయత్‌లు అవతరించినప్పుడు నేనిలా ఎన్నఎంచుకున్నాను' అని పలికి ఉంటారు. ఈ ఉల్లేఖనాన్ని ప్రక్కకు పెట్టి ఖుర్‌ఆన్‌ని అర్థం చేసుకుంటూ చదివే ప్రతి పాఠకుడూ దీన్ని మక్కీ సూరాగానే భావిస్తాడు. అంతేకాదు, దీని ఎషయం రీత్యా, భావప్రకటనా శైలి ప్రకారం కూడా ఇది మక్కాలో, ఎంతో క్లుప్తంగా, మరెంతో మనోజ్ఞంగా ఇస్లామ్ మౌలిక ఎశ్వాసాలను ప్రజల ముందుంచుతున్న ప్రారంభకాలంలో అవతరించినట్లు అవగతమవుతుంది.

ప్రధాన ఎషయం, చర్చనీయాంశం: దీని ప్రధాన ఎషయం, మరణానంతర జీవితం, అందులో మనిషి చేసిన సకల కార్యకలాపాల చిట్టా మానవుని సమక్షంలోకి రావడం. ప్రప్రథమంగా మూడు క్లుప్తమయిన వాక్యాల్లో మరణానంతరం మరో జీవితం ఎలా సంభవిస్తుందో, అది మనిషిని ఏ ఎధంగా ఆశ్చర్య చకితుణ్ణి చేస్తుందో తెలుపడం జరిగింది. తరువాత రెండు వాక్యాల్లో భూమి ఆ రోజున మాట్లాడుతుందని ఎవరించడం జరిగింది. మనిషి ఎంతో ఎశ్చింతగా సకల ఎధాల కార్యకలాపాలు ఏ భూమి మీద సాగించాడో ఆ భూమి, నిర్జీవమయిన ఈ గోళం, ఎప్పుడయినా తన చేష్టలకు సాక్ష్యం పలుకుతుందని మనిషి ఎన్నడూ ఊహించని

ఈ నేల, ఆ రోజున అల్లాహ్ ఆదేశంతో మాట్లాడటం మొదలెడుతుంది; ఒక్కొక్క మనిషిని గురించి ఆ వ్యక్తి ఎప్పుడు, ఎక్కడ, ఏ పని చేశాడో పూస గుచ్చినట్టు చెబుతుంది. ఆ తరువాత, ఆ రోజున భూగోళం మూలమూలలలోని మానవులు గుంపులు గుంపులుగా తమ సమాధుల నుండి బయటపడి వస్తారని, వారి ఆచరణా ఎవరాలు వారికి చూపెట్టబడతాయని సెలవీయడం జరిగింది. ఆ ఎవరాలు ఎంతో ఎశదంగా, ఎంతో సంపూర్ణంగా ముందుకు వస్తాయి. వాటిలో మనిషి చేసిన రవ్వంత మంచి అయినా రవ్వంత చెడు అయినా బయటపడకుండా మిగలదు.

ఆయాతుహా ٨ (٩٩) سُوْرَةُ الزِّلْزَالِ مَدَنِيَّةٌ (٩٣) రుకూఅహా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِذَا زُلْزِلَتِ الْاَرْضُ زِلْزَالَهَا ۝١ وَاَخْرَجَتِ الْاَرْضُ اَثْقَالَهَا ۝٢ وَقَالَ الْاِنْسَانُ مَالَهَا ۝٣

8 ఆయత్‌లు | 99. అజ్ జిల్‌జాల్ | మదీనా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 8 భూమి దాని గట్టి కుదుపులతో కుదిపి వెయ్యబడినప్పుడు,[1] భూమి తనలోని బరువులసన్నింటినీ తీసి బయటపడవేసినప్పుడు,[2] దీనికి ఇదంతా ఏమయిపోతోంది? అంటూ మనిషి చకితుడయినప్పుడు[3]

1. మూలంలోని పదాలు زُلْزِلَتِ الْاَرْضُ زِلْزَالَهَا 'జుల్‌జిల తిల్ అర్దు జిల్ జాలహా' అన్నవి. 'జల్‌జలా' అంటే వెంటవెంటనే అనేకమార్లు కదిలించి వెయ్యడం. زُلْزِلَتِ الْاَرْضُ 'జుల్ జిలతిల్ అర్దు' అంటే భూమిని అనేక కుదుపులతో తీవ్రంగా కంపింపజెయ్యడం అని భావం. భూమినే కదిలించి వెయ్యడాన్ని ప్రస్తావించినందువల్ల భూమిలో ఏదో ఒక స్థానం, ఒక భాగం, ఒక ప్రాంతం కాదు మొత్తం భూమండలమే కదిలించివెయ్యబడుతుందన్న అర్థం స్వతఃసిద్ధంగా స్ఫురిస్తుంది. పైగా ఆ కంపనాల అతిశయ తీవ్రతను వ్యక్తం చెయ్యడానికి 'జిల్‌జాలహా' అన్నది చేర్చడం జరిగింది. ఈ పదాలకు శాబ్దిక అర్థం 'దాని కుదుపులు' అన్నది. ఈ మహాగోళాన్ని ఏ విధంగా కుదిపివెయ్యడం అవసరమో లేదా దాన్ని అత్యంత తీవ్రంగా కుదిపివెయ్యడం ఏ విధంగా సాధ్యమో, ఆ విధంగా కుదిపి వెయ్యడం జరుగుతుందని భావం. కొందరు వ్యాఖ్యాతలు, ఈ కంపనాలు ప్రళయం తొలి దశలో ప్రారంభమయ్యే ప్రకంపనాలని భావం చెప్పారు. అంటే సృష్టియావత్తు నాశనమయిపోయి ఈ విశ్వవ్యవస్థ ఛిన్నాభిన్నమయిపోయే సందర్భం అన్నమాట. కాని అనేక మంది వ్యాఖ్యాతల దృష్టిలో ఈ భూప్రకంపనాలు, ప్రళయం రెండవ దశ ప్రారంభానికి సూచనలు. అంటే మునుపటి వారు తరువాతి వారు అందరూ మళ్ళీ బ్రతికి లేచే సమయం అన్నమాట. ఈ రెండవ వ్యాఖ్యానమే చాలా మటుకు సరయినది, ఎందుకంటే తదుపరి విషయాలన్నీ దాన్నే ధ్రువపరుస్తున్నాయి.

2. ఈ విషయాన్నే ఇన్షికాక్ సూరా, 4వ ఆయత్‌లో وَاَلْقَتْ مَا فِيْهَا وَتَخَلَّتْ. **"అందులో ఉన్నదంతా వెలికితీసి పారేసి అది ఖాళీ అయిపోతుంది"** అని పేర్కొనడం జరిగింది. దీనికి అనేక భావాలు చెప్పుకోవచ్చు. ఒకటి, మరణించిన మానవులు భూమి లోవల ఎక్కడ, ఏ రూపంలో, ఏ స్థితిలో పడి ఉన్నా వారినందరినీ అది వెలికి తీసి వేస్తుంది అన్నది. తరువాతి వాక్యం వల్ల, ఆ సమయాన, ఛిన్నాభిన్నమయి పడిఉన్న వారి శరీర భాగాలన్నీ ఏకత్రమయి, మళ్ళీ తొలి జీవితంలోని రూపురేఖలతో బ్రతికి మునుపటి స్థితిలోనే లేచి వస్తాయి అని తెలుస్తోంది. లేకపోతే 'భూమికి ఇదంతా ఏమయి పోతోందీ?' అని ఎలా అనగలుగుతారు? రెండవది, భూమి, కేవలం చనిపోయిన వారిని మాత్రమే బయటపడ వేయదు, వారు చేసిన చేష్టలు, పలికిన మాటలు, సాధించిన కార్యకలాపాల సాక్ష్యాల సమూహాన్ని, దాని పొరల్లో దాగి ఉన్న దాన్నంతటిని కూడా అది తీసివేస్తుంది. దీన్ని ఆ తరువాతి వాక్యం, **'భూమి తనకు సంభవించిన**

يَوْمَئِذٍ تُحَدِّثُ اَخْبَارَهَا ۝ بِاَنَّ رَبَّكَ اَوْحٰى لَهَا ۝ يَوْمَئِذٍ يَّصْدُرُ النَّاسُ اَشْتَاتًا ۙ لِّيُرَوْا
اَعْمَالَهُمْ ۝ فَمَنْ يَّعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَّرَهٗ ۝ وَمَنْ يَّعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ شَرًّا يَّرَهٗ ۝ ع ٨ ٢٤

– అదిగో ఆ రోజున అది తన (కు సంభవించిన) విషయాలన్నీ వివరిస్తుంది.[4] ఎందుకంటే నీ ప్రభువు (అలా చేయమని) దానికి ఆదేశించి ఉంటాడు. ఆ రోజున జనులు భిన్న స్థితిలో తిరిగి వస్తారు[5] – వారు చేసిన చేష్టలు వారికి చూపెట్టడానికి.[6] అప్పుడు రవ్వంత బరువు (గల) మంచి పని చేసినవాడు దాన్ని చూసుకుంటాడు. అలాగే రవ్వంత బరువు (గల) చెడు చేసినవాడు దాన్నీ చూసుకుంటాడు.[7] ع ١

విషయాలన్నీ వివరిస్తుంది' అనేది బలపరుస్తోంది. మూడవ భావం, కొందరు వ్యాఖ్యాతలు ఇలా కూడా వివరించారు: వెండి, బంగారు, మణిమాణిక్యాలు, భూగర్భాన ఉన్న అనేక సంపదల్ని కుప్పలు కుప్పలుగా అది బయట పడవేస్తుంది. మనిషి ఆనాడు, తాను వీటి కోసమే పడి చచ్చేవాడు అనీ, వీటి కోసమే తాను హత్యలు చేశాడనీ, హక్కులు కాజేశాడనీ, దొంగతనాలు చేశాడనీ, కన్నాలు వేశాడనీ, నీటిలోనూ నేలపైనా దోపిడీలు జరిపాడనీ, యుద్ధాలు నెరిపాడనీ, జాతులకు జాతులనే రూపుమాపాడనీ తెలుసు కుంటాడు. అవన్నీ నేడు తన ముందు పడి ఉన్నాయి. కాని ఆ సిరులన్నీ నేడు తనకు ఏ విధంగానూ ఉపకరించవు, పైగా శిక్షకు, యాతనకు కారణాలయ్యాయి అని అనుకుంటాడు.

3. మానవుడంటే ప్రతి మానవుడూ కావచ్చు, ఎందువల్లనంటే తిరిగి బ్రతికి స్పృహలోకి రాగానే ప్రతి వ్యక్తికీ కలిగే తొలి అనుభూతి, ఇదంతా ఏమిటీ, ఏం జరుగుతోంది? అన్నదే. ఆ తరువాత గాని అతనికి ఇది **'హాష్ర్'** లేదా **'పునరుత్థాన దినం'** అని బోధపడదు. అలాగే, మానవుడన్న దానికి అర్థం వరలోక జీవితాన్ని తిరస్కరించే మానవుడనీ కావచ్చు. ఎందువల్లనంటే అతను అసంభవమని భావించి నదంతా నేడు అతని కళ్ళ ఎదుటే సంభవిస్తోంది! దానిక తను చకితుడవుతాడు; కలవరపడతాడు. విశ్వాసులకు ఈ విభ్రాంతీ, కలవరపాటు దరి చేరవు. ఎందుకంటే ఇలా జరగడం వారు విశ్వసించిన దానికి, ఆశించిన దానికి అనుగుణంగానే ఉంది. ఈ రెండవ అర్థాన్ని యాసీన్ సూరాలోని 52వ ఆయత్ కొంత వరకు ధ్రువీకరిస్తోంది. దాని ప్రకారం పరలోకాన్ని తిరస్కరించిన వారు అప్పుడు, يٰوَيْلَنَا مَنْۢ بَعَثَنَا مِنْ مَّرْقَدِنَا ۜ **'మమ్మల్ని మా పడక గదుల నుండి ఎవరు లేపారు?'** అని అడుగుతారు. దానికి هٰذَا مَا وَعَدَ الرَّحْمٰنُ وَصَدَقَ الْمُرْسَلُوْنَ **'ఇది కరుణా స్వరూపుడయిన దైవం చేసిన వాగ్దానం, దైవం పంపిన సందేశహరులు పలికింది సత్యమే'** అని బదులివ్వడం జరుగుతుంది. ఈ జవాబు వారికి విశ్వాసులే ఇస్తారన్న విషయం ఈ ఆయత్ ద్వారా విశదమవటం లేదు. ఆయత్‌లో అలాంటి సూచన కూడా లేదు. కాని వారికి ఈ జవాబు విశ్వాసులు ఇచ్చే అవకాశమే అధికం.

4. హజ్రత్ అబూ హురైరా (ర) ఉల్లేఖనం ప్రకారం, దైవసందేశహరులు (స) ఈ ఆయత్ చదివి 'దాని విషయాలేమిటో తెలుసా?' అని అడిగారు. అక్కడున్న వారు, 'దైవానికీ దైవప్రవక్తకే బాగా తెలును' అని బదులిచ్చారు. అప్పుడాయన ఇలా తెలిపారు: "ఆ విషయం ఏమిటంటే, ఈ భూమి తన వీపు మీద ప్రతి స్త్రీ, ప్రతి పురుషుడూ చేసిన ఒక్కొక్క క్రియకు సాక్ష్యం పలుకుతుంది. అది, 'ఇతను ఫలానా రోజున ఫలానా పని చేశాడు' అంటుంది. భూమి వివరించే విషయాలు ఇవే" (ముస్నద్ అహ్మద్, తిర్మిజి, నసాయి, ఇబ్ను జరీర్, అబ్దు బిన్ హుమైద్, ఇబ్నుల్ మున్జిర్, హాకిమ్, ఇబ్ను మర్దూయ, బైహకి – ఫిష్ష్'అబ్). హజ్రత్ రబీయతుల్ ఖర్షీ ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త మహనీయులు (స) ఇలా అన్నారు: "భూమి పట్ల కాస్త జాగ్రత్తగా మెలగాలి, అది మీ మూలం, మీ

వునాది. దీని మీద ఏ వ్యక్తి చేసే పనినయినా– మంచి దయినా చెడ్డదయినా – అది ఆ విషయాన్ని తెలుపకుండా వదలదు" (మూ'జముత్తబ్రాని). దైవ సందేశహరులు ఇలా సెలవిచ్చారని హజ్రత్ అనస్ (ర) తెలిపారు, 'ప్రళయ దినాన భూమి తన వీపు మీద చేసిన ప్రతి పనినీ మోసుకు వస్తుంది.' అప్పుడాయన ఈ ఆయత్‌లనే పఠించారు (ఇబ్ను మర్దూయ, బైహకి). హజ్రత్ అలీ (ర) జీవిత విషరాలలో ఒకచోట ఇలా ఉంది: ఆయన ప్రభుత్వ ధనాగారం (బైతుల్‌మాల్)లోని ధనమంతా హక్కుదారులకు పంచి ఇచ్చివేసి అది ఖాళీ అయిన తరువాత అక్కడ (ధనాగారంలో) రెండు రకా'తుల నమాజ్ చేసి ఇలా పలికేవారు, "నీవే సాక్ష్యం, నేను నిన్ను ధర్మంగానే నింపాను, ధర్మంగానే ఖాళీ చేశాను, దీనికి నీవు రేపు సాక్ష్యం పలకాలి."

భూమి, ప్రళయదినాన భూతలం మీద జరిగిన సమాచారాన్నంత టినీ, సంఘటనలన్నింటినీ వివరిస్తుందన్నమాట ప్రాచీన కాలపు మనిషికి విడ్డూరంగా కనిపించవచ్చు, భూమి ఎలా మాట్లాడగలదు అని అతను విస్తుపోవడం సహజమే. కాని నేడు భౌతికశాస్త్రంలో జరుగుతున్న ఆవిష్కరణలు, సినిమా, లౌడ్‌స్పీకర్లు, రేడియో టేప్‌రికార్డర్, టెలివిజన్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ఈ కాలంలో భూమి తనపైన జరిగిన సంఘటనల సమాచారాన్ని ఎలా తెలువగలదో అర్థం చేసుకోవడం ఎంతమాత్రం కష్టం కాదు. మనిషి తన నోటితో పలికేదంతా, గాలిలో, రేడియో తరంగాలలో, ఇళ్ళ గోడలపైన, నేలపైన ఇండ్ల కప్పులపైన అణువణు వునా భద్రమయి ఉంటుంది. మనిషి పొలంలోనూ, మైదానంలోనూ, రోడ్డున పోతూనూ మాట్లాడి ఉంటే అది అక్కడి ప్రతి కణంలోనూ ముద్రితమయి ఉంటుంది. అల్లాహ్, తాను కోరినప్పుడు ఆ శబ్దాలనన్నింటినీ సరిగ్గా, ఒకప్పుడు మానవుని నోటి నుండి వెలువడినట్లే, ఆ వస్తువుల నుండి పునరుక్తం చేయించగలడు. అప్పుడు మనిషి తన చెవులతో విని అవి తన మాటలే అని గుర్తిస్తాడు. అతన్ని ఎరిగిన వారంతా, వారు వినేది ఆ వ్యక్తి మాటలేనని, అది అతని మాట తీరేనని చక్కగా గుర్తిస్తారు. మనిషి భువిలో ఏ స్థితిలో ఏ పని చేసినా అతని ప్రతి కదలిక, ఆ చుట్టుప్రక్కల గల వస్తువులన్నింటిపైన ప్రతిబింబమయి నిలిచిపోయింది. ఆ బొమ్మ వాటిపై ముద్రితమయి పోయింది. అతను చిమ్మచీకటిలో చేసిన వని నయితం, దేవుని మహోసామ్రాజ్యంలోగల వెలుగు చీకట్ల ప్రమేయం లేని కాంతి కిరణాలు ఎట్టి పరిస్థితిలోనూ ఆ దృశ్యాన్ని తిరిగి చిత్రించగలుగుతాయి. ఈ బొమ్మలన్నీ ప్రళయ దినాన కదిలే సినిమా బొమ్మల్లా మనిషి ముందు ప్రత్యక్షమవుతాయి. తాను జీవితమంతా ఏ సమయాన, ఎక్కడెక్కడ ఏమేమీ చేస్తూ ఉన్నాడో సర్వం అతనికి కనిపిస్తుంది.

వాస్తవమేమిటంటే, పరమ ప్రభువు, ప్రతి మానవుని ఆచరణల్ని ప్రత్యక్షంగా తానే ఎరిగినప్పటికీ, పరలోకంలో న్యాయస్థానాన్ని స్థాపించినప్పుడు ఆయన ఎవరిని శిక్షించినా న్యాయానికి సంబంధించిన అవసరాలన్నింటినీ సమకూర్చి మరీ శిక్షిస్తాడు. ఆయన న్యాయస్థానంలో ప్రతి అపరాధి మీద పెట్టే కేసును, ఎదురులేని సాక్ష్యాధారాలతో నిరూపించడం జరుగుతుంది. మొట్టమొదటి సాక్ష్యం అతని ఆచరణ పత్రం. అతనితోపాటు సదా ఉండే **"కిరామన్ కాతిబీన్"** అనే దైవదూతలు అతను పలికే ఒక్కొక్క మాటను, చేసే ఒక్కొక్క పనినీ అందులో పొందుపరచి ఉంటారు (కాఫ్ : 17, 18; అల్ ఇన్‌ఫితార్ :10–12). ఈ ఆచరణా పత్రాన్ని అతని చేతికి ఇచ్చి, **'చదువు నీవు నీ బ్రతుకులో చేసిన నిర్వాకం. నీ లెక్క చూసుకోవడానికి నీవే చాలు'** (బనీ ఇస్రాయీల్ :14) అనబడుతుంది. మనిషి దాన్ని చదివి, ఏ చిన్న విషయాన్నీ మరే పెద్ద విషయాన్నీ అందులో యధాతథంగా వ్రాయకుండా వదల లేదని గమనించి విస్తుపోతాడు (అల్ కహ్ఫ్ : 49). ఆ తరువాతి సాక్ష్యం మానవుని శరీరం. మనిషి ప్రపంచంలో చేసినదంతా దీని చేతనే చేయించాడు. దైవ న్యాయస్థానంలో అతని నోరు అతను పలికిన ప్రతి మాటకూ సాక్ష్యం ఇస్తుంది. అతని కాళ్ళూ చేతులూ, వాటి చేత అతను ఏ ఏ పనులు చేయించే వాడో సాక్ష్యమిస్తాయి (అన్ నూర్ : 24). అతను చూసిన వాటికీ, విన్న వాటికీ అతని కళ్ళూ, చెవులూ సాక్ష్య మిస్తాయి. అతని దేహంపైని తోలు కూడా

అతని చేష్టలకు సాక్ష్యంగా నిలుస్తుంది. అతడు హైరానా పడిపోయి తన అవయవాలను, మీరూ నాకు వ్యతిరేకంగా సాక్ష్యమిస్తున్నారా అని ప్రశ్నిస్తాడు. అప్పుడు అవయవాలు, **'నేడు ప్రతి వస్తువూ మాట్లాడగలుగుతున్న దైవాదేశం మేరకు మేమూ మాట్లాడగలుగుతున్నాము'** అని బదులిస్తాయి (హా మీమ్ అస్‌సజ్దా : 20–22). ఇవేకాక భూమి, దాని వాతావరణంలో నుంచి సాక్ష్యాలు ముందుకు వస్తాయి. వాటిలో మనిషి తన చెవులారా తన ధ్వనిని వింటాడు. తన కళ్ళారా తన చేష్టల, అచ్చుగుద్దినట్లున్న చిత్రాలను చూసుకుంటాడు. ఇంకా ముందుకు వెళ్ళి, మనిషి మనస్సులో దాగిన భావాలు, అభిప్రాయాలు, సంకల్పాలు, ఆశయాలు, అతని చేష్టల వెనక దాగి ఉన్న ఉద్దేశాలు కూడా వెలికి వస్తాయి. ఈ విషయం, ముందు వచ్చే ఆదియాత్ సూరాలో వస్తోంది. ఇన్ని ఖచ్చితమయిన, విశదమయిన, తిరుగులేని నిరూపణలు ముందుకు వచ్చిన తరువాత మనిషి నిశ్చేష్టుడయి పోతాడు. తన తప్పులకు సాకులు చెప్పే అవకాశమే మిగలదు (అల్ ముర్సలాత్ : 35, 36).

5. దీనికి రెండు అర్థాలు సంభవం. ఒకటి, అక్కడ ప్రతి వ్యక్తీ వ్యక్తిగతంగానే ఉంటాడు. కుటుంబం, ముఠాలు, పార్టీలు, జాతులు అన్నీ ఛిన్నాభిన్నమయి పోతాయి. ఈ విషయాన్ని దివ్యఖుర్‌ఆన్‌లో ఇతర సందర్భాలలో కూడా ప్రస్తావించడం జరిగింది. ఉదాహరణకు అన్ ఆమ్ సూరాలో, పరమోన్నత ప్రభువు ఆ దినం జనాన్ని సంబోధించి ఇలా అంటాడు, **"మేము మిమ్మల్ని మొదటిసారిగా పుట్టించినప్పటిలా ఇప్పుడు మీరు ఏకాకి అయి మా ముందు హాజరయ్యారు"** (ఆయత్ : 94). మర్యమ్ సూరాలో, **"ఇతను ఒంటరిగా మా వద్దకు వస్తాడు"** (ఆయత్ : 80); ఇంకా **"వీరిలో ప్రతి ఒక్కడూ ప్రళయ దినాన అల్లాహ్ సమక్షంలో ఒంటరిగా హాజరవుతాడు"** (ఆయత్ : 95).

రెండవ అర్థం, వేనవేల సంవత్సరాల తరబడి అనేక చోట్ల మరణించిన జనులంతా భూమి నాలుగు చెరుగుల నుండి గుంపులు గుంపులుగా లేచి వస్తూ ఉంటారు అని కూడా కావచ్చు. ఈ భావాన్ని **'అన్ నబా'** సూరాలో ఇలా సెలవియ్యడం జరిగింది, **"ఏ రోజున శంఖం ఊదబడుతుందో ఆ రోజున మీరు సేనల మాదిరిగా కదలివస్తారు"** (ఆయత్ : 18). ఈ అర్థాలు కాక విభిన్న వ్యాఖ్యాతలు తెలిపిన ఇతర భావాలకు మూలంలోని పదం اَشْتَاتًا **'అష్తాతన్'**లో అవకాశం లేదు. ఆ భావాలు దీని అర్థ పరిధిలోకి రావు. నిజానికి ఆ భావాలు వాటి స్థానాసవాస్తవమయినవే; ఖుర్‌ఆన్‌లోను, హదీసుల్లోనూ ప్రళయం నాటి పరిస్థితులను గురించి తెలిపిన వివరాలతో వాటికి పోలికా ఉంది. అయినప్పటికీ అవి ఈ పదానికి, ఇక్కడ అతకవు.

6. దీనికీ రెండు అర్థాలు కావచ్చు. ఒకటి, వారికి వారి చర్యలు చూపెట్టడం – అంటే ప్రతి ఒక్కడికీ తాను ప్రపంచంలో చేసివచ్చిన దాని గురించి తెలుపడం అన్న మాట. రెండు, వారికి వారి ఆచరణలకు లభించే ప్రతిఫలాన్ని చూపెట్టడం. మూలంలోని పదాలకు రెండవ అర్థాన్ని చెప్పడమూ సాధ్యమే అయినప్పటికీ, అల్లాహ్ ఇక్కడ వారికి لِيُرَوْا اَجْزَاءَ اَعْمَالِهِمْ **'వారి ఆచరణల ప్రతిఫలాలు చూపెట్టడానికి'** అనకుండా لِيُرَوْا اَعْمَالَهُمْ **'వారికి వారి ఆచరణలు చూపెట్టడానికి'** అన్నాడు కాబట్టి మొదటి అర్థానికే ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది. అందునా దివ్యఖుర్‌ఆన్‌లో పలుచోట్ల విశ్వాసి అవిశ్వాసి, సజ్జనుడు దుర్జనుడు, విధేయుడు అవిధేయుడు – అందరికీ వారి వారి ఆచరణ పత్రాలు తప్పక ఇవ్వడం జరుగుతుందని విశదపరచడం కూడా జరిగింది (ఉదాహరణకు చూడండి, అల్ హాక్క : 19, 25; అల్ ఇన్షికాక్ : 7, 10). ఆచరణల్ని చూపెట్టడంలోనూ, ఆచరణ పత్రాన్ని చేతికి అందజేయడంలోనూ ఎలాంటి వ్యత్యాసం లేదన్నది సుస్పష్టం. పైగా భూమి తన మీద సంభవించిన పరిస్థితులన్నీ ముందుంచినప్పుడు సత్యాసత్యాల మధ్య అనాది నుండి ప్రళయం వరకు జరుగుతూ వచ్చిన సంఘర్షణ వివరాలన్నీ కళ్ళకు కట్టినట్టుగా అందరి ముందుకూ వచ్చేస్తాయి. వాటిలో సత్యం పక్షాన నిలిచిన వారంతా చేసిన కృషి ఏమిటో, అసత్యాన్ని బలపరచినవారు, వారికి వ్యతిరేకంగా జరిపిన

దురాగతాలేమిటో–అన్నీ అందరూ చూస్తారు. అంతేకాదు, సన్మార్గాన్ని చూపెట్టినవారు, అపమార్గాన్ని ప్రచారం చేసినవారు, చేసిన ప్రసంగాలన్నీ, సంభాషణలన్నీ జనులు తమ చెవులారా వినడం కూడా అసంభవమేమీ కాదు. అలాగే ఇరువైపుల వారు చేసిన రచనల, సృజించిన సాహిత్యాల భండారమంతా యథాతథంగా అందరి ముందుకు తీసుకురావడం, సత్య ప్రేమికులపైన మిథ్యాకాముకులు జరిపిన దౌర్జన్యాలు, ఇరుపక్షాల మధ్య సంభవించిన సమస్త పోరాటాల దృశ్యాలూ పునరుత్థాన మైదానంలో అందరూ తమ కళ్ళతో చూడటం కూడా సంభవమే.

7. ఈ వచనానికి అతి సాధారణ భావం, మనిషి చేసిన అణుమాత్రం సత్కార్యమయినా, దుష్కార్యమయినా అతని ఆచరణ పత్రంలో సమోదు కాకుండా ఉండదు, అతను దాన్ని ఎట్టి పరిస్థితిలోనూ చూసుకుంటాడు అన్నది. ఈ భావం సరయినది కూడా. కాని చూడటం అంటే అర్థం, అనుభవించడం కాదు. ఈ పదాలకు భావం, బహుమానాన్నో, శిక్షనో చూడటం అనీ, దాని ఉద్దేశ్యం, వర లోకంలో అల్పాతి అల్పమయిన సత్కార్యానికి బహుమానం, అల్పాతి అల్పమయిన దుష్కార్యానికి శిక్ష ప్రతి వ్యక్తికీ లభిస్తుందనీ, సత్కార్యానికి సద్ఫలితాన్ని దుష్కార్యానికి దుష్ఫలితాన్ని అనుభవించకుండా ఏ మనిషీ ఉండడనీ భావిస్తే అది పూర్తిగా తప్పు. ఎందుకంటే దీని ప్రకారం, ప్రతి ఒక్క చెడ్డ పనికి శిక్ష, ప్రతి ఒక్క మంచి పనికి బహుమానం వేర్వేరుగా ఇవ్వవలసి ఉంటుంది. రెండవది, ఎంతటి మహాసత్పురుషుడయినా, ఏ చిన్న తప్పు చేసినా శిక్షను తప్పించుకోలేడు. అలాగే ఎంతటి దైవధిక్కారి, దుర్మార్గుడు, దుర్జనుడయినా ఏ చిన్న మంచి పని చేసినా బహుమానం పొందకుండా ఉండడు. ఈ రెండు అర్థాలూ ఖుర్‌ఆన్, హదీసుల వివరణలకు విరుద్ధమయినవి, బుద్ధి కూడా ఈ విషయం న్యాయమయినదిగా అంగీకరించదు. ఇంగిత జ్ఞానమున్న వారెవరికీ ఇది మింగుడుపడే విషయం కాదు. ఎంతో సమ్మకంగలవాడు, సేవావరాయణుడు అయిన మీ నౌకరు చేసిన ఏ చిన్న తప్పునూ మీరు క్షమించకపోవడం, అతని ఒక్కొక్క సేవకు మంచి బహుమానాన్ని అందజెయ్యడంతోపాటు అతని ఒక్కొక్క పొరపాటును లెక్కగట్టి శిక్షించడం ఏమయినా బుద్ధికందే విషయమేనా? అలాగే మీరు పోషించి పెద్ద చేసిన వ్యక్తి మీరు చేసిన మేళ్ళన్నీ అనుభవించి, మీ పట్ల ద్రోహం తలపెట్టినా, మిమ్మల్ని ధిక్కరించినా, మీ ఉపకారాలకు బదులుగా కృతఘ్నత కనబరచినా అతని ఈ వైఖరినంతటినీ గమనించకుండా, అతను చేసిన ఒక్కొక్క విద్రోహానికి మీరు వేర్వేరుగా శిక్షిస్తూ, చేసిన ఒక్కొక్క సేవకు– ఎవ్వుడయినా నీళ్ళు అందించడం, గాలి విసరడం లాంటి వాటికి – వేర్వేరుగా బహుమానాలను ఇవ్వడం కూడా సామాన్యంగా బోధపడని విషయాలే. పోతే, ద్వంద్వ స్వభావి, విశ్వాసి, అవిశ్వాసి, సద్వర్తనుడయిన విశ్వాసి, అపరాధి అయిన విశ్వాసి, దుర్మార్గుడు, అవిధేయుడూ అయిన విశ్వాసి, తిరస్కారి, దురాత్ముడు, అన్యాయవర్తనుడయిన తిరస్కారి, తదితర విభిన్న వర్గాలకు చెందిన మనుషులకు ఇచ్చే బహుమానం, శిక్షల వివులమయిన చట్టాన్ని ఖుర్‌ఆన్, హదీసులు సవివరంగా ప్రస్తావిస్తాయి. ఈ సద్ఫలిత దుష్ఫలితాలు లభించడమన్నది ప్రపంచం నుండి పరలోకం వరకు మానవ జీవితం యావత్తున ఆవరించి ఉంటుంది.

ఈ సందర్భంలో దివ్యఖుర్‌ఆన్ సూత్రప్రాయంగా కొన్ని విషయాలు ఇలా విశదీకరిస్తుంది:

ఒకటి, తిరస్కారి, బహుదైవారాధకుడు, ద్వంద్వనీతిపరుడు చేసిన ఆచరణలు (సత్కార్యాలనబడే ఆచరణలు) వ్యర్థమయినవి. వారు పరలోకంలో వాటి సద్ఫలితాన్ని పొందలేరు. వారికేదయినా ప్రతిఫలం లభించవలసి ఉన్నా అది ప్రపంచంలోనే ప్రాప్తమవుతుంది. ఉదాహరణకు చూడండి– అల్ ఆరాఫ్ : 147; అత్ తౌబా :17, 67–69; హూద్ :15, 16; ఇబ్రాహీమ్ : 18; అల్ కహ్ఫ్ :

104, 105; అన్ నూర్ : 39; అల్ ఫుర్‌కాన్ : 23; అల్ అహ్‌జాబ్ :19; అజ్ జుమర్: 65; అల్ అహ్‌కాఫ్: 20.

రెండు, దుష్కార్యానికి శిక్ష అందులోని చెడుకు సమానంగా ఇవ్వబడుతుంది. కాని సత్కార్యాలకు సద్ఫలితం అందులోని మంచికన్నా అధికంగా ఇవ్వడం జరుగుతుంది. కొన్ని విశదీకరణల ప్రకారం ప్రతి సత్కార్యానికి ఫలితం దానికి 10 రెట్లు లభిస్తుంది. సత్కార్యానికి ఫలితం దైవం తాను తలచినంతగా పెంచి ఇస్తాడని కొన్నిచోట్ల ఉంది. చూడండి – అల్ బకర: 261; అల్ అన్ ఆమ్ : 160; యూనుస్ : 26, 27; అన్ నూర్ : 38; అల్ కసస్ : 84; సబా: 37; అల్ మూ'మిన్:40.

మూడు, విశ్వాసులు పెద్ద పెద్ద అపరాధాలకు దూరంగా ఉన్నట్లయితే వారి చిన్న చిన్న అపరాధాలను మన్నించి వెయ్యడం జరుగుతుంది. అన్ నిసా : 31; అష్ షూరా: 37; అన్ నజ్మ్ : 32.

నాలుగు, సద్వర్తనులయిన విశ్వాసుల లెక్కల పరిశీలన తేలికగా ఉంటుంది. దైవం వారి చెడులను చూసీచూడనట్లు వదలివేస్తాడు. వారి అత్యుత్తమ ఆచరణల ప్రకారం వారికి ప్రతిఫలాన్ని ఇవ్వడం జరుగుతుంది. అల్ అన్‌కబూత్ : 7; అజ్ జుమర్ : 35; అల్ అహ్‌కాఫ్ : 16; అల్ ఇన్‌షికాక్ : 8.

హదీసులు కూడా ఈ వ్యవహారాన్ని పూర్తిగా ప్రస్ఫుటం చేస్తాయి. ఇంతకు పూర్వం ఇన్‌షికాక్ సూరా వ్యాఖ్యానంలో మేము ప్రళయదినాన తేలికయిన, కఠినమయిన లెక్కల పరిశీలనల్ని వివరిస్తూ ప్రవక్త మహనీయులు (స) నుడివిన హదీసును ఉటంకించాము (ఖుర్‌ఆన్ అవగాహనం సం.10, అల్ ఇన్షికాక్ : పాదసూచి–6). హజ్రత్ అనస్ ఉల్లేఖనం ప్రకారం ఒకసారి హజ్రత్ అబూ బక్ర్ సిద్దీక్ (ర) దైవసందేశహరుల (స)తో పాటు భోజనం చేస్తున్నారు. అంతలో ఈ ఆయత్ అవతరించింది. హజ్రత్ అబూ బక్ర్ భోజనం చెయ్యడం ఆపేసి 'దైవప్రవక్తా, నా వల్ల జరిగిన రవ్వంత తప్పుకు ఫలితాన్నీ నేను చవిచూడవలసి వస్తుందా' అని అడిగారు. అప్పుడు ప్రవక్త మహనీయులు (స) ఇలా సెలవిచ్చారు, "అబూ బక్ర్, నీకు అయిష్టమయిన ఏ ఏ విషయాలు ప్రపంచంలో నీకు ఎదురవుతాయో అవే నీ చేత జరిగిన చిన్న చిన్న తప్పిదాలకు ప్రతిఫలాలు. నీవు చేసే చిన్న చిన్న మంచి పనులన్నీ నీ కోసం అల్లాహ్ పరలోకంలో భద్రపరచి పెడుతున్నాడు" (ఇబ్ను జరీర్, ఇబ్ను అబీ హాతిమ్, తబ్రాని – ఫిల్ ఔసత్, బైహకి–ఫిష్షుఅబ్, ఇబ్నుల్ మున్జిర్, హాకిమ్, ఇబ్ను మర్దూయ, అబ్ద్ బిన్ హుమైద్). హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి (ర)తోనూ ప్రవక్త మహనీయులు(స) ఈ ఆయత్ విషయంలో ఇలా సెలవిచ్చారు, "మీలో సత్కార్యాలు చేసిన వారి సద్ఫలితం పరలోకంలో భద్రంగా ఉంది. చెడుకు పాల్పడేవారికి శిక్ష ప్రపంచంలోనే కష్టాల రూపంలో, వ్యాధుల రూపంలో ప్రాప్తమవుతుంది" (ఇబ్ను మర్దూయ). కతాదా, హజ్రత్ అనస్(ర) ద్వారా విన్నట్లు, దైవసందేశహరులు (స) చెప్పిన ఈ సూక్తిని ఉటంకించారు, "అల్లాహ్ విశ్వాసులకు అన్యాయం చెయ్యడు. వారి సత్కార్యాల ఫలితంగా ప్రపంచంలో వారికి ప్రపంచ సామగ్రినిస్తాడు, పరలోకంలో పుణ్య ఫలాన్నీ ప్రసాదిస్తాడు. అవిశ్వాసులకు, ప్రపంచంలోనే వారు చేసిన మంచి పనుల ఫలితాన్ని అందజేసి దాన్ని తీర్చివేస్తాడు, ప్రళయం సంభవించినప్పుడు వారి లెక్కల్లో ఒక్క సత్కార్యమూ మిగలదు" (ఇబ్ను జరీర్). మస్రూక్, హజ్రత్ ఆయిషా ద్వారా ఉల్లేఖించారు. ఆవిడ (ఆయిషా) దైవసందేశహరులను ఇలా ప్రశ్నించారు, "అబ్దుల్లా బిన్ జుద్‌ఆన్, అజ్ఞాన కాలంలో బంధువులకు సహాయం చేసే వాడు. అగత్యపరులకు అన్నంపెట్టేవాడు, అతిధి సత్కారం చేసేవాడు, బందీలను విడిపించేవాడు, పరలోకంలో ఇదంతా అతనికి ఉపయోగపడదా?" దానికి ప్రవక్త మహనీయులు ఇలా సమాధానం ఇచ్చారు, "అవకాశం లేదు, అతను చచ్చే వరకున్నూ 'నా ప్రభూ, ప్రతిఫల దినాన నా తప్పిదాలను మన్నించు' అని ఏనాడూ వేడుకోలేదు" (ఇబ్ను జరీర్). అజ్ఞాన కాలంలో సత్కార్యాలు చేసే వారు, అవిశ్వాసులుగానే, బహుదైవారాధకులుగానే చని పోయిన అనేక మందిని గురించి ఇలాంటి సమాధానాలనే ప్రవక్త మహనీయులు (స) పలికారు. కాని ఆ

మహనీయుని మరికొన్ని సూక్తుల ద్వారా తెలిసేదేమిటంటే, అవిశ్వాసి చేసిన సత్కార్యం అతన్ని నరకం నుండి కాపాడక పోయినా, ఒక దౌర్జన్యపరుడు, అవిధేయుడు, దురాత్ముడయిన అవిశ్వాసికి ఇచ్చే కఠిన శిక్ష అతనికి ఇవ్వడం జరగదు. ఉదాహరణకు హదీసులో హాతిమ్ తాయికి, అతని దాతృగుణం కారణంగా తేలికయిన శిక్ష పడుతుందని ఉంది (రూహుల్ ముఆని).

ఏది ఏమయినప్పటికీ ఈ ఆయత్ మానవుణ్ణి ఒక ముఖ్యమయిన సత్యాన్ని గురించి హెచ్చరిస్తోంది. ప్రతి చిన్న సత్కార్యమయినా దానికి విలువా, బరువు ఉంటాయి, అలాగే చెడ్డ పని ఎంత చిన్నదయినా లెక్కలోకి పస్తుంది. ఇవి ఇట్టే ఉపేక్షించవలసినవి కావు. అందువల్ల ఏ చిన్న సత్కార్యాన్నయినా మానుకోరాదు. ఇలాంటి అనేక చిన్న చిన్న సత్కార్యాలు ఏకమయి అల్లాహ్ దృష్టిలో ఒక పెద్ద సత్కార్యంగా పరిగణింపబడవచ్చు. అలాగే ఏ చిన్న చెడునయినా తేలికగా తీసుకోరాదు. అలాంటి ఎన్నో చిన్న చిన్న చెడులు కలిసి ఒక పెద్ద పాపాల మూటగా మారవచ్చు. ఈ మాటనే అనేక హదీసుల్లో దైవ సందేశహరులు (స) సెలవిచ్చారు.

బుఖారి, ముస్లిమ్‌లలో హజ్రత్ అదీ బిన్ హాతిమ్ ఉల్లేఖించిన ఈ హదీసు ఉంది: ప్రవక్త మహనీయులు (స) ఇలా సెలవిచ్చారు, "నరకాగ్ని నుండి కాపాడుకోండి, ఒక ఖర్జూరపు ముక్క ఇవ్వడం ద్వారానయినా లేదా ఒక మంచి మాట పలకడం ద్వారానయినా సరే."

హజ్రత్ అదీ బిన్ హాతిమ్ ఉటంకించిన మరో ధ్రువీకృత ఉల్లేఖనంలోనే ప్రవక్త మహనీయులు (స) పలికిన ఈ మాటలూ ఉన్నాయి, "ఎలాంటి సత్కార్యాన్నయినా అల్పమయినదిగా భావించకండి, నీళ్ళ కోసం వచ్చినవాని పాత్రలో ఒక బొక్కెన నీళ్లు వెయ్యడమయినా సరే, లేదా నీవు నీ సోదరునితో నగుమోముతో కలవడమయినా సరే."

బుఖారిలో హజ్రత్ అబూ హురైరా (ర) ఉల్లేఖించిన దాని ప్రకారం దైవసందేశహరులు (స) మహిళల్ని ఉద్దేశించి ఇలా అన్నారు: "ముస్లిమ్ మహిళల్లారా, ఇరుగు పొరుగు వారు తమలో తాము కానుకగా పంపించుకోడానికి ఏ వస్తువునూ అల్పమయినదిగా భావించరాదు – అది మేక కాలి డెక్క అయినా సరే."

ముస్నద్ అహ్మద్, నసాయి, ఇబ్ను మాజాలలో, హజ్రత్ ఆయిషా (ర) ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త మహనీయులు(స) తరచూ ఇలా సెలవిచ్చేవారు, "ఆయిషా, చిన్నవిగా భావించే అపరాధాల నుంచి కూడా రక్షించుకుంటూ ఉండాలి. అల్లాహ్ సమక్షంలో వాటిని గురించి కూడా ప్రశ్నించటం జరుగుతుంది."

ముస్నద్ అహ్మద్‌లో హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్‌ఊద్(ర) ఉల్లేఖనం ప్రకారం, దైవ సందేశహరులు (స) ఇలా సెలవిచ్చారు, "జాగ్రత్త! చిన్న చిన్న అపరాధాల నుండి తప్పించుకుంటూ ఉండాలి. ఎందుకంటే అవన్నీ మనిషి పైన ప్రోగయి చివరికి అతన్ని సర్వనాశనం చేసివేస్తాయి" (కబీరా గునాహ్ లేదా మహా పాపాలు, సగీరా గునాహ్ లేదా చిన్న పాపాలు – వీటి మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకునేందుకు ఖుర్‌ఆన్ అవగాహనం, సం. 2, అన్ నిసా : పాదసూచి 53; సం. 8 అన్ నజ్మ్ : పాదసూచి 32 చూడండి).

ప్రవేశిక

100. అల్ ఆదియాత్

పేరు : సూరా మొదటి పదం الْعٰدِيٰتِ 'అల్ ఆదియాత్'నే దీని పేరుగా నిర్ధారించడం జరిగింది.

అవతరణ కాలం: ఇది అవతరించింది మక్కాలోనా లేదా మదీనాలోనా అనే విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్ఊద్, జాబిర్, హసన్ బస్రీ, ఇక్రిమ, అతా ప్రకారం ఇది మక్కాలో అవతరించింది. హజ్రత్ అనస్ బిన్ మాలిక్, కతాదా ఇది మదీనాలో అవతరించింది అంటారు. హజ్రత్ ఇబ్ను అబ్బాస్ రెండు విధాలుగానూ చెప్పినట్లు ఉల్లేఖనాలున్నాయి. ఒక ఉల్లేఖనం ప్రకారం ఈ సూరా మక్కాలో అవతరించింది. రెండవ దాని ప్రకారం మదీనాలో. కాని సూరాలోని మూల విషయం, శైలి ఇది మక్కీ సూరా అని స్పష్టం చేస్తున్నాయి. ఈ సూరా మక్కాలోనూ ప్రారంభకాలంలోనే అవతరించి ఉంటుంది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం: ఈ సూరా ఉద్దేశ్యం మనిషి పరలోకాన్ని తిరస్కరిస్తే లేదా దాని పట్ల ఉపేక్షాభావం వహిస్తే ఎలాంటి నైతిక పతనానికి గురవుతాడో తెలుపడం. అంతేకాదు, పరలోకంలో మనుషుల బాహ్య చేష్టలనే కాక వారి హృదయాల్లో దాగి ఉన్న రహస్యాలను సయితం పరిశీలించడం జరుగుతుందని జమల్ని హెచ్చరించడం కూడా ఈ సూరా లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ ఉద్దేశ్యం కొరకు, అరేబియాలో సర్వత్రా వ్యాపించి ఉన్న అశాంతిని నిదర్శనంగా పేర్కొనడం జరిగింది. ఈ అశాంతి కారణంగా దేశమంతా హడలెత్తింది. నలువైపులా రక్తపాతం, దోపిడీ దొర్జన్యాలు రాజ్యమేలుతున్నాయి. తెగలు ఒకదానిపై మరొకటి దాడులు జరుపుకుంటున్నాయి. ఎవ్వరూ రాత్రిపూట సుఖంగా, ప్రశాంతంగా గడపలేకపోతున్నారు. ఏ తొలి ఝాము వేళలో శత్రువు తమ బస్తీపై దాడి చేస్తాడో అన్న భయం ప్రతి ఒక్కరినీ చుట్టుముట్టింది. ఈ స్థితి అరేబియాలో అందరికీ తెలిసిందే. ఇందులోని చెడులను అందరూ గర్హిస్తున్నారు. దోపిడికి గురయినవాడు బాధ పడుతూ దోపిడి చేసేవాడు సంతోషపడుతూ ఉన్నప్పటికీ, దోపిడి చేసేవాడి దశ మారినప్పుడు, తామంతా ఎలాంటి దురవస్థకు లోనయి ఉన్నారో అతనూ గుర్తించేవాడు. ఈ పరిస్థితిని సూచించి ఇలా తెలుపడం జరిగింది: మరణం తరువాత మరో జీవితాన్ని గురించి, అందులో దైవం సమక్షంలో జవాబు చెప్పుకోవలసి ఉందన్న విషయాన్ని గురించి తెలుసుకోకుండా మనిషి తన ప్రభువు పట్ల కృతఘ్నుడయ్యాడు. దైవం తనకు ప్రసాదించిన శక్తి సామర్థ్యాలను దొర్జన్యాలకు, దురాగతాలకు, అనాచారానికి అనియోగిస్తున్నాడు. సిరిసంపదల వ్యామోహంలో పడి గుడ్డివాడయిపోయ్యాడు. ధనం సంపాదించడానికి ఏ విధానానికయినా ఒడిగడుతున్నాడు. ఎంతటి అశుద్ధమయిన, హేయమయిన పద్ధతిని అనుసరించడానికయినా జంకడం లేదు. అతని ఈ స్థితి చూస్తేనే అతను తన ప్రభువు ప్రసాదించిన శక్తుల్ని తప్పుగా అనియోగించి అయన పట్ల కృతఘ్నుడయి బ్రతుకుతున్నాడని అర్థమవుతోంది. ఒక రోజున గోరీల నుండి బ్రతికి నిలుచోవలసి ఉంటుందని, అదాడు, మనిషి ఏ ఉద్దేశాలతో, ఏ లక్ష్యాల ప్రేరణతో ఏ ఏ పనులు చేశాడో అవన్నీ మనస్సుల నుండి బయటపడతాయని, ఎవడు ఏమేమి చేసి వచ్చాడో, ఎవడి పట్ల ఎలా వ్యవహరించాడో అప్పుడు మానవుల స్వామి సమక్షంలో తేటతెల్లమయి పోతుందని ఆ సందర్భాన్ని గురించి మనిషికి తెలిసి ఉన్నట్లయితే నేడు ఈ వైఖరి నవలంబించేవాడు కాదు గదా!

ايَاتُهَا ١١ (١٠٠) سُوْرَةُ الْعٰدِيٰتِ مَكِّيَّةٌ (١٤) رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالْعٰدِيٰتِ ضَبْحًا ۝١ فَالْمُوْرِيٰتِ قَدْحًا ۝٢ فَالْمُغِيْرٰتِ صُبْحًا ۝٣ فَاَثَرْنَ بِهٖ نَقْعًا ۝٤ فَوَسَطْنَ
بِهٖ جَمْعًا ۝٥ اِنَّ الْاِنْسَانَ لِرَبِّهٖ لَكَنُوْدٌ ۝٦ وَاِنَّهٗ عَلٰى ذٰلِكَ لَشَهِيْدٌ ۝٧

11 ఆయత్‌లు | 100. అల్ ఆదియాత్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 11 ఒట్టు - వాటి (గుర్రాల) మీద! అవి బుసలు కొడుతూ దౌడు తీస్తుంటాయి;[1] అప్పుడు (తమ డెక్కలతో) నిప్పు రవ్వలు చెరుగుతుంటాయి.[2] ఇంకా తెల్లవారు ఝామున మెరుపు దాడి చేస్తుంటాయి.[3] ఫలితంగా ధూళి, దుమ్ము రేపుతుంటాయి. అలాగే ఏదో సమూహంలోకి చొరబడుతుంటాయి. యదార్థానికి మానవుడు తన ప్రభువు పట్ల మహా కృతఘ్నుడు.[4] దీనికి స్వయంగా అతనే సాక్షి.[5]

1. పరుగులు తీసేవి అనే ఆయత్‌లోని పదాలు అవి గుర్రాలు అని సూచించవు. కేవలం وَالْعٰدِيٰتِ **'పరుగు తీసే వాటి పైన ఒట్టు'** అని మాత్రమే చెప్పడం జరిగింది. అందువల్లనే వ్యాఖ్యాతలలో పరిగెత్తేవి ఏమిటన్న విషయంలో భేదాభిప్రాయాలున్నాయి. ప్రవక్త సహచరులూ, అనుచరుల ఒక వర్గం అవి గుర్రాలనే అర్థాన్ని పేర్కొన్నది. మరో వర్గం ఒంటెలని అభిప్రాయపడింది. కాని ضَبْح **"జబ్‌హ్"** అనే పదం గుర్రాలు గట్టిగా ఊపిరి పీల్చినప్పుడు వెలువడే ప్రత్యేక ధ్వనికే వాడతారు. పైగా తరువాతి ఆయత్‌లలో నిప్పు రవ్వలు చెరగడం, తెల్లవారు ఝామున ఏదయినా బస్తీపైన ఆకస్మికంగా దాడి జరపడం, అక్కడ దుమ్మురేగడం గురించి ప్రస్తావన ఉంది. ఇదంతా గుర్రాలకే సరిగ్గా వర్తిస్తుంది. అందువల్ల పరిశోధకులు అనేకమంది ఇవి గుర్రాలనే భావాన్ని గ్రహించారు. ఇబ్ను జరీర్ ఇలా అన్నారు, "రెండు భావాల్లో, పరిగెత్తేవి గుర్రాలన్న భావనకే ప్రాధాన్యత ఇవ్వదగింది; ఎందుకంటే ఒంటె 'జబ్‌హ్' (ఫూత్కారం) చెయ్యదు. గుర్రమే బుసకొడుతుంది. అల్లాహ్ సెలవిచ్చింది అదే- పరుగులు తీస్తూ ఫూత్కారం చేసే వాటి పైన ఒట్టు!' ఇమామ్ రాజీ ఇలా అన్నారు, "ఈ ఆయత్‌లలోని పదాలు, ఇక్కడ భావం గుర్రాలే అని ఎలుగెత్తి చాటుతున్నాయి. ఎందుకంటే పరిగెత్తేటప్పుడు బుసకొట్టే ధ్వని గుర్రం తప్ప మరేదీ చెయ్యదు. నిప్పు రేగడం కూడా రాళ్ళపైన పరుగెత్తే గుర్రపు డెక్కలు పడినప్పుడే తప్ప మరే ప్రాణి పరిగెత్తినా జరగదు. అలాగే తెల్లవారు ఝామున మెరుపు దాడి చెయ్యడం కూడా ఇతర జంతువులకన్నా గుర్రం మీదనే సులువు."

2. నిప్పు రవ్వలు చెరగడం, ఈ గుర్రాలు రాత్రివేళల్లో పరుగెడతాయని రూఢీ పరుస్తున్నాయి. రాత్రి వేళల్లోనే వాటి డెక్కల రాపిడికి ఎగిరే నిప్పురవ్వలు కనిపిస్తాయి.

3. అరబ్బుల పద్ధతి ప్రకారం, ఒక బస్తీ లేదా గ్రామంపైన దాడి చెయ్యడానికి వారు రాత్రి చీకటిలోనే బయల్దేరి వెళ్లేవారు. అలా శత్రువుకు ముందుగా తెలియనిచ్చే వారు కారు. తెల్లవారు ఝామున ఆకస్మికంగా విరుచుకుపడేవారు. (దోచుకునేందుకు) ప్రతి వస్తువూ కనిపించడానికి వీలుగా అలా చేసేవారు. కాని బాగా పొద్దెక్కి వెలుగు వచ్చినా కుదరదు, శత్రువు దూరం నుండే తమ రాకను కనిపెట్టి ఎదిరించే అవకాశముంటుంది. అందువల్ల ఈ పద్ధతిని అవలంబించేవారు.

وَاِنَّهٗ لِحُبِّ الْخَيْرِ لَشَدِيْدٌ ۝٨ اَفَلَا يَعْلَمُ اِذَا بُعْثِرَ مَا فِي الْقُبُوْرِ ۝٩
وَحُصِّلَ مَا فِي الصُّدُوْرِ ۝١٠ اِنَّ رَبَّهُمْ بِهِمْ يَوْمَئِذٍ لَّخَبِيْرٌ ۝١١

సిరిసంపదల వ్యామోహంలో అతను పిచ్చివాడయ్యాడు.[6] అయితే అతనికి ఆ సందర్భాన్ని గురించి ఏమీ తెలియదా? అప్పుడు గోరీలలో (పూడ్చి) ఉన్నదంతా బయటికి తీయడం జరుగుతుంది;[7] గుండెల్లో (దాగి) ఉన్నదంతా తీసి పరిశీలించడం జరుగుతుంది.[8] నిస్సందేహంగా వారి ప్రభువు వారిని గురించి ఆ రోజున బాగా తెలుసుకుంటాడు.[9] ع١

4. ఇదీ ఆ అసలు మాట. దీని కొరకే ఆ గుర్రాలపైన ఒట్టు వెయ్యడం. అవి రాత్రిళ్ళల్లో ఖుసలు కొడుతూ, నివ్వు రవ్వలు చెరుగుతూ దౌడుతీస్తాయని, తెల్లవారు ఝామున దుమ్ము లేపుతూ ఏవయినా గ్రామాలపైన దాడి చేస్తాయని ఆత్మ రక్షణార్థం ఎదిరించే వారి సమూహంలోకి చొరబడతాయని వివరించడం జరిగింది.

విచిత్రమేమిటంటే అనేక మంది వ్యాఖ్యాతలు ఈ గుర్రాలు ముస్లిమ్ యోధుల గుర్రాలని అభిప్రాయపడ్డారు. అవి చొరబడ తాయని పేర్కొన్న సమూహాలు తిరస్కారుల సమూహాలని భావిం చారు. వాస్తవానికి 'మనిషి తన ప్రభువు పట్ల మహా కృతఘ్నుడు' అన్న దానికి సాక్ష్యంగా వీటి ప్రస్తావన జరిగింది. ఇది స్పష్ట మయిన విషయం; దైవమార్గంలో అవిరళ కృషి సలిపే యోధుల గుర్రాల పరుగులు, తిరస్కారుల సమూహంలో అవి చొరబడటం 'మనిషి తన ప్రభువు పట్ల ఎంతో కృతఘ్నుడు' అన్న విషయానికి దృష్టాంతం ఎంతమాత్రం కావు. అంతేకాదు, 'మనిషి తన ఈ కృతఘ్నతకు తానే సాక్ష్యం, అతను ధన సంపదల పిచ్చి ప్రేమలో పడ్డాడు' అనే తరువాతి వాక్యాలు కూడా దైవమార్గంలో కృషి సలిపేందుకు బయల్దేరిన వారికి వర్తించవు. అందువల్ల ఈ సూరా ప్రారంభంలోని అయిదు ఆయత్‌లలో వేసిన ఒట్టు వాస్తవానికి ఆనాడు అరేబియాలో సర్వవ్యాప్తమయిపోయిన రక్తపాతం, దోపిడీలనే సూచిస్తుందని ఒప్పుకోవడం తప్ప గత్యంతరం లేదు. అజ్ఞాన కాలంలో రాత్రి అన్నది చాలా భయంకరమయింది. అందులో ప్రతి తెగవారు, ప్రతి పల్లెవాసులు, తాము ప్రమాదంలో ఉన్నట్టు భావించేవారు. ఏ శత్రువు ఎప్పుడు దాడి చేస్తాడో అన్న భయం వారిని వెన్నంటి ఉండేది. పొద్దెక్కి వెల్తురు వచ్చినప్పుడు రాత్రి క్షేమంగా గడిచినందుకు కాస్త నెమ్మదితో ఊపిరి పీల్చుకునే వారు. అక్కడ తెగల మధ్య పోరాటాలు కేవలం పగ తీర్చుకునేం దుకు మటుకే జరిగేవికావు. ధనాన్ని దోచుకునేందుకు, పశు సంపదను తోలుకుపోవడానికి, వాళ్ళ స్త్రీలను, పిల్లల్ని బానిసలుగా చేసుకోవడానికి కూడా ఇలాంటి దాడులు జరిపేవారు. అధికంగా గుర్రాలనెక్కి వచ్చి చేసే ఈ దౌర్జన్యకాండను, హింసను, దోపిడిని, మానవుడు తన ప్రభువు పట్ల కృతఘ్నుడయ్యాడనడానికి ఆధా రంగా పేర్కొంటున్నాడు అల్లాహ్. అంటే మానవుడు ఈ దుర్మార్గా నికి, హింసాకాండకు వినియోగించే ఆ శక్తిని అల్లాహ్ ఈ దుష్ట కార్యాలకు వినియోగించుకునేందుకు ఇవ్వలేదు కదా. అందువల్ల అల్లాహ్ ప్రసాదించిన ఈ సాధనాలను, శక్తి సామర్థ్యాలను అల్లాహ్‌కు ఎంతమాత్రం గిట్టని సాంఘిక అల్లకల్లోలాన్ని ధరణిలో సృష్టించేందుకు వినియోగించడం వాస్తవానికి మహాకృతఘ్నత.

5. అంటే అతని అంతరాత్మ దీనికి సాక్షి అతని ఆచరణలు దీనికి సాక్షి. పైగా అనేకమంది తిరస్కారులు స్వయంగా తమ నోటితో బాహాటంగా కృతఘ్నత ప్రకటిస్తారు – వారి దృష్టిలో అసలు దేవుడే లేనప్పుడు ఆయన ఇచ్చిన వరాలను అంగీక రిస్తారా? ఆయన పట్ల కృతజ్ఞత చూపడం తమ విధి అని భావిస్తారా?

6. మూలంలోని وَاِنَّهٗ لِحُبِّ الْخَيْرِ لَشَدِيْدٌ 'ఇన్నహూ లిహుబ్బిల్ ఖైరి లషదీద్' అనే ఈ వాక్యానికి శబ్దానువాదం, 'వారు మంచిని ప్రేమించడంలో చాలా గట్టివారు' అని. కాని అరబీ భాషలో خَيْر మంచిది అన్న పదాన్ని కేవలం సత్కార్యం, మేలు అన్న అర్థంలో మటుకే ప్రత్యేకంగా ప్రయోగించరు. సిరిసంపదలు అనే అర్థంలోనూ ప్రయోగిస్తారు. బకరా సూరా 180వ ఆయత్‌లో ఈ పదం ధనం అనే భావంలోనే ప్రయోగించబడింది. ఈ పదం ఎక్కడ సత్కార్యం అన్న భావంలో ప్రయోగించారో ఎక్కడ

సంవదలు అన్న భావంలో ప్రయోగించారో సందర్భాన్ని బట్టి ఇట్టే తెలిసిపోతుంది. ప్రస్తుత ఆయత్ పూర్వాపరాలను బట్టి ఇందులో ఈ పదం ధనరాసులనే భావంలో ప్రయోగించబడిందే తప్ప సత్కార్యం, మంచిది అన్న భావంలో కాదని స్పష్టమవుతోంది. ఎందువల్లనంటే తన ప్రభువు పట్ల కృతఘ్నుడయిన వ్యక్తి, తన కృతఘ్నతకి స్వయంగా తన వైఖరి ద్వారానే సాక్ష్యం ఇస్తున్న వ్యక్తి, సత్కార్యాలు, పుణ్యకార్యాల పిచ్చి ప్రేమలో పడిపొయ్యాడని అనడానికి వీలుండదు.

7. అంటే చనిపోయిన మనుషులు ఎక్కడ ఏ స్థితిలో ఉన్నా అక్కడి నుంచి వారిని తీసి బ్రతికి ఉన్న మానవ రూపంలో నిలబెట్టడం జరుగుతుంది.

8. అంటే మనస్సుల్లోని సంకల్పాలు, ఉద్దేశ్యాలు, ఆశయాలు, లక్ష్యాలు, భావాలు, అభిప్రాయాలు, బాహ్య చేష్టలకు అంతర్ ప్రేరణలు. లోన దాగి ఉన్న ఇటువంటి మానసిక భావనలన్నీ బహిరంగం చెయ్యబడతాయి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి మంచినీ చెడునూ వేర్వేరు చేసి ఏరి వెయ్యడం జరుగుతుంది. మనిషి కేవలం క్రియాత్మకంగా ఏమి చేశాడు అన్న బాహ్య చేష్టలను మాత్రమే పరిగణనలోనికి తీసుకోవడం జరగదు. అంతర్యాల్లో దాగి ఉన్న రహస్యాలనూ వెలికితీసి మనిషి చేసిన ఒక్కొక్క వనిని ఏ సంకల్పంతో ఏ ఉద్దేశ్యంతో చేశాడో పరిశీలించడం కూడా జరుగుతుంది. ఈ విషయాన్ని గనక మనిషి కాస్త లోతుగా యోచిస్తే నిజమయిన, పరిపూర్ణమయిన న్యాయం దైవ న్యాయస్థానంలో తప్ప మరెక్కడా సాధ్యం కాదని తప్పక అంగీకరిస్తాడు. ప్రపంచంలోని మానవ కల్పితమయిన శాసనాలు కూడా, మనిషి బాహ్య చేష్టలనే కాక ఆ చేష్టల వెనక ఉన్న ఉద్దేశ్యాన్నీ గమనించడం అవసరమని సూత్రప్రాయంగా అంగీకరిస్తాయి. కాని ప్రపంచంలోని ఏ న్యాయ వ్యవస్థలోనూ మనిషి ఉద్దేశ్యాన్ని సరిగ్గా పసిగట్టే ఏ సాధనమూ లేదు. ఇది కేవలం, కేవలం దైవానికే సాధ్యం. అయనే మానవుని ప్రతి బాహ్య చేష్టకు అంతర్ ప్రేరణల్ని కూడా పరిశీలించి ఆ వ్యక్తి ఏ ప్రతిఫలానికి లేదా ఏ శిక్షకు అర్హుడో తీర్పు చెయ్యగలడు. ఆయత్‌లోని పదాల వల్ల తెలిసేదేమిటంటే, మానవ అంతర్యాల్లోని సంకల్పాలు, ఉద్దేశ్యాలను గురించి అల్లాహ్‌కు ముందే తెలిసి ఉన్న వివరాల ఆధారంగా మటుకే ఈ తీర్పు జరుగదు. ప్రళయ దినాన ఆ రహస్యాలను విడమర్చి బహిరంగపరచడం జరుగుతుంది. బహిరంగ న్యాయ స్థానంలోనే వాటి పరిశీలన జరిపి వాటిలోని మంచీ చెడులను చూపెట్టడం జరుగుతుంది. అందువల్లనే حُصِّلَ مَا فِي الصُّدُوْر **'హుస్సిల మాఫిస్సుదూర్'** అన్న పదాల ప్రయోగం జరిగింది. تحصيل **'తహ్‌సీల్'** అంటే దేన్నయినా బయటికి తీయడం అని కూడా అర్థం వస్తుంది; ఉదాహరణకు పండ్లపై తొక్కతీసి లోని అసలు ఫలాన్ని వెలికి తీయడం. దానితోపాటు విభిన్న పదార్థా లను ఏరివేసి వేర్వేరు చేసే అర్థంలో కూడా ఈ పదాన్ని ప్రయోగి స్తారు. అందువల్ల అంతర్యాల్లో దాగి ఉన్న రహస్యాల సంగ్రహ ణంలో ఈ రెండు విషయాలూ చేరి ఉన్నాయి. వాటిని విడమర్చి వ్యక్తపరచడంతోపాటు వాటిలోని మంచీ చెడుల్ని వేర్వేరుగా ఏరి వెయ్యడం కూడా అన్నమాట. ఈ విషయాన్నే తారిక్ సూరాలో ఇలా చెప్పడం జరిగింది: يَوْمَ تُبْلَى السَّرَآئِرُ **'ఏ రోజునయితే దాగి ఉన్న రహస్యాలు పరిశీలించబడతాయో...'**(ఆయత్: 9).

9. అంటే ఆయనకు బాగా తెలిసిపోతుంది. ఎవరి పరిస్థితి ఏమిటో, ఎవరు ఏ శిక్షకు లేదా ఏ బహుమానానికి అర్హులో తేలిపోతుంది.

ప్రవేశిక

101. అల్ కారి'అ

పేరు : మొదటి పదం ٱلْقَارِعَة 'అల్‌కారి'అ' ఈ సూరా పేరుగా నిలిచింది. ఇది కేవలం పేరు మాత్రమే కాదు ఈ సూరా శీర్షిక కూడా. ఎందువల్లనంటే ఇందులో ప్రస్తావించిన విషయమంతా ప్రళయానికి సంబంధించిందే.

అవతరణ కాలం : ఇది మక్కీ సూరా అవడంలో ఎలాంటి భేదాభిప్రాయం లేదు. దీని విషయాన్ని బట్టి ఇది మక్కాలోనూ ప్రారంభ దినాలలో అవతరించిన సూరాగా ద్యోతకమవుతుంది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : దీని ప్రధాన విషయం ప్రళయం, పరలోకం. ప్రారంభంలోనే జనుల్ని విభ్రాంతుల్ని చెయ్యడం జరిగింది. 'మహా ఉపద్రవం! ఏమిటా మహా ఉపద్రవం? మీకేం తెలుసు ఆ మహా ఉపద్రవం గురించి?' అంటూ శ్రోతల్ని ఒక భయంకర సంఘటన జరగబోతున్నదన్న సమాచారాన్ని వినడానికి సన్నద్ధులు చేసిన తరువాత రెండు వాక్యాల్లో వారి ముందు ప్రళయ దిన పద చిత్రాన్ని చూపెట్టడం జరిగింది. ఆ రోజున, దీపం వెలగగానే దీపం పురుగులు ఎగిరి నట్టు, తత్తరపాటులో మనుషులు నలువైపులకూ పరుగులు తీస్తూ కనిపిస్తారు. మహా పర్వతాలు తమ స్థానాల నుండి పెకిలించ బడతాయి. వాటి పటిష్ఠత అంతమయిపోతుంది. అవి ఏకి వేసిన ఉన్నిలా మారిపోతాయి. ఈ దృశ్య వర్ణన తరువాత ఇలా తెలుపడం జరిగింది. జనుల లెక్కలు తేల్చివెయ్యడానికి పరమ ప్రభు న్యాయస్థానం ఏర్పడినప్పుడు, ఎవరి సత్కార్యాలు దుష్కార్యాల కన్నా బరువయినవో, ఎవరి సత్కార్యాల బరువు అతని దుష్కార్యాల బరువు కన్నా తేలికయినదో అనే అంశం ఆధారంగానే అక్కడ తీర్పు జరుగుతుంది. మొదటి కోవకు చెందిన వారికి ఎలాసమయ జీవితం సంప్రాప్తిస్తుంది. దానికి వారు సంతుష్టులవు తారు. రెండవ కోవకు చెందిన వారిని నిప్పులు ఎండిన లోతయిన కూపంలో పడవెయ్యటం జరుగుతుంది.

ఆయాతుహా ١١ (١٠١) سُوْرَةُ الْقَارِعَةِ مَكِّيَّةٌ (٣٠) రుకూఆహా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْقَارِعَةُ ۙ﴿١﴾ مَا الْقَارِعَةُ ۚ﴿٢﴾ وَمَآ اَدْرٰىكَ مَا الْقَارِعَةُ ؕ﴿٣﴾ يَوْمَ يَكُوْنُ النَّاسُ كَالْفَرَاشِ الْمَبْثُوْثِ ۙ﴿٤﴾
وَتَكُوْنُ الْجِبَالُ كَالْعِهْنِ الْمَنْفُوْشِ ۙ﴿٥﴾ فَاَمَّا مَنْ ثَقُلَتْ مَوَازِيْنُهٗ ۙ﴿٦﴾ فَهُوَ فِيْ عِيْشَةٍ رَّاضِيَةٍ ؕ﴿٧﴾
وَاَمَّا مَنْ خَفَّتْ مَوَازِيْنُهٗ ۙ﴿٨﴾ فَاُمُّهٗ هَاوِيَةٌ ؕ﴿٩﴾ وَمَآ اَدْرٰىكَ مَا هِيَهْ ؕ﴿١٠﴾ نَارٌ حَامِيَةٌ ۢ﴿١١﴾ ع ١

11 ఆయత్‌లు | 101. అల్ కారి'అ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 11 మహా ఉపద్రవం![1] ఏమిటా మహా ఉపద్రవం? ఆ మహా ఉపద్రవం ఏమిటో నీకేం తెలుసు? ఆ రోజున జనులు చెల్లాచెదరయిన శలభాల్లా (తచ్చాడుతూ) ఉంటారు; పెను కొండలు, ఏకివేసిన రంగు రంగుల ఉన్నిలా మారిపోతాయి.[2] అప్పుడు[3] (త్రాసులో) ఎవరి పళ్ళెరాలు బరువుగా ఉంటాయో అతను మనోభిరామమయిన సుఖవిలాసంలో గడుపుతాడు. కాని ఎవరి పళ్ళెరాలు తేలికగా ఉంటాయో[4] అతని స్థావరం లోతయిన గొయ్యి.[5] అదేమిటో నీకేమయినా తెలుసా? ప్రజ్వలించే అగ్ని![6] ع ١

1. మూలంలో قَارِعَة **కారి'అ** అన్నపదం ప్రయోగించబడింది. దాని శబ్దార్థం 'దెబ్బకొట్టేది' అని. قَرْع **కర్'అ** అంటే ఒక వస్తువును మరో వస్తువుతో పెద్ద శబ్దం వచ్చేలా గట్టిగా కొట్టడం. ఈ శాబ్దిక అర్థం దృష్ట్యా **కారి'అ** అన్న పదాన్ని భయానకమయిన దుర్ఘటన, మహా ఉపద్రవం అనే భావంలో ప్రయోగిస్తారు. ఉదాహరణకు అరబ్బులు قَرَعَتْهُمُ الْقَوَارِعُ **'ఫలానా ప్రజల లేదా జాతి వారిపైన కఠోర విపత్తు వచ్చి పడింది'** అని అంటారు. దివ్యఖుర్‌ఆన్‌లోనూ ఒకచోట ఈ పదం ఒక జాతిపై పెద్ద విపత్తు వచ్చిన సందర్భంలో ప్రయోగించబడింది. అర్ రా'ద్ సూరాలో وَلَا يَزَالُ الَّذِيْنَ كَفَرُوْا تُصِيْبُهُمْ بِمَا صَنَعُوْا قَارِعَةٌ **"తిరస్కరించిన వారిపైన వారి చేష్టల కారణంగా ఏదో ఒక విపత్తు వచ్చి పడుతూ ఉంటుంది"** (ఆయత్ : 31) అని ఉంది. కాని ఇక్కడ **కారిఅ** అనే పదం ప్రళయానికి పర్యాయపదంగా ప్రయోగించబడింది. అల్ హాక్కా సూరాలోనూ ప్రళయాన్ని ఇదే పేరుతో ప్రస్తావించడం జరిగింది (ఆయత్ : 4). ఇక్కడ ఒక విషయం దృష్టిలో ఉంచుకోవాలి; ఈ సూరాలో ప్రళయం తొలి దశ మొదలుకుని యాతన, పుణ్య ఫలాలు లభించే చివరి దశ వరకూ వరలోక ప్రస్తావన ఒకే చోట జరుగుతోంది.

2. ప్రళయానికి సంబంధించిన తొలి దశ ఇంతవరకు ప్రస్తావనకు వచ్చింది. అంటే ఆ మహా ఉపద్రవం ముంచుకు వచ్చినప్పుడు, దాని ఫలితంగా విశ్వ వ్యవస్థ అంతా ఛిన్నాభిన్నమయి పోయినప్పుడు, జనం బిత్తరపోయి దిక్కు తోచక పరుగులు తీస్తూ ఉంటారు–వెల్లురును చూడగానే దీవపు పురుగులు చిందు వందయి అన్ని వైపులా ఎగిరేలా అన్నమాట. అప్పుడు పర్వతాలు ఏకిన రంగురంగుల ఉన్నిలా తేలియాడుతుంటాయి. రంగు రంగుల ఉన్నితో పోల్చడానికి కారణం, కొండలు సహజంగానే రకరకాల రంగుల్లో ఉంటాయి గనక.

3. ఇక్కడ ప్రళయం రెండవ దశ ప్రస్తావన ప్రారంభమవుతోంది. అప్పుడు మనుషులు తిరిగి బ్రతికి దైవ న్యాయస్థానంలో హాజరు పరచబడతారు.

4. మూలంలో مَوَازِيْن మవాజీన్ అన్న పదం ప్రయోగించడం జరిగింది. موزون 'మౌజూన్' (బరువుగల) అన్న పదానికీ లేదా ميزان మీజాన్ (త్రాసు) అన్న పదానికీ బహువచనం కావచ్చు. దీన్ని మౌజూన్ పదానికి బహువచనమని భావిస్తే, మవాజీన్ అంటే అల్లాహ్ దృష్టిలో బరువుగల లేదా ఆయన వద్ద విలువ గల కార్యాలని భావం. లేదా దీన్ని మీజాన్ పదానికి బహు వచనమను కుంటే, మవాజీన్ అంటే త్రాసు పళ్ళెరాలని భావం. మొదటి అర్థంలో, మవాజీన్ బరువయినవి, లేదా తేలికయినవి అన్న దానికి భావం, సత్కార్యాలు దుష్కార్యాల కన్నా బరువయినవి లేదా తేలికయినవి అన్నది. ఎందువల్లనంటే అల్లాహ్ దృష్టిలో కేవలం సత్కార్యాలే బరువయినవీ, విలువయినవి. రెండవ అర్థంలో మవాజీన్ బరువయినవని అంటే పరమోన్నత ప్రభువు న్యాయ తులమానంలో సత్కార్యాల పళ్ళెరం దుష్కార్యాల పళ్ళెరం కన్నా బరువయినది అని భావం. అవి తేలికపడం అంటే మంచి పనుల పళ్ళెరం చెడు పనుల పళ్ళెరం కన్నా తేలికయింది అని భావం. ఇంతేకాక అరబీ నానుడిని బట్టి మీజాన్ అనే పదాన్ని భారం అనే అర్థంలోనూ ప్రయోగిస్తారు. ఈ అర్థం రీత్యా 'భారం' బరువయింది లేదా తేలికయింది అంటే సత్కార్యాల భారం బరువయింది లేదా తేలికయింది అని భావం. ఇంతకు మవాజీన్ అన్న దానికి బరువు గల అని లేదా త్రాసు అని లేదా భారం అని ఏ అర్థం తీసుకున్నా ఉద్దేశ్యం ఒక్కటే. అంటే అల్లాహ్ న్యాయస్థానంలో, మనిషి తీసుకువచ్చిన ఆచరణా నంపద బరువయినదా లేదా తేలికయినదా లేదా అతని సత్కార్యాల బరువు అతని దుష్కార్యాల బరువుకన్నా ఎక్కువయినదా, తక్కువయినదా అన్న విషయం ఆధారంగానే తీర్పు జరుగుతుంది. ఈ విషయం దివ్యఖుర్‌ఆన్‌లో పలుచోట్ల వచ్చింది. వాటిని దృష్టిలో ఉంచుకున్నట్లయితే దీని భావం పూర్తిగా విశదమయి పోతుంది. ఆరాఫ్ సూరాలో 'ఆ రోజున భారమే సత్యం, ఎవరి పళ్ళెరాలు భారమయినవో వారే సాఫల్యం పొందేవారు. మరెవరి పళ్ళెరాలు తేలికయినవో వారే తమ్ముతాము నష్టానికి గురి చేసుకున్నవారు' (ఆయత్‌లు : 8, 9) అని ఉంది. కహ్ఫ్ సూరాలో, ప్రవక్తా ఈ జనంతో ఇలా చెప్పివెయ్యి, "తమ ఆచరణ రీత్యా అందరికన్నా నిష్ఫలురూ నష్టపోయినవారూ ఎవరో తెలువ మంటారా? ప్రపంచ జీవితంలోనలిపిన కృషి, చేసిన ప్రయత్నాలు సర్వం సన్మార్గానికి దూరమయినవి కాగా వారేమో తాము అన్నీ సవ్యంగానే చేస్తున్నామని భావించేవారు. వారు తమ ప్రభు వచనాలను విశ్వసించడానికి తిరస్కరించారు. ఆయన ఎదుట హాజరవడాన్ని నమ్మలేదు. అందువల్ల వారి ఆచరణలన్నీ వృధా అయిపొయ్యాయి. ప్రళయ దినాన మేము వాటికి ఎలాంటి బరువును (విలువను) ఇవ్వము" (ఆయత్‌లు : 104, 105) అని సెలవియ్యడం జరిగింది. అన్నియా సూరాలో ఇలా ప్రకటించడం జరిగింది: "మేము ప్రళయ దినాన ఖచ్చితంగా తూచే త్రాసులను పెడతాము. అప్పుడు ఏ వ్యక్తికీ రవ్వంత అన్యాయమూ జరుగదు. ఎవరు ఆవగింజంత ఏది చేసి పెట్టిఉన్నా దాన్ని ముందుకు తీసుకు వస్తాము, లెక్క కట్టడానికి మేము చాలు" (ఆయత్:47). ఈ వచనాల ప్రకారం, అవిశ్వాస వైఖరి, సత్య తిరస్కారం స్వయం గానే ఎంతో పెద్దదౌష్ట్యాలు, అవి దుష్కార్యాల పళ్ళెరాన్ని తప్పని సరిగా క్రిందికి దించివేస్తాయి; అవిశ్వాసి చేసిన ఏ సత్కార్యాని కయినా అతని సత్కార్యాల పళ్ళెరంలో ఏ మాత్రం బరువు లేకుండా పోతుంది, అదేదీ అతని సత్కార్యాల పళ్ళెరాన్ని క్రిందికి వంచలేకపోతుంది. అయితే విశ్వాసి పళ్ళెరంలో విశ్వాసపు బరువు కూడా ఉంటుంది. దానితోపాటు అతను ప్రపంచంలో చేసిన సత్కార్యాల బరువు తోడయి ఉంటుంది. మరో వైపున అతను చేసిన ప్రతి చెడ్డ పనీ అతని దుష్కార్యాల పళ్ళెరంలో వెయ్యబడు తుంది. అప్పుడు సత్కార్యాల పళ్ళెరం బరువుతో పంగిందో లేదా దుష్కార్యాల పళ్ళెరం వంగిందో పరిశీలించడం జరుగుతుంది.

5. మూలంలోని వదాలు أُمُّهٗ هَاوِيَةٌ ఉమ్ముహా హావియకు శాబ్దిక అర్థం, హావియ అతని తల్లి అవుతుంది అని. హావియ అన్నది హవా అనే ధాతువు నుంచి ఉద్భవించింది. హవా అంటే ఎత్తయిన స్థలం నుంచి క్రిందికి పడటం అని అర్థం. తడసు గుణంగా ఏదయినా పడిపోయే లోతయిన గొయ్యిని హావియ అంటారు. నరకాన్ని హావియ అన్న పేరు పెట్టడానికి కారణం, అది ఎంతో లోతయినది, ఇంకా నరకవాసుల్ని అందులోకి పైనుంచి తోసివేస్తారు. పోతే హావియ అతని తల్లి అవుతుంది అన్న సూక్తికి భావం, తల్లి ఒడి పిల్ల వాని స్థావరమయి నట్లే పరలోక జీవితంలో నరకవాసులకు నరకం తప్ప మరో స్థావరం ఉండదు అని.

6. అంటే అది కేవలం లోతయిన గొయ్యి మాత్రమే కాదు, నిప్పులతో మండుతూ కూడా ఉంటుందన్న మాట.

ప్రవేశిక

102. అత్ తకాసుర్

పేరు : మొదటి ఆయతలోని اَلْهٰكُمُ التَّكَاثُرُ **అత్ తకాసుర్** అన్న పదం ఈ సూరా పేరుగా నిర్ణయించబడింది.

అవతరణ కాలం : అబూ హయ్యాన్, షౌకానీల ప్రకారం ఈ సూరా వ్యాఖ్యాతలందరి దృష్టిలోనూ మక్కీ సూరా. ఇమామ్ సుయూతీ అభిప్రాయంలో, ఇది మక్కీ సూరాగానే ప్రసిద్ధమయినా కొన్ని ఉల్లేఖనాల ఆధారంగా ఇది మదనీ అని చెప్పడం జరిగింది. ఆ ఉల్లేఖనాలు ఇవి:

అబూ బురైదా (ర) ఉల్లేఖనాన్ని ఇబ్ను అబీ హాతిమ్ ఇలా ఉటంకించారు. ఈ సూరా అన్సార్‌కు చెందిన రెండు తెగలు, బనీ హారిసా, బనీ అల్ హర్స్‌ల కొరకు అవతరించింది. రెండు తెగల వాళ్ళున్నూ తొలుత ఒకరికొకరు పోటీగా బ్రతికి ఉన్న తమ వారి గొప్పలు చెప్పుకున్నారు. తరువాత ఖనన వాటికకు వెళ్ళి తమ తమ మృతుల ఘనకార్యాల కథనాలు చెప్పుకున్నారు. అప్పుడు ఈ వచనాలు اَلْهٰكُمُ التَّكَاثُرُ **"అల్‌హాకుముత్తకాసుర్"** అవతరించాయి. కాని అవతరణ నందర్భాన్ని గురించి సహచరులు, వారి అనుచరులు అనుసరించే విధానం దృష్ట్యా ఈ సంఘటన జరిగినప్పుడే ఈ సూరా అవతరించింది అనడానికి ఈ ఉల్లేఖనం సరిపోదు. ఈ రెండు తెగల ఈ చేష్టకు ఈ సూరా బాగా అతుకుతుంది అని చెప్పవచ్చు.

ఇమామ్ బుఖారి (రహ్మ), ఇబ్ను జరీర్ (రహ్మ) ఉభయులున్నూ హజ్రత్ ఉబై ఐన్ కఅబ్ (ర) పలికిన ఈ మాటల్ని ఉటంకించారు: 'ఆదమ్ కుమారునికి రెండు లోయల నిండా ధనం ప్రాప్తమయినప్పటికీ అతను మూడవ లోయ కావాలని కోరుకుంటాడు. ఆదమ్ కుమారుడి కడుపు మట్టితో తప్ప మరి దేనితోనూ నిండదు' అని ప్రవక్త మహనీయులు (స) పలికిన ప్రవచనాన్ని మేము ఖుర్ఆన్ భాగంగా భావించేవారము. కడకు ఈ సూరా కూడా అవతరించింది. ఈ హదీసును ఈ సూరా మదనీ అనడానికి ఆధారంగా పేర్కొంటారు. కారణం, హజ్రత్ ఉబై మదీనాలో ముస్లిమవడం. కాని హజ్రత్ ఉబై పలికిన ఈ మాటల ద్వారా, సహచరులు ప్రవక్త మహనీయులు (స) పలికిన, పైన పేర్కొన్న వచనాన్ని ఏ భావంలో ఖుర్ఆన్ భాగంగా భావించేవారో విశదమవడం లేదు. దాన్ని ఖుర్ఆన్‌లోని ఒక ఆయత్‌గా భావించేవారని దీని అర్థమయితే ఇది నమ్మశక్యం కాని మాట. ఎందుకంటే సహచరులలో చాలా మంది ఖుర్ఆన్‌లోని ఒక్కొక్క అక్షరాన్ని ఎరిగినవారే. వారు ఈ హదీసును ఖుర్ఆన్‌లోని ఆయత్‌గా అపార్థం చేసుకోవడం సాధ్యం కాదు. అలాకాక 'ఖుర్ఆన్ భాగం' అన్న పదాలకు అర్థం, అది ఖుర్ఆన్ నుండి గ్రహించిన భావం అనుకుంటే, ఈ ఉల్లేఖనానికి అర్థం, మదీనా పవిత్ర నగరిలో ఇస్లాం స్వీకరించిన సజ్జనులు తొలిసారిగా ప్రవక్త (స) నోట ఈ సూరా ఎన్నప్పుడు ఇది ఇప్పుడే అవతరించిందని అనుకుని ఉంటారు. తరువాత పైన పేర్కొన్న ప్రవక్త ప్రవచనానికి భావం ఈ సూరా నుంచి గ్రహించినదే అని భావించి ఉంటారు.

ఇబ్ను జరీర్, తిర్మిజీ, ఇబ్నుల్ మున్దిర్ తదితర హదీసువేత్తలు, హజ్రత్ అలీ (ర) సూక్తిని ఇలా ఉటంకించారు: "మేము ఈ సూరా అవతరించనంతవరకు సమాధుల్లో శిక్ష పడుతుందన్న విషయంలో సంశయానికి గురయి ఉండేవారము." సమాధులలో శిక్షను గురించి ప్రస్తావన మదీనాలోనే వచ్చిందని, మక్కాలో దీని ప్రస్తావన రాలేదని భావించి ఈ సూరా మదనీ అనడానికి ఈ సూక్తిని ఆధారంగా తీసుకున్నారు. కాని ఇది నిజం కాదు. దివ్యఖుర్ఆన్‌లోని మక్కీ సూరాలలోనూ సమాధి శిక్షను గురించి ఎంతో స్పష్టంగా ప్రస్తావించడం జరిగింది. వాటినిబట్టి సంశయానికి లోనయ్యే అస్కారమే మిగలదు. ఉదాహరణకు అల్ అన్ఆమ్:93; అన్ నహ్ల్:28; అల్ మూ'మినూన్ :99, 100; అల్

మూ'మెన్ : 45, 46 ఇవన్నీ మక్కీ సూరాలే. అందువల్ల, ఈ మక్కీ సూరాల అవతరణకు పూర్వమే తకాసుర్ సూరా అవతరించిందన్న విషయం హజ్రత్ అలీ సూక్తి వల్ల తేటతెల్లమవుతోంది. ఇంకా దీని అవతరణ తరువాత సమాధి శిక్షను గురించి సహచర గణంలో ఉన్న శంక కాస్తా దూరమయిపోయింది.

ఈ కారణంగానే పైన పేర్కొన్న ఉల్లేఖనాలున్నప్పటికీ అత్యధిక వ్యాఖ్యాతల మధ్య ఇది మక్కీ సూరా అవడం పట్ల ఏకాభిప్రాయముంది. మా దృష్టిలో ఇది మక్కీ సూరాయే. ఇందులోని విషయం, శైలి ఇది మక్కాలోని ప్రారంభకాలంలో అవతరించిన సూరాల్లోనిదని చాటిచెబుతున్నాయి.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : ఇందులో మానవుల్ని ప్రపంచ వ్యామోహం వల్ల కలిగే దుష్పరిణామాన్ని గురించి హెచ్చరించడం జరిగింది. అందులో పడ్డవారు, చచ్చే వరకు ఇతోధిక ధనసంపదల్ని, ప్రపంచ ప్రయోజనాలను, రుచుల్ని, హోదా అధికారాలను పొందడానికి, ఆ పొందులో ఒకరినొకరు మించిపోవడానికి, ఆ విషయాల ప్రాప్తి చూసుకుని గర్వపడడానికి అంకితమయిపోతారు. ఆ ఒక్క చింతలోనే పూర్తిగా నిమగ్నులయి ఏటికి అతీతమయిన మరే వస్తువు ఏదా శ్రద్ధ కనబరిచే స్పృహలో ఉండరు. దీని చెడు పరిణామాన్ని గురించి హెచ్చరించిన తరువాత, ఈ వరప్రసాదాలు మీరు ఇక్కడ నిశ్చింతతో సమీకరిస్తున్నారు, ఇవి కేవలం వరప్రసాదాలే కాదు, మీ పరీక్షా సామగ్రి కూడా. వీటిలోని ప్రతి వరప్రసాదాన్ని గురించి మీరు పరలోకంలో జవాబు ఇవ్వవలసి ఉంటుంది అని మానవాళికి బోధించడం జరిగింది.

ايَاتُهَا ٨ سُوْرَةُ التَّكَاثُرِ مَكِّيَّةٌ (١٠٢) رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْهٰىكُمُ التَّكَاثُرُ ۝١ حَتّٰى زُرْتُمُ الْمَقَابِرَ ۝٢ كَلَّا سَوْفَ تَعْلَمُوْنَ ۝٣ ثُمَّ كَلَّا
سَوْفَ تَعْلَمُوْنَ ۝٤ كَلَّا لَوْ تَعْلَمُوْنَ عِلْمَ الْيَقِيْنِ ۝٥ لَتَرَوُنَّ الْجَحِيْمَ ۝٦
ثُمَّ لَتَرَوُنَّهَا عَيْنَ الْيَقِيْنِ ۝٧ ثُمَّ لَتُسْـَٔلُنَّ يَوْمَئِذٍ عَنِ النَّعِيْمِ ۝٨

ع ١

8 ఆయత్‌లు | 102. అత్ తకాసుర్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 8 ఒకరిని మించి మరొకరు ఇతోధికంగా ప్రపంచాన్ని పొందాలన్న తపన మిమ్మల్ని ఏమరుపాటుకు గురి చేసివేసింది.[1] కడకు (అదే చింతలో) మీరు గోరీల అంచునకు చేరిపోతారు.[2] అదేమీ వీలుకాదు, అచిర కాలంలోనే మీకు తెలిసిపోతుంది.[3] మళ్ళీ (వినండి) అది కానేకాదు, అచిర కాలంలోనే మీకు తెలిసిపోతుంది. కాదు కాదు, ఒకవేళ మీరు నిశ్చిత జ్ఞానంతో (ఈ ధోరణి పరిణామాన్ని) ఎరిగి ఉన్నట్లయితే (మీ వైఖరి ఇలా ఉండేది కాదు). మీరు నరకాన్ని చూసి తీరుతారు. అవును, మళ్లీ (వినండి) మీరు పూర్ణ విశ్వాసంతో దాన్ని చూసుకుంటారు. 'ఇక' ఆ రోజున తప్పనిసరిగా ఈ వరప్రసాదాలను గురించి మిమ్మల్ని జవాబు కోరడం జరుగుతుంది.[4] ع ١

1. మూలంలో اَلْهٰىكُمُ التَّكَاثُرُ 'అల్‌హాకుముత్తకాసురు' అని ఉంది. దాని అర్థంలో ఎంతో విస్తృతి ఉంది. కొన్ని వాక్యాలు వ్రాస్తే గాని అతి కష్టం మీద దాని అర్థం వివరించడం సాధ్యం కాదు. اَلْهٰىكُمُ 'అల్‌హాకుమ్' అన్న పదం لَهْوٌ 'లహ్‌వ్' అన్న ధాతువు నుండి వచ్చింది. దాని మూలార్థం 'ఏమరుపాటు' అని. కాని అరబీ భాషలో, మనిషి ఎంతో దీక్షతో ఇతర ముఖ్య విషయాలన్నింటి పట్ల ఉపేక్షాభావం కనబరిచి నిమగ్నుడయ్యే ప్రతి పనిని గురించి ఈ పద ప్రయోగం జరుగుతుంది. ఈ ధాతువు నుండి ఏర్పడిన اَلْهٰىكُمُ 'అల్‌హాకుమ్' అన్న పదం ప్రయోగించినపుడు దాని అర్థం, ఏదో 'లహ్‌వ్' నిన్ను తనలో లీనం చేసుకుంది; దాని కన్నా ముఖ్యమయిన ఏ వస్తువు స్పృహా నీకు లేదు; దాని ధ్యాసే నిన్ను ఆక్రమించుకుంది, దాని చింతే నీపై ఆవహించింది, ఆ నిమగ్నతే నిన్ను పూర్తిగా ఏమరుపాటుకు గురిచేసి వేసింది అని వస్తుంది.

تَكَاثُرٌ 'తకాసుర్' అన్నది 'కసరత్' (ఆధిక్యత) అన్న మూలం నుంచి వచ్చింది. దీనికి మూడు అర్థాలు. ఒకటి, మనిషి ఇతోధికంగా ఆధిక్యతను పొందడానికి కృషి చెయ్యడం; రెండు, ఆధిక్యతను సాధించడంలో ఒకరిని మరొకరు మించిపోవడానికి కృషి చెయ్యడం; మూడు, ఒకరికొకరు పోటీగా అందరినీ మించిన ఆధిక్యత తమకే ఉందని మిడిసిపడటం.

కాగా الْهٰكُمُ التَّكَاثُرُ **'అల్ హాకుముత్తకాసురు'** అన్న దానికి, تَكَاثُرُ **'తకాసుర్'** మిమ్మల్ని పూర్తిగా తనలో లీనం చేసుకుంది. దాని ఆకర్షణ మిమ్మల్ని అంతకన్నా ముఖ్యమయిన వాటి మీద ధ్యాస లేకుండా చేసింది అని భావం. ఈ వాక్యంలో **'తకాసుర్'** అంటే దేని అధిక్యత? **'అల్‌హాకుమ్'** అంటే దేని పట్ల ఏమరుపాటు? అనేవి విశదపరచలేదు, **అల్‌హాకుమ్** (మిమ్మల్ని ఏమరుపాటుకు గురిచేసి వేసింది) అన్నవి ఎవరిని ఉద్దేశించి అన్న మాటలో కూడా స్పష్టంగా లేదు. ఇలా విశదమవకపోవడం వల్ల ఈ పదాల అనువర్తన విస్తృత భావాన్ని సంతరించు కుంటుంది. **'తకాసుర్'** అన్న పదానికి అర్థాలు పరిమితం కావు. ప్రపంచంలోని అన్ని ప్రయోజనాలు, లాభాలు, విలాస సామగ్రి, భోగసామగ్రి, శక్తి, అధికారాల సాధనాలు – అన్నింటినీ అత్యధికంగా సాధించడానికి కృషి చెయ్యడం, వాటి సాధనలో ఒకరినొకరు మించి పోవడానికి యత్నించడం, ఒకరికొకరు పోటీపడి వాటి ఆధిక్యత పట్ల గర్వపడడం – ఇదంతా దాని భావంలోని భాగమయిపోతుంది. అలాగే **'అల్‌హాకుమ్'** అన్న దానికి సంబోధితులు కూడా పరిమితం కారు. అన్ని కాలాల వారు, వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ దాని సంబోధితులవుతారు. ఇతోధికంగా ప్రపంచాన్ని పొందడం, అందులో ఒకరినొకరు మించిపోవడం, ఇతరులకు పోటీగా దానిపై గర్వం ప్రదర్శించడం– ఈ పిచ్చి, వ్యక్తులకూ పట్టవచ్చు, జాతులు కూడా దీనికి గురి కావచ్చు. అలాగే **'అల్‌హాకుముత్తకాసురు'**లో **తకాసుర్**కు గురయినవారు దేనివట్ల ఏమరు పాటుకు లోనయ్యారో స్పష్టపరచలేదు గనక దాని భావంలోనూ ఎంతో విస్తృతి ఏర్పడింది. మనుషుల్ని ఈ **తకాసుర్** ధ్యాస దీనికన్నా ముఖ్యమయిన వాటన్నింటి పట్ల ఏమరుపాటుకు గురిచేసింది అని భావం. వారు దైవం పట్ల ఏమారిపోయారు; అంతిమ పరిణామం పట్ల ఏమారారు; నైతిక పరిధులు, నైతిక బాధ్యతల పట్ల ఏమారిపోయారు. హక్కుదారుల హక్కులు, వాటిని నెరవేర్చడం లోగల తమ విధుల పట్ల ఏమరుపాటుకు లోనయ్యారు. వారికి జీవన ప్రమాణాన్ని పెంచుకునే చింతేకాని మానవతా ప్రమాణాలు ఎంతగా పడిపోతున్నాయో ఏ మాత్రం పట్టలేదు. వారికి అత్యధిక సంపద కావాలి, అది ఏ మార్గాన వస్తుందో దాని ఆలోచన లేదు. వారికి భోగవిలాసాలు, శారీరక రుచుల సామగ్రి ఇతోధికంగా కావాలి. ఈ మోజులో పడి, తమ వైఖరికి అంతిమ పరిణామం ఏమవుతుందో అన్న ధ్యాస కూడా లేకుండా వ్యవహరిస్తున్నారు. వారికి ఇతోధిక బలాన్ని, అత్యధిక సైన్యాన్ని, మరిన్ని ఆయుధాలను సమకూర్చుకునే చింత ఎక్కువయింది. ఇందులో ఒకరికొకరు మించిపోవాలన్న పరుగు పందెం వారి మధ్య సాగుతోంది. ఇదంతా దేవుని భూమిని దౌర్జన్యంతో నింపి మానవతను సర్వనాశనం చేసే సామగ్రి అన్న ఆలోచన వారికి ఎంతమాత్రం లేదు. మొత్తానికి **'తకాసుర్'**కు సంబంధించిన అనేక రూపాలు, వ్యక్తుల్నీ, జాతుల్నీ మైకంలో పడవేసి ప్రపంచం, దాని ప్రయోజనాలు, దాని రుచులే తప్ప మరే విషయమూ వారి స్పృహలోకి రాకుండా చేశాయి.

2. అంటే మీరు మీ జీవితాన్నంతా ఈ కృషిలోనే ధార పోస్తారు. మృత్యువు ముఖాన కూడా ఈ తపన మిమ్మల్ని వదలిపోదు.

3. అంటే, అత్యధిక సంపదలు గడించడం, వాటిలో ఒకరి నొకరు మించిపోవడమే ప్రగతి అని, ఇదే జీవన పరమార్థమని మీకు అపోహ ఉన్నట్లుంది. ఇవి ఎంత మాత్రం ప్రగతి, పరమార్థాలు కావు. అచిర కాలంలోనే ఈ భావనకు దుష్ఫలితం మీ ముందుకు వస్తుంది. అప్పుడు మీకు తెలిసిపోతుంది, మీరు జీవితాంతం ఎంత పెద్ద తప్పు చేస్తూ గడిపారో. అచిరకాలం అంటే పరలోకం కావచ్చు. ఎందుకంటే అనాది నుండి అనంతం వరకు అన్ని కాలాలను చూడగల స్వామికి కొన్ని వేల లేదా కొన్ని లక్షల యేండ్లు కూడా స్వల్పమయిన కాల వ్యవధే. కాని

అచిరకాలం అంటే మృత్యువు కూడా కావచ్చు. ఎందుకంటే అది ఏ మానవునికీ ఎంతో దూరంలో లేదు. మనిషి మరణించగానే అతనికి తెలిసిపోతుంది, తాను జీవితాన్నంతా ఏ కార్యకలాపాల్లో గడిపాడో, అవి అతని శుభ, సౌభాగ్యాలకు సాధనాలయ్యాయో లేదా దుష్పరిణామ, దౌర్భాగ్యాలకు దారితీశాయో అని.

4. ఈ వాక్యంలో 'ఇక' అంటే సరకంలో పడవేసిన తరువాతనే జవాబుకోరడం జరుగుతుందని అర్థం కాదు. దీని భావం, 'ఇక మేము, మిమ్మల్ని ఈ వరప్రసాదాలను గురించి ప్రశ్నించడం జరుగుతుందన్న సమాచారాన్ని కూడా మీకు అందజేస్తున్నాము' అన్నది. ఈ ప్రశ్నించడం అన్నది దైవ న్యాయస్థానంలో అందరి లెక్కలు కట్టే సమయంలోనే జరుగుతుందన్నది సుస్పష్టం. దీనికి ప్రముఖ ఆధారం, ప్రవక్త మహనీయులు (స) విభిన్న హదీసుల్లో పలికిన మాటలే. దైవం మానవులకు అనుగ్రహించిన వరప్రసాదాలన్నింటిని గురించి విశ్వాసులు, అవిశ్వాసులు అందరూ జవాబు చెప్పుకోవలసి ఉంటుందని ఆయన (స) తెలిపారు. అయితే, ఈ వరప్రసాదాల పట్ల కృతఘ్నత చూపక, కృతజ్ఞులయి జీవించిన వారు ఈ గణన పరిశీలనలో నెగ్గుకుపోతారు. దైవం ఇచ్చిన వరాల పట్ల తమ బాధ్యతను సరిగ్గా నెరవేర్చక మాటలతో, చేతలతో దాని పట్ల కృతఘ్నత కనబరిచిన వారు అందులో విఫలురవుతారు.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (ర) ఒక ఉల్లేఖనంలో ఇలా తెలిపారు, 'ఒకసారి దైవప్రవక్త (స) మా ఇంటికి విచ్చేశారు. మేము ఆయనకు తాజా ఖర్జూరపు పళ్ళు తినిపించాము, చల్లని నీళ్ళు త్రాపించాము. దానికి ఆయన (స) ఇలా సెలవిచ్చారు, "రేపు మిమ్మల్ని ప్రశ్నించే వరప్రసాదాల్లో ఇవి కూడా ఉన్నాయి" (ముస్నద్ అహ్మద్, నసాయి, ఇబ్ను జరీర్, ఇబ్నుల్ మున్జిర్, ఇబ్ను మర్దూయ, అబ్ద్ బిన్ హుమైద్, బైహకి – ఫిష్షఅబ్).

హజ్రత్ అబూహురైరా (ర) ఉల్లేఖనం ప్రకారం దైవ సందేశహరులు (స) హజ్రత్ అబూ బక్ర్, హజ్రత్ ఉమర్ (ర)లతో, 'పదండి, అబుల్ హైసమ్ బిన్ అత్ తైహాన్ అన్సారి ఇంటికి పోదాం' అని అన్నారు. ఆయన వారిని తీసుకుని ఇబ్నుత్ తైహాన్ ఖర్జూరపు తోటకు వెళ్ళారు. ఇబ్నుత్ తైహాన్ ఒక ఖర్జూరపు గుత్తి తీసుకు వచ్చి ముందు పెట్టారు. ప్రవక్త మహనీయులు (స) అతనితో, 'ఖర్జూరాలు తెంచి ఎందుకు తేలేదు (గుత్తి మొత్తం తెచ్చావేమిటీ)?' అని అడగ్గా, అతను 'అందులో నుంచి మీరే మంచి మంచివి ఏరుకుని తినాలని' అని బదులు పలికాడు. తరువాత వారు ఖర్జూరాలు తిన్నారు, చన్నీళ్ళు త్రాగారు. తృప్తిగా ముగించి ప్రవక్త మహనీయులు (స) ఇలా సెలవిచ్చారు, "నా ప్రాణం గుప్పెట్లో పెట్టుకున్న స్వామి మీద ఒట్టు, ఇవి కూడా ప్రళయ దినాన జవాబు చెప్పుకోవలసిన వరప్రసాదాలలోనివే – ఈ చల్లని నీడ, చల్లని, తీయని ఖర్జూరాలు, చన్నీళ్ళు అన్నీ." (ఈ గాధను విభిన్న ఉల్లేఖన కర్తల ద్వారా ముస్లిమ్, ఇబ్నుమాజ, అబూ దావూద్, తిర్మిజి, నసాయి, ఇబ్ను జరీర్, అబూ యాల ప్రభృతులు హజ్రత్ అబూ హురైరా (ర) ద్వారా ఉటంకించారు. కొన్ని ఉల్లేఖనాల్లో ఆ అన్సారి మహనీయుని పేరుంది; మరికొన్నింటిలో కేవలం అన్సారీలలో ఒకరు అని పేర్కొనడం జరిగింది. ఇదే గాధను విభిన్న ఉల్లేఖన కర్తల ద్వారా ఇంకా అనేక వివరాలతో ఇబ్ను అబీ హాతిమ్ హజ్రత్ ఉమర్ ద్వారా, ఇమామ్ అహ్మద్, అబూ అసీబ్ (ప్రవక్త విడుదల చేసిన బానిస) ద్వారా విని ఉటంకించారు. ఇబ్ను హిబ్బాన్, ఇబ్ను మర్దూయ హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర) ద్వారా ఒక ఉల్లేఖనం ఉటంకించారు. దాని వల్ల తెలిసేదేమిటంటే దాదాపు ఇలాంటిదే ఒక సంఘటన హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి (ర) ఇంట కూడా సంభవించింది.)

ఈ హదీసుల ద్వారా, కేవలం అవిశ్వాసులనే కాదు,

సద్వర్తనులయిన విశ్వాసుల్ని సయితం ప్రశ్నించడం జరుగుతుందని అర్థమవుతోంది. పోతే మానవునికి దైవం ప్రసాదించిన వరప్రసాదాలేమో అపరిమితమయినవి. వాటి లెక్క కట్టడం ఎవరి తరమూ కాదు. వాస్తవానికి ఎన్నో వరాలను గురించి అసలు మనిషికే తెలియదు. దివ్య ఖుర్ఆన్‌లో "మీరు అల్లాహ్ వరప్రసాదాలను గణించ దలచినా వాటిని పూర్తిగా లెక్క కట్టనేలేరు" (ఇబ్రాహీమ్: 34). ఈ వరాలలో అసంఖ్యాకమయినవి అల్లాహ్ నేరుగానే మానవునికి ప్రసాదించాడు. ఇంకా అనేక వరాలు మానవ కృషి వల్ల అతనికి అనుగ్రహించబడతాయి. మానవుడు తన కృషి వల్ల సాధించిన వరాలను గురించి, అతను వాటిని ఏ ఏ మార్గాల ద్వారా సాధించాడో ఏ ఏ మార్గాలలో వినియోగించాడో జవాబు చెప్పుకోవలసి ఉంటుంది. అల్లాహ్ నేరుగా ఇచ్చిన వరాలను గురించి వాటిని అతను ఎలా వినియోగించుకున్నాడో జవాబు చెప్పుకోవలసి ఉంటుంది. మొత్తం మీద తనకు లభించిన వర ప్రసాదాలన్నింటిని గురించి తెలుపవలసి ఉంటుంది– ఈ వరప్రసాదాలు తనకు దైవం ప్రసాదించాడని అంగీకరించి, వాటిపట్ల మనసా వాచా కర్మణా కృతజ్ఞుడయి మెలిగాడా? లేదా ఇవన్నీ తనకు యాదృచ్ఛికంగా లభించాయని భావించాడా? లేదా అనేక దైవాలు వాటిని ప్రసాదించాయని అనుకున్నాడా? లేదా ఇవి దేవుని వరప్రసాదాలే అయినప్పటికీ వీటిని బహూకరించడంలో అనేక ఇతర శక్తుల ప్రమేయం కూడా ఉందని నమ్మి ఆ కారణంగా వాటిని ఆరాధ్యులుగా భావించాడా, తద్భలితంగా వాటికే కృతజ్ఞతలు సమర్పించుకున్నాడా? అనే విషయాలు వివరించవలసి ఉంటుంది.

ప్రవేశిక

103. అల్ అస్ర్

పేరు : తొలి ఆయత్‌లోని పదం العَصر 'అల్ అస్ర్'ని ఈ సూరా పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం : ముజాహిద్, కతాదా, ముకాతిల్ దీన్ని మదనీ సూరాగా పేర్కొన్నప్పటికీ వ్యాఖ్యాతలలో అత్యధికులు దీన్ని మక్కీగానే నిర్ధారించారు. ఇందులోని విషయాన్ని బట్టి ఇది మక్కా కాలంలోనూ ప్రారంభంలో అవతరించిందని బోధపడుతోంది. ఆ దశలో ఇస్లామ్ బోధనల్ని క్లుప్తమయిన, అత్యంత మనోజ్ఞమయిన వాక్యాల్లో వివరించడం జరిగేది. విన్నవారు ఒక్కసారి వింటే చాలు వాటిని మరువాలన్నా మరువగలిగే వారు కారు. అవి వాటంతట అవే జనుల నాలుక మీద ఆడేవి.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : సమగ్రతకు, సంక్షిప్తతకూ అనుపమ దృష్టాంతం ఈ సూరా. ఇందులో ఆచితూచి పలికిన కొన్ని మాటల్లో అర్థాల ఓ ప్రపంచమే ఇమిడి ఉంది. వాటిని వివరించడానికి ఒక పుస్తక మయినా చాలదు. ఇందులో మానవ సాఫల్య వైఫల్యాల మార్గాలను ఖరాఖండిగా తేల్చి చెప్పడం జరిగింది. ఇమామ్ షాఫియీ నిజం చెప్పారు, 'మార్గ నిర్దేశనకు జనులు ఈ ఒక్క సూరానే పరిశీలనగా అధ్యయనం చేస్తే చాలు' అని. ప్రవక్త సహచరుల్లో ఈ సూరాకి ఎంత ప్రాముఖ్యం ఉందో ఈ ఒక్క ఉల్లేఖనాన్ని గమనిస్తే అర్థమవుతుంది: అబ్దుల్లా బిన్ హిస్నిద్దారిమి అబూ మదీనా ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త (స) సహచరుల్లో ఇద్దరు కలుసుకున్నప్పుడు ఒకరికొకరు 'అస్ర్' సూరా వినిపించకుండా విడిపోయేవారు కారు. (తబ్రాని)

ఆయాతుహా ٣ (١٠٣) سُوْرَةُ الْعَصْرِ مَكِّيَّةٌ (١٣) రుకూఅహా ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالْعَصْرِ ۝١ اِنَّ الْاِنْسَانَ لَفِيْ خُسْرٍ ۝٢ اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَتَوَاصَوْا بِالْحَقِّ ۙ وَتَوَاصَوْا بِالصَّبْرِ ۝٣

ع ١

3 ఆయత్‌లు | 103. అల్ అస్ర్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1-3 కాలం సాక్షి, వాస్తవానికి మానవుడు భారీ నష్టంలో ఉన్నాడు; అయితే – విశ్వసించిన వారికి, సత్కార్యాలు చేసే వారికి, పరస్పరం సత్యాన్ని, ధర్మానీ బోధించుకునే వారికి, సహనాన్ని, స్థయిర్యాన్నీ ఉపదేశించుకునే వారికి – ఉంది వినాయింపు.[1] ع١

1. ఈ సూరాలో, కాలాన్ని సాక్షిగా పెట్టి మనిషి భారీ నష్టంలో ఉన్నాడని, ఈ నష్టాన్నుండి తప్పించుకోగల వారు నాలుగు గుణాలు కలవారు మాత్రమేనని ప్రకటించడం జరిగింది: 1) విశ్వాసం, 2) సత్కార్యాచరణ 3) పరస్పర సత్యబోధన 4) పరస్పర స్థయిర్యోపదేశం. దీని ఒక్కొక్క అంశాన్ని వివరంగా పరిశీలిస్తేనే ఈ దైవ వచనంలోని పరిపూర్ణ భావం సుబోధకమవుతుంది.

ప్రమాణం విషయంలో మేము ఇంతకు పూర్వం కూడా అనేకసార్లు విశదీకరించాము. అల్లాహ్ తన సృష్టిలో దేని ప్రమాణం చేసినా దాని గొప్పదనం కారణంగానో, దాని విశిష్టత మూలంగానో, దాని వైచిత్రి వల్లనో కాదు. దైవం రుజువు చెయ్యాలని అభిలషించే విషయానికి అది ఆధారభూతమయి ఉంటుంది. కాగా, కాలం సాక్షి అన్న దానికి భావం పై నాలుగు గుణాలున్న వారు తప్ప మానవుడు మహా నష్టంలో ఉన్నాడు అనే యదార్థానికి కాలమే సాక్షిగా ఉంది అని చెప్పడమన్నమాట.

కాలం అన్న పదం గడిచిన కాలం అన్న భావంలోనూ, నడుస్తున్న కాలం అనే అర్థంలోనూ ప్రయోగించబడుతుంది. వర్తమానం అన్నది నిజానికి పెద్ద కాల వ్యవధికాదు. వర్తమానంలోని ప్రతి క్షణం గతించి భూత కాలమయిపోతోంది. వచ్చే ప్రతి క్షణం భవిష్యత్తును వర్తమానం, పోతూ వర్తమానాన్ని భూతకాలంగా మార్చివేస్తోంది. ఇక్కడ కేవలం కాలం సాక్షిగా అనడం వల్ల ఈ రెండు కాలాలూ ఇందులో చేరి ఉన్నాయనవచ్చు. గతించిన కాలాన్ని సాక్షిగా నిలబెట్టడం అంటే, మానవ చరిత్రే దీనికి సాక్ష్యం అన్నమాట. ఈ సుగుణాలు లేని వారంతా కడకు నష్టానికి గురవకతప్పలేదు. నడుస్తున్న కాలం సాక్షి అనే భావాన్ని అర్థం చేసుకోవడానికి ముందు ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఇప్పుడు గడుస్తున్న కాలం వాస్తవానికి, ఒక్కొక్క వ్యక్తికీ, ఒక్కొక్క జాతికీ ప్రపంచంలో పని చేసేందుకు ఇచ్చిన గడువు. ఇది విద్యార్థికి పరీక్ష వ్రాయడానికి ఇవ్వబడిన వ్యవధి లాంటిది. ఈ సమయం ఎంత వేగంగా సాగిపోతుందో అంచనా వెయ్యాలంటే కాస్సేపు గడియారంలో సెకను ముల్లు కదలికను గమనిస్తే బోధపడుతుంది. వాస్తవానికి ఒక సెకను కూడా పెద్ద కాల పరిమాణమే. ఈ ఒక్క సెకనులోనే వెలుగు ఒక లక్షా ఎనభయి ఆరు వేల మైళ్లు ప్రయాణం చేస్తుంది. ఇంకా దేవుని సృష్టిలో దీనికన్నా వేగంగా పయనించగల వస్తువులు అనేకం ఉండవచ్చు. అవి మన జ్ఞాన పరిధిలోకి ఇంకా రాలేదేమో. ఇంతకూ గడియారంలోని సెకను ముల్లు కదలికే కాలవేగం అనుకున్నప్పటికీ, మనం

చేసే మంచి లేదా చెడు పనులన్నీ, మనం నిమగ్నమయి ఉండే కార్యక్రమాలన్నీ, ప్రపంచంలో పనిచేసేందుకు మనకు ఇచ్చిన పరిమిత వయో వ్యవధిలోనే సంభవిస్తాయనే విషయం గమనిస్తే, మన అనలు సంపద వేగంగా పరిగెడుతున్న ఈ సమయమే అని అర్థమవుతుంది. ఇమామ్ రాజీ ఒక మహనీయుని సూక్తిని ఇలా ఉటంకించారు. "నేను అస్ర్ సూరా భావాన్ని మంచు దిమ్మలు (ఐసు) అమ్మేవాని ద్వారా అర్థం చేసుకున్నాను. అతను బజారులో, 'పెట్టుబడి అంతా కరిగిపోతూ ఉన్న ఈ మనిషి పైన కనికరించండి, పెట్టుబడి అంతా కరిగిపోతూ ఉన్న ఈ మనిషిపైన కనికరించండి' అని కేకలు వేస్తూ ఉన్నాడు. అది విన్న నేను, وَالْعَصْرِ إِنَّ الْإِنسَانَ لَفِي خُسْرٍ (కాలం సాక్షి, వాస్తవానికి మానవుడు భారీ నష్టంలో ఉన్నాడు) అనే వచనానికి భావం ఇదే అని గ్రహించాను. మానవునికి ఇచ్చిన వయో వ్యవధి మంచు దిమ్మలా వేగంగా కరిగిపోతోంది, దాన్ని వ్యర్థం చేస్తే లేదా తప్పుడు పనుల్లో వెచ్చిస్తే అదే మానవుని **خسارہ మహానష్టం** అని అనుకున్నాను." ఈ విధంగా, ఈ సూరాలో వర్తమాన కాలం సాక్షిగా చెప్పిన విషయం, వేగంగా సాగే కాలం సాక్ష్యం పలుకు తోంది అన్నది: ఈ నాలుగు లక్షణాలు లేని మానవుడు తన వయో వ్యవధిని ఏ పనుల్లో వ్యయపరుస్తున్నాడో అవన్నీ నష్టం చేకూర్చే వ్యాపారాలే. ఈ నాలుగు లక్షణాలు కలిగి వ్యవహరించే వారే లాభసాటి వ్యాపారం చేసుకున్నవారు. పరీక్ష సమయాన్ని, జవాబు వ్రాయడానికి బదులు మరోలా వ్యర్థం చేసే విద్యార్థికి గడియారాన్ని చూపిస్తూ, 'సాగిపోతున్న కాలం నీవు నష్టపోతున్నా వని చాటుతోంది' అని హెచ్చరించడం లాంటిదే ఇది. ప్రతి క్షణాన్నీ పరీక్షా పత్రం వ్రాయడంలో గడిపే విద్యార్థియే లాభం పొందుతాడు.

'మానవుడు' అనే పదం ఏక వచనమే అయినా తరువాతి వాక్యంలో అతన్ని ఆ నాలుగు గుణాలు కలవారితో వేరు చెయ్యడం జరిగింది. అందువల్ల ఇక్కడ మానవుడు అనే పదం జాతి వాచకంగా ప్రయోగించబడిందని అనుకోవాలి. అది వ్యక్తులు, వర్గాలు, జాతులు, మానవాళి అంతటికీ సమంగా వర్తిస్తుంది. ప్రస్తావిత నాలుగు గుణాలు లేనివారెవరయినా నష్టంలోఉన్నారన్న సూత్రం అన్నిటా వర్తిస్తుంది. ఈ గుణాలు లేనివారు ఒక వ్యక్తి అయినా, ఒక జాతి అయినా, ప్రపంచంలోని మానవులంతా అయినా అందరికీ వర్తిస్తుంది. విషం మానవునికి హానికరం అని సిద్ధాంతీకరిస్తే దాని భావం, విషం ఎట్టి పరిస్థితిలోనూ హానికరమే అన్న మాట; దాన్ని ఒక వ్యక్తి పుచ్చుకున్నా ఒక జాతి లేదా ప్రపంచ మానవులంతా కలసికట్టుగా పుచ్చుకున్నా అంతే. విషంలోని హానికర లక్షణం తిరుగులేనిది; దాన్ని ఒక వ్యక్తి మ్రింగాడా లేదా ఒక జాతి మ్రింగాలని నిర్ణయం తీసుకున్నదా, లేదా ప్రపంచ ప్రజలంతా కలిసి విషం పుచ్చుకోవాలనే ఏకాభిప్రాయానికి వచ్చారా అన్న అంశం వల్ల ఏ వ్యత్యాసమూ ఏర్పడదు. అదే విధంగా ఈ విషయం కూడా తిరుగులేనిది: ప్రస్తావిత నాలుగు గుణాలు లేకుండా మనిషి జీవించడం నష్టదాయకం. ఒక వ్యక్తి లేదా ఒక జాతి లేదా ప్రపంచ మానవాళి అంతా కలసి దైవ తిరస్కారానికి, దురాచరణకు, పరస్పరం అసత్యాన్నీ అధర్మాన్నీ బోధించుకోవడానికి, పరస్పరం మనోకాంక్ష లకు ఊడిగం చేయాలని ఉపదేశించుకోవడానికి నిర్ణయించుకుంటే కలిగే నష్టంలో ఎలాంటి వ్యత్యాసం వాటిల్లదు.

ఇక **خسارہ** 'నష్టం' అనే పదం దివ్యఖుర్ఆన్‌లో ఏ భావంలో ప్రయోగించబడిందో చూదాలి. నిఘంటువు ప్రకారం 'నష్టం' అన్నది 'లాభ'నికి వ్యతిరేక పదం. వాణిజ్య పరిభాషలో ఈ పదాన్ని వ్యాపారంలో నష్టం వచ్చినప్పుడూ ప్రయోగిస్తారు, మొత్తం వ్యాపారమే నష్టానికి గురయ్యే సందర్భంలోనూ ప్రయోగిస్తారు. ఇంకా మనిషి తన పెట్టుబడి అంతా పోగొట్టుకుని దివాలా తీసినప్పుడు కూడా ఈ పదాన్నే వాడుతారు. దివ్యఖుర్ఆన్ ఇదే పదాన్ని తన ప్రత్యేక పారిభాషిక పదంగా మార్చుకుని సాఫల్యానికి వ్యతిరేకార్థంలో ప్రయోగిస్తుంది. దివ్యఖుర్ఆన్ సాఫల్య భావన కేవలం ప్రాపంచిక సంపదకే పరిమితం కాక ప్రపంచం మొదలుకుని పరలోకం వరకు మానవుని నిజ విజయ సాఫల్యాలకు వర్తిస్తుంది. అదే విధంగా దాని 'నష్ట' భావన కూడా కేవలం ప్రాపంచిక వైఫల్యం దౌర్భాగ్యాల భావానికి పరిమితం కాదు, ప్రపంచం నుంచి పరలోకం వరకు విస్తరించిన నిజమయిన నిష్ఫలత, పరాజయాలకు వర్తిస్తుంది. సఫలత, నిష్ఫలతల ఖుర్ఆన్ ప్రమాణాలను, దాని భావనల్ని మేము ఇంతకు పూర్వం పలు చోట్ల వివరించాము. అందువల్ల వాటిని పునరుద్ఘాటించ నవసరం లేదు. (చూడండి: ఖుర్ఆన్ అవగాహనం సం. 3, అల్ ఆరాఫ్ : పాదసూచి 9, అల్ అన్‌ఫాల్: పాదసూచి–30; యూనుస్ : పాదసూచి 23; సం. 4, బనీ ఇస్రాయీల్ : పాదసూచి 102; సం. 5, అల్ హజ్జ్ : పాదసూచి 17; సం. 5 అల్ మూ'మినూన్:

1,2,11,50; సం.6, లుక్మాన్ : పాదసూచి 4; సం.7, అజ్ జుమర్ : 34)

దీనితోపాటు మరో విషయాన్ని కూడా బాగా అర్థం చేసుకోవాలి. ఖుర్ఆన్ దృష్టిలో మానవుని నిజమయిన లాభం పరలోక సాఫల్యమే, అలాగే నిజమయిన నష్టం పరలోక నిష్ఫలతే. కాని ప్రపంచంలో మనుషులు సాఫల్యమని భావించేది వాస్తవానికి సాఫల్యం కాదు. దాని పరిణామఫలం ఈ ప్రపంచంలోనే నష్టంగా ఎదురవుతుంది. జనులు నష్టంగా భావించేది వాస్తవంగా నష్టం కాదు ఈ ప్రపంచంలో అదే సాఫల్యానికి సోపానం కావచ్చు. ఈ యదార్థాన్ని దివ్యఖుర్ఆన్‌లో అనేక చోట్ల ప్రస్తావించడం జరిగింది. మేము ఆయా చోట్ల దాన్ని విశదీకరించాము కూడా. (చూడండి ఖుర్ఆన్ అవగాహనం, సం.4: అన్ నహ్ల్ : పాదసూచి 99; మర్యమ్ : పాదసూచి 53; తాహా : పాదసూచి 105; సం. 10, అల్ లైల్ : పాద సూచికలు 3,5).

కాబట్టి ఖుర్ఆన్ ఎంతో బలంగా, ఖచ్చితంగా 'వాస్తవానికి మానవుడు ఎంతో నష్టంలో ఉన్నాడు' అని అంటున్నదంటే, ఇహ పరాలలో ఉభయత్రా నష్టమనే దీని భావం; అలాగే అది, ప్రస్తావిత నాలుగు గుణాలున్న వారే ఈ నష్టాన్నుంచి తప్పించు కోగలరని అన్నప్పుడు, ఉభయ లోకాల నష్టాన్నుంచి తప్పించుకుని సాఫల్యం పొందడం అనే భావం.

ఇక ఈ సూరా ప్రకారం, మానవునికి నష్టాన్నుంచి సురక్ష కల్పించే ఆ నాలుగు గుణాలను పరిశీలించడం అవసరం.

ఇందులో మొదటి గుణం 'ఈమాన్' లేదా (ఇస్లామ్ పట్ల) విశ్వాసం. ఈ పదం దివ్యఖుర్ఆన్‌లో కొన్ని చోట్ల కేవలం నోటితో విశ్వాస ప్రకటన అనే భావంలో కూడా ప్రయోగించబడింది. (ఉదాహరణకు అన్ నిసా: 137; అల్ మాఇద : 54; అల్ అన్ ఫాల్ : 20, 27; అత్ తౌబా : 38; అన్ నఫ్: 2) కాని 'విశ్వాసాన్ని' నిండు హృదయంతో అంగీకరించడం, దాని పట్ల గట్టి నమ్మకం కలిగి ఉండటం అనే అర్థంలోనే దీని వాస్తవ ప్రయోగం జరిగింది. అరబీ భాషలోనూ ఈ పదానికి అర్థం ఇదే. నిఘంటువులో اٰمَنَ بِهٖ 'ఆమన బిహీ' అనే మాటకు అర్థం صَدَّقَهٗ وَاعْتَمَدَ عَلَيْهِ 'అతన్ని ధ్రువీకరించాడు', 'అతని పైన నమ్మకం కలిగి ఉన్నాడు' అని వస్తుంది. అలాగే اٰمَنَ بِهٖ 'ఆమన బిహీ' అన్న దాని అర్థం اٰيَقَنَ بِهٖ 'అయికన బిహీ' 'అతన్ని దృఢంగా విశ్వసించాడు' అని. ఖుర్ఆన్ వాస్తవంలో నిజమయిన 'విశ్వాసం'గా పేర్కొనే విశ్వాసాన్ని క్రింది ఆయత్‌లలో పూర్తిగా విశదీకరించడం జరిగింది.

విశ్వాసులంటే వాస్తవానికి అల్లాహ్‌ను, ఆయన సందేశహరుణ్ణి విశ్వసించి తిరిగి ఎలాంటి శంకకు లోనవని వారు. (అల్ హుజురాత్ : 15)

ఎవరయితే అల్లాహ్ మాత్రమే మా ప్రభువు అని పలికి దానిపైన నుస్థిరంగా నిలబడ్డారో వారు. (హా మీమ్ అస్ సజ్దా : 30)

వాస్తవానికి, విశ్వాసులయిన వారి హృదయాలు అల్లాహ్ సంస్మరణ చేసినప్పుడు కంపిస్తుంటాయి. (అల్ అన్‌ఫాల్ : 2)

విశ్వసించిన వారు అల్లాహ్ పట్ల ప్రేమలో అందరినీ మించిన వారు. (అల్ బకర : 165)

కాగా (ప్రవక్తా), కాదు, నీ ప్రభువుపైన ఒట్టు, వారు ఎప్పటికీ విశ్వాసులు కారు – వారు తమ పరస్పర విభేదాలలో నిన్ను తీర్పరిగా ఒప్పుకోసంత వరకు, నీవు చేసిన తీర్పు పట్ల తమ అంతరంగాల్లోనూ ఎలాంటి సంకోచభావం లేకుండా నిండు హృదయంతో దాన్ని అంగీకరించనంతవరకు – వారు విశ్వాసులు కారు. (అన్ నిసా : 65)

ఇంతకన్నా అధికంగా దిగువ పేర్కొన్న ఆయత్‌లో నోటి విశ్వాసాంగీకారంలోనూ నిజమయిన విశ్వాసంలోనూ గల వ్యత్యాసాన్ని వ్యక్తం చెయ్యడం జరిగింది. నిజమయిన విశ్వాసమే కావాలి, నోటి అంగీకారం కాదు అని తెలుపడం జరిగింది:

విశ్వసించిన జనులారా! అల్లాహ్‌నూ ఆయన ప్రవక్తనూ విశ్వసించండి. (అన్ నిసా : 136)

పోతే, విశ్వసించడం అంటే వేటిని విశ్వసించడం అనే ప్రశ్నను పరిశీలించవలసి ఉంది. దివ్యఖుర్ఆన్‌లో ఈ విషయాన్నీ పూర్తిగా విడమర్చి వివరించడం జరిగింది. విశ్వాసం అంటే ప్రథమంగా అల్లాహ్‌ను నమ్మడం. కేవలం ఆయన అస్తిత్వాన్ని నమ్మడం మటుకే కాదు, ఆయన ఒక్కడే దేవుడు అన్న భావంలో నమ్మడం. దైవత్వంలో ఆయనకు సహవర్తులూ సమానులూ ఎవ్వరూ లేరని, మనిషి చేసే ఆరాధనకు, దాస్యానికి, విధేయతకు ఆయన ఒక్కడే అర్హుడని, 'విధి'ని మెరుగుపరిచేవాడయినా చెరుపుచేసేవాడయినా

ఆయనేసని, దాసుడయిన మానవుడు దేనికొరకయినా ఆయననే ప్రార్థించాలని, ఆయనపైనే భరోసా చెయ్యాలనీ విశ్వసించడం. విధి నిషేధాల ఆదేశాలనిచ్చేవాడు ఆయనేనని, ఆయన ఆదేశాలను పాటించడం, ఆయన వారించిన దానికి దూరంగా ఉండటం దానుని విధి అని నమ్మడం. ఆయన సర్వం చూసేవాడు, సమస్తం వినేవాడు అనీ, మనిషి చేసే చర్యలే కాదు ఆ చర్యల వెనుక దాగివున్న ఉద్దేశ్యాలు, సంకల్పాలు కూడా ఆయనకు రహస్యాలు కావు అని విశ్వసించడం అన్నమాట.

రెండవది, దైవ సందేశహరుని విశ్వసించడం. ఆయన దైవం నియమించిన మార్గదర్శకుడు అని, కార్యనిర్దేశకుడు అని నమ్మడం. ఆయన బోధించిన ఏ విషయం అయినా అది అల్లాహ్ పక్షాన బోధించినదే అని, అది సత్యమయినదీ ధర్మమయినదీ అని, దాన్ని స్వీకరించడం మానవుల విధి అని నమ్మడం. ఇది దైవదౌత్యం పట్ల విశ్వాసం. ఈ విశ్వాసంలోనే, దైవదూతల పట్ల విశ్వాసం, దైవప్రవక్తల పట్ల విశ్వాసం, దైవగ్రంథాల పట్ల విశ్వాసం, దివ్య ఖుర్‌ఆన్ పట్ల విశ్వాసం కూడా చేరి ఉన్నాయి. ఎందువల్లనంటే ఇవన్నీ దైవ సందేశహరుడు అందజేసిన బోధనల్లోనివే.

మూడవది, పరలోకాన్ని విశ్వసించడం. అంటే మానవుని ప్రస్తుత తొలి జీవితమే కడపటి జీవితం కాదు. మానవుడు మరణించిన తరువాత మళ్ళీ బ్రతికి లేవవలసి ఉంది. తాను ప్రపంచంలో చేసిన సకల చర్యల లెక్క దైవానికి చూపవలసి ఉంది. ఈ విచారణ పరిశీలనల్లో సజ్జనులుగా పరిగణించబడిన వారికి సఫలితమూ, దుష్టులుగా నిర్ణయించబడిన వారికి శిక్ష లభించవలసి ఉంది. ఈ విశ్వాసం, నైతికతకు, సచ్ఛీలతకు, సచ్చరితకు ఒక పటిష్ఠమయిన పునాదిని అందజేస్తుంది. దీని ఆధారంగా ఒక పరిశుద్ధమయిన జీవన సౌధం నిర్మించడం సుసాధ్యమవుతుంది. ఈ విశ్వాసం సమూలంగా లేని చోట మానవుని జీవితం బాహ్యంలో ఎంత అందంగా కనిపించినా దాని స్థితి లంగరులేని నావ లాంటిదే. అది అలల తాకిడికి తేలుతూనే పోతుంది. దానికి ఎక్కడా నిలకడ అంటూ ప్రాప్తం కాదు.

విశ్వాసం తరువాత, మానవుణ్ణి నష్టాన్నుండి రక్షించే రెండవ గుణం **'సాలిహాత్'** (సత్కార్యాలు) ఆచరించడం. **'సాలిహాత్'** అన్న పదం సకల సదాచరణలకు వర్తించే సమగ్రమయిన పదం. సత్కార్యం అన్నది, మంచి అన్నది ఏదీ దీని పరిధికి వెలుపల లేదు. కాని ఖుర్‌ఆన్ ప్రకారం, పునాదిలో విశ్వాసం అన్నది లేనంత వరకు, అది దైవం, దైవప్రవక్త అందజేసిన మార్గదర్శకత్వం అనుసరణలో చెయ్యనంత వరకు ఏ ఆచరణ అయినా సత్కార్యం అనిపించుకోదు. అందువల్లనే దివ్యఖుర్‌ఆన్‌లో సత్కార్యం ప్రస్తావన ఉన్న ప్రతి చోటా విశ్వాస ప్రస్తావన కూడా వచ్చింది. ఈ సూరాలోనూ దాని ప్రస్తావన విశ్వాసం తరువాతనే వచ్చింది. విశ్వాసం లేకుండా ఏ ఆచరణనయినా సత్కార్యంగా పేర్కొనడం అన్నది ఖుర్‌ఆన్‌లో ఎక్కడా జరగలేదు. విశ్వాసం లేకుండా చేసే సత్కార్యానికి ఎలాంటి సఫలితమయినా లభిస్తుందన్న హామీ నివ్వడమూ జరగలేదు. మరోవైపున 'విశ్వాసం' నమ్మదగింది కావాలంటే, ప్రయోజనకరం కావాలంటే, అది నిజమయినదనడానికి మనిషి తన ఆచరణ ద్వారా దాన్ని నిరూపించాలి. సదాచరణలేని విశ్వాసం కేవలం ఒక ప్రకటన మాత్రమే. ఈ ప్రకటన చేసి దైవం, దైవప్రవక్త చూపిన విధానాన్ని కాదని నడుచుకునే మనిషి, తన ప్రకటనను తానే క్రియాత్మకంగా ఖండిస్తున్నాడన్నమాట. విశ్వాసం సదాచరణల సంబంధం విత్తనం-చెట్టు లాంటిది. విత్తనం నేలలో లేకపోతే చెట్టు మొలవదు. కాని విశ్వాసం నేలలో ఉన్నా చెట్టు మొలవకపోతే విత్తనం భూస్థాపితమయిపోయిందన్నమాట. ఈ కారణంగానే దివ్యఖుర్‌ఆన్ అందజేసే శుభవార్తలన్నీ విశ్వసించి సత్క్రియలు ఆచరించే వారికే ఉద్దేశించబడ్డాయి. ఆ మాటే ఈ సూరాలోనూ చెప్పడం జరిగింది. మనిషిని నష్టాన్నుండి కాపాడడానికి విశ్వాసం తరువాత అవసరమయిన రెండవ గుణం, సత్కార్యాలను (సాలిహాత్‌ను) ఆచరించడం. మరో మాటలో చెప్పాలంటే సదాచరణ లేకుండా కేవలం విశ్వాసం మనిషిని నష్టాన్నుండి కాపాడజాలదన్నమాట.

పైన పేర్కొన్న రెండు లక్షణాలూ ఒక వ్యక్తిలో తప్పక ఉండవలసినవి. 'నష్టాన్ని తప్పించుకోవడానికి వీటి తరువాత ఈ సూరాలో, మరి రెండు లక్షణాలు అవసరమని పేర్కొనడం జరిగింది. ఆ రెండు గుణాలు ఇవి : విశ్వసించి సదాచరణ చేసే వ్యక్తులు పరస్పరం సత్యాన్ని బోధించుకోవాలి, సహనాన్ని ఉపదేశించుకోవాలి. భావమేమిటంటే, ఒకటి, విశ్వసించి సదాచరణ చేసేవారు అసలు వేర్వేరు వ్యక్తులుగా ఉండనేరాదు. వారి కలయిక వల్ల విశ్వాసుల, సదాచారుల ఒక సత్‌సమాజం

ఉనికిలోకి రావాలి. రెండవది ఈ సమాజంలోని ప్రతి వ్యక్తీ సమాజం చెడి పోకుండా కాపాడవలసిన తన బాధ్యతను గుర్తించాలి. అందువల్ల సమాజంలోని వ్యక్తులందరిపైనా ఈ బాధ్యత పడుతుంది – వారు ఒకరికొకరు సత్యాన్నీ సహనాన్నీ ఉపదేశించుకుంటూ ఉండాలి.

'హక్' – ('సత్యం' 'ధర్మం') అన్న పదం 'బాతిల్' (అసత్యం, మిథ్య) అన్న పదానికి వ్యతిరేకార్థమున్న పదం. సాధారణంగా ఇది రెండు అర్థాల్లో ప్రయోగించబడుతుంది. ఒకటి, సరయినది, నిజమయినది, న్యాయబద్ధమయినది, ధర్మమయినది, యదార్థ మయి నది – అది నమ్మకాలు, విశ్వాసానికి సంబంధించిన విషయ మయినా కావచ్చు, ప్రాపంచిక విషయాలకు సంబంధించి నదయినా కావచ్చు. రెండు, మనిషి విధిగా నెరవేర్చవలసిన 'హక్కు'– ఆ హక్కు దైవానికి సంబంధించినదయినా కావచ్చు, తోటి మానవులదయినా కావచ్చు, లేదా స్వయంగా తన ఆత్మహక్కు అయినా కావచ్చు. కాబట్టి ఒకరికొకరు 'హక్' లేదా సత్యాన్నీ ధర్మాన్నీ బోధించుకోవడమంటే విశ్వాసుల సమాజం అచేతన సమాజం కాకూడదు. అందులో అసత్యం, మిథ్యా వాదాలు తలెత్తుతూ, సత్యానికి వ్యతిరేకంగా పడగ విప్పుతూ ఉన్నప్పటికీ జనులు కిమ్మనకుండా మౌన ప్రేక్షకుల్లా ఉండిపోయే సమాజం అది కాకూడదు. ఆ సమాజంలో నిత్య చేతనా స్రవంతి ప్రవహిస్తూ ఉండాలి. ఎప్పుడు, ఎక్కడ అసత్యం తలెత్తినా సత్యవాక్కు పలికే వారు దానికి ఎదురుగా నిలవాలి. సమాజంలోని ప్రతి వ్యక్తీ స్వయంగా సత్యప్రియుడయి, నీతిమంతుడూ నిజాయితీ పరుడయి, న్యాయశీలుడయి, హక్కుదారుల హక్కులు నెరవేర్చేవాడయి ఉండడం మాత్రమే కాక ఇతరులకూ ఈ నడవడిని బోధించేవాడయి ఉండాలి. ఈ విషయమే సమాజాన్ని నైతిక పతనాన్నుండి కాపాడే హామీనిస్తుంది. ఈ చేతనా జీవం ఏ సమాజంలోనయినా లోపిస్తే అది 'నష్టానికి గురి కాకుండా తప్పించుకోజాలదు. సమాజంలో సత్యం క్రొక్కివేయబడుతుండగా చూస్తూ మిన్నకున్నవారు కూడా సత్యంపైన స్థిరంగా ఉన్నప్పటికీ, నష్టానికి గురిఅయ్యే ఈ జనంలో చేరిపోతారు. ఈ విషయాన్ని 'మాఇదా' సూరాలో ఇలా తెలుపడం జరిగింది: ఇస్రాయీల్ సంతతి వారిని హజ్రత్ దావూద్, మర్యమ్ సుతుడు హజ్రత్ ఈసా ద్వారా శపించడం జరిగింది. ఈ అభిశాపానికి కారణం, వారి సమాజంలో అపరాధాలు, పాప కార్యాలు, దౌర్జన్యాలు సర్వసాధారణమయిపోయి, జనులు ఒకరినొకరు చెడు చేష్టల నుండి నిరోధించడాన్ని మానుకోవడం (ఆయత్‌లు 78,79). అరాఫ్ సూరాలో ఈ విధంగా ఉంది: బనీ ఇస్రాయీల్ 'సబ్బ్' ఆదేశాలను విచ్చలవిడిగా ఉల్లంఘించి చేపలు పట్టడం మొదలెట్టి నప్పుడు శిక్ష అవతరించింది. ఆ శిక్ష నుండి కేవలం, ఈ పాప కార్యాన్నుండి జనుల్ని వారించే వారు మాత్రమే రక్షించబడ్డారు (ఆయత్‌లు 163–166). ఈ విషయాన్ని 'అన్ఫాల్' సూరాలో ఇలా పేర్కొనడం జరిగింది, "తప్పించుకోండి ఆ ఉపద్రవం నుంచి, దాని పరిణామం ప్రత్యేకంగా కేవలం మీలో పాపం చేసినవారి వరకే పరిమితం కాదు"(ఆయత్ 25). అందువల్లనే సత్కార్యాలు చేయాలని బోధించడం, దుష్కార్యాల నుండి వారించడం ముస్లిం సముదాయం విధ్యుక్త ధర్మంగా నిర్ణయించడం జరిగింది (ఆలి ఇమ్రాన్: 104). ఈ విధిని నిర్వర్తించే సముదాయాన్ని ఉత్తమ సముదాయంగా పేర్కొనడమూ జరిగింది (ఆలి ఇమ్రాన్: 110).

విశ్వాసులు, వారితో కూడిన సమాజాన్ని నష్టం నుండి కాపాడేందుకు సత్యబోధనతోపాటు అనివార్య నిబంధనగా పేర్కొన్న అంశం, ఈ సమాజంలోని వ్యక్తులు ఒకరికొకరు సహన స్థయిర్యాలను ఉపదేశించుకోవాలి అనేది. అంటే సత్య మార్గానుసరణలో, సత్య సమర్థనలో ఎదురయ్యే చిక్కులలో, ఆ మార్గాన మనిషి ఎదుర్కొనే కష్టాలు, నష్టాలు, ఆపదలు, పడవలసి వచ్చే శ్రమ, పడలుకోవలసి వచ్చే అవకాశాలు–వీటినన్నింటినీ ఎదురొడ్డి స్థయిర్యంతో నిలబడాలని వారు ఒకరికొకరు ఉపదేశించుకోవాలి. ఆ పరిస్థితుల్ని సహనంతో భరించేందుకు వారిలోని ప్రతి వ్యక్తీ మరో వ్యక్తికి ధైర్యం కూడగట్టాలి. (మరిన్ని వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం సం.9, అద్ దహ్ర్ : పాదసూచి 16; సం.10, అల్ బలద్ : పాదసూచి 14 చూడండి).

ప్రవేశిక

104. అల్ హుమజహ్

పేరు : సూరా తొలి ఆయత్‌లోని పదం క్రఱ్ఱ **'హుమజహ్'**నే ఈ సూరా పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం : ఈ సూరా మక్కీ అన్న విషయంలో వ్యాఖ్యాత లందరికీ ఏకాభిప్రాయం ఉంది. దీని విషయం, శైలి పరిశిలిస్తే ఇది కూడా మక్కా కాలంలోనూ ప్రారంభంలో అవతరించిన సూరాలలోనిదే అని అవగతమవుతోంది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : అజ్ఞాన కాలపు సమాజంలో ధన పూజారులయిన శ్రీమంతుల్లో కానవచ్చే కొన్ని నైతిక రుగ్మతల్ని ఇందులో ఖండించడం జరిగింది. ఈ రుగ్మతలు, తమ సమాజంలో ఉన్నాయన్న విషయం ప్రతి అరబ్బుకూ తెలిసినదే. వాటిని అందరూ చెడులుగానే ఎంచేవారు. వీటిని మంచి లక్షణాలుగా భావించేవారు ఒక్కరూ లేరు. ఈ జుగుప్సాకరమయిన లక్షణాలను ముందుంచిన తరువాత ఇటువంటి చరిత్రగల వారికి పరలోకంలో ఎటువంటి పరిణామం సంభవిస్తుందో తెలుపడం జరిగింది. ఈ రెండు విషయాలు (ఒక వైపున ఈ శిల స్వభావాలు, మరో వైపున పరలోకంలో వాటి పరిణామం) వివరించిన తీరు వల్ల శ్రోత మనస్సు, ఇలాంటి పాత్రల అంతిమ పరిణామం ఇలాగే జరగాలనే నిర్ణయానికి తప్పక వస్తుంది. అయితే ప్రపంచంలో ఇలాంటి పాత్రలు నిర్వహించే వారికి ఎలాంటి శిక్షా లభించదు, పైగా వారు మూడు పువ్వులూ ఆరుకాయలుగా ప్రవర్ధమానమవుతూనే కనిపిస్తారు గనుక పరలోక స్థాపన ఎట్టి స్థితిలోనూ అనివార్యం అనే నిర్ణయానికీ వస్తుంది శ్రోత మనస్సు.

'జల్‌జాల్' సూరానుండి ఈ సూరా వరకు ఉన్న సూరాల క్రమంలో ఈ సూరాను పెట్టి చూస్తే, మక్కా పుణ్యపురి ప్రారంభకాలంలో ఏ విధంగా ఇస్లామ్ మౌలిక విశ్వాసాలను, దాని నైతిక శిక్షణల్ని జనుల మనస్థాపితం చేయడం జరిగిందో బాగా అర్థం చేసుకోవచ్చు. జల్జాల్ సూరాలో, పరలోకంలో మానవుని ఆచరణాపత్రం ఆసాంతం అతని సమక్షంలో పెట్టడం జరుగుతుందని, రవ్వంత సత్కార్యం అయినా దుష్కార్యం అయినా అతను ప్రపంచంలో చేసినదేదయినా అతని ముందుకు రాకుండా ఉండదని చెప్పడం జరిగింది. **'ఆదియాత్'** సూరాలో, ఆనాడు అరేబియాలో పెచ్చరిల్లి పోయిన దోపిడి, దుండగాలు, రక్తపాతం, వినాశాలను ఎత్తిచూపి, దైవం ప్రసాదించిన శక్తుల ఈ దుర్వినియోగం ఆయన పట్ల పరమ కృతఘ్నత అవుతుందనే స్పృహ కలగచెయ్యడం జరిగింది. ఆ తరువాత, వ్యవహారం ఇహలోకంతో ముగియదని, మరణానంతరం మరో జీవితంలో మీరు చేసిన ఈ చేష్టలే కాదు మీ ఉద్దేశ్యాలను సయితం పరిశిలించడం జరుగుతుందని, దాని ప్రకారం ఎవరు ఎలాంటి వ్యవహారానికి అర్హులవుతారో మీ ప్రభువుకు బాగా తెలుసు అని వివరించడం జరిగింది. **'కారిఆ'** సూరాలో ప్రళయ వర్ణన చేసిన తరువాత, పరలోకంలో మానవుడు మంచి పరిణామాన్నయినా చెడ్డ పరిణామాన్నయినా చివరగా ఎదుర్కోవడం అన్నది అతని సత్కార్యాల త్రాసు పళ్లెరం బరువుగా ఉందా లేదా తేలికగానా అన్న విషయంపైన ఆధారపడి ఉంటుందని హెచ్చరించడం జరిగింది. **'తకాసుర్'** సూరాలో మనుషుల భౌతిక ప్రియత్వ మనస్తత్వం ఖండించబడింది. దానికి లోనయిన మనుషులు చచ్చే వరకు కేవలం ప్రాపంచిక ప్రయోజనాలు, సుఖాలు, రుచులు, హోదాలు, స్థానాలను ఇతోధికంగా పొందేందుకు, ఆ దొడులో ఒకరినొకరు మించిపోయే కృషిలో సదా తలమునకలయి ఉంటారు. ఈ ఏమరుపాటు, దాని దుష్పరిణామాన్ని గురించి హెచ్చరించి, ప్రపంచం వర్ధించిన ఎస్తరి కాదని దీన్ని మీరు కోరినంతగా, కోరిన ఎంతగా కాజెయ్యలేరని ప్రజలకు తెలుపడం

జరిగింది. ఇక్కడ మీకు లభించే ఒక్కొక్క వరప్రసాదం గురించి మీరు మీ ప్రభువుకు జవాబు చెప్పుకోవలసి ఉంది- దాన్ని మీరు ఎలా సాధించారో, ఎలా ఉపయోగించారో తెలుపవలసి ఉంది అని జనానికి హెచ్చరించడం జరిగింది. 'అల్ఫ్' సూరాలో మానవాళిలోని ఒక్కొక్క వ్యక్తి, ఒక్కొక్క వర్గం, ఒక్కొక్క జాతి, కడకు మానవ ప్రపంచమంతా నష్టానికి గురయి ఉందని ఖండితంగా చెప్పి వెయ్యడం జరిగింది; వ్యక్తుల్లో విశ్వాసం సదాచరణలు లేకపోతే, వారితో కూడిన సమాజంలో సత్య బోధన, సహన శిక్షణ సర్వసామాన్యంగా జరుగుతూ ఉండకపోతే అలాంటి మానవాళి నష్టాన్ని తప్పించుకోలేదని తెలుపడం జరిగింది. ఆ వెంటనే 'హుమజహ్' సూరా వస్తోంది. ఇందులో అజ్ఞాన కాలపు నాయకత్వపు ఒక మచ్చు తునకను ఎత్తి చూపి ఇలాంటి చరిత్ర గల పాత్ర నష్టకారకం ఎందుకు కాదు? అన్న ప్రశ్న జనుల ముందుకు వస్తుంది.

ఆయాతుహా ٩ (١٠٤) سُوْرَةُ الْهُمَزَةِ مَكِّيَّةٌ (٣٢) రుకూఆహా ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَيْلٌ لِّكُلِّ هُمَزَةٍ لُّمَزَةِ ۝١ الَّذِيْ جَمَعَ مَالًا وَّعَدَّدَهٗ ۝٢ يَحْسَبُ اَنَّ مَالَهٗٓ اَخْلَدَهٗ ۝٣

كَلَّا لَيُنْۢبَذَنَّ فِي الْحُطَمَةِ ۝٤ وَمَآ اَدْرٰىكَ مَا الْحُطَمَةُ ۝٥ نَارُ اللّٰهِ الْمُوْقَدَةُ ۝٦

الَّتِيْ تَطَّلِعُ عَلَى الْاَفْـِٕدَةِ ۝٧ اِنَّهَا عَلَيْهِمْ مُّؤْصَدَةٌ ۝٨ فِيْ عَمَدٍ مُّمَدَّدَةٍ ۝٩ ع ١ ٢٩

9 ఆయత్‌లు | 104. అల్ హుమజహ్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 9 ముప్పు తప్పదు–ఇతరుల(ఎదుట) ఎత్తి పొడుపులూ,(వెనకాల) చాడీలు చెప్పే అలవాటున్న ప్రతి వ్యక్తికీ;[1] అతను ధనం కూడబెడతాడు, దాన్ని మరీ మరీ లెక్కపెట్టి దాచిపెడతాడు.[2] తన సొమ్ము సదా తన వద్దనే ఉంటుందని తలపోస్తాడు.[3] ఎంత మాత్రం కాదు, వాస్తవంగా అతన్ని పిండి పిండి చేసివేసే దానిలో[4] విసిరివేయడం జరుగుతుంది.[5] నీకేం తెలుసు, ఆ పిండి పిండి చేసివేసేదేమిటో? అది అల్లాహ్‌కు చెందిన బాగా ప్రజ్వలించే అగ్ని,[6] అది హృదయాల వరకూ చేరుకుంటుంది.[7] దానిని వారిపైన కప్పి, మూసివేయడం జరుగుతుంది;[8] (ఆ స్థితిలో వారు) ఎత్తయిన స్తంభాల మధ్యన (చిక్కుకుపోతారు).[9] (ع)

1. మూలంలో هُمَزَةٍ لُّمَزَةٍ **'హుమజతిల్లుమజ'** అన్న పదాలున్నాయి. అరబీ భాషలో **హమ్జ్, లమ్జ్** అన్న పదాలు పరస్పరం చాలా సమీపార్థంగల పదాలు. ఒక్కొక్కసారి రెండూ ఒకే అర్థంలో ప్రయోగించబడతాయి. ఒక్కొక్కసారి రెంటిలో అర్థభేదమూ ఉంటుంది. ఆ భేదంలో భాషా నిపుణులే కొందరు **'హమ్జ్'**కు చెప్పే అర్థాన్ని **లమ్జ్** అర్థంగానూ **లమ్జ్**కు చెప్పే అర్థాన్ని **హమ్జ్** అర్థంగానూ చెబుతారు. ఇక్కడ రెండు పదాలూ ఒక్కసారిగా వచ్చినందువల్లనూ **'హుమజతిల్లుమజహ్'** అని ప్రయోగించటంవల్లనూ ఈ రెండు కలిసి అలాంటి వ్యక్తి అలవాటును సూచిస్తున్నాయి. అతను ఇతరుల్ని నీచులుగా, హీనులుగా చూస్తాడు, చూపిస్తాడు. కొందరిని చూసి వ్రేలెత్తి చూపుతాడు, కళ్ళతో సైగలు చేస్తాడు, ఒకరి వంశాన్ని ఎత్తి పొడుస్తాడు, మరొకరి జాతిలో తప్పులెన్నుతాడు, కొందరిని ముఖంపైనే దెబ్బతీస్తాడు, ఇంకొకరిని వెనకాల తూలనాడుతాడు. ఒక్కోచోట చాడీలు చెప్పి చిచ్చుపెడతాడు, మిత్రుల మధ్య రగడ పుట్టిస్తాడు, సోదరుల మధ్య వైషమ్యం సృష్టిస్తాడు. జనులకు చెడ్డ చెడ్డ పేర్లు పెడతాడు. వారిని సూటిపోటి మాటలతో గాయపరుస్తాడు, తప్పులెన్ని బాధపెడతాడు.

2. తొలి వాక్యం తరువాత ఈ రెండవ వాక్యం దానంతట అదే అర్థాన్ని వ్యక్తం చేస్తోంది. ఆ వ్యక్తి జనుల్ని ఇలా కించపరచడం, నీచంగా చూడటం అన్నది తన ధన గర్వం కారణంగా చేస్తాడనేది స్పష్టమవుతోంది. ధనాన్ని ప్రోగుచేస్తాడు అనేందుకు جَمَعَ مَالًا **'జమఅమాలా'** అన్న పదాలు ప్రయోగించబడ్డాయి. ఈ పద బంధంలో ధనాధిక్యతా భావం ఇమిడి ఉంది. ఆ తరువాత 'మరీ మరీ లెక్క పెట్టి దాచే' పదాలు అతని లోభత్వాన్ని, ధన

పూజను చిత్రించి అతని రూపాన్ని మన ముందు ప్రస్ఫుట పరుస్తాయి.

3. దీనికి మరో అర్థం, అతడు తన ధనం తనకు శాశ్వత జీవితాన్ని ప్రసాదిస్తుందని అనుకుంటాడన్నది. డబ్బు కూడబెట్టడం, దాన్ని లెక్కపెట్టి దాచి ఉంచటంలో నిమగ్నుడయిన అతనికి తన మరణమే గుర్తు లేకుండా పోయింది. ఒక రోజున తాను ఇదంతా వదలి, ఖాళీ చేతులతో ప్రపంచం పద్ద సెలవు తీసుకుని పోవలసి ఉంటుందన్న విషయం అతనికి ఎన్నడూ తట్టదు.

4. మూలంలో حُطَمَة **'హుతమ'** అన్న పదం ప్రయోగించ బడింది. దానికి ధాతువు **'హత్మ్'** అన్నది. దీని అర్థం విరగ్గొట్టడం, చితగ్గొట్టడం, ముక్కలు ముక్కలు చేసివెయ్యడం అన్నది. నరకానికి ఈ పేరు పెట్టడానికి కారణం, అందులో ఏది వేసినా అది తన లోతుల వల్లనూ, అగ్ని వల్లనూ దాన్ని విరచివేయడం.

5. మూలంలో لَيُنۢبَذَنَّ **'లయున్‌బజన్న'** అని సెలవియ్యడం జరిగింది. نَبْذ **'నబ్జ్'** అనే పదాన్ని అరబీ భాషలో ఏ వస్తువు నయినా విలువలేనిదిగా, హీనమయినదిగా భావించి పారవెయ్య దానికి ప్రయోగిస్తారు. దీని ద్వారా వ్యక్తమయ్యే సూచన, అతను తన సంపత్తి కారణంగా ప్రపంచంలో తన్ను తాను గొప్ప వానిగా భావిస్తాడు, కాని ప్రళయ దినాన అతన్ని అసహ్యంగా నరకంలో పడవెయ్యడం జరుగుతుంది అన్నది.

6. దివ్యఖుర్‌ఆన్‌లో ఇక్కడ ఒక్కచోట తప్ప మరెక్కడా నరకాగ్నిని అల్లాహ్ అగ్నిగా పేర్కొనలేదు. ఇక్కడ దాన్ని అల్లాహ్‌కు చెందినదని చెప్పడం వల్ల వ్యక్తమయ్యేది, కేవలం దాని వినాశకర శక్తి ఒక్కటే కాదు, దాని ద్వారా మరో విషయం కూడా ద్యోతకమవుతుంది. ప్రాపంచిక సంపదలు పొంది గర్వం అహంకారాలకు లోనయ్యే వారిని అల్లాహ్ ఎంత ద్వేషంతో ఎంత ఆగ్రహంతో చూస్తాడో! లేకపోతే ఆయన వారిని పడవేసే అగ్నిని ప్రత్యేకంగా తన అగ్ని అని అంటాడా?

7. మూలంలో تَطَّلِعُ عَلَى **'తత్తలిఉ అలల్ అఫ్‌ఇద'** అని ఉంది. **'తత్తలిఉ'** అన్నది اطِّلاع **'ఇత్తిలా'** నుండి ఉద్భవించింది. దానికి ఒక అర్థమేమో ఎక్కడం, పైకి చేరడం అని వస్తే రెండవది తెలుసుకోవడం, సమాచారం పొందడం అని వస్తుంది. اَفْئِدَة **'అఫ్‌ఇద'** అన్నది فُؤَاد **'ఫవాద్'**కు బహువచనం. فُؤَاد **ఫుఆద్** అంటే అర్థం మనస్సు అని. కాని ఈ పదం మనిషి వక్షస్థలం లోపల దడదడలాడే అవయవానికి (గుండెకు) వాడరు. అది, మనిషిలోని చేతన, అవగాహన, భావోద్రేకాలు, కాంక్షలు, నమ్మకాలు, ఆలోచనలు, సంకల్పాలు, ఉద్దేశాలు ఉండే చోటు (మనస్సు)ను సూచిస్తుంది. మనస్సుల వరకు ఆ అగ్ని చేరడం అంటే ఒక భావం, ఆ అగ్ని మనిషిలోని చెడు ఆలోచనలు, దుష్ట విశ్వాసాలు, అపరిశుద్ధ కాంక్షలు, భావోద్రేకాలు, పైశాచిక ఉద్దేశాలు, సంకల్పాలు ఉండే కేంద్రానికి చేరుతుందని; మరో భావం, ఆ 'అల్లాహ్ అగ్ని' ప్రాపంచిక అగ్నిలా గుడ్డిది కాదు– 'పాత్రుడు, అపాత్రుడు' అనే విచక్షణ లేకుండా అందరినీ కాల్చి వెయ్యడానికి. దానికి భిన్నంగా అది ఒక్కొక్క అపరాధి అంతరాళం వరకు చేరి అతని అపరాధం ఏ కోవకు చెందినదో తెలుసు కుంటుంది, ప్రతి ఒక్కనికీ అతని పాత్రతనుబట్టి శిక్షిస్తుంది.

8. అంటే నరకంలో అపరాధుల్ని పడవేసి పైనుంచి దాన్ని మూసివెయ్యడం జరుగుతుందన్న మాట. ఒక్క ద్వారం కాదు నన్నని సందు కూడా మిగలదన్నమాట.

9. فِي عَمَدٍ مُّمَدَّدَةٍ **"ఫీ అమదిన్ ముమద్దద"** అనే పదాలకు అనేక అర్థాలు సాధ్యమే. ఒకటి, నరక ద్వారాలు మూసివేసి వాటిపైన ఎత్తయిన స్థంభాలు పాతివేస్తారు అన్నది. రెండు, ఈ అపరాధులు ఎత్తయిన స్థంభాలకు కట్టివెయ్యబడి ఉంటారు అన్నది. మూడవది, ఇబ్ను అబ్బాస్ ప్రకారం, ఆ అగ్ని జ్వాలలు ఎత్తయిన స్థంభాల మాదిరిగా ప్రజ్వలిస్తూ ఉంటాయి అన్నది.

ప్రవేశిక

105. అల్ ఫీల్

పేరు : తొలి ఆయత్‌లోని **అస్‌హాబిల్ ఫీల్** నుంచి గ్రహించ బడింది.

అవతరణ కాలం : ఈ సూరా మక్కీ సూరా అన్న ఎషయం పట్ల ఏకాభిప్రాయం ఉంది. చారిత్రక పూర్వరంగాన్ని దృష్టిలో పెట్టు కుంటే దీని అవతరణ మక్కా కాలంలోని తొలి రోజుల్లో జరిగిందని అనిపిస్తుంది.

చారిత్రక పూర్వ రంగం: దీనికి పూర్వం బురూజ్ సూరా వ్యాఖ్యానం పాదసూచి నెం.4లో మేము ఎవరించినట్లు 'నజ్రాన్'లో 'యమన్' యూదు పాలకుడు 'జూనువాన్', క్రైస్తవుల పైన చేసిన దురాగతాల ప్రతీకారం తీర్చుకోవడానికి అబిసీనియా క్రైస్తవ రాజ్యం యమన్‌పైకి దండెత్తి హిమేరీ ప్రభుత్వాన్ని అంతమొందించింది. క్రీ.శ. 525లో ఆ ప్రాంతమంతా అబిసీనియా క్రైస్తవ పాలనలోకి వచ్చేసింది. ఈ సైనిక చర్య మొత్తమూ నిజానికి 'కాన్‌స్టాంటినోపిల్'కు చెందిన రోమను సామ్రాజ్యం, అబిసీనియా ప్రభుత్వాల పరస్పర సహకారంతో జరిగింది. ఆ కాలంలో అబిసీనియా ప్రభుత్వం వద్ద చెప్పుకోదగ్గ నౌకాదళం, యుద్ధ నౌకలు లేవు. వాటిని రోమను సామ్రాజ్యం సరఫరా చేసింది. దానిని ఉపయోగించి అబిసీనియా తన 70 వేల మంది సైనికుల్ని, యమన్ తీరాన మోహరించింది. ఆ తరువాత జరిగిన వ్యవహారాలను అవగతం చేసుకునేందుకు ఒక ఎషయం ఇక్కడ మొదట్లోనే అర్థం చేసుకోవడం మంచిది. ఇదంతా కేవలం మత భావాలతో జరగలేదు. దాని వెనుక ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు కూడా పని చేశాయి. నిజానికి ఇవే బహుశా ఈ చర్యకు మూల ప్రేరకాలేమో. క్రైస్తవ బాధితుల ప్రతీకారం ఒక సాకు మాత్రమే. రోమను సామ్రాజ్యం ఈజిప్ట్, సిరియాల మీద ఆధిపత్యం సాధించినప్పటి నుంచే దీనికి ప్రయత్నాలు ప్రారంభించింది. తూర్పు ఆఫ్రికా, భారత దేశం, ఇండోనేషియా తదితర దేశాలతోను, ఇతర రోమను వలస రాజ్యాలతోను అరబ్బులు శతాబ్దాలుగా చేస్తూ వచ్చిన వ్యాపారాన్ని అరబ్బుల అధీనంలో నుంచి తప్పించి తన అధీనంలోకి తీసుకోవాలని, లాభాలన్నీ తానే కబళించాలని, అరబ్బు వాణిజ్యవేత్తల మధ్యవర్తిత్వం తొలిగిపోవాలని అది కోరుకుంది. ఈ లక్ష్యంతోనే క్రీ.పూ. 24 లేదా 25వ సంవత్సరంలో సీజర్ అగస్టస్ ఒక పెద్ద సైన్యాన్ని, రోమను సేనాపతి జనరల్ ఎలియస్ గాలుస్ (Aelius Gallus) నాయకత్వాన అరేబియా పశ్చిమ తీరాలపైన మోహరింప జేశాడు. తద్వారా దక్షిణ యమన్ నుండి సిరియాకు పోయే నౌకా మార్గాన్ని స్వాధీనం చేసుకోదలి చాడు. (ఈ సముద్ర మార్గం చిత్రపటాన్ని మేము ఖుర్‌ఆన్ అవగాహనం సం.3, అల్ అన్‌ఫాల్ సూరాలో చూపాము) కాని అరేబియాలోని తీవ్ర భౌగోళిక వాతావరణం ఈ పథకం ఫలించ నివ్వలేదు. ఆ తరువాత రోమనులు తమ యుద్ధ నౌకా సముదా యాన్ని ఎర్ర సముద్రంలోకి తీసుకు వచ్చి నెలబెట్టారు. తద్వారా వారు, అరబ్బులు సముద్ర మార్గం ద్వారా చేస్తూ ఉన్న వ్యాపారాన్ని అరికట్టగలిగారు. అరబ్బులకు ఇక మిగిలింది కేవలం భూమార్గం ఒక్కటే. ఈ భూమార్గాన్ని కూడా స్వాధీనం చేసు కునేందుకు రోమనులు అబిసీనియా ప్రభుత్వంతో కుమ్మక్కయ్యారు. తమ నౌకా సముదాయాన్ని వారికి సహాయంగా అందించి యమన్ పైన అబిసీనియాకు ఆధిక్యత చేకూర్చారు.

యమన్‌పైకి దాడి చేసిన అబిసీనియా సైన్యాలను గురించి అరేబియా చరిత్రకారుల మధ్య ఎభేదం కానవస్తోంది. అది ఇద్దరు సేనాపతుల ఆధ్వర్యాన - ఒకడు అర్యాత్, రెండవవాడు అబ్రహా- జరిగిందని హాఫిజ్ ఇబ్ను కసీర్ వ్రాశారు. కాని ముహమ్మద్ ఐన్ ఇస్‌హాక్ ప్రకారం సేనాపతి అర్యాత్ ఒక్కడే కాని అబ్రహా అతని సైన్యంలోనే ఉన్నాడు. అయితే, తరువాత ఈ యోధులు ఇద్దరూ తలపడ్డారని, అప్పుడు అర్యాత్ చనిపోయ్యాడని, అబ్రహ యమన్‌ని స్వాధీనం చేసుకున్నాడని, తరువాత తనను యమన్‌కు 'వైస్‌రాయ్'గా నియమించేందుకు అబిసీనియా రాజును ఒప్పిం చాడు అనే ఎషయాల్లో ఇద్దరు చరిత్రకారుల మధ్య ఏకాభిప్రాయం ఉంది. దీనికి ఖిన్నంగా గ్రీకు చరిత్రకారుల కథనం వేరుగా ఉంది. వారి ప్రకారం యమన్ ఎజయానంతరం అబిసీనియా సైన్యం,

ప్రతిఘటించే యమన్ నాయకుల్ని ఒక్కొక్క రినే హతమార్చడం మొదలు పెట్టినప్పుడు 'ఎసిమ్‌ఫేయస్' అనే నాయకుడు అబిసీనియుల ఎధేయత నంగీకరించి వారికి శిస్తు చెల్లించే ఒప్పందం చేసుకుని యమన్ గవర్నర్‌గా అబిసీనియా రాజు నుండి నియామక ఆదేశాలను పొందాడు. కాని అబిసీనియా సైన్యం అతని పట్ల తిరుగుబాటు చేసి అతని స్థానే అబ్రహాను గవర్నరుగా నియమించుకుంది. ఇతను అబిసీనియా ఓడ రేవు ఆదోలీస్‌కు చెందిన ఒక గ్రీకు వ్యాపారి బానిస. ఇతను తన చాకచక్యంతో 'యమన్'ని స్వాధీనం చేసుకున్న సైన్యంలో మంచి పలుకుబడిని సంపాయించుకున్నాడు. అబిసీనియా రాజు అతన్ని అణచడానికి పంపిన సైన్యాలే అతనితో కుమ్మక్కయ్యాయో, లేదా అతనే వాటిని ఓడించాడో, అప్పటి అబిసీనియా రాజు మరణించిన తరువాత అతని స్థానంలో వచ్చిన రాజు అబ్రహాను తన వైస్‌రాయ్‌గా అంగీకరించాడు. (గ్రీకు చరిత్రకారులు ఇతన్ని అబ్రామెస్ (Abrames), సిరియాక్ చరిత్రకారులు అబ్రహామ్ (Abraham) అని వ్రాశారు. అబ్రహా అన్నది బహుశా అబిసీనీ యుల ఉచ్చారణ కావచ్చు. ఎందుకంటే అరబీలో దీని ఉచ్చారణ ఇబ్రాహీమ్ అని వస్తుంది.)

ఈ వ్యక్తి క్రమేణా యమన్‌కు స్వతంత్ర రాజుగా మారాడు. అయితే నామకः అబిసీనియా రాజు ఆధిక్యతను స్వీకరించాడు. తన్ను తాను వైస్‌రాయ్‌గానే వ్రాసుకునేవాడు. క్రీ.శ. 543లో అతను మఆరిబ్ డ్యామ్ మరమ్మత్తులు పూర్తి చేసుకున్న సందర్భంలో ఒక మహోత్సవాన్ని జరిపాడు. అందులో రోమ్ చక్రవర్తి, ఈరాన్ చక్రవర్తి, హీరా రాజు, గస్సాన్ రాజుల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. అతను సాధించిన పలుకుబడిని అంచనా వెయ్యడానికి ఈ ఒక్క విషయమే చాలు. దీని సవివరమయిన ప్రస్తావన ఒక శిలా ప్రకటనలో చెక్కబడి ఉంది. ఆ శిల ఇప్పటికీ ఉంది. దాన్ని గ్లేజర్ (Glaser) ఉటంకించాడు. (మరిన్ని వివరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం సం.6, సబా సూరా : పాదసూచిక 37 చూడండి)

యమన్‌లో తన అధికారం పటిష్టమయిన తరువాత అబ్రహా అసలు ఉద్దేశాన్ని సాధించడానికి ప్రయత్నాలు ప్రారంభించాడు. యమన్ మీద దాడి జరిగినప్పుడు, రోమను సామ్రాజ్యం, దాని ఒడంబడిక దారులయిన అబిసీనియా క్రైస్తవ ప్రజల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం వారి మహత్తర ఉద్దేశ్యం, ఒకవైపున అరేబియాలో క్రైస్తవాన్ని వ్యాపింపజెయ్యడం, మరో వైపున ప్రాచ్య దేశాలతోనూ, రోమను వలస రాజ్యాలతోను అరబ్బులు సాగిస్తున్న వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడం. ఈ అవసరం మరింతగా పెరగడానికి కారణం, ఈరాన్ సామ్రాజ్యంతో రోమను సామ్రాజ్యం సాగిస్తున్న ఘర్షణవల్ల ప్రాచ్యదేశాలతో రోమను వ్యాపార మార్గాలన్నీ దాదాపు మూతపడ్డాయి.

ఈ ఉద్దేశ్యాల దృష్ట్యా అబ్రహా యమన్ రాజధాని 'సనా'లో ఒక మహోన్నతమయిన చర్చిని నిర్మించాడు. దాన్ని అరబ్బు చరిత్రకారులు తమ గ్రంథాల్లో **అల్ కలీస్**, అల్ కులైస్ లేదా **అల్ కులయ్యస్** అని ప్రస్తావిస్తారు. (ఇది గ్రీకు పదం Ekklesia కు అరబీకరణ. ఉర్దూలోని 'కలీసా' అన్న పదం కూడా ఈ గ్రీకు పదం నుండి గ్రహించినదే). ముహమ్మద్ బిన్ ఇస్‌హాక్ ప్రకారం, ఈ కార్యసాధన తరువాత అతను అబిసీనియాకు పంపిన ఒక వర్తమానంలో దీన్ని గురించి వ్రాస్తూ, "నేను అరబ్బుల 'హజ్జ్'ను 'కాబా' నుండి ఈ చర్చి వైపునకు మరల్చకుండా ఉండను" అని ప్రతినబూనాడు.★ ఇబ్ను కసీర్ ప్రకారం అబ్రహా యమన్‌లో తన ఈ ఉద్దేశ్యాన్ని బహిరంగంగా ప్రకటించాడు, దండోరా కూడా వేయించాడు. అతను అలా చేయడానికి కారణం, మా దృష్టిలో అరబ్బులకు ఆగ్రహం కలిగి వారు ఏదయినా చర్య తీసుకుంటే అదే సాకుగా మక్కా పైన దాడి చెయ్యడానికి, కాబాను పడగొట్టడానికి ఒక అవకాశం లభిస్తుందని ఆశించడం. ముహమ్మద్ బిన్ ఇస్‌హాక్ ప్రకారం, ఈ ప్రకటన వల్ల కోపోద్రిక్తుడయిన ఒక అరబ్బు ఎలాగో ఆ చర్చిలోకి జొరబడి మలవిసర్జన చేశాడు. ఇబ్ను కసీర్ ప్రకారం ఆ పని చేసిన వాడు కురైష్ తెగకు చెందినవాడు. ముకాతిల్ బిన్ సులైమాన్ ఉల్లేఖనం రీత్యా, కొందరు కురైష్ యువకులు వెళ్లి ఆ చర్చికి నిప్పంటించ యత్నించారు. వీటిలో ఏ సంఘటన జరిగి ఉన్నా ఆశ్చర్యంలేదు. ఎందుకంటే అబ్రహా చేసిన ప్రకటన ఎంతో ఆగ్రహం కలిగించేదే. అజ్ఞాన కాలంలో

★ యమన్‌ని రాజకీయంగా స్వాధీనం చేసుకున్న తరువాత క్రైస్తవులు నిరంతరంగా ప్రయత్నాలు సాగించి కాబాకు పోటీగా మరో కాబాను నిర్మించి దాన్ని అరేబియాలో ధార్మిక కేంద్రంగా సుస్థాపితం చెయ్యాలని కోరుకున్నారు. కాగా వారు నజ్రాన్‌లోనూ ఒక కాబాని నిర్మించారు. దాన్ని గురించి మేము బురూజ్ సూరా వ్యాఖ్యానం పాదసూచి 4లో ప్రస్తావించాము.

ఒక అరబ్బయినా లేదా కురైషీ అయినా లేదా కొందరు కురైషీ యువకులయినా ఆగ్రహోదగ్రులయి చర్చీని మలినం చెయ్యడమో, దానికి ఎప్పంటించడమో అర్థం కాని ఎషయం కాదు. కాని స్వయంగా అబ్రహా తన వాళ్ళ చేతనే రహస్యంగా ఇలాంటి పని ఏదయినా చేయించడం కూడా అసాధ్యం కాదు. దీనివల్ల మక్కాపైకి దాడి చెయ్యడానికి ఒక నెపం దొరుకుతుంది. దీనితో కురైష్‌ని నాశనం చెయ్యడమే కాక అరబ్బులనందరినీ భయాక్రాంతులను చెయ్యగలడు. రెండు లక్ష్యాలూ నెరవేరు తాయి. ఏది ఏమయినా, కాబాని గౌరవించేవారు చర్చీని అవమాన పరిచారన్న సమాచారం అందగానే అబ్రహా, కాబాను నేలకూల్చే వరకు ఎక్కడమించనని ప్రమాణం చేశాడు.

ఆ తరువాత క్రీ.శ. 570 లేదా 571లో 60 వేల మంది సైనికులు, 13 ఏనుగులు, (కొన్ని ఉల్లేఖనాల ప్రకారం 9 ఏనుగులు) తీసుకుని మక్కా వైపుగా ప్రయాణమయ్యాడు అబ్రహా. దారిలో 'జూనఫర్' అనే యమన్ నాయకుడు ఒకతను అరబ్బుల సైన్యం ప్రోగుచేసి అతన్ని ప్రతిఘటించాడు. అతను పరాజితుడయి పట్టుబడ్డాడు. ఆ తరువాత **'ఖస్అమ్'** ప్రాంతంలో **'నుఫైల్'** అనే అరబ్బు నాయకుడు తన తెగవారిని తీసుకు వచ్చి ఎదిరించాడు. అతనూ ఓడిపోయి పట్టుబడ్డాడు. అతను తన ప్రాణాలను కాపాడుకోవడానికి దారి చూపే వానిగా సేవ చేయడానికి ఒప్పుకున్నాడు. **'తాయిఫ్'** సమీపానికి చేరుకోగానే **బనీ 'సకీఫ్'** నాయకులు ఇంత పెద్ద శక్తిని ఎదుర్కోవడం సాధ్యం కాదని భావించారు. తమ ఆరాధ్యుడు 'లాత్' మందిరం కూడా ధ్వంసం అవుతుందేమో అని అనుమానించి, వాళ్ళ నాయకుడు 'మస్‌ఊద్' ఒక బృందం తీసుకుని అబ్రహాను కలుసుకున్నాడు. అతన్ని 'మా దేవళం మీరు పడగొట్టి వచ్చిన ఆరాధనాలయం కాదు. అది మక్కాలో ఉంది, అందువల్ల మీరు మా దేవళాన్ని వదలి వెయ్యండి, మీకు మక్కా దారి చూపడానికి ఒక వ్యక్తిని మేము నియమిస్తాము' అని వేడుకున్నాడు. అబ్రహా దానికి సమ్మతించాడు. బనీ సకీఫ్ వారు **'అబూరిగాల్'** అనే వ్యక్తిని దారి చూపేందుకు నియమించి అతనికి అప్పగించారు. మక్కా మూడు కోసులు దూరం ఉండగా 'అల్ ముగమ్మస్' (లేదా అల్ ముగమ్మిస్) అనే చోట **అబూరిగాల్** చనిపోయాడు. అరబ్బులు అతని గోరిపై చాలా కాలం వరకు (నిరసనగా) రాళ్ళు రువ్వుతూ ఉండేవారు. తమ 'లాత్' మందిరాన్ని కాపాడుకోవడానికి దైవగృహం మీద దాడి చేసే వారితో సహకరించారని బనీ సకీఫ్‌ని కూడా వారు చాలా సంవత్సరాల వరకు ఎత్తిపొడుస్తూ ఉండేవారు.

ముహమ్మద్ బిన్ ఇస్‌హాక్ ప్రకారం, **'అల్ ముగమ్మస్'** అనే చోట నుండి అబ్రహా తన పదాతి దళాలను ముందుకు పంపాడు. వారు **తిహామ, కురైష్** తెగల పశువుల్ని దోచుకుపోయారు. ఆ పశువుల్లో ప్రవక్త మహనీయుల తాత అబ్దుల్ ముత్తలిబ్ గారి రెండు వందల ఒంటెలున్నాయి. ఆ తరువాత అబ్రహా తన రాయబారి ద్వారా మక్కా ప్రజలకు ఒక సందేశాన్ని అందజేశాడు. తాను వారితో పోరాడటానికి రాలేదని, ఈ దైవగృహం (కాబా)ను కూల్చడానికి వచ్చానని, వారు ప్రతిఘటించకపోతే వారి ధన ప్రాణాలను తాను ముట్టుకోనని ఆ సందేశ సారాంశం. తనతో మక్కావాసులు మాట్లాడదలిస్తే వాళ్ళ నాయకుడిని తన వద్దకు తీసుకురమ్మని కూడా అతను తన రాయబారికి పురమాయించాడు. మక్కాలో ఆనాటికి పెద్ద నాయకుడు అబ్దుల్ ముత్తలిబ్. రాయబారి ఆయన్ని కలుసుకుని అబ్రహా సందేశాన్ని తెలిపాడు. ఆయన, 'మాకు అబ్రహాతో పోరాడే శక్తిలేదు. ఇది అల్లాహ్ గృహం. ఆయన తలిస్తే తన గృహాన్ని కాపాడుకుంటాడు' అని అన్నారు. రాయబారి ఆయన్ని, 'మీరు నా వెంట అబ్రహా వద్దకు పదండి' అని కోరాడు. దానికి ఆయన సమ్మతించారు. అతనితోపాటు వెళ్ళారు. ఆయన ఎంతో స్ఫురద్రూపి, హుందా గల వ్యక్తి, ఆయన్ని చూడగానే అబ్రహా ఎంతో ప్రభావితుడయ్యాడు. తన తఖ్తు దిగి ఆయన వద్దకు వచ్చి దగ్గరగా కూర్చున్నాడు. "మీరేమి కోరుతున్నారో చెప్పండి" అని అడిగాడు. ఆయన, 'పట్టుపడిన నా ఒంటెల్ని నాకు ఇచ్చివెయ్యండి' అని అన్నారు. దానికి అబ్రహా, 'మిమ్మల్ని చూసి నేను ఎంతో ప్రభావితుణ్ణయ్యాను. కాని మీరన్న ఈ మాట వల్ల మీరు నా దృష్టిలో దిగజారిపోయారు. మీరు మీ ఒంటెల్ని వాపసు ఇవ్వమని కోరుతున్నారా, మీరు, మీ పూర్వీకుల ధర్మానికి కేంద్రమయిన ఈ గృహం గురించి ఒక్క మాటనయినా అడగటం లేదే?' అని అన్నాడు. 'నేను కేవలం నా ఒంటెలకే యజమానిని. వాటిని గురించి మాత్రమే మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. పోతే ఈ గృహం దీని స్వామి ఆ మహాప్రభువు. ఆయన దీని సంరక్షణను స్వయంగానే చూసుకుంటాడు' అని బదులిచ్చారు. దానికి అబ్రహా, 'ఆయన దాన్ని నా బారి నుండి కాపాడుకోలేడు' అని ఎగ్రవేగాడు.

అబ్దుల్ ముత్తలిబ్, 'ఆ సంగతి ఆయనకు తెలుసు లేదా మీకు' అంటూ అబ్రహా వద్ద నుండి లేచి వచ్చేశారు. అతను ఆయన ఒంటెల్ని తిరిగి ఇచ్చివేశాడు.

ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనం దీనికి భిన్నంగా ఉంది. అందులో ఒంటెల ప్రస్తావన లేదు. అబ్ద్ బిన్ హుమైద్, ఇబ్నుల్ మున్ధిర్, ఇబ్ను మర్దూయ, హాకిమ్, అబూ నుఐయిమ్, బైహకి ప్రభృతులు ఇబ్ను అబ్బాస్ చెప్పగా ఉటంకించిన ఉల్లేఖనాలలో, అబ్రహ **అస్‌పిఫాఈ** అనే చోటికి చేరినప్పుడు (అది అరఫాత్, తాయిఫ్ కొండల మధ్య 'హరమ్' సరిహద్దులకు సమీపాన ఉంది) అబ్దుల్ ముత్తలిబ్ స్వయంగానే అబ్రహా వద్దకు వెళ్ళారు. ఆయనతో 'మీరు ఇక్కడ వరకు అనవసరంగా వచ్చారు, మీకు ఏదయినా కావలసి ఉంటే మమ్మల్ని కోరనంపవలసింది. స్వయంగా మేమే తీసుకుని మీ వద్దకు హాజరయ్యేవాళ్ళం' అని అన్నారు. అతను, 'నేను ఈ గృహం, శాంతి నెలయమని ఎన్నాను, నేను దాని శాంతిని అంతమొందించవచ్చాను' అని అన్నాడు. అబ్దుల్ ముత్తలిబ్, 'ఇది దేవుని గృహం. ఆయన ఇంతవరకూ ఎవరికీ దాన్ని స్వాధీనం చేసుకోనివ్వలేదు' అని పలికారు. దానికి అబ్రహ, 'నేను దాన్ని నేలమట్టం చెయ్యనిదే తిరిగి వెళ్ళను' అని బదులిచ్చాడు. దాని మీదట అబ్దుల్ ముత్తలిబ్, 'మీకు ఏది కావలసినా అది తీసుకుని తిరిగి వెళ్ళండి' అని కోరారు. కాని అబ్రహ ఎరాకరించాడు. అతను అబ్దుల్ ముత్తలిబ్‌ని వదిలేసి తన సైన్యాన్ని ముందుకు సాగమని ఆదేశించాడు.

ఈ రెండు ఉల్లేఖనాలలో ఉన్న భిన్నత్వాన్ని అలా వదిలేసి దేనికీ ఆధిక్యతను ఇవ్వకపోయినా ఈ రెండు కథనాలలో ఏది నిజమయి ఉన్నా ఒకటి మాత్రం సుస్పష్టం. మక్కా, దాని చుట్టుపట్ల ఉన్న తెగలు అన్నీ కలసినప్పటికీ అంత పెద్ద సైన్యాన్ని ఎదిరించి, యుద్ధం చేసి, కాబాను కాపాడుకోగల స్థితిలో లేవు. అందువల్ల కురైషీలు దాన్ని ప్రతిఘటించే యత్నం ఏదీ చెయ్యలేదన్నది సులువుగా అవగతమయ్యే విషయమే. కురైష్ ప్రజలు (ప్రవక్త మహనీయులతో జరిపిన) **అహ్‌జాబ్** యుద్ధం సందర్భంలోనూ బహదైవారాధకులు, యూదు తెగలు అందరినీ కూడగట్టుకుని కూడా పది పన్నెండు వేల మంది కన్నా అధిక సైన్యాన్ని ప్రోగు చెయ్యలేకపోయ్యారు. అలాంటిది ఈ సందర్భంలో 60 వేల సైన్యాన్ని ఎలా ఎదిరించగలరు?

ముహమ్మద్ బిన్ ఇస్‌హాక్ ప్రకారం, అబ్రహా వద్ద నుండి తిరిగి వచ్చిన తరువాత అబ్దుల్ ముత్తలిబ్ కురైషీల ముందు తమ భార్యాపిల్లల్ని తీసుకుని కొండల్లో తలదాచుకుందామని ప్రతిపాదనను పెట్టారు. తద్వారా అబ్రహ జరపగల నర సంహారాన్నుండి తప్పించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. తరువాత ఆయన మరికొందరు కురైష్ నాయకుల్ని తీసుకుని దైవగృహంలో హాజరయ్యారు. అక్కడ ఆయన కాబా ద్వారపు గొళ్ళెం పట్టుకుని, తన గృహాన్ని, దాని సేవకుల్ని రక్షించమని అల్లాహ్‌ను వేడుకున్నారు. అప్పుడు కాబాలో 360 విగ్రహాలుండేవి. కాని కురైషీలు అందరూ ఈ అతి ప్రమాద స్థితిలో ఆ వేలుపులనన్నింటినీ మరిచిపోయారు. వారు కేవలం అల్లాహ్ సన్నిధిలోనే చెయ్యి చాచి అర్థించారు. వారు చేసిన ప్రార్థనా వచనాలను చరిత్ర భద్రపరిచింది. ఆ ప్రార్థనల్లో ఒకే దైవమయిన అల్లాహ్ నామం తప్ప మరెవరి ప్రస్తావనా లేదు. ఇబ్ను హిష్షామ్ తన సీరత్ (ప్రవక్త (స) జీవిత చరిత్ర) గ్రంథంలో అబ్దుల్ ముత్తలిబ్ అప్పుడు పలికిన కొన్ని కవితా వచనాలు ఉటంకించాడు. అవి ఇవి:

> దైవమా, నీ దాసుడయిన మానవుడు తన ఇంటిని రక్షించుకుంటాడు. నీవూ నీ ఇంటిని రక్షించుకో.
>
> రేపు వారి శిలువ, వారి యుక్తులు నీ యుక్తి సమక్షంలో ఆధిక్యతను పొందరాదు.
>
> నీవు వారినీ, మా తెగ వారినీ వారి వారి స్థితులకు వదలివేయదలిస్తే అది నీ ఇష్టం.

'సుహైలీ' అనే రచయిత రౌజుల్ అనఫ్ అనే గ్రంథంలో ఆయన పలికిన ఈ చరణాన్ని కూడా ఉటంకించాడు:

> శిలువ వారాములకూ దాని ఆరాధకులకూ ప్రతికూలంగా నీ వారాములకు సహాయం అందజెయ్యి.

'ఇబ్ను జరీర్' కూడా అబ్దుల్ ముత్తలిబ్ ప్రార్థనా పలికిన ఈ కవితా పంక్తులు ఉటంకించాడు:

> నా ప్రభు, వారికి ప్రతిగా నీవు తప్ప మరెవరిపైనా నాకు ఆశలేదు. నా ప్రభు, వారి బారి నుండి నీ గృహాన్ని రక్షించు.
>
> ఈ ఇంటి శత్రువు నీ శత్రువు, నీ పట్టణాన్ని తుదముట్టించకుండా వారిని ప్రతిఘటించు.

ఇలా ప్రార్థనలు చేసి అబ్దుల్ ముత్తలిబ్ ఆయన సహచరులు కూడా కొండల్లోకి వెళ్లిపాయ్యారు. రెండవ రోజున అబ్రహా మక్కాలోకి ప్రవేశించేందుకు ముందుకు సాగాడు. కాని అతని ప్రత్యేక ఏనుగు **'మహ్మూద్'** మున్ముందు ఉన్నది కాస్తా అకస్మాత్తుగా కూర్చుండిపాయింది. దాన్ని బాగా కొరడాలతో చరిచారు, అంకుశంతో పొడిచారు, దాన్ని గాయపరిచారు. కాని అది కదల్లేదు. దాన్ని దక్షిణానికి, ఉత్తరానికి, తూర్పుకు మళ్ళిస్తే పరిగెత్తుతూ ముందుకుపాయేది. కాని మక్కా వైపునకు త్రిప్పగానే కూర్చుండి పాయేది. ఎట్టి పరిస్థితిలోనూ ముందుకు సాగేది కాదు. ఇంతలో ఆకాశంలో పక్షులు గుంపులకు గుంపులుగా ముక్కుల్లోనూ, పంజాల్లోనూ కంకర రాళ్ళు పట్టుకుని వచ్చాయి. అవి ఆ సైన్యం పైన కంకర రాళ్ళ కుంభవృష్టి కురిపించాయి. ఈ కంకర రాళ్ళు పడిన సైనికుల శరీరాలు క్రుశించసాగాయి. ముహమ్మద్ బిన్ ఇస్‌హాక్, ఇక్రిమాల ఉల్లేఖనాల ప్రకారం, అది మశూచి వ్యాధి అనీ, అరేబియా మశూచిని చూడటం అదే మొదలు అనీ తెలుస్తోంది. ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనాల ప్రకారం ఆ కంకరపడిన వారికి తట్టుకోలేని దురద మొదలయ్యేది. గోకగానే చర్మం చిట్లిపాయేది, కండరాలు రాలడం మొదలయ్యేవి. ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖించిన మరో కథనం ప్రకారం కండరాలు, వెత్తురు ద్రవంలా కారేవి, ఎముకలు బయట పడేవి. స్వయంగా అబ్రహాకు కూడా ఇదే సంభవించింది. అతని శరీరం ముక్కలు ముక్కలుగా రాలసాగింది. ముక్కరాలిన చోటి నుండి చీము, నెత్తురు కారేది. గందరగోళంలో వారు యమన్ వైపునకు పరుగెత్తసాగారు. **ఖ్‌అమ్** నుండి మార్గదర్శిగా తీసుకువచ్చిన **'నుఫైల్ బిన్ హబీబ్ ఖ్‌అమి'**ని వెదికి పట్టుకుని తిరిగిపాయే మార్గం చూపమని కోరారు. కాని అతను మొండిగా తిరస్కరించడమే కాకుండా ఇలా అన్నాడు:

ఇక పరిగెత్తే మార్గమేది - దైవమే వెంటాడుతూ ఉంటే? చప్పిడి ముక్కువాడు (అబ్రహ) పరాధీనుడయ్యాడు, అధికుడు కాడు.

ఈ గందరగోళంలో వారు మధ్యలోనే పడి చచ్చిపోతూ ఉన్నారు కూడా. **'అతాబిన్ యసార్'** ఉల్లేఖనం ప్రకారం అందరూ అప్పటికప్పుడే చావలేదు. కొందరు అక్కడే చచ్చిపోతే మరికొందరు వెనక్కి పారిపోతూ దారిలో పడిపోతూ ఉన్నారు. అబ్రహ కూడా **ఖ్‌అమ్** నగరానికి చేరి ప్రాణం ఎడిచాడు.★

ఈ సంఘటన ముజ్‌దలిఫ, మినాల మధ్య **ముహస్సబ్** లోయకు సమీపాన **ముహస్సిర్** అనే చోట జరిగింది. సహీ ముస్లిమ్, అబూ దావూద్‌ల ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త మహనీయులు (స) చేసిన అంతిమ హజ్జ్ గాధను, ఇమామ్ జాఫర్ సాదిక్ తన తండ్రి ఇమామ్ ముహమ్మద్ బాకర్ చెప్పగా, ఆయనేమో హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లా ఉటంకించగా ఎని ఇలా తెలిపారు: 'దైవ సందేశహరులు(స) ముజ్దలిఫ నుండి మినాకు బయల్దేరి ముహస్సిర్ లోయ వద్దకు వచ్చినప్పుడు తన వేగాన్ని హెచ్చించారు.' **'ఇమామ్ నవవి'** దీని వివరణను వ్రాస్తూ **'అస్‌హాబుల్ ఫీల్'** (ఏనుగులవాళ్ళ) సంఘటన ఇక్కడే జరిగింది. అందువల్ల దీన్ని త్వరగా దాటిపోవడమే ప్రవక్త సంప్రదాయం (సున్నత్). ఇమామ్ మాలిక్ తాను వ్రాసిన ముఅత్తాల్, ప్రవక్త మహనీయులు (స) "ముజ్దలిఫా అంతా బస చెయ్యవలసిన స్థలమే కాని ముహస్సిర్ లోయలో మటుకు కాదు" అని పలికినట్లు ఉల్లేఖించారు. **'నుఫైల్ బిన్ హబీబ్'** చెప్పిన చరణాలు ఇబ్ను ఇస్ హాక్ ఉటంకించారు. వాటిలో అతను ఆ గాధను చూసింది చూసినట్టుగా వర్ణించాడు:

'రుదైనా, నీవు చూడవలసింది.... కాని మేము ముహస్సబ్ లోయ సమీపాన చూసిందల్లా నీవు చూడలేవు.

నేను దైవానికి కృతజ్ఞతలు అర్పించుకున్నాను, పిట్టల్ని చూసినప్పుడు. నేను భయపడ్డాను, రాళ్ళు మాపైన వచ్చి పడతాయేమోనని!

వారిలోని ప్రతి ఒక్కడు నుఫైల్‌ని వెదుకుతున్నాడు-నేనేదో అబిసీనీయులకు రుణపడి ఉన్నట్లు!

★ పరమ ప్రభువు అబిసీనీయులకు ఈ శిక్ష ఎధించడంతో సరిపుచ్చలేదు. మూడు లేదా నాలుగేళ్ళ కాలంలో యమన్ నుండి అబిసీనీయుల అధికారం చరకాలానికి అంతమయి పాయింది. ఏనుగుల సంఘటన తరువాత యమన్‌లో వారి శక్తి పూర్తిగా క్షీణించిందని చరిత్ర తెలుపుతోంది. అవేకచోట్ల యమనీ నాయకులు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. వారిలో ఒక యమనీ సర్దారు **'సైఫ్ బిన్ జీయజన్'** ఈరాన్ చక్రవర్తి నుండి సైనిక సహాయాన్ని అర్థించాడు. ఈరాన్ నుండి ఆరు నావల్లో వచ్చిన వెయ్యిమంది సైనికులు అబిసీనీయుల ప్రభుత్వ పతనానికి సరిపాయారు. ఇది క్రీ.శ. 575లో సంభవించింది.

ఇదో మహా సంఘటన. ఇది అరేబియా అంతటా ప్రతీతి పొందిన ఉదంతం. దీన్ని గురించి అనేక మంది కవులు కవితలు అల్లారు. ఈ కవితల్లో ఒక్కమాట ప్రస్ఫుటంగా గోచరిస్తుంది. వాటిలో అందరు ఆ ఘటనను దేవుని మహిమగానే అభివర్ణించారు. కాబాలో పూజించబడే ఎగ్రహాల పాత్ర ఆ ఘటనలో ఉన్నట్టు ఆ కవితల్లో ఎక్కడా సూచన మాత్రంగానయినా కానరాదు. ఉదాహరణకు అబ్దుల్లా ఐనుజ్జిబ'రా ఇలా అన్నాడు:

> *వారు 60 వేల మంది. తిరిగి తమ స్వదేశానికి వెళ్ళలేక పోయారు. తిరిగి వెళ్ళిన తరువాత వాళ్ళ రోగి (అబ్రహ) బ్రతకనూ లేదు.*
>
> *ఇక్కడ వారికి పూర్వం ఆద్, జుర్హమ్ (తెగల వాళ్ళు) ఉండేవారు. అందరిపైనా అల్లాహ్ ఉన్నాడు, దాన్ని (కాబాను) అయనే నిలబెట్టాడు.*

అబూ కైస్ ఐవ్ అస్‌లత్ ఇలా వ్రాశాడు:

> *లేవండి, మీ ప్రభువును ఆరాధించండి, మక్కా, ఎవా కొండల మధ్యన దైవగృహం మూలలను తడుముకుని తరించండి.*
>
> *'అర్ష్' (దైవ అధికారాసనం) వాడి సహాయం మీకు అంది నప్పుడు ఆ ప్రభువు 'సైన్యాలు' వాళ్ళనందరినీ వెనక్కి తరిమిగొట్టాయి- ఒకడు మట్టిపాలయితే మరొకడు రాళ్ళ దెబ్బలకు చచ్చాడు.*

ఇవే కాపు, హాజత్ ఉమ్మెహాని, హాజత్ జుబైర్ ఐనుల్ అవ్వామ్ ఉల్లేఖనం ప్రకారం దైవ సందేశహరులు ఇలా తెలిపారు: 'అప్పుడు కురైష్ ప్రజలు పదేళ్ళ వరకు (కొన్ని ఉల్లేఖనాల ప్రకారం ఏడేళ్ళ వరకు) ఒకే దైవం, ఏ సహవర్తీలేని అల్లాహ్‌ని తప్ప మరెవరినీ ఆరాధించలేదు. ఉమ్మెహాని ఉల్లేఖనాన్ని ఇమామ్ బుఖారి తన చరిత్ర గ్రంథంలోను, తబ్రాని, హాకిమ్, ఇబ్ను మర్దూయ, బైహకి తమ హదీసు పుస్తకాల్లోనూ ఉటంకించారు. హాజత్ జుబైర్ ఉల్లేఖనాన్ని తబ్రాని, ఇబ్ను మర్దూయ, ఇబ్ను అసాకర్ వ్రాశారు. దీన్ని సమర్థిస్తూ హాజత్ సయీద్ ఐనుల్ ముసయ్యిబ్ ఉల్లేఖించిన (ముర్సల్) ఉల్లేఖనాన్ని ఖతీబ్ బుగ్దాదీ తన చరిత్ర గ్రంథంలో వ్రాశారు.

ఈ సంఘటన సంభవించిన సంవత్సరాన్ని అరబ్బులు **ఆముల్ ఫీల్** (ఏనుగుల సంవత్సరం) అనేవారు. ఆ సంవత్సరమే ప్రవక్త మహనీయులు (స) పుట్టారు. హదీసువేత్తలు, చారిత్రకులు అందరూ ఏనుగుల వాళ్ళ సంఘటన ముహర్రమ్‌లో సంభవించగా దైవ సందేశహరుల పవిత్ర జననం రబీ ఉల్ అవ్వల్ నెలలో జరిగిందని దాదాపు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఏనుగుల సంఘటన జరిగిన 50 రోజులకు ప్రవక్త మహనీయుని పుట్టుక జరిగిందన్నదే అత్యధిక చరిత్రకారుల అభిప్రాయం.

ప్రసంగ ఉద్దేశ్యం : పైన పేర్కొన్న చారిత్రక ఎవరాలను దృష్టిలో ఉంచుకుని ఈ 'ఫీల్' సూరాను పరిశిలిస్తే ఈ సూరాను ఇంత క్లుప్తంగా, కేవలం ఏనుగుల వాళ్ళ పైన పడిన అల్లాహ్ అభిశాప ప్రస్తావనతో పరిపుచ్ఛడానికి కారణమేమిటో బాగా బోధపడుతుంది. ఘటన ఎంతో పాతది కాదు. మక్కాలోని ప్రతి పిల్లవానికీ తెలిసిందే. అరేబియా ప్రజలు కూడా అందరూ దీన్ని ఎరిగినవారే. అబ్రహా దాడి నుండి కాబా పరిరక్షణ ఎవరో దేవీదేవతలు కాదు, పరమ ప్రభువు అల్లాహ్ మాత్రమే చేశాడని అరేబియా ప్రజలందరూ అంగీకరించిన ఎషయమే. కురైష్ సర్దారులు అల్లాహ్‌నే సహాయానికై అర్థించారు. కొన్నేళ్ల వరకు అరబ్బులు ఈ సంఘటన వల్ల ప్రభావితులయి అల్లాహ్‌ను తప్ప మరెవరినీ ఆరాధించలేదు కూడా. అందువల్ల 'ఫీల్' సూరాలో ఈ ఎవరాల ప్రస్తావన అవసరం అంతగా లేకపోయింది. కేవలం ఆ సంఘటనను గుర్తు చెయ్యడమే చాలు. తద్వారా కురైష్ ప్రజలు ప్రత్యేకంగానూ, అరేబియా వాసులు సర్వసామాన్యంగాను తమ తమ అంతరంగాల్లో ఆలోచించుకునే అవకాశం కలుగుతుంది. మహనీయ ముహమ్మద్ (స) అందజేసే సందేశంలో ఈ ఒక్క ఎషయం తప్ప మరేముందనీ? ఇతర ఆరాధనా చిహ్నాలన్నింటినీ వదలి కేవలం ఒకే దైవమయిన అల్లాహ్‌ను, ఏ సహవర్తులు లేని అల్లాహ్‌ను ఆరాధించాలన్నదే ఆయన పిలుపు. వారు మరో ఎషయాన్ని కూడా ఆలోచించుకోవాలని అవకాశం కల్పించడం జరిగింది, ఈ సత్య సందేశాన్ని బలవంతంగా అణచడానికి ఒడిగడితే ఏనుగుల వాళ్ళను సర్వనాశనం చేసిన దేవుని ఆగ్రహానికి గురికాక తప్పదు.

ايَاتُهَا ٥ (١٠٥) سُوْرَةُ الْفِيْلِ مَكِّيَّةٌ (١٩) رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلَمْ تَرَ كَيْفَ فَعَلَ رَبُّكَ بِاَصْحٰبِ الْفِيْلِ ۝١ اَلَمْ يَجْعَلْ كَيْدَهُمْ فِيْ تَضْلِيْلٍ ۝٢ وَّاَرْسَلَ

عَلَيْهِمْ طَيْرًا اَبَابِيْلَ ۝٣ تَرْمِيْهِمْ بِحِجَارَةٍ مِّنْ سِجِّيْلٍ ۝٤ فَجَعَلَهُمْ كَعَصْفٍ مَّاْكُوْلٍ ۝٥

ع ١

5 ఆయత్‌లు	105. అల్ ఫీల్	మక్కా అవతరణ	1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 5 నీవు చూడలేదా,[1] నీ ప్రభువు ఏనుగుల వాళ్ళతో ఎలా వ్యవహరించాడో?[2] ఆయన వారి పన్నాగాన్ని[3] వమ్ము చేయలేదా?[4] వారి మీదికి పిట్టల దండులనేకం పంపాడు.[5] అవి వారిపైకి కాలిన మట్టి కంకరను విసిరాయి.[6] పిదప వారి స్థితి పశువులు తిన్న గడ్డిపొట్టులా చేసివేశాడు.[7] ع

1. సంబోధన ప్రవక్త మహనీయుల (స)ను ఉద్దేశించినట్టే అనిపించినా వాస్తవానికి ఇది, కురైష్ ప్రజలతో సహా సమస్త అరేబియా జన సామాన్యాన్ని ఉద్దేశించిన సంబోధన. వారంతా ఈ ఉపద్రవం గురించి బాగా ఎరిగినవారే. దివ్యఖుర్‌ఆన్‌లో పలు చోట్ల اَلَمْ تَرَ 'నీవు చూడలేదా' అనే ప్రశ్న ఉంటుంది. అంటే ఉద్దేశ్యం ప్రవక్త మహనీయుల్ని అడగటం కాదు, జన సామాన్యాన్ని సంబోధించడమే. (ఉదాహరణకు, ఇబ్రాహీమ్ : 19 ; అల్ హజ్జ్ : 18, 65; అన్ నూర్ : 43; లుక్మాన్ : 29, 31; ఫాతిర్ : 27; అజ్ జుమర్ : 21) ఇక్కడ చూడటం అనే పదాన్ని ప్రయోగించడానికి కారణం, మక్కా మక్కా చుట్టుపట్ల ప్రాంతాల్లో, అరేబియా విశాల భూభాగంలో మక్కా నుండి యమన్ వరకు ఎల్లెడలా, ఏనుగుల వాళ్ల వినాశాన్ని కళ్లారా చూసిన వారు అనాడు అనేక మంది బ్రతికే ఉన్నారు. అప్పటికి ఆ సంఘటన జరిగి నలభయి, నలభయి అయిదు ఏళ్ళ కన్నా ఎక్కువ కాలేదు. ఆ సంఘటనను కళ్ళారా చూసిన వారి ద్వారా, అరేబియా అంతటా ప్రజలు, వరంపరాగతంగా దాని వివరాలు వింటూ వచ్చారు. ఈ సంఘటన వారికి, తాము స్వయంగా చూసినంత నమ్మదగిందిగా రూపొందింది.

2. ఇక్కడ అల్లాహ్, ఏనుగుల వాళ్ళు ఎవరో, ఎక్కడి నుండి వచ్చారో, ఎందుకు వచ్చారో ఆ వివరాలేవీ ప్రత్యేకంగా తెలుపలేదు. ఈ విషయాలన్నీ అందరికీ తెలిసినవే.

3. మూలంలో كَيْد 'కైద్' అన్న పదం ఉంది. ఇది, ఎదుటి వారికి హాని కలిగించడానికి రహస్యంగా చేసే యుక్తి అనే అర్థంలో ప్రయోగించబడుతుంది. అయితే ఈ సందర్భంలో 'రహస్యం' ఏముంది? అరవై వేల సైన్యం, కొన్ని ఏనుగులను వెంటపెట్టుకుని బహిరంగంగానే యమన్ నుండి బయల్దేరి మక్కా వచ్చింది. కాబాను కూల్చి వేయడమే దాని లక్ష్యమనే విషయాన్ని ఆ సైన్యం దాచిపెట్టలేదు కూడా. అందువల్ల ఇది రహస్య ఉపాయం మాత్రం కాదు. అబిసీనీయుల ఈ దాడి వెనుక దాగి ఉన్న అసలు రహస్యం, కాబాను పడగొట్టి, కురైష్ జాతిని అణచివేసి, అరేబియా అంతటినీ భయపెట్టి, దక్షిణ అరేబియా నుండి సిరియా, ఈజిప్టులకు వెళ్ళే వాణిజ్య మార్గాన్ని అరబ్బుల నుండి స్వాధీన పరుచుకోవడం. ఈ ఉద్దేశ్యాన్ని వారు గోప్యంగా ఉంచారు. తమ చర్చిని అరబ్బులు అపవిత్రం చేసినందుకు ప్రతీకారంగా వారి ఆరాధనాలయాన్ని కూలగొట్టాలనుకుంటున్నట్లు వైకి ప్రకటించారు.

4. మూలంలోని పదాలు فِيْ تَضْلِيْلٍ **'ఫీ తజ్‌లీలిన్'** అన్నవి. అంటే 'వాళ్ళ యుక్తిని ఆయన దారి తప్పించాడు' అని అర్థం. నానుడి ప్రకారం యుక్తిని దారి తప్పించడమంటే దాన్ని వమ్ము చెయ్యడం, దాని ఉద్దేశ్యం నెరవేరకుండా విఫలం చెయ్యడం అని భావం – తెలుగులో, ఫలానా వ్యక్తి వేసే ఏ ఎత్తూ పారలేదు అన్నట్లు, లేదా అతను విసిరిన రాయి ఏదీ తగల్లేదు అన్నట్లు.

దివ్యఖుర్‌ఆన్‌లో ఒకచోట وَمَا كَيْدُ الْكٰفِرِيْنَ اِلَّا فِيْ ضَلٰلٍ **'కాని తిరస్కారుల ఎత్తుగడ వ్యర్థమయిపోయింది'** (అల్ మూమిన్:25) మరోచోట وَاَنَّ اللّٰهَ لَا يُصْلِحُ كَيْدَ الْخَآئِنِيْنَ **'అల్లాహ్ ద్రోహుల వన్నాగాన్ని ఫలవంతమయ్యే దారిన వెయ్యడు.'** (యూసుఫ్: 52). అరేబియా వాసులు ఉమరా ఉల్ కైస్ కవిని اَلْمَلِكُ الضَّلِيْل **"వ్యర్థం చేసే రాజు"** అనేవారు. ఎందుకంటే అతను పితార్జితమయిన రాజ్యాన్ని కోల్పోయాడు.

5. మూలంలో طَيْرًا اَبَابِيْلَ **'తైరన్ అబాబీల్'** అన్న పదాలు ప్రయోగించబడ్డాయి. ఉర్దూలో ఝిరపిచ్చుకను **అబాబీల్** అంటారు. కాబట్టి సాధారణంగా జనులు అబ్రహ సైన్యంపైకి ఝిరపిచ్చుకల్ని పంపడం జరిగిందని భావిస్తారు. కాని అరబీలో **అబాబీల్** అన్న పదానికి, భిన్న దిశల నుండి వెంటవెంటనే వచ్చే విభిన్న దళాలని అర్థం. ఆ దళాలు మనుషులవీ కావచ్చు, జంతువులవీ కావచ్చు. ఇక్రిమ, కతాదాల ప్రకారం ఈ పక్షుల దండులు ఎర్ర సముద్రం వైపు నుంచి వచ్చాయి. సయీద్ బిన్ జుబైర్, ఇక్రిమల ప్రకారం ఇలాంటి పక్షులు అంతకు పూర్వమూ కానరాలేదు, ఆ తరువాతనూ కనబడలేదు. ఇవి నజ్‌ద్‌కు చెందిన పక్షులు కావు, లేదా హిజాజ్‌కు చెందినవీ కావు, అటు తిహామకు చెందినవీ కావు.* ఇబ్ను అబ్బాస్ ప్రకారం వాటి ముక్కులు పక్షుల మాదిరిగాను కాలి పంజాలు కుక్కల మాదిరిగాను ఉండేవి. ఇక్రిమ ప్రకారం వాటి తలలు వేట పక్షుల మాదిరిగా ఉండేవి. ఉల్లేఖన కర్తలందరూ ఏకాభిప్రాయంతో ప్రతి పక్షీ నోట ఒక్కొక్క కంకర రాయి, పంజాల్లో రెండేసి రాళ్ళు పట్టుకు వచ్చినట్టు పేర్కొన్నారు. మక్కా పురజనుల్లో అనేక మంది పద్ద ఈ రాళ్ళు చాలా కాలం వరకు భద్రంగా ఉండేవి. అబూ నుఅయిమ్, నౌఫిల్ బిన్ ముఆవియా కథనాన్ని ఉల్లేఖించాడు. దానినను సరించి అతను ఏనుగుల వాళ్ళ పైకి రువ్వినా కంకర రాళ్ళు చూశాడు, అవి బఠానీ గింజలంత, నల్లబారిన ఎర్రరంగులో ఉండేవి. ఇబ్ను నుఅయిమ్ ఉల్లేఖించిన ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనానికనుగుణంగా అవి చల్తోజా గింజంతగా ఉండేవి. ఇబ్ను మర్దూయా ప్రకారం అవి మేక పెంటిక సైజులో ఉండేవి. కంకర రాళ్ళు అన్నీ సమంగా ఉండవు కదా, వాటి మధ్య ఎంతో కొంత వ్యత్యాసం ఉంటుంది.

6. మూలంలోని పదాలు بِحِجَارَةٍ مِّنْ سِجِّيْلٍ అంటే **'సిజ్జీల్'** లాంటి రాళ్ళు. ఇబ్ను అబ్బాస్ ఈ పదం **సిజ్జీల్** ఫార్సీ పదాల అరబీకృత పదబంధం అని అభిప్రాయపడ్డారు. ఫార్సీలో సంగ్ (రాయి) గిల్ (మట్టి) అంటే మన్నుతో చేసి కాల్చి గట్టిపరచిన రాయి అన్న భావం వస్తుంది. దివ్యఖుర్‌ఆన్ కూడా దీన్ని ధ్రువీకరిస్తుంది. హూద్ సూరా 82వ ఆయత్‌లోనూ, హిజ్ర్ సూరా 74వ ఆయత్‌లోనూ లూత్ జాతిపైన **సిజ్జీల్** లాంటి రాళ్ళ వర్షం కురిసిందని ఉంది. ఈ రాళ్ళనే జారియాత్ సూరా 33వ ఆయత్‌లో 'మట్టితో చేసిన రాళ్ళు' అని పేర్కొనడం జరిగింది.

దైవకారుణ్యార్థులు, క్షమార్థులు అయిన మౌలానా హమీదుద్దీన్ ఫరాహి (రహ్మ) ఆధునిక కాలంలో దివ్యఖుర్‌ఆన్ అర్థాన్ని, తాత్పర్యాన్ని పరిశోధించి వ్రాయడంలో ఎంతో విలువయిన కృషి జరిపారు. మౌలానా గారు ఈ ఆయత్‌లోని పదం عَلَيْهِمْ **'తర్మీహిమ్'** (వారి పైకి విసిరాయి లేదా విసిరారు)లోని కర్త మక్కావాసులు, ఇతర అరేబియా వాసులు అని చెబుతారు, 'నీవు చూడలేదా' అని సంబోధించింది వీరినే గనక. పక్షులు కంకర రాళ్ళు విసరలేదు, అవి ఏనుగుల వాళ్ల కళేబరాలను భక్షించడానికి వచ్చాయి అని ఆయన అభిప్రాయం. ఇలా వ్యాఖ్యానించడానికి ఆయన ఇచ్చిన ఆధారాలు, నిదర్శనాలు క్లుప్తంగా ఇవి: అబ్దుల్ ముత్తలిబ్, అబ్రహ పద్దకు పోయి కాబా విషయాన్ని వదలి తన ఒంటెల్ని గురించి మాట్లాడటం, వాటిని వాపను ఇవ్వమని కోరడం నమ్మదగ్గ విషయం కాదు. ఇంకా కురైష్ ప్రజలు, హజ్జ్ కోసం వచ్చిన ఇతర అరబ్బులు దాడి జరిపిన సైన్యాన్ని ఎదుర్కోకుండా, కాబాను దాని మానాన దాన్ని వదిలేసి కొండల్లోపోయి దాక్కున్నారన్నదీ నమ్మదగ్గ విషయం కాదు.

* నజ్‌ద్, హిజాజ్, తిహామ అన్నవి నేటి నఫుదీ అరేబియాలోని ప్రాంతాలు.

అందువల్ల అసలు జరిగిందేమిటంటే, 'అరబ్బులు అబ్రహా సైన్యంపైకి రాళ్ళు విసిరారు. అల్లాహ్, రాళ్ళు కురిపించే తుఫాను పంపి సైన్యాన్ని సర్వనాశనం చేశాడు. అప్పుడు వాళ్ళ కళేబరాలను పీక్కు తినడానికి పక్షుల్ని పంపించాడు.'

కాని మేము ప్రవేశికలోనే తెలిపినట్లు అబ్దుల్ ముత్తలిబ్ ఒంటెల్ని అడగడానికి వెళ్ళినట్లు పేర్కొనే ఉల్లేఖనాలతోపాటు, అయన అసలు ఒంటెల ప్రస్తావనే ఎత్తలేదని, అబ్రహాను కాబా గృహం పైకి దాడి చెయ్యకుండా ఆపడానికి కృషి చేశారని కూడా ఉల్లేఖనాలున్నాయి. విశ్వసనీయమయిన ఉల్లేఖనాల ద్వారా, అబ్రహా ముహర్రం నెలలో దాడి చేశాడన్న విషయమూ రుజువయింది. అంటే అప్పటికే హజ్జ్‌కై వచ్చిన అరబ్బులంతా వెనుదిరిగి వెళ్లిపోయారు. 60 వేల సైన్యాన్ని ఎదుర్కోవడం కురైష్, ఆ చుట్టుపట్ల ఉండే అరబ్బుల శక్యంకాని పని అని కూడా మేము తేల్చి చెప్పాము. అహ్జాబ్ యుద్ధం జరిగే నాటికి ఎన్నో నన్నాహాలు చేసి అరబ్బు బహుదైవారాధకులు, యూదులు అందరూ కలిసి మోహరించిన సైన్యం పది పన్నెండు వేలకు మించలేదు. అలాంటప్పుడు వారు 60 వేల మంది సైన్యాన్ని ఎదుర్కొనే సాహసం ఎలా చేస్తారు? అయినప్పటికీ ఈ ఆధారాలన్నీ పదిలేసి కేవలం ఫీల్ సూరా వచన క్రమాన్ని చూసినా ఈ భావం దానికి విరుద్ధంగా కానవస్తుంది. అరబ్బులు రాళ్ళు విసరగా ఏనుగుల వాళ్లు పొట్టుపొట్టు అయిపోయినప్పుడు పక్షులు వాళ్ళ కళేబరాలను భక్షించడానికే వచ్చినట్లయితే వచన క్రమం ఇలా ఉండేది:

تَرْمِيهِمْ بِحِجَارَةٍ مِّن سِجِّيلٍ فَجَعَلَهُمْ كَعَصْفٍ مَّأْكُولٍ وَأَرْسَلَ عَلَيْهِمْ طَيْرًا أَبَابِيلَ

"మీరు వారిపై కాలిన మట్టి కంకరతో కొడుతూ ఉండగా అల్లాహ్ వారిని పశువులు తిన్న పొట్టుగా మార్చాడు. అల్లాహ్ వారి మీదికి పక్షుల దండులకు దండులనే పంపాడు." కాని ఇక్కడ దానికి భిన్నంగా ఉంది. మొదట పక్షుల దండును పంపే ప్రస్తావన ఉంది. దాని వెనువెంటనే వారి పైకి కాలిన మట్టి కంకరని విసురుతూ ఉన్నాయి అని చెప్పి చివరన అల్లాహ్ వారిని (పశువులు) తిన్న పొట్టుగా చేసివేశాడు అని ఉంది.

7. మూలంలో طَيْرًا أَبَابِيلَ 'కఅసఫిమ్ మాకూల్' అన్న పదాలు ఉన్నాయి. عَصْف అస్ఫ్ అన్న పదం రహ్మాన్ సూరాలో 12వ ఆయత్‌లో వచ్చింది. ذُوالعَصْفِ 'జుల్‌అస్ఫ్' 'పొట్టూ, గింజలూ ఉన్న ధాన్యం.' దీన్నిబట్టి عَصْف 'అస్ఫ్' అంటే ధాన్యపు గింజలపై ఉండే పొట్టు అని తెలుస్తోంది. రైతులు గింజపైని పొట్టు తీసివేసి పారవేస్తారు, దాన్ని పశువులు తింటాయి. అవి తినేటప్పుడు కొంత క్రింద పడుతుంది, కొంత వాటి కాళ్ళ క్రింద నలిగిపోతుంది కూడా.

ప్రవేశిక

106. కురైష్

పేరు : తొలి ఆయత్‌లోని పదం 'కురైష్' ఈ సూరా పేరుగా నిర్ణయమయింది.

అవతరణ కాలం : జహ్హాక్, కల్బీ దీన్ని మదనీ సూరాగా పేర్కొన్న ప్పటికీ వ్యాఖ్యాతల్లో ఎక్కువ మంది ఇది మక్కీ సూరా అనే అభిప్రాయపడ్డారు. ఇది మక్కీ అనడానికి స్పష్టమయిన సాక్ష్యం ఈ సూరాలోని رَبَّ هٰذَا الْبَيْتِ 'ఈ ఆలయ ప్రభువు' అనే వ్యక్తీకరణలోనే ఉంది. 'మదీనాలో అవతరించి ఉంటే 'ఈ ఆలయ' అనే పదాలు ఎందుకు ఉంటాయి? అంతేకాదు ఇందులో ప్రస్తావిత విషయానికి ఫీల్ సూరాలోని అంశంతో ఎంతో దగ్గరి సంబంధం ఉంది. బహుశా ఫీల్ సూరా అవతరణ తరువాత వెనువెంటనే ఈ సూరా అవతరించి ఉంటుంది. రెంటి మధ్యగల ఈ సంబంధం కారణంగా వ్యాఖ్యాతల్లో కొందరు ఇవి రెండూ ఒకే సూరానా? అని కూడా అనుకున్నారు. దీనికి ఒక ఉల్లేఖనం బలం చేకూర్చింది. దాని ప్రకారం హజ్రత్ ఉబై బిన్ కఅబ్ (ర) వద్ద నున్న ఖుర్‌ఆన్ ప్రతిలో ఈ రెండు సూరాల మధ్యలో 'బిస్మిల్లాహ్' లేకుండా ఒకే చోట వ్రాసి ఉన్నాయి. ఇంకా హజ్రత్ ఉమర్ ఒకసారి నమాజ్‌లో ఈ రెండు సూరాలను కలిపి చదివారు. కాని ఈ అభిప్రాయం స్వీకార యోగ్యం కాదు. ప్రవక్త సహచరులు అనేకమంది సహకారంతో హజ్రత్ ఉస్మాన్ (ర) అధికారికంగా వ్రాయించి ఇస్లామీయ రాజ్యంలోని ప్రధాన నగరాలన్నింటికీ పంపించిన ఖుర్‌ఆన్ ప్రతులలో ఈ రెంటి మధ్య బిస్మిల్లాహ్ వ్రాయబడి ఉంది. ఆనాటి నుండి నేటి వరకు ప్రపంచమంతటా ఖుర్‌ఆన్ ప్రతులలో ఇవి వేర్వేరు సూరాలుగానే అలరారు తున్నాయి. పైగా విషయం ఒకటయినా శైలి రీత్యా రెంటి మధ్య ప్రస్ఫుటమయిన వ్యత్యాసం కానవస్తుంది, ఈ రెండూ వేర్వేరు సూరాలని చాటి చెప్పడానికి అదే చాలు.

చారిత్రక పూర్వరంగం: ఈ సూరాను సరిగ్గా అర్థం చేసుకు వేందుకు దీని చారిత్రక పూర్వరంగాన్ని దృష్టిలో ఉంచుకోవడం ఎంతో అవసరం. అప్పుడే ఇందులో ప్రస్తావిత విషయంతో ఫీల్ సూరాలోని విషయానికిగల సంబంధం ఏమిటో బోధపడుతుంది.

ప్రవక్త మహనీయుల (స) పూర్వీకులయిన **కుసై బిన్ కిలాబ్** కాలం వరకు కురైష్ తెగ వారు హిజాజ్‌లో పలుచోట్ల చెల్లా చెదురుగా నివసిస్తూ ఉండేవారు. మొట్టమొదట కుసై వారినం దరినీ కూడదీసి మక్కాకు చేర్చారు. దైవగృహం నిర్వహణ బాధ్యత ఈ తెగ చేతిలోకి వచ్చింది. ఈ కారణంగా కుసైకు مُجَمِّع 'ప్రోగుచేసే వాడు' అన్న బిరుదు వచ్చింది. ఈయన తన నిర్వహణ పటిమతో మక్కాలో ఒక నగర రాజ్యానికి పునాది వేశాడు. నలువైపుల నుండి వచ్చే హజ్జ్ యాత్రికుల సేవకు సకల ఏర్పాట్లు అత్యుత్తమ రీతిలో చేశాడు. ఫలితంగా అరేబియా అంతటా, తెగలన్నింటిలోనూ, అన్ని ప్రాంతాల్లోను కురైషీల పలుకుబడి పెరిగింది. కుసై తరువాత అతని పుత్రులు అబ్దుమునాఫ్, అబ్దుద్దార్ మక్కా రాజ్య అధికార పదవులను విభజించుకున్నారు. ఇద్దరిలోనూ అబ్దుమునాఫ్‌కు తన తండ్రి కాలంలోనే బాగా పేరు, ఖ్యాతి లభించాయి. అరేబియాలో అతని ఘనత గుర్తింపు పొందింది. అబ్దుమునాఫ్‌కు నలుగురు కొడుకులు: హాషిమ్, అబ్దుషమ్స్, ముత్తలిబ్, నౌఫల్. వీరిలో హాషిమ్ (అంటే అబ్దుల్ ముత్తలిబ్ తండ్రి, ప్రవక్త మహనీ యుని ముత్తాత)కు ఒక ఆలోచన తట్టింది. అరేబియా మీదుగా మధ్య ఆసియా, సిరియా, ఈజిప్టు దేశాలమధ్య జరిగే అంతర్జా తీయ వాణిజ్య కార్యకలాపాల్లో పాల్గొని అరబ్బులకు అవసర మయిన సామగ్రిని తేవాలని ఆయన ఆలోచించాడు. దారిలో అరబ్బు తెగలకూ ప్రయోజనం కలుగుతుందని, అన్ని ప్రాంతాల వ్యాపారులూ పరకులు కొనడానికి మక్కా నగరం వాణిజ్య కేంద్రంగా ఏర్పడుతుందనీ ఆయన తలపోశారు. ఆ కాలంలో, ఉత్తర ప్రాంతాలూ పర్షియా జలసంధి మీదుగా, రోమను

సామ్రాజ్యానికీ మధ్య ఆసియా దేశాలకూ మధ్య జరిగే అంతర్జాతీయ వాణిజ్యాన్ని ఈరాన్ ప్రభుత్వం కైవశం చేసుకుంది. ఆ కారణంగా దక్షిణ అరేబియా నుండి ఎర్ర సముద్ర తీరాల మీదుగా సిరియా, ఈజిప్ట్ దేశాల దారిన జరిగే వ్యాపారం బాగా వృద్ధి చెందింది. ఇతర అరేబియా తెగలతో పోల్చే కురైష్‌కు మరో సౌలభ్యం కూడా ఉంది. ఈ దారి పొడువునా ఉన్న తెగలన్నీ దైవ గృహ సేవకులుగా వారిని ఎంతో గౌరవించే వారే. హజ్జ్ కాలంలో కురైష్ ప్రజలు హాజీలకు ఎంతో ఉదారంగా సేవ చేయడంవల్ల అందరూ వారి పట్ల కృతజ్ఞతాభావం కలిగి మెలిగేవారు. అందువల్ల వారికి దారిలో తమ బిడారులను దోచుకుంటారన్న భయముండేది కాదు. ఇతర తెగలనుండి వసూలు చేసే రహదారి పన్ను కూడా కురైషీల నుండి వసూలు చేసేవారు కాదు. హాషిమ్, ఈ కోణాలన్నింటినీ బాగా పరిశీలించి ఒక వాణిజ్య పథకాన్ని రూపొందించుకున్నాడు. ఈ పథకంలో తన ముగ్గురు సోదరుల్ని కూడా చేర్చుకున్నాడు. సిరియాకు చెందిన గస్సాని రాజు నుండి హాషిమ్, అబిసీనియా రాజు నుండి అబ్దుషమ్స్, యమన్ నాయకుల నుండి ముత్తలిబ్, ఇరాక్, పర్షియా ప్రభుత్వాలనుండి నౌఫల్ వాణిజ్య రాయితీలను సాధించారు. ఫలితంగా వారి వాణిజ్యం కడువేగంగా వృద్ధి చెందింది. నలుగురు సోదరులూ مُثَجِّرِين (ముత్తజిరీన్) వాణిజ్య వేత్తలుగా పేరు గడించారు. పైగా చుట్టుపట్ల ఉన్న తెగల వాళ్ళతో, రాజ్యాలతో వారు ఏర్పరచుకున్న సత్సంబంధాల కారణంగా వారిని اصحابُ الإِيلاف 'అస్‌హాబుల్ ఈలాఫ్' అని కూడా అనేవారు. అంటే 'ప్రేమానురాగాలు పెంపొందించేవారు' అని అర్థం.

ఈ వాణిజ్యం వల్ల కురైష్ ప్రజలకు సిరియా, ఈజిప్ట్, ఇరాక్, ఈరాన్, యమన్, అబిసీనియా దేశాలతో సంబంధాలు ఏర్పరచుకునే అవకాశం లభించింది. ఎవిన్న దేశాలు, సంస్కృతులు, నాగరికతలను ప్రత్యక్షంగా దర్శించే వీలు కలిగింది. ఫలితంగా వారి మేధ, ఆలోచన, ఎవేచనల శక్తుల ప్రమాణాలు ఎన్నో రెట్లు ఇనుమడించాయి. అరేబియాలోని ఏ ఇతర తెగ కూడా వారికి ఎదురు నిలువలేకపోయింది. ధన సంపదల రీత్య కూడా వారు అరేబియాలో అందరినీ మించిపోయారు. మక్కా నగరం అరేబియా ద్వీప కల్పానికి అత్యంత ముఖ్యమయిన వాణిజ్య కేంద్రంగా రూపొందింది. ఈ అంతర్జాతీయ సంబంధాల వల్ల ఒనగూడిన మరో కీలకమయిన ప్రయోజనం ఉంది. వారు ఇరాక్ దేశం నుండి ఒక 'లిపి'ని తీసుకువచ్చారు. తరువాతి కాలంలో దివ్య ఖుర్‌ఆన్ వ్రాయడానికి అది ఉపయోగపడింది. చదువు కున్నవారు కురైష్ తెగలో ఉన్నంత మంది అరేబియాలోని మరే తెగలోనూ లేరు. ఈ కారణాల వల్లనే ప్రవక్త మహనీయులు (స) قُرَيْشٌ قَادَةُ النَّاسِ 'కురైష్ వారు, ప్రజల నాయకులు' అని అన్నారు (ముస్నద్ అహ్మద్, అమ్ర బిన్ అస్ ఉల్లేఖనాలు). బైహకీలోని హజ్రత్ అలీ ఉల్లేఖనం ప్రకారం

كان هذا الامر في حِمْيَرَ فنزعه الله منهم وجعله قُرَيْشًا

"అరబ్బుల నాయకత్వం హిమ్ యర్ తెగవాళ్ళలో ఉండేది; తరువాత అల్లాహ్ వాళ్ళ నుండి లాక్కుని దాన్ని కురైష్‌కు ప్రదానం చేశాడు."

కురైషీలు ఈ ఎధంగా ప్రగతి పథాన ముందుకే సాగుతున్న కాలంలో మక్కాపైన అబ్రహా దాడి జరిగింది. అప్పుడు అబ్రహా ఆ పవిత్ర నగరాన్ని స్వాధీనం చేసుకుని కాబాను ధ్వంసం చేయడంలో కృతకృత్యుడయి ఉంటే అరేబియాలో కురైష్ ప్రజల ఖ్యాతికే కాదు, స్వయంగా కాబా పట్లగల శ్రద్ధాసక్తులకు కూడా పెద్ద దెబ్బ తగిలేది. కాబా నిజంగానే దైవగృహమని అరబ్బులలో అజ్ఞాన కాలం నుంచి ఉన్న విశ్వాసం డోలాయమానమయ్యేది. కురైషీలకు, ఆ ఇంటి సేవకులుగా అరేబియా మొత్తాన ఉన్న గౌరవ ప్రతిపత్తులు ఒక్కసారిగా లుప్తమయిపోయేవి. మక్కాను అబిసీనీయులు ఆక్రమించుకున్న తరువాత రోమను సామ్రాజ్యం, పిరియా, మక్కాల మధ్య ఉన్న వాణిజ్య మార్గాన్ని కైవశం చేసుకునేది. కురైష్ ప్రజల స్థితి కుసై బిన్ కిలాబ్‌కు పూర్వంకన్నా హీనంగా దిగజారిపోవలసి వచ్చేది. కాని అల్లాహ్ మహిమ వల్ల పక్షుల గుంపులు కంకర రాళ్ళు రువ్వి అబ్రహా తీసుకు వచ్చిన 60 వేల సైన్యాన్ని సర్వనాశనం చేశాయి. మక్కా నుండి యమన్ వరకు దారి పొడుగున రాళ్ళ దెబ్బ తిన్న సైనికులు రాలిపడిపోతూ ఉంటే కాబా దైవ గృహమే అన్న విశ్వాసం అరేబియా ప్రజల్లో మునుపటికన్నా అధికమయింది, పటిష్టయింది. దానితో పాటు కురైష్ ప్రజల గొప్పదనం కూడా దేశమంతటా ఇదివరకటి కన్నా

బలంగా ఇనుమడించింది. దాని మీదట కురైష్ ప్రజల మీద దైవానికి ప్రత్యేకమయిన శ్రద్ధ, కటాక్షం ఉన్నాయన్న నమ్మకం అరబ్బుల్లో నాటుకుంది. కురైష్ ప్రజలు అరేబియాలోని ఏ ప్రాంతంలోనయినా నిర్భయంగా సంచరించేవారు. తమ వాణిజ్య బిడారాలను తీసుకుని ఏ ప్రాంతం మీదుగానయినా పయనించే వారు. వారితో తగువు పెట్టుకునేందుకు ఎవరూ సాహసించేవారు కారు. పైగా, కురైషేతరుడు కూడా వారి రక్షణలో ఉన్నాడని తెలిసినా అతన్ని కూడా ముట్టుకునేవారు కారు.

ప్రసంగం, ఉద్దేశ్యం : ప్రవక్త మహనీయుని (స) కాలంలో, ఈ పరిస్థితులన్నీ అందరికీ తెలిసినవే. కనుక వాటిని ప్రత్యేకంగా ప్రస్తావించవలసిన అవసరం కలగలేదు. ఈ కారణంగా ఈ సూరాలోని వాలుగు క్లుప్తమయిన వాక్యాల్లో కురైష్ జనులకు కేవలం ఒక్కమాట మాత్రమే చెప్పడం జరిగింది. 'మీరు స్వయంగానే ఈ గృహాన్ని (కాబా గృహాన్ని) ఎగ్రహాలయం కాదనీ, దైవగృహమనీ ఒప్పుకుంటున్నప్పుడు, మీకు ఈ ఆరాధనాలయం మూలంగా శాంతిని ప్రసాదించింది ఆ అల్లాహ్‌యే అని కూడా మీకు బాగా తెలిసిఉన్నప్పుడు, మీ వ్యాపారంలో వృద్ధినిచ్చిందీ, ఆకలిదప్పులనుండి రక్షించి మిమ్మల్ని సుసంపన్నం చేసిందీ ఆయనే అని మీరెరిగి ఉన్నప్పుడు మీరు ఆ అల్లాహ్‌నే ఆరాధించాలి.'

اٰيَاتُهَا ۴ سُوْرَةُ قُرَيْشٍ مَّكِّيَّةٌ (۱۰۶) (۲۹) رُكُوْعُهَا ۱

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

لِاِيْلٰفِ قُرَيْشٍ ۝١ اٖلٰفِهِمْ رِحْلَةَ الشِّتَآءِ وَالصَّيْفِ ۝٢ فَلْيَعْبُدُوْا رَبَّ هٰذَا الْبَيْتِ ۝٣ الَّذِيْٓ
اَطْعَمَهُمْ مِّنْ جُوْعٍ ۙ وَّاٰمَنَهُمْ مِّنْ خَوْفٍ ۝٤

ع ۱ ۳۰

106. కురైష్

4 ఆయత్‌లు | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 4 కురైష్ అలవాటు పడినారు[1] – (అంటే) చలికాలం ఎండాకాలాల ప్రయాణాలకు అలవాటుపడటం[2] –కనుక వారు ఈ ఆలయ ప్రభువును ఆరాధించాలి.[3] ఆయన వారిని ఆకలి నుండి కాపాడి అన్నం పెట్టాడు,[4] భయం నుండి కాపాడి నెమ్మదినిచ్చాడు.[5] (ع۱)

1. మూలంలోని పదాలు لِاِيْلٰفِ قُرَيْشٍ **'లిఈలాఫి కురైష్'** అన్నవి. **ఈలాఫ్** అన్నది **అల్ఫ్** అనే ధాతువు నుండి పచ్చింది. అంటే అర్థం, ఇష్టపడటం, మచ్చిక పడటం, తెగిపోయి కలవడం, ఏదయినా అలవాటు పడటం అని. ఉర్దూలోని **ఉల్ఫత్** (ప్రేమ), **మాలూఫ్** (ప్రియమయిన) అన్న పదాలు దీన్నుండి ఉద్భవించినవే. **ఈలాఫ్** అన్న పదానికి పూర్వం పచ్చిన 'లి', అరబీ భాషా నిపుణుల అభిప్రాయంలో, అరబీ నానుడి ప్రకారం, ఆశ్చర్యానికి సంకేతం, ఉదాహరణకు అరబ్బులు لِزَيْدٍ وَّمَا صَنَعَ بِنَا **'కాస్త జైద్‌ని చూడండి, మేమతని వట్ల ఎంత మంచిగా వ్యవహరించామో, అతను మా ఎడల ఎలా వ్యవహరిస్తున్నాడో'** అని అంటారు. కాబట్టి لِاِيْلٰفِ قُرَيْشٍ **'లిఈలాఫి కురైష్'** అంటే, 'కురైష్ తెగవారి వైఖరి చాలా ఆశ్చర్యకరమయింది. చెల్లాచెదరయిన వారు అల్లాహ్ అనుగ్రహంతోనే మళ్ళీ ఏకత్రమయ్యారు, తమను సుసంపన్నం చేసిన వ్యాపారానికి బాగా అలవాటుపడ్డారు. ఇప్పుడేమో అల్లాహ్ ఆరాధనకే విముఖులవుతున్నారు' అని అర్థం. ఈ అభిప్రాయం అఖ్‌ఫష్, కిసాయి, ఫర్రాలది. ఈ అభిప్రాయానికి ప్రాధాన్యతనిస్తూ ఇబ్ను జరీర్ ఇలా వ్రాశాడు, అరబ్బులు ఇలా **'లి'** చేర్చి ఏమయినా పలికితే ఆ వ్యక్తి అపలంబించే వైఖరి ఆశ్చర్యకరమయిందనడానికి అంతే చాలు. దీనికి భిన్నంగా ఖలీల్ బిన్ అహ్మద్, సీబవయ్, జమఖ్‌షరీల వ్యాఖ్యానం ప్రకారం ఈ **'లి'** అక్షరం కారణ సూచకం. దీని సంబంధం ముస్ముందున్న వాక్యంతో ఉంది:

فَلْيَعْبُدُوْا رَبَّ هٰذَا الْبَيْتِ భావమేమంటే, **"కురైష్‌పైన అల్లాహ్ కురిపించిన వరాలు అగణ్యమయినవి." మరే వరం వల్ల కాకపోయినా ఈ ఒక్క 'వరప్రసాదం' కారణంగా వారు అల్లాహ్‌ను ఆరాధించవలసి ఉంది.** అంటే ఆయన అనుగ్రహం వల్ల వారు ఈ వాణిజ్య ప్రయాణాలకు అలవడ్డ వరప్రసాదం. ఇదీ ఆయన వారికి చేసిన మహోపకారం.

2. ఎండాకాలం, చలికాలాల ప్రయాణాలనడంలోని ఉద్దేశ్యం, ఎండాకాలంలో కురైష్‌ల వాణిజ్య ప్రయాణాలు సిరియా, పాలస్తీనా దిశగా సాగేవి; ఎందుకంటే అవి శీతల ప్రాంతాలు. చలికాలంలో ప్రయాణాలు దక్షిణ అరేబియా వైపుగా జరిగేవి, అవి ఉష్ణ ప్రాంతాలు.

3. ఈ ఆలయం అంటే కాబా గృహం. ఈ అల్లాహ్ ఆదేశానికి భావమేమిటంటే, కురైషులకు ఈ వరప్రసాదం ఈ ఆలయ కారణంగానే ప్రాప్తమయింది. తాము పూజించే 360 విగ్రహాలు ఈ ఆలయ ప్రభువులు కావని, అల్లాహ్ ఒక్కడే దాని ప్రభువనీ వారు స్వయంగా ఒప్పుకుంటారు. ఆయనే దీన్ని ఏనుగుల వాళ్ళ బారినుండి కాపాడాడు. అబ్రహా సేనల నుండి రక్షించమని వారు కూడా ఆయన్నే వేడుకున్నారు. ఈ ఆలయ శరణు పొందక పూర్వం వారంతా చెల్లాచెదరయి ఉన్నప్పుడు వాళ్ళకు ఎలాంటి గుర్తింపులేదు. అరేబియాలోని ఇతర సాధారణ తెగల్లానే వారు కూడా చెదిరిపోయిన ఒక తెగలా జీవించేవారు. కాని వారు మక్కా నగరంలో, ఈ ఆలయం చుట్టూ ప్రోగయి దీనికి సేవలు అందించడం ప్రారంభించగానే అరేబియా అంతటా ఆదరణీయులయిపోయారు. అన్ని వైపులా వాళ్ల వాణిజ్య బృందాలు నిర్భయంగా రాకపోకలు సాగించాయి. కనుక వారికి ప్రాప్తించిందల్లా ఈ ఆలయ ప్రభువు మూలంగానే ప్రాప్తమయింది. అందువల్ల వారు ఆయననే ఆరాధించాలి.

4. మక్కాకు రావడానికి పూర్వం కురైషులు అరేబియా అంతటా చెల్లాచెదురుగా ఉన్నప్పుడు ఆకలిదప్పులతో అలమటించే వారనడానికి ఇది సూచన. ఇక్కడికి వచ్చిన తరువాత వారికి ఉపాధి ద్వారాలు తెరచుకున్నాయి. వీరి విషయంలో హజ్రత్ ఇబ్రాహీమ్ చేసిన ఈ ప్రార్థన ప్రతి అక్షరమూ ఫలించింది: 'ప్రభూ, నేను నా సంతానంలో ఒకరిని నీ ఆదరణీయ గృహం వద్ద, నీటి చుక్క గడ్డిపోచ కూడా పుట్టని లోయలో వసింపజేశాను – వీరు నమాజ్‌ని స్థాపించాలని. కాగా జనుల హృదయాలను వీరి పట్ల అనురాగమయం చెయ్యి, వీరికి తినేందుకు పుష్కలంగా ఫలాలనివ్వు.' (ఇబ్రాహీమ్ : 37)

5. అంటే అరేబియా భూభాగంలో అందరినీ ఆవహించిన భయం లేకుండా వీరు భద్రంగా ఉన్నారు. ఆ కాలంలో అరేబియా పరిస్థితి ఏమిటంటే దేశంలో ప్రజలు సుఖ నిద్రకు నోచుకున్న గ్రామం ఒక్కటీ లేదు. ఎప్పుడు ఏ వినాశకరమయిన దోపిడీ ముఠా అకస్మాత్తుగా విరుచుకుపడుతుందో అనే భయం వారిని అనునిత్యం వెంటాడేది. తెగ పరిధిని దాటిపోగల ధైర్యం ఎవ్వరికీ లేకపోయేది. ఒంటరి మనిషి బ్రతికి బట్టకట్టడమూ లేదా పట్టుబడి బానిసగా మారకపోవడమూ అసాధ్యమయిన విషయాలు. ఏ బిడారు కూడా నిర్భయంగా ప్రయాణించగలిగేది కాదు. దారిలో అడుగడుగునా దోపిడి జరిగే ప్రమాదం పొంచి ఉండేది. పలుకు బడి గల తెగల నాయకులకు లంచాలు ఇచ్చినప్పుడే వాణిజ్య బిడారాలు క్షేమంగా బయటపడేవి. కాని కురైష్ ప్రజలకు ఆ భయం లేదు. వారికి మక్కాలో పూర్తి స్థాయి భద్రత లభ్యమయి ఉంది. ఏ శత్రువూ దాడి చేసే ప్రమాదం లేదు. వారి బిడారాలు దేశంలో యథేచ్ఛగా స్వేచ్ఛగా రాకపోకలు సాగించేవి. ఆదరణీయ గృహ సేవకుల బిడారమని తెలిస్తే చాలు ఎవరూ దాని జోలికి పోయే సాహసం చేసేవారు కారు. అంతేకాదు, ఒక కురైషీ వ్యక్తి ఒంటరిగా పయనించినా తనను అడ్డగించిన వారికి అతను కేవలం ఒక్క పదం حَرَمِي 'హరమీ' 'ఆదరణీయ గృహానికి చెందిన వాణ్ణి' అని వినిపిస్తే చాలు లేదా اَنَامِنْ حَرَمِ اللّٰهِ 'నేను అల్లాహ్ హరమ్‌కు చెందిన వాణ్ణి' అని అంటే చాలు, ఎత్తిన చెయ్యి దించేసేవారు.

ప్రవేశిక

107. అల్ మాఊన్

పేరు : సూరా చివరి ఆయత్‌లోని చివరి పదం **అల్ మాఊన్**ని ఈ సూరా పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం : ఇబ్ను అబ్బాస్, ఇబ్నుజ్జుబైర్ (ర) ఈ సూరాను మక్కీ అని పేర్కొన్నట్లు ఇబ్ను మర్దూయ ఉటంకించారు. అతా, జాబిర్ కూడా ఇదే మాట అన్నారు. కాని అబూ హయ్యాన్ తన గ్రంథం **అల్ బహ్ర్ ముహీత్**లో ఇబ్ను అబ్బాస్, జహ్హాక్, కతాదాలు ఈ సూరా మదీనాలో అవతరించింది అని చెప్పినట్లు ఉటంకించాడు. మా దృష్టిలో ఈ సూరాలోనే ఒక అంతర్గత సాక్ష్యం ఉంది. అది ఈ సూరా 'మదసీ' అని ధ్రువపరుస్తుంది. నమాజుల పట్ల ప్రమత్తులయి ఉండేవారినీ, ప్రదర్శనాబుద్ధితో నమాజ్ చేసే వారినీ ఎవాశం చుట్టుముడుతుందన్న అభిశాపం ఈ సూరాలో ఎనిపించడం జరిగింది. ఈ కోవకు చెందిన ముఆఫిక్‌లు (ద్వంద్వ స్వభావులు) మదీనాలోనే ఉండేవారు. అక్కడే ఇస్లామ్ అనుయాయులు శక్తిమంతులయ్యారు. తత్కారణంగా చాలా మంది ఒక పాలిసీగా ఇస్లామ్ స్వీకరించసాగారు. వారు తప్పనిసరి అయి మస్జిద్‌కు వచ్చేవారు. జమాఅత్‌తోపాటు అందరికీ చూపించడానికి నమాజులూ చేసేవారు. వారినీ ముస్లిములుగా పరిగణించాలని ఆశించేవారు. మక్కాలో ఇలాంటి పరిస్థితులు లేవు. అక్కడ ప్రదర్శనాబుద్ధితో నమాజ్ చేయవలసిన అవసరం ఎవరికీ కలిగేది కాదు. అక్కడ ఎవ్వాసులే జమాఅత్‌తోపాటు నమాజ్ చెయ్యడం గగనమయ్యేది. వారు గోప్యంగా నమాజ్ చేసేవారు. ఎవరయినా బహిరంగంగా నమాజ్ చేస్తే, ప్రాణాలకు తెగించి మరీ చేసేవారు. మక్కాలోని ముఆఫిక్‌లు (ద్వంద్వ స్వభావులు) ప్రదర్శనాబుద్ధితో ఎవ్వసించే వారు, నమాజ్ చేసేవారు కాదు, వారిది మరో రకం. దైవప్రవక్త ధర్మవంతుడని తెలిసీ అలా ఒప్పుకుని కూడా కొందరు తమ అధికారం, దర్పం, పెద్దరికం నెలుపుకునేందుకు ఇస్లాం స్వీకారానికి వెనుకాడితే, మరికొందరు ముస్లిమయి, తమ కళ్ళ ముందరే ఇస్లాం స్వీకరించినవారు ఇక్కట్లకు లోనవుతూ ఉంటే చూస్తూ ఆ ప్రమాదాన్ని కొనితెచ్చుకోవడానికి సిద్ధం కాలేదు. మక్కా కాలం నాటి ముఆఫిక్‌ల ఈ స్థితిని అన్‌కబూత్ సూరా 10, 11వ ఆయత్‌లలో ప్రస్తావించడం జరిగింది. (ఎవరాలకు ఖుర్‌ఆన్ అవగాహనం, సం.6, అన్‌కబూత్ : పాదసూచికలు 13-16).

ప్రధాన విషయం, చర్చనీయాంశం : ఇందులోని ప్రధాన విషయం పరలోకం పట్ల విశ్వాసం లేకపోతే, మానవునిలో ఎలాంటి నైతికత, లక్షణాలు జనిస్తాయో తెలుపడం; రెండవ, మూడవ ఆయత్‌లలో బహిరంగంగా పరలోకాన్ని తిరస్కరించేవారి స్థితిని చూపడం జరిగింది. చివరి నాలుగు ఆయత్‌లలో, బయటికి ముస్లిములుగా ఉన్నా మనసులో పరలోకాన్ని అక్కడి శిక్ష, బహుమానాలను, పుణ్యఫలాన్ని, పాప పరిణామాన్ని విశ్వసించనటువంటి ముఆఫిక్‌ల స్థితిని అభివర్ణించడం జరిగింది. మొత్తానికి ఇరు వర్గాల వైఖరిని ఎత్తి చూపడంలోగల ఉద్దేశ్యం, మానవునిలో ఒక పటిష్టమయిన, పరిశుద్ధమయిన వ్యక్తిత్వంగల శిలం పరలోక విశ్వాసం లేకుండా పుట్టజాలదన్న యదార్థాన్ని జనులకు స్పష్టంగా బోధించడం.

ايَاتُهَا ٧ (١٠٧) سُوْرَةُ الْمَاعُوْنِ مَكِّيَّةٌ (١٧) رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَرَءَيْتَ الَّذِىْ يُكَذِّبُ بِالدِّيْنِ ۝١ فَذٰلِكَ الَّذِىْ يَدُعُّ الْيَتِيْمَ ۝٢ وَلَا يَحُضُّ عَلٰى طَعَامِ
الْمِسْكِيْنِ ۝٣ فَوَيْلٌ لِّلْمُصَلِّيْنَ ۝٤ الَّذِيْنَ هُمْ عَنْ صَلَاتِهِمْ سَاهُوْنَ ۝٥ الَّذِيْنَ هُمْ
يُرَآءُوْنَ ۝٦ وَيَمْنَعُوْنَ الْمَاعُوْنَ ۝٧ ع ٣٢

1 رుకూ | మక్కా అవతరణ | 107. అల్ మాఊన్ | 7 ఆయత్‌లు

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 7 నీవు చూశావా[1] ఆ వ్యక్తిని – పరలోక పుణ్యఫలాన్నీ, శిక్షనూ[2] కాదనే వాడిని?[3] అతడే,[4] అనాధను కసరి, గెంటివేసేవాడు,[5] నిరుపేదకు చెందిన అన్నం[6] పెట్టేందుకు పురికొలపనివాడు.[7] నమాజ్ చేసే ఈ రకం జనులకు ఇక వినాశం తప్పదు[8]– వీరు తమ నమాజ్ పట్ల ఏమరుపాటుకు లోనయి ఉంటారు.[9] ప్రదర్శనాబుద్ధితో వ్యవహరిస్తారు,[10] సాధారణ వినియోగ సామగ్రి[11] కూడా (జనులకు) ఇవ్వకుండా తప్పుకుంటారు. ع١

1. **'నీవు చూశావా'** అన్న సంబోధన బయటికి ప్రవక్త మహనీయుని (స) ఉద్దేశించినట్లుంది. కాని ఖుర్‌ఆన్ శైలిని బట్టి ఇలాంటి సందర్భాలలో అది సాధారణంగా ప్రతి బుద్ధికల వానినీ, ఆలోచించే ప్రతి వ్యక్తినీ సంబోధిస్తుంది. చూడటం అంటే కళ్ళతో చూడటం అని కూడా అర్థం. ఎందుకంటే తరువాత వర్ణించిన జనుల స్థితి చూడగల ప్రతి వ్యక్తీ తన కళ్ళతో చూడ గలిగిందే. దానికి తెలుసుకోవడం, అర్థం చేసుకోవడం, యోచించడం అని మరో అర్థం కూడా వస్తుంది. అరబీలో మాదిరిగానే తెలుగులోనూ చూడటం అనే పదాన్ని ఈ రెండవ భావంలోనూ ప్రయోగిస్తాము. ఉదాహరణకు, "నేను చూస్తూనే ఉన్నాను" అని అంటే నాకు తెలుసు, లేదా నేను గమనిస్తున్నాను అని అర్థం. లేదా 'కాస్త దీన్ని చూడు' అని అంటాము. అంటే దీన్ని గమనించు అని భావం. కనుక 'నీవు చూశావా' అనడాన్ని ఈ రెండవ భావంలో తీసుకుంటే, ఈ ఆయత్‌కి ఇలా అర్థం చెప్పవలసి వస్తుంది. "నీకు తెలుసా, శిక్షను, బహుమానాన్ని కాదనే వ్యక్తి ఎలాంటి వాడో?" లేదా 'నీవు గమనించావా, ఆచరణల ప్రతిఫలాన్ని కాదనే వ్యక్తి పరిస్థితిని?'

2. మూలంలో يُكَذِّبُ بِالدِّيْنِ **'యుకజ్జిబు బిద్దీన్'** అని ఉంది. **'అల్ దీన్'** అనే పదం ఖుర్‌ఆన్ పరిభాషలో పరలోకపు ఆచరణల ప్రతిఫలం అనే భావంలోనూ, ఇస్లామ్ ధర్మం అనే అర్థంలోనూ ప్రయోగించబడుతుంది. కాని ముందు రాబోయే విషయాన్ని బట్టి మొదటి అర్థమే సముచితంగా ఉంటుంది. అలా అని రెండవ అర్థం సందర్భోచితంగా లేకపోలేదు. ఇబ్ను అబ్బాస్ (ర) రెండవ అర్థానికి ప్రాధాన్యతనిచ్చారు. వ్యాఖ్యాతలు అత్యధికంగా మొదటి అర్థానికే ప్రాధాన్యతనిచ్చారు. మొదటి అర్థాన్ని గ్రహించినట్లయితే పూర్తి సూరా సారాంశం పరలోకాన్ని తిరస్కరించే వారిలో ఇలాంటి స్వభావశీలాలు జనిస్తాయన్నది. రెండవ అర్థాన్ని గ్రహిస్తే సూరా సారాంశం, ఇస్లామ్ ధర్మంలో

నైతిక ప్రాముఖ్యాన్ని విశదీకరించడం అవుతుంది. అంటే ఈ ధర్మాన్ని తిరస్కరించేవారి శీల స్వభావాలకు భిన్నమయిన శీల స్వభావాలు ఇస్లామ్ ధర్మం సృజిస్తుంది అని చెప్పడం ఈ సూరా ఉద్దేశ్యం.

3. మాట తీరునిబట్టి చూస్తే, ప్రశ్నతో మాటను ప్రారంభించడం, ఫలానా వ్యక్తిని నీవు చూశావా లేదా? అని అడగటం కాదు, పరలోక ప్రతిఫలాన్నీ శిక్షనూ తిరస్కరించడం అనేది మనిషిలో ఎలాంటి గుణగణాలను, శీలాన్ని సృష్టిస్తుందో గమనించమని శ్రోతకు పిలుపునివ్వడం, విశ్వాసాన్ని తిరస్కరించే వీరు ఎలాంటి వారో తెలుసుకోవాలనే కోరిక అతనిలో రేకెత్తించడం. పరలోకం పట్ల విశ్వాసానికి గల ప్రాముఖ్యం ఏమిటో అప్పుడే బోధపడుతుంది.

4. మూలంలో فَذٰلِكَ الَّذِیْ **'ఫజాలికల్లజీ'** అని ఉంది. ఇందులో ప్రారంభంలోని **'ఫ'** అనే అక్షరం ఒక పూర్తి వాక్యానికి బదులుగా ఉంది. "నీకు తెలియకపోతే తెలుసుకో, ఆ వ్యక్తి ఇతనే" అనీ, లేదా "తన ఈ పరలోక తిరస్కార వైఖరి కారణంగా రూపొందిన వ్యక్తి ఇతనే" అనే భావాలు ఈ అక్షరంలో ఇమిడి ఉన్నాయి.

5. మూలంలో يَدُعُّ الْيَتِيْمَ **'యదు' ఉల్ యతీమ్'** అనే పదాలున్నాయి. వీటికి ఎన్నో అర్థాలు. ఒకటి, అతను అనాథ హక్కును కాజేస్తాడు, తండ్రి వదలగా సంక్రమించిన వారసత్వాన్నుండి అతన్ని తొలగించి తరిమికొడతాడు. రెండు, అనాథ, అతని వద్ద సహాయాన్ని అర్థించడానికి వస్తే దయ చూపడానికి బదులు కసిరికొడతాడు, అతను అప్పటికీ తన దీనస్థితి కారణంగా దయ చూపుతారన్న ఆశతో నిలబడితే అతను గెంటించివేస్తాడు. మూడు, అతను అనాథకు అన్యాయం చేస్తాడు. ఉదాహరణకు తన ఇంట్లో ఎవరయినా బంధువే అనాథగా ఉన్నట్లయితే అతని చేత ఇంటి పనులన్నీ చేయించుకోవడంతో పాటు మాటిమాటికీ చీదరించుకుంటాడు, కసిరికొడతాడు. ఇంతేకాక ఈ వాక్యంలో నిక్షిప్తమయి ఉన్న మరో భావం, ఇలా దౌర్జన్యం చెయ్యడం ఎప్పుడో ఒకసారి కాదు, అతని అలవాటు, శాశ్వత వైఖరీ అదే. తాను చేసేది చెడ్డ పని అన్న తలంపే అతనికి లేదు. అతను ఎంతో తృప్తిగా ఈ వైఖరి నవలంబిస్తూ ఉంటాడు. అతని దృష్టిలో అనాథ నిస్సహాయుడు, అశక్తుడు. అతని హక్కును కాజెయ్యడం ఏ మాత్రం తప్పు కాదు; అతన్ని అన్యాయానికీ, అత్యాచారానికీ గురి చెయ్యడం కూడా దోషం కాదు. అతను సహాయాన్ని అర్థిస్తే కసిరి గెంటివెయ్యడం కూడా సబబే.

ఈ సందర్భంలో కాజీ అబుల్ హసన్ అల్ మావర్ది తన పుస్తకం **"అలాము న్నుబువ్వహ్"**లో వింతయిన ఒక సంఘటన ఉదాహరించారు. అబూ జహల్ ఒక అనాథకు సంరక్షకుడుగా ఉండేవాడు. ఆ పిల్లవాడు ఒక రోజున వంటిపై గుడ్డలు కూడా లేకుండా వచ్చి తన తండ్రి వదలివెళ్ళిన సొత్తు నుండి తనకు ఏదయినా ఇప్పించమని ప్రాధేయపడ్డాడు. కాని ఆ దుర్మార్గుడు అతన్ని చూడనయినా చూడలేదు. ఆ పిల్లవాడు ఎంతో నేపు నిలబడి కడకు నిరాశతో మరలిపోయాడు. కురైష్ నాయకులు ఆటపట్టించడానికి "ముహమ్మద్ (స) వద్దకు వెళ్ళి ఫిర్యాదు చెయ్యి, అయన అబూ జహల్‌కు సిఫారసు చేసి నీ సొమ్ము నీకు ఇప్పిస్తారు" అని అతన్ని పురికొలిపారు. పాపం, ఆ పిల్లవానికి ప్రవక్త మహనీయులూ అబూ జహల్‌కు మధ్యగల సంబంధం ఎలాంటిదో తెలియదు. ఈ దౌర్భాగ్యులు తనకు ఆ సలహా ఎందుకు ఇస్తున్నారో కూడా అసలే తెలియదు. ఆ పిల్లవాడు అమాయకంగా ప్రవక్త మహనీయుల వద్దకు నేరుగా వెళ్ళాడు. తన గాధను వినిపించాడు. ఆయన వెంటనే లేచి నిలబడ్డారు. అతన్ని తోడుగా తీసుకుని తన ప్రాణ శత్రువయిన అబూ జహల్ వద్దకు వెళ్ళారు. ఆయన్ని (స) చూడగానే అబూ జహల్ మర్యాదగా వచ్చి కలుసుకున్నాడు. ఆయన అతనితో 'ఈ బాలుడి హక్కు అతనికి ఇచ్చివెయ్యి' అని పురమాయించగానే అతను వెంటనే ఒప్పుకున్నాడు. ఆ పిల్లవాని సొమ్ము అతనికి అప్పజెప్పాడు. వీరిరువురి మధ్య ఏమి జరుగుతుందో చూద్దామని వెంబడిస్తూ ఉన్న కురైష్ నాయకులు ఇద్దరి మధ్య ఘర్షణ జరిగితే తమాషాగా ఉంటుందని ఎదురు చూస్తున్నారు. కాని జరిగింది చూసి నిర్ఘాంతపోయారు. తరువాత వారు అబూ జహల్ వద్దకు వచ్చి 'నీవు నీ మతాన్ని వదిలేశావా?' అని ఎత్తి పొడిచారు. అతడు, 'దైవం సాక్షి నేను నా మతాన్ని వదల్లేదు, కాని ముహమ్మద్ వచ్చినప్పుడు నాకు వింతయిన అనుభూతి కలిగింది. ముహమ్మద్‌కు ఇరు ప్రక్కలా ఏదో ఆయుధం ఉన్నట్లు, ఆయన

ఇష్టానికి భిన్నంగా ప్రవర్తిస్తే అది నాలోకి దూరిపోతుందన్నట్లు నాకు అనిపించింది' అని సంజాయిషీ చెప్పుకున్నాడు.

ఈ సంఘటన వల్ల, ఆ కాలంలో అరేబియాలోని నాగరికులూ గౌరవనీయులయిన తెగల సర్దారులు సయితం అనాథల పట్ల, నిస్సహాయుల పట్ల ఎలా వ్యవహరించే వారో ద్యోతకమవుతుంది. అంతేకాదు, దైవసందేశహరులు ఎంతటి ఉన్నత నైతిక స్థాయిలో ఉన్నారో, ఆయన నైతికతా ప్రభావం ఆయన ప్రాణ శత్రువు మీద కూడా ఏ మేరకు పడేదో బోధపడుతుంది. ఇలాంటిదే మరో సంఘటన మేము ఖుర్ఆన్ అవగాహనం సం. 4, అల్ అన్బియా పాదసూచి 5లో ఉటంకించాము. అదీ ప్రవక్త మహా నీయుని (స) అనన్యమయిన నైతికతా ప్రభావానికి నిదర్శనం. దీని కారణంగానే కురైష్ తిరస్కారులు ఏమీ పాలుపోక ఆయన్ని మాంత్రికుడని అనేవారు!

6. మూలంలో إِطْعَامِ الْمِسْكِينِ 'ఇత్‌ఆమిల్ మిస్‌కీన్' అని కాదు طَعَامِ الْمِسْكِينِ 'తఆమిల్ మిస్‌కీన్' అనే పదాలు ప్రయోగించబడ్డాయి. **ఇత్ ఆమిల్ మిస్‌కీన్** అని ఉంటే, అతను నిరుపేదకు అన్నం పెట్టమని ప్రేరేపించడు అని అర్థం వచ్చేది. కాని **తఆమిల్ మిస్‌కీన్** అనే పదాలకు అర్థం, అతను నిరుపేదకు చెందిన అన్నం పెట్టడానికి ప్రేరేపించడు అని. మరో మాటలో చెప్పాలంటే నిరుపేదకు పెట్టే అన్నం పెట్టేవాడికి చెందినది కాదు, ఆ నిరుపేదకు చెందినదే, అది అతని హక్కు, దాత విధిగా నిర్వర్తించవలసిన హక్కు దీన్నిబట్టి, దాత ఏదో దయతో దానం చెయ్యడం లేదు. నిరుపేద హక్కును అతనికి ఇస్తున్నాడు. ఈ మాటే జారియాత్ సూరా 19వ ఆయత్‌లో ఇలా ప్రవచించ బడింది: "వారి సంపదలో అర్థించేవాడి, ఉపేక్షితుడి హక్కు ఉంటుంది."

7. لَا يَحُضُّ "లా యహుజ్జు" అన్న దానికి భావం, ఆ వ్యక్తి నిరుపేదకు అన్నం పెట్టాలన్న సత్కార్యానికి తన ఆత్మనూ సమాయత్తపరచడు. నిరుపేదకు అన్నం పెడుతూ ఉండాలని తన ఇంటి వారికీ చెప్పడు, సమాజంలోని నిరుపేదలు, ఉపేక్షితులు అగత్యపరులు ఆకలితో అలమటిస్తూ ఉంటే వారి హక్కును గుర్తించి వారి ఆకలిని తీర్చడానికి ఏదన్నా చెయ్యమని ఇతరులకూ ప్రేరేపించడు అని. ఇక్కడ అల్లాహ్ కేవలం రెండు స్పష్టమయిన ఉదాహరణలిచ్చాడు. తద్వారా, పరలోకాన్ని తిరస్కరించడం వల్ల జనుల్లో ఎలాంటి నైతిక రుగ్మతలు పుడుతాయో తెలిపాడు. ఈ రెండు చెడుల్ని ఎత్తిచూపి, పరలోకాన్ని కాదనడం వల్ల కేవలం ఈ రెండు రుగ్మతలు పుడుతాయని, వీటికి గురయిన వారు అనాథల్ని కసరికొడతారని, నిరుపేదలకు అన్నం పెట్టించడానికి ప్రేరేపించరని చెప్పడం ఉద్దేశ్యం కాదు. నిజానికి ఈ మార్గవిహీనత మూలంగా పైకి వచ్చే అసంఖ్యాకమయిన చెడులలో ఈ రెండు విషయాలు ఉదాహరణలుగా పేర్కొనడం జరిగింది. ఇవి అత్యంత హేయమయిన నైతిక దుర్గుణాలని సౌజన్యవంతుడయిన ప్రతి వ్యక్తీ, సహజసద్గుణుడయిన ప్రతి మనిషీ అంగీకరిస్తాడు. దీనితోపాటు మరోమాట కూడా బోధపరచాలనే ఉద్దేశ్యం కూడా ఇందులో ఉంది. ఈ వ్యక్తే దైవసన్నిధిలో హాజరయి సమాధానం చెప్పుకోవలసిన బాధ్యతను అంగీకరించేవాడయితే ఇలాంటి నీచమయిన చేష్టలకు పాల్పడే వాడు కాదు; అనాథ హక్కును కాజెయ్యడం, అతనిపై దౌర్జన్యం జరపడం, అతన్ని కసరికొట్టడం, నిరుపేదకు తానూ అన్నం పెట్టక, ఇతరులకూ అతని అన్నం అతనికి పెట్టండని చెప్పక పోవడం – ఇలాంటివి జరిగేవి కావు. పరలోకం పట్ల విశ్వాసం ఉన్న వారి గుణాలు, లక్షణాలు అన్ని సూరాలోనూ, బలద్ సూరాలోనూ పేర్కొన్నవి : وَتَوَاصَوْا بِالْمَرْحَمَةِ **"వారు, దేవుని సృష్టి మీద దయ చూపమని ఒకరికొకరు హితబోధలు చేసుకుంటారు."** وَتَوَاصَوْا بِالْحَقِّ **"వారు సత్యకాముకతకు, హక్కుల నిర్వర్తనకు పరస్పరం బోధించుకుంటారు."**

8. మూలంలో فَوَيْلٌ لِّلْمُصَلِّينَ 'ఫవైలుల్ లిల్ ముసల్లీన్' అన్న పదాలు ప్రయోగించబడ్డాయి. ఇక్కడ 'ఫ'కు భావం, బహిరంగంగా పరలోకాన్ని తిరస్కరించేవారి స్థితి ఏమిటో నీవు విన్నావు కదా, ఇక ఈ ద్వంద్వ స్వభావుల స్థితి కూడా చూడు; వీరు సమాజ్ చేసే వర్గం, అంటే ముస్లిములో చేరి ఉన్నారు కాని, బయటికి ముస్లిములని చెప్పుకున్నా పరలోకం అబద్ధమని అనుకుంటున్నారు; ఈ కారణంగా వారు తమ వినాశానికి ఎలా సన్నద్ధులవుతున్నారో గమనించు అన్నది.

مُصَلِّينَ 'ముసల్లీన్' అంటే నమాజ్ చేసేవారు అని అర్థం.

కాని ఈ పదాలు ప్రయోగించిన సందర్భాన్నిబట్టి, ముందు వచ్చే వాక్యంలో వివరించిన వారి లక్షణాలను బట్టి ఈ పదానికి వాస్తవంగా నమాజ్ చేసేవారు అని కాదు, నమాజ్ చేసే వర్గంలో అంటే ముస్లిములలో చేరినవారు అని అర్థం.

9. فِيْ صَلَاتِهِمْ سَاهُوْنَ **'ఫీ సలాతిహిమ్ సాహూన్'** అని అనలేదు عَنْ صَلَاتِهِمْ سَاهُوْنَ **"అన్ సలాతిహిమ్ సాహూన్"** అనడం జరిగింది. **ఫీసలాతిహిమ్** అన్న పదాలు ప్రయోగించి ఉంటే **"వారు తమ నమాజ్‌లో మరచిపోతారు"** అని భావమవు తుంది. అయితే నమాజ్ చేస్తూ మరచిపోవడం అన్నది షరీఅత్ ప్రకారం అసలు కపట వైఖరి కాకపోగా అది పాపం కూడా కాదు, అదొక లోపమో లేదా పట్టుబడే మాటో కానేకాదు. స్వయాన ప్రవక్త మహనీయులకు కూడా నమాజ్‌లో మరపు సంభవించింది. దానికి మహనీయులు (స) **"సహొ సజ్దా"** (మరపునకు ప్రాయశ్చిత్తపు సజ్దా) చేసే విధానాన్ని నేర్పారు. దీనికి భిన్నంగా, **'అన్ సలాతిహిమ్ సాహూన్'** అన్న దానికి భావం, వారు తమ నమాజ్ పట్ల ఉపేక్ష చూపుతున్నారు అని. నమాజ్ చేసినా చెయ్యకపోయినా రెంటికీ వారి దృష్టిలో ఎలాంటి ప్రాముఖ్యం లేదు. ఒకప్పుడు చేస్తారు మరొకప్పుడు చెయ్యరు. చేసినా సమయాన్ని దాటనిస్తారు. అదీ పూర్తిగా మించి పోతున్నప్పుడు లేచి నాలుగుసార్లు నుదురు నేలకు బాదుకుని లేస్తారు. లేదా నమాజ్ కొరకు నిలుచున్నా అన్యమనస్కంగా నిలుచుంటారు. ఇష్టం లేకుండా, తమకు ఏదో విపత్తు దాపు రించినట్లు చేస్తారు; బట్టలతో ఆడుకుంటూ ఉంటారు, ఆవులించుకుంటూ ఉంటారు, దైవధ్యానం చేస్తున్న ఛాయలు కూడా వారిలో కానరావు. నమాజ్ చేస్తున్నంత సేపూ తాము నమాజ్ చేస్తున్న అనుభూతి వారికి కలగదు, తాము నమాజ్‌లో చదువుతున్నదేమిటో కూడా వారికి గుర్తుండదు. నమాజ్ చేస్తూ ఉంటారు కాని మనసు మరెక్కడో తిరుగాడుతూ ఉంటుంది. కియామ్ (నమాజులో నిలబడటం) పూర్తికాదు, రుకూ (వంగటం) నెరవేరదు, సజ్దాలూ (సాష్టాంగ ప్రణామం) పూర్తిగా నెరవేరవు. పరుగు పరుగున నమాజ్ అయిందనిపిస్తారు. ఏదో విధంగా నమాజ్ కానిచ్చి వీలయినంత త్వరగా అక్కణ్ణుంచి బయటపడా లన్నట్లు ప్రవర్తిస్తుంటారు. చాలా మంది నమాజ్ చేసేవారి మధ్యన ఇరుక్కుంటేనే నమాజ్ చేస్తారు. వాస్తవానికి నమాజ్‌కు వారి జీవితంలో స్థానమంటూ ఉండదు. నమాజ్‌వేళ అయితే వారికి ఇది నమాజ్‌వేళ అన్న స్పృహ కూడా ఉండదు. ముఅజ్జిన్ పిలుపు చెవిన పడితే ఆ పిలుపు ఏమిటో, ఎవరి కొరకో, ఎందుకో అన్న ధ్యాస కూడా వారికి కలగదు. పరలోకం పట్ల విశ్వాసం లేకపోవ దానికి సంకేతాలు ఇవే. ఎందుకంటే ఇస్లామ్ స్వీకరించినట్లు ప్రకటించే ఈ వ్యక్తుల ఈ వైఖరికి కారణం, వాస్తవంగా నమాజ్ చేస్తే ప్రతిఫలం లభిస్తుందనీ, చెయ్యకపోతే శిక్ష పడుతుందనీ వీరు విశ్వసించకపోవడం. ఇందువల్లనే మహనీయ అనస్ బిన్ మాలిక్ (ర), అతా బిన్ దీనార్ ఇలా అన్నారు, "దైవానికి వందనాలు, అయన **'ఫీ సలాతిహిమ్ సాహూన్'** అనలేదు, **'అన్ సలాతిహిమ్ సాహూన్'** అన్నాడు. మేము నమాజ్‌లో మరుపునకు గురవడమన్నది జరుగుతున్న మాట నిజమే కాని మేము నమాజ్ పట్ల ఏమరుపాటుకు లోనవలేదు. అందువల్ల మేము మునాఫిక్ (ద్వంద్వ స్వభావు)లుగా పరిగణించబడలేదన్నమాట."

దివ్యఖుర్‌ఆన్‌లో మునాఫిక్‌ల ఈ స్థితిని మరోచోట ఇలా ప్రస్తావించటం జరిగింది.

وَلَا يَأْتُوْنَ الصَّلٰوةَ اِلَّا وَهُمْ كُسَالٰى وَلَا يُنْفِقُوْنَ اِلَّا وَهُمْ كٰرِهُوْنَ

వారు నమాజ్‌కు వచ్చినా అలసత్వంతో కసమసలాడుతూ వస్తారు. (దైవమార్గంలో) ఖర్చు పెట్టినా అస్వమనస్కంగా అయిష్టంగానే చేస్తారు (అత్ తౌబా : 54). ప్రవక్త మహనీయులు (స) ఇలా అన్నారు:

تلك صَلٰوةُ المنافق تلك صلوة المنافق تلك صَلٰوةُ المنافق يجلس يرقب الشمس حتىٰ اذا كانت بين قرني الشيطان قام فنقر اربعا لا يذكر الله فيها الا قليلا

'ఇది మునాఫిక్ నమాజ్, ఇది మునాఫిక్ నమాజ్, ఇది మునాఫిక్ నమాజ్; అస్ర్ సమయంలో కూర్చొని సూర్యుణ్ణి చూస్తూ ఉంటాడు. చివరికి అది షైతాన్ రెండు కొమ్ముల మధ్యన వచ్చేస్తుంది. (అంటే అస్తమయ సమయం దగ్గరవుతుంది) అప్పుడు లేచి నాలుగు పోట్లు పొడిచి ముగిస్తాడు. అందులో

దైవాన్ని సంస్మరించేది ఐహాస్వల్పం' (బుఖారి, ముస్లిమ్, ముస్నద్ అహ్మద్). హజ్రత్ సఅద్ బిన్ అబీ వక్కాస్ (ర) చెప్పినట్లు ఆయన కుమారుడు ముస్అబ్ బిన్ సఅద్ ఉల్లేఖించారు: 'నేను ప్రవక్త మహనీయులను, సమాజ్ పట్ల ఉపేక్ష చూపేవారిని గురించి అడిగాను. 'సమయాన్ని దాటవేసి నమాజ్ చేసేవారు అని ఆయన తెలిపారు' (ఇబ్ను జరీర్, అబూ యాలా, ఇబ్నుల్ మున్జిర్, ఇబ్ను అబూ హాతిమ్, తబ్రాని – ఫిల్ ఔసత్, ఇబ్ను మర్దూయ, బైహకి –ఫిస్సునన్–ఈ ఉల్లేఖనం హజ్రత్ సఅద్ సూక్తిగా కూడా మరో చోట ఉటంకించబడింది; దాని ప్రామాణికత ఈ ఉల్లేఖనంకన్నా గట్టిది; దైవప్రవక్త ప్రవచనంగా ఈ ఉల్లేఖనాన్ని బైహకి, హాకిమ్‌లు బలహీనమయిందిగా అభివర్ణించారు). మరో ఉల్లేఖనంలో హజ్రత్ ముస్అబ్ తన తండ్రిని, 'మీరు ఈ ఆయత్‌ని గమనించారా? దీని భావం నమాజ్‌ను వదలివెయ్యడమనా లేదా నమాజ్ చేస్తూ ఉండగా మనిషి ఆలోచనలు పరిభ్రమించడమనా? ఆలోచనలు పరిపరి విధాలా భ్రమించడమన్నది మనలో ఎవరికి సంభవించదు?' అని అడగ్గా ఆయన ఇలా సమాధానమిచ్చారు, 'అది కాదు, దీని భావం, నమాజ్ సమయాన్ని వృధా చేసి, సమయాన్ని దాటవేసి, నమాజ్ చెయ్యడం' (ఇబ్ను జరీర్, ఇబ్ను అబీషైబా, అబూ యాలా, ఇబ్నుల్ మున్జిర్, ఇబ్ను మర్దూయ, బైహకి – ఫిస్సునన్).

ఈ సందర్భంలో మరో విషయాన్ని కూడా అర్థం చేసుకోవాలి. నమాజ్ చేస్తూ ఉండగా అసంకల్పితంగా ఇతర ఆలోచనలు రావడం వేరు, చిత్తం నమాజ్ మీద లేకుండా అందులో సతతం ఇతర విషయాలు ఆలోచిస్తూ ఉండటం వేరు. మొదటి స్థితి మానవ సహజమయింది. అసంకల్పితంగా ఇతర ఆలోచనలు వచ్చేస్తాయి. ఆలోచనలు మరో వైపునకు మరలాయి అన్న స్మరణ కలగగానే విశ్వాసి తిరిగి నమాజ్ ఎడల శ్రద్ధ చూపుతాడు. రెండవ స్థితి నమాజ్ పట్ల ఉపేక్షా భావాన్ని సూచిస్తుంది. ఎందుకంటే ఇందులో మనిషి కేవలం 'నమాజ్' అనే కసరత్తు మాత్రమే చేస్తాడు. దైవధ్యాసం చేసే సంకల్పం అతని అంతర్యంలో ఉండదు. నమాజ్ ప్రారంభం నుండి తిరిగి సలామ్ చెప్పే వరకు ఒక్కక్షణం కూడా అతని మనస్సు దైవధ్యానం వైపున లగ్నమవదు. ఏ ఆలోచనలతో నమాజ్‌లోకి ప్రవేశిస్తాడో చివరంటా వాటిలోనే మునిగిపోయి ఉంటాడు.

10. ఈ వాక్యం వేరుగా ఓ ప్రత్యేక వాక్యమూ కావచ్చు. పూర్వ వాక్యానికి సంబంధించిందీ కావచ్చు. దీన్ని ప్రత్యేక వాక్యంగా పరిగణిస్తే భావం, వారు ఏ పని చేసినా, ఏ సత్కార్యం చేసినా స్వచ్ఛంగా, చిత్తశుద్ధితో, దైవప్రసన్నత కొరకు చెయ్యరు, ఇతరులకు చూపడానికే చేస్తారు. జనం తమను ప్రశంసించాలని, జనులు తమను సదాచారులుగా భావించాలని, తమ సత్కార్యాల దండోరా ప్రపంచమంతటా మ్రోగాలని, దాని ప్రయోజనమంతా ప్రపంచంలోనే తమకు ప్రాప్తం కావాలని వారి ఉద్దేశమయి ఉంటుంది. దీని సంబంధం పూర్వ వాక్యంతో ఉందని భావిస్తే వారు నమాజ్ ప్రదర్శనాబుద్ధితో చేస్తారని అర్థం. వ్యాఖ్యాతలు సాధారణంగా రెండవ అర్థం వైపునకే మొగ్గుచూపారు. ఎందుకంటే తొలి చూపులోనే దాని సంబంధం పూర్వ వాక్యంతో ఉన్నట్లు అగుపిస్తుంది. ఇబ్ను అబ్బాస్ (ర) ప్రకారం 'ఇది మునాఫిక్‌లను ఉద్దేశించింది. వారు ప్రదర్శనాపూరితమైన నమాజ్‌ను చేసేవారు. చూసేవారెవరయినా ఉన్నట్లయితే నమాజ్ చేసేవారు, ఎవరూ లేకపోతే అసలు నమాజ్ చేసేవారే కారు.' మరో ఉల్లేఖనంలో ఇబ్ను అబ్బాస్ ప్రయోగించిన పదాలు ఇవి: 'ఒంటరిగా ఉన్నప్పుడు నమాజ్ చేసే వారు కారు, బయట (ఇతరులున్నప్పుడు) నమాజ్ చేసేవారు' (ఇబ్ను జరీర్, ఇబ్నుల్ మున్జిర్, ఇబ్ను అబీహాతిమ్, ఇబ్ను మర్దూయ, బైహకీ– ఫిష్షఅబ్). దివ్యఖుర్‌ఆన్‌లోనూ మునాఫిక్‌ల ఈ స్థితిని గురించి ఇలా ప్రస్తావించడం జరిగింది.

وَإِذَا قَامُوٓا۟ إِلَى ٱلصَّلَوٰةِ قَامُوا۟ كُسَالَىٰ يُرَآءُونَ ٱلنَّاسَ وَلَا يَذْكُرُونَ ٱللَّهَ إِلَّا قَلِيلًا

"వారు నమాజ్ కొరకు లేచేటప్పుడు అలసత్వంతో కసమసలాడుతూ లేస్తారు. జనులకు చూపడానికి లేస్తారు. వారు దైవాన్ని సంస్మరించడం ఐహా అరుదు" (అన్ నిసా : 142).

11. మూలంలో **'మాఊన్'** అనే పదం ప్రయోగించబడింది. హజ్రత్ అలీ (ర), ఇబ్ను ఉమర్, సయీద్ బిన్ జుబైర్, కతాద, హసన్ బస్రీ, ముహమ్మద్ బిన్ హనఫియ్య, జహ్హాక్, ఇబ్ను జైద్, ఇక్రిమ, ముజాహిద్, అతా, జుహ్రి మహనీయుల ప్రకారం ఇది జకాత్‌ని ఉద్దేశించిన మాట. ఇబ్ను అబ్బాస్, ఇబ్ను మన్‌డిహ్,

ఇబ్రాహీమ్ నఖయీ, అబూ మాలిక్, ఇంకా అనేక మహనీయుల ప్రకారం దీని ఉద్దేశం సాధారణ వినియోగ వస్తువులు. ఉదాహరణకు, పాత్రలు, బొక్కెన, గొడ్డలి, తక్కెడ, ఉప్పు, నీరు, నిప్పు, చెకుముకురాయి (ఇప్పుడు అగ్గిపెట్టె) ఇత్యాదివి. ఇలాంటి వస్తువులు సాధారణంగా జనులు ఒకరినొకరు అడిగి తీసుకుంటూ ఉంటారు. సయీద్ బిన్ జుబైర్, ముజాహిద్ ఈ భావాన్నే సమర్థించినట్లు కూడా ఒక ఉల్లేఖనం ఉంది. హజ్రత్ అలీ (ర) కూడా ఇందులో జకాత్‌తోపాటు చిన్న చిన్న వినియోగ వస్తువులూ చేరి ఉన్నట్లు చెప్పారన్న ఉల్లేఖనమూ ఉంది. ఇక్రిమ చెప్పినట్లు ఇబ్ను అబీ హాతిమ్ ఉటంకించిన దాని ప్రకారం, **'మాఊన్'** అన్న దాని ఉన్నత స్థానంలో జకాత్ ఉంటే, హీనస్థాయిలో జల్లెడ, బొక్కెన, సూది లాంటివి వాడుకోవడానికి ఇవ్వడం ఉన్నాయి. హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్ఊద్ (ర) ఇలా నుడివారు, 'మేము మహనీయ ముహమ్మద్ (స) సహచరులం ఇలా అనుకునే వారము, (కొన్ని ఉల్లేఖనాల ప్రకారం, ప్రవక్త మహనీయుని (స) కాలంలో ఇలా అనుకునేవారము) మాఊన్ అంటే పంటపాత్ర, గొడ్డలి, చేద, తక్కెడ, ఇంకా ఇలాంటివే ఇతర వస్తువుల్ని వాడుకోవడానికి ఇవ్వడం' (ఇబ్ను జరీర్, ఇబ్ను అబీషైబా, అబూ దావూద్, నసాయి, బజ్జార్, ఇబ్నుల్ మున్ధిర్, ఇబ్ను అబీ హాతిమ్, తబ్రానీ-ఫిల్ ఔసత్, ఇబ్ను మర్దూయ, బైహకీ – ఫిస్సునన్). నఅద్ బిన్ అయాజ్ ప్రవక్త మహనీయుని సహచరుల పేర్లు ఏవీ చెప్పకుండా దాదాపు ఇదే మాట ఉటంకించారు. అంటే ఈ మాట, అయన ప్రవక్త సహచరులు (ర) అనేకమంది నోట విన్నారని భావం (ఇబ్ను జరీర్, ఇబ్ను అబీ షైబా). హజ్రత్ అబూ హురైరా (ర) ఉల్లేఖనాన్ని ఒకదాన్ని దైలమి, ఇబ్ను అసాకిర్, అబూ నయీమ్ ఉటంకించారు. అందులో ఆయన 'స్వయాన ప్రవక్త మహనీయులు (స) ఈ ఆయత్ వ్యాఖ్యానం చెబుతూ దీని ఉద్దేశ్యం, గొడ్డలి, చేద, ఇత్యాది ఇతర వస్తువులు' అని చెప్పినట్లు తెలిపారు. ఈ ఉల్లేఖనం సరయినదే అయితే బహుశా ఇది ఇతరుల దృష్టిలోకి రాలేకపోయిందేమో. దీన్ని ఇతరులు చూసి ఉన్నట్లయితే ఈ ఆయత్‌ని మరోలా వ్యాఖ్యానించే అవకాశం లేకపోయేది.

అసలు విషయమేమిటంటే, ప్రజలకు ప్రయోజనకరమయిన చిన్న చిన్న వస్తువులను 'మాఊన్' అంటారు. ఈ భావంలో జకాత్ కూడా మాఊనే. ఎందుకంటే అది పెద్ద మొత్తంలోని కొంత భాగం మాత్రమే. ఆ కొంత భాగాన్నే అగత్యపరుల సహాయార్థం ఇవ్వడం జరుగుతుంది. అలాగే హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్ఊద్, ఆయనతో ఏకీభవించే ఇతర మహనీయులూ ప్రస్తావించిన సాధారణ వినియోగ వస్తువులు కూడా **'మాఊనే'**. వ్యాఖ్యాతలు అనేక మంది అభిప్రాయంలో, సాధారణంగా ఇరుగుపొరుగువారు ఒకరినొకరు అడిగి తీసుకునే చిన్న చిన్న వస్తువులన్నింటికీ **'మాఊన్'** అనేది వర్తిస్తుంది. వాటిని అడిగి తీసుకోవడం కించపరిచే విషయంగా ఎవరూ భావించరు. బీదవారికయినా ధనవంతులకయినా ఎప్పుడో ఒకప్పుడు వాటి అవసరం కలుగుతుంది. ఇలాంటి వస్తువులు ఇవ్వడంలో పిసినారితనం చూపడం నైతికంగా అతి హేయమయినదిగా పరిగణించబడుతుంది. సాధారణంగా ఇరుగుపొరుగువారు, ఇలాంటి వస్తువులు వాడుకుని యథాతథంగా తిరిగి ఇచ్చివేస్తారు. ఆ వస్తువులలో లోపమేదీ ఏర్పడదు. ఇలాగే ఇంటికి అతిథులు వచ్చినప్పుడు పొరుగువారి నడిగి మంచమో, వడకనో తీసుకోవడం లేదా పొరుగువారి పొయ్యి మీద రొట్టెలు కాల్చుకోడానికి అనుమతి కోరడం లేదా కొన్నాళ్ళు బయటికి పోతూ విలువయిన సామాను పొరుగువారింటిలో భద్రంగా పెట్టడానికి అప్పగించడం కూడా **మాఊన్** భావంలోనే వస్తాయి. కాగా ఆయత్ ఉద్దేశ్యం, 'పరలోక తిరస్కారం మనిషిని సంకుచిత హృదయునిగా చేస్తుంది, ఫలితంగా అతను ఇతరుల కోసం ఎలాంటి సాధారణమయిన త్యాగం చేయడానికీ సిద్ధపడడు' అన్నది.

ప్రవేశిక

108. అల్ కౌసర్

పేరు : మొదటి ఆయత్‌లోని **అల్ కౌసర్** అనే పదాన్ని దీని పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం : ఇబ్ను మర్దూయ ఉటంకించిన దాని ప్రకారం, మహనీయులు అబ్దుల్లా బిన్ అబ్బాస్, అబ్దుల్లా బిన్ జుబైర్, హజ్రత్ ఆయిషాల అభిప్రాయంలో ఇది మక్కీ సూరా. కల్బీ, ముకాతిల్ కూడా దీన్ని మక్కీ అనే అంటారు. అత్యధిక వ్యాఖ్యాతల అభిప్రాయం కూడా అదే. కాని హజ్రత్ హసన్ బస్రీ, ఇక్రిమ, ముజాహిద్, కతాదా ప్రభృతులు దీన్ని మదనీ అంటారు. ఇమామ్ సియూతి 'ఇత్‌కాన్' అనే గ్రంథంలో ఈ అభిప్రాయమే సరయినదని అన్నారు. ఇమామ్ నవవి కూడా షర్హ ముస్లిమ్‌లో దీని వైపునకే మొగ్గు చూపారు. కారణం ఒక ఉల్లేఖనం. దాన్ని ఇమామ్ అహ్మద్, ముస్లిమ్, అబూ దావూద్, నసాయి, ఇబ్ను అబీ షైబా, ఇబ్నుల్ మున్ధిర్, ఇబ్ను మర్దూయ, బైహకీ మొదలయిన హదీసువేత్తలు హజ్రత్ అనస్ చెప్పినట్లు ఉల్లేఖించారు. ఆ హదీసు : "ఒకసారి దైవప్రవక్త (స) మా మధ్యన కూర్చుని ఉండగా ఆయనకు కునుకు పట్టినట్లు అనిపించింది. అంతలోనే ఆయన నగుమోముతో తలెత్తారు. కొన్ని ఉల్లేఖనాల ప్రకారం, అక్కడున్నవారు, ఆయన చిరునవ్వుకు కారణం అడిగారు; మరికొన్ని ఉల్లేఖనాల ప్రకారం స్వయంగా ఆయనే ఇలా తెలిపారు, 'ఇప్పుడు నాకు ఒక సూరా అవతరించింది' అంటూ ఆయన మొదట 'బిస్మిల్లాహిర్రహ్మా నిర్రహీమ్', తరువాత కౌసర్ సూరా పఠించారు. పిదప ఆయన 'కౌసర్' అంటే ఏమిటో తెలుసా అని అడిగారు. అక్కడున్నవారు, 'దైవానికీ, దైవప్రవక్తకే బాగా తెలుసు' అని చెప్పగా ఆయన, 'అదొక కాలువ; దాన్ని నా ప్రభువు నాకు స్వర్గంలో ప్రసాదించాడు.' (ఎవరాలు, 'కౌసర్' ఎవరణలో వస్తాయి) ఈ ఉల్లేఖనం వల్ల ఈ సూరా మదనీ అని నిర్ధారణకు రావడానికి కారణం, హజ్రత్ అనస్ మదీనాలోనే ఉన్నారు, మక్కాలో కాదు; ఆయన, మా ఎదుట ఈ సూరా అవతరించింది అని చెప్పారంటే అది మదీనాలో అవతరించినట్లు నిర్ధారణ అయినట్లే.

కాని ఒకటి, మహనీయ అనస్ ద్వారానే ఇమామ్ అహ్మద్, బుఖారి, ముస్లిమ్, అబూదావూద్, తిర్మిజీ, ఇబ్ను జరీర్ ప్రభృతులు, ఈ స్వర్గంలోని కాలువ (కౌసర్)ను దైవసందేశహరులకు మేరాజ్‌లో చూపించడం జరిగిందన్న ఉల్లేఖనాన్ని ఉటంకించారు. మేరాజ్ హిజ్రత్‌కు పూర్వం మక్కాలోనే జరిగిందన్నది అందరికీ తెలిసిన విషయమే. రెండు, మేరాజ్‌లో ఆయనకు ఈ బహూకరణకు సంబంధించిన సమాచారం అందజెయ్యడమే కాక దాన్ని సందర్శింపజెయ్యడమూ జరిగినప్పుడు, ఆ శుభవార్తనివ్వడానికి మదీనా పవిత్ర నగరిలో కౌసర్ సూరాను అవతరింపజెయ్యడం దేనికి? మూడు, హజ్రత్ అనస్ (ర), పై ఉల్లేఖనంలో తెలిపినట్లు సహచరుల ఒక సమావేశంలో స్వయంగా ప్రవక్త(స) మహనీయులే కౌసర్ సూరా అవతరణకు సంబంధించిన వార్తను వినిపించి ఉన్నట్లయితే, హజ్రత్ ఆయిషా, హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్, హజ్రత్ అబ్దుల్లా బిన్ జుబైర్ వంటి విజ్ఞులయిన సహచరులు దీన్ని మక్కీ సూరా అని ఎలా అనగలుగుతారు? పైగా వ్యాఖ్యాతలు అత్యధికంగా దీన్ని మక్కీ అని ఎలా ఒప్పుకునేవారు? ఈ వ్యవహారాన్నంతా గమనిస్తే హజ్రత్ అనస్ ఉల్లేఖనంలో కొంత లోపం స్పష్టంగా కనపడుతుంది. ప్రవక్త మహనీయులు (స) ఈ మాటలు పలికిన సమావేశంలో అంతకు ముందు ఏ చర్చ జరుగుతూ ఉండిందో ఎవరాలు లేవు. అప్పుడు దైవప్రవక్త ఏదయినా విషయం బోధిస్తూ ఉండగా, కౌసర్ సూరా ఆ విషయాన్ని విశదపరుస్తుందని వహీ ద్వారా ఆయనకు తెలియ పరచడం సంభవమే. దాన్నే ఆయన 'నాకు ఈ సూరా అవతరించిందని' చెప్పి ఉండవచ్చు. ఇలాంటి ఉదంతాలు జరిగిన

సందర్భాలు అనేకమున్నాయి. వాటి కారణంగా వ్యాఖ్యాతలు, కొన్ని ఆయతలు రెండు పర్యాయాలు అవతరించాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి రెండవ అవతరణకు సంబంధించిన వాస్తవమేమంటే, ఆ ఆయత్ మొదటే అవతరించింది. కాని మరో సారి కూడా సందర్భానుసారం వహీ ద్వారా ఆ ఆయత వైపునకు దైవప్రవక్త దృష్టిని మళ్ళించడం జరిగింది. ఇలాంటి ఉల్లేఖనాల్లో కేవలం ఒక ఆయత్ అవతరించిన ప్రస్తావన మటుకే అది మక్కీ లేదా మదనీ అని నిర్ణయించడానికి, లేదా దాని ప్రథమ అవతరణ ఎప్పుడు జరిగిందో నిర్ధారించడానికి సరిపోదు.

హజ్రత్ అనస్ ఉల్లేఖనం సంశయం రేకెత్తించకపోతే కౌసర్ సూరాలోని అంతస్సాక్ష్యమే చెబుతోంది, ఇది మక్కా పుణ్యపురిలో అవతరించిందనీ, దీని అవతరణ ప్రవక్త మహనీయులకు హృదయభంజకమయిన పరిస్థితులు ఎదురయినప్పుడు జరిగిందనీను.

చారిత్రక పూర్వరంగం : ఇంతకు పూర్వం జుహా, అలమ్ నష్రహ్ సూరాలలో గమనించినట్లు దైవదౌత్య ప్రారంభ కాలంలో, దైవసందేశహరులు తీవ్రమయిన కష్టాలను దాటుకుంటూ పోతున్నప్పుడు జాతి మొత్తం ఆయన శత్రుత్వానికి ఒడిగట్టింది. అవాంతరాల పర్వతాలు దారిలో నెలబడ్డాయి. ప్రతీపశక్తుల తుపాను ఎల్లెడలా వ్యాపించింది. ప్రవక్త మహనీయులకు, ఆయన పిడికెడు సహచరులకు ఎజయ సూచనలేవీ కనుచూపు మేరలో కానవచ్చేవికావు. అప్పుడు ఆయనను ఓదార్చడానికి, ధైర్యం చెప్పడానికి పరమ ప్రభువు అల్లాహ్ అనేక ఆయత్‌లను అవతరింపజేశాడు. జుహా సూరాలో, "నిస్సందేహంగా నీ కొరకు తరువాతి దశ (అంటే తరువాత వచ్చే ప్రతి దశ) తొలి దశకన్నా మేలయినది. అనతి కాలంలోనే నీ ప్రభువు నీవు ప్రసన్నుడవయ్యేలా అన్నీ నీకు ప్రసాదిస్తాడు" అని అన్నాడు. అలమ్ నష్రహ్‌లో "మేము నీ ప్రస్తావనను అత్యున్నతం చేశాము" అని ఉంది. అంటే, నీ శత్రువులు ఎన్ను దేశమంతటా అప్రతిష్ఠపాలు చేస్తున్నారు. కాని మేము వారికి ప్రతిగా నీ పేరును ప్రకాశమానం చెయ్యడానికి, నీ పేరూ ప్రతిష్ఠలు దిగంతాలకు చేరవెయ్యడానికే ఏర్పాట్లు చేశాము. "కనుక వాస్తవానికి కష్టాల తరువాత సౌలభ్యం లభిస్తుంది, నిస్సందేహంగా కష్టాల తరువాత సౌలభ్యం లభిస్తుంది." అంటే వేడున్న పరిస్థితుల తీవ్రతకు వ్యాకులపడకు, అనతి కాలంలోనే ఈ కష్టకాలం అంతమయి, ఎజయపరంపర వరించబోతోంది అని భావం.

ఈ పరిస్థితుల్లోనే కౌసర్ సూరా అవతరించింది. అల్లాహ్, ప్రవక్త మహనీయుల్ని ఓదార్చడంతోపాటు ఆయన ఎరోధులు సర్వనాశనం కాగలరని భవిష్యవాణి కూడా చెప్పాడు. ముహమ్మద్ (స) మొత్తం జాతితో వైరం తెచ్చుకుని వేరయిపోయ్యారని, ఆయన దిక్కులేనివారు, నిస్సహాయులయ్యారని కురైష్ తిరస్కారులు నిత్యం అనేవారు. ఇక్రిమ ఉల్లేఖనం ప్రకారం, మహనీయ ముహమ్మద్ (స) ప్రవక్తగా నియుక్తులయి, కురైష్ ప్రజలకు ఇస్లామ్ సందేశాన్ని అందజెయ్యడం ప్రారంభించినప్పుడు కురైష్ ప్రజలు, 'బతిర ముహమ్మదుమిన్నా' (ముహమ్మద్ మన జాతి నుండి తెగిపోయారు - చెట్టు తన వేరు నుండి తెగిపోయినట్లు - ఇక కొన్నాళ్ళకు అది ఎండిపోయి మట్టిలో కలిసేపోతుంది - ఇబ్ను జరీర్) అని అనుకునేవారు. ముహమ్మద్ బిన్ ఇస్‌హాక్ ప్రకారం, మక్కా నాయకుడు ఆస్ బిన్ వాయిల్ సహ్మీ సమక్షంలో దైవసందేశహరుల ప్రస్తావన వస్తే అతను, 'అరె, ఆయన్ని వదలివేయండయ్యా, ఆయన ఒక వేరు తెగిన మనిషి, ఆయనకు మగ సంతానం లేదు. మరణిస్తే ఆయన పేరు కూడా ఎత్తే వాడుండడు' అని అనేవాడు. షమిర్ బిన్ అతియ చెప్పిన దాన్నిబట్టి, ఉకబా బిన్ అబి ముఐయిత్ కూడా ప్రవక్త మహనీయులను గురించి ఇలాంటి మాటలే పలికేవాడు (ఇబ్ను జరీర్). ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనం ప్రకారం, ఒకసారి కఅబ్ బిన్ అష్రఫ్ (మదీనా యూదు సర్దారు) మక్కా వస్తే కురైష్ నాయకులు అతనితో, "కాస్త ఈ అబ్బాయిని చూడు, ఇతను తన జాతి నుండే తెగిపోయాడు, పైగా తాను మా కంటే గొప్పవాడని అనుకుంటున్నాడు, మేము హజ్జ్ ఏర్పాట్లతోపాటు కాబా సేవ, మక్కా యాత్రికులకు నీటి సరఫరా తదితర గొప్ప ఏర్పాట్లు చేసేవారము" అన్నారు (బజ్జార్). ఈ సంఘటనను అనుసరించే ఇక్రిమ ఉల్లేఖనంలో కురైష్ ప్రజలు ప్రవక్త (స) నుద్దేశించి, "బలహీనుడు,

నిస్సహాయుడు, సంతానహీనుడు, తన జాతి నుండి తెగిపోయిన మనిషి" అని కూడా అన్నారు (ఇబ్ను జరీర్). ఇబ్ను సఅద్, ఇబ్ను అసాకిర్‌ల ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ ఇలా తెలిపారు, "దైవసందేశహరుల (స) జ్యేష్ఠ పుత్రుని పేరు కాసిమ్. ఆయన తరువాత హజ్రత్ జైనబ్, ఆమె తరువాత హజ్రత్ అబ్దుల్లా, ఆ తరువాత వరునగా ముగ్గురు కూతుళ్ళు, ఉమ్ముకుల్సూమ్, ఫాతిమా, రుకయ్య. వీరిలో మొదట హజ్రత్ కాసిమ్ మరణించారు. తరువాత హజ్రత్ అబ్దుల్లా కూడా పరమపదించారు. దాని మీదట ఆస్ బిన్ వాయిల్, 'అతని సంతతి అంతమయిపోయింది. ఇప్పుడతను అబ్తర్ (అంటే వేరు తెగిపోయిన వ్యక్తి)' అన్నాడు. కొన్ని ఉల్లేఖనాల్లో ఆదనంగా ఆస్ ఇలా అన్నట్టు కూడా ఉంది: "ముహమ్మద్ అబ్తర్. అతనికి కుమారులెవ్వరూ లేరు, అతని తరువాత అతని స్థానంలో ఎవ్వరూ రారు. అతను మరణిస్తే అతని పేరు ప్రపంచం నుండి సమసిపోతుంది. మీకు అతని బెడద వదలి పోతుంది." అబ్ద్ బిన్ హుమైద్ ఉటంకించిన ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త మహనీయుని (స) కుమారుడు అబ్దుల్లా మరణం తరువాత అబూ జహల్ కూడా ఇలాంటి మాటలే పలికాడు. షమర్ బిన్ అతియా ద్వారా ఇబ్ను అబీ హాతిమ్ ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త మహనీయుని (స) ఈ దుఃఖానికి సంబరాలు జరుపుకుంటూ ఇలాంటి కుత్సితమయిన వైఖరినే ఉకబా బిన్ అబీ ముఅయిత్ ప్రదర్శించాడు. అతా ప్రకారం ప్రవక్త మహనీయుని (స) రెండవ కుమారుడు మరణించినప్పుడు స్వయాన ప్రవక్త పిన తండ్రి అబూ లహబ్ (అతని ఇల్లు ప్రవక్త (స) ఇంటి పక్కనే) పరుగు పరుగున బహుదైవారాధకుల వద్దకు వెళ్లాడు. వారికి ఈ 'శుభవార్త' అందజేశాడు: **بُتِرَ مُحَمَّدٌ اللَّيْلَةَ "ఈ రాత్రి ముహమ్మద్ సంతాన హీనుడయి పోయాడు లేదా అతని వేరు తెగిపోయింది."**

కౌసర్ సూరా ప్రవక్త మహనీయులకు అవతరించినప్పటి అత్యంత హృదయభంజకమయిన పరిస్థితులు ఇవి. కురైష్ ఆయన పట్ల వైషమ్యం పెంచుకోవడానికి కారణం, ఆయన కేవలం అల్లాహ్‌కే దాస్యం చెయ్యడం, అల్లాహ్‌నే ఆరాధించడం; వారు చేసే బహుదైవారాధనను బహిరంగంగా ఖండించడం. ఈ కారణంగానే దైవదౌత్యానికి పూర్వం ఆయనకు జాతిలో ఉన్న గౌరవప్రతిపత్తులూ, స్థానమూ ఆయన నుండి ఉపసంహరించుకోబడ్డాయి. ఆయన్ని ఒక ఎధంగా సంఅందజేశాడు. అంతకు మించిన శుభవార్త ప్రపంచంలోని ఏ మానవునికీ ఎన్నడూ అందజెయ్యడం జరగలేదు. ఊరట కలిగించే ఈ వార్తతోపాటు, మీ ఎరోధుల దుంప తెగుతుందని దేవుడు తీర్పు కూడా ఎనపించాడు.

ايَاتُهَا ٣ (١٠٨) سُوْرَةُ الْكَوْثَرِ مَكِّيَّةٌ (١٥) رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

إِنَّا أَعْطَيْنَاكَ الْكَوْثَرَ ۝١ فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ ۝٢ إِنَّ شَانِئَكَ هُوَ الْأَبْتَرُ ۝٣ ع ١

3 آయత్‌లు | 108. అల్ కౌసర్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 3 (ప్రవక్తా) మేము నీకు కౌసర్‌ని ప్రసాదించాము.[1] ఇక నీవు నీ ప్రభువు కొరకే నమాజ్ ఆచరించు, కుర్బానీ సమర్పించు.[2] నీ శత్రువే[3] వేరు తెగినవాడు.[4] ع ١

1. 'కౌసర్' అన్న పదం ఇక్కడ ప్రయోగించిన తీరునుబట్టి దాని పూర్తి భావాన్ని మన భాషలోనే కాదు బహుశా ప్రపంచంలోని ఏ భాషలోనూ, ఒక్క మాటలో వ్యక్తం చెయ్యడం సాధ్యపడదు. ఇది కసరహ్ (బహుళ) అన్నదానికి అతిశయ వాచకం. దాని శాబ్దిక అర్థం 'అత్యంత బాహుళ్యమయిన' అని చెప్పుకోవచ్చు. కాని ఇది ప్రయోగించిన సందర్భాన్నిబట్టి కేవలం బాహుళ్యం మాత్రమే కాదు, మేళ్ళ, శుభాల, వరాల బాహుళ్యం అని, అదీ పొంగిపొరిలే, నతతం పారే బాహుళ్యం అనీ, అందులో ఒక్క మేలు, ఒక్క శుభం, ఒక్క వరం కాదు ఎన్నో మేళ్ళు, అసంఖ్యాక వరాల బాహుళ్యం అనీ అర్థం వస్తుంది. ప్రవేశికలో ఈ సూరా పూర్వ రంగాన్ని ప్రస్తావించడం జరిగింది. దాన్ని ఒకసారి పరిశీలించండి. మహనీయ ముహమ్మద్ (స) సకల విధాలా అంతమయి పోయారని ఆనాడు విరోధులు తలపోస్తున్నారు. జాతితో తెగిపోయి నిస్సహాయులయిపోయారు. వ్యాపారం అంతమయిపోయింది. ఆయన పేరు (వంశావళి)ను ముందుకు సాగించేందుకు ఉన్న పుత్ర సంతానం కూడా లేకుండా పోయింది. వేళ్ళపై లెక్కించతగ్గ కొందరు మనుషులు తప్ప మక్కాలోనేకాక అరేబియా మొత్తాన కూడా ఆయన మొదలెట్టిన సందేశం వినడానికి ఇష్టపడే వారులేరు. అందువల్ల ఆయన భాగ్యంలో, బ్రతికుండగా నిష్ఫలతా పరాజయాలు, మరణిస్తే ప్రపంచంలో ఆయన పేరు ఎత్తేవాడు లేని స్థితి తప్ప మరేమీ మిగులదు. ఇలాంటి పరిస్థితుల్లో అల్లాహ్, 'నీకు కౌసర్‌ని ప్రసాదించాము' అని చెబుతున్నాడు. ఈ మాట స్వయంగా ఒక భావాన్ని వ్యక్తం చేస్తుంది: నీ విరోధులు మూర్ఖులు, నీవు సర్వనాశనమయి పోయావని, దైవదౌత్యానికి పూర్వం నీకు ప్రాప్తమయి ఉన్న మేళ్లు కూడా నీకు దూరమయ్యాయని అనుకుంటున్నారు. కాని వాస్తవానికి మేము నీకు అపార శుభాలు, అసంఖ్యాక వరాలు అనుగ్రహించాము. ఇందులో ప్రవక్త మహనీయులకు దైవం ప్రసాదించిన అనన్య నైతిక సద్గుణాలున్నాయి; దైవదౌత్యం, ఖుర్‌ఆన్, జ్ఞానం, వివేచనల మహత్తర వరాలున్నాయి. ఇంకా ఇందులో దేవుని ఏకత్వం, ఒక విశిష్ట జీవన వ్యవస్థకు సంబంధించిన వరప్రసాదాలూ ఉన్నాయి. ఆ వ్యవస్థలోని అతి సాధారణమయిన, సుబోధకమయిన, మానవ బుద్ధికి ప్రకృతికీ అనుగుణ్యమయిన, సమగ్రమమయిన, సర్వ జనీనమయిన సిద్ధాంతాలున్నాయి, అవి విశ్వమంతటా వ్యాపించి నతతం విస్తరిస్తూ పోయే శక్తిగలవి. ఇందులో ఖ్యాతి వ్యాప్తికి సంబంధించిన వరప్రసాదమూ ఉంది - దాని ఫలితంగా ప్రవక్త మహనీయుని పవిత్ర నామం పద్నాలుగు వందల ఏండ్ల నుండి ప్రపంచంలోని అన్ని దిక్కులా కీర్తించబడుతోంది, ప్రళయం వరకూ కీర్తించబడుతుంది. ఇందులో మరో వరం కూడా ఉంది- ఆయన సందేశం ద్వారా ఒక విశ్వజనీన సముదాయం (ఉమ్మత్) ఉనికిలోకి వచ్చింది. అది ప్రపంచంలో సదా సత్యధర్మ ధ్వజ

వాహిక అయి నిలిచింది, ఆ సముదాయంలో జన్మించిన పరిశుద్ధ, ఉన్నత గుణగణాల మానవుల వంటి మానవులు మరే సముదాయంలోనూ ఎప్పుడూ కానరాలేదు, ఆ సముదాయం నేడు విచ్ఛిన్న స్థితికి చేరినప్పటికీ ప్రపంచంలోని జాతులన్నింటికన్నా అధిక శుభంగల సముదాయం అదే. ఇందులోని మరో వరప్రసాదం ఏమిటంటే ప్రవక్త మహనీయులు (స) తమ జీవితకాలంలోనే తమ సందేశం సఫలీకృతమవడం కళ్ళారా చూసుకున్నారు. ప్రపంచమంతటా వ్యాపించగల శక్తి ఉన్న సమాజాన్ని ఆయన తమ స్వహస్తాలతో నిర్మించగలిగారు. ఇందులోని మరో వర ప్రసాదం, పుత్ర సంతానం లేకపోవడం చేత శత్రువులు ఆయన పేరు కూడా ప్రపంచం నుండి సమసిపోతుందని భావించారు. కాని అల్లాహ్ ఆయనకు ముస్లిముల రూపేణ అసంఖ్యాకమయిన ఆధ్యాత్మిక సంతానాన్ని ప్రసాదించాడు, అది ప్రళయం వరకు పృథ్విపైన ఆయన పేరును దేదీప్యమానంగా నిలబెడుతుంది. అంతేకాదు ఆయన కూతురు హజ్రత్ ఫాతిమా ద్వారా రక్త సంబంధమయిన సంతానాన్నీ ప్రసాదించాడు. అది ప్రపంచ మంతటా వ్యాపించింది, దాని ఖ్యాతిశ్రీకు మూలమే మహనీయ ముహమ్మద్ (స)తో గల సంబంధం!

ఈ వరాలను ప్రపంచంలోని ప్రజలు కళ్ళారా చూసుకున్నారు. వాటిని ఎంత విరివిగా దైవం తన అనుంగు మిత్రునికి (స) ప్రసాదించాడో కూడా ప్రజలు గుర్తించారు. ఇవికాక 'కౌసర్'ని అంటే రెండు మహోన్నత వరప్రసాదాలను అల్లాహ్ పరలోకంలో ఆయనకు ప్రసాదించనున్నాడు. అవేమిటో తెలుసుకునే మరో మార్గంలేదు. 'కౌసర్' లో ఆ రెండు బహూకరణలు కూడా చేరి ఉన్నాయని దైవప్రవక్త (స) మనకు తెలిపారు. ఒకటి 'కౌసర్' సరోవరం. అది ప్రళయంలో హష్ర్ (పునరుత్థాన) మైదానంలో ఆయనకు లభిస్తుంది. రెండవది 'కౌసర్' కాలువ, అది స్వర్గంలో ఆయనకు ప్రాప్తమవుతుంది. ఈ రెండిని గురించి ఎంతో విరివిగా హదీసుల్లో ఉంది. ఎంతో మంది ఉల్లేఖనకర్తలు వాటిని ఉటంకించారు. వాటి ప్రామాణికతలో ఎలాంటి సందేహమే లేదు.

కౌసర్ సరోవరం గురించి దైవప్రవక్త (స) నుడివినదంతా ఇది:

1) ఈ సరోవరం ప్రళయ దినాన ఆయనకు లభిస్తుంది. ఆ కఠిన సమయంలో, ప్రతి ఒక్కడూ దాహం, దాహం అంటున్నప్పుడు, ఆయన (స) అనుచర సముదాయం ఆయన సన్నిధిలో హాజరయి, కౌసర్ ద్వారా దాహం తీర్చుకుంటుంది. ఆయన (స) అందరికంటే ముందుగా అక్కడికి చేరుకుంటారు. దానికి మధ్యన కూర్చుంటారు. ఆయన నుడివిన దాన్నిబట్టి: "అది ఒక సరోవరం, నా సముదాయం ప్రళయ దినాన అక్కడకు చేరుతుంది." (ముస్లిం, కితాబుస్సలాత్, అబూదావూద్ కితాబుస్సున్నహ్). انا فرطكم على الحوض "నేను మీ అందరి కంటే ముందుగా సరోవరాన్ని చేరుకుంటాను" (బుఖారి– కితాబురికాక్, కితాబుల్ ఫితన్; ముస్లిమ్ – కితాబుల్ ఫజాయిల్, కితాబుత్తహారా; ఇబ్ను మాజ – కితాబుల్ మనాసిక్, కితాబుజ్జుహ్ద్; ముస్నద్ అహ్మద్ – మర్వియ్యాతు అబ్దుల్లా బిన్ మస్ఊద్, అబ్దుల్లా బిన్ అబ్బాస్, అబూ హురైరా).

انى فرط لكم وانا شهيد عليكم وانى والله لانظر الى حوضى الان "నేను మీకు ముందే చేరుతాను, మీ విషయంలో సాక్ష్యమిస్తాను. దైవం సాక్షి, నేను నా సరోవరాన్ని ఇప్పుడూ చూస్తున్నాను" (బుఖారి–కితాబుల్ జనాయిజ్, కితాబుల్ మగాజి, కితాబురికాక్). అన్సారుల్ని సంబోధిస్తూ ఒక సందర్భంలో ఆయన ఇలా అన్నారు,

انكم ستلقون بعدى اثرة فاصبروا حتى تلقونى على الحوض

"నా తరువాత మీరు స్వార్థపరత్వాన్నీ బంధుప్రీతినీ ఎదుర్కొంటారు. దానికి సహనం వహించండి, నన్ను సరోవరం వద్ద కలుసుకునే వరకు" (బుఖారి– కితాబ్ మనాకిబుల్ అన్సార్, కితాబుల్ మగాజి; ముస్లిమ్ – కితాబుల్ ఇమార; తిర్మిజి – కితాబుల్ ఫితన్).

انا يوم القيمة عند عقر الحوض "నేను ప్రళయ దినాన సరోవరం మధ్యస్థలం వద్ద ఉంటాను" (ముస్లిమ్– కితాబుల్ ఫజాయిల్). హజ్రత్ అబూ బర్‌జహ్ అస్లమీని, 'సరోవరాన్ని గురించి దైవసందేశహరులు చెప్పగా మీరేమన్నా విన్నారా?' అని అడగ్గా ఆయన, 'ఒకటి కాదు, రెండు కాదు, మూడు కాదు, నాలుగు కాదు, అయిదు కాదు అనేక మార్లు విన్నాను. దాన్ని నిరాకరించిన వాడికి దైవం దాని నీళ్ళు త్రాగే భాగ్యం కలుగజెయ్యకుండుగాక' అని అన్నారు (అబూదావూద్–

కితాబుస్సున్నహ్). ఉబైదుల్లా బిన్ జియాద్, హాజ్ (నరోవరం)కి సంబంధించిన ఉల్లేఖనాలను అబద్ధమని అనుకునేవాడు. అతను హజ్రత్ అబూ బర్జ అస్లమీ, బరా'బిన్ ఆజిబ్, అయిజ్ బిన్ అమ్ర్ తదితరు లందరి ఉల్లేఖనాలనూ కాదన్నాడు. చివరికి అబూ సబ్ర ఒక వ్రాత ప్రతిని తీసుకువచ్చారు. హజ్రత్ అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ ఆస్ చెప్పగా విని తాను వ్రాసుకున్నది అది. అందులో దైవప్రవక్త చెప్పిన ఈ ప్రవచనం ఉండింది: الا ان موعدكم حوضي **"జాగ్రత్త! నేనూ మీరూ కలుసు కునే చోటు నా సరోవరం"** (ముస్నద్ అహ్మద్ – మర్వియాత్ అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ ఆస్).

2) ఆ సరోవరం వైశాల్యం విభిన్న ఉల్లేఖనాల్లో వేర్వేరుగా సూచించడం జరిగింది. కాని అత్యధిక ఉల్లేఖనాల్లో దాని పొడవు అయిలా (ఇస్రాయీల్‌లో నేడున్న అయిలాత్ రేవు) మొదలుకుని యమన్‌లోని సనా వరకు లేదా అయిలా నుండి ఇడెన్ వరకు లేదా అమ్మాన్ నుండి ఇడెన్ వరకున్నూ, దాని వెడల్పు అయిలా నుండి హుజఫా (జిద్దా, రాబిగ్‌ల మధ్యన ఒక స్థలం) వరకు ఉంటుంది (బుఖారి – కితాబుర్రికాక్; అబూ దావూద్ – అత్తియాలిసి, హదీసు నెం.995; ముస్నద్ అహ్మద్ – మర్వియాత్ అబూ బక్ర్ సిద్దీక్, అబ్దుల్లా బిన్ ఉమర్; ముస్లిమ్ – కితాబుత్తహారా, కితాబుల్ ఫజాయిల్; తిర్మిజి – అబ్వాబ్ సిఫతుల్ కియామ; ఇబ్నుమాజ, కితాబుజ్జుహ్ద్). దీన్నిబట్టి నేటి ఎర్ర సముద్రాన్నే ప్రళయం నాడు కౌసర్ సరోవరంగా మార్చివేయడం జరుగుతుందేమో అన్న అనుమానం కలుగుతుంది. నిజం దైవమెరుగు.

3) ఈ సరోవరాన్ని గురించి తెలుపుతూ దైవప్రవక్త, يشخب فيه ميزابان من الجنّة **'ఇందులో స్వర్గంలోని కౌసర్ కాలువ'** (దీని ప్రస్తావన ముమ్మందు రాబోతోంది) నీరు తెచ్చిపోస్తారని అన్నారు. మరో ఉల్లేఖనంలో, يغت فيه ميزابان يمدّانه من الجنّة **'అంటే ఇందులోకి స్వర్గం నుండి రెండు పిల్ల కాలువలు తెచ్చి కలుపుతారు. అవి దీనికి నీరు సరఫరా చేస్తాయి'** అని ఉంది. (ముస్లిమ్ – కితాబుల్ ఫజాయిల్). మరో ఉల్లేఖనంలో يُفتح نهران من الكوثر الى الحوض **'స్వర్గంలోని కౌసర్ కాలువ నుండి ఒక పిల్ల కాలువ ఇందులోకి తీసుకువస్తారు'** అని ఉంది. (ముస్నద్ అహ్మద్ – మర్వియాత్ అబ్దుల్లా బిన్ మస్‌ఊద్).

4) దీని స్వరూప స్వభావాలను దైవసందేశహరులు ఇలా తెలిపారు, "దాని నీరు పాలకన్నా (కొన్ని ఉల్లేఖనాల్లో వెండికన్నా, కొన్నింటిలో మంచుకున్నా) తెల్లగా, మంచుకన్నా చల్లగా తేనె కన్నా తియ్యగా ఉంటుంది. దీని అడుగున ఉండే మన్ను కస్తూరి కన్నా అధిక సువాసన కలిగి ఉంటుంది. దాని ఒడ్డున, ఆకాశంలో ఎన్ని నక్షత్రాలున్నాయో అన్ని కూజాలు పెడతారు. దాని నీరు త్రాగిన వారికి మళ్ళీ దాహం వెయ్యదు. దాన్ని పొందనివాడు మరెన్నడూ దాహం తీర్చుకోలేడు." ఈ మాటలు కొన్ని పదాల తేడాతో అనేక హదీసుల్లో ఉల్లేఖించబడ్డాయి. (బుఖారి– కితాబుర్రికాక్; ముస్లిమ్ – కితాబుత్తహారా, వ కితాబుల్ ఫజాయిల్; ముస్నద్ అహ్మద్ – మర్వియాత్ ఇబ్ను మస్‌ఊద్, ఇబ్ను ఉమర్, అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ ఆస్; తిర్మిజి– అబ్వాబు సిఫతుల్ కియామ; ఇబ్నుమాజ – కితాబుజ్జుహ్ద్; అబూదావూద్– తయాలిసి, హదీసు నె. 995, 2135).

5) దీన్ని గురించి ప్రవక్త మహనీయులు (స) తన సమకాలీన ప్రజలను అనేకమార్లు హెచ్చరించారు: 'నా తరువాత నా విధానాన్ని మార్చివేసిన మీలోని వారిని ఆ సరోవరం వద్ద నుండి తొలగిస్తారు. వారిని దాని వద్దకు చేరనివ్వరు. నేను, వీరు నా వారే అని అంటే, మీ తరువాత వారు ఏమేమి చేశారో మీకు తెలియదు అని అంటారు. అప్పుడు నేను కూడా వారిని దూరంగా తొలగిస్తాను, నా నుండి దూరంగా ఉండమని అంటాను.' ఈ విషయం కూడా అసంఖ్యాకమయిన ఉల్లేఖనాల్లో వచ్చింది (బుఖారి – కితాబుర్రికాక్, కితాబుల్ ఫితన్; ముస్లిమ్ – కితాబుత్తహారా, కితాబుల్ ఫజాయిల్; ముస్నద్ అహ్మద్ – మర్వియాత్ ఇబ్ను మస్‌ఊద్, అబూ హురైరా; ఇబ్నుమాజ – కితాబుల్ మనాసిక్). ఇబ్నుమాజ ఉటంకించిన హదీసు అత్యంత వ్యధా భరితమయిన పదాల్లో ఉంది. అందులో ప్రవక్త మహనీయులు (స)

باب فی الحوض وقول اللہ إنا أعطیناك الكوثر

"అధ్యాయం : సరోవరం, దైవవచనం – ఇన్నా అ'తయినా కల్ కౌసర్." హాఫిజ్ అసన్ ఉల్లేఖించిన ఒక హదీసులో ప్రవక్త మహనీయులు (స) కౌసర్‌ని గురించి చెబుతూ "అదొక సరోవరం, దాని వద్దకు నా అనుచర సముదాయం వస్తుంది" అని అన్నారు.

స్వర్గంలో ప్రవక్త మహనీయులకు ప్రసాదించబడే కౌసర్ కాలువ ప్రస్తావన కూడా అనేక ఉల్లేఖనాల్లో వచ్చింది. హాఫిజ్ అసన్ ఉటంకించిన అనేక ఉల్లేఖనాలున్నాయి. వాటిలో ఆయన ఇలా అన్నారు: (కొన్నింటిలో విశదంగానే ప్రవక్త మహనీయులు (స) చెప్పినట్లు ఉంది) మేరాజ్ సందర్భంలో ప్రవక్త మహనీయులకు స్వర్గం చూపించారు. ఆ సమయంలో ఆయన ఒక కాలువ చూశారు. దాని గట్టులపైన, లోలోపలి నుండి చెక్కిన ముత్యాల లేదా పగ్డాల గుబ్బలున్నాయి. దాని అడుగున ఉండే మన్ను అత్యంత నాణ్యమయిన కస్తూరి. ప్రవక్త మహనీయులు (స) జిబ్రీల్‌ని లేదా తోడుగా వచ్చి చూపిస్తున్న దైవదూతను ఇదేమిటని అడిగారు. అతను, ఇది అల్లాహ్ మీకు ప్రసాదించిన కౌసర్ కాలువ అని చెప్పాడు (ముస్నద్ అహ్మద్, బుఖారి, ముస్లిమ్, అబూ దావూద్, తిర్మిజి, అబూ దావూద్ – తయాలిసి, ఇబ్ను జరీర్). హాఫిజ్ అసన్ ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త మహనీయుల్ని ఎవరో అడిగారు, కౌసర్ ఏమిటీ అని. దానికి ఆయన, 'అదొక కాలువ, స్వర్గంలో దైవం నాకు ప్రసాదించాడు. దాని మన్ను కస్తూరి, దాని నీరు పాలకన్నా తెల్లనిది, తేనెకన్నా తియ్యనిది' అని సెలవిచ్చారు. (ముస్నద్ అహ్మద్, తిర్మిజి, ఇబ్ను జరీర్; ముస్నద్ అహ్మద్‌లోని మరో ఉల్లేఖనంలో ప్రవక్త మహనీయులు (స) దాని లక్షణాలను తెలుపుతూ దాని అడుగున గులకరాళ్ళకు బదులు ముత్యాలున్నాయని అన్నారు అని ఉంది). ఇబ్ను ఉమర్ (ర) ప్రకారం ప్రవక్త మహనీయులు (స) ఇలా తెలిపారు: 'కౌసర్, స్వర్గంలో ఒక కాలువ, దాని గట్టు బంగారుది, అది ముత్యాలు, పగ్డాలపై పారుతూ ఉంటుంది.' (అంటే గులకరాళ్ళకు

الا انی فرطکم علی الحوض واکاثر بکم الامم فلا تسودوا وجهی الا وانی مستنقذ اناسا ومستنقذ اناس منی فاقول یارب اصیحابی، فیقول انك لا تدری ما احدثوا بعدك

"జాగ్రత్త, నేను మీకన్నా ముందే సరోవరం చేరుకుంటాను. మిమ్మల్ని చూసి, ఇతర సముదాయాల సమక్షంలో నా సముదాయం ఆధిక్యత పట్ల గర్విస్తాను. అప్పుడు నా ముఖం మాడిపోయేలా వ్యవహరించకండి; జాగ్రత్త, కొందరిని నేను విడిపిస్తాను. మరికొందరిని నా నుండి విడిపించుకుపోతారు. అప్పుడు నేను 'ప్రభూ, వీరు నా సహచరులు' అంటాను. అయన 'నీకు తెలియదు వీరు నీ తరువాత ఎలాంటి చిత్రమయిన పనులు చేశారో' అని అంటాడు." ఇబ్ను మాజ ప్రకారం, ప్రవక్త మహనీయులు (స) ఈ మాటను అరఫాత్ ప్రసంగంలో పలికారు.

6) ఇదే విధంగా ప్రవక్త మహనీయులు (స) తన తరువాత ప్రళయం వరకు రాబోయే ముస్లిములను కూడా హెచ్చరించారు. 'వీరిలో నా విధానాన్ని కాదని నడచుకునేవారిని, లేదా అందులో మార్పులూ చేర్పులూ చేసే వారిని ఆ సరోవరం నుంచి దూరంగా తొలగించి వేస్తారు. అప్పుడు నేను, ప్రభూ! వీరంతా నా వారే, నా సముదాయం వారే అంటాను. సమాధానంగా, మీకు తెలియదు, మీ తరువాత వీరు ఏ ఏ మార్పులు చేశారో, ఎలా విముఖులయ్యారో అని చెప్పడం జరుగుతుంది. అప్పుడు నేను సయితమూ వారిని తొలగించవలసొస్తాను, సరోవరం వద్దకు రానివ్వను. ఈ విషయాల ప్రస్తావన అనేక హదీసుల్లో ఉంది (బుఖారి – కితాబుల్ ముసాఫాత్, కితాబుర్రికాక్, కితాబుల్ ఫితన్; ముస్లిమ్ – కితాబుత్తహారా, కితాబుస్సలాత్, కితాబుల్ ఫజాయిల్; ఇబ్నుమాజా – కితాబుజ్జుహ్ద్; ముస్నద్ అహ్మద్ – మర్వియాత్ ఇబ్ను అబ్బాస్).

ఈ సరోవరానికి సంబంధించిన ఉల్లేఖనాలు 50 కన్నా ఎక్కువ మంది సహచరులు ఉల్లేఖించారు. పూర్వపు పండితులు ఈ సరోవరాన్ని కౌసర్ సరోవరంగానే పరిగణించారు. ఇమామ్ బుఖారి కితాబుర్రికాక్‌లో చివరి అధ్యాయానికి ఇదే శీర్షిక పెట్టారు,

బదులు ఈ మణిమాణిక్యాలుంటాయన్న మాట). దాని మన్ను కస్తూరి కన్నా శ్రేష్ఠమయిన సువాసన కలిగి ఉంటుంది, దాని నీరు పాలకన్నా (లేదా మంచుకన్నా) తెల్లనైనది; మంచుకన్నా చల్లనిది, తేనెకన్నా తియ్యనిది (ముస్నద్ అహ్మద్, తిర్మిజి, ఇబ్నుమాజ, ఇబ్ను అబీ హాతిమ్, దారిమి, అబూ దావూద్ – తయాలిసి, ఇబ్నుల్ మున్జిర్, ఇబ్ను మర్దూయ, ఇబ్ను అబీ షైబా). ఉసామ బిన్ జైద్ (ర) ఉల్లేఖనం ప్రకారం దైవ సందేశహరులు (స) ఒకసారి హజ్రత్ హమ్జా (ర) ఇంటికి వెళ్ళారు. ఆయన ఇంట్లో లేరు. ఆయన ఇల్లాలు ప్రవక్త మహనీయులను మర్యాదగా సత్కరించారు. మాటల నడుమ ఆవిడ, 'మీకు స్వర్గంలో ఒక కాలువ ప్రసాదించబడిందని, దాని పేరు కౌసర్ అని మా ఆయన చెప్పారు' అని అడిగారు. ఆయన, 'అవును దాని అడుగు భాగం, మణిమాణిక్యాలు, వైఢూర్యాలు ముత్యాలతో చేసింది' అని అన్నారు (ఇబ్ను జరీర్, ఇబ్ను మర్దూయ – దీని ప్రామాణికత బలహీన మయిందయినప్పటికీ ఈ విషయాన్ని ప్రస్తావించిన ఉల్లేఖనాలు అనేకం ముందున్నందువల్ల దీనికీ బలం చేకూరుతుంది). ఈ ప్రామాణికమయిన ఉల్లేఖనాలే కాక ప్రవక్త సహచరులు, వారి అనుచరులు చెప్పిన అసంఖ్యాకమయిన సూక్తులు హదీసుల్లో ఉటంకించబడ్డాయి. వాటిలో కౌసర్ అంటే స్వర్గంలోని కాలువ అని వారు అభిప్రాయపడ్డారు. పైన పేర్కొన్న లక్షణాలే వారున్నా పేర్కొన్నారు. ఉదాహరణకు హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్, హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్, హజ్రత్ అనస్ బిన్ మాలిక్, హజ్రత్ ఆయిషా, ముజాహిద్, అబుల్ ఆలియ చెప్పిన పలుకులు ముస్నద్ అహ్మద్, బుఖారి, తిర్మిజి, నసాయి, ఇబ్ను మర్దూయ, ఇబ్ను జరీర్, ఇబ్ను అబీ షైబా తదితర హదీసువేత్తల గ్రంథాల్లో ఉన్నాయి.

2. దీనికి అనేకమంది మహనీయులు చెప్పిన వివిధ వ్యాఖ్యానాలున్నాయి. కొందరు నమాజ్ అంటే అయిదు వేళల నమాజ్ అని భావించారు. కొందరు ఇది ఈదుల్ అజ్హా నమాజ్ అని భావించారు. ఇంకా కొందరు దీని ఉద్దేశ్యం వస్తుతః 'నమాజ్' అని భావించారు. అలాగే وَانْحَرْ ("నహ్ర్ చెయ్యండి") అన్నదానికి కొందరు ఆదరణీయ మహనీయులు, నమాజ్ చేసేటప్పుడు, రొమ్ముపైన ఎడమచేతి మీద కుడిచేయి కట్టుకోవడం అని భావం చెప్పారు. మరి కొందరి ప్రకారం నమాజ్ ప్రారంభించేటప్పుడు రెండు చేతులెత్తి **'తక్బీర్'** చెప్పడం అనీ, కొందరేమో, నమాజ్ ప్రారంభంలో, రుకూ చేసేముందు, రుకూ చేసి లేచినప్పుడు **رفع يدين చేతులు పైకెత్తడం** అని సెలవిచ్చారు. మరికొందరి ప్రకారం, ఈదుల్ అజ్హా నమాజ్ చెయ్యడం, ఆ తరువాత కుర్బానీ చెయ్యడం అని. కాని ఈ ఆదేశం ఇచ్చిన సందర్భాన్ని బట్టి దీన్ని పరిశీలిస్తే అతి స్పష్టంగా తెలిసే దీని భావమేమిటంటే, "ప్రవక్తా, నీ ప్రభువు ఇంత విరివిగా ఇంత మహత్తరమయిన మేళ్ళు నీకు ప్రసాదించినందుకు నీవు ఆయన కొరకే నమాజ్ చెయ్యి, ఆయన కొరకే కుర్బానీ చెయ్యి" అన్నది. ఈ ఆదేశం ఇచ్చిన సమయాన కేవలం కురైష్ బహుదైవారాధకులే కాదు అరేబియా అంతటా ఉన్న బహుదైవారాధకులు, ప్రపంచ వ్యాప్తంగా బహుదైవారాధకులు తాము స్వయంగా రూపొందించుకున్న దేవతల్ని ఆరాధించేవారు. వారి సన్నిధానాలలోనే పశుత్యాగాలు అర్పించుకునేవారు. ఇలాంటి వాతావరణంలో ఈ ఆదేశం ఇవ్వడం జరిగింది. ఈ ఆదేశం ఉద్దేశ్యం, బహుదైవారాధకులకు ప్రతిగా నీవు నీ నమాజ్ కూడా అల్లాహ్ కొరకే చెయ్యి. నీ కుర్బానీలు కూడా అల్లాహ్‌కే సమర్పించుకో, ఈ వైఖరిపైనే నిలకడ చూపు అన్నది. ఈ విషయాన్ని మరోచోట కూడా చెప్పడం జరిగింది:

قُلْ إِنَّ صَلَاتِي وَنُسُكِي وَمَحْيَايَ وَمَمَاتِي لِلَّهِ رَبِّ الْعَالَمِينَ لَا شَرِيكَ لَهُ ۖ وَبِذَٰلِكَ أُمِرْتُ وَأَنَا أَوَّلُ الْمُسْلِمِينَ

"ప్రవక్తా ఇలా చెప్పి వెయ్యి, నా నమాజ్, నా కుర్బానీ, నా జీవితం, నా మరణం అన్నీ విశ్వప్రభువయిన అల్లాహ్ కొరకే. ఆయనకు ఎవ్వరూ సహవర్తులు లేరు, ఇలా చెయ్యాలన్న ఆదేశమే నాకు ఇవ్వడం జరిగింది, అందరికన్నా ముందుగా నేనే విధేయతా శిరస్సును వంచేవాడను" (అల్ అన్ ఆమ్ : 162, 163). ఈ అర్థాన్నే ఇబ్ను అబ్బాస్, అతా, ముజాహిద్, ఇక్రిమ, హసన్ బస్రి, కతాద, ముహమ్మద్ బిన్ కఅబ్, అల్ కురజి, జహ్హాక్, రబీ' బిన్ అనస్, అతా అల్ ఖురాసాని, ఇంకా

ఇతర అనేక ప్రముఖ వ్యాఖ్యాతలు బలపరిచారు (ఇబ్ను కసీర్). అయితే ఒక విషయం మటుకు నిజం. దైవ సందేశహరులు (స) మదీనా పవిత్రనగరిలో దైవాదేశానుసారం బక్ర్ ఈద్ నమాజ్, కుర్బానీల పద్ధతిని ప్రవేశపెట్టినప్పుడు, ఈ ఆయత్‌లలో నమాజ్‌ను తొలుత పేర్కొని కుర్బానీని చివరన ప్రస్తావించడం కారణంగా ఆయన ఈ క్రమంలోనే ఆచరించారు. ముస్లిములంతా ఇలాగే ఆచరించాలని ఆదేశమిచ్చారు- ఆ రోజున మొదట నమాజ్ చెయ్యాలి తరువాత కుర్బానీ చెయ్యాలి. ఇది ఈ ఆయత్‌కు వ్యాఖ్యానమూ కాదు, దాని అవతరణా నందర్భమూ కాదు, ఈ ఆయత్‌ల ద్వారా ప్రవక్త మహనీయులు (స) గ్రహించిన అనువర్తనం. ఆయన గ్రహించే అనువర్తన భావం కూడా ఒక విధమయిన వహీయే.

3. మూలంలో شَانِئَكَ 'షా'నిఅక అన్న పదం ప్రయోగించబడింది. **'షానీ'** అన్నది **'ష'న్'** మూలం నుంచి వచ్చిన పదం. దాని భావం ఒక వ్యక్తి మరో వ్యక్తితో దుర్వర్తనం చేసేందుకు కారణమయ్యే వైషమ్యం, శత్రుత్వాలు అన్నది. దివ్య ఖుర్‌ఆన్‌లో మరో చోట, وَلَا يَجْرِمَنَّكُمْ شَنَآنُ قَوْمٍ عَلَىٰ أَلَّا تَعْدِلُوا "ముస్లిములారా, ఒక వర్గం పట్ల గల మీ వైషమ్యం, మీరు న్యాయం చెయ్యకుండా, దౌర్జన్యానికి ఒడిగట్టేలా మిమ్మల్ని సమాయత్తపరచరాదు" అని ఉంది. కనుక **'షా'నిఅక'** అంటే, దైవసందేశహరుని (స) శత్రుత్వంలో, ఆయనపట్ల వైషమ్యంలో గుడ్డివాడయి, ఆయనకు వ్రేలెత్తి చూపేవాడు, ఆయన ఎడల దుర్భాషలాడేవాడు, ఆయన్ని అవమానపరచేవాడు, ఆయనపై రకరకాల మాటలు కల్పించి తన అక్కసు వెళ్ళగక్కేవాడు అని అర్థం.

4. هُوَ الْأَبْتَرُ **'అతనే అబ్తర్'** అని చెప్పడం జరిగింది. అంటే అతను మిమ్మల్ని **అబ్తర్** అంటున్నాడు కాని నిజానికి అతనే **అబ్తర్** అని భావం. **అబ్తర్** అన్న దానికి కొంత వివరణ మేము సూరా ప్రవేశికలో ఇచ్చాము. ఇది **బతర్** అన్న పదం నుంచి ఉద్భవించింది. దాని అర్థం కత్తిరించుట అని. కాని నానుడి ప్రకారం దాన్ని ఇంకా విస్తృతభావాలలో ప్రయోగిస్తారు. హదీసులో, మరో రకాత్ చేర్చకుండా చేసిన ఒక రకాత్ నమాజ్‌ని **బుతైరా** అనడం జరిగింది. అంటే ఒంటరి రకాత్ అన్నమాట. మరో హదీసులో كل امر ذي بال لا يبدأ فيه بحمد الله فهو أبتر **"అల్లాహ్ ప్రస్తుతితో ప్రారంభంకాని ఏ ప్రముఖ కార్యమయినా అది అబ్తర్ అవుతుంది"** అంటే అది మూలం తెగినది, ఎలాంటి పటిష్ఠత లేనిది, పరిణామం సవ్యంగా రూపొందనిది అని అర్థం. అలాగే నిష్ఫలుడయిన వ్యక్తిని కూడా **అబ్తర్** అని అంటారు. అన్ని సాధనాలకూ, మార్గాలకూ దూరమయిన వ్యక్తినీ **అబ్తర్** అంటారు. ఎలాంటి మంచినీ, శుభాన్నీ ఆశించలేని సాఫల్యం సాధించే ఆశలన్నీ వమ్ముయిపోయిన వ్యక్తినీ **అబ్తర్** అనే అంటారు. తన కుటుంబానికి, బంధువులకు, సహాయులూ సోదరులకూ దూరమయి ఒంటరివాడయిపోయిన వ్యక్తి కూడా **అబ్తరే.** మగసంతానం లేనివాడు లేదా మగసంతానం చనిపోయిన వ్యక్తిని సూచించడానికి కూడా **అబ్తర్** పదాన్నే వాడతారు. ఎందుకంటే అతని తరువాత అతని పేరును నిలబెట్టేవాడెవడూ మిగులడు. మరణించిన తరువాత అతను పువ్వూ పండు లేనివాడయి పోతాడు. దాదాపు ఈ అర్థాలన్నింటిలో కురైష్ తిరస్కారులు దైవసందేశహరుల (స)ను **'అబ్తర్'** అనేవారు. దానికే అల్లాహ్, ప్రవక్తా **అబ్తర్** నీవు కావు, నీ ఈ శత్రుగణమే **'అబ్తర్'** అని సెలవిచ్చాడు. ఇది కేవలం మాటకు మాటగా పలికిన జవాబు కాదు. వాస్తవానికి ఇది, దివ్యఖుర్‌ఆన్ చెప్పిన ముఖ్యమయిన భవిష్యవాణుల్లో ఒకటి. ఇది అక్షరాలా నిజమయింది. ఈ భవిష్యవాణి పలికిన రోజుల్లో జనం ప్రవక్త మహనీయులనే **'అబ్తర్'** అని భావించేవారు; కురైష్ మహానాయకులంతా **'అబ్తర్'** ఎలా అవుతారన్నది వారికి అంతుపట్టని విషయం. వారు మక్కాలోనే కాదు అరేబియా అంతటా పేరుగన్నవారు, సఫలీకృతులయిన వారు, ధనసంపత్తులు, సంతానం మటుకే కాదు వారికి దేశంలో పలుచోట్ల సహాయకులూ, సహకరించేవారూ ఉన్నారు. వాణిజ్య వేత్తలు, హజ్జ్ నిర్వాకులూ అయినందువల్ల అరేబియా తెగలన్నింటితో వారికి విస్తృత సంబంధాలున్నాయి. కాని కొన్నేళ్ళు గడిచిన తరువాత పరిస్థితులు పూర్తిగా తారుమారయ్యాయి. ఒకనాటి మాట ఏమిటంటే, కందకం పోరాటంలో (హి.శ.5) అరబ్బు, యూదు తెగల్ని కూడా తీసుకుని కురైష్ ప్రజలు మదీనాను ముట్టడించినప్పుడు ప్రవక్త మహనీయులు మదీనా రక్షణకై నగరం చుట్టూ కందకం త్రవ్వి పోరాడవలసి

వచ్చింది. కాని దానికి మూడేళ్ళ తరువాతనే హి.శ. 8లో ఆయన (స) మక్కా వైపునకు ముందడుగు వేసినప్పుడు కురైష్ ప్రజని ఆదుకునేవాడు, సహాయపడేవాడు ఒక్కడూ లేడు. వారు నిస్సహాయులయి ఆయుధాలు పడవేయ వలసి వచ్చింది. ఆ తరువాత ఒక సంవత్సరకాలంలోనే అరేబియా అంతా ప్రవక్త మహనీయుని హస్తగతమయింది. దేశంలో నలుమూలల నుండి తెగల బృందాలు వచ్చి ఆయన చేతి మీదుగా విధేయతా ప్రమాణం (బయ్‌అత్) చేయసాగారు. ఆయన శత్రుగణం అశక్తతతో, తోడూ నీడా కరవయి చూస్తూ ఉండటం తప్ప గత్యంతరం లేకపోయింది. తరువాత వారు నామరూపాల్లేకుండా పోయారు. వారి సంతానం ప్రపంచంలో మిగిలినా వారి గురించి ఎవరికీ ఏమీ తెలియదు– తాము అబూ జహల్, అబూ లహబ్, అన్ బిస్ వాయిల్, ఉకబా బిన్ ముఅయిత్ తదితర ఇస్లామ్ శత్రువుల సంతానమని తెలిసినా తమ పూర్వీకులు ఫలానా వారు అని చెప్పుకునేందుకు వీరు సిద్ధంగా లేరు. దీనికి భిన్నంగా దైవసందేశహరులు(స) సంతానం పేరిట నేడు ప్రపంచ మంతటా దరూద్ (ప్రార్థన) పఠించడం జరుగుతోంది. కోట్లాది ముస్లిములు ఆయనతో తమకుగల సంబంధం పట్ల గర్వపడ తారు. లక్షలాది మానవులు ఆయనతోనే కాదు, ఆయన వంశం, ఆయన సహచరుల వంశాలతో కూడా తమ సంబంధాన్ని ప్రకటిస్తూ గౌరవానుభూతిని పొందుతారు. కొందరు సయ్యిదు లని, అలవీలని, అబ్బాసీలని, హాషమీలనీ, మరికొందరు సిద్దీకీలని, ఫారూకీలని, ఉస్మానీలని, జుబైరీలని, ఇంకా కొందరు అన్సారీలని చెప్పుకుని హర్షిస్తారు. కాని అబూ జహలీ అని, అబూ లహబీ అని చెప్పుకునేవాడు మచ్చుకయినా కానరాడు. చరిత్ర నిర్వంద్వంగా నిరూపించింది – **'అబ్తర్'** ప్రవక్త మహనీయులు (స) కాదు ఆయన శత్రువులే అని – నాడయినా నేడయినా!

ప్రవేశిక

109. అల్ కాఫిరూన్

పేరు : తొలి ఆయత قُلْ يٰٓاَيُّهَا الْكٰفِرُوْنَ లోని పదం **అల్ కాఫిరూన్**ని ఈ సూరా పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం : హజ్రత్ అబ్దుల్లా ఎన్ మస్ఊద్, హజ్రత్ హసన్ బస్రీ, ఇక్రిమ ప్రభృతుల ప్రకారం ఇది మక్కీ సూరా. హజ్రత్ అబ్దుల్లా ఎన్ జుబైర్‌ని అనుసరించి ఇది మదనీ సూరా. హజ్రత్ అబ్దుల్లా ఎన్ అబ్బాస్, కతాదాలు వేర్వేరు సందర్భాలలో రెండు ఎధాలా చెప్పినట్లు ఉల్లేఖనాలున్నాయి. మక్కీ అని ఒకసారి, మరొకసారి మదనీ అని. కాని వ్యాఖ్యాతలలో అత్యధికులు దీన్ని మక్కీ సూరాగానే పరిగణిస్తారు. దీని ప్రధాన ఎషయం కూడా మక్కీ అనే ఎర్ధారిస్తుంది.

చారిత్రక పూర్వరంగం : మక్కా పుణ్యపురిలో ఒక దశ ఇలా కూడా సాగింది. ప్రవక్త మహనీయులు (స) అందజేసే ఇస్లాం సందేశానికి వ్యతిరేకంగా కురైష్ బహుదైవారాధకుల సమాజంలో ప్రతికూల ప్రభంజనాలు అతి తీవ్రంగానే లేచాయి. అయినా కురైష్ నాయకులు పూర్తిగా ఎరాశ చెందలేదు. దైవప్రవక్తను ఎలాగయినా రాజీ ఒప్పందానికి సమాయత్తం చేయగలమనే ఇంకా అనుకుంటున్నారు. అందువల్ల అప్పుడప్పుడు వారు ఆయన వద్దకు రాజీ కుదిర్చే ఎఇన్న ప్రతిపాదనలు తీసుకువచ్చేవారు. ఆయన ఏదో ఒక రాజీ సూత్రాన్ని ఒప్పుకుంటే తమకూ ప్రవక్తకూ మధ్య ఏర్పడిన ఎవాదం సమసిపోతుందని వారి ఆశ. ఈ సందర్భంలో ఎఇన్న ఉల్లేఖనాలు హదీసుల్లో ఉటంకించబడ్డాయి.

హజ్రత్ అబ్దుల్లా ఎన్ అబ్బాస్ ఉల్లేఖనం ప్రకారం కురైష్ ప్రజలు దైవసందేశహరుల (స)కు ఇలా చెప్పారు, 'మీరు మక్కాలోకెల్లా అత్యంత శ్రీమంతులయ్యేంతగా మేము మీకు పుష్కలంగా ధనం ఇస్తాము, మీకు నచ్చిన స్త్రీతో మీ పెళ్ళి జరిపిస్తాము, మేము మీ వెనుక నడవడానికి సిద్ధంగా ఉన్నాము, కాని మీరు మా మాట ఒక్కటి ఒప్పుకోవాలి, మేము ఆరాధించే వాటి చెడులు చెప్పడం మానుకోండి. ఒకవేళ మీకు ఇది ఇష్టంకాకపోతే మేము మరో ప్రతిపాదన పెడతాము. ఇందులో మీ మేలూ ఇమిడి ఉంది, మా మేలూ ఉంది. దైవప్రవక్త (స) అదేమిటని అడిగారు. దానికి వారు, 'ఒక సంవత్సరం మీరు మా దేవతలు లాత్, ఉజ్జాల ఆరాధన చెయ్యండి, ఒక సంవత్సరమేమో మేము మీ దైవాన్ని ఆరాధిస్తాము' అని అన్నారు. ప్రవక్త మహనీయులు (స) వారితో, 'కాస్త ఆగండి, నా ప్రభువు ఇచ్చే ఆదేశమేదో తెలుసుకుని చెబుతాను' అని సమాధానమిచ్చారు.★ దాని మీదట ఈ సూరా (అల్ కాఫిరూన్), ఈ ఆయత్

قُلْ اَفَغَيْرَ اللّٰهِ تَاْمُرُوْٓنِّيْٓ اَعْبُدُ اَيُّهَا الْجٰهِلُوْنَ

'వీరికి చెప్పు, మూర్ఖులారా, అల్లాహ్‌ను కాదని ఇతరుల ఆరాధన చెయ్యాలని మీరు నన్ను కోరుతున్నారా?' (అజ్ జుమర్ : 64)

★ ఈ సమాధానానికి భావం, ప్రవక్త మహనీయులు (స) ఆ ప్రతిపాదనను స్వీకారయోగ్యమని తలచారన్నది సుదూర ఎషయం, కనీసం పరిశీలనార్హమయిందని భావించారన్నది, బహుశా అల్లాహ్ దాన్ని ఆమోదిస్తాడేమో అన్న ఆశతో అలా అన్నారన్నది (దైవం మన్నించుగాక) ఎంతమాత్రం కాదు. ఒక ప్రభుత్వాధికారి దృష్టిలోకి ఏదయినా అసమంజసమయిన కోరిక తెచ్చినప్పుడు, ప్రభుత్వం దాన్ని సమ్మతించదని అతనికి బాగా తెలిసినప్పటికీ, తానే దాన్ని తిరస్కరించడానికి బదులు, అభ్యర్థించినవారితో, 'మీ దరఖాస్తు పైవారికి పంపిస్తాను, అక్కడి నుండి సమాధానం వచ్చినప్పుడు ఏ సంగతీ మీకు తెలుపుతాను' అని అంటాడు. క్రింది అధికారే కోరికను కొట్టిపారేస్తే కోరేవారు తృప్తిచెందక దాన్ని గురించి మాటిమాటికీ వత్తిడి తెస్తుంటారు. కాని ప్రభుత్వమే మీ కోరికకు వ్యతిరేకంగా సమాధానమిచ్చిందని అంటే ఇక వారికి ఎరాశతో వెనుతిరగడం తప్ప గత్యంతర ముండదు. ప్రవక్త (స) ఇచ్చిన ఈ సమాధానానికి ప్రయోజనం ఇదే.

అవతరించాయి (ఇబ్ను జరీర్, ఇబ్ను అబీహాతిమ్, తబ్రాని). ఇబ్ను అబ్బాస్ ఉటంకించిన మరో ఉల్లేఖనంలో కురైష్ ప్రజలు ప్రవక్త మహనీయునితో, 'ముహమ్మద్, నీవు మా దేవతా ఎగ్రహాలను ముద్దుపెట్టుకుంటే మేము నీ దైవాన్ని ఆరాధిస్తాము' అని అన్నారు. దాని మీదట ఈ సూరా అవతరించింది (అబ్ద్ బిన్ హుమైద్).

సయీద్ బిన్ మీనా (అబుల్ బఖ్తరి ఎడుదల చేసిన బానిస) ఉల్లేఖనం ప్రకారం వలీద్ బిన్ ముగైరా, ఆస్ బిన్ వాయిల్, అస్వద్ బిన్ ముత్తలిబ్, ఉమయ్య బిన్ ఖలఫ్ దైవసందేశహరుని (స) కలిశారు. ఆయనతో ఇలా అన్నారు, 'ముహమ్మద్ (స), రండి, మేము మీ ఆరాధ్యుని ఆరాధిస్తాము, మీరు మా ఆరాధ్యుల్ని ఆరాధించండి, మేము మా సకల కార్యకలాపాల్లో మిమ్మల్ని చేర్చుకుంటాము. మీరు అందజేసేది మా వద్ద ఉన్న దానికన్నా ఉత్తమమయినదయితే మేము మీతోపాటు అందులో పాలుపంచుకుంటాము. అందులో నుంచి మా వాటానూ తీసుకుంటాము. ఒకవేళ మా వద్ద ఉన్నది మీరు అందజేసే దాని కన్నా మెరుగయినదయితే మీరు మాతోపాటు పాలుపంచుకోవాలి. అందులో నుంచి మీ వాటా తీసుకోవాలి.' దాని మీదట ఈ సూరా వహీ ద్వారా అవతరించింది (ఇబ్ను జరీర్, ఇబ్ను అబీ హాతిమ్, ఇబ్ను హిష్షామ్ కూడా తన 'ప్రవక్త చరిత్ర' గ్రంథంలో ఈ సంఘటనను ఉటంకించారు).

వహబ్ బిన్ మునబ్బిహ్ ఉల్లేఖనం ప్రకారం, కురైష్ ప్రజలు దైవసందేశహరునితో, 'మీకు సమ్మతమయితే మేము ఒక సంవత్సరం మీ ధర్మంలో చేరుతాము, ఒక సంవత్సరం మీరు మా ధర్మంలో చేరండి' అని అన్నారు (అబ్ద్ బిన్ హుమైద్, ఇబ్ను అబీ హాతిమ్).

ఈ ఉల్లేఖనాలను బట్టి తెలిసేదేమిటంటే, ఒక్కసారి కాదు, ఒక్క సమావేశంలో కాదు, ఎన్నో సందర్భాలలో మక్కా తిరస్కారులు ప్రవక్త మహనీయుని సమక్షంలో ఇలాంటి ప్రతిపాదనలు పెట్టారు. అందువల్ల దైవసందేశహరులు (స) ధర్మం విషయంలో ఇచ్చి పుచ్చుకునే విధానం అనుసరించి తమతో సంధి చేసుకుంటారన్న వారి ఆశల్ని చిరకాలానికిగాను సమాప్తం చెయ్యడానికి ఒకేసారి ఖరాఖండిగా సమాధానమివ్వడం ఎంతో అవసరమయింది.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : ఈ పూర్వరంగాన్ని దృష్టిలో ఉంచుకుని చూస్తే ఈ సూరా నేడు కొందరు ఆలోచిస్తున్నట్లు, మతపరంగా ఇచ్చిపుచ్చుకునే సంధి కొరకు అవతరించింది కాదు. దీని అవతరణకు కారణం, తిరస్కారుల మతం, వారి పూజా పురస్కారాలు, వారి ఆరాధ్యులు, తదితర విషయాన్నింటితో సంబంధరాహిత్యాన్ని ఎరుకనూ స్పష్టంగా ప్రకటించడం. వారికి, తిరస్కార మతం, ఇస్లామ్ ధర్మం రెండూ పరస్పరం భిన్నమయినవనీ, అవి రెండూ కలిసిపోవడమనే ప్రశ్నే తలెత్తదని ఎప్పష్టంగా చెప్పడం. ఈ మాట ప్రారంభంలో కురైష్ తిరస్కారుల్ని సంబోధించి వారి సంధి ప్రతిపాదనలకు సమాధానంగా చెప్పినప్పటికీ ఇది వారికే పరిమితం కాదు. దీనిని ఖుర్ఆన్‌లో గ్రంథస్థం చేసి ప్రళయం వరకు ముస్లిములను బోధించడమే ఉద్దేశ్యం. తిరస్కారమతం ఎక్కడ, ఏ రూపంలో ఉన్నా ముస్లిములు తమ మాటలు, చేతల ద్వారా దానితో తమ సంబంధ రాహిత్యాన్ని వ్యక్తం చేయాలి. ఎలాంటి మొహమాటం లేకుండా, ధర్మం విషయంలో తాము తిరస్కారులతో రాజీపడలేమని, ఎలాంటి సంధి కుదుర్చుకోలేమని చెప్పివెయ్యాలి. అందువల్లనే ఈ సూరాను రాజీ ప్రయత్నాలు చేసిన వారికి సమాధానంగా అవతరింపజేసినా వారు మరణించి మట్టిలో కలిసిపోయిన తరువాత కూడా దీని పఠనం కొనసాగుతూనే ఉంది. పైగా ఇది అవతరించిన సమయంలో, తిరస్కారులుగా, బహుదైవారాధకులుగా ఉన్నవారు కూడా ఇస్లామ్ స్వీకరించి దీన్ని చదివారు, చదువుతూ ఉన్నారు. వారు మరణించి శతాబ్దులు గడిచినా నేడు కూడా ముస్లిములు దీన్ని చదువుతూనే ఉన్నారు. ఎందువల్లనంటే తిరస్కారం పట్ల, తిరస్కార వైఖరి పట్ల సంబంధ రాహిత్యం, నిరసన భావం విశ్వాసానికి అనివార్యమయిన అనుబంధ అంశాలు.

దైవసందేశహరులు (స) దీనికి ఎంత ప్రాముఖ్యం ఇచ్చారో క్రింద పేర్కొన్న కొన్ని హదీసులు పరిశీలిస్తే అర్థమవుతుంది.

హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర) ఉల్లేఖనం : 'నేను పలుమార్లు ప్రవక్త మహనీయులు (స) ఫజ్ర్ నమాజ్‌కు పూర్వపు రెండు రకా'తులు, మగ్రిబ్ నమాజ్ తరువాతి రెండు రకాతులలో 'కుల్ యా అయ్యుహల్ కాఫిరూన్', 'కుల్హు వల్లాహు అహద్'

సూరాలు చదవగా గమనించాను' (ఈ విషయాన్ని తెలిపే అనేక ఉల్లేఖనాలు, కొన్ని శాబ్దిక వ్యత్యాసాలతో ఇమామ్ అహ్మద్, తిర్మిజి, నసాయి, ఇబ్నుమాజ, ఇబ్ను హిబ్బాన్, ఇబ్ను మర్దూయ, ప్రభృతులు ఇబ్ను ఉమర్ చెప్పగా ఉటంకించారు).

హజ్రత్ ఖబ్బాబ్, దైవప్రవక్త (స) తనకు ఇలా చెప్పినట్లు ఉల్లేఖించారు: నీవు నిద్రపోవడానికి పడక మీదికి చేరినప్పుడు 'కుల్ యా అయ్యుహల్ కాఫిరూన్' చదువుకో. ప్రవక్త మహనీయులు న్యాయంగా నిద్రపోవడానికి ముందు ఈ సూరా చదువుకునేవారు (బజ్జార్, తబ్రాని, ఇబ్ను మర్దూయ).

ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త మహనీయులు (స) జనులకు ఇలా ఉపదేశించారు, 'మిమ్మల్ని బహుదైవారాధన నుండి కాపాడే వచనాన్ని నేను మీకు తెలుపనా? అది, పడుకునేటప్పుడు 'కుల్ యా అయ్యుహల్ కాఫిరూన్ (సూరా) చదువుకోవడం' (అబూయా'లా, తబ్రాని).

హజ్రత్ అనస్ ప్రకారం దైవసందేశహరులు (స) హజ్రత్ ముఆజ్ బిన్ జబల్‌కు ఇలా ఉపదేశించారు: పడుకునేటప్పుడు 'కుల్ యా అయ్యుహల్ కాఫిరూన్' చదువుకో, ఎందుకంటే ఇది బహుదైవారాధన నుండి విముక్తికి మార్గం' (బైహకీ - ఫిష్షుఅబ్).

ఫర్వ బిన్ నౌఫల్, అబ్దుర్రహ్మాన్ బిన్ నౌఫల్ ఉభయులూ చెప్పిన దాని ప్రకారం వాళ్ళ తండ్రి నౌఫల్ బిన్ ముఆవియ అల్ అష్‌జయి దైవసందేశహరుల (స)ను, తాను పడుకునేటప్పుడు చదువుకునేందుకు ఏదయినా చెప్పమని అర్థించారు. ఆయన, 'కుల్ యా అయ్యుహల్ కాఫిరూన్' సూరా చివరి వరకు చదువుకుని నిద్రపొమ్మని, అది షిర్క్ (బహుదైవారాధన) నుండి కాపాడుతుంది అని తెలిపారు (ముస్నద్ అహ్మద్, అబూ దావూద్, తిర్మిజి, నసాయి, ఇబ్ను అబీ షైబా, హాకిమ్, ఇబ్ను మర్దూయ, బైహకీ - ఫిష్షుఅబ్). హజ్రత్ జైద్ బిన్ హారిసా (ర) సోదరుడు జబలా బిన్ హారిసా ప్రవక్త మహనీయులకు ఇలాంటి అభ్యర్థననే చేయగా అతనికి కూడా ఇదే సమాధానాన్ని ఇచ్చారాయన (ముస్నద్ అహ్మద్, తబ్రాని).

ايَاتُهَا ٦ (١٠٩) سُوْرَةُ الْكٰفِرُوْنَ مَكِّيَّةٌ (١٨) رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

قُلْ يٰٓاَيُّهَا الْكٰفِرُوْنَ ۝١ لَآ اَعْبُدُ مَا تَعْبُدُوْنَ ۝٢ وَلَآ اَنْتُمْ عٰبِدُوْنَ مَآ اَعْبُدُ ۝٣

وَلَآ اَنَا عَابِدٌ مَّا عَبَدْتُّمْ ۝٤ وَلَآ اَنْتُمْ عٰبِدُوْنَ مَآ اَعْبُدُ ۝٥ لَكُمْ دِيْنُكُمْ وَلِيَ دِيْنِ ۝٦ ع ٣٤

6 ఆయత్‌లు	109. అల్ కాఫిరూన్	మక్కా అవతరణ	1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 6 చెప్పివెయ్యండి, 'తిరస్కారులారా,[1] మీరు పూజించే వాటిని నేను ఆరాధించను.[2] నేను ఎవరిని ఆరాధిస్తానో ఆయన్ని[3] మీరూ ఆరాధించబోరు. మీరు ఆరాధించిన వాటిని నేను ఆరాధించేవాణ్ణీ కాను. నేను ఎవరిని ఆరాధిస్తున్నానో ఆయన్ని మీరూ ఆరాధించబోవటంలేదు.[4] మీకు మీ ధర్మం, నాకు నా ధర్మం.'[5] (ع ١)

1. ఈ ఆయత్‌లో కొన్ని విషయాలు ప్రత్యేకంగా పరిశీలనార్హమయినవి:

1) ఈ మాట ఖరాఖండిగా చెప్పివెయ్యాలన్న ఆజ్ఞ ప్రవక్త మహనీయులకే ఇచ్చినప్పటికీ, తరువాతి ఆయత్‌లోని మాటనే ప్రతి విశ్వాసీ తిరస్కారులకు చెప్పాలని ముందున్న విషయం వల్ల ద్యోతకమవుతోంది. చివరికి కుఫ్ర్‌ని (తిరస్కారాన్ని) వదలి విశ్వాసం వైపునకు మరలిన వ్యక్తి కూడా కుఫ్ర్ ధర్మం పట్ల, దాని ఆరాధనల పట్ల, దాని ఆరాధ్యుల పట్ల ఇదే విధంగా తనకు సంబంధంలేదని ప్రకటించడం తప్పనిసరి. కనుక (చెప్పివెయ్యి) అన్న పదం ప్రప్రథమంగా ప్రవక్త మహనీయులకు (స) ఉద్దేశించినదే కాని ఈ ఆదేశం ఆయనకు ప్రత్యేకం కాదు, ఆయన ద్వారా ప్రతి విశ్వాసికీ వర్తిస్తుంది.

2) 'కాఫిర్' అనే పదం, ఏదో తిట్టు కాదు, ఈ ఆయత్‌లో సంబోధితులను దూషించడమూ జరగలేదు. నిజానికి అరబీ భాషలో 'కాఫిర్' అంటే తిరస్కరించేవాడు, విశ్వసించనివాడు (Unbeliever) అని అర్థం. దీనికి వ్యతిరేకంగా 'మూ'మిన్' అనే పదం, అంగీకరించే, స్వీకరించే, విశ్వసించే (Believer) వారికి ప్రయోగించబడుతుంది. కనుక దైవాదేశం ప్రకారం ప్రవక్త మహనీయులు (స) కాఫిరులారా అని సంబోధించడంలోని అసలు భావం, నా దైవదౌత్యాన్నీ, నేను తెచ్చిన బోధనను తిరస్కరించినవారలారా అని. ఇలాగే ఒక విశ్వాసి ఆ మాటను పలికితే అది మహనీయ ముహమ్మద్ (స)ను విశ్వసించని వారికి వర్తిస్తుంది.

3) తిరస్కారులారా అనడం జరిగింది, బహుదైవారాధకులారా అనలేదు. అంటే సంబోధితులు కేవలం బహుదైవారాధకులు మాత్రమే కాదు, మహనీయ ముహమ్మద్ (స)ని దైవసందేశహరునిగా, అయన అందజేసిన మార్గదర్శకత్వం, బోధనల్ని దైవమార్గదర్శకత్వంగా, దైవబోధనలుగా అంగీకరించనివారన్నమాట. వారు యూదులు, క్రైస్తవులు, అగ్నిపూజారులు, ప్రపంచమంతటా వ్యాపించి ఉన్న తిరస్కారులు, బహుదైవారాధకులు, నాస్తికులూ - వీరిలో ఎవరయినా కావచ్చు. ఈ సంబోధన కేవలం కురైష్ లేదా అరేబియా తిరస్కారులకే పరిమితం అని చెప్పడానికి ఏ కారణమూ లేదు.

4) తిరస్కారుల్ని 'కాఫిరులారా' అని సంబోధించడం,

ప్రత్యర్థులారా, విరోధులారా అని సంబోధించడం లాంటిదే. ఇలాంటి సంబోధన వాస్తవానికి సంబోధితులకు వ్యక్తిగత మయింది కాదు, వారి ప్రత్యర్థిగుణం, విరోధగుణం కారణంగా ఏర్పడింది, ఆ గుణం వారిలో ఉన్నంత వరకు మాత్రమే ఆ సంబోధన వారికి వర్తిస్తుంది. వారిలో, ప్రత్యర్థి భావాన్ని, విరోధాన్నీ వదలివేసి, మిత్రుడు, సమర్థకుడుగా మారిపోయిన వ్యక్తి ఆ సంబోధనకు పాత్రుడు కాడు. అలాగే **'కాఫిరులారా'** అనే సంబోధన, వారి **'కుఫ్ర్'** గుణం కారణంగానే తప్ప, వారికి వైయక్తికంగా చెందదు. వారిలో మరణం వరకూ **కాఫిర్**గానే మిగిలిన వారికి ఈ సంబోధన నిత్యమయింది. కాని విశ్వాసాన్ని స్వీకరించిన వారికి ఆ తరువాత ఈ సంబోధన వర్తించదు.

5) వ్యాఖ్యాతల్లో కొందరి అభిప్రాయంలో, ఈ సూరాలోని 'తిరస్కారులారా' అన్న సంబోధన కురైషీ చెందిన కొందరు ప్రత్యేకమయిన వ్యక్తులకే వర్తిస్తుంది. వారు దైవ సందేశహరుని వద్దకు ధర్మం విషయంలో రాజీ ప్రతిపాదనలు తీసుకువచ్చేవారు. అల్లాహ్ తన సందేశహరునికి, వీరు విశ్వసించేవారు కారు అని తెలిపే ఉన్నాడు. వ్యాఖ్యాతల ఈ అభిప్రాయానికి రెండు కారణాలున్నాయి. ఒకటి, తరువాతి ఆయత్‌లో 'మీరు పూజించే వాటిని నేను ఆరాధించను' అని ఉంది. వ్యాఖ్యాతలు అనేదేమిటంటే, ఈ మాట యూదులూ క్రైస్తవులకు వర్తించదు. వారూ అల్లాహ్‌ను ఆరాధించేవారే. రెండు, ఆ తరువాత 'నేను ఎవరిని ఆరాధిస్తానో అయన్ని మీరూ ఆరాధించబోరు' అని చెప్పడం జరిగింది. వ్యాఖ్యాతల తర్కం ఏమిటంటే, ఈ సూరా అవతరణ కాలంలో తిరస్కారులుగా ఉండి తరువాత విశ్వసించిన వారికి ఇది వర్తించదు. అయితే ఈ రెండు ఆధారాలూ సరయినవి కావు. ఈ ఆయత్ వివరణ మేము ముందు ఇవ్వబోతున్నాము. దాని ద్వారా ఈ వ్యాఖ్యాతలు గ్రహించిన ఈ అర్థం సరయినది కాదని తేలిపోతుంది, ఈ వాదనలోని తప్పును తేల్చి చెప్పడానికి ఒక్కమాట చాలు; ఈ సూరా సంబోధితులు కేవలం ఆనాటి మనుషులే అయినట్లయితే వారు చచ్చి మట్టిలో కలసిపోయిన తరువాత ఈ సూరా పారాయణం కొనసాగడంలో సామంజస్యత ఏముంది? దాన్ని చిరకాలానికిగాను ఖుర్‌ఆన్‌లో గ్రంథస్థం చేసే, ప్రళయం వరకు ముస్లిములు దాన్ని సతతం చదివే అవసరం ఏముందీ?

2. ఇందులో యావత్ ప్రపంచంలోని తిరస్కారులు, బహుదైవారాధకులూ ఆరాధిస్తూ వచ్చిన, ఆరాధిస్తూ ఉన్న సకల ఆరాధ్యులూ చేరి ఉన్నారు. ఆ ఆరాధ్యులు దైవదూతలయినా, జిన్నులయినా, ప్రవక్తలయినా, దైవసన్నిహితు (వలీ)లయినా, మహనీయులయినా, మృతులయినా, సజీవులయినా, మానవుల ఆత్మలయినా, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు జంతువులు, చెట్లు, నదులు, విగ్రహాలు, కాల్పనిక దేవీదేవతలయినా సరే. ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తుతోంది. అరేబియా బహుదైవారాధకులు అల్లాహ్‌ను కూడా ఆరాధ్యునిగా నమ్మేవారు. ప్రపంచంలోని ఇతర బహుదైవారాధకులు సయితమూ ప్రాచీన కాలం నుండి నేటి వరకు అల్లాహ్ ఆరాధ్యుడన్న విషయాన్ని కాదనలేరు. ఇక గ్రంథవహులయితే నిజమయిన ఆరాధ్యుడు అల్లాహ్‌యే అని ఒప్పుకుంటారు. అలాంటప్పుడు ఎలాంటి వినాయింపు లేకుండా వీరిందరి, అన్నిరకాల ఆరాధ్యుల ఆరాధనతో ఎలాంటి సంబంధం లేదని ప్రకటించడం – ఆ ఆరాధ్యులలో అల్లాహ్ కూడా చేరి ఉన్నప్పుడు – సబబెలా అవుతుంది? దీనికి సమాధానం ఏమిటంటే, అల్లాహ్‌ను ఇతర ఆరాధ్యుల సమూహంలో ఒక ఆరాధ్యునిగా చేర్చి ఇతరులతో పాటు అయన్నీ ఆరాధిస్తే, దేవుని ఏకత్వాన్ని విశ్వసించే వ్యక్తి ఈ ఆరాధనతో తనకు సంబంధం లేదనే తప్పనిసరిగా ప్రకటించవలసి ఉంటుంది. అల్లాహ్ ఆరాధ్యుల సమూహంలో ఒక ఆరాధ్యుడు కాడు, ఆయన ఒక్కడే ఏకైక ఆరాధ్యుడు, ఈ సమూహాన్ని ఆరాధించడం– అందులో అల్లాహ్ ఆరాధన కూడా చేరి ఉన్నప్పటికీ – అల్లాహ్‌ని ఆరాధించడంతో సమానం ఎంతమాత్రం కాజాలదు. దివ్యఖుర్‌ఆన్ ఈ విషయాన్ని మరీ స్పష్టం చేసింది. అల్లాహ్ ఆరాధన అంటే, అందులో మనిషి తన దాస్య భావాన్ని పూర్తిగా కేవలం అల్లాహ్‌కే ప్రత్యేకించాలి. ఇతరుల ఆరాధనా ఛాయలు కూడా ఏమాత్రం సోకనిది మాత్రమే అల్లాహ్ ఆరాధన కాగలదు

وَمَآ اُمِرُوْٓا اِلَّا لِيَعْبُدُوا اللّٰهَ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ۙ حُنَفَآءَ

'జనులకు ఈ ఒక్క ఆదేశం తప్ప మరో ఆదేశం ఇవ్వలేదు – వారు పూర్తిగా ఏకాగ్రచిత్తులయి తమ ధర్మాన్ని అల్లాహ్‌కే ప్రత్యేకించి, అయన ఆరాధనే చెయ్యాలి' (అల్ బయ్యినహ్ : 5). ఈ విషయం ఖుర్‌ఆన్‌లో పలుచోట్ల ఎంతో విశదంగా, ఎంతో బలంగా ఉంది. ఉదాహరణకు చూడండి, అన్‌నిసా : 145, 146; అల్ ఆరాఫ్ : 29; అజ్ జుమర్ : 2,3,11, 14,

15; అల్ మూ'మిన్ : 14, 64-66. ఈ విషయమే కుదసీ హదీసులోనూ వచ్చింది. అందులో అల్లాహ్ ఇలా సెలవిచ్చినట్లు ప్రవక్త మహనీయులు (స) చెప్పారు: "నా దైవత్వంలో నాకు సహవర్తుడని జనులు భావించే ప్రతి సహవర్తుని పట్ల అందరికన్నా ఎక్కువగా నేను నిరపేక్షాపరుడ్ని. నాతోపాటు మరెవరినయినా చేర్చి ఏదయినా సదాచరణ చేసినట్లయితే నాకు దానితో సంబంధం లేదు. ఆ ఆచరణ అంతా ఆ సహవర్తునికే చెందు తుంది" (ముస్లిమ్, ముస్నద్ అహ్మద్, ఇబ్నుమాజ). కాగా వాస్తవానికి, అల్లాహ్‌ను ఇద్దరు లేదా ముగ్గురు లేదా అనేక మంది దేవుళ్ళల్లో ఒకనిగా భావించడం, ఆయనతోపాటు ఇతరుల్నీ సేవించడం, ఆరాధించడమే అసలయిన తిరస్కారం, అటువంటి ఆరాధనలతో సంబంధం లేదని చాటడమే ఈ సూరా లక్ష్యం.

3. మూలంలో ఉన్న పదాలు مَآ اَعۡبُدُ **'మా అబుద్'**. అరబీ భాషలో مَا **'మా'** (ఏది, ఏదయితే) అన్న పదాన్ని సాధారణంగా ప్రాణంలేని, బుద్ధిలేని పదార్థాలకు ప్రయోగిస్తారు. బుద్ధిగల జీవులకు مَنۡ **'మన్'** (ఎవరు, ఎవరయితే) అన్న పదం ఉపయోగిస్తారు. ఇక్కడ مَنۡ اَعۡبُدُ **'మన్ ఆ'బుద్'** అనకుండా مَآ اَعۡبُدُ **'మాఆ'బుద్'** అనడానికి కారణమేమిటన్న ప్రశ్న ఉదయిస్తుంది. దీనికి సాధారణంగా వ్యాఖ్యాతలు నాలుగు సమాధానాలు ఇచ్చారు. ఒకటి, ఇక్కడ 'ఏది' అన్నది. **'అల్లజీ'** 'ఎవరయితే' అనే అర్థంలో ప్రయోగించడం జరిగింది. రెండు, ఇక్కడ 'ఏది' అన్నది (ఏదయితే, ఎవరయితే) అనే భావంలో ఉంది. మూడవది, రెండు వాక్యాల్లోనూ 'ఏది' అన్నది క్రియా ధాతువు రూపంలో ఉంది. (భావమేమిటంటే, 'మీరు చేసే ఆరాధన నేను చెయ్యను' అంటే బహుదైవారాధన అన్నమాట. 'నేను చేసే ఆరాధన మీరు చెయ్యరు' అంటే ఏకదైవోపాసన అన్నమాట). నాల్గవది, మొదటి వాక్యంలో 'మీరు ఆరాధించరు' అనడం వల్ల రెండవ వాక్యంలో భాష ఔచితిని కాపాడుతూ مَا تَعۡبُدُوۡنَ **నేను ఆరాధించేదాన్ని** అనడం జరిగింది. రెండు చోట్లా కేవలం పదాల సమత్వం మాత్రమే ఉంది కాని అర్థ సమత్వం లేదు. దీని ఉదాహరణలు దివ్యఖుర్‌ఆన్‌లో ఇతర చోట్ల కూడా కానవస్తాయి. ఉదాహరణకు బకర సూరా : 194లో

فَمَنِ اعۡتَدٰى عَلَيۡكُمۡ فَاعۡتَدُوۡا عَلَيۡهِ بِمِثۡلِ مَا اعۡتَدٰى عَلَيۡكُمۡ ۔

'మీపై దౌర్జన్యం జరిపిన వాడిపై, అతను మీపై చేసినంత దౌర్జన్యమే మీరుమ్నూ చెయ్యాలి.' ఒకరు చేసిన దౌర్జన్యానికి బదులుగా ఆ మాత్రమే 'దౌర్జన్యం' చెయ్యడం దౌర్జన్యమనబడదు. కాని మాట సమత్వానికి గాను బదులుగా కూడా దౌర్జన్యమనే పదమే ప్రయోగించబడింది. అలాగే తౌబా సూరా: 67లో نَسُوا اللّٰهَ فَنَسِيَهُمۡ **'వారు అల్లాహ్‌ను మరచిపోతే అల్లాహ్ కూడా వారిని మరచిపోయాడు.'** వాస్తవానికి అల్లాహ్ మరువడు, అల్లాహ్ వారిని ఉపేక్షించాడు అని భావం. వారి మరుపునకు బదులుగా అల్లాహ్ కూడా మరిచినట్లు, కేవలం మాటల సమత్వం కొరకు ప్రయోగించిన పదమే.

ఈ నాలుగు వాదనలూ ఒక విధంగా సరయినవే అయినా, అరబీ భాషలో ఈ అర్థాలన్నింటికీ తావున్నా, వీటిలో దేనివల్లనూ, مَنۡ اَعۡبُدُ **'నేను ఆరాధించిన వానిని'**కి బదులుగా مَآ اَعۡبُدُ **'నేను ఆరాధించే దానిని'** అనడంలోగల అసలు ఉద్దేశ్యం విశదమవదు. నిజానికి అరబీలో ఒక వ్యక్తికి సంబంధించిన ఏదయినా విషయం అడగదలచినప్పుడే **'మన్'** అనే పదం ప్రయోగిస్తారు. కాని **'మా'** అనే పదం ప్రయోగిస్తే అతని గుణగణాలకు సంబంధించిన ప్రశ్న లేదా అతని గుణగణాలను గురించిన అభిప్రాయ ప్రకటనే కాగలదు. మన భాషలో ఒక వ్యక్తిని గురించి 'ఈయనగారెవరు' అని అడిగితే ఆయన గురించి పరిచయాన్ని పొందడం ఉద్దేశ్యమయి ఉంటుంది. అలాకాక ఒక వ్యక్తిని గురించి 'ఈయనగారేమిటీ?' అని అడిగినప్పుడు ఆయన సేనకు చెందిన వ్యక్తి అయితే సేనలో ఆయన హోదా ఏమిటి, విద్యాలయంలో ఉన్నట్లయితే అక్కడ రీడరా, లెక్చరరా, ప్రొఫెసరా? ఏ విషయాన్ని బోధిస్తాడు, ఏ డిగ్రీలున్నాయి, ఇత్యాది వివరాలు ఉద్దేశ్యమయి ఉంటాయి. కనుక ఈ ఆయత్‌లో لَآ اَنۡتُمۡ عٰبِدُوۡنَ مَنۡ اَعۡبُدُ **'లా అన్‌తుమ్ ఆబిదూన మన్ ఆబుద్'** అని వలికి ఉంటే, 'నేను ఆరాధించే శక్తిని మీరు ఆరాధించేవారు కారు' అని దీని భావమవుతుంది. దానికి బదులు బహుదైవారాధకులు అల్లాహ్‌ని మేము కూడా నమ్ముతాము, ఆయన ఆరాధన కూడా చేస్తాము అనేవారు. అలాకాక لَآ اَنۡتُمۡ عٰبِدُوۡنَ مَآ اَعۡبُدُ **'లా అన్‌తుమ్ ఆబిదూన**

మాఆ'బుద్' అంటే దాని భావం, 'ఏ గుణగణాల ఆరాధ్యుణ్ణి నేను ఆరాధిస్తానో ఆ గుణగణాల ఆరాధ్యుని ఆరాధన మీరు చెయ్యరు' అని అవుతుంది. ఇదే అసలు విషయం. దాని కారణంగానే ప్రవక్త మహనీయుని ధర్మం, నాస్తికులు తప్ప అన్ని రకాల తిరస్కారుల ధర్మంతో పూర్తిగా వేరయిపోతుంది. ఎందుకంటే ఆయన (స) దైవం, వారందరి దైవం కన్నా భిన్నమయినవాడు. వారిలో కొందరి దైవానికి, ఆరు రోజులలో విశ్వాన్ని సృష్టించిన తరువాత, ఏడవ రోజున విశ్రాంతి తీసుకునే అవసరం కలిగింది. ఆయన విశ్వప్రభువు కాడు, ఇస్రాయీల్ ప్రభువు. ఆయనకు ఒక ప్రత్యేక వంశావళికి చెందిన ప్రజలతో విశేష బాంధవ్యం ఉంది. ఇతర మానవులతో ఆ సంబంధం లేదు. ఆయన హజ్రత్ యాకూబ్ (అ)తో కుస్తీ పడతాడు కాని ఆయన్ని చిత్తు చెయ్యలేకపోతాడు. ఆయనకు ఉజైర్ పేరుగల కొడుకు కూడా ఉన్నాడు. కొందరి దైవానికి ఏసుక్రీస్తు పేరుగల ఏకైక కుమారుడున్నాడు. ఆయన ఇతరుల పాప పరిహారానికి గాను తన ఆ ఏకైక కుమారుణ్ణి శిలువ పైకి ఎక్కిస్తాడు. కొందరి దైవానికి భార్యా పిల్లలున్నారు. కాని పాపం ఆయనకు అందరూ కూతుళ్ళు మాత్రమే కలుగుతారు. కొందరి దైవం మానవ రూపం ధరించి, భువిలో మానవాకారంలో ఉంటూ మానవుల్లా జీవిస్తూ ఉంటాడు. కొందరి దైవం కేవలం విధివశాత్తు ఉనికిలోకి వచ్చిన వాడు, లేదా కారణ హేతువు, లేదా ఆదిహేతువు (First Cause) మాత్రమే. విశ్వవ్యవస్థను ఒకసారి చలింపజేసి మూలన కూర్చుండిపోయాడు. ఆ తరువాత విశ్వవ్యవస్థ అంతా నిర్దిష్ట చట్టాలకనుగుణంగా స్వయంగానే నడుస్తోంది. మానవునికి ఆ దైవంతోగాని ఆ దైవానికి మానవునితోగాని ఇప్పుడు ఎలాంటి సంబంధమే లేదు. మొత్తానికి దైవాన్ని నమ్మే తిరస్కారులు కూడా వాస్తవంగా ఆ నిజదైవాన్ని నమ్మడంలేదు. సకలలోకాలకు ఒక్కడే సృష్టికర్త, స్వామి, నిర్వాహకుడు, సర్వాధికారి కాగల దైవం ఎవరి దృష్టిలోనూ లేదు. ఆయన విశ్వవ్యవస్థను నిర్మించడం ఒక్కటే కాదు, అనుక్షణం ఆయనే దాన్ని నడుపుతున్నాడు. ఆయన ఆజ్ఞ అనుక్షణం ఇక్కడ అమలవుతోంది. ఆయన ప్రతి లోపానికి, కొరతకు, బలహీనతకు, దోషానికి అతీతుడు, పరిశుద్ధుడు. సామ్యరహితుడు, రూపరహితుడు, అనన్యుడు, అనుపమానుడు, ఏ సహాయకుడు, భాగస్వామీ లేనివాడు, ఆయన అస్తిత్వంలో, లక్షణాలలో, ఆరాధ్య గుణాలలో, అధికారాలలో ఆయనకు మరెవరూ సహవర్తులు కారు. ఆయనకు సంతానమూ లేదు, లేదా ఎవరినీ ఆయన తన కుమారుడుగా చేసుకోనూ లేదు లేదా ఏ జాతితో, ఏ వంశావళితోనూ ఆయనకు ప్రత్యేక సంబంధమూ లేదు. వీటన్నింటికీ ఆయన అతీతుడు. ఆయనకు తన సృష్టిలోని ఒక్కొక్క ప్రాణితోనూ ఉపాధి ప్రదానం, పాలనా పోషణ, కారుణ్యానుగ్రహం, సంరక్షణల రీత్యా ప్రత్యక్ష సంబంధం ఉంది. మొరలాలకించేవాడు, వరాలనిచ్చేవాడు ఆయనే. జీవన్మరణాలు, లాభనష్టాలు, సౌభాగ్యదౌర్భాగ్యాలు – అన్నీ అందజేసే సకల అధికారాలకు ఆయన ఒక్కడే స్వామి. ఆయన తన సృష్టిని కేవలం పోషించడమే కాదు, ప్రతి ఒక్కదానికీ దాని స్థితిగతుల దృష్ట్యా దాని అవసరాలకనుగుణంగా మార్గదర్శకత్వమూ అందజేస్తాడు. ఆయనతో మన సంబంధం కేవలం, ఆయన ఆరాధ్యుడు, మనం ఆరాధకులం అన్నది మటుకే కాదు, ఆయన తన ప్రవక్తల ద్వారా, తన గ్రంథాల ద్వారా మనకు విధినిషేధాల ఆదేశాలను సయితం ఇస్తాడు. ఆయన ఆజ్ఞల్ని పాలించడం మన కర్తవ్యం. చేసిన దానికి ఆయన సమక్షంలో జవాబు చెప్పుకోవలసి ఉంటుంది. మరణించిన తరువాత మనల్ని తిరిగి బ్రతికించి లేపుతాడు, మన ఆచరణల లెక్కలు చూసి బహుమానమో శిక్షనో ప్రదానం చేస్తాడు. ఈ గుణగణాల ఆరాధ్యుని ఆరాధన, మహనీయ ముహమ్మద్ (స), ఆయన అనుయాయులు తప్ప ప్రపంచంలో మరెవ్వరూ చెయ్యడం లేదు. ఇతరులు దైవాన్ని ఆరాధిస్తున్నప్పటికీ నిజమయిన వాస్తవ దైవాన్ని కాదు, తాము కల్పించుకున్న ఓహో దైవాన్ని ఆరాధిస్తున్నారు.

4. వ్యాఖ్యాతల ఒక వర్గం ప్రకారం ఈ రెండు వాక్యాలూ మొదటి రెండు వాక్యాల విషయ పునరుక్తి. మొదటి రెండు వాక్యాల్లో చెప్పిన మాటకు మరింత బలం చేకూర్చడానికి ఈ పునరుక్తి జరిగిందని వారి వాదన. కాని అనేకమంది వ్యాఖ్యాతలు దీన్ని పునరుక్తిగా అంగీకరించరు. ఈ వాక్యాల్లో మొదటి వాక్యాల్లోని విషయానికి భిన్నమయిన విషయం ఉందని వారి వాదన. ఈ వాక్యాల్లో పునరుక్తి లేదన్నంతవరకు వారి మాట సరయినదే అని మా అభిప్రాయం. ఎందుకంటే వీటిలో 'నేను ఎవరిని ఆరాధిస్తున్నానో అయన్ని మీరూ ఆరాధించబోవటంలేదు' అన్న పదాల వరకే పునరుక్తం జరిగింది. అది కూడా మొదటి వాక్యంలోని భావంలో కాదు. అయితే అది పునరుక్తి కాదన్న తరువాత, ఈ వ్యాఖ్యాతలు తరువాతి ఈ రెండు వాక్యాలకు చెప్పిన అర్థాలు పరస్పరం ఎంతో భిన్నమయినవి. వీరిలో ప్రతి వ్యాఖ్యాత చెప్పిన అర్థాన్ని ఉటంకించి దాన్ని చర్చించడానికి

అవకాశం లేదు. అందువల్ల సుదీర్ఘ వాదనను ప్రక్కన పెట్టి మా దృష్టిలో సరయిన అర్థమేదో వివరిస్తాము. ప్రస్తావిత రెండు వాక్యాల్లోని మొదటి వాక్యంలో 'మీరు ఆరాధించిన వాటిని నేను ఆరాధించేవాడ్ణికాను' అని ఉంది. ఇది అయత్ నెం.2లోని విషయానికి పూర్తిగా భిన్నమయింది. అందులో 'మీరు పూజించే వాటిని నేను ఆరాధించను' అని ఉంది. ఈ రెండు మాటల్లోనూ రెండు విధాలుగా చాలా పెద్ద తేడా ఉంది. ఒకటి, నేను ఫలానా పని చెయ్యను లేదా చెయ్యబోవటంలేదు అనడంలో తిరస్కారం, తీవ్ర తిరస్కారం ఉన్నప్పటికీ, అంతకన్నా బలమయింది – నేను ఫలానా పని చేసేవాడ్ణికాను అని అనడం. దీని భావం ఆ పని ఎంతో చెడ్డది, దానికి పాల్పడటం అలా ఉంచి దాన్ని తలపోయడం, ఊహించడం కూడా నాకు సాధ్యం కాదు అన్నది. రెండవది, 'మీరు పూజించేవాటిని' అన్న మాట కేవలం, నేడు తిరస్కారులు ఆరాధిస్తున్న ఆరాధ్యుల పరకే పరిమితమవుతుంది. దీనికి భిన్నంగా 'మీరు పూజించిన వాటిని' అన్నది తిరస్కారులూ వారి పూర్వీకులూ గతంలో ఆరాధించిన ఆరాధ్యులన్నింటికీ వర్తిస్తుంది. ఇక ఇది అందరికీ తెలిసిన బహిరంగసత్యమే – బహుదైవారాధకులు, తిరస్కారుల ఆరాధ్యులలో సదా మార్పులూ చేర్పులూ జరుగుతూనే ఉంటాయి. విభిన్న కాలాల్లో తిరస్కారుల వివిధ వర్గాలు విభిన్న ఆరాధ్యుల్ని పూజిస్తూ వచ్చారు. పైగా తిరస్కారులందరి ఆరాధ్యులు ఎల్లప్పుడూ ఎల్లెడెలా సమంగానూ ఉండలేదు. కనుక ఆయత్ భావమేమిటంటే, నాకు నేటి మీ ఆరాధ్యులతోనే కాదు, మీ తాతముత్తాతల ఆరాధ్యులతో కూడా సంబంధం లేదు. ఇలాంటి ఆరాధ్యుల ఆరాధన ఊహా మాత్రంగానయినా నా మనసులోకి రావడం నాకు సరిపడదు.

పోతే రెండవ వాక్యం. ఆయత్ నెం.5 లోని పదాలు అయత్ నెం.3 లోనివే అయినప్పటికీ వాటి భావాలు వేరు. ఆయత్ నెం.3 లో, 'మీరు పూజించేవాటిని నేను ఆరాధించను' అనే వాక్యానికి తరువాత అవి వచ్చాయి. అందువల్ల భావం, 'నేను ఎవరిని ఆరాధిస్తానో ఆ గుణాలు గల ఏకైక ఆరాధ్యుని మీరున్నూ ఆరాధించబోరు' అన్నది – అయితే ఆయత్ నెం.5లో 'మీరు ఆరాధించిన వాటిని నేను ఆరాధించేవాడ్ణి కాను' అన్న వాక్యం తరువాత ఈ రెండవ వాక్యం వచ్చింది. అందువల్ల దీని భావం, 'నేను ఎవరిని ఆరాధిస్తున్నానో ఆ ఏకైక ఆరాధ్యుని మీరున్నూ ఆరాధించే వారయ్యే సూచనలు కానరావటంలేదు.' మరో విధంగా చెప్పాలంటే, 'మీరూ మీ పూర్వీకులూ పూజించిన వాటినన్నింటినీ పూజించడం నాకు సాధ్యమయ్యే పని కాదు; అలాగే, అనేక ఆరాధ్యుల సేవను వదలి ఒకే ఒక్క ఏకైక ఆరాధ్యుని ఆరాధన చెయ్యటం పట్ల మీకున్న విరక్తి కారణంగా మీరు ఈ తప్పుడు ఆరాధనను మానుకుని నేను ఆరాధన చేసే దైవాన్ని ఆరాధించ గలరనే ఆశ కూడా నాకు మీ పట్ల లేదు.'

5. అంటే నా ధర్మం వేరు, మీ ధర్మం వేరు. నేను మీ ఆరాధ్యుల్ని పూజించేవాడ్ణి కాను, మీరు నా ఆరాధ్యుని పూజించేవారు కారు. నేను మీ ఆరాధ్యుల దాస్యం చెయ్యలేను, మీరు నా ఆరాధ్యుని దాస్యానికి సిద్ధంగా లేరు. అందువల్ల మీరనుసరించే మార్గమూ నేననుసరించే మార్గమూ ఎన్నటికీ ఒకటి కాజాలవు. ఇది తిరస్కారులకు రాజీ సందేశం కాదు, వారు తిరస్కారులుగా ఉన్నంతకాలం వారి పట్ల చిరకాలం సాగే సంబంధరాహిత్యం, నిరసనల ప్రకటన. దీని ఉద్దేశ్యం, ధర్మం వ్యవహారంలో అల్లాహ్ సందేశహరుడు, ఆయన సహచరులు తిరస్కారులతో ఎప్పుడయినా ఎలాంటి సంధీ చేసుకుంటారన్న విషయంలో ఖచ్చితంగా, కడసారిగా వారికి ఆశాభంగం కలిగించడం. ఇటువంటి సంబంధరాహిత్య ప్రకటన, నిరసన వ్యక్తీకరణలు ఈ సూరా తరువాత అవతరించిన మక్కీ సూరాలలో వెంటవెంటనే చెయ్యడం జరిగింది. కాగా యూనుస్ సూరాలో 'ఒకవేళ వీరు నిన్ను తిరస్కరిస్తున్నట్లయితే వారికి, నా ఆచరణ నాకే, మీ ఆచరణ మీకే అని, నా చేతల బాధ్యత మీపైన లేదు, మీరు చేసే దాని బాధ్యత నుండి నేనూ విముక్తుడ్ణి అని చెప్పివెయ్యి' (ఆయత్ – 41) అని ప్రకటించడం జరిగింది. ఇంకా కాస్త ముమ్ముందు అదే సూరాలో ఇలా ఉంది: 'ప్రవక్తా చెప్పివెయ్యి, మీరు నా ధర్మం విషయంలో (ఇప్పటికీ) అనుమానాలకు గురయి ఉంటే (వినండి) అల్లాహ్‌ను కాదని మీరు దాస్యం చేసేవాటి దాస్యాన్ని నేను చెయ్యను, మీ మృత్యువు ఎవని అధీనంలో ఉందో కేవలం ఆ దైవానికే నేను దాస్యం చేస్తాను' (ఆయత్ – 104). షూరా సూరాలో 'ప్రవక్తా, నీ మాట వినకపోతే వారితోచెప్పివెయ్యి, మీరు చేసే దానికంతటికీ నా బాధ్యత ఏదీలేదు అని' (ఆయత్ – 216) అని చెప్పడం జరిగింది. సబా సూరాలో, 'వారితో చెప్పి వెయ్యి, మేము చేసిన తప్పిదాలకుగాను మిమ్మల్ని పట్టుకోవడం జరుగదు, మీరు చేసే దాన్ని విచారణలో మమ్మల్నీ అడగటం జరగదు. ఇంకా ఇలా చెప్పు, మన ప్రభువు (ఒకరోజున)మమ్మల్నీ మిమ్మల్నీ సమావేశపరుస్తాడు, మన మధ్య ఎంతో నవ్యంగా తీర్పు చేసివేస్తాడు అని' (ఆయత్‌లు – 25, 26) అని ఉంది. జుమర్ సూరాలో ఇలా తెలుపడం జరిగింది: 'వారికి చెప్పు,

నా జాతి జనులారా, మీరు మీ స్థానాన మీ పని చేసుకుంటూ ఉండండి, నేను నా పని చేసుకుంటూ ఉంటాను. అనతికాలం లోనే తెలిసిపోతుంది, ఎవరికి అవమానకరమయిన యాతన మూడుతుందో మరెవరికి తప్పించుకోలేని శిక్ష పడుతుందో అని' (ఆయత్‌లు - 39, 40). ఇదే బోధన మదీనా పవిత్ర నగరిలో ముస్లిములందరికీ ఉపదేశించడం జరిగింది: 'మీకు ఇబ్రాహీమ్ (అ), అతని సహచరుల్లో ఒక మంచి ఆదర్శం ఉంది. వారు తమ జాతి వారికి స్పష్టంగా చెప్పారు: మేము మీపట్లా, దైవాన్ని కాదని మీరు పూజించే ఆరాధ్యుల పట్లా పూర్తి నిరసన తెలుపుతున్నాము. మేము మిమ్మల్ని తిరస్కరిస్తున్నాము, మాకూ మీకూ మధ్య శాశ్వత వైషమ్యం ఏర్పడింది, వైరం చోటు చేసుకుంది - ఒక్కడే అయిన అల్లాహ్‌ను మీరు విశ్వసించనంత వరకు' (అల్ ముమ్‌తహినా : 4). దివ్యఖుర్‌ఆన్‌లోని ఈ నిరంతర విశదీకరణల వల్ల 'మీకు మీ ధర్మం, నాకు నా ధర్మం' అన్న పదాలకు 'మీరు మీ ధర్మంపైన స్థిరంగా ఉండండి, నన్ను నా ధర్మాన్ని అనుసరించనివ్వండి' అని భావమనే విషయంలో అనుమానం ఏ మాత్రం మిగలదు. పైగా ఇది జుమర్ సూరాలో చెప్పిన మాటలాంటిదే. 'ప్రవక్తా వారికి చెప్పివెయ్యి, నా పరకు నేను నా ధర్మాన్ని అల్లాహ్‌కే ప్రత్యేకించుకుని ఆయన్నే ఆరాధిస్తాను. మీరు ఆయన్ని కాదని ఎవరెవరి ఆరాధన చెయ్యదలిచారో అది చేస్తూ ఉండండి' (ఆయత్ - 14). ఇమామ్ అబూ హనీఫా, ఇమామ్ షాఫియీ ఈ ఆయత్ ఆధారంగా ఇలా వాదించారు: తిరస్కారుల మతాలు పరస్పరం ఎంతగా వేర్వేరయినప్పటికీ తిరస్కార సముదాయం, మొత్తానికి ఒకే సముదాయం. అందువల్ల యూదులు క్రైస్తవులకు, క్రైస్తవులు యూదులకు వారసులు కాగలరు. అలాగే ఒక మతానికి చెందిన తిరస్కారి మరో మతానికి చెందిన తిరస్కారికి వారసుడు కాగలడు. అయితే వారి మధ్య రక్తం, లేదా పెళ్ళి లేదా మరే విధమయిన బంధుత్వమయినా ఉండి దాని వల్ల వారసత్వపు హక్కు ప్రాప్తమయి ఉండాలి. దీనికి భిన్నంగా ఇమామ్ మాలిక్, ఇమామ్ ఔజాయి, ఇమామ్ అహ్మద్ ప్రకారం ఒక మతానికి చెందిన వారు మరో మతానికి చెందిన వారి వారసత్వానికి అర్హులు కారు. వారి వాదనకు హజ్రత్ అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ ఆస్ ఉల్లేఖించిన ఒక హదీసు ఆధారం. అందులో ప్రవక్త మహనీయులు (స) రెండు విభిన్న సముదాయాలవాళ్ళు పరస్పరం వారసులు కాజాలరు అని అన్నారు (ముస్నద్ అహ్మద్, అబూ దావూద్, ఇబ్ను మాజ, దార్‌కుత్నీ). దాదాపు ఈ భావమే గల మరో హదీసును తిర్మిజీ జాబిర్ ద్వారా, ఇబ్ను హిబ్బాన్ హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ ద్వారా, బజ్జార్ హజ్రత్ అబూ హురైరా ద్వారా ఉటంకించారు. ఈ సమస్యను సవివరంగా చర్చిస్తూ హనఫీ పంథాకు చెందిన ఇమామ్ షమ్సుల్ అయిమ్మ సరఖ్సీ ఇలా వ్రాశారు: "ముస్లిములు పరస్పరం వారసులయ్యే కారణాలన్నింటి ద్వారా తిరస్కారులూ పరస్పరం వారసులు కాగలరు. ముస్లిముల మధ్య వారసత్వం వీలుకాని విధానాల వల్ల కూడా వారి మధ్య వారసత్వం సంభవమే.... వాస్తవమేమిటంటే అల్లాహ్ కేవలం రెండు ధర్మాలనే ఖరారు చేశాడు, ఒకటి సత్యధర్మం రెండవది మిథ్యాధర్మం. కాగా ఆయన لَكُمْ دِيْنُكُمْ وَلِيَ دِيْنِ 'మీకు మీ ధర్మం, నాకు నా ధర్మం' అని సెలవిచ్చాడు. ఆయన జనుల్లో కేవలం రెండు వర్గాలనే ఆమోదించాడు. ఒకటి స్వర్గవాసులయిన విశ్వాసులది. రెండవది నరకవాసులయిన తిరస్కారులందరిది. ఆయన ఈ రెండు వర్గాలనే పరస్పరం విరోధులుగా నిర్ణయించాడు. కాగా ఆయన ఇలా సెలవిచ్చాడు, 'ఇవి రెండు ప్రత్యర్థుల వర్గాలు, వీరి మధ్య తమ ప్రభువు విషయంలో వివాదం ఏర్పడింది' (అల్‌హజ్జ్ : 19). అంటే ఒక వర్గం మొత్తం తిరస్కారులది. వారికున్న వివాదం విశ్వాసులతోనే.... వారు పరస్పరం వేర్వేరు సముదాయాలని మేము ఒప్పుకోము. ముస్లిములకు ప్రతిగా వారంతా ఒకే సముదాయం. ఎందుకంటే ముస్లిములు ముహమ్మద్ (స) దైవదౌత్యాన్నీ, ఖుర్‌ఆన్‌నీ అంగీకరిస్తారు. కాని తిరస్కారులంతా వీటిని తిరస్కరిస్తారు. అందువల్ల వారు తిరస్కారులయ్యారు, ముస్లిముల వ్యవహారంలో వారంతా ఒకే సముదాయం. ..... రెండు విభిన్న సముదాయాల వారు పరస్పరం వారసత్వం పొందలేరు అన్న హదీసు మేము ప్రస్తావించిన ఈ విషయాన్నే సూచిస్తోంది. ఎందువల్లనంటే సముదాయాల (రెండు సముదాయాల) వివరణ దైవ సందేశహరులు (స) తన ఈ సూక్తిలో ఇలా చేశారు: "ముస్లిమ్ తిరస్కారుని వారసుడు కాడు, తిరస్కారి ముస్లిమ్ వారసుడు కాడు" (అల్ మబ్సూత్, సం.3 పుటలు 30-32). ఇమామ్ సరఖ్సీ ఇక్కడ పేర్కొన్న హదీసును బుఖారి, ముస్లిమ్, నసాయి, అహ్మద్, తిర్మిజి, ఇబ్నుమాజ, అబూదావూద్ ప్రభృతులు హజ్రత్ ఉసామ బిన్ జైద్ ద్వారా ఉల్లేఖించారు.

ప్రవేశిక

110. అన్ నస్ర్

పేరు : తొలి ఆయత్ إِذَا جَاءَ نَصْرُ اللَّهِ 'ఇజాజాఅ నస్రు లాహి'లోని 'నస్ర్' అనే పదాన్ని ఈ సూరాకి పేరుగా నిర్ణయించారు.

అవతరణ కాలం: హజ్రత్ అబ్దుల్లా ఐన్ అబ్బాస్ (ర) ప్రకారం ఇది దివ్యఖుర్ఆన్‌లోని చివరి సూరా, అంటే దీని తరువాత పూర్తి సూరా ఏదీ ప్రవక్త మహనీయులకు అవతరించలేదు.★ (ముస్లిమ్, నసాయి, తబ్రాని, ఇబ్ను అబీ షైబా, ఇబ్ను మర్దూయ). హజ్రత్ అబ్దుల్లా ఐన్ ఉమర్ (ర) ఉల్లేఖనం ప్రకారం ఈ సూరా పీఠ్కలు హజ్జ్ (హజ్జతుల్ ఎదా) సమయాన తష్రీక్ రోజుల (జిల్‌హజ్జ్ 9-13) మధ్యన మినాలో అవతరించింది. ఈ సూరా అవతరించిన తరువాత దైవప్రవక్త (స) ఒంటెనెక్కి తన ప్రసిద్ధ ప్రసంగం చేశారు (తిర్మిజి, బజ్జార్, బైహకీ, ఇబ్ను అబీ షైబా, అబ్ద్ ఐన్ హుమైద్, అబూ యా'లా, ఇబ్ను మర్దూయ). బైహకీ - కితాబుల్ హజ్జ్‌లో హజ్రత్ సఅద్ ఐన్ నబీహాన్ ఉల్లేఖించిన దైవప్రవక్త ప్రసంగాన్ని ఉటంకించారు. ఆవిడ (సఅద్) ఇలా అన్నారు:

"నేను హజ్జతుల్ ఎదా (పీఠ్కలు హజ్జ్) సందర్భంలో, దైవ సందేశహరులు ప్రసంగించగా ఎన్నాను : జనులారా ఈ రోజు ఏ దినమో మీకు తెలుసా? అని ఆయన అడగగా, జనులు, అల్లాహ్‌కు, అల్లాహ్ సందేశహరునికే బాగా తెలుసు అని పలికారు. ఆయన, ఇది తష్రీక్ రోజుల్లోని ఒక దినం అని చెప్పారు. తిరిగి ఆయన(స), ఇది ఏ స్థలమో మీకు తెలుసా? అని అడగ్గా జనులు, అల్లాహ్‌కు, అల్లాహ్ సందేశహరునికే బాగా తెలుసు అని సమాధానం పలికారు. అప్పుడాయన, ఇది 'మష్అరె హరామ్' అని చెప్పారు. తిరిగి ఆయన ఇలా సెలవీయనారంభించారు, 'నాకు తెలియదు, దీని తరువాత నేను మిమ్మల్ని మళ్ళీ కలుసుకుంటానో లేదో. జాగ్రత్త,

★ కొన్ని ఉల్లేఖనాల ద్వారా ఈ సూరా తరువాత కొన్ని ఆయత్‌లు అవతరించినట్లు తెలుస్తోంది. కాని ప్రవక్త మహనీయునికి కట్టకడపటి సారిగా అవతరించిన ఖుర్ఆన్ ఆయత్ ఏదీ అన్న విషయంలో భేదాభిప్రాయం ఉంది. బుఖారి, ముస్లిమ్‌లలో హజ్రత్ బరా ఐన్ ఆజిబ్ (ర) ఉల్లేఖనం ప్రకారం, నిసా సూరాలోని చివరి ఆయత్ يَسْتَفْتُونَكَ قُلِ اللَّهُ يُفْتِيكُمْ فِي الْكَلَالَةِ చిట్ట చివరగా అవతరించింది. ఇమామ్ బుఖారి, రిబా (వడ్డీ)ని నిషేధిస్తూ వచ్చిన ఆయత్ చివరి సారిగా అవతరించిన ఆయత్ అని ఇబ్ను అబ్బాస్ చెప్పినట్లు ఉల్లేఖించారు. ఇమామ్ అహ్మద్, ఇబ్ను మాజ, ఇబ్ను మర్దూయ, హజ్రత్ ఉమర్ ద్వారా ఉటంకించిన ఉల్లేఖనాలు దీన్ని సమర్థిస్తున్నాయి. అయితే వాటిలో, ఇది 'చివరి ఆయత్' అని అనలేదు. ఇది అన్నింటికీ చివరన అవతరించిన ఆయతుల్లో ఒకటి అని మాత్రమే హజ్రత్ ఉమర్ చెప్పారు. ఇమామ్ జుహ్రీ చెప్పినది, అబూ ఉబైద్ తన కృతి ఫజాయిలుల్ ఖుర్ఆన్‌లోనూ, హజ్రత్ సయీద్ ఐన్ ముసయ్యబ్ చెప్పినది ఇబ్ను జరీర్ తన వ్యాఖ్యానంలోనూ ఉటంకించిన దాని ప్రకారం, వడ్డీకి, అప్పుకు సంబంధించిన ఆయత్‌లు (బకర: 275-283) దివ్యఖుర్ఆన్‌లోని చివరగా అవతరించిన ఆయత్‌లు. హజ్రత్ అబ్బాస్ చెప్పినట్లు నసాయి, ఇబ్ను మర్దూయ, ఇబ్ను జరీర్ మరో మాట ఉటంకించారు. దాని ప్రకారం (బకర :281) ఖుర్ఆన్‌లో చివరి ఆయత్. అల్ గిర్యాబి తన వ్యాఖ్యానంలో ఇబ్ను అబ్బాస్ చెప్పగా ఉటంకించిన దానిలో ఈ ఆయత్ ప్రవక్త మహనీయులు (స) పరమపదించడానికి 81 రోజుల ముందు అవతరించింది. సయీద్ ఐన్ జుబైర్ చెప్పినట్లు ఇబ్ను అబీ హాతిమ్ ఉటంకించిన ఉల్లేఖనంలో ఈ ఆయత్ అవతరణకు ప్రవక్త మహనీయుల అంతిమ శ్వాసకు మధ్య కేవలం 9 రోజుల అంతరమే ఉందని చెప్పడం జరిగింది. ఇమామ్ అహ్మద్ సంకలనం చేసిన ముస్నద్‌లోను, ఇమామ్ హాకిమ్‌చే సంకలితమయిన 'అల్ ముస్తద్‌రక్'లోనూ హజ్రత్ ఉబై ఐన్ కఅబ్ ఉల్లేఖించిన దాని ప్రకారం తౌబా సూరాలోని 128, 129వ ఆయత్‌లు అన్నింటికన్నా చివరగా అవతరించాయి.

ఈ దినం, ఈ స్థలం ఎలా పవిత్రమయినవో (చెడు పనులకు నిషిద్ధమయినవో) అలాగే మీ రక్తం, మీ మాన మర్యాదలు మీకు పరస్పరం పునీతమయినవి (నిషిద్ధమయినవి) - మీరు మీ ప్రభువు సమక్షంలో హాజరయినప్పుడు ఆయన మీ ఆచరణలను గురించి విచారణ జరిపే వరకు (ప్రళయం వరకు); బాగా వినండి, నా ఈ మాటను మీలో దగ్గర ఉన్నవాడు దూరంగా ఉన్నవాడి వరకు చేరవెయ్యాలి. వినండి, నేను మీకు అందజేశానా?' ఆ తరువాత మేము మదీనా తిరిగి వెళ్ళిన కొన్ని రోజులకే ప్రవక్త మహనీయులు (స) పరమ పదించారు."

ఈ రెండు ఉల్లేఖనాలను కలిపి చదివినట్లయితే నస్ర్ సూరా అవతరణకు ప్రవక్త మహనీయుల మరణానికీ మధ్య మూడు వెలల పైన కొన్ని దినాల అంతరం ఉండి ఉంటుంది. ఎందుకంటే హజ్జతుల్ విదాకూ, ప్రవక్త దివంగతికీ మధ్య గడిచిన కాలం అంతే.

ఇబ్ను అబ్బాస్ చెప్పిన దాని ప్రకారం, ఈ సూరా అవతరించినప్పుడు ప్రవక్త మహనీయులు (స), 'నాకు నా మరణ వార్త వినిపించడం జరిగింది. నా సమయం పూర్తి కావచ్చింది' అని అన్నారు (ముస్నద్ అహ్మద్, ఇబ్ను జరీర్, ఇబ్నుల్ మున్ధిర్, ఇబ్ను మర్దూయ). హజ్రత్ అబ్బాస్ చెప్పినట్లు ఉటంకించబడిన ఇతర ఉల్లేఖనాలలో, ఈ సూరా అవతరణలో, తాను ప్రపంచం నుంచి నిష్క్రమించే వార్త ఇమిడి ఉందని దైవప్రవక్త భావించారని ఉంది (ముస్నద్ అహ్మద్, ఇబ్ను జరీర్, తబ్రాని, నసాయి, ఇబ్ను అబీ హాతిమ్, ఇబ్ను మర్దూయ).

ఉమ్ముల్ మూ'మినీన్ (విశ్వాసుల మాతృమూర్తి) హజ్రత్ ఉమ్మె హబీబా (ర) ఇలా తెలుపుతున్నారు : 'ఈ సూరా అవతరించినప్పుడు దైవప్రవక్త, ఈ సంవత్సరం నేను మరణించబోతున్నాను' అని అన్నారు. ఇది విని హజ్రత్ ఫాతిమా ఏడ్వసాగారు. దాని మీద ఆయన(స), నా కుటుంబంలో అందరికంటే ముందు నీవే నన్ను కలుసుకుంటావు అని చెప్పారు. ఇది విని ఆమె నవ్వారు' (ఇబ్ను అబీ హాతిమ్, ఇబ్ను మర్దూయ). దాదాపు ఇలాంటి విషయాన్ని తెలిపే ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనమే బైహకీలో ఉంది.

ఇబ్ను అబ్బాస్ ఇలా తెలుపుతున్నారు: హజ్రత్ ఉమర్ (ర) బద్ర్ పోరాటంలో పాల్గొన్న గొప్ప గొప్ప మహనీయులు ఉన్న తన సమావేశంలో నన్ను కూర్చుండబెట్టేవారు. ఇది కొందరు మహనీయులకు నచ్చలేదు. వారు, 'మా కుర్రవాళ్లు కూడా ఈ అబ్బాయిలాంటి వారే కదా, ఇతన్ని ప్రత్యేకంగా సమావేశాల్లో మాతోపాటు పాల్గొనిస్తారెందుకు?' అని అడిగారు (ఇమామ్ బుఖారి, ఇబ్ను జరీర్‌ల ఎశదీకరణలో ఇలా అడిగిన వారు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ అని ఉంది). హజ్రత్ ఉమర్ (ర) దానికి సమాధానంగా, ధర్మజ్ఞానం విషయంలో ఇతని స్థానమెలాంటిదో మీకు తెలుసు అని చెప్పారు. ఆ తరువాత ఒక రోజున బద్ర్ మహనీయుల్ని పిలిపించి వారితోపాటు నన్నూ పిలువనంపారు. వారి సమావేశాల్లో నన్ను ఎందుకు కూర్చోబెడుతున్నారో చూపెట్టడానికే నేడు నన్ను పిలువనంపారని నేను అర్థం చేసుకున్నాను. మాటల సందర్భంలో హజ్రత్ ఉమర్ (ర) ఆ పెద్దల్ని, **ఇజాజా నస్రుల్లాహి** సూరాను గురించి మీకు తెలిసిందేమిటో చెప్పండని అడిగారు. కొందరేమో, అల్లాహ్ సహాయం లభించి, విజయం ప్రాప్తమయినప్పుడు మనం అల్లాహ్ స్తోత్రం చెయ్యాలి, ఆయన సన్నిధిలో క్షమాపణను వేడుకోవాలి అని ఆదేశించడం జరిగిందని చెప్పారు. మరి కొందరేమో మహానగరాలు, కోటలు స్వాధీనమవుతాయన్న సూచన ఇందులో ఉంది అని అన్నారు. కొందరు మౌనం వహించారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ నన్ను సంబోధించి 'ఇబ్ను అబ్బాస్, నీవు దీనితో ఏకీభవిస్తావా?' అని అడిగారు. దానికి నేను లేదని చెప్పాను. అయితే నీవేమంటావు? అని అడిగారు. నేనిలా చెప్పాను: "దైవ సందేశహరుని వ్యవధి ముగిసిన సూచన ఇందులో ఉంది. ఇందులో దైవప్రవక్తకు ఈ సమాచారం అందజేయబడింది: దైవ సహాయం వచ్చి, విజయం ప్రాప్తించిన తరువాత మీ కాలం పూర్తయినట్లు ఇది సంకేతం, దీని తరువాత మీరు అల్లాహ్ స్తోత్రం చేస్తూ ఆయన క్షమాభిక్షకై వేడుకోవాలి." ఇది విని హజ్రత్ ఉమర్ "నీవు చెప్పిన దానికి మించి వీళ్ళకు మరో విషయం తెలియదు" అని అన్నారు. మరో ఉల్లేఖనంలో, ఇంకా ఇలా కూడా ఉంది. హజ్రత్ ఉమర్ ఆపైన బద్ర్ పెద్దల్ని ఉద్దేశించి, ఈ అబ్బాయికి సమావేశంలో ప్రవేశం కల్పించడానికి కారణం మీరే చూశారు. నన్ను ఎలా అధిక్షేపిస్తారు? అని అడిగారు (బుఖారి, ముస్నద్ అహ్మద్, తిర్మిజి, ఇబ్ను జరీర్, ఇబ్ను మర్దూయ, బగవీ, బైహకీ, ఇబ్నుల్ మున్ధిర్).

ప్రధాన విషయం, చర్చనీయాంశం: పైన పేర్కొన్న ఉల్లేఖనాల ద్వారా దోయ్యకమయినట్లు, అల్లాహ్ ఈ సూరాలో దైవ సందేశహరులకు ఇలా తెలిపాడు, 'అరేబియాలో ఇస్లామ్ విజయం సంపూర్ణమయి, జనులు దైవ ధర్మంలో తండోపతండాలుగా చేరడం మొదలయితే ఇక మిమ్మల్ని ప్రపంచంలోకి పంపిన కార్యం

పూర్తయిందని అర్థం. దైవానుగ్రహం వల్ల ఈ మహత్కార్యసిద్ధిలో కృతకృత్యులయినందుకు మీరు అల్లాహ్ స్తోత్రంలో, ఆయన పరిశుద్ధ సంకీర్తనంలో ఎమగ్నులవ్వండి. ఈ సేవలు చెయ్యడంలో ఏవయినా పొరపాట్లు, లోటుపాట్లు మీ వల్ల జరిగి ఉంటే వాటి క్షమాపణకై ఆయన్ని వేడుకోండి.' ఈ సందర్భంలో మనిషి గమనించినట్లయితే, ఒక ప్రవక్తకూ మరో సాధారణ నేతకూ మధ్యగల మహత్తర వ్యత్యాసమేమిటో తెలుసుకోగలుగుతాడు. ఒక ప్రపంచిక నేత జీవిత కాలంలోనే అతను చేపట్టిన మహా ఎప్లవం సిద్ధించి విజయం ప్రాప్తమయి నట్లయితే ఆ సందర్భం, మహోత్సవాలు జరిపి అతని నేతృత్వ పతాక ఎగురవేసే అవకాశంగా పరిణమిస్తుంది. కాని ఇక్కడ అల్లాహ్ సందేశహరుని స్థితి మనం చూస్తున్నాము. ఆయన 23 ఏళ్ళ స్వల్ప వ్యవధిలో ఒక జాతి మొత్తం రూపాంతరం చెందేలా చేశారు. దాని విశ్వాసాలు, ఆలోచనలు, అలవాట్లు, నైతిక ప్రమాణాలు, సంస్కృతి, నాగరికతలు, సామాజిక వ్యవస్థ, ఆర్థిక, రాజకీయ విధానాలు, యుద్ధ ప్రాతిపదికలు - అన్నింటినీ పూర్తిగా మార్చివేశారు. అజ్ఞానం, మూఢత్వాల ఊబిలో కూరుకుపోయిన జాతిని వెలికితీసి, ప్రపంచాన్ని జయించగల స్థాయికి, ప్రపంచ జాతుల నాయకత్వం వహించగల స్థాయికి సముద్ధరించారు. కాని ఇంతటి మహత్తర కార్యాన్ని సాధించిన తరువాత కూడా ఆయనకు ఉత్సవాలు జరుపుకునే అనుమతిలేదు. అల్లాహ్ స్తోత్రగానం చేయాలని, పరిశుద్ధతను కీర్తించాలని, ఆయన్ని క్షమాపణ వేడుకో వాలని ఆదేశం ఇవ్వడం జరిగింది. ఆయన పూర్తిగా ఎనముడయి ఆ ఆదేశ పాలనలో లీనమయిపోయారు.

హజ్రత్ ఆయిషా (ర) ఇలా తెలిపారు: దైవ సందేశహరులు (స) తన మరణానికి పూర్వం,

سُبْحٰنَكَ اللّٰهُمَّ وَبِحَمْدِكَ اَسْتَغْفِرُكَ وَاَتُوْبُ اِلَيْكَ

సుబ్‌హానకల్లాహుమ్మ వ బిహమ్దిక అస్తగ్ఫిరుక వ అతూబు ఇలైక్ (కొన్ని ఉల్లేఖనాలలో **సుబ్‌హానల్లాహి వ బిహమ్దిహీ అస్తగ్ఫిరుల్లాహ వ అతూబు ఇలైహి**) అనే దుఆ తరచుగా పఠించేవారు. నేను, 'దైవప్రవక్తా, ఇప్పుడు మీరు చదవడం మొదలెట్టిన ఈ వచనా లేమిటి?' అని అడగ్గా ఆయన ఇలా చెప్పారు, నా కోసం ఒక సంకేతం ఉంది. దాన్ని చూసిన తరువాత ఈ వచనాలు పలుకుతూ ఉండాలని ఆదేశం, ఆ సంకేతం ఈ సూరా **(ఇజాజాఅ నస్రుల్లాహి.....)** (ముస్నద్ అహ్మద్, ముస్లిమ్, ఇబ్ను జరీర్, ఇబ్నుల్ మున్ధిర్, ఇబ్ను మర్దూయ). దాదాపు ఇలాంటి ఇతర ఉల్లేఖనాల్లో హజ్రత్ ఆయిషా ఇలా చెప్పినట్లు కూడా ఉంది: ఆయన రుకూ సజ్దాలలో **సుబ్‌హానకల్లాహుమ్మ వ బిహమ్దిక, అల్లాహుమ్మగ్ఫిర్ లీ** అనే వచనాలు పలికేవారు. ఇది నస్ర్ సూరాకు ఆయన (స) చేసిన ఆచరణాత్మక వ్యాఖ్యానం (బుఖారి, ముస్లిమ్, అబూ దావూద్, నసాయి, ఇబ్నుమాజ, ఇబ్ను జరీర్).

హజ్రత్ ఉమ్మ్ సలమా ప్రకారం, దైవ సందేశహరులు తన చివరి రోజుల్లో కూర్చుంటూ, లేస్తూ, వస్తూ పోతూ, తరచూ ఈ పదాలు పలుకుతూ ఉండేవారు. **సుబ్‌హానల్లాహి వ బిహమ్దిహీ.** నేను ఒక రోజు ఆయన్ని అడిగాను, 'దైవప్రవక్తా మీరు నిత్యం ఇదే స్మరణ చేస్తున్నారెందుకు?' అని. ఆయన సమాధానంగా, 'నాకు అలా చెయ్యాలని ఆదేశించడం జరిగింది' అని చెప్పి ఈ సూరా పఠించారు (ఇబ్ను జరీర్).

హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్ఊద్ (ర) ఉల్లేఖనం ప్రకారం, ఈ సూరా అవతరించిన తరువాత దైవ సందేశహరులు అత్యధికంగా ఈ సంస్మరణ చేసేవారు. **సుబ్‌హానకల్లాహుమ్మ వ బిహమ్దిక. అల్లాహుమ్మగ్ఫిర్ లీ, సుబ్‌హానక రబ్బనా వ బిహమ్దిక, అల్లాహుమ్మగ్ఫిర్ లీ ఇన్నక అన్త త్తవ్వాబుల్ గఫూర్** (ఇబ్ను జరీర్, ముస్నద్ అహ్మద్, ఇబ్ను అబీ హాతిమ్).

ఇబ్ను అబ్బాస్ ప్రకారం, ఈ సూరా అవతరించిన తరువాత దైవ సందేశహరులు (స) పరలోక సాఫల్యం కొరకు సాధనలో ఎంతో కఠినంగా ఎమగ్నులయ్యారు. ఆయన అంతకు పూర్వం ఎన్నడూ అలా శ్రమపడలేదు (నసాయి, తబ్రాని, ఇబ్ను అబీ హాతిమ్, ఇబ్ను మర్దూయ).

اٰيَاتُهَا ٣ (١١٠) سُوْرَةُ النَّصْرِ مَدَنِيَّةٌ (١١٤) رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِذَا جَآءَ نَصْرُ اللّٰهِ وَالْفَتْحُ ۝١ وَرَاَيْتَ النَّاسَ يَدْخُلُوْنَ فِيْ دِيْنِ اللّٰهِ اَفْوَاجًا ۝٢

فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَاسْتَغْفِرْهُ ۭ اِنَّهٗ كَانَ تَوَّابًا ۝٣

3 ఆయత్‌లు | 110. అన్ నస్ర్ | మదీనా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 3 అల్లాహ్ సహాయం అందినప్పుడు విజయం ప్రాప్తమవగా,[1] (ప్రవక్తా) జనులు మహా సమూహాల రూపంలో దైవ ధర్మంలోకి ప్రవేశిస్తూ ఉండటం[2] నీవు చూస్తావు. అప్పుడు నీవు నీ ప్రభు స్తోత్రంతోపాటు ఆయన పరిశుద్ధతను కొనియాడు.[3] ఆయన్ని క్షమాభిక్ష అర్థించు;[4] నిస్సందేహంగా ఆయన పశ్చాత్తాపంతో మరలడాన్ని ఎంతో ఇష్టంగా స్వీకరించేవాడు. (ع١)

1. విజయం అంటే ఏదో ఒక కార్యంలో విజయం అని అర్థం కాదు. అది నిర్ణయాత్మకమయిన విజయం అని ఇక్కడ అర్థం చేసుకోవాలి. ఆ తరువాత, దేశంలో ఇస్లామ్‌ను నిరోధించగల ఏ శక్తీ మిగులరాదు, ఇక అరేబియాలో ఈ ధర్మం మటుకే అధికృత పొంది ఉండాలన్న విషయం విశదమయి పోవాలి. కొందరు వ్యాఖ్యాతలు దీని ఉద్దేశ్యం మక్కా విజయం అని భావించారు. కాని మక్కాపైన విజయం ప్రాప్తించింది హి.శ.8వ సంవత్సరంలో. ఈ సూరా హి.శ.10వ సంవత్సరం అవతరించింది. మేము ప్రవేశికలో పేర్కొన్న హాఫిజ్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర), హాఫిజ్ సఖ్రా బిన్తు నబ్‌హాన్‌ల ఉల్లేఖనాల ద్వారా ఈ విషయం విశదమయింది. అంతేకాక హాఫిజ్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర) చెప్పిన మాట కూడా ఈ వ్యాఖ్యానానికి విరుద్ధంగా ఉంది. అయన దీన్ని ఖుర్‌ఆన్ సూరాలలో చివరిదిగా అభివర్ణించారు. విజయం అంటే మక్కా విజయం అన్న భావమే నిజమయితే (నస్ర్ సూరా మక్కా విజయానికి పూర్వమే అవతరించి ఉండాలి కాని) తౌబా సూరా పూర్తిగా మక్కా విజయం తరువాతనే అవతరించింది. అలాంటప్పుడు ఇది చివరి సూరా ఎలా కాగలదు? నిస్సందేహంగా మక్కా విజయం ఒక విధంగా నిర్ణయాత్మకమయిందే. దాని వల్ల అరేబియా మొత్తాన బహుదైవారాధకుల ధైర్యం సన్నగిల్లింది. కాని ఆ తరువాత వారిలో పూర్తిగా శక్తి నశించింది అని చెప్పలేము. తాయిఫ్, హునైన్ యుద్ధాలు ఆ తరువాతనే జరిగాయి. అరేబియా మీద ఇస్లామ్ అధికృత నెలకొనడానికి ఆ తరువాత దాదాపు రెండేళ్ల కాలం పట్టింది.

2. అంటే ఒక్కరొక్కరుగా, ఇద్దరిద్దరుగా, జనం ఇస్లామ్‌లో ప్రవేశించే రోజులు గతించాయి. తెగలకు తెగలుగా, పెద్ద పెద్ద ప్రాంతాల వారీగా ప్రజలు ఎలాంటి యుద్ధమూ, ప్రతిఘటనా లేకుండా తమంతట తాము ముస్లిములయ్యే రోజులు వచ్చినప్పుడు అన్నమాట. ఈ స్థితి హి.శ.9వ సంవత్సరం ప్రారంభంలో మొదలయింది. ఈ కారణంగానే ఆ సంవత్సరాన్ని బృందాల సంవత్సరంగా పేర్కొనడం జరిగింది. అరేబియా నలుమూలల నుండి బృందాలు బృందాలుగా జనం ప్రవక్త మహనీయుని సన్నిధిలో హాజరయ్యేవారు, ఇస్లామ్ స్వీకరించి ఆయన చేతి మీదుగా (ఇస్లామ్ అనుసరణ గురించి) ప్రతినబూనేవారు. కడకు హి.శ. 10వ సంవత్సరం ప్రవక్త మహనీయులు (స) హజ్జతుల్

విదాకు వెళ్ళినప్పుడు అరేబియా మొత్తం ఇస్లాం అధీనమయి పోయింది. దేశంలో ఒక్క బహుదైవారాధకుడు కూడా మిగుల లేదు.

3. మూలంలోని పదం **'హమ్ద్'** అంటే అల్లాహ్‌ని స్తుతించడం, కీర్తించడం అనీ, ఆయన పట్ల కృతజ్ఞత చెల్లించడం అని కూడా భావం. **తస్‌బీహ్** అంటే అల్లాహ్ సకల విధాలా పరిశుద్ధుడు, పవిత్రుడని కొనియాడటం అని భావం. ఈ సందర్భంలో నీ ప్రభుశక్తి వల్ల జరిగిన ఈ మహిమోపేత కార్యాన్ని నీవు చూసినప్పుడు ఆయన స్తోత్రంతోపాటు ఆయన పరిశుద్ధతను కొనియాడు అన్న ఆదేశం ఉంది. అందులో స్తోత్రానికి భావం, ఈ మహత్తర విజయాన్ని గురించి ఇదంతా నీవు నీ నైపుణ్యంతో సాధించిందే అన్న అభిప్రాయం ఊహామాత్రంగానయినా ఎప్పుడూ నీ హృదయంలో చోటు చేసుకోరాదు; దానికి భిన్నంగా, ఇది ఆసాంతం అల్లాహ్ అనుగ్రహం, ఆయన కనికరం అని భావించు; దీనిగ్గాను ఆయనకు కృతజ్ఞతలు అర్పించుకో; ఈ విజయానికి లభించే ప్రశంస అంతా అల్లాహ్‌కు చెందినదే అని మనసా వాచా అంగీకరించు అని. పరిశుద్ధతను కొనియాడటం అంటే భావం, అల్లాహ్ కలిమా (సద్వచనం) సర్వోన్నతం కావడానికి నీ శ్రమ, కృషి తప్పనిసరి కాదు; దైవ వచన మహోన్నత స్థితి నీ మీదనే ఆధారపడి ఉందని భావించకు; అల్లాహ్ ఇలాంటి వాటికి అతీతుడు, పరిశుద్ధుడు అని ఎంచాలి; పైగా నీ కృషి, యత్నాలు అన్నీ అల్లాహ్ సహాయం సమర్థనలైన ఆధారపడి ఉన్నాయన్న గట్టి నమ్మకం నీ హృదయంలో నిండి ఉండాలి; ఆయన తన దాసుల్లో ఎవరి చేత పని చేయించుకోదలిస్తే వారి చేత చేయించుకుంటాడు; ఆయన ఈ సేవ నీ చేత జరిపించడం, నీ చేతుల మీదుగా తన ధర్మోన్నతి చేయించడం, ఆయన నీపై చేసిన మహోపకారం అని నమ్మాలి. పరిశుద్ధతను కొనియాడటాన్ని (**సుబ్‌హానల్లాహ్** అని పలకడం) ఒక కోణంలో గమనిస్తే అందులో ఆశ్చర్యం కూడా మిళితమయి ఉంది. మనిషికి ఏదయినా వింత విషయం గోచరిస్తే **సుబ్‌హానల్లాహ్** అంటాడు. అంటే భావం, అల్లాహ్ మహిమవల్లనే ఈ వింత సంభవమయింది, లేకపోతే ప్రపంచంలోని ఏ శక్తివల్లనూ ఇలాంటి అద్భుతం సాధ్యమయ్యేది కాదు.

4. అంటే నీ ప్రభువును అర్థించు, ఆయన నీకు అప్పగించిన సేవను నిర్వహించడంలో నీవల్ల ఏదయినా పొరపాటు జరిగి ఉంటే, ఏదయినా కొరత ఏర్పడి ఉంటే దాని పట్ల చూపోపు వహించి మన్నించమని వేడుకో. ఇదీ ఇస్లామ్ మనిషికి నేర్పిన మర్యాద. ఒక వ్యక్తి దైవ ధర్మానికి ఎంత పెద్ద సేవ చేసినా, ఆ మార్గంలో ఎన్నెన్ని త్యాగాలు చేసినా, దేవుని దాస్యం, ఆరాధనల్లో ఎన్ని కష్టాలు అనుభవించినా 'నా మీద నా ప్రభువు పట్ల ఉన్న బాధ్యతల్ని నేను పూర్తిగా నెరవేర్చాను' అనే ధీమా కూడా అతనిలో జనించరాదు. పైగా అతనిలో అనునిత్యం, నేను చెయ్యవలసింది ఎంతో ఉంది, అదంతా చెయ్యలేకపోయ్యాను అనే భావన తారాడుతూ ఉండాలి. దానితోపాటు, దేవుని ఆ హక్కు నిర్వర్తనలో నా వల్ల జరిగిన లోటుపాట్లను మన్నించి, ఈ అల్పమయిన సేవను స్వీకరించాలని దైవాన్ని వేడుకుంటూ ఉండాలి. దైవ మార్గాన కృషి జరవడంలో దైవసందేశహరునికి మించిన వ్యక్తిని ఊహించడం కూడా సాధ్యం కాదు. అయినా, ఈ మర్యాద మన్ననలు ఆయనకే నేర్పినపుడు మరే వ్యక్తి అయినా తాను చేసింది కూడా గొప్ప కార్యమే అని తలపోసి, తన మీద ఉన్న అల్లాహ్ హక్కును తాను నిర్వర్తించానని భావించే అవకాశమేది? సృష్టితాలలో ఏదయినాసరే అల్లాహ్ పట్ల గల హక్కును నిర్వర్తించజాలదు. ఆ హక్కు అన్నింటికీ అతీతమయినది.

అల్లాహ్ ఇచ్చిన ఈ ఆదేశంలో ముస్లిములకు ఒక పాఠం ఉంది. వారు తాము చేసే ఆరాధనను, సాధనను, ధర్మ సేవను – దేన్నీ గొప్పదని భావించరాదు. పైగా తమ ధన ప్రాణాలను దైవ మార్గంలో అర్పించినప్పటికీ, బాధ్యత పూర్తిగా నిర్వర్తించలేక పోయిన బాధే వారి మనస్సుల్లో తొణికిసలాడాలి. వారికేదయినా విజయం ప్రాప్తమయినప్పుడు అది తమ శక్తి సామర్థ్యాల వల్ల కాదు, దైవానుగ్రహఫలం అని భావించాలి. ఆ విజయానికి గర్వంతో విర్రవీగకుండా తమ ప్రభువు సమక్షంలో వినమ్రులయి, తలవంచి ఆయన్ని స్తుతించాలి, ఆయన పరిశుద్ధతను కీర్తించి, ఆయన సమక్షంలో మన్నింపును, క్షమాభిక్షను అర్థించాలి.

ప్రవేశిక

111. అల్ లహబ్

పేరు : తొలి ఆయత్‌లోని పదం لَهَبٍ 'లహబ్'ని ఈ సూరా పేరుగా నిర్ణయించడం జరిగింది.

అవతరణ కాలం : ఇది మక్కీ సూరా అన్న విషయంలో వ్యాఖ్యాతల మధ్య ఎలాంటి భేదాభిప్రాయం లేదు. కాని మక్కాలో ఇది ఖచ్చితంగా ఎప్పుడు అవతరించిందో నిర్దిష్టపరచడం కష్టం. అయితే అబూ లహబ్ దైవ సందేశహరుల పట్ల, ఆయన సందేశం పట్ల వహిస్తున్న వైఖరిని బట్టి, నిర్వహిస్తున్న భూమికను బట్టి ఈ సూరా కాలాన్ని ఊహించవచ్చు. దీని అవతరణ బహుశా అబూ లహబ్ ప్రవక్త మహనీయుని పట్ల హద్దులు మీరి ప్రవర్తించినపుడు, అతని వైఖరి ఇస్లామ్ మార్గంలో ఒక మహా అవరోధంగా రూపొందుతున్నప్పుడు జరిగి ఉంటుంది.

ప్రవక్త మహనీయుల (స)నూ, ఆయన వంశంలోని వారినీ కురైష్ ప్రజలు సంఘబహిష్కరణకు గురిచేసి, **షిఅబె అబీ తాలిబ్**లో బందీలుగా చేసినప్పుడు, తన వంశం వారిని వదిలేసి శత్రువులకు తోడయినవాడు కేవలం అబూ లహబ్ ఒక్కడే. ఆ కాలంలోనే ఈ సూరా అవతరించి ఉండటం కూడా ఊహాతీతం కాదు. మేము ఇలా ఊహించడానికి ఆధారముంది. అబూ లహబ్ ప్రవక్త మహనీయుని బాబాయి. కొడుకు వోట పినతండ్రిని బహిరంగంగా నిందింపజేయడం సాధారణ విషయం కాదు. పినతండ్రి చేసే మితిమీరిన దౌర్జన్యాలు అందరి ముందూ వెల్లడి కానంత వరకు అలా చెయ్యడం భావ్యం కూడా కాదు. అలా జరగక పూర్వమే ఈ సూరా అవతరించి ఉంటే, కొడుకు పినతండ్రిని ఇలా నిందించడాన్ని జనం నైతికంగా తప్పుగా భావించేవారు.

పూర్వరంగం : దివ్యఖుర్‌ఆన్‌లో ఒక ఇస్లామ్ విరోధిని పేరు పెట్టి ఖండించిన సందర్భం ఇదొక్కటే. నిజానికి మక్కాలోను, హిజ్రత్ తరువాత మదీనాలోను ఇస్లామ్‌ని, మహనీయ ముహమ్మద్ (స)ని వ్యతిరేకించడంలో అబూ లహబ్‌కు ఏ మాత్రం తీసిపోని వారు అనేక మంది ఉన్నారు. ఇక్కడ ఒక ప్రశ్న ఉదయిస్తుంది, ఈ వ్యక్తి పేరు పెట్టి ఇలా నిందించడానికి ఆ వ్యక్తిలోగల ప్రత్యేకత ఏమిటి? దీన్ని అర్థం చేసుకునేందుకు ఆనాటి అరేబియా సమాజాన్ని అర్థం చేసుకోవడం, అందులో అబూ లహబ్ పాత్రను పరిశీలించడం అవసరం.

పూర్వకాలంలో అరేబియా దేశమంతటా ఎల్లెడలా అశాంతి, అలజడి, వినాశం, అరాచకం రాజ్యమేలుతూ ఉండేవి. శతాబ్దాలుగా ఒక వ్యక్తికి వంశంవారి లేదా రక్త సంబంధీకుల సమర్థన తప్ప ధన మాన ప్రాణాల పరిరక్షణకు మరో మార్గం లేదు. అందువల్ల ఆనాటి అరేబియా సమాజంలోని నైతిక ప్రమాణాల ప్రకారం, బంధువర్గంతో సద్వర్తనకు ఎంతో ప్రాముఖ్యం ఉండేది. బంధువులతో దుర్వర్తనను మహాపాపంగా భావించేవారు. అరేబియాలోని ఈ సంప్రదాయం కారణంగానే, దైవ సందేశహరులు (స) ఇస్లామ్ సందేశాన్ని తీసుకుని ప్రజల్లోకి వచ్చినప్పుడు కురైష్ జాతిలోని ఇతర వంశాల వారు, వారి సర్దారులూ ప్రవక్తను చాలా తీవ్రంగా వ్యతిరేకించినా, బనీ హాషిమ్, బనీ ముత్తలిబ్ (హాషిమ్ సోదరుడు ముత్తలిబ్ సంతానం) ఆయన్ని విరోధించకపోవడమే కాక బహిరంగంగా సమర్థించారు. వాస్తవానికి వారిలో అధికులు ఆయన దైవదౌత్యాన్ని ఎళ్ళపించనే లేదు. కురైష్ తెగలోని ఇతర వంశాలు సయితం ప్రవక్త మహనీయుల బంధువర్గపు ఈ సమర్థనను అరేబియా నైతిక సంప్రదాయాలకు అనుగుణమయినదిగా మాత్రమే భావించేవారు. ఈ కారణంగానే వారు బనీ హాషిమ్‌ని, బనీ ముత్తలిబ్‌నీ ఉద్దేశించి, మరో ధర్మం బోధించే వ్యక్తిని సమర్థించి వారు తమ వంశీయుల ధర్మాన్ని వదలి వేశారని వ్యంగ్యోక్తులు పలకలేదు. వారు తమ వంశంలోని ఒక వ్యక్తిని ఎట్టి పరిస్థితిలోనూ అతని శత్రువులకు అప్పజెప్పలేరని వారికి బాగా తెలుసు. తమ బంధువుకు వెన్నుదన్నుగా నిలువడం కురైషులకూ, అరబ్బులకూ అందరికీ ఒక సహజమయిన విధి.

ఈ వైతిక సూత్రాన్ని అజ్ఞానకాలంలో కూడా అరబ్బులు ఆదరణీయ మయినదిగా తలచేవారు. కేవలం ఒక వ్యక్తి మాత్రమే ఇస్లామ్ పట్ల ఎరోధంతో దీన్ని భంగపరిచాడు. అతను అబూ లహబ్ ఎవ్ అబ్దుల్ ముత్తలిబ్. ఈ పెద్ద మనిషి స్వయానా దైవ సందేశహరుని బాబాయి. ప్రవక్త మహనీయుని పితౌశ్రీ, ఇతనూ ఒకే తండ్రి తనయులు. అరేబియాలో పినతండ్రి లేదా పెదనాన్నను తండ్రితో సమానంగా భావించేవారు. ముఖ్యంగా తండ్రి చనిపోయిన సందర్భంలోనయితే పినతండ్రి లేదా పెద తండ్రి తన సొదర కుమారుణ్ణి తన స్వంత సంతానంలా ప్రాణప్రదంగా చూసుకుం టాడని అరేబియా సమాజంలో ఆశించబడేది. కాని ఈ వ్యక్తి ఇస్లామ్ ఎరోధం, తిరస్కార ప్రియత్వంలో ఈ అరేబియా సంప్రదా యాలన్నింటినీ కాలరాశాడు.

ఇబ్ను అబ్బాస్ చెప్పినట్లు అనేక ప్రమాణాలతో వచ్చిన ఈ హదీసును హదీసువేత్తలు ఉటంకించారు: దైవప్రవక్తకు, సర్వ సాధారణ సందేశాన్ని అందజేసే ఆదేశం లభించి ప్రప్రథమంగా ఆయన తన సమీప బంధువులకు దైవ శిక్షను గురించి భయ పెట్టాలని దివ్యఖుర్ఆన్‌లో హితవు వచ్చినప్పుడు ప్రవక్త మహ నీయులు (స) ప్రొద్దున్నే సఫా కొండపైకెక్కి **యాసబాహాహ్! యా సబాహాహ్!** (అయ్యో, తెల్లవారు జాము ఆపద!) అని బిగ్గరగా అరిచారు. అరేబియా సంప్రదాయం ప్రకారం, తెలతెలవారున శత్రువు తమ తెగపైకి దండెత్తి వస్తున్న వైనం చూసిన వ్యక్తి ఇలాంటి కేకవేస్తాడు. ప్రవక్త వేసిన కేక ఎన్నవారు, ఈ కేక వేసిందెవరు? అని అడిగారు. ఇది ముహమ్మద్ (స) కంఠధ్వని అని చెప్పారు. దాని మీదట కురైష్‌కు చెందిన అన్ని వంశాల వారూ ఆయన వైపునకు పరుగెత్తారు. రాగలిగినవాడు తానే వచ్చాడు, రాలేని వాడేమో తన పక్షాన ఎవరినయినా పంపాడు. అందరూ అక్కడ సమావేశం కాగానే కురైష్ జాతిలోని ఒక్కొక్క కుటుంబాన్నీ పేరు పేరునా పిలిచి, 'బనీ హాషిమ్, బనీ అబ్దుల్ ముత్తలిబ్, బనీ ఫహర్, ఫలానా తెగ వారలారా, ఫలానా తెగవారలారా, ఈ కొండ వెనుక ఒక పెద్ద సేన మోహరించి మీపై దాడి చెయ్యడానికి సిద్ధంగా ఉంది అని నేను చెబితే నా మాట నమ్ముతారా?' అని ప్రశ్నించారు ప్రవక్త మహనీయులు (స). జనులు, 'ఆఁ నమ్ముతాము, నీవెప్పుడూ అబద్ధం పలికినట్లు మేమెరుగము' అని బదులిచ్చారు. అప్పుడు ఆయన ఇలా అన్నారు, 'అయితే నేను మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను. ముందు ఒక పెద్ద దైవశిక్ష రాబోతోంది!' దీనికి ఇతరులు స్పందించకముందే ప్రవక్త బాబాయి అబూలహబ్ **تَبًّا لَّكَ أَلِهَٰذَا جَمَعْتَنَا** 'నీ పాడుగాను, దీనికా మమ్ము మమ్మల్నందరినీ ఇక్కడ **ప్రోగుచేశావు?**' అన్నాడు. మరో ఉల్లేఖనం ప్రకారం అతను ప్రవక్త మహనీయుని పైకి ఎసరడానికి రాయి ఎత్తాడు. (ముస్నద్ అహ్మద్, బుఖారి, ముస్లిమ్, తిర్మిజి, ఇబ్ను జరీర్ వగైరా).

ఇబ్ను జైద్ ఉల్లేఖనం ప్రకారం, ఒక రోజున అబూ లహబ్ దైవ ప్రవక్త (స)ను, 'నేను నీ ధర్మాన్ని స్వీకరిస్తే నాకేమి లాభం?' అని అడిగాడు. 'ఎళ్ళసించే వారందరికీ లభించేదే నీకూ లభిస్తుంది' అని ఆయన (స) బదులిచ్చారు. 'నాకు మరే ఎశిష్ఠత లేదా' అని తిరిగి అడిగాడు. దైవప్రవక్త, 'ఇంకా మీకేం కావాలి?' అని అడిగారు. దానికి అతను ఇలా అన్నాడు, 'నేనూ ఇతరులూ సమానమయ్యే ధర్మం నాశనం కాను' (ఇబ్ను జరీర్).

మక్కాలో అబూ లహబ్, ప్రవక్త (స)కు అతి సమీపంగా నివసించే పొరుగువాడు. ఇద్దరి ఇండ్ల మధ్య ఒక గోడ మాత్రమే ఉండేది. ఇంకా హకమ్ బిన్ ఆస్ (మర్వాన్ తండ్రి), ఉఖ్బా బిన్ అబీ ముఐయిత్, అదీ బిన్ హమ్రా, ఇబ్నుల్ అసదాయిల్ హుజలీ కూడా ఆయన ఇరుగుపొరుగు వారే. వీరు ప్రవక్త మహనీయులను ఇంట్లో ప్రశాంతంగా ఉండనిచ్చేవారు కారు. ఆయన నమాజ్ చేస్తూ ఉండగా పైనుంచి ఆయనపైన మేక ప్రేగులు విసిరేవారు. ప్రాంగణంలో వంట జరుగుతూ ఉంటే దాని మీద చెత్త పడవేసే వారు. దైవప్రవక్త బయటికి వచ్చి 'బనీ అబ్దమునాఫ్, ఇదెలాంటి పొరుగు సాంగత్యమయ్యా' అని హితవు గరిపేవారు. అబూ లహబ్ భార్య, ఉమ్ము జమీల్ (అబూ సుఫియాన్ సోదరి) అయితే ప్రవక్త (స)ను వేధించడం తన ఎత్యకృత్యంగా చేసుకుంది. ప్రతి రాత్రీ ఆయన ఇంటి గడప ముందు ముండ్ల పొదలు కోసి తెచ్చివేసేది. ప్రొద్దునే ఆయనో లేదా పిల్లలో బయటికి వచ్చినప్పుడు వాళ్ళకు ఆ ముళ్ళు గుచ్చుకునేవి (బైహకీ, ఇబ్ను అబీ హాతిమ్, ఇబ్ను జరీర్, ఇబ్ను అసాకిర్, ఇబ్ను హిష్తామ్).

దైవదౌత్యానికి పూర్వం ప్రవక్త మహనీయుని ఇద్దరు కుమార్తెలకు

ఇద్దరు అబూలహబ్ కుమారులు ఉతబా, ఉతైబాలతో వివాహం జరిగింది. దైవదౌత్యం పొందిన తరువాత ప్రవక్త (స), ఇస్లామ్ వైపునకు ఆహ్వానించడం మొదలెట్టగానే తన కొడుకులిద్దరికీ, 'మీరు ముహమ్మద్ (స) కుమార్తెలకు విడాకులివ్వకపోతే మిమ్మల్ని కలుసుకోవడం నాకు నిషిద్ధం' అని చెప్పి ఒట్టు వేసుకున్నాడు. దాని ప్రకారం వారిద్దరూ విడాకులిచ్చారు. ఉతైబా అయితే అజ్ఞానంతో చెలరేగి ఒక రోజున ప్రవక్త మహనీయుని సమక్షంలోకి వచ్చి, 'నేను **"అన్నజ్మి ఇజా హవా"**, **"అల్లజీ దవా ఫతదల్లా"** లను (ఖుర్ఆన్ వాక్యాలు) నిరాకరిస్తున్నాను' అంటూ ప్రవక్త మహనీయుని వైపునకు ఉమ్మాడు, అది ఆయన మీద పడలేదు. అప్పుడు ప్రవక్త మహనీయులు (స), 'దైవమా, నీ కుక్కల్లో ఒక దాన్ని ఇతని మీదికి వదలు' అని వేడుకున్నారు. ఆ తరువాత ఉతైబా సిరియాకు తన తండ్రితోపాటు (వ్యాపారం నిమిత్తం) ప్రయాణమయ్యాడు. ప్రయాణం మధ్యలో ఆ బృందం ఒక చోట విడారు వేసింది. అక్కడ రాత్రి పూట అడవి మృగాలు వస్తాయని ఆ ప్రాంతం ప్రజలు తెలిపారు. అబూ లహబ్ తోటి కురైష్ ప్రజలకు 'నా కొడుకు రక్షణకు ఏదయినా ఏర్పాటు చెయ్యండి, వాకు ముహమ్మద్ (స) శాపం పట్ల భయం కలుగుతోంది' అని చెప్పాడు. అందుకు బృందంలోని వారు ఉతైబా చుట్టూత తమ ఒంటెల్ని కూచోబెట్టి నిద్రపోయారు. రాత్రి ఒక పెద్దపులి వచ్చింది. అది ఒంటెల వలయాన్ని దాటి ఉతైబాను చీల్చి తిన్నది(అల్ ఇస్తియాద్- ఇబ్ను అబ్దుల్ బర్, అల్ ఇసాబ - ఇబ్ను హజర్ దలాయలున్న బువ్వహా- అబీ నయీమ్ అల్ అస్ఫహాని, రౌజుల్ అనఫ్- సుహైలీ. కొన్ని ఉల్లేఖనాల్లో కొంత విభేదముంది. కొందరు ఉల్లేఖనకర్తలు, తలాక్ (విడాకుల) ఉదంతాన్ని దైవదౌత్య ప్రకటనకు తరువాతి విషయంగా పరిగణిస్తే మరికొందరేమో అది **'ఖుర్రియదా'** సూరా అవతరణ తరువాత జరిగిందని అంటారు. అబూ లహబ్ కొడుకుల్లో ఈ సంఘటన 'ఉతబా' కు సంబంధించిందా లేదా 'ఉతైబా' కా అన్న విషయంలో కూడా భేదాభిప్రాయం ఉంది. కాని మక్కా విజయం తరువాత ఉతబా ఇస్లామ్ స్వీకరించి దైవప్రవక్త చేతి మీదుగా 'బయత్ (ప్రమాణం) చేశాడన్న విషయం రూఢీ అయినది. కనుక (పెద్ద పులి తిన్న) ఆ అబ్బాయి ఉతైబా అన్న విషయమే సరయినది.

అబూ లహబ్ మానసిక దౌష్ట్యం ఏ స్థాయికి చేరిందంటే, దైవ సందేశహరుల (స) కుమారుడు హజ్రత్ కాసిమ్ తరువాత రెండవ కుమారుడు హజ్రత్ అబ్దుల్లా కూడా పరమపదించినప్పుడు ఇతను దుఃఖాన్ని పంచుకోవడానికి బదులు సంతోషంతో కురైష్ నాయకుల వద్దకు పరుగిడిపోయి వారికి, 'ఇదో ఈ వేళ ముహమ్మద్ (స) పేరూ పత్తా లేకుండా అయిపోయాడు' అంటూ ఈ వార్తను అందజేశాడు. అతని ఈ చేష్టను మేము కౌసర్ సూరా వ్యాఖ్యానంలో ప్రస్తావించాము.

దైవసందేశహరులు (స) ఇస్లామ్ సందేశాన్ని అందజెయ్యడానికి వెళ్ళిన ప్రతి చోటికీ ఇతను ఆయన వెనకనే పోయేవాడు. జనులు ఆయన మాట ఎనకుండా నిరోధిం చేవాడు. రబీఆ ఐన్ అబ్బాదుద్దీలీ ఇలా ఉల్లేఖించారు, "నా చిన్నప్పుడు నేను మా నాన్నతోపాటు 'జుల్‌ముజాజ్' బజారుకు వెళ్ళాను, అక్కడ నేను దైవ సందేశహరుల (స)ను చూశాను. ఆయన, 'జనులారా, అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడని పలకండి, సాఫల్యం పొందుతారు' అంటూ బోధిస్తూ ఉన్నారు. ఆయన వెనకనే మరో వ్యక్తి, 'ఇతను అబద్ధమాడుతున్నాడు. తన పూర్వీకుల ధర్మాన్ని పరిత్యజించాడు' అంటూ పోతున్నాడు. 'ఈ వ్యక్తి ఎవరు?' అని నేను అడగ్గా అక్కడున్న వారు, 'ఈయనగారి బాబాయి అబూ లహబ్ అని సమాధానమిచ్చారు" (ముస్నద్ అహ్మద్, బైహకీ).

ఈ 'రబీఆ' మహనీయుడే మరో ఉల్లేఖనాన్ని తెలిపారు, 'నేను ప్రవక్త మహనీయుని చూశాను. ఆయన ఒక్కొక్క తెగవారి విడారుకు వెళ్ళేవారు; వారికి ఇలా బోధించేవారు: "ఫలానా తెగవారలారా, నేను మీ వైపునకు వచ్చిన దైవ సందేశహరుణ్ణి. మీరు కేవలం ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలనీ, ఆయనతోపాటు మరెవరినీ సహవర్తులుగా చేర్చరాదనీ నేను మీకు ఉపదేశిస్తున్నాను. మీరు నన్ను విశ్వసించండి, నన్ను ధ్రువపరచండి; నాతో సహకరించండి; దైవం నాకు అప్పగించి పంపిన కార్యాన్ని పూర్తి చేసి కృతకృత్యుణ్ణవుతాను." ఆయన వెనకాలే మరో వ్యక్తి వస్తాడు, అతనేమో; "ఫలానా తెగవారలారా, ఇతను మిమ్మల్ని 'లాత్, ఉజ్జా'ల (దేవతా విగ్రహాల పేర్లు) నుండి మరల్చి, తాను తెచ్చిన కొత్త ధర్మం వైపునకు, మార్గవిహీనత వైపునకు తీసుకు వెళ్ళదలిచాడు. ఇతని మాట నమ్మకండి, ఇతని అనుస

రించకండి" అంటూ చెబుతూ పోయేవాడు. నేను మా నాన్నను ఇతనెవడని అడిగాను. ఇతను, ఈయన (ప్రవక్త) బాబాయి 'అబూ లహబ్' అని ఆయన తెలిపారు (ముస్నద్ అహ్మద్, తబ్రానీ). తారిక్ ఎన్ అబ్దుల్లా ముహారిబీ ఇలా ఉల్లేఖించారు, 'నేను జుల్ ముజాజ్ బజారులో చూశాను; దైవ సందేశహరులు 'జనులారా **లా ఇలాహ ఇల్లల్లాహ్** అని పలకండి, సాఫల్యం పొందండి' అని బోధిస్తూ పోయేవారు, ఆయన వెంట ఒక వ్యక్తి ఆయన మీద రాళ్ళు ఎసురుతూ కనిపించాడు. ఆయన (స) కాలి మడమలు రక్తంతో తడిసి పోయాయి. ఆ వ్యక్తి, 'ఇతను అబద్ధం చెబుతున్నాడు, ఇతని మాట నమ్మకండి' అంటూ పోయేవాడు. నేను జనాన్ని అడిగాను ఇతనెవరు? అని. 'ఇతను ఆయన (స) పిన తండ్రి అబూ లహబ్' అని చెప్పారు (తిర్మిజి).

నబువ్వత్ (దైవదౌత్యం) ఏడవ సంవత్సరం, కురైష్ కుటుంబాలన్నీ కలిసి బనీ హాషిమ్, బనీ ముత్తలిబ్‌ని సాంఘికంగా, ఆర్థికంగా వెలివేసినప్పుడు ఈ రెండు కుటుంబాల వారు ప్రవక్త మహనీయుని స్థిరంగా సమర్థించి, **షిఅబె అబీ తాలిబ్**లో బందీలయినప్పుడు ఈ అబూ లహబ్ తన కుటుంబానికి తోడు నిలవడానికి బదులు కురైష్ తిరస్కారులకే వంతపాడాడు. ఈ బహిష్కరణ మూడేళ్ళు సాగింది. ఈ కాలంలో బనీ హాషిమ్, బనీ ముత్తలిబ్ వంశాలకు పస్తులు చుట్టుముట్టాయి. కాని అబూ లహబ్ వైఖరిలో మార్పులేదు. మక్కాకు ఏదయినా వ్యాపార బృందం వచ్చినప్పుడు **షిఅబె అబీ తాలిబ్** బందీలలో ఎవరయినా ఆహార పదార్థాలు కొనడానికి అక్కడికి వెళ్ళినట్లయితే ఇతను వ్యాపారులను ఉద్దేశించి విగ్గరగా, 'వీరు కొనలేనంతగా ధరలు పెంచి చెప్పండి, మీకేదయినా నష్టం కలిగితే దాన్ని పూర్తి పూచీనాది' అని పలికేవాడు. తదనుగుణంగా వారు హద్దుపద్దు లేకుండా ధరలు చెప్పేవారు, కొనడానికి వచ్చిన వ్యక్తి పాపం, వట్టి చేతులతోనే ఆకలితో తల్లడిల్లే భార్యా పిల్లల వద్దకు వెళ్ళేవాడు. తరువాత 'అబూ లహబ్' ఆ వ్యాపారుల వద్దనే సాధారణ ధరకే ఆ సామగ్రిని కొనేసేవాడు (ఇబ్ను సఅద్, ఇబ్ను హిష్షామ్).

ఈ వ్యక్తి చేష్టలు ఇంత ఘోరమయినవి కనుకనే అతన్ని పేరు పెట్టి ఈ సూరాలో నిందించడం జరిగింది. ఈ అవసరం కలగడానికి ముఖ్య కారణం, మక్కాకు వెలుపలి అరబ్బులు, హజ్జ్ కోసం వచ్చేవారు, లేదా ఎఱిన్న చోట్ల వెలిసే సంతల్లో సమావేశమయ్యేవారు కలుసుకున్నప్పుడు వారి సమక్షంలో దైవసందేశహరుల (స) స్వంత పినతండ్రి ఆయన వెంటబడి ప్రతిఘటించినప్పుడు వారు, అరేబియాలోని ప్రసిద్ధ సంప్రదాయాల ప్రకారం, ఒక పిన తండ్రి తన కొడుకును అకారణంగా ఇతరుల ముందర తూలనాడటం, అతనిపైన రాళ్ళు ఎసరడం, అతన్ని నిందించడం అనేది అసంభవమని భావించేవారు. ఈ కారణంగా వారు అబూ లహబ్ మాటలను బట్టి దైవప్రవక్త పట్ల సంశయానికి గురయ్యేవారు, కాని ఈ సూరా అవతరించిన తరువాత అబూ లహబ్ కోపోద్రేకంలో అసభ్యంగా వాగడం మొదలెట్టగానే జనులు తెలుసుకున్నారు, ప్రవక్త (స)కు ఎరుద్ధంగా ఈ వ్యక్తి చెప్పేదంతా ఎశ్వసనీయం కాదని, ఇతను తన సొదర కుమారుని శత్రుత్వంలో పిచ్చివాడయిపోయాడని గ్రహించారు.

అదీకాక పేరు పెట్టి ఆయన బాబాయిని నిందించడం వల్ల, దైవసందేశహరులు (స) ధర్మం విషయంలో ఎవరు జోక్యం చేసుకున్నా ఎటువంటి రాజీకీ, ఎటువంటి సడలింపులకూ తావివ్వరనీ, అటువంటి ఆశలు ఎంతటి సన్నిహితులయినా పెట్టుకోరాదనీ శాశ్వతంగా తేలిపోయింది. బాహాటంగా దైవ సందేశహరుని బాబాయినే తీవ్రంగా ఎదిలించినప్పుడు ఇక ఇక్కడ పక్షపాతం వంటి దానికి తావు లేదని ప్రజలు స్పష్టంగా తెలుసుకున్నారు. పరాయివాడు ఎశ్వాసం స్వీకరిస్తే తన వాడయిపోతాడు, తిరస్కరిస్తే తనవాడే పరాయివాడయిపోతాడు. ఈ వ్యవహారంలో ఫలానా వారు, ఫలానా వారి సంతానం కాదా అన్న లెక్క ఏదీలేదు.

ఆయాతుహా ٥ | سُوْرَةُ اللَّهَبِ مَكِّيَّةٌ (١١١) | రుకూఅహా ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

تَبَّتْ يَدَآ اَبِيْ لَهَبٍ وَّتَبَّ ۝١ مَآ اَغْنٰى عَنْهُ مَالُهٗ وَمَا كَسَبَ ۝٢ سَيَصْلٰى نَارًا ذَاتَ لَهَبٍ ۝٣

وَّامْرَاَتُهٗ ۭ حَمَّالَةَ الْحَطَبِ ۝٤ فِيْ جِيْدِهَا حَبْلٌ مِّنْ مَّسَدٍ ۝٥

ع ١ ٣٦

111. అల్ లహబ్

5 ఆయత్‌లు | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 – 5 విరిగిపోయాయి అబూ లహబ్ చేతులు, నిష్ఫలుడయ్యాడు అతడు.[1] అతని ధనం, అతను సంపాదించినదేదీ అతనికి ఉపయోగపడలేదు.[2] అతను తప్పక జ్వాలామయమయిన అగ్నిలో పడవెయ్యబడతాడు. (అతనితోపాటు) అతని పెళ్ళాం కూడా[3] – అటూ ఇటూ చిచ్చుపెట్టేది;[4] దాని మెడలో నారతో పేనిన త్రాడు ఉంటుంది.[5] (ع١)

1. ఇతగాడి అసలు పేరు అబ్దుల్ ఉజ్జా. అతని మేని ఛాయ తెలుపు ఎరుపుల కలయికతో బాగా మెరుస్తూ ఉండేది కాబట్టి అతడ్ని 'అబూ లహబ్' అనేవారు. లహబ్ అంటే అగ్ని జ్వాల అని అర్థం. అబూ లహబ్ అంటే జ్వాలాముఖుడు అని భావం. ఇక్కడ అతన్ని అసలు పేరుతో కాకుండా అనుబంధ నామంతో ప్రస్తావించడానికి అనేక కారణాలున్నాయి. ఒకటి, అతను తన అసలు పేరుతో కాక అనుబంధ నామంతోనే ప్రసిద్ధిచెందాడు. రెండు, అతని అసలు పేరు అబ్దుల్ ఉజ్జా (ఉజ్జా దాసుడు) అన్నది బహుదైవారాధనా భావం గల పేరు. ఈ పేరును ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించడం భావ్యం కాదని భావించడం జరిగింది. మూడు, ఈ సూరాలో వివరించిన అతని వనుల దృష్ట్యా ఈ అనుబంధ నామమే అతనికి బాగా అతుకుతుంది.

تَبَّتْ يَدَآ اَبِيْ لَهَبٍ 'తబ్బత్ యదా అబీ లహబ్' అన్న మాటలకు చాలా మంది వ్యాఖ్యాతలు 'అబూ లహబ్ చేతులు విరుగుగాక' అని అర్థం చెప్పారు. تَبَّ 'తబ్బ' అన్న దానికి, 'అతను నాశనంగాను', లేదా 'అతను నాశనమయ్యాడు' అని భావం చెప్పారు. కాని వాస్తవంగా ఇది అతనికి పెట్టిన శాపనార్థం కాదు. ఇది ఒక భవిష్యవాణి. ఇందులో ముస్ముందు జరగబోయే విషయాన్ని భూతకాల వచనంలా చెప్పడం జరిగింది. అంటే అది జరగడం జరిగి పోయినంత తథ్యం అన్న మాట. కొన్నేళ్ళకు ముందే ఈ సూరాలో చెప్పిన విషయం, చివరికి యదార్థంగా సంభవించింది.

చేతులు విరగడం అంటే శారీరక అవయవం అయిన చెయ్యి విరగడం అని భావం కాదు. మనిషి తన శక్తినంతా వినియోగించి ఆశించిన లక్ష్యం నెరవేరకపోవడం అని భావం. ఆయత్ భావమేమిటంటే, అబూ లహబ్ ఇస్లామ్ మార్గాన్ని నిరోధించ డానికి, ప్రవక్త మహనీయుని (స) ఓడించడానికి ఎంతో క్రమించి నప్పటికీ నిష్ఫలుడయ్యాడు. కాగా ఈ సూరా అవతరించిన ఏడెనిమిదేళ్ళకే బద్ర్ పోరాటంలో కురైష్ సర్దారులనేకమంది హతులయ్యారు. వారంతా ఇస్లామ్ పట్ల విరోధంలో అబూ లహబ్ మిత్రులే. మక్కాలో ఈ పరాజయ వార్త అందగానే అతను ఎంతో క్రుంగిపోయాడు. పర్యవసానంగా అతను ఏడు రోజులకు మించి బ్రతకలేదు. అతని మరణం కూడా అత్యంత ఏహ్యంగా, ఇతరులకు గుణపాఠమా అన్నట్టు జరిగింది. అతనికి ఒక రకం మశూచి (Malignant postule) సోకింది. దాని కారణంగా

అతని కుటుంబ సభ్యులే అతన్ని వదిలేశారు. ఆ వ్యాధి అంటుకుంటుందని వారు భయపడ్డారు. మరణించిన తరువాత కూడా మూడు రోజుల వరకు ఎవరూ అతని మృతదేహం దగ్గరికి రాలేదు. చివరికి అతని కళేబరం కుళ్లిపోయింది. దుర్వాసన వ్యాపించసాగింది. కడకు అందరూ కొడుకుల్ని ఎత్తిపొడవటం మొదలెడితే వారు, ఒక ఉల్లేఖనం ప్రకారం కొందరు అబిసీనీయులకు కూలీ ఇచ్చి అతని కళేబరాన్ని ఎత్తించారు. ఆ కూలీలే అతణ్ణి ఖననం చేశారు. మరో ఉల్లేఖనం ప్రకారం కొడుకులు ఒక గుంత త్రవ్వించి, కట్టెలతో అతని కళేబరాన్ని త్రోసుకుంటూ పోయి అందులో పడవేశారు. పై నుంచి మట్టి, రాళ్లు వేసి దాన్ని కప్పివేశారు. అతని పరాజయం సంపూర్ణం అయిందనడానికి తార్కాణం, అతను జీవితాంతం తన శాయశక్తులా కృషి చేసి అణిచివెయ్యదలచిన ధర్మాన్ని అతని సంతానం స్వీకరించింది! ప్రప్రథమంగా అతని కూతురు 'దుర్ర' హిజ్రత్ చేసి మక్కా నుండి మదీనా చేరింది, ఇస్లామ్ స్వీకరించింది. ఆ తరువాత మక్కా విజయం సందర్భంలో అతని ఇద్దరు కొడుకులు ఉతబా, ముఅత్తబ్, హజ్రత్ అబ్బాస్ మధ్యవర్తిత్వంతో ప్రవక్త సన్నిధిలోకి వచ్చి, విశ్వాసం స్వీకరించి అయన చేతి మీదుగా 'బయ్‌త్' (ప్రమాణం) చేశారు.

2. అబూ లహబ్ అత్యంత పిసినారి, ధనపూజారి. ఇబ్ను కసీర్ ప్రకారం, అజ్ఞాన కాలంలో ఒకసారి అతను, కాబా ఖజానా నుండి రెండు బంగారు జింకలు దొంగిలించినట్లు ఆరోపణ కూడా ఉంది. తరువాత ఆ జింకలు వేరే వ్యక్తి వద్ద నుండి బయటపడ్డాయన్నది వేరే విషయం. కాని అతని మీద ఈ ఆరోపణ మోపడం వల్ల, మక్కా ప్రజలు అతని పట్ల ఎలాంటి అభిప్రాయం కలిగి ఉండేవారో ద్యోతకమవుతోంది. అతని సంపదను గురించి కాజి రషీద్ బిన్ జుబైర్ తన గ్రంథం "అజ్ఞాయిరు వత్తుహఫ్"లో ఇలా ఉటంకించాడు : అతను కురైష్‌కి చెందిన నలుగురు ధనవంతుల్లోని ఒకడు. వీరిలో ప్రతి ఒక్కరి వద్ద ఒక్కొక్క **'కిన్తార్'** బంగారు ఉండేది. ('కిన్తార్' అంటే రెండు పందల 'ఔకియాలు', 'ఔకియా' అంటే 3 1/4 తులాలు). అతని ధన లాలసను అంచనా వెయ్యడానికి ఈ ఒక్క సంఘటన చాలు : బద్ర్ పోరాటం సందర్భంలో, తమ మత భవితవ్యం నిర్ణయమయ్యే తరుణం వచ్చినప్పుడు, కురైష్ సర్దారులందరూ యుద్ధానికి వెళ్ళారు. కాని ఇతను మటుకు ఆస్ బిన్ హిష్షామ్‌ని తన తరపున పోరాడటానికి పంపాడు. తనకు ఆస్ ఇవ్వవలసిన నాలుగువేల దిరహంల బాకీ కింద యుద్ధంలో తనకు బదులుగా పోరాడటానికి అతన్ని ఒప్పించాడు. ఈ విధంగా తన అప్పు వసూలు చేసుకునే మార్గాన్ని కనుగొన్నాడు. ఎందుకంటే ఆస్ అప్పటికే దివాలా తీసి ఉన్నాడు. అతను బాకీ చెల్లించే మరే ఆశా అబూ లహబ్‌కు మిగల్లేదు.

كَسَبَ **'ఆర్జించినది'** అన్న దానికి కొందరు వ్యాఖ్యాతలు ఆర్జించిన ధనం అన్న భావం గ్రహించారు. అంటే తన ధనం ద్వారా అతను ఆర్జించిన లాభాలు అని భావం. మరి కొందరేమో సంతానమన్నారు. ఎందుకంటే సంతానం కూడా మనిషి సంపదేనని ప్రవక్త మహనీయులు (స) అన్నారు (అబూదావూద్, ఇబ్ను అబీ హాతిమ్). ఈ రెండు అర్థాలూ అబూ లహబ్‌కు ఎదురయిన పరిణామం దృష్ట్యా సరిపోతాయి. అతనికి మశూచి వ్యాధి సోకినపుడు అతని ధనం అతనికి ఉపయోగపడలేదు, అతని సంతానమేమో అతని చావుకి అతన్ని వదిలేసింది. అతని జనాజా కూడా గౌరవంగా ఎత్తే సద్బుద్ధి అతని సంతానానికి కలగలేదు. ఈ విధంగా అబూ లహబ్‌ని గురించి ఈ సూరాలో చెప్పిన భవిష్యవాణి కొన్నేళ్ళ లోపునే నెరవేరడం జనం చూసుకున్నారు.

3. ఆ స్త్రీ పేరు అర్వా, ఉమ్ము జమీల్ ఇవతె అనుబంధ నామం. ఇవతె అబూ సుఫ్యాన్ సోదరి. ఇస్లామ్ పట్ల విరోధంలో తన భర్త అబూ లహబ్ కన్నా ఇవతె ఏమీ తక్కువ తినలేదు. హజ్రత్ అబూ బక్ర్ (ర) కూతురు హజ్రత్ అస్మా (ర) చెప్పిన దాని ప్రకారం, ఈ సూరా అవతరించగా దీన్ని విని ఉమ్ము జమీల్ క్రోధంతో దైవ సందేశహరులను వెతకసాగింది. ఇవతె చేతుల్లో పిడికెడు రాళ్ళుండేవి. ఇవతె ప్రవక్త (స)ను నిందిస్తూ తన కవితలనే చదువుతూ తిరుగుతూ ఉండింది. కాబా చేరింది. అక్కడ హజ్రత్ అబూ బక్ర్ (ర) తోపాటు ప్రవక్త మహనీయులు (స) కూర్చుని ఉన్నారు. హజ్రత్ అబూ బక్ర్ (ర), 'ప్రవక్తా ఇదో ఇవతె వస్తోంది, మిమ్మల్ని చూసి అమర్యాదగా వ్యవహరిస్తుందేమో అని నాకు అనుమానంగా ఉంది' అన్నారు. దానికి ఆయన(స), 'ఫరవాలేదు, అది నన్ను చూడజాలదు' అని అన్నారు. కనుక అలాగే జరిగింది. ఆయన అక్కడే కూర్చుని ఉన్నప్పటికీ ఇవతె ఆయన్ని చూడలేకపోయింది. ఇవతె వచ్చి అబూ బక్ర్‌ని, 'మీ అయ్యగారు నన్ను నిందిస్తూ ఏదో అన్నారని విన్నాను' అని

అడిగింది. దానికి హజ్రత్ అబూ బక్ర్ (ర) ఇలా సమాధానం ఇచ్చారు: 'ఈ (కాబా) గృహం ప్రభువు సాక్షిగా ఆయనయితే నిన్ను నిందిస్తూ ఏమీ అనలేదు.' దాని మీదట ఇవతె తిరిగి వెళ్లిపోయింది (ఇబ్ను అబీ హాతిమ్, సీరత్ ఇబ్ను హిషామ్; బజ్జార్ దాదావు దీని లాంటి ఒక సంఘటనను ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖించగా ఉటంకించాడు). హజ్రత్ అబూ బక్ర్ ఇచ్చిన ఆ సమాధానికి భావం, నిందించడమన్నది అల్లాహ్ చేశాడే కాని ప్రవక్త మహనీయులు (స) కాదు అని.

4. మూలంలోని పదాలు حَمَّالَةَ الْحَطَبِ **'హమ్మా లతల్ హతబ్'**, వీటి శాబ్దిక అనువాదం, 'కట్టెలు మోసేది' అని. వ్యాఖ్యాతలు దీనికి విభిన్న అర్థాలు చెప్పారు. హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్, ఇబ్ను జైద్, జహ్హాక్, రబీ బిన్ అనస్ ప్రకారం ఇవతె రాత్రిళ్ళల్లో ముళ్ళ చెట్ల రెమ్మలు కోసి తెచ్చి ప్రవక్త మహనీయుని గడప పైన వడేసేది. అందువల్ల ఇవతెను కట్టెలు మోసేది అనడం జరిగింది. కతాద, ఇక్రిమ, హసన్ బస్రి, ముజాహిద్, సుఫ్యాన్ సౌరి ప్రభృతుల ప్రకారం ఇవతె ప్రజల మధ్య కలతలు రేపడానికి చాడీలు చెప్పేది. అందువల్ల ఇవతెను అరబీ నానుడి ప్రకారం కట్టెలు మోసేది అనడం జరిగింది. అరబ్బులు, ఇక్కడి మాట అక్కడ, అక్కడి మాట ఇక్కడ చెప్పి, కలహాల చిచ్చు పేట్టేవాడ్ని కట్టెలు మోసేవాడు అని అనేవారు. ఈ నానుడి ప్రకారం **'హమ్మాలతల్ హతబ్'** అంటే, తెలుగులో కొండెకత్తె అనే మాటకు సమానార్థకం. సయీద్ బిన్ జుబైర్ ప్రకారం పాపాల భారం పెంచుకుంటూ ఉండే వ్యక్తిని గురించి అరబీలో నానుడిగా فُلَانٌ يَحْطُبُ عَلَىٰ ظَهْرِهِ **'ఫలానా వ్యక్తి తన వీపు మీద కట్టె మోస్తున్నాడు'** అని అంటారు. కనుక దాని అర్థం పాపాల భారం మోసేది అని. వ్యాఖ్యాతలు మరో అర్థం కూడా చెప్పారు – పరలోకంలో ఇవతె కట్టెలు మోసుకుంటూ వచ్చి అబూ లహబ్ కాలే అగ్నిలో పడవేస్తుంది అని.

5. దాని మెడను గురించి **'జీద్'** అన్న పదం ప్రయోగించబడింది. అరబీ భాషలో నగలతో అలరారే మెడను **'జీద్'** అని అంటారు. సయీద్ బిన్ అల్ ముసయ్యబ్, హసన్ బస్రి, కతాదాల ప్రకారం ఇవతె ఒక వెలగల మణిహారం మెడలో తొడిగేది. 'లాత్, ఉజ్జాల మీద ఒట్టు, నేను ఈ హారాన్ని అమ్మి అయినా సరే ముహమ్మద్ శత్రుత్వంలో ఖర్చుపెడతాను' అనేది. అందువల్ల ఇక్కడ **'జీద్'** అనే పదం వ్యంగ్యంగా ప్రయోగించడం జరిగింది. తాను మణిహారం తొడిగిన అందమయిన ఆ మెడకు నరకంలో త్రాడు వేసి ఉంటుంది. ఈ వ్యంగ్య భావ ప్రకటనా శైలి దివ్యఖుర్ఆన్‌లో పలు చోట్ల ప్రయోగించడం జరిగింది: بَشِّرْهُم بِعَذَابٍ أَلِيمٍ **'వారికి వ్యధాభరితమయిన యాతనా శుభవార్త నివ్వు!'**

ఇవతె మెడలో వేసే త్రాడును గురించి حَبْلٌ مِّن مَّسَدٍ **హబ్లుమ్ మిమ్ మసద్** అనడం జరిగింది. అంటే అది **'మసద్'** రకానికి చెందిన త్రాడు అని భావం. **'మసద్'** అన్న దానికి నిఘంటుకారులు, వ్యాఖ్యాతలు విభిన్న అర్థాలు చెప్పారు. ఒకటి, చాలా గట్టిగా పేనిన త్రాడు; రెండు, ఖర్జూరపు మట్టతో పేనిన త్రాడు; మూడు జనప నారతో పేనిన త్రాడు లేదా ఒంటె తోలు లేదా దాని ఉన్నితో పేనిన త్రాడు. దీనికి మరొక అర్థం, ఇనుప తీగలతో పేనిన త్రాడని కూడా ఉంది.

ప్రవేశిక

112. అల్ ఇఖ్లాస్

పేరు : అల్ ఇఖ్లాస్. ఇది ఈ సూరా పేరు మాత్రమే కాదు ఇందులోని ఎషయానికి శిర్షిక కూడా. ఇందులో దేవుని ఏకత్వపు భావన స్వచ్ఛంగా ఎవరించబడింది. దివ్యఖుర్‌ఆన్‌లోని ఇతర సూరాలలో సాధారణంగా ఆయా సూరాలలోని ఏదో ఒక పదాన్ని వాటి పేరుగా ఎంచుకోవడం జరిగింది. కాని ఈ సూరాలో 'ఇఖ్లాస్' అన్న పదం ఎక్కడా లేదు. ఈ సూరాకు ఈ పేరు దాని అర్థాన్ని బట్టి పెట్టడం జరిగింది. దీన్ని అర్థం చేసుకుని దీని బోధనను ఎశ్వసించే వ్యక్తి షిర్క్ (బహుదైవారాధన) నుండి ఎముక్తిని పొంది స్వచ్ఛమయిపోతాడు. (ఇఖ్లాస్ అంటే నిష్కల్మషత అని అర్థం.)

అవతరణ కాలం : ఇది మక్కీయా లేదా మదనీయా అన్న ఎషయంలో భేదాభిప్రాయం ఉంది. దీని అవతరణకు కారణం తెలిపే ఉల్లేఖనాల మూలంగా ఈ అభిప్రాయభేదం ఏర్పడింది. దిగువన మేము వాటిని క్రమంగా పొందుపరుస్తున్నాము.

1. హజ్రత్ అబ్దుల్లా ఎన్ మస్‌ఊద్ (ర) ఉల్లేఖనం ప్రకారం, ఒకసారి కురైష్ ప్రజలు దైవసందేశహరులను 'మీ ప్రభువు వంశావళిని తెలుపండి' అని అడిగారు.★ దానికి సమాధానంగా ఈ సూరా అవతరించింది (తబ్రాని).

2. హజ్రత్ ఉబై ఎన్ కఅబ్ (ర) చెప్పినట్లు అబుల్ ఆలియా ఉల్లేఖించారు : బహుదైవారాధకులు, దైవసందేశహరుల్ని, 'మీ ప్రభువు వంశావళి కాస్త మాకు చెప్పండి' అని అడగ్గా పరమ ప్రభువు అల్లాహ్ ఈ సూరాను అవతరింపజేశాడు (ముహమ్మద్ అహ్మద్, ఇబ్ను అబీ హాతిమ్, ఇబ్ను జరీర్, తిర్మిజి, బుఖారి, ఇబ్నుల్ మున్ధిర్, హాకిమ్, బైహకీ). తిర్మిజి, ఇదే ఎషయాన్ని తెలిపే మరో ఉల్లేఖనంలో అబుల్ ఆలియాను ఉటంకించినా అందులో ఉబై ఎన్ కఅబ్ ప్రస్తావన లేదు. ఈ ఉల్లేఖనం మరింత ప్రామాణికమయిందని అన్నారు.

3. హజ్రత్ జాబిర్ ఎన్ అబ్దుల్లా ఉల్లేఖనం ప్రకారం ఒక అరబ్బు పల్లెవాసి (కొన్ని ఉల్లేఖనాల్లో కొందరు జనులు) వచ్చి ప్రవక్త (స)ను తమ ప్రభువు వంశావళిని తెలుపమని అడగగా అల్లాహ్ ఈ సూరాను అవతరింపజేశాడు (అబూ యాలా, ఇబ్ను జరీర్, ఇబ్ను మున్ధిర్, తబ్రాని - ఫిల్ ఔసత్, బైహకి, అబూ నుఅయిమ్ ఫిల్ హిల్యా).

4. ఇబ్ను అబ్బాస్ చెప్పినట్లు ఇక్రిమా ఇలా ఉల్లేఖించారు, కఅబ్ ఎన్ అష్‌ఫ్, హుయ్య ఎన్ అఖ్తబ్ ప్రభృతులున్న యూదుల ఒక వర్గం, దైవసందేశహరుల సన్నిధికి వచ్చి, 'ముహమ్మద్, మిమ్మల్ని పంపిన ఆ మీ ప్రభువు ఎలాంటి వాడో మాకు కాస్త చెప్పండి' అని అడిగారు. అప్పుడు అల్లాహ్ ఈ సూరాను అవతరింపజేశాడు (ఇబ్ను అబీ హాతిమ్, ఇబ్ను అదీ, బైహకీ - ఫిల్ అస్మాయి వస్సిఫాత్). ఇవి కాక ఇంకా కొన్ని ఉల్లేఖనాలను ఇబ్ను తైమియ ఈ సూరా వ్యాఖ్యానంలో ఉటంకించారు.

5. హజ్రత్ అనస్ (ర) ప్రకారం, ఖైబర్‌కు చెందిన కొందరు యూదులు దైవ సందేశహరుని సన్నిధిలో హాజరయ్యారు. వారు ప్రవక్తను 'అబుల్ కాసిమ్ (స)! అల్లాహ్, దైవదూతల్ని కాంతి తెరతోనూ, మానవుణ్ణి మురిగించిన మట్టితోను, ఇబ్లీస్ (షైతాన్)ని నిప్పు మంటతోను, ఆకాశాన్ని పొగతోను, భూమిని నీటి నురుగుతోనూ సృజించాడు. ఇక మీ ప్రభువును గురించి (ఆయన దేనితో పుట్టాడో) మాకు తెలుపండి'

★ అరబ్బుల సంప్రదాయం ప్రకారం వారు ఒక కొత్త వ్యక్తితో పరిచయం పొందగోరినప్పుడు అతని వంశావళిని అడుగుతారు. వారి దృష్టిలో, పరిచయంలో తెలుసుకోవలసిన మొట్ట మొదటి అంశం వ్యక్తి వంశావళి, తెగ సంబంధం. అందువల్లనే వారు దైవప్రవక్తను మీ ప్రభువు ఎవరూ, ఎలాంటి వాడు? అని అడగదలిచినప్పుడు అలవాటు ప్రకారం, اِنْسِبْ لَنَا رَبَّكَ మీ ప్రభువు వంశావళిని తెలుపండి అని అడిగారు.

అని అడిగారు. ప్రవక్త (స) దానికి ఏ సమాధానమూ ఇవ్వ లేదు. అప్పుడు జిబ్రీల్ (అ) వచ్చి, 'వారితో చెప్పండి **"హువల్లాహు అహద్"** "ఆయన అల్లాహ్, ఒక్కడే ఒక్కడు....." అని తెలిపారు.

6. ఆమిర్ బిన్ తుఫైల్ వచ్చి ప్రవక్తను, 'మీరు మమ్మల్ని దేని వైపునకు పిలుస్తున్నారు?' అని అడగ్గా ఆయన, "అల్లాహ్ వైపునకు" అని చెప్పారు. "అయితే ఆయన గురించి తెలుపండి-ఆయన బంగరుతో చేయబడ్డాడా, వెండితోనా లేదా ఇనుముతోనా?" అని అడిగాడు. అప్పుడు ఈ సూరా అవతరించింది.

7. జహ్హాక్, కతాదా, ముకాతిల్ ప్రకారం కొందరు యూదు పండితులు ప్రవక్త మహనీయుల వద్దకు వచ్చి, 'ముహమ్మద్ (స), మీ ప్రభువు ఎవరాలు మాకు కాస్త తెలుపండి. బహుశా అప్పుడు మేము మిమ్మల్ని ఎళ్ళసించవచ్చునేమో. అల్లాహ్ తన గుణగణాలను 'తౌరాత్'లో తెలిపాడు. మీరు కాస్త చెప్పండి, ఆయన దేనితో రూపొందాడో? ఆయనది ఏ లింగమో? బంగారంతో, రాగితో, ఇత్తడితో, ఇనుముతో, వెండితో - దేనితో అల్లాహ్‌ను చేశారో? ఆయన తినేదేమిటో? త్రాగేదేమిటో? ఈ ఎళ్ళ వ్యవస్థ ఆయనకు ఎవరి నుంచి వారసత్వంగా లభించిందో? ఆయన వారసులెవరవుతారో?' అని ప్రశ్నించారు. అప్పుడు సమాధానంగా ఈ సూరా అవతరించింది.

8. ఇబ్ను అబ్బాస్ (ర) ఉల్లేఖనం ప్రకారం, నజ్రాన్‌కు చెందిన క్రైస్తవుల బృందం ఒకటి ఏడుగురు ఫాదరీలతో కలిసి ప్రవక్త మహనీయుల (స) వద్దకు వచ్చి దైవప్రవక్తకు ఇలా నివేదించింది : 'మీ ప్రభువు ఎలాంటివాడో, దేనితో తయారయ్యాడో మాకు చెప్పండి.' దాని మీదట ఆయన, "నా ప్రభువు దేనితోనూ తయారు కాలేదు, ఆయన అన్నింటికీ భిన్నమయినవాడు" అని పలికారు. అప్పుడు అల్లాహ్ ఈ సూరా అవతరింపజేశాడు.

ఈ ఉల్లేఖనాల వల్ల, ఎఱిన్న సందర్భాలలో ఎఱిన్న వర్గాల ప్రజలు వచ్చి దైవసందేశహరుల (స)ను, ఆయన ఆరాధించమని కోరే ఆ ఆరాధ్యుని స్వరూప స్వభావాలను గురించి ప్రశ్నించిన ప్రతి సందర్భంలోనూ సమాధానంగా ఆయన దైవాదేశం మేరకు ఈ సూరానే ఎనిపించేవారు అని తెలుస్తోంది. ప్రప్రథమంగా ఈ ప్రశ్న మక్కాలో కురైష్ బహుదైవారాధకులు లేవనెత్తారు. దానికి బదులుగానే తొలుత ఈ సూరా అవతరించింది. ఆ తరువాత మదీనా పవిత్ర నగరిలో ఒకసారి యూదులూ, మరోసారి క్రైస్తవులూ, ఇంకోసారి అరేబియాలోని పలు తెగల వారూ దైవప్రవక్తకు ఇలాంటి ప్రశ్నలు వేశారు. ప్రతిసారి ఈ సూరానే ఎనిపించాలని దైవం తరపున సూచన వచ్చేది. దీనినే ఉల్లేఖన కర్తలు, 'ఆ మీదట అల్లాహ్ ఈ సూరా అవతరింపజేశాడు' అని పేర్కొన్నారు. దీనివల్ల, ఉల్లేఖనాలన్నీ పరస్పరం ఎరుద్ధంగా ఉన్నాయన్న ఆలోచన రావడం సరయినది కాదు. అసలు ఎషయం ఏమిటంటే ఒక ఎషయంలో ముందే ఏదయినా ఆయత్ లేదా సూరా అవతరించి ఉంటే ఆ తరువాత దైవప్రవక్త (స) సమక్షంలో ఆ సమస్య వచ్చినప్పుడల్లా అల్లాహ్ పక్కాన నిర్దేశన వచ్చేపేది, దీని సమాధానం ఫలానా ఆయత్ లేదా సూరాలో ఉంది అని; లేదా దీనికి సమాధానంగా ఆ ఆయత్ లేదా సూరాను ఎనిపించవలసిందని. హదీసు కర్తలు దీన్నే ఈ ఎధంగా ఎవరిస్తారు: ఫలానా వ్యవహారం ముందుకు వచ్చినప్పుడు లేదా ఫలానా ప్రశ్న వేసినప్పుడు ఫలానా ఆయత్ లేదా ఫలానా సూరా అవతరించింది. ఇది వారి ఉల్లేఖనశైలి. దీన్ని పునరవతరణ అని కూడా అంటారు; అంటే ఒక ఆయత్ లేదా సూరా అనేక పర్యాయాలు అవతరించడం.

కనుక వాస్తవానికి ఇది మక్కీ సూరా. ఇందులోని ఎషయాన్ని పరిశిలిస్తే మక్కా ప్రారంభ కాలంలో, పరమ ప్రభువు అల్లాహ్ ఉనికి, గుణగణాలకు సంబంధించిన ఖుర్‌ఆన్ ఆయత్‌లు ఇంకా అవతరించని తరుణంలో ఇది అవతరించినట్టు ఎదితమవుతుంది. అప్పుడు ప్రవక్త (స) అందజేసే దైవసందేశాన్ని ఎని జనులు, ఇంతకూ ప్రవక్త ఆరాధించమని, సేవించమని కోరుతున్న ప్రభు ఎలాంటి వాడు అన్నది తెలుసుకోగోరేవారు. ఇది తొల్దొలి కాలంలో అవత రించిన సూరా అనడానికి మరో నిరూపణ ఉంది. మక్కాలో హజ్రత్ బిలాల్ యజమాని, ఉమయ్య బిన్ ఖలఫ్, ఆయన్ని మండే ఇసుక మీద పడుకోబెట్టి పెద్ద బండరాయి ఆయన

రొమ్ము పైన పెట్టినప్పుడు ఆయన **"అహద్, అహద్"** అంటూ నిరంత రాయంగా పలికేవారు. ఈ పదం ఈ సూరా నుండి గ్రహించినదే.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : అవతరణ సందర్భాన్ని గురించి పైన ఉదాహరించిన ఉల్లేఖనాల సింహావలోకనం వల్ల, ప్రవక్త మహనీయులు (స) దేవుని ఏకత్వపు సందేశాన్ని చేబూని నిలబడినప్పుడు ప్రపంచంలో మత భావనలు ఎలా ఉండేవో ద్యోతకమవుతుంది. విగ్రహారాధకులు, బహుదైవారాధకులు, చెక్కతో, రాళ్ళతో, బంగారం, వెండి లాంటి లోహాలతో చేసిన దేవతా విగ్రహాలను పూజించేవారు. వాటికి ఆకారం, రూపం, శరీరం ఉండేవి. దేవీదేవతల సంతతి కూడా కొనసాగేది. ప్రతి దేవికీ భర్త ఉండేవాడు, ప్రతి దేవుడికీ భార్య ఉండేది. వాటికి తినే తాగే అవసరమూ కలిగేది. వాటి పూజారులు వాటి కొరకు దీని ఏర్పాటు కూడా చేసి పెట్టేవారు. బహుదైవారాధకుల్లో చాలా మంది, దైవం మానవాకారంలో దర్శనమిస్తాడనీ, మానవుల్లో కొందరు దేవుడి అవతారాలనీ నమ్మేవారు. క్రైస్తవులు ఒకే ఒక్క దైవాన్ని నమ్ముతున్నట్లు ప్రకటించినా వారి దైవానికి కూడా ఒక కొడుకు ఉన్నాడు. ఆ తండ్రి కొడుకులతోపాటు పరిశుద్ధాత్మకు కూడా దైవత్వంలో భాగస్వామ్యం పొందే భాగ్యం లభించింది. చివరికి దైవానికి తల్లితోపాటు అత్త కూడా ఉండేది. యూదులు కూడా ఒకే ఒక్క దైవాన్ని నమ్ముతున్నట్లు ప్రకటించేవారు. కాని వారి దైవం కూడా భౌతికత, శారీరకత, ఇతర మానవ లక్షణాలు లేని వాడు కాడు. ఆ దేవుడు ప్రపంచంలో పచార్లు చేసేవాడు, మానవాకారంలో ప్రత్యక్షమయ్యేవాడు, తన దానవునితో మల్లయుద్ధం కూడా చేసేవాడు. ఒక సుపుత్రుని (ఉజైర్)కి తండ్రి కూడా. ఈ మతవర్గాలు కాక అగ్ని పూజారులు (మజూసీలు), నక్షత్రారాధకులు (సాబియీలు) కూడా ఉండేవారు. ఇలాంటి గందరగోళ వాతావరణంలో ఒక్కడే అయిన, సహవర్తులు లేని అల్లాహ్‌ను నమ్మమనే సందేశం జనులకు అందజేసినప్పుడు సంశయాలు ఉత్పన్నమవడం తప్పనిసరి. ఈ దేవుళ్ళనందరినీ, ప్రభువులనందరినీ కాదని ఒకే ఒక్క స్వామి అయిన దైవాన్ని అంగీకరించమని ఇచ్చే పిలుపులోని ఆ ఆరాధ్యుడు ఎలాంటి వాడు? దివ్యఖుర్‌ఆన్ మహత్తు ఎలాంటిదంటే అది ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం కొన్ని మాటల్లోనే ఇచ్చింది, తద్వారా నకల బహుదైవారాధనా సంబంధమయిన భావనలను రూపుమాపడమే కాక, ఆ ప్రభువు అస్తిత్వంలో సృష్టితాల లక్షణాల్లోని ఏ లక్షణమూ కలిసి కలుషితం చేసే ఏ అవకాశమూ మిగల్చకుండా స్పష్టమయిన భావనను ముందుంచింది.

ఘనత, ప్రాముఖ్యత : ఈ కారణంగానే దైవసందేశహరుల (స) దృష్టిలో ఈ సూరాకు ఎంతో ప్రాముఖ్యం, మరెంతో మహత్తు ఉండేవి. ఆయన పలు రకాలుగా ముస్లిములకు దీని ప్రాముఖ్యాన్ని బోధించారు. వారు అత్యధికంగా దీన్ని పఠించాలని, ప్రజాసామాన్యంలో దీన్ని వ్యాపింపజేయాలనీ కోరారు. ఎందుకంటే ఇది ఇస్లామ్‌లోని ప్రప్రథమ మౌలిక విశ్వాసాన్ని (తౌహీద్ = దేవుని ఏకత్వం) వాలుగు చిన్న వాక్యాల్లో ఎవరిస్తుంది. అవి మనిషి మస్తిష్కంలో ఇట్టే నాటుకుపోతాయి. సులువుగా నోటికి వచ్చేస్తాయి. ప్రవక్త మహనీయులు (స) ఎవరిన సందర్భాలలో ఎవరిన విధాలుగా, ఈ సూరా దివ్యఖుర్‌ఆన్‌లో మూడవ వంతుకు సమానమని చెప్పినట్లు హదీసుల్లో అనేక ఉల్లేఖనాలున్నాయి. బుఖారీ, ముస్లిమ్, అబూదావూద్, నసాయి, తిర్మిజి, ఇబ్ను మాజా, ముస్నద్ అహ్మద్, తబ్రాని మొదలయిన గ్రంథాల్లో ఈ విషయాన్ని వెల్లడించే అనేక హదీసులు, అబూ సయీద్ ఖుద్రి, అబూ హురైరా, అబూ అయ్యూబ్ అన్సారీ, అబుద్దర్దా, ముఆజ్ బిన్ జబల్, జాబిర్ బిన్ అబ్దుల్లా, ఉబై బిన్ కఅబ్, ఉమ్ము కుల్సూమ్ బిన్తు ఉకబా బిన్ అబీ ముఅయిత్, ఇబ్ను ఉమర్, ఇబ్ను మస్ఊద్, కతాదా బిన్ నూ'మాన్, అనస్ బిన్ మాలిక్, అబూ మస్ఊద్ ప్రభృతులు (రజి అల్లాహు అన్‌హుమ్) ఉల్లేఖించినవి ఉన్నాయి.

వ్యాఖ్యాతలు ప్రవక్త మహనీయుని ఈ సూక్తికి ఎన్నో అర్థాలు చెప్పారు. కాని మా దృష్టిలో చాలా సాధారణమయిన స్పష్టమయిన విషయం ఏమిటంటే, ఖుర్‌ఆన్ బోధించే ధర్మానికి మూలం మూడు విశ్వాసాలు. ఒకటి దేవుని ఏకత్వం (తౌహీద్), రెండవది దైవదౌత్యం (రిసాలత్), మూడవది పరలోకం (ఆఖిరత్). ఈ సూరా స్వచ్ఛమయిన తౌహీద్‌ని ఎవరిస్తుంది గనక ప్రవక్త మహనీయులు దీన్ని ఖుర్‌ఆన్‌లో మూడవ వంతుగా పేర్కొన్నారు.

హజ్రత్ ఆయిషా (ర) ఉల్లేఖించిన ఈ హదీసు, బుఖారి, ముస్లిమ్ తదితర హదీసు గ్రంథాల్లో ఉటంకించారు. దాని ప్రకారం, దైవ సందేశహరులు (స) ఒక వ్యక్తిని ఒక పని మీద నాయకునిగా

నియమించి పంపారు. అతను ఈ ప్రయాణమంతటా ప్రతి నమాజ్‌లోనూ **'కుల్ హు వల్లాహు అహద్'** సూరా చివరగా పఠించే వాడు. తిరిగి వచ్చిన తరువాత అతని సహచరులు ఈ సంగతి చెప్పారు. అలా ఎందుకు చేసేవాడో అతన్ని అడగండి అని ఆయన (స) సలహా ఇచ్చారు. అడిగితే అతను, 'ఇందులో కృపాకరుడయిన స్వామి గుణ ప్రస్తావన ఉంది. అందువల్ల దాన్ని పఠించడం నాకు ఎంతో ఇష్టం' అని బదులిచ్చాడు. ప్రవక్త మహనీయులు (స) ఈ మాట విని ఇలా సెలవిచ్చారు: "అల్లాహ్ కూడా అతనంటే ఇష్టపడతాడని అతనికి చెప్పండి."

ఇలాంటిదే మరో ఉదంతం బుఖారిలో హజ్రత్ అనస్ ఉల్లేఖించారు. ఆయన ఇలా తెలిపారు, 'అన్సారుల్లో ఒకాయన 'కుబా' మస్జిద్‌లో నమాజ్‌కు నాయకత్వం వహించేవాడు. ఆయన ప్రతి రకా'త్‌లో **'కుల్ హు వల్లాహు'** పఠించి తరువాత మరే సూరా అయినా పఠించేవాడు. జనులు దాన్ని ఆక్షేపించారు, 'నీవు చేసేదేమిటీ, **కుల్ హు వల్లాహు** చదివిన తరువాత అది సరిపోదని మరే సూరానయినా దానితోపాటు కలుపుతున్నావా? ఈ పద్ధతి సరయినది కాదు. చదివితే ఇదొక్కటే చదువు లేకపోతే దాన్ని వదలి మరే సూరానయినా చదువు' అని అన్నారు. దానికి ఆయన, 'నేను దీన్ని వదల్లేను, మీకు ఇష్టమయితేనే నమాజ్ చేయిస్తాను, లేకపోతే ఇమామత్ (నమాజ్ నాయకత్వం) వదిలేస్తాను' అని బదులిచ్చాడు. కాని అతని స్థానంలో మరొకరిని నియమించడం కూడా జనులకు ఇష్టం లేదు, చివరికి వ్యవహారం దైవప్రవక్త (స) సన్నిధికి చేరింది. ఆయన (స) ఆ వ్యక్తిని, 'నీ సహచరులు ఎన్ను కోరుతున్న దాన్ని ఒప్పుకోవడానికి నీ అభ్యంతరం ఏమిటీ? ప్రతి రక'త్‌లోనూ ఈ సూరా చదవాలని ఎన్ను ప్రేరేపించిన విషయం ఏమిటి?' అని అడిగారు. దానికి ఆ వ్యక్తి, 'ఇదంటే నాకు చాలా ఇష్టం' అని అన్నాడు. దానికి దైవప్రవక్త ఇలా శుభవార్త తెలిపారు. 'దీని పట్ల నీ ప్రేమ ఎన్ను స్వర్గంలో ప్రవేశింపజేసింది.'

ఆయాతుహా ٤ (١١٢) سُوْرَةُ الْاِخْلَاصِ مَكِّيَّةٌ (٢٢) రకూఅహా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ۝١ اَللّٰهُ الصَّمَدُ ۝٢ لَمْ يَلِدْ ۙ وَلَمْ يُوْلَدْ ۝٣ وَلَمْ يَكُنْ لَّهٗ كُفُوًا اَحَدٌ ۝٤

ع ٤ ٣٤

4 ఆయత్‌లు | 112. అల్ ఇఖ్లాస్ | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 4 చెప్పు,[1] ఆయన అల్లాహ్,[2] ఒక్కడే ఒక్కడు.[3] అల్లాహ్ అందరిపట్ల నిరపేక్షాపరుడు, అందరూ ఆయన సమక్షంలో అగత్యపరులే.[4] ఆయనకూ సంతానం లేదు, మరాయనా ఎవ్వరికీ సంతానం కాదు.[5] మరే ఒక్కడూ ఆయనకు సహవర్తి కాడు.[6] ع ١

1. ఈ ఆదేశానికి ప్రప్రథమ సంబోధితులు దైవప్రవక్త (స). మీ ప్రభువు ఎవరు, ఎలాంటివాడు అని అయన్నే ప్రశ్నించడం జరిగింది. దానికి బదులుగా ఈ సమాధానం ఇవ్వండని కూడా ఆయనకే చెప్పడం జరిగింది. అయితే ఆయన (స) తరువాత ప్రతి విశ్వాసినీ ఇది సంబోధిస్తుంది. దైవప్రవక్త (స)ను ఇలా పలకమని ఆదేశించిన మాటనే ప్రతి విశ్వాసీ పలకాలి.

2. అంటే మీరు నా ప్రభువును గురించి తెలుసుకోగోరుతున్నారే, ఆయన మరెవరో కాదు, అల్లాహ్. ఇది ప్రశ్నించేవారికి తొలి సమాధానం. భావమేమిటంటే సమస్త ఆరాధ్యులను పదలి, మీ చేత ఆరాధన చేయించాలని నేనేదో కొత్త ప్రభువును తీసుకు రాలేదు. ఆయన, మీరు అల్లాహ్ అన్న పేరుతో ఎరిగిన ఆయనే. **'అల్లాహ్'** అరబ్బులకు అపరిచిత పదం కాదు. అత్యంత ప్రాచీన కాలం నుండి వారు విశ్వకర్తకు ఈ పదాన్నే ప్రయోగిస్తూ వచ్చారు. తమ ఇతర ఆరాధ్యులలో ఎవరికీ ఈ పేరును వర్తింపజేసేవారు కాదు. ఇతర ఆరాధ్యులకు **'ఇలాహ్'** అన్న పదం అక్కడ వాడుకలో ఉండేది. పైగా, అల్లాహ్ విషయంలో వారి నమ్మకాలు, అబ్రహ మక్కాపైకి దండెత్తినప్పుడు బహిరంగంగా వ్యక్తమయ్యాయి కూడా. అప్పుడు కాబా గృహంలో 360 దేవతా విగ్రహాలున్నాయి. కాని బహుదైవారాధకులు వాటినన్నింటినీ పదలి కేవలం అల్లాహ్‌నే ప్రార్థించారు, వచ్చిన విపత్తు నుండి విముక్తి కలిగించమని. అంటే ఈ విపత్కర ఘడియలో అల్లాహ్ తప్ప మరే ఇతర దేవుడూ వారికి సహాయ పడలేడని వారి అంతర్యాలకు బాగా తెలుసన్న మాట. కాబాలోని ఆ దేవతల కారణంగా దాన్ని వారు **'బైతుల్ ఆలిహా'** (దేవతల ఆలయం) అనలేదు. దానికి బదులుగా **'బైతుల్లాహ్'** (అల్లాహ్ గృహం) అనే పిలిచేవారు. అల్లాహ్‌ను గురించి అరేబియా బహుదైవారాధకుల నమ్మకం ఎలా ఉండేదో దివ్యఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల వివరించడం జరిగింది. ఉదాహరణకు :

"వాటిని ఎవరు సృష్టించారు అని నీవు వారినడిగితే వారి సమాధానం తప్పనిసరిగా అల్లాహ్ అనే వస్తుంది." (జుఖ్రుఫ్ : 87)

"భూమ్యాకాశాలను ఎవరు సృష్టించారో, సూర్యచంద్రాదుల్ని క్రమబద్ధం చేసినదెవరో అని నీవు వారినడిగితే వారు తప్పక అల్లాహ్ అనే బదులిస్తారు... ఆకాశాన్నుండి వాన కురిపించినదెవరని, తద్వారా చచ్చిపోయిన నేలను బతికించి లేపిందెవరని నీవు వారినడిగితే, వారు తప్పనిసరిగా అల్లాహ్ అనే సమాధానమిస్తారు" (అన్ కబూత్ : 61-63).

"వారి నడుగు, 'ఈ భూమి, అందులోని సమస్త చరాచర సృష్టి ఎవరిదో మీకేమయినా తెలిస్తే చెప్పండి' అని. వారు తప్పక,

ఇదంతా అల్లాహ్‌దే అని అంటారు. .... వారిని అడుగు, ఏడు ఆకాశాలకూ, మహోన్నత విశ్వ అధికారానానికీ స్వామి ఎవరని, వారు తప్పక 'అల్లాహ్' అనే అంటారు.....వారినడుగు, ప్రతి వస్తువుపైనా సర్వాధికారం ఎవరికి ఉందో, అందరికీ ఆశ్రయ మిచ్చేవాడెవడో, ఎవరికి ప్రతిగా ఇతరులెవరూ ఆశ్రయమివ్వలేరో మీకేమయినా తెలిస్తే చెప్పండని, వారు, ఇదంతా 'అల్లాహ్‌కే చెల్లుతుందనే సమాధానమిస్తారు" (మూ'మినూన్ : 84-89.

"వీరినడుగు, ఆకాశాన్నుండి, భూమి నుండి మీకు ఉపాధిని కల్పించేవాడెవడు? (మీకు ప్రాప్తమయిన) వినేశక్తి, చూసే శక్తి, ఎవరి అధీనంలో ఉన్నాయి? మృత స్థితి నుండి సజీవ స్థితిలోకి, సజీవ స్థితి నుండి మృతస్థితిలోకి తీసుకు వచ్చేవాడెవడు? ఈ విశ్వవ్యవస్థనంతటినీ నడిపేవాడెవడు? వీరు తప్పక బదులిస్తారు 'అల్లాహ్' మాత్రమేనని" (యూనుస్ : 31).

"మీరు ఓడలలోనెక్కి అనుకూల వాయువుల మధ్య సంతోష డోలికల్లో ఆనందభరితులయి ప్రయాణాలు చేస్తున్నప్పుడు అకస్మాత్తుగా ఎదురు గాలులు విజృంభిస్తే, అన్ని వైపుల నుండి అలల తాకిడి ఉధృతమయితే, తుఫానులో చిక్కుకున్నామని ప్రయాణీకులందరు భయవిహ్వలులవగా అప్పుడు అందరూ తమ ధర్మాన్ని కేవలం అల్లాహ్‌కు మాత్రమే ప్రత్యేకించుకుని ఆయన్నే వేడుకుంటారు, 'నీవు మమ్మల్ని ఈ పీడ నుండి కాపాడినట్లయితే మేము నీకు కృతజ్ఞులయిన దాసులమయి జీవిస్తాము' అని. కాని ఆయన వారిని కాపాడుకున్న తరువాత వారే సత్యానికి విముఖులయి భువిలో తిరుగుబాటుకు ఒడిగడతారు" (యూనుస్ : 22-23).

"సముద్రంలో మీ పైన ఆపద వచ్చిపడినప్పుడు ఆ ఒక్కడు తప్ప మరెవరెవరిని మీరు పిలుస్తారో వారందరూ మటుమాయమయి పోతారు. కాని ఆయన మిమ్మల్ని కాపాడి ఒడ్డుకు చేర్చిన తరువాత మీరు ఆయనకు విముఖులవుతారు" (బనీ ఇస్రాయీల్ : 67).

ఈ ఆయత్‌ల వల్ల తెలిసేదేమిటంటే, జనులు దైవప్రవక్తను, నీవు ఆరాధన, సేవలకై మమ్మల్ని ఆహ్వానించే నీ ప్రభువు ఎవడు, ఎలాంటివాడు అని అడిగినప్పుడు వారికి సమాధానంగా هُوَ اللّٰهُ 'ఆయన అల్లాహ్' అని చెప్పడం జరిగింది. ఈ సమాధానం వల్ల - మీరు స్వయాన మీకూ, విశ్వాన్నంతటికీ కర్త, స్వామి, ఉపాధి ప్రదాత, నిర్వహణాధికారి అని ఎవరిని సమ్ముతారో, కఠిన సమయం ఆసన్నమయినప్పుడు అన్ని దైవాలను వదలి సహాయం కొరకు ఎవరికి మొరపెట్టుకుంటారో, అయనే నా ప్రభువు. ఆయన ఆరాధనకే మిమ్మల్ని పిలుస్తున్నాను అనే వివరణ ఉంది. ఈ సమాధానంలో పరమ ప్రభువు అల్లాహ్ పరిణత గుణాలన్నీ సహజంగా వచ్చేస్తాయి. ఎందువల్లనంటే విశ్వానికి కర్త, దాని నిర్వహణ, వ్యవహారాలను చక్కబెట్టేవాడు, అందులోని సకల సృష్టిరాశికి భుక్తినిచ్చేవాడు, కష్టకాలంలో తన దానుల్ని ఆదుకునేవాడు, అలాంటి స్వామి సజీవుడు కాకపోవడం, సర్వం వినేవాడు, చూసేవాడు కాకపోవడం, పరమ శక్తి మాన్యుడు కాకపోకవడం, అన్నీ ఎరిగిన వాడు, వివేచనాపరుడు కాకపోవడం, కరుణామయుడు, ఉదార స్వభావుడు కాకపోవడం, అన్నింటిపైనా, అందరి మీదా నియంత్రణ కలవాడు కాకపోవడం అన్నది మూలతః ఊహించనలవికాని విషయం.

3. వ్యాకరణం రీత్యా هُوَ اللّٰهُ اَحَدٌ 'హు వల్లాహు అహద్' అన్న పదాలకు పండితులు అనేక రూపాల్లో అర్థాలు చెప్పారు. కాని మా దృష్టిలో వాటిలోకెల్లా ఇక్కడ బాగాసరిపోయే రూపంలో ఈ వాక్యానికి అర్థం, (ఎవరి గురించయితే మీరు ప్రశ్నిస్తున్నారో) 'ఆయన అల్లాహ్, (ఆయన) ఒక్కడే ఒక్కడు.' మరో అర్థం కూడా కావచ్చు. అది కూడా భాష రీత్యా సరయినదే: 'ఆ అల్లాహ్ ఒక్కడే.'

ఇక్కడ మొట్టమొదట తెలుసుకోవలసిన విషయం ఈ వాక్యంలో అల్లాహ్‌కు **అహద్** అనే పదం ప్రయోగించిన తీరు అరబీ భాషలోనే అసాధారణమయిన ప్రయోగం. సాధారణంగా ఈ పదాన్ని మరో దానితో సంబంధాన్ని తెలుపుతూనే ప్రయోగిస్తారు. ఉదాహరణకు, يَوْمُ الْاَحَد **యౌముల్ అహద్** - "వారంలో మొదటి దినం" లేదా فَابْعَثُوْٓا اَحَدَكُمْ **ఫబ్అసూ అహదకుమ్**- 'మీ మనిషి నొకడిని పంపండి.' లేదా నకారభావంలో వాడతారు مَا جَآءَنِيْ اَحَدٌ **మా జాఅ నీ అహద్** - 'నా వద్దకు ఏ ఒక్కడూ రాలేదు' లేదా ప్రశ్నార్థక వాక్యంలో ప్రయోగిస్తారు هَلْ عِنْدَكَ اَحَدٌ **హల్ ఇన్దక అహద్** - నీ వద్ద ఎవరయినా ఉన్నారా? ఇలాగే اِنْ جَآءَكَ اَحَدٌ **ఇన్ జాఅక అహద్** - నీ వద్దకు ఎవరయినా వస్తే ..... అనే షరతుతో కూడిన భావంలో వాడతారు.

లేదా గణనలో వాడతారు, **اَحَدِ اِثنَانِ** అహదున్, ఇస్నాన్– ఒకటి, రెండు. **اَحَدَ عَشَرَ** అహద అష్ర – పదకొండు – ఈ ప్రయోగాలు తప్ప ఖుర్ఆన్ అవతరణకు పూర్వం అరబీ భాషలో **'అహద్'** అనే పదం గుణవాచకంగా ఏ వ్యక్తికి గాని లేదా ఏ వస్తువుకు గాని ప్రయోగించినట్లు ఒక్క దృష్టాంతం కూడా దొరకదు. ఖుర్ఆన్ అవతరణ తరువాత ఈ పదం కేవలం అల్లాహ్ అస్తిత్వానికి మాత్రమే ప్రయోగించడం జరిగింది. మరెవ్వరికీ ఎప్పుడూ ప్రయోగించడం జరగలేదు. ఈ అసాధారణ ప్రయోగం వల్ల ఒక్కడే అవడం, ఏకైకుడు కావడం అల్లాహ్‌కే చెందిన ప్రత్యేక గుణం అనీ, ఉనికి గల మరే వస్తువుకూ ఈ గుణం లేదని ద్యోతకమవుతోంది. ఆయన ఒక్కడు, ఆయనకు మరొక సమాను డెవడూ లేడు.

తరువాత, బహుదైవారాధకులు, గ్రంథవహులు దైవసందేశహరుల (స)తో ఆయన ప్రభువును గురించి వేసిన ప్రశ్నల్ని దృష్టిలో ఉంచుకుని **హువల్లాహ్** అన్న తరువాత **అహద్** అని చెప్పి ఆ ప్రశ్నలకు ఎలా సమాధానం ఇవ్వటం జరిగిందో గమనించండి.

మొదటిది, ఆయన ఒక్కడే ప్రభువు, ఆయన ప్రభుసత్తాలో మరొకరెవరి భాగస్వామ్యమూ లేదు. ప్రభువు (స్వామి, పోషకుడు) అయినవాడే ఆరాధ్యుడు కాగలడు గనుక ఆరాధ్య భావంలోనూ ఆయనకు మరొకడు సహవర్తిలేడు.

రెండవది, ఆయన ఒక్కడే విశ్వానికి కర్త. ఈ సృష్టిక్రియలో మరెవరూ ఆయనకు తోడు లేరు. ఆయన ఒక్కడే రాజ్యాధికారానికి స్వామి, విశ్వవ్యవస్థకు నిర్వాహకుడు, తన సృష్టిరాశికి భుక్తినిచ్చే వాడు, ఆవద్దాంధవుడు, మొరలాలకించేవాడు, దైవత్వపు ఈ కార్యకలాపాల్లో – ఇవన్నీ అల్లాహ్ చేసే కార్యాలని మీరున్నూ అంగీకరిస్తారు – ఖచ్చితంగా మరొకరికి ఎలాంటి భాగంలేదు.

మూడవది, ఆయన దేనితో రూపొందాడని, ఆయన వంశావళి ఏదని, ఆయన లింగమేదని (ఆడా, మగా?), ప్రపంచం ఆయనకు ఎవరి నుండి వారసత్వంగా సంక్రమించిందని, ఆయన తరువాత ఆయనకు వారసులెవరని కూడా వారు అడిగారు గనక ఈ ప్రశ్నలన్నింటికీ పరమ ప్రభువు అల్లాహ్‌కు ఒక్క పదం, **'అహద్'** ప్రయోగించి సమాధానమివ్వడం జరిగింది. భావమేమిటంటే, (1) ఆ ఒక్క దైవమే నిత్యం ఉన్నాడు సదా ఉంటాడు; ఆయనకు పూర్వమూ ఏ దేవుడు లేడు ఆయన తరువాతా మరే దైవమూ లేడు. (2) దేవుళ్ళ రాశి అనేది ఒకటి ఉండి ఆయన అందులో ఒక సభ్యుడు కాడు, ఆయన ఒక్కడే దేవుడు, ఆయన రాశికి చెందినవాడు మరెవడూ లేడు. (3) ఆయన అస్తిత్వం కేవలం **వాహిద్** (ఒక్కటి) మాత్రమే కాదు అది **'అహద్'** (ఒక్కటే అయినది) కూడా; అందులో ఏ విధంగా చూసినా బహుత్వపు ఛాయ కూడా లేదు. ఆయన కొన్ని అంశాల మిశ్రమం కాదు – దాని విశ్లేషణ, విభజన సంభవమవడానికి. దానికి ఆకారం, రూపం ఏదీలేదు, అది ఏ చోటనయినా ఉండటమో లేదా అందులో మరేదయినా ఉండటమో సంభవం కాదు, దానికి రంగు, అవయవాలు, దిశ, గమనం ఉండవు, అందులో పరివర్తనం, మార్పు జరగదు; అన్ని విధాల బహుత్వాల నుండి పరిశుద్ధం, పవిత్రమయింది ఆ ఒక్క అస్తిత్వమే. అదే సకల విధాలా **అహద్** కాగలిగింది.

ఇక్కడ మరో విషయం కూడా బాగా గుర్తుంచుకోవలసి ఉంది. అరబీ భాషలో **వాహిద్** అనే పదం, అచ్చంగా మనం తెలుగులో 'ఒకటి' అనే పదాన్ని వాడినట్టే వాడతారు. పెద్ద పెద్ద బహుత్వాలతో కూడుకున్న సమూహానికి కూడా దాని సామూహిక స్థితిని బట్టి **వాహిద్** లేదా ఒకటి అని చెప్పడం జరుగుతుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి, ఒక జాతి, ఒక దేశం, ఒక ప్రపంచం, ఒక విశ్వం వగైరా. అలాగే ఒక సమూహంలోని ఒక్కో అంశాన్ని కూడా ఒకటిగానే పరిగణిస్తారు. కాని **اَحَد అహద్** అనే పదం అల్లాహ్‌కు తప్ప మరెవరికీ ప్రయోగించడం జరగదు. దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ కొరకు **وَاحِد వాహిద్** అనే పదం ప్రయోగించిన ప్రతిచోటా **اِلٰہٌ وَاحِد** ఒకే **ఆరాధ్యుడు,** **يَا اَللّٰهُ الْوَاحِدُ الْقَهَّار** అందరినీ స్వాధీనం చేసుకోగల ఒకే **అల్లాహ్** అన్న ప్రయోగాలు కానవస్తాయి. కేవలం **వాహిద్** అనే ప్రయోగం కానరాదు. ఎందుకంటే ఈ పదం అనేక బహుత్వాలు గల పదార్థాలకు కూడా వాడటం కద్దు. దీనికి భిన్నంగా **అహద్** అన్న పదం కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే ప్రత్యేకంగా ప్రయోగించడం జరిగింది. ఎందువల్లనంటే ఉనికిలో ఆ ఒక్క శక్తి మాత్రమే ఏ విధంగానూ బహుత్వం లేనిది. దాని ఏకత్వం సర్వవిధాలా సంపూర్ణమయింది.

4. మూలంలో اَلصَّمَد సమద్ అనే పదం ప్రయోగించడం జరిగింది. దాని ధాతువు అరబీ భాషలో ص-م-د ఈ ధాతువు నుండి ఉద్భవించే పదాలను చూస్తే దాని అర్థంలోని విస్తృతి బోధపడుతుంది.

అస్సమ్దు = సంకల్పించడం, ఘనమయిన ఎత్తు ప్రదేశం, పీఠభూమి, యుద్ధంలో ఆకలిదప్పులు కాని వ్యక్తి, ఎవని వైపునకు అవసరం కలిగినప్పుడు జనం మరలుతారో ఆ నాయకుడు.

అస్సమదు = ప్రతి వస్తువులోని ఎత్తయిన భాగం, తనకు పైన మరెవరూ లేనటువంటి వ్యక్తి, ఎవని విధేయతను పాటిస్తూ, ఎవని జోక్యం లేకుండా ఏ వ్యవహారమూ పరిష్కరించబడదో అటువంటి నాయకుడు, అవసరమున్నవారు అతని వైపునకు మరలేటటువంటి నాయకుడు, నుస్థిరుడు, ఉన్నతుడు; వెలితి, కొరత లేనటువంటి, ఏదీ బయటికి రాని మరేదీ చొరబడజాలని దృఢ పదార్థం, యుద్ధంలో ఆకలి దప్పులు కాని వ్యక్తి.

అల్ ముస్మదు = మడతలేని దృఢ పదార్థం.

అల్ ముసమ్మదు = పో సంకల్పించిన గమ్యస్థానం, ఎలాంటి బలహీనత లేని దృఢ పదార్థం.

బైతు ముసమ్మదున్ = అవసరమేర్పడినప్పుడు ఏ ఇంటి వైపునకు మరలుతారో ఆ ఇల్లు.

బినాఉ ముస్మదున్ = ఎత్తయిన కట్టడం.

సమదహూ వ సమద ఇలైహి సమ్దన్ = ఆ వ్యక్తి వైపునకు వెళ్ళే సంకల్పం చేశాడు.

అస్మద ఇలైహిల్ అమ్ర = వ్యవహారం అతనికి అప్పగించారు, వ్యవహారం అతని ముందుంచడం జరిగింది, వ్యవహారంలో అతన్ని విశ్వసించడం జరిగింది. (సిహాహ్, కామూస్, లిసానుల్ అరబ్)

ఈ శాబ్దిక అర్థం కారణంగా **'అల్లాహుస్సమద్'** అనే అయత్‌లోని **'అస్సమద్'** అనే పదాన్ని గురించి సహచరులు, అనుచరులు, తరువాతి పండితులు చేసిన వ్యాఖ్యానాలను క్రింద పొందుపరుస్తున్నాము:

- హజ్రత్ అలి, ఇక్రిమ, కఅబె అహ్బార్ : اَلصَّمَد **'సమద్'** అంటే తనకు పైన మరే పెద్దవాడు లేనివాడు.
- హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్, హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్, అబూ వాయిల్ షకీక్ బిన్ సలమ : పరిపూర్ణ నాయకత్వం, వరిణతి చెందిన నాయకత్వం గల నాయకుడు.
- ఇబ్ను అబ్బాస్ మరో సూక్తి : اَلصَّمَد **'సమద్'** అంటే, జనులు ఏదయినా ఆపదలో, ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు సహాయానికి అతని వైపునకు మరలే వ్యక్తి. మరో సూక్తి ననుసరించి, 'తన నాయకత్వంలో, తన శ్రేష్ఠతలో, తన మహత్తులో, తన సహిష్ణుతా భావంలో, తన సహనశక్తిలో, తన జ్ఞాన సంపదలో, తన వివేచనా తత్పరతలో పరిపూర్ణుడయిన నాయకుడు.'
- హజ్రత్ అబూ హురైరా : అందరిపట్ల నిరపేక్షాపరుడు, అందరూ అతన్నుండి అపేక్షించేవారయి ఉన్నటువంటి వాడు.
- ఇక్రిమ చెప్పిన ఇతర సూక్తులు : 'అందులో నుంచి ఎన్నడూ ఏ వస్తువూ వెలికి రాలేదు, రాదు కూడా.' 'తినడు, త్రాగడు'. ఈ అర్థాన్ని స్ఫురించే మాటలే షఅబి, ముహమ్మద్ బిన్ కఅబ్ అల్ కుర్దీ కూడా చెప్పినట్లు తెలుస్తోంది.
- సుద్దీ : 'తమకు కావలసిన వాటిని పొందడానికి జనం ఎవని వద్దకు పో సంకల్పిస్తారో, మరెవరి సహాయాన్ని ఆపదలో అర్థిస్తారో ఆయన.'
- సయీద్ బిన్ జుబైర్ : 'తన గుణగణాల్లో ఆచరణల్లో పరిపూర్ణుడయినవాడు.'
- రబీ'బిన్ అనస్ : 'ఎలాంటి ఆపదకు గురికానివాడు.'
- ముకాతిల్ బిన్ హయ్యాన్ : 'ఎలాంటి లోపం లేనివాడు.'
- ఇబ్ను కైసాన్ : 'మరెవరికీ లేనటువంటి గుణవిశేషాలు కలవాడు.'

- హసన్ బస్రీ, కతాద : 'నిత్యుడు, అసంతుడు. ఇలాంటి అర్థాన్నిచ్చే భావాలే ముజాహిద్, మామర్, ముర్రతుల్ హమ్దాని ప్రకటించినట్లు తెలుస్తోంది.
- ముర్రతుల్ హమ్దాని చెప్పినట్లు మరో అభిప్రాయమూ ఉంది, 'తన ఇష్టం ప్రకారం ఏ నిర్ణయమయినా గైకొనేవాడు, ఏ పనయినా చేసేవాడు, అతని ఆదేశం నిర్ణయాలను పునఃపరిశీలించేవాడు మరెవడూ లేనటువంటివాడు.'
- ఇబ్రాహీమ్ నఖయీ : 'తమ అవసరాల నిమిత్తం ప్రజలు ఎవరి వద్దకు మరలుతారో అతను.'
- అబూ బక్రుల్ అన్బారి: **'సమద్'** అంటే తనకన్నా పెద్ద మరో నాయకుడు లేనటువంటి నాయకుడు, జనం తమ అవసరాల పరిపూర్తి కొరకు, తమ వ్యవహారాల పరిష్కారం కొరకు మరలే నాయకుడు అనే భావంలో నిఘంటుకారుల మధ్య భేదాభిప్రాయం లేదు.' దాదాపు ఇలాంటి అభిప్రాయమే అజ్జజ్జాజ్ వ్యక్తం చేశారు. **'సమద్'** అంటే నాయకత్వం అన్నది తనతోనే అంతమయిపోయినవాడు, ప్రతి ఒక్కడూ ఎవని వద్దకు తన అవసరాల నిమిత్తం మరలుతాడో అతడు.'

ఇక కాస్త పరిశీలనగా చూడండి, మొదటి వాక్యంలో اَللّٰهُ اَحَد **'అల్లాహు అహద్'** అనడం ఎందుకు జరిగిందో, ఈ వాక్యంలో اَللّٰهُ الصَّمَد **'అల్లాహుస్సమద్'** అనడానికి కారణ మేమిటో. అహద్ అన్న పదం గురించి మేము చెప్పాము, అది కేవలం అల్లాహ్‌కు మటుకే ప్రత్యేకం అని. మరొకరికి ఈ మాట అసలు ప్రయోగించడమే జరగదు. అందువల్ల దాన్ని اَحَدٌ **'అహదున్'** అన్న సాధారణ రూపంలో వాడటం జరిగింది. (అంటే 'అలిఫ్ లామ్' అక్షరాలు, ఇంగ్లీషులో The మాదిరిగా చేర్చి ప్రయోగించలేదు – అను.). కాని **'సమద్'** అన్నది ఇతర సృష్టితాలకు కూడా ప్రయోగించడం జరుగుతుంది గనక اَللّٰهُ صَمَدٌ **అల్లాహు సమదున్** అనడానికి బదులు اَللّٰهُ الصَّمَد **'అల్లాహుస్సమద్** అని ప్రయోగించడం జరిగింది. దానికి, అసలు, వాస్తవ **'సమద్'** అల్లాహ్ మాత్రమే అని అర్థం వస్తుంది. సృష్టిలో ఎవరయినా ఏదో ఒక స్థితిలో **'సమద్'** అయినప్పటికీ మరో స్థితిలో అతడు **'సమద్'** కాజాలడు. ఎందుకంటే అతడు నశ్వరుడే, అంతం కాని వాడు కాడు. అతడు విశ్లేషణీయుడు, విభజనీయుడు, మిశ్రమం; ఎప్పుడయినా అతని వేర్వేరు అంశాలు విచ్ఛిన్నం కావచ్చు. కొన్ని సృష్టితాలు అతనికింద అపేక్ష గలవయితే అతను మరికొన్నింటి పట్ల అపేక్ష గలవాడు. అతని నాయకత్వం తెచ్చిపెట్టుకున్నది, స్వతహాగా వచ్చినది కాదు. అతడు ఒకరికన్నా అధికుడయితే అతని కన్నా అధికులు మరెవరయినా ఉన్నారు. కొన్ని సృష్టితాల కొన్ని అవసరాలనే అతను తీర్చగలడు కాని అన్ని సృష్టితాల సకల అవసరాలను తీర్చడం సృష్టిరాశిలో దేనికీ సాధ్యపడదు. దీనికి భిన్నంగా అల్లాహ్ నిరపేక్షాపరత్వం صَمَدِيَّت **'సమదియ్యత్'** సర్వ విధాలా సంపూర్ణమయినదే. సకల ప్రపంచానికీ ఆయన పట్ల అపేక్ష ఉంది కాని ఆయనకు ఎవరి పట్లనూ ఎలాంటి అపేక్ష లేదు. ప్రపంచంలోని ప్రతి వస్తువు తన మనుగడ, తన అవసరాలు అగత్యాల కోసం చేతనంగానో అచేతనంగానో ఆయన వైపునకు మరలవలసిందే. అందరి అవసరాలను తీర్చేవాడు ఆయనే. ఆయన అనశ్వరుడు, అసంతుడు, ఉపాధినిచ్చే వాడే కాని తీసుకునేవాడు కాడు; ఆయన ఒక్కడు, అమిశ్రితుడు, విశ్లేషణ విభజనలకు అతీతుడు. విశ్వవ్యవస్థ అంతటా ఆయన నాయకత్వం ఆవరించి ఉంది, ఆయన అందరికన్నా అధికుడు. అందువల్ల ఆయన కేవలం **'సమదున్'** కాదు اَلصَّمَد **'అస్సమద్'** అంటే ఆయన ఒక్కడే వాస్తవంగా అన్ని విధాలా నిరపేక్షాపరత్వ గుణాన్ని సంపూర్ణంగా, పరిపూర్ణంగా కలిగి ఉన్నవాడు.

ఆయన اَلصَّمَد **'అస్సమద్'** అయినందువల్ల తప్పనిసరిగా ఆయన ఒక్కడే ఒక్కడయి, ఏకైకుడయి ఉండాలి. ఎందువల్లనంటే ఎవరిపట్లనూ ఎలాంటి అపేక్షాలేనివాడు, అందరూ ఆయన అవసరమే కలిగిన వారయి ఉండేటటువంటి వాడు ఒక్కడే కాగలడు. ఇద్దరు లేదా ఇద్దరికన్నా అధికంగా ఉంటే వారు 'అందరి' ఎడల నిరపేక్షా పరులయి ఉండలేరు. అలాగే 'అందరి' అవసరాలను తీర్చే వారు కూడా కాలేరు. ఆయన اَلصَّمَد **'అస్సమద్'** అయి వుండటం మూలాన ఆయన ఒక్కడే ఆరాధ్యుడయి ఉండటం కూడా తప్పనిసరి అవుతుంది. మనిషి తనకు ఎవరి అవసరముంటుందో ఆయన్నే ఆరాధిస్తాడు. ఆయన తప్ప మరొకడు ఆరాధ్యుడు కారాదన్నది కూడా తప్పనిసరి అవుతుంది. అవసరాలను తీర్చే శక్తి, అధికారాలే లేనివానిని బుద్ధి గలవాడెవడూ ఆరాధించడు, సేవించడు.

5. బహుదైవారాధకులు అన్ని కాలాల్లోనూ దైవత్వపు భావనను సంకుచితంగా రూపొందించుకున్నారు. మానవుల్లా దేవతలూ ఒక వర్గమన్న భావనను అవలంబించారు. ఆ వర్గంలో అనేక దేవతలుంటారు. వారిలో పెళ్ళి పేరంటాలు కూడా జరుగుతాయి. పునరుత్పత్తి కూడా సాగుతూ ఉంటుంది. ఈ అజ్ఞానపు భావనకు విశ్వ ప్రభువు అల్లాహ్ కూడా అతీతుడు కాదని వారు భావించారు. ఆయనకూ సంతానాన్ని అంటగట్టారు. కాగా దివ్యఖుర్‌ఆన్‌లో అరబ్బుల ఈ విశ్వాసాన్ని వివరించడం జరిగింది. వారు దైవదూతల్ని అల్లాహ్ కుమార్తెలుగా భావించేవారు. దైవప్రవక్తల అనుచర సముదాయాలు కూడా ఈ అజ్ఞానపు భావాన్ని తప్పించుకోలేకపోయాయి. వారిలో కూడా ఒక మహనీయ మానవుడ్ని అల్లాహ్ కుమారునిగా భావించే విశ్వాసం చోటు చేసుకుంది. ఈ విభిన్న మూఢ సమ్మకాల్లో రెండు విధాల భావనలు సదా కలిసిపోయేవి. కొందరేమో, తామూ అల్లాహ్ సంతానంగా భావించే అస్తిత్వాలు ఆ పరిశుద్ధ ఉనికికి అనువంశిక సంతానమని ఎంచారు. మరికొందరేమో తాము అల్లాహ్ కుమారునిగా భావించే ఆయనను అల్లాహ్ తన పెంపుడు కొడుకుగా చేసుకున్నాడని ప్రకటించారు. వారిలో ఎవ్వరికీ, ఎవరినీ అల్లాహ్ తండ్రిగా (దైవం మన్నించుగాక) ప్రకటించే ధైర్యం కలగలేదు. అయినప్పటికీ ఒకరిని గురించి, ఆయన పునరుత్పత్తికి అతీతుడు కాడు అని భావించిన తరువాత, ఆయనదీ మానవునిలా సంతానం పుట్టే వ్యక్తిత్వమే అని, ఆయన సంతానహీనుడయితే ఎవరినయినా పెంపకానికి తీసుకోవలసి వస్తుందని భావించినట్లయితే ఆ తరువాత, మానవ మస్తిష్కం ఆయన కూడా ఎవరికయినా జన్మించిన సంతానమేమో అనే అనుమానానికి గురికాకుండా ఉండదు. అందువల్లనే దైవప్రవక్త (స)ను అడిగిన ప్రశ్నల్లో ఒక ప్రశ్న ఆయన వంశావళి ఏదీ? అన్నది. రెండవది ఆయన ప్రపంచ వారసత్వాన్ని ఎవరి నుండి గ్రహించాడు, ఆయన తరువాత ఆయన వారెనులెవరవుతారు? అన్నది.

ఈ అజ్ఞానపు భ్రమలను విశ్లేషిస్తే తేలేదేమిటంటే ఈ భ్రమల్ని ఒప్పుకున్నట్లయితే హేతుబద్ధంగా మరికొన్ని విషయాలను కూడా తప్పనిసరిగా ఋజువు చేసుకోవలసి ఉంటుంది :

ఒకటి, దేవుడు ఒక్కడు కాడు, దేవతల ఒక వర్గం ఉండాలి. దాని వ్యక్తులు దైవత్వపు గుణాలు, క్రియలు, అధికారాలలో భాగస్వాములయి ఉండాలి.

రెండు, సంతానం అన్న భావన స్త్రీ పురుషుల కలయికను కాదని ఋజువు చేయలవి కానిది. ఆ భావనలో తల్లిదండ్రుల నుండి ఒక పదార్థం బయలువెడలి శిశువు రూపం ధరించడం కూడా అనివార్యం. అందువల్ల అల్లాహ్‌కు సంతానాన్ని ఋజువు చేస్తే ఆయన (దైవం మన్నించుగాక!) ఓ భౌతిక, శారీరక అస్తిత్వం అని ఒప్పుకోవలసి వస్తుంది. ఆయన రాశికే చెందిన భార్యను కూడా ఋజువు చేయవలసి వస్తుంది, ఆయన శరీరం నుండి ఒక పదార్థం వెలువడుతుందని కూడా ఒప్పుకోవలసి వస్తుంది.

మూడు, పునరుత్పత్తి ఉన్నదంటే దానికి మూలకారణం వ్యక్తులు నశ్వరులు, వారి రాశిని నిలబెట్టడానికి వారికి సంతానం కలగటం అనివార్యమవుతుంది. దాని ద్వారానే వారి సంతతి కొనసాగుతుంది. కనుక అల్లాహ్‌కు సంతానం ఉందని ఒప్పుకుంటే ఆయన స్వయంగా (దైవం మన్నించుగాక) నశ్వరుడు అని సదా ఉండేది దేవీదేవతల సంతానమే కాని దేవుడు కాడు అని కూడా ఒప్పుకోక తప్పదు. పైగా దాని వల్ల అనివార్యమయ్యే మరొక విషయం, సకల నశ్వర వ్యక్తుల్లా (దైవం మన్నించుగాక) దైవానికీ ఒక ఆది, ఒక అంతం అంటూ ఉండటం. ఎందువల్లనంటే సంతానోత్పత్తి ఆధారంగా మనుగడ సాగించే రాశుల వ్యక్తిత్వాలు అనాదీ కావు అనంతమూ కావు.

నాలుగు, ఎవరినయినా పెంపకానికి తీసుకోవడంలో గల ఉద్దేశ్యం, సంతానం లేని వ్యక్తి తన జీవితంలో ఒక సహాయకుడు కావాలని, తన తరువాత ఒక వారసుడు కావాలని కోరుకోవడం. కనుక అల్లాహ్ ఎవరినయినా పెంపకానికి తీసుకున్నాడనడం నశ్వరులయిన మానవులకు ఉండే బలహీనతలన్నీ ఆయనకు అంటగట్టడమే అవుతుంది.

ఈ భ్రమలు ఋజువుల మూలమే ఎగిరిపోతుంది అల్లాహ్‌ను **అహద్, అస్ సమద్** అన్న తరువాత. కాని ఆ తరువాత 'ఆయనకు ఏ సంతానమూ లేదు, ఆయన ఎవరి సంతానమూ కాదు' అని చెప్పడం వల్ల ఈ విషయంలో మరే అనుమానానికి తావే మిగులదు. పైగా దైవత్వం విషయంలో ఈ భావనలు బహుదైవారాధనకు అతి ముఖ్యమయిన కారణాలు కావడం చేత అల్లాహ్ కేవలం ఇఖ్లాస్ సూరాలోనే వాటిని ఖచ్చితంగా, విస్పష్టంగా

ఖండించడంతో పదలలేదు, ఇంకా అనేక చోట్ల ఈ విషయాన్ని విభిన్న రీతుల్లో చెప్పడం జరిగింది. తద్వారా జనులు యదార్థాన్ని గ్రహించగలగాలని. ఉదాహరణకు చూడండి.

★ అల్లాహ్ అయితే ఒక్కగానొక్క దైవం. ఆయనకు సంతానం ఉండటం అన్న విషయానికి ఆయన అతీతుడు, పరిశుద్ధుడు. ఆకాశాల్లో ఉన్నదీ భూమిలో ఉన్నదీ అంతా ఆయనకు చెందినదే. (అన్ నిసా : 171)

★ బాగా వినండి, అల్లాహ్‌కు సంతానముందని వీరు చెప్పేది కేవలం కల్పితం. వాస్తవానికి వీరు చెప్పేది పచ్చి అబద్ధం. (అన్ సాఫ్ఫాత్ : 151, 152)

★ వీరు అల్లాహ్‌కు, దైవదూతలకు మధ్య అనువంశిక సంబంధాన్ని కల్పించి పెట్టారు. నిజానికి దైవదూతలకు బాగా తెలుసు, వీరంతా అపరాధుల్లా హాజరుపరచబడతారని. (అన్ సాఫ్ఫాత్ : 158)

★ జనులు ఆయన దానుల్లోనే కొందరిని ఆయనలోని అంశంగా ఎంచారు. యదార్థంలో మనిషి పరమ కృతఘ్నుడు. (అజ్ జుఖ్‌రుఫ్ : 15)

★ ప్రజలు జిన్నుల్ని అల్లాహ్‌కు సహవర్తులుగా భావించారు, వాస్తవంగా ఆయన వాటి స్రష్ట. వారు ఎలాంటి జ్ఞానం లేకుండానే ఆయనకు కొడుకులూ కూతుళ్ళూ కల్పించుకున్నారు. వాస్తవానికి ఆయన పరిశుద్ధుడు, వారు చెప్పే మాటలకు అతీతుడు. ఆయన భూమ్యాకాశాలను పుట్టించిన వాడు. ఆయనకు ఎవడయినా కొడుకు ఎలా అవుతాడు – ఆయనకు సహచారిణియే లేనప్పుడు? ప్రతి దాన్నీ పుట్టించినది ఆయనే. (అల్ అన్ ఆమ్ : 100, 101)

★ కరుణామయుడయిన దైవం ఎవరినో కుమారుడుగా చేసుకున్నాడని వీరు అంటున్నారు. ఆయన పరిశుద్ధుడు. (వీరు ఎవరినయితే ఆయన సంతానమని అంటున్నారో) వారంతా ఆయన దానులు, గౌరవం పొందినవారు. (అల్ అన్బియా : 26)

★ అల్లాహ్ ఎవరినో తన కొడుకుగా చేసుకున్నాడని వీరంటున్నారు. పరిశుద్ధుడాయన, ఆయన అన్నింటికీ అతీతుడు ఆకాశాల్లో ఉన్నదీ భూమి మీద ఉన్నదీ అంతా ఆయనకు చెందినదే. మీరు పలికే దానికీ మీ వద్ద ఆధార మేముందనీ? మీకు తెలియని విషయాలను మీరు అల్లాహ్‌ను గురించి ఆపాదిస్తారా? (యూనుస్ : 68)

★ ప్రవక్తా వలకండి, స్తవనీయుడు ఆ ప్రభువు, ఆయనెవరినీ కుమారుడుగా చేసుకోలేదు, ఏ రాజూ ఆయనకు సహవర్తుడు కాడు, ఎవరయినా ఆయనకు వెన్నుదన్నుగా నిలువడానికి ఆయన అశక్తుడూ కాడు. (బనీ ఇస్రాయీల్ : 111)

★ అల్లాహ్ ఎవరినీ కుమారుడుగా చేసుకోలేదు, మరే దేవుడూ ఆయనకు తోడు లేదు. (అల్ మూమినూన్ : 91)

ఈ ఆయత్‌లలో, దైవానికి స్వంత సంతానాన్నీ లేదా దత్తత తీసుకున్న సంతానాన్నీ ప్రతిపాదించే వారందరి విశ్వాసాన్ని ఖండించటం జరిగింది. ఆ విశ్వాసం తప్పయినదనడానికి గల ఆధారాలను సయితం వివరించడం జరిగింది. ఇవీ, వీటితోపాటు ఈ విషయాన్నే స్పష్టపరిచే దివ్యఖుర్‌ఆన్‌లోని అనేక ఆయత్‌లు ఇఖ్లాస్ సూరాని అతి ఉత్తమంగా వ్యాఖ్యానిస్తాయి.

6. మూలంలో **كُفُو కుఫువ్** అనే పద ప్రయోగం ఉంది. దాని అర్థం, పోలినది, ఉపమానం, ఉదాహరణ, సరితూగగలది, సమానమయినది అని. నికాహ్ విషయంలో **కుఫువ్** అన్న పదం మన ప్రాంతాల్లో ప్రయోగంలో ఉంది. దాని భావం వధూవరులు సామాజికంగా సరయిన జోడీగా ఉండాలన్నది. ఈ ఆయత్ అర్థం, విశ్వమంతటిలో, అల్లాహ్‌కు సమానమయినవాడు, ఆయనతో సరితూగగలవాడు, తన గుణాలు, క్రియలు, అధికారాల్లో ఆయనతో ఏ స్థాయిలోనయినా పోలినవాడు మరొకడు లేడు, ఎప్పుడూ ఉండలేడు, మరెన్నడూ ఉండబోడు అని.

ప్రవేశిక

ముఅవ్విజతైన్

113. అల్ ఫలక్ 114. అన్ నాస్

పేరు : ఖుర్‌ఆన్‌లోని ఈ రెండు చివరి సూరాలు దేనికదే స్వతంత్రం అయినప్పటికీ, మహాగ్రంథంలో వేర్వేరు పేర్లతోనే గ్రంథస్థం అయి ఉన్నప్పటికీ, వీటి మధ్యగల పటిష్ఠమయిన సంబంధం, వీటిలో ప్రస్తావిత విషయాల మధ్యగల సముచిత సాన్నిహిత్యం కారణంగా ఈ రెంటికీ కలిపి ఒకే పేరు పెట్టడం జరిగింది. అదే ముఅవ్విజతైన్ (శరణుకోరడం నేర్పే రెండు సూరాలు). ఇమామ్ బైహకీ తన **"దలాయిలున్నుబువ్వత్"**లో ఈ రెండు సూరాలు ఒకేసారి అవతరించాయనీ, అందువల్లనే వీటికి مُعَوِّذَتَيْن **ముఅవ్విజతైన్** అని ఉమ్మడిగా నామకరణం చేశారని వ్రాశారు. మేము ఈ రెంటికీ కలిపి ఒకే ప్రవేశిక వ్రాయడానికి కారణం, వీటికి సంబంధించిన సమస్యలు, చర్చనీయాంశాలు పూర్తిగా ఒకేలా ఉండటం. కాని వీటి అనువాదం, వ్యాఖ్యానం వేర్వేరుగానే చేస్తాము.

అవతరణ కాలం : హజ్రత్ హసన్ బస్రీ, ఇక్రిమ, అతా, జాబిర్ బిన్ జైద్ ప్రకారం ఈ సూరాలు మక్కాలో అవతరించాయి. హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ కూడా ఇది మక్కీ అనే అంటారు. కాని మరో ఉల్లేఖనంలో ఆయనతోపాటు అబ్దుల్లా బిన్ జుబైర్, కతాదా తదితరులు ఇవి మదనీ అని అంటారు. ఈ రెండవ అభిప్రాయాన్ని బలపరిచే ఉల్లేఖనాలలో ఒకటి ముస్లిమ్, తిర్మిజి, నసాయి, ముస్నద్ ఇమామ్ అహ్మద్ బిన్ హన్బల్‌లో హజ్రత్ ఉకబా బిన్ ఆమిర్ (ర) ఉటంకించిన ఈ హదీసు : 'దైవ సందేశహరులు (స) ఒక రోజు నన్ను ఉద్దేశించి, 'నీకు తెలుసా, ఈ రేయి వాకు ఎలాంటి ఆయత్‌లు అవతరించాయో? ఆ అనన్యమయిన ఆయత్‌లు, అఊజు బిరబ్బిల్ ఫలక్, అఊజు బిరబ్బిన్నాస్'. ఈ సూరాలు మదనీ అనడానికి ఈ హదీసు ఆధారభూతమవడానికి కారణం, హజ్రత్ ఉకబా బిన్ ఆమిర్ హిజ్రత్ తరువాత మదీనా పవిత్ర నగరంలో విశ్వాసం స్వీకరించారు. అబూ దావూద్, నసాయి స్వయంగా ఆయన నోటి ద్వారానే దీన్ని ధృవీకరించారు. ఈ అభిప్రాయాన్ని బలపరచిన ఇతర ఉల్లేఖనాలు ఇబ్ను సఅద్, ముహయుస్సున్న బగవీ, ఇమామ్ నసకీ, ఇమామ్ బైహకీ, హాఫిజ్ ఇబ్ను హజర్, హాఫిజ్ బద్రుద్దీన్ అయినీ, అబ్ద బిన్ హుమైద్ ప్రభృతులు ఉటంకించినవి. వాటి ప్రకారం, మదీనాలో దైవప్రవక్త (స) మీద యూదులు చేతబడి చేయించినప్పుడు, దాని ప్రభావం వల్ల ప్రవక్త మహనీయులు (స) అనారోగ్యంతో బాధపడగా అప్పుడు ఈ సూరాలు అవతరించాయి. ఇబ్ను సఅద్, వాకిదీని ఉటంకించి తెలిపిన దాని ప్రకారం ఈ ఉదంతం హి.శ. 7వ సంవత్సరం సంభవించింది. ఈ కారణంగానే సుఫియాన్ బిన్ ఉయైనా కూడా ఈ సూరాలను మదనీగానే పరిగణించారు.

కాని మేము ఇఖ్లాస్ సూరా ప్రవేశికలో ఈ విషయాన్ని వివరంగా చర్చించాము. ఒక సూరా లేదా ఆయత్‌లను గురించి ఫలానా సమయాన అవి అవతరించినట్లు చెప్పినట్లయితే అవి తప్పనిసరిగా మొదటిసారిగా అప్పుడే అవతరించాయని అర్థంకాదు. కొన్ని సమయాల్లో ఒక సూరా లేదా కొన్ని ఆయత్‌లు ముందే అవతరించి ఉన్నా, ఏదయినా ప్రత్యేక సంఘటన జరిగినప్పుడు లేదా పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ ఆయత్‌ల వైపునకు, మరొకసారి, ఒక్కొక్కప్పుడు మాటి మాటికి ప్రవక్త (స) దృష్టిని మళ్ళించడం జరుగుతుంది. మా దృష్టిలో **ముఅవ్విజతైన్** వ్యవహారం కూడా అలాంటిదే. కాని వీటి ప్రధాన విషయం స్పష్టం చేస్తున్న దాన్నిబట్టి, ఇవి మక్కాలోనే ప్రారంభకాలంలో, ప్రవక్త మహనీయుని పట్ల విరోధం బాగా బలం పుంజుకున్న తరుణంలో అవతరించి ఉంటాయి. ఆ తరువాత మదీనాలో మునాఫిక్‌లు (ద్వంద్వాచారులు), యూదులు, బహుదైవారాధకుల నుండి

ప్రతిఘటనా ప్రభంజనం పెచ్చరిల్లినప్పుడు తిరిగి రెండు సూరాలను పఠించే హితవు గరపడం జరిగింది ప్రవక్త మహనీయులకు. దీని ప్రస్తావన మహనీయ ఉకబా బిన్ ఆమిర్ (ర) ఉటంకించిన పై ఉల్లేఖనంలోనూ ఉంది. ఆ తరువాత ప్రవక్త (స) మీద చేతబడి జరిగినప్పుడు దైవాదేశానుసారం జిబ్రీల్ (అ) వచ్చి ఈ సూరాలనే పఠించాలని ఆయనకు ఉపదేశించారు. ఈ కారణాల వల్ల ఈ సూరాలను మక్కీ సూరాలుగా అభిప్రాయపడే వ్యాఖ్యాతల ఎవరికీ విశ్వసనీయంగా ఉంది. చేతబడి వ్యవహారానికే ప్రత్యేకించడానికి, ఫలక్ సూరాలోని కేవలం ఒక్క ఆయత్ - "ముడులలో ఊదే వారి చెడు నుండి..." మాత్రమే దీనికి సంబంధించింది కావడం కూడా ఒక అవరోధంగా ఉంది. ఫలక్ సూరాలోని మిగతా ఆయత్‌లకు, నాస్ సూరా మొత్తానికి, ఈ వ్యవహారంతో ప్రత్యక్షంగా ఎలాంటి సంబంధం లేదు.

ప్రధాన విషయం, చర్చనీయాంశం : మక్కా పుణ్యపురిలో ఈ రెండు సూరాలు అవతరించినప్పటి పరిస్థితులు ఇవి: ఇస్లామ్ సందేశ ప్రచారం ప్రారంభించడంతో దైవసందేశహరులు తేనె తుట్టెను కదిపారా అనిపించింది. ఆయన సందేశం వ్యాపిస్తూ పోయిన కొద్దీ కురైష్ తిరస్కారుల వ్యతిరేకత కూడా అలాగే ప్రబలసాగింది. ఇచ్చిపుచ్చుకోవడం ద్వారానో లేదా బుజ్జగించో, నచ్చజెప్పో ఆయనచేత సందేశ ప్రచార కార్యం మాన్పించగలమన్న ఆశ ఉన్నంత వరకు వైషమ్య తీవ్రత కొంత తక్కువగా ఉండి ఉంటుంది. కాని వారికి ప్రవక్త మహనీయుల వల్ల ఆశాభంగమే ఎదురయింది. ధర్మం విషయంలో ఆయన వారితో ఎలాంటి సంధికి సిద్ధం కాలేదు. కాఫిరూన్ సూరాలో వారికి స్పష్టంగా చెప్పి వెయ్యడం జరిగింది - మీరు ఆరాధించే వాటిని నేను ఆరాధించబోవటం లేదు. నేను ఆరాధించే ఆయన్ని మీరు ఆరాధించరు. అందువల్ల మీ మార్గం వేరు, నా మార్గం వేరు అని. అప్పుడు తిరస్కారుల శత్రుత్వం పతాక స్థాయికి చేరింది. ముఖ్యంగా ఇస్లామ్ స్వీకరించిన స్త్రీలు, పురుషులు, యువకులు, యువతుల కుటుంబ సభ్యుల గుండెల్లో ప్రవక్త మహనీయునికి వ్యతిరేకంగా కుంపట్లు మండుతున్నాయి. ఇంటింటా ఆయనపైన శాపనార్థాలు కురిపిస్తున్నారు. రహస్య సమాలోచనలు జరుపుతున్నారు - వీలయితే రాత్రివేళ రహస్యంగా ప్రవక్త మహనీయుణ్ణి హతమార్చి వెయ్యాలని కుతంత్రాలు సాగుతున్నాయి. రాత్రివేళ జరిగితే హాషిమ్ తెగవారికి పగ తీర్చుకునేందుకు, హంతకుడెవడో తెలియడం సాధ్యపడదు. ఆయనపైన మంత్రతంత్రాల ప్రయోగాలు జరుగుతున్నాయి. ఈ మంత్రాలతో మరణించడమయినా జరగాలి లేదా తీవ్ర వ్యాధికయినా గురి కావాలి లేదా మనోవైకల్యం అయినా కలగాలి. జిన్నులు, మానవులలోని షైతానులు అన్ని వైపులా వ్యాపించి జనసామాన్యం హృదయాల్లో ఆయన పట్ల వ్యతిరేకతను, ఆయన తెచ్చిన ధర్మం, ఖుర్‌ఆన్‌లకు విరుద్ధంగా ఏదో ఒక సంశయాన్ని, కుశంకను నాటుతున్నారు. ఆ విధంగా జనులు ఆయన పట్ల అనుమానాలకు గురయి ఆయనకు దూరంగా పారిపోవాలనేది వారి ఆలోచన. పలువురి గుండెల్లో దైవసందేశహరుని పట్ల ఈర్ష్యా జ్వాలలు కూడా రగులుతున్నాయి. ఎందుకంటే, తామో లేదా తమ తెగకు చెందిన వారో తప్ప ఇతరులు ఇలా వెలిగిపోవడం వారికి సయించేది కాదు. ఉదాహరణకు, దైవప్రవక్త(స) శత్రుత్వంలో హద్దులు మీరి ప్రవర్తించడానికి కారణం అబూ జహల్ స్వయంగా ఇలా తెలుపుతున్నాడు: మా వంశం, బనీ అబ్దు మునాఫ్ (ప్రవక్త మహనీయుని వంశం) మధ్య పోటీ ఉండేది. వారు ఎందు ఏర్పాట్లు చేస్తే మేమూ చేసే వారము. వారు జనులకు స్వారీ ఒంటెల్ని పంచిపెడితే మేమూ అదే చేశాము. వారు దాన ధర్మాలు చేస్తే మేమూ చేశాము. కడకు గౌరవ ప్రతిష్ఠల్లో మేమూ వారూ సరిసమానం అయ్యాము. ఇప్పుడేమో వారు, మాలో ఒక ప్రవక్త ఉన్నాడు, అతనికి ఆకాశాన్నుండి వహీ అవతరిస్తుంది అని అంటున్నారు. మరయితే ఈ రంగంలో మేము వారికి పోటీగా ఎలా నిలువగలం? దైవం సాక్షి మేము దీన్ని ఎన్నడూ సహించం, విశ్వసించం, ధ్రువీకరించం. (ఇబ్ను హిషామ్, మొదటి సం. 337, 338 పు.)

ఈ పరిస్థితుల్లో దైవప్రవక్త (స) కు అల్లాహ్ ఆదేశం వచ్చింది. 'వీరికి చెప్పివెయ్యి, నేను ఉషోదయ ప్రభువు శరణుగోరుతున్నానని - సకల సృష్టిరాశిలోని చెడుల నుండి; రాత్రి చీకటి, మంత్రగాళ్ళు, మంత్రగత్తెల చెడు నుండి; ఈర్ష్యగానే వారి చెడునుండి. వారికి చెప్పివెయ్యి, మానవుల ప్రభువు, మానవుల ఏరాట్టు, మానవుల ఆరాధ్యుని శరణుగోరుతున్నానని - మాటిమాటికీ తిరిగి వచ్చి

ప్రజల హృదయాల్లో కుశంకలు రేపే శంకాజనకుని చెడుల నుండి - వాడు జిన్ను షైతానులలోని వాడు, మానవ షైతానులలోని వాడు కావచ్చు.' ఇది, హజ్రత్ మూసా పలికినటువంటి మాటే - ఫిరౌన్ నిండు దర్బారులో ఆయన్ని సంహరించదలిచినప్పుడు హజ్రత్ మూసా ఇలా అన్నారు:

إِنِّي عُذْتُ بِرَبِّي وَرَبِّكُم مِّن كُلِّ مُتَكَبِّرٍ لَّا يُؤْمِنُ بِيَوْمِ الْحِسَابِ

లెక్కలు చూసే ఆ చివరి దినం పట్ల విశ్వాసం లేని ప్రతి దురహంకారికి ప్రతిగా నేను, వాకూ నీకూ ప్రభువయిన శక్తి శరణు పొందాను. *(అల్ మూమిన్ : 27)*

وَإِنِّي عُذْتُ بِرَبِّي وَرَبِّكُمْ أَن تَرْجُمُونِ

నీవు నాపైన దాడి చెయ్యకుండా మన ఇరువురికీ ప్రభువయిన శక్తి శరణ్యం పొందాను. *(అద్ దుఖ్ఖాన్ : 20)*

ఈ రెండు సందర్భాలలోనూ దేవుని ఈ ఇరువురు మహిమాన్విత సందేశహరులు అత్యంత అసహాయ స్థితిలో మండీ మార్బలం, సాధనా సంపత్తిగల, వైభవోపేతులయిన అధికార శక్తుల్ని ఎదుర్కొవలసి వచ్చింది. వారి వద్ద ప్రతీపశక్తుల్ని ఎదుర్కునేందుకు ఎలాంటి భౌతిక శక్తి సామర్థ్యాలూ లేవు. రెండు సందర్భాలలోనూ వారు శక్తిమంతులయిన శత్రువుల కెదురుగా తమ సత్యసందేశం పైన గట్టిగా నిలబడ్డారు. వారు శత్రువుల బెదరింపుల్ని, ప్రమాదకరమయిన కుయుక్తుల్ని, వైషమ్యపూరితమయిన ఎత్తుగడల్ని కేవలం ఒక్క మాటతో 'మేము ఏకు ప్రతిగా విశ్వప్రభువు శరణు పొందాము' అన్న మాటతో త్రోసిపుచ్చారు. ఈ సాహసోపేత వైఖరి, ఈ స్థయిర్యం సాధారణ వ్యక్తి వల్ల సాధ్యం కాదు. ఆ ప్రభువు శక్తి అన్నింటినీ మించిన శక్తి అని, దానికి ఎదురుగా ప్రపంచంలోని శక్తులన్నీ అల్పమయినవని, దాని రక్షణ లభించిన వానిని ఎవరూ ఏమీ చెయ్యలేరని దృఢంగా విశ్వసించే వ్యక్తికే ఇది సాధ్యం. నేను సత్యవాక్కు ప్రకటనను ఎన్నడూ ఎరమించనని, మీరేమి చేసుకున్నా నేను ఖాతరు చెయ్యనని, మీకూ, వాకూ సకల సృష్టికీ ప్రభువయిన వాని శరణు నేను పొందానని చెప్పగలిగేవాడు అలాంటి వ్యక్తియే కాగలడు.

ప్రవక్త (స) పైన మంత్ర ప్రభావం : ఈ సూరాలలో ఆసక్తికరమయిన ఒక ప్రత్యేక ఏషయం ముందుకు వస్తోంది. ప్రవక్త మహనీయులపైన మంత్రతంత్రాలు ప్రయోగించగా ఆయన వాటి ప్రభావం చేత వ్యాధిగ్రస్తులయ్యారని ఉల్లేఖనాలు చెబుతున్నాయి. ఆ మంత్ర ప్రభావాన్ని తొలగించడానికి జిబ్రీల్ (అ) అరుదెంచి ఈ రెండు సూరాలు పఠించాలని నిర్దేశించారు. ఈ ఉదంతం పట్ల ప్రాచీన కాలంలోనూ, ఆధునిక కాలంలోనూ అనేక మంది హేతువాదులు అభ్యంతరం తెలిపారు. ఈ ఉల్లేఖనాలను ఒప్పుకుంటే షరీఅత్ మొత్తం అనుమానాస్పదమయి పోతుందన్నది వారి ఆక్షేపణ. ఎందుకంటే ప్రవక్తపైన మంత్రాలు పని చేసి ఉంటే - ఈ ఉల్లేఖనాల ప్రకారం అదీ సాధ్యమయింది కనుక - ఇస్లామ్ ఎరోధులు మంత్ర ప్రభావంతో ప్రవక్త చేత ఏమేమి పలికించారో, ఏమేమి చేయించారో, షరీఅత్ బోధనల్లో ఏవి దైవం తరపున వచ్చినవో ఏవి మంత్ర ప్రభావం వల్ల వెలువడినవో ఎలా చెప్పగలం? వారు ఇంకా ముందుకు వెళ్ళి, మంత్ర ప్రభావం నిజమేనని అంగీకరిస్తే ప్రవక్తను దైవదౌత్య ప్రకటన చేయమని కూడా మంత్ర ప్రభావం చేతనే ప్రేరేపించడం జరిగిందేమో చెప్పలేము కదా అని, ఆ ప్రభావగ్రస్త స్థితిలోనే ప్రవక్త తన వద్దకు దైవదూత వచ్చినట్లు భావించారేమో, అలా భ్రమించారేమో అని కూడా అంటారు. వారి వాదన ప్రకారం ఈ హదీసులు దివ్యఖుర్ఆన్‌కు వ్యతిరేకంగా కూడా ఉన్నాయి. తిరస్కారులు ప్రవక్తను మంత్రగ్రస్తునిగా ఆరోపించినట్లు ఖుర్ఆన్‌లో ఉంది. "దుర్మార్గులు అంటున్నారు, మంత్రగ్రస్తుడయిన వ్యక్తినే మీరు అనుసరిస్తున్నారు అని" -(బనీ ఇస్రాయీల్:47). దివ్యఖుర్ఆన్ ఈ ఆరోపణను ఖండించింది. ఈ హదీసులు, నిజంగానే ప్రవక్తపైన మంత్రాల ప్రభావం పడిందని తిరస్కారుల ఆరోపణను ధృవీకరిస్తున్నాయి అన్నది వారి వాదన.

ఈ ఏషయాన్ని పరిశోధించడానికి మొదట, ప్రామాణికమయిన చారిత్రక ఆధారాల ద్వారా దైవప్రవక్తపైన వాస్తవంగా మంత్ర ప్రభావం పడిందా లేదా అనే అంశాన్ని పరిశీలించడం అవసరం. మంత్ర ప్రభావం ఉంటే అది ఏ మేరకు ఉందో, వీరు చేసే ఆక్షేపణలు చారిత్రకంగా రూఢీ అయిన అంశానికి వర్తిస్తాయో లేదో చూడాలి.

ప్రారంభకాలపు ముస్లిమ్ పండితులు అత్యంత విశ్వసనీయంగా నిజాయితీతో వ్యవహరించారు. తమ అభిప్రాయాలకు, ఊహ

లకు, అభిరుచులకనుగుణంగా చరిత్రను రూపుమాపడానికో, యదార్థాలను మరుగుపరచడానికో ప్రయత్నించలేదు. చరిత్ర ద్వారా రూఢమయిన దాన్ని యథాతథంగా తరువాతి తరాలకు చేరవేశారు. ఈ యదార్థాల ద్వారా ఎవరయినా వ్యతిరేక ఫలితాలను గ్రహించడానికి ఒడిగడితే వారు అందజేసిన ఈ ముడి సరుకు ఎలా ఉపకరిస్తుందో అని కూడా వారు ఆలోచించలేదు. నిజాయితీగల పండితుడు, శాస్త్రవేత్త, ఒక చారిత్రక సత్యాన్ని అంగీకరించినందువల్ల ఫలానా తప్పులు వచ్చి చేరుతాయని అసలు చరిత్రనే నిరాకరించడం భావ్యం కాదు. అలాగే చరిత్ర తెలిపే ఎషయాన్ని, ఊహల గుర్రాలనెక్కి దాని అసలు పరిమితుల్ని మించి పెంచడం, వ్యాపింపజెయ్యడం కూడా భావ్యం కాదు. దానికి బదులు చరిత్రను చరిత్రగా స్వీకరించి దానివల్ల అసలు వాస్తవంగా రుజువయ్యేదేమిటో రుజువుకానిదేమిటో పరిశీలించాలి.

చారిత్రక ఆధారాల మేరకు ప్రవక్తపైన మంత్ర ప్రభావం పని చేయడం రూఢీ అయిన ఎషయమే. శాస్త్రీయ ఎమర్శ ద్వారా దాన్ని తప్పుగా నిరూపించగలిగితే ప్రపంచంలోని ఏ చారిత్రక సంఘటనను కూడా నిజమయినదని నిరూపించలేము. దీన్ని హజ్రత్ ఆయిషా (ర), జైద్ బిన్ అర్కమ్ (ర), అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర) ద్వారా బుఖారి, ముస్లిమ్, నసాయి, ఇబ్ను మాజ, ఇమామ్ అహ్మద్, అబ్దుర్రజ్జాక్, హుమైదీ, బైహకీ, తబ్రాని, ఇబ్ను సఅద్, ఇబ్ను మర్దూయ, ఇబ్ను అబీషైబా, హాకిమ్, అబ్ద్ బిన్ హుమైద్ తదితర హదీసువేత్తలు, ఎకన్ని ఇతోధిక ప్రమాణాల ద్వారా ఉటంకించారు. దాని ప్రధాన ఎషయం **'తవాతుర్'** (నిరంతరంగా అందిన సమాచారం) స్థాయికి చెందింది. ఒక్కొక్క ఉల్లేఖనం ఒకే వ్యక్తి ద్వారా అందిన సమాచారమే అయినా అన్ని ఉల్లేఖనాల్లో వచ్చిన ఎవరాలన్నింటినీ సంకలనం చేసి ఒక సమగ్ర సంఘటనలా రూపొందించవచ్చు. అలా సంకలనం చేసిన దాన్ని ఇక్కడ పొందుపరుస్తున్నాము.

హుదైబియా ఒప్పందం తరువాత ప్రవక్త మహనీయులు (స) మదీనా తిరిగి వచ్చిన పిదప హి.శ. 7వ సంవత్సరం ముహర్రం నెలలో ఖైబర్ నుండి ఒక ప్రతినిధి వర్గం మదీనా వచ్చి ఖ్యాతి గడించిన ఒక మాంత్రికుడు లబీద్ బిన్ ఆసమ్‌ని కలుసుకుంది. అతడు అన్సారుల ఒక తెగ బనీ జురైక్‌కు చెందినవాడు.★ ఆ బృందం వారు అతనికి ఇలా చెప్పారు, "ముహమ్మద్ (స) మా పట్ల వ్యవహరించిన తీరు నీకు తెలిసిందే. మేము ఆయన మీద చేతబడి చెయ్యడానికి చాలా ప్రయత్నాలు చేశాము. అవేవీ పారలేదు. ఇప్పుడు మేము నీ వద్దకు వచ్చాము. నీవు మాకన్నా పెద్ద మాంత్రికుడివి. ఇదో ఈ మూడు అషఫీలు, వీటిని స్వీకరించు, ముహమ్మద్ (స) పైన గట్టి చేతబడి చేసివెయ్యి". ఆ రోజుల్లో మహాప్రవక్త (స) వద్ద ఒక యూదుబాలుడు సేవకునిగా ఉండేవాడు. వాడితో కుట్రపన్ని వారు ప్రవక్త మహనీయుని దువ్వెన ముక్క ఒకటి సంపాయించారు. అందులో ఆయన పవిత్ర రోమాలున్నాయి. ఆ రోమాల మీద, దువ్వెన దంతాల మీద మంత్రించారు. కొన్ని వ్యాఖ్యానాల ప్రకారం లబీద్ బిన్ ఆసమ్ స్వయంగా మంత్రతంత్రాలు చేశాడని ఉంది. మరి కొన్నింటి ప్రకారం అతని సోదరీలు అతన్ని మించిన మంత్రగత్తెలని ఉంది. వాళ్ళ ద్వారానే ఆ చేతబడి చేయించాడని కూడా ఉంది. వీటిలో ఏ ఎధంగానయినా సరే చేతబడిలో అనుసరించిన పద్ధతి ఇది: తంత్రాన్ని మగ ఖర్జూరపు గుత్తి గలేబులో★★ చుట్టి దాన్ని లబీద్, బనీ జురైక్ వాళ్ళ నుయ్యి 'జర్వాన్' లేదా 'జీఅజ్‌వాన్' అనే దాని

★ కొందరు అతన్ని యూదుడని అన్నారు. కొందరు ద్వంద్వ స్వభావి, యూదులతో ఒప్పందం చేసుకున్నవాడు అని అన్నారు. అతడు బనీ జురైక్‌కి చెందిన వాడవడం పట్ల అందరికీ ఏకాభిప్రాయముంది. బనీ జురైక్ యూదుల తెగ కాదన్నది అందరికీ తెలిసిన ఎషయమే. వారు ఖజ్‌రజ్‌లోని అన్సారుల ఒక వర్గం. అందువల్ల అతన్ని మదీనా యూదులలోని వాడయినా అయి ఉంటాడు లేదా యూదులతో ఒప్పందం చేసుకున్న కారణాన అతన్ని యూదునిగా పరిగణించి ఉంటారు. అతన్ని మునాఫిక్ (ద్వంద్వస్వభావి) అనడం చేత బయటికి ముస్లిమ్‌గా వ్యవహరించేవాడని తెలుస్తోంది.

★★ ఖర్జూరపు గుత్తి మొదట ఒక గలేబులా చుట్టుకున్న పొరలో ఉంటుంది. మగ ఖర్జూరపు గలేబు రంగు మనిషి రంగును పోలి ఉంటుంది. దాని వాసన మనిషి వీర్యానికి పోలి ఉంటుంది.

అడుగున ఒక బండకింద వత్తి పెట్టేశాడు. ఈ చేతబడి ప్రభావం ప్రవక్త (స) మీద పడే వరకు ఒక సంవత్సరకాలం పట్టింది. సంవత్సరం ఉత్తరార్ధంలో కాస్త మార్పు కన్పించసాగింది. చివరి నలభయి రోజులు కఠినంగా, వాటిలో చివరి మూడు రోజులు మరీ కఠినంగా గడిచాయి. ఆ మంత్ర ప్రభావం వల్ల ఆయన లోలోనే కుమిలిపోసాగారు. ఫలానా పని చేశానని అనుకుంటారు కాని అది చేసి ఉండరు. తన సతీమణుల వద్దకు వెళ్ళినట్లు అనుకునేవారు కాని వెళ్ళి ఉండరు. ఒక్కోసారి దృష్టి విషయం లోనూ ఆయనకు అనుమానం కలిగేది. ఒక వస్తువును చూశానని అనుకునేవారు కాని దాన్ని ఆయన చూసి ఉండరు. ఈ ప్రభావాలన్నీ ఆయన వ్యక్తిత్వం వరకే పరిమితమయి ఉండేవి. ఆయనకు జరుగుతున్నదేమిటో ఇతరులకు తెలిసేది కూడా కాదు. కాని ఆయన దైవదౌత్య కార్యాల్లో, ఆ విధుల నిర్వర్తనలో ఎలాంటి లోపం రాలేదు. ఆ మంత్రిత కాలంలో ఏ ఆయత్ పఠనాన్నయినా ఆయన మరచిపోయినట్లుగాని, లేదా ఏ ఆయతునయినా తప్పుగా చదివినట్లుగాని లేదా ఆయన సమావేశాల్లో, ప్రబోధనల్లో, హితోపదేశాలలో ఏ ఎధమయిన తేడా వచ్చినట్లుగాని, వహీ కాని విషయం తనకు వహీ వచ్చిందని చెప్పినట్లుగాని, ఏ నమాజ్‌నయినా ఆయన పొరపాటుగా వదలివేసినట్లుగాని, నమాజ్ చెయ్యకనే చేసినట్లు భావించడం గానీ - ఇలాంటి సంఘటన ఒక్కటయినా జరిగినట్లు ఒక్క ఉల్లేఖనమూ లేదు. ఇలాంటిదేదయినా (దైవం మన్నించుగాక) జరిగి ఉంటే, పెద్ద సంచలనం కలిగేది. మొత్తం అరేబియా ఈ విషయాన్ని తెలుసుకునేది. ఏ శక్తికీ లొంగని ప్రవక్త (స)ను ఒక మంత్రగాడు చిత్తు చేసివేశాడన్న వార్త అంతటా ప్రాకిపోయేది. కాని ఇదేమీ జరగలేదు. ప్రవక్తగా ఆయన బాధ్యతలు చెక్కుచెదరలేదు. ఆ మంత్ర ప్రభావం వాటి మీద ఏ మాత్రం పడలేదు. కేవలం తన వ్యక్తిగత జీవితంలో దాన్ని అనుభవిస్తూ ఆయన కొంత ఆందోళన చెందారు. చివరికి ఒక రోజున ఆయన (స), హజ్రత్ ఆయిషా(ర) ఇంట ఉండగా అల్లాహ్‌ను మరీ మరీ వేడుకున్నారు. ఆ స్థితిలోనే ఆయనకు ఎఱ్ఱవచ్చింది, లేదా కునుకు పట్టింది. ఆ తరువాత ఆయన లేచి హజ్రత్ ఆయిషా (ర) కు ఇలా చెప్పారు: 'నేను నా ప్రభువును అడిగింది ఆయన నాకు తెలిపాడు.' హజ్రత్ ఆయిషా అదేమిటని అడగ్గా, ప్రవక్త ఇలా చెప్పారు, 'ఇద్దరు (దైవదూతలు) నా వద్దకు వచ్చారు, ఒకరు తలవైపు నిల్చుంటే మరొకరు కాళ్ళ వైపున నిల్చున్నారు. 'ఈయనకే మయిందీ' అని ఒకరు అడగ్గా, మరొకరు 'ఈయనపైన మంత్ర ప్రభావం పడింది' అని చెప్పారు. 'ఎవరు చేశారు' అని ఒకరు అడిగారు, 'లబీద్ బిన్ ఆసమ్ అనే అతను చేశాడు' అని మరొకరు చెప్పారు. 'ఎలా చేశాడు?' అని తిరిగి అడిగారు, 'దువ్వెన, వెంట్రుకల్లో మంత్రించి ఒక మగ ఖర్జూరపు గుత్తి గలేబులో కప్పి అందులో పెట్టాడు' అని చెప్పగా ఆ దైవదూత 'అదెక్కడుంది?' అని అడిగారు. దానికి ఇలా బదులు పలికారు, 'బనీ జురైక్‌కు చెందిన 'జీ అర్వాన్ (లేదా జర్వాన్)' అనే బావి అడుగున రాతికింద ఉంది.' 'ఇప్పుడు ఏం చేయాలి?' అని అడగ్గా 'బావిలోని నీళ్ళన్నీ తోడేసి రాయి కింది నుంచి దాన్ని తీసివెయ్యాలి' అని బదులు పలికారు. ఆ తరువాత ప్రవక్త మహనీయులు (స) హజ్రత్ అలీ (ర), హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ (ర), హజ్రత్ జుబైర్ (ర)ని ఆ పని మీద పంపారు. వీరితోపాటు జుబైర్ బిన్ ఇయాస్ జురకీ, కైస్ బిన్ ముస్సిన్ జురకీ (అంటే బనీ జురైక్‌కి చెందిన వీరిద్దరు) కూడా వెళ్ళారు. తరువాత ప్రవక్త మహనీయులు (స) కూడా కొందరు సహచరులతో అక్కడికి వెళ్ళారు. బావిలోని నీళ్ళు చేది, ఆ గలేబు వెలికితీశారు. అందులో దువ్వెన, వెంట్రుకలతో పాటు పదకొండు ముడులు వేసిన ఒక నరం కూడా ఉంది. మైనంతో చేసిన ఓ బొమ్మ కూడా వాటితోపాటు ఉంది. అందులో సూదులు గుచ్చి ఉన్నాయి. జిబ్రయీల్ (అ) వచ్చి ఆయనకు, **'ముఅవ్విజతైన్'** చదవాలని తెలిపారు. దానికనుగుణంగా ఆయన ఒక్కొక్క ఆయత్ పఠిస్తూ ఒక్కొక్క ముడిపోప్పేవారు, బొమ్మ నుండి ఒక్కొక్క సూది వెలికి తీసేవారు. సూరాలు ముగించే వరకు అన్ని ముడులూ ఎప్పారు, సూదులన్నీ తీసివేశారు. అప్పుడు ఆయన మంత్ర ప్రభావం నుండి ఎముక్తులయ్యారు - కట్టివేసిన వ్యక్తిని బంధవిముక్తునిగా చేసినట్లు. ఆ తరువాత ఆయన లబీద్‌ని పిలువనంపి మందలించారు. అతను తన తప్పును ఒప్పుకున్నాడు. ఆయన అతన్ని మన్నించి వదలి వేశారు. ఎందువల్లనంటే ఆయన(స) స్వయంగా తనకు హాని చేసిన కారణంగా ఎవరిపట్ల ప్రతీకారం తీర్చుకోలేదు. అంతేకాదు ఆ విషయాన్ని ప్రచారం చెయ్యటాన్ని కూడా ప్రోత్సహించలేదు. 'నాకిప్పుడు అల్లాహ్ ఆరోగ్యం ప్రసాదించాడు, ఒకరికి వ్యతిరేకంగా జనుల్ని రెచ్చగొట్టడం నాకు ఇష్టంలేదు' అని అన్నారు.

ఇదీ ఆ మంత్ర ప్రభావం గాథ. ఇందులో ఆయన దైవదౌత్య కార్యనిర్వహణలో అడ్డువచ్చే అంశం ఏదీలేదు. వ్యక్తిగతంగా ఆయన్ని గాయపరచడం సాధ్యమయితే (ఉహద్ పోరాటంలో మాదిరిగా), ఆయన గుర్రం మీది నుంచి క్రిందపడి గాయపడటం సాధ్యమయితే (హదీసుల్లో ఉన్నట్లు), ఆయనకు తేలు కుట్టడం సాధ్యమయితే (కొన్ని హదీసుల్లో ఉన్న మాదిరిగా), వీటిలో ఏదీ ఆయన దైవదౌత్యానికి అవరోధం కానిదయితే, అల్లాహ్ ఆయనకు రక్షణ కల్పించేందుకు చేసిన వాగ్దానానికి భిన్నమయినది కాకపోతే, వ్యక్తిగతంగా ఆయన మంత్ర ప్రభావానికి లోనయి డీలాపడటం కూడా సాధ్యమే. ప్రవక్తపైన మంత్ర ప్రభావం కలగడానికి వీలుందన్న విషయం దివ్యఖుర్‌ఆన్‌లో కూడా ఉంది. ఆరాఫ్ సూరాలో ఫిర్‌ఔన్ మంత్రగాళ్ళను గురించి, వారు హజ్రత్ మూసాకు పోటీగా వచ్చినప్పుడు వారు వారిద్దరి పోటీని చూడటానికి సమావేశమయిన వేలాది జనుల ఆ సమూహం దృష్టిని మంత్రించి వేశారు అని ఉంది (ఆయత్ -116). అలాగే తాహా సూరా ప్రకారం, వారు వేసిన తాళ్ళూ కర్రలను గురించి సాధారణ మనుషులే కాదు హజ్రత్ మూసా (అ) కూడా అవి పాములా తన వైపునకు జర జరా ప్రాకుతూ వస్తున్నాయని నమ్మారు. దానికి హజ్రత్ మూసా భయపడ్డారు. అల్లాహ్ ఆయనకు వహీ అవతరింపజేసి 'భయపడకు, ఆధిక్యత నీదే అవుతుంది, కాస్త నీ చేతి కర్రను వెయ్యి అని చెప్పాడు' (ఆయత్‌లు 66-69). పోతే, మక్కా తిరస్కారులు దైవప్రవక్త (స)ను మంత్రగ్రస్తుడయిన వ్యక్తి అని ఆరోపించడం దీని వల్ల రూఢీ అయిందే అన్న అభ్యంతరాన్ని పరిశిలిస్తే, తిరస్కారులు ఆయన్ని మంత్రగ్రస్తుడని అనడం, ఆయనకు మంత్రం వల్ల వ్యాధి సోకిందన్న భావంలో కాదు. మంత్రగాడెవడో మంత్ర ప్రభావంతో (దైవం మన్నించుగాక) ఆయన మతి చలింప జేశాడు, ఆ స్థితిలోనే ఆయన 'దైవదౌత్య' ప్రకటన చేశారు, స్వర్గ నరకాల కథలు ఎనిపిస్తున్నారు అనే భావంలో వారు ఈ ఆరోపణ చేశారు. ఈ అభ్యంతరం, ఈ వ్యవహారంలో సరిగ్గా అతకనే అతకదు. చారిత్రకంగా, మంత్ర ప్రభావం కేవలం ముహమ్మద్ (స) పై వైయక్తికంగా జరిగింది కాని అది దైవసందేశహరునిగా ఆయనపైన ఎలాంటి ప్రభావం వెయ్యలేకపోయింది. ఇదీ నిరూపణ అయిన వ్యవహారం.

ఈ సందర్భంలో మరో విషయం కూడా ప్రస్తావించదగ్గది. కొందరు మంత్రతంత్రాలను కేవలం మూఢనమ్మకాలకు సంబంధించిన విషయమని భావిస్తారు. వారి ఈ అభిప్రాయానికి కారణం, మంత్రాలను విజ్ఞాన శాస్త్రం రీత్యా నిరూపించసాధ్యం కాకపోవడం. ప్రపంచంలో అనేక విషయాలు మనిషి అనుభవంలోకి, పరిశీలనలోకి వస్తుంటాయి. అవి ఎలా సంభవిస్తాయో వైజ్ఞానికంగా వివరించడం సాధ్యపడదు. ఇలా నిరూపించడం సాధ్యం కాకపోయినంత మాత్రాన, నిరూపించశక్యంకాని ప్రతి విషయాన్నీ నిరాకరించవలసిందే అన్న నియమం ఏదీలేదు. మంత్రతంత్రాలన్నవి నిజానికి మనస్తత్వానికి సంబంధించిన ప్రభావం వేస్తాయి. శారీరక ప్రభావాలు శరీరాన్ని దాటి మనస్సును ప్రభావితం చేసినట్లే మనస్సును ప్రభావితం చేసే విషయాలు మనస్సును దాటి శరీరాన్నీ ప్రభావితం చేస్తాయి. ఉదాహరణకు భయం మనస్సుకు సంబంధించిన విషయం. కాని దాని ప్రభావం శరీరంపైనా పడుతుంది. రోమాలు నిక్కబొడుచుకుంటాయి, దేహం గజగజా వణకినారంభిస్తుంది. వాస్తవంగా మంత్రాల వల్ల యదార్థాలు మారవు. మనిషి మనస్సు, అతని ఇంద్రియ శక్తులూ ప్రభావితమయి, వాస్తవాలు మారిపోయాయన్న అనుభూతిని కలిగిస్తాయి. హజ్రత్ మూసా ముందు మంత్రగాళ్ళు వేసిన కర్రలూ త్రాళ్ళూ అవి నిజంగా పాములయిపోలేదు. కాని వేలాది ప్రజల కళ్ళకు మంత్రం కట్టి పడవెయ్యగానే అందరికీ అవి పాముల మాదిరిగానే అనిపించాయి. ప్రవక్త మూసా (అ) ఇంద్రియ శక్తులు కూడా ఆ మంత్ర ప్రభావాన్ని తప్పించుకోలేకపోయాయి. ఇలాగే ఖుర్‌ఆన్ (అల్ బఖర : 102)లో ఒక గాథ ఉంది. బాబిలోనియాలో హారూత్ మారూత్‌ల వద్ద జనం మంత్రాలు నేర్చుకునేవారు. తద్వారా భార్యా భర్తల్లో ఎడబాటును, వైరాటును కలగజేసేవారు. ఇది కూడా ఒకానొక మానసిక ప్రభావమే. అనుభవపూర్వకంగా ఆ చర్యవల్ల కోరిన ఫలితం దక్కకపోతే జనులు దాన్ని కొనేవారు కారు. ఒకటి మాత్రం యదార్థం. తుపాకి గుండులానే, ఎమానాల నుండి పడే బాంబులానే మంత్ర ప్రభావం కలగటం కూడా దైవం అనుజ్ఞలేనిదే సాధ్యంకాదు. కాని వేలాది సంవత్సరాలుగా మానవుల అనుభవంలో, పరిశీలనలో ఉన్న దాని ఉనికిని కాదనడం కేవలం మొండితనమే అనిపించుకుంటుంది.

ఇస్లామ్‌లో మంత్రతంత్రాలకు చికిత్స : ఈ సూరాల సందర్భంగా మరో సమస్య కూడా తలెత్తుతోంది. మంత్రతంత్రాల చికిత్సకు ఇస్లామ్‌లో స్థానముందా? చేతబడిగా చెప్పుకునే మంత్రతంత్రాల ప్రభావం ఏదయినా పడుతుందా? అన్నది. ఈ ప్రశ్న ఉద్భవించడానికి కారణం ఉంది. అనేక ప్రామాణికమయిన హదీసుల్లో దైవసందేశహరులు (స) ప్రతి రాత్రి పడుకునే ముందు, ముఖ్యంగా అనారోగ్యంగా ఉన్నప్పుడు, కొన్ని ఉల్లేఖనాల ప్రకారం, **ముఅవ్విజతైన్‌ని ఇఖ్లాస్** సూరాతోపాటు మూడుసార్లు పఠించి తన రెండు చేతులపైనా ఊదుకుని చేతుల్ని తల నుండి పాదాల దాకా శరీరమంతటా చేతికి అందినంతవరకు తడుమునేవారని తెలుస్తోంది. చివరిసారిగా అనారోగ్యానికి గురయినప్పుడు తాను స్వయంగా ఇలా చేసుకోవడం సాధ్యం కాకపోతే హజ్రత్ ఆయిషా (ర) ఈ సూరాలను (తాను స్వయంగా నిర్ణయించుకుని లేదా ప్రవక్త (స) ఆదేశం మీద) పఠించి ఆయన పవిత్ర హస్తాల శుభాన్ని దృష్టిలో ఉంచుకుని స్వయంగా ఆయన చేతులతోనే ఆయన శరీరాన్నంతటిని తడిమారు. ఈ విషయాన్ని తెలిపే ఉల్లేఖనాలు ప్రామాణికమయిన ఆధారాలతో, బుఖారి, ముస్లిమ్, నసాయి, ఇబ్ను మాజ, అబూ దావూద్, ముఅత్తా ఇమామ్ మాలిక్‌లలో స్వయంగా హజ్రత్ ఆయిషా (ర) ఉల్లేఖించినట్లు గ్రంథస్థమై ఉన్నాయి. హజ్రత్ ఆయిషాని మించి ప్రవక్త మహనీయుల (స) వ్యక్తిగత జీవితాన్ని గురించి తెలిసిన వారెవరుంటారు?

ఈ విషయంలో ప్రప్రథమంగా షరీఅత్ తెలిపేదేమిటో క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. హదీసుల్లో హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్(ర) ఉటంకించిన సుదీర్ఘ ఉల్లేఖనం ఒకటి వస్తుంది. అందులో చివరన దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: 'నా అనుచర సముదాయంలో కొందరు ఎలాంటి లెక్కలు చూపకుండానే స్వర్గంలో ప్రవేశిస్తారు. వారు వాతలు వేసే చికిత్స చేయించరు, మంత్ర తంత్రాలు చేయించరు, శకునం చూడరు, తమ ప్రభువు మీద పూర్తిగా భరోసా కలిగి ఉంటారు' (ముస్లిమ్). హజ్రత్ ముగీరా బిన్ షు'బా ఉల్లేఖనం ప్రకారం, వాతలు వేసే చికిత్స చేయించినవాడు, మంత్ర తంత్రాలు చేయించినవాడు అల్లాహ్ మీద భారం మోపనివానితో సమానం (తిర్మిజి). హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్‌ఊద్ (ర) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త మహనీయులు (స) పది విషయాలను ఇష్టపడే వారు కారు. వాటిలో ఒకటి మంత్రతంత్రాలు చెయ్యడం. అయితే **ముఅవ్విజతైన్** లేదా **ముఅవ్విజాత్‌ని** ప్రయోగించడంలో తప్పు లేదు (అబూ దావూద్, అహ్మద్, నసాయి, ఇబ్ను హిబ్బాన్, హాకిమ్). కొన్ని ఉల్లేఖనాల ద్వారా దైవప్రవక్త (స) ప్రారంభంలో మంత్రాలను పూర్తిగా నిషేధించారని, తరువాత మంత్రాల చికిత్సకు కొన్ని షరతులతో అనుమతినిచ్చారని తెలుస్తోంది. ఆ చికిత్సలో బహుదైవారాధనా భావానికి సంబంధించిన విషయం ఉండరాదు. అల్లాహ్ పవిత్ర నామంతో గాని ఆయన వచనాల (ఆయత్‌ల)తో గాని చికిత్స చేయాలి. అర్థమయ్యే మాటలతో మంత్రించవచ్చు. వాటిలో పాపపు మాటలేవీ లేవని తెలుసుకునేందుకు వీలుండాలి. మంత్రాలపై భరోసా చేసి అవే నివారిస్తాయని నమ్మరాదు. అసలయిన భరోసా అల్లాహ్‌పైనే ఉంచాలి. ఆయన కోరితే ఆ మంత్రాలను నివారణిగా మార్చగలడని నమ్మాలి. ఈ సమస్యకు సంబంధించిన షరీఅత్ ఆదేశాలు విశదమయిన తరువాత హదీసులు ఈ విషయంలో ఏమంటున్నాయో చూద్దాము:

తబ్రాని తన గ్రంథం **సగీర్**లో హజ్రత్ అలీ(ర) ఉటంకించిన ఒక ఉల్లేఖనాన్ని ప్రస్తావించారు. దాని ప్రకారం, "ప్రవక్త మహనీయులు (స) ఒకసారి నమాజ్‌లో ఉండగా తేలు కుట్టింది. నమాజ్ ముగిసిన తరువాత అయన, 'తేలు పాడుగాను, అది నమాజ్ చేసేవాణ్ణీ వదలదు మరెవరినీ వదలదు' అని అన్నారు. నీళ్ళూ, ఉప్పు తెప్పించి, ఉప్పు కలిపిన నీళ్ళతో తేలు కుట్టిన చోట రుద్దుతూ **కుల్ యా అయ్యుహల్ కాఫిరూన్, కుల్ హువల్లాహు అహద్, కుల్ అఊజు బిరబ్బిల్ ఫలక్, కుల్ అఊజు బిరబ్బిన్నాస్** సూరాలు పఠిస్తూ పోయారు."

హదీసుల్లో ఇబ్ను అబ్బాస్ (ర) ఉల్లేఖించిన ఈ హదీసు కూడా ఉంది: ప్రవక్త మహనీయులు (స) హజ్రత్ హసన్ (ర), హుసైన్ (ర) (ప్రవక్త మనువళ్ళు)ల మీద ఈ దుఆ పఠించేవారు:

أُعِيذُكُمَا بِكَلِمَاتِ اللهِ التَّامَّةِ مِنْ كُلِّ شَيْطَانٍ وَّهَامَّةٍ وَمِنْ كُلِّ عَيْنٍ لَّامَّةٍ

"నేను మిమ్మల్ని లోపరహితమయిన దైవవచనాల రక్షణలో పెడుతున్నాను - ప్రతి సైతాన్, ప్రతి విషకీటకం, ప్రతి దుష్ట దృష్టి (దిష్టి) బారి నుండి కాపాడమని." (బుఖారి, ముస్నద్ అహ్మద్, తిర్మిజి, ఇబ్ను మాజ)

ఉస్మాన్ ఐన్ అబిల్ ఆస్ అస్సకఫీ ఎషయంలో, కొంత శాబ్దిక ఎభేదంతో ఒక ఉల్లేఖనం, ముస్లిమ్, ముఅత్తా, తబ్రానీ, హాకిమ్ లలో వచ్చింది. దాని ప్రకారం, ఉస్మాన్ (ర) దైవసందేశహరులకు ఇలా నివేదించుకున్నారు, 'నేను ముస్లిమునయినప్పటినుంచి ఒక నొప్పి నన్ను చంపివేస్తోంది.' దానికి దైవప్రవక్త (స), 'నీకు నొప్పి కలిగేచోట ఏ కుడిచెయ్యిని పెట్టు, మూడుమార్లు బిస్మిల్లా పలుకు, తరువాత ఏడుమార్లు ఈ దుఆ పఠిస్తూ అక్కడ చెయ్యి త్రిప్పు:

أَعُوذُ بِاللّٰهِ وَقُدْرَتِهٖ مِنْ شَرِّ مَا أَجِدُ وَأُحَاذِرُ

అఊజుబిల్లాహి వ కుద్రతిహీ మిన్ షరి మా అజిదు, వ ఉహాజిర్.
(నేను అల్లాహ్, ఆయన సృష్టిశక్తి శరణు కోరుతున్నాను - నేను అనుభవిస్తున్న దాని కీడు నుండి, నాకు కలుగుతుందన్న భయమున్న దాని కీడు నుండి).

ముఅత్తాలో అదనంగా, ఉస్మాన్ ఐన్ అబిల్ ఆస్ (ర) ఆ తరువాత తన నొప్పి పూర్తిగా తగ్గిపొయిందనీ దీన్ని (దుఆను) ఆయన తన ఇంటి వారలకూ బోధిస్తూ ఉన్నట్లు చెప్పాడని కూడా ఉంది.

ముస్నద్ అహ్మద్, తహావీలలో తల్క్ ఐన్ అలీ ఉల్లేఖనం ఉంది. 'ప్రవక్త మహనీయుల సమక్షంలో నాకు తేలుకుట్టింది. ప్రవక్తశ్రీ ఏదో చదివి నా మీద ఊదారు, ఆ (తేలుకుట్టిన) చోట చేత్తో తడిమారు.'

ముస్లిమ్‌లో అబూ సయీద్ ఖుద్రీ ఉల్లేఖనముంది: ఒకసారి ప్రవక్త మహనీయులు (స) అనారోగ్యానికి గురికాగా జిబ్రీల్ వచ్చి పరామర్శించారు, "ముహమ్మద్ (స), మీకు అనారోగ్యం కలిగిందా?" అని. దానికి ఆయన అవునని బదులిచ్చారు. అప్పుడు జిబ్రీల్, "నేను అల్లాహ్ పేరు మీదుగా మీకు మంత్రిస్తున్నాను. మీకు బాధకలిగించే ప్రతి పదార్థం నుండి, ప్రతి వ్యక్తినుండి, ప్రతి ఈర్ష్యగొనేవాని దిష్టి నుండి. అల్లాహ్ మీకు నివారణ కలిగించుగాక. నేను ఆ దైవం పేరు మీదుగా మీకు మంత్రిస్తున్నాను" అన్నారు. దీనిని పొలిన ఉల్లేఖనమే ముస్నద్ అహ్మద్‌లో, ఉబాద ఐన్ సామిత్ ఉటంకించినట్లుంది, "ప్రవక్తశ్రీ ఆరోగ్యంతో ఉన్నప్పుడు నేను పరామర్శించడానికి వెళ్ళాను. అప్పుడు ఆయన మిక్కిలి బాధను అనుభవిస్తున్నారు. సాయంత్రం మళ్ళీ వెళ్ళి చూస్తే ఆయన పూర్తిగా కోలుకున్నారు. ఇంత త్వరగా కోలుకొనడం ఎలా సంభవించిందని అడిగాను. అప్పుడు ఆయన, జిబ్రీల్ వచ్చి తనను కొన్ని వచనాలతో మంత్రించారని తెలిపారు" తరువాత దాదాపు పై హదీసులోని పదాల వంటి వచనాలనే ఎనిపించారు. ముస్లిమ్, ముస్నద్ అహ్మద్‌లోనూ హజ్రత్ ఆయిషా (ర) ఉటంకించినట్లు ఒక ఉల్లేఖనం ఉంది.

ఇమామ్ అహ్మద్ తన 'ముస్నద్'లో హజ్రత్ హఫ్సా (ర) చెప్పిన ఒక ఉల్లేఖనాన్ని ఉటంకించారు, 'ఒక రోజున ప్రవక్త మహనీయులు (స) నా (ఏశ్వాసుల మాతృమూర్తి) యింటికి వచ్చారు. అప్పుడు షిఫా పేరు★గల ఒక స్త్రీ నా వద్ద కూర్చుని ఉంది. ఆమె 'నమిల' అనే వ్యాధిని మంత్రంతో నివారించేది. ప్రవక్త (స) ఆవిడకు, 'హఫ్సాకు కూడా ఆ ఎద్య నేర్పు' అని చెప్పారు. షిఫా బిన్తు అబ్దుల్లా స్వయంగా తెలిపిన ఒక ఉల్లేఖనం, ఇమామ్ అహ్మద్, అబూ దావూద్, నసాయి ఉటంకించారు. "ప్రవక్తశ్రీ ఒకసారి నాకు, 'హఫ్సా (ర)కు చదవను వ్రాయను నేర్పినట్లుగానే 'నమిల'ను ఎవారించడం కూడా నేర్పు' అని పురమాయించారు."

ముస్లిమ్‌లో ఔఫ్ ఐన్ మాలిక్ అష్‌జయీ ఉల్లేఖనం ఒకటుంది, 'అజ్ఞాన కాలంలో మేము మంత్రతంత్రాలు చేసేవారము. మేము దైవసందేశహరుల (స)ను దీన్ని గురించి మీ అభిప్రాయమేమిటని అడిగాము. 'మీరు రోగనివారణ చేసే ఎధానాలేమిటో నాకు ఎవరించండి, వాటిలో బహుదైవారాధనా భావం లేనంతవరకు అలా మంత్రించడంలో తప్పులేదు' అని తెలిపారు.

ముస్లిమ్, ముస్నద్ అహ్మద్, ఇబ్ను మాజాలో హజ్రత్ జాబిర్ ఐన్ అబ్దుల్లా ఉల్లేఖనం ఒకటుంది, 'దైవసందేశహరులు (స) మంత్రతంత్రాలను తొలుత ఆపివేశారు. తరువాత 'అమ్ ఐన్

★ ఈ మహిళ అసలు పేరు లైలా. కాని షిఫా బిన్తు అబ్దుల్లా పేరుతో ఖ్యాతి గడించింది. హిజ్రత్‌కు పూర్వం ఎశ్వసించింది. కురైష్ తెగలో బనీ అదీ వంశానికి చెందిన మహిళ. హజ్రత్ ఉమర్ కూడా ఈ వంశానికి చెందినవారే. ఈ ఎధంగా ఈవిడ హజ్రత్ హఫ్సాకు బంధువు.

హజ్మ్' వంశానికి చెందిన కొందరు వ్యక్తులు వచ్చి, 'మేము ఒక తంత్రం ద్వారా తేలు లేదా పాము కాటును నివారించేవారము. మీరేమో దాన్ని ఆపివెయ్యమన్నారు' అంటూ తాము చదివే మంత్రాన్ని వినిపించారు. ఆయన దాన్ని విని, 'నాకు ఇందులో తప్పు ఏదీ గోచరించడంలేదు. మీలో ఎవరయినా తన సోదరునికి ఏదయినా ప్రయోజనం చేకూర్చగలిగితే అలా తప్పక చెయ్యాలి.'

జాబిర్ బిన్ అబ్దుల్లా తెలిపిన మరొక హదీసు ముస్లిమ్‌లో ఇలా ఉంది: హజ్మ్ వంశం వారి వద్ద పాము కాటుకు తంత్రం ఒకటి ఉండేది. ప్రవక్తశ్రీ (స) వారికి దాని అనుమతినిచ్చారు. దీన్ని ముస్లిమ్, ముస్నద్ అహ్మద్, ఇబ్నుమాజాలోని హజ్రత్ ఆయిషా (ర) తెలిపిన ఈ ఉల్లేఖనం కూడా బలపరుస్తోంది: ప్రవక్తశ్రీ అన్సారుల ఒక వంశానికి విషకీటకాల కాటుకు మంత్రించే అనుమతి అనుగ్రహించారు. ముస్నద్ అహ్మద్, తిర్మిజీ, ముస్లిమ్, ఇబ్నుమాజాలో హజ్రత్ అనస్ ద్వారా కూడా దీనికి పోలిన ఒక ఉల్లేఖనాన్ని ఉటంకించారు. అందులో ప్రవక్త మహనీయులు (స) విషకీటకాల కాటుకు, నమిల వ్యాధికి, దిష్టి తగలడానికి మంత్రించే అనుమతినిచ్చారు.

ముస్నద్ అహ్మద్, తిర్మిజి, ఇబ్నుమాజా, హాకిమ్ ప్రభృతులు హజ్రత్ ఉమైర (మౌలా అబిల్లహమ్) తెలిపిన ఈ ఉల్లేఖనాన్ని ఉటంకించారు: అజ్ఞాన కాలంలో నేను ఒక తంత్రం చేసేవాణ్ణి, తద్వారా నేను మంత్రించి నివారించేవాణ్ణి. నేను దాన్ని ప్రవక్త మహనీయుల సమక్షంలో పెట్టాను. 'అందులోనుంచి ఫలానా ఫలానా మాటలు తీసివెయ్యి, మిగతా వాటితో నీవు మంత్రించవచ్చు' అని నుడివారాయన.

ముఅత్తా ప్రకారం, ఒకసారి హజ్రత్ అబూబక్ర్ (ర) తన కూతురు హజ్రత్ ఆయిషా (ర) ఇంటికి వెళ్ళారు. అప్పుడు ఆవిడ అనారోగ్యంతో ఉన్నారు, ఒక యూదు స్త్రీ ఆమెను మంత్రిస్తోంది. దాని మీద ఆయన (ర) ఆ యూదు స్త్రీతో, దైవగ్రంథం పఠించి మంత్రించు అని అన్నారు. దీన్నిబట్టి గ్రంథవహులు తారాత్ లేదా ఇస్రీల్ వచనాలను పఠించి మంత్రించినట్లయితే అదీ ధర్మసమ్మతమే అని తెలుస్తోంది.

కాని ఈ మంత్రతంత్రాల వలన ప్రయోజనం ఉంటుందా? ప్రవక్త మహనీయులు చికిత్సను, మందునూ ఎన్నడూ నిరాకరించలేదు. పైగా, 'అల్లాహ్ ప్రతి వ్యాధికి మందు సృష్టించాడు, మీరు మందు వాడండి, చికిత్స చేస్తూ ఉండండి' అని చెప్పారు. ప్రవక్త మహనీయులు (స) స్వయంగా కొన్ని వ్యాధులకు చికిత్స తెలిపారని, హదీసుల్లో కితాబుత్తిబ్ (చికిత్సాకాండం) చూస్తే తెలుస్తుంది. అయితే మందు కూడా దైవాదేశం మేరకే ప్రయోజనకారి అవుతుంది. మందులు, చికిత్సలు అన్ని పరిస్థితుల్లోనూ ప్రయోజనకరమే కాగలిగితే ఆసుపత్రుల్లో ఎవరూ మరణించేవారు కాదు. మందూ మాకూ వేస్తూ దానితోపాటు దేవుని పవిత్ర నామం కూడా ప్రయోగిస్తే, లేదా ఏ వైద్య సహాయమూ అందని చోట అల్లాహ్ వైపునకే మరలి ఆయన వచనాలు, పేర్లు, గుణగణాల ద్వారానే సహాయాన్ని అర్థిస్తే ఫలితం ఉండవచ్చు అనేది ఒక్క భౌతికారాధకులు తప్ప మరెవరి బుద్ధికీ వ్యతిరేక విషయం కాదు.★ అయితే మందులు, చికిత్సలాంటివి లభ్యమయిన చోట వాటిని తెలిసీ ఎడిచిపెట్టడం, కేవలం మంత్రతంత్రాల మీద ఆధారపడటం, లేదా కొందరు మంత్ర తంత్రాల, తాయిత్తుల 'భూతవైద్యశాలలు' తెరచుకు కూర్చోవడం, దాన్ని జీవనోపాధిగా చేసుకోవడం సరయిన పద్ధతి కాదు.

★ ప్రార్థన, దైవం వైపునకు మరలడం రోగుల చికిత్సలో ఎంతో ప్రభావవంతమయిన అంశాలని భౌతికారాధకుల ప్రపంచంలోని డాక్టర్లు కూడా ఒప్పుకున్నారు. నాకు స్వయంగా నా వ్యక్తిగత జీవితంలో దాని అనుభవం రెండుసార్లు కలిగింది. 1948లో నన్ను నిర్బంధించినప్పుడు కొన్నాళ్ళ తరువాత (మూత్ర పిండంలోని) రాయి వచ్చి నా మూత్రకోశంలో అడ్డుపడింది. 16 గంటల వరకు మూత్రం రాలేదు. నేను అల్లాహ్‌ను వేడుకున్నాను, ఈ దుర్మార్గుల్ని చికిత్స కోసం అభ్యర్థించదలచలేదు, నీవే నాకు నివారణ అనుగ్రహించు అని. ప్రార్థన ఫలితంగా ఆ రాయి అక్కణ్ణుంచి తప్పుకుంది. 20 సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. 1968లో అది మళ్ళీ ఇబ్బంది పెట్టింది. దాన్ని ఆపరేషన్ చేసి తీసివేశారు. రెండవసారి 1953లో నన్ను నిర్బంధించినప్పటికే నా రెండు పిక్కలు కొన్ని నెలల వరకు చల్లి వల్ల బాధపెడుతున్నాయి. ఏ చికిత్స చేసినా ఉపశమనం కలగలేదు. నిర్బంధం తరువాత నేను 1948లో చేసిన ప్రార్థననే మళ్ళీ చేశాను. ఏ చికిత్స, మందులూ లేకుండానే కాళ్ళ నుండి చల్లి మాయమయిపోయింది. మళ్ళీ ఎప్పుడూ ఆ వ్యాధి నాకు సోకలేదు.

ఈ వ్యవహారంలో చాలా మంది హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (ర) బుఖారి, ముస్లిమ్, తిర్మిజీ, ముస్నద్ అహ్మద్, అబూ దావూద్, ఇబ్నుమాజాలో ఉటంకించిన ఉల్లేఖనాన్ని ఆధారంగా తీసుకుంటారు. దీన్ని బుఖారీలోని ఇబ్ను అబ్బాస్ ఉల్లేఖనం కూడా ఒకటి బలపరుస్తుంది. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ ఉల్లేఖనంలో ఇలా ఉంది : ఒక కార్యనిర్వహణకు ఆయన (స) తన సహచరులను కొందరిని పంపారు. వారిలో హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (ర) కూడా ఉన్నారు. వీరు రాత్రివేళ ఒక అరబ్బు తెగకు చెందిన జనావాసంలో మజిలీ చేశారు. వారు ఆ తెగవారిని తమకు ఆతిథ్య మివ్వవలసిందిగా కోరారు. వారు దాన్ని తిరస్కరించారు. అంతలో తెగ నాయకుడికి తేలుకుట్టింది. వారు బాటసారుల వద్దకు వచ్చి, మా నాయకుడి చికిత్సకు మీ వద్ద ఏదయినా మందు, మాకు ఉన్నాయా? అని అడిగారు. హజ్రత్ అబూ సయీద్, 'చికిత్స అయితే ఉంది కాని, మీరు మాకు ఆతిథ్యమివ్వ నంగీకరించలేదు గనక ఏదయినా ఇవ్వనంతవరకు మేము ఇతని చికిత్స చెయ్యము' అని అన్నారు. వారు మేకల ఒక మంద (కొన్ని ఉల్లేఖనాల్లో మూడు మేకలని ఉంది) ఇచ్చే వాగ్దానం చేశారు. అప్పుడు హజ్రత్ అబూ సయీద్ వెళ్ళి ఫాతిహా సూరా చదువుతూ తన నోటి లాలాజలాన్ని ఆ గాయం మీద రుద్దసాగారు. ★ చివరికి తేలు కుట్టిన ప్రభావం తగ్గిపోయింది. తెగవారు తమ వాగ్దానం ప్రకారం మేకల్ని తెచ్చి ఇచ్చారు. కాని వారు, దైవప్రవక్తను అడగనంతవరకు వాటి నుండి ప్రయోజనం పొందకూడదని తమలో తాము నిర్ణయించుకున్నారు. ఈ పని చేసి దానికి ప్రతిఫలం తీసుకోవడం ధర్మసమ్మతమో కాదో తెలీదు. కాగా వారు ప్రవక్తశ్రీ (స) సమక్షంలో హాజరయి ఈ గాథనంతా వివరించారు. ప్రవక్త మహనీయులు (స) నవ్వి, 'ఈ సూరా మంత్రించడానికి కూడా ఉపకరిస్తుందని మీరెలా అనుకున్నారు? మేకల్ని తీసుకోండి వాటిలో నా వాటా కూడా ఇవ్వండి' అన్నారు.

కాని ఈ హదీసు ద్వారా తాయెత్తులు, మంత్రతంత్రాల భూత వైద్యం నడిపే అనుమతి ఉన్నట్లు అర్థాన్ని గ్రహించే ముందు, హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ ఆ పని చేసినప్పటి అరేబియా పరిస్థితుల్ని కూడా గమనించవలసి ఉంటుంది. ఆ పరిస్థితుల వల్లనే ప్రవక్తశ్రీ(స) దాన్ని ధర్మసమ్మతం చెయ్యడమే కాక అందులో తన వాటా కూడా ఉన్నట్లు ప్రకటించారు. ఆ విధంగా తన సహచరుల మధ్య ఆ చర్య ధర్మాధర్మాల విషయంలో ఎలాంటి శంక మిగులకుండా చేశారు. అరేబియాలో ఆనాడు, ఈనాడు కూడా, యాభయ్యేసి, వందేసి, నూట యాభయ్యేసి మైళ్ళు ఒక గ్రామం నుండి వెళ్ళినా మరో గ్రామం కానరాదు. ఆ పల్లెల్లోనూ హోటళ్ళు, సత్రాలు, భోజనం దొరికే స్థలాలుండేవి కావు, ఎన్నో రోజులు పయనించినా ప్రయాణీకులకు డబ్బు వెచ్చించి భోజన సామగ్రి కొనుక్కోవడానికి వీలుండేది కాదు. ఈ పరిస్థితుల్లో ఒక గ్రామానికి వచ్చిన ప్రయాణీకులకు ఆ గ్రామవాసులు ఆతిథ్యమివ్వడం అరేబియాలోని ప్రసిద్ధ నైతిక సూత్రాల్లో అంతర్భాగంగా ఉండేది. దాన్ని కాదనడం కొన్ని సందర్భాల్లో ప్రయాణీకుల మరణానికి దారితీస్తుంది. అరేబియాలో ఇలాంటి ప్రవర్తనను చాలా చెడుగా భావించేవారు. అందువల్లనే దైవసందేశహరులు (స) తన సహచరుల ఆ చర్యను ధర్మసమ్మతమయిందిగా నిర్ణయించారు. తెగవారు ఆతిథ్యానికి ఒప్పుకోకపోతే వారు వాళ్ల నాయకుని చికిత్సను కూడా కాదన్నారు. వారు ఏదయినా ముట్టచెబితే చికిత్స చేస్తామని నిబంధన పెట్టారు. తరువాత వారిలో ఒకరు అల్లాహ్ మీద భారం మోపి ఫాతిహా సూరా పఠిస్తూ అతన్ని నయం చేయగా తెగవారు నిర్ణీత ప్రతిఫలం తెచ్చి ఇచ్చారు. ప్రవక్తశ్రీ (స) ఆ ప్రతిఫలం తీసుకోవడాన్ని ధర్మసమ్మతమయిందిగా అది పరిశుద్ధ మయిందిగా నిర్ణయించారు. బుఖారీలో ఈ సంఘటనకు సంబంధించిన హజ్రత్ అబ్బాస్ ఉల్లేఖనంలో, ప్రవక్తశ్రీ ప్రయోగించిన పదాలు ఇవి: اِنَّ اَحَقَّ مَا اَخَذْتُمْ عَلَيْهِ اَجْرًا كِتَابُ اللّٰهِ 'నిజ మరేదయినా మంత్రించడానికి ఐదులు దైవగ్రంథాన్ని పఠించి దానికి ప్రతిఫలాన్ని తీసుకోవడం వీరు ధర్మమయింది.' ఆయన(స) ఇలా పలకడానికి కారణం, మిగతా తంత్రాలన్నింటికన్నా దైవ వచనం ఉన్నతమయింది. పైగా ఆ తెగ వారికి ప్రచారం చేసే బాధ్యత

★ చాలా ఉల్లేఖనాల్లో ఇలా చేసింది హజ్రత్ అబూ సయీద్ (ర) అన్న వివరణ లేదు. కొన్నింటిలోనయితే ఆ కార్యనిర్వహణా బృందంలో హజ్రత్ అబూ సయీద్ (ర) కూడా ఉన్నారన్న విషయమూ లేదు, కాని తిర్మిజీ ఉల్లేఖనంలో ఈ రెండు మాటలూ ఉన్నాయి.

కూడా కొంత నెరవేరింది. వారికి దైవం పంపగా ప్రవక్తశ్రీ అందజేసిన వచనంలోని శుభం, మహత్తు తెలిసి వచ్చింది. ఈ సంఘటనను, పట్టణాల్లో, పల్లెల్లో కూర్చొని మంత్రతంత్రాల వైద్యశాలలు నడిపి వాటినే తమ వృత్తిగా భావించే వారి కొరకు ఉదాహరణగా పేర్కొనడం తప్పు. ఇలాంటి ఉదాహరణ ప్రవక్త మహనీయుని కాలంలోనూ, సహచరుల్లోనూ, అనుచరుల్లోనూ గతించిన మహనీయులయిన ధార్మిక నాయకుల్లోనూ కానరాదు.

ఫాతిహా సూరాతో ఈ సూరాలకు గల సంబంధం: **ముఅవ్విజతైన్**కు సంబంధించిన ముఖ్యమయిన చివరి విషయం, ఖుర్‌ఆన్ మొదలుకూ ముగింపునకూ గల సంబంధం. దివ్య ఖుర్‌ఆన్ అవతరించిన క్రమాన్ని బట్టి సంకలనం చెయ్యబడలేదు. 23 ఏళ్ళుగా ఎఱిన్న పరిస్థితుల్లో ఎఱిధ సందర్భాల్లో, వేర్వేరు అవసరాల కనుగుణంగా అవతరించిన ఆయత్‌లను, సూరాలను దైవసందేశహరులు స్వయంగా సంకలనం చేయక, అవతరింప జేసిన స్వామి, అల్లాహ్ ఆదేశానుసారం, నేడు మనం చూస్తున్న క్రమంలో సంకలనం చేశారు. ఆ క్రమంలో ఖుర్‌ఆన్ **ఫాతిహా** సూరాతో ప్రారంభమవుతుంది, **ముఅవ్విజతైన్**తో ముగుస్తుంది. ఈ రెంటిపై ఒకసారి దృష్టి సారించండి. ప్రారంభంలో ఎల్లప్రభువు, కృపాకరుడు, కరుణామయుడు, ప్రతిఫలదిన స్వామి అయిన అల్లాహ్ స్తోత్రగానం చేసి దాసుడు, నేను ఏ ఆరాధనవే చేస్తాను, ఏ సహాయాన్నే అర్థిస్తాను, నాకు అన్నింటికన్నా ముఖ్యమయిన, అవసరమయిన సహాయంగా సన్మార్గాన్ని చూపు అని వేడుకుంటాడు. బదులుగా ఆ సన్మార్గం చూపడానికి అల్లాహ్ తరపున మొత్తం ఖుర్‌ఆన్ అందించడం జరుగుతుంది. ఆ ఖుర్‌ఆన్ తిరిగి దాసుని వేడుకోలుతోనే ముగుస్తుంది. అందులో దాసుడు, **రబ్బిల్ ఫలక్, రబ్బున్నాస్, మలికున్నాస్, ఇలాహున్నాస్**ని ఇలా మనవి చేసుకుంటాడు : సృష్టిలోని ప్రతి చెడుగు నుండి, అది తెచ్చే ఉపద్రవాన్నుండి, రక్షణకు ఏ శరణమే కోరుతున్నాను. ప్రత్యేకంగా జిన్నులలోని, మానవులలోని షైతానులు రేకెత్తించే కుశంకల నుండి ఏ శరణు కోరుతున్నాను. ఎందువల్లనంటే సన్మార్గాన్ను సరణలో ఇవే అత్యధికంగా అవరోధాలవుతాయి. ఆ ప్రారంభానికి ఈ ముగింపునకు గల సంబంధం ఎలాంటిదో చూడగలిగే వారెవరికీ కనిపించకుండా ఉండజాలదు.

ఆయాతుహా ٥ | (١١٣) سُوْرَةُ الْفَلَقِ مَكِّيَّةٌ (٢٠) | రుకూఅహా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

قُلْ اَعُوْذُ بِرَبِّ الْفَلَقِ ۙ﴿۱﴾ مِنْ شَرِّ مَا خَلَقَ ۙ﴿۲﴾ وَ مِنْ شَرِّ غَاسِقٍ اِذَا وَقَبَ ۙ﴿۳﴾ وَمِنْ

شَرِّ النَّفّٰثٰتِ فِي الْعُقَدِ ۙ﴿۴﴾ وَمِنْ شَرِّ حَاسِدٍ اِذَا حَسَدَ ۧ﴿۵﴾

5 ఆయత్‌లు | **113. అల్ ఫలక్** | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 5 పలుకు,[1] 'నేను శరణు కోరుతున్నాను[2] ప్రభాతోదయ ప్రభువును[3] – ఆయన పుట్టించిన ప్రతి వస్తువులోని చెడు నుండి,[4] రాత్రి పూట అలుముకునే చీకటిలోని చెడు నుండి,[5] ముడులలో ఊదే వారి చెడు నుండి,[6] ఈర్ష్యగొనేవాడి ఈర్ష్య గొనేటప్పటి చెడు నుండి[7] కాపాడమని.' ع

1. قُلْ కుల్ (పలుకు) అనే పదం దైవ సందేశహరులకు దైవదౌత్య ప్రచార సంబంధంగా వహీ ద్వారా అవతరించింది గనక దీని ప్రప్రథమ సంబోధితులు ప్రవక్త మహనీయులే. అయినప్పటికీ ఆయన తరువాత వచ్చిన విశ్వాసుల పరంపరలోని వారందరూ దాని సంబోధితులే.

2. శరణు కోరడంలో తప్పనిసరిగా మూడు అంశాలుంటాయి. ఒకటి, శరణుకోరడం, రెండు, శరణుకోరేవాడు, మూడు, శరణు కోరబడేవాడు. శరణుకోరడం అంటే ఉద్దేశ్యం, ఒక వ్యక్తికో, శక్తికో భయపడి తనను తాను కాపాడుకునేందుకు మరొకరి రక్షణ పరిధిలోకి వెళ్ళడం, మరొకరి చాటు వెళ్ళడం, వారిని వాటేసుకుని చుట్టుకోపడం, ఆ రక్షణ ఛాయల్లోకి వెళ్ళడం. శరణు కోరేవాడు తనను భయపెడుతున్న శక్తిని ఎట్టిపరిస్థితిలోనూ తాను స్వయంగా ఎదుర్కొనలేని పరిస్థితిలోనే మరొకరి శరణు పొందడం తప్పనిసరి అవుతుంది. ఎవరిని శరణు కోరడం జరుగుతుందో ఆ వ్యక్తి లేదా శక్తి, తనను తప్పనిసరిగా ఆ భయంకర ప్రమాదం నుండి రక్షించగలదని శరణాగతుడు నమ్ముతాడు. ఇక శరణు లేదా రక్షణలో ఒక రకమేమో, భౌతిక నియమాల ప్రకారం, భౌతిక సాధనాలతో, భౌతిక వస్తువు లేదా వ్యక్తి లేదా శక్తి ద్వారా రక్షణ పొందడం. ఉదాహరణకు, శత్రువు దాడి నుండి తప్పించుకునేందుకు ఏదయినా కోటలో రక్షణ పొందడం, లేదా గుండ్లు కురుస్తుంటే తప్పించుకునేందుకు కందకంలోనో, మరేదయినా ఫిరంగి చాటుగానో లేదా గోడ చాటునో రక్షణ పొందడం, లేదా బలశాలి అయిన దౌర్జన్యపరుడి నుండి తప్పించుకునేందుకు ఏ మానవుడినో, జాతినో, ప్రభుత్వాన్నో శరణు కోరడం, ఎండను తప్పించుకునేందుకు చెట్టు క్రిందనో, కట్టడం నీడలోనో తలదాచుకోవడం. దీనికి భిన్నమయిన మరో రకమేమో, అన్ని విధాల ప్రమాదాలు, భౌతిక, నైతిక, ఆధ్యాత్మిక హానులూ, నష్టాల నుండి భౌతికాతీతమయిన శక్తి వద్ద శరణు పొందడం. ఆ శక్తిని శరణుకోరడానికి కారణం, ఆ శక్తి సకల సాధనాలపై అధికారం కలదని, ఏ స్పృహకు, జ్ఞానానికీ అంతుపట్టని విధంగా శరణుకోరే వ్యక్తికి సహాయం చేస్తుందని విశ్వసించడం. శరణుకు ఈ రెండవ రూపం కేవలం ఫలక్, నాస్ సూరాలలోనే కాదు ఖుర్‌ఆన్, హదీసుల్లో ఎక్కడెక్కడ అల్లాహ్ శరణుకోరే ప్రస్తావన ఉందో అక్కడల్లా ఈ ప్రత్యేక విధమయిన శరణునే ఉద్దేశించడం జరిగింది. దేవుని ఏకత్వాన్ని నమ్మే విశ్వాసం పల్ల తప్పనిసరిగా ఈ విధమయిన శరణు ఒక్క అల్లాహ్‌ను తప్ప మరెవరినీ కోరరాదు. బహుదైవారాధకులు ఈ విధమయిన శరణ్యం కొరకు అల్లాహ్ తప్ప ఇతర శక్తుల్ని, ఉదాహరణకు, జిన్నుల్ని, దేవీ

దేవతల్ని అర్థిస్తారు, నేడూ అర్థిస్తున్నారు. భౌతికారాధకులు ఇలాంటి శరణ్యం కొరకు కూడా భౌతిక సాధనా సూత్రాలనే అన్వేషిస్తారు. ఎందుకంటే వారు ప్రకృతికి అతీతమయిన ఏ శక్తినీ నమ్మరు. కాని విశ్వాసి తనకు మరొక నివారించే శక్తిలేదని భావించి సకల ఆపదలు, పీడనల నివారణకు అల్లాహ్ వైపునకే మరలుతాడు, ఆయన శరణ్యమే అర్థిస్తాడు. ఉదాహరణకు దివ్యఖుర్‌ఆన్‌లో బహుదైవారాధకులను గురించి ఇలా తెలుపడం జరిగింది.

وَّاَنَّهٗ كَانَ رِجَالٌ مِّنَ الْاِنْسِ يَعُوْذُوْنَ بِرِجَالٍ مِّنَ الْجِنِّ

మనుషుల్లోని కొందరు జిన్నుల్లోని కొందరిని శరణు కోరేవారు (అల్ జిన్న్ : 6). దీని వివరణలో మేము జిన్న్ సూరా పాదసూచి 7లో హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ ఉల్లేఖనాన్ని ఉటంకించాము. అరేబియా బహుదైవారాధకులు జన సంచారం లేని ఏదయినా లోయలో రేయి గడపవలసి వచ్చినట్లయితే ఎలుగెత్తి, "మేము ఈ లోయకు ప్రభువయిన (అంటే ఈ లోయకు అధికారి లేదా స్వామి అయిన జిన్ను) వాని శరణుజొచ్చుతున్నాము" అని పలికేవారు. దీనికి భిన్నంగా ఫిర్‌ఔన్ గురించి, అతను హజ్రత్ మూసా (అ) చూపిన మహోజ్వల నిదర్శనాలను చూసినప్పుడు فَاَخَذْنٰهُ وَجُنُوْدَهٗ **అతను తన శక్తి సామర్థ్యాల మీద నీలిగి పోయాడు** (అజ్జారియాత్ : 39) అని ఉంది. కాని దైవభక్తుల వైఖరిని గురించి దివ్యఖుర్‌ఆన్‌లో, వారు భౌతికంగా, నైతికంగా, అధ్యాత్మికంగా దేనికి భయపడినా దాని కీడు నుండి రక్షణకు దైవాన్నే శరణు కోరుతారు అని తెలుపడం జరిగింది. కనుక హజ్రత్ మర్యమ్ (అ) విషయంలో స్పష్టంగా ఉంది. ఆవిడ ఏకాంతంలో ఉండగా అకస్మాత్తుగా ఒక దైవదూత పురుషుని రూపంలో ఆవిడ సమక్షంలోకి రాగానే (ఆవిడకు ఆగంతకుడు దైవదూత అని తెలియదు) اَعُوْذُ بِالرَّحْمٰنِ مِنْكَ اِنْ كُنْتَ تَقِيًّا **'నీవు దైవానికి భయపడే వ్యక్తివే అయితే నేను నీ నుండి కృపాకరుడయిన దేవుని శరణుకోరుతున్నాను'** అని అన్నారు. (మర్యమ్ : 18). హజ్రత్ నూహ్ (అ) దైవాన్ని ఒక అసంబద్ధమయిన ప్రార్థన చెయ్యగా, బదులుగా అల్లాహ్ ఆయన్ని మందలించాడు. అప్పుడు ఆయన వెంటనే

رَبِّ اِنِّيْٓ اَعُوْذُ بِكَ اَنْ اَسْـَٔلَكَ مَا لَيْسَ لِيْ بِهٖ عِلْمٌ

నా ప్రభూ, నేను నీ శరణు కోరుతున్నాను, నాకు తెలియని ఏ విషయాన్నీ నిన్ను అర్థించకుండా ఉండేలా (నడ్డుద్ధి కలిగించమని) (హూద్ : 47). హజ్రత్ మూసా బనీ ఇస్రాయీల్‌ని ఆవును జిబ్‌హ్ చెయ్యమని ఆదేశించగా వారు, మాతో పరాచికాలాడుతున్నావా అని అన్నప్పుడు మూసా(అ), اَعُوْذُ بِاللّٰهِ اَنْ اَكُوْنَ مِنَ الْجٰهِلِيْنَ **"నేను మూర్ఖుల్లా మాట్లాడ కుండా దేవుని శరణు కోరుతున్నాను"** (అల్ బకర : 67) అని అన్నారు.

హదీసు పుస్తకాల్లో ప్రవక్త మహనీయులు (స) చేసిన రక్షణ పొందే ప్రార్థనలనన్నింటిలో ఈ మహత్తు కానవస్తుంది. ఉదాహరణకు ప్రవక్తశ్రీ (స) చేసిన ఈ ప్రార్థనల్ని పరిశీలించండి:

హజ్రత్ అయిషా (ర) ఉల్లేఖించారు, దైవప్రవక్త తన ప్రార్థనల్లో ఇలా పలికేవారని, "దేవా, నేను నీ శరణు కోరుతున్నాను – నేను చేసిన పనుల కీడు నుండి, నేను చెయ్యని పనుల కీడు నుండి కూడా." (అంటే నేనేదయినా తప్పు చేసి ఉంటే దాని దుష్ఫలితాన్నుండి రక్షణ కోరుతున్నాను. నేను చెయ్యవలసి ఉండీ ఏదయినా చెయ్యకపోతే దాని నష్టాన్నుండి కూడా రక్షణ వేడుకుంటున్నాను, లేదా నేను చెయ్యకూడని పని ఏదీ ఎన్నడూ చెయ్యకుండా రక్షణ కోరుకుంటున్నాను) (ముస్లిమ్).

ఇబ్ను ఉమర్ ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త మహనీయులు (స) చేసిన ప్రార్థనల్లో ఇదొకటి: "దేవా, నాకు నీవొసగిన బహుమానం నానుండి దోచుకోబడకుండా, నీ ద్వారా నాకు ప్రాప్తమయిన నెమ్మది నాకు దక్కకపోకుండా, నీ ఆగ్రహం అకస్మాత్తుగా నాపై విరుచుకు పడకుండా, ఏ విధమయిన నీ అయిష్టత కూడా నా పట్ల కలగకుండా నీ శరణు వేడుతున్నాను" (ముస్లిమ్).

దైవప్రవక్త (స) ఇలా వేడుకునేవారని జైద్ బిన్ అర్కమ్ ఉల్లేఖించారు : "దేవా, నేను నీ శరణు వేడుతున్నాను; నిష్ప్రయోజనమయిన జ్ఞానం నుండి, నీ పట్ల భయంలేని మనస్సు నుండి, ఎన్నటికీ సంతృప్తి చెందని మనోకాంక్షల నుండి, స్వీకృతిపొందని వేడుకోలు నుండి నీ శరణు వేడుతున్నాను" (ముస్లిమ్).

ప్రవక్త మహనీయులు (స) ఇలా పలికేవారని హజ్రత్ అబూ హురైరా (ర) ఉల్లేఖించారు : "దేవా నేను నీ రక్షణ వేడుకుంటున్నాను–ఆకలి నుండి–తోడుగా రేయి గడిపేందుకు అది అత్యంత

హీనమయిన నేస్తం; నేను నీ శరణు కోరుతున్నాను సమ్మకద్రోహం నుండి – అది అత్యంత హేయమయిన మనోస్థితి" (అబూ దావూద్).

మహనీయ అనస్ (ర) ప్రకారం బోధక శ్రేష్ఠులు (స) ఇలా ప్రార్థించేవారు: "దేవా, నేను నీ రక్షణ కోరుకుంటున్నాను. నన్ను బొల్లి, కుష్ఠు, పిచ్చితనం లాంటి సకల దుష్టరోగాల నుండి కాపాడు" (అబూదావూద్).

హజ్రత్ ఆయిషా (ర) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్తశ్రీ (స) ఈ పచనాలతో ప్రార్థించేవారు, "దేవా, నేను నీ రక్షణ వేడుకుంటున్నాను. అగ్ని ఉపద్రవం నుండి, ధనాధిక్యత, బీదరికాల కీడుల నుండి కాపాడు" (తిర్మిజి, అబూదావూద్).

ప్రవక్త మహనీయులు (స) ఇలా పలికేవారని కుత్బా బిన్ మాలిక్ చెబుతున్నారు : 'దేవా, చెడు గుణగణాలు, చెడు పనులు, చెడు కోర్కెల నుండి నన్ను కాపాడమని నేను నీ శరణు వేడుతున్నాను' (తిర్మిజీ).

షకల్ బిన్ హుమైద్ ఒకసారి దైవప్రవక్త (స)ను, ఏదయినా దుఆ (ప్రార్థన) నేర్పమని అర్థించాడు. ఇలా పలకమని ఆయన ఉపదేశించారు : "దేవా! నేను నీ శరణు కోరుతున్నాను. నా వినికిడిలోని చెడు నుండి, నా చూపులోని కీడు నుండి, నా నోటి దురుసుతనం నుండి, నా హృదయం చేసే హాని నుండి, నా కాంక్షా దౌష్ట్యం నుండి రక్షించు" (తిర్మిజి, అబూ దావూద్).

అనస్ బిన్ మాలిక్ ఉల్లేఖించిన దాన్నిబట్టి ప్రవక్తశ్రీ(స) ఇలా ప్రార్థించేవారు, 'దేవా, నేను నీ శరణుకోరుతున్నాను. పరాధీనత నుండి, సోమరితనం, పిరికితనం నుండి, వృద్ధాప్యం నుండి, పిసినారితనం నుండి రక్షించు. ఇంకా నీ శరణు వేడుతున్నాను; సమాధి యాతన నుండి, జీవితంలోనూ, మృత్యువులోనూ ప్రాప్తమయ్యే ఉపద్రవాల నుండి, ('ముస్లిమ్' ఉల్లేఖనంలో ఇంకా ఇలా ఉంది) అప్పు భారం నుండి, ఇతరుల ఆధిక్యత నుండి నన్ను కాపాడు' (బుఖారి, ముస్లిమ్).

ఔలా బిన్తు హుకైమ్ నులమియ్య, తాను ప్రవక్త మహనీయులు (స) ఇలా ఉపదేశిస్తూ ఉండగా విన్నట్లు ఉల్లేఖించారు: "ఒక వ్యక్తి కొత్త ప్రదేశానికి వెళ్ళినప్పుడు, 'నేను సృష్టితాల దుష్టత్వాల నుండి లోపరహితమయిన దైవ పచనాల శరణు వేడుతున్నాను' అని వేడుకుంటే ఆ ప్రదేశం నుండి అతను బయలుదేరేంత వరకు ఏదీ అతనికి హాని కలిగించజాలదు" (ముస్లిమ్).

ప్రవక్త మహనీయులు (స) శరణు కోరే కొన్ని పచనాలను మేము హదీసుల నుండి పరిగ్రహించి ఉదాహరణగా ఇక్కడ పొందు పరిచాము. విశ్వాసి ప్రతి ప్రమాదం నుండి ప్రతి చెడుగు నుండి కాపాడమని దైవాన్నే అర్థించాలి. మరెవరి శరణు కోరడమూ అతనికి తగదు. అలాగే దైవాన్ని వదలి తన శక్తి మీదనే నమ్మకం కలిగి ఉండటం కూడా అతనికి తగదు.

3. మూలంలో **رَبِّ الْفَلَقِ రబ్బిల్ ఫలక్** అనే పదప్రయోగం ఉంది. **ఫలక్** అంటే అసలు అర్థం చీరడం, చీల్చడం. వ్యాఖ్యాతలు అత్యధికంగా దీని భావాన్ని రాత్రి చీకటిని చీల్చి ఉదయ కాంతిని తీసుకురావడం అని గ్రహించారు. ఎందువల్లనంటే అరబీ భాషలో **فَلَقُ الصبح ఫలకు స్సుబ్హి** అనే పదం ఉషోదయం అనే భావంలో విరివిగా వాడుకలో ఉంది. ఖుర్‌ఆన్‌లోను అల్లాహ్‌కు **فَالِقُ الْاِصْبَاحِ రాత్రి చీకటిని చీల్చి ఉదయాన్ని కల్పించేవాడు** (అల్ అన్‌ఆమ్ : 96) అనే పదాలు ప్రయోగించబడ్డాయి. **'ఫలక్'** అంటే **'ఖల్క్'** 'సృష్టి' అనే భావం కూడా పరిగ్రహించారు. కారణం, ప్రపంచంలో పుట్టేవన్నీ దేన్నో ఒక దాన్ని చీల్చుకునే పుడతాయి. హరితాలన్నీ విత్తనాన్నీ నేలనూ చీల్చుకుని మొక్కగా మొలుస్తాయి. ప్రాణులన్నీ తల్లి గర్భంలోనుండి అయినా వెలికివస్తాయి లేదా గ్రుడ్డునయినా చీల్చుకుని వస్తాయి, ఏ అవరోధాన్నయినా చీరి బయటపడతాయి. నీటి చెలమలన్నీ కొండలనో, నేలనో చీల్చుకుని వెలువడతాయి. రాత్రి తెరల్ని చించుకుని పగలు వ్యక్తమవుతుంది. నీటి బిందువులు మేఘాలను తొలగించుకుని భూమిని చేరుతాయి. ఉనికిలో ఉన్నటువంటి ప్రతి వస్తువూ ఏదో విధంగా **انشقاق భంజనం** – చీరిక ఫలితంగానే లేమి నుండి ఉనికిని ధరిస్తుంది. కడకు కుప్పలా ఉండే భూమీ ఆకాశాల సర్వాన్నీ చీల్చిన తరువాతనే విడివిడిగా వేరుపరచడం జరిగింది. **كَانَتَا رَتْقًا فَفَتَقْنٰهُمَا (అవన్నీ మొదట ఒకే పదార్థంలా ఉండేవి, తరువాత మేము వాటిని విభజించాము** – అల్ అన్బియా : 30). కనుక ఈ అర్థం ప్రకారం **ఫలక్** అన్నది సకల సృష్టిరాశికి వర్తిస్తుంది. మొదటి అర్థం తీసుకుంటే ఆయత్ అర్థం, నేను ప్రభాతోదయానికి ప్రభువును శరణు కోరుతున్నాను అని వస్తుంది. అలా కాక రెండవ అర్థాన్ని తీసుకుంటే సకల సృష్టికి ప్రభువును శరణు వేడుతున్నాను అని అర్థం వస్తుంది. ఇక్కడ అల్లాహ్ సొంత

పేరును పదలి ఆయన గుణవాచకమయిన పేరు 'రబ్' ప్రయోగించటానికి కారణం, శరణుకోరే సందర్భంలో 'రబ్' అనే పదం, అంటే ప్రభువు, పోషకుడు, స్వామి, శిక్షణ గరిపేవాడు అనే గుణవాచకమే సరిగ్గా అతుకుతుంది. ఇక **రబ్బుల్ ఫలక్** అన్న దానికి అర్థం, ఉషోదయ ప్రభువు అని స్వీకరిస్తే ఆయన శరణు కోరడం, చీకటిని దూరం చేసి కాంతిమయ మయిన దినాన్ని సృష్టించే ప్రభువును శరణు కోరడం అవుతుంది. ముసురుకున్న విపత్తుల్ని దూరం చేసి సౌలభ్యాల కాంతిని ఆయన తీసుకురావాలని కోరుకోవడం అన్నమాట. దాని ఉద్దేశ్యం **రబ్బిల్ ఫల్క్** అనుకుంటే, నేను సర్వసృష్టి ప్రభువును శరణు కోరుతున్నాను, తన సృష్టిరాశి నాకు కలిగించే చెడుగు నుంచి ఆయనే రక్షించాలి అని అర్థించడమన్నమాట.

4. మరో మాటలో చెప్పాలంటే ఇతర సృష్టిరాశులన్నింటి కీడు నుండి ఆయన రక్షణ కోరుతున్నాను అని అర్థం. ఈ వాక్యంలో కొన్ని మాటలు గమనార్హమయినవి. మొదటిది, కీడును పుట్టించడంలో దైవానికి సంబంధం కల్పించలేదు. సృష్టిని ఉనికిలోకి తేవడం దైవానికి సంబంధించింది అయితే కీడు, సృష్టిరాశికి చెందిందిగా చెప్పడం జరిగింది. అంటే 'దైవం సృష్టించిన దౌష్ట్యాల నుండి రక్షణకోరుతున్నాను' అని అనలేదు. దానికి బదులు, 'ఆయన సృష్టించిన వస్తువుల చెడుగు నుండి రక్షణ వేడుతున్నాను' అనడం జరిగింది. దీనివల్ల, అల్లాహ్ ఏ సృష్టినీ చెడు కోసం చేయలేదు; ఆయన చేసే ప్రతి పనీ మంచి కోసమే. అందులో ఏదో వివేచన ఇమిడి ఉంటుంది అని తెలుస్తోంది. అయితే సృష్టిరాశి సృజన లక్ష్యం నెరవేరడానికి ఆయన వాటిలో పెట్టిన గుణాల మూలంగా కొన్ని సందర్భాలలో, కొన్ని రకాల సృష్టి రాశుల వల్ల తరచు కీడు మూడుతూ ఉంటుంది.

రెండవది, ఈ ఒక్క వాక్యంతో చాలించినట్లయితే, తరువాతి వాక్యాల్లో సృష్టిలోని ప్రత్యేకమయిన చెడుగుల నుండి విడివిడిగా దైవశరణ్యం కోరకపోయినా ఈ వాక్యమే ఆ ప్రయోజనాన్ని నెరవేర్చి ఉండేది. ఎందుకంటే, ఇందులో సకల సృష్టిరాశుల నుండి రక్షణ కోరడం జరిగింది. ఈ సర్వసాధారణ శరణు తరువాత కొన్ని ప్రత్యేకమయిన చెడుగుల నుండి శరణు వేడే ప్రస్తావన ఈ భావాన్నీ వ్యక్తం చేస్తోంది: నేను దైవం సృష్టించిన ప్రతి సృష్టిరాశి చెడుగు నుండి దైవశరణం కోరుతూనే ఉన్నాను, కాని **ఫలక్** సూరాలోని తతిమ్మా ఆయత్‌లలోనూ, **నాస్** సూరాలోనూ ప్రస్తావించిన కొన్ని ప్రత్యేక చెడుగుల నుండి దైవరక్షణ పొందడం నాకు అత్యంతావశ్యకం.

మూడవది, సృష్టిరాశి చెడుగు నుండి రక్షణకు అత్యంత సముచితమయిన శరణూ ప్రభావపంతమయిన శరణూ ఏదయినా ఉంటే అది సృష్టిరాశికి, స్రష్ట శరణును పొందడం ఒక్కటే. ఎందువల్లనంటే ఆయన ఎట్టి పరిస్థితిలోనూ తన సృష్టిపైన అధికృత కలిగి ఉంటాడు. వాటి చెడుగులను కూడా అయన బాగా ఎరుగు – ఆ చెడుగుల్ని మేము ఎరగనూవచ్చు, ఎరుగకనూ పోవచ్చు. ఆయన శరణు పొందడమంటే అన్ని సృష్టిరాశుల సర్వోన్నత ప్రభువుకు శరణాగతుడవడమన్నమాట. ఆయన్ని ఎదిరించగల శక్తి సృష్టిలో దేనికీ లేదు. ఆయన శరణు కోరి సృష్టిలో మనకు తెలిసిన, తెలియని ప్రతిదాని కీడు నుండి మనల్ని మనం రక్షించుకోగలము – ఆ కీడులు మనకు తెలిసినవయినా, తెలియనివయినా. ఈ విధమయిన దైవశరణ్యం వల్ల ఇహలోకపు చెడుగుల నుండే కాక పరలోకంలో సంభవించే ప్రతి చెడుగు నుండి కూడా శరణు ప్రాప్తిస్తుంది.

నాల్గవది, చెడుగు అన్న పదం హాని, నష్టం, కష్టం, దుఃఖాలకూ వర్తిస్తుంది. హాని, నష్టం, కష్టం, దుఃఖాలకు కారణభూతాలయిన వాటికీ వర్తిస్తుంది. ఉదాహరణకు వ్యాధి, ఆకలి, ప్రమాదంలోనో యుద్ధంలోనో గాయపడటం, మంటల్లో కాలిపోవడం, పాము తేలు వంటి కీటకాల కాటుపడటం, సంతాన వియోగబాధ, ఇత్యాది విషయాలు మొదటి అర్థంలో చెడులు. ఇవి స్వయాన కష్టం కలిగిస్తాయి, బాధ పెడతాయి. వీటికి భిన్నంగా, ఉదాహరణకు దైవతిరస్కారం, బహుదైవారాధన, సకల విధాల పాపాలు, అక్రమాలు, రెండవ భావంలో చెడులు. ఇవి ప్రస్తుతం ఎలాంటి కష్టం కలిగించకపోయినా వీటి పరిణామం మటుకు నష్టమూ హాని కలిగిస్తుంది; పైగా నేడు కొన్ని పాపకార్యాల ద్వారా ఆనందమూ కలుగుతుంది, లాభమూ చేకూరుతుంది. అందువల్ల, చెడుగు నుండి రక్షణ అర్థించడం అంటే ఈ రెండు భావాలలోనూ రక్షణ పొందడమన్నమాట.

అయిదవది, చెడు నుండి రక్షణ కోరడంలో రెండు అర్థాలు అదనంగా ఇమిడి ఉన్నాయి. ఒకటి, గతంలో జరిగిన చెడుగు నుండి కూడా దాసుడు దైవాన్ని రక్షించమని వేడుకుంటున్నాడు. అలాగే భావిలో జరగగల చెడుగు నుండి కూడా ప్రభువు తనను రక్షించాలని దాసుడు ప్రార్థిస్తున్నాడన్న మాట.

5. సృష్టిరాశిలోని చెడుగు నుండి సర్వసామాన్య దైవరక్షణ కోరిన తరువాత కొన్ని ప్రత్యేక సృష్టితాల చెడుగు నుండి ప్రత్యేకంగా శరణుకోరమని హితవు గరపడం జరుగుతోంది. మూలంలో **'గాసికిన్ ఇజా వకబ్'** – 'అలుముకునే చీకటి' అన్న పదాల ప్రయోగం జరిగింది. **గాసిక్** అంటే నిఘంటువు చీకటి అని అర్థం చెబుతుంది. దివ్యఖుర్‌ఆన్‌లో ఒకచోట **'అకిమి స్సలాత లిదులూకిష్షమ్సి ఇలా గసకిల్లయిల్'** 'నమాజ్‌ని స్థాపించండి, పొద్దువాలినప్పటి నుంచి రేయి చీకటి వరకు' (బనీ ఇస్రాయీల్ : 78) అని ఉంది. పోతే **వకబ్** అన్న దానికి ప్రవేశించడం లేదా అలుముకోవడం అని అర్థం. రాత్రి చీకటిలోని చెడుగు నుండి ప్రత్యేకంగా శరణుపొందమని హితవు చెప్పడానికి కారణం, తరచుగా దౌర్జన్యాలు, అపరాధాలు రాత్రిలోనే జరుగుతూ ఉండడం. క్రూరమృగాలు, విష కీటకాలు కూడా రాత్రిలోనే వెలికి వస్తాయి. ఈ ఆయత్‌లు అవతరించేనాటి అరేబియాలో ప్రబలి ఉన్న అరాచక స్థితిలో రాత్రి అత్యంత భయంకరంగా ఉండేది. రాత్రి చీకటిలో దౌర్జన్యకారులు దాడికి బయల్దేరి జనావాసాలపై విరుచుకువడి వినాశాలు క్రుమ్మరించేవారు. దైవసందేశహరుని ప్రాణాల వెంట పడ్డవారు నయితం రాత్రి వేళలోనే ఆయన్ని హతమార్చాలని వన్నాగాలు వన్నేవారు. ఆ విధంగా చేస్తే హంతకుని జాడ తెలీయకుండా పోతుందన్నది వారి ఆలోచన. అందువల్లనే రాత్రివేళ ముంచుకువచ్చే అన్ని కీడుల నుండీ, ఆ విపత్తుల బారి నుండి దైవరక్షణ కోరే ఆదేశం ఇవ్వడం జరిగింది. ఇక్కడ చీకటి రాత్రిలోని కీడుల నుండి ప్రభాతోదయ ప్రభువును రక్షణ కోరడంలో గల సూక్ష్మమైన ఔచితిని గ్రహించడం దృష్టిగల వారికి దుర్లభం కాదు.

ఈ ఆయత్ వ్యాఖ్యానంలో ఒక సంశయం ఏర్పడుతుంది. కారణం కొన్ని ప్రామాణిక హదీసుల్లో హజ్రత్ ఆయిషా (ర) చేసిన ఉల్లేఖనాలు : 'రాత్రి వెన్నెల కాస్తూ ఉంది. ప్రవక్త మహనీయులు (స) నా చెయ్యి పట్టుకుని దాన్ని చూపించి ఇలా అన్నారు. "దేవుని శరణుకోరు, ఇదే **'అల్‌గాసిక్ ఇజా వకబ్"** (అహ్మద్, తిర్మిజి, నసాయి, ఇబ్ను జరీర్, ఇబ్నుల్ మున్ధిర్, హాకిమ్, ఇబ్ను మర్దూయ). దీన్ని సమర్థిస్తూ కొందరు పండితులు **'ఇజా వకబ్'** అన్న దానికి **'ఇజా ఖసఫ్'** అని భావం చెప్పుకోవాలని సూచించారు. అంటే 'దానికి గ్రహణం పట్టినప్పుడు' లేదా 'చంద్రగ్రహణం దాన్ని కప్పివేసినప్పుడు' అన్నమాట. కాని పై ఉల్లేఖనాల్లో దేనిలోనూ ప్రవక్త మహనీయులు (స) చంద్రుణ్ణి చూపించినప్పుడు అది గ్రహణం పట్టి ఉన్నట్టులేదు. అరబీ భాష సంప్రదాయాన్ననుసరించి **'ఇజా వకబ్'** అన్న దాని భావం **'ఇజా ఖసఫ్'** అవడానికి ఆస్కారమే లేదు. మా అభిప్రాయంలో పై హదీసుకు సరయిన భావం, చంద్రోదయ సమయం రాత్రే గనక, పగటిపూట ఆకాశాన చంద్రగోళం ఉన్నప్పటికీ కాంతి హీనమయి ఉంటుంది గనక, ప్రవక్త నూక్తికి భావం, ఇది (చంద్రుడు) ఉదయించే సమయం, అంటే రాత్రి నుండి రక్షణ వేడుకో అన్నది. దాడి చేసే వానికి లాభకరించినంతగా, చంద్రకాంతి, తప్పించుకునేవానికి ఉపయోగపడదు. అలాగే అపరాధానికి పాల్పడే వానికి సహాయపడినంతగా దానికి బలయ్యే వానికి దోహదపడదు. అందువల్లనే మరో హదీసులో ప్రవక్తశ్రీ (స) ఇలా సెలవిచ్చారు, 'సూర్యాస్తమయం జరగగానే షైతానులు అన్ని వైపులా వ్యాపిస్తారు. కనుక రాత్రి చీకటి విడిపోయే వరకు, మీ పిల్లల్ని ఇండ్లల్లోకి పిలిపించుకోండి. మీ పశువుల్ని కట్టి ఉంచండి.'

6. మూలంలోని పదాలు, **'నఫ్ఫాసాతి ఫిల్ ఉకద్'** అన్నవి. **'ఉకద్'** అన్నది **'ఉక్దా'** అంటే ముడి అనే పదానికి బహువచనం – దారానికీ త్రాటికీ వేసే ముడి లాంటిది. **'నఫ్స్'** అంటే ఊదటం అని అర్థం. **'నఫ్ఫాసాత్'** అన్నది **'నఫ్ఫాసా'** అనే పదానికి బహువచనం. **'నఫ్ఫాసా'**ను **'అల్లామా'** లా భావిస్తే మూలంలోని పదానికి అనేక మంది ఊదే పురుషులని, స్త్రీ లింగంగా భావిస్తే అనేక మంది ఊదే స్త్రీలని, వ్యక్తులని, సంఘాలని కూడా అర్థం వస్తుంది. అరబీలో 'వ్యక్తి' పదమయినా 'సంస్థ' పదమయినా స్త్రీ లింగంగానే పరిగణించబడతాయి. ముడిలో ఊదడం అన్నది వ్యాఖ్యాతలందరి దృష్టిలో మంత్రతంత్రాలకు ప్రతీక. మంత్రగాళ్ళు సాధారణంగా దారానికో నన్నని త్రాడుకో ముడులు వేసి మంత్రాలు చదివి ఊదుతారు. కాగా ఈ ఆయత్‌కు భావం, మంత్రగాళ్ళు లేదా మంత్రగత్తెల హాని నుండి ప్రభాతోదయ ప్రభువును రక్షణ కోరుతున్నాను అన్నది. ఈ భావాన్ని కొన్ని ఉల్లేఖనాలు కూడా బలపరుస్తున్నాయి. వాటి ప్రకారం దైవసందేశహరుల మీద మంత్ర ప్రభావం పడినప్పుడు జిబ్రీల్ (అ) వచ్చి దైవప్రవక్తను **ముఅవ్విజతైన్** చదవమని నిర్దేశించారు. ఈ రెండు సూరాలలోనూ ఒక్క ఈ ప్రస్తుత వాక్యం మాత్రమే ప్రత్యక్షంగా మంత్రతంత్రాలకు సంబంధించింది. అబూ ముస్లిమ్ అస్‌ఫహాని, జమఖ్‌షరీ ప్రభృతులు **'నఫ్ఫాసాతి ఫిల్ ఉకద్'** అన్న దానికి మరో భావం కూడా చెప్పారు. దీనికి స్త్రీల వంచనా శిల్పం అనీ, పురుషుల సంకల్ప బలం మీద, వారి అభిప్రాయాలు

ఆలోచనల మీద స్త్రీల ప్రభావం అనీ అర్థం, దీన్నే జాల విద్యగా ఉపమాన రూపంలో చెప్పడం జరిగిందని వారి అభిప్రాయం. ఎందుకంటే స్త్రీ వ్యామోహంలో పడిన వ్యక్తి స్థితి మంత్రగ్రస్తునిలా తయారవుతుంది. ఈ వ్యాఖ్యానం రుచికరంగానే ఉన్నా పూర్వం నుంచీ వస్తున్న అంగీకృత వ్యాఖ్యానానికి భిన్నంగా, విరుద్ధంగా ఉంది. ముఅవ్విజతైన్ సూరాలు అవతరించిన పరిస్థితుల కనుగుణంగా కూడా లేదు. పరిస్థితులేవో మేము ప్రవేశికలో ప్రస్తావించాము.

మంత్రతంత్రాల గురించి ఒక విషయం తెలుసుకోవాలి. ఇందులో ఎదుటి వ్యక్తిపై చెడు ప్రభావం వెయ్యడానికి షైతానుల, పైశాచిక శక్తుల, గ్రహాల సహాయం అర్థించడం జరుగుతుంది గనక దివ్యఖుర్‌ఆన్‌లో దీన్ని కుఫ్ర్‌గా పరిగణించడం జరిగింది. **"సులైమాన్ కుఫ్ర్‌కు పాల్పడలేదు. షైతానులే కుఫ్ర్ వైఖరి నవలంబించారు. వారు ప్రజలకు మంత్రాలు నేర్పేవారు"** (అల్ బకర :102). అందులో కుఫ్ర్ వచనంగాని, బహుదైవోపాసనా చర్యగాని లేకపోయినా అది హరామ్ (నిషిద్ధం) అనడంలో ఏకాభిప్రాయముంది. ప్రవక్త మహనీయులు (స) దాన్ని మానవుని పరలోకాన్ని సర్వనాశనం చేసే ఏడు మహాపాపాలలో ఒకటిగా పరిగణించారు.

బుఖారి, ముస్లిమ్ గ్రంథాలలో హజ్రత్ అబూ హురైరా ఉల్లేఖనం ప్రకారం ప్రవక్తశ్రీ (స), 'ఏడు వినాశకర విషయాలకు దూరంగా మెలగండి' అని ఉపదేశించగా అక్కడున్నవారు, 'దైవప్రవక్తా, అవి ఏవి?' అని ప్రశ్నించారు. దానికి ఆయన ఇలా సెలవిచ్చారు, 'దైవంతోపాటు ఇతరుల్ని సహపర్తులుగా ఎంచడం, మంత్ర తంత్రాలు ప్రయోగించడం, అల్లాహ్ నిషేధించిన ప్రాణిని దేన్నయినా అధర్మంగా హతమార్చడం, వడ్డీ సొమ్ము తినడం, అనాథుల సొమ్ము తినడం, ధర్మాధర్మాల సంఘర్షణ జరుగుతున్న ప్పుడు ప్రత్యర్థి ఎదుటి నుండి వెనుదిరిగి పారిపోవడం, అమాయ కురాళ్ళు, విశ్వాసురాళ్ళయిన మహిళల మీద వ్యభిచార నింద మోపడం.'

7. 'ఈర్ష్య' కు అర్థం, ఒక వ్యక్తికి అల్లాహ్ ప్రదానం చేసిన వరప్రసాదాలు, మహత్తు, గొప్పతనం చూసి మరో వ్యక్తి అసూయతో కాలిపోవడం, మాడిపోవడం, అవన్నీ ఆ వ్యక్తి నుండి పరిహరించబడి తనకు దొరకాలని లేదా కనీసం అతనికి లేకుండా పోవాలని, ఈ వ్యక్తి కోరుకోవడం. అయితే ఒక వ్యక్తికి లభించిన మహత్తు తనకు కూడా లభించాలని కోరుకోవడం ఈర్ష్య అనిపించుకోదు. ఇక్కడ ఈర్ష్యపడే వ్యక్తి ఈర్ష్య పడుతున్నప్పటి స్థితిలోని చెడుగు నుండి దైవాన్ని రక్షణ కోరడం జరిగింది. అంటే అతను ఈర్ష్య కారణంగా మాటల చేతనో, చేతల చేతనో ఏదయినా చెడు తలపెట్టి తన గుండె మంటను చల్లార్చుకో గోరినప్పటి చెడు అన్నమాట. ఎందువల్లనంటే, ఈర్ష్య పడే వ్యక్తి ఏదయినా చర్య తీసుకోనంతవరకు అతను కాలి మాడటం చెడే అయినప్పటికీ ఈర్ష్యకు గురయ్యే వ్యక్తికి, దాని బారి నుండి రక్షణ పొందే అంత చెడుగా రూపొందజాలదు. ఇలాంటి చెడు ఒక ఈర్ష్యగొన్న వాని చేత చర్య రూపంలో వ్యక్తమయినప్పుడు దాన్నుండి రక్షణ పొందే మొట్టమొదటి ఉపాయం దైవశరణు కోరడం. దీనికి తోడుగా ఈర్ష్యగొనే వ్యక్తి నుండి రక్షణ పొందేందుకు మరికొన్ని విషయాలు కూడా సహాయపడతాయి. ఒకటి, మనిషి అల్లాహ్ పైన భారం మోపాలి, అల్లాహ్ కోరనంత వరకు ఎవరూ తనకు ఎలాంటి హానిని కలిగించలేరని దృఢంగా నమ్మాలి. రెండు, ఈర్ష్యగొన్న వాని మాటలకు ఓరిమి వహించాలి. అసహనంతో తాను కూడా నైతికంగా ఈర్ష్యగొన్న వాని స్థాయికి దిగజారే లాంటి ఏ మాటనూ పలకరాదు. ఏ చర్యనూ గైకొనరాదు. మూడు, ఈర్ష్యగొన్నవాడు దేవుని భయం వదలి, ప్రజల పట్ల సిగ్గు విడిచి, ఎలాంటి అసహ్యమయిన చేష్టలు చేస్తూ ఉన్నా తాను మటుకు నిష్కామార్గాన్నే అనుసరించాలి. నాలుగు, తన మనస్సులో ఈర్ష్య చెందే వ్యక్తి ఆలోచన రాకుండా దాన్ని పూర్తిగా దూరంగా ఉంచాలి, అతను అనలు లేనట్లుగానే అతనిపట్ల చూపోపు వహించాలి. అతన్ని గురించి ఆలోచించడం అతనికి లొంగిపోవడానికి తొలిమెట్టుగా పరిణమిస్తుంది. అయిదు, ఈర్ష్యగొన్న వాని పట్ల చెడుగా ప్రవర్తించడం అలా ఉంచి, అతనికి ఏదయినా ఉపకారం, అతని పట్ల మంచి వ్యవహారం చేసే అవకాశం లభిస్తే అలాగే చేయాలి– తన ఈ వైఖరి వల్ల ఈర్ష్యగొన్న వాని గుండె మంట చల్లారుతుందా లేదా అన్నది పట్టించుకోనక్కరలేదు. ఆరు, తాను దేవుని ఏకత్వపు భావనను సరిగ్గా అర్థం చేసుకుని దాని మీద నిలకడగా ఉండాలి. ఎందువల్లనంటే దేవుని ఏకత్వం నిండిన గుండెలో దేవుని భయం తప్ప మరే భయమూ చోటు చేసుకోజాలదు.

ايَاتُهَا ٦ | سُوْرَةُ النَّاسِ مَكِّيَّةٌ (١١٤) (٢١) | رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

قُلْ اَعُوْذُ بِرَبِّ النَّاسِ ۙ مَلِكِ النَّاسِ ۙ اِلٰهِ النَّاسِ ۙ مِنْ شَرِّ الْوَسْوَاسِ ۙ الْخَنَّاسِ ۙ

الَّذِيْ يُوَسْوِسُ فِيْ صُدُوْرِ النَّاسِ ۙ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ ۧ

ع-١

6 ఆయత్‌లు | **114. అన్ నాస్** | మక్కా అవతరణ | 1 రుకూ

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు, అల్లాహ్ పేరుతో

1 - 6 పలుకు, 'నేను శరణు వేడుతున్నాను, మానవుల ప్రభువును, మానవుల విరాట్టును, మానవుల నిజ ఆరాధ్యుడిని,[1]- మాటిమాటికీ మరలి పచ్చి కుశంకలు రేపే వాని చెడు నుండి,[2] వాడు జనుల హృదయాలలో కుశంకలు రేపుతుంటాడు - వాడు జిన్నులలోని వాడు కావచ్చు, మానవులలోని వాడూ కావచ్చు.[3] ع١

1. ఫలక్ సూరా మాదిరిగానే ఇక్కడ కూడా **'అఊజుబిల్లాహ్'** (అల్లాహ్ శరణుకోరుతున్నాను) అని చెప్పడానికి బదులు అల్లాహ్‌ను, ఆయన మూడు గుణాలు ప్రస్తావించి రక్షణ కోరవలసిందని హితవు గరపడం జరిగింది. ఒకటి, ఆయన మానవాళి అంతటికీ పోషకుడు, సంరక్షకుడు, స్వామి, ప్రభువు అవడం; రెండు, ఆయన మానవులందరి రాజు, విరాట్టు, సర్వాధికారి, పాలకుడు అవడం; మూడు, ఆయన మానవుల నిజ ఆరాధ్యుడవడం. ఇక్కడ ఒక విషయం విశదమవడం అవసరం. **ఇలాహ్** (ఆరాధ్యుడు) అనే పదం దివ్యఖుర్‌ఆన్‌లో రెండు అర్థాల్లో ప్రయోగించడం జరిగింది. ఒకటి, ఆరాధనకు ఎలాంటి యోగ్యత, అర్హత లేకపోయినా ఆచరణాత్మకంగా ఆరాధించబడుతున్న వస్తువు లేదా వ్యక్తి. రెండు, వాస్తవానికి ఆరాధనకు హక్కుదారుడు, వాస్తవ ఆరాధ్యుడు - ఆ ఆరాధ్య శక్తిని ప్రజలు ఆరాధించినా ఆరాధించకపోయినా ఆ అర్థం వర్తిస్తుంది. అల్లాహ్‌కు బదులుగా ఈ పదాన్ని వాడిన ప్రతిచోటా ఈ రెండవ అర్థంలోనే ప్రయోగించడం జరిగింది. ఈ మూడు గుణాలను రక్షణ కోరడమంటే భావం, మానవుల ప్రభువు, విరాట్టు, ఆరాధ్యుడవడం చేత వారిపైన సంపూర్ణ అధికారంగల దైవాన్ని రక్షణ కోరుతున్నానని. ఆయన తన దాసుల రక్షణకు సంపూర్ణ సామర్థ్యం గలవాడు. స్వయంగా నన్నూ, ఇతర మానవులనూ రక్షించమని ఆయన శరణు వేడడానికి కారణమయిన ఆ చెడుగు నుండి ఆయనే వాస్తవంగా రక్షించ గలవాడు. అంతేకాదు, ఆయనే ప్రభువు, విరాట్టు, ఆరాధ్యుడు కావడం చేత నేను శరణు కోరడానికీ, వాస్తవ రక్షణ ఇవ్వడానికీ ఆయన తప్ప మరొకడెవడూ లేడు కూడా.

2. మూలంలో **وَسْوَاسِ الْخَنَّاسِ** **'వస్వాసిల్ ఖన్నాస్'** అన్న పదాలు ప్రయోగించబడ్డాయి. **'వస్వాస్'** అంటే మాటిమాటికీ **వస్వసా** (సంశయాలు) సృజించేవాడు. **వస్వసా** అంటే, ఎవరి హృదయంలోనయినా మాటిమాటికీ చెడు మాటను ప్రేరేపించడం. అయితే ఎవని హృదయంలోనయితే ఆ మాట ప్రేరేపించడం జరుగుతున్నదో అతనికి తనలో చెలరేగుతున్నది చెడు మాట అన్న స్పృహ కూడా ఉండదు. **వస్వస** అన్న పదంలోనే పునరుక్తి అన్న భావం ఉంది - **జల్జలా** అన్న పదంలోనే కంపనాలు మళ్ళీ మళ్ళీ కలుగుతాయన్న భావమున్నట్లు. మనిషి ఒక్కసారి చెడు వైపునకు ప్రేరేపించినంత మాత్రమే దారి తప్పక

పోవచ్చు. గనక అతన్ని దారి తప్పించడానికి వెంట వెంటనే ప్రయత్నాలు జరుగుతాయి. అందువల్ల ఇలాంటి ప్రయత్నాన్ని 'వస్వస' అనీ, ఇలాంటి ప్రయత్నం చేసేవాణ్ణి 'వస్వాస్' అనీ అంటారు. 'ఖన్నాస్' అన్న పదం 'ఖుమూస్' అనే పదాన్నుండి ఏర్పడింది. దాని అర్థం కనబడి దాక్కోవడం, ముందుకు వచ్చి వెనక్కిపోవడం అని. 'ఖన్నాస్' అన్నది అతిశయ వాచకం. అంటే ఇలాంటి పనిని అత్యధికంగా చేసే వాడని అర్థం. వస్వస (సంశయాన్ని) వేసేవాడు అనేక పర్యాయాలు ఆ వ్యక్తి వద్దకు వస్వస రేపడానికి రావలసి ఉంటుంది; దీనితోపాటు, అతన్ని ఖన్నాస్ అని కూడా అనడం వల్ల, రెండు పదాల కలయికతో సంశయాన్ని రేకెత్తించి అతను వెనుతిరిగిపోయి, మళ్ళీ సంశయాన్ని సృజించడానికి వెనువెంటనే వస్తాడు అనే అర్థం దానంతట అదే వస్తుంది. మరో విధంగా చెప్పాలంటే ఒకసారి సంశయం రేకెత్తించి అతను తన పనిలో సఫలీకృతుడు కాకపోతే అప్పటికి వెనక్కి తగ్గి మళ్ళీ వచ్చి సంశయ ప్రేరణ చేస్తాడు, ఈ ప్రయత్నాన్ని మాటిమాటికీ కొనసాగిస్తాడు అని అర్థం.

'వస్వాసిల్ ఖన్నాస్' అర్థం తెలుసుకున్న తరువాత, దాని చెడుగు నుండి రక్షణ కోరడమంటే అర్థం ఏమిటో గమనించాలి. ఒక భావమేమో శరణుకోరేవాడు, అంటే సత్య సందేశదాత, స్వయంగా తానూ అతని చెడుగు నుండి రక్షణ కోసం దైవాన్ని వేడుకుంటున్నాడు– తనలో కూడా ఏదయినా సంశయాన్ని రేకెత్తిస్తాడేమోనని. మరో అర్థం సందేశదాతకు వ్యతిరేకంగా జనుల హృదయాల్లో సంశయాలు రేకెత్తించేవాని చెడుగు నుండి కూడా సత్య సందేశకుడు దైవ శరణు కోరుతున్నాడు. సత్య సందేశకుడు, తనకు వ్యతిరేకంగా సంశయాలకు లోనవుతున్న వారందరి వద్దకూ వెళ్ళడం, ఒక్కొక్క వ్యక్తి వ్యక్తం చేసే అపార్థాలను తొలగించడం, అతనికి సాధ్యమయ్యే పనికాదు. అతను దైవం వైపునకు పిలిచే తన కార్యకలాపాలను పదలి సంశయజనకులు సృజించే అపార్థాలను దూరం చేస్తూ, వారి ఆరోపణలకు సమాధానాలు ఇవ్వడంలో నిమగ్నమవడం సముచితమూ కాదు. తన ప్రత్యర్థులు ఏ స్థాయికి దిగజారి వచ్చారో ఆ స్థాయికి తానూ దిగజారడం సందేశదాతకు ఏ మాత్రం తగని పని. అందువల్ల సత్య సందేశాన్ని అందజేసేవారికి ఇలాంటి దుష్టుల చెడుగు నుండి దైవశరణు కోరడమొక్కటే చాలని, ఆ తరువాత నిశ్చింతగా తమ సందేశ ప్రచార కార్యంలో నిమగ్నులవ్వాలని, వారితో తలపడటం తమ పని కాదనీ, అది జనుల ప్రభువు, జనుల విరాట్టు, జనుల ఆరాధ్యుడు అయిన అల్లాహ్ పని అని బోధించాడు పరమ ప్రభువు.

ఇక్కడ ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. 'సంశయ కల్పన' అన్నది దౌష్ట్యానికి ప్రారంభ వచనం. ఏమరుపాటుకు లోనయిన శూన్యమనస్కుడయిన ఒక వ్యక్తిలో సంశయం కాలుపెడితే ఆ వ్యక్తిలో మొదట చెడు ఆలోచన, చెడు వాంఛ పుడతాయి. ఇంకా సంశయ కల్పన జరుగుతూ ఉంటే అతనిలో అది చెడు కోరికను చెడు సంకల్పంగా, చెడు వైపునకు నస్సద్ధతగా మలుస్తుంది. ఇంకా సంశయ ప్రభావం పెరిగితే సంకల్పం దీక్షగా రూపొందుతుంది. ఇక చివరగా ఆచరణ మొదలవుతుంది. అందువల్ల సంశయ జనకుడి చెడు నుండి రక్షణ కోరడమంటే చెడు ప్రారంభమయ్యే చోటనే దైవం దాన్ని సమసింపజెయ్యాలని కోరడం అన్నమాట.

మరో విధంగా దీన్ని పరిశీలిస్తే, సంశయ జనకుల కార్యక్రమం ఇలా అనిపిస్తుంది: మొదట వారు బహిరంగంగానే దైవ నిరాకరణ, నాస్తికత, అల్లాహ్ పట్ల, అల్లాహ్ సందేశహరుల పట్ల తిరుగుబాటు, తిరస్కారం, బహుదైవారాధన, దైవభక్తుల పట్ల శత్రుత్వాలకు ప్రేరేపిస్తారు. అందులో విఫలమయితే, మనిషి ధర్మంలో ఎట్టకేలకు చేరిపోతే, అతనికి ఏదో ఒక ధర్మభ్రష్టతా మార్గాన్ని చూపెడతారు. అదీ సాధ్యం కాకపోతే పాపకార్యాలకు పురికొలుపుతారు. అదీ పీలుపడకపోతే చిన్న చిన్న పాపాలు చేయడంలో దోషం లేదనే అభిప్రాయాన్ని మనిషిలో కలిగిస్తారు. ఇలా చిన్న చిన్న పాపాలన్నీ చేరి పాపపు మూటగా తయారవుతుంది. మనిషి ఈ గండాన్నీ దాటుకుపోతే కడకు మనిషి సత్యధర్మాన్ని తన వరకు పరిమితం చేసుకునే బుద్ధిని కలిగిస్తారు. ధర్మాన్ని సర్వాధిక్యం చేసేందుకు కృషి చేయకుండా అపుతారు. కాని ఒకవేళ ఏ వ్యక్తి అయినా మనుషులూ జిన్నుల ఈ కుయుక్తులన్నిటినీ నిష్ఫలం చెయ్యగలిగితే వీళ్ళ పార్టీ అంతా చేరి ఇలాంటి వ్యక్తి మీద విరుచుకుపడుతుంది. ఇతనికి వ్యతిరేకంగా జనుల్లో ప్రేరకాలను సృజిస్తుంది. అతని మీద తిట్లు, తూలనాడులు, నిందలు, అపనిందలూ వర్షింపజేస్తుంది. అతన్ని అన్ని రంగాల్లో పరాభవానికి, అవమానానికి గురయ్యేలా చేస్తుంది. అప్పుడు షైతాన్ ఈ విశ్వాసికి కోపం తెప్పిస్తాడు. 'ఇదంతా భరించడం నిజంగా చాలా పిరికితనపు మాట, లే, లేచి ఈ

దాడులు జరిపే దుష్టులతో తలపడు' అని రేకెత్తిస్తాడు. ఇది షైతాన్ చివరి ఆయుధం. దీని ద్వారా సత్యమార్గాన్ని దుర్భరం చేసి, సత్య సందేశదాత దారిలోని ముండ్లల్లో చిక్కుకునేలా చేసేందుకు ప్రయత్నిస్తాడు. దీన్నీ సత్య సందేశకుడు తప్పించుకోగలిగాడంటే షైతాన్ ఇక అశక్తుడయిపోతాడు. దీన్నే దివ్యఖుర్‌ఆన్‌లో ప్రబోధించడం జరిగింది:

وَإِمَّا يَنزَغَنَّكَ مِنَ الشَّيْطَانِ نَزْغٌ فَاسْتَعِذْ بِاللَّهِ **షైతాన్ ద్వారా మీలో ఏదయినా దుష్ప్రేరణ కలిగినట్లు అనిపిస్తే దైవ రక్షణ కోరండి** (అల్ ఆరాఫ్:200; హా మీమ్ అస్‌సజ్దా:36).

وَقُل رَّبِّ أَعُوذُ بِكَ مِنْ هَمَزَاتِ الشَّيَاطِينِ **పలుకు, నా ప్రభూ, నేను షైతానుల ప్రేరణల నుండి నీ రక్షణ, కోరుతున్నాను** (అల్ మూ'మినూన్ : 97).

إِنَّ الَّذِينَ اتَّقَوْا إِذَا مَسَّهُمْ طَائِفٌ مِّنَ الشَّيْطَانِ تَذَكَّرُوا فَإِذَا هُم مُّبْصِرُونَ **నిష్ఠాపరులయిన వారి పరిస్థితి ఏమిటంటే, ఎప్పుడయినా షైతాన్ ప్రభావం వల్ల ఏదయినా చెడు భావం వారిని అంటినా వారు వెంటనే తెప్పరిల్లుతారు. అప్పుడు వారికి రుజుమార్గం సరిగ్గా కానవస్తుంది** (అల్ ఆరాఫ్ : 201). అందువల్లనే షైతాన్ వేసే ఈ చివరి వలలో నుంచి తప్పించుకున్న వారిని గురించి అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు: وَمَا يُلَقَّاهَا إِلَّا ذُو حَظٍّ عَظِيمٍ **'ఇది గొప్ప భాగ్యవంతులకే తప్ప అందరికీ లభ్యం కాదు'** (హా మీమ్ అస్‌సజ్దా : 35).

ఈ సందర్భంలో మరో విషయం కూడా గుర్తుంచుకోవాలి. మనిషి అంతర్యంలో సంశయాన్ని రేకెత్తించే ఈ పని కేవలం వెలుపలి నుండి మానవులు, జిన్నులు, షైతానులే కాదు, లోపలి నుండి స్వయంగా మనిషి మనసు కూడా చేస్తుంది. అతని తప్పుడు సిద్ధాంతాలు అతని బుద్ధిని తప్పు త్రోవ తొక్కిస్తాయి. అతని అధర్మమయిన స్వప్రయోజనాలు, ఆకాంక్షలు అతని విచక్షణా శక్తిని, సంకల్పశక్తిని, నిర్ణయశక్తిని దారి తప్పిస్తాయి. కేవలం బయటి షైతాన్ మాత్రమే కాదు లోపలి ఆత్మ, మనోకాంక్షల షైతాన్ కూడా అతన్ని అపమార్గం పట్టిస్తుంది. ఈ మాటే దివ్యఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది, وَنَعْلَمُ مَا تُوَسْوِسُ بِهِ نَفْسُهُ **'మాకు అతని అంతర్యంలో చెలరేగే సంశయాలు బాగా తెలుసు'** (కాఫ్ : 16). అందువల్లనే దైవప్రవక్త (స) తన ప్రఖ్యాత సాంప్రదాయిక ప్రసంగం (ఖుత్బా మస్నూన)లో نعوذ باللہ من شرور انفسنا **'మేము మా మనస్సుల చెడుగు నుండి అల్లాహ్ రక్షణ కోరుతున్నాము'** అని పలికారు.

3. కొందరు పండితుల దృష్టిలో ఈ పదాలకు భావం, సంశయాలు రేకెత్తించేవాడు రెండు రకాల జనుల్లో సంశయాలు రేకెత్తిస్తాడు. ఒకటి జిన్నులు; రెండు మనుషులు. ఈ మాటను అంగీకరించినట్లయితే **నాస్** అనే పదం జిన్నులకూ, మనుషులకూ వర్తిస్తుందని అనుకోవలసి వస్తుంది. ఆ పండితుల ప్రకారం ఇలా సాధ్యమే. ఎందువల్లనంటే ఖుర్‌ఆన్‌లో **'రిజాల్'** (పురుషులు) అన్న పదం జిన్నులు అనే భావంలో ప్రయోగమయింది (జిన్న్ : 6) అలాగే **'నఫర్'** (వ్యక్తి) అన్న పదం కూడా జిన్నుల వర్గానికి వాడటం జరిగితే (అహ్ఖాఫ్:29) **'నాస్'** అనే పదం కూడా దాని భావార్థంలో జిన్నులకు, మనుషులకు ఉభయులకూ వర్తించడం సాధ్యమే. కాని ఈ పండితుల ఈ అభిప్రాయం సరయినది కాదు. **'నాస్', 'ఇన్స్' 'ఇన్సాన్'** అనే పదాలు నిఘంటువు ప్రకారమే **'జిన్న్'** అన్న పదానికి వ్యతిరేకార్థం గల పదాలు. **జిన్న్** అంటే అసలు అర్థం, కానరాని సృష్టి అన్నది, జిన్నుల్ని **'జిన్న్'** అనడానికి అసలు కారణం అవి మానవ కంటికి అగోచరమయినవి కావడం. దీనికి భిన్నంగా **నాస్** లేదా **ఇన్స్** అనే పదాలు మానవునికి వాడతారు. కారణం అతడు వ్యక్తమవుతాడు, భౌతికమయినవాడు, పంచేంద్రియాలకు గోచరమయినవాడు. ఇంద్రియాలకు గోచరమవడానికి ప్రయోగించిన పదాలు చూడండి. దివ్యఖుర్‌ఆన్‌లోనే చూద్దాము. ఇక్కడ **ఆనస** అంటే చూశారు అని అర్థం. అంటే آنَسَ مِن جَانِبِ الطُّورِ نَارًا **'హొరెబ్ మూసా తూర్ పర్వతాన మంటను చూశారు'** అని భావం (కసస్ : 29). فَإِنْ آنَسْتُم مِّنْهُمْ رُشْدًا **'అనాథ బాలలు బుద్ధికుశలత గలవారయ్యారని మీరు అనుకుంటే'** (నిసా : 6) ఇక్కడ **ఆనస్తుమ్** అంటే చూడటం, అనుభూతి కలగడం అని అర్థం వస్తుంది. కాగా **'నాస్'** అనే పదం అరబీ నిఘంటువు ప్రకారం జిన్నులకు వర్తించదు. అందువల్ల ఈ ఆయత్‌కు సరయిన అర్థం ఇది : **"మానవుల హృదయాల్లో సంశయాలు రేకెత్తించే వాని – వాడు జిన్నులలోని వాడయినా, మనుషులలోని**

వాడయినా – చెడుగుల నుండి శరణు కోరుతున్నాను." మరో మాటలో, సంశయాలు రేకెత్తించే వని జిన్ను షైతానులూ చేస్తాయి, మానవ షైతానులూ చేస్తాయి. ఉభయులూ కలిగించే కీడు నుండి శరణు, రక్షణ కోరాలనే హితవు ఈ సూరాలో గరపడం జరిగింది. ఈ అర్థాన్ని ఖుర్‌ఆన్ కూడా బలపరుస్తుంది, హదీసులు కూడా. ఖుర్‌ఆన్‌లో ఇలా ఉంది : **"ఈ విధంగా మేము ప్రతి ప్రవక్తకు షైతాన్ జిన్నుల్ని, షైతాన్ మానవుల్ని శత్రువులుగా చేశాము. వారు (షైతానులు) మోసంగానూ, వంచనతోనూ ఒకరినొకరు సంతోషదాయకమయిన మాటలు, ప్రేరేపించు కుంటూ ఉంటారు"** (అన్ ఆమ్ : 112).

హజ్రత్ అబూజర్ ఉల్లేఖించిన హదీసు ప్రకారం, 'నేనొకసారి ప్రవక్త మహనీయుని సన్నిధిలో హాజరయ్యాను. ఆయన (స) అప్పుడు మస్జిద్‌లో ఉన్నారు. నన్ను చూసి "అబూజర్ నీవు నమాజ్ చేశావా?" అని అడిగారు. లేదని నేను బదులిచ్చాను. 'అయితే లే, లేచి నమాజ్ చేసుకో" అని పురమాయించారు. తదనుగుణంగా నేను నమాజ్ ముగించాను. వచ్చి మళ్ళీ ఆయన వద్దనే కూర్చున్నాను. అప్పుడు ఆయన ఇలా సెలవిచ్చారు, "అబూజర్, షైతాను మానవులు, షైతాను జిన్నులు కల్పించే కీడు నుండి అల్లాహ్ శరణు వేడుకో." నేను (అబూజర్) "దైవ ప్రవక్తా, మానవుల్లోనూ షైతానులుంటారా?" అని అడగ్గా ఆయన 'అవున'ని సమాధానమిచ్చారు" (అహ్మద్, నసాయి, ఇబ్ను హిబ్బాన్).

ముగింపు

నేను పరిశుద్ధ మనస్సుతో పరమ ప్రభువు అల్లాహ్‌కు కృతజ్ఞతలర్పించుకుంటున్నాను. తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్ వ్రాసే కఠినమయిన కార్యాన్ని ముహర్రమ్ హి.శ. 1361 (ఫిబ్రవరి 1942) లో ప్రారంభించాను. అది 30 సంవత్సరాల నాలుగు నెలలకు నేడు పరిపూర్ణమయింది. ఇది ఆసాంతం అల్లాహ్ అనుగ్రహమే. ఆయన మహోపకారమే, ఆయన నాలాంటి తన అల్పుడయిన దాసునికి తన పరిశుద్ధ గ్రంథం సేవ చేసే సద్బుద్ధిని, మహాభాగ్యాన్ని ప్రసాదించాడు. ఇందులో ఉన్న సరయినది, సత్యమయినది అంతా ఆ పరమ ప్రభువు అల్లాహ్ మార్గబోధన, ఆయన మార్గనిర్దేశనా ఫలమే. ఎక్కడెక్కడయితే నా చేత ఖుర్‌ఆన్ భావాన్వయంలోనూ, వాఖ్యానంలోనూ తప్పులు దొర్లాయో అవన్నీ నా జ్ఞానం, నా అవగాహనల లోపం వల్ల జరిగినవి. అయితే అల్‌హమ్దులిల్లాహ్ నేను ఏ తప్పునూ తెలిసి చెయ్యలేదు. అందువల్ల నేను అల్లాహ్ అనుగ్రహాన్ని ఆశిస్తున్నాను. ఆయన అటువంటి పొరపాట్లను మన్నిస్తాడని, నా ఈ కృషి వల్ల ఆయన దాసులకు సన్మార్గ బోధన పొందే సహకారం ఏదైనా ప్రాప్తమయితే దాన్ని నా మోక్షానికీ, మగ్‌ఫిరత్‌కు మార్గం చేస్తాడని ఆశిస్తున్నాను. జ్ఞానసంపన్నులయిన వారినీ నేను అభ్యర్థించేదేమిటంటే, నా తప్పుల పట్ల వారు నన్ను హెచ్చరించాలి, ఏ మాటయినా సరే తప్పయినదని సాధారంగా నాకు విశదపరిస్తే ఇన్షాఅల్లాహ్ దాన్ని నేను సంస్కరించుకుంటాను. దైవగ్రంథం విషయంలో తెలిసీ తప్పుచేయడం పట్ల, లేదా ఏదయినా తప్పు విషయంలో మొండి వైఖరి నవలంబించడం పట్ల నేను అల్లాహ్ శరణు కోరుతున్నాను.

ఈ పుస్తకం పేరు ద్వారానే వ్యక్తమవుతున్నట్లు ఇందులో నేను చేసిన ప్రయత్నం ఏమిటంటే, సాధారణ విద్యావంతులయిన వారికి, ఖుర్‌ఆన్‌ని నేను ఏ విధంగా అవగతపరచుకున్నానో ఆ విధంగా బోధపరచడం. అందులోని అసలు భావాన్ని, ఉద్దేశాన్ని విడమరచి వివరించడం ద్వారా జనులు ఖుర్‌ఆన్ అసలు సారాన్ని గ్రహించగలిగేలా చెయ్యాలని యత్నించాను. ఖుర్‌ఆన్ చదువుతున్నప్పుడు లేదా కేవలం దాని అనువాదాలు చదువుతున్నప్పుడు హృదయాల్లో ఉత్పన్నమయ్యే సందేహాలను, అపార్థాలను తొలగించాలని, ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని కృషి చేశాను. ఇంకా దివ్యఖుర్‌ఆన్‌లో సంగ్రహంగా సంక్షిప్తంగా వ్యక్తపరచిన విషయాలను విశదపరచాలని ప్రయత్నం చేశాను. ప్రారంభంలో అధికంగా వివరాలను పొందుపరచాలన్న విషయం నా దృష్టిలో లేకపోయింది. అందువల్ల తొలి సంపుటం (అల్ ఫాతిహా–అల్ అన్ ఆమ్) లోని పాదసూచికలు సంక్షిప్తంగానే ఉన్నాయి. ఆ తరువాత నేను ముందుకు

సాగినకొద్దీ పాదసూచికల్లో అధిక వివరాలు ఇవ్వాలన్న ఆవశ్యకత ఉందని నాకు అనిపించింది. కడకు, తరువాతి సంపుటాలను చూసేవారు, తొలిసంపుటంలో కొరత ఉన్నట్లు భావించసాగారు. కాని దివ్యఖుర్‌ఆన్‌లో విషయాల పునరుక్తి వల్ల మరో ప్రయోజనం ఏమిటంటే ఒక విషయం విశదీకరణ ఒకచోట అసంపూర్ణమయి ఉన్నట్లయితే ఆ విషయం తరువాతి సూరాలలోనూ వచ్చింది కాబట్టి వాటి పరిపూర్ణ వివరణ తరువాతి సూరాల పాదసూచికల్లో వచ్చింది. దివ్యఖుర్‌ఆన్‌ని తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్ (ఖుర్‌ఆన్ అవగాహనం) సహాయంతోపాటు కలిపి చదివేవారు కేవలం ఒక్కసారి మాత్రమే చదవరాదు. మొత్తం గ్రంథాన్ని రెండవ సారి చదువుతున్నప్పుడు తరువాతి సూరాల వివరణలు ప్రారంభసూరాలను అర్థం చేసుకోవడంలో ఎంతో సహాయపడతాయన్న విషయాన్ని వారు గ్రహించగలుగుతారని నేను ఆశిస్తున్నాను.

24, రబీఉస్సాని, హి.శ. 1392
(7 జూన్ 1972)

అబుల్ ఆలా

అనువాదకుని విన్నపం

మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూదీ వ్రాసిన ఈ ముగింపు వచనాలు అనువదించిన తరువాత నేనూ ఆయన మన్నింపు వేడుకోలుకు 'ఆమీన్' చెబుతూ, మౌలానా గారి ఈ బృహద్గ్రంథాన్ని అనువదించడంలో తెలియక నా వల్ల ఏపయిన పొరపాట్లు జరిగి ఉంటే నన్ను సయితం మన్నించి అల్లాహ్ తన అనంతకారుణ్య ఛాయలో నన్ను కప్పివేయాలని అర్థిస్తున్నాను. పండితులు సయితం ఉదార హృదయంతో నా పొరపాట్లను నా దృష్టికి తెచ్చినట్లయితే వాటిని సవరించుకునేందుకు ఎంతమాత్రం జంకనని ప్రకటిస్తున్నాను.

హైదరాబాద్
22, జమాది ఉస్సాని, హి.శ. 1433
(14-5-2012)

ఎస్.ఎమ్.మలిక్

విషయ అనుక్రమణిక
INDEX OF SUBJECTS

అ

అంతరాత్మ

- మనిషి కృతఘ్నతా వైఖరికి అతని అంతరాత్మే సాక్షి—160, 161

అగోచర విషయాలు

- అల్లాహ్ ప్రవక్తకు ఏ అగోచర విషయ జ్ఞానం ప్రదానం చేస్తాడో దాన్ని మానవులకు చేరవేయడంలో ప్రవక్త ఎటువంటి లోటు రానివ్వదు—39
- 'ప్రళయనమయం' అల్లాహ్ ఎవ్వరికీ తెలుపని అగోచర విషయజ్ఞానం—24

అనాథలు

- ఇస్లామ్ ఆవిర్భావానికి పూర్వం అరబ్బులు అనాథల పట్ల ఎలా వ్యవహరించేవారు—198, 199
- అనాథల ఎడల వాత్సల్యంతో, గౌరవంతో ప్రవర్తించాలి—86
  (ఇంకా చూడండి 'మానవుల హక్కులు', 'ఇస్లామీయ శాసనం, ప్రాథమిక హక్కులు')

అబూ బక్ర్ సిద్దీక్(ర)

- ఆయన ఉన్నత నైతికత—112

అబూ లహబ్

- అబూలహబ్ అన్నది అతని మారుపేరు—231
- ఇస్లామ్ శత్రుగణంలో కేవలం అతని ఒక్కని పేరుపెట్టి ఖుర్ఆన్‌లో నిందించడం జరిగింది—227, 230, 231
- ఇస్లామ్, దైవప్రవక్తల పట్ల అతని తీవ్ర వైరం—227-230
- ప్రవక్త శ్రీ(స) సందేశాన్ని ఆపడానికి అతని కార్యకలాపాలు—229, 230
- ఇతను ధర్మం విషయంలో ప్రత్యేక రాయితీ కోరుకునేవాడు—228
- ఇతను ఆయన(స)కు నికృష్టమయిన పొరుగువాడు—228
- ప్రవక్తశ్రీ(స) తనయుల మరణం పట్ల అతని హర్షం—205
- అతని కొడుకులు ఇద్దరు అతని ఒత్తిడి మీద ప్రవక్తశ్రీ(స) కూతుళ్ళకు విడాకులు ఇచ్చారు—228-229
- అతని కొడుకు ఒకడు ప్రవక్తశ్రీ అభిశాపంతో మరణించాడు—229
- కురైష్ ప్రజలు బనీ హాషిమ్, బనీ ముత్తలిబ్‌ని అర్థికంగా బహిష్కరించినప్పుడు తన కుటుంబంతో ఏకీభావం వ్యక్తం చేయడానికి బదులు కురైష్‌కు తోడ్పడ్డాడు—230
- బాగా సంపన్నుడు, కఠోర పిసినారి, ధన పూజారి. కాని అతని సొమ్ము అతనికి లాభకరించలేదు, అతని సంతానమూ ఉపయోగపడలేదు—231, 232
- గుణపాఠం గరిపే అతని అంతం—231, 232
- అతని భార్య కూడా ప్రవక్తశ్రీ(స) శత్రుత్వంలో భర్తకన్నా తక్కువేమీ కాదు—228, 231-233
- ఆమె శీలస్వభావాలు, గుణపాఠం గరిపే అంతం—231, 233

అబ్రహా

చూడండి 'అస్‌హాబుల్ ఫీల్' (ఏనుగుల వాళ్ళు)

అభిశాపం

- ఎవరిని అభిశపించడం జరిగింది—29

అరబ్బులు

- అజ్ఞాన కాలంలో అరబ్బుల ఆచారాలు, సంప్రదాయాలు, నైతిక రుగ్మతలు—80, 85-86, 178, 180, 181, 198, 199, 227, 228
- అరేబియాలో వ్యాపించి ఉన్న సర్వసాధారణమయిన అశాంతి—159, 160, 161, 195, 260
- దైవసందేశహరుల(స) హృదయం, ప్రవక్తగా ఆవిర్భావానికి పూర్వం అరబ్బుల పరిస్థితి చూసి బాగా కుమిలిపోయేది—121, 122, 123
- వారిలో కుమార్తెల్ని సజీవంగా పాతిపెట్టే కిరాతకమయిన విధానం—35-37
- ఈ విషయంలో ప్రయోగించబడే కాఠిన్యం - హదీసులో ఉటంకించబడిన గాధ—36
- స్వయంగా అరబ్బుల్లో ఈ అమానుష చర్య పట్ల దోషభావన ఉండేది—36
- ఇస్లామ్ అరబ్బుల్లో నుండి ఈ బండ గుండె ఆచారాన్ని పూర్తిగా అంతమొందించినది—36, 37
- అరబ్బు ముష్రికులు అల్లాహ్‌పట్ల ఎటువంటి నమ్మకాలు కలిగి ఉండేవారు—238, 239
- వారు, దైవదూతల్నీ, వారి గుణగణాలను కాదనేవారు కాదు—16
- అరబ్బుల ప్రాచీన వ్యాపారం - దానిపైన ప్రపంచ శక్తుల దృష్టి ఉండేది—182, 183

అర్ష్ (విశ్వ పరిపాలనా పీఠం)

- అల్లాహ్ అర్ష్‌కు స్వామి—61

అల్లాహ్

- అల్లాహ్ శుభనామాల ఆదరణ—70
- ఖుర్‌ఆన్‌లో కొన్నిచోట్ల అల్లాహ్ స్వంత పేరు కాక గుణనామం ప్రయోగించిన దాని ఔచిత్యం—259, 262
- పాలకులను మించిన పాలకుడు—128
- మానవుల విరాట్టు—262
- విశ్వప్రభువు—47
- మానవుల ప్రభువు—262
- మానవుల నిజ ఆరాధ్యుడు (ఇలాహ్)—262
- క్షమాశీలుడు (గఫూర్)—61
- కృపాకరుడు (రహ్మాన్)—12
- బలోపేతుడు (అజీజ్)—57
- మహిమాన్వితుడు (మజీద్)—61
- ప్రేమమయుడు (వదూద్)—61
- స్తవనీయుడు (హమీద్)—57
- తౌబా స్వీకరించేవాడు (తవ్వాబ్)—225
- ఒక్కడే ఒక్కడు (అహద్)—238, 239-240, 242
- నిరపేక్షాపరుడు (సమద్)—238, 241-242
- అల్లాహ్ సుందరమయిన పేర్ల ప్రస్తావన ఖుర్‌ఆన్‌లో ప్రతిచోటా పూర్వాపరాల దృష్ట్యా చెయ్యబడింది—61, 131, 239-240, 241-242
- ఆయన ఆదరణీయుడు, మహోన్నతుడు—61, 70, 112
- ఎంతో తౌబా స్వీకరించేవాడు—225
- ఆయన సృష్టికర్త మాత్రమే కాడు, మార్గదర్శి కూడా—70-72, 93
- ఆయన వ్యక్తమయినదాన్నీ ఎరిగినవాడే, గుప్తమయినదాన్నీ ఎరిగినవాడే—71, 73
- ఆయన అంతా చూస్తున్నాడు—57
- ఆయన ఇచ్చేటటువంటి యాతన మరెవ్వరూ ఇవ్వలేరు—87
- ఇహపరాల స్వామి ఆయనే—111
- ఆయన అందరిపట్లనూ నిరపేక్షాపరుడే, అందరూ ఆయన అగత్యపరులే—238
- ఎవ్వరూ ఆయనకు సమానులు కారు—238, 244

- ఆయనకు తన ఏ చేష్ట పరిణామం పట్లనూ భయం లేదు—103, 105
- ఆయన సమక్షంలో మాటలాడే ధైర్యం ఎవ్వరికీ లేదు—12
- ఆయన తాను కోరినదాన్ని చేసేవాడు—61
- ఆయన విశ్వంలోని ప్రతిదాన్నీ పూర్తిగా సత్యమయినది, సవ్యమయినది, సంతులితమయినదిగా పుట్టించాడు—70, 71
- ఆయన 'అర్ష్' (జగతిపాలనా పీఠం)కు స్వామి—61
- ఆయన ప్రతిదాన్నీ సృష్టించాడు, దాని భాగ్యాన్నీ నిర్ణయించాడు—29, 30, 70, 71, 72
- ఆయన గద్దింపు ఒకటి చాలు, పునరుత్థానం నెలకొనడానికి—17
- ఆయన తొలిసారీ పుట్టించాడు, ఆయనే మళ్ళీ పుట్టించేవాడున్నూ—61
- ప్రళయదినాన ఆయన చేతుల్లోనే నిర్ణయాధికారముంటుంది—43
- ఏ సృష్టిరాశినీ ఆయన చెడు కోసం పుట్టించలేదు—259
- ఆయన భువిలో నివసించే ప్రతి ప్రాణికి కావలసినదారు—63
- మానవులపైన అల్లాహ్ మహోపకారాలు-(చూడండి 'మానవుడు')
- ఆయన సృష్టిరాశుల్లో ఉత్తమ సృష్టి ఎవరు, అధమ సృష్టి ఎవరు—149
- ఆయన మాటుకాసి ఉన్నాడంటే అర్థం—85
- ఆయన పట్టు చాలా తీవ్రమయింది—61
- ఆయన కేవలం వసంతమే కాదు గ్రీష్మమూ తీసుకువస్తాడు—71, 72
- ఆయన హరితాన్ని మొలిపిస్తాడు, తరువాత దాన్ని మాడిపోయిన కసువుగా చేస్తాడు—71, 72
- ఆయన శరణు పొందడమంటే అర్థం —256 - 258

  (ఇంకా చూడండి 'చెడుగు')
- ఆయన ఎవరికీ సంతానం కాదు, ఎవరూ ఆయనకు సంతానం కాదు—238, 243-244
- ప్రవక్త మహనీయుల(స) ఆవిర్భావానికి పూర్వం అల్లాహ్ గురించి గల విరుద్ధ భావనలు—236
- అల్లాహ్‌ను గురించి ఇస్లామ్, ఇతర మతాల భావనల సంతులనం —218
- కురైష్ ప్రజలు దైవప్రవక్త(స)ని అల్లాహ్ వంశావళిని గురించి ప్రశ్నించడం—234-236, 238-244
- విభిన్న యదార్థాలకు అల్లాహ్ అస్తిత్వపు ఒట్టు — 99, 100, 108

  (ఇంకా చూడండి, 'ఖుర్‌ఆన్‌లో ప్రమాణాలు')
- అల్లాహ్ నామ సంస్మరణ చెయ్యడం అంటే విస్తృత అర్థం—70

అల్లాహ్ హక్కులు

(అల్లాహ్ పట్ల మానవుల బాధ్యతలు)

- మానవులు, అల్లాహ్ వరప్రసాదాలను ప్రస్తావించడం, వ్యక్తం చెయ్యడం - ఇది అల్లాహ్ హక్కు (మానవుల బాధ్యత)—117, 119
- ఆరాధన ఒక్క అల్లాహ్‌కే తప్ప మరెవరికీ చెల్లదు—148, 216-220, 242

ఆ

ఆంతర్యం విప్పారడం

- అర్థం, భావం—121, 122
- ప్రవక్త మహనీయులకు విప్పారిన ఆంతర్యం ప్రసాదించడం జరిగింది—122
- సంతుష్ట మనస్కులయినవారికీ విప్పారిన ఆంతర్యం ప్రాప్తమవుతుంది—88
- 'ఆంతర్యం విప్పారడం'అన్నది 'ఆంతర్యం ఛేదించడం' అన్నదానికి సమానార్థకమా?—122

ఆకాశం

- ఆకాశ సృజనలో, నిర్వహణలో అల్లాహ్ సృష్టి మహిమలు—7, 8, 21, 22, 31, 32
- ఆకాశం – సకల ఊర్ధ్వలోకం అనే భావంలో—21
- పటిష్ఠమయిన సప్తాకాశాలు సృజించబడ్డాయి—7
- భూ సృష్టి తొలుత జరిగిందా, ఆకాశ సృష్టియా—21, 22
- ఆకాశపు కప్పు ఎత్తుగా లేపి సమతులనం స్థాపించ బడింది—21
- సూర్యుని దీపంగా చేయడం—7, 8
- ఆకాశంనుండి వర్షం కురిపించగా అది భూమినుండి రకరకాల ఆహారాలను పండించింది—31
- ఆకాశం – ప్రళయదినాన —41, 51
- ప్రళయదినాన సూర్యుని చుట్టివేయడం—34
- నక్షత్రాలు మసకబారి చెల్లాచెదరయిపోతాయి—34, 41
- ప్రళయంలో ఆకాశపు తెర తొలగించబడుతుంది—35, 37

  (ఇంకా చూడండి 'ప్రళయం')
- రేయింబవళ్ళకు ఆకాశంతో సంబంధం—21
- అనేక యదార్థాలకు ఆకాశం ఒట్టు—57, 64, 99

ఆచరణ పత్రం

- మానవుని ఆచరణలు లెక్కపెట్టి మరీ నమోదు చెయ్య బడి ఉన్నాయి—4, 10, 11
- మానవునికి కాపలాదారులు నియమితులైఉన్నారు, గౌరవనీయ వ్రాతగాళ్ళు అతని ప్రతి చేష్టను నమోదు చేస్తున్నారు—43, 44
- దుర్వర్తనుల చెడు చేష్టలు అపరాధుల గ్రంథంలో మొదటే నమోదవుతున్నాయి—48
- సద్వర్తనుల ఆచరణలు శ్రేష్ఠ జనుల గ్రంథాలలో నమోదవుతున్నాయి, వాటిని సన్నిహిత దైవదూతలు పరిరక్షిస్తున్నారు—49
- మానవులు చేసిన ఏకాస్త సదాచారమయినా, దురాచారమయినా ఆచరణ పత్రంలో నమోదు కాకుండా మిగలదు—153, 156 – 158
- అల్లాహ్‌కు స్వయంగా మానవుల ఆచరణలు తెలుసు, కాని న్యాయం కోరే అవశ్యకతల పరిపూర్తికి దైవ న్యాయస్థానంలో అనేక మార్గాల ద్వారా, నిరాకరించ వీలు లేని సాక్ష్యాలు పొందుపరచబడతాయి—55, 154, 155, 161, 162
- మానవుల ఏ రహస్యమూ దాగదు, అంతర్యంలోని ఆలోచనలు, సంకల్పాలు సయితం పరిశీలించబడతాయి—63, 161, 162
- అల్లాహ్ ఆజ్ఞానుసారం భూమి, మానవుల మాటలు చేతలకు సాక్ష్యంగా నిలుస్తుంది—153-155
- ప్రళయదినాన ఆచరణపత్రాలన్నీ తెరువబడతాయి, తాము చేసినదంతా మానవులు తెలుసుకుంటారు—35, 41, 42
- అల్లాహ్ న్యాయస్థానంలో తీర్పు ఏ ఆధారాలతో చేయబడుతుంది—23, 164-165
- ఎవరి ఆచరణ పత్రం కుడిచెయ్యిలో పెట్టబడుతుందో వారు సౌభాగ్యవంతులు—53
- ఎవరి ఆచరణ పత్రం ఎడమచేతిలో పెట్టబడుతుందో వారు దౌర్భాగ్యులు—53
- ఎడమచేతిలో ఆచరణ పత్రం పొందేవారి దౌర్భాగ్యానికి కారణం—53, 54
- పునరుత్థానం (హష్ర్) మైదానంలో ఆచరణ పత్రం లభించకపూర్వమే అపరాధులకు తమ చేష్టలు, అపరాధాలు జ్ఞాపకం వస్తుంటాయి—22, 23

ఆత్మ (రూహ్)

- రూహ్ (ఆత్మ), జిబ్రీల్(అ) అనే అర్థంలో—12, 141

  (ఇంకా చూడండి 'జిబ్రీల్(అ)')

ఆత్మప్రక్షాళనం (తజ్కియ నఫ్స్)

- అర్థం, భావం—74, 102

- ఆత్మప్రక్షాళనం చేసుకున్నవాడు సాఫల్యం సాధించాడు, దాన్ని అణిచివేసినవాడు నిష్ఫలుడయ్యాడు—74, 100 - 102
- 'తజక్కీ' (ప్రక్షాళనం) ఇస్లామ్ స్వీకారం అనే అర్థంలో—18, 19

ఆద్ జాతి

- ఇరమ్‌కు చెందిన ఆద్—83-85
- అది దాని కాలంలో అనుపమయిన జాతి—83, 84, 85
- వారు భువిలో మహాకల్లోలాన్ని సృష్టించారు—85
- వారికి అవతరించిన యాతన వివరాలు—85

ఆరాధన

- ఆరాధన-దాస్యం, విధేయత, పూజ అనే అర్థాలు—148, 194, 216
- దైవారాధన, సరయిన ఇస్లామీయభావన—217
- వ్యతిరేకతల్లో, ఆపదల్లో అల్లాహ్ ఆరాధనే శక్తినీ, ధైర్యాన్నీ ఇస్తుంది—120, 121, 126, 138
- బహుదైవ భావనా ప్రధానమయిన ప్రతి ఆరాధన, ప్రతి దైవేతర ఆరాధ్యుని తిరస్కారం—216-218
- ఘనమయిన రేయి (లైలతుల్ ఖద్ర్)లో ఆరాధనకు మహత్తు—143

ఆయత్

- 'ఆయత్' దైవగ్రంథ వచనాలనే అర్థంలోనూ దైవం అందజేసిన బోధన, ఆదేశాలు అనే అర్థంలోనూ—11, 48, 96
- 'ఆయత్' అద్భుతం, మహత్త్వం అనే అర్థంలో—18, 19
- అల్లాహ్ ఆయత్‌లను తిరస్కరించేవారి పరిణామం—11, 48, 96

ఇ

ఇబ్ను అబ్బాస్ (ర)

- ఆయన జ్ఞానస్థాయి, ఉమర్ ఫారూఖ్ దృష్టిలో—223

ఇబ్ను ఉమ్ము మక్తూమ్(ర)

- ఆయన పట్ల ఉపేక్షాభావానికి ప్రవక్త(స)కు హెచ్చరిక—25, 26, 27-28
- ప్రవక్తశ్రీ పల్ల ఉపేక్షకు కారణం—26, 27

ఇబ్రాహీం (అలైహిస్సలామ్)

- ఆయన పత్రాల బోధనలు—74, 75

ఇబ్లీస్ - చూడండి 'షైతాన్'

ఇలాహ్ (దైవం)

- ఖుర్‌ఆన్‌లో ఈ పదం ఏ అర్థాలలో ప్రయోగించబడింది—262
- అల్లాహ్ సకల మానవుల ఇలాహ్—262

ఇల్హామ్ (అంతర్ ప్రేరణ)

- ఇల్హామ్ అన్న పదానికి అర్థం—100
- ప్రతి సృష్టితానికి దాని స్థితి స్థానాలనుబట్టి అల్లాహ్ సహజమయిన ఇల్హామ్ చేసి పెట్టాడు—101
- మానవుని అంతశ్చేతనలో సహజమయిన ఇల్హామ్ ద్వారా మంచీచెడుల భావనను ప్రతిష్ఠింపజేయబడి ఉంది—98, 100-102
- మానవ ఆత్మలో మంచీ చెడులు, ధర్మనిష్ఠను ప్రేరేపించడం అంటే అర్థం—100-102

ఇస్లామ్

- ఇస్లామ్ ధర్మం ఏ విధంగా ఇతర మతాలతో వేరయినది—219
- ఇస్లామ్‌లో సహిష్ణుతాభావం హద్దులు—214, 221

- ఇస్లామ్ స్వీకరించడం, పరిశుద్ధత అవలంబించటం రెండూ సమానార్థకాలు—18, 19, 74
- ఇస్లామ్‌లో మంత్ర తంత్రాల స్థానం—251-255 (మరిన్ని వివరాలకు చూడండి 'మంత్రతంత్రాలు', 'చేతబడి')

ఇస్లామీయ సమాజం

- ఖుర్‌ఆన్ ప్రతిపాదించే సామాజికతత్వం—94, 95, 96, 176
- ఇస్లామీయ సమాజం-ప్రముఖ ప్రత్యేకతలు—95-97, 173, 176, 177
- సమాజంలో ఒండొకరికి సత్య ఉపదేశం చెయ్యడం నష్టం నుంచి రక్షణకు మూలం—173, 176, 177
- సమాజ సంస్కరణకు ఇస్లామ్ కార్యక్రమం—173, 176, 177
- సమాజంలో అనాథలు, నిరుపేదలు, బానిసల హక్కులు—94-95 (ఇంకా చూడండి 'మానవుల హక్కులు')
- ఇస్లామ్‌లో కూతుళ్ళ పోషణ, శిక్షణల మహత్తర భావన—37
- తన ఇంట్లో మైమరిచికాకుండా ఇంటివారి మధ్యన దైవానికి భయపడుతూ జీవించడం విశ్వాసుల గుణం—54
- తూనికలు, కొలతల్లో హెచ్చుతగ్గులు నిషిద్ధం—45, 46, 47, 48
- అనుదినం అవసరమయ్యే వస్తువులు ఒకరికొకరు బదులుగా ఇవ్వడానికి నిరాకరించడం నీచమయిన చేష్ట—197, 201, 202

ఇస్లామీయ శాసనాలు

ప్రాథమిక హక్కులు

- నిరుపేదల హక్కు, వారికి అన్నపానీయాల ఏర్పాటు చెయ్యబడాలి—86, 94, 197, 199
- అనాథల సంరక్షణ, వారి గౌరవాదరణలు, హక్కుల పరిరక్షణ సమాజం బాధ్యత—86, 94, 117, 197, 198

వారసత్వపు చట్టం

- విభిన్న మతావలంబీకుల మధ్య వారసత్వపు సమస్య—221
- ఇతర వారసుల్ని ఉపేక్షించి మృతుని మీరాశి అంతా కాజేసే హక్కు ఏ వ్యక్తికీ లేదు—86

ఈ

ఈమాన్ (విశ్వాసం)

- అర్థం, వివరణ—175
- నిజమయిన ఈమాన్ ఏది—175, 176
- విశ్వాసుల లక్షణాలు—23, 74, 75, 149, 173, 175-177
- విశ్వాసం, సదాచరణల అవినాభావ సంబంధం — 55, 60, 94, 128, 149, 173, 176 (ఇంకా చూడండి 'సదాచరణ')
- విశ్వాసులు, సదాచారులు ఉత్తమ మానవులు—149
- విశ్వాసం ఆవశ్యకతలు—94-97, 108, 109, 112
- ఏఏ విషయాలను విశ్వసించడం ఉద్దేశించబడింది—175
- దైవం పట్ల విశ్వాసం—57
- విశ్వాసుల జీవితం యావత్తు సహనమయమయిన జీవితం—96, 173, 177
- సద్వర్తనులయిన విశ్వాసుల పట్ల అల్లాహ్ సంతుష్ట డయ్యాడు, వారున్నూ అల్లాహ్ పట్ల సంతుష్టులయ్యారు—149
- విశ్వాసి ప్రతి ప్రమాదాన్నుండి, ప్రతి చెడుగు నుండి అల్లాహ్ రక్షణ వేడుకుంటాడు, తన మీద భరోసాతో మాత్రమే గడపడు—256-258

- ప్రతి విశ్వాసి 'తిరస్కారం' పట్ల తన సంబంధ రాహిత్యాన్ని బహిరంగంగా ప్రకటించాలి—214, 216, 218, 221
- 'విశ్వాసం' అన్నది పరమ నష్టాన్నుండి రక్షించడానికి మూలమయ్యే లక్షణాల్లో ప్రథమమయింది—173, 175
- విశ్వాసి వ్యక్తిగా అల్లాహ్ కారుణ్య ప్రతాపానికి ప్రతిరూపమయితే, విశ్వాసుల వర్గం ప్రపంచంలో విశ్వ కారుణ్యమూర్తికి ప్రతినిధి—97
- విశ్వాసులకు మరణావస్థలోనూ, బర్జఖ్‌లోనూ, పునరుత్థాన మైదానంలోను, వారు దైవకారుణ్యం వైపునకే వెడుతున్నారన్న దృఢ నమ్మకం కలిగించడం జరుగుతుంది—87, 88
- కేవలం దురాచరణల వల్లనే నరకంలో పడవేయబడిన విశ్వాసులు కడకు క్షమించబడతారు—74
- విశ్వాసుల పట్ల తిరస్కారుల వైరానికి అసలు కారణం—57
- విశ్వసించినవారిని హింసించినవారికి కఠిన శిక్ష పడుతుంది—60

ఈర్ష్య

- అర్థం, భావం—261
- ఈర్ష్యగొన్నవాని చెడుగు నుండి అల్లాహ్ శరణు అర్థించే ఉపదేశం—256

ఎ

ఎడమ ప్రక్కవారు (అస్‌హాబుల్ మష్‌అమ)

- వారెవరు, వారి అంతం—96

ఏ

ఏనుగులవారు (అస్‌హాబుల్ ఫీల్)

- ఏనుగులవారి గాథ—182-190
- రోము దేశపు క్రైస్తవ ప్రభుత్వం సదా అరబ్బుల వాణిజ్యాన్ని చేజిక్కించుకోవాలని చూసేది—182
- ఈ ఉద్దేశ్యంతోటే రోము ప్రభుత్వం యమన్‌లో అబిసీనియా క్రైస్తవ పరిపాలనను నెలకొలిపింది—182
- కాబా కట్టడాన్ని పడగొట్టడానికి అబ్రహా చేసిన దాడి కేవలం మతపరమయింది కాదు, ఆర్థిక రాజకీయ లక్ష్యాలు ప్రేరణలుగా ఉండేవి—182, 183, 188
- మక్కాపైకి దాడికి అబ్రహా సాకు—183, 184
- దైవసందేశహరులు(స) తాత అబ్దుల్ ముత్తలిబ్ అబ్రహాను కలుసుకోవడం—184
- ఏనుగులవారి అంతిమ పరిణామం—186, 187, 188
- దాడి జరిపినవారిని అరబ్బులు రాళ్ళు కొట్టి చంపగా పక్షులు కేవలం కళేబరాలను తినడానికి వచ్చాయా?—189, 190
- ఆ సంఘటన అరబ్బుల విశ్వాస స్థితిపై వేసిన ప్రభావం—187
- ఖుర్‌ఆన్ ఈ గాథను ఏ ఉద్దేశ్యంతో ఉటంకించింది—187
- ఈ సంఘటన జరిగిన 50 రోజులకు ప్రవక్త మహనీయులు జన్మించారు—187

క

కరుణ

- ఇస్లామీయ సమాజంలో 'కరుణ'కు గల ప్రాముఖ్యత పట్ల దైవప్రవక్త(స) ప్రవచనాలు—96-97
- ఒండొకరు, తోటి మానవుల పట్ల కరుణచూపాలని ఉపదేశించుకోవడం, విశ్వాసుల లక్షణం—94-97
- వ్యక్తిగా విశ్వాసి అల్లాహ్ కరుణా గుణానికి ప్రతీక, సమాజంగా విశ్వాసుల వర్గం ప్రపంచంలో లోక కారుణ్య ప్రవక్తకు ప్రతినిధి—96

కల్లోలం

- దైవం, పరలోక జీవితం పట్ల నిర్భయంగా మసలుకున్న దాని తప్పనిసరి పరిణామం—84
- ప్రపంచంలో తలబిరుసుతనం చూపేవారు, కల్లోలాన్ని రేపేవారి పరిణామం—85-86

కుడిప్రక్క వారు (అస్‌హాబుల్ మైమన)

- వీరి గుణగణాలు—94, 96, 97

కుఫ్ర్ (తిరస్కారం)

- అర్థం, భావం—146, 149, 216
- ఎవరు తిరస్కారులు—61, 64, 149, 216
- తిరస్కారుల ఘోరమైన అంతం—12, 32, 61
- తిరస్కారులు అత్యంత దుష్టమయిన సృష్టి—149
- తిరస్కారుల మతాలు ఒకటే కాకపోయినా వారంతా ఒకే సముదాయం—221
- ప్రళయదినం తిరస్కారులకు మహాభారంగా ఉంటుంది—32
- తిరస్కారుల్ని తిరస్కారం నుండి వెలికి తీసేందుకు ప్రకాశమానమయిన ఆధారం పంపడం జరిగింది, ఇంకా తిరస్కారాన్ని అంటి పెట్టుకు ఉండేవారి బాధ్యత వారిపైనే ఉంటుంది—147
- తిరస్కారుల ఏ సత్కారమూ వారికి ఉపకరించదు—165

కుర్బానీ

- కుర్బానీ ఆజ్ఞ—206, 210

కురైష్

- వారి చరిత్ర, మక్కా నివాసం, వాణిజ్య వృద్ధి, అరేబియాలో అందరికన్నా ప్రగతి గడించిన తెగ అవడం—191, 192, 195
- వారికి ఏది ప్రాప్తించినా దైవగృహం వల్లనే జరిగింది—191-195
- అబ్రహా దాడి జరిగినప్పుడు వారు విగ్రహాలను వదిలి కేవలం అల్లాహ్‌నే సహాయం అర్థించారు—185-187
- ఏనుగుల ఘటన తరువాత చాలా ఏళ్ళ వరకు వారు కేవలం అల్లాహ్‌నే ఆరాధించేవారు—187
- అల్లాహ్ గురించి వారి విశ్వాసం—238, 239
- వారి అసలు మార్గవిహీనత, వారు అల్లాహ్‌తోపాటు ఇతర దేవుళ్ళను సయితం ఆరాధించడం—216-221
- ఖుర్‌ఆన్ వారికి బోధిస్తుంది - కేవలం అల్లాహ్ మాత్రమే ఒక్కగానొక్క ప్రభువు, ఆరాధ్యుడు అని—238-244
- ఖుర్‌ఆన్ వారికి పిలుపునిస్తుంది, మీకు ఏ దేవుని గృహం మూలంగా ఈ వరప్రసాదాలు ప్రాప్తమయ్యాయో ఆ దైవాన్ని ఆరాధించండి అని—194, 195
- వారు ఖుర్‌ఆన్ పిలుపునకు ప్రతిగా తలబిరుసుతనానికి ఒడిగట్టారు—29, 137
- వారు అపరాధులు, తిరస్కారులు—50, 61, 64, 216
- దైవసందేశహరుల(స)కు వ్యతిరేకంగా వారి వైఖరి—26, 134, 136-138, 227-230, 246, 247
- వారు ముస్లిములను చూసి ఏవిధంగా పరిహసించే వారు—50
- వారికి హెచ్చరిక: ఇస్లామ్‌కు వ్యతిరేకంగా వారు వేసే ఎత్తుగడలకు ప్రతిగా అల్లాహ్ కూడా ఒక ఎత్తుగడ వేస్తున్నాడు, దాని పర్యవసానం అనతి కాలంలో ముందుకు వస్తుంది—64, 65
- మక్కా పవిత్ర స్థలంలో పశువులకు సయితం శాంతి లభించేది కాని కురైష్ ప్రజలు ప్రవక్త(స) పైన అన్ని రకాల అత్యాచారాలను న్యాయబద్ధం చేశారు—91, 92, 93
- ధర్మం విషయంలో ప్రవక్తశ్రీ(స)తో సంధికి వారి ప్రయత్నాలు—213, 214

- ప్రవక్తశ్రీ(స) పక్షాన ఎటువంటి సంధి, సడలింపుకు అవకాశం లేకపోవడం చూసి వారు పూర్తిగా ఆయన(స) వ్యతిరేకతకు ఒడిగట్టారు—246, 247
- ప్రవక్త మహనీయులకు వారి ప్రశ్న, మీ ప్రభువు వంశావళిని తెలుపండి అని—234
- వారిలోని కొందరు నాయకుల ఇస్లామ్ వ్యతిరేకతకు కారణాలు—246
- ఖుర్‌ఆన్‌కు ప్రతిగా వారి వైఖరి—54, 61, 64, 65
- వారు ప్రళయం తేదీ అడిగినదానికి జవాబు—17, 20-22, 23, 24
- వారు పరలోకాన్ని నిరాకరించినదానికి జవాబు—78, 79
- పరలోక విశ్వాసం పట్ల వారికి ఆశ్చర్యం, పరిహాసం—3, 6, 7
- అజ్ఞానకాలంలో కురైష్ నైతిక పతనం—35, 36

కౌసర్

- అర్థం, భావం—206-210
- కౌసర్ కోనేరు—207-209
- దాన్నుండి నీరు త్రాగే అదృష్టవంతులు—208, 209
- స్వర్గంలోని కౌసర్ కాలువ స్థితి—209, 210

క్షమాభిక్ష (మగ్‌ఫిరత్)

- అల్లాహ్‌ను క్షమాభిక్షకై వేడుకునే బోధన—225, 226

ఖ

ఖుర్‌ఆన్

- దివ్యఖుర్‌ఆన్—61
- అది సమస్త లోకవాసులకు, ఎల్లకాలాలకు మార్గ బోధని—39, 217
- దీన్ని పరమ ప్రభువు అల్లాహ్ అవతరింపజేశాడు—141
- అది తిరస్కృతుడైన షైతాన్ వాక్కు కాదు—39
- దీన్ని ఘనమయిన రేయిన అవతరింపజేయడం జరిగింది అంటే భావం—141
- అది మార్గబోధనకు, సత్యపరిశోధనకు ఏ మార్గాలను సూచిస్తుంది—18, 19, 20, 22, 23, 31, 39, 63, 64
- సన్మార్గాన్ని అనుసరించగోరే ప్రతి నిష్ఠాపరుడయిన వ్యక్తికి అది మార్గబోధన—39
- దీన్ని జిబ్రీల్(అ), దైవప్రవక్త(స)ల వాక్కు అని ఏ అర్థంలో చెప్పడం జరిగింది—38
- ప్రపంచంలోని ఇతర మతగ్రంథాలు లోనయిన సకల కలుషితాలకు దూరంగా పరిశుద్ధంగా ఉంది—148
- ఇది ఉన్నతమయింది, రక్షిత ఫలకంలో ముద్రితమయి ఉంది, ఇందులో పూర్తిగా సరయిన పరిశుద్ధ వచనాలు నమోదయి ఉన్నాయి—61, 146
- అది పరిశుద్ధ, ఉన్నత స్థాయి, గౌరవప్రదమయిన పత్రాలలో నమోదయి ఉంది, అది గౌరవనీయ మయిన పవిత్రులయిన వ్రాతగాళ్ల చేతుల్లో ఉంది—28, 29
- ఏ విధంగా మహిమోపేతంగా అది అవతరింపజేయ బడిందో, అదే విధంగా ప్రవక్త మహనీయుల (స) స్మరణ పేటికలో దాన్ని భద్రపరచడమూ జరిగింది—71
- దీన్ని కాదనేవారు కాఫిర్లు (తిరస్కారులు)—61
- దీన్ని పారాయణం చేసే మర్యాదలు—131
- దైవ వచనంలోని శుభం—251, 252, 253, 254, 255
- అల్లాహ్, ఖుర్‌ఆన్ ఆయత్‌లను, సూరాలను అవతరింపజేసేటప్పుడే రచించడు—142
- అందులో ఎంత ఉత్తమరీతిలో, విభిన్న సమయాల్లో విభిన్న పరిస్థితుల్లో అవతరించిన 'వహీ' దైవవాణిని సంకలనం చెయ్యడం జరిగిందో—134, 139, 144, 178, 179

- అందులో ఒక విషయానికి సంబంధించిన విభిన్న వివరాలు పరస్పరం విరుద్ధంగా లేవు—77
- ఇందులో వివరించబడిన వాస్తవాలు తథ్యమయినవి, అది ఏదో నవ్వులాట కాదు—62, 64, 65
- ముతషాబిహాత్ (సంశయాత్మకమయిన వచనాల) భాష్యంలో పాటించవలసిన సరయిన పంథా—38, 39
- ఖుర్‌ఆన్ బాహ్యంలోని భావం వల్ల పుట్టే సంశయాల నివృత్తి—142, 143, 217, 218, 219, 220
- ఖుర్‌ఆన్‌తోపాటు దైవప్రవక్త(స) ప్రభవన ఎందుకు అవశ్యమయింది—144, 146–148
- గౌరవోన్నతులకు దాని ప్రమాణాలు—85–87, 89, 90, 91, 93
- అది ప్రతిపాదించే మంచీచెడుల భావన—98, 99–104
- దాని భవిష్య వచనాలు, ఆ అక్షరక్షరం నిజమయ్యాయి—113, 115, 116, 117, 121, 123–125, 206, 211, 212, 231
- దాని ఆర్థిక బోధనలు—45, 46, 47, 85, 86, 91, 93, 108, 110, 111, 112, 180, 181
- అది ధనం ఖర్చుపెట్టే ఏ విధానాలను మెచ్చుకుంటుంది, మరే విధానాలను ఖండిస్తుంది—94–95
- అందులో పునరుక్తాలు—219, 220, 234, 235, 245, 246
- అందులో కొన్ని సూరాల మహత్తును వివరించడం జరిగింది—172, 214, 215, 236, 237, 251
- అందులో అన్నింటికన్నా చివరన అవతరించిన సూరా—222
- దాని చివరి ఆయత్‌లు ఏవి—222
- అందులో అనేకచోట్ల బయటికి సంబోధన దైవప్రవక్తకే అయినా వాస్తవానికి సంబోధితులు ముస్లిములు, తిరస్కారులు లేదా సాధారణ జనసామాన్యం—188, 197, 216, 238, 256
- ఇందులో అనేక చోట్ల 'మానవుడు' అనే పదప్రయోగం ఉన్నా ఉద్దేశ్యం మానవుల ప్రత్యేకవర్గం—29, 152, 153, 160, 161, 173, 174
- విశ్వవ్యవస్థను గురించి దాని వివరణలు (చూడండి 'విశ్వం')
- మానవ సృజనను గురించి దాని వివరణలు (చూడండి 'మానవుడు')
- ఖుర్‌ఆన్, చరిత్ర నుండి ఆధారాలు చూపడం చూడండి 'ఖుర్‌ఆనీ గాథలు'
- ఖుర్‌ఆన్ నైతికతా తత్వం—197–199 (ఇంకా చూడండి 'నైతిక బోధనలు')
- ఖుర్‌ఆన్‌లో మనస్తత్వ శాస్త్రం—11, 23, 28, 42, 47, 53, 54, 64, 65, 71, 73, 85, 86, 87, 88, 91–94, 99–102, 108–111, 115–116, 121, 122, 128–130, 136, 161, 162, 168, 169, 180, 181, 197–202, 256, 257, 262–263
- ఖుర్‌ఆన్ సూరాలు, ఆయత్‌ల అవతరణ కాలం నిర్ధారించే సూత్రాలు—25, 26, 45, 113, 126, 150, 166, 196, 203, 204, 222, 223, 227, 234–236, 245, 246
- ఒక సంఘటనలో ఒక ఆయత్‌కు అవతరణ సందర్భం అని నిర్ణయించడం అంటే అర్థం—45, 150, 166, 167, 234–236
- ఖుర్‌ఆన్ వ్యాఖ్యానం ఖుర్‌ఆన్ ద్వారానే—18–22, 52–53, 71, 72, 84, 87, 88, 89, 93, 95, 99, 100, 102–104, 105, 108–109, 111–112, 117, 121, 129, 131, 136, 137, 139–142, 146–147, 152, 154, 155, 164, 171, 174, 175, 177, 189, 195, 199, 204, 210, 217, 220, 238, 244, 246, 247, 250, 257, 258, 261, 263, 264
- ప్రవక్త మహనీయులు(స) ఖుర్‌ఆన్‌ని ఏ విధంగా వ్యాఖ్యానించారు (చూడండి 'హదీస్')

- సహచరగణ్యులు (ర) ఖుర్ఆన్‌ని ఏవిధంగా విశదీకరించేవారు—25, 58, 72, 112, 141, 181
- ఫుక్‌హా (ధర్మశాస్త్రవేత్తలు) ఏవిధంగా ఖుర్ఆన్‌ని విశదీకరించారు (చూడండి "ఫిక్‌హ్ సూత్రాలు")
- ఖుర్ఆన్ వ్యాఖ్యానంలో సరయిన, తప్పయిన విధానాలు—10, 73, 82, 99, 100, 102, 128, 129, 130, 189, 190, 217, 219, 264, 265
- ఖుర్ఆన్ ప్రత్యేక శైలి—21, 22, 27, 91, 102, 141
- పవిత్ర మక్కాపురంలో అవతరించిన ప్రారంభ సూరాల ప్రత్యేక శైలి—178, 179
- ఖుర్ఆన్ మహత్తుకు పరాకాష్ఠ—89
- ఖుర్ఆన్ ఆయత్‌లను సరిగ్గా అర్థం చేసుకునేందుకు పూర్వాపరాలను దృష్టిలో ఉంచుకోవడం అవసరం—73, 91, 92, 161
- ఖుర్ఆన్ వ్యాఖ్యాతల మధ్య విభేదాలు ఏ విధమయినవి—82, 128, 139, 160
- ఖుర్ఆన్ పారిభాషిక పదాలు, వాటి అర్థం, భావం—96, 102, 110, 121, 122, 139, 140, 141, 146, 147, 149, 161, 162, 174, 175, 206-210, 216, 226, 259, 261
- ఖుర్ఆన్ మానవుని బుద్ధిని, ఆలోచనను సంబోధిస్తుంది, ఆలోచించే పరిశీలించే పిలుపునిస్తుంది—82

ఖుర్ఆన్ ఆదేశాలు—28, 47, 54, 70, 71, 73, 79, 86, 94, 100, 117, 121, 129, 130, 148, 173, 194, 197, 216, 225

ఖుర్ఆన్ ఉపమానాలు

- ప్రళయ దిన విపత్తు వల్ల జనులు స్పృహ పోవడం—34
- ప్రళయం నాడు మానవుల గాభరా, ఎటూ పాల్పోని స్థితి—164, 165
- ప్రళయం నాడు కొండలు ఎగరడం—164, 165

ఖుర్ఆన్ ప్రమాణాలు (ఒట్లు)

- విభిన్న యదార్థాలకు విభిన్న పదార్థాల ఒట్టు—16, 37, 54, 57, 63, 64, 82, 91, 99, 108, 116, 128, 160, 173
- ఖుర్ఆన్‌లో ప్రమాణాలు ఏ ఉద్దేశ్యంతో చేయబడ్డాయి—14, 16, 17, 38, 54, 57, 58, 63, 65, 83, 92, 102, 103, 108, 116, 129, 161, 173, 174
- ఈ ప్రమాణాలు ఏ అర్థంలో చేయబడ్డాయి—128, 173

ఖుర్ఆనీ గాథలు

- మహనీయ మూసా(అ) ఫిర్‌ఔన్‌ల గాథ—18-20, 61, 85
- సమూద్ జాతి గాథ—61, 85, 103, 104
- ఆద్ జాతి గాథ—83-85
- ఏనుగుల వాళ్ళ గాథ—183-187, 188-190
- ఖుర్ఆన్‌లో గాథలో వివరించిన దాని ఉద్దేశం—18, 21, 61, 104, 187

గ

గుండంవారు (అస్‌హాబుల్ ఉఖ్దూద్)

- విశ్వాసులయినవారిని అపరాధ జాతులవారు సజీవ దహనం చేశారు—56, 57-60
- వారికి సంబంధించిన చారిత్రక వివరాలు—59, 60

గ్రంథం

- దైవగ్రంథాల బోధనలు సదా ఒక్కటే—74
- గ్రంథంతోపాటు ప్రవక్త ప్రభవనకు ఆవశ్యకత ఏమిటి—144, 146-147
- అల్లాహ్ వచనాల తిరస్కారం బాధాకరమయిన యాతనకు కారణమవుతుంది—11

గ్రంథవహులు

- బహుదైవారాధకులు (ముష్రికులు), గ్రంథవహుల మధ్య పారిభాషిక, చట్టపరమయిన వ్యత్యాసం—146
- వారిలో మార్గవిహీనతలు ఉన్నప్పటికీ ఖుర్‌ఆన్‌లో వారిని ఎక్కడా బహుదైవారాధకులు (ముష్రికులు)గా పేర్కొనడం జరుగలేదు—146
- వారి మార్గవిహీనతల వివరణ—144, 147, 148, 149
- ప్రవక్త మహనీయుల(స)ను విశ్వసించని గ్రంథ వహులు నికృష్టమయిన మనుషులు—149
- ప్రవక్తశ్రీ(స) ప్రభవన తరువాత గ్రంథవహులలో ఆయన్ని తిరస్కరించిన వ్యక్తి కాఫిర్—149
- ప్రవక్తశ్రీ(స)ని ప్రభవింపజేసి అల్లాహ్ గ్రంథవహుల పైన వాదనను పరిపూర్ణం చేశాడు—146, 147, 148
- వారిలో పర్గ విభజనకు కారణాలు—147, 148
- గ్రంథవహులకు బోధపరచబడిన అసలు ధర్మం—147, 148

ఘ

ఘనమయిన రేయి (లైలతుల్ కద్ర్)

- అర్థం, భావం—139, 140, 142
- ఖుర్‌ఆన్‌ని ఘనమయిన రేయిన అవతరింపజేయడం జరిగింది, అది రమజాన్ నెలలోని శుభప్రదమయిన రేయి—141-143
- రమజాన్‌లో ఏ రేయి ఘనమయిన రేయి—142, 143
- ఏదయినా ప్రత్యేక రాత్రిని ఎందుకు నిర్ణయించి చెప్పలేదు—143
- ఘనమయిన రేయి వేయి నెలలకన్నా ఉత్తమమయిన దంటే భావం—143
- ఘనమయిన రేయి సాయంత్రం మొదటగా తెల్లవారే వరకు శుభమేనిండిన రేయి—141, 143
- దైవదూతలు, జిబ్రీల్(అ) ఘనమయిన రేయిన అల్లాహ్ అనుజ్ఞతో ప్రతి ఆదేశాన్ని తీసుకుని అవతరిస్తారు—141, 143
- లైలతుల్ కద్ర్‌లో ఆరాధనకున్న మహత్తు—143
- లైలతుల్ కద్ర్‌కు సంబంధించిన ఒక సందేహ నివృత్తి—143

చ

చెడు (దౌష్ట్యం)

- అర్థం, భావం—259
- విభిన్నమయిన చెడుగుల నుండి అల్లాహ్ రక్షణ పొందగోరాలని ఉపదేశం—256-261, 262-265
- సకల సృష్టిరాశుల చెడుగుల నుండి అల్లాహ్ రక్షణ కోరడమంటే భావం—256, 259, 260
- విశ్వాసులు ప్రతి చెడునుండి, ప్రతి ప్రమాదం నుండి అల్లాహ్ రక్షణను అర్థిస్తారు, అల్లాహ్ పట్ల నిరపేక్షతో తమపైనే భరోసా చెయ్యరు—256-258
- రాత్రి చెడుగు నుండి రక్షణ పొందడం అంటే భావం—256, 260
- మంత్రగాళ్ళ చెడుగు నుండి అల్లాహ్ రక్షణ కోరాలని ఉపదేశం—256, 260
- ఈర్ష్యగొనేవారి చెడుగు నుండి రక్షణ కోరాలని ఉపదేశం—256, 261
- మానవులు, జిన్నులలోని షైతానులు సంశయాలు రేవడం - దానిచెడుల వట్ల రక్షణ కోరాలని ఉపదేశం—262-265
- అల్లాహ్ ఏ సృష్టినీ చెడుల కోసమని సృష్టించలేదు—259
- విభిన్నమయిన చెడుగుల నుండి విముక్తిని పొందేందుకు ప్రవక్త సంప్రదాయబద్ధమయిన (మస్నూన్) విధానాలు—251, 252, 253

జ

జకాత్

- జకాత్ చెల్లించాలనే ఆదేశం—148

జిక్ర్ (సంస్మరణ)

- జిక్ర్, ఉపదేశం అనే అర్థంలో—24, 27, 28, 39, 73, 79
- జిక్ర్, ఖుర్ఆన్ అనే అర్థంలో—28
- అల్లాహ్ సంస్మరణకు విముఖులయిన వారి పరిణామం—73
- ఉపదేశం (జిక్ర్) స్వీకరించేవారు ఎటువంటివారు, స్వీకరించనివారు ఎటువంటి వారు—73, 74

జిబ్రీల్ (అలైహిస్సలామ్)

- 'రసూలున్ కరీమ్' (మహనీయుడయిన సందేశహరుడు)

  హజ్రత్ జిబ్రీల్ (అ) అనే అర్థంలో—38
- 'రూహ్' (ఆత్మ) హజ్రత్ జిబ్రీల్ (అ) అనే అర్థంలో—12, 13, 141
- ఆయన మహత్తు—12
- ఆయన ఎంతో శక్తిగలవారు—38
- ఆయనకు అల్లాహ్ సన్నిధిలో గొప్ప స్థానముంది, అక్కడ ఆయన ఆదేశపాలన జరుగుతుంది, ఆయన కడు విశ్వసనీయుడు—38
- ఖుర్ఆన్, జిబ్రీల్ (అ) వాక్కు ఏ అర్థంలో—38
- దైవసందేశహరులు (న) జిబ్రీల్‌ని కాంతిమంతమయిన క్షితిజాన చూశారు—38

జ్ఞానం

- మానవుణ్ణి జ్ఞానం కలవానిగా మాత్రమే కాక కలం ఉపయోగం తెలిపి అతని జ్ఞాన సామర్థ్యాన్ని పెరిగే ఎదిగే అవకాశం కల్పించబడింది—135, 136
- మనిషి మూలతః జ్ఞానహీనుడు, అతనికి ప్రాప్తమయ్యే ఏ జ్ఞానమయినా అల్లాహ్ ప్రసాదించడంతోనే ప్రాప్తమవుతుంది—135, 136
- ప్రళయ జ్ఞానం అల్లాహ్‌కే ప్రత్యేకం, సృష్టిలో దేనికీ ఇది అనుగ్రహించబడలేదు—24

  (అగోచర విషయాల 'జ్ఞానం' : చూడండి 'అగోచరం')

త

తక్వా (నిష్ఠ, భయభక్తులు)

- ముత్తకీన్ (నిష్ఠగలవారి) కొరకు స్వర్గముంది—11, 12

తస్బీహ్ (పరిశుద్ధతను కొనియాడటం)

- అల్లాహ్ నామ పరిశుద్ధత కొనియాడటం అంటే విస్తృత అర్థం—70
- అల్లాహ్ నామ 'తస్బీహ్' ఎందుకు చేయాలి?—70, 71, 72
- దైవస్తోత్రంతో పాటు 'తస్బీహ్' చెయ్యాలని, క్షమాభిక్షను అర్థించాలని ఆదేశించడం—225, 226

తువా

- పవిత్రమయిన 'తువా' లోయలోనే హజ్రత్ మూసా (అ) తో అల్లాహ్ మాటలాడటం జరిగింది—18

తోటి మానవుల హక్కులు (హుకూకుల్ ఇబాద్)

- అనాథలు, నిరుపేదలు, ఉపేక్షితులు, ఖైదీలు, అర్థించేవారు – వీరి హక్కులు—86, 117, 118, 119, 197–199
- హుకూకుల్ ఇబాద్ నిర్వర్తనకు ఒకరినొకరు ప్రేరేపించుకోవాలి—86, 173, 176, 197, 198
- విశ్వాసంతో పాటు తోటి మానవుల హక్కుల్ని నిర్వర్తించడం మోక్షమార్గం—94, 95
- బానిసల్ని విడుదల చేయించడం, నిరుపేదలు అనాథ

లతో సవ్యంగా వ్యవహరించడం వంటి పనులకు ప్రవక్త మహనీయులు ఎన్నో ఘనతలున్నాయని సుడివారు—94, 95

- దేవుని సృష్టిలయిన మానవులకు కరుణ చూపాలని ఉపదేశించడం—95-97, 173, 176, 177
- విశ్వాసుల సమాజంలోని వ్యక్తులు ఒకరికొకరు సత్యాన్ని, సహనాన్ని ఉపదేశించుకోవడం వారి పరస్పర హక్కు—173, 176, 177
- హక్కుగలవారిని ఉపేక్షించి మృతుని ఆస్తినంతా ప్రోగుచేసుకోవడం ఖండనీయం—86

తౌబా

- అల్లాహ్ ఎంతో 'తౌబా' స్వీకరించేవాడు—225
- అన్యాయం, దౌర్జన్యం చేసేవారు తౌబా చేయకపోతే వారి అంతిమ పరిణామం నరకం—60

తౌహీద్ (దేవుని ఏకత్వం)

- తౌహీద్ (దేవుని ఏకత్వానికి) ఆధారాలు—7-9, 63, 70-72
- ఇస్లామ్‌లోని తౌహీద్ విశ్వాసానికి సంక్లుప్తమయిన, పరిపూర్ణమయిన వివరణ—238-244
- సమస్త దోషభూయిష్ఠమయిన విశ్వాసాల మూలం దైవం గురించి ఏదో ఒక తప్పుడు నమ్మకమే —68
- అల్లాహ్ ఒకే ఒక్కడు, ఏకైకమయినవాడు (అహద్)—238, 239-240
- అల్లాహ్ ఒకే ఒక్కడు అంటే పూర్తి భావం—239-240
- అల్లాహ్ అందరివట్లా నిరపేక్షాపరుడు, అందరూ ఆయన ముందు అగత్యపరులే—238, 241-242
- 'సమద్' అన్న పద విశదీకరణ—241-242
- అల్లాహ్ ఎవరి సంతానమూ కాదు, మరెవరూ ఆయనకు సంతానం కాదు—238, 243-244
- అల్లాహ్‌కు సరిసమానులు ఎవరూ లేరు—238, 244
- అరబ్బు ముష్రికులు అల్లాహ్ ఎడల ఎటువంటి భావనలు కలిగి ఉండేవారు?—238, 240
- ఒక మహోన్నత, మహత్తర అస్తిత్వ భావన ప్రతి మానవ హృదయంలోనూ ఉంది, అతను అల్లాహ్‌ను నమ్మేవాడయినా, తిరస్కరించేవాడయినా—85, 86

ద

దైవదూతలు (మలాయిక, ఫరిష్తే)

- దైవాజ్ఞల పాలనలో వారు ఒకరికొకరు మించిపోతారు—16
- దైవదూతలు చేసే పనులు—12, 28, 43, 44, 49, 137, 141
- వారు దైవాదేశాల ప్రకారం విశ్వ వ్యవహారాల నిర్వహణ సాగిస్తారు—16
- దైవదూతలు, జిబ్రీల్ (అ) అల్లాహ్ అనుజ్ఞతో ఘనమయిన రాత్రి ప్రతి ఆదేశాన్ని తీసుకువస్తారు—141, 143
- గౌరవనీయులు, పవిత్రులయిన దైవదూతలు ఖుర్‌ఆన్ గ్రంథ పుటలను వ్రాసేవారు—28
- గౌరవనీయ దైవదూతలు ప్రతి మనిషి ఆచరణా పత్రాన్ని వ్రాసిపెడుతున్నారు—43-44
- మరణ సమయాన ఆత్మను వశపరచుకునే దైవదూతలు, మునిగి మరీ ఆత్మ వశపరచుకుంటారు—16
- ప్రళయం సంభవిస్తుందనడానికి దైవదూతల పైన ఒట్టుపెట్టుకోవడం ఏ అర్థంలో—14, 16, 17
- దైవదూతలు హాష్ర్ మైదానంలో పరుసలు తీరి అల్లాహ్ కొలువులో నిలబడి ఉంటారు—12

దైవదౌత్యం (నబువ్వత్, ప్రవక్తా బాధ్యత)

- దైవదౌత్యం, దైవసందేశహరుల బాధ్యత, ప్రాముఖ్యత—98, 104, 105

- ప్రవక్తలు తమ సందేశ ప్రచారం ఎలా ప్రారంభిస్తారు—19
- దైవదౌత్య బాధ్యతల నలంకరించిన తరువాత ప్రవక్త తొలి పని—134
- సత్యసందేశం ప్రారంభించగానే ప్రవక్త ఎటువంటి పరిస్థితుల్ని ఎదుర్కొంటారు—120
- మానవునిలో ప్రకృతిసిద్ధంగా అల్లాహ్ నిక్షిప్తపరచిన మార్గబోధనను ప్రస్ఫుటపరచడానికే ప్రవక్తలు పంపబడ్డారు—104
- గ్రంథంతో పాటు దైవసందేశహరుల ఆవిర్భావం ఎందుకు అవసరమవుతుంది—144, 146-148
- ఒక ప్రవక్తకు, సాధారణ ప్రాపంచిక నాయకునికి మధ్య వ్యత్యాసం—223
- ప్రవక్తకు ప్రతిగా మార్గవిహీనతపైన పట్టుపట్టేవారి వైఖరి—39, 103, 104
- ప్రవక్తల్ని కాదనడం, వారి అనుసరణను నిరాకరించడం, ఇదే అసలు మార్గవిహీనత—148
- దైవప్రవక్తల్ని కాదన్న జాతుల దురంతం—17-20, 61, 103, 104, 111, 112
- ఎవరయినా మార్గబోధనను స్వీకరించకపోతే దాని బాధ్యత ప్రవక్తపైన ఉండదు—28
- ప్రవక్త సందేశం ఒక ఉపదేశం, ఎవరికి ఇష్టమయితే వారు స్వీకరించవచ్చు—23, 28, 79
- అతి స్పష్టంగా హెచ్చరించడం ప్రవక్త బాధ్యత—24
- సకల వ్యతిరేకతలకు ప్రతిగా ప్రవక్తలు అల్లాహ్ రక్షణ కోరాలని, సహనం వహించాలని బోధించబడింది—247, 256, 262
- ప్రవక్తల సందేశం సదా ఒక్కటే—74, 148, 149
- ప్రవక్త వ్యక్తిత్వంపై మంత్ర ప్రభావం పడవచ్చుకాని ఆయన దైవదౌత్యం ప్రభావితం కాదు—248, 249, 250
- తనకు అల్లాహ్ ప్రసాదించిన అగోచర విషయజ్ఞానాన్ని మానవుల వరకు చేరవేయడంలో ప్రవక్త ఎన్నడూ పిసినితనం చూపడు—39
- ప్రవక్తలకు సయితం ప్రళయం సంభవించే తేదీ జ్ఞానం ఉండదు—24

ధ

ధర్మం

- ధర్మం – విధేయత, దాస్యం, జీవన మార్గం అనే అర్థంలో—148
- ధర్మం – ఆత్మ పరిశీలన, ఆచరణల ఫలం అనే అర్థంలో—42, 43, 48, 128, 197
- ధర్మం – జీవన వ్యవస్థ అనే అర్థంలో – దాని విశ్వాస పరమయిన, సిద్ధాంతపరమయిన, నైతిక, ఆచరణాత్మక కోణాలతో పాటు—225
- ధర్మం – చట్టం, నియమం, షరీఅత్ (ధర్మశాస్త్రం), విధానం, ఆలోచన ఆచరణల వ్యవస్థ అనే అర్థంలో—216
- ధర్మం – సముదాయం, విధానం అనే అర్థంలో—148
- ధర్మాన్ని స్వచ్ఛపరచి, ఏకోన్ముఖులయి, దేవుని దాస్యం చేయాలన్న ఆదేశం—148
- సరయిన, నిజమయిన ధర్మం ఏది—148, 149
- అల్లాహ్ పంపిన ధర్మం నిష్పక్షమయినది—228, 230
- ఇస్లాం ధర్మానికి చెందిన మూడు మౌలిక విశ్వాసాలు—236

న

నమాజ్

- దాని స్థాపనకు ఆదేశం—148, 206, 210
- ప్రవక్త (స) ను దైవదౌత్యంపైన నియోగించిన వెంటనే

సమాజ్ చేసే విధానం నేర్పడం జరిగింది—136, 137

- ప్రారంభంలో ఆయన తన ధర్మాన్ని కాబాలో సమాజ్ ఆచరణ ద్వారానే వ్యక్తం చేశారు—134, 136–138
- ప్రవక్త మహనీయులు (స) నిర్ణయించిన విధానం, దాని సకల అంశాలు ఖుర్‌ఆన్ ద్వారానే గ్రహించ బడ్డాయి—70, 74, 75
- పరిశుద్ధతను అవలంబించేవాడు, సమాజ్ చేసేవాడు మాత్రమే సాఫల్యం పొందేవాడు—74, 75
- సమాజ్ పట్ల ఏమరుపాటు వహించడం, ప్రదర్శనా బుద్ధితో సమాజ్ ఆచరించడం ద్వంద్వ స్వభావుల లక్షణం—197
- సమాజ్ పట్ల ఏమరుపాటు వహించడం అంటే భావం—200, 201
- సమాజ్‌లో ఏదయినా మరపురావడం దేవుని పట్టుకు కారణం కాదు—200

నరకం (జహన్నమ్, దోజఖ్)

- నరకం ఎటువంటి వారికొరకు—10, 23, 43, 48, 53, 60, 73, 87, 96, 111, 149, 164, 168, 180, 231
- దానియాతన ఎలా ఉంటుంది—10, 60, 73, 74, 77, 96, 164, 165, 180–181, 231
- దాని అగ్ని ఎలా ఉంటుంది—112, 180, 181
- నరకవాసులు నరకపాత్రులెందుకయ్యారు—11, 23
- నారుల్ కుబ్రా (మహాగ్ని)—73, 74
- నరకాగ్ని నుండి రక్షణ ఎవరికి ప్రాప్తిస్తుంది—112
- ఈ అగ్నిని 'అల్లాహ్ అగ్ని' అన్నదాని భావం—180, 181
- నరకం ఒకమాటు, తల బిరుసుగలవారి నివాసం, అందులో వారు బహు కాలాలవరకు పడి ఉంటారు—10, 11
- నరకం శాశ్వతమయింది—10, 11, 149
- శాశ్వత యాతన నుండి మినహాయింపు విధానాలు—74
- ప్రళయదినానసరకం ముందుకు తేబడుతుంది—87
- నరకవాసుల ఆహారం—77
- వారికి త్రాగేందుకు దొరికేదేమిటి?—10, 77
- వారికి యాతనలో తప్ప ఎందులోనూ అధికృత ప్రాప్తం కాదు—11
- దుర్వర్తనులు నరకానికి అంకితం చెయ్యబడతారు, అక్కడి నుండి ఎట్టి పరిస్థితిలోనూ మాయం కాలేరు—43
- నరకవాసులు యాతనా స్థితిలో జీవించనూలేరు మరణించనూలేరు—73, 74
- నరకం పిండి పిండిచేసి వేసే స్థలం—180, 181
- నరకవాసులకు వారి అపరాధాలకు మించిఅయినా, వాటికి తక్కువఅయినా శిక్ష విధించబడదు—12
- విశ్వసించినవారు దురాచరణల పల్ల నరకంలో పడ వేయబడగా కడకు వారిని మన్నించివేయబడు తుంది—74
- నరకం పట్ల భయపెట్టడం జరిగింది, ఇక ఎవరు ఇష్టపడితే వారు సదాచరణ మార్గాన్ని అవలంబించ వచ్చు, మరెవరు కోరితే వారు వెనుతిరగవచ్చు—111

నష్టం (ఖుస్రాన్)

- అర్థం, విశదీకరణ—174
- నష్టంలో పడిపోయినవారెవరు—173, 177

నిరుపేదలు

- నిరుపేదల హక్కులు—86, 197, 199
  (ఇంకా చూడండి : తోటి మానవుల హక్కులు, ఇస్లామ్ చట్టం, ప్రాథమిక హక్కులు)

నేరం

- నేరస్థుల చేష్టలు, హేయమయిన వారి అంతిమ పరిణామం—50

నైతిక బోధనలు

- ఖుర్‌ఆన్ నైతికతత్వం—3, 45, 46, 47, 48, 93, 94, 95, 97
- ఖుర్‌ఆన్ నైతికతత్వం పట్ల మానవ మనస్తత్వంలో ఆధారం—99–104
- దైవసందేశహరుల (స) నైతికత—198, 199, 249
- ఆయన (స) పరిశుద్ధనైతికత–దానికి సాక్షులు, హజ్రత్ ఖదీజా(ర)—132, 133
- హజ్రత్ అబూబక్ర్ సిద్దీక్ (ర) ఉన్నత నైతికత—112
- అఖిలషణీయమయిన నైతిక గుణగణాలు—23, 74, 88, 94–97, 100, 108, 112, 117, 148, 173–177
- గర్హనీయమయిన నైతిక గుణాలు—18–20, 23, 35, 42, 47, 53, 54, 57, 60, 74–85, 86, 91, 93, 94, 100, 110, 111, 136, 137, 160, 161, 168, 169, 180, 197, 256, 261
- పరస్పర విరుద్ధమయిన నైతిక గుణాల పోలిక—106, 107, 108–110
- నైతిక ఔన్నత్యాల దాట కష్టమయిన శిఖరాలు– వాటిని కాదని మనిషి అపమార్గాల లోతుల్లో దొర్లిపోతాడు—89, 90, 94, 95, 96
- అఖిలషణీయమయిన నైతిక గుణాలు పెంపొందించుకోవడం, ఏ విధంగా దాటలేని శిఖరం, మరే విధంగా సులభం—109
- అఖిలషణీయమయిన నైతిక గుణాలను కోరుకునే వారికి అల్లాహ్ సులభతరమయిన దారిని, గర్హనీయమయిన గుణాలను కోరుకునే వారికి కష్టతరమయిన దారిని అవలంబించే సౌకర్యం కల్పిస్తాడు—108–111
- మానవుడు తన శక్తిసామర్థ్యాలను చెడు దారిన వెచ్చిస్తే, అల్లాహ్ అతన్ని నైతిక పతనానికి చివరి అంచుల వరకు తీసుకుపోతాడు, మరే సృష్టి కూడా అంతకన్నా అధమ స్థాయికి దిగజారి ఉండదు—128–131
- మానవ సమాజంలో నైతిక ఔన్నత్యానికీ, నైతిక పతనానికి సవివరమయిన ఉదాహరణలు—128–131
- మానవ సమాజం నైతిక స్థితిపైన ఖుర్‌ఆన్ సమీక్ష—85–87
- మానవ ఆచరణ, కృషి నైతికంగా భిన్నమయినట్లే వాటి ప్రతిఫలం కూడా భిన్నమయినదే—106, 108–111
- కేవలం ప్రదర్శనా బుద్ధితో చేసే ఏ సత్కార్యమయినా అది నిష్ప్రయోజనం—93
- ఈర్ష్యగొనే వాని చెడుగు నుండి దైవ శరణు కోరవలెనని ఉపదేశం—256, 261
- ఎవరయితే ఉపకారంగా ఎత్తిపొడవటానికి బదులు కేవలం దైవప్రసన్నత బడయటానికి ధనం వెచ్చిస్తారో వారిపట్ల అల్లాహ్ తప్పనిసరిగా సంతసిస్తాడు—112
- అరేబియా సమాజంలోని కొన్ని నైతిక చెడుగుల ఖండన—85–88, 178, 180, 181, 198
- ప్రతి పనిని ప్రారంభించే ముందు దేవుని గొప్పదనం చాటటంలో గల ప్రాముఖ్యత—135
- ముఖతః ఎత్తిపొడుపు, చాటుగా నిందలు మోపేవారి ఖండన—180
- ప్రదర్శనా బుద్ధిగలవాని ఖండన—197, 201
- ధనం కూడబెట్టడం పట్ల ఖండన—110, 111, 180, 181
- కొలతల్లోనూ, తూనికల్లోనూ విద్రోహాన్ని ఖండించటం—45, 46, 47, 48
- అనుదిన అవసరాల వస్తువులు ఒకరికొకరు బదులుగా ఇవ్వడంలో పిసినితనం చూపెట్టడం నీచమయిన చేష్ట—197, 201, 202
- సంశయాలు చెడు చేష్టలకు నాంది, ఆ చెడుగు నుండి అల్లాహ్ శరణుకోరే ఉపదేశం—262–265

ప

పరలోకం

- పరలోక విశ్వాసం ప్రాముఖ్యత—3
- అది సాధ్యమనడానికి ఆధారాలు—20-24, 35, 36
- అది విధ్యుక్తమనడానికి ఆధారాలు—3, 14, 15, 52, 78, 79, 80, 82-84
- పరలోకం పట్ల చారిత్రక ఆధారం—80, 82-84
- పరలోకం పట్ల నైతిక ఆధారం—159, 160-162
- పరలోకం పట్ల విశ్వజనీన ఆధారం—80, 82-84
- పరలోకాన్ని వేళాకోళంగా భావించేవారికి ఖుర్‌ఆన్ సమాధానం—65
- మరణించినవారిని మళ్ళీ బ్రతికించడం అల్లాహ్‌కు సాధ్యమే—10, 63
- పరలోకాన్ని తిరస్కరించేవారు మానవ అంతిమ పరిణామం పట్ల ఒక్క సిద్ధాంతాన్నీ అంగీకరించరు—6, 7
- మానవుని తలబిరుసుతనానికి కారణం, తాను అల్లాహ్ సమక్షంలో హాజరవడానికి అతీతుణ్ణని తలచడం—136
- పరలోకం రాకను గురించి అడిగేవారికి సమాధానం—23, 24
- పరలోకభయం విశ్వాసికి తప్పనిసరి గుణం—23
- పరలోకభయం గలవారి శుభకర అంతం—4, 85, 86
- పరలోక భయం లేకపోవడం మార్గవిహీనతకు మూలం—42, 43, 45, 46, 47, 54
- పరలోకాన్ని తిరస్కరించిన జాతుల అంతం—17-20
- మరణించినవారి డొల్లపోయి క్రుశించిన ఎముకల్ని ఎలా ప్రోగుచేస్తారు అన్న ఆక్షేపణకు సమాధానం—17, 21-22
- పరలోక తిరస్కారులు లెక్క అడగబడుతుందని ఆశించరు, కాని అల్లాహ్ వారి ఒక్కొక్క చేష్టను లెక్కపెట్టి మరీ వ్రాసి పెడుతున్నాడు, నరకం వారి కొరకు మాటుకాసి ఉంది—4, 10, 11
- పరలోక తిరస్కారులకు హెచ్చరిక-పరలోకం రావడం తథ్యం, దాన్ని దూరమని తలచకండి, తిరస్కారులు చేతులారా చేసుకున్నదంతా అనతికాలంలో ముందుకు వచ్చేస్తుంది—5, 12, 13
- పరలోకంలో తిరస్కారులు, తాము పుట్టకున్నా బావుండేది లేదా మరణించి మట్టిలో కలసిపోయినా బావుండేది, తిరిగి బ్రతికివచ్చే అవకాశమే రాకపోయేది అని తలుస్తారు—12, 13
- పరలోక తిరస్కారానికి సమాధానంగా వాదన-మిమ్మల్ని తిరిగి పుట్టించడం కష్టమా లేదా విశ్వసృష్టియా? ఈ విశ్వాన్ని సృష్టించిన దైవం మిమ్మల్ని తిరిగి పుట్టించలేడా?—21, 22
- పరలోక తిరస్కారులు ప్రపంచంలో తమ నివాసం ఒక రోజులో మొదటిదో, చివరిదో ఒక ఝాముగా భావిస్తారు—24
- పరలోక తిరస్కారులు, దైవం వైపునకు మరలడం లేదని అనుకుంటారు. నిజానికి వారి ప్రభువు వారి చేష్టలన్నీ గమనిస్తూనే ఉన్నాడు—53, 54
- ప్రళయదినాన పరలోక తిరస్కారులు హైరాన పడటం—152, 153
- పరలోక తిరస్కారం సృజించే శీల స్వభావాలు—197, 201, 202
- పరలోక తిరస్కారులకు వాస్తవమేమిటో త్వరలోనే అవగతమయిపోతుంది—6, 7
- పరలోక తిరస్కారి, హద్దులు మీరేవాడు, చెడునడతగల వాడే—48
- పరలోక తిరస్కారుల వినాశం, చెడు అంతం—10, 11, 48, 53
- మనిషికి స్పృహ ఉన్నా లేకపోయినా, ఇష్టమున్నా లేకపోయినా, తన ప్రభువు సన్నిధిలో హాజరయ్యే

గమ్యం వైపునకే అతను క్రమేణా సాగుతున్నాడు—51, 52-55, 62, 63-64

- ప్రపంచం, పరలోకం – రెంటి స్వామి కూడా అల్లాహ్ ఒక్కడే, మనిషి ఏది కోరుకున్నా అల్లాహ్ మాత్రమే దాన్ని ప్రసాదించేవాడు—107, 111
- పరలోకంలో మానవుల భాగ్య నిర్ణయం పూర్తిగా వారి సమ్మకం, నైతికత, ఆచరణల ఆధారంగా చేయబడుతుంది—14, 15, 22, 23
- అక్కడి కొరకు ఎవరు ఏది సంపాదించి పంపుకున్నారో అదే వారి అసలు సంపద, దానికే మహాప్రతిఫలం—74, 75
- అపరాధులు అక్కడ పశ్చాత్తాపం చెందుతారు, తాము ఈ జీవితం కొరకు ఏదయినా ముందస్తు ఏర్పాటు చేసుకుని ఉంటే ఎంత బావుండేది అని—87
- అక్కడ న్యాయం అవసరాల పరిపూర్తికి ఎటువంటి నిరూపణలు ముందుంచబడతాయి—154, 155, 162
- విశ్వమంతా వ్యాపించిన అల్లాహ్ విజ్ఞతా సూచనలు, ఇక్కడ ఏ పనీ లక్ష్యరహితం కాదని నిరూపిస్తున్నాయి. మరి మానవ ఉనికే లక్ష్యరహితమా? అతనికి శిక్ష అయినా బహుమానమయినా లేదా?—21-23
(మరిన్ని వివరాలకు చూడండి "ప్రతిఫలం, శిక్ష")
- ప్రపంచ మృత్యువే నిర్ణయాత్మకమయి ఉంటే బావుండేదని అక్కడ అపరాధులు తలపోస్తారు—12, 13
- పరలోకయాతన ఎవరికి?—48
- పరలోక యాతన ప్రపంచ యాతనకన్నా తీవ్రమయింది—87
(ఇంకా చూడండి – 'యాతన')
- మానవుణ్ణి ఏ విధంగా పరీక్షించడం జరుగుతోంది—168-171
- విశ్వాసులను ఏ విధంగా పరీక్షించడం జరుగుతోంది—146, 147, 148
- సంపదలు కలిగినా, బీదరికమయినా – రెండూ దైవం తరఫున పరీక్షలే—85, 86

పరీక్ష

- ప్రపంచ జీవితం పరీక్ష నిమిత్తం నియమించబడిన కాలం, గడచిన కాలం, పరీక్షా వ్యవధిని తగ్గిస్తూ పోతుంది, మృత్యువు, పరీక్ష ముగిసిందని ప్రకటిస్తుంది—173, 174
- కృతజ్ఞతాభావం, సదాచారభావం, అలాగే తిరస్కార భావం, దురాచార భావాల మార్గాలు కూడా మనిషికి వేర్వేరుచేసి ప్రస్ఫుటపరచడం జరిగింది—89, 90, 93, 111, 112
- మానవుణ్ణి నిర్దిష్ట విధి నిర్ణయం చేసి మరీ పుట్టించడం జరిగింది, దానితో పాటు రెండు విభిన్న తరహాల మార్గబోధసలూ చేయడం జరిగింది —70, 71, 72
(మరిన్ని వివరాలకు చూడండి 'విధి')

పైసినారితనం

- దీని విస్తృత భావం—110
- దీని ఖండన—110
- మనిషి ఎట్టకేలకు ఒక రోజున చావవలసిందే, అతను భద్రంగా దాచిపెట్టే సొమ్ము అంతా అతనికి ఏమీ ఉపయోగపడదు—111

ప్రచార విజ్ఞత – 3, 4, 18, 26, 27-28, 72, 73, 74, 78

ప్రతిఫలం

- ప్రతిఫలం ఎవరికి ప్రాప్తిస్తుంది—55, 129, 130, 131

ప్రపంచం

- మానవుని కొరకు ప్రపంచం, ప్రపంచంలో మానవుడు-పరస్పరం నిజమయిన స్థానం—91, 92, 93
- మానవుడు ప్రపంచపు బాహ్యకోణాలు చూసి ఎలా మోసపోతాడు—74, 75, 85, 86, 161, 162, 168-171

- ప్రపంచం, పరలోకం రెంటికీ అల్లాహ్ మాత్రమే స్వామి, దేన్ని కోరినా ఇచ్చేవాడు ఆయనే—107, 111
- పరలోకం ప్రపంచానికి సదృశంగా ఉత్తమమయింది, మసగలిగేది—74, 75
- ప్రపంచంలో సుసంపన్నతయినా దారిద్ర్యమయినా అల్లాహ్ పక్షాన పరీక్ష—85, 86
- ప్రపంచ పరీక్షా స్థలిలో మానవ భవిష్యత్తు అతని కృషి, శ్రమ, ప్రయత్నాలపైనే ఆధారభూతమయి ఉంది—89, 91, 92
- మానవునికి ప్రపంచ పిపాస ఎంతగా పట్టుకున్నదంటే అది గోరీ వరకూ అతన్ని వెంటాడుతూనే ఉండి, అతి ముఖ్యమయిన లక్ష్యాల పట్ల ఏమరుపాటుకు గురిచేస్తుంది—168, 169
- మనిషికి తన ప్రపంచ వ్యామోహానికి పర్యవసానం ఎలా ఉంటుందో దృఢంగా తెలిసిపోతే అతని వైఖరి ఇలా ఎన్నటికీ ఉండేది కాదు—169
- ప్రపంచ వ్యామోహపరుల పరిణామం—23, 168, 180, 181
- ప్రపంచంలోని వరప్రసాదాలు కేవలం వరప్రసాదాలు కావు అవి పరీక్షలు, మనిషి ప్రతి వరప్రసాదానికీ సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది—168, 170, 171

ప్రళయం

- మహా వినాశం—22
- మహా ఉపద్రవం—164
- మహా దినం—47
- తీర్పుదినం—8
- ఆ రోజున భూమికి కుదుపుల మీద కుదుపులు—16, 17
- ప్రళయ చిత్రణ—8, 9, 10, 16, 17, 32, 34, 35, 48, 51, 52, 53, 77, 78, 87, 152-155, 163-165
- దాని దశలు—9, 16, 17, 33, 34, 35, 41, 77, 152, 153, 164
- అది సంభవించే సమయం అల్లాహ్‌కు తప్ప మరెవరికీ తెలియదు—23, 24
- దాని సంభవ సమయం తెలుసుకోగోరేవారికి జవాబు—17, 22-24, 34
- దాన్ని నెలకొల్పడం అల్లాహ్‌కు కష్టమెలా అవుతుంది-ఆయన ఈ మహత్తర, సువిశాల విశ్వం, ఈ భూమిని ఈ విస్తృత సామగ్రితో సృజించినప్పుడు—21-23
- అది దగ్గరపడిందన్న దానికి అర్థం—12, 13
- ఆ రోజున జనం చిందువందయిన శలభాల్లా పడి ఉంటారు—164
- ప్రళయం సంభవించడం పట్ల స్వయంగా ప్రళయం మీద, మందలించే అంతరాత్మ మీద, విశ్వకార్యకర్తల మీద ఒట్టు—14, 16, 17
- ఆ రోజున మానవాళికి చెందిన పూర్వోత్తర సకల తరాలను సమావేశపరచడం జరుగుతుంది—18, 47, 155
- ఆ రోజున గోరీలు తెరువబడతాయి—41
- ప్రళయం సునిశ్చితం, దాన్ని గురించి హెచ్చరించడమూ జరిగింది, ఇక కోరినవారు తమ ప్రభువు బాటను అనుసరించగలరు—12
- ఆ రోజున ఆచరణల వెనుక దాగివున్న సంకల్పాలు, ఉద్దేశ్యాలు, లక్ష్యాలు, అంతర్గత ప్రేరకాలు సయితం బహిర్గతపరచబడతాయి—63, 64, 65, 161, 162
- ఆచరణ పత్రాలు జనుల చేతుల్లో ఇవ్వబడతాయి—35
- అపరాధులు ఆచరణ పత్రాలు లభించకముందే, తాము ప్రపంచంలో ఏమి చేస్తూ వచ్చారో గుర్తు చేసుకుంటారు—22, 23
- మనిషికి తాను ముందూ వెనుక చేసిపెట్టినదంతా తెలుపడం జరుగుతుంది—40, 42
- మనిషి తాను ముందుగా వంపుకున్నదంతా చూసుకుంటాడు—12, 35

- ఈ రోజు కొరకు తాము ఏదయినా ముందుగానే ఏర్పాటు చేసుకుని ఉంటే ఎంత బావుండేది అని అపరాధులు పశ్చాత్తాపం చెందుతారు—12
- మనిషి తన సోదరులు, తల్లి, తండ్రి, భార్య, సంతానం అందరినీ తప్పించుకు పారిపోతాడు, ఎవరికీ ఎవరి స్పృహ కూడా ఉండదు—32
- ఎవరికొరకయినా ఏమయినా చెయ్యడం ఎవరి తరమూ కాదు—43, 44

  (ఇంకా చూడండి, "సిఫారసు")
- ఆ రోజు నిర్ణయాధికారం అల్లాహ్ హస్తగతమయి ఉంటుంది—43
- ఎవరు సద్భలితానికి మరెవరు శిక్షకు అర్హులో అల్లాహ్‌కు మాత్రమే తెలిసి ఉంటుంది—161, 162
- ఆ రోజున ఎవరి పళ్ళెరాలు భారంగా ఉంటాయో అతను మనోభిరామమయిన విశ్రామంలో ఉంటాడు, మరెవరి పళ్ళెరాలు తేలికపాటయినవో అతను లోతయిన మంటలో పడవెయ్యబడతాడు—164-165
- అపరాధులు మా చెడ్డ అవస్థలో ఉంటారు—17
- ఆ రోజున విశ్వాసుల ముఖాలు శోభిల్లుతూ ప్రపుల్లంగా ఉంటాయి, అవరాధుల ముఖాలు మాడిపోయి ఉంటాయి—32, 77, 78
- యాతన, ప్రళయం అనే అర్థంలో—79
- సూర్యుడు చుట్టివెయ్యబడుతుంది—34
- పర్వతాలు చలింపచేయబడతాయి—34
- సముద్రాలు చీల్చివేయబడతాయి, మండింపజేయ బడతాయి—35, 41
- భూమ్యాకాశాల స్థితి ఆ రోజున ఏమయి ఉంటుంది—8, 35, 41, 52, 87, 152, 153, 164
  (ఇంకా చూడండి, "ఆకాశం", "భూమి")
- ఆ రోజున అల్లాహ్ కొలువు దీరి ఉంటాడు—87
- ఆ రోజున దైవదర్శనభాగ్యం ఎవరికి ప్రాప్తమవు తుంది—48, 49
- అపరాధులు తమ కొరకు చావును కోరుకుంటారు, కాని పశ్చాత్తాపం తప్ప ఏమీ మిగులదు—53, 87, 88
- అపరాధులకు ఆ రోజున అల్లాహ్ విధించే యాతన వంటి యాతన మరెవరూ విధించలేరు—12
- మానవ ప్రాణాలు వారి ప్రాపంచిక శరీరంతో కలిపివేయబడతాయి—34
- నజీపంగా ఖననం చెయ్యబడిన వనిపావలను అడగటం జరుగుతుంది – వారిని ఏ తప్పు కారణంగా హత మార్చడం జరిగిందని —35, 36

  (మరిన్ని వివరాలకు చూడండి, "పరలోకం", "శిక్ష బహుమానాలు", "పునరుత్థానం", "సిఫారసు", "ఆచరణపత్రం")

ప్రాచ్య విషయ నిపుణులు

- వారి ఆక్షేపణలకు సమాధానాలు—247-251

ఫ

ఫిక్‌హ్ సూత్రాలు

- విభిన్న మతాలవారి మధ్య వారసత్వం—221
- ఫుక్‌హా ఖుర్‌ఆన్‌ని ఏ విధంగా వివరిస్తారు—95, 96, 221

ఫిర్‌ఔన్

- ఫిర్‌ఔన్ గాధ—18, 20, 61
- మేకులవాడు, ఫిర్‌ఔన్—85
- అతను ప్రపంచంలో మహాకల్లోలాన్ని సృష్టించాడు, అందువల్ల శిక్ష అతన్ని పట్టుకుంది—85
- అతనికి ప్రపంచంలో ప్రాప్తమయిన శిక్షమటుకే కాదు, పరలోకంలోనూ నరకయాతన ఉంది—20
- భయపడేవారికి అతని అంతిమ పరిణామంలోనూ గుణపాఠం ఉంది—20

- అతను దాస్య పరిమితులను దాటి సృష్టికర్త, సృష్టి, రెంటికీ ఎదురు తిరిగి తలబిరుసుతనం చూపాడు—19
- అతను ఈజిప్ట్ వానులకు, 'నేనే మీకు అందరికన్నా గొప్ప ప్రభువును' అని చెప్పడం—20
- అతను స్వయంగా ఇతర ఆరాధ్యులను పూజించే వాడు—20
- అతను అల్లాహ్ అస్తిత్వాన్నీ కాదనేవాడూ కాదు, తాను సకల లోక ప్రభువుని అని కూడా వాదించేవాడు కాదు—20

బ

బానిసత్వం

- మానవుని బానిసత్వం నుండి విడుదల చేయించడం మహత్పూర్వకమయిన సత్కార్యాలలోనిది—94, 95

భ

భూమి

- భూమి సృష్టి, నిర్వహణల్లో అల్లాహ్ శక్తిసామర్థ్యాల మహిమలు—7, 8, 9, 10, 21, 22, 31
- భూమీ ఆకాశాలలో దేని సృష్టి ప్రథమంగా జరిగింది—21, 22
- వర్షం ద్వారా భూమిని చీల్చడం జరిగింది, అందులో నుంచి రకరకాల ఆహార పదార్థాలు పండించ బడ్డాయి—31, 64
- భూమిపైన వర్షం కురిసే ఏర్పాటు, హరితం ఉత్పన్న మవడంలో పరమ ప్రభువు శక్తిసామర్థ్యాలు, విజ్ఞతల ఆధారాలున్నాయి—8, 9, 10, 21, 22, 23
- దీన్ని చదనుగా పరచడం జరిగింది, మనిషి దాని విశాలమయిన త్రోవల్లో నడవగలగటానికి—7, 21, 22
- భూమిని పరచడం, కొండల్ని అందులో నాటడం-వాటిలో పరలోకం సత్యతకు ఆధారాలున్నాయి—78, 79
- ప్రళయదినాన భూమి, అందులో ఉన్న సమస్త వస్తువుల స్థితి ఎలా ఉంటుంది — 9, 34, 87, 152, 153, 164, 165
- ప్రళయంలో సముద్రాలు చీల్చబడతాయి, రగిలింప బడతాయి—34, 41
- ప్రళయంలో అల్లాహ్ ఆజ్ఞానుసారం భూమి ప్రతి మానవుని మాటలకు చేతలకు సాక్ష్యం పలుకుతుంది—52, 153, 154-155
- ప్రళయంలో భూమి పరచివేయబడుతుంది, అందులో ఉన్నదంతా విసిరివేయబడి అది ఖాళీ అవుతుంది—52, 153
- భూమిపైన నివసించే ప్రతి ఒక్క సృష్టిని కనిపెట్టుకుని ఉండేది అల్లాహ్ ఒక్కడే—63
- రేయిని మరుగుపరిచే తెరగానూ, పగటిని ఉపాధి సమయంగాను చేయడం జరిగింది—7, 8
- రేయింబవళ్ళకు ఆకాశంతో సంబంధం పెట్టడం—21
- రాత్రి చెడుగు నుండి రక్షణ అర్థించడం అంటే భావం—256, 260

మ

మంత్రజాలం

- మంత్రజాలం కుఫ్ర్—261
- మంత్రజాలం ఒక వాస్తవికత—250
- మంత్రజాలంలోని వాస్తవికత—250, 251
- మంత్రజాలికుల దౌష్ట్యం నుండి అల్లాహ్ శరణుకోరే ఉపదేశం—256, 260, 261
- దైవసందేశహరుల (స) మీద మంత్రజాలం ప్రభావం చూపిన సంఘటన—247-250

- ప్రవక్తపై జాల ప్రభావం సాధ్యమే—248, 249, 250
- ఈ సంఘటనపైన ఆక్షేపణలు, వాటి సమాధానం—247, 248, 249, 250
- ప్రవక్తశీ పైన మంత్రప్రభావం ఏమాత్రమయింది—248, 249
- మంత్ర ప్రభావం చేత ఆయన ద్వారా దైవదౌత్య బాధ్యతలో అవరోధం కాగల ఎటువంటి చర్య జరగలేదు—248, 249
- మంత్రప్రభావం నుండి అల్లాహ్ ఆయనకు ఎలా విముక్తిని ప్రసాదించాడు—249, 260
- మంత్రగాడు లబీద్ బిన్ ఆసమ్ తన తప్పులను అంగీకరించాడు, కాని ఆయన (స) అతన్ని క్షమించారు —249

(మరిన్ని వివరాలకు చూడండి "మంత్రాలు ఊదటం")

మంత్రాలు ఊదటం

- ఇస్లామ్‌లో మంత్రాలు ఊదటం, దాని స్థానం—251-256
- విభిన్న దౌష్ట్యాల నుండి, వ్యాధుల నుండి ముక్తికి మస్నూన్ (ప్రవక్త బోధించిన) ప్రార్థనలు—251, 252
- బహుదైవారాధన కలియని మంత్రాలు ఊదటం నిషిద్ధం కాదు—251, 252
- గ్రంథవహులు తౌరాత్, ఇన్జీల్ పఠించి ఊదినా అది ధర్మసమ్మతమే—253
- హదీసుల ద్వారా, తాయత్తులు, మంత్రతంత్రాలు పెట్టి వైద్యం చేసేందుకు అనుమతి ఎంతమాత్రం లేదు—254, 255

మక్కా

- అరేబియాలో దాని ప్రాముఖ్యత—91, 128, 129, 183-187, 191-195

మలాయిక (చూడండి "దైవదూతలు")

మహత్మ్యం, మహిమ

- హజ్రత్ మూసా (అ)కు పెద్ద మహిమనివ్వడం జరిగింది—18, 19, 20
- హజ్రత్ సాలిహ్ ఒంటె—103
- ఏనుగువాళ్ళ సర్వనాశనం—186, 187

మానవుడు

- మానవసృష్టిని గురించి ఖుర్‌ఆన్ వివరణ—29, 42, 43, 63, 66, 67, 135
- మానవ సృష్టిలోని వివిధ దశలు—30
- మానవుల రెండు రకాలు—126, 127, 129, 130
- మానవుణ్ణి స్త్రీ పురుషుల జంటలుగా సృష్టించడం అల్లాహ్ సృష్టి సామర్థ్యాలకు, విజ్ఞతకు ప్రబల నిదర్శనం—7
- మానవుణ్ణి అల్లాహ్ నఖశిఖ పర్యంతం తీర్చిదిద్దాడు, సంతులిత ఆకారం ఇచ్చాడు, తాను కోరిన రూపంలో సమకూర్చి రూపొందించాడు—42, 43
- మానవుణ్ణి అత్యుత్తమ ఆకారంలో సృజించడం అంటే భావం—126, 127, 128, 129
- మానవుణ్ణి ఇంతటి సంక్లిష్ట రీతిలో తొలుత సృష్టించిన దైవం నిస్సందేహంగా మరోసారి కూడా సృష్టించటానికి సమర్థుడే—61, 63, 64
- మానవుడు అల్లాహ్ వైపునకే వెళ్ళవలసి ఉంది—12, 62, 63-65, 79, 136
- మనిషికి దీని స్పృహలేకపోయినా అతను తన ప్రభువు సమక్షాన హాజరుకావలసి ఉన్న గమ్యం వైపునకు క్రమేణ సాగుతూ పోతున్నాడు—51, 52-54
- అతని జీవితంలోని పరివర్తనలు మరణంతోటే అంతమయిపోవు, ఇంకా ముందు కూడా సాగుతూ ఉంటాయి—54
- అతని తలబిరుసుతనానికి అసలు కారణం, తాను అల్లాహ్ సన్నిధిలో హాజరుకావడం పట్ల అతను తన్ను అతీతునిగా భావిస్తాడు—136
- మానవునిపైన అల్లాహ్ మహోపకారాలు—7-9, 21-23, 29-32, 42, 70, 71, 72
- మానవునిపైన అల్లాహ్ వరప్రసాదాలు అపరిమితమయినవి, వాటిని లెక్కించడం సాధ్యమవదు—170, 171

- మానవుడు అల్లాహ్ వరప్రసాదాల ప్రస్తావన, వాటి వ్యక్తీకరణ చెయ్యాలి—117, 119
- ప్రపంచంలో అతనికి ప్రాప్తమయిన వరప్రసాదాలు కేవలం వర ప్రసాదాలు మాత్రమే కావు, పరీక్షా సామగ్రి కూడా—168–171
- అతన్ని జ్ఞానం గల వానిగానే కాక కలం ప్రయోగం నేర్పి అతని జ్ఞాన సామర్థ్యాన్ని పర్ధిల్లే అవకాశమూ సమకూర్చడం జరిగింది —135, 136
(ఇంకా చూడండి "జ్ఞానం")
- నిద్రను అతనికి విశ్రాంతిదాయకంగా చేయడం జరిగింది—7
- అతనికొరకు జీవనమార్గం సుగమం చేయడం జరిగింది—29, 30
- ప్రపంచ కర్మాగారంలో అతని భవిష్యత్తు అతని కృషీ ప్రయత్నాలపైనే ఆధారపడి ఉంది—89, 91, 92
- ఉదారప్రభువు కృప మనిషిని మోసంలో పడవేసింది, అతను ప్రభువుకు ప్రతిగా సాహసోపేతుడయి పోయాడు—43, 44
- మానవుడు తన ప్రభువుపట్ల మహా కృతఘ్నుడు, ఈ యదార్థానికి అతని అంతరాత్మే సాక్షి—160, 161
- అల్లాహ్ మానవునికి ఆదేశించిన విధిని అతను నిర్వర్తించలేదు—31
- మనిషికి ప్రాప్తమయిన పర ప్రసాదాలకు, విశ్వాసి, అవిశ్వాసి అందరూ జవాబు చెప్పుకోవలసి ఉంటుంది—169, 170
- మానవుడు దారితప్పటానికి అసలు కారణం, తన చేష్టల్ని దైవం చూడటం లేదని అతను భావించడమే—93, 137
- మానవుల ప్రయత్నాలు వాటి నైతిక తీరు, ఫలితాల రీత్యా విభిన్నమయినవి—106, 108–111
- అతనిపైన కాపలాదారులు నియమితులయి ఉన్నారు, వీరు గౌరవనీయులయిన వ్రాతగాళ్ళు, అతని ప్రతి చేష్ట నమోదు చేస్తున్నారు—43, 44
- మనిషిని సృజించడం జరిగింది, అతని విధి నిర్ణయం జరిగింది, రెండు విభిన్న విధాల నిర్దేశాలు ఇవ్వడమూ జరిగింది—70, 71, 72
- అతినికి ఉపకార తిరస్కారం, కృతజ్ఞతా మార్గాలు చూపబడ్డాయి, ఏ దారి ఇష్టపడినా దాన్ని అవలంబించగలగడానికి—31
- అతనికి జ్ఞాన సాధనాలు, ఆలోచించి అర్థం చేసుకునే సామర్థ్యాలు ప్రసాదించి మంచీ చెడుల దారులు ప్రస్ఫుటపరచబడ్డాయి—89, 90, 93, 107, 111, 146, 147, 148
- మనిషి అంతశ్చేతనలో సహజ ప్రేరణ ద్వారా మంచీ చెడుల భావన, వ్యత్యాసం, విచక్షణ పొందుపరచడం జరిగింది—98, 100, 101, 102, 104
- మానవ అంతిమ పరిణామం, అతను తన మనస్సులోని మంచీ చెడు ప్రవృత్తుల్లో వేటిని పెంచుతాడో అన్న విషయం ఆధారంగా ఉంటుంది—98, 100, 108–111
- అతను ధైర్యం చాలక నైతికతలోని కష్టతరమయిన ఔన్నత్యాలను వదలి మార్గవిహీనతల లోతుల్లోకి జారిపోవడానికే ఇష్టపడతాడు—90, 94, 95, 97
- అతను తన మనోమయ, శారీరక శక్తుల్ని చెడుదారిన పెట్టినప్పుడు, అల్లాహ్ అతన్ని క్రిందికి త్రోసివేస్తూ అధఃపాతాళపు అంచుల్లోకి పడవేస్తాడు. అక్కడ అతనికన్నా నీచమయిన మరే ప్రాణీ ఉండదు—129, 130, 131
- మానవుడు ధన సంపాదనల ప్రేమలో మా చెడ్డగా మునిగిపోతాడు—161, 162
- ఇతోధికంగా ప్రపంచం పొందుపట్ల ధ్యాస అతన్ని ముఖ్యతరమయిన లక్ష్యాల నుండి ఏమరుపాటుకు గురిచేసింది, ఇదే చింత అతనితో పాటు గోరివరకూ వెంటవెడుతుంది—168, 169
- ప్రపంచంలోని సుసంపన్నత, దారిద్ర్యాలను గౌరవానికీ, నైచ్యానికీ ప్రమాణాలుగా పరిగణిస్తాడు, నిజానికి రెండూ అతని పరీక్షలే—85, 86
- తనను పట్టి విచారించే ఏ శక్తీ లేదన్న అతని అపోహ ఒకటి దూరం కావాలి—91, 92
- మానవుని వాస్తవికత ఏమిటీ – దాని బలాన అతను ఇంతగా నీలగడానికి—30, 42, 43, 63, 64

- ప్రపంచంలో మానవుని స్థితి, మానవుని కొరకు నిజమయిన ప్రపంచ స్థానం—91-93
- ప్రతి మనిషి విధివ్రాత అతని పుట్టుకతో పాటే నిర్ణయమయి పోతుంది—29, 30, 70, 71, 72
- మనిషి తన పుట్టుక, విధి, జీవన మరణాల వ్యవహారంలో తన సృష్టికర్త సమక్షంలో వివశుడు—29, 30
- మనిషిని శ్రమలో పుట్టించడం అంటే భావం—91, 92
- ఖుర్‌ఆన్ కొన్నిచోట్ల "మానవుడు" అనే పదాన్ని ప్రయోగిస్తుంది కాని ఉద్దేశం మానవుల ప్రత్యేక వర్గమయి ఉంటుంది—29, 152, 153, 160, 161, 173, 174
- మానవుని జ్ఞానేంద్రియాలలో ఖుర్‌ఆన్ మాటిమాటికీ ప్రస్తావించే అతిముఖ్యమయిన జ్ఞానేంద్రియాలు—93, 197
- మానవ ఆత్మ మూడు విధాలు
(చూడండి, 'అంత రాత్మ', 'ఆత్మ')

మానవాత్మ

- మానవాత్మలు తీర్చిదిద్దడం అంటే అర్థం—100
- సంతృప్తమయిన ఆత్మ నిర్వచనం దాని నష్టపరిణామం—88
- ఆత్మలోని దురాకాంక్షల్ని అణచి, దైవానికి భయపడటమే మోక్ష కారణం—23
- షైతాన్ మాత్రమే కాదు మానవునిలోని దురాత్మ కూడా అతన్ని దారి తప్పిస్తుంది—264
- మానవాత్మకు శరీరం, ఇంద్రియ జ్ఞానం, బౌద్ధికశక్తులతో పాటు సహజ ప్రేరణల ద్వారా అంతశ్చేతనలో మంచీచెడుల భావనలు నిబిడీకృతం చెయ్యడం జరిగింది, ఈ భావనల్ని విశదపరచడానికే ప్రవక్తల ద్వారా సవివరమయిన బోధనలు అందజేయబడ్డాయి—93, 98, 100, 101, 102, 104
- మానవాత్మకు మంచీ చెడులు, ధర్మనిష్ఠను ప్రేరేపించడం అంటే భావం—100, 101
- మానవుడు, తనకు అల్లాహ్ ప్రసాదించిన శక్తుల్ని వినియోగించి తన ఆత్మలోని మంచీ చెడు ప్రవృత్తుల్లో వేటిని అణచివేస్తాడు, మరివేటిని ఉన్నతపరుస్తాడు అన్న విషయంపైన అతని సాఫల్యం ఆధారపడి ఉంది—23, 100, 102-104
(ఇంకా చూడండి, "ఆత్మప్రక్షాళనం")

మార్గబోధన

- ఏ విధంగా రాత్రి పగలు, సూర్యుడు, చంద్రుడు, ఆకాశం, భూమి పరస్పరం భిన్నమయినవో అలాగే మంచీ చెడు కూడా పరస్పరం భిన్నమయినవి, విరుద్ధమయినవి—98, 100, 101, 106, 108
- మానవాత్మకు సహజ ప్రేరణ ద్వారా మంచీ చెడుల స్పృహ కలిగించడం జరిగింది, దాన్ని విశదపరచడానికి అతి స్పష్టమయిన బోధనలు, ప్రవక్తల ద్వారా పంపబడ్డాయి—98, 100, 101, 102, 104
- మానవుడ్ని ఆజన్మపాపిగా సృష్టించడం జరగలేదు, అతన్ని సత్ప్రధానమయిన సవ్యమయిన ప్రకృతితో సృజించడం జరిగింది—100
- ఎటువంటి వారికి అల్లాహ్ సులభతరమయిన, మరెటువంటి వారికి కఠినతరమయిన మార్గాన్ని సుగమం చేస్తాడు—108-111
- అల్లాహ్ అభీష్టం లేనిదే ఎవరికీ సన్మార్గబోధన ప్రాప్తం కాదు—39
- ఎవరయినా మార్గబోధన పొందకపోతే దాని బాధ్యత ప్రవక్తపైన ఎంతమాత్రం లేదు—27

మార్గవిహీనత

- మార్గవిహీనతకు ముఖ్యమయిన కారణాలు—11, 23, 42, 43, 47, 48, 53, 74, 75, 104, 112, 136, 168, 180, 181
- సమస్త అపమార్గాలకు మూలం—69
- మార్గవిహీనులయిన వారి దురాచరణలవల్ల వారి హృదయాలకు త్రుప్పుపడుతుంది—48
- ఏ విధంగా సూర్యచంద్రులు, రేబవళ్ళు, భూమ్యాకాశాలు పరస్పరం విరుద్ధమయినవో అలాగే మంచీ చెడులు సయితం విరుద్ధమయినవి—98, 99, 100
(మరిన్ని వివరాలకు చూడండి "మార్గబోధన")

ముఅవ్విజతైన్
- వాటి ప్రధాన విషయం, చర్చనీయాంశం—246
- వాటి అవతరణ కాలంను గురించి చర్చ—245, 246
- వాటి మధ్యన గట్టి సంబంధం—245
- వాటికి ఫాతిహా సూరాతో అనుకూలత—255

ముఆతత్వం
- గ్రంథవహుల్లో ఈ ఉపద్రవం పొడసూపటానికి కారణం, అల్లాహ్‌వద్ద నుండి వారికి వచ్చిన మార్గదర్శకత్వానికి వారు విముఖులవడం—148, 149

ముతషాబిహాత్ (చూడండి "ఖుర్‌ఆన్")

మునాఫికులు (కపటులు, ద్వంద్వనీతిపరులు)
- వారి గుణగణాలు—197, 200, 201
- వారి దుష్టచేష్టలు—196

ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్)
- ఏనుగుల వాళ్ళ వినాశం జరిగిన సంవత్సరమే ఆయన పుట్టారు—187
- ఆయన ప్రారంభ పరిస్థితులు—115, 117, 121, 122, 123, 135
- ఆయన ప్రవక్త బాధ్యతకు పూర్వం అరబ్బుల పరిస్థితులను చూసి బాధపడేవారు—121, 122, 123
- దైవదౌత్యానికి పూర్వం ఆయన విశ్వాసాలు, నైతికత—132-134, 135
- ఆయనకు వహీ అవతరణ ప్రారంభం—132-134, 135, 136
- దైవదౌత్యం తరువాత ఆయన చేసే సమాజ్ ద్వారా కురైష్ గ్రహించారు, ఆయన ధర్మం తమ ధర్మంతో వేరయిపోయిందని—134, 136-138
- సమాజ్ చేసినందుకు ఆయనకు అబూ జహ్ల్ చేసిన బెదరింపులు—134, 135, 136-138
- దైవదౌత్య ప్రకటన చేయాలని ఆదేశం లభించిన తరువాత ఆయన సఫా కొండనెక్కి మొదటిసారి ఇస్లామ్ పిలుపునిచ్చారు—228
- మక్కాలో తొల్దొలిగా ఆయన చేసిన ప్రచారంలో ప్రాథమిక అంశాలేవి—3, 4
- సత్యసందేశం ప్రారంభించగానే ఆయనకు ఎదురయిన ఇబ్బందులేవి—120
- ఖుర్‌ఆన్ ఆయన్ని ఏ విధంగా ప్రదర్శిస్తుంది—23, 24, 27, 72, 79, 115-119, 121-125, 211
- ఆయన అల్లాహ్ దాసుడు—136, 137
- ఆయన దేవుని సందేశహరులు—146
- ఆయన దైవదౌత్య ఆధారాలు—133, 134, 147, 148, 199, 249
- చట్టప్రదాతగా ఆయన స్థానం—70
- ప్రవక్త (స) సత్య సందేశం అందజేసిన సందర్భంలో ప్రపంచంలో అల్లాహ్‌ను గురించి ఉన్న భావనలు—236
- ఆయన విజయం సాధిస్తారని ఖుర్‌ఆన్ భవిష్యవాణి—113, 115, 116, 117, 121, 123-125, 206, 211
- సత్య సందేశం విషయంలో ఆయన ఎటువంటి వెనుకంజకూ, ఇచ్చిపుచ్చుకునే ధోరణికి తావునిచ్చేవారు కాదు—228, 229, 230
- సత్య సందేశంలో ఎదురయిన తీవ్ర విపత్తుల్లో ఆయనకు ఓదార్పు, అల్లాహ్ అనతి కాలంలోనే మంచి పరిస్థితులు సృష్టిస్తాడన్న నమ్మకం కలిగించడం—113, 115-117, 120, 122, 125, 204, 205, 206
- ఆయన ధర్మం విషయంలో కురైష్ ప్రజలతో సంధి కుదుర్చుకోవాలని వారి ప్రయత్నం—213, 214
- తిరస్కారుల తిరస్కారం, వారి ఆరాధ్యుల పట్ల ఏవగింపు, సంబంధరాహిత్యం ప్రకటించాలని ఆయనకు ఉపదేశం—216, 218, 219, 220, 221
- ధర్మ ప్రచారానికి గాను ఆయనకు అతి సులువయిన విధానం నిర్ణయించడం జరిగింది—71, 73
- కురైష్ వ్యతిరేకతల్ని ఎదిరించడానికి ఆయనకు చూపెట్టిన ఉపాయం—120, 121, 126, 138
- ఆయనకు అల్లాహ్ ఎటువంటి సఫలతలు ఏ ఏ

మార్గాల ద్వారా ప్రసాదించాడు—117, 118, 121, 122–125

- ఆయనకు చివరన నిర్ణయాత్మకమయిన విజయం ప్రాప్తమయింది—223, 225
- పరిపూర్ణ విజయం తరువాత ఆయనకు దైవస్తోత్రం చెయ్యాలని, అల్లాహ్ నామ పరిశుద్ధతను కొనియాడాలని, క్షమాభిక్షను అర్థించాలని ఆదేశం—223, 225
- వహీ అవతరణకు ఒక్క క్షణం ముందు కూడా ఆయనకు తెలియదు, అల్లాహ్ తనని ప్రవక్తగా చేయనున్నాడని—133, 134
- ఖుర్ఆన్ కాక ఇతరత్రా కూడా ఆయనకు దైవవాణి (వహీ) అవతరించేది—137
- ఆయన దైవదౌత్య ప్రారంభంలో వహీ అవతరణతో పాటే దాన్ని కంఠస్థం చేసుకునే ప్రయత్నం చేసేవారు, కాని వహీలోని ఒక్క పదమూ ఆయన మరువరు అన్న హామీ ఆయనకు ఇవ్వబడింది—68, 72, 73
- ఖుర్ఆన్ ఏ విధంగా మహిమలా ఆయనకు అవతరించిందో అదేవిధంగా మహిమలానే అది ఆయన స్మరణ ఫలకంలో భద్రపరచబడింది—72
- అల్లాహ్ ఆయన్ని వదలిపెట్టడం ఎలా జరుగుతుంది, ఆయనయితే పుట్టుకతోనే అల్లాహ్ ప్రేమ దయ కలిగి ఉన్నాడు—113, 115, 117–119
- ఆయన దారి తెలియక ఉండగా అల్లాహ్ ఆయనకు దారి చూపాడు—118
- ఆయన అనాథగా ఉన్నప్పుడు అల్లాహ్ సంరక్షణ ఏర్పాటు చేశాడు—117
- ఆయన ఏమీ లేనివానిగా ఉన్నప్పుడు అల్లాహ్ ఆయన్ని ధనం గలవానిగా చేశాడు—118, 119
- ఆయనకు మూడు మహత్పూర్వకమయిన వరాలు ఇవ్వబడ్డాయి—120, 121–125
- ఆయనకు ఆంతర్య ప్రస్ఫుటత ప్రసాదించబడింది—121, 122
- ఆయన నడుము విరగ్గొడుతున్న భారం దించివేయబడింది—121, 122, 123
- అల్లాహ్ ఆయన ప్రస్తావనను జగతినంతా ఉన్నత పరిచాడు—121, 123–125
- ఆయనకు కౌసర్ ప్రసాదించబడింది—206–211
- అల్లాహ్ చేసిన ఉపకారాలకు బదులుగా తాను ఏమి చేయవలసి ఉందో ఆయనకు తెలుపడం జరిగింది—117, 118, 119
- ఆంతర్యం విస్ఫారజెయ్యడమంటే ఆంతర్యం చీల్చడం అని అర్థమా?—121, 122
- ఆయన పిలుపు ఒక ఉపదేశం, కోరిన వారు దాన్ని స్వీకరించవచ్చు—24, 28, 79
- ఆయన పిలుపును తిరస్కరించినవారికి భారమయిన శిక్ష నిర్ణయమయి ఉంది—87
- ఎవరయినా మార్గబోధన స్వీకరించకపోతే దాని బాధ్యత ఆయనపైన లేదు—27
- ఆయన ఆవిర్భావంతో సన్మార్గం చూపే బాధ్యతను అల్లాహ్ నెరవేర్చాడు—146, 147, 148
- ఎవరయితే ప్రాపంచిక సిరిసంపదల గర్వంతో మార్గబోధనను స్వీకరించరో వారికి ఎటువంటి ప్రాముఖ్యత నివ్వవద్దని ఆయనకు బోధన—27, 28
- ఆయన ప్రబోధనను తిరస్కరించేవాడు అత్యంత దౌర్భాగ్యుడు, అతనికి నికృష్టమయిన అంతం విధితమయి ఉంది—73, 74
- ఆయన స్వయంగా సన్మార్గాన ఉన్నారు, నిష్ఠా గరిష్టతను అవలంబించమని పిలుపునిచ్చేవారు—136, 137
- ఆయన్ని కాదనడం, ఆయన్ని విశ్వసించకపోవడం "కుఫ్ర్" (తిరస్కారం)గా పరిగణించబడుతుంది—149
- ఆయన్ని విశ్వసించనివారు సృష్టిలో నికృష్టమయిన వారు—149
- ఆయన్ని మతి చలించినవాడని, దయ్యం పట్టిన వాడని అనడం జరిగింది—38
- ఆయన నైతికత, దయాగుణం—36, 198
- హజ్రత్ ఖదీజా (ర), హజ్రత్ ఆయిషా (ర), హజ్రత్ అనస్ (ర), ఆయన నైతికతను గురించి చెప్పిన విషయాలు—132, 133

- ఒక చూపులేని వ్యక్తి పట్ల చూపోపు వహించినందుకు ఆయనకు హెచ్చరిక —25, 26
  (ఇంకా చూడండి, "ఇబ్ను ఉమ్ము మక్తూమ్")
- ఆయనకు మంత్ర ప్రభావం కావడం, ఆ సందర్భంలో ప్రాచీన, ఆధునిక ఆక్షేపణలు, సమాధానాలు —247-250
  (ఇంకా చూడండి, "మంత్రజాలం", "చేతబడి")
- ఖుర్‌ఆన్‌తో పాటు ఆయన ఆవిర్భావం ఎందుకు అవసరమయింది—144, 146-147
- శత్రువులు ఆయన్ని 'వేరు తెగినవాడు' అనే వారు, కాని వారు స్వయంగానే వేరు తెగినవారవుతారని అల్లాహ్ నిర్ణయించాడు—206, 211
- ఆయన కుమారులు ఇరువురు దివంగతులవడం పట్ల శత్రువులు సంబరాలు జరుపుకున్నారు—204, 205
- ఆయన సందేశం, ఆయన వ్యక్తిత్వం పట్ల అబూ లహబ్, అతని భార్య శత్రుత్వం—227, 230
  (ఇంకా చూడండి "అబూలహబ్")
- అన్నివిధాల చెడుగుల నుండి రక్షణకై వేడుకునేందుకు ఉపదేశం—256-261, 262-265
- ఆయన జిబ్రీల్ (అ)ని ప్రకాశమానమయిన క్షితిజాన చూశారు—38
- ఆయన్ని కురైష్ సహచరుడని ఏ అర్థంలో అనడం జరిగింది—39
- ఆయనకు అనుగ్రహించబడిన అగోచర విషయ జ్ఞానాన్ని జనులకు చేరవేయడంలో ఆయన ఎంత మాత్రం పిసినారితనం చూపేవారు కాదు—39
- నమాజ్ చెయ్యాలని, కుర్బానీ ఇవ్వాలని ఆయనకు ఉపదేశం—206, 210
- ఆయన చివరి ప్రసంగం "హజ్జతుల్ విదా"—222, 223
- 'నస్ర్' సూరా అవతరణ ద్వారా ఆయనకు తెలిసి పోయింది ప్రపంచంలో తన పని పరిపూర్ణమయిందని, అంతిమ సమయం దగ్గరలోనే ఉందని—222-223
- చివరి రోజుల్లో ఆయన ముసుపటికన్నా ఆరాధనలో శ్రమ వహించడం మొదలెట్టారు—224

మూసా (అలైహిస్సలామ్)

- మూసా (అ) ఫిర్‌ఔన్‌ల గాథ—18-20
- ఆయనకు తువా పవిత్ర లోయలో దైవదౌత్య బాధ్యత అప్పగించబడింది—18, 19
- ఆయన ఫిర్‌ఔన్‌కు ఇచ్చిన పిలుపు ఏమిటి—18
- ఆయన కేపలం బనీ ఇస్రాయీల్ విడుదల కొరకు ఫిర్‌ఔన్ వద్దకు వెళ్ళలేదు—19
- మహనీయ మూసా (అ) సత్య సందేశాన్ని ఫిర్‌ఔన్ ఎలా ఎదుర్కొన్నాడు—20
- మూసా పత్రాల ప్రస్తావన—74, 75

మృత్యువు

- మానవుడు మృత్యువు విషయంలో తన సృష్టికర్త సమక్షంలో వివశుడు—29, 30
- ప్రపంచంలో మనిషి ఎంత సొమ్ము ప్రోగుచేసుకున్నా మృత్యువు తరువాత అది అతనికి ఏ విధంగానూ ఉపకరించదు—110, 111, 180, 181
- మానవునికి పరీక్ష నిమిత్తం ఇచ్చిన వ్యవధే జీవితం, మృత్యువుతో ఆ వ్యవధి అంతమయిపోతుంది—173, 174
- మరణ సమయంలో దైవదూతలు ఏవిధంగా ప్రాణం తీస్తారు—16

య

యాతన (శిక్ష)

- యాతన, ప్రళయం అనే అర్థంలో—12
- యాతన ఎవరికి ప్రాప్తిస్తుంది—55, 61, 85, 188
- మహా యాతన ఎవరికొరకు—79
- పరలోకయాతన ఎవరికొరకు—10, 11, 20
- విభిన్న జాతులకు అవతరించిన ప్రపంచ యాతనలు—18-20, 84, 85, 103, 104, 105
- ప్రపంచ యాతనలు ఎలా ఉంటాయి—20, 103, 105, 188, 190
- యాతనలకు గురయిన జాతుల బాధ ప్రపంచ

యాతనతోనే ముగియదు, వారి ఆత్మలు వెనువెంటనే అగ్ని యాతనకు లోనవుతాయి—20, 231

- పరలోక యాతన ప్రపంచ యాతనలకన్నా ఎంతో పెద్దది—10, 11
- అల్లాహ్ పట్టు చాలా తీవ్రమయింది—61
- అల్లాహ్ మాటు కాచి ఉన్నాడంటే అర్థం—85, 86
- ఆయనలాంటి యాతన పెట్టేవాడు ఎవడూ లేడు—87
- ఆయన ఒక జాతికి తన శిక్షను విధిస్తే తన ఈ చర్యకు ఏదయినా దుష్ట ఫలితం కలుగుతుందన్న భయం ఆయనకు ఉండదు—103, 105
- దైవప్రవక్తల్ని నిరాకరించే, వారి సందేశాన్ని త్రోసిపుచ్చే వారిని అల్లాహ్ బహు కఠినంగా పట్టుకుంటాడు—60, 61

యూదులు (యహూదీ)

- దైవసందేశహరులు (స) కు వ్యతిరేకంగా యూదుల కుట్ర—248

ర

రబ్ (ప్రభువు)

- రబ్బుల్ ఆలమీన్ (సకల లోక ప్రభువు)—47
- మహా అనుగ్రహశీలి—135
- ఉదార ప్రభువు—42
- మహోన్నత ప్రభువు—70, 112
- ఉషోదయ ప్రభువు—256, 258, 259
- మానవుల ప్రభువు—262
- సమస్త విశ్వానికీ అందులోని ప్రతి దానికీ ప్రభువు—11
- ఖుర్ఆన్‌లో కొన్నిచోట్ల అల్లాహ్ వైయక్తిక నామం స్థానంలో గుణవాచకమయిన 'రబ్'ని ప్రయోగించడంలో గల విజ్ఞత—259

రసూల్ (దైవసందేశహరుడు)

- 'రసూలున్ కరీమ్' ప్రవక్త మహనీయులు (స), జిబ్రీల్ (అ) అనే అర్థంలో—38

(ఇంకా చూడండి "దైవదౌత్యం")

వ

వహీ (దైవవాణి)

- దైవసందేశహరులు (స)కు వహీ అవతరణ ప్రారంభం—132-133
- ప్రవక్త (స)కు అవతరించిన తొలి వహీ—135, 136
- జిబ్రీల్(అ), తొలి వహీ ఆయన సమక్షంలో వ్రాత రూపంలో పెట్టారు—135
- పవిత్ర రమజాన్‌లోని ఆ రాత్రి (ఘనమయిన రేయి, లైలతుల్ కద్ర్), అందులోనే తొలి వహీ ఆయన (స)కు అవతరించింది—141
- దైవదౌత్య ప్రారంభకాలంలో సుదీర్ఘ విరామాల తరువాత ఆయనకు వహీ అవతరించేది, తద్వారా క్రమంగా ఆయన(స)లో దాన్ని భరించే శక్తి జనించాలని—113, 115, 116
- దైవదౌత్య ప్రారంభకాలంలో వహీ అవతరణతో పాటే ఆయన దాన్ని వల్లించి జ్ఞాపకం చేసుకునేందుకు ప్రయత్నించేవారు. కాని ఆయన నెమ్మదిగా దాన్ని వినాలని, అల్లాహ్ దాన్ని ఆయన స్మరణ పేటికలో భద్రపరుస్తాడని నిర్దేశించడం జరిగింది—68, 71, 72, 73
- ఖుర్ఆన్‌లో విభిన్న సమయాల్లో, విభిన్న పరిస్థితుల్లో అవతరించిన వహీలను సంకలనం చెయ్యడం జరిగింది—134, 139, 144
- ప్రవక్త (స)కి ఖుర్ఆన్ కాక గోప్య వహీ అవతరణకు నిరూపణ—137

వారసత్వం :

(చూడండి "ఇస్లామీయ శాసనం, వారసత్వపు చట్టం")

విధివ్రాత (తక్దీర్)

- అర్థం, వివరణ—71

- అల్లాహ్ ప్రతి వస్తువును సృష్టించాడు, దాని విధినీ నిర్ణయించాడు—29, 30, 71, 72
- ఇస్లామ్ ఒక ఉపదేశం, ఎవరయినా స్వీకరించవచ్చు, కాని అల్లాహ్ అభీష్టం లేనిదే ఎవరూ మార్గబోధన పొందలేరు—39
- మానవ మార్గబోధనకు రెండు విధాల నిర్దేశనలు ఇవ్వబడ్డాయి—70, 71, 72
- సన్మార్గబోధన అయినా, అపమార్గావలంబన అయినా, మానవునికి అల్లాహ్ 'అభీష్టం' పొందువరచిన అధికారాలు—70, 71, 72, 98, 100, 101, 102-104
- మంచీ చెడు దారుల నవలంబించడానికి మనిషి ఏ విధంగా స్వతంత్రుడు—98, 100, 101, 102-104
- మానవుడ్డి పుట్టుకతో పాపాత్మునిగా కాదు, నిష్పక్ష మయిన ప్రకృతిపైన పుట్టించడం జరిగింది—100
- సృష్టిరాశుల పుట్టుకను, వాటి సృష్టికి అల్లాహ్‌తోనూ, వాటిలోని చెడుగును సృష్టిరాశులతోనూ సంబంధ ముంది—259
- పరమ ప్రభువు, ఎవరికి సులభతరమయిన మార్గాన్ని, మరెవరికి కష్టతరమయిన మార్గాన్ని అవలంబించే సౌకర్యం కల్పిస్తాడు—108-111
- విధి నిర్ణయాలు దైవదూతలకు అప్పజెప్పే రేయి—139, 140, 142

విశ్వం

- అల్లాహ్, విశ్వం, అందులోని ప్రతి వస్తువుకూ ప్రభువు—11
- అయన విశ్వ సామ్రాజ్యానికి స్వామి, సామ్రాట్టు—57
- విశ్వం ఒక నునంఘటిక, పటిష్ఠ సామ్రాజ్యం, ఇందులో ఎంత వెదకినా ఎటువంటి లోపం, కొరత దొరకవు—80, 82-84
- విశ్వంలో ఎక్కడా నిలకడ లేదు, ఒక నిరంతర పరివర్తన, అంచెలంచెల మార్పు ఉంది—54, 55
- విశ్వంలోని ప్రతి వస్తువును చక్కగా, నవ్యంగా సృష్టించడం జరిగింది—70, 71
- కార్యకర్తలయిన దైవదూతల ద్వారా విశ్వంలో దైవాదేశాల అమలు జరుగుతోంది—16

(మరిన్ని వివరాలకు చూడండి, "ఆకాశం", "భూమి")

శ

శిక్ష, బహుమానాలు

- దైవం నిర్దిష్టపరచిన నిష్పక్షపాతమయిన శిక్ష బహు మానాల చట్టం—65, 154, 155, 156-158, 162
- ప్రపంచంలో ప్రతిచర్యా ధర్మం అమలు—84-85
- శిక్ష బహుమానాలు తథ్యమయినవనడానికి ఆధారాలు—126, 127, 128-131
- శిక్ష బహుమానాలు తథ్యమయినవనడానికి విభిన్న విషయాల ప్రమాణాలు—64, 65, 82-84
- శిక్ష బహుమానాలు తథ్యమయినవనడానికి శిక్షించ బడిన జాతుల అంతిమ పరిణామం ద్వారాను, మానవుల నైతిక స్థితిగతుల ద్వారాను ఆధారాలు—83-87
- శిక్ష బహుమానాలను తిరస్కరించిన వారి అంతిమ పరిణామం—11
- శిక్ష బహుమానాల నిరాకరణ మార్గవిహీనతకు అతి ముఖ్యమయిన కారణాల లోనిది—42, 43, 45, 46, 47
- పాపమార్గాన్ని లేదా నిష్ఠామార్గాన్ని దేన్నయినా అవలం బించిన దానికి ఫలితంగా తప్పనిసరిగా ఏర్పడవలసిన ఫలితం - శిక్ష బహుమానాలు—103
- మూ'మినులు, మునాఫికులు, సదాచారులయిన మూ'మిన్, పొరపాట్లు చేసిన మూ'మిన్, పాపాతు రుడయిన మూ'మిన్, దుర్మార్గుడయిన మూ'మిన్, పచ్చి తిరస్కారి, దుర్మార్గుడు కల్లోల జనకుడయిన తిరస్కారి-వీరి శిక్ష బహుమానాల నియమం, ఖుర్‌ఆన్ హదీసుల వెలుగులో—153-158
- అల్లాహ్ న్యాయస్థానంలో తీర్పుజరిగేది, మానవుడు తెచ్చిన తన ఆచరణల నిధి బరువయినదా లేదా

భారహీనమయినదా అనే విషయాల ఆధారంగానే —164-165

- మానవుని శాశ్వత, అనంత భవిష్యత్తు ఏ విషయాల పైన ఆధారభూతమయి ఉంది—23
- మానవ ప్రయత్నాలు తమ నైతిక రీతిని బట్టి, ఫలితాలను బట్టి విభిన్నమయినవి—106, 108-111
- మనిషి ముందూ వెనకాల చేసినదల్లా లెక్కపెట్టి మరీ భద్రపరచబడింది—4, 10, 11, 48
- మానవుని రవ్వంత సదాచరణ అయినా దురాచరణ అయినా ఆచరణా పత్రంలో నమోదుకాక తప్పు కోదు—158
- పరలోకంలో ప్రతి చిన్న సత్క్రియకూ, ప్రతి చిన్న దుష్క్రియకూ సదృశితమో, శిక్షయో లభిస్తుందా—156-158
- ప్రళయదినాన ఆచరణలు, చేష్టల వెనుక సక్రియగా ఉన్న సంకల్పాలు, ఉద్దేశాలు, అంతర్గత ప్రేరణలు కూడా బహిర్గతపరచబడతాయా—63, 65
- ప్రళయం, తీర్పుదినం—8
- నరకవాసులకు వారి అపరాధాలకు మించిగాని, తక్కువగాని శిక్ష ఇవ్వబడదు—12

ష

షహీద్ (అమరగతిపొందినవాడు)

- షహీద్, సాక్షి అనే అర్థంలో—160, 161

షిర్క్ (బహుదైవభావన)

- అల్లాహ్‌కు సమానులెవ్వరూ లేరు—238, 244
- ఏ దైవప్రవక్తా, ఏ దైవగ్రంథమూ షిర్క్ బోధన చెయ్యలేదు—144, 146, 148
- అల్లాహ్ ఎవ్వరికీ సంతానం కాదు, ఎవరూ ఆయన సంతానమూ కాదు—238, 243-244
- ముష్రికులు (బహుదైవారాధకులు) మానవుల్లో అతి హేయమయినవారు—149
- అన్నివిధాల దైవేతర ఆరాధ్యుల ఆరాధన నిషిద్ధం—217
- గ్రంథవహుల్లోనూ ముష్రికుల్లోనూ పారిభాషికమయిన, చట్టపరమయిన వ్యత్యాసం—146
- షిర్క్ మిళితమయిన మంత్రతంత్రాల పట్ల నిషేధాజ్ఞలు—251-253

షైతాన్

- వాడి చెడుగు నుండి అల్లాహ్ రక్షణ వేడుకోవాలి—262, 264, 265
- ఖుర్‌ఆన్ శాపగ్రస్తుడయిన షైతాన్ వాక్కు కాదు—39

స

సజ్దా (సాష్టాంగప్రణామం)

- 'సజ్దా' నమాజ్ అనే అర్థంలో—138
- సజ్దా ఆయత్‌లు—54, 55, 138

సత్యం

- అర్థం, భావం—177
- ప్రళయం రూఢమయిన సత్యం—12
- సమాజంలో ఒండొకరికి సత్యాన్ని ఉపదేశించుకోవడం సప్తాన్నుండి రక్షణకు మూలమవుతుంది—173, 176, 177
- సత్యాన్ని స్వీకరించేవారి ఉత్తమ పరిణామం—81, 88
- సత్యతిరస్కారులకు అభిశాపం—29
- సత్యానికి విముఖులయిన వారి పరిణామం—79

సత్య సందేశం

- దీని ఉద్దేశ్యం—28
- దీన్ని అందజేసే సరయిన విధానం—26
- దీనికి ప్రతిగా తిరస్కారుల వైఖరి—19, 20
- ఇస్లామీయ ఉద్యమ ప్రారంభంలోనే ప్రవక్త మహనీయులు(స) ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది—120, 134, 204-205, 227-230, 246, 247

- సత్యసందేశం అందజేయడంలో ఎటుపంటి సంధి, సర్దుబాటు, ఇచ్చిపుచ్చుకోవడాలకు అవకాశం లేదు—213, 214, 215, 220, 221, 227-230
- ప్రతి విశ్వాసి తిరస్కార వైఖరి (కుఫ్ర్) పట్ల సంబంధ రాహిత్యాన్ని బహిరంగంగా ప్రకటించాలి—214, 216, 218, 220, 221
- సత్య సందేశ అనుయాయుల పూర్తి జీవితం శాశ్వత, సర్వతోముఖ సహన ప్రధానమయిన జీవితం—96
- ఈ మార్గంలోని ఇబ్బందుల్ని ఎదుర్కొనేందుకు అల్లాహ్ ఆరాధనే బలాన్నీ, ధైర్యాన్నీ ప్రసాదిస్తుంది—120, 121, 126, 138
- సత్యసందేశకుడు, ప్రజాసామాన్యం మనస్సుల్లో తనకు వ్యతిరేకంగా సంశయాలు రేపే వ్యక్తి చెడుగునుండి రక్షణ కొరకు అల్లాహ్‌ను వేడుకుంటూ ఉండాలి—263
- సత్యసందేశకుని మార్గం దుర్గమం చెయ్యడానికి దాన్ని ముళ్ళతో నింపడానికి షైతాన్ పన్నాగాలు—264
- విశ్వసించిన వారు బహు కఠిన పరీక్షలను దాటవలసి వచ్చింది, కడకు కొందరు దుర్మార్గులు వారిని సజీవంగా దహనం చేశారు—56, 57-60
- సత్యసందేశ అనుయాయులు తప్పనిసరిగా ఒండొకరిని నత్యాన్నీ నహనాన్నీ ఉపదేశించుకుంటూ ఉండాలి—173, 177
- సత్య సందేశం అందజేయడంలో విజయం సాధించడం గర్వకారణం కాదు, దైవస్తోత్రం, కృతజ్ఞతలు తెలుపుకోవలసిన తరుణం—223, 224, 225, 226

సదాచరణ
- విశ్వాసంతో కూడిన సదాచరణలు మహా నష్టాన్నుండి రక్షణకు మూలమవుతాయి—173, 176
- విశ్వాసం, సదాచరణలు తప్పనిసరి—176 (ఇంకా చూడండి : "విశ్వాసం")
- సదాచారులయిన విశ్వాసుల బహుమానం—55, 60, 128, 131, 149

సదాచారులు : చూడండి "సదాచరణ"

సమూద్ (జాతి)
- సమూద్ జాతి గాథ—61, 85, 103, 104
- వారికి శిక్ష అవతరణకు కారణం—103, 104, 105
- సమూద్ శిక్షా యాతన ఎటువంటిది—105

సహనం (సబ్ర్)
- సహనం అంటే విస్తృత, సమగ్ర భావం—96
- విశ్వాసిజీవితం అంతా సహనపూర్వకమయిన జీవితం—96
- సమాజంలోని వారు ఒండొకరికి సహనం ఉపదేశించుకోవడం నష్టాన్నుండి కాపాడుకునేందుకు మూలమవుతుంది—94, 96, 173, 177

సహచరగణ్యులు
- సహచరగణ్యులు ఏ విధంగా ఖుర్‌ఆన్‌ని విశదీకరిస్తారు : (చూడండి : "ఖుర్‌ఆన్")

సహీఫా (గ్రంథం)
- హజ్రత్ ఇబ్రాహీమ్ (అ), హజ్రత్ మూసా (అ) గ్రంథాల ప్రస్తావన—74, 75
- పరిశుద్ధమయిన, ఉన్నతస్థాయిగల, ఆదరణీయ గ్రంథాలు, వీటిలోనే ఖుర్‌ఆన్ సమోదయి ఉంది—28
- ఈ గ్రంథాలు గౌరవనీయులయిన, సదాచారులయిన వ్రాతగాళ్ళ చేతుల్లో ఉంటాయి—28, 29
- ఖుర్‌ఆన్, అన్నివిధాల కాలుష్యాలకు దూరమయి పరిశుద్ధ గ్రంథాలతో ఏర్పడింది, వీటిలో పూర్తిగా సత్యమయిన, సరయిన మాటలే వ్రాయబడి ఉన్నాయి—147, 148

సాఫల్యం
- అర్థం, భావం—74
- సాఫల్యం ఎవరికి—69, 74
- మానవ సాఫల్యం దేనిపై ఆధారపడి ఉంది—98, 100, 102-104

సిఫారసు
- ప్రళయదినాన మనిషికీ తన వద్ద బలముండదు, అతనికి సహాయపడేవాడూ ఉండడు—64

- ఆ రోజున ఒకరికి ఏమయినా చెయ్యడం ఎవరి తరమూ కాదు—43, 44
- ఆ రోజున అంతిమ నిర్ణయాధికారం కేవలం అల్లాహ్ హస్తగతమయి ఉంటుంది—43
- అల్లాహ్ ఎవరికి అనుమతినిస్తాడో, మరెవరు సరయిన సత్యవాక్కు వలుకుతారో వారే సిఫారసు చేయ గలుగుతారు—12, 13

సూర్ (బాకా)
- దీని శబ్దం చెవులను మూతబడేలా చేస్తుంది—27
- బాకా ఒకసారి ఊదబడగానే మానవులు తండోప తండాలుగా బయటికి వస్తారు—8

స్తోత్రం (హమ్ద్)
- స్తోత్రంతో పాటు పరిశుద్ధత కొనియాడటం, క్షమా భిక్షను అర్థించడం - ఆదేశం—225, 226

స్వర్గం (జన్నత్)
- అది ఎటువంటి వారి కొరకు ప్రత్యేకం—11, 43, 49, 60, 77, 78, 87, 94, 97, 149, 164
- దాని వరప్రసాదాలు—11, 12, 49, 60, 77, 78, 149, 164
- స్వర్గవాసుల లక్షణాలు—23, 149
- స్వర్గనివాసం శాశ్వతమయింది—149
- మహోన్నత స్వర్గం (జన్నతుల్ ఆలియ)—77
- స్వర్గంలో మధుపానం ఎలా ఉంటుంది?—49
- స్వర్గంలో సెలయేరు, 'కౌసర్' ప్రవక్త మహనీయులకు (స) ప్రసాదించబడింది—209, 210
- స్వర్గంలోని కన్యలు (హూర్ కన్యలు) ఎలా ఉంటారు—11
- అక్కడ ఎటువంటి వ్యర్థప్రలాపన, అబద్ధపు మాట వినిపించదు—11, 78
- స్వర్గవాసులు తమ కార్య కలాపాలకు (స్వర్గంలో) ప్రసన్నులవుతారు—77, 78
- స్వర్గం సాఫల్యానికి, విజయానికి స్థావరం—11, 60
- స్వర్గవాసులు తమ అంతిమ పరిణామానికి సంతుష్టులు, తమ ప్రభువు సన్నిధిలో ఇష్టమయినవారుగా చెలామణి అవుతారు—87
- స్వర్గవాసులకు వారి ప్రభువు నుంచి ప్రతి ఫలమూ, పుష్కలమయిన బహుమానం లభిస్తుంది—11
- వారి ముఖాలపైన సుసంపన్నత తేజముంటుంది—49
- స్వర్గవాసులంటే అల్లాహ్ సంతుష్టడయ్యాడు, వారున్నూ అల్లాహ్ పట్ల సంతుష్టులయ్యారు—149
- విశ్వాసులు స్వర్గంలో కూచొని అపరాధుల యాతనా దృశ్యాలను తిలకిస్తారు—50

హా

హదీసు
- హదీసు ఖుర్ఆన్‌ని ఏ విధంగా విశదీకరిస్తుంది—25, 26, 32, 36, 37, 38, 40, 48, 52, 53, 70, 73, 74, 94, 95, 97, 100, 103, 115, 116, 125, 138, 142, 143, 153, 157, 158, 170, 201, 202, 207-210, 211, 212, 221, 232, 245, 248, 250, 251-254, 257-258, 260-261, 264, 265
- కొన్ని ఉల్లేఖనాలపై విమర్శ - ఉల్లేఖనా ప్రమాణాల రీత్యాను, బౌద్ధికంగాను—103, 104

హదీసు తిరస్కారులు
- బహిర్గతం కాని పహే విషయంలో వారి వాదనల ఖండన—136, 137
(ఇంకా చూడండి "పహే")

హష్ర్ (పునరుత్థానం)
- హష్ర్ మైదానం చిత్రణ—12, 13
- పునరుత్థానమైదానంలో దేవుని కొలువు ప్రతాపం ఎలా ఉంటుందంటే, అల్లాహ్ సమక్షంలో ఎవరికీ నోరెత్తి పలికే ధైర్యం చాలదు—12
- హష్ర్ మైదానంలోనే విశ్వాసులకు స్వర్గం, అపరాధులకు నరకం కనబడుతూ ఉంటాయి—35, 37

NOTES NOTES NOTES NOTES NOTES NOTES